UNIVERSAL
LIBRARY
OU_206014
UNIVERSAL
LIBRARY

OUP—731—28-4-81—10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. 18 RHR Accession No. OG 19788

Author

Title

This book should be returned on or before the date last marked below

శ్రీ ర స్తు

శ్రీ సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న హనూమత్సమేత

శ్రీ రామచంద్ర పరబ్రహ్మణేనమః

పీ ఠి క

శ్రీమద్రామాయణంబును లోకోజ్జీవనార్థమై ఋషీంద్ర చంద్రులగు శ్రీవాల్మీకి మహర్షులవారు సంస్కృతభాషయందు విరచించిరి, దాని ప్రభావాతిరేకంబును గూర్చి అగస్త్యసంహిత, బ్రహ్మాండపురాణము, అగ్నేయపురాణము, ఉమాసంహిత ఇత్యాది మహర్షిప్రోక్తంబులగు గ్రంథరాజంబులు మిక్కిలియు నభివర్ణించుచున్నవి. శ్రీవాల్మీకి ముసీంద్రుల వారు పరమ కారుణ్యైక మానసులగుచు తపస్స్వాధ్యాయ నిరతులగు నారద ముసీంద్రులచేత బ్రహ్మానుగ్రహానుసారంబుగ సంబోధితులయి రామాయణాత్మకమయిన ఈ పరమార్థమును మనకుఁ బరమప్రీతితోడ ననుగ్రహించియున్నారు.

"వేదవేద్యో పరేపుంసి జాతే దశరథాత్మజే, వేదః ప్రాచేతసా దాసీత్ సాక్షా ద్రామాయణాత్మనా" —(వేదములచేత నెఱుంగఁ దగిన పరబ్రహ్మము దశరథునకుఁ బుత్రుఁడై యవతరించినపుడు వేదసము దాయము వాల్మీకులవారిచేత సాక్షాత్ రామాయణ రూపముగా వెల సెను)— అనెడు ప్రమాణంబుచేత సాక్షాత్ వేదసముదాయమే వాల్మీకిమహర్షి ప్రోక్తంబయిన శ్రీమద్రామాయణంబని విదితమగు చున్నది. "సంకటే విషమేప్రాప్తే కిముపాయం వదస్వనః, ఇత్యుక్తః కుంభజో హృష్టో ఋషీన్ ప్రోవాచ పూర్ణధీః"— (ఆపదలు గలిగినప్పుడు శాంతికై చేయవలసిన యుపాయం మేది?— అని యడిగిన ముసీంద్రులను గాంచి బ్రహ్మజ్ఞాన సంపన్నులయిన అగస్త్యముసీంద్రుల వారు ఇట్లనిరి) "పశుపుత్ర ప్రదంపౌత్ర వృద్ధిదం కల్మషాపహం, ధన ధాన్యప్రమారోగ్య దాయకం పుణ్యవర్ధనం...బ్రహ్మ తేజోభివృద్ధించ కుర్వటార్థ ప్రదాయకమ్...తత్సారాయణతస్సిద్ధి ర్యదినైవ భవేద్భువి, కేనాపి భవేత్సిద్ధి రితి బ్రహ్మానుశాసనం, సమస్త మంత్ర రాజంత

న్నాత్రసంశయ మస్తిచ...''—(శ్రీమద్రామా
పుత్ర పౌత్ర ధనధాన్యాదిక సమృద్ధిని గలిగిం
బులఁ బోకార్చును. ఆయురారోగ్యైశ్వర్యంబ
...(బహ్మతేజంబు సభివృద్ధిచేసి యెంతటి దుర్భ
బుల నేనియు సునాయాసంబుగ నొనగూర్చును.
సేయుట వలన సిద్ధింపని కార్యములు లోకంబున
పవు—అనుట బ్రహ్మనుశాసనమైయున్నది. ఇ
కును (శేష్ఠమయిన మంత్రరాజంబనుటకు నేమా
లేదు...)—అని అగస్త్యసంహిత పంచమోధ్యాయ
నాథశ కోటి ప్రవిస్తరం, వైకైక మక్షరం ప్ర
నాశనమ్ శృణ్వ్ రామాయణం భక్త్యా యఃప
స యాత్రి బ్రహ్మణస్థానం బ్రహ్మణా పూజ్య తేసదా''.
స్తరంబగు శ్రీమద్రామాయణంబునందు నొకొక్క
మహాపాతకంబులఁ బోఁగొట్టును. శ్రీమద్రామాయణఁ
దలి యొక పాదమునైనను, తుదకు నొక్కపదంబునైనన
వాఁడు సంపూర్ణంబుగ నైహికసుఖంబుల ననుభవించి
స్థానంబును జెంది యచ్చట బ్రహ్మచేత నిరంతరమును
చుండును.)—అని శ్రీమద్రామాయణ సంహిత లుద్ఘో
మతియు, దేశక్షోభలు గృహచ్ఛిద్రంబులు శత్రుభయంబు
నంబులు మొదలగు ననిష్టంబులు సమకూరినపుడు శాంత్యర్థ
ద్రామాయణంబును పారాయణము సేయవలయును''—అన
సనాతన ధర్మమైయున్నది. ఇట్టి మహిమోన్నతులచేత స
సేవ్యంబగుచుండెడి శ్రీమద్రామాయణంబునకు విశేషార్థద
లగు నాయాఖ్యానములలో మన పూర్వాచార్యవరేణ్యులగు
నుజాచార్యులవారు, గోవిందరాజులవారు, తిలకులు, మహేశ్వ
వారును సంస్కృతభాషయందే విపులంబుగ వ్యాఖ్యానము ర
యున్నారు.

ఈ పవిత్రచారిత్రము మన యాంధ్ర దేశీయులకు మహా
యుక్తంబగునట్లు తొలుత రంగనాథుండను కవివరేణ్యుండు ది
కావ్యంబుగ రచించెను. పిమ్మట మంత్రి భాస్కరాది కవిపుంగవులు
కావ్యముగ రచించిరి. ఈ రంగనాథ భాస్కరాదులు యుద్ధకాండాం
బునకే విరచించుటంబట్టి యుత్తరరామాయణ చారిత్రంబును నిర్వ

నంబుగ—"కవిబ్రహ్మ" యని సన్నుతింగాంచిన తిక్కనసోమయాజుల వారు, కొండొకకాలంబునకు "నిర్వచనోత్తర రామాయణ" మను నామంబున రచించి యశోన్నతిం గాంచిరి ఈ మధ్యకాలంబున,విదుషీ మణియగుకుమ్మ మొల్లమ్మగారు శ్రీరామచారిత్రంబును, సంగ్రహంబుగ "మొల్లరామాయణ" మను నామంబునఁ బద్యకావ్యముగ రచించిరి. ఇప్పటి కాలంబునకు, శ్రీమద్రామాయణంబును మూలానుగుణంబుగ గోపినాథ వేంకటకవీంద్రులవారు "గోపినాథ రామాయణ" మను పేరను, వావిలికొలను సుబ్బారాయ కవీంద్రులవారు "ఆంధ్ర వాల్మీకి రామాయణ" మను నామంబునను బద్యకావ్యంబులుగ రచించి కీర్తి వహించిరి. ఇంకను కవీంద్రు లనేకులు శ్రీరామచరిత్రంబున్ను ననేకవిధం బుల వ్రాసియున్నారు.

ఇంతటి ప్రభావోన్నతిచే లోకైక పూజనీయం బగుచుండెడు శ్రీమద్రామాయణంబును నాంధ్రీకరించిన పండితవరేణ్యులలోఁ బ్రభవిష్ణుండు రంగనాథకవీంద్రుండు. ఈ కవీంద్రుని కాలంబునుగూర్చి కొంత యోచింతము. కృష్ణామండలములోని మనుమూరి సంస్థానమును గోన కాటభూపతికుమారుండు రుద్రరాజును, నాతని కుమారుండు బుద్ధ రాజును, నతనిపుత్రుండు విఠలరాజును, నాతని తనూజుండు బుద్ధరాజును భాసంపర్యముగఁ బాలించుచుండిరి. వారిలో నీకడపటి బుద్ధరాజు హూణ శకము పదుమూఁడవ శతాబ్దారంభమున నుండినవాఁడనియు, నాతనికి రంగనాథకవీంద్రుఁ డాశ్రితుఁడగుటయేగాక బంధువనియుఁ జెప్పదురు రాజబంధువని నిర్ణయించుటకుఁ దగిన యాధారంబులేకున్నను నీతఁడు రాజాస్థాన విద్వాంసుఁడగు బ్రాహ్మణుండనుటకుఁ గొంత యాధారంబు గాన్పించుచున్నది.

చ. అనఘు హులక్కి-భాస్కరు మహామతి పిల్లలమఱ్ఱి పెద్దిరా
జును చినవీరరాజుఁ గవిసోమునిఁ దిక్కనసోమయాజిఁ గే
తనకవి రంగనాథు నుచితజ్ఞుని నెఱ్ఱన నాచిరాజు సో
మన నమరేశ్వరుం దలఁతు మత్కులచంద్రుల సత్కవీంద్రులన్.

అని—అఱువేల నియోగియైన కోవెల గోపరాజు చెప్పిన పద్యమునుబట్టి రంగనాథుండు, నియోగి బ్రాహ్మణవంశ సంభవుండని తెలియవచ్చెడిని.

ఈ రంగనాథకవీంద్రుండు శ్రీమద్రామాయణంబున యుద్ధకాం డాంతము షట్కాండంబులకు ద్విపదకావ్యంబుగ నాంధ్రీకరించెను. అయినను గ్రంథమునందు నెచ్చటనైనను దాను రచించినట్లుగ లేక

పోవుట యటుండ, కాండంబుల యంతములందు—కోనబుద్ధరాజు, తాను రామాయణంబును ద్విపదకావ్యంబుగ రచియించి, తన తండ్రియయిన విఠ్ఠలరాజునకు నంకితమొసంగినట్లు చెప్పఁబడియున్నది—

"అనియాంధ్రభాష భాషాధీశనిభుఁడు"

వినుతకావ్యాగమ విమలమానసుఁడు
పాలితా చారుఁ డపార ధీ శరధి,
భూలోకనిధి కోన బుద్ధభూవిభుఁడు
తమతండ్రి విఠ్ఠల ధరణీశు పేరఁ.
గమనీయగుణధైర్య కనకాద్రిపేరఁ
బనిపూని యరిగండ భైరవుపేర,
ఘనుపేర మీసరగండని పేర
నాచంద్ర తారార్క మై యొప్ప మిగిలి,
భూచక్రమున నతి పూజ్యమై వెలయ
నసమానలలిత శబ్దార్థసంగతుల,
రసికమై చెలువొందు రామాయణంబు
పరగ నలంకార భావనల్నిండఁ
గరమర్థి.....కాండంబు సెప్పి.

ఇట్లు—బుద్ధరాజు, తన్నును దనకావ్యంబును బొగడుకొనినట్లుగా నుండెడు విధంబును బట్టి చూడఁగఁ బండితు లాత్మస్తుతి పరాయణులు కాఁజాలరు గనుక, గ్రంథమును మఱి యెవ్వరో యితరులు రచించిరనియే యూహింప వలసియున్నది.

ఇందలి కాండముల యంతమందలి వివరణమునుబట్టి, గ్రంథకర్త కోనబుద్ధరాజనియే యెన్నఁదగియున్నను— నీ గ్రంథంబునకు నాదికాలంబుగ "రంగనాథరామాయణ" మనియే పేరు గలిగియుండుటచే బుద్ధరాజునొద్ద నాస్థానకవియగు నీరంగనాథకవీంద్రుండు దారిద్ర్యభూతంబునకుఁ దగులువడి, ధరపిశాచంబునకు లోనగుచు, నింతటి మహోత్కృష్ట గ్రంథరాజంబును దన యాశ్రయుండగు బుద్ధరాజుపేర విరచించి తదీయాజ్ఞానుసారంబుగ విఠ్ఠల ధరణీశుపేర నంకితము గావించి యుండవచ్చునని తోఁచుచున్నయది. అట్లుగాకున్న నీగ్రంథరాజంబునకు "రంగనాథ రామాయణ" మను నామంబుగలుగుటకుఁ గారణాంతరము కానంబడదు.

ఈ రంగనాథకవీంద్రుండు, తన గ్రంథప్రారంభమున నాంధ్ర కవిపద్యుల నెవ్వరిని స్తుతింపక పోవుటచేత, నీతఁడు నన్నయభట్టారకుని కంటెను బూర్వుఁడని కొందఱు చెప్పుదురుగాని యందునకుఁ డగిన నిద ర్శనము లేవియుఁ గానరావు. ఈతఁడు హూణశకము పదుమూఁడవశతాబ్దాంతమునందో, కొంతవఱకుఁ దఱువాతనో యుండినవాఁడని వీరేశలింగము పంతులవారు తమ యాంధ్రకవులచరిత్రమునందు వ్రాసియున్నారు. పదుమూఁడవశతాబ్దమున నుండిన, భాస్కరరామాయణ గ్రంథకర్తయగు మంత్రి భాస్కరకవీంద్రుండును నీరంగనాథకవీంద్రుండును సమకాలికులనుట కొకగాధ కలదు—

హూణశకము పదుమూఁడవశతాబ్దంబున మనుఓరి సంస్థానంబును బాలించుచుండిన కోన బుద్ధరాజు తన యాస్థానకవీంద్రుఁడగు రంగనాథునిచేత శ్రీమద్రామాయణంబును ద్విపదకావ్యంబుగ వ్రాయించుచున్నట్లును, నాగ్రంథము హెచ్చుతక్కువగ ముప్పాతిక భాగము నకు ముగింపఁబడుచుండఁగ నాస్థానమంత్రియైన భాస్కరునకు నాసంగతి తెలిసి యతఁడు రాజుతోఁ దాను రామాయణంబును బద్యకావ్యమునుగ రచించి యంకిత మొనర్చునట్లుగఁ జెప్పినట్లును, "ముందుగా రచించి తెచ్చిన గ్రంథయునే కృతినందెద" నని రాజు చెప్పినట్లును, భాస్కరుం డా గ్రంథమును నతిశీఘ్రకాలంబున రచియింప నెంచి తన యాశ్రితుండగు గవీంద్రుండు నైన హుళక్కిభాస్కరున కెఱిఁగింపఁగ నాతం డారణ్యకాండమును మాత్రము రచింపక తక్కినభాగమును మాత్రము తెనిఁగించి తెచ్చుటగా నొప్పుకొనినట్లును, మహాభారతంబున నారణ్యపర్వంబును నాంధ్రీకరించిన నన్నయభట్టారకునకుఁ గలిగిన దుర వస్థయే యారణ్యకాండమును రచించునెడలఁ దనకును గలుగవచ్చునని హుళక్కిభాస్కరుండు జడిసిచేత నాభాగంబును మాత్రము మంత్రిభాస్కరుండు స్వయముగ రచించినట్లును, నంతట హుళక్కిభాస్కరుఁడు తనపుత్రుఁడగు మల్లికార్జున భట్టుచేత బాలకిష్కింధా సుందరకాండములను, శిష్యుఁడయిన కుమార రుద్రదేవునిచేత నయోధ్యాకాండంబును, మిత్రుఁడయిన యయ్యలార్యునిచేతఁ దాను రచియింపఁ బూనిన యుద్ధకాండమునందలి యుత్తరభాగంబును జేయించి, తాను యుద్ధకాండ పూర్వభాగంబును రచించి మంత్రిభాస్కరునకు సమర్పించినట్లును, మంత్రిభాస్కరుండు తన యారణ్యకాండమును గూడఁ జేర్చి యీ సంపూర్ణరామాయణ గ్రంథమును రాజసాన్నిధ్యమున సమర్పింపఁ

బోయినప్పుడే రంగనాథుడు సయితము తన ద్విపదరామాయణంబును సంపూర్తిగావించి సమర్పింపఁ దెచ్చినట్లును, మహీపాలుఁ డాశ్రిత పక్షపాతంబున రంగనా విరచిత రామాయణ బును దక్షిణాస్తంబున ప్రవహించి భాస్కర రామాయణంబును వామాస్తంబునఁ బుచ్చుకొనఁ బోఁగా భాస్కరుం డవమానితుఁడగుచు నావిధంబుగఁ దన్ను చులకన చేసినందులకై యాగ్రహమువహించి, తన యుత్తమకావ్యంబును నట్టి పక్షపాతియగు రాజునకు నంకితమొనర్చుటకంటెను గుఱ్ఱపువానికిఁ గృతి నొసంగుట మేలని పలుకుచుఁ గొలువు విడిచి పోవుచు డినట్లును, నచ్చటి యా మాట ఁచుండిన యశ్వాధ్యక్షుఁడయిన సాహిణిమారుఁడు కవీంద్రునిసమీపించి సమస్కారపూర్వకంబుగ ''స్వామీ! నేను గుఱ్ఱపు వాఁడను మీ రాడినమాటను జనదాటక నాకుఁ గృతినొసంగుఁడు'' అని ప్రార్థించఁగ భాస్కరుండు తన రామాయణమున కతనిని గృతిపతి నిఁజేసినట్లును నొక కథగలదు ఈ చరిత్రాంశమునందలి సత్యాసత్యం బు లెట్లనఁనగు సమాదరణీయంబులో యటుండ, దీనిచే రంగనాథ కవీంద్రుఁడు [illegible] శతాబ్దాంబున నుండినవాఁడనియు రాజాస్థాన కవీంద్రుఁడగులుచేతఁ [illegible]నాతని గ్రంథము రాజప్రీతి పాత్రంబనియు భావింపనగును [illegible]

ఇఁకను రంగనాథుని కవిత్వముం గూర్చి యించుక విచారింతము. కథాప్రారంభమున శ్రీరామాయణమునందు ''తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాంవరం, నారదం పరి పప్రచ్ఛ వాల్మీకిర్మునిపుంగవమ్. కోన్వస్మిన్ సాంప్రతంలోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్, ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః''(తాపసోత్తముఁడగు వాల్మీకిమునీంద్రుఁడు పరమార్థంబు నెఱుంగఁగోరి తపస్స్వాధ్యాయ నిరతుండును, వాగ్విదాంవరుండును నగు నారదమునీంద్రుని భక్తితోఁ నడిగెను. ''ఓ మునీంద్రా! (అస్మిన్ లోకే) ఈ లోకమునందు (సాంప్రతం) ఇప్పుడు గుణవంతుఁడెవఁడు? వీర్యవంతుఁడెవఁడు? ధర్మాధర్మవిదుఁడెవఁడు? కృతజ్ఞుఁడును సత్యవంతుండును దృఢవ్రతుండును నెవఁడు?)—అని చెప్పఁబడి యుండుటచేత, వాల్మీకులవారు స్వర్గలోక పాతాళలోక విషయంబులను గూర్చి యడుగక యీ భూలోకవిషయమును గూర్చియే యడిగెననియు, నందు ముఖ్యముగ భూత భవిష్యత్కాలంబుల వర్తనంబులను దెలియఁగోరక, ప్రస్తుతపు వర్తమానకాల వర్తంబునే తెలియఁగోరి ప్రశ్నించెననియుఁ దెలియుచున్నది. మఱియు, శ్రీరామచంద్రుండు

రావణాది రాక్షసులను బరిమార్చి సీతాసమేతుఁడగుచుఁ బట్టభద్రుఁడై ప్రజాపరిపాలనంబు గావించుచుండిన యీ కాలమునందే, బ్రహ్మానుగ్రహంబుచేత నారదోపదిష్టుండై వాల్మీకిమునీంద్రుండు శ్రీమద్రామాయణంబును రంచిచెనని శ్రీమద్రామాయణమే బాహాటంబుగ నద్ఘోషించుచున్నది. ఇట్లుండఁగా నీ రంగనాథరామాయణంబున— (పుట

ఘనతపస్స్వాధ్యాయ కమనీయశీలు, —4 పుట.
మునినాథు నారదమునిలోకవంద్యు
ననఘుతపోనిధి యైన వాల్మీకి, ండము 24 పుట.
కనుఁగొని యొకనాఁడు కరమర్థి నడిగె
ఎవ్వఁడుశీమంతుఁ డెవ్వఁడుశాంతుఁ,... ాండము 63 పుట.
...ఎవ్వఁడుసుచరిత్రుఁ డెవ్వండు సముఁడు
ఎవ్వనికిన్కకు నింద్రాదిసు లు, ాండము 155 పుట.
దవ్వుదవ్వులనుండి తలఁకుచుండుదురు
అట్టివాఁడిలఁబుట్టి యరిగెనో యిఁ — యుద్ధకాం 312.
పుట్టెనో యిటమీఁదఁ బుట్టనున్నాఁడ
యనినఁ ద్రిలోకజ్ఞుఁ డైననారద వి,
తనబుద్ధినెంతయుఁ దలపోసి చూచి

— యని వాయుటలయందు "అట్టి సరోగకల్యాణగుణ ప్రపూర్ణుఁడు మున్నుండెనో? యిప్పుడున్నాఁడో? యిఁక [illegible]బోవునో?"—యనెడు ప్రశ్నాభిప్రాయము వాల్మీకిమునీంద్రుని యభిప్రాయంబునకు భిన్నంబగుచున్నయది.

ఇక్కవీంద్రుండు, యథామూలముగ రామాయణము నాంధ్రీకరింపక కొన్నిచోట్లఁ బెంచియుఁ, గొన్ని తావుల సంకుచితము చేసియుఁ, గొన్నిస్థంబుల సమూలకంబులగు కథలను జేర్చియు వ్రాసియున్నాఁడు. మూలమున లేని "సులోచనా సహగమన" చారిత్రంబును "గాలనేమి" చరిత్రంబును నే యాధారంబుచే నిందుఁ జేర్పఁబడినవియో తెలసినది కాదు. ఇట్టి మార్పులును గూర్పులును నెన్నేవియు నుండినను ముఖ్యములగు సంశములు మాత్రము విడువక యాంధ్రీకరింపఁ బడెననుటయందెంతయు సందేహము గలుగఁ జాలదు.

రంగనాథ రామాయణము లాక్షణిక గ్రంథమనియే యప్పకవి మొదలగువారు పరిగ్రహించియున్నారు. అట్టి యీగ్రంథంబున నదం దును— యతిప్రాసభంగఁబులు, రేఫళకటరేఫమైత్రులు, సంధిదోషం

బులు, విరుద్ధక్రియాయాప ప్రయోగంబులు మొదలగు స్ఖాలిత్యములు గానంబడుచున్నవి. హెచ్చుతకువగ నేడువ దల సంవత్సరములనాడు తాళపత్రంబులపై వ్రాయఁబడిన గ్రంథంబగుటచేత నాయాస్థలంబుల యందు నుత్సన్నంబు లగుచు వచ్చినభాగంబులను నప్పుడప్పుడును లేఖ పూరించుచు వచ్చుటచేతనో లేక కవీంద్రుని ప్రమాదంబు చేతనో యందుఁ గళంకముంబోలె నిక్రావ్యంబున నట్టి దోషంబు లేర్పడి ను అట్టిదోషంబులలోఁ గొన్నింటికి నుదాహరణంబులు—

నఘుగంగాయము నలుగూడియునికి,

అయోధ్యాకాండము 112 పుట.

రియూవానరుఁ డున్నాఁడో లేఁడో.

నాకు వివరింపుమనిన— యుద్ధకాండము 330పుట.

ప్యా

అడు లు నంటంటిచూచి—అయోధ్యకాం 119 పుట.

మునుకొ వార్థు ముంచి ముంచెత్తు—కిష్కింధాకాం 206 పుట.

మొఱపెట్టవార్థుల ముంచిముంచీడ్చి— యుద్ధకాం 330 పుట.

ఇత్వసంధి—

కరుణావతనియెడు కన్నిక దొల్లి— కిష్కింధాకాం 119 పుట.

అనిచెప్పికరుణావ తమరేంద్రుపురికి—కిష్కింధాకాం 119పుట.

కొనున కాదేశము—

బ్రహ్మోదులకునడ్డ పడరానియట్టి,

బ్రహ్మాస్త్రమవలీల బట్టుక్రమించె— బాలకాండము 49 పుట.

అడవుల కేనును నర్థితోవత్తు,

దోడుకపొమ్మన్న దూలిరాఘవుఁడు—అయోధ్యకాం 95 పుట.

అసాధుక్రియాయాపంబులు—

వరతపోనియతిమై వర్షసహస్ర,

మరుగఁజారణసేతు ననియున్నచోట...బాలకాండము 56 పుట.

ఏతల్లిచనినతె నేతల్లిఁగొలుతు— ఆరణ్యకాండము 177 పుట.

మనఁజేతునిప్పుడు మహిమీఁదననిన— యుద్ధకాం 335 పుట.

కుమ్మరీతికిముందు నగాగమములేమి—

శరభంగమూనియా శ్రమముకే తెంచె—అరణ్యకాం 143 పుట.

తనమదినూహించి ధరణీశుకనియె—యుద్ధకాండము 446 పుట.

అనవుడు వెఱగంది యాజాంబవంతు,

కనియెవిభీషణుం డతిసంభ్రమమున— యుద్ధకాం 424 పుట.

లేఖశకటరేఖ మైత్రి—

రెండుహస్తములెత్తి తెక్కలతోడి— బాలకాండము 24 పుట.

ధరణీశుఁడారాత్రి దప్పితోనంత.

మఱిపొందియాయజ్ఞ మందిరమందు—బాలకాండము 63 పుట.

ధారాకరాళమై దనుజవర్గములఁ,

గాటించినొంచి చీకాకుగావించి— అరణ్యకాండము 155 పుట.

మీజితాపసులను క్రమింగెదవీవు,

వారు తాపసులను వడిఁబోతురెపుడు— యుద్ధకాం 312 పుట.

మొఱపెట్టవార్ధుల మునిచిముంచీడ్చి,

కరుణించివిడువఁడే ఘనుఁడైనవాలి— యుద్ధకాం 330 పుట.

ఈగ్రంథమున నిచ్చటచ్చట నింకను గానంబడుచున్న యిట్టి యలాక్షణికంబు లుత్పన్నంబులగు భాగంబుల సంస్కరించిన లేఖకుల ప్రమాదంబువలనఁ గలిగినవిగా భావించువాఁడను.

ఈరంగనాథకవీంద్రుని కవిత్వము, ప్రౌఢపాకమై రసపూరితమై మృదుమధురపదగుంఫనంబై యర్థగాంభీర్యదాయకంబై యలంకార శోభితంబై చదువఁజదువ మనంబునకెంతయు నానంద సంధాయకంబై యుండును. అన్వయకాఠిన్యములేక సార్థకంబులగు నాంధ్రజాతీయంబులతో నొప్పారుచుండుననుట సర్వ రసజ్ఞ శేఖర సమాంగీకరణ మనుటలో సందేహ మేమాత్రమును గలుగఁజాలదు. అట్టి రామణీయకంబులగు భాగంబులయందుఁ గొన్నింటి నిట నిరూపింతము—

ఆంధ్రపదగుంఫనము—

వ్రతములఁగడుడస్సి వనటులఁగ్రుస్సి,

యతిదుఃఖములఁగుంది యాత్మలోఁగంది

విపులాశ్రువులఁదోఁగి విరహాగ్నిఁగ్రాఁగి,

కపటవృత్తులఁజిక్కి కడుముట్టసుక్కి—

జీసంబుపైరోసి చెలువంబుచాసి
యావిధమదిమాటి యలసతమాటి
చెక్కిటఁజెయిఁజేర్చి చింతలకోర్చి,
దిక్కులేమిఁదలంచి ధృతిదూర డించి
యినరశ్మి వాడిన యెలదీఁగెవోలె,
భువధూమయుతదీప కళికయుఁబోలె

సుందరకాండము 287 పుట.

సాంస్కృతిక సమాసప్రయోగము—

బర్హిణవర్ణ నిబర్హణపవన,
కర్ణచణకాఁతి భువనవేగతురగ
సందోహసంభృత్య స్యందనోత్తమము—ఆరణ్యకాం 152 పుట.

మండితపరివేష మధ్యందినార్క,
మండలపరివేష మహితానుకారి
కుండలీకృతచండ కోదండదండ,
భండనాత్యుత్సాహ బాహువిపై ప్రేయ.

ఆరణ్యకాండము 154 పుట.

చండవాతాహూత జాతడిండీర,
గండూషితాకాశావకాశనీకాశ
వీచీసమూచీన విహరమాణాది,
వైచిత్రకరవాల వరవాలములను.

కిష్కింధాకాండము 224 పుట.

నానార్థదాయక లలితపదప్రయోగము—

పుండరీకంబులఁ జాలుపారువారు,
పుండరీకాక్షులఁ బొలుపారువారు
పుండరీకచ్ఛాయఁ బొలుపారువారు,
పుండరీకోన్నతిఁ బొలుపారువారు.

యుద్ధకాండము 421 పుట.

రామణీయక ప్రయోగము—

కోమలమృదుల దుకూలంబులుండ,
నీ మైలచీర నీ వేల కట్టితివి
పసిడిశలాకతోఁ ప్రబలైన మేనఁ,
బొసఁగ భూషణములఁ బూనవేమిటికిఁ

జలపట్టివెన్నెల చందమా నుదుటఁ,
దలపట్టు వేయ నీ తలఁపెట్టు పుట్టె
నీలాలకంబుల నిగ్గులుదేర,
నేల పాపట దీర్ప వినాళ్లకు రీతిఁ
గెమ్మోవి కినుమడి కెంపుసంధిల్లఁ,
గమ్మ తమ్మల మేల కైకోపు బాల
జిలుగువెన్నెలతేట చిఱునవ్వు మొలక,
మొలిపింప వేటికి మృఖచంద్రునందు.

అయోధ్యాకాండము 84 పుట.

శ్లేషార్థప్రయోగము—

అతశానంత భోగాస్పదంబగుచుఁ,
బాతాళమునుబోలెఁ బరగినదాని
మహనీయశతకోటి మహిమచేనింద్రు,
మహితాలయముఁబోలె మాన్యమైనదాని
నిఖలంబునందును నెగడుతేజమున,
శిఖినివాసముఁబోలెఁ జెలువైన దాని
సమధికంబైన భీషణ వృత్తిగలిగి,
యముని వాసముబోలె నమరినదాని
వివిధ మేదోమాంస వితతిఁ గ్రవ్యాదు,
భవనాంగణము బోలె భాసిల్లుదాని
నిరుపమతర వారుణీయుక్తమగుచు,
వరుణాలయముబోలె వ్రాలినదానిఁ
దిరమైన యా సుగంధి స్పర్శనమున,
మరుదాలయముబోలె మాన్యమైనదాని
విలసిత నిధులచే వెలసి కుబేరు,
నెలవునుబోలె వర్ణితమైనదాని
నుతువిభూతికినెల్ల నునికిపట్టగుచు,
హరు నివాసముబోలె నమరినదాని.

యుద్ధకాండము 881 పుట.

శయ్యాచిత్రము—

మాటమాత్రంబున మహియు నాకసము,
మీటను నాట నమ్మోటియే నేర్చుఁ

గార్చిచ్చుసైసను గరువలినైన,
నార్చను మూర్చను నాతఁడేనేర్చు
భువనంబులన్నియు బూదిగావింప,
నవి బోదిగావింప నతఁడే నేర్చుఁ
బాల్పడ్రబహ్మ్మ డ భాండంబునైన,
నిల్పఁ బగల్ప నా నిపుణుండె నేర్చు.

ఆరణ్యకాండము 159 పుట.

పెట్టిన సొమ్ములు పెట్టలోఁబెట్టి,
దట్టమా కస్తూరి తలపట్టు పెట్టి
మలినవస్త్రముఁ గట్టి మదిసల్కఁ దొట్టి,
చలము చేపట్టి భూస్థలిఁ బండె నంత.

ఆరణ్యకాండము 88 పుట.

చమత్కార సారస్యము—

ఘనమైనపరుష రాక్షసభాషణములు,
సనకాదియోగీంద్ర సన్నుతుల్ గావు
ఉరవడిఁ బరతెంచు నుగ్రదానవులు,
పరిచారకామర ప్రతతులుగావు
చలమున నార్చు రాక్షసభటోత్తములు,
నలిఁ బాడు తుంబురు నారదుల్ గారు
వ్రాలుచు నీమీఁద వచ్చు నా గాలి,
యూలవట్టంబుల యనిలంబుగాదు
యుద్ధరంగం బమృతోదధిగాదు,
యుద్ధంబుమాకి కొలువుండుటగాదు.

యుద్ధకాండము 404 పుట.

శబ్దాలంకార గుంఫము—

రాముని జితభృగురాముని గాంతి,
సోముని సద్గుణస్తోముని కీర్తి
కాముని సౌందర్యకాముని శాంత,
ధాముని రవిసమధాముని బాసి.

అయోధ్యాకాండము 87 పుట.

కమనీయమృదుకర కమలయుగ్మములఁ,
గమలముల్ద్రుంతురు కమలంగఁబట్టి

కమలాకరంబులఁ గమలాప్తకులుఁడు,
కమలారియనుబోలి కమలముల్ నొంచు.

యుద్ధకాండము 272 పుట.

జగతీతనూజాత జగదేకమాత,
నిగమసన్నుతపూత నిగమవిఖ్యాత
యమితగుణోపేత యైనయాసీత— యుద్ధకాం 818 పుట.

అర్థాలంకారవైభవము—

చనుదెంచి రామలక్ష్మణ పయోదముల,
గనుఁగొనిసురజాత కములుబ్బుపగిదిఁ
గనుకొనఁబర్వెడు ఘనపయోదముల,
గనుగొని దివిచాత కములుబ్బఁ దొడఁగె

ధిమిధిమియనుచు మద్దెలమ్రోయు పాట,
లమరసతీమణు లాడు చంపమున
ఘుమఘుమమనుచు మేఘుండుఘుర్జింప,
నమితగేకాస్ఫూర్తి నాడెనెమిట్లు

రాక్షసాంగములపై రాముబాణములు,
లక్ష్యంపఁబడునిట్టి లాగునన్నట్లు
పర్వతాగ్రములపై భయద ఘోషములు,
పర్వి నిర్ఘాతముల్ వడియె నఁదంద

రావణుఁ జంపుచో రఘురాము మీఁద,
దివతలటఁ జూచి దివ్యపుష్పముల
నెడనెడవర్షింతు రీక్రియ ననిన,
వడువున మహిరాలె వర్షోపలములు.

కిష్కింధాకాండము 209 పుట.

వర్షాకాలవర్ణనము—

రావణురాజ్యంబు రఘురాముచేత,
నివిధి చలియించు నింకనన్నగిది
నొలసి యొండొండ విద్యున్నికాయములు,
జలదంబులందుండి చలియింపఁదొడఁగెఁ

గైకొనియింక నిక్ష్వాకువల్లభుఁడు,
నాకారిపైదండు నడచుచున్నాఁడు

అని సురలకుఁజెప్ప నరిగెనో ధాత్రి,
యనవాయువులతోడ నటధూళి మొగసె
నమరులురాముస కైదండనెడలఁ,
గొమరాని భేరులు ఘూపించుపగిది
నున్నతధ్వనులతో నొండొండఁ బర్వి,
మిన్నెల్ల భేదిల్ల మేఘుంబు లటమె
నలరు ప్రావృట్కా-ల మనుపురుషుండు,
లలిమీర నాకాశ లక్ష్మితోఁగదియ
నొగిసరుల్ దెగిరాలు చున్నముత్యముల,
పగిదిఁ దొల్చినుకులు బడియె నందంద.

కిష్కింధాకాండము 209 పుట.

చంద్రోదయవర్ణనము—

కృతకృత్యుఁడగురాము కీర్తిపుష్పములు,
చతురతమై వెదచల్లినయట్లు
కరమొప్పఁజక్క-లు గాన్పించెనంతఁ,
జిరకాలములసీమ శిశువులమామ
పొలుపొందుకలువల పోరానివిఁదు,
కలసిన జక్క-వ కవఁబాపు మందు
పాలవెల్లిని ద్రచ్చి పడసిన వెన్న,
తూలి యఱాఁదలపువ్వు చుక్క-లనవ్వు
నెఱిచకోరకముల నెలనెలపంట,
యూరవేది విరహుల నుడికించు మఁట
గగనంబుతొడవు దొంగలగుండెదిగులు,
నొగినబ్ధిఁబొంగించు నూటపట్టి
హరిహరబ్రహ్మల యానందదృష్టి,
సరసిజరిపుఁడైన చంద్రుండు వొడిచె.

యుద్ధకాండము 301 పుట.

ఇట్టి వర్ణనాతిరేకంబు లీ గ్రంథంబున నందందు నెన్నేనియుఁ బొడఁగట్టుచుండును. ఇట్టి సర్వోత్తమ పవిత్రగ్రంథరాజంబును రసాలంకారభావనాదిక వైభవోపేతంబుగ రచియించిన రంగనాథకవీంద్రుండు తనవిషయమై గ్రంథంబున నెచ్చటను జెప్పుకొనక, తనదివ్యనామంబు

నెంతవఱకు నాచ్ఛాదించుకొనినను, నిష్కళంకవీంద్రునకు లోకవిఖ్యాతం బగు కీర్తి యాచంద్ర తారార్కంబుగ వచ్చియే తీరినందులకు నెంత యును సంతోషింపవలయును, భగవదనుగ్రహ హేతుకంబును బరమపావ నంబును సకల పురుషార్థప్రదంబును గలికల్మష విధ్వంసన చణంబును నగు నేతద్రామాయణామృతంబును నాస్వాదించి యాంధ్రదేశీయు లయిన యీ స్తికసోదర మహాశయు లెల్లరుఁ బరమానందవార్ధి నోలలా డుచు శ్రీసీతాలక్ష్మణ భరత శత్రుఘ్న హనూమత్సమేత శ్రీరామచంద్ర మూర్తుల పరమకారుణ్యంబునకుఁ బాత్రులై విలసిల్లుదురు గాక!

చెన్నపట్టణము,
24-5-27.

విద్వజ్జన విధేయుఁడు,
బొగ్గర - ఆదినారాయణార్యుఁడు.
ప్రధానాంధ్రపండితుఁడు—ముత్యాలపేట హైస్కూలు

హెచ్చరిక

—:*:—

ఇందువలన తెలియజేయుడము యేమనగా పమ్మి త్యాగరాయ శ్రేష్టిగారి మనుమఁడు పమ్మి మన్మథసుందరం వారిచే శ్రీరంగరాథ రామాయ ణము ద్విపదకావ్యము అను గ్రంథము యొక్క కాపీరైటు సర్వహక్కు లను పొందియున్నాము. ఈ గ్రంథము వలయువారు యీ క్రింది చిరు నామాకు వ్రాసి తెప్పించుకోగలరు.

ఇట్లు

☞ సి. జి. మురుగేశ మొదలియార్

ప్రొప్రైటర్—సి. వి. కృష్ణా బుక్ డిపో,
తపాలుపెట్టె నం. 1805 మదరాసు-1

శ్రీ ర స్తు

శ్రీరంగనాథ రామాయణమునందుగల కథాసూచిక

—:*:—

పుటసంఖ్య	విషయము
1	—:* బాలకాండము *:—
4	కథాప్రారంభము
9	దశరథుండు మంత్రులతో పుత్రకామేష్టిసేయ నాలోచించుట
11	ఋశ్యశృంగుండు వారాంగనలతగిలి రోమపాదుని యింటికివచ్చుట
13	దశరథుండు యాగదీక్ష వహించుట
16	దశరథునకు యజ్ఞపురుషుడు దివ్యపాయసమిచ్చుట
17	శ్రీరాముల జననము
19	కౌశికుడు యజ్ఞరక్షణార్థమై దశరథునితో రాముని బంపుమనుట
21	కౌశికునితోడ రామలక్ష్మణుల బంపుట
23	విశ్వామిత్రుడు రామునకు తాటకిజననము చెలుపుట
25	శ్రీరాములకుభృశాశ్వ సంతానములైన యస్త్రశస్త్రముల నిచ్చుట
27	శ్రీరాములకు కౌశికుడు ఆశ్రమాదుల నెరింగించుట
29	రాముని మిథిలానగరమునకు బోవ మునులు ప్రేరేపించుట
30	విశ్వామిత్రుడు తన వంశక్రమంబు చెల్పుట
32	కౌశికుడు కుమారస్వామి జననము చెల్పుట
34	శ్రీరాముడు సగరులవృత్తాంతము చెల్పుమనుట
36	అంశుమంతుడు అధ్వరాశ్వము చెల్చుట
38	భగీరథుడు గంగను దెచ్చుట
41	దేవత లమృతంబు వడయుట
43	సుమతియనురాజు విశ్వామిత్రుని నెదుర్కొనుట
45	గౌతముడు అహల్యకు శాపమిచ్చుట
46	శతానందుడు విశ్వామిత్ర ప్రభావంబు చెల్పుట
49	కౌశికుడు ఈశ్వరుచేత నస్త్రాదులబడసి వసిష్ఠునితో పోరుట
51	త్రిశంకువనకై కౌశికుడు యజ్ఞంబుచేయ నారంభించుట
53	అంబరీషుడు యజ్ఞపశువుగా శునశ్శేపుని గొనిపోవుట
54	విశ్వామిత్రుడు మేనకను గూడుట

పుటసంఖ్య	విషయము
57	జనకమహా రాజు శివుని చాప మెరింగించుట
60	శ్రీరాములు శివునివిల్లు విరుచుట
61	దశరథుడు మిథిలకుబోవుట
63	వసిష్ఠుడు యువనాశ్వుని వృత్తాంతముఁ దెల్పుట
65	శతానందుండు జనకుని వంశక్రమంబు దెల్పుట
67	దాశరథుల నలంకరించుట
69	శ్రీసీతారాముల పాణిగ్రహణము
72	పరశురాముఁడు శ్రీరాముల నెదుర్కొని భంగపడుట
75	దశరథుఁడు పుత్రులందోటొకొని అయోధ్యకేగుట
77	—:* అయోధ్యాకాండము *:—
78	దశరథుఁడు వసిష్ఠాదులతో రామునకు పట్టముగట్ట నాలోచించుట
81	మందర కైకకు దురోక్తులు బోధించుట
84	దశరథుఁడు కైకయింటికి పోవుట
85	కైక తనకిచ్చిన వరముల నడుగుట
88	కైకయింటికి దశరథునిబిల్వ సుమంత్రుడు పోవుట
,,	శ్రీరాములు కైకయింటిలోనున్న దశరథుని పోడగాంచుట
91	కౌసల్య ప్రలాపించుట
93	శ్రీరాములు కౌసల్యకు నీతిదెల్పుట
95	సీతతో రాజ్యాభిషేక భంగ మెరింగించుట
97	సీతవచ్చుటకు శ్రీరాములు సమ్మతించుట
99	శ్రీరాములు త్రిజటాఖ్యునకు గోవులనిచ్చుట
101	శ్రీరాములు సీతాలక్ష్మణసమేతుడై దశరథునివద్దికి వచ్చుట
104	వసిష్ఠులు కైకతో కఠినోక్తులాడుట
105	కౌసల్య సీతకు పతివ్రతాధర్మము దెల్పుట
108	దశరథుడు శమునిల్పునుని సుమంత్రుని బిలుచుట
109	శ్రీరాములు గుహుని జూచుట
111	సుమంత్రుండు అయోధ్యకు రథము దెచ్చుట
115	దశరథుడు కౌసల్యకు తనశాపము దెల్పుట
116	దశరథుడు యజ్ఞదత్తునిజూచి చింతించుట
119	దశరథుఁడు ప్రాణముల విడుచుట

పుటసంఖ్య	విషయము
121	భరతుఁ డయోధ్యకు వచ్చుట
122	భరతుఁడు కౌసల్యయొద్దకుఁ బోవుట
124	భరతుఁడు రామునివద్ధికి పోవుట
126	భరతుఁడు భరద్వాజాశ్రమంబు జేరుట
129	భరతుఁడు మునివేషధారులై రామలక్ష్మణుల పొడగాంచుట
130	దశరథుని మృతి రామలక్ష్మణు లెరుంగుట
133	జాబాలియను ముని శ్రీరామునకు నీతి దెల్పుట
136	—:* ఆరణ్యకాండము *:—
137	శ్రీరాముఁడు దండకారణ్యమునకు బోవుట
139	శ్రీరాముఁడు శరభంగాశ్రమంబు జేరుట
142	శ్రీరాములు అగస్త్యులగాంచుట
143	సుతీక్ష్ణాశ్రమంబునకు వచ్చుట
126	సౌమిత్రి ఖడ్గముగొనుట
147	మునులు జంబుని తపఃప్రభావంబు దెల్పుట
149	శూర్పణఖ రామునిజూచి మోహించుట
151	ఖరుడు సేనలబంపుట
151	ఖరుని సేనలు రాముల నెదుర్కొనుట
155	శ్రీరామునితో ఖరదూషణాదులు పోరుట
158	ఖరుడు శ్రీరాముల నెదుర్చుట
160	శూర్పణఖ రావణునకు శ్రీరాముల రూపాతిశయ ముదెల్పుట
162	మారీచుడు రామునిప్రభావము దెల్పుట
164	మారీచుడు మాయామృగరూపధారియై వచ్చుట
166	మాయామృగము రామునిచే గూలుట
168	రావణుఁడు భిక్షుక వేషధారియై సీతవద్దికేతెంచుట
170	జానకి శోకించుట
172	రావణునితో జటాయువు పోరుట
174	జనకజను అశోకవనమునం దుంచుట
176	శ్రీరాముడు ప్రలాపించుట
179	లక్ష్మణుడు రాముని శాంతిపరచుట
180	జటాయువుకు యగ్ని సంస్కారము సేయుట

పుటసంఖ్య.	విషయము.
183	రామలక్ష్మణులు శబరినిగాంచుట
184	రాముడు ఋష్యమూకమునుజూచి హర్షించుట
187	—:* కిష్కింధాకాండము *:—
189	శ్రీరాములవద్దికి హనుమంతుడు వచ్చుట
190	హనుమంతుడు తనజన్మప్రకార మెరింగించుట
193	సుగ్రీవుడు జనకజ తోలివుచ్చుట
195	వాలి మాయావితో యుద్ధముచేయుట
196	వాలి దుందుభుల యుద్ధము
199	వాలి సుగ్రీవులు పోరుట
201	తార సుగ్రీవునితో బోరవద్దని వాలి నడ్డగించుట
202	అమోఘాస్త్రముచే వాలిగూలుట
205	తార ప్రలాపించుట
207	వాలి సుగ్రీవునకు హేమదామమిచ్చుట
209	శ్రీరాములు రాజ్యవంతముజేరుట
211	లక్ష్మణుడు కిష్కింధకు బోవుట
213	లక్ష్మణుడు సుగ్రీవుని మన్నించుట
215	వానరవీరుల సీతను వెదకబంపుట
217	శ్రీరాములు హనుమంతునిచేత తనముద్రిక నిచ్చుట
218	అంగదాదులు కణ్వాశ్రమముజేరుట
222	అంగదాదులు సంపాతి చూచుట
224	వానరవీరులు తమతమ సత్త్వముల దెలుపుట
225	జాంబవంతుండు హనుమంతుని ప్రార్థించుట
227	హనుమంతునకు మైనాకు డాతిథ్య మొసగుట
230	—*: సుందరకాండము :*—
231	హనుమంతుడు లంకాపురి జొచ్చుట
235	హనుమంతుడు ఉద్యానవనంబు జూచుట
236	హనుమంతుడు సీతనుజూచుట
238	రావణుడు సీతాదేవివద్దికి వచ్చుట
239	జానకి రావణుని తిరస్కరించుట
242	మందోదరి రావణునికి నీతిదెల్పుట

పుటసంఖ్య	విషయము
244	రాక్షసస్త్రీల బాధలను జానకి పలవించుట
246	హనుమంతుఁడు సీతకు తనజన్మము దెల్పుట
247	హనుమంతుఁడుసీతతో శ్రీరాముల క్షేమము దెల్పశిరోరత్నముగొనుట
250	హనుమంతుఁడు అశోకవనము జెరుచుట [ణుడు బాఱుట
252	హనుమంతునిమీదికి రక్తరోముడు మొదలైన రాక్షసులను రావ
254	హనుమంతునిమీదికి అక్షకుమారుడు వచ్చుట
256	ఇంద్రజిత్తు తండ్రినూరార్చి హనుమంతునిపైకి బోవుట
258	హనుమంతుఁడు రావణునికి తనరాక యెరింగించుట
260	హనుమంతుఁడు లంకగాల్చుట
263	అంగదాదులు మధువనంబునకు వచ్చుట
264	హనుమంతుఁడు సీతకు జూచిన తెఱం గెఱింగించుట
267	—:* యుద్ధకాండము :*—
269	హనుమంతుఁడు లంకాప్రభావము దెలుపుట
271	సుగ్రీవుడు కపిసేనల వెడలించుట
273	శ్రీరాములు మహేంద్రాద్రి జేరుట
275	రావణుఁడు మంత్రులతో నాలోచించుట
276	రాక్షసాధిపులు రావణునితో ప్రతాపము దెల్పుట
277	విభీషణుఁడు రావణునియొద్దకుఁ బోవుట
280	రావణుఁడు కుంభకర్ణునితో రామునిరాక యెరిఁగించుట
283	ఇంద్రజిత్తు విభీషణునికి తన ప్రతాప మెరింగించుట
285	రావణుఁడు విభీషణుని దన్నుట
286	తల్లియొద్దకు విభీషణుఁడు వచ్చుట
288	విభీషణ శరణాగతి
289	రామునకు విభీషణునియో న్నత నాంజనేయుం డెఱింగించుట
,,	విభీషణుఁడు శ్రీరామచంద్రుని నుతించుట
290	శ్రీరామచంద్రుఁడు విభీషణు ననుగ్రహించుట
,,	విభీషణుడు రా . నకు రావణునిబలం బెఱిఁగించుట
98	శ్రీరాముఁడు విభీషణునకు లంకాభిషేకము సేయుట
295	శ్రీరాములు దర్భశయనము సేయుట
297	శ్రీరాములు సముద్రునిమీఁద బ్రహ్మాస్త్ర మేయుట

పుటసంఖ్య	విషయము
299	శ్రీరాములు సుగ్రీవునితో సేతువుగట్ట నాజ్ఞాపించుట
303	శ్రీరాములు సేతువునుజూచి సంతోషించుట
305	శ్రీరాములు సువేలాద్రిజేరుట
308	శుకకేశి రావణునకు బుద్ధిచెప్పుట
310	శుకకేశి రావణునకు రామునిమహిమ చెప్పుట
311	శుకకేశి రావణునికి జలప్రళయము చెల్పుట
314	రావణుని కతికాయుడు నీతిచెప్పుట
316	రావణునకు శుకసారణులు కపిపుంగవుల చెలుపుట
319	శుకుడు శ్రీరాముల తేజోవిశేషములు చెల్పుట [జూపి వెరపించుట
321	సీతకు శాంబరీమాయచే గల్పితంబైన శ్రీరాముల శిరోధనుర్వులను
321	మాల్యవంతుడు రావణునితో నీతిచెప్పుట
326	సుగ్రీవుడు రావణునితో మల్లయుద్ధము చేయుట
328	శ్రీరాముడు వానరులచే లంక ముట్టడివేయించుట
330	అంగదరాయభారము
332	రావణు డంగదునితో దనపరాక్రమము చెప్పుట
335	రావణుడు తనభటులతో నంగదునిబట్టి కట్టుండని నియమించుట
336	రావణుడు యుద్ధసన్నద్ధుడై యుత్తరగోపురమునకు వచ్చుట
338	శ్రీరాములు రావణునిఛత్రచామరంబులు బాణములతో బెగసేయుట
341	వానరరాక్షసుల ద్వంద్వయుద్ధము
344	యుద్ధభూమి వర్ణనము
345	సాయంకాలాది రాత్రివర్ణనము
347	ఇంద్రజిత్తు మాయాయుద్ధము సేయుట [దుఃఖించుట
349	ఇంద్రజిత్తుచే నాగపాశబద్ధులై యున్న రామలక్ష్మణులఁజూచి సీత
352	ఇంద్రజిత్తు రెండవసారి యుద్ధమునకువచ్చుట
353	నారదుడు శ్రీరాములవద్దకి వచ్చుట
356	ధూమ్రాక్షుఁడు యుద్ధమునకువచ్చుట
358	అకంపనుఁడు యుద్ధమునకువచ్చుట
360	మహోదరుఁడు యుద్ధమునకువచ్చుట
361	రాక్షసులతో వానరులు ఘోరయుద్ధము సేయుట
363	మహానాదుఁ డంగదునితో బోరి మడియుట

పుటసంఖ్య	విషయము
365	మహోకాయుం డంగదునితో మల్లయుద్ధముసేసి మడియుట
367	ప్రబహస్తునియుద్ధము
370	మందోదరి రావణునితో శ్రీరాముల పరాక్రమము చెల్పుట
372	రావణుడు యుద్ధమునకు వచ్చుట
379	రామ రావణుల ప్రథమయుద్ధము
381	కుంభకర్ణుని నిద్రమేల్కొనజేయుట
386	విభీషణుడు శ్రీరాముతో కుంభకర్ణుని శాపప్రకారము చెల్పుట
387	రావణునకు కుంభకర్ణుడు నీతిచెప్పుట
389	రావణుడు కుంభకర్ణునిం దిరస్కరించుట
392	కుంభకర్ణుడు యుద్ధమునకు వెడలుట
394	వానరవీరులు కుంభకర్ణునితో యుద్ధముసేయుట
399	సుగ్రీవుడు కుంభకర్ణునిచే మూర్ఛనొందుట
400	సుగ్రీవుడు మూర్ఛదేరి కుంభకర్ణుని విరూపునింగా జేయుట
402	విభీషణుడు కుంభకర్ణునికి నీతిచెప్పుట
404	శ్రీరామునిచే గుంభకర్ణుడు గూలుట
406	రావణుండు కుంభకర్ణుని మరణమునకు శోకించుట
408	అతికాయమహోదరులు మొదలగువీరులు యుద్ధమునకు వెడలుట
411	అంగద నరాంతకుల ద్వంద్వయుద్ధము
413	హనుమంతుడు మొదలగువారలు త్రిశిరాది రాక్షసవీరుల జంపుట
415	విభీషణుడు శ్రీరాముల కతికాయుని ప్రభావముం దెలుపుట
418	లక్ష్మణాతికాయుల ద్వంద్వయుద్ధము
419	అతికాయుడు లక్ష్మణునిచే జచ్చుట
420	ఇంద్రజిత్తు మాడవమాటు యుద్ధమునకు వెడలుట [దించుట
423	ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రముచేరాముడు మొదలగువారలమూర్ఛనొం
425	ఆంజనేయుడు ఓషధీశైలమూ దెచ్చిరామలక్ష్మణాదులమూర్ఛ దే
427	వానరులు లంకంగాల్చుట [లించుట
429	కుంభనికుంభాదులు యుద్ధమునకువచ్చుట
431	కుంభనికుంభుల యుద్ధము
433	మకరాక్షుడు యుద్ధమునకువచ్చుట [యుద్ధముచేయుట
435	ఇంద్రజిత్తు హోమముచేసి కృత్తియనుశక్తిబుట్టించుకొనిమాయా

పుటసంఖ్య	విషయము
438	శ్రీరాము డాగ్నేయాస్త్రముచే నింద్రజిత్తుని మాయదెరల్చుట
440	ఇంద్రజిత్తు హోమముచేసి శస్త్రసమేతముగా రథమునుబడయుట
443	ఇంద్రజిత్తు మాయాసీతను దెచ్చి తలదరుగుట
414	ఇంద్రజిత్తు నికుంభిళ యాగముచేయుట
447	విభీషణుఁ డింద్రజిత్తునిమాయ శ్రీరాములతోఁ జెప్పుట
448	లక్ష్మణుఁడు యుద్ధమునకు వెడలుట
451	ఇంద్రజిత్తు లక్ష్మణుల ద్వంద్వయుద్ధము
456	లక్ష్మణునిచే నింద్రజిత్తు చచ్చుట
459	రావణుం డింద్రజిత్తు మరణమునకు శోకించుట
460	రావణుండు సీతను దెగవేయఁబోవుట
461	ఇంద్రజిత్తుభార్య సులోచన శోకించుట
463	సులోచన శ్రీరాముల నుతించుట
466	సులోచన సహగమనము సేయుట
468	మూలబలయుద్ధము
470	శ్రీరాముడు మూలబలంబులపై మోహనాస్త్రమేయుట
472	రాక్షసస్త్రీలు రావణుని నిందించుట
475	రావణుఁడు రెండవసారి యుద్ధమునకు వెడలుట
477	సుగ్రీవునిచే నిరూపాక్షుడు మొదలగు రాక్షసవీరులు చచ్చుట
474	రావణుఁడు రామలక్ష్మణులపై గదియుట
482	రావణునిశక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట
483	రావణుఁడు విభీషణాదుల మాటల దలంచి చింతించుట
485	లక్ష్మణునిమూర్ఛకు శ్రీరాముఁడు శోకించుట
487	హనుమంతుఁడు సంజీవకరణికొరకు ద్రోణాద్రికిబోవుట
,,	కాలనేమి వృత్తాంతము
490	హనుమంతుని మకరిమ్రింగుట
491	ధాన్యమాలి తన శాపప్రకారము హనుమంతునితో జెల్లుట
493	మునివేషధారియగు కాలనేమిని హనుమంతుండు చంపుట
496	హనుమంతునితో మాల్యవంతుడు పోరుట
497	శ్రీరాముఁడు లక్ష్మణునిఁజూచి పరితపించుట
500	సుషేణుఁడు సంజీవకరణిచే లక్ష్మణుని మూర్ఛఁ దీర్చుట

పుటసంఖ్య	విషయము
503	శుక్రునివద్ద రావణుఁడు శోకించుట
,,	రావణుఁడు పాతాళహోమముసేయుట
506	అంగదుండు మందోదరిని రావణునివద్దికి సీడ్కొనివచ్చుట
508	మందోదరి శ్రీరాములమాహాత్మ్యము రావణునికిఁ దెల్పుట
510	రావణుఁడు మూడవసారి యుద్ధమునకు వెడలుట
513	ఖడ్గరోముడు మొదలగు రాక్షసులు వానరవీరులతో యుద్ధముసే[యుట
515	దేవేంద్రుడు శ్రీరామునకు రథముంపుట
517	రావణుఁడు శ్రీరాములపై శూలమువేయుట
518	శ్రీరాముల కగస్త్యులాదిత్య హృదయ మపదేశించుట
524	శ్రీరాములు రావణుని కరశిరంబులు దెగనేయుట
525	రావణుని కరశిరంబులు మరల మొలచుటకై శ్రీరాములు చింతిం[చుట
528	రావనుఁడు బ్రహ్మాస్త్రముచే మడియుట
529	మందోదరి మొదలగు రావణునిభార్యలు శోకించుట
532	విభీషణుఁడు మందోదరిని చూచి దుఃఖించుట
534	విభీషణుని లంకాభిషేకము
536	శ్రీరాములు విభీషణునితో సీతనుదెమ్మనుట
538	సీత యగ్నిచొచ్చుట
539	అగ్నిదేవుడు సీతను శ్రీరాముల కొప్పగించుట
543	శ్రీరాములు పుష్పకవిమానమెక్కి యయోధ్యకుచనుట
544	శ్రీరాములు సీతకు రాక్షసవీరుల విక్రమముదెల్పుట
546	శ్రీరాములు లింగప్రతిష్ఠసేయుట
549	శ్రీరాముఁడు మార్గమధ్యములోని విశేషములు సీతకెఱిఁగించుట
550	శ్రీరాములు భరద్వాజాశ్రమంబునకు వచ్చుట
553	హనుమంతుఁడు భరతునిజూచుట
556	భరతుఁడు వసిష్ఠుడు మొదలగువారలు శ్రీరాముల నెదురుకొనుట
558	శ్రీరాము లయోధ్యఁజేరుట
560	శ్రీరాముల పట్టాభిషేకము

శ్రీరంగనాథ రామాయణమునందుగల కథాసూచిక సమాప్తము.

శ్రీ రస్తు

శ్రీహయగ్రీవాయనమః

—(*)—

శ్రీ సీతా లక్ష్మణ భరత శత్రుఘ్న హనుమత్సమేత
శ్రీరామచంద్ర పరబ్రహ్మణేనమః

శ్రీ రంగనాథ రామాయణము

బాలకాండము

—(ం)—

శ్లో. చరితం రఘునాథస్య శతకోటి ప్రవిస్తరమ్,
ఏకైకమక్షరం ప్రోక్తం మహాపాతక నాశనమ్,
రామాయ రామభద్రాయ రామచన్ద్రాయ వేధసే,
రఘునాథాయ నాథాయ సీతాయాః పతయేనమః.

శ్రీకామినీనాథు జితదైత్యనాథు ♦ లోకరక్షణ కృత్యలోకైకనిత్యు
నిత్య సదానందు నిర్వాణకృత్యు ♦ కృత్యకిదూరుడ కృత్రిమోదారు
నాధారకమల మధ్యామోదభేద ♦ సాధనక్రమ సమాచరణషట్చరణ
సింధురవరదునా శ్రితలోకబంధు ♦ బంధమోచను బలిబంధనోద్యగు
నారూఢపంచ దశాక్షరప్రసవ ♦ నరిజాతాకారుఁ బ్రణవానుకారు
నగ్రామగోపికా భ్యంతరవ్యగ్రు ♦ నగ్రసదాకారు నాకారరహితు
యోగిమానసల సద్యోంకారదీపు ♦ యోగసందర్శితా భ్యుదయప్రచారు
శ్రుతిశిరోభాగ విశుద్ధచైతన్య ♦ నతిలోకుసర్వ లోకాశ్రయజ్ఞాను
నఖలాండమా క్రిక యతనిత్యసూత్రు ♦ నఖలతత్వాతీతు నాత్యంతరహితు
నమలాత్మనక్షరు నామ్నాయకమల ♦ కమలాక్షనక్షీణ కల్యాణసదను
శంకావినిర్ముక్త సద్భక్తవర్య ♦ కైంకర్యవత్సలుఁ గారుణ్యసింధు
బోధకుండైవచ్చి బోధ్యమైతోఁచి ♦ బోధమైవీక్షించు పూర్ణస్వరూపు
నాదితత్వమిత త్వ మస్యాదివాక్య ♦ భేదాతిదూరున భేద్యస్వరూపుఁ

గడుగొనినియతులై కర్మబంధములు ♦ గడచియేకతమునఁ గదలకనిలిచి
పరిమితాసనములఁబదిలుఁడై యుండి♦యరుమగానింద్రియవ్యాప్తులమఱచి
వెలయఁజెబ్బదిరెండు వేలనాడులను ♦ గలయవివేకించి కసటువోఁదుడిచి
కవరెండత్రోవఁల గైకొనిమెలఁగు ♦ పవనునినిరోధించి పశ్చిమవీథి
జొనిపికోణత్రయ శుద్ధిగావించి ♦ మనసుతోడనెకూడ మరిపించి దెచ్చి
కుండలినిజశక్తిఁ గూర్చిసంప్రీతి ♦ నొండొండఁగమలంబులొగినాఱు గడచి
యటఁజాద్రమండలం బల్లనఁజేర్చి ♦ యటఁపరమవ్యోమమైతన్ను మఱచు
పరమయోగీంద్రుల భావమ్ముకీఁడ ♦ పరికింపదానైన బ్రహ్మస్వరూప
మిగిరెంటఁబెరయకమాటఁ నీర్పడక ♦ తగిలినాల్లవత్రోవతత్త్వమైయుండి
యైదింటికాదిమై యూతటిఁగడచి♦యాదికినాదిమై యమరిన దివ్వఁ
డనుతరనిర్మలాం తర్నాడియూప♦మనుయూపమగుమనంబాబద్ధపశువు
నిష్ఠాభిరతివేది సిఖలేంద్రియములు ♦ కాష్ఠములొబ్బ మఖండపావకుఁడు
యోగాగ్నృతము ఘృతముజ్జ్వలానంద ♦

యోగంబుఫలముగా నొగిజెల్లుచున్న
యభిమతాంతర్యజనానూనకర్మ ♦ విభవంబుకడపటి విలసిల్లుపరముఁ
బరమేశుసవ్యయుఁ బరమకల్యాణుఁ ♦ బరమాత్మువపగోప్తుఁబ్రభ్వీణకీర్తి
మాదేవుఁగమలాక్షు మమ్మేలుదేవు ♦ నాదినారాయణు నఖలలోకేశు
భావించిగీర్తించి ప్రార్థించిమ్రొక్కి ♦ సేవించియభిమత సిద్ధిగావింప
హారకర్పూర నీహారగోక్షీర ♦ తారకాకృతిశారదా దేవిఁగొలిచి
చారురామాయణ చంద్రాబ్ధియగుచు ♦ వారకవిసిలు వాల్మీకిదలఁచి
భారతమంజరీ పారిజాతంబు ♦ సారమానసుఁ బరాశరసూనుఁదలచి
యతనితనూభవుఁ నాశుకబ్రహ్మ ♦ నతిభక్తియుక్తిమై యభినుతిచేసి
యేకథఁజెప్పిన నెల్లసజ్జనులు ♦ సేకొనికీర్తులు చేయుచునుందు
రేకథఁజెప్పిన నిహపరోన్నతులు ♦ ప్రాకటంబుగఁజేర్చిఫలియించుఁబీతి
నేకథఁజెప్పిన నీప్సితార్థములు ♦ గైకొనిపుణ్యముల్ గడఁగికాన్పించు
ననువిచారములునాయంతరంగమునఁ♦గొనకొనికృతిసేయఁగోరుచున్నం
శ్రీరమణీయులై సృష్టిమత్తములు ♦ గోరివర్ణనసేయఁ గోనవఁశమునత్ర
ఫలితనదాచార భానుడైతోఁచి ♦ కలికాలదోషాంధ కారంబుదోలి
గురుబుధపదముల కొలఁదులెదిలిసి ♦ పరనృపనక్షత్ర పఙ్క్తిలక్షణంచి
నిత్యపుణ్యోదయ నియతిఁబొందు ♦ నత్యున్నతప్రతాపాభిరాముసకుఁ
గరదీప్తినిజఖడ్గ గంగాంబుధార ♦ బరధరణీపాల ఫాలాటీరముల
గలపూర్వగర్వపంకములొప్పఁగడుగు♦నలవుమైనసమానుఁడగుసత్యనిధికి

శరణార్థి రాజన్యషట్పదాధార ♦ కరపద్మనకుఁగోన కాటభూపతికిఁ బొందు
నయన యోదయదయాయతనిత్యమకికిఁ♦బ్రియతనూజన్ముఁడై పృథ్విఁబెం
రుద్రప్రతాపుండు రుద్రనిర్మలుఁడు ♦ రుద్రాత్తుడగుగోన రుద్రనకేంద్రు
పౌత్రుఁడభంగుఁడ ప్రతిమవిక్రముఁడు ♦ గోత్రధీరుఁడు కులగోత్రవర్ధనుఁడు
దివిజేంద్రవిభవుఁడు ధీరవర్తనుఁడు♦భువనవిఖ్యాతుఁడు బుద్ధభూపాలు
తనుజన్ముఁడఖీణ దాక్షిణ్యధనుఁడు ♦ ధనధాన్యధనదుండు ధర్మధర్మజుఁడు
అతిపుణ్యసౌజన్య డరిభీమజన్య ♦ డతిశౌరశరజన్ముఁ డాజన్మశుభుఁడు
కామినీకాముఁడఖండవిక్రముఁడు ♦ రామతతోదారరణవిశారదుఁడు
చందనమందార చంద్రికాహార ♦ కందళితుఁడేందు ఘనకీర్తిధనుఁడు
పరఁగకోనాన్వయ పారిజాతమునఁ ♦ పరిపక్వఫలభాతి బరగినవాఁడు
పొలుచుకోనాన్వయ పూర్వాద్రియందు ♦

వెలుగుభానుఁడుమోలె విలసిల్లువాఁడు

దొరసికోనాన్వయ దుగ్ధాంబురాశిఁ ♦ బరిపూర్ణచంద్రుఁడై భాసిల్లువాఁడు
నిక్కియంతంతకు నిర్మలంబగుచు ♦ దిక్కులఁదనపేర్మి దీపించువాఁడు
దానధర్మక్రియా తాత్పర్యకేళిఁ ♦ దానమైవినుతులఁ ధనరారువాఁడుఁ
మగటిమినసమాన మహిమదీసింప ♦ బగతుఱవలీల భంజించువాఁడు
బలవదుగ్రారాతిబలసముద్రములఁ♦గలఁచుమోమంధాద్రిగతిబేగ్గువాఁడు
విమలోగ్రరాజన్య విపులాంధకార ♦ కమలాప్తబింబ ఖడ్గప్రభావిభవ
విలసితామరవధూవిమలాస్యకమల♦ములవీరమధుకరంబులగూర్చువాఁడు
అరినృపప్రాణాని లాహారభుజగ ♦ వరభుజాస్థాపితా వనిగలవాఁడు
కురుకేకళావంతి కుంతలద్రవిళ ♦ నరనాథసభల వర్ణనకెక్కువాఁడు
ఆతతసామభేదాదులనొప్ప ♦ నీతిక్రమంబుల నెరసినవాఁడు
రమణమై నాదిమరాజన్యరీతి ♦ నమితమై భవముల నమరినవాఁడు
వినయనయోపాయ విజయసుస్థిరుఁడు ♦ మనుమూర్ధనిష్ఠలమ్మాపాలవరుఁడు
రాజసర్వజ్ఞుండు రాజసింహుండు ♦ రాజశిరోమణి రాజపూజితుఁడు
సకలజగద్ధితచాతుర్యధుర్యుఁ ♦ డాకనాఁడుకోలుపునన్నతుండగుచు
బహుపురాణజ్ఞులుబహుశాస్త్రవిదులు♦బహుకావ్యనాటకప్రౌఢమానసు
హితులుమంత్రులు పురోహితులునాశ్రితులు ♦

సుతులురాజులుబహు శ్రుతులునుగొల్వ

దీపించిభూలోక దేవేంద్రుపగిది ♦ నేపారియున్నచో నింపుసాపాది
రసికులుభారత రామాయణాది ♦ రసగోష్ఠిఁజెల్లింప రసికశేఖరుఁడు
రామకథాసుధా రస రక్తుడగుచు ♦ నామహాసభలోన నందఱిఁజూచి

రమణమై దెనుగున రామాయణంబు ♦ క్రమమొప్పఁజెప్పెడిఘనకావ్యశక్తి
గలకవులెవ్వాకు గలుగుదిననుచుఁ ♦ దఁపోయవిబ్ధుల ధరణిపాలునకు
నున్నతమూర్తికి నురుయశోనిధికి ♦ విన్నవించిరివేడ్క- విబుధులుగడఁగి
నీతనూజన్ముఁడునిపుణమానసుఁడు ♦ ధూతకల్మషుఁడుబంధురనీతియుతుఁడు
సర్వజ్ఞుడనఘుఁడు చతురవ రనుఁడు ♦ సర్వపురాణ విచారతత్పరుఁడు
కమనీయబహుకావ్యకౌశలవిచక్షణుఁడు సుమనోమిపోషణోత్సుకసుధాన్నతు
కవిసార్వభౌముఁడు కవికల్పతరువు ♦ కవిలోకభోజుండు కవిపురందరుఁడు
ప్రత్యర్థిరాజన్య బలవజ్రపాణి ♦ ప్రత్యర్థి నృపదావ పావకోజ్వలుడు
భీకరకరఖడ్గ బింబితస్వర్గ ♦ లోకానురక్త త్రిలోకదుర్దముఁడు
వరసాధుజలజాత వనజాతహితుఁడు ♦ పురుషచింతామణి బుద్ధభూవిభుడు
నీకతిథక్తుండు నిఖిలశబ్దార్థ ♦ పాకజ్ఞుడత్యంత పాండిత్యధనుడు
మతీయరామాయణ మర్మధర్మజ్ఞ ♦ డెఱుఁగునాతనిబిల్వమీకథ జెప్ప
ననినమజ్జనకుడుదాత్తవర్తనుఁడు ♦ ననునర్థిబిలిపించి ననుగారవించి
భూమిగవీంద్రులు బుధులునుమెచ్చ ♦ రామాయణాబుపురాణమార్గంబు
తప్పకనాపేర దగనంధ్రభాష ♦ జెప్పిప్రఖ్యాతంబు సేయింపుమిద్వి
ననియానతిచ్చిన నమ్మృదూక్తులకు ♦ ననయంబుహర్షించి యట్లకావింప
బనిపూనియరిగండ భైరవుపేర ♦ ఘనుపేర మీసరగండాంకుపేర
లలితసద్గుణగణా లంకారుపేర ♦ నలఘునిశ్చలదయా యతబుద్ధిపేర
నాతితికృతిపేర నతిపుణ్యపేర ♦ మాతండ్రివిబ్ధ లక్ష్మానాదుపేర
రాజులుబుధులును రసికులుసుకవి ♦ రాజులుగొమ్మని రాగిల్లిపొగడ
బదములర్థంబులు భావములల్లతులు ♦ పదశయ్యలర్థ సౌభాగ్యములల్లతులు
రసములకల్పన ల్వాససంగతులు ♦ ననమాసరీతుల ననియుగిలుగ
నాదికవీశ్వరుడైన వాల్మీకి ♦ యాదరంబున బుణ్యులందరుమెచ్చ
జెప్పినతెఱుగున శ్రీరామచరిత ♦ మొప్పజెప్పెద గథాభ్యుదయమెట్లనిన

కథా ప్రారంభము

ఘనతపస్వాధ్యాయ కమనీయశీలు ♦ మునినాథునారద మునిలోకవంద్యు
ననఘుతపోనిధి మైనవాల్మీకి ♦ కనుగొని యొకనా ఁ కరమర్థినడిగె
ఎవ్వడు శ్రీమంతు డెవ్వడుశాంతు ♦ డెవ్వడుఘనపుణ్యు డెవ్వడున్నతుడు
ఎవ్వడు నీతిజ్ఞు డెవ్వడుప్రాజ్ఞు ♦ డెవ్వడు దుర్దముం డెవ్వడు త్తముడు
ఎవ్వడు జితకాము డెవ్వడజేయు ♦ డెవ్వడునిరసూయు డెవ్వడాధ్యుడు
ఎవ్వడు సుప్రతుం డెవ్వడుదారు ♦ డెవ్వడుసుచరిత్రుఁ డెవ్వండుసముడు
ఎవ్వని కిన్కకు నింద్రాదిసురలు ♦ దవ్వుదవ్వులనుండి తలఁకుచుండుదురు

అట్టివాఁడిలఁబుట్టి యరిగెనోయిప్డు ♦ పుట్టెనోయిటమీఁదఁబుట్టనున్నాఁడో
యనినఁద్రిలోకజ్ఞుఁడై ననారదుడు ♦ దనబుద్ధినెంతయుఁ దలపోసిచూచి
యీవసుహిశీవిష్ణుఁడిపుడుజన్మించె ♦ రాముఁడై దశరథరాజునకతఁడు
నియతాత్ముఁడతిశౌర్యనిధికృపాజలధి జయశాలిస్వజనరక్షణవిచక్షణుఁడు
కంబుకంధరుఁడు చక్కనిమేనివాడు ♦ బిబారుణోష్ఠుండు పీనవక్షుండు
వెడదకన్నులవాఁడువిపులాంసతలుఁడు నిడుదచేతులవాడునియతవర్తనుడు
వేదవేదాంగ కోవిదుఁడుకోదండ ♦ వేదవిదుండు వివేకభూషణుఁడు
కమలాహృతేజంబు కడలిగాంభీర్య ♦ మమరాద్రిధైర్యంబునవనిసైరణయు
ధనదునిత్యాగంబుదనయఁదుమిగుల ♦ ననువొందునిత్యకల్యాణవిగ్రహుఁడు
కౌసల్యకానంద కరుఁడట్టిరాముఁ ♦ నాసక్తియూవరాజ్యాభిషిక్తునిఁగఁ
బట్టంబుగట్ట భూపతిసమకట్ట ♦ నట్టడిక్కిక సంగరముసఁదొల్లి
రెండువరంబు లర్థించినదాఁట ♦ జండించికానన స్థలికిరాఘవునిఁ
బనిచినజనకుని ప్రతినకై పూని ♦ జనకజాలక్ష్మణ సహితుఁడై వెడలి
దేవనంబునను నెఱేవనంబునను ♦ భావనమునిచర్యఁబరగుసంయముల
గరుణమైఁగాపాడి ఖరదూషణాది ♦ శిరములుశరములఁ జెందుజెండాడి
ఋష్యమూకంబున నినజఁజేపట్టి ♦ వశ్యతనొకకోల వాలిదూలించి
సీతకై చలపట్టి సేతువుగట్టి ♦ పాతకదశకంఠు పదితలల్గొట్టి
సీతతోఁగూడియా శ్రితలోకపారి ♦ జాతఁబువనచర జాతంబుగొలువ
నింద్రాదివినుతుఁడై యేతెంచిరామ ♦ చంద్రుఁడునిజపూర్వ సామ్రాజ్యలక్ష్మి
పాలించుచున్నాఁడుప్రజలకువేడ్క ♦ గీలించుచునుగృతకృత్యుఁడై యనుచు
నారామచరితమా ద్యంతఁబుచెప్పి ♦ నారదమునిపోయె నలినజుపురికి
మునిపతివాల్మీకిముదమొప్పనంత ♦ దనశిష్యుఁడగుభరద్వాజుండుఁదాను
ప్రకటింపసజ్జన భావంబుపోలె ♦ నకలుషజీవనంబై కరంబలరు
తమసానదికిబోయి తన్నలివారిఁ ♦ దమయనుష్ఠానము ల్దగఁజేయుచుండి
యాయేటిదరిఁగ్రౌంచ యమళంబుపేమఁ ♦

గాయజుకేళిమై గవయుచోనొకటి
నొకబోయచంపిన నున్నయాక్రౌంచి ♦ ప్రకటశోకంబునఁ బలవింపజూచి
దగవుకుధర్మంబు తలపోసిమౌని ♦ పగదాయునబ్బోయ పైనలఁ-వోడమి
యోరినిపాదుండ యోరిపాపాత్మ ♦ యోరిక్రౌంచీమి యొనరించిరోని
కామి చిక్రౌంచము ల్గవయుచోనొకటి ♦ నేమిటిక్రౌంచి తిబ్బంగిగదిసి
యీపాతకమునన నేకదుఃఖములు ♦ ప్రాపించితిరుగుముబహుసత్సరములు
అనిబోయశపియించి యంతవాల్మీకి ♦ దనశిష్యుడగు భరద్వాజునెంజూచి

ఛందోనిబద్ధమైనమవర్ణపఙ్క్తి ♦ బొందినాలుగుపదంబులహృద్యమగుచు
నిదిచాలనిస్మయ మీశాపవాక్య ♦ పదములుదమయంత బద్యమైనిలిచె
ననినభరద్వాజ డాదిగాశిష్య ♦ లనుర క్తిఁబరియించి రాపద్యమంత
ననఘుడావాల్మీకి యాశ్రమంబునకుఁ ♦

జనియున్నచోబ్రహ్మ చనుదెంచుటయును
నెమ్మోగిపదములఁ కెరగిఁతోడ్తెచ్చి ♦ కుదురుగాగుశపీఠిఁ గూర్చుండజేసి
కరమర్థిబూజించి కరములుమొగిచి ♦ పరగశాపాఖ్యర పద్యంబుఁబదువ
వినిబ్రహ్మనగిపద్య విషయమైవాణి ♦ యనఘుసీముఖమున ననతరించినది
శ్రీరాముచరిత మశేషంబుఁనీకుఁ ♦ గోరినారదుఁడు స కోసించిచెప్పి
నదివి స్తరించి నీ నఖిలంబు చెప్పు ♦ నదిసర్వమునుదోచు ననిచెప్పిపోయె
నీరీతిగృపవరం బిచ్చినన్నించి ♦ పారసగర్భుండు ననినపిమ్మటను
మతినిర్మలధ్యాన మతిభూనిమౌని ♦ తతిగొనిసకలంబు దలపోసిచూచి
రఘుచరిత్రము దశరథుచరిత్రంబు ♦ రఘురాముజన్మంబు రామావ తరము
తాటకవధయును దండరాక్షసుల ♦ యాటోపహరణంబు యజ్ఞరక్షణము
దనరుగంగామహత్వంబుగౌతముని ♦ వనితనుశాపంబువలనఁబాచుటయు
ధనువ్రుంచుటయు సీతావివాహంబు ♦

చనుచోటజమదగ్ని జాతునాగ్రహము
రామాభిషేక సంరంభంబుమాన్ప ♦ కామినికైకేయి కష్టభాషణము
నభిషేకవిఘ్నంబు నడవికిరామ ♦ విభుడుమోహ్వటయు భూవిభునిశోకంబు
దశరథుమరణంబుదశరథరాము ♦ గుశలసంభాషియైగుహుడుగాంచుటయు
నురుపుణ్యులటగంగ యుత్తరించుటయు ♦

వరతపోనిధి భరద్వాజుఁగాంచుటయు [టయు
నరిగియాచిత్రకూటాద్రి యెక్కుటయు ♦ భరతుండురఘురామపర్జవచ్చు
నన్న చేఁబాదుక లర్థియైబడసి ♦ మన్ననలింపార మగుడివచ్చుటయు
దండకాగమనంబు తగిలివిరాధుఁ ♦ దండవిక్రమునందుసంహరించుటయుఁ
బరమపుణ్యునిశరభంగుఁ గాంచుటయుఁ ♦
బరువడిమునులతోఁ బ్రతినలాడుటయు [వడయుటయు
చనియయ్యగస్త్యు నాశ్రమముఁజొచ్చుటయు ♦ మునిచేతదివ్యాస్త్రములు
ప్రసక్తిరామానుజుండు శూర్పణఖ ♦

ముక్కును జెవులును ద్రెంపుటయు
నదివోయిఖరదూషణాదిరక్కసుల ♦ కొదవచెప్పినవారునొడువవచ్చుటయు
నురువడిరఘురాముడొక్కఁడేకడగి ♦ ఖరదూషణాదులఖండించుటయును

నటరావణునిబుద్ధినలుకపుట్టుటయు ♦ గుటిలమారీచుండుక్రొవ్విచచ్చుటయు
నసురాధిపతిసీతనపహరించుటయు ♦ విసువకరాముడు విలపించుటయును
ననిజటాయువుచావునవలగబన్ధు ♦ గనుటయుమతిపంపకడకుబోవుటయు
గరమర్థిఋష్యమూకమునసుగ్రీవు ♦ డరుదెచికనుటయునతనిసఖ్యంబు
వాలిసుగ్రీవుల వైరంబు తెఱగు ♦ వాలినొక్కమ్మున వధియించుటయును
తారావిలాపంబు దశరథనూను ♦ డారవిసూనురాజ్యమున నిల్పుటయు
మానపతియంత మాల్యవంతమున ♦ వానకాలంబెల్లవసియించుటయును
గాకుత్థ్సకోపంబుకపిసమాగమము ♦ నేకతంబునముద్రికిచ్చిపుచ్చుటయు
నలయక్షకపులు సీతాన్వేషణంబు సలుపుటయునుబిల సందర్శనంబు [ము
నాఋణంబునమహేంద్రాద్రియెక్కటయు ♦ బఱీంద్రుడైనసంపాతిదర్శన
వనధిఘనమును వనధిమధ్యమున ♦ జనుచోటమైనాక సందర్శనంబు
మదమెత్తిసింహిక మారుతసూను ♦ గదిసిచచ్చుటయులంకాప్రవేశంబు
నంతఃపురంబున కరిగిచూచుటయు ♦ నంతనశోకవనావలోకనము
దెఱగొప్పనందువై దేహిగాంచుటయు ♦ నెరుకకునానవాలిచ్చిదేర్చుటయు
బెనచియావనమెల్ల బెఱికివైచుటయు ♦ హనుమంతుడత్తఱినతఱుజంపుటయు
బవనజుడటబట్టువడిపోవుటయునుగవిసింకాపురిగలయగాల్చుటయు [యు
మానినీమణిశిరోమణియిచ్చుటయును ♦ మానితాత్ముండబ్ధిమరలదాటుట
మధుసూదనహారణంబుమణిప్రీతినిచ్చి ♦ యధికతిమారుతియాశ్వసించుటయు
నినకులాధిపుడుదండెత్తిపోవుటయు ♦ వనధితీరంబునవచ్చినిల్చుటయు [ను
వనరాశిత్రోవయివ్వకక్రొవ్వుటయురు ♦ గొనకొనిరాముడుగోపిన్చుటయు
నంతవిభీషణుడధిపుగాంచుటయు ♦ జింతించుటయుమరి నేతుబంధనము
జలదిదాటుటయునుజనిలకుమార ♦ విడిసిపేర్చుటయుగోర్వీర్యంబుమెరసి
కరమ్ములుగుఱంభకర్ణాదివీర ♦ వరులద్రుంచుటయురావణునిజంపుటయు
నావిభీషణుని లంకాధినాయకుని ♦ గావించిపట్టంబు కరుణగట్టుటయు
ననుపమశుద్ధబ్రహ్మనులు మెచ్చ ♦ జనకజరఘురామ చంద్రుబొందుటయు
నెలమిపుష్పకమెక్కియె దునుగీర్తు ♦ లలరనయోధ్యకునరుగుదెంచుటయు
భరతుగాంచుటయునభ్యర్థిపేక ♦ మరుదుగారఘురాము డవధరించుట
గపిదైత్యవరులనర్కజవిభీషణుల ♦ విపులసంపదలిచ్చివీడుకొల్పుటయు [యు
బరికించిప్రజల కాపదలొందకుండ ♦ గరుణబ్రోచుటయునుకృతులెల్ల దెలసి
వెలయనిర్వదినాల్గువేల శ్లోకములు ♦ గలిగియేనూరు సర్గలవిస్తరిల్లి
కాండంబులారింటికరమొప్పుమిగిలి ♦ యుండరామాయణమొప్పగావించి
యొనరదక్కనకథ లుత్తరకాండ ♦ మునజెప్పివాల్మీకిమునినాథుడంత

ఈకథ పఠియింప నెవ్వరునేర్తు ♦ రీకథ జగముల కెబ్బంగిపెలయు
ననుచుండకుశలవులనఘమానసులు ♦ మనసిజాకారులు మంజుభాషణులు
జననుతుల్ సంగీతసాహిత్యపరులు ♦ మునివేషధారులిమ్ములఁ చ్చిమొక్క-
యనఘరామాయణార్థోచదువుచను దెంచితిమిమ్ముచదివింపవలయు
ననినసంతో షించి యమ్మునీశ్వరుఁడు ♦ తనమనోరథమెల్ల తలకూడెననుచు
గేయమై పాత్యమై కేవలపుణ్య ♦ దాయకంబగు రఘూత్తముచరిత్రంబు
ననుపమతంత్రీల యాన్వితఫణితి ♦ మునపతిచదివింప ముదమొప్పచదివి
రమణశృంగారాది రసములేర్పడగ ♦ సమవృత్తిభేదముల్ సంధిసమాస
సమధికశబ్దార్థ సంగతులెలిగి ♦ క్రమమొప్పనాడుచు గవనూడివారు
మునిజనసభ నిమ్ముల పూజనముల ♦ కొనినినోదింప కాకుస్థవల్లభుడు
వెలయదమ్ములు దానువేట్కలిపొంద ♦ కొలువుకు వారలకోరిరావించి
వారిరూపంబులు వారినిల్కడలు వారినిర్మలతర వాగ్విశేషములు
తనకునింపొనరింపతత్కథాక్రమము ♦ వినుచుండెరాముడవ్విధ మెట్టిదనిన
ద్వాదశయోజనా త్యాయతంబగుచు ♦ నైదుయోజనములనది వెడల్పగుచు
నిపుణతమయునిచేనిర్మితంబగుచు ♦ నెపుడుశాత్రవకోటికెదురుచిక్కఁగుచు
కొలదిమీరిన భానుకులజులకెల్ల ♦ కులరాజధానియై కొనియాడబరగి
సరయువుపొంత కోసలదేశమునను ♦ ధరణికెదొడవయోధ్యాపురంబప్ప
మణిగోపురంబులమణితోరణముల ♦ మణిగట్టిమంబులమణిగవాక్షముల
కేళీగృహముల కృతకశైలముల ♦ బాలానిలంబుల పటహనాదముల
మహితవారణములమానితాశ్వముల ♦ బహురథప్రతతుల భటకదంబముల
విమలసౌధంబులవిఫణిమార్గముల ♦ కమనీయయవనములకమలాకరముల
చెరువులబావుల చెరుకుతోటలను ♦ తరుచైనశాలి కేదారవారముల
పరిఘులకోటల పశిడిమాడువుల ♦ కరమొప్పలోక విఖ్యాతమైబరగు
నాపురిదశరథుండను మహారాజు ♦ చాపవిద్యావర శీలకార్ముకుడు
చతురుపాయజ్ఞుండు పాడ్గుణ్యశాలి ♦ సతతక్షత్రియ సంధానకర్త
ధర్మోత్తరుడుకృతాధ్వరుఁ శీకరుఁడు ♦ ధర్మశాస్త్రపురాణతాత్పర్యపరుడు
యజనినందనుడు బాల్యాదిగానియతి ♦ ప్రజలపాలించిన పరమపావనుడు
జంభారికైపోయి శంబరాసురుని ♦ దంభంబణంచి సుత్రామునిచేత
మందారపుష్ప దామములుగైకొన్న ♦ యిందుమతీపుత్రుడినకులాధిపుడు
తేజంబుకాంతియు తెగువయునేర్పు ♦ రాజసంబునుదారతయుదైర్యంబు
మొదలైనసద్గుణంబులపోదియగుచు ♦ నుదయార్కగతిదనయుగ్రతేజంబు
దీపితంబై యేడుదీవులబర్వ ♦ భూపాలతిలకమై పొలుపొందనేలు

నన్నరనాథు కులాంగనామణులు ♦ మున్నాటయేబండ్రుముఖ్యులైయందు
నచలితసౌశీల్య యైనకౌసల్య ♦ కుచకుంభనిర్జిత కోకయాకైక
యనఘుచరిత్రయూనా సుమిత్రయును ♦ వినుతికెక్కిరిత్రయీవిద్యలోయనగ
నిలమిందనతడకి హితపురోహితులు ♦ పొలుచువసిష్టాదిపుణ్యసంయములు
అనఘాత్ముకుడుదృష్టి యనువాడువిజయు ♦

డనువాడసిద్ధార్థు డనువాడమంత్రియు
నర్థసాధకుడు జయుంతుడనీతి ♦ తీర్థుడశోకుండు ధీమంతుడైన
మంత్రిపాలకుడు సుమంతుడనంగ ♦ మంత్రులగలరె మండలనాథనికి
అమాత్యులందఱు ననోన్యహితులు ♦ స్వామికార్యవిచారచతురమానసులు
పరమాత్మభేదనో పాయధారేయు ♦ లగసిప్రజారక్ష యాచరింపుదురు
అట్టివారెలమ ప్రభు నఖలకార్యము ల ♦ట్టుండదిద్ద దీర్పను జాలికొలువ
నప్తాక్షరముల భూపాలకబంధు ♦ ప్రసక్తయైవెలయు నారాయణుకరణి
దశరథుండలరె నాతనిదేశమునను ♦ గృహమేధుడుకొండెమునుగోగియుదరిద్రుండు
జారుడుమరి యనాచారుడుపుణ్య ♦

దూరుడుక్రూరుండు తుచ్ఛుండుజగడుడు
మందుండుమరిలేరు మంగనకెన ♦ నందఱుమణికుండలాద్యలంకృతులు
అందరుధర్మ పరాయణచిత్తు ♦ లందరువిహిత కులాచారరతులు
ఈ చందమున రాజ్య మేపుదీప ప ♦ భూచక్రమెల్ల నేర్పునేలియేలి
ప్రకటరాజ్యాంగ సంపదలేలితేలి ♦ యొకనాడు దశరథుండుల్లంబులోనఁ

{దశరథుఁడు మంత్రులతో పుత్రకామేష్టిసేయ నాలోచించుట.}

దనకుసంతతి లేమి దలపోసినగచి ♦ తనకనాయువువేగ తగబోయెననుచు
మనమునగుందుచుమఱియు నాతండు ♦ తనమంత్రివరులనందఱనురప్పించి
ఘనముగగొలువిచ్చి ఘనతగూర్చుండి ♦ తనమంత్రివరులనందఱుజూచిపలికె
పెక్కుదానంబులుపెక్కుధర్మములు ♦ పెక్కుయాగంబులు పెక్కువజేసి
పెక్కేండ్లుమటి శోభితకీర్తిగంటి ♦ మక్కువమీవంటి మంత్రులుగలుగ
గొదువలేదేమిట్టి గొడుకులులేని ♦ కొదువయొక్కటిగానికుఁ ముద్ధరించు
కొడుకులులేకున్నఁగోరిపుణ్యము ♦ వడయకుత్తమలోకపదవులెవ్వరును
గాఁబుత్రులఁగానఁగా నాకవలయుఁ ♦ గాననేవింక లోకములెల్ల మెచ్చ
దలఁపొనియశ్వమేధము సేసిపిదప ♦ నెలమితోఁబుత్రకామేష్టివేల్చెదను
గనితగుపనులకు నందఱీబనుప ♦ ననఘులుమతి వసిష్టాదులువచ్చి
యలవడనీచేయుహయమేధమునకు ♦ నెఱకొనియేమింక నిర్వహించెదము

వాదిసెన్నశక్యమేమఘురాజమహిమ ♦ యిదిగాక పుత్రకామేష్టియజ్ఞ
దనయులఁగాంచెమధన్యమానసుల ♦ ననవుడుహర్షించియనినాయకుడు
అందరబనిచి శుద్ధాంతంబుసొచ్చి ♦ సుందరీమణులకా శుభవార్త జెప్పి
యనుర క్తినేకాంతమైయున్నవేళ ♦ ననఘుండు సూతుడిట్లనియెభూపతికి
ధరణీశమీకుసంతాన సంప్రాప్తి ♦ వెరవైనకథమున్ను విన్నాడనేను
భూమీశవినుమంగభూమీశకోడుక ♦ గోమపాదుడు గుణారూఢుండు దొల్లి
తానేలిపాలించు ధరణిపై నెందు ♦ వానలు లేకున్న వగలునుజెంది
వరమునీంద్రులచేత వర్షహోమములు ♦ పరువడిసేయించిబడయరాకున్న
భూరిశోకంబున బొగులుచునున్న ♦ యారాజుగనుఁగొనియటమునులసిరి
పరహితోన్నతుడువిభాండకసుతుడు చిరపుణ్యనిధిరుశ్యశృంగుడన్వాడు
నగరైశ్వర్యపుట్టినవాటనుండియును ♦ నగరరాష్ట్రంబులెన్నఁడునెరుగమిని
సతిఁడెందునాడువారనుపేరునెరుఁగ ♦ డతఁడు తాపసవృత్తి నడవు నుండు
వసుధీశయతఁడిందు వచ్చినజాలు ♦ వెసనాయనీయ నావృష్టిదోషంబు
నావుచుమునినాథు నగరికేకీతి ♦ రావింతుమనని విచారముచేసి తెలిసి
యనురక్తిగడుబ్రోడలగువారసతుల–వినయావనరూపవిభ్రమతతుల
మనసిజు మోహనమంత్రజేవతఁ–బనిచెనొప్పెడువారిఁబాటించియనేడు
అతివలమ్మునియున్న యడవికిబోయి–యతనియాశ్రమ భూమికల్లనజేరి
చతురనర్తనకళా సంగీతగతుల ♦ నతనికిదమయొప్పు లర్థిజూపుటయు
నాపుణ్యనిధివారి నాడువారగుట ♦ రూపింపనేరక రుచులజేపడక
యలసమానములనీయడవిలోనొప్పు ♦ మెలగెడునిదివింతమృగములోగాక
యనుచుండనొక్క–నాఁడతిపలుప్రీతిఁ ♦ దనుజేరవచ్చినఁ దప్పకజూచి
చన్నులపేరడిగి చన్నులమీద ♦ నున్నహారములకు నుపదేశమడిగి[న]ను
మాకుకొమ్మొక్కటిమస్తకమ్మునను ♦ మీకుఁగొమ్మలరెండుమెఱిసెలొమ్ము
నేవృత్తములగల్గెనివియుపూర్వములు ♦ మీవల్లములతిమృదులఁబులరయ
మాజటాబంధంబు మాడ్కి విగావు ♦ మీజటాబంధము ల్మెరుగులఁబోలే
మేనిబూసిదెపూత మేల్తాపిగొట్టు ♦ వీనులవిందురీ వేదనాదములు
కనివినియెరుఁగమి క్కానినభూమి ♦ మునులకు నీవేషములుగలవొక్క–
ఎక్కడిమునులన్ననింతలాఘనఁడు ♦ దిక్కుటభావించిఁ జెఱిగినవ్వుచును
మానపూర్తిగ శ్రుతిహోత్రయూపామ ♦ గానంబుపాడి చక్కఁగఁబవక్షిమము
శుద్ధమార్గంబుఁ జూపంగనేర్తు ♦ మిద్ధరమాచర్య లెరుగమీతరమె [లు]
యనినేర్పుకూటలనమ్మునిస్వామిఁ ♦ గనుఁబ్రామితుఁజేయునక్కన్యకామణు
ఎవ్వరితనయుండ వెవ్వఁడవేల ♦ యివ్వనంబునకునుండు పెరిగింపుమనుడు

అమలకీర్తులబుణ్యుడగువిభాండకుని ♦ కొమరు డబుశ్యశృంగుఁడునాపేరు
విపులతపోనిష్ఠ వెలయనీయడవిఁ ♦ దపముసేయుటకునై తగిలి వర్తింతు
భాగీరథిస్నానపరత మాతండ్రి ♦ యోగిపుంగవులతో నొగినేగినాఁడు
వినుడుమీరిచటికి విచ్చేయుకతన ♦ సనఘుఁడనైతిఁ కృతార్థుడనైతి
ననిమునులనువారినాశ్రమంబునకు♦గొనిపోయిబుశ్యశృంగుండుపూజించె
నెలనాగలమ్మని యిచ్చినపూజ ♦ యలరుచుఁగైకొని యతనిపీఠించి
మునివరమావసంబునఁదెచ్చినార♦మనుపమఫలరాజమనుచులడ్డములు
అతిరస బుల మనోహరములైనట్టి ♦ యతిరసంబులు వడలలరుమండిగలు
నారసరసములు చవులుగ్గడి చి ♦ పేరువెట్టగరాని పెక్కు భక్ష్యములు
ఇచ్చిననమలుచు నెడనెడఁజవుల ♦ మెచ్చుచుదనిసి యామెలఁతలఁజూచి
గ్రుక్కిళ్లుగొంగుచుగొసరియుడుగుచును ♦ జొక్కుచునందండసారిదిజేచాచి
ముట్టిఫలముల మునివరులార ♦ యెన్నఁడేనెరుఁగను యేవనంబులను
మితపంబెఱఁపంబు మితపోవనమె ♦ యీతపోవనముల కెక్కుడుగలదె
ననిపల్కి-య్యింతు లల్లననగుచు ♦ నమవారడనులత లటసోకగదిరి[త్రి
తావియూర్పులచేత దాలిమిదూలి♦ పోవనొయ్యనముఖాంబురుహంబులొ
పలుకులదళుకుల భాటతేటలను ♦ బిలుపులసొలపుల బేలించియతని
హృదయ బుగరుగంగనిఱుచన్నగవలుగదియించిబిగియారగౌగిళ్లమరపి
యనఘుపోయెదముమదాశ్రమంబునకు ♦ ననివిభాండకుదెస నడరినభీతి
నరిగి చేరువనుండిరావనంబుఁను ♦ నరవిందలోచన లరిగినపిదప
వారికనెన్నఁడు వత్తురోయనుచు ♦ నాబుష్యశృంగుండు నటనిగ్రహీక
యారాత్రివేగించి యమ్మగునాడు ♦ యారమణులగన్న యచటికేతేర

{ బుష్యశృంగుండు వారాంగనల తగిలి
రోమపాదుని యింటికివచ్చుట }

నందియల్మెరయంగనసదుగాఁగ ♦ లందందపడకరా యంచలఁడల
మగువలునచ్చియా మహితాత్ముగాంచి ♦
నగుమొగంబులతోడ నయవాక్యమునను
మునివరమావసంబునకు రావలయు♦!ననిపల్కి రాకకుననుమతించుటయు
దమయుపాయంబులదమవిలాసముల ♦ దమకంబుపుట్టించిదరహాసులంత
విస్తారపథమని వెఱచిపోవమికి ♦ హస్తపల్లవముల నాందోళిఁగను
నొనరెఁదీమంబులోకవితమృగముగొనివచ్చు తెఱఁగునగొనివచ్చిరతని
నతనువచ్చుటయు నయ్యంగరాజ్యమున ♦
నతులవర్షములు సస్యములొప్పెనంత

ననఘుఁడుదనకూతుఁ నారాజుశాంత ♦ యునుదానినిచ్చిన నారాజునింట
నతడుఁడదశరథుఁ డమ్మునిదెచ్చి ♦ హితమతి బుత్రకా మేష్టినాబరగు
గ్రతువమ్మనీ ప్రదుచేగావించె నేని♦సుకులసల్వారబహు శ్రుతులనున్నతుల
నాతతోన్నతిగాంచుననిచెప్పెదెలియ♦నాతోడ దొల్లిసనత్కు–మారుండు
అటుగానసీంక నాఋష్యశృంగు ♦ బటుభ క్తియు క్తిమై బ్రార్థించి తెమ్ము
అనిననాదశరథుఁ డాతోమపాద♦జననాథుపీటికిఁ జనిఋష్యశృంగు
గ్రతువునకాచార్యుగావరి ంచి ♦ యతులితచతురంత యూనాథ్యుఁజేసి
వచ్చుచోదూతల వలన వీక్షించి ♦ పుచ్చిముందర వారి బురమునగరు
వాసవుపురితోడ వైభవంబొప్ప ♦ గ్రై సేయునలయును గడువేగమీరు
అనిపల్క–వారును నరిగిపోరుంకు ♦ వినుపిం పజేసిరి వివిధశిల్పముల
దుందుభిశంఖాదితుములనాదముల♦నందందబ్రమోయించిరంతభూపతియు
బురమునకేతేర బురజనుల్సేయు ♦ పరమమంగళకతు ల్పరగగ్గొనుచు
నతనినిగోధ్యాసాధ్యుఁనయోధ్యుఁను♦జతుగుడైతొడ్కొచ్చెశాంతతోగూడ
సీరితినాఋష్య శృంగుఁదెచ్చి ♦ భూరమణుఁడంత పురమునసునిచి
వితతార్ఘ్యపాద్యాది విధులబూజించి ♦ యతికృతార్థుడ్నైతినసంతసించె
నాసమయంబున నారాజసతులు ♦ కౌసల్యమొదలుగా గలవారువేడ్క–
నలువొ దవేనియూనఱిబూనిగ్రాల ♦ నలరిసంతసమున నాశాంతకపుకు
మహితభూషణవస్త్రమూల్యాదులిచ్చి ♦ బహువిధంబులవారిబ్రార్థించనంత
కొంత కాలమునకు గువలయజనులు ♦ సంతోషమెసఁగ వసంతమీతేర
నడరుడు లేడుకదా ఋష్యశృంగు ♦ కడగి భూపతివచ్చి కడుభ క్తిమొక్కి–
సన్నుతస్థితినమ్ము సంయమిప్రవరు ♦ చెన్నొందజన్నంబు సేయింపవలయు
ననివిన్నవించిన నౌగాకయనుచు ♦ వినకలో త్తముఁజూచి యిట్లనిపలికె
వేగంబె తెప్పింపు హితఁబులైన ♦ యాగసంభారంబు లన్నియునధిప
యనవుఁదగువారిన ధ్యా తెఱుంగ ♦ నొనరింపుడనుచుమోగివబనిచి
యఖిలసంభారంబు లన్నిదెప్పించి ♦ మఖముచూచుఁ కు సుమంత్రునిబ పి
కేకయత్కొనాథుఁ గీర్తిసనాథు ♦ నా కాశిరాజు వ్యాహృతతేజు
జనకాంగరాజాది జననాధవరుల ♦ నసఘుచరిత్రుల నర్థిరప్పించి
మనుజనాయకుఁడుసుమంత్రుతోనసియె ♦ నసఘులవేదవేదాంగపారగుల
గృహమేధులగువారిగృతవ్రతభావ్య ♦
మహితార్థనిశ్చయమతులభూసురుల
భరద్వసుయజ్ఞ జాబాలిగశ్యపుని ♦ సుచిరాత్మురి వసిష్ఠునివామదేవు
రయమున దోడ్కొ ని రమ్మునీవనిన♦బ్రి రుమునినాథుండు పెంపారనరిగి

యురుభక్తినందఱు నొగిఁదోడితేర ♦ బరువడిఁదార్ష్ట్యపాద్యాదులిచ్చి
నిర్మలవ్రతనిత్య నిష్ఠార్థమైన ♦ ధర్మార్థయుతము గాఁ దగుమాటఁబలికె
మునులారగొడుకులుమునునాకు ♦ మనమునఁదలపోసిమమత రెట్టించి
మిత్రసూక్తుల నశ్వమేధయాగంబు ♦ పుత్రులకొఱకై పుత్రకామేష్టి
సేయంగసీఱుశ్యశృంగుదోడ్తెచ్చి ♦ మీయనుగ్రహముగామించి యున్నాడ
నవుడునావసిష్ఠాది సంయములు ♦ జననాథుమాటకు సంతోషమంది
యినకులోత్తమలోకహితమాచరింపఁ ♦ దనయులఁగోరునీ తలపొప్పనింక
నశ్వంబువిడువుమీయశ్వమేధమున ♦ విశ్వరక్షకులై సవిక్రమోజ్వలులు
నలువురుకొడుకులు నరనాథనీకుఁ ♦ గలిగెదరనిపల్కఁ గడుసంతసిల్లి [ట
సవనయోగ్యంబైనజవనాశ్వమజసి ♦ భువనపావనమూర్తిపూజించినొస
బ్రకటితబిరుదాంకపట్టికగట్టి ♦ యొయ్యనొదుదనయిచ్చి నర్వీఁజరింప
సమకట్టవిడిచె నశ్వ బురక్షింప ♦ విమతోగ్రులగుసైన్య విభులతోఁగూడ
సంగవసిష్ఠాదు లనుమతిసేయ ♦ వింతగాశిల్పులో విదులరావించి
సరయువునుత్తర స్థలియూగశాల ♦ విరచింపగాబంచె వేదోక్తసరణి
మఱియునానాదేశమనుజవల్లభుల ♦ వఱలువిప్రనృపాలవైశ్యశూద్రులను
రప్పించెనంత వర్షముపూర్ణమైన ♦ నెప్పటిసుధుమాన మేతేరనృపుడు
చిరతపోనిధిఋశ్య శృంగుసమ్మతియుఁ ♦ గురునియానతిగైకొనిమంచివేళ
స్పృహనుశాంతాఋశ్య శృంగులతోడ ♦

విహితసంభారవర్ణిత హోమగుండ
సహితమైయేకవింశతి రవ్యయూప ♦ మహితమైశ్రౌత ధర్మక్రియాచార
విహితమైమాయాప్రవీణమైతేయ ♦ రహితమైనకలామరహితమైయెప్ప

—*: దశరథుండు యాగదీక్ష వహించుట :*—

యాగవాటముచొచ్చి హయమువచ్చుటయు ♦
యాగదీక్షవహించి యతిశుద్ధిబొంది
మునులవసిష్ఠాది మునిజనోత్తముల ♦ ఘనులరుత్విక్కులగావరియింప
సనత్రయం బభిషేకమొనర్చి ♦ ప్రవిమలయూపాగ్ర బంధంబులైన
జలచరంబులరణ్యచరములువిహగములునురుగంబులమొదలుగానొప్ప
పశువులమున్నూటి బ్రథితాశ్వమొకటి ♦ విశసించిక్రతుకర్మవేదులప్రీతి
నేమంత్రములతోడ నేపలలములు ♦ గామించి వేలుపగా జెప్పశ్రుతులు
నామంత్రములతోడ నాపలలములు ♦ కామించిపేల్చిరి కడగిరత్విజులు
అనలుండుసప్తజిహ్వల ప్రజ్వరిల్లె ♦ ననిమిషుల్దనిసిరా హవిరాజికముల
నాయాగదినముల నాకొన్నవాడు ♦ నాయాసపడినవా డరసినలేదు

సారమృష్టాన్నవస్త్ర పటీరకనక ♦ హీరభూషాదిసంతృప్తులీకాని
యేక్రియలందును నెడపడకుండ ♦ నీక్రియహాయ మేధ మీడేరుటయును
వెనుకజ్యోతిష్టోమ విశ్వజిదాది ♦ ఘనయాగతతులు సాంగముమీఱజేసి
అధ్వర్యదక్షిణ కైపూర్వదేశ ♦ మధ్వర్యునకును బ్రహ్మకు దక్షిణంబు
వొనరంగబ్బిచ్చెము భూమిహోతకును ♦ దనరను త్తరమునుద్గాతకునిచ్చె
నిలనయోధ్యయుదక్కి నెల్ల దేశముల నలరియిచ్చినముదమందిబుత్విజులు
యెప్పుడేలుదము నీవిచ్చినదేశ ♦ మిప్పుడనుష్ఠాన మేమునలుపుదుము
ఏమేడదేశంబు లేలుట లేడ ♦ భూమికివెలయిమ్ము భూమీశమాకు
ననవు బదికోటులగు సువర్ణములు ♦ కనకంబునలుమడికలధౌతచయము
గోరంగనొకలక్ష గోవులనిచ్చె ♦ నాఋష్యశృంగాదు లైనరుత్విజులు
అవిపంచుకొని ముదమందిరిప్రీతి ♦ బ్రవిమలాధ్వరకర్మపరిచారకులకు
నరనాయకుఁ డసువర్ణ ములకోటియును వరభూషణాంబులువలయువారలకు
యమితార్థములను గామి చువా ♦ కేమివాక్రుచ్చిన నింపారనిచ్చి
పరగుభూసురులకు భక్తితో ప్రొక్కి ♦ వరుసవారచ్చుదీవనలుగైకొనుచు
ప్రకటదివ్యాంబరాభరణాదులొసగి ♦ యకలంకచిత్తుఁడై యవభృథస్నాబాడి
శ్రీమహితుఁడుఋష్యశృంగుచేఁబుత్ర ♦ కామేష్టి జేయింపఁగానేగుదెంచి
క్రమమొప్పయాగభాగములుగైకొన్న ♦ యమరులారావణునాత్తలోదలచి
బ్రహ్మగనుంగొని ప్రణమిల్లినిలిచి ♦ బ్రహ్మనీవరశక్తి పంక్తికంధరుడు
ప్రవిమలాచారుల బ్రహ్మర్షివరుల ♦ దివిజులమునుల బాధింపుచున్నాడు
దారుణవరశక్తిదలఁపమాచేత ♦ వారిజాసనవాఁడు వారింపఁబడడు
సురగణంబులతోడ సుత్రాముబట్టి ♦ పరిభవింపుచునేను బహుదర్పమున
గంధర్వయక్షాది గణములమునుల ♦ బంధించుసాధుల బట్టిబాధించు
వాడన్నకులగిరు ల్వడవడవడకు ♦ వేడిమిచూపంగ వెఱచుభాస్కరుఁడు
వీకతోనతడున్న వీటనెన్నడుకు ♦ దోకువచెడిగాలి దిరుగంగ వెఱచు
నన్నిశాచరుగన్ననాటోపమెసగ ♦ మన్నీరుకడలొత్రిమోయంగ వెఱచు
నేపునగనలెప్ప డెల్లమమ్మేచు ♦ పాపాత్ముడగునట్టి పద్మకంధరుని
నంతంబుగాందించు నాయుపాయంబు ♦ చింతింపవలయునీచిత్తంబులోన
ననవుడునాతెఱం గంతరంగమున ♦ గనిబ్రహ్మయును దేనగణమునీక్షించి
యమరులచేజూవ డసురులచేత ♦ సమయడుగంధర్వ సమితిచేజెడడు
రజనీచరులచేత బ్రాగడెన్నడును ♦ భుజగసంఘము లచేబొలియడెన్నడును
యక్షులచేనీల్ల డాలంబులోన ♦ బక్షియూథంబుచే బడడువానికిని
వరమిచ్చునప్పుడు వాక్రువ్వడయ్యె ♦ నరులగావున వాడు నరులచేఁజచ్చు

విశదంబుగానింక వినుడుహిరణ్య ♦ కశిపుఁడులోకము ల్గారించునాఁడు
నరసింహరూపంబు నారాయణుండు ♦ధరియించివాని విధారించునాఁడు
వాఁడెవీడై విశ్వ వసుమతీభృత్తి ♦ నాఁడుగావున నేఁడు నారాయణుండు
వీనినిర్జించు నవ్విష్ణునిన్భ క్తు ♦ దానంబుమనమింకఁ దగవేఁడవలయు
ననిదేవతలతోడ నవ్విష్ణుగాంచి ♦ కనకాక్షశిక్షా లోకత్రయాధ్యక్ష
వలజాలయారక్ష వసుమతీరక్షి ♦ వనజాక్షమాకు నెవ్వరులేరుదిక్కు
నీవొక్కఁడవుదక్క - నిక్కమీమాట ♦ గోవిందపరిపూర్ణ గుణచిదానంద
దేవజగన్మయ దేవాదిదేవ ♦ దేవసిన్నారక దివ్యావతార [దొల్లి
శుభమూర్తిశరణంబుజొచ్చినమాకు ♦నభయమిచ్చితిగాదెయమృతాబ్ధి
తలపోయదానవ దళనసీభాహు ♦ బలనిక్షిమంబులఁ బరఁగులోకములు
భక్తనత్సలనిన్ను బరికింపఁదరమె ♦భక్తి మోగముదక్క బయలుమాటలను
మధుసూదనుఁడనిన్ను మదిలోననమ్మి ♦నధికపుణ్యుల కెందునాపదల్లవె
జగదుద్భవస్థితి సంహారగతుల ♦ దగవినోదంబులై తనరునీమాయ
ఆధారభూతమై యఖిలలోకములు ♦ మాధవదాల్చునీ మహనీయతనువు
అహిరాజతల్పనీయలరువై భవము ♦ మహిమజూడఁగనవాఙ్మనసగోచరము
శరణాగతత్రాణ శరణులోకేశ ♦ శరణార్థి గుమమ్మ్మి జనుఁగాననీకుఁ
గావుఁడైలోక్య కంటకుండైన ♦ రావణుబొలియించి రక్షింపుమమ్ము
మాలోకకార్యంబు మనలకుచేసి ♦ లోకకర్తలుబొందు లోకైకనుత
నిర్మలచిత్తుండు నిశ్చలవ్రతుడు ♦ ధర్మశీలుండు నుత్తమగుణాన్వితుడు
నగుచున్నదశరథు డశ్వమేధంబు ♦ తగజేసిమదిశుచి త్వమునమున్నాడు
కాకుత్స్థవంశుని కాంతలదలప ♦ నేకాంతలనువారి కెనసేయురాదు
నరమూర్తులొప్పంగ నాలుగంశములు ♦సరసిజోదరనీవుజనియింపవలయు
నరశక్తిసురల కవధ్యుఁడై లోక ♦ పరితాపకరుడైన పంజ్తికంధరుని
మునులగంధర్వ కింపురుషులసురల ♦ బాధడజంపిన పాపాత్ముజంపి
నవనముల్సేయఁగ సంయమివరుల ♦ భువనముల్తీవ పుండరీకాక్ష
యనివిన్నపముసేయ సమకులజూచి ♦ వనజగర్భితగతి వనజాక్షుడనియె
సురలారమీరింక సుఖమునమనుఁడు ♦ డరిగిమర్త్యమునసే నవతారమంది
యాదటబంధు మిత్రామాత్యపౌత్ర ♦ సోదరయుతు దశాస్యునిగీటడంచి
నిండారనేలెద ననియతొబల్కునో ♦ కొండువేలేడులీకుంభినీతలము
నిజునివరంబున నవనీతలమున ♦ రజనీచరేంద్రుండు రాజిల్లగలిగె
ననుచువరంబిచ్చియజునివీడ్కొలిపి ♦యనిమిషులనుబంపియసురారి చనియె
అప్పుడువిమలహోమాగ్నిలోనుఁడి ♦ యొప్పెడుపుణ్యాత్ముడొకదివ్యమూర్తి

—*: దశరథునకు యజ్ఞపురుషుడు దివ్యపాయస మిచ్చుట. :*—

హరినీలనీలాంగు డరుణాంబరుండు ♦ తరుణార్క తేజు డుద్రగవిక్రముడు
పరిభాయసముతో బసిడిపాత్రంబు ♦ కరమునదరియించి ప్రక్కనవాడలి
తనుజూచియక్ష్వ తాదరమునలేచి ♦ వినయోత్సుడై యున్నవిభునివీక్షించి
భూనాథవినుయజ్ఞ పురుషుండసుతుల ♦ నీనీకునుగోరి యే తెంచినాడ
నాదట నీపాయసాన్నంబుపుచ్చి ♦ నీదేవులకుబెట్టు నిష్ఠతోనినిన
ననురాగమును గాందియవనీశుడతని ♦ ననయంబుపూజించియూపాయసంబు
తానందుకొనియె సుధాకలశంబు ♦ చేనందుకొన్న శచీపతిమాడ్కి
నంతఃపురాజాపత్య డటుమాయమైన ♦ నంతఃపురంబున కరిగిభూవిభుడు
రమణు లెదుర్కొనిప్రమదాబ్ధిదేల ♦ సమరనిర్మితమైనయూపాయసంబు
సగముకౌసల్యకు సగములోబుచ్చి ♦ సగముసుమిత్రకాసగములోసగము
కైకకునిచ్చియుత్కంఠాసగము ♦ ప్రకటంబుగసుమిత్రకునిచ్చెమతియు
నప్పాయసాన్నంబు లర్థిభుజించి ♦ యప్పుడు గర్భిణులైరివారెలమి
తగిలిహారలజూచి దశరథేశ్వరుడు ♦ మిగు నానందించి మెఱసెజూపఱకు
మొగిరుశ్యశృంగాది మునులభూపతులు ♦ తగునర్చనములిచ్చితగవీడుకొలిపి
పరమానురాగుడై పడతులుదాను ♦ ధరణీశుడయ్యోధ్యకునేగుదెంచె
దమయాగభాగము ల్బగిలిగైకొన్న ♦ యమరులుదమలోక మరిగెడుచోట
నాకంజగర్భుడింద్రాదులజూచి ♦ లోకరక్షణ కళాలోలుడై శౌరి
థారుణిపై నవతారంబుసేయ ♦ మీసనుదోట్పాటు మేకొనవలయు
నటుగానలోక హితార్థవర్తనుల ♦ బటుపరాక్రమరూపబలపరాక్రమనిధుల
బలగర్వములమిము ల్బతిపోల్పజాలు ♦ బలియుర వానర పతులుబెక్కండ్ర
గిన్నరగంధర్వ ఖేచరయక్ష ♦ పన్నగామరసిద్ధ భామలయందు
బుట్టింపుడేమున్ను పుట్టించినాడ ♦ నెట్టనబలపరాక్రమనిధి జాంబవతు
నదియెట్టిదనిన నేనావులించుటయు ♦ నుదయించెజిరత రాయుష్మంతుడతడు
అనిబ్రహ్మదమతోడ నానతిచ్చుటయు ♦ వినసంతసిల్లి యావేల్పులందరును
అనిమిషపతివాలి ననలుండుసీలు ♦ నినుడుసుగ్రీవు సురేజ్యుండుతారు
సింధువల్లభుడు సుషేణుగుహ్యకుడు ♦ గంధమాదనువిశ్వకర్మ్ముడునలు ని
దివిజవైద్యయుగంబు ద్వివిదమై దులను ♦ దివిడిపర్జన్యాధి దేవతశరభు
గరుపలిహనుమంతు గడగిపుట్టింప ♦ ధరణిపుట్టించిరి తక్కినసురల
తమతమ సత్యములుగబుచ్చిపేర్చి ♦ యని తశౌర్యులు వానరాధీశవరుల
నావానరులు జగదాప్తవర్తనులు ♦ దావాగ్నితుల్యులుద్రగవిక్రములు
పర్వతాకారులై భాసిల్లువారు ♦ పర్వతయోధులై పరగెడువారు

భీమసాహసికులై పెంపారువారు ♦ కామరూపంబుల గరమొప్పువారు
దటిమియబ్ధులనైన దాటెడువారు ♦ బెరికికొండల నైన భేదించువారు
నఖదంష్ట్రాహేతుల నలిగాలువారు ♦ నఖలోకోత్తరులై యొప్పువారు
ధారుణినైన విదారించువారు ♦ నైరూపికెక్కియు శాంతులై వారు
కొందఱుసగీవు గొందరువాలి ♦ గొందరుహనుమంతు గొందరునీలు
కొందరునలమైంద కుముదులగొలిచి ♦ యెందునభేద్యులై యేపుదీపించి
మలయదుర్దరగంధమాధనవిద్య ♦ములుమొదరగుశైలమలగాననముల
బహుజలనదన దీప్రాంతదేశముల ♦ విహరించుచుండిరి వేడ్కతోనంత
మహనీయపాయసమహిమచేజేసి ♦ యహిరాంశుకులపత్నులదుగర్భంబు
లరవడనాధాన మైనదిమొదలు ♦ కలిమిగ్గొనపేదకొనలెంతయును
నమృతాన్నరుచిలోన నడగకవెలికి ♦ గమనించెనన దేహకళలెల్లభారె
రావణుసామ్రాజ్యమముక్కసల్పు ♦ గావించుటకుసూచకములిమయన గ
ననపత్యతాదోష మంతయువెడల ♦ మొనసెనాదగె జనుముక్కలనల్పు
చెక్కులుపలచెక్క జిట్టుముల్బలిసె ♦ నిక్కనాభులువళులెర్రులకుబాలె
దలచూపెగోరుకనంతక్రమంబునను ♦ నెలుతొమ్మిదియునునిండినిదపద
పర్ణితమధుమాస వరశుక్లపక్ష ♦ పూర్ణయూనవమిని బుధవాసరమున

—:* (శ్రీ)రాముల జననము *:—

మహిబునర్వసుతార మధ్యాహ్నవేళ ♦ గ్రహపంచకమునుదగ్రస్థితనర
దొలగకగురుడుచంద్రుడుగూడియుండ ♦ లలితకర్కాటకలగ్నంబునందు
సర్వలోకాధారు జగదేకవీరు ♦ శర్వాదిదేవతా సంస్తూయమాను
దివ్యలక్షణకళా దేదీప్యమాను ♦ నవ్యయునసమాను నార్తార్తిహరణు
నాకమలోదరు నర్థాంశమునను ♦ కాకుత్థ్సకులు రాముగనియెగౌసల్య
యదితియింద్రునిగన్నయనువునతూర్పు ♦ సుదతిచంద్రునిగన్నచొన్ననంత
భూలోకవిదితమై పుష్యనక్షత్ర ♦ లాలితంబగు మీనలగ్నంబునందు
గమలాస్తసనుతేజు గమలాప్తవంశు ♦ గమలాపుధరతునిగనియెగైకేయి
ప్రణుతింపదగునట్టి ఫణితారకమున ♦ గణితకర్కటకలగ్నంబునగవల
దరళలోచన సుమిత్రాదేవిమిత్ర ♦ చరితులలక్ష్మణశత్రుఘ్నులనియె
దివిమోసెనప్పుడు దేవదుందుభులు ♦ దివినాడిరప్పుడు దేవకామినులు
సారిదిబువ్వులవాన సోనలైకురిసె ♦ బరితోషమండిరి బ్రహ్మాదిసురలు
కలయనయోధ్యలో గలవారలెల్ల ♦ వెలసిరుత్సవ ములవీరువారనక
అప్పుడుదశరథుం డనఘువసిష్ఠు ♦ రప్పించి జాతకర్మములుసేయించి
పుత్రోత్సవంబున బొరియించెదివిజ ♦ నేత్రోత్సవంబుగా నిఖలపౌరులకు

బురుడుదీరినయంత బుణ్యాహవేళ ♦ వరుసనాసుతులకు వంశోన్నతులకు
లక్ష్మీసమన్వితులకు రామభరత ♦ లక్ష్మణశత్రుఘ్ను లలితాభ్యలెసగ
నొగినామకరణంబు లొప్పగావించి ♦ తనగర్భకోటులు దానబులిచ్చె
వారలుతల్లులు వరుసదాదులును ♦ బోరామిదమునర్థి బోషింపబెరిగి
కల్లరినగవుల గన్నులుదెరిచి ♦ యల్లనల్లదప్పు టడుగులువెట్టి
మల్లగొనుడొంకు మాటలునేర్చి ♦ యెల్లవారికిజాల నింపులొనర్చి
కొద్దిగాముత్తెపు గొనబువజ్రాల ♦ మద్దికాయలడాలు మలయజెక్కి-ళ్ళ
ప్రాకటంబుగఫాల భాలేందుకళల ♦ శ్రీకరాకృతిరావి రేకలల్లాడ
బొగడొందుమగరాలపులిగోళ్ళ మేలిజిగిడెందములయందుజిందులుద్రొక్క
నెడనెడబలుపచ్చ లేయడ్డిగలుగ ♦ గడునొప్పమొలనూళగంటలు మిఱియ
మువ్వలందెలు పదంబులరొదల్సేయ ♦ నవ్వులాటలబాల్య నటన లీర్పడగ
విద్దెలునెఱపుచు విభునిముందరను ♦ ముద్దులుగులుకుచు మోహనాకృతుల
నంతనానలువుఱు నభివృద్ధిబొంది ♦ సంతతపుణ్యులై సమచిత్తులగుచు
దమలోనగపగగూడిదశరథాత్మజులు ♦ రమణీయమూర్థులు రామలక్ష్మణులు
భరతశత్రుఘ్నులు పాయకపుణ్య ♦ నిరతులై చొలోప నీతులైయంత
మాయావినోదములుర్విగియాడుచును ♦ శా మెడరఘురామ డాప్తులుదాను
నిండారుప్రేమతో నెట్టెలుగట్టి ♦ చెండునుదండంబు చెలువొప్పబట్టి
తరమిడియాడెడు తఱినిగైకేయి ♦ వరపుడామందర వడినేగుదెంచి
చిట్టట్టుచేతుల జెండుడట్టుటయు ♦ కట్టల్క-రాముడా కాష్ఠంబుచేత
నడచిననొక్క-కా లప్పుడివిరిగె ♦ దడయకయందంద దమకించిరాము
నడరెరుపేడ్క-తో నాడంగజూచి ♦ తడయకరాముపై దగ్రూరముంచి
విరిగినకాలితో వెస్సగైకనగరి ♦ కరిగితద్వృత్తాంత మంతయుదెలుప
దరమిడిగైకేయి దశరథాధిపున ♦ కెటిగింపనంతయు నెరిగిభూవిభుడు
అలవసిష్ఠునియోధ్యకునురావించి ♦ వలగొనిమ్రొక్కి-యోవరమునిచంద్ర
వీరికివేదాది విద్యలన్నియును ♦ నేరుపుడనుచునా నృపుడప్పగింప
ననఘుడమ్మునినాథు డట్లకావించె ♦ జననాథుతనయులాసంయమికరుణ
గడిహయారోహణ క్రమములెరింగి ♦ వరరథారోహణ వైఖరుల్దెలిసి
యఖలవేదంబులు నఖలశాస్త్రములు ♦ నఖలశస్త్రాస్త్రవిద్యలునేర్చిరంత
వారిలోరాముడ వార్యశౌర్యమున ♦ సారవీవేకాది సద్గుణావళుల
జేజరిల్లుచువిష్ణు దేవుండుగాన ♦ రాజిల్లెనా దశరథుడునుసంత
గొడుకులపెండ్లిండ్లు కొమరొప్పజేయ ♦ నడరిచింతింప విశ్వామిత్రుడంత
వచ్చినిల్చుటయుదా వారికుల్లెలసి ♦ వచ్చియాదశరథ వరునర్థిజూచి

యవధారుదేవ విశ్వామిత్రమౌని ♦ తివిరివాకిటనేగు దెంచియున్నాడు
అనవుడుదశరథుండాప్తులతోడ ♦ మునివసిష్ఠుడుదానుముదముతోనపుడు
పరమేష్ఠికిదుర్లభపాకశాసనుని ♦ కరణినెదుర్కొని ఘనశక్తినెరిగి [డు
యమ్మునిగొనిపోయియర్ఘ్యపాద్యములఁ♦ నెమ్మిబూజించిననృపుజూచి యత
కుశలమే ప్రజలకు గుశలమేసీకు ♦ గుశలమేసీముద్దు కొడుకు గుఱ్ఱులకు
విశదవ్రతాచార వినుతవసిష్ఠ ♦ కుశలమేమునులార కుశలమేయనిన
నేమిటగొఱతలే దేముధన్యులము ♦ నామందిరముపావనమ్మ్ చెన్నొంద
భావితమూర్తియో పరమమునీంద్ర ♦ నీవువిచ్చేసితి నేడుమాకడకు
గానలోకముల [బఖ్యాతుడనైతి ♦ మానవాధిపులలో మాన్యుండనైతి
వచ్చినకార్యంబు వలనొప్పజెప్పు ♦ డిచ్చమైజేసెద నేకార్యమైన
ననినవిశ్వామిత్రు డారాజుచూచి ♦ జననాథదశరాత్ర జన్నంబుదొడరి

: కౌశికుడుయజ్ఞరక్షణార్థమై దశరథునితో రామునిబంపుమనుట :

కోరియేజేయుచో గ్రూరరాక్షసులు♦ దారుణాకారు లిద్దరువచ్చివచ్చి [లు
మాయాగశాలలోమాంసరక్తములు ♦ పాయకకురియుచు [బబలవిఘ్నము
సేయుచునున్నారు సృష్టీశమాకు ♦ నాయాగమధ్యంబు నందల్లరాదు
అటుగానినీపుత్రునభిరామరాము బటుసత్వ్రగతువొప్ప బాలించుకొఱకు
గొనిపోవవచ్చితి గ్రూరులుదనుజు ♦ లనిజావరోరులచే నతనిచేగాని
యతనిమహత్వమే నెరుగుదు [బహ్మ♦ సుతుడైనయీవశిష్ఠుండునునెరుగు
ననఘురాముడుబాలుడన బుద్ధిమానుమనఘునీ పుత్రకు డనులోభముడుగు
క్రతుక ర్తక్రతుమూర్తిక్రతు భాగభోక్తఅతడులోకారాధ్యుడతనిబు త్తెంపు
అతులకస్త్రాస్త్రసంగతనికేనిత్తు ♦ నతనిచేగ్రతురక్షయగుమాకుననుడు
బెలుకరి మార్చిల్లి పెద్దప్రొద్దునకు♦ దెలిసివెల్వెలబారి ధీనుడై మిగుల
గలగికపించి గద్గదకంఠుడగుచు ♦ బలికెవిశ్వామిత్రు [బార్థించినృపుడు
రాము డుబాలుండు రాము డునిసువు ♦ రాముండెఱుంగడు రణకళాకేళి
పదియునునై దేండ్ల [ప్రాయంబువా . ♦ కదలెడిచిప్పకుం కటిగలవాడు
పరికించితనయందు బగవారియందు ♦ సురుబలాబలగతులూహింప లేడు
ఇటువంటిపసిబిడ్డనేలవేడితి ♦ కటకటఘనదయాకలితుండవు [ర్వులు
బహుదివ్యశస్త్రాస్త్రవతులరాక్షసులుమహితమాయోపాయమతులురా
నిపుణసంగరకళానిధులురాక్షసులు♦ విపులబాహాటోనిధులురాక్షసులు
వారితోబోర నెవ్వడురాము డనగ ♦ వారేడయితడేడ వరమునిచంద్ర
యఱువదివేలేడు లవనిపాలించి ♦ తఱిదప్పిమునిసియీ తనిగంటినేను
ఇతనిబు త్తెంచుట కేజాలసయ్య ♦ క్రతురక్షకై విచారము లేలమీకు

నేనుసేనలగూడి యీప్రొద్దెకదలి ♦ పూనివచ్చెదనదె పొండుమీ వెనుక
మునినాథమీయాగమునవిఘ్నకర్త ♦లనురాక్షసులశక్తులది యెంతగలవు
వారెవ్వరెవ్వరు వారిపేరేమి ♦ యీరాఘవుఁడువారి నెబ్బంగిగెలుచు
ననినవిశ్వామిత్రుఁడనియెభూపతికి ♦మనుపులస్త్యబ్రహ్మమనుమండుఖలుడు
ఆవిశ్రవసుకొడు కఖలకంటకుడు ♦ రావణు డుగ్రసంరంభుడై పనుప
బలసిమారీచ సుబాహులన్వారు ♦నలిరేగియాగ విఘ్నములుసేయుదురు
రాముడొక్కడుదక్క రణభూమివారి ♦నేమిచందంబున నెదుర లేరొరులు
అనిపల్కనమ్మిక యధిపతిమఱియు ♦మునినాథుతోబల్కె మోమాట లేక
బ్రహ్మనాలవవాడు పరమసాహసుడు ♦ బ్రహ్మచేవరములువడిసినవాడు
అట్టిరావణుచేత నటుపంపువడసి ♦ నట్టివారలగెల్వ నతడేమిచాలు
వారిలావెరుగక వచ్చెదననుచు ♦ మీరిబల్కితినింక మెల్లనజనుడు
ననవుడురోషతామ్రాక్షుడైమూచి ♦కనలుచుగటములుత్కటములైయదర
నొడలెల్లగంపింప నుదురచుబలికె ♦ నడరివిశ్వామిత్రు డారాజుమూచి
కాకుత్థ్సకులజుల గతివిచారించ ♦ కీకష్టదుర్భాష లేలపంప
నేనువచ్చినపని యెరిగింపమఁటి ♦ పూనిచేసెదనంటి బొంకెదవిపుడు
క్రతురక్షకైరాము గడగివేడుటయు ♦ధృతిమానియైనని తెగిపల్కె దీవు
సూనృతేతరనిన్ను జూడగారాదు ♦గాపబోయెదనంచుగడగిపల్కుటయు
జలనిధులింకి భూచక్రంబుగ్రుంగె ♦ గలగెలోకములు దిగ్గజములుమొగ్గ
దివిజులువెఱచిరిదిశలుగీడ్పడియె ♦ నవశంబులుగజొచ్చెనఖిలభూతములు
అప్పుడమూని కోపాటోపవృత్తి ♦ తప్పకభవి చి దశరథుచూచి
యావశిష్ఠుడబల్కె నర్కవంశజులు ♦ భూవలయంబునబొగడ నెన్నఁడును
మిన్నందునీకీర్తి మీవారికీర్తు ♦ లన్నియుజెడుగల్ల లాడితివేని
నిచ్చెదననిపల్కి యాకున్నబొలియు♦నచ్చుగాజేసిన యఖిలధర్మము లు
దశరథాధీశుండు ధర్మాత్ముడనగ ♦విశదకీర్తులసీవు వినబసిద్ధుడవు
పుడమిలోనవనీశ భువనరక్షణము ♦ గడవంగధర్మము ల్గలవెరాజులకు
గానరామునిచ్చి గాధినందనుని ♦ మానసీయునిబంపు మానవాధీశ
ఖునబలోన్నతులు రాక్షసులీకుమారు♦డనికిదక్షుండుగా డనుచునీకొడుకు
శైశవంబునకింత శంకింపనేల ♦ కౌశికుఁడుండంగ గలుగునేభయము
అధిపవిశ్వామిత్రు నత్యుగ్రతపము ♦ లధికసామర్థ్యంబు లతివిచిత్రములు
భూనాథయిమ్మహా పుణ్యుండుదేవ ♦ దానవగంధర్వ దైత్యులకంటె
నెరుగుదివ్యాస్త్రంబు లిమ్మహాభాగు♦డెరుగనివిషయంబు లెంచనులేవు
జనలోకనాయక జయయసుప్రభయు ♦ ననగదక్షునికూతలాజయవలన

సుప్రభవలన రక్షోవధార్థముగ ♦ సుప్రభుండగు భృశాశ్వుండు వేర్వేఱ
నస్త్రీ పృతుల బుత్రులరయనేబండ్రి ♦ శస్త్రీకృతులతనూజన్మలేబండ్రు
గావదూపంబులు గలవారిగాంచి ♦ భూమి శయించెనీ పుణ్యాత్మునకును
అదిగాణంబుగా నఖిలశస్త్రీస్త్ర్ర♦విదుడిమ్మనియునీవు వెరువంగవలదు
ఈమునిమహిమమెం పెరుగవేయకట♦యీమునితోనాడి యేలతప్పెదవు
ఈముకుచంద్రుతో నేగరాముసకు ♦ సేమంబుజయమును సిద్ధమ్ముసుమ్ము
ఇతడురక్కసుల జయించగాలేడె♦హితరుతి నీపుత్రు నిర్దచారిత్రు
నఘశస్త్రీస్త్ర్ర విద్యలుపెద్దసేయ♦వలసియిచ్చటికి భూవరవచ్చెగాక
కానరాముసిబంపు క్రతువురక్షింప♦నినిర్మలాత్ముని కిచ్చుటమేలు

—:* కౌశికునితోడ రామలక్ష్మణుల బంపుట *:—

అనివసిష్ఠుడుపల్క నాత్మలోనమ్మి♦జననాథుడారామచంద్రునిబిలిచి
బాలభావముచూచి బాష్పమల్గించి♦యూలిగనముసేసి యర్థిదీవించి
చిప్పకూకటినివ్వి చెక్కిలిపుడికి♦తప్పయొక్కింత తడవుచింతించి
పుణ్యాహవాచన పూర్వంబుగాగ♦బుణ్యవ్రతంబులు పుణ్యహోమములు
క్రతుపూజనలుసేసి కమనీయవస్త్ర♦మహితభూషణములు మనసారనిచ్చి
యొగితానుగౌసల్య యునువసిష్ఠుడు♦తగిదీవనలిచ్చి దశరథేశ్వరుడు
పుణ్యలగ్నంబున బుత్రరత్నంబు♦పుణ్యాత్ముడగుగాధి పుత్రునకిచ్చి
నెమ్మియుదెగువయు నెనిబిరిగొనగ♦నమ్మునిగొలిచి పొమ్మనివీడుకొలిపె
నప్పుడులక్ష్మణుం డారాముగొలిచి♦తప్పకభక్తితో దానునుజనియె
బొదివిపువ్వులవాన పొరిపొరిగురిసె♦వదలకయనుకూల వాయువుల్వీచె
వరఘోషమంగళ వాద్యములొగ్గిసె♦సురలాకసంబున జూచిరీతి [ను
నారాఘవుండప్పు డరుగుచిత్రముల ♦ వారిపాటులమహోన్నతవస్త్రముల
మహితతూణీరముల్ మండలాగ్రములు♦సహజంబుగాబూని సంప్రీతితోడ
నక్షీణతూణగో ధాంగుళీత్రాణ♦కక్ష్యలంబాసనా కలితులైదివ్య
శరచాపహస్తులై సాయమిపిరుద♦గరముసంప్రీతిమై గదలిరాఘవుడు
ఆవనజాప్తుని నర్థితోగొలిచి♦పోవునశ్వినులను బోవుచోవేడ్క
సురపుణ్యమతులర్థయోజనంబరిగి ♦ సరయూవుడగ్గర శ్రమముబొందుటయు
రామసౌమిత్రులు రమ్మనియపుడు♦తామున్న దారుణ దపముచేగొన్న
కనకగర్భునిపుత్రి కలశర్వమంత్ర♦జననులసర్వదా సౌఖ్యదాయినుల
బలయతిబలయన బరగుమంత్రములు ♦ నెలమిమైవారల కిచ్చెగాశికుడు
ఆరామలక్ష్మణు లామంత్రశక్తి ♦ నయోధరవితేజులై బడలికయు
నాకలినీరు వట్టాదిగారుజలు ♦ సోకకబలసృద్ధి శోభిల్లిరంత

సరయూనదీతట స్థలినాటిరాత్రి ♦ దరుణకోమలదర్భ తల్పంబులందు
గౌశికుచేబుణ్య కథలొప్పవినుచు ♦ దాశరథులుప్ర మొదమునన్నిద్రింప
నాగాధితయుండు నాప్రభాతమున ♦ వేగంబెమేల్కొని వేడ్కచిత్తమున
దనరంగనటతృణ తల్పంబులందు ♦ గనునోడ్చియున్న రాఘవులనీక్షించి
నరుణోదయంబయ్యెనఘాత్ములార నిరుపమపూర్వాహ్ణనిత్యకృత్యములు
వలయునేమంబులు వరుసగావింప♦వలయుటమేల్కొన వలయుమీరనిన
దెలిసిసంధ్యా విధుల్దీర్చి కౌశికుని♦కలరుచిత్తములతో నతిభక్తి మొక్కి-
తరణివంశోత్తము ల్దారర్థిజనుచు♦సరయుసురాపగా సంగమంబునను [ల
బహుసహస్రాబ్దు లాభాయనినియతి♦బహుతపంబులు సేయుపరమసంయము
గనుగొనిసంతోష కలితుడై గాధి ♦ తనయుతోబలికెనా దశరథాత్మజుడు
ఎవ్వరియాశ్రమంబిదిసంయమీంద్ర♦యెన్నరుండుదురయ్య ఈతపోభూమి
ననపుడురామయనంగాశ్రమమునగ ♦ వినబడునిదిలోక విఖ్యాతమగును
నీయాశ్రమంబున నెలమితోదపము ♦ సేయుచులీలమై శివుడున్నజూచి
కందర్పుడతిదర్ప గర్వితుండగుచు ♦ నింపుశేఖరుమీద నేయంగజూచి
యడరియాదేవు ఫాలాక్షునలమున ♦ జెడుటననంగాఖ్య జెందెలోకముల
నంగసంగతిదదీ యాశ్రమభూమి♦యంగదేశంబయ్యె నంతనుడియును
అరుదారదపములీ యాశ్రమభూమి♦జరియించుపుణ్యులు చరితార్థులెందు
ననుచువిశ్వామిత్రుం డత్తెఱంగెల్ల ♦ వినుపించియారఘు వీరులుదాను
నిలిచినాడానాహి నీసంగమమున ♦ విలసితస్నానాది విధులనష్టించి
యానందమంద దదాశ్రమవాసు ♦ లైనమునీశ్వరు లాత్మలోనెఱిగి
రమణీయమూర్తుల రామలక్ష్మణుల ♦ నమితతపోధను డైనకౌశికుని [చి
గొనిపోయివేడ్కలుగొనలో త్తసపుడు♦వినుతార్ష్ట్వపాద్యాదివిధులబూజిం
పుణ్యకథాగోష్టి బొందనారాత్రి♦పుణ్యరాత్రముజేసి పుణ్యసంయములు
మఱునాడునిత్య కర్మంబులయేనిట ♦ దెఱుగొప్పనందఱు దీర్చిమీద
నీనావికుడునేర్చు నియ్యేరుగడప ♦ భానువంశులకు బదీమీనావ
యనుచువిశ్వామిత్రు డలరంగబలుక♦వినిరామలక్ష్మణుల్వోవొప్పపుణ్య
వారికిబ్రణమిల్లి వారుదమ్మనుప♦నాబుధితోగూడ నానావయొక్కి- [చి
సరయువుదాటుచోసరయువుగడుమ♦గరమునిస్మయమందికరములుమొగి
యినిమహాధ్వనులు పెల్లెసగుచున్నయ ♦

దివినుబ్బియిదియేమి తెలుపవేయనుడు

గరమొప్పమీఱుచు గైలాసశిఖరి ♦ సరయువుమానస సరసిజన్మించి
పొంగారుసాకేత పురిచుట్టుగవిసి ♦ గంగలోగూడెడు కరడులమ్రోత

యనిమునిచెప్పిననర్థితోమ్రొక్కి ♦ యనఘులన్నదిదాటియరుగుచోనెదుర
కరులుసూకరములుకాసరంబులను♦హరిణమున్గరభంబులజగరంబులును
బులులుభల్లూకము ల్పొదలుసింగములు ♦

గలమహాటవిజొచ్చి ఘనుడురాఘవుడు
ఖదిరతిందుకపూగ ఖర్జూరనింబ ♦ బదరీవటప్లక్ష పాటలీతరులు
బహుశాకటకలతా పరివృతవృక్ష ♦ సహితంబునిర్మానుషంబునునైన
నివ్వనభూమి మునీశ్వరచంద్ర ♦ యెవ్వరియాశ్రమం బెరిగింపుమనుచు
నడుగవిశ్వామిత్రు డంతయుజెప్ప ♦ దొడగియారామలక్ష్మణులతోననియె
నలుకవిద్రుండు మృతాసురుజంపి ♦ మలకలుషప్రాప్తి మలినాంగుడైన
సురలునుమునులునుస్త్రీతామునిటుల♦దురితముక్తునిజేయదోడ్కొనివచ్చి
పుణ్యోదకంబుల పుణ్యమంత్రముల♦బుణ్యాభిషేకము ల్పొలుపారజేయ
నాదుఃఖకలుషంబు లనునవిరెండు♦భూములనిడశుద్ధి బొందివాసవుడు
మలయుక్షమైనది మలదంబుగలుష ♦ కలితమైనదియొప్పగాగరూశంబు
ననియుభాపహ్నుంబు లనియుభేరొసగి ♦ జనపదంబునదొల్లి బంభారితనకు
నలవృత్రువధపాపమందుదీరుటయు♦నినుతింపధనధాన్యవిభవములొంబల
బొలుపారవరమూగ పురమునకిచ్చి♦ వెలయుచెనికనొండువినురఘురామ

—* విశ్వామిత్రుఁడు రామునకు దాటకిజననము దెలుపుట *—

ధరణిదాటకియను దానవురాలు ♦ కరులువెయ్యింటికి గలలావుగలిగి
పొలుపొదినీరెండుపురములుసొచ్చి ♦ యలవుమైబాధించుననుడురాఘవుడు
ఎవ్వరులావిచ్చి రీయింతికింత ♦ యెవ్వరినిజపుత్రి యీమట్టబుద్ధి
యీపురంబులు రెండు నేలకాతించు ♦ నీపాపకర్మరా లెఱిగింపుమనుడు
నవనిసుకేతుడ్ యక్షుండుతొల్లి ♦తవిలిపద్మజునకు దపమాచరించి
యదరెడునిష్ఠమై నతనిమెప్పించి ♦ కొడుకువేఁటయును గొడుకునీకీను
వెలసినగజముల వేయిటిలావు ♦ గలకూతునిచ్చితి గనుముపొమ్మనిన
నావరంబునదాని నాతండుగాంచి ♦ భావించిసుందుని భార్యగాజేసె
నతడవ్వధూటియుం నతిఘోరసత్త్వ ♦ వతులమారీచ సుబాహులన్వారి
బడసిలోకాంతర ప్రాప్తడౌటయును♦గొడుకులుదానును గూడిగర్వమున
నాయింతియతిక్రుగస్త్యాశ్రమంబునకు♦బోయిమహామునిసారెబొదిలికారింప
గలశేజుడాపాప కర్ములజూచి ♦ యలిగిరాక్షసులు గండనిశాపమిచ్చి
నది యూదిగారాక్ష సాకృతులూని♦యదయతమానవాహారమల్గొనుచు
దానిందునసియి చి దరణిగాంచు♦దీనిజంపగలేరు తెగువనెవ్వరును
నీవొక్కడవుదక్క నీచేతగాని ♦ చావదాడుదియని చంపరాదనకు

మెనసిగోబ్రాహ్మణ హితమైనజాలు ♦ జనుజ పగామిసీ జనులరాజులకు
దొల్లిధారుణియెల్ల ద్రుంపజింతించు♦ప్రల్లదురాలైన బర్బన్యుడలిగి
సంపన్నమతివిరోచనకూతుబట్టి♦చంపడెయది ప్రశస్తముగాదెయె దు
నెరయలోకంబుల నిద్రములాగ♦జెఱపజిత్తింబున జింతించుటయను
నలుకదృఢవ్రత యగుభృగుపత్ని♦జలమొప్పవిష్ణుండు చంపడోల్లి
యదిగానలోక హితార్థమైనతులభొదివిచంపుటయను పుణ్యంబులనఘు
యనినవిశ్వామిత్రునతులవాక్యములు♦తనతండ్రిపనుపున దలచిరాఘవుడు
హాటకగర్భుడగుమౌనిమాట ♦ దాటకతాటక దండింతుననుచు
ఘనధనుష్టంకము లగనంబునిండ ♦ నినుచుటయునునుండి నిండగోపించి
కర్ణకఠోరమా కార్ముకధ్వనికి ♦ ఘూర్ణి తారుణనేత్ర కటిలాస్యయగుచు
రెండుహస్తములెత్తి రెక్కలతోడి ♦ కొ డరివ్వనవచ్చు కొమరుదీపింప
విదితాట్టహాసంబు వెలిదంష్ట్రరుచుల ♦ వెదచల్ల దివియెల్ల వెసబెల్లిల్ల
జరణఘట్టినముల జటులసత్వంబు ♦ ధరణకిదెలుపుచు దవిలియే తెంచు
తాటకగనుగొని దశరథరాము ♦ డాటోపముప్పొంగ ననియెనమ్మునికి
జూచితేలక్ష్మణ చూచితీదీని ♦ నేచందమేయంద మేయుగ్రదృష్టి
దీనిజూచినగొండె దిగులేర్పిక్కెన ♦ మానునేయటుగాన మర్దింతుదీని
ననుచుండఁ ర్జున మాకసంబగల ♦ జనుదెంచిపదధూళి సకలంబుగప్ప
నలివిమాతీవ్రఘోర దానవులాలు కలగొనగురియ రాఘవుడుగోపించి
యనుపమాస్త్రంబుననమ్మహాశిలలు దునుమాడిదానిచేతులుద్రుంచివై చె
నప్పడులక్ష్మణుం డసురేశుచేలియ ♦ కప్పాటుగావి తు ననియన్నకరణి
ముక్కునుజెవులునుమొకల టగోసె♦నకాకమరూపుణి యక్కజ బొదవ
మాయలుధరియించిమరియుబెక్కమ్ము ♦ లాయింగురియవిశ్వామిత్రుడనియె
ననఘసంధ్యాకాలమగుచునున్నదియు♦ దనుజులనెడుసంధ్యలగెల్వరాదు
నీవింకగృపమాని నెలకొనిదీని ♦ నీవిశ్వహితముగా నిటచంపుమనుడు
గాధేయమునిమాట గడపకశబ్ద ♦ వేదిబాణముల నవ్వెడమాయలడచి
పెడపెడనార్చుచు బిడుగుచందము♦ నడతెంచుచున్న దానవిరీతించె
మిహితాస్త్ర మొకటిచన్మొనాటసేయ♦బహుర క్తధారలుపర్వనావనిత
యసురశిరోరంధ్ర మందదిరాము నొసగెనోశరముల కుపహారమనగ [లి
బ్రభయమారుతమునబగిలిసంధ్యాభ్ర ♦ మిలగూలుతెరగుననిలగూలెహా
యప్పుడానందించె నఖిభూతములు♦వప్పుడానందించిరమరులుమునులు
ఆరాముదీవించి యాలింగనంబు ♦ గారవంబునజేసె గౌశికుడంత
దేవగంధర్వాది దివిజులుగొలువ ♦ దేవేంద్రుడచటి కేతెంచిశ్రీరామ

దేవునిగాంచి ప్రార్థించిపూజించి ♦ దేవవిధేయుగా ధేనుసీతీంచి
మమ్మురతీంప నిమ్మహిబుట్టినట్టి ♦ యిమ్మహామహునకు నిమ్ముభృశాశ్వ
సంతానమైనయస్త్రములు శస్త్రములు ♦ నంతమునని చెప్పియరిగినదిక్కి
నినుడంత్రగు క వయ్యెడనునాకుండి ♦ మునిమఖునాకురాముని ప్రేమజీరి

* శ్రీరాములకుభృశాశ్వసంతానములైనయస్త్రశస్త్రములనిచ్చుట *

రామనీవిక్రమ రణకేళి మాచి ♦ యేమునెచ్చితిమిన్నీకిచ్చెదమింక
నమరోరగా సురయక్షయుద్ధముల ♦ సమధికమగునస్త్రశస్త్రంబులనుచు
దన శుద్ధితోడ సుస్థిలిని కూర్చుండి ♦ మునిపతిరాముబాజ్ముఖుని గావించి
యమలమనస్కు-డై యఖలంబుదలంచి ♦ క్రమమునదండచక్రంబునుధర్మ
చక్రంబుమతీకాల చక్రంబువిష్ణు ♦ చక్రంబుశక్రు వజ్రంబునునసియు
బాశిపాశము ధర్మపాశంబు కాల ♦ పాశంబుసీశాను భయదశూలంబు
నొగిశక్తియుగ్మంబు నగ్రమైమిగుల ♦ నెగడనుష్ణానుష్ణ నిర్మితాశనులు
కంకాలమున ఘోరకరవాలమునల ♦ కంకణాఖ్యంబులుగ్రేచ బాణంబు
బ్రాహ్మ బుతేజ ప్రధ బున్నెంద్ర బు ♦ బ్రబ్రహ్మశిరంబును బ్రష్టాపనంబు
నారయణ బుపై నాకంబుశిఖర ♦ దారుణశౌర్య సుదామనంబులును
బ్రళమనమును విలాపనమునత్వంబు ♦ విశదప్రభలబొల్పు విద్యాధరంబు
వాయన్యసౌమన వరాస్త్రము ♦ మాయాధరాస్త్ర బునూనవమఖన
సౌమనసహరుద సంతాపనములు ♦ తాపనమోహన దర్పశాస్త్రములు
మాయశిరంబును మాయలడరించిచాల♦

జయమిచ్చుగాంధర్వ సంమోహనములు

సారిదినైష్టి మునుశోణితాఖ్యంబు ♦ నరుదుగనాగ్నేయమనుసాయకంబు
గరుడబాణంబును గాబేరశరము ♦ నారసింహాస్త్రంబు నాగబాణంబు
రౌద్రబాణంబును రాక్షసాస్త్రంబు ♦ భద్రప్రదంబైన పాశుపతాస్త్ర
మొగిక ర్తరీచక్రములునుమేఘాస్త్ర ♦ మగణిత-బైనట్టయస్త్రజాలముల
నఖలదారుణమైన యమరమోదకియు ♦ సిఖియునదగు నుల్లసిల్లుగదఖడ్గ
వామనపైశాచ వాయవ్యశస్త్ర ♦ సోమసౌమ్యాఖ్యాన సంవర్తనములు
సామంబుమథనంబుసంతాపనంబు ♦ తామసంబుశుజగదాస్త్రదారుణము
కంకోలకాంక్షల కరవాలమునల ♦ కింకిణుల్ మొనలుగాశీలితాస్త్రముల
నెలమినిచ్చినదాని నెల్లగైకొనుచు ♦ నలరిరాముండమ్మహాత్ముఁజూచి
మునినాథసకలాస్త్రములుభవత్కరుణ ♦ గనికృతార్థుడనైతిగావునినింక
సలలితంబుగనుపసంహరణాస్త్ర♦ములనొసంగుమటన్న ముదమంది యతడు
సత్యవంతమురథసముపరాజ్ముఖము♦సత్యకీర్తియుదశాశ్యమునవాజ్ముఖము

ప్రతిహారతరమునూరణమునుశుచియు ♦

శతవక్త్రైత్యదృష్టములులక్ష్యములు

గ్రశనంబు కరవీరకరిసత్యకీర్తి ♦ దశశీర్షమునుశతోదరముజ్యోతిషము ర్వ
విమలంబుమకరంబువిరుచినిష్కలియు ♦ బ్రుధనంబును సునాభంబునుస
నాభంబుమరిఱుందునాభంబుపద్మనాభంబుదృఢనాభనైరాశ్యములును
గామరూపంబు యోగంధరనరణ ♦ సామనమువినిద్ర సంధానములును
మోహనవిషమాస్త్రములుమహానాభభాహుభూతిజృంభకములుధాన్య
ధనువులువృత్తవంతమురుచిరంబు ♦ నెనయసార్చిర్మాలి ధృతిమాలియనగ
గామరూపంబులుగఁ మహాస్త్రములు ♦భూమిశునకుజెప్పిపొల్వారమరియు
నివియునుగాక యనేకశస్త్రాస్త్ర ♦ నివహములఘువంశనేతకునొసగి
తత్ప్రభావంబులుతన్మంత్రములును ♦దత్ప్రయోగంబులుతదుపసంహారులు
విసిల్లుశస్త్రాస్త్రవిద్యారహస్యములుసర్వమును దెల్పమొగిరాముసిదుట
నంగారసదృశంబులై కొన్నిఘోర-భంగులధూమనిభంబులై కొన్ని
అనుపమదీప్తరమ్యంబులై కొన్ని ♦తనరారుబహుదివ్యతనువులై కొన్ని
పరువడిచంద్రప్రభంబులై కొన్ని ♦ పరికింపభానుదీప్తంబులై కొన్ని
బహుశాండకారవిభ్రమములై కొన్ని ♦మహితాట్టహాసభీమంబులై కొన్ని
యకలంకమూర్తులిట్లమరనేతెంచి ♦ ముకుళితకరయుగ్మములతోడనిలిచి
యేకార్యమొనరింతు మేమిటబనుపు ♦ మాకేమియాపతి మనుజలోకేశ
యనుచునేపలచినయప్పుడేమారు ♦ చనుదెండుపొండన్నసకలశస్త్రములు
పలగొనిమ్రొక్కియవ్వసుమతీపతకి ♦ నెలమితోమ్రొక్కిచునేగెనంతటను
మునినాథుజూచి కేలొగిచిరాఘవుడు ♦ వినయంబుథక్తి విశ్వాసమెసగ
ననఘుకౌశాస్థుడనైతినీకరుణ ♦ ననివిచితించి విశ్వామిత్రువెంట [డు
నరుగుచోనటవామనాశ్రమభూమి ♦కరమొప్పటయుజూచి కాకుత్స్థకులు
ఈపర్వతముచెంత నిదియొక్కవనము ♦చూపులకి పారిసొంపులనలరి [చు
పొలుచునానామృగంబులుగలధ్వనులుగలపక్షిమృగములుగలిగిచెన్నగు
నున్నదీయాశ్రమంబోసంయమీంద్ర ♦యెన్న నెవ్వరిదియిన్దెల్లజంతువులు
సుఖలీనమున్నవి చూడనిక్కడికి ♦ నిఖిలజ్ఞయెక్కడ నీయజ్ఞభూమి
యెటకుండిచనుదెన్తరేచిరాక్షసులుచటులోద్ధతులునీదుజన్నంబు జెఱుప
యాగరక్షణముగా నఖలరాక్షసుల ♦ వేగంబెరిర్చింతు విశిఖాళినని
నకౌశికుడు జగదభిరాముజూచి ♦ జెక్కిలివుణికి సుస్నేహుడైపలికె
ననఘునీవెఱుగని యర్థంబుగలదె ♦వినుమునాచే వినవేకుకనియే [చట
మునువిష్ణుదేవుండు ముదముతోదపము ♦గొనగొనికావించుకొఱకునైయి

యుగములనేకంబులుండగాననఘ ♦ మగునాశ్రమం బండ్రుముదీని

—*: శ్రీరాములకు కౌశికుడు ఆశ్రమాదుల నెరింగించుట :*—

మరియును సిద్ధాశ్రమంబునునన ♦ వరలునీయాశ్రమ వనములోకముల
జననాథబలి విమోచనుతనూజుండు ♦ ఘనరాజ్యపదమున గర్వంబుమిగిలి
యేచిమశుత్తుల నింద్రాదిసురల ♦ వేచికారింపంగ విబుధులుమునులు
నీయాశ్రమంబున కేతెంచి మొక్కి ♦ తోయజనాభునితోడ దామనిరి
శరణాగతప్రియ శరణులోకేశ ♦ సరసిజోదరమాకు శరణంబునీవ
పన్నుగామమ్మేచు బలియనువాడు ♦ చెన్నొందజన్నంబు సేయుచున్నాడు
అవ్వారిదానన యజ్ఞవాటము ♦ నెవ్వరేమడిగిన నిచ్చుచునున్నాడు
క్రతువుదీఱకము న్ని ♦ కావింపుమాకు ♦ హితమంచు ప్రార్థింపనెల్ల దేవతలు
నాసమయంబున నదితిసోదరుడ ♦ భాసుర వ్రతనిష్ఠబరఁగుకశ్యపుఁడు
ఇమ్మిలదపము వెయ్యేడులీయ ♦ సమ్మదంబునవిష్ణు సాక్షాత్కరించే
నీమహాతనువున నిఖలలోకములు ♦ సోమార్కలోచన మూపుమాకు
నాద్యతరహితుండ వగునిన్ను వేద ♦ వేద్యునిశరణంబు వేఁడెదమనిన
గరుణనావిష్ణుండు కశ్యపుజూచి ♦ వరమునీకిచ్చెద వాంఛితంబేది
యడుగుమనీవన్న నలరికశ్యపుడు ♦ కడుభక్తితోగర కమలములొగిచి
యతిబలోద్ధతినాకు నదితికినీవు ♦ సుతుడవై జన్మింది సురలరక్షింపు
మిదియోరెఁ నాకునునీదేవతలకు ♦ మదిలోనమన్నింపు మమ్మునందఱను
అనవుడునావిష్ణువదితి గర్భమున ♦ వనరుహంబగుతేజ మలరజన్మించి
వామనత్వముదాల్చివచ్చియద్దనుజు ♦ భూమిమూడడుగులు పొసగంగనడిగి
రెండడుగులనేధరిత్రియు దివియు ♦ దండిమైగొలిచి యాగన్యబంధించి
లోలతనీమూఁడు లోకములెల్లయ ♦ నేలుమనీవంచు నింద్రుఁకిచ్చె
నదిగాననిదివామనాశ్రమం బద్రు ♦ ఇదియమాయాశ్రమంబీపుణ్య భూమి
సిద్ధించునిటు దపస్సిద్ధులుగాన ♦ సిద్ధాశ్రమ మునా జెల్లునెల్లెడల
నీవెవామనుడవై నెగడితివిక్ర ♦ మావతారముదాల్చి నట్టివిష్ణుండవు
నాడునునిదినీవనఁబు శ్రీరామ ♦ నేఁడునునారీతి వీవనంబయ్యె
ననుచుగౌశికుండు నిజాశ్రమంబునకుజనియందురామలక్ష్మణులబూజించె
నచ్చటమునిజనం బంతయుగొంత ♦ ముచ్చటదీఱ రాముని బూజసేసె
నంతరాఘవుడు విశ్వామిత్రుజూచి ♦ సంతసంబున మునీశ్వర నేడుమీరు
యాగదీక్షకుజొరుండనుమానముడిగి ♦ యాగశత్రులనెల్ల నడచెదనేను
అనినవిశ్వామిత్రుడంత హర్షించి ♦ మునులరప్పించి యిమ్ముగదీక్షవడసి
యాగవేదులమునులర్థిగావింప ♦ యాగాంగములబూర్ణమయి వేదియొప్పె

నంచితాజ్యాహుతు లందందుదోరుగ
మించియగ్నులు మండిమింటికిబ్రాక
హోమాగ్ని బ్రభవించుచున్నతధ్వనులు ♦ సామాది వేదస్రస్తన్న ఘోషములు
నాతతదేవతాహ్వాన నాదములు ♦ హోలపుణ్య మంత్రోపనాదములు
దిక్కులన్నియునిండితివిరిఘోషింప ♦ నక్కజమయియాగమటుచెల్లుచుండ
రామభద్రుండు ధనుర్ధరుడునై మైత్రి ♦ సౌమిత్రియునుదానుజాగరూకతను
రక్కసుల్వచ్చుమార్గమునన్నెఱింగి యకొశికునివానియైయున్నవాని
విశ్వామిత్రయుదమోవృతముగాకుండశాశ్వతధృతిగాంచుచద్రాక్షులనగ
గాచిరికంటికి గనుపెప్పకరణి ♦ నేచినభక్తినయ్యెడనైదునాళ్ళు
నలవుమైగవగూడి యాఅవనాడు ♦ బలిమిమూరీచ సుబాహులేతెంచి
మీలిఖడ్గద్యుతుల్మెఱుగులుగాగ ♦ గాలుకాలాంబుదోత్కరములోయనగ
దళములుదారును ద్భటవృత్తిమింట ♦ నిలిచిగర్జనములు నిగుడించిమించి
వలకయయ్యజ్ఞ వాటంబులోన ♦ మదమునమునుప్పొంగి మాంసరక్తములు
గుదియుచోహోతల కోలాహలంబు ♦ గరిమసదస్యుల కలకలధ్వనియు
బరిచారకులదీన బాహణధ్వనియు ♦ బరికించివిని రామభద్రుండుపొంగి
లక్ష్మణాచూడు నాలావంచువిజయ ♦ లక్ష్మీధనుష్టోమలక్షణంబెసగ
నెలకొనివిశ్వామిత్రుపీఠ నిజదృష్టినిలిపి ♦ బలువడివాయవ్య బాణమేయుటయు
నురువడిమారీచు నువ్వెత్తుగాక ♦ సరభసవృత్తిమై శతయోజనములు
గొనిపోయియరిమురి ద్రూరరాక్షసుని ♦ వనధిలోపలబాఅవై చెనాశరము
అడరివజ్రమునకు నళకీయంబోధి ♦ బడినమైనాకమై బడినయయ్యసుర
యొకరీతిదరిచేరి యుగ్రాంశుకులుని ♦ యకలంకవిక్రమ బంద దపొగడి
దనుజులబాసి యాతతనిష్ఠతోడ ♦ ననయంబునాసు చంద్రాశ్రమభూమి
శూరతవిడిచియా సురవృత్తినడచి ♦ కోరిదపంబు సేయుచునండెనంత
అటీముతీరఘురాముడగ్ని బాణమున ♦ నుఱకనుబాహునియురమేసిచంపె
దక్కినరాక్షసదళములనొకట ♦ చక్కామానవ శరమహత్వమున
సురలుమోది చియచ్చోబుష్పవృష్టి ♦ గురిసిరిమునికోటిగొనియాడెనతని
నతనిమ్మెలయు విశ్వామిత్రుడంత ♦ క్రతుకర్మమంతయు గడతేర్చివచ్చి
నెలకొనిరఘురామ నీప్రసాదమున ♦ గలకచెల్లింప గటినీక్రతువు
ననికృతార్థుగనైతి ననికొగలించి ♦ వినుతించిరాము దీవించిహర్షించి
యనఘుమాననుసుమిత్రాసుతాగ్ర ♦ అనురాగమునుబొన్దియచ్చోటదాను
భూవరులారాత్రి బుచ్చియచ్చోట ♦ వేవినపూర్వాహ్ణ విధులాచరించి
మునులకుబ్రణమిల్లి మునులతోగాధి ♦ తనయునిగనుగొని తాపసప్రవర

యింకనెయ్యెదికార్య మెరుగింపునీకు ♦ గిరికరుణముసీదుకృపకుబాత్రులము
అనినచ్చటివానిని లందరుగాధి ♦ తనయుమున్నిడుకొని తామిట్టులనిరి
జలజాప్తకులవర్య జనకభూవిభుడు ♦ చెలువొప్పజన్నంబు సేయుచున్నాడు
మనమంద బోదము మనుజేశునిట ♦ ద్రిణయనుపాటించు దివ్యకార్ముకము
గంధాదిపూజల గరమొప్పదేవ ♦ గంధర్వయక్ష రాక్షసవీరవరులు

— :* రాముడు మిథిలానగరము నకుబోవ మునులు పేరేపించుట *: —

మొదలయినవారికి మున్న నేకులకు ♦ నదియెత్తనెక్కుడ నలవిగాకుండు
జననాథయీ శరాసనలాఘవంబు ♦ జనకునిజన్నంబు చనుజూడనీకు
ననుచువిశ్వామిత్రు డాదిగానకల ♦ మునులునాపీఠోత్తములుగాశరథుల
లలితపుణ్యుల మిథిలాపురంబునకు ♦ జెలువారబయనంబు సేసిసమ్మదము
నొందిభాగీరథీ యుత్తరతటము ♦ జెందిహిమాద్రియు సిద్ధాశ్రమంబు
వలపటనడియుచు వల్లభుదిశకు ♦ నలుపాటబొందిన భూరిమార్గమున [న
మాడుయోజనములు మూడుజాములకు ♦ నాడేగియటశోణనదముతీరము
విడిసితీర్థస్నాన విహితకర్మములు ♦ నడిపిరమ్యస్థలి నరనాథసుతులు
సంతోషమున మునీశ్వరులతోను డి ♦ యంతకౌశికుజూచియీరాముడనియె
గరముప్రజావృద్ధి గలుగునీదేశ ♦ మయ్యనెవ్వరిదేశ మానతిండనిన [డు
భూనాథవినుబ్రహ్మపుత్రుండుశోణ ♦ నానొక్కమనిమహోన్నతకీర్తిగల
అతడునువైదర్భి యనునింతిలను ♦ సుతులనల్వురగాంచెసురుచిరాకృతుల
బ్రభమితాత్తుధూర్త రజసుగుశాంబు ♦ గుశనాభవసువునకొక్కమరుమిగిలి
యనివార్యశౌర్యులై యనుపమతిల ♦ దనరుమహోక్ష ధర్మంబునడుప
గొడుకులచరితంబుగుణములుజూచి ♦ యడరుసంతసముతోనాకుశుండయె
నిఁప్రజాపాలనం బెటమిగావింపు ♦ డలఘుకీర్తులుగల్గు ననముదమంది
కౌశలంబుననొప్పునాగుశాంబుండ ♦ కౌశాంబియును పేరగావించెబుధము
దశరథాత్మజమహోదయమనుపురము ♦ కుశనాభుడొనరించెగుశలుడీధరణి
శూకుండుధూర్త రజుండనిర్మించె ♦ నారంగపురము ధర్మారణ్యమనగ
వసువునిమ్నులగిరి వ్రజమనుపేర ♦ బసదుగనిర్మించె బట్టణంబొకటి
యిదిప్రీతిసవ్వసుడేలు దేశంబు ♦ ముదమందిగిరులైదు ముందరనొప్పె
నానగమధ్యంబు నందునుమాగ ♦ ధానామమున నొకతటినిచెన్నొందు
జాలనమ్మగధదేశంబెల్ల వసువు ♦ పాలించుచుండను బరమధర్మమున
నచ్చెరువడరంగ నాకుశనాభు ♦ డచ్చరలేమఘృతాచియందెలమి
గన్నులమరునంప గములునానొప్పు ♦ కన్నెలనూర్వురగడురూపవతుల
గనియెనత్తరుణుల కమనీయకాంతి ♦ వినుతయౌవనకళా విస్ఫూర్తులమర

మంజీర మేళులా మధుర నాచాల♦మంజులకంకణ మధుశింజితములు
కర మొప్పగా దాళ గతులవగూడి♦మెరయ లీలా లాస్యములుసల్పు చారు
మురిపెంబు లింపార మొగిమృదజ్ఞాది♦వర వాద్యములు వేడ్క వాయించు వారు
పాణివల్లపము ల స్ఫారితలీల♦వీణ మృదుక్వణ వితతంబు గాగ
మాకందమంజుల మధుపానమత్త♦కోకిలధ్వనికూడు కొని పాడువారు
నగుచునుద్యానంబు నందుగ్రీడింప♦డగిలియూచెలువల దప్పకచూచి
కామాంధుడై సర్వ గతుడై నపవను♦డామానినులజూచి యర్థితోబలిక
నన్నువరింపు నలినాక్షులార ♦ చెన్నారనమరత్వ సిద్ధిగైకొనుడు
ఎన్నడుజరలేం యెలజవ్వనంబు♦నున్నతయశము మీకొప్పారగలుగు
ననినన్నలననవ్వి యనిలుండునఖల♦జనహృదయంబుల జరియింతువీవు
నేవెరుంగుదుమమ్మనీమహత్వంబు♦భావింపకది యేమి పలికెదనకట
నియతుడై వర్తించు నిర్మలధర్మ♦నయశీలుడగు కుశనాభకూతులము
ఓడకమాతండ్రి యుండమాయంత♦గూడుటయటుసేయ గులహానిగాదె
యిరవారమాతండ్రి యెవ్వరికిచ్చు ♦ బరికింపనాతడు పతిమాకుననిన
బవనుడుకోపంబు పట్టలేకప్పు♦డవయవంబులజొచ్చి యాతలోదరుల
గుదియంగదిగిచిన గుబ్బలైతండ్రి♦కడియెల్ల నెఱిగింప నందరువచ్చి
విన్ననై వదవార విదము ల్వాంచి♦సన్నిధినిల్చి భామ్మలునించుటయు
గుశనాభుడప్పుడా కూతులకిన♦వశచూచి వెఱగంది తావారికినియె
నిట్టికూపములు మీకెలనాగలార♦యెట్టుగాబాటిల్లె నెవడిట్టుసేసె
మీలేపలుకరు మీరింతకేమి♦కారణంబనవుడు గరములుమొగిచి
తమతండ్రితోడనాధవశాక్షులనిరి♦మముజూచి పవనుండుమానంబువిడిచి
నన్నువరింపుడు నలినాక్షులార♦యన్న నామాటకు నొగాకయనక
మాతండ్రినడుగు మీమాటనీవనిన♦నాతండు కామాంధుడై యల్లిమమ్ము
గుబ్జలగాజేసె క్రూరాత్రుడనిన♦నబ్జలోచనలతో నాతడిట్లనియె
తగవునుధర్మంబు దలపోసిమీరు ♦ తగదనిశీలంబు దాటనోడితిరి
కన్నియలారమీ గౌరవంబునను♦నన్నుతసత్కీర్తి నొందెనాకులము
దేవకావిషయమై తెగిమొల్లరైతి ♦ రీవిధిమీరుసహించుచేలెస్స [యును
ఱమయెసత్యంబును ఱమయెశీలతయు♦ఱమయెతపంబును ఱమయెకీర్తి

—:* విశ్వామిత్రుడు తనవంశక్రమంబు దెల్పుట *:—

ఱమయధర్మంబును ఱమయశోకంబు♦సమరంగరఱీంచు నవివిచారించి
తనమంత్రివరులతో దలపోసిచూచి ♦
యనఘాత్ముడగుచూడి యనుమునీంద్రునకు

దనుజన్ముడగుణోత్తరు బ్రహ్మదత్తు ♦ డనువానిరప్పించియమ్మహాత్మునకు
ధర్మపత్నులుగాగ దనదుకన్నియల ♦ నిర్మలబుద్ధిమై నెమ్మనిచ్చుటయు
చూడిపుత్రుడు వారిజూచిగ్గొనగ ♦ వీడెనామూర్ఖవికృతిరూపములు
అవనీశయది మొద లాపుగోత్తమము ♦ అనగన్యాకుబ్జ మనుపేరబరగె
నాకశనాభుండు నప్పుడొప్పారు ♦ నాకృతుల్లలతనయల గను గొనుచు
నలరియాకూతుల నల్లునిసనిచి ♦ యెలమిమై పుత్రకామేష్టిగావింప
గొడుకై నకశనాభు గుశుడువీక్షించి ♦ బడసెదుపుత్రుని బరమధర్మాత్ము
వితతనిర్మలకీర్తి విఖ్యాతుగాధి ♦ యనుపేరుగల పుణ్యుననియెఱిగించి
పరమప్రియంబున బ్రహ్మలోకమున ♦ కరిగెనాకునుమన్మడై పుట్టగాధి
దశరథాత్మజగాది తనయండనేను ♦ శివశమునఁ గౌశికుండంద్రునన్ను
మతిధర్మనిష్ఠార్థమాయక్ర-సత్య ♦ నతిథక్తిమై సురేశ్వరలోకమునకు
వేమకదనప్రాణ విభుడై నరుచిరు ♦ తోడశరీరంబు తోడఁదానరిగి
యీలోకమునలోక హితమాచరింప ♦ బ్రాలేయపర్వత ప్రాంతదేశమున
నదిగౌశికీనామనదియయ్యెదాను ♦ వెలయనన్నదిచెంత విహరింతునేను
సిద్ధాశ్రమముఁ బ్రవేశించికతన ♦ సిద్ధ బుగాఁ దపస్సిద్ధుఁడనైతి
నాటినుండియునుదీ యూన్వయస్థితియు ♦ నీదేశవిధమును నేర్పడవింటి
నడురాత్రియరుదెంచె నరలోకనాథ ♦ కడుడస్సినాఁడవు కనుమోడ్తుగాక
చలియింపకున్నవి సకలవృక్షములు ♦

మెలఁగవువనమున మృగసమూహములు

నెరివిహంగంబులు నీడములోర్చి ♦ మరిచియున్నవి తమమంజులధ్వనులు
యామినీచరులైన యట్టిరాక్షసులు ♦ భూమిచ్చలవిడిఁ బరిచరించెదరు
దీటుకచీకటి దెసలునాకసము ♦ కాటుకబూసిన కరణినున్నదియు
నిలాంబరంబున నిండుముత్తెములు ♦ గీలించిబ్రహ్మాండ గేహగోశమున
గడునొప్పగామేలు కల్పితినట్లు ♦ యుడుగుణంబులతోడ నున్నదినింగి
యడరంగజనులకునానంద మొంద ♦ నుడురాజుపొడ తెంచుచున్నాడటన్న
నామాటలకుమెచ్చి యఖిలసంయములు ♦

నాముసీంద్రుసితోడ ననిరప్పుడలరి

నెఱియసీనవంశంబునిర్మలంబనఘ ♦ గురిలేనిమహిమ నీగలమువారెల్ల
బ్రహ్మసమానులు పరికింపసీదు ♦ బ్రహ్మవర్చసమును బరికింపనొప్ప
ననినవిశ్వామిత్రు డమ్మునీశ్వరుల ♦ వినుతించెనంత నావిభులుసంయములు
నారాత్రినిద్రింప నాప్రభాతమున ♦ నాబుషిపుంగవు లాగాధిసుతుడు
జననాథనిద్రయు జాలింపుమనిన ♦ వినిలేచిబూర్వాహ్ణ విధులాచరించి

కౌశికుఁజూచియు గాధమైసూడ ♦ సిశోణనదరత్న మింతయొప్పగునె
యాకర్ణమానంబు నతిరమణీయ ♦ సైకతంబును సుప్రసన్నతోయంబు
పరిచితహరితాది వఱీసంఘమ్ము ♦ తరుణసీలోత్పల త్తరళతరంగ
మైయున్నదీయేరు నసఘాత్మకమున ♦ మీయెడదాఁటెద మెత్తెఱగనిన
దరుచుగామునులెల్ల దాఁటెడుమార్గ ♦ మెరిగిబోదమటంచు నెడదవ్వుపోవ
గలహంససారస కారండనాది ♦ జలపక్షిరవములు సరిరమ్మ్మబిలుచు
విధమునజెలఁగంగ సీనులింపార ♦ నధిపుడాలించి మధ్యాహ్నకాలమున
సిద్ధమునీంద్రసం సేవ్యతీరమును ♦ శుద్ధవృణోదక సుప్రవాహమును
గలిగినదీతిలకంగై ధరిత్రి ♦ గలుపారు జాహ్నవిబొడగాంచిమ్రొక్కి-
గాధేయుచూడన గాధమైతోచు ♦ కాథసీకత్నంబు నటదాటిపోవ
దెరువింక నెయ్యది దెఱపేయనిన ♦ నరనాథయటశోణ నద ముత్తరించి
మొగిమూడుయోజనమ్ములుదాఁటిపోవ నగునమ్మహానదియందాఁకమునకు
తోయఫలాదులు ద్రోవబెక్కనుచు ♦ నాయేరుదాఁటి వారటువోవుచోట
జెలగుసారసగణ సేవ్యమైపుణ్య ♦ సలిలమైయుత్పల్ల జలజమైమిగుల
ఫేవమైనిత్య గంభీరమైచారు ♦ మీనమైయతిపుణ్య మిళితమై యమరు
గంగాతటంబున ఘనలతాసఘ ♦ సంగతంబగునమస్థలముననిలిచి
మనుజేంద్రతనయులు మాధ్యాహ్నికంబు ♦

లొనరించిముదమంది యుచితభోజ్యముల

నోజమైమునిగోష్టి నొప్పుచున్నంత ♦ రాజన్యతిలకమారామచంద్రుండు
రాజహంసోద్ధూత రాజీవరేణు ♦ రాజీవరాజిత రంగత్తరంగ
గంగనాలోకించి కౌశికుఁజూచి ♦ గంగయీవసుధ కేక్రమమునవచ్చె
నేతెఱంగునబోయె నిటనాకమునకుఁ ♦ బాతాళమునకు నెబ్భంగిదానరిగె
నేచిపారావార మేగతిఁబొ చ్చె ♦ నేచందమవఁబల్కె నిమ్మహాతటిని
చెప్పవేయవపుడు శ్రీరామచంద్రుఁ ♦ డప్పుణ్యధనుఁడువిశ్వామిత్రుడనియె
గమసీయకాంతులుగఁ రూపవతులు హిమవంతునకుఁగూతులిరువురుగలరు
అనురులందరుగూడి యాగంబుసొఱకు ♦ హిమవంతువేడియాయిద్దఱిలోన
గురుపుణ్యయగుపెద్ద పుత్రికగంగ ♦ నరుదారకొనిపోయిరటనాకమునకు
నటమీదపార్వతీ యనుపిన్నకూతు ♦ బటుతపోనిష్ఠతో బరిశృష్టుడైన
ఫాలలోచనునకుఁ బత్నిగాని చ్చె ♦ నాలోలలోచన నాఁగాధిపుఁడు
సురుచిరరుచిరగంగ సురలోకమునకు ♦ నరిగితాసురనధి యనుపేరఁబరఁగ

— :* కౌశికుడు కుమారస్వామి జననము దెల్పుట *:—

ననిచెప్పిమునినాథుడవనీశుచూచి ♦ వినుముపృత్తాంతంబు వెండియునొకటి

పార్వతివరియించి పరమానురక్తి ♦ సార్వకాలంబును జంద్రశేఖరుడు
అతిలోకగతిలోలుడై దివ్యవర్ష ♦ శతముదారతికేళి సలుపుచున్నెడను
గమలాసనుండాదిగా సర్వసురలు ♦ దమలోనసంతయు దారుచింతించి
వెలయినీయిరువుర విషయతేజంబు ♦ దలపనెవ్వరికైన ధరియింపవశమె
యనుచునడలు నమ్మహాదేవుకడకరిగి ♦ జనుదెంచివినతులై సద్భక్తితోడ
దేవదేవమహేశ దేవసర్వేశ ♦ దేవనిస్తారకదేవ నీమహిమ
సర్వగీర్వాణులు సన్నుతించెదరు ♦ సర్వజ్ఞమాకు బ్రభన్నుండనగుమ
యేపారనీతేజ మెవ్వరుదాల్చ ♦ నోపుదురటుగాన నుడుగుమీవిధము
కరుణదపోవృత్తి గైకొనిమీరు ♦ సరిబహ్మచర్యంబు చరియింపవలయు
ననవుడునాగాక యనుచునాసురల ♦ గనుగొనిముదముతోగౌరీశుడనియె
జనియించెనిదె నిజస్థానంబువలన ♦ నెలకొనిమీలోన నిర్జరులార
యెవ్వరుదాల్చెద రీతేజమనిన ♦ నివ్వసుంధరదాల్చు నింపారననిరి [ము
హరుడునాసురలతోనాగాకయనుచు ♦ ధరణిపై గావించెదద్వితీయ
దివిజులయ్యెడ నగ్ని దేవునీతించి ♦ పవనునితోగూడి పావకనీవు
యిలమీదబడియున్న యిమ్మహాతేజ ♦ మెలమిబ్రవేశింపుమింపారననిన
బవనసఖుండు సబ్భంగిగావింప ♦ నవనిపై శ్వేతాద్రి యనగడునొప్పి
నరయనాశైలంబు నందుగుమారుఁ ♦ డరుదారజన్మించెనతని తేజమున
జననప్రదేశంబు శరవణంబగుట ♦ జననాధయతఁడొప్పెశరజన్ముఁడగుచు
నిలగృత్తికలు చన్నులిచ్చుటఁజేసి ♦ యలరుచుగార్తికేయాఖ్యనొందె
నారయనమ్మాత లాఱ్వురుగాన ♦ వారుసంతోషింప వదనంబులాఱు
ధరియించిరముచితి స్తన్యపానంబు ♦ సరినొప్పజేయుట షణ్ముఖుండయ్యె
దరుణేందుమౌళి రేతస్కంధమునను ♦

నరుదారగా స్కంధుఁడననొప్పెనంత
బరువడిదమురల్ ప్రణుతింపనెఱిగి ♦ గిరిపుత్రికన్నులఁ గెంజరఁజూచి
సురలారసంతాన శూన్యతిమాకు ♦ ధరణికిగానిమ్ము ధరణికినింక
బహునాయకత్వంబు పాటిల్లనిమ్ము ♦ బహువిధంబుల నవిపలికెగోపించి
కలగిరిసురలంత గారింతోదపము ♦ సలువహేమాద్రిక జనియెనీశ్వరుడు
అమరేంద్రుడాదిగా నఖిలదేవతలు ♦ కమలసంభవుఁడున్న కడుకుదానేగి
జలజసంభవభుజా సత్వసంపన్ను ♦ నెలమిసేనాపతి నిమ్మహాకనిన
వాడిజగర్భుండు వారినీక్షించి ♦ గౌరీసుతుండైన కార్తికేయుండు
సేనాధిపత్యంబు సేయుమీకనిన ♦ నానిలింపులువేడ్క నాగాకయనుచుఁ
జేసినసేనాధిపత్యుఁడై ♦ నాకనాయకున కున్నతిసౌఖ్యమెసఁగ

ననిపల్కరఘురాముడధికసంతోష ♦ మునుబొందిమరియునమ్మునినాథుజూచి
యీమహానదిసంయ మీశ్వరత్రిపథ-గామినియగుటేమి కారణంబనిన
ననఘు డుకౌశికుఁ డారామఁజూచి ♦ వినుమనియాకథ వివరింపఁదొడగె
ననఘుడయోధ్యకు నధిపుఁడై సగరు- డనుచక్రవర్తి యుద్ధతికీర్తిగలడు
హిమవంతమునసాతడిచ్చలోసుతులదమకించిభృగుసూర్చితపమాచరింప
నంతనాభృగుడును నాతపఁబునకు ♦ సంతుష్టహృదయుఁడై సగరునీక్షించి
పృథివీశుకొడుకులు పెక్కఁడునీకు ♦ బ్రబ్ధితోరుకీర్తులు పరగబుట్టెదరు
ఆంచితకీర్తిని నతివలందొకతె ♦ గాంచునొకక్కనివంశకరుఁడై నపుత్త్రి
మఱియొకక్కసతిగాంచుమానుగాసుతుల ♦ నఱువదివేవురనతుల విక్రముల
ననివరంబిచ్చిన నారాజసతులు ♦ వినిరంబులుమోడ్చి వినయంబుతోడ
మునినాథునకుమ్రొక్కి ముదమందునొక్కి

తనయుడేసతికన్న తనయులేసతికి

ననవుడుమీరోరి నట్లయెపుత్త్రి ♦ జననంబులనిపల్క సంతోషమంది
యుదగ్రమహిమాని జాన్వయరుచిక ♦ నందనునొక్కని నరనాథుఁగోరె
మఱికోరెనాయున్న మగువయసుతుల ♦ నఱువదివేవుర నధికమోదమున
సగరుండుభృగునకుసుతులతోగూడ ♦ నొగిబదక్షిణమంతనొనరించిప్రీతి
బురమునకేతెంచిపాలుపారనంత ♦ నరము వేడుకఁగొంతకాలంబుచనగ
మానుగాదనయగ్ర మహిషికేశినియు ♦ సూనునినసమంజసుండనువాని
గనియెనాసుకృతియు గాంతకుబుట్టె ♦ ఘనతరంబైనట్టి గర్భతుంబుకరుకై
నయా సొరకాయలోబుట్టి ♦ రఱువది వేవు రత్యద్భుతలీల
నంతదాదులువారినాజ్ఞ ఖండముల గొంతకాలముపెంపగొమరారివారు
రూపయౌవనముల రూఢిమబెరిగి ♦ రాపెద్దవాడందు నతులదర్పమున
వాపోవదమ్ముల వడిజుట్టిపట్టి ♦ చాపలంబునగట్టి సరయువులోన
వైచిననవ్వుచు వచ్చినమగుడ ♦ ద్రోచుచునుండునా దుష్టాత్ముఁడైన
యసమంజసునకంత నంశుమంతుండు ♦ దెరలదేజంబులు దీపింపబుట్టె
నాయసమంజసుం డతిదుష్టచిత్తు ♦ డై యున్ననతనిభో నడచియారాజు

—*: శ్రీరాముడు సగరుల వృత్తాంతము దెల్పుమనుట :*—

శాశ్వతధర్మ నిష్ఠాపరుండగుచు ♦ నశ్వమేధముసేయ నధర్కిదొడగె
ననినకౌశికుజూచి యారాముడనియె ♦ మునినాథమావంశములవారికథలు
వినవేడ్క-పుట్టెడు వివరించిచెప్పు ♦ మనినవిశ్వామిత్రు డనియెరామునకు
విడువకహిమశైల వింధ్యశైలముల ♦ నడుమనాసగరు జన్మంబువర్ణించి
యాగంబుచేయువ నంశుమంతుండు ♦ రాగిల్లియశ్వంబు రక్షించునెడను

ననిమిషపతిదైత్యుఁడై క్రమ్మిచ్చిలించి♦కొనిపోయిపాతాళకుహరంబుసొచ్చి
కపిలసంయమిచెంత గడఁకతోఁగట్టి♦యవరిమితానందు డైపోయెదివికి
భూపాలుఁడశ్వంబు పొడగానకిచ్చుఁ♦గోపించిమండుచుఁగొడుకులఁజూచి
యిటకానమశ్వంబు నెవ్వండొవచ్చి♦కుటిలుఁడై క్రుచ్చిలికొనిపోయినాఁడు
మూఁడులోకంబులు మునుమిడివెడకి♦వాఁడెవ్వఁడైనను బానిసిర్జించి
తెండుగుట్టముపేరఁదెగునమైఁగడఁగి♦పొండన్నసాగరుల్ భుజశక్తిమెఱసి
నెఱసిబ్రహ్మాండ బునిండగర్జించి♦యరువదివేవురు నాప్రొద్దికదలి
యానాకమర్యాద లంతయువెడకి♦కానకధరణీవ్రక్కలుసేయదొడఁగి
యొక్కొక్కఁడొక్కొక యోజనంబుర్వి♦

నక్కజంబుగఁద్రవ్వుఁ డనియేర్పరించి
పరుషడిపూర్వ దిగ్భాగంబుతోడరి♦ధరప్రదక్షిణముఁగాద్రవ్వుదమనుచు
బొరిపొరికుద్దాల భూరికూలముల♦ధరరసాతలము సందాకఁద్రవ్వుచును
భాతాళవాసులఁ బ్రకటసత్వముల♦భూతసంతతులజంపుచు జెలంగుచును
వెసనప్పుడరువది వేలయోజనము♦లసమునద్రవ్వినా యసమానబలురు
భూరిసత్వముల జంబూద్వీపమిట్లు♦వారకతిరిగిరా వడిఁద్రవ్వుఁజుఱ్ఱఁగి
యమరగంధర్వ సిద్ధాదులుబెదరి♦కమలగర్భుండున్న కడికేగి క్రమ్మొక్కి
వనపర్వతద్వీప వతియైనభూమి♦చనిద్రవ్వుచున్నారు సగరనందనులు
బలుపడిసత్వ సంపన్నంబులైన♦జలచరంబులఁబట్టి చంపుచుమఱియు
వీడుయజ్ఞమునకు విఘ్నంబుజేసె♦వీడశ్వహారుడంచు విసువకపట్టి
బలియురై తమసృష్టిఁ బడువారినెల్ల♦జలజసంభవవృథా చంపుచున్నారు
దలఁచినీవిది సమాధానంబుసేయ♦వలయునన్ననుబ్రహ్మ వారితోననియె
గపిలమునీంద్రుఁడై కైకొన్నవాఁడు♦

తపమునవ్యయుఁడునై దామోదరుండు
అమ్మునికోపాగ్ని యందందవారి♦గ్రమ్మిధస్మంబుగా గలవారలింక
అనిపలక్కసురలెల్ల నెంగాకయనుచు♦జనరంతనక్కడ సగరనందనులు
పిడుగులబోలెడు భీకరధ్వనులఁ♦గడుమ్రోయనిలబ్రదక్షిణముగా గలయ
జుట్టునుద్రవ్వియ వ్వోట ఘోటకము♦పట్టుగానకితండ్రి పాలికేతెంచి
యశ్వంబుపోడగాన మఖలుఁబు వెడకి♦యశ్వవోరుసిగాస మెతిమిదేవ
యే మిమిసేయుదు మిటమీదనిన♦భూమిశూండలిగి యీ పుత్రులకినియె
విశ్వంబుకలగొని వెడకినాయెదఁట♦నశ్వంబు దేకమీ రరుదెరవలవ
దనిపలక్కనెంగాక యనుచునానగర♦తనయులుద్ధతి రసాంతలమునకరిగి
యలమిశిరఃకంప మలుకగావించి♦తలకొనియందంద ధరణికంపింప

బరువడిపూర్వ దిగ్భాగంబుదొడగి ♦ ధర బ్రదక్షిణముగా ద్రవ్వుదమంచు
దొరకొనియందు తూర్పుదిక్కెల్ల ♦ నరసిగుట్టముగాన కచ్చోటసకల
ధారుణిమండలో ద్ధరణముకుంద ♦ చారుభుజాదండ సమదండకాండ
చతురగ్రముఁధరా చక్రంబు మోప♦జతురతగలశుభ్ర సామజేంద్రంబు
బొడగాంచిసంప్రీతిపూజించియచట♦దడయకమఱిబృహద్భానుదిక్కునకు
బోయినానావిధంబుల నంకువెదకి ♦ యాయశ్వరత్నంబు నందుజెప్పడక
సతతదానచ్చటా సమ్మదామోదఁ ♦ భృదశలీముఖపుండరీకాఖ్యగజము
గనుగొనిపూజించి కడవేడ్కతోడ ♦ వినతించియవ్వల వెదకుచుయామ్య
భాగంబునకునేగి పరికించిహయము ♦ లాగొకింతైన లక్ష్యింపలేక
ఘనతరత్వముత్రివిక్రమునాక్రమించు♦ననిమిచ్చవామనంబనుదంతిగాంచి
యర్చించియవ్వలి కరిగినైరృతిని ♦ జర్చించియందు నశ్వముగాన లేక [బు
కుముదమార్దవమునగుముదవర్ణమున ♦గుముదంబునానొక్కకుంజరేంద్రం
గనినమస్కారంబు గావించియవల ♦ జనిచనిపశ్చి మాశాప్రదేశమున
శోధించితురగంబు చొప్పింతయైన ♦ సాధింపలేక యంజనశైలమనఁగ
రంజితమదినిర్ఝరఁబులుగలిగి ♦ యంజనంబనునేను నచ్చోటఁగాంచి
వివిధసత్కృతులుగావించియామీద ♦ బవనునిదెసకేగిబహువిధంబులను
నెమకిగుట్టముగాన నేరకయచట ♦ నముచిసంహార వారణప్రతిమాన
దంతమయ్యనుబుమ్మ దంతాఖ్యఁబరగు ♦

దంతినిక్షించి మోదమునఁబూజించి
యటబాసిచనికుభే రావాంతరమున ♦ దటుకునసరసిసైంధవముగానంగ
లేకయచ్చటనొక్క లేఖాదినాథ ♦ లోకగజాధిప లోకైకసార్వ [క్ర
భౌమమోయనసార్వ భౌమాభిధాన♦సామజేంద్రముగాంచిసద్భక్తిమై
సార్వభౌమునిపుత్త్రిసంఘ బుగదలి ♦ శర్వునిదేశకేగుసమయంబు నందు
ననతిదూరమున హుతాశ్నినిఁబోలిఁ ♦

కనుఁగవమోడ్చి యేకతనుగూర్చుండి
తననిష్ఠపెంపునఁ దపమాచరించు ♦ ననఘాత్మగపిల మహామునింగాంచి
యతనిచెంగటనున్న హయమువీక్షించి♦యతనిభర్జించిన నతఁడుగ్రదృష్టి
నరిమురిసగరుల నలిగిచూచుటయు ♦ నరువదివేవురు నటభస్మమైరి.

—*: అంశుమంతుడు అశ్వరాశ్వము దెచ్చుట :*—

కొడుకులయ్యశ్వంబు గొనరాకచాల ♦ దడసినసగరుండుదాపంబు నొంది
మనుమనినయ్యంశుమంతుబంపుటయు♦జనియంశుమంతుడా జాడనేపోయి
యమరేంద్రదెసవిరూపాక్షంబుగాంచి♦సముచితస్థితిప్రదక్షిణముగా వచ్చి

మాతంగపురగవ మాపినతండ్రు ♦ లే తెంచి రెటుపోయి రెందున్న వారొ
తురగచోరకుడెందు దూరినవాడొ ♦ వరుససీ వెఱిగింప వలయునాకనిన
నాదిగ్గజాధీశుఁ డాయంశుమంతు ♦ నాదరంబునఁజూచి యప్పుడిట్లనియె
బ్రియయారనొక్కఁడ బృథివీశతనయ ♦

హయముగాంచెదనన్న నొగాకయనుచు
నున్నదిక్కరులను నొగిదాటిదాటి ♦ నన్నిటనిబ్బంగి నడుగంగనియు
బరువడితామిట్టు పలుకంగవినుచు ♦ నరిగియాముందర నధ్వరాశ్వంబు [లు
నరయుచుగపిలసంయమిపొ న్తగనియె ♦ సరిపోవులైయున్న సగరభస్ముము
కనిచాలశోకించి కరఁగితండ్రులకు ♦ బొనరదిలోదకంబులుమోయవెడకి
యుదకంబుగానక యున్నయయ్యెడకు ♦

సదయుఁడై గరుడుండు సనుదెంచిపలికె
గపిలునినలుకమై గలచియమ్మాని ♦ కుపితాగ్నిసగరులు కూలిపైత్రి
యిదియే శోకింప నిటుశోకమంద ♦ నిదివేళ గాదొక్క టేర్పడవినుము
సరసిజాసనవంద్య చరణారవిందు ♦ డరవిందదళనేత్రు డాదిపూరుషుడు
బలిదానవేశ్వరు బంధించునప్పు ♦ డలుకద్రివిక్రముఁడై నిండబెరిగి
యగణితశక్తి రెండడుగులయందు ♦ జగతీతలంబెల్ల సరినాక్రమించి
జలజాతజలచర శంఖచక్రమ్ము ♦ లలపడువట్టిమూడవ పదాంబుజము
కడుకొనిబ్రహ్మలోకముదాఁ జాప ♦ గడువేగమునవచ్చి కమలసంభవుడు
తలకొన్నభక్తితో దనకమండలువు ♦ జలములదత్పాద జలజముల్ గడిగి
బొగడొందదజ్జలంబులు నభోపీథి ♦ దగిలివర్తించు మందాకినియనఁగ
గావునసీవింక గమలసంభవుని ♦ భావించితపమతి భక్తిగావించి
కడకమైనాకాశ గంగదోడ్తెచ్చి ♦ తడయకభస్ముల్ తడిపినగాని
పరలోకసుఖములు పడయరువారు ♦ గురుబుద్ధిసురగంబుగొనియేగుమనిన
దురగంబుగొనిపోయితొడరియన్తయనుఁ బరమిడియాతడుతమతాతతోడ
జెప్పినశోకించి చేయగైకొన్న ♦ యప్పుణ్యఫలము సమాప్తంబుచేసి
కామించియాకాశ గంగనీయుర్వి ♦ కెమ్మెయిదెత్తునో యేనంచుజింత
విడువకముప్పది వేలేండ్లుతపము ♦ పుడమినెంతయుజేసి పోయెనుదివికి
నారాజుమనుమ డయ్యంశుమంతుండు ♦ ధారుణీగంగకు దపమొప్పబూని
వరుసముప్పదివేల వర్షములల్పి ♦ పరలోకగతుడయ్యె బదపడియతడు
అత: పుత్త్రుడుదితీ పావనీనాథు ♦ డతినిష్ఠతోడ జాహ్నవిదెత్తుననుచు
విడువకముప్పది వేలేండ్లుతపము ♦ గడపియునతఁడు రోగములచేజచ్చె
ననఘుడాతనిపుత్త్రు డగుభగీరథుఁడు ♦ దనరాజ్యమరయ బ్రధానులనిల్పి

సారధర్మజ్ఞులు సద్గుణోజ్జ్వలులు ♦ శూరులునగునట్టి సుతులనుగోరి
యెల్లపాపంబుల నిలమీదబా ప ♦ దెల్లంబుగాగంగ దెచ్చెదననుచు
గరమర్థిదపము గోకర్ణాశ్రమమున ♦ నరుదుగాబదివేల యబ్దములీయ
ననుపమంబగుచున్న యాతపంబునకు♦వనజసంభవుడంత వందుడై వచ్చి
యడుగుమువరమన్న నాభగీరథుడు♦కడుభక్తిబ్రహ్మకు గరములుమొగిచి
భారతనేత్ర ప్రపంచనిర్మాత ♦ పౌరలోకత్రాత సత్యస ఘూత
ధాతమాతాతలు దగ్గులై వచ్చి ♦ యాతతకపిలు కోపాగ్నిచే గ్రాగి
నూరువేలేండ్లు ననున్నతగతిలేక ♦ నాఱడిపడిభస్మమై యున్నవారు
కడగియాభస్మముల్ గంగోదకములు♦పడుపకగతిలేను దయసేయుమనిన
హరుడొక్కరుడుదక్క నన్యులాగం ♦ దరియింపనేరరు దగిలియెవ్వరును
నీవింకహరునకు నిష్ఠమైనపము ♦ గావించిప్రార్థింపు గంగధరింప
ననిపల్కిమాదిలోన నతడుప్రార్థించు ♦ తనయులనిచ్చి యద్ధరణీశుకోరకు
దనరంగనాగంగ ధరకేగుననుచు ♦ జనియెపద్మజుడట జనిభగీరథుడు
అంగుష్ఠ మొక్కటి యవనిపై మోపి♦యంగజహరునకు నతిఘోరతపము
దలకొనిచేయ ప్రత్యక్షమైశివుడు ♦ తెలదాల్తుదెమ్ము మందాకినినదియె
నంతభగీరథుం డర్థిబ్రార్థింప ♦ నంతరిక్షస్థల మందుండిగంగ [చును
గగనమండలమునత్రిమార్గములు ♦ బగులలోకములెల్లబగులమోయు
గులపర్వతములతో గుంభినితోడ ♦ బలసినుహాదేవు బాతాళమునకు
గొనిపోవుతెఱగున ఘోరమైపర్వి ♦ చనుదెంచునురవడి జగములుబెదర
వచ్చునాగంగ గర్వముభాపశివుడు♦హెచ్చిజూటముబెంచె సింతలోగంగ
వచ్చిమహాదేవు నరజటావీధి ♦ జొచ్చివెల్వడుత్రోవ చొప్పడకున్న

—:* భగీరథుఁడు గంగను దెచ్చుట *:—

హరుజటాజూట మహాటవిజిక్కి ♦ తిరుగుడుపడుచు వర్తించుచునుండె
నంతభగీరథుం డతులప్రవాహ ♦ మంతయునిప్పుడెం దరిగెనోయనుచు
వెఱగందిమఱియును నిషకంధగునకు♦దరిగొనియత్యుగ్రతపమాచరింప
నపరిమితప్రీతి నాభగీరథుని ♦ తపమంతమెచ్చి కందర్పహరుండు
లోలతదనమౌళి లోనున్నగంగ ♦ భూలోకమునకింక బొమ్మనియనుప
వలనొప్పజూటంబు వాకిలివెడలి ♦ పొలుపొంద బాతాళమునజూపునిలిపి
తనదివ్యగృష్టి మందాకినికపిలు ♦ గనిమునిమహిమకు గడుజోద్యమంది
తగిలినిన్నలచిన దారుణాకృతుల ♦ సుగతికి బంపవచ్చుచునున్న దాన
గినియకుమీవని కేలర్థి మొగిచె♦ననబద్ధముకళేబు లమరజూపఱకు
నడరునమ్మునికిన్క నముపోవ వెరచి♦సుడివడు తెఱగున సుడులొప్పమిగుల

మామీదజకుదెంచు మలయుచుగంగ ♦
యేమెక్కడికిబోదు మిటమీదననచు
బఱతెంచిసగరుల పాలిపాపములు ♦ మొఱపెట్టుచున్నవి ముక్కటికనగ
నోలిబంకజముల నుండరాకున్న ♦ దూలియాకసమున దుమ్మెదల్రీయ
భూతాధిపతిజూట మునసుండిధరణి ♦ కేతెంచుగంగకు నెండగాకుండ
గొడుగులువట్టిన కొమరునహంస ♦ లుడువీధిసుడివడి యొప్పారుచుండ
దొడరియాసగరులదోషోత్కరములుకడక మైబ్రోచుకరములోయనగ
గమనీయతరములై ఘనతరంగముల♦గములంతకంతకు గరమొప్పుమిగుల
దనవారిలోపల దగభగీరథుడు ♦ కనుపమసితకీర్తి లందందబుట్టి
నెఱసిభూతలమెల్ల నిండనే తెంచు ♦ వఱుసననఱువులు వరలంగగంగ
యప్పటప్పటికిని సతులహర్షంబు ♦ లుప్పొంగియుప్పొంగియుడువీథిముట్టి
బ్రహ్మాండభాండము ల్వగులబెల్లుచ్చి ♦ బ్రహ్మాది దేవత ల్భక్తితో బొగడ
జనుదెంచిబిందువ ల్సరసిలోజొచ్చి ♦ యెనయబ్రవాహంబు లేఱులై పారి
యనఘాత్మపావనిప్లోదినినలిసి ♦ ఘనబ్రవాహములుమూడరిగెదూర్పునకు
సీతసుచక్షువు సింధువుసాగ ♦ భాతితో మూడేగ బడమటిదెసకు
నడరుచునుప్పొంగి యచులోనొకటి ♦ కడగిభగీరథ్యోపాలుపిఱుద
ఘనతరవిశదోదక ప్రవాహంబు ♦ వినువీథిశరదభ్ర ప్రిభమంబెసగ
దివికేగమదిలోనదివురుభూజనుల ♦ కవిరళనిశ్రేణులమరుచందమున [మర
నిలయునింగియుబ్రమోగునెడబ్రవాహంబు♦ గలయనానామాలికలుపీచుల
నీథంగిద్రిప్పుదు నెల్లపాపముల ♦ నాథగిజూడుడీ యనసుడులొప్ప
జెలిమిదారలతోడ జేయజనకరణి ♦ బెలుచనింగికినంబు బిందువులెగయ
ధర్మాత్ములగువారి ధర్మకీర్తులకు ♦ నిర్మలస్థానమై నెరిబొల్తుననుచు
గేలినయ్యాసగాకీర్తులనవ్వు ♦ లీ డిండీర మాలికలుల్లసిల్ల [లయ
బెక్కుగన్నులగాంతు బృథివిపెంపెల్ల ♦ మక్కువనుథంగి మత్స్యములో
జరియించుకొమరారుజలచరావళులు పొనరొప్పనే తెంచెభూలోకమునకు
సంతశతార్కమైయమరుచందమున ♦ గాంతిమద్బహురత్నఖచితంబులైన
నిజభూషణంబుల నింగివెలుంగ ♦ గజవిమానాదులు కరమర్థినెక్కి
యసురగంధర్వ సిద్ధాదులుచూడ ♦ నమరంగనే తెంచి రజుడునే తెంచె[ను
నటమహానాగంబులాప్రవాహంబు ♦ చటులవేగముచూచిసరిమ్రొగ్గుటయు
అంతయునా నిర్జరాదులుచూచి ♦ చింతించిజపములుచేసిరాలోన
నానదిగట్లనే యవగాహమంది ♦ యానందమునుబొంది యాడిరచ్చరలు
అమరమునీంద్రాదు లంతనంతోష ♦ మమరగాబువ్వుల నర్చించిరెలమి

నాపుణ్యనదిలోన నతిపాపరతులు ♦ శాపదగ్ధులుకృత స్నానులై దివికి
జను చుండసురలునచ్చరలుగంధర్వ ♦దనుజపన్నగయక్ష దైత్యరాక్షసులు
కిన్నరాదులునా భగీరథురథము ♦ వెన్నాడికనుగొను వేడ్క-నే తేర
బెరిగిపర్వతములు భేదించుకొనుచు నరుగజిహ్నుడుయాగమాత్రోవ జేయ
వరదగానటువచ్చి వలగొనిగంగ ♦ సరిచుట్టుమూటిన సరగుననపుడు
యాగోపకరణంబు లవివెల్లివోయి ♦యాగవిఘ్నంబైన నతడాగ్రహించి
నింగికినుప్పొంగి నెటినేగు దెంచు ♦గంగనాకర్షించి కలుషించిక్రోలె
అనిమిషమునివరు లాభగీరథుని ♦ గనుగొనిపల్కిరి కరమర్థిమీఱి
నుమిసియొగిలిసేయ నొల్లకయతడు ♦ రమణమైపనకర్ణ రంధ్రంబునందు
వెడలింపనెప్పటి విధమునగంగ ♦ యడరుచుజాహ్నవి యనుపేరబరగె
బరుషపురాకృతపుణ్యంబునడుమ ♦దొరకొన్నవిఘ్నంబుద్రోచియే తెంచు
వెరవునానారాజు వెంటనేవచ్చి ♦శరనిధిజొచ్చి యాజాహ్నవీదేవి
దిగిరసాతలమున దిరిగియందున్న ♦ సగరులభస్మము ల్సరినిండ జాలె
నంతనంబుజగర్భు డాభగీరథుని ♦ సంతరంబునజూచి జనాథవినుము
జలనిధినెందాక సలిలంబులుండు ♦ దలపసీసగరుల తనయులందాక
దివ్యభూషణముల దివ్యాంబరముల ♦ దివ్యమాల్యంబుల దివ్యగంధముల
దివ్యమూర్తులనొప్పి దివిజలోకమున ♦దివ్యభోగములవర్తించుచుంచెపరు
అడరంగనిదిమొద లసఘుసీవేర ♦ నడచుభగీరథీ నామమీనడికి
ద్రిపథయనంగవర్తిలువరదయన నృపజాహ్నవియనంగ నెగడులోకముల
దగబితలకు దిలోదకములునడిపి ♦ జగములన్నిటకత్య సంధుడవగుము
అనఘుమీసగరుండు నంశుమంతుండు ♦ఘనుడుదిలీపుడుగై కొన్నవ్రతము
నెఱపజాలమినీవు నెఱపంగదివిరి ♦ తెఱగొప్పనీగంగ దెచ్చితికాన
గంగాంబునిర్మల కమనీయపదము ♦ మంగళచిరకీర్తి మహితుండవగుము
కాకుత్స్థకులజుల గారవశ్రీల ♦ కాకరంబగుదన యావళిగనుము
లలితధర్మముల మూలస్తంభమితి ♦ పొలుపారనింక నీపుణ్యోదకముల
వెలయదీర్థస్నాన విధులొప్పనీర్చి ♦ ఫలముగై కొనమంచుబన్మసంభవుడు
తనలోకమునకేగె దదనంతరంబ ♦ తనరనాగంగ గృతస్నానడగుచు
నఱువదివేవుర కాభగీరథుడు ♦ నెరిదిలోదకములు నిష్మతోనిచ్చె
నాతిలోదకము నమరులైసగరు ♦ లాతనిదీవించి యరిగిరిదివికి [చుండె
ననఘుండుమరియయోధ్యాపురంబునకు ♦ జనిభగీరథుడురాజ్యము సేయ
గలుషఘ్నమీ యుపాఖ్యానంబు భక్తి ♦ చెలువారజదివిన జెప్పగావినిన
నొనరబుణ్యములనాయుష్మంతులగుచు ♦ ధనధాన్యకీర్తులదనరుచునుండు

రెప్పుడువారల కెల్ల దేవతలు ♦ నొప్పుబసన్నులై యుండుదురెలమి
నమరంగసిద్ధించు నఖలకార్యములు ♦ సమకొనునంచిత స్వర్గభోగములు
పెనుపారగావారి పితృగణంబులకు ♦ ననుపమసద్గతు లనిశంబుగలుగు
ననినరాఘవుడు గంగావతార బు ♦ వినికౌశికునిజూచి వినుతులుసేసి
నేడువిశ్వామిత్ర నీచేతవింటి ♦ బోడిమిగంగ భూలోకమునకు
వచ్చిన తెఱుగును వారితెఱుంగు ♦ నచ్చెరువడఁగ ననిముదంబంది
యాధాత్రియందుండి యఖిలలోకముల ♦ నారూఢికెక్కిన యానదిగుంకి
యాహ్నికకృత్యంబు లన్నియుదీర్చి ♦ జాహ్నవితటిని విశ్వామిత్రుతోడ
నుత్తరతటము నందున్నసంయమల ♦ చిత్రంబులరబూజుచిపిడొక్కనుచు
జనిచనియెనట విశాలయన్వరము ♦ కనుగవకింపైన గాధేయుజూచి

—*: దేవతలమృతంబు వడయుట *—

యీపురిపేరేమి యేరాజవర్య ♦ డీపుమైఖాలించు నెఱిగింపుమనిన
ఘనుఁడుకౌశికుడురాఘవుజూచిపలికె ♦ వినుమింద్రుకడమున్ను విన్నాడనేను
దితిసుతులైన దైతేయులుదితి ♦ సుతులైనసురలు భాసురలీలదొల్లి
నోలిరసంబులు నోషధుల్ నించి ♦ పాలసముద్రంబు పఱువడిద్రచ్చి
క్రమమొప్ప నమృతంబు గైకొందమనుచు ♦
సమమైత్రి నాసుధా జలరాసిలోన
కవ్వంబుతరిత్రాడు గానుదరంబు ♦ నవ్యాసుకినిజేసి యమృతాబ్ధిదరువ
వెలయంగనటబుట్టెషము గ్రమగుచు ♦ గలయలోకంబులగాఁచి మించ
బరగరోషానల పరుషంబునైన ♦ హరుడదిగొనిమ్రింగె నంతనమియుట
నురుగముల్ధరియించె నోలివద్విషము ♦ మరిమరితరువఙ్గ మరియును బుట్టె
వంచనమన్మథా వాప్తిలోకముల ♦ ముంచియెత్తకజాలుమరిపెంబులమర
గాంచీఝణత్కారఘననితంబములు ♦ నించుకనడుమును నెరియుజన్నవలు
చన్నులతనులతల్సరిదంతచయము మిచ్చుకన్నవయును మెఱయు మోవియును
గోమలభ్రూలతా కోదండుడైన ♦ కామునివిలువిద్య గతిచూఁ నొప్పి
కడగంటిచూపుల గతిదీధితుల ♦ వెడలించుభుజలతా విక్షేపములును
అమరనూతనయావనాభిరామములు ♦ నమరనరువదికోట్లయప్సరోగణము
లీలమైనచ్చర లేమలనెల్ల ♦ నోలిదేవతలు దైత్యులును గైకొనిరి
వారకదరువనా వరుణాత్మజాత ♦ వారుణిప్రభవించె వైభవంబలర
నాసురదితిసుతు లపుడొల్లకున్న ♦ నసురులైవర్ధిల్లి రవనినెల్లెడల
సురనాదితేయులు సారిదిగైకొన్న ♦ సురలసభ్యాతి శోబిల్లిరపుడు
సంతసంబునరమాసతిదురంగంబు ♦ కాంతిమిన్నగుదంతికౌస్తుభమణియు

నమృతాంశుడునుబుట్టె నమృతంబుసురభి ♦
నమరుసుధాపూర్ణ మగుకమండలవు
కలిగిధన్వంతరి కరమొప్పబుట్టె ♦ వెలయంగమరిబుట్టెనిమ్రముగను
పరుషగోపాసల భావమొందనరు ♦ హరుడది యిమ్రింగె నద్భుతంబగను
నంతసురాసురు లమృతంబుకొఱగు ♦ నెంతయుదమలోన నేచివర్పమున
ననుపమస్థితిబోర సురులసురల ♦ గనుగొనిసురల్నపై గరుణించిమించి
మానినిరూపమై మధుమర్థనుండు ♦ తానమృతముబంచి తగనిచ్చువేళ
నసురులగనుబ్రామి యమృతంబుసురల ♦
కొసగివాడికిజయం బొసగెయుద్ధమున
దై తేయకోటి యందఱద్రుంచియింద్రు ♦ డాతతాద్రిజగంబులర్థిబాలింప
దితియంతదనసుతు ల్రెగుటకునొగిలి ♦ పతియైనకశ్యపు ప్రార్థించియింద్రు
జంపజాలినమహా సత్త్వప్రతాప ♦ సంపన్ను నొకని ప్రసాదింపుమనిన
నంగీకరించి సహస్రవర్షంబు ♦ లుగనఘనశుచివై యుండగల్గు
మాకులోకంబులు మొగిగెల్చువాని ♦ వాడిమిమైనింద్రువధియించువాని
గనియెవొకపుత్త్రగాంతనావలన ♦ ననిపల్కి-దితి మేనుహస్తాంబుజమున
నయమారపరిమార్జనముసేసిమతియుదయజూచియతడిగెదపమాచరింప
జనియెనాదితియును సమ్మదంబెసగ ♦ జనియుగ్రదపమొప్ప సల్పుచునుండె
నంతటమధుసంతు డత్తెఱుగెఱిగి ♦ చింతించిదితిజేరి శిష్యుంబోలె
పాయకకుశసమిత్ఫలమూలధవ్య ♦ తోయాదులతిథ క్తితోడదెచ్చుచును
జరణాబులొత్తుచు సత్కృతుల్మరియు ♦ బరిపాటిసేవము బరిచర్యసేయు
నేవేళ నచ్చట నేమిగావలయు ♦ గావలసినవెల్ల గనుసన్న దెచ్చి
యుపచరింపుచువేడ్క-నుండెబెక్కేండ్లు ♦ నపుడొక్కనాడింద్రునాదితిచూచి
యలరుచుమది రహస్యముదాపలేక ♦ ఒలభేదవినుము నాపల్క-నీవొకటి
తనయునిగోరి మీతండ్రినేనడుగ ♦ వినుమువెయ్యేడులు వెడలినపిదప
నిచ్చితిసుతునంచు నింపారనాకు ♦ నచ్చుగావరమిచ్చె నటుగానసీకు
నిటమీదబదియేసు లేగినపిదప ♦ బటుశక్తిదమ్ముడు ప్రభవింపగలడు
అలరంగనీవును నాతండుగూడి ♦ పాలుపారనేలుడీ భువనత్రయంబు
వినుతకక్తులమీరు విలసిల్లుచుండు ♦ ననిపల్క-నంత మధ్యాహ్నకాలమున
దలనిడికాల్గడ డలయుంపిగాగ ♦ నలతమైనింద్రుని నాదితిచూచి
శతమన్యుడింతయు సంతోషమంది ♦ వితతవైభవినిదె వేళనాకనుచు
మితిగర్భమతియోగ ధీశక్తిజొచ్చి ♦ శతకోటిచే దనశత్రువౌశిశువు
నేడుతున్కలుసేయ నెలుగెత్తిబాలు ♦ డేడువదితియునయ్యెడమేలుకాంచె

మఘువుడుమారుదో మారుదయనుచు ♦ లఘురీతిబలుక బాలకుఁజపవలదు
వలదనియెడుదితి వాక్యమాలించి ♦ వెలువడికర్భ మవ్వేళ వాసవుడు
కరములుముకుళించి కలకచిత్తమున ♦ తిగ్మైకధక్తిచే దితిఁగొడబలికె
వనరంగగాల్గడ తాయంపిగాగ ♦ గొనిముక్తకేశివై గూర్కుటజేసి
యర నీకుశుచి వైతివిగాన తెగువ ♦ కార్యంబుగొరకేనుకడుపులోఁజొచ్చి
గొనగొనినినుఁజంప గొడిగర్భంబు ♦ దునిమితినేనేడు తునియలుగాగ
నన్నకుసన్న నా శత్రుండుగాన ♦ జిన్నిపాపని బరిచ్ఛిన్నుఁజేసితిని
జననిధర్మజ్ఞవై సైరింపవలయు ♦ ననినదు ఖంపుచు నాయింద్రుఁజూచి
నానేరమంతయు నాకలోకేశ ♦ నీకరమదిలేకు నిక్కువంబరయ
ననివల్కమరుదాఖ్యులమరతేజంబు ♦ లెనయంగఖండంబులేఁ్వరునగుచు
నిమ్ములనాపుత్త్రి లెలమినెల్లెడల ♦ నమ్మదమింపార చరియింపనిమ్ము
నష్టళు డంబులై సగివొప్పువీరి ♦ నష్టమూలుతగణ స్కంధనాయకుల
గావింపుమనివేఁ గాసట్లుచేసి ♦ దేవేంద్రు డమరావతికిఁబోయెనంత
వారుమదేవతా ణల్లభుచెలిమి ♦ మారుతగణసంజ్ఞ మఱిదివ్యులైరి
దేవేంద్రుడతిధక్తి దితికిశ్రూష ♦ గావించెనీ పుణ్యదేశమున
నీపుణ్యధరణి మున్నిక్ష్వాకుభూపతి ♦ భూపవర్యుండలం బుసయందుగన్న
కోడుగవిశాలు దన్కువలయాధిపుఁడు ♦

పుడమినేవిశాల పురియిందొనర్చె
నావిశాలునిపుత్రుండై హేమచంద్రు ♦ డావిర్భవించెను నతఁడుచంద్రు
నతఁడుధూమ్రాశుని నతఁడుసృంజయుని ♦

నతడంతసహదేవు నతడుకుశాశ్వు
నాతండుసోమదత్తాఖ్యుఁగాకుత్స్థు ♦ డాతనికెంతయు సమరంగసుమతి

—:* సుమతియనురాజు విశ్వామిత్రుని నెదుర్కొనుట *:—

భావింపనెప్పుడు పరమధర్ములఁ ♦ నీవిశాలాపురం బేలెడిరాజు
లనఘుఁవై శాలిశు లనవీరుజగతి ♦ వినుతికెక్కిరిధర్మ విభవసంపదల
నిచ్చలరఘునాథ యిచటనీరాత్రి ♦ బుచ్చివేగిరఁజూడ బోవమిజ్జనకు
ననునంతగాఁదేయు డటవచ్చుచెప్పి ♦ మనమునసంతోష మగ్నుఁడై సుమతి
తనపురోహితులును దనబంధుజనులు ♦ తనతోడజనుదేర దనపట్టణంబు
వెలువడిచనుదెంచి విహితమార్గమున ♦

నెలమితోనాసంయ మీంద్రుబూజించి
కర్ణములుముకుళించి కడుభక్తిబలికె ♦ ధరణిలోపలనేను ధన్యుడనైతి
జరితార్థమయ్యెనాజననంబటంచు ♦ బరమప్రియంబునబలికియుండొరుల

నమరంగ గుశలంబు లడిగినపిదప ♦ సుమతివిశ్వామిత్రు జూచి తానని యె
మునినాథయసమాన మూర్తులీఘనులు ♦

ఘనభుజులసమ క్రమపరాక్రములు

కరిరాజగమనము ల్కంఠీవరముల ♦ బుజబింపజాలినభుజశక్త్యములును
లలితంబులైన పుల్లసితారవింద ♦ దళములదెగడు నేత్రములుజెన్నొంద
గరవాలములుగార్ముకంబులుదొనలు ♦ధరియించిదమదుపదన్యాయము ను
జగతినారవిచంద్ర సంచారలీల ♦ మదునాకసమవలె నలరించువార
లిరువురుదమలోన నెల్లచందములు ♦సరియగుచున్నారుజనులచూడ్కులకు
నీకుమారకులెవ్వ రెవ్వరీసుతులు ♦ నాకునేర్పడగాధి నందనచెపుమ
యనినవిశ్వామిత్రు డాతనిజూచి ♦ వినిపింపదొడగెను వీరులబ్బంగ
యారాఘువుల్వినప్పు డర్థిబూజింప ♦ వారునుబూజలు వగుసగై కొనుచు
నారాత్రియందుండి యాప్రభాతమున ♦ నారాజుతముబాపనర్థంతోజనిరి
చనిచనిగౌతమా శ్రమమురాఘవుడు ♦ కనుగొనిపలికె నాగాధినందనుని
సలలితపల్లవ సంచదల్లతలి ♦ వెలయుమామిళ్ళును వేఱుపనసలును
నారంగజంబీర నారికేళములు ♦ పారిభద్రంబులు బదరికాతతులు
మాతులుంగలవంగ మంజీరతరులు ♦ శ్రీతరుసంపంగి సింధువారములు
పొన్నలుపొగడలుపోకమ్రాకులును ♦ నెన్నంగనగటులనెఱియ పుప్పొల్లు
చిత్తజాబకములై చెలగునశోక ♦ లత్తుకదాడిమ లలితమల్లికలు
తిందుకంబులుశివ తిలకశాల్మలులు ♦ చందనకర్పూర సహకారములును
భల్లాతగుగ్గులు బ్రహ్మకౌశికము ♦ లెల్లచోనల్లిన యేలకీతలు
అల్లిన మొల్లలు నలరుచేయంతి ♦ చల్లనిపుష్ప వాసనలజెన్నొందు
కాసారములచేత గడురమ్యమగుచు ♦ భాసిల్లుపక్షుల పటుగవంబులును
సమధికమిట్టియా శ్రమభూమిసకల ♦ రమణీయమయ్యె నిర్జనమేటికయ్యె
మున్నిందుదపము ల్మ నివర్యుడెవ్వ ♦ డన్నియు నెరిగింపుమనినన్నిటియె
గౌతముడిక్కడ గడకతోదొల్లి ♦ యాతతనిష్ఠ నహల్యతోగూడి[అప
యతిఘోరతపము సేయుగ నింద్రుడెఱిగి ♦ యతనితపంబు దానంతయుజె
గుక్కుటంబై పోయి గటజంబు నేరి ♦కొక్కోయనికుయగొమరొప్పమాని
మనమునజి తించిమతియొక్క నాడ ♦మునినిజానుష్ఠానమునకుబోవుటయు
గౌతమాకారంబు గైకొనిచ్చి ♦ యాతనిసతి నహల్యదేవిగదిసి
ఋతుకాలమనరు కోరికగలవారు ♦ మతిదలంపగబొద్దు మతీచాలగలదు
పొలతుకనీతోడి భోగేచ్ఛనాకు ♦ వలయుటదప్పి వచ్చితిననిన [చు
నెఱిగియహల్య నీవింద్రుండవగుట ♦ యెఱుగుదుగాకేమి యిందుర మ్మను

జలజాతీతమ పర్ణశాలలోపలికి ♦ బలభేదిగొనిపోయి పరగ్రహించె
సుదవాథుడప్పుడు ప్రుక్కుచుభీతి ♦ నరుగుచోగాతము డంతలోవచ్చి
యోరిపాపాత్మక యుచితమేసీకు ♦ నారూపుగైకొని నాపత్నిగవయ
నీపాపఫలమున నీవముష్కుండ ♦ వై పొమ్ముపొమ్మని యంతశపించె
గాతమ శాప మఖండమైతాకి ♦ యాతసియండ బు లంతలోదెగియె
నడరిగాతము డహల్యాదేవిజూచి ♦ పడతిపాషాణమై పడియుండుమీవు

—:* గాతముడ హల్యకు శాపమిచ్చుట *:—

కరముగ్రమగునెండ గాలిపెంధూళి ♦ బారలుచునేదును బొడగానబడక
అనినశాపమున కెయ్యదితుదినాకు ♦ ననిననహల్య కిట్లనియెగాతముడు
వైకుంఠధాము డవాప్తకామండు ♦ లోకరక్షణకిశా లోలతత్పరత
రాముడైవచ్చి పురాణపూరుషుడు ♦ భూమిపై జన్మించి పొగడుదీపించి
చను దెంచికౌశికు జన్నంబుగాచి ♦ యినకులాధీశ్వరుడీత్రోవవచ్చి
తొగిపోనకనిన్ను ద్రొక్కినజలు ♦ బలజలోచనసీదు శాపంబుదీఱు
ననిచెప్పిశీతాద్రి కరిగెగాతముడు ♦ మునిపత్ని యారూపు మునునుండెనంత
సురరాజుదనపాటు సులతోదెల్ప ♦ దరమిడిపిత్ర దేవతల వారువేడి
వెరవరులై మేష వృషణము ల్దెచ్చి ♦ సురలుసంధించిరి సురలోకపతికి
నతులపుణ్యాత్మకు లదియాదిగాగ ♦ ప్రతివులజంపు దుర్కడగిమేషముల
నాడాదిగా మునినాథుశాపమున ♦ బోడిమిచెడి యీతపోవనినున్న
యాయహల్యనతుల్య హతమనశ్శల్య ♦ జేయవే శ్రీరామ చిరపుణ్యధామ
యనిచెప్పిగాతము నాశ్రమంబునకు ♦ జనుదేర శ్రీరామ చరణంబుసోక
మొగులెల్లవిరియ సోమునికళలోలె ♦ బొగయడంగినహవ్య భుక్కులలోలె
గలకదొలంగిన కమలినులోలె ♦ బలమట్టుగడిగిన బంగారులోలె
శ్రీరామపాద రాజీవపరాగ ♦ దూరీకృశాపు సందోహమైయపుడు [ని
వెలదియంతయుశిలా వేషంబుమాని ♦ తిలకించితనతొంటి దేహంబుపూ
మునిపతి చేత రాముని మహత్వంబు ♦ వినినదిగాన నావేదండమూన
యామహామహునకు నాతిథ్యమొసగి ♦ శ్రీమాఱునిటకు పిచ్చేసితిగాన
జరిశార్ధనైతి మీచరణపద్మములు ♦ దరినిచ్చిరఘునాథ త్రైలోక్యనాథ
మీపాదతీర్థమా మిన్నేనుభువన ♦ పావంబులెడబాప బాల్పడెననగ [ట్టి
నిలయెల్లనొగట మిన్నొక్కటగొలిచి ♦ బలిమెట్టిబ్రహ్మండ కండంబుము
వేడశిరోవీథి విహరించుసీదు ♦ పాదముల్ నాదుశాపము బాచుటరుదె
యనిరాముడినుతించెనంతగాతముడు ♦ ననుదెచ్చిరఘురామచన్ద్రుబూజించి
ప్రాకటజన్మ సాఫల్య నహల్య ♦ గైకొనితొల్లింటి గతివిలసిల్లె

గ్రొవ్విరిజడివాన కుంభినిగురిసె ♦ నవ్వేళ దేవతూర్యంబులు మొరసె
ఘనపుణ్యులందుండికదలిమిన్నంట♦తనరుప్రాకారసౌధములయూధముల
వమరికరత్న గేహములవాహములు♦రమణీయరాజమార్గములదుర్గములు
వలనొప్పుశృంగారవనులజవ్వనులు♦ గలుచుసంతతశుద్ధంబులనిభంబులను
ననువొందు హరిద్రాశిధిలకును ♦ జనక నిమిధిలకు జనుదెంచిరంత
గాళింగనేపాళ కర్ణాటలాట ♦ మాళవసౌవీర మగధపాంచాల
కురుపాండ్యబర్బర కుంతలావంతి ♦ మరుతురుష్కాభీర మనజవల్లభుల
ఘనతరయూపోపకరణభాగములు♦ననురూపపశుగణా యతనయూపముల
భూరిదధిక్షీర పూర్ణకుంభముల ♦ సారసమిద్భార చారుదేశములు
నడరిషోషించు సామాదివేదముల ♦ నుడుగక చనుదెంచుచున్న తాప
నుడుపీధిన ప్రాంగుహోమధూమములు ♦నడరెడుదేవతాహ్వానరావముల
బూజలుగైకొన్న పుణ్యసంయములు♦బూజింపసాలయనిభూనుతోత్తముల
నరుదైనజనకుని యజ్ఞవాటంబు ♦ కరమర్థిజొచ్చె నగ్గాధినందనుడు
అంతనాజనకమహారాజవశ్య ♦ డెంతయుమహిమతోనెమకుగావచ్చి(డిగి
మునినాథునకుమ్రొక్కి మదమొప్పతోడు♦కొనిపోయిపూజించికుశలంబుల
నీవువచ్చితికాన నేడునేమిగుల ♦ భావనాత్ముడనైతి ప్రబలెనాక్రతువు
లనిచాలగొనియాడి యమ్మునిచంద్రు♦వెనుకనెవినతులై విలసిల్లుచున్న
గరుతరస్ఫీత పక్షులగాకపక్షి ♦ ధరులమహాధను ర్ధరులశ్రీకరుల
గోమలాంగా లనభంగు రయశోనిధుల ♦

భూమిజరించు వేల్పుల బోలుఘనుల
సదయాంతరంగుల సతతప్రసన్న ♦ వదనులభువన పావనచరిత్రులను
చారుప్రభా భాను చంద్రసన్నిభుల ♦ ధీరులనయ్యశ్వి దేవతాశ్రితుల
నాజానుబాహుల సతులవిక్రముల ♦ రాజీవనేత్రుల రామలక్ష్మణుల
జూచియాశరచాప శోభితాకారు ♦ లీచతురాత్మకు లెవ్వరివార
లీపల్లవారుణ మృదుపాదపద్మ ♦ లేపగిదినివచ్చి రిచటికిఁడిచి
యనినవిశ్వామిత్రు డనఘులుమీరు ♦ జననాథదశరథ జనపాలసుతులు
నాయతశక్తినా యాగంబుగాచి♦యీయహల్యనుబ్రోచి యనుకంపనేచి
నిరుపమతరశక్తి నీయిటనున్న ♦ హరునిచాపముజూడనరుదెంచిరనుడు
మునినాథుమాటకు ముదమంది జనకు♦డనునయందునివారి నర్ఘిబూజించె

—*: శతానందుడు విశ్వామిత్ర ప్రభావంబు దెల్పుట :*—

గౌశికుగనుగొని గౌతముసూను ♦ డాశతానందు డిట్లనియెరాగిల్లి
నీవురాముని దెచ్చి నెమ్మిమ్మ్మేల్మి ♦ తీవిశ్వవిభు డేర నెవ్వరితరము

అడరిమాతల్లి యహల్యాపాపములు ♦ కడగిరాముని పాద కమలరేణువుల
గౌతమశాప దుర్గతిని స్తరించి ♦ గౌతముగ్మ్మజ గలసెమాతల్లి
రామచంద్రుని పాద రాజీవమహిమ ♦ లేమందునని రాము నీక్షించి పలికె
నీకౌశికుడు పుణ్య డీక్షోణిమీద ♦ నీకరక్షకుడట నీకేమికొదువ
యరయవిశ్వామిత్రు సతులప్రభావ ♦ మరిదిప్రస్తుతిసేయ నైననువినుము
దశరథాత్మజబ్రహ్మశతయండుకనుడు ♦ గుశుడర్థితోడుతగుశనాభుగనియె
గుశనాభునకుగాధికొమరుడైపుట్టె ♦ గుశపవిత్రుడుగాధికొడుకయ్యెనితడు
అతిధర్మనిరతుడై యఖలంబుపొగడ ♦ నితడుమహీచక్ర మేలుచునుండె
నొలసినవేడుక నొకనాడుదన్ను ♦ బలసియక్షౌహిణీ బలములొల్వ
వెడలికాననముల వేడ్కలుసల్పి ♦ పుడమియంతయు జరింపుచుజాలబడలి
బహుగంధబంధుర ప్రసవమంజరుల ♦ బహుఫలంబులనొప్పుపాద పావళుల
బహుపక్షిరవముల బ్రహ్మఘోషముల ♦ బహుసరోవరములబహుళవేదికల
నలరుచుజాతివై రాదులులేక ♦ మెలగునానావిధ మృగసమూహముల
ననిలాంబుజీర్ణ కర్ణాశులైతపము ♦ నొనరించుతపసుల యోగిపుంగవుల
బన్నగఖేచర ప్రముఖగంధర్వ ♦ కిన్నరాదులవాల ఖిల్యాదిమునుల
గడునొప్పి బ్రహ్మలోకముపోలెమిగుల ♦ నడరువశిష్ఠునియాశ్రమంబునకు
నతిముదంబునవచ్చి యావసిష్ఠునకు ♦ వతినిష్ఠమొక్కిన నతడుదీవించి
యుచితాసనంబున నునిచిపూజించి ♦ ప్రచురరసస్వాదు ఫలమూలతతుల
వరుసతోనిచ్చిన వానిగైకొనుచు ♦ గరములుముకుళించి కడుభక్తిబలికె
ననఘాత్మశపసులు నన్నిహోత్రములు ♦

జనలోకనుతములై జరుగుచున్నవియె

మీరునశిష్యులు మీయాశ్రమమున ♦ నారంగవీరువా రనకెల్లవారు
ముదమునమున్నా రెమునినాథయనిన ♦ నొదవుసమ్మదమునమున్నా రమేము
నీతితోడజేయుదె నీవురాజ్యంబు ♦ ప్రీతిమైధరియించు భృత్యుపర్గముల
ముదమొప్ప రాజ్యాంగములుపరీక్షించె ♦ వదలకనిర్జించెవాలుశాత్రవుల
గుశలమేకర్వంబు కుశలమేనీకు ♦ కుశలమేనీపుత్ర కులకుబత్నులకు
ననిపల్కమీకృప నఖలబుకుశల ♦ మనియెగౌశికుడంత నవ్వసిష్ఠుండు
కరమర్థిమాయింటి కడవిందుగుడిచి ♦ యరుగుమయీవని యతనిబార్థింప
నందుకుకౌశికుం డనుమతించుటయు ♦ నింపుసేయుటకునై వేగంబయతడు
తనహోమధేనువు దలచిరప్పించి ♦ జననాధవరునకు సకలసేనలకు
వివిధభక్ష్యంబులు వివిధభోజ్యములు ♦ వివిధభంగులవి. దు వేడ్కగావింప
వలయుగావుననీవు వలయువస్తువులు ♦ గలిగింపుమనవుడు గామధేనువను

గలమాన్నతతులు శాకములు భక్ష్యములు ♦
కలవంటకము లూరుగాయ లంబల్లు
ఫణివిశేషంబులు పాయసాన్నములు ♦ చెలువారువెన్నలు చీనిచక్కెరలు
సద్యోఘృతములు రసాయనంబులును ♦ మధ్యవిశేషము ల్మాసభేదములు
వారిరమణియు నవ్వారికినేమి ♦ కావలెనవి యఖగకయె కల్పింప
నాథేనుమహిమ కత్యాశ్చర్య మొందిఁ ♦ గాధేయుడప్పు కడిమాడనేయు
గుడిచిసేనలందాను గోర్కిదీపింప ♦ గడుదృప్తిగొంది యాగాధితనూజు
డీకామధేనువు వెబ్బ గినైనఁ ♦ జేకొందుననుచు వసిష్ఠునిజేరి
లక్షగుట్టంబులు లక్షధేనువు ♦ లక్షయేఁగులు వేలక్షలుమణులు
నిచ్చెదనీధేను విమ్మునాకనిన ♦ నిచ్చలోమునినాథు డంతయువగచి
యిదినాకుజీవనం బిదినాకుఁబ్రాణ ♦ మిదినాదపంబుల కెల్లనాధనము
హవ్యకవ్యంబులు నతిథిసత్కార ♦ మవ్యాహతముగ నీయావుచేనడుచు
నీపుణ్యహేతువు నీజాలననిన ♦ నాపూర్ణబలుడు విశ్వామిత్రుఁడలిగి
యిమ్మునిబలిమాలి యేవేడనేల ♦ రమ్మనిభట సహస్రంబులుఁదాను
గోవునుద్ధతిఁబట్టి కొనిపోవఁబోవ ♦ బోకయమిమని పుంగవుజూచి
యనఘువసిష్ఠసంయమిచంద్రనన్ను ♦ గొనిపోవుచున్నాడుక్రొవ్వికౌశికుడు
వారింపవకట దుర్వారుండవయ్యె ♦ యూరకతగునయ్య యొప్పింపవన్ను
ననఘాత్మనీయెడ నపరాధిగాను ♦ ననునుపేక్షించుట నాయమేనీకు
ననుడుధేనువుమాట కావసిష్ఠుండు ♦ మనమునగృపపుట్టిమఱుమాటలీకె
నేనేలవిడుతు నిన్నెంతయుబలిమి ♦ భూనాయకుడుగొని పోయెడుగాని
క్షత్రియులుద్దండ చారిత్రులైన ♦ ధాత్రిసురోత్తము ల్దారెంతవార
లీక్షోణికధిపతి యీగాధితనయుఁ ♦ డడ్డెహీనబలం బతనికిగలదు
వివిధంబునగెల్తు నితనినేననిన ♦ వావసిష్ఠునితోడ నాధేనువనియె
మునినాథనృపతేజ మునకంచెనెఁదు ♦ వినుతింప నొక్కఁడు విప్రతేజంబు
గావునసీకంచె గాశికుండొక్కఁ ♦ డేవిటఁగాకుండు టేనెరుంగుదును
బనుపుమునన్ను నీబలములన్నెల్ల ♦ మునుకొనియడచెద మునినాథయనిన
వావసిష్ఠుఁడుధేను సపుడుసైన్యముల ♦ గావించుబలములఖండింపుమీక
సనవినిహుంకారమడరించుటయును ♦ గనుగొనధేనుహుంకారంబునందు
ఘనవాలలతయందు గర్ణంబులందుఁ ♦
దనురుహంబులయందు దంతంబులందు
ఖురమధ్యములయందుఁ గొమ్మ్రలయందు ♦
నురులోచనములందు నూర్పులయందు

మునయజంఘులయందు మోకాళ్లయందు ♦
నానొందఁ దొడలందు నధరంబునందు
గాఢతరంబైన గంగడోలందు ♦ రూఢిగాఁగూడిన రోమకూపములఁ
గెరలురంకెలను సక్థిప్రదేశమునఁ ♦ బొరినుద్భవించిరి భువనభీకరులు
కైరాతపల్లవ కాంభోజయవన ♦ వీరులుపెక్కండ్రు విషమవిక్రములు
చిత్రరూపాధ్యులు చిత్రాయుధులును ♦ జిత్రవిలోచనుల్చిత్రహుంకృతులు
నై వీరులైధీరులై మహోదారు ♦ లై వారుసేనా సహాయులైమతియు
హారులతోగరులతో నందందగడిమి ♦ బరగివిశ్వామిత్రుబలము లద్రుంప
జూచియాకౌశికు సుతులనూర్వురును ♦ నేచినానాహేతి హేతులనిగుడ
వచ్చివసిష్ఠుని వధియింపఁగడఁగి ♦ యచ్చటభస్మమై రతని హుంకృతికి
నంతవిశ్వామిత్రుఁ డఖిలసైన్యంబు ♦ లంతకుమీటికి నరుగుటచూచి
యతులపరాక్రములగుచున్నతనదు ♦ సుతులచావునుజూచిశోకించియంత
దనరాజ్యమునకొక్కతనయునినిచి చనిహిమాచలమునజలముననిలిచి
త్రిపురారిగూర్చి యతిప్రయత్నమున ♦ దపమొనరింపప్రత్యక్షమాటయును
—* కౌశికుడు ఈశ్వరునిచేతనస్త్రములబడసి వసిష్ఠునితో బోరుట *—
మూరుచేతవివిధ శస్త్రాస్త్రములవ్వడసి ♦ యురువడిజనుదెంచి యుగ్రుడైకడగి
మొగివసిష్ఠా శ్రమంబున వహ్నిశిఖలు ♦
నెగయబల్లెగసె నాగ్నేయ బాణముల
నప్పుడుబాణాగ్ను లాశ్రమంబెల్ల ♦ గప్పిమండుటయును గనివసిష్ఠుండు
కాలదండమువొన్న కాలుఁడొయనగ ♦ నేలదండముదాల్చికినుకతోవెడలి
యోవిశ్వామిత్ర యోరిపాపాత్మ ♦ భూరిపుణ్యాశ్రమంబులుగాల్పదగునె
యెనయనీనెక్కడ నేనెక్కడనిన ♦ ఘనరోషచిత్తుఁడై కౌశికుండప్ప
డతనిపై రౌద్రంబు పాశుపతాస్త్ర ♦ పటుతరవజ్రంబు బ్రహ్మపాశంబు
కనలుపై శాంచంబు కాలపాశంబు ♦ ఘనవిష్ణుచక్రంబు కాలచక్రంబు
వారుణగాంధర్వ వాయవ్యసార ♦ ఘోరాస్త్రకోటులు క్రూరుడై యేయ
గలయంగ విస్ఫులింగబులుచెదర ♦ బలువిడినుగ్గాడె బ్రహ్మదండమున
నలుకవిశ్వామిత్రుడంత బ్రహ్మాస్త్ర ♦ మలవడసంధించియూర్చియేయుటయు
సకలగీర్వాణులు సకలసంయములు ♦ సకలగంధర్వులు సకలపన్నగులు
సకలభూతంబులు సకలదిక్పతులు ♦ సకలతారాగ్రహ చంద్రసూర్యులును
సకలలోకంబులు చలనంబునొంది ♦ సకలదిక్కులుమండ జండవేగమున
బ్రహ్మాండభాండంబు బలువిడినగడి ♦ బ్రహ్మదండముదాటి పరతేరఁజూచి
బ్రహ్మాదులరు నడ్డపడరానియట్టి ♦ బ్రహ్మాస్త్రమవలీల బట్టుక్రమింగ

సుకుచిరబ్రహ్మతేజో మూర్తి వెలుఁగ ♦ నరుదార నమ్మునియంగరోమముల
నెఱిపంట లెగయ నానేక భాణంబు ♦ లరిమురి వెడలి విశ్వామిత్రుఁడాఁకి
చుఱుబుచ్చదొడగిన జూచికౌశికుడు ♦ నెరిచెడియెంతయు నిజసత్త్వమెడలి
తరమిడి యీబ్రహ్మదండమొక్కటను ♦ వరశస్త్రకోటులు వమ్ములై పాలిసె
నత్రస్తమతులమీ యనబ్రహ్మబలము ♦ ఱొత్తిబంబది గాల్పనేయనుచు
చెనటియైమునిగిడి కౌశికుఁడాలుదాను ♦ జనిఘోరతపమర్థి సలుపుచునుండె
అటమీఁదసుతుల విశ్వామిత్రుమానిని ♦ పటుసత్త్వవంతుల బడసెనల్వరను
వినుముదుష్యంద హవిష్యందనాము ♦ లనఁదృఢనేత్ర మహారథులనఁగ
జ ముడింపక పెక్కుసంవత్సరమ్ము ♦ లలఘునిష్ఠలదపం బటుసేయ మెచ్చి
వనజసంభవుడంత వచ్చికౌశికుని ♦ గనుగొనియెంతయుఁ గరుణించిపలికె
నీతపంబున మెచ్చి యిచ్చితినీకు ♦ బ్రీతియైనటరాజ ఋషిపదంబనఘ
యనిపోవగాఁజేయుఁ డతిదీనుఁడగుచు ♦ నెనయంగనీతపం బెంతచేసినను
గడపటబ్రహ్మర్షిగా నేరనైతి ♦ నెడపడి చెడిపోయి యీయుగ్రతపము
ఈరాజఋషిపదం బేనొల్లననుచు ♦ ఘోరతపంబుగైకొని సేయుచుండె
అంతఁ బ్రాక్ష్వాకుకులాగ్రణియైన ♦ సంతతకీర్తి త్రిశంకుడనాఁజు
తనువుతోడనుగూడి తానాకమునకు ♦ నొసరంగజనుజన్న మొనరింపదలచి
భక్తివసిష్ఠుని పాలికేతెంచి ♦ యుక్తమార్గంబున నుపచరించుచును
దివిజలోకమున కీదేహంబుతోడ ♦ సవనంబుగావించి చనగోర్కెనకు
ననురక్తిగావింపుఁ డనఘునాచేత ♦ మునులరప్పిండు ముదమొప్పనిన
నరనాథయొడలితో నాకలోకమున ♦ కరుగనసాధ్యమీ యవనీశులకును
అనవుడురాజన్యుఁ డటదక్షిణమున ♦ ఘనునిష్ఠదపమర్థిఁ గావించుచున్న
చిరపుణ్యులైన వసిష్ఠపుత్త్రులకు ♦ గరమర్థిబణమిల్లి కరములుమొగిచి
దేవలోకమున కీదేహంబుతోడ ♦ బోసచ్చుయాగంబు పూనినాచేత
జేయింపుఁడనిన వసిష్ఠుఁడీతెఱఁగు ♦ సేయుఁడీయనినేని చేయింతుమనుడు
నారాజచంద్రుఁ డిట్లనియెవసిష్ఠుఁ ♦ డేరాజులునుజేయ రీక్రతువనియె
మీకడనిటురాక మీరైననన్ను ♦ జేకొనియజ్ఞంబు సేయింపవలయు
నరయబురోహితు లగువారుగారె ♦ ధరణీశులకునర్వ ధర్మసాధకులు
అనినవాసిష్ఠులా యవనీశుఁజూచి ♦ ఘనుఁడువసిష్ఠుండు గాదన్న తెఱఁగు
నిర్మలమతినోరు ల్నేర్పుసేయ ♦ దుర్మతి వగనిశ్చ దోషదుగాక [యై
యనిపల్కనిర్విణ్ణుఁడై సంయమీంద్రు ♦ తనయులఁజూచియా ధరణీశుడని
మీతండ్రినిరసించె మీరునుజేయ ♦ రైతిరే తెఱఁగున నైనసీక్రతువు
హితబుద్ధిలేని మీరేలనాకింక ♦ నితరులచేతఁ జేయించెదఁగాక

యనినజండాలుండ వగుమంచునలుక ♦ గసుగొనిపల్కి-రాఘునపుణ్యులంత
భాసురంబగుభూమి పాలుతేజంబు ♦ వాసిష్ఠకోపాగ్ని వడిఁగావలెనఁగ
నారయసీ.. దేహంబునుసీలి ♦ చీరయుజుఁజురు శిఖియునుదనర
నంటనశుద్ధంబు లైనమాలిన్య ♦ మంటించునీరూప మసుథంగిఁదోఁపఁ
బ్రణుతకర్ణస్పార్శి బఁగినకనక ♦ మణిభూషణములోహమయములైతనర
నోజమైగష్టనా మోక్తిభేదముల ♦ నాజాతికనురూపమైనరూపమున
జననాథుడతిఘోర చండాలభావ ♦ మొనరంగజేడ్పడి యున్ననీక్షించి
పౌరభృత్యామాత్య బంధువర్గంబు ♦ లారాజువర్జించి రంతనారాజు [ను
నొదవినభయమునఁ నొయ్యమెట్టుచును ♦ నొదుకుచుజనులకునోసరించుచు
జనిమహామహుని విశ్వామిత్రుగనిన ♦ గనికరంబొదవ నాగాధితనూజు
డిలనయోధ్యాపురం బేలెడినీకు ♦ నెలిమిజండాలత్వ మేలపాటిల్లె
నేతలంపుఁదవచ్చె నెరిగింపుమనిన ♦ నాతండుముకుళిత హస్తుడై పలికె
నిరవొందబొద్దితో నింద్రలోకమున ♦ కరుగజొప్పడుఁట్టియాగంబుమున్ను
చేయింపుడనిన వసిష్ఠు డీతెఱగు ♦ నేనింపరాదని చెప్పెను త్తరము
నావసిష్ఠునిపుత్రు లగువారునతడు ♦ గావింపగాదన్న గాదనిపలికి
రితరులచేత జేయింతుననాట ♦ కతిరోషమునమాల వగుమన్ననీతి
నసఘునాచేనెద నన్నయధ్వరము ♦ నొనరింతునామాట కొగిబొంకు లేదు
ఇట్టియాపదయందు నిటమీదనైన ♦ నెట్టనసత్యంబు నెగడబాలింతు
బెక్కు-ధర్మంబులు పెక్కు-జన్నములు ♦ పెక్కు-వతోజేసి పెంపుగైకొంటి
గురులబూజించితి గురులునావలన ♦ గరుణచాలమి ధర్మకార్యంబునిలిచి
పౌరుషంబదిదేవ ఫలములేకున్న ♦ నేరమివాటిల్లు నిక్కు-వంబరయ
నేవిధంబునగైన నీవునాపాలి ♦ దైవమైరక్షింప దగుదునాకనియె
ననినవిశ్వామిత్రు దతభినీక్షించి ♦ జననాథనీవింక సంతాపముడుగు

—:* త్రిశంకునికై కౌశికుడు యజ్ఞంబుచేయ నారంభించుట *:—

దీనుని జేపట్టితిని ద్రిశుద్ధిగను ♦ మానులరప్పించి మఖము సేయించి
దేహంబుతోడనే దివిరికేబలుక ♦ పోహంబుగాకుండు బుచ్చెదదివికి
వినునిన్నుబరమ పవిత్రుగావింతు ♦ ననిపల్కిశిష్యుల నంపరజూచి [నకు
మునుకొనియిరాల్ల మును బుత్విజుల ♦ గొనిరండువే త్రిశంకునియాగము
ననినియోగించిన నట్లవారేగి ♦ మునివరేణ్యులనెల్ల మొగిదోడితెచ్చి
కలయవిశ్వామిత్రు కడకునేతెంచి ♦ చ మెసినిల్పిరి సంయమీశ్వరులు
వారువసిష్ఠు నాశ్రమవాసులెల్ల ♦ వారలదక్కంగ వచ్చిరందఱును
ఆవసిష్ఠునిపుత్రు లాడిరికొన్ని ♦ యావాక్యములు వినుమంచువారనిరి

మతివిచారింపక మఖముసేయించు ♦ నతడురాజటమూలడటసేయువాడు
చండాలుమఖమున సకలమునీంద్రు ♦ లుండిభోజనములే యు క్తిజేసెదరు
ఆడకేమొగముల నరుగుదెంచెదరు ♦ వేడుకసురలు భూపర్ణాగమనకు
బరగవిశ్వామిత్ర పాలితుండైన ♦ నరుడెట్లులోందెడు నాకలోకంబు
వినవిస్మయంబని వెలయదూషించి ♦ రనినవిశ్వామిత్రుఁ డప్పైమండి
కడునిష్ఠదపమిట్లు గావించుచున్న ♦ నడరిదూషించు పాపాత్ములిందఱును
మాతనగతినేఁగు నూఱుజన్మముల ♦ భాగుగాగ్రవ్యాద భావంబుదాల్చి
మానవశునకాది మాంసముల్దినుచు♦హీనులై చరియింప నిమ్ములోకముల
నసమునన్నాఁడు నామహోదయుడు ♦ వసుధనిపాదుడై వర్తింపనిమ్ము
అనిశపియిం చి సంయములవీక్షించి♦మునులారయీరాజ ముఖ్యుత్రిశంకు
నున్నతకులశీలు నురుకీర్తిలోలు ♦ సన్నుత ధర్మజ్ఞు సత్యప్రలిజ్ఞుఁ [శనిన
గ్రతువు సేయింపుఁడు గాత్రంబుతోడ ♦ నితఁడింద్ర పురికేగు నిరవొప్ప
నాబుషిమాటల కమ్మహామునులు ♦ దారువిచారించి తమలోననరి
గాధిసూనునిమాటగాదటిమేని ♦ క్రోధించిశపియించుగూర వాక్యముల
గానఁజేయింతమక్రతువుకౌశికుఁడు ♦ మానుగాజెప్పినమహితమార్గమున
ననిపల్కిమనులెల్ల నధ్వరకర్మ ♦ మొనరింపనామంత్ర యోగాదులమర
నాగాదితనయుండుయాజకుండగుచు ♦ యాగభాగములకునమరులబిలిచె
బిలిచినరామంచుఁ బేరెలుంగెత్తి ♦ పలికిరిసురలటు పలుకఁగౌశికుఁడు
కుశపవిత్రముచేత గొనిస్రువంబెత్తి ♦ దిశలరోపాసల దీప్తులునిగుడ
నాకేంద్రలోకంబునకు త్రిశంకుండ ♦ నీకోరినటువలె నిన్నుబుచ్చెదను
నడరంగనేబాల్య మాదిగానియతి ♦ విడువకతపము గావించితినేని
బొందితోడనెకూడ బోయిస్వర్గంబు♦నందుముపొమ్మన్న నాత్రిశంకుండు
తత్తపోబలమునఁ దడయకయెల్ల ♦ సత్త్వము లేగెడి సరణిబోవుటయు
జండాలుడవునీవు స్వర్గలోకమున ♦ నుండనీనని యింద్రుండుదరిత్రోపింప
గ్రడకవిశ్వామిత్ర కావవేయనుచు ♦ నడిదలక్రిందుగా వచ్చుచున్న
శరణార్థియైన త్రిశంకునిజూచి ♦ కరుణావిధేయుడై గాధేయుడపుడు
జననాథ నీవాకసమునందెనిలువు♦మనిపల్కినిలుపుచు నటదత్తమున
పలుకత్రిశంకున కవురేంద్రుతోడి ♦ చలమునవేఱొక్క స్వర్గంబుసేసి
లలినందుసప్తర్షులనుతారకముల ♦ నలవడగల్పించి యారాకమునకు
వేఱుదేవతల గావింపనింద్రునకు ♦ మారింద్రుగల్పింప మదిదలంచుటయు
జాలభీతిలిసర్వ నయములుర్వరలు ♦ నోలివిశ్వామిత్రు నొద్దకేతెంచి
యిలలోనమునినాథ యాత్రిశంకుండు ♦ దలపోయగురుశాపదగ్ధుండుగాన

దగనాకముననుండ దగదన్నమాట♦తగవుగాగొనిగాధి తనయుండుపలికె
సురలారయీతని సురలోకమునకు ♦ నరిగెడి మేనితో ననిపల్కినాడ
నామాటనిజముగా నైననీనాక ♦ మీమహీనాధున కీటుచెల్లనిండు
ప్రభనొప్పలోకముల్పరగునందాక♦నభమునబొలిచి యీనాతిత్రములను
గలయనచ్చరవీధి కంకెనుమీద ♦ దొలగనితేజంబుతో జెలువొంది
బృందారకస్తూర్తిపెంపొందుశిరము♦క్రిందైత్రిశంకుడుకృతపుణ్యుడగుడు
కరమొప్పనీతారకంబులనడుమ♦నురుతరకర్తమైనుండనిండిన [నులు
ననుమతించుచునప్పుడాయనుగ్రహము♦ గొనియాడిమునివీడుకొనిసురల్ము
లలినిజాస్థానంబులకు వేగిరంత ♦ నెలమిగౌశికుడు మునీంద్రులఁజూచి
యిమ్మగానఁమీఁద నిదితపంబునకు ♦ సమ్మర్దమిక్కుడ జాలంగ గలుగు
మునులార మనమింక ముదముచిత్తమున ♦

దనరనొక్కెడకు బోదము రండటంచు
గడకనక్కడభాసి కదలివిశాల ♦ కడకేగియందు బుష్కర తీర్థమాడి

—:* అంబరీషుడు యజ్ఞపశువుగా శుంశ్శేపుని గొనిపోవుట :*—

యుబుధలాహారి యగుచుబెక్కేండ్లు ♦ పఁబిననిష్ఠఁ దపంబుగావించి
యంబరీషుండ యోధ్యాపురివిభుఁడు♦శంబరిరిపుమూర్తిముడట్టియెడను
వెలయంగ్రతువు గావింపగాబూని ♦ బలభేదిచేయాగ పశువుగోల్పోయి
యరసిలేకున్న బ్రాయశ్చిత్తవిధికి ♦ నరపశునడుగుచు నానాశ్రమముల
నరయుచునందంద నటనొక్కమౌని ♦ వరునింటికడకు భూవరుఁడేగుదెంచి
భృగుతుఙ్గవాసియై పేదయైనియతి♦దగనున్నరుచికునొద్దకుబోయి మ్రొక్కి
కరుణాఢ్యుఁడైన యాగముసేయఁగోరి ♦ పరికింపనేరక పశువుగోల్పడితి
గొనకొనియొకలక్ష గోవులబుచ్చు ♦ కొనియాగపశువుగా గొడుకునాకిమ్ము
నావుడునాతండు నాపెద్దకొడుకు పై వేడ్కసేయుదుఁ బశువుగానీను
నావుడుమునిపత్ని నాపిన్నకొడుకు ♦ పై వేడ్కసేయుదుఁ బశువుగానీను
అనియిరువురుపూని యాడువాక్యములు ♦ వినిశున శ్శేపుడుర్వీపాలుజూచి
తనపెద్దకొడుకు మాతండ్రిపాటించు ♦ దనపిన్నకొడుకు మాతల్లిపాటించు
వారలునీకేల వచ్చెదనేను ♦ కోరివీరలకిమ్ము గోసహస్రములు
ననిననట్లయొనర్చి యమ్మునిపుత్త్రుఁగొనిర . . బెక్కించు కొనిశీఘ్రవృత్తి
జవనాథుడింతయు సంతోషమొప్ప ♦ జనచనిపుమ్మ్రా శ్రమభూమి జేరె
సచటశున శ్శేపుఁ డతితపోనిష్ఠ ♦ నచలుఁడై యున్న విశ్వామిత్రుఁగాంచి
తనమేనమామయాతడుగానఁ బేమ♦ననలో త్తనుచితప్రణాముఁడై పలికె
ననుదల్లితండ్రులీ వరవరాగ్రణికి ♦ ననఘాత్మపశువుగా నమ్మిపొమ్మనిరి

చెలువొప్పనీరాజు సేయుజన్నంబు ♦ ఫలియింపఁజేసి నాప్రాణము ల్గావు
దల్లియుదండ్రియు దైవంబెగురువు ♦ నెల్లచుట్టములు నాకేళనివె
యనిదైన్యమొంద విశ్వామిత్రమౌని-దనతమాభవుల నందఱిఁజూచిపలికె
శ్రీకటంబుగఁదమ పరలోకమునకు♦నైకనాసుతులబుణ్యాత్ములుగనట
పరలోకమిదియె నాపాలికినన్ను ♦ శరణంబుజొచ్చె నీసంయమిప్రత్తి
డితడునామేనల్లు డితనిరక్షింపు ♦ డితనికై ప్రాణంబు లిడుదు మీరొకరు
అడిగెదమిమ్మన్న నటుసేయఁగొడుకు ♦ లొడబడమన్న త్యాగుడై మండి
శునకమాంసముదిన్చిసారిదివేయేడులనుభవింపుడుదుఃఖమనిశాపమిచ్చి
కౌశికుడత్యంత కారుణ్యబుద్ధి♦నాశున శ్శేపు నొయ్యనజేరబిలిచి
యేనుమంత్రములు రెండిచ్చెదనీకు ♦ వానిననుష్ఠింపు వదలకనీవు
అవినిన్నురక్షించు నంబరీషునకు ♦ నవనతంత్రంబును సఫలంబు సేయు
ననిచెప్పిమంత్రంబులవిరెండునిచ్చె ♦ ననుపమభక్తితో నతడుగ్రొనియె
మఱునాడువచ్చియమ్మనుజవల్లభుడు ♦ వఱలెడుతనయజ్ఞవాటంబుజొచ్చి
విశసింపబూని యూపమలాత్మదెచ్చి ♦ శునుపూజచేసియూపమునబంధించి
నంతశున శ్శేపు డమ్మంత్రజపము ♦ శాంతుడై చేయుచు జలియింపకున్న
నచటికాద్రోపేంద్రు లర్థితోవచ్చి ♦ సుచరిత్రు నంబరీషునిజేరబిలిచి క్రమె
క్రతుపూర్ణఫలమిచ్చి కడనున్నరుచికు ♦ సుతుజిరాయువుచేసిసురలతోజని
అరుదైనతపమున నంతవెయ్యేండ్లు ♦ జరిపినబ్రహ్మఋిశ్వామిత్రుగదిసి
నీకుఋషిత్వంబు నీతపశ్శక్తి ♦ జేకూడెననియొప్ప జెప్పివిచ్చేసె
నంతటదనియక యత్యుగ్రతపము ♦ సంతతనియతితో నలుపుచునుండ
గాముదీమమఁలీల గైకొనసేర్చు ♦ కామునిబాణంబు కమనీయకంబు

—:* విశ్వామిత్రుడు మేనకను గూడుట *:—

చెలువొందనప్సర స్త్రీమూర్తిదాల్చి ♦ మెలగెడుగతితోడ మేనకయపుడు
లలితయౌవనకళా లావణ్యగణ్య ♦ జలకేళిదేల నాసతిజారుకొప్ప [లును
చికిలిచూపులునునుజెక్కులముద్దు ♦ మొకముకెంపుల మోవిమొలకనవ్వు
బొంగారు కుచకుంభములు పదార్వన్నె ♦

బంగారుపొడిరాలు బాహుమూలములు

చిన్నారినూగారు సింగంపుగౌను ♦ సొన్నపూపొక్కిలి బొదలెడుపిఱుదు
లూరులతీసనో రూరగాజూచి ♦ పేరువాడికురుండు పెళపెళనార్వ
ధ్యానంబుమౌనంబు దపముబో కార్చి ♦ మేనగళ్లగ్రమ్మ మేనకజూచి
నన్నుగాయజుకేళి సలినాక్షిపొందు ♦ మన్ననామాటను నంగీకరించి
పదియేండ్లుమదిసోలి భావజుకేళి ♦ పడమదంబుగ సౌఖ్యసరసినిదేలి

మతివివేకముపూని మానియెంతేనిదఱుగనితనతపో ధనముపోవుటకు
బరితపించుచుమది పదిలంబుచేసి ♦ సురలోకమునకు నాసుదతివీడ్కొలిపి
యింద్రుని యత్నంబు లివియంచుదెలిసి ♦

యింద్రియ జయశుద్ధి యేగాంతుననుచు
శీతాద్రికరిగి కౌశికిచెంతఁజేరి ♦ యాతపంబునను మహాతపంబవుడు
వర్షముల్ పైకైకొన వచ్చివిరించి ♦ హర్షించిసీవు మహర్షివైతనిన
నీరజాసననన్ను నీవుపీచిత్త ♦ మారంగబ్రహర్షి యన్నంతదాఁకఁ బడు
జరియింతుదపమన్నఁ జరియింపుమనుచు ♦ నరవిందభవుడేగె నంతకౌశికుఁ
బ్రహ్మదేవుడుపోవ బరమపావనత ♦ బ్రహ్మర్షితనకును బడసెదననుచు
నూరుపుర్వుచ్చకయూర్ధ్వబాహుండు ♦ మారుతాహారుండుమౌనియు నగుచు
బనివడి వేసవి బంచాగ్నిమధ్య ♦ మువవానకాల మిమ్ములబట్టబయిట
మంచుకాలంబున మడుగులయందు ♦ నంచితంబుగజేసె నత్యుగ్రతపము
సీభంగివెయ్యేడు లీగినపిదప ♦ సౌకాగ్యవతిరంభ జంభారిచూచి
యెలమిమైదేనతాహితకార్య మొకటి ♦ చెలువారనేనీకు జెప్పెద వినుము
సురహితంబుగగాధిసూనుతపంబు ♦ సురుచిర బుగమాన్పుసుందరియనుడు
ప్రూరతపంబుగైకొని యున్నతని ♦ జేరనాతరమె శచీనాథనీకు
మ్రొక్కదనమ్మహా మూర్ఖునిదిక్కఁ ♦ నిక్కిచూడగనోప నీపాదమాన
నాకేశకోపించు ననుశపించు ♦ నాకౌశికుని సైపననిజాలిబడుచు

నెఱఁగియెఱింగితా రెట్టివెంగలులుఁ ♦ కొఱవిచేదలగోకు కొనువారు గలరె
యనవినియింత భయంబేనీకు ♦ మనసిజమాధవు ల్మరిసహాయముగ
వత్తురుచనుమన్న వనితయునితని ♦ చిత్తమెఱింగి చచ్చెఅభూమికరిగి
గాధిసూనుండున్న ఘనతపోవనము ♦ మాధవమన్మథుల్మరి సహాయముగ
గిరకోకిలసమా కీర్ణమయూర ♦ శారికానిడగళీ సహితమైచొచ్చి
యారంభయును మనోహరలాస్యగరిమ ♦

నారంభమొనరింప నలికికౌశికుడు
పదివేలవర్షము ల్పాషాణభావ ♦ మొదవంగగైకొని యుండియామీద
నురుతపోనిధియైనయొకవిప్రువలన ♦ సరసిజాననపొందుశాపమోక్షంబు
ననిపల్కభాషాణ మయ్యెనారంభ ♦ మనసిజు డునునేనె మతిభీతుడగుచు
దనతపంబొక్కింత దఱిగినంతఁ ♦ దనలోననగ్గాధి తనయుఁడూహించి
యపుకామంబునగెడఁచెనాతపము ♦ నిపుడుక్రోధంబునకిచ్చితిననుచు
మదిలోననగచి కామంబుక్రోధంబు ♦ వదలినిరాహార వంతుఁడై నియతి
నిజతేంద్రియుండునై వేయువత్సరము ♦ లజడుసొచ్చగదపం బతినిష్ఠజేసి

యనయంబు బ్రహ్మర్షి ననిపించుకొందు ♦
ననియు త్తరమువాసి యటదూర్పు దెసకు
నెనసివెండియును దేవేంద్రుండు సేయు-ఘనవిఘ్నకోట్లకు గడలకనిలిచి.
యరుదెన్నియంతసిద్ధాశ్రమభూమి♦నురుఘోరతపము సేయుచునుఁ డగలిగె
వరతపోనియతిమై వర్ష సహస్ర ♦ మరుగఁ బారణ సేతు ననియున్న చోట
నివ్వరిబియ్యంబు నెరినెరిఁ దెచ్చి ♦ యవ్వియన్నియుఁ బాక యత్నంబు చేసి
యారయ దేవతార్పణముగాఁ జేసి ♦ వారవిభుజియింపవడిఁదలంచుటయు
బలభేదియొకముది బాపఁడై వచ్చి ♦ నిలిచిగాసము వేఁడనెమ్మితోనిచ్చె
నాయమరాధీశుఁ డడరిభోజనము ♦ చేయుచోనన్నంబు శేషింపకున్న
మతియును వెయ్యేండ్లు మౌనియైనిలిచి ♦ తఱుగనినిష్ఠతో దపమాచరింప
నప్పుడుమునినాథునొదలఁబుట్టి ♦ కప్పెలోకములను తక్కటమైనపొగయు
గలగెబయోధులు కంపించెధరణి ♦ కలగిరులదరె దిక్కులుచిక్కువడియె
నమరులుగంధర్వులఖలసంయములు♦కమలగర్భనిబ్రీతిగనిమొక్కియనిరి
యాయతచిత్తుడై యత్యుగ్రతపము ♦ చేయుచునున్నాడు చెలగికౌశికుడు
అతనిమనోరథం బర్థిసిద్ధింప ♦ మతిమెచ్చితపమింక మాన్పకయున్న
యనఘువిశ్వామిత్రు నత్యుగ్రమైన ♦ ఘనతరవహ్ని చేఁగాలలోకములు
అనవినివారితో నప్పుకుదలి ♦ వనజాసనుఁడువచ్చి వరదుడై నిలిచి
వినుముకౌశికయింక విపరీతతపము ♦ పనిలేదుచాలింపు బ్రహ్మర్షివైతి
వనిన గౌశికుడు బ్రహ్మాదిదేవతల ♦ గనుగొనిపల్కె నక్కజమైనభక్తి
బ్రహ్మర్షి పదమేను పడసితినేని ♦ బ్రహ్మపుత్త్రుఁడు లోకపావన మూర్తి
చిరపుణ్యశాలి వసిష్ఠుఁడువచ్చి♦యరసిన బ్రహ్మర్షి వనకున్నమమ్మ
ననినవసిష్ఠుని నబ్జసంభవుడు ♦ ననమిషలనుబిల్వ నర్థితోవచ్చి
బలితంపుదపమున బ్రహ్మర్షివైతి ♦ తెలిసితిమింక సందేహంబులేదు
ముదమొప్పజనుమన్న మునివసిష్ఠునకు♦బదిలుడై మ్రొక్కి-సద్భక్తిబూజించె
సంతనిశ్వామిత్రు నఖలదేవతలు ♦ నెంతయుదీవించి యేగిరిదిక్కి
నామూఢపదుడు విశ్వామిత్రుమహిమ ♦ లారయనిట్టి మహాద్భుతక్రియలు
అనిపల్క-రాముడు నాలక్ష్మణుండు♦జనకాధులునుసభాసదులు మోదిలిరి
యిల్లడజనకుని యింటనుగ్రాతు ♦ డెల్ల రెఱుంగము న్నిడినచాపంబు
కడకమైవిఱిచి రాఘవుడేపు మెఱసి ♦ కడుమోదమునసీత గైకొనుసెల్లి
ననిరసాతలమున కంతయుఁ జెప్ప ♦ జనినచందమున భాస్కరుఁడస్తమించె
జనకువీడ్కొనిగాధిసంభవుశాక్ర♦ యునికిపట్టున రామయుక్తుడై యుండె
ననుపమప్రీతితో నారాత్రిగడపి ♦ యినుపొడుపుననిత్య కృత్యముల్దీర్చి

జనకుచెంతకురామసహితుడై పోయి ♦ యనియెవిశ్వామిత్రు డండఱువినఁగ
నినకోటిసమతేజు లీవిశ్వమార్తు ♦ లనఘుకీర్తులువీర నన్యగోచరులు
యీపుణ్యధనులు నీయింటిలోనున్న ♦ చాపంబుచూడగ జనుదెంచినారు

—:* జనకుండు శివునిచాప మెఱింగించుట *:—

ఆవిల్లుదెప్పింపు మనవుడుజనక ♦ భూవరుండప్పు డద్భుతమందిపలికె
భవుఁడంధకాసుర భస్మాసురాది ♦ దివిజారివరుల సాధించెనావింట
నుల్లోకుఁడైశివు డుగ్రదానవుల ♦ దొల్లియునేకులఁ ద్రుంచెనావింట
విపులకోపాటోప విధవుఁడై హరుడు ♦ త్రిపురదుర్గములు సాధించెనావింట
నావింటమహిదక్షు యాగంబుజెరిచె ♦ దేవేంద్రముఖ్యుల ద్రిదశులఁదోలి
నియతాత్మ మాతాత నిమిచక్రవర్తి ♦
నయనయా న్వితునకు నాఅవతరము
నగుదేవరాతుచే హరుడిచ్చెదొల్లి ♦ యగణితబలమైన యావిల్లుపిదప
నదియాదిగానుండు ననఘుమాయింట ♦ విదితమైయావిల్లు వినుతులనొప్పి
జన్నంబుగావింప సమకట్టియేను ♦ సన్నుతనియతి భూస్థలిశుద్ధికొఱకుఁ
గ్రతుశాలమున్న నాగటిచాలులోన ♦ నతులితంబుగజాలు నందొప్పుమిగిలి
మందసంబునురాగ మదిన బ్బిచూచి ♦ మందసంబున నేను మమతదీయజ్ఞ
నటవై భవంబుగా నందులోనపుడు ♦ నతివయొక్కతెపుట్టె నాశ్చర్యలీల
బ్రీతితోసీతయ పేరొప్పఁబెట్టి ♦ యాతన్వినాకూఁతురని పెంచుచుండ
నిలవరంతంబుల నెలతీఁగెఁబోలి ♦ నళినారికళఁబోలి నానాటఁబ్రబలి
ఇంతయైయంతయై యెలజవ్వనమున ♦ వింతయైయాయింతివెలయుటజూచి
తలకొనితరుణికై ధరణినల్లభులు ♦ బలియులైయేతెంచి పడుచునుదమకు
నడిగినవారల కంటినేనప్పు ♦ డుడురాజబింబాస్య కుంకువగలదు
హరునిల్లిదీని నతిసత్వయుక్తిఁ బెరిగియేతెంచిమో పెట్టినజాలు
నతనికిగూఁతు నబ్జాక్షునిత్తు ♦ నతిమోదమునన్న నన్నరేశ్వరులు
నెత్తినకడఁకతో నేతెంచిచాప ♦ మెత్తఁజాలకపోదు రెందరేనియును
ధనువెత్తఁజాలని ధరణీశులెల్లఁ ♦ దనరాసిగ్గునఁదలలెత్తలేక
కూతునిచ్చెదనని కోదండమొకటి ♦ ప్రాతిగానెపమిడి భ్రమియించెమనల
జనకుడాతనినింక సకలయత్నముల ♦ ననిసేసిసాధింతమని విచారించి
చనుదెంచిపోటపై సంవత్సరంబు ♦ ఘనసైన్యములతోడ గడిమిమైవిడియ
దగమున్నగూర్చు నాధాన్యాదులెల్ల ♦ నొగిదీరమదిలోన నూహించిచింతించి
వడిదేవతఁగొల్చి వారిచేనపుడు ♦ బడిసినచతురంగ బలముగైకొనుచు
విడిసినబలముపై వీఁకతోనడువఁ ♦ దొడరఁజాలక భీతితోకొందఱుగఁ

గొందరుమాతోడ ఘోరాజిచేసి ♦ చిందిరవందరై చెడివారలోడి
రక్కజమగుశక్తి నావిల్లురాముఁ ♦ డెక్కటివెట్టినఁగూఁతు నెలమినిచ్చెదను
విల్లున్నమ దన వేగదెమ్మనుచు ♦ బల్లిదులగువారిఁ బదివేలఁబనిచె
నదిలోహామయమును నత్యాయతంబు ♦

విదితాష్టచక్రంబు విపులంబునగుచు
నమరెడుమందస మావింటితోడ ♦ తమతమస త్త్వము ల్దగఁగొనివారు
కనకాద్రితోగూడ గమలజాండంబు ♦ గొనివచ్చుగతనీక్షకొనివచ్చుదాని
జనకునంతఃపుర చారులాతారు ♦ పనివడిదాదులు పరతెంచివేగ
జానకినూర్మిళ జనకునిదేవి ♦ కానంగఁజనుదెంచి కనిచెప్పి రెలమి
వినరమ్మచెలులార విన్నపంబొకటి ♦ మనరాజుసభలోన మరిమునులుండ
గాధినందనుఁడైన కౌశికువెనుక ♦ నరవరోత్తములు నాజానుబాహువుల
నమరంగదేవ గంధర్వులకన్న ♦ కొమరైనతేజంబు కొమరొప్పవారి
చెలువైనతేజ బు చెలగివీక్షించి ♦ యలపీరులెవ్వార లనిజనకుండు
అడిగినఁగౌశికుఁ డతిహర్ష మాత్మ ♦ నడరంగదశరథు నాత్మజుల్వీరు
హాసచాపమెక్కి డ హర్షించిరిటకు ♦ ధరణీశతెప్పింపు తగువారిఁబనిచి
యనయిట్లుకౌశికు ననుమతివిూఱి ♦ దనమంత్రులనుబిల్చి ధనువుదేబనిచె
సోరణగడ్లలోఁ చూడఁగవచ్చు ♦ నారయవేగ రండనినాఁతిపిలువ
కులముశౌర్యమురూపు గుణమునుబొగడ ♦ చెలగిచెవులసుధ చిలికినట్లుండ
ప్రేమవెగ్గలమైన పృథివీజకపుడు ♦ రోమాంచమయ్యెనా రూఢమైమీన
ప్రియమును భయమును బిరిగొనిపొదల ♦

నయమొంచి తలవాంచి నగఁబోణియుండె
అలివేణిసిగ్గున నటఁబాఱిన్న ♦ చెలువకుఁబరిచర్య చేసిరిసఖులు
పన్నీటకంతమ పదనిచ్చియొకతె ♦ చెన్నారమరికల చ్చెక్కళ్ళవాసె
తట్టుపునుంగును తగుచందనంబు ♦ దట్టంబుగాఁబూసె దరళాక్షిగొకతె
నుదుటగస్తురిలేఖ నుతముగాదీర్చె ♦ నెదుటనద్దముబెట్టె నెలనాగయొకతె
కురులుకున్నగమువ్వి కొప్పమర్చుచున ♦ విరులందునొకతనివిఁదగాదురిమె
వాసించుభాగాలు వడినాకమడవు ♦ లాసతీజనమణి కందిచ్చెనొకతె
అలిసీలవేణికి నందంబుగాను ♦ మొలనూలిఘంట లిమ్ములమ్రోయనిడియె
కులుకుభాలిండ్లపై గొప్పముత్యముల ♦ విలసిల్లుహారముల్ వేసెనొక్కరితె
కాంతకట్టిచంద్ర కావివల్వలను ♦ వింతిగానెరిగొప్ప వెసదీర్చెనొకతె
యీమాడ్కి చెలికత్తె లెలమిగైసేయ ♦ హేమపీఠంబున నెలమితోనుండ
నప్పుడుకల్యాణి నవనినందనను ♦ నప్పుడువీక్షించి తల్లిదానపుడు

కనకసౌధగవాక్ష కలితగానపుశు♦వనజాక్షీదోడ్కొని వచ్చెనాయెడకు
నెప్పుడువీక్షింతు మినవంశజాతు ♦ నెప్పుడుగనుగొందు మేమురాఘవుని
అనివారలందఱు హర్షంబుతోడ ♦ ఘనగవాక్షములందు గనుగొనిరంత
రామునిలోకాభి రామునిదివ్య ♦ ధామునిగన్గొని తరళాక్షులపుడు
ఘనశౌర్యరూపముల్ గలిగినవాని♦గనకచేలునిమాడ్కి గళలొప్పువాని
జోకపుష్పలవిల్లు జొనిపినవాని ♦ జ్యాకిణాంకితహస్త జలజుఁడౌవాని
రూపంబులొక్కట రుచిరవర్ణముల ♦ నేపారవేఱుగా నెన్నఁగవచ్చు
శ్రీపతియంశజుల్ క్షితిపాలసుతులు ♦ భూపాలరత్నము ల్పాలుపారుజార
జనకజదగు రామచంద్రునకిరవు ♦ ఒనరుసౌమిత్రికి నూర్మిళయనుచుఁ
దనరుగాకనివారు దగనెన్నికొనుచు♦ననుపమప్రేమతో నటజూచుచుండ
నమరేంద్రసభలోలు నాసభనడుమ ♦ నమరంగమందరమటఁజేర్చిరపుడు
సభలోననునుపంగ జనకభూవిభుఁడు♦శుభమూర్తినగ్గాధి సుతునివీక్షించి
కిన్నరగంధర్వ గీర్వాణయక్ష ♦ పన్నగరాక్షస ప్రభృతులెవ్వరును
నెక్కొనెట్టఁగలజాల రీచాపమనినఁ ♦ దక్కినసరులగాఁ దలపంగతరమె
కౌశికరామ లక్ష్మణులకుఁజూపు ♦ మీశరాసనమన్న నెలమినమ్మునియు
రాముచ ద్రునిజూచిరఘువంశవర్య♦యీమహాధనువెత్తియెక్కిడితివియు
మాదివరాహమై యవలీలఁగోట ♦ మేదినీతలమెత్తి మెఱసినసీకు
తనరసీవిల్లెంత తలపోయసనఘ ♦ యనియిట్లుమునివరుఁ డానతిచ్చినను
మరువంశతిలకుఁడు మరివేగఁబుత్తు♦ననిమునిసభలోనరాజుక్రియను
సౌమిత్రియనుదాను జయ్యనలేచి♦ప్రేమయుదనుకంబు పెనగొనుచుండ
జెలఁగుచు దనమీఁది చెఱుగురాదిగిచి ♦

మొనూలు బిగఁజుట్టి మోహనాకృతులఁ
దిరముగానిగ్గులు దిళలశోభిల్ల ♦ నరవిందలోచనుం డసమసాహసుఁడు
మొలనూలిఘంటలుమురువుమిన్నగను♦మలగుచునవరత్నమాలికల్పొదల
బాహువుర్వుంగరా ల్పటుకంకణములు ♦ బాహువులఁగులొ వళికాంతులీన
ననురంగ గర్ణభూషాదుల కాంతి♦కొమరారుచెక్కిళ్లు గుదిగొనిమెఱుఁగు
అలకలుపెడలేల నటనృత్యమాడి ♦ తళుకొందుబంగారు తరుకాంతులీన
కోటిమన్మథలీలఁ గొమరుదీపింప ♦ నీటుగానటువచ్చి నెల్లవారెఱుఁగ
జనకజుసభలోన జననుతంబైన ♦ మనువంశతిలకుండు మందసదెరిచి
ధరణీతలంబెల్లఁ దనమీఁదనునిచి ♦ చిరనిద్రసుఖియించు శేషాహియన్నగ
గాలమేఘములోనఁ గదలనిరుచుల ♦ దూటకపోలుచు విద్యుద్దండమన్నగ
నిరుపమాకారత నిండారియందుఁ ♦ గర మొప్పవిల్లెత్తి గవిసెనవుచ్చి

—— * : శ్రీరాములు శివునివిల్లు విఱుచుట : * ——

గర్వించితనునె త్తఁగడఁగి మే లెంచు ♦ నుర్వీశబలములాహుతులుగ మింగ
వరుణరత్నప్రభయనుమంటలొలుక బెరుగుచునిలుచున్న పెనుచిచ్చులోలె
నక్కజముగుళ్ళ క్తి నావిల్లురాముఁ ♦ డెక్కుపెట్టుచునుండ నెఱిగికౌశికుఁడు
హరునిచాపమురాముఁ డతిసత్త్వయు క్తి ♦

బెరిగినేఁడిదె యెక్కుపెట్టుచున్నాడు
అవరకుభూదేవి యాత్మలోనీవు ♦ చెదరిచలింపకు శేషాహినీవు
కడకధరింపుము కమఠేంద్రనీవు ♦ కడునేమరకుఁడు దిక్కరులారుమీర
లనియనిపలుకఁగ నామేటివిల్లు ♦ గొనయమెక్కించికైకొనక రాఘవుఁడు
తనబాహుసత్త్వంబుదర్పంబు మెఱసి ♦ జనకునికనియెనాచాపంబుచూచి
యిదిచాలఁజలకన యదిచాలభీతఁ ♦ యిదిచాలనిస్సార మిదిచాలనలతి
తెగఁగొననిలువదు దీనినాయెనుట ♦ బొగడితిపలుమాఱు భూపాలయనుచు
సురలుఖేచరులు భూసురులుకిన్నరులు ♦ నరులునునృపతులునలిబర్విచూడ
నెడపకతనజయం బెల్లెడఁజాటు ♦ వడువునవిలుగుణ ధ్వనిచెలఁగించి
సీతగుణ బులు చెవిసోఁకెననఁగ ♦ చేతివింటిగుణంబు చెవిసోకదిగువ
వడిరక్కసులపట్టు వదలెనన్నట్లు ♦ పిడిపట్టువదలినఁ బెళలిపేఁటి
పెళపెళధ్వనులునుబెటపెటధ్వనులు ♦ కలయదిక్కులద్రువగాబెల్లువిఱిగె
విఱుగరాడన్యవిపులమానములు ♦ పటీయలువాతెభూభాగమంతయును
బిదిసెదిగ్గజములుశేషాహిమ్రొగ్గ ♦ బెదరెభూతములుగంపించెలోకములు
జనకుడురామ లక్ష్మణులునుగాధి ♦ తనయుండునొగిదక్క దక్కినవారు
బిట్టులిక్కమూర్ఛిల్లి పృథివిపైఁబడిరి ♦ నెట్టనఁబొడము నానిష్ఠురధ్వనికి
జనకభూవిభుఁడంత సంతోషమంది ♦ ఘనవిస్మయమునొంది కౌశికుఁజూచి
నామాటవప్పక నాముద్దుకూఁతు ♦ నీమహితాత్మున కిచ్చెదనింకఁ
దడయకపెండ్లికి దశరథాధీశు ♦ గడుసంభ్రమమున నిక్కడికిరప్పింతు
ననిదశరథునకు నత్తెఱఁగెల్ల ♦ వినిపించితోడ్తేర వేడ్కతోనపుడు
తనయాప్తమంత్రుల దడయకపిల్చి ♦ పనిచినపనిపూని పరువడినేగి
జవనాశ్వములమీఁద సాకేతపురికి ♦ దివసత్రయమున నెంతేవేగవచ్చి
తనయులసేనుంబు దలపోసిపోసి ♦ వనరుచునున్న యవ్వసుధేశుగాంచి
వినతులై జనక భూవిభుఁడ పినట్టి ♦ జననుతవస్తువుల్ సన్నిధినిచి
నీకుమారుడుశౌర్య నిధిరామచంద్రు ♦ డాకౌశికునియాగ మర్థితోగాచి
జనకునుజన్నముజూడ జనుదెంచియందు ♦

మునులురాజన్యులు ముదమునుందిచూడ

ధరసురాసురులకు ధరియింపరాని ♦ హరుషిల్లుమాపెట్టియవలీలవిఱిచి
విరిచినజనక భూవిభుడిచ్చెసీత ♦ నఱలేకతనకూతు నారాఘువునకు
ప్రియమునబెండ్లికి బిలువఁ బ్రేంచె♦రయమునవిచ్చేయు రాజన్యచంద్ర
యనవుఁదనమది నానందమంది ♦ జనపతిపెండ్లికిఁ జాటింపఁబనిచి
జనకుమంత్రులకునత్తనమొప్పనిచ్చె♦ఘనరత్నభూషణకనకాంబరములు
అఱలేనికలగుఱు డైనవసిష్ఠు ♦ డెఱిగొప్పదా వాసుదేవుజాబాలి [ను
ఘనునిగశ్యపునిమార్కండేయునత్రి♦దనరుబాంధవు లనదనయమాత్యుల
నిమ్ములఁబిలిపించి యిట్లనిపలికె ♦ సమ్మదంబడర విశ్వామిత్రునొద్ద
దేజంబుతోడ విదేహదేశమున ♦ రాజిల్లుచున్నారు రామలక్ష్మణులు
అందురాముఁడురాజు లందఱుచూడ ♦ నెందునసాధ్యమా నిందుశేఖరుని
చాపంబుఁతీచిన జనకుండుసీత ♦ నేపారరామునకీ నిశ్చయించి
యెలమిబెండ్లికిని మిమ్మేగుదెమ్మనుచుఁ♦బొలుపారనిటవీరిఁబ్రేంచినాడు
జననుతంబుగదా జనకుసంబంధ♦మనినానందమొచ్చి యమ్మరునాఁ

—*: దశరథుఁడు మిథిలకు బోవుట :*—

మొగిసిష్ఠాది సన్మునులతోగూడ ♦ దగుబంధురాజన్య తతులతోగూడ
రమణీయదివ్యాంబరములతోగూడఁ♦విమలమౌక్తికవజ్రవితతితోగూడఁ
గరిరథభటతురంగములతోఁగూడఁ♦బరమాప్తవరమంత్రివతులతోగూడ
వినుతపుణ్యాంగనా వితతితోగూడ ♦ ననుపమవైభవం బలరగాఁ జేసి
కరమొప్పరథమెక్కి కల్యాణమునకు♦నరనాథతిలకుఁడానందముప్పొంగ
గడుఁగెలంకులగజ స్కంధంబులందుఁ ♦

గొడుకులుముత్యాల గొడుగులనీడ
బరమసమ్మతమున భరతశత్రుఘ్ను ♦ లిరువురుగొల్చిరా నేపుదీపింపఁ
బ్రగదుగానిండిమంగళతూర్యకోటు♦లందందమెరయమహాభూతిమెరయ
నెడనెడవిడుదు లనేకవస్తువులు ♦ నడపింపమంత్రులు నాల్గుదినముల
జనియెనుమిథిలకు జనకుండునంత ♦ ననికులాధిపునకు నెదురుగావచ్చి
కొనిపోయివేడ్కలు కొమరొత్తనపుడు♦జనపతికుచితోపచారముల్ సేసి
మునివరనివహంబు ముఖమందజనకు ♦ డనియెమహానంద మరలనాతనికి
నాకూతుదశరథ నరనాథుయేను ♦ నీకుమారునికిచ్చి నెమ్మిబెండ్లికిని
నిటుబిల్వఁబంచిన నీవువిచ్చేసి ♦ తటుగాననేను కృతార్థుండనైతి
నీవసిష్ఠమహా మునీంద్రుడీవామ ♦ దేవాదిమునులు నే తెంచుటఁజేసి
నాకోర్కె సిద్ధించె నాజన్మమలరె ♦ నాకులంబతి పావనంబయ్యెనేడు
రవికులోత్తములయిన రాజులతోడి ♦ యవిరళసంబంధ మదినాకుగలిగె

నెల్లి పెండ్లికిలగ్న మిష్టులబిలిచి ♦ తెల్ల బుగా బ్రవర్తింపుడుప్రీతి
ననపుడుదశరథుం డట్లగాకనుచు ♦ ననురాగ మొంది యత్యంతపుబ్రీతి
జనకుడమర్చిన సదనరాజమున ♦ ననుర క్తివసి యుంచె నంతనచ్చటికి
గడుబ్రీతిరామలక్ష్మణులతోగూడ ♦ నడరివిశ్వామిత్రుడరుగుదెంచుటయు
ననఘుండుదశరథుండమ్మమహాముని కి ♦ వినతుడై పూజించివినయంబుతోడ
దనరాగనీవయ ధన్యుండనైతి ♦ ననఘాత్మయనవిని యక్కౌశికుండు
అకలంకచరితుండ వైననివనఘ ♦ సుకృతంబుగావించి శుద్ధుండవైతి
రవికులో త్తముడైన రాముండుపుత్రు ♦ డవుటవిశేషించియధికపుణ్యుడవు
క్రతురక్షణార్థమై కడంగిరాఘవుల ♦ హితబుద్ధినీవె మాకిచ్చితినాడు
నెమ్మదినున్నారు నీసుతుల్వీరె ♦ నెమ్మిగన్గొనుమన్న నృపతికాసుతులు
నాలోనమ్రమొక్కిన నలరదీవించి ♦ యాలింగనముచేసె ననురాగమెసగ
జనకుండునా దివసంబుననంత ♦ దనయాగకర్మమంతయు నెఱవేర్చి
యలరువేడుకనిను డస్తాద్రికరుగ ♦ పొలుపొందనారాత్రి పోయినపిదప
మరునాడుకల్యాణ మంటపవేది ♦ నెఱియమంత్రులతోడ నిండుగొల్వుండి
యిమ్ములదన పురోహితుశతానందు ♦ సమ్మదంబునజూచిజనకుండుపలికె
ననఘాత్మనూతమ్ము డగుకుశధ్వజుడు ♦ నుగొనవలయు నీకల్యాణమతడు
తిరముగానిట్టిమతీ తీరభూమిఁ ♦ బొరినొప్పుసాంకాశ పురినున్నవాడు
అతనిఁదోడ్తెర నీవరుగుమనంగ ♦ సతిజవాశ్వములతో నమరుతేరెక్కి
యతివేగమునగేగి యాకుశధ్వజుని ♦ నతులితంబుగఁగని యర్థియైఁజెప్పి
జనకపుత్రికినేఁడుజననాథవర్య ♦ మనువంశచంద్రుఁడై మనరామ నకును
ఘనముగఁబెండ్లియాగడువేడ్కతోడ ♦ జనకుఁడుయత్నంబు జరుపంగనోరి
పతినిన్నుదోడ్తెర బనిచెనన్నిపుడు ♦ సతులతోహితులతోసకలసైన్యముతి
గదలుదమిప్పుడే ఘనతమిథిలకును ♦ పదమనిచెప్పిన బరఁగనందఱును
దనరారువేడుక నగరథంబెక్కి ♦ తనయాద్వయముతోడఁ దానేగుదెంచి
యనఘుమానసుఁడుశతానందునకును ♦ జనకభూవిభునకు సద్భక్తి మ్రొక్కి
యెలమినమ్మానవా ధీశుసమ్మతిని ♦ నలువొప్పసింహాసనమునగూర్చుండె
సంతసుధామాఖ్యుడను మంత్రిజనకుఁ ♦ డొంతయుముదమున నీక్షించినీవు
జనివసిష్ఠునితోడ సచివులతోడ ♦ దనయులతోడ నాడశరథ్వరుని
వెరవారదోడ్కొని వేగరమ్మనిన ♦ నరిగిసూతుడుప్రీతి నమ్మహీపతికి
వినతుడై యిట్లను వేడ్కతోనన్ను ♦ జనకుండుపు త్తెంచె జనలోకనాథ
నీయుపాధ్యాయులు నీతనూభవులు ♦ నీయమాత్యులునీవు నేతేరవలయు
ననినసాదశరథుం డందఱితోడఁ ♦ జనిసుఖాసీనుఁడై జనకుతోనమై

పరఁగవసిష్ఠుండు పరమదేవతయు ♦ గురువునీయిక్ష్వాకు కులమునకెల్ల
సర్వజ్ఞుడగుటసి సంయమీశ్వరుడు ♦ సర్వకాలముఁకుఁ జాలుమాకనిన
నప్పుడుదశరథు నన్వయక్రమము ♦ జెప్పభావించి వసిష్ఠుఁడిట్లనియె
వరనాథవిను నిర్గుణబ్రహ్మమైన ♦ హరిసగుణైక లీలాకృతిఁదాల్చి
నిజలీలకై నాభి నీరజంబు ♦ నజునిగల్పింపంగ హరికజుఁడవె
భూమీశ్వబహ్మాకు బుట్టెమరీచి ♦ యామరీచికిబుట్టె నవనిగశ్యపుడు
వతనికర్కుఁడు సుతుఁడాజగదా ప్త ♦ మతికివైవస్వత మనువునఁదనుఁడు
వతనికినిక్ష్వాకు డనురాజరత్న ♦ మతనికిగుక్షీయా నాత్మసంభవుడు
కుక్షీయనూభానాథు నొడుకునికుక్షీ ♦ యుక్షరాత్ముడుబాణు డతనినందనుడు
వతనికినరణ్య డతనికిబృథుఁడు ♦ చతురమానసుడు త్రిశంకుడాతనికి
వతనికిదనయుండు నాహరిశ్చంద్రు ♦ డతనికిలోహితా స్యాఖ్యపుత్రుండు
అతనికిదుందుమా రావనీనాథు ♦ డతనికియువనాశ్వ డనునరేశ్వరుడు

—*: వసిష్ఠుఁడు యువనాశ్వుని వృత్తాంతముఁ దెల్పుట :*—

వతనికిఁబ్రియభార్య లతిరూపవతులు ♦ సతులిద్దఱకు బుత్ర సంతతిలేమి
నంతటనారాజు నఖిసన్మునుల ♦ సంతతికొఱకునై సరగరప్పించి
యామహాత్ములకును నర్ఘ్యపాద్యములు ♦
ప్రేమతోడగనిచ్చి ప్రియవాక్యములను
ఘనులారనన్నును గరుణించిమీరు ♦ దనయులనాకును దయసేయవలయు
ననివిన్నవించిన నారాజునకును ♦ ననువొందనమ్మును లపుషిట్టులనిరి
ఐంద్రయాగముసేయ మవశీశభక్తి ♦ సాంద్రంబుగా బుత్ర సంతతిగలుగు
నజన్నమునకిప్ప డఖిలవస్తువుల ♦ నను వొందదెప్పించె నాహరణంబునను
నైంద్రయాగంబను వామఖంబపుడు ♦
సాంద్రానుమోదులై సంయమీశ్వరులు
పుత్రలాభంబుకై పొలుపొందనంత ♦ చిత్రమయజ్ఞము దారుసేయగనండు
జలములుమంత్రించిజలకుంభములను ♦ నలరారనియతిచేసటువాచియుండ
ధరణీశుడారాత్రి దప్పితోనంత ♦ మఱపొందియాయజ్ఞ మందిరమందు
కలశంబులోనీళ్లు గ్రక్కున్రద్రావ ♦ జలహీనమగు కలశంబునుజూచి
యెవరుద్రావిరిజలఁ బెట్టుపోయెనను చు ♦ భవిమలాత్ములువారు భావనీతి
నరసియానృపతియేయానీరుద్రావ్ ♦ ఱొక్కిగిచోద్యంబద్దియిద్దివమాయ
యనిచూచుచుండంగనానృపాలకుడు ♦ ఘనమగుగర్భంబుకడువేగదాల్చె
గర్భమంతటబడికడుచోద్యమలర ♦ నర్భకుండుదయించె నారాజుచచ్చె
గడగుచుఋషులెల్లగడుదుఃఖమంది ♦ సడలనియమ్మంత్రసామర్థ్యములను

బనివడియువనాశ్వ్రబతికించిరంత ♦ నసుపమశుభమూ ర్తియైయుండినతడు
వరుసతోడుత చక్రవ ర్తిచిహ్నంబు ♦ లరుదారనుండెడి యాపుత్త్రజా
యితడేదుదీవులు నేలునటంచు ♦ చతురతఋషులెల్ల స తోషపడిరి
అలయువనాశ్వుండు నామానిజనుల ♦ కెలమితోధనరాసు లిచ్చినజనిరి
తల్లి యేలేని కతంబునబాలు ♦ డల్లననాకొని యటనేడ్చుచుండ
వరుసనాయి ద్రుండు వచ్చితానప్పు ♦ డరయంగనాశిశూ వాకలిదీరఁ
బెనుపొందగానోర బెన్నువేలువేగ ♦ నునిచిననమృతంబు నొయ్యన ద్రావ
సుధ్రగోలుటయుఁజేసి శుభయుతుఁపేరు ♦

బుధులతో మాంధాత భూమీశుఁడనుచు

నతనికినామధేయం బటుచేసి ♦ యతివేగమునబోయె నాబిడౌజుండు
అంతనామాంధాతయలపూర్ణచంద్రు ♦ నంతటిప్రభతోడనతిశయిల్లుచును
రూఢిగాయూవనా రూఢుడైయ ♦ గాఢశౌర్యస్ఫూ ర్తిగడు తేజరిల్లి
రావణాదులబహు రణములగెలిచి ♦ భూవలయంబెల్ల పొందుగానేలి
విష్ణునిభక్తుడై వెలసియాగములు ♦ జిష్ణుబలంబున జేయుచునుండె
నారాజునకు విమలాంగియన్నతికి ♦ భూరితేజోయుతు ల్పుత్రరత్నములు
నరయంగముచుకుందుడాసుసంధి యును ♦ దరుణులేబండ్రునుదగజనియింప
సుదతులప్రాయంబు సొరిదివచ్చినను ♦ ముదమునసౌభరి మునిపతికిచ్చి
నతివలకగ్రజుడగుముచుకుందుఁ ♦ డతివేడ్కహరిభక్తుడై యేగెదివికి
నాతనిసోదరుం డాసుసంధియును ♦ నాతతపుణ్యాత్ముడై భువినేలె
నతనికిధ్రువసంధి యనురాజుపుట్టె ♦ నతడుప్రసేన జిత్తనురాజుగనియె
జొరయప్రసేన జిత్తుకుభరతుండు ♦ నరయనాభరతున కసితుండుబుట్టె
నతడురాజ్యముసేయ నాతనిశత్రు ♦ లతులపరాక్రము లై నహైహయులు
దారుణాకారులు తాళజంఘులును ♦ నారంగసేనబిం దనువాడుగూడి
యతిఘోరయుద్ధంబు నతులతజేసి ♦ నతనినెయనిలోన హతుజేసిచనిరి
అంతనాతనిసతు లతిదుఃఖమంది ♦ మంత్రులరాజ్యంబు మరిదీర్పనునిచి
మేలివినుండిరి మెలతలిద్దఱును ♦ కాళిందియనుసతి గర్భమైయున్న
మేలోర్వలేక యామెలతలందొక తె ♦ చాలంగసవతి మచ్చరమునజేసి
గర్భిణియైయున్న కాళిందికపుడు ♦ గర్భంబుజెఱుప నొక్కతెవిచారించి
యౌర్వకవిషము ప్రయోగించెనంత ♦ నావిషమునగర్భ మటవీడిపడక
తావేగివేదన తల్లుడంబంది ♦ యావనితయు దుపా రాద్రికిజనుము
చ్యవనునిగాంచియా సంయమీంద్రునకు ♦ నవిరళభక్తితో నల్లనమ్రొక్కి
తనదువృత్తాంతంబు తగవిన్నవింప ♦ వినియునాపుత్త్రిని వెలవకుమనుచు

బొందారఁగరుణతో బూబోడినెత్తి ♦ కందువఁద్రుప్పిని కడగిలోఁజూచి
ప్రతిపత్తిదమనుండువరమధారిక్తుడు♦నతులతేజుండుమహోత్ముండు నగుచు
వరకీర్తివంతుండు వంశవర్ధనుడు ♦ పరమరూపంబున భాసిల్లుజగతి
బొగడొందగరముతో బుత్రుండనీకు♦నగుగాకగాలించి యనుచు దీవించె
వలగొనియమ్మునీశ్వరునకుమ్రొక్కి♦మెలమితోదనయింటికేగి యాయువతి
యతిమందంబుననున్న యాశుభాంగికిని ♦

సుతుడుదయించెను శుభముహూర్తమున
గరమొప్పబుత్రునిగాంచికాళింది♦గరముతో ముదమందెగడుసంభ్రమమున
నాతండ్రుశత్రుల నణచిరాజ్యంబు ♦ చేతోముదంబున జేయుచునుండ
సతతంబుదిలసిల్లె సగరుడ్ పేర ♦ నతనికిదనుజన్ము డసమంజసుండు
అతనికిసుతుడయ్యె నంశుమదాఖ్యు డతనిపుత్త్రుడు దిలీపావనీనాథు
డతనికున్నతపుణ్యుడగుభగీరథుడు♦సుతుడాతనికిగకుత్స్థుండనురాజు
నతనినూనుడురఘువనమహీపాలు ♦ డతనిపుత్త్రుడు పురుషాదకుండగుచు
గమనీయసితకీర్తి కల్మషపాదు ♦ డమరశంఖణుడయ్యె నతనికాతనికి
సుతుడుసుదర్శన శ్రోణీత లేశు ♦ డతనితనూజన్ము డగ్నివర్ణుండు
అతనికిబుతుపర్ణు డతనికిమరువు ♦ ఆతనికిశీఘ్రుగుం డతనికిమనువు
సుతుడయ్యెనంబరీషుండను రాజు♦సుతుడాతనికిజనస్తుత్యుండునహుషు
డతనికిసుతుడు యయాతియమేటి ♦ యతనికినాభాగు డాతనికజుడు
అతనికిదశరథు డనఘునీపుణ్య ♦ సుతుడయ్యెసభల నిస్తులమనోరథుడు
రాముడీదశరథ రాజతనూజు ♦ డేమనవర్ణింతు నింకనేనధిప [లము
యితనికినీకూతు నీగంటివీవు ♦ కృతకృత్యుడవు శుభాంకితమయ్యెగు
అనియిట్లురఘువంశ మభినుతిసేయ♦వినిశకానందుండు విమలమానసుడు
జనకానుమతిసభాసదులెల్లవినగ ♦ మునివసిష్ఠునిజూచిముదమొప్పలీకి
మునినాథమీచేతముదమారవింటి♦ననఘాత్మదశరథుననన్వయక్రమము
సన్నుతికెక్కనే జనకుననన్వయము ♦ చెన్నగుమీకేను జెప్పెదవినుడు

—*:శకానందుడు జనకుని వంశక్రమంబు దెల్పుట:*—

సద్విజపరమ హంసప్రతిపాద్యు ♦ డద్వితీయబ్రహ్మ మైనయచ్యుతుని
నాభిసరోజంబు ననుబ్రహ్మపుట్టె ♦ నాభూతనిర్మాత యగుధాతవలన
బుట్టెమరీచి యాపుణ్యవర్తనుని ♦ పట్టియెకశ్యప బ్రహ్మజనించె
నతనికిదినాథు డాత్మజుండయ్యె ♦ మతిమంతు డతనికి మనువుజన్మించె
నమ్మనువచ్యుత ధ్యానకాలమున ♦ దుమ్మగవైవస్వతుడుతుమ్మవలన
నిర్మలాచారుడు నీతికోవిదుడు ♦ ధర్మశీలుడు జగద్భరితమానితుడు

విమలమూ ర్తిత్రిలోక విశ్రుతకీ ర్తి ♦ నిమియనురాజు మానితతేజుఁడొప్పి
నతనిపుత్త్రుఁడుమిథి యతనికిజనకుఁ ♦ డతనికుదావసుం డమ్మహీజాని
తనయుఁడు నందివర్ధనుఁడునుకేతు ♦ డనువిభుఁడతనికి నమ్మహాత్మునకు
రాజర్షియగు దేవరాతుఁడెల్లెడలరాజిల్లెమరిబృహద్రథుఁడుదత్తుఁడు
నతనినందనుఁడుమహావిభుఁడతని ♦ సుతుడయ్యెసుధృతియాసుకృతికిధృష్టి
కేతుఁడాతనికురు కీ ర్తిహర్యశ్వుఁ ♦ డాతనికినిమరుం డామరునకును
సుకు ఁడుప్రతీంధకక్షోణీశుఁడతని ♦ సుతుఁడుకీ ర్తిరథుండుసుతుడావిభునకు
దేవమీఢు ఁడుతదీ యుఁడొవిబుధుఁ ♦ డావిబుధునిపుత్త్రుఁడామహీంధ్రునకు
గీ ర్తిరాతుఁడువానికినిమహారోముఁ ♦ డా ర్తిదూరుఁడువానికాస్వర్ణ రోముఁ
డాస్వర్ణ రోముండుహ్రస్వరోమాఖ్యు ♦ భాస్వరగుణశాలిఁబడసె నాతనికి
జనకభూపాల కుశధ్వజుల్వీరు ♦ జనియించిరిరువురు సౌజన్యధనులు [డు
జనకుఁడంతటమహీజనులఁబాలింప ♦ గనియొక్క నాఁడుసాంకాశ్య భూవిభు
ధన్యవిక్రముఁడు సుధన్వుఁడన్వాఁడు ♦ సై న్యసమేతుఁడై చనుదెంచివిధిల
సీతాసమేతఁబు శివునివిల్లడుగ ♦ దూతఁబు త్తెంచినఁ ద్రోపి చెడల
పైవచ్చిహరుని చాపఁబుసీతయును ♦ గావలెననిఘోరకలహంబుఁజేయ
జనకుండుసంగర స్థలివానిఁ గూల్చి ♦ తనతమ్ముఁబూన్చె నద్ధరణికి సనుచు
జనకుఁడాదిగవంశ జాతులందరికి ♦ జనకనామము ప్రశస్తముధాత్రిలోన
నిమివంశమునఁబుట్టు నృపతులందఱును ♦ సమధికయోగ విజ్ఞానసంపదల
చిరజీవులటుగాన జెచ్చెఱనీరి ♦ తరమునఁగొంచెమై తగునులెక్కకును
జనకునివంశంబు సద్వర్ణనంబు ♦ గొనియాడియాసీత గుణమున బొగడి
విశదప్రతాపుని విమలభాషణుని ♦ దశరథుఁగనుఁగొని దశరథాధీశ
సితనూజునిరాము నిత్యాభిరాము ♦ సీతతోడుకఁబెండ్లి చెలువొప్పఁజేసి
యలఘుకీర్తులఁబొందుమనుశతానందు ♦ పలుకులదశరథ పతియుత్సహించి
ఘనుడావసిష్ఠుని గాధినందనుని ♦ గనుగొనివారితోఁ గడువేడ్కఁబలికి
చారువిచారుసీ జనకభూవిభుని ♦ మీరడుగుండు సౌమిత్రికూర్మిని
బ్రకటగుణోత్తరుల్భరతశత్రుఘ్ను ♦ లకుఁగుశధ్వజనృపాలకునికుంతులను
అనవారుజనకున కత్తెఱంగెల్ల ♦ వినిపించియనుమతి వేవేగపడసి
జనకునిశాక్యము ల్సకలంబువేడ్క ♦ దనరారఁజెప్పిరా దశరథుతోడ
ననురాగముప్పొంగ నామఱునాఁడు ♦ ఘనశుభగ్రహదృష్టిగలుగఁటజేసి
పనివడియుత్తర ఫల్గునియందె ♦ జనకుండులగ్న నిశ్చయముసేయించి
ధపుమును దనయంతి పురముగై సేయఁ బరిచారకులవేగ పంపినవారు
రఁగకస్తూరికా కలితాంబూపూర ♦ గంధిలసకల మార్గధరాంగణంబు

చీనిచీనాంబర శ్రేణీవితాన ♦ నానామణీతోరణ ధ్వజాంచితము
ఫలభారక్రమ రంభా స్తంభపూగ ♦ కలితప్రతిద్వార కక్ష్యాంతరంబు
సాంకవలి ప్ర విస్తారవితర్ది ♦ కాంకితరంగ వల్ల్యాదిశోభితము [బు
మణిశాతకుంభ కుంభవితర్కి-తార్క- ♦ గణసౌధగోపురోత్కరశిరో [గం
దీపితమాణిక్య దీపసాంద్రాణి ♦ ధూపపుష్పకలాప ధూర్వహణంబు
నై పుర మెల్లెడ నలరఁగ సేసి ♦ నై పుణిమెఱిసి యంతఃపురంబంతఁ
గరమొప్పఁగ సేసి కల్యాణవేది ♦ విరచింపుఁడనశిల్ప వేదులంతయునున్
బచ్చతొడగతిపైఁ బసిడికంబములు ♦ మెచ్చుగానిల్పియా మీఁదనీలంపు
బోదెలుగురువిందముల దూలములును ♦ పాదుగానిడిదీరు పడజెక్కడంపు
గోమేధికంబుల కొణిగెలఁ బరివి ♦ గామల్చిపైవజ్ర గారయొసంగి
హాటక నిమయా యతకవాటములు ♦ వాటంబుగానాల్గు వాకిళ్ళమర్చి
అందులబంగరు హరువుచిత్తరువు ♦ లందంబుగాఁదీర్చి హరినీలగరుల
గమిగమిచిన పటికంపుసిఁగముల ♦ గమకమూసాపాన గతులేర్పఱించి
కలితలాసుజ్జక కాయమానములు ♦ కలువడంబులు డంబుగాఁజుట్టికట్టి
యాలోనసేకాండమాబలుపచ్చ ♦ మేలిపెండ్లియరుఁగుమృగనాభియలికి
ముత్తెంపునిగుల ముగ్గులేర్పఱిచి ♦ చిత్తజజనక లక్ష్మీవివాహంబు
గుజరాతికెంపుల గోడలిఖింపఁ ♦ బ్రజలకుఁగన్నుల పండువైయుండె
అంతవసిష్ఠ విశ్వామిత్రమునుల ♦ సంతతపుణ్యుల జనకుండుచూచి
మీరలయోధ్యకు మిథిలకుఁగర్త ♦ లేరూపముచితమా నిటమీఁదిపనులు

—*: దాశరథుల నలంకరించుట :*—

అదిసేయుమనుగాక యనవుడువారు ♦ చదురొప్పదశరథ జనపాలచంద్రు
కొడుకులనల్వుర గొమరొప్పనప్పు ♦ డెడతెగనగట్టియా యెల్లవాద్యముల
బాటలుపాడుచుఁ బరఁగనంగనలు ♦ తేటగానందఱు తెచ్చిపీఁటలను
గూర్చుండఁదలలంటి కుదురుగవార ♦ లేర్చినల్వులుపెట్టి యెంతయుబ్రీతి
స్నానముల్ సేయించి చక్కగానుదుట ♦ మాసవతిలకంబుమతిభూషణములు
చీనాంబరంబులు చెలువొప్పనిచ్చి ♦ నానావిధంబుల నలువుగఁబొంగి
దశరథుభార్యలు దశరథేశ్వరుఁడు ♦ విశదప్రతాపుండు వేడ్కనుప్పొంగి
సకలభూషణములు సరసతఁబెట్టిఁ ♦ యకలంకమతితోడ నంతటనుండి
యాయతశుభమైన యభ్యుదయంబు ♦ సేయింపనర్థితోఁ జేసెనవ్విభుడు
ఎక్కుడుసంతోష మెసగజిత్తమున ♦ నొక్కొక్కసుతునకభ్యుదయంబుకొఱకు
వెలయంగనన్నియువేదోక్తయుక్తి ♦ గలయంబదాఱులక్షలధేనువులను
గలధౌతఖురములుకనకశృఙ్గములుతలలొసఁచెలువొందు తామ్రపుచ్ఛములు

దొరయమిచ్చిన కాంస్యదోహళంబుల్ను ♦ వరుసవేష్టించినవరవస్త్రములన్ను
గలిగినవత్సలై కరమొప్పువాని ♦ లలిభూసురోత్తములకు భక్తినిచ్చి
మతియుననసంఖ్యమహిత హేమములు ♦ తఱుచుగానంతటదక్షిణలొసగి
భూదానవసుదానములు మొదలైన ♦ వేదోక్తదానము ల్వేర్వేఱనొసగి
తదవసరమున యుథాజిత్ప్రేమ ♦ తుదమీఱగా భరతుని మేనమామ
తనతండ్రికేకయ ధరణీశ్వరుండు ♦ మనుమనిభరతుని మైత్రిదోడ్తెర
దనునంపగానయోధ్యకువచ్చియచట ♦ దనయులపెండ్లికిదశరథేశ్వరుడు
జనకునివీటకి జనుటయెఱిగి ♦ యనుర క్తివేవేగయచటికేతెర
దశరథుండతనినాదరణబూజించి ♦ కుశలంబులెల్లబేర్కొనుచుండెనంత
మఱునాడుస్నాతకమహితకృత్యములు ♦ తతితోడగావించితమ్ములుదాను
రాముడత్తజి దశరథునొద్దనిలువ ♦ శ్రీమీఱనతనిగై సేయింపనృపుడు
నారామునొదలనమరెగిరీట ♦ మారోహణాద్రిశృంగాగ్రమోయనగ
బద్ధకంకణుడయ్యె భక్తులబ్రోవ ♦ సిద్ధమన్నట్లు దాల్చెనుగంకణము లం
ఎడమున్ను పుట్టినయిందుదీధితులు ♦ పొదలెనేడనహారములుచెన్నుమీఱె
దనకనకాంబరత్వము భూమిదెల్పె ♦ ననగనకాంబరం బలరారెగటిని
గట్టరావణునిచే గాసిల్లినట్టి ♦ యష్టదిక్పాలుర యశములిర్వంక
మూ క్తికచ్ఛలమున మనవులుదెల్పు ♦ యు క్తిమైజొక్కట్టు లొప్పెవీనులను
వదనశృంగార మీవైఖరినొప్ప ♦ బొదలినగస్తూరి బొట్టుచూపట్టె
బదపడిలక్ష్మణ భరతశత్రుఘ్ను ♦ లుదయార్క తేజులొండొరులువేర్వేఱ
గుండలకేయూర కోటీరహార ♦ మండనావళి సుకుమారదేహములు
గై సేయనందు దిక్పతులమధ్యమున ♦ వాసవుడనరామ వల్లభుండొప్ప
అంతనక్కడ జనకావనీనేత ♦ కాంతిమైనలువురు కన్యకామణుల
గై సేయసై రంధ్రికల బంపవారు ♦ శ్రీసురమణిపీఠిపై వారినునిచి
పేరటాండ్రొగిబాడు పెండ్లిపాటలకు ♦ శారికాకీరముల్ నందడిసేయ
గుంకుమకస్తూరి గోరోచనంబు ♦ సంకుమదంబు వాసనగదంబింప
నలుగురిలొక్కటనలుగులుపెట్టి ♦ కలమృదుధ్వనులగంకణములుమెఱయ
కురులసంపెగనూనె గూర్చియింపొంద ♦ మరిచందనంబుల నటకలుపెట్టి
ఘనసారసురభి నఖంపచాంబువుల ♦ జనకపుత్రికలకు జలకమ్ములీర్చి
జిలుగులదడియొత్తి చెంగావివన్నె ♦ చలువపావడలపై జాళువాగరిగె
కొంగులనొప్పదు కూలమల్లట్టి ♦ శృంగారములుగుప్ప జేసిరోయనగ
నొప్పగానొప్పగా గొవ్వలమర్చి ♦ విప్పగాజాజి క్రొవ్విరులందు దుతీమి
పచ్చకప్పురముతో బన్నీటితోడ ♦ పచ్చికస్తురి కలపముగూర్చియలది

బంగారుసరిగె గన్నడుకుట్టుపనుల ♦ కంగులఱయికలు కనుపట్లదొడిగి
చనుకట్లమీఁదఁబచ్చలబన్నరసములును దారహారంబులనుబొందుపఱిచి
ముద్దుమోమలకొక్క ముఱువుగాగోర ♦ దిద్దుమకస్తూరి తిలకముల్దీర్చి
చెక్కులమకరిక ల్చిత్రించిగొప్ప ♦ ముక్కఱల్ నాసాగ్రములఁగీలుకొల్పి
మగరాలతళుకుఁగమ్మలునుగట్టఁగ ♦ బొగడలుచుకుఁగెంపులబవిరెలును
బచ్చకడియము ల్పద్మరాగములు ♦ గ్రుచ్చినమొలనూళ్లు గోమేధికముల
యందియల్ మొదలైనహారభూషణము ♦ లన్దఁబుగాఁజేర్పనపుడుకన్యకలు
శారదపూర్ణిమా చంద్రునికళలో ♦ చారువసంత వాసనపుష్పలతలో
సానదీరినమంచి జాతిరత్నములో ♦ శ్రీనిండఁబట్టి నార్చినకుందనంపు
గమ్మలోకరిఁబులు గడిగినముత్తి ♦ యమ్మలోనెఱితావి నలరుగంధంపుఁ
గొమ్మలోయనఁబెండ్లి గూఁతులొప్పారి ♦ రమ్మక్కయనిసతులక్కజంబంద
వారిలోసీత లావణ్యవిఖ్యాత ♦ సారగుణవ్రాత జగదేకమాత
యాదిమలచ్మి దానైపుట్టఁగాన ♦ నాదేవి చెలువ మింతంతని తెలిసి
భూషింపశక్యమే భూషణంబు కు ♦ భూషణంబైయొప్పె భూదేవికిరణి
మెఱుసిరత్నాకర మేఖలయగుచు ♦ మరిగంభవతివసు మతియుఁదానగుచు
అంతవసిష్ఠ నంయమిలగ్నసమయ ♦ మంతయుజనకున కరసియేతెంచి
దశరథుతో సమస్తముదెల్పనతఁడు ♦ కుశికపుత్రవసిష్ఠ గురులతోఁగదలి
యమరేంద్రవిభవుడై యర్హాయానముల ♦

గొమరొప్పగైసేసి కొడుకులు నడువ
శృంగారములుసేసి చెలువలునడువ ♦ సంగడిఁగూలిచి రాజన్యులునడువఁ
గ్రంతలుగొనపుణ్య కాంతలునడువ ♦ నంతంతఁబొగడుచు పర్థులునడువ
గైసేసిహయమత్త గజములునడువఁ ♦ గైసేసిమంత్రి వర్గంబుతోనడువ
వేదనాదములతో విప్రులునడువ ♦ మోదంబుతోమని ముఖ్యులునడువ
నడచియజ్ఞనకుని నగరొప్పఁజొచ్చి ♦ పుడమిఱేడప్పుడు పుత్రులుదాను
వనజలోచనలు నివాళులొసంగ ♦ జనకుఁడెదురొక్కని సంభ్రమంబెసఁగ

—:* శ్రీ సీతారాముల పాణిగ్రహణము *:—

ఖచితతోరనవరత్న కల్యాణవేది ♦ నుచితపీఠంబున నున్నచోఁబ్రీతిఁ
దనపురోహితుఁనితోఁ దడయకజనకుఁ ♦ డనలుఁబ్రతిష్ఠించి హైమవేదికను
వేదోక్తగతిహోమ విధులాచరించి ♦ యాదేవకన్యక లననొప్పుతనదు
కన్యకామణుల నగణ్యలావణ్య ♦ మాన్యులనలువుర మైత్రిరావించి
జనకుండుమధుపర్క సమయంబుదీర్చి ♦ తనకూర్మిపుత్రి సౌదామినీగాత్రి
గాఢస్నిగ్ధజనఘనిఁ గమలాక్షిసీతఁ ♦ గోమలిదెర మఱుంగుగవేడ్క నిల్పి

రామాభిరాముఁడా రామచంద్రునకుఁ♦గామితసిద్ధి సంకల్పపూర్వముగ
శ్రీరామనాపుత్రి సీతసద్ధర్మ ♦ చారిణిఁగొనుమగ్ని సాక్షిగానన్నచు
దారవోసెను దేవతాపుష్పవృష్టి ♦ ధారతోదివ్య వాద్యధ్వనుల్మిన్నుఁ
బ్రమదంబుతోడదీపాలపల్లెములు ♦సమదయూనలుమహాసంభ్రమంబునను
దలఁబ్రాలుబంగరు తబుకులనునిచి ♦ కెలఁకులరమణులు కెరలుచుబట్ట
గుడముతోజిల్క ఱుఁగూర్చియిద్దఱుకు ♦ వడిశిరస్సులమీఁదవనొప్పనుంచి
రంతటసుముహూర్తమని తెరదీయఁ గాంతనెమ్మోముమున్నగొనియలరె
రామునికనుఁగవ రాకాసుధాంశు ♦ గోమునసలరెడుకుముదంబులనఁగ
భామచూపులునిల్పఁ బతిపాదయుగిళిఁ♦దామరపై తేటి తఁడంబపోలె
నింతిలావణ్యాబ్ధి కెదురెక్కుమీన ♦ సంతానమై రామచంద్రుచూపడరె
వరుదేహకాంతిప్రవాహమధ్యమునదరుణిచూపులుప్రభవశములైగ్రాలె
సతిచూపుఁబతిచూపు సరసతఁజూపు♦రతిరూపురతిమనో రమణుసిరూపు
నెలమినొండొరులు మేనెఱుఁగరాకుండ ♦ గళలంటచాకిన గతిగొంతసేపు
వెలసెనంతట రఘువీరకుంజరుఁడు ♦ చెలికేలుఁగొదమ్మి చెలువునబట్టి
యొండొరుల్పులకించియొక్కపీఠమున♦నుండిహోమముసేయుచున్దిరిప్రీతి
ఉరువయోధన్యనా యుర్మిళాశాక్ష్య♦గరముసంప్రీతి లక్ష్మణకుమారునకు
వలనొప్పనాకుశధ్వజకూతులందు♦నలినాయతాక్షిమాండవిభరతునకు
నత్రిజబింబ స్యయుగ్రశ్రుతకీర్తి ♦ శత్రుఘ్ననకునిచ్చె జనకుఁడుప్రీతి
నిగమోక్తవిధినిఁబాణిగ్రహణములు♦తగిలిరి వించిరా దశరథాత్మజులు
తలఁబ్రాలుపోసిరందఱులాజహోమ ♦ ములుదీర్చి కాంచిరిమునులదీవనలు
దివినుండిషోమించెదేవదుందుభులు♦భువినిఁడవర్షించెబువ్వవర్షములు
అప్పుడానందించి రఖిలదేవతలు ♦ నప్పుడానందించి రఖిలసన్మునులు
పాడిరిగంధర్వ పతులుత్సహించి ♦ యాడిరిసంప్రీతి సమరకన్యకలు
అపుడువసిష్ఠుఁడాయవనీశసుతుల♦నుపమింపవై వాహికోక్తమైనట్టి[ణము
హోమాగ్నిసాక్షిగునవారియుచితకృత్యములు♦నేమంబుతోనగ్ని నెఱిబడఁజేసి
యించిసప్తపది సేవలొనర్చి ♦ యాయతఁబుగదీఱ నలరుచునపుడు
కూర్చుండిరందఱుకుదురుగానందు♦నేర్చుచుమానులునెనఁగుభూసురులు
సరగుననందఱు సంతోషమెసఁగ ♦ పరఁగదీవనలిచ్చి పరమపావనుల
శుభలక్షణంబుగా సుందరీజనుల ♦ విభవసమృద్ధిగా విలసిల్లినప్పు
డాయతంబుగదీఱ నలరిమోదమున ♦ జేయించిమఱునాడు చెలగిసదస్సు
గావించిసంతోష కలితులైయపుడు♦దీవించిరందఱు దివ్యచిత్తముల
దెఱఁగొప్పగాబెడ్లిదినములునాల్గు ♦ నెఱయఁదెఱఁగుననిండియున్నటయ

అన్నిశోభనములు నన్ని తేజముల ♦ కన్నులపండువుగాఁ జూచిప్రీతి
దరణివంశాధీశు దశరథాధీశు ♦ శరధిసన్నిధిశీలు జనకభూపాలు
నెఱనొప్పదీవించి వేడ్క వారనుప ♦ నరిగెఁగౌశికుఁడుహిమాచలంబునకు
నప్పుడుమిథిలేశుఁడానందకేళి ♦ నుప్పొగిసజవిధ నొన్నతిమెఱసి
ధరణీశులకుజాల దద్దాజియుగము ♦ వరభూషణంబులు వస్త్రంబులొసగ
దమదేశములకును దగజనిరంత ♦ క్రమమునసత్కార్థి గణములకెల్ల
నపరిమితద్రవ్య మటయిచ్చిపనిచి ♦ నృపయగ్గమొప్పెను నెనరొప్పగాను
గరమొప్పబుద్ధులు గఱపికూఁతులకు ♦ వరరత్నభూషణా వళులువిచిత్ర
చిత్రాంబరములు దాసీజనంబులును ♦ నేత్రోత్సవంబుగా నెమ్మితోనొసగి
కరిరథహయభట గణభూషణాదు ♦ లరణంబుగా దనయల్లుఁడకిచ్చి
యావసిష్ఠాది సంయములకు దశర ♦ థావనీశునకు నసర్వ్యమాణిక్య
భూషణంబులొసంగి పూజ చివినయ ♦ భాషణంబులయుక్త పద్ధతినుపఁ
గొడుకులగోడండ్ర గొమరొప్పగొనుచు ♦ నడరితో దశరథక్ష్మాపతిగదలి
యడరియయోధ్యకునరుగుచోద్రోవ ♦ వడిబేర్చిప్రతిమూలవాయువుల్వీచె
దడయకద్దుగ్మిత్తము లనేకముల ♦ పొడచూపనప్పుడు భూపతికలగి
యేలొకోమునినాథయిబ్భంగిగడగి ♦ పొలనిశకుములొప్పడచూపదొడఁగె
ననవుడుదశరథు ననుకంపజూచి ♦ యనియెవసిష్ఠ సంయమినిచ్చియించి
యుర్వీశ మండఅనొకమహాభయము ♦ పర్వియూలోనసేపాయనోడకుము
యనుచుండవాయువులందందవిసరె ♦ గనుకనుపెద్దాళిగప్పెగప్పటయు
గరులుజోదులు దురంగములు రాహుతులు ♦

విరథులైరథులు నివ్వెఱపాటుంపడరి
సేనలునల్దెస లీక్షాకవడియె ♦ భానుమండలమున ప్రభవమాసెనంత
నిరువదియొక్క మాఱేచిరాజులను ♦ దరమిడిచ పిన ధన్యవిక్రముడు
క్రమ్మినజడలలో గాపున్నగంగ ♦ చెమ్మనానటును జెమటుబ్బుచుడ
ఘోరమైయుఁ డెకుకుత్తుకవిషము ♦ గ్రూరదైత్యులమీదగోపించియమిసి
పరమేశ్వరుఁడుపఁ ధూలక్షేత్రమున ♦ బెరిగిమండుచునున్న పెనుమంటబుచ్చి
తనరెండుకన్నులఁ దగబాచిపెట్టు ♦ గొనివచ్చుపగిదిఁ గనొఁకనలగెంపెఱగ
దెగిలోనమడెసు తీవ్రకోపాగ్ని ♦ యెగసిమైనుడిగొన్న యెటమంటలనగ
నెలసికెఁజాయల వెడజల్లుబడలు ♦ బలిసిజూటంబున భాసిల్లుచుండ
దమకించిభుజలత్రి శాఁబట్టియాడు ♦ విమలనాళముతోడి విరిదమ్మియనగ
బరశువుమాపునధరియించివచ్చు ♦ పరశురాముని జూచిభయమునలఁగి
రయమునదశరథరాజన్యులు ♦ భయనివారణమాత్రపరతంత్రులగుచు

—:* పరశురాముఁడు శ్రీరామునెదుర్కొని భంగపడుట *:—

ననఘులై యెదుఁగుగా నర్ఘ్యపాద్యములు♦
గొనిపోవవానిఁ గైకొనక రౌద్రమున
దశరథభూపాలు డర్పించిచూచి ♦ దశరథరాము ముందఱవచ్చినిలిచె
నిలిచినభార్గవుఁ నిజమూర్తిఁజూచి♦త యూచిమెచ్చి సద్భక్తితో మొక్కి
చక్కఁ జెప్పుటహస్తములొప్పమొగిచి♦యొక్కింతభయమునన్నుఁ బీడించి
నీవెంతమొక్కిన నిన్నుమన్నించి ♦ పోవనాతోబోరు భూపాలయనుడు
భూసురోత్తమకశ్యపుడు మొదలయిన♦భూసురోత్తములకుభువినెల్లనిచ్చి
యతిజితేంద్రియవృత్తి నడవులనుండ ♦ నతులతపోరాశి వగటనుజేసి
యొనరనీకెఱుగుట యుచితంబుగాన ♦ మునినాథయేనీకు మొక్కితిగాన
వెఱచిమొక్కుటగాదు వెఱవరిన్నున్నఁనుఱవకబోనాడుట యుచితమేనీకు
ననవుడుదాపసుండని నన్నుఁబలికి ♦ తనలోసహస్ర బాహార్జునుదొట్టి
యిరువదియొక్క మాఱుచిరాజులను ♦ తరిమిడిచంపితి ధరణిపైదొల్లి
నెరిదిలోదక ములు నెత్తుటనొసగ ♦ తెఱఁగొప్పఁబితృ దేవతలెల్ల
భూపాలశవముల బొందోఁదదివికి ♦ సోపానములుచేసి సొరిదిమైచనిరి
అట్టిభార్గవరాము ననఘునన్నెఱుఁగ ♦ కిట్టిలరాముఁడై యిలబుట్టితీవు
రాజన్నబొరిగొందు రామనామములను ♦ రాజులసైతునే రణభూమినేను
రాజకులుండవో రామునినిన్ను ♦ నాజిమన్నింతునే యదియునుగాక
కరమొప్పవిలువిద్య గడిమిమైనేను ♦ హరునితోదొల్లి యభ్యసంబుసేయ
నాడుకుమారుండు నాతోడదొడరి ♦ పోమిచెడియోడి పోయినజూచి
నాపెంపుమెచ్చిన నాగకంకణుని ♦ చాప బువిరిచిన సైతునేమరియు
అనిననారఘురాముడామజూచి ♦ యనియెనిశ్చలవృత్తినితిసమ్మదమున
నేనువినోదమై నెక్కిడితివియఁ ♦ గానదివిరిగెను గాకదానట్ల
నాతెగకేల పినాకివిల్లిచ్చు ♦ నాతతభుజసత్వ మట్టిదెనాకు
నెసగ యుద్ధము ందు నిక్ష్వాకుకులులు ♦
పసుల బ్రాహ్మణులజంప దలంపరెందు
నీవెన్నఁపలికిన నీఁ విచెల్లె ♦ నీవుబ్రాహ్మణుఁడవు నినుఁజంపనొల్ల
నిదెనాదుకంధర మిదెనీదుపరశు ♦ వదరకయుచిత కృత్యముసేయుమింక
ననవుడురఘురాము నలుకదీపింప ♦ గనుఁగొనిపలికె భార్గవరాముడడరి
భావింపనాకు నీపలుకులఁజూడ ♦ నీవుక్షత్రియుడవుఁ నేనుబ్రాహ్మణుఁడ
ననుగర్వమున్నది యటుచూడవలదు ♦ వినుతవిక్రమశక్తి వేడిజూపెదను
వఱలునజ్ఞనక భూవరునింటనీవు ♦ విరిచినవిల్లు నీవిల్లునుదొల్లి

యర్మిలినిండార నమరులువిశ్వ ♦ కర్మచేనొక్కట గావించిరెలమిఁ
బురములునిర్ధింపఁ బోయెడునాఁడు ♦ హరునకుఁదగనిచ్చిరందులోనొకటి
నావింటత్రిపురంబు లణచిరుద్రుండు ♦ దావీరగర్వ ముద్దారతుఁడగుచు
నసహాయమునఁనేను నసురత్రయంబు ♦వనుధపై గూల్చి తెవ్వరునాకునీడు
ననిపల్క-చక్రి బుద్ధాకృతిఁబూని ♦తునిమించెగాక రుద్రునికిశక్యంబె
యనియాడకాడకునమరులుమునులుసనకాదిహరిపార్శ్వచరులునుబలుక
వినిరుద్రగణములు వినుపింపశివుడు ♦ వినిరోషమునబోర విష్ణునిబిలువ
సురగరుడోరగ వరులెల్లఁగూడి ♦ సరసిజాసనుఁబేర్మి జనివిచారించి
హరిహరస త్త్వంబులరయుదమనుచు ♦మురవైరికపుడు కార్ముకరాజమిచ్చి
యిరువురకెంతయు నెరుఁసేయుటయు ♦

హరియురుద్రుఁడుబోరి ररుదుగానపుడు
నారాయణునితీవ నారాచఘోర ♦ ధారచేశివుని కోదండంబుసగము
విరిగిపేల్చె త్తిన వీక్షించిరపుడు ♦ హరిశక్తిఘనమని యమరులందఱును
ఇరువురమాన్పినా యీశుఁడవ్వేళ ♦ సురలచిత్తస్థితిఁ జూచియావిల్లు
రయముననాదేవ రాతునకిచ్చె ♦ జయధన్యుఁడాతండు జనకునకిచ్చె
వనజలోచనుఁడును వలనొప్పనిచ్చెఁ ♦ దనచేతిచాప మత్తరిరుచికునకు
జనుదన్నికిచ్చె నిశ్చలమతినతఁడు ♦ జమదగ్నినాకిచ్చె సదయుఁడైదీని
బెనఁకువనదితోల్లి పేరెత్తియుంటఁ ♦ గనిసీవువిఱిచితి గాకభూనాథ
ఆవిఁటితోడిదె నరయనాచేతి ♦ యావిల్లునిదెచూడు మినవంశతిలక
నెలకొనియీవిల్లు నీవెక్కు-వెట్టి ♦ తలకొనిబాణ సంధానంబుసేసి
కడిమిచూపకనిన్నుఁ గదలనీననినఁ ♦ దడయకరోషించి దశరథాత్మజుడు
కన్నులఘనవహ్ని కణములుదొరుగ ♦పన్నెరుంగనిజామదగ్నితోనయె
నిరుపమనిజశక్తి నీకుఁగల్గుటయుఁ ♦ దరమిడిరాజులఁ దరిమిచంపుటయు
నెఱుఁగుదుననన్ను నీవితరునిమాడ్కి- ♦ వెరవకఁబలికెదు వీరఁబుటిసి
వీవెఱుంగవునాదు నిజబాహుబలము ♦నీవెంతవాఁడవు నీచాపమెంత
తెమ్మనివిలుదీసి తెగువమోపెట్టి ♦ క్రమ్మఱనత్యుగ్ర కాండంబుదొడిఁగి
నీకాళ్లుచెఱవేసి నీగర్వముడిపి ♦ నీకోపమడఁచెద నేఁడన్నఁదలఁకి [పలికె
యురుసత్వగర్వంబు నుబ్బునుదూలి ♦ పరశురాముఁడురాము ప్రార్థించి
నేనుగశ్యపునకు నిలనిచ్చినాఁడఁ ♦ గానరాత్రులు నిల్వగానేరనిచట
ననుదినంబును మహేంద్రా చలంబునకు ♦

జనవరేనటుచేసి చరణముల్వాలయు
నాకాళ్ళనేయక గాపాలిపుణ్య ♦ లోకమార్గంబు లోకింపనేయు

నన్నురక్షింపుము నరనాథచంద్ర ♦ మన్నింపవేరామ మనుజలోకేశ
యనవుడురఘురాముఁడాజామదగ్ని ♦ ఘనపుణ్యలోకమార్గమునేసెనంత
జడురీతినిలుచున్నజమదగ్నిరాముఁ ♦ గడునగ్రగుడైయున్నకాకుత్స్థరాము
జూచుచునుండిరి సురసిద్ధసాధ్య ♦ ఖేచరులద్భుత క్రీడలఁదగిలి
వలనొప్పఁగాఁబుష్ప వర్షములుర్వరిసె ♦ నలినగర్భాదులు నానందమంది
పొగడిరిరాముని బొందుగాసురలు ♦ మిగులుతేజంబున మిన్ననుండి
యంతభార్గవరాముఁ డారాముఁజూచి ♦ యంతరంగంబున నతనిభావించి
యనఘునీసత్త్వమే నాత్మలోఁజూచి ♦ నినువివేకించితి నీవువిష్ణుఁడవు
కాకుత్స్థకులుగాన గదనంబునందు ♦ నీకునోడుటనాకు నింతగా దెందు
నాబలంబునునీవె నాయాత్మనీవె ♦ నాబంధువులునీవె నారామచంద్ర
నామాటలన్నియు నాత్మనుంపకయ ♦ రామరక్షింపవే రఘుకులాధీశ [ను
యనుచుబ్రస్తుతిసేసియానన్దమంది ♦ మనమునరఘురాముమహిమలెన్నుచు
వరుసశ్రీరాముని వలగొనిభక్తిఁ ♦ గరములుముకుళించి కరమునంప్రీతి
వినయవిధేయుఁడై విభునటుచూచి ♦ మనమునగృపవుట్టమఱియిట్టులనియె
సెలవిమ్మురాఘున శ్రీజానకీశ ♦ సెలవిమ్మునాకు నాతప్పులెన్నక నన్నుమన్నించి ♦ సీతతీరక్షించి యింపుగాఁబనుపు [ము
మనసునేఁమిచేసి మదివెల్లుఁగనుచుఁ ♦ గనుమాసినినుఁగూర్చికదలకతప
లొనరంగఁజేసిననొయ్యనమునులు ♦ మనములానందమగులైయందు
రనుచుఁబ్రస్తుతిఁజేసి యభినుతుల్ చేసి ♦ యనుపమప్రీతితో నప్పుడేకదలి
నిరుపమతరశక్తినీశక్తియనుచు ♦ నరిగెరాముఁడుమహేంద్రాచలంబునకు
బరశురామునివిల్లు ప్రార్థింపనొసగె ♦ వరుణుచేతికి రఘువర్యుఁడాఁగ్నెయ
మెయప్పుడువాయువులనుకూలఁతులనొప్పెను శ్వాసాంబులొదవెసేనలకు
నరుదరుదనిసుర లభినుతిసేయ ♦ వరజయశ్రీగూడి వచ్చిరాఘవుఁడు
తినతండ్రిదశరథ ధరణిపాలునకు ♦ ననఘువసిష్ఠున కతిభక్తిమొక్కి-
మొక్కినదీవించి మొగిఁగౌగిలించి ♦ యక్కునానందంద నొదలఁజేర్చి
పరమసమ్మదమునఁ బార్థివేశ్వరుఁడు ♦ సరసోక్తిఁబునర్జాతుండనైతి
గొమరొప్పనీవంటి కొడుకునుగనుట ♦ నమశేద్రబోలితి నవనిలోనిపుడు
పరమపావనుఁడైన పరశురాముండు ♦ పరమేశుపగిదిని బరఁగనిచ్చటికి
వచ్చుటనేఁగాంచివడలెల్ల వడఁక ♦ యిచ్చలోభయమందియిఁక వేదిత్రోవ
యనుచుభయంబున నాతనితోడ ♦ మనవిగాఁజెప్పిన మఱివినకున్న
బరవశత్వంబొంది పఁడకేరకయ ♦ పరమమైత్రికినేను బాల్పడియుంటి
వతనిగెల్చుటయె నాకాశ్చర్యమయ్యె ♦ నతులితవైభవం బందితినేను

బాసెనుభయమెల్లఁ బ్రొద్దిసీచేత ♦ వాసికెక్కి-లినిల మైథ్యవంబబ్బె
ననుచు రాముని-జాల నభినుతిచేసి ♦ మునివసిష్ఠాదుల ముదమునఁగూడి
పరమసమ్మదమునఁ బలములుదాను ♦ నరిగెనయోధ్యకు నవనివల్లభుఁడు

—:* దశరథుఁడు పుత్రులం దోడ్కొని అయోధ్యకేగుట *:—

పుణ్యచిహ్నములతో బుణ్యులతోడ ♦
బుణ్యమంగళ తూర్యములు ప్రమోయనరిగి
తానునుగొడుకులు దశరథాధీశుఁ ♦ డానందమున నయోధ్యాపురిఁజొచ్చి
రాజితాలంకార రమణఁజేపట్టు♦రాజమార్గంబున రారాజముఖులు [చు
సఖులుదారును గేళిసౌధంబులెక్కి ♦సుఖితరాకృతులరాసుతులగన్గొను
సేసలుచల్ల నాశీర్వాదమెల్ల ♦ భూసురులొసఁగ విస్ఫురణఁబొసఁగ
నగణితశృంగార మైయొప్పుదనరు ♦ నగరుప్రవేశించె నరనాథుఁడంతఁ
గౌసల్యకేక ము క్ష్మాపాలపుత్రి ♦ యాసుమిత్రా దేవి యాదిగాఁగలుగు
నంతఃపురాంగన లందఱునప్పు ♦ డాతతయుఁబ్రీతితో నెదురుగావచ్చి
చేరివారలమీఁద సేసలుచల్లి ♦ నీరాజనంబులు నెఱినిచ్చిరంతఁ
గొడుకులందఱుప్రొక్కి-గోడండ్రుప్రొక్కి-♦గడుప్రీతిదీపించికౌగిటఁజేర్చి
సీతాదికాంతల చెలువంపుబుద్ధి ♦ చాతురికన్నుల చల్లగాఁజూచి
తనరారుమండిరి దశరథుండపుడు ♦ తనయులు నలుగురు తనుభజియింప
నాల్గుచేతులనొప్పు నలినాక్షుఁడనఁగ♦నాల్గుకొమ్ములుగల నాకేభమనఁగ
సకలజనానంద చతురుఁడై రాజ్య ♦ మకలంకరక్షకుఁడై యేలుచుండి
యొకనాడుదశరథుం డుచితమెఱింగి ♦ ప్రకటితశుభరతు భరతునీక్షించి
భునుఁడుమీమామ కేకయరాజుదోడు♦కొనిపోదునిన్ననికోరియున్నాఁడు
గానశత్రుఘ్నుతోఁగదలిమీమామ♦తోనేగియతసంతోషఁబు నెఱపు
తాతకునవ్వకుఁ దగమేనమామ ♦ తాతతభక్తితో ననిశంబుప్రొక్కి-
సురలకాదలఁచి భూసురులకువత్స ♦ పరమప్రియంబునఁ బరిచర్యసేయు
వారలచేత వారణగ్రంథ ♦ నారోహణములు శస్త్రాస్త్రవిద్యలును
నెఱివేదశాస్త్రములీతిశాస్త్రములు ♦ సురుకళావిద్యలు నొగినభ్యసింపు
మేకక్షణంబును నెడపకనియతిఁ ♦ జేకొనినీమేలు చెప్పిపుత్తెమ్మొ
అనవుడుఁదల్లుల కవనిపాలునకు ♦ వినతుఁడైరఘురామ విభునకుప్రొక్కి-
తానుశత్రుఘ్నుండుదన మేనమామ తోనయిమ్మొలభరతుడుపుణ్యరతుడు
రాజగృహంబున రమణీయమైన ♦ రాజధానికినేగి రఘుకులవీరకులు
తాతకుఁదమరాక దగనెరిఁగింప ♦ ప్రీతిమీఁబుచ్చు నాపృథ్వీవరుండు
పట్టణంబునదీర్చు వడతోరణములు ♦ గట్టించిబహుపతాకలుకల్పడములు

కలయంగనెత్తించి గంధోదకములు ♦
పొలుపొందజల్లించి పుష్పధూపములు
కరమొప్పరాజమార్గమునవాసింప♦బరిచారకులఁబంచి బలయుతులగుచు
వినతలునిజమంత్రి వర్గంబుతోడ ♦ జనుదేరనెంతయు సలక్షణంబెసఁగ
వరుసనానానీత వాద్యనృత్యములు ♦ పరమశుభాచార భంగులనడుపఁ
బ్రీతినెమరొక్కని ప్రియమొప్పవంది ♦ సూతమాగధజనస్తుతులోలిజెలఁగ
మనమలకోర్కినిమహిమతోవచ్చెబనిగొన్నభక్తితోభరతుండునంతఁ
దమతాతమొదలుగా దగినపెద్దలకు ♦ క్రమముదప్పకనమస్కారముల్చేసి
పొలుపొందవారిచే బూజితుండగుచు ♦ దళుకొత్తవేదుకదాతతో ననియె
నార్యకనాకు విద్యాభ్యాసమింక ♦ గార్యమాచార్యులై ఘనులైనవారి
కప్పగంపుడునన్ను ననిననారాజు ♦ చెప్పినవారిచే శిక్షితుండగుచు
నమరవిద్యాభ్యాస మంతయుజేసి ♦ విమలైకమతినొక విప్రునిచేతఁ
దమతండ్రియగుచున్న దశరథేశునకు♦సముచితస్థితిమీఱు సకలవిద్యలును
జెలువంబుగా నభ్యసించితివింక♦దలపుపుట్టెడుమాకు దమజూడవలయు
ననిచెప్పుటున నయోధ్యా పురంబునకుఁ ♦

జనుదెంచి యతఁడునా జననాయకునకు
రాజపత్నులకు నారామలక్ష్మణుల ♦ కోజనెంతయుఁజెప్ప నుల్లంబులర
నంతశ్రీరాముండుయౌవరాజ్యమున♦నెంతయుజతురుడై యెల్లవారలకు
ప్రాకటంబుగనొండు బాధలేకుండ ♦ నేకప్రబుద్ధిగా నిటవండ్రిఁగొలిచి
ధారుణీప్రజలకు దయయొప్పఁజేసి ♦ వీరువారనకతి విశ్రుతకీర్తి
సముచితుండైధర్మచరితంబుబూని♦యమరేంద్రవిభవుండై యారామవిభుడు
సీతయుఁదానును జెలువొప్పఁగూడి ♦ సూతనరతిసుఖార్ణోరాశిదేలి
చంద్రశాలలనేలి సౌధవీధికలఁ ♦ జంద్రకాంతాతి విశాలవేదిక
గాజుటోవరుల బగడుపడకండ్ల ♦ జాజిపూఁబాన్పుల జంపకక్రముక
నారికేళరసాల నారంగరంగ ♦ నారామములఁ గృతకాద్రిసానువులఁ
గొలఁకులకెలఁకులఁ గుంజపుంజములఁ♦జలువచప్పరము లైకతస్థలులఁ
జాతురిమెలఁగుచు సకలభోగముల ♦ నాతతసౌఖ్యంబు లందుచునుండె
ననియాంధ్రభాషాపాధీశవిభుడు ♦ వినుతవాక్యాగమవిమలమానసుడు
పాలితాచారుడ పారధీశరధి ♦ భూలోకనిధిగోన బుద్ధిభూవిభుఁడు
దమతండ్రివిత్థల ధరణీశుపేర ♦ గమనీయగుణధైర్య కనకాద్రిపేర
నలఘునిశ్చలవయో యతబుద్ధిపేర ♦ లలితనిర్మలగుణా లంకారుపేర
నాచంద్రతారార్కమైయొప్పమిగిలి♦భూచక్రముననతిపూజ్యమైయొప్ప

నవమానలలితశబ్దార్థసంగతుల ♦ రసికమై చెలువొందు రామాయణంబు
పరఁగనల కార భావనల్నిండ ♦ గరమర్థినీబాల కాండంబుఁజెప్పి
నారూఢినాశ్లేయమై యాదికావ్య ♦ మైరసికానందమై యల్లనాఁడు
నివ్వసుమతినొప్ప నీపుణ్యచరిత ♦ మెవ్వరుచదివిన నెవ్వరువినిన
సామాదిబహువేద చయధామరామ ♦ నామచింతామణినవ్యభోగములు
పరహితాచారమల్ప్రభుచారములుపరిపూర్ణశక్తులుప్రకటరాజ్యములు
విర్మలకీర్తులు నిత్యసౌఖ్యములు ♦ ధర్మైకనిష్ఠలు దానాభిరతులు [ములు
నాయురారోగ్యంబు లైశ్వర్యములును ♦ బాయనిశుభములు పాపఁడైయు
వరపుత్రసిద్ధియు వైరినాశనము ♦ సరినొప్పధనధాన్య చయసమృద్ధియును
నేవిఘ్నములులేక యిండ్లలోనధిక ♦ లావణ్యమతులైనలలనఁ బొందు [యు
కొడుకులతోనెపుడు గూడియుండుటయు ♦ నెడగాగనాపదలెల్ల బాయుట
సమ్మదంబున బంధు జనులగూడుటయు ♦

నిమ్నులగామ్యంబు లెడపకుండుటయు
సతతంబుదేవతా సంతర్పణంబు ♦ పితృగణతృప్తియు బెంపారుచుండు
వ్రాసినవారికి వరశుభోన్నతులు ♦ వాసవభోగాది వాసుఁడీయు
నెందాఁకకులగిరు లెందాఁకజలధి ♦ యెందాఁకరవిచంద్రు లెందాఁకదిశలు
ఎందాఁకవేదంబు లెందాఁకధరణి ♦ యెందాఁకభువనంబు లీపుదీపించు
నందాఁకయీకథ యఖిలానంద ♦ సందోహదోహళా చారమైపరఁగు,

బాలకాండము సమాప్తము

శ్రీ రంగనాథ రామాయణము

అయోధ్యాకాండ ప్రారంభము

—:(*):—

శ్రీలీలదశరథో ర్వీశ లుఁడవనిఁ ♦ బాలించుచుండి చొప్పడనొకనాడు
సుతులసల్వారలోనశుభతరమూర్తి ♦ యతులయశోనిధియగుచున్న వాని
ననుదినంబును వేదలగువారినెల్ల ♦ మనమునమందమంద మన్నించువాని

హితబుద్ధియగువాని నెల్లభూతముల ♦ హితమునగరుణ నన్వేషించువానీ
బోలజతుర్విధ పురుషార్థగతుల ♦ నోలిచి త్తఁబున నూహించువాని
ననిశంబుసఁతుష్టుఁడైయుండువాని ♦ గొనియాడదగిన సద్గుణములవాని
దప్పనికోపంబు దగుప్రసాదంబు ♦ నొప్పగుప్రభుశ క్తి నొనరెడువాని
గజహయాగోహణ క్షముడగువాని ♦ నిజకులక్ష్మీ సమున్నితుఁడగువాని
వెరవరియగువాని విహితకార్యంబు ♦ నరయన నాలస్యుఁడై చేయువాని
మానసనిరోషంబు మదిలేనివాని ♦ మానుగాభృత్యుల మన్నించువాని
నతిరథుడగువాని నవసూయచృత్తి ♦ బ్రబిదినంబునబుద్ధి బాటించువానిఁ
గరుణాసముద్రుఁడై కడుమించువాని ♦ బరులగుణంబులు పాటించువాని
బుద్ధిబృహస్పతిఁ బురణించువాని ♦ నిద్ధతేజంబున నినుఁబోలువాని
నమితప్రజానంద మలరించువాని ♦

కుముదబాంధవుభంగిఁ గొమరొందువాని
వెలయుషనుర్వేదవేదశాస్త్రములు ♦ వలయువిద్యలయందువలనొప్పువాని
న్యాయమార్గంబున నర్థార్జనంబు ♦ పాయకసేయు నేర్పుఁగీయగువాని
సైరణధరతోడ సరిపచ్చువాని ♦ భూరిగుణంబులఁ బొలుపొందువాని
శ్రీరాము పట్టాభిషేకంబుచేసి ♦ ధారణిఁబాలింపఁ దలపోసియంతఁ
దలలోన్నకడకతోదశరథేశ్వరుడు ♦ కొలువుకూటమునకుఁగొమరొప్పవచ్చి

{ దశరథుడు వసిష్ఠాదులతో రామునకుఁ
బట్టముఁగట్ట నాలోచించుట }

యందువసిష్ఠాదులగుమహామునులు ♦ నందుసుమంత్రాదులగుమంత్రివరులు
చేరువనృపతులుజెలులుఁజుట్టములు ♦ పౌరవర్యులుజానపదులునాశ్రితులు
సారవివేకులు సామంతనృపులు ♦ ధీరులురాజనీతిజ్ఞులుమొదలు
వారలరావించి వారిదనినద ♦ చారుగంభీర సుస్వరమునబలికె
మాపెద్దలిక్ష్వాకు మనుజేశమాఖ్య ♦ లీపృథివీశుల మేలిరింపెనఁగ
వారలరీతిన వారితనీతి ♦ సీరాజ్యమంతయు నేనోపనట్లు
నిజకులాగతధర్మ నిరతుండవగుచు ♦ బ్రజలనేలితిని మీప్రాపునఁజేసి
యిదియంతయునుమీర లెఱిఁగినయదియ ♦

విదితంబుగానింక వినఁదొక్కమాట
నతివదివేలేఁడు లవనిఁబాలించి ♦ నెఱసితచ్ఛత్రంబు నీడనేయుండి
మునిసితిభూభార మునకంపెఘనత ♦ బొదలుజరాభార మునదాల్చుకతన
నామేనువికసిత నలినమండంబు ♦ కౌముదితోఁబోరి గర్వంబుదక్కిఁ
గావునానారాము గల్యాణరాము ♦ దేవతాహితకాము ధీగుణస్తోము

నీందీవరశ్యాము నిశకోటిధాము ♦ సౌందర్యజితకాము జగదభిరాముఁ
బ్రజలఁబాలింపఁగ బట్ట బుగట్టి ♦ సుజనుల గొనియాడ సుఖకరంబైన
యూరటగోరుచు నన్నాఁడమీకు ♦ నీరీతిసమ్మతియే యంచుఁబలుక
ఘనగర్జితంబులా కర్ణించియలరు ♦ వనమయూరములన వారుత్సహించి
మొగిగలకలశబ్దముఖరితస్వాన్తు♦లగుచుభూసురముఖ్యులగుభూమిప్రజలు
దమలోనదాము మంతనమాడికూడి♦కమలాప్తులునకు ర్కొంతెతననిరి
మీరానతిచ్చిన మేలిమిమాట ♦ వారువీరనకెల్ల వారికిహితము
హృదయరంజకము సభీష్టదంబయ్యె ♦ నదిగాకసకల జనానందకరము
రాజనీతిజ్ఞనిర్మల ధర్మనిపుణుఁ ♦ డేజోజగద్బంధు దీనైకసింధు
సత్యసంధున్ను బ్రభాంతిసాధున్ను ♦ నిత్యవిచార్చనా నిరతుసచ్చరితు
నీతియు భీతియు నేర్పునునోర్పు ♦ ఖ్యాతియుభూతియు గాంతియుదాంతి
శాంతియుమొదలగు సద్గుణావళుల ♦ నెంతయునీకన్న నెక్కుడైయున్న
రామునిలోకాభి రామునినీవు ♦ భూమికిరాజుగా బూన్చుటతగదె
తైలోక్యమై నాతండేలజాలు ♦ నీలోకమేలుట యొతమాత్రంబు
నీసుతాగ్రణిరాజ్య మిరుతుడొనేని ♦ భూపతిచేసిన పుణ్యంబుగాదె
కావుననబట్టంబు గట్టుమీవతని ♦ కేవేళ మేమును నిదియొకోరుదుము
అనుచుబద్ధాంజలు లైవిన్నవింప ♦ నితనమదిలోన వేడ్కరెట్టింప
భూమీశుడప్పు డుప్పొంగివసిష్ఠ ♦ వాసుదేవులఁజూచి వనొప్పఁబలికె
నీమధుమాస మభీష్టదంబగుట ♦ రామునిసకల సాంబ్రాజ్యలక్ష్మికిని
రాజుజేయుటము తద్ద్రవ్యవస్తువులు ♦ మోచించి తెప్పింపుడుచిత్తవిఖరిని
ననిపల్క వారునయ్యభిషేక యోగ్య♦ఘనవస్తువులుసూర్పగాఁ బంచిరంత
తొ్మ్మవల్లభుండు సుమంత్రాదిమంత్రి ♦ కోవిదులనుబంధు కోటివేర్వేఱు
రావించిచెప్ప వారలుసమ్మతించి ♦ వేవేగరఘురామ విభునిరప్పించి
తనచూపులనుసుధాధారలుదొరుగ♦జననాథుడారామచంద్రుతోననియె
బెనుపొందకడిమిమై బెద్దకాలంబు♦జనులెల్లబొగడ రాజ్యముచేసి యేను
దానమల్ధర్మముల్ తనరుయాగములు♦నూనిననిష్ఠతోనొగిబెక్కుచేసి
కడపటసీయట్టి కల్యాణశీలుఁ ♦ గొడుకుగాఁబడసితిఁ గోర్కిరెట్టింప
నేనింకభూభార మిటమోయఁజాల ♦ గాననిబట్టంబు గట్టెదబ్రీతి
చెలువార పట్టాభిషేకంబు సేయ ♦ లలితపుణ్యోదయ లగ్నమెల్లుండి
యొనరసీసతయునీవు నుపవాసముండు♦దినసినభక్తితో నెల్లసంప్రీతి [యె
ననిపల్కుటయురాముడవనీశుజూచి ♦ వినయంబుదైర్యంబు వెలయ నిట్లని
జననాథనాకు నీచరణపద్మములు ♦ గొనకొన్నభక్తితో గొలుచుటకంటె

గడచినరాజ్యంబు గలదెలోకముల ♦
నుడుగుమీపలుకుల యోగ్యంబులనుడు
ననఘుచారిత్రుండ నతిసత్త్వధనుఁడ ♦ వినకులరత్నంబ వీవుండవింకఁ
దగువారలెవ్వరు ధరణిపాలనము ♦ దగిలికావింపుము త్రైలోక్యవీర
యనిపల్కుటయురాము డప్పలికాకనుచు ♦దననగరికిబోయె దదనంతరంబ
పౌరులరాజుల బంధులనెల్ల ♦ వారలవీడ్కొని వనజాప్తకులుడు
అంతఃపురంబున కరిగిశ్రీరాము ♦ చెంతనున్న సుమంత్రుచేబిలిపించి
తనసమీపమునసాతనయుగూర్చున్న ♦బనిచియానంద బాష్పములుప్పతిల్ల
మనమలరగజూడమహిపునకప్డు ♦ మనమునదిక్కులొత్తమతీయశుభములు
కనుపట్టినంతట గడుభయమంది ♦ తఁపుత్త్రికునిజూచి తద్దయుబలికె
నాపాలిభాగ్యంబ నానిధానంబ ♦ నాపుణ్యసారంబ నాతపఃఫలమ
నాపుత్రరత్నంబ నాకలలందు ♦ దీపించెనశుభవర్ధితనిమిత్తములు [స్త్రై
ఘనదుర్నిమిత్తములునుల్కాపాతములును ♦గనుగొంటిమనసువైకల్యంబునొ
గావునఋష్యశృంగయాగము నీకులెస్స ♦ నీవుపట్టముబూన నిండునాకోర్కి.
యాలస్యమేలనీ యభ్యుదయమున ♦ కీలోకమంతయు నెపుడుగాంక్షించు
ననవినిదశరథునాసతియియ్య ♦కొనిత్రెమొక్కితఁడ్రివీడ్కొనిరామువిభుడు
తనతల్లికిని సుమిత్రకునట్టివార్త ♦ జనకనందనకు లక్ష్మణకుజెప్పి
వారలసంతోషవార్ధిదేలించి ♦ యారామనిభుడు శీతాంశునన్నిభుడు
తననగరికివచ్చెదానుసీతయును ♦ ఘనమైనహృదయవికాసంబుగొంద
నంతవసిష్ఠుతోనని యెభూవిభుడు ♦ సంతోషమెసగంగజనిరామవిభుని [న
మునినాథయుపవాసమునకుసంకల్ప ♦ మొనరింపజేయుముయుక్తమార్గము
ననవుడుబ్రహ్మరథారూఢుడగుచు ♦ జనివసిష్ఠుడు రామచంద్రునికడకు
దనశిష్యునొక్కని తడయకపనిపి ♦ తనరాకమున్నుగా దగనెఱిగించి
యమ్మాడువాకిండ్ల యందాకబోవ ♦ నిమ్మలరాఘవుం డెదురేగుదెంచి
యవతీర్ణరథునికి నతిభక్తిమొక్కి ♦ నవినయంబుగ సంతసంబుననపుడు
లోనికిదెచ్చియా లోకవంద్యునకు ♦ మానుగసత్కృతుల్ మనసారజేయ
పుణ్యాహవాచనంబులునుపవాస ♦ పుణ్యసంకల్పంబు పొసగజేయించి
వెలయరాముడు పదివేలదేనువుల ♦ నెలమిదక్షిణగాగ నిచ్చివగొనుచు
నచ్చివసిష్ఠుఁడు వసుమతీపతికి ♦ నచ్చుగాఁజెప్పి గృహంబునకరుగ
నంతఃపురంబున కరిగెభూవిభుడు ♦ నంతనక్కడరాముఁ డానందమంద
స్నానకితోఁగృత స్నానుఁడై విష్ణు ♦ మానుగాఁగూర్చి హోమంబుగావించి
యూహావిశేషంబునమరబ్రాసించి ♦యూహావిష్ణుధ్యానమొనరజేయుచును

విశదనిశ్చయబుద్ధి విష్ణుతేజమున ♦ గుశధ్వజుపైఁబొల్చి కులగురుండైన
యావసిష్ఠుఁడుచెప్పి నట్టిచందమున ♦ ధీవరిష్ఠుఁడు రామ దేవుండుష్ణ
నుపవాసముండె నయోధ్యలోనంత ♦ విపులసమ్మదమున విలసిల్లువారు
కొలఁదిమిత్యముల ప్రొద్దులు వెట్టువారు ♦

చెలువార గృహములఁ జిత్రించువారు
కలయఁగస్తూరి రేఖలుదీర్చువారు ♦ నలిమూఁటి మణితోరణము లెత్తువారు
విరులచప్పరములు రచించువారు ♦ పురవీథిఁ గేతనంబుల నిల్పువారు
కలవడంబులు మేలుగాఁగట్టువారు ♦ కలిమినొండొరులర్థి గైసేయువారు
పభిపేకసుముహూర్తమలరించువారు ♦ విభుఁడైన దశరథువినుతించువారు
నిలువేల్పులకుబూజ లిచ్చెడువారు ♦ కలకొద్దిదానముల్ గావించువారు
పురరాజవీథి గుంపులుగూడువారు ♦ సరసకథాగోష్ఠి సలిపెడువారు
రాముఁడేరాజుగా ప్రార్థించువారు ♦ రామునిగొలువ సంభ్రమపడువారు
రామకీర్తనముల రాజిల్లువారు ♦ నై మహోత్సవకోటు లటుచేయుచుండ
నప్పుడుమందర యనుకైకదాసి ♦ తప్పకదనమేఁ దానెక్కిచూచి
యిదియేమి చందమో యీపురలక్ష్మి ♦

పొదలుచున్నది మహోద్భుతవైభవములఁ

—*: మందర కైకకు దురోక్తులు బోధించుట :*—

బొరులఁదఱుమును నపారశృంగార ♦ చారుశరీరులై యంతసించెదరు
కౌసల్యనగరిలోఁ గలకాంతలెల్లఁ ♦ గైసేసియున్నారు కడువేడ్కతోడ
నేలొకోకౌసల్య యెదనుబ్బియుబ్బి ♦ వేలసఁఖ్యధనంబు వెచ్చపెట్టెడిని
ననుచుబ్రమోదాదియగురాముదాది ♦ కనుఁగొనియడిగియక్కామినివలన
రాముఁబట్టముగట్టి రాజుగావించు ♦ నామహోత్సవకోటులని నిశ్చయించి
పనివడిరాముఁడు బాల్యంబునఁదు ♦ దనకాలువిఱిచిన తప్పుసాధింప
నిదినాకుతఱియని యిచ్చఁజింతించి ♦ యదివచ్చికైకతో నంతయుఁజెప్ప
వచ్చితత్కేళీనివాసంబుఁజొచ్చి ♦ మచ్చికనుయ్యెల మంచంబుమీఁదఁ
బ్రవిమలమృదులతల్పంబుపైవేడ్కఁ ♦ బవళించియున్నయప్పద్మాక్షిఁజూచి
లెమ్మిలెమ్మోభామలీలాభిరామ ♦ యిమ్మెయుంగవుకార్య మేమియుననుచు
గొనరెట్టఁబట్టి ప్రాకొనలేవనొత్తి ♦ తనసేర్పుమాటలఁ దరుణికిట్లనియె
ననుధాధిపతినాకువలచునాభాగ్య ♦ మనమానమని చెప్పటదిబొంకులయ్యె
నదియెట్టులనుపెద్ద యాలికివెజుచి ♦ మదిరాక్షినినువేడ మఱిమోసపుచ్చి
భరతునినొకవంకఁ బరభూమిఁబంచి ♦ పరికింపరఘురాముఁ బట్టంబుగట్ట
దలఁచుచున్నాఁడు దశరథేశ్వరుఁడు ♦ నెలఁతయిట్టిదియైన నీకేటిబ్రతుకు

రాజులమది నమ్మరాదు నీకేల ♦ వేజాడలను విజ్ఞ వీగెదో బాల
యిట్టిమోహవిదూరు నిట్టివంచకుని ♦ నిట్టిబూమెలవాని నెందునేగాన
మగఁడెయాతఁడుమైత్రి మానినయట్టి♦పగవాఁడుగాకయీ పట్టులసీకు
సవతికుమారుని జగతియంతటికి ♦ ధవునిగాఁజేసిన ధవళాయతాక్షి
నీకుమారునకును నీకునునాకు ♦ శోకమబ్బుటకాక సుఖమేలకలుగు
నీకరణంబుగా నీతండ్రియనుపఁ ♦ జేకొన్నప్రేమ వచ్చినదానవేను
నీలెస్సనాలెస్స నీకైన లేమి ♦ నా లేమిగాన నానాపథంబులను
హితవుఁజెప్పితినీకు నిందునిభాస్య ♦ మతినీదుపుత్రుండు మనుటపలంపు
మనుటవేడుకఁబూని యాకైకదాని ♦ వినుతించికొఁగిట వేగంబచేర్చి
శ్రీరాముపట్టాభిషేకోత్సవంబు ♦ చేరినాకెఱిఁగించి చెవులకువింను
చేసితివేమందుఁ జెలుపనీపొందు ♦ వాసిగాఫలియించె వక్రోక్తులుడుగు
భరతునకంటెనా భరితాగ్రజుండు ♦ తిరమైనభక్తి విధేయుండునాకు
నీమేలువార్తకు నేనుమెచ్చితిని ♦ భామరోయనుచు నేర్పడఁగొంతసొమ్ము
ఘనతరనవరత్న ఖచితమైయొప్పు ♦ తనచేతికడియంబు దానికివేగ
కొమ్మకొమ్మనియొసగుటయునాసొమ్ము ♦లమ్మాయలాడియల్లట్లుపాఱివైచి
పాపంబుహృదయ తాపంబుకోపంబు ♦ దీపింపఁబలికెన త్తెఱువతోమఱియు
నిదిమేలుగానుబ్బి తిచ్చలోనిపుడు ♦ యిదియేమిమెచ్చుగానిచ్చితినాకు
నిదియేమికైక యీహితవునైకొనక ♦ పదరిపల్కితినీతి భావింపలేక
వలనొప్పు నేమనవచ్చు సీగుణము ♦ కలకాలమీతీరుగాఁ జనఁదొడఁగెఁ
దన్నుమాలినయట్టి ధర్మంబుగలదె ♦ కన్నుఁబోయెడుసట్టి కాటుకగలదె
జగతిలోనెందైన సవతినందనుల ♦ కగపడుసుఖముల కాత్మఁగోరుదురె
సవతికుమారుండు సామ్రాజ్యమునకు ♦

ధనుఁడైనసకల భూధవులు బాంధవులు [బఱను
ప్రజలుమంత్రులురాముపంపుసేయుదురు ♦ గజహయాదిబలంబు కైవశం
దశరథునకు స్వతంత్రము లేదుపిదప ♦ శశిముఖియైన కౌసల్యసంపదల
విజ్ఞవీగఁగసరి వెలందియైయుండి ♦ వెట్టిదానవెయెట్లు వేగించెదీవు
నదియిదియేలనీ వావధూమణికి ♦ నొదుఁగుచుదాసివై యుండగవలయు
భరతుండునారఘుపతికిభీతిలుచు ♦ వెఱపునభృత్యుఁడై విహరింపవలయు
రాజదేవియటంచు రమణిసీతకును ♦ సీచిన్నకోడలె న్నిజంగొల్వవలయు
నెలతయిట్టిదయేని నీకేటిబ్రతుకు ♦ కలదుపాయంబిది కార్యంబునకును
వనదుర్గములరాము వసియింపఁబనుపు ♦ పనివడిభరతునిఁ బట్టంబు గటు
మనవుడుకైకేయి యక్కటనాకు ♦ జననాథుఁడింతటి చనువిచ్చెనేని

ఆరాజునేమని యడుగఁదుదీని ♦ నీరెండుదళరథుఁ డేలనాకిచ్చు
నెక్కడిమాట నీవేమిచెప్పినను ♦ నిక్కార్యఘటన నాకేరీతిఁబొసఁగు
శ్రీరామునడవులఁ జేరఁబామ్మనుచు ♦ నేరీతిఁజెప్పదు నెలనాఁగనేను
ననుచున్నకైకతో నాయుపాయంబుతనకీడుమెఱయమంథరచెప్పదొడ్డజెఱ
బఱతుకతొల్లి శంబరుమునింద్రుండు ♦ దొడరిపోరాడ నింద్రునకునై ప్రీతి
నినుఁదోడుకొనిసైన్యనిహంబుదాను ♦ జనిరాత్రిమార్కొన్నశంబరుతోడ
బోరాడదళరథభూపాలుమీద ♦ నారాత్రిసుఁడుమాయలలుకబన్నుటయు
ధవళాంగుడనుమునిదయనీవుగన్న ♦ నవికళంబుమాయనామాయలడచి
నీవిభునాదైత్యు నిశితాస్త్రనిహతి ♦ జావకుండగగాచి సంప్రీతుజేసి
వసుధేశుచేరెండు వరములునాఁడు ♦ మనలకబడసితి మఱచితేవాని
ఈవెనాకిథ లెఱిఁగించిమతియు ♦ నీవాత్మమఱచిన నేనేలమఱతుఁ
బట్ట బునెడబాసి పదునాలుగేండ్లు ♦ గట్టిగామునివృత్తి గాసల్యకొడుకు
దారుణకాంతార ధరణియేలుటకు ♦ ధారుణీతలము నీతనయుఁడేలుటకు
నారెండువరములు నవనీశునడిగి ♦ యీరెండు తెఱఁగులనిటునీయబనుపు
మడుగుచోసతడొంత ప్రార్థించెనేని ♦ జడమతితోగాక సత్యంబుమోపి
వినువకనీకార్య విధముసాధింపు ♦ తొడిగినకార్యంబు దొఱుకునెల్లెడలఁ
బతిపొంకవెఱచు నీపైనెయ్యమెక్కు ♦ డతకరింపడునీయుమనినరాగిల్లి
నీవంటిప్రియురాలి నీవంటిసఖని ♦ నీవంటినయగుణ నిధినెందుఁగాన
నీపునాచేవిన్న యీవరద్వయము ♦ గావరంబునఁజేయఁ గావరానోహ
ఈవెంచినటువలె నీభూమికెల్ల ♦ నావరతనయుండు నాయకుండైన
బాగుగానపరంజి బంగారుచేత ♦ నీగూనుపొదిగించి నీముఖేందువునఁ
దిలకంబుకస్తూరి దిద్దినీమేను ♦ వలనొప్పభూషణా వళులుగ్రైసేసి
నటియించు మరునియందపుగొమ్మయనగ ♦

గుటిలకుంతలనీవు గ్రుమ్మరుచుండ
సఖులెల్లనీమాట జవదాటకుండ ♦ సఖియనిన్నలరింతు సతతమేననుచు
గైకమంథరకు సత్కారములొజేసి ♦ యేకాంతమున దసయింటికిబోయి
పెట్టినసొమ్ములు పెట్టెలోబెట్టి ♦ దట్టమౌకస్తూరి తిలపట్టుపెట్టి
మలినవస్త్రముగట్టి మదినలక్కొట్టి ♦ చలముచేపట్టి భూస్థలిబడెనంత
దనలోననూహించి తనుగొల్చివచ్చి ♦ మునమారనున్న యామంథరఁజూచి
జననాయకుడు రామచంద్రునిబిలిచి ♦ వనమునమునివృత్తి వర్తిపబనిచి
భరతునిదగురాజ్య పదమునకెల్ల ♦ గరమర్థిబట్టంబు గట్టినగాని
యన్నపానములొల్ల నాభరణమ్ము ♦ లెన్నియిచ్చిననొల్ల నేమియునొల్ల

నిటలేచిరానింక నేనంచునలుక ♦ నటుపూవిమడిలోవ నలయుచున్నంత

—*: దశరథుఁడు కైకయింటికి పోవుట :*—

గైకేయితోడ రాఘవునిపట్టాభి ♦ షేకోత్సవంబెల్లనజెప్పెదననుచు
నారాత్రిదశరథు డచటికేతెంచి ♦ చారుమాణిక్య కాంచనఘగద్ధగిత
కనకరత్నకవాట కక్ష్యాంతరముల ♦ ఘనసారచందన కర్పూరగంధ
కలితనానారత్న కాంతిశోభితముఁ ♦ దులకించుసౌధ వేదులవేగకడచి
కేళీగృహంబున గేకయపుత్రి ♦ బోలంగబరికించి పొడగానకపుడు
దోవారిగనిచూచి దశరథుడడుగ ♦గావాడువగచుచు కరములుమొగిచి
దేవయాకోప మందిరములోపలికి ♦ దేవివిచ్చేసెనే తెరగగాకోయెరుగ
ననివాడుబల్కిన నామాటలకును ♦ ధనురుగ్రటంకార దారుణంబగుచు
వీనులబడిమోము వెలవెలబారి ♦ మానవాధీశుండు మానసంబునను
ప్రేమానుబంధంబు ప్రీతిరెట్టి ప ♦ నామందిరంబున కల్లనవచ్చి
యనిమిషపురినుండి యచ్చరలేమ ♦ చనుదెంచిపడియున్న చందంబుదోప
నూరకేధరణిపై నున్నయావికచ ♦ నీరజాసనజూచి నివ్వెరగంది
వెరవెరపాటున వేదనబొంది ♦ తెఱువదగ్గరజేరి దీనుడై మీరి [దొణగె
యాయితియొడలెల్ల నంటిచూచుచును ♦ కాయజవివశుడై కడువేగ
ఇందీవరాక్షీ పూర్ణేందునిభాస్య ♦ ఇందిందిరాలక యేలనీయలుక
బవళింపనేల నేబవలేందుఫాల ♦ యవిరళమృదుల పర్యంకంబులుండ
కోమల మృదుల దుకూలంబులుండ ♦ నీమైలచీర నీవేలగట్టితివి
పసిడిశలాకతో బ్రబితైనమీన ♦ బొసగభూషణముల బూనవేమిటికి
జలపట్టివెన్నెల చందమూనుదుట ♦ దలపట్టుయాలసీ తలపెట్లుపుట్టె
నీలాలకంబుల నిగ్గులుదేర ♦ నేలపాపటదీర్వ వెన్నాళ్లరీతి
గగమ్మోవికినుమడి కెంపుసంధిల్ల ♦ గమ్మతమ్ములమేల గైకోవుబాల
జిలుగువెన్నెల తేటచిలువ్వమొలక ♦మొలపింపవేటికముఖచంద్రునందు
నిదియేమికైక నీవిటుచిన్నబోయి ♦ మదిదూలినీకింత మరుగనేమిటికి
నెవ్వరుసీదెస నెగ్గులువలికి ♦ రెవ్వరుమాటాడి రెదిరినీతోడ
వారినెరిగింపు వారిజనయన ♦ వారివారింతు నెవ్వారలనైన
ననిపల్కికన్నుల నందందగ్రమ్మ ♦ఘనశష్పపూరముల్ కరములదుడిచి
లేమనీవొకదిక్కు లేనిచందమున ♦ భూమిపైనిటధూళి బొరలనేమిటికి
గాముసోకెనొయెండు ఘనమైనరోగ ♦ మేమిపాటిల్లెనో యెఱిగింపునాకు
వెజ్జులువచ్చిన వేగమా స్వెదరు ♦ లజ్జింపనేటికి లలితాంగినీకు
నటుగానసీతలంపైన నొండరయ ♦ నిటుసేయుమనిపల్కి మేనుజేసెదనుఁ

వనితసీకొఱకు నవద్యులుగాని ♦ యనఘుచరిత్రుల నైనజంపెదను
జంపందగిన దుర్జనకోటినైన ♦ గంపించినీమాట గాచిపుచ్చెదను
నీకుప్రియుఁ బైన నిదుపేదనైన ♦ జోకొనిరాజుగా జేసెదనెలమి
భూమినీనిదయ బాసినయట్టి ♦ శ్రీమంతునైన దరిద్రుజేసెదను
నేనునావారు నీహితబుద్ధినడువ ♦ గానీకునిట్లుఁడ గారణమేమి
లేమనామాట లాలించినీవిపుడు ♦ మోమెత్తివామది ముచ్చటదీర
నడిగినన్నాప్రాణమైన నీకిత్తు ♦ నడుగుమునీవన్న నానందమంది
యన్నాతివిభుని నెయ్యంబు నెరింగి ♦ నవ్వపులెలుగున జననాథుకనియె
దేవనీచెప్పిన తెఱగుగననీవు ♦ గావింతుననిభాస గావింతువేని
మరియెఱిగింతు నమ్మాటనీకనిన ♦ దెఱవతోదశరథాధిపు డిట్టులనియె
వీరుడెవ్వఁడు మేటి విలుకాఁడలోన ♦ సారమెవ్వఁడు ధర్మసమితిలోనెల్ల
నెవ్వనిజూడక నేనుఁడజాల ♦ నెవ్వఁడుననుభక్తి నేప్రొద్దుగొలుచు
నట్టిరాఘవునితో డతివనీకోర్కె ♦ నెట్టనగావింతు నేనన్నవలరి
మరుదగ్నిశశినభో మణిముఖ్యులైన ♦ సురలవేర్వేర పాఱులుగానొనర్చి
ధరణీశుమదిలోని తమకంబుదెలసి ♦ కరుణనునెడబాసికై కైయిపలికె
నొలసిదేవాసుర యుద్ధంబునందు ♦ వలనొప్పనిచ్చితి వరములురెండు
భూవరమరచితే బుద్ధిచింతింపు ♦ మావరద్వయము నిన్నడిగెదనిపుడు
నాదిత్యకులజుండ వగుమహారాజు ♦ వాదిరాజులకంటె నధికపుణ్యుఁడవు

—:* కైక తనకిచ్చిన వరముల నడుగుట *:—

తప్పఁడాడిన దప్పునాకు ♦ తప్పకవరములు దయనిచ్చితేని
ధరణికంతటికిని తగరాజుగాగ ♦ భరతుపట్టముగట్ట బనుపుమొక్కటిక
పరగనాపసవృత్తిపదునాలుగేండ్లుకరుకుర్మురామునురుపుమొక్కటికి
యనిపల్క నిశ్చాతమైవచ్చి చెవుల ♦ గొనకడమార్చిలి కుంభినిద్రెల్లి
పెలుచరిభూపతి పెద్దప్రొద్దునకు ♦ తెలివొందకై కేయి దెసజూచిపలికె
బోమలికేకయ కులమునబుట్టి ♦ మీమాటలాడ నోరెట్లాడెనీకు
నడవులకాలుగమ్మని రాముద్రోవ ♦ నెడపకతొల్లిని కెగ్గేమిజేసె
కౌసల్యకంటెనిఘనతగాజూచు ♦ నీసేవలొనరించు నీపంపుసేయు
నలువంటి సుగుణాఢ్యుడైనశ్రీరాము ♦ నెలనగలెబొమ్మటివేదయమాలి
అడవులకతని నీవంపుటన్న ♦ నెడజూచిచూచి నేనెటులొజొమ్మందు
నామహాత్ముని రామునడవులకనిచి ♦ ఈమేనప్రాణంబు లెట్లునిల్పుదును
నృపపుత్రివని నిన్ను నెమ్మిగైకొంటి ♦ చపలలోచన కాలసర్పంబవైతి
నారాజ్యమైన ప్రాణములైననిత్తు ♦ నారాముఁవిడిచి పొమ్మనిపల్కజాల

ననువృద్ధుడీనున నాథుదుర్బలుని ♦ మనికతప్పడకుండ మగనరక్షింపు
చక్కగానీపాద జలజంబునకును ♦ మ్రొక్కెదనేను రామునినదాటమునఁ
జెలువయీపాపంబు సేయఁజింతింప ♦ వలదన్నకోపించి వామాక్షిబలికె
రాజేంద్ర సత్యపరాక్రమస్ఫూర్తి♦బూజితకీర్తివై బొంకంగదగునె
ఇట్టిదేవతలంద రెరుగంగనొట్ట ♦ పెట్టితప్పెదవెట్టి పృథివిపాలుఁడవు
ఒకగువ్యకైతన యొడలిమాంసంబు ♦ నొకడేగకును శిబియొసగఁజెమున్న
త్రోణిదేవున కలరుకుండనురాజు ♦ ప్రాణాలొసగఁడె తనలోచనములు
చెలరేగిజఠియు జెలియలికట్ట ♦ బలిమిదాటకలోను బడియుండలేదె
యదియటులుండె నీయన్వయభవులు ♦ మదిలోననవ్వుల మాటలకైన
కలలోనబొంక రిక్ష్వాకుఁడవయ్య ♦ వెలయకౌసల్యకు వెఱచిబొంకెదవు
బొంకుడువాడొక్క పురుషుఁడేయనుచు ♦ బొంకితిననుబొంద బుద్ధిగాదింక
విచ్చలవిడినేను విషమైనమింగి ♦ చచ్చెదనటమీద జంపింపుభరతు
పావనుడగురాము బట్టంబుగట్టు ♦ నీవుకౌసల్యయు నెమ్మదినుండు
మనిపల్కుటయు శోకమాత్మరెట్టింప♦జననాథుడాతయు సంతాపమంది
వెలవెలబోయి వివేకహీనతను ♦ గలిగియాకైకతో ప్రమ్మరబలికె
యెలకైకేయి నీకిట్టిపాపంబు ♦ బాలికత్వంబున ప్రాపించెమదిని
నన్నయుండగ తమ్ముడవినీతితోడ ♦ నిన్నేలనేలునే యిన్నియునేల
నీకుమారుడు ధర్మనిరతుండుభరతు ♦ డీకలుషోక్తికి నెట్లొడిగట్టు
మాకలాగతమైన మర్యాదదలపు ♦ శోకార్తుననుదెగ జూడకమనుపు
యెప్పుడుయిల్లాలు హితవుభక్తియను ♦ దప్పకసఖరీతి దల్లిచందమున
దాసివైఖరిసహోదరి తెరంగునను ♦ నాసేవలొనరించు నానావిధమున
నట్టికౌసల్య మోహపు బట్టిబాసి ♦ పట్టినధృతినెట్లు ప్రాణమ్ములట్టు
సౌదామినీలతా సంకాశదేహ ♦ వై దేహియేరీతి వగలవేగించు
నాసుమిత్రాపుత్రు డతనితల్లియును ♦ ఈసావినిని శోకమెట్లణంచెపరు
శ్రీరాము పట్టాభిషేకంబుగోరి ♦ పౌరులందరువేట్క బడియుడచోట
నారామునడవుల కనిచితినేని ♦ ధీరాత్మకులుననన్ను దిట్టకుఁడురె
కావున నెల్లలోకములకుగీడు ♦ గావించియే సౌఖ్యగతులందెదీవు
ఇదియేలకైకయి యిఁకొకమాట ♦

ముదితచెప్పెద నిక్కముగసీవువినుము
కలువరేకులబోలుకన్నులవాని ♦ మొలకనవ్వులమోము మురిపెంపువాని
బలువైనయాజాను బాహులవాని♦వలరాజుగేరు చెల్వముగలవాని
నలరుకల్వలకాంతి నగుమేనువాని ♦ జల్లచూపుల వెదజల్లెడువాని

సుధలొల్కుతియ్యని సుద్దులవాని ♦ బుధులకుహితవాత్మ బూనెడువాని
వలచినాకెపుడు సేవలుసేయువాని ♦ నిలుకల్లధర్మమై నెగడెడువాని
రామునిజితభృగు రామునిగాంతి ♦ సోమనిసద్గుణ స్తోమునికీర్తి
కామునిసౌందర్య కామునిశాంత ♦ ధామునిరవి సమధామునిఁబోసి
నిమిషమాత్రంబైన నేనోర్వజాల ♦ కమలాక్షి నీవెరుంగవెయిట్టివాని
న్యాయత్తమోత్తము నడవులకనుప♦పోయెప్రాణంబులు వోవునాఁటిమె
యెంతపాపిష్టివే యెతకట్టడివె ♦ యెంతమూఢాత్మవె యెంతరాఁటివె
కఠినాత్మురాల యీకల్మషంబేల ♦ శశిమతిగోరెదుసాధ్వివై యుండి
యీలవైప్రాణాప హారంబుసేయ ♦ కాళరాత్రివిగాక కాంతవానీవు
నడచిరాముడు కాననమునకెట్లరుగు ♦ నడవులనెట్లుండు నందఱిదొఱగి
మెత్తనిపాన్పున మేనెత్తుభోగి ♦ నెత్తఱంగుననుండు నిలఁదృణశయ్యఁ
బ్రీతినిష్టాన్నమ్ములఁ బ్రధులుదాను ♦ నెంతయునియతితో నిటనారగించు
గడుపుణ్యదేహికగంధమూలములు♦నెడపకభుజియింప నెటుసమ్మతించు
నతివసీకతిథక్కుడైన రామునకు ♦ నతిగీడుదలపకు మన్నింపుమనుచు
నడరుశోకంబున నడగులమీఁద ♦ బడినమ్రొక్కొల్లక పాదముల్దిగువ
భూకాంతుఁడిలబడి పొరలగ్గికొనక ♦ కైకేయిదశరథు గనియిట్టులనియె
చాలుచాలీవట్టి జగజ్జోలిమాట ♦ చాలింపుమీపట్టి జాడలేమిటికి
ధర్మంబుమాని సత్యముమీటిఁబుచ్చి ♦ నిర్మలయశమెల్ల నీటిలోగలపి
యీవరద్వయము నాకీలేదటంచు ♦ భూవరుంకి నీపుత్రుండునీదు
దేవులుసీవు వర్ధిల్లుమునేను ♦ నావరసుతుడు ప్రాణములుబాసెదము
అనునంతమారాడకను వేగివిభుడు ♦ తనమదిశోకించి తలవాంచియుండె
నంతవేగుటయు దూర్యంబులమ్రోయ ♦ నంతతవంది జనావళిపొగడ
కలగొనిగర్వార గంధమల్చల్లి ♦ జలములజలకంబు చదురొప్పనాడి
పరగదివ్యాంబరాభరణముల్పూని ♦ చిరకీర్తిరాముఁడు సీతతోగూడి
లెరగొప్పశచితోడ దేవేంద్రుడొప్ప♦తెరగునసంపూర్ణ తేజుడైయొప్పి
మరియుతనభీకమటపంబునకు ♦ నెరవసిష్ఠాదులు నిండనేతెంచి
యారుంధతిమొదలగు పుణ్యసతులు ♦

నాయతమతులగు నామంత్రివరులు

తగవొప్పమకుట వర్ధనచక్రవర్తి ♦ లగుమహారాజుల నందరప్పించి
పంచపల్లవములు పంచవల్కములు ♦ పంచామృతంబులు పట్టవేనుంగు
నెనమండ్రకన్యలు హేమఋుంబు ♦ నొనరనొదుంబర యోగ్యపీఠంబు
గంగాదితీర్థోదకము లాదిగాగ ♦ మంగళవస్తు సామగ్రిదెప్పించి

వరరత్నభూషణా వళులుదెప్పించి ♦ తరమిడివేదోక్త దానములు సేయ

—:* కైకయింటికి దశరథునిబిల్వ సుమంతుడు పోవుట *:—

నాకలక్ష్మకన్యల నాకలక్ష్మగోవు ♦ లాకలక్ష్మయష్ట్యంబు లొప్పదెప్పించి
జపములుసేయించి శాంతిసేయించి ♦ విపులహోమంబులు వేట్కసేయించి
యనుపమంబగులగ్న మాసన్నమైన ♦ మనుజేశుబ్వసుమతినంపుటయు
కైకేయినగరికి గడకతోబోయి ♦ వాకిటనిలుచుండి వలనొప్పబలికె
దేవసూర్యుడు పొడతెంచుచున్నాడు ♦ వేవేగమీరటు వేంచేయవలయు
శ్రీరాము పట్టాభిషేకంబు సేయ ♦ నారూఢమగులగ్న మాసన్నమయ్యె
మనుజేశయభిషేకమంటపంబునకుమునులు రాజులు మహాత్ములువచ్చినారు
పౌరులుబుధులును బంధులుగూడి ♦ మీరాకగోరి యిమ్మొయినున్నవారు
అనవినిదశరథుడావార్తలెల్ల ♦ తనకుకేవల మనస్తాపంబుసేయ
వనటనీవునునొంవ వచ్చితేయనుచు ♦ వినయనిద్రించిన నిధమునన్నుండె
నాసమయంబుననని యొకైకేయి ♦ యోసుమంతుడవేగ నర్వీశుకడకు
రాముని దోస్తమ్ము రాజపంపనుడు ♦ నామాటవిని యతడప్పుడేపోయి
సీతకుటీరాంబు సిక్తాంగణంబు ♦ కేతనాన్వితమని కేతనాంచితము
చందనాగరుధూప సౌరభాన్వితము ♦ మందానిలాలోల మాలికాయుతము
ప్రతిగృహద్వార రంభాస్తంభవర్గ ♦ మతులితరమణితోరణాభిరామంబు
పౌరజనాది సంభ్రమమర్గమంబు ♦ నారాజమార్గంబు నడుపుచున్నంచు
నింద్రుగేహముహసియించుయాకిన్న ♦ రేంద్రుమందిరముతోసిజోడాడి
సాంద్రవైభవ రమాసహితమారామ ♦ చంద్రునినగరికి జనుదెంచిలోన
చనువరులైయున్న జనులచేవేగ ♦ తనరాకయెరుగించి తదనుజ్ఞవడసి
చిత్రాఖ్యతారతోసిరులుల్లసిల్ల ♦ మైత్రియొప్పుచందమామచందమున
సీతాసమేతుడై చెలువొందురామ ♦ భూతలనాథుని బొడగాంచిమ్రొక్కి
రాదేవమిముదశరథ చక్రవర్తి ♦ యాదేవికైక గృహంబుననుండి
యాదటబిలిచి తెమ్మనిపంచెననుడు ♦ మోదించిచిరునవ్వు మొలకలునిగుడ
ధరణిజనటయుంచి తానులక్ష్మణుడ ♦ కరమర్థిరథమెక్కి కడకతోగదలి
చతురంగబలముల సంఖ్యలుగొలువ ♦

నతులవాద్యముల మిన్నందిమ్రోయంగ
వందిబృందములు కువారమల్సెయ ♦ జెందిపుణ్యాంగన ల్సేసలుజల్ల
పురజనులానందమున జయవెట్ట ♦ నరనాథునగరి కున్నతగతివచ్చి

—:* శ్రీరాములు కైకయింటిలోనున్న దశరథుని బొడగాంచుట *:—

యురదంబుడిగిరాముడపుడుకైకేయి ♦ వరమందిరముజొచ్చివలనొప్పవచ్చి

వదనంబు వాంచిపై వర్ణ్యంబించి ♦ పెదవులుదడవుచు బెంపెల్లనుడిగి
యుడుగకకన్నీరు లొలుకశోకాగ్ని ♦ బడికాలుదళరధ పతిచేరబోయి
కరముభీతిలి మ్రొక్కి కైకక మ్రొక్కి ♦ కరము లుముకుళించికడు విస్మయంబు
వెర వెర పాటుచు విహ్వలత్వంబు ♦ వెరపునుమఱపును వీడిజోడాడ
పరిపరివిధముల బలుమారునెమకి ♦ పరమపుణ్యుడు రామభద్రుండు పలికె
నో దేవియిదియేమి యుర్వీశ్వరుడు ♦ నాదెసజూడడు నాతప్పులేమి
యీవిన్నదనమును నిట్టిసుఖ బు ♦ నీవిచారము రాజు కేమిటగలిగె
ననవుడునీకైక యధిపుచందంబు ♦ వినపింతు నీవుగావించెదవేని
ననిపల్క రఘురాముడది యేమి తెఱగు ♦ వినపి పుమోయమ్మవిశదంబుగాగ
దండ్రివాక్యములకై దారుణశిఖల ♦ వేడ్రమానగ్నిలో విషధిలోనైన
బడియెదవిష్మమైన భక్షించువాడ ♦ జడియకవినుపింపు సత్యమీమాట
ననవుడుకైకకేయి యూరామ జూచి ♦ మనముగృపమాలి మరిజెప్పదొణగె
గరుణదేవాసుర కదనంబునందు ♦ వరములరెండు భూవరుమనాకొసగె
నవనీశునారెండు నడిగిమాధరతు ♦ నవనికిబతిజేయుమటినొక్కటికి
నెడపకపదునాలుగేండ్లు నిన్నిప్ప ♦ డడవులకాపుండ మంటినొక్కటికి
వనుటయునొగాకయనియిచ్చినీకు ♦ వినుపింపమీతండ్రి వెఱచియున్నాడు
కావున జడలువల్కలములుగట్టి ♦ నీవింకతపసివై నృపవేషముడిగి
చనుదెమ్మదళరధ జపతిబొంక ♦ డనిపింపవలదేని యడవులనుండు
పొమ్మన్నవిని మొగంబున జునవ్వు ♦ గ్రమ్మమాటలనొండుకసటులేకుండ
గరుణయుదెగునయుగరిమంబుదోప పరమపుణ్యుడురామభద్రుండుబలికె
నటుసేయమన్న వాడినకలాధీశు ♦ డటనాసహోదరుండగు రాజ్యకర్త
యటమాపనీసోర్కి యడపడనేల ♦ కటకటాకయి కేయి కడుముగ్ధవైతి
నింతమాత్రమునకై యినవంశజుండు ♦ చితింపనేటికి చిత్తంబులోన
తనకజనకునిమాట దాటినవాడు ♦ తనయుడేలపోయి దాయాదిగాక
యేనేమినాతమ్ముడేమియీభూమి ♦ బూనుటరుగను బుణ్యపురుషుడై యున్న
భరతునిదెసనాకు బ్రాణంబులైన ♦ సరకగావని యు రాజ్యమునాకుసరికి
యనవుడు ముదమ దియాకైకబలికె ♦

మనుజేంద్రతనయ యీమాట కేనిపుడు
భరతునితోడ్తెర బనిచెదనింక ♦ సరుగుమువనముల కరుగునందాక
కుడువడుపలుదుకూర్చుండడిట్ల ♦ పడియుండునృపుడంచుపల్కబల్కుట
కట కటాతగునెయీకథినోక్తులనుచు ♦ జటుమూర్ఛతోనేలబడియెనారాజు
నయ్యోడనారాము డవనీశచంద్రు ♦ నొయ్యనబట్టి కైతోయోపచారముల

దెలిపియెన్నయునుబోధిన్నచుమరియు♦బలికైకనుజూచిపరమహర్షమున
వింతయేటికింతయిదియెంతనాకు ♦ నంతరంగంబున ననుమానపడకు
పరికించిధర్మంబు పాటింతుగాని ♦ కరమర్థివ్యర్థంబు గావింపనేను
వేయేలవిభునాజ్ఞ వినబడకున్న ♦ నీయాజ్ఞగడవను నిక్కవంబరయ
జాతులశీఘ్ర సంచారలఘూట ♦ కాయూథులుగజేసి యనిచివేవేగ
కరమర్థినీగ్న ఘుడియలయందె ♦ భరతునిబిలుపించి పట్ట బుగట్టు
మిదెయరణ్యములకు నేగెదననుచు ♦ వదనాబ్జమలరంగ వలగొనివచ్చి
తనతల్లికినిసుమిత్రా వధూమణికి ♦ జనకనందనకునీ చందమంతయును
వినుపించివారల వెసనూరడించి ♦ చనుదెంతునోయమ్మ సందియపడకు
మనిరాజునకుమ్రొక్కి యాకైకకెరఁగి ♦ తనుగొల్చిసౌమిత్రిదగిలిరాగదలి
చెలుఁబార బట్టాభిషేకంబుకొఱకు ♦ లలినమర్చిన మంగళద్రవ్యములకు
నుచితప్రదక్షిణ మొనరించిచిత్త ♦ మచలమైయవికారమై వికసింప
రాజ్యపట్టముమాని రాముండులోక ♦ పూజ్యుండుకానన భూమికేగెడిని
అనుమహాకలకలం బంతఃపురమున ♦ వినబడదశరథు వెలదులుగలగి
యేభక్తికౌసల్య యెడనుగావించు ♦ నాభక్తిమనయందు నట్లగావించు
నాగుణాలంకారు నామహోదారు ♦ నాగరివరధైర్యు నాశౌర్యధుర్యు
నాపుత్రరత్నంబు నకటకానలకు ♦ భూపాలుడేమని పొమ్మనవేర్చె
వీరడియైరాము విపినవాసమున ♦ కారడిబుచ్చంగ నౌనమ్మయనుచు
మీరినవగలతో మేదినీనాథు ♦ డూరుచుశోకింప దొడగిరదరును
ఆసమయంబున నారామవిభుడు ♦ కౌసల్యయింటికి కడకతోవచ్చి
యటమున్న దొడగినయభిషేకమునకు ♦ బటువిఘ్ను మొరులుసంపాదింపకుండ
జపములుశాంతులు చారుహోమములు ♦ విపులైకనిష్ఠ గావింపుమ్రోము
గరమర్థినేమి ముగ్గైకొనిధక్తి ♦ పరితజనార్దను ప్రార్థింపుచున్న
కౌసల్యరాము రాకకుసంతసిల్లి ♦ భాసిల్లువరపుణ్య భాసులుదాను
నెలమిసేనగొంచు నెదురుగావచ్చి ♦ వెలయశుభాచార విధులాచరింప
నంతనాకౌసల్య యమృతులకెఱుగ ♦ సంతోషమున రామచంద్రునెత్తి
ఆలింగనముసేసియాయువ్వయశము ♦ భూలాభమునుబొందుపుత్రనీవనుచు
దీవించుతమరెల్ల దెఱగొప్పరామ ♦ దేవుడవీఁకించి దీనుడైపలికె
ఏకార్యమునుమీర లెరుగరుతల్లి ♦ మీశాసుమిత్రకు మిధిలీంద్రసుతకు
గడుభీబుట్టించు కార్యంబుబుట్టె ♦ విడువకధృతిబూని వినుముచెప్పెదను
వసుధేశుచేరెండు వరములుతొల్లి ♦ యసమానగతిగైక యాజిలోబడసె
గొడుకుబట్టముగట్ట గోరెనొక్కటికి ♦ అడవికినంపంగ నడిగెనొక్కటికి

—.* కౌసల్య ప్రలాపించుట *:—

నడిగినదశరథు డధికశోకమున ♦ బటుతయుమాతండ్రి పలుకురక్షింప
నడవులబదునాలు గబ్దంబులుండ ♦ గడగివచ్చితినన గౌసల్యమదిని
గలగినివ్వెరగందికడుచిన్నబోయి♦వలుకనేరక ప్రమానుపడియుస్సురనుచు
ముడిగొన్నవగలతో మొదలంటద్రవ్వి ♦

పడియున్నలతబోలె బడిమూర్ఛబోయె
నడలుచురఘురాము డప్పుడాతల్లి ♦ నెడపతిభక్తితో నెత్తినెమ్మోన
గమియునంటిసఖాళిగరమునదుడిచి♦ కొమరారుగద్దియగూర్చుండనునిచి
శ్రమముదీరంగ లక్ష్మణుడనుదానె ♦ సముచితగతి నుపచారముల్ సేయ
నొదవినవగలతో నొయ్యనదెలసి ♦ పెదవులుదడపుచు బి-బోష్పిపలికె
అనఘురాఘవనిన్ను నడవులనుండు ♦ మనుపల్క-విన నెందునరుదువీనులకు
పెలుచనొక్కటనిన్ను బిలుపించియట్లుపలుక నెమ్మెయిజాలెబార్ధివేశ్వరుడు
ధరనికంతటికిని తగురాజుగాగ ♦ భరతుపట్టముగట్టి పతిసేయుగాక
కడుగృపాశూన్యుడై కాకస్థులకు ♦ డడకినిన్ను బొమ్మనకున్న నేమి
యవివేకిగానొండె యధముడుగాడు ♦ సతిమాటలువిన జనయ్యతనీకు
నిదిధర్మమిదికార్య మిదిలెస్సయనుచు ♦

మదికెక్క- హితులై నమరిమంత్రులైన
కులగురుడైన లోకులు మెచ్చరతని ♦ దెలుపలేరెరిసి దెసమైత్రిగూడి
యింతనేరముజేసె నెన్నడునాథు ♦ డితపాపముజేసె నెన్నడునైక
యడవులనుండు పొమ్మనినిన్నుజూచి ♦ నుడువగగైకకు నోరెట్లులాడె
ననవునజేరి ప్రాణములైనడుగు ♦ జననాథునకుదాను చనవురాలైన
గైకకుబుట్టి లోకములేలకీవ్య ♦ నాకేలబుట్టితి నారామచంద్ర
నీవునాకడుపున నిటబుట్టరున్న ♦ నీవిపాదమునాకు నే పాటిల్లు
కొడుకులులేనియా గొడ్రాలికంటె ♦ గడలేనిశోకంబు గలిగెనాకకట
పెద్దకాలమునకు బిడ్డలులేక ♦ తద్దయుబీతిని దనయుగాగాంచి
యూరడియుండు దోనుండలేదయ్య ♦ నారడిచెడిపోయె నకటనాతపము
నరనాథనందన ననడించినీవు ♦ కరముతెంపునఘోర కాంతారములకు
నరిగినప్పుడెనాకు నారసిచూడ ♦ మరణంబుదప్పించి మఱియొండులేదు
నన్నెట్లువిడిచి కావలకేగెదింక ♦ నన్ననేనేమిట నడలార్చుకొందు
యెలమిమైయిరువది యేఁత వత్సరము ♦లలరిపెంచితినిన్ను నఖలంబునెరుగ
నట్టినన్నిటడించి యెట్లుపోయెదవు ♦ పట్టినీకొఱకునై ప్రాపించినట్టి
వివిధవ్రతంబులువివిధదానములు ♦ చవులటవిత్తములు చల్లనట్లయ్యె

భరతుండు రాజైన పరివారజనులు ♦ కరుణమాలినయట్టి కైకకు వెఱచి
ననుగొల్వవత్తురే నరనాథునంసు ♦ చన లేవుకుండెడు చందంబుజూచి
వాసియువన్నెయు వైభవంబెడలి ♦ యాసవతులలోన నెట్లువర్తు
కై రాజనమునే కరణిసహింతు ♦ నీకార్యమిట్లాట నెఱుగలేనైతి
వీనులసీవార్త వినుటకుమున్నె ♦ యేనేలచావనైతినవంశ తిలక
కడగియీరాజ్యంబు గైకొనికైక ♦ కొడుకుపట్టముగట్టికొని యేలుగాక
భూరిమన్యులకు బోవనేమిటికి ♦ యూరకినావద్ద నుండవేతండ్రి
యూవసిష్ఠాదిసంయములు బాల్యమున ♦ భావించిచూచినీపాదపద్మములు
జలజాతహలకులిశధ్వజకలశ ♦ ములుమొదలగు చిహ్నములువిలోకించి
యీవిశ్వమంతయు నితడేలుననిరి ♦ యీవార్తకిక నేడనృతంబు జేసె
ననిపెక్కుతెఱగుల నడలుకొసల్య ♦ గనిలక్ష్మణుండు శోకముకోపమెరగ
ముడివడుబొమలతో మొగలుకెంపెక్కగ ♦

నుడుగక దోషాగ్ని లోగిమండుచుండ
రామునూతనజూచి రామునిజూచి ♦ సౌమిత్రియడిదంబు ఝుళిపించి పలికె
మగటిమిదిగనాడి మానంబువిడిచి ♦ తగును త్తమక్షత్ర ధర్మంబునదలి
వాలినతేజంబు వమ్ముగాజేసి ♦ యేలయోదీనోక్తు లిట్లాడనీకు
యక్కటా వీగర్జుడగుతండ్రిపనుపు ♦ స్రుక్కగ ధిక్కరించుటకాదుకాక
కామాతురుండు పాపకర్మండువృద్ధుఁ ♦ డేమిటికీరాజు నింతపాటింప
కైకేయికిచ్చి బొంకగనేరననుచు ♦ నీకిచ్చియోడక నేడెట్లుబొంకె
నడరివసిష్ఠాదు లందరువినగ ♦ కడగినిబట్టంబు గట్టెతవన్న
పలుకుసత్యంబుగా పాటింపవలదె ♦ తలపంగయదియసత్యముగాదెయొలుత
నెక్కడిదశరథుం డెక్కడివరము ♦ లెక్కడిభరతుండు నెక్కడికైక
వినుమీకువిజముగావిల్లెక్కబెట్టి ♦ కొనియున్ననన్ను మాకొనవ్వడోపు
భరతునిమొదలుగా బగవారిజంపి ♦ నెరసియీపురమెల్ల నీరుగావింతు
జూరిహరబ్రహ్మ లడ్డమైరేని ♦ తరమిడినొలియుద్ధము సేయువాడ
గ్గమనీయకేయూర కంకణాలంకృ ♦ తములుమనోజ్ఞ చందనచర్చితములు
నగునాభుజమ్ము లన్నభిక్తుజేసి ♦ పగతురజంపుదు పాల్పడియుపుడె
పాటింపనావంటి బంటుగల్గియును ♦ నేటికిసామ్రాజ్య మెల్లనర్జింప
నడవులకేగెద ననునట్టిబుద్ధి ♦ విడిచికౌసల్యకు వీటకలుప్పొంగ
నెట్టనకడిమిమై నిజశక్తిమెరసి ♦ పట్టంబుగట్టుక ప్రజలబాలింపు
మనిసకౌసల్యయు నారాముజూచి ♦ వినుమునీతమ్మునివిమలవాక్యములు
శౌర్యంబుచేపట్టు జనులెల్లపొగడ ♦ నార్యసమ్మతముగా నవనిపాలింపు

సవతిమాటలకు రాజ్యముమానియడవి ♦ నివసింపబోవుట నీకుధర్మంబె
నాయిఁటనుండుము నాదుశిరోమ ♦ సేయుమింతటికంటెఁతీర్థధర్మ మొద్ది
జనక వాక్యము సేయజాలిననీగ ♦ జననివాక్యంబెన్న సన్న మేయున్న
యని పెక్కువిధముల నడలుచునున్న ♦ తనతల్లినూరార్చి తలపెల్ల దెలిసి
ఏమిటికీమాట లింతశోకింప ♦ నేమిటికనిరాము డేర్పడబలికె
బలువిడితమతండ్రి పసుపుపదొల్లి ♦ చలమున దమతల్లిజంపె ధర్మవుడు
తరగనికినుకమై దమతండ్రిపనుప ♦ సరగునసొకగోవుఁజంపెగుండీము
తనమనోహరమయిన తారుణ్యమొసగి ♦

తనతండ్రిముదిమియు దా ల్వేఁబూరుండు
తమతండ్రిపనుపున్నద్రవ్వరేతొల్లి ♦ తమకించిసగర నందనులంబునిధిని
గడఁగితండ్రియు పనుపుగైకొనినాకు ♦ నడవులతుండుట నదియెంతపెద్ద
నీవల్లభూమాట నీకునునాకు ♦ భావించి సేయుట పరమధర్మంబు
ఈలక్ష్మణుడు బాలుడేమియునెరుగ ♦ జాలడువీరవిచారంబెకాని
యనినవ్వుచును రాముడనుజన్మజూచి ♦

తనలోనశాంత మతయుదోఁపఁబలికె
నీవిక్రమంబును నీభుజాబలము ♦ నీవిలువిద్యయు నీదుబుద్ధియును
నీమగతనమును నేటికియకట ♦ సౌమిత్రనాయెడ సద్భక్తికిదియె
యెంతసాహసము నీవిపుడుగోరితివి ♦ యెంతటిబుద్ధి నాకపుజెప్పితివి

—:* శ్రీరాములు కౌసల్యకు నీతిచెల్పుట :*—

గొనికొనియిటువేడు కొన్నదితల్లి ♦ యనుకంపలేక పొమ్మన్నాడు తండ్రి
యిలయెల్ల జేకొని యీరాజ్యపదము ♦ నలినేలువాఁడిక నాసహోదరుము
బలువిడియెవ్వరి పైనల్గెదీవు ♦ బలగర్వములుచూప బాడియేనీకు
నర్మిలితండ్రివాక్యము సేయుకంటె ♦ధర్మ బుగలదెయీతండ్రి వాక్యంబు
త్రోయుటకంటె దుష్కృతమునుగలదె ♦ వేయువిధంబులవెతికిచూచినను
జనకునిపనుపవస్యము నీకునాకు ♦ జనులకునుజేయ సహజధర్మంబు
గానయాతని పంపుగైకొనినేను ♦ కానలకేగుట కాదనవలదు
పరమపావనులైన భానువంశజుల ♦ చరితంబునీకు విచారింపవలదె
కావలసినపనుల్ గాకేలమాను ♦ దైవయత్నములివి దాటంగదరమె
యనినలక్ష్మణు డప్పుడాటోపముడిగి ♦ తనమరఘురాముగలపెల్ల నెరిగి
జనసియూరకయుండె సాధ్వికౌసల్య ♦

కొడుకుతెంపునకు మిక్కుటమైనవగల [యు
బొగడుచుగళలచేపున్నమచంద్రు ♦ డెగడురాముని మోముదృష్టించి మరి

నాకులభూషణ నామద్దులయ్య ♦ నాకూర్మికొమరుండ ననుగన్నతండ్రి
క్రీకేపుబాసినయాపు క్రియనిన్ను బాసి ♦ యీపదునాలు గేండ్లిందుండజాల
నినుగూడిచనుదెంతు నిష్ఠురాటపుల ♦ కనిప్రలాపించునయ్యంబనూరార్చి
యనునయాలాపదీ నాస్యుడై రాము ♦ డనియెనో యమ్మయిట్లాడఁగదగునె
పతియె ప్రాణపదంబు పతియెచుట్టంబు ♦ పతియెదైవతమాత్మ బరికింపనట్టి
పతిబాసినావిట పరతెంతునమట ♦ మతిదలంపగధర్మ మాతల్లినీకు
వసుధేశునానతి వసుమతిభార ♦ మెసగనాభరతున కిచ్చుటతప్పె
యవనీశుడిచ్చిన నన్నవరంబు ♦ లవిరెండుకైకేయి యడుగుటతప్పె
యసృతంబునకునోడియకటరాజేంద్రు ♦ డొనరంగవరము నిట్లొసగుటతప్పె
మాతండ్రియానతి మదినిర్వహించి ♦ వీతెరంగునబూనుటిది నాకుతప్పె
చేకొనిపతిపంపు చెల్లింపకున్న ♦ నీకైకతప్పదు నిక్కువంబరయ
బోనికానలకేను పోయినమిగుల ♦ దీనుడైపొగలు పార్థివునినీవెపుడు
ననునయింపుచు నపర్యలునొనర్చుచును ♦

మనసునుమ్మలికింబు మాస్పంగవలదె
దురితదూరుండు బంధురనీతిరతుడు ♦ భరతుండునాకన్నభక్తిన్నరయు
నీవుశోకింపకు నీకలనైన ♦ భావి పదశరధ పతియెప్పుడనకు
కైకేయినిడువక కలసివర్తింపు ♦ నాకునేమముగోరుననువీడుకొలుపు
మనిపల్కిమ్రొక్కిన నారామచంద్రు ♦ ననుగొనికౌసల్య కౌగిటజేర్చి
గ్రమ్మెడుశోకాశ్రు కణములందంద ♦ వెమ్మొచురఘురాము వీపునరాల
నడివికిబోయెదే యకటనీవనుచు ♦ గొడుకుమైనివిరిడ గుత్తికబెట్టి
యొక్కింతధృతిబూని యుల్లంబులోన ♦ జెక్కిటగన్నీరు చేతబోదుడిచి
పావనజలముల బ్రక్షాళితాస్య ♦ మైవచ్చిపుణ్యాహమపుడుసేయించి
సురలునుఖేచరుల్ శ్రుతులునుయతులు తరులునుగిరులునుదాంతియుశాంతి
నదులునునిధులు నర్ణవమునాకసము ♦ నుదకంబు మారుతంబుర్వియుగ్ని
దిక్పాలకులుదశ దిశలుచంద్రార్క ♦ వాక్పతిప్రముఖులు వలనొప్పనీకు
స్వస్తియెల్లప్పు డొసంగుదురనుచు ♦ బ్రస్తుతిజేసియా భామాలలామ
పొలుపొందవేల్పుల బూజించిరాము ♦ వలచేతనొకరక్ష వలనొప్పగట్టి
యలిగివృత్రాసురు ననిజంపబోవు ♦ బలభేదియగు వజ్రపాణికిదొల్లి
యేమంత్రములిచ్చి రెల్లదేవతలు ♦ నామంగళములునీకగురామచంద్ర
యరుదుగాదివినున్న యమృతంబుదేర ♦ గరమొప్పనరిగెడు గరుడునకర్థి
నేమంగళములిచ్చె హితమతివినత ♦ యామంగళములు నీకగురామచంద్ర
యనిరాముదీవించి యక్కునజేర్చు ♦ కొనిమస్తకంబు మూర్కొనినిండుమదిని

అనిపినదమతల్లి యడుగులకెఱిగి ♦ యనుజన్మసహితుడై యచ్చోటు వెడలి
యభిషేకవిఘ్ను వృత్తాంతంబు దెలసి ♦ సభికులు రాజులు సచివులుసకల
పౌరులుశోకింప బాదచారమున ♦ చారుచామరసితచ్ఛత్రముల్ మాని
యనురాగమందుచు నంతరాఘవుడు ♦ తనసగర్భకిఁచ్చి తగవొప్ప మెరసి
యంతఃపురంబున కరుగుచోసీత ♦ యింతులుడానును నెదురేగుదెంచి
తనుజూచిమది విన్నదనముగ్గొన్న ♦ ఘనునిరాఘవుజూచికడుచిన్నవోయి
యిదియేమినాప్రాణ హృదయేశనీకు ♦ వదనాంబుజము కడువాడు బారినది
గట్టిగాబుష్యయోగము దప్పకుండ ♦ బట్టంబుగట్టనేపార్థివేశ్వరుడు
సోమమండలమతో జోడగుగొడుగు ♦ నీమోమువిన్నకి నీడుగాదేల
చామరద్వయము పార్శ్వంబులదనరి ♦ యేమొకోమనపట్టపేనుంగు రాదు
శ్రీరామసీమాళి సేనఁబాలెవ్వి ♦ పౌరులునినుగొల్చిబలసిరాకేల
దుందుభీపటహాదితూర్యఘోషములు ♦ వందిమాగధులకై వాఁబులెవ్వి
యభిషేకదినమునే డధిపనీయంము ♦ శుభరాజచిహ్నముల్ చూడగలేవు
సామిత్రిమోమున జాలదుల్లాస ♦ మేమిచందమొనాకు నెరుగింపుడిపుడు
డనిపల్కసీత ముద్దాలాపములకు ♦ మనమునగుంది యామానినిజూచి
మునులకునృపచిహ్నముల గూడనేల ♦ వినుమదియెట్లన్న వివరింతునీకు
కైకమాతండ్రి సత్కారించితొల్లి ♦ గైకొన్నవరములు గాంక్షించినేము
కొడుకుబట్టకు గట్టుకొనిరాజ్యమేల ♦ నడవులనన్నుండ నడిగెగావునను
ధరణిపాలింప నాతమ్మునిభరతు ♦ కరమొప్పబట్టంబు గట్టెదననియె
పనివడియడవుల పదునాలుగేండ్లు ♦ జనకశాసనమేము జరియింపవలసె
తల్లితండ్రులమాట తప్పకసేయు ♦ జల్లిదనకునా సంపదయునుకీర్తి

—* సీతతో రాజ్యాభిషేక భంగమెరింగించుట :*—

నాకలోకాది నానావిధపుణ్య ♦ లోకంబులరచేతిలోనుండుగాన
గావునబతియాజ్ఞ కానలసలిపి ♦ యేవచ్చునందాక యిందీవరాక్షి
గురువులవగలచే గుందకయుండ ♦ బరిచర్యనొనరించి భక్తితోగొలువు
చిత్తంబులోన నాసేమంబుగోరు ♦ నుత్తమశీలవై యుచిత ధర్మములు
వనితయున్మలమోలవర్తింపుమనిన ♦ జనకజయారామచంద్రునిజూచి
కదలినమతిభీతి గాలిచేగదలు ♦ కదళిచందంబున గడగడవణకి
బెదరిడగుత్తిక బెట్టిపెన్వగల ♦ జెదరియంతంతకు జెలువేడిపలికె
ఇదియెనిశ్చయమైన నేనుమీవెంట ♦ వదలకపయనమై వత్తునీఋణమె
నినుబాసియేనిల్వ నీరజాణములు ♦ ననుబట్టనేరవు నాప్రాణనాథ
యడవులకేనును నట్టిశోభిల్లు ♦ జోడుకపొమ్మన హూలిరాఘవుడు

కమలాక్షీయడవుల గందమూలములు ♦ నమలిరా నేలల నడచుచునీవు
నారచీరలుగట్టి నడచుచువగల ♦ గూరుచు బేరెండకునుగాలికోర్చి
నేలలబవళించి నిచ్చలుపర్ణ ♦ శాలలలోనుండ జాలుదేయకట
కోవుల దేహపు గోలవుబేల ♦ వేమియు నేపాటు నెఱుగవునీవు
తలనన్నక్కజమైన దంతులుపులులు ♦ నెలగులుతోడేళ్లు నిట్టులుకరులు
పాములుగాములు పైబ్రాకునెట్టి ♦ చీమలుపిగుహా సీమలదరుల
ఱుములనిమ్మలలతాశ్చర్యమార్గముల ♦ విరసకంటకలతావృక్షమార్గముల
దలపనక్కజమైన దారుణాటవుల ♦ మెలగుటయక్కటా మేదినీతనయ
కావునగౌసల్య కడనుండుమీవు ♦ సేవింపుమాసాధ్వి చిత్తంబువడసి [గు
గృహదేవతలగొల్వుకీర్తింపువన్ను నహరహంబునుమామయగుడులకెట
భరతుండునినుమాతృభావంబుగొలుచు ♦ బరుసంబులాతనిబలుకకమబల
యిదెపోయి పదునాలుగేండ్లు నిండించి ♦

ముదమొప్ప జనుదెంతు ముగుదచింతీలకు
మనవుసుబ్రణయ శోకార్తయైరాము ♦ గనుగొనిసీత నిక్కముచిన్నవించె
పతులుగావించిన భాగ్యంబులైన ♦ సతులనురక్షించు సమ్మదంబెసగ
నాపాలివిభుడన్న నాదైవమన్న ♦ నాపుణ్యగతియన్న నరనాథనీవె
ఘనతపస్వర్గ భోగములనేకంబు ♦ లనుభవించుటకంటె నతిభక్తితోడ
నిశ్చలుమనమారనీపదాంబుజము ♦ లచ్చుగాగొలుచుటయదినాకసుఖము
నృపవర్యనీవున్న నిష్ఠురాటవుల ♦ యుపవనంబులునాకు నూహించుచుండ
జగతీశవినువిష్ణు సముడైననీవు ♦ జగదేకవిక్రమ శాలివైపరగ
గరమొప్పసీరక్షి గలిగిననన్ను ♦ సురరాజుతలయెత్తి చూడంగ వెఱచు
నారచీరలుగట్టి నడచినీతోడ ♦ నారంగజనుదెంచు నటనీవుజూప
నమరంగజూచెద నద్రులునదులు ♦ కమలాకరంబులు కడవేట్కతోడ
పాయనియందును పరగనూరైన ♦ వేయైనగానిమ్ము పినంబులందు
నన్నుదోట్కొనిపొమ్మునరనాథయనిన ♦ నన్నాతిగనుగొనియతడిట్టులనియె
అనిశంబునతి దురంతాయాసమైన ♦ వనవాసమేటికి వనజాక్షీనీకు
నీయందుచిత్తంబు నిలిపినిన్నునిచి ♦ సోయికావించెద భూపాలుపనుపు
వనమేడనీవేడ వనితనన్నేడ ♦ గొనిపోయిదుర్గమ కుటిలమార్గముల
నారామవసకేళి కర్హండుగాని ♦ ఘోరాటవులయందు గ్రుమ్మరదగునె
పెల్లుక్రూరవృకాళి పృథుపుండరీక ♦ భల్లూకసింహాదిబహుమృగాటులు
ఘూకకాకానేక ఘోరభూకార ♦ కాకోరిఝిల్లి కాకర్కశధ్వనులు
మానకవర్తించు మరిభయంబొదవ ♦ నీనీడనిన్నక్క సీవెందువలదు

నావుడువినిసీత నరనాథుఁజూచి ♦ నీవుండగావాకు నిర్భయంబధిప
వనభూమికేగుదు వరుసతోకూడ ♦ దనినాకుజెప్పినారా వేదవిదులు
కానయీవిధమున కాంతారమునకు ♦ భానుకులేశ నీపాదముల్ గొలిచి
వచ్చెదననున్ను రావలదనవలదు ♦ వచ్చినమదిని నాభక్తియుజూడు
మునిపాదములుబట్టి యడలంగవగచి ♦

యనుతింపమిజూచి యతిదీనయగుచు
యరిగిశేచేసితి నేమున్నుతప్పు ♦ మరచిచేసితినేను మన్నింపుననున్ను
పటుశిలాకూటిలక ప్రచురదేశములు ♦ నటనిన్నుగొలిచి రానలతయులేదు
కరుణమైనీవిచ్చు కందమూలములు ♦ నరుదారనమృతంబు లవియునునాకు
భావించిచూచిన ప్రాణబంధుడవు ♦ నీవెకాపునవత్తు నీతోడబ్రీతి
జనకునిచింతింప జననిచింతింప ♦ చనుయిష్టులగుబంధు జనులచింతింప
జననాధవహధర్మ చారిణియంచు ♦ జనకునిచేనగ్ని సాక్ష్మిగకొంటి
జనలోకనుతుడవు సత్యసంధుడవు ♦ నీనుడించినీకు గానలకేగదగున
యెన్ని దుఃఖములైన నెన్నికగాదు ♦ నెన్నియుసౌఖ్యంబులగునను నీదయను
ఈవాడలీమేడ లీబంధుబృంద ♦ మీవస్తుసంపద లీజీవనంబు
నీవులేకున్నచో నిస్సారమరయ ♦ కావుననిచటనే కరణివేగింతు
పావ్రితియనుపుణ్య సతితనపతిని ♦ సేవించినట్టియా చెలువునానేను
వెంటనుచనుదెంతు నీనీడేబోలే ♦ నావంటిసాధ్వికి నదియెధర్మంబు
నినుబాసియిచ్చట నిమిష మేనోర్వ ♦ వనములనినుగూడి వర్తింపనేర్తు
బదునాలుగేండ్లేల భాసెదనిన్ను ♦ కదసివెయ్యేండ్లైన గడువేడ్కగొలుతు
సతులకుబతులకు జనులెంచదగిన ♦ మతముప్రతిష్ఠింపు మజీవేయునేల
నీవరణ్యములకు నిటనన్నువిడిచి ♦ పోవుటనిజమైన బోవుప్రాణములు
నలుకమైగాదేని నగ్నిచేనైన ♦ జలముచేనైన విషంబుచేనైన
యేచినవగలతో నిటచత్తునేను ♦ నాచూవుడించక ననువిడిచిపోకు
మనిప్రలాపించుచు నడుగులమీద ♦ జనకజబడియున్న చందంబుజూచి
కరుణతోనల్లన కరపల్లవముల ♦ ధరణీశతనయుడా తనుమధ్యనెత్తి

—:*సీతవచ్చుటకు శ్రీరాములు సమ్మతించుట*:—

యలివేణినినుబాసి యావనంబులను ♦ నలువందవిహరింప నాకిచ్చలేదు
నినుతోడుకొనిపోదు నీవునావెంట ♦ చనుదేరకుశలంబు సకలంబునాకు
నిమ్ములనీచిత్త మెరుగంగదగుచి ♦ యిమ్మాటలాడితి యేతెంతుగాని
ననుచునారఘురాము డతికృపామూర్తి ♦ జనకజరాకకు సమ్మతించుటయు
వలయుదానంబులు వరుసగావింపు ♦ వెలతనీవనవుడు నెమ్మనంబలర

కాంచనరత్నాది కంబులై నట్టి ♦ యంచితదానంబు లమ్మహీసుతయు
వరుసప్రియంబగు వారలకెల్ల ♦ కరమర్థినందంద గావించెనంత
ధరణీశుడును సుమిత్రాపుత్రుజూచి ♦ చేరరమ్మని రామచంద్రుడిట్లనియె
నాతోడనీవు కానకువచ్చెదేని ♦ నాతోడనినుబాసి నానావిధముల
మిడుకుకౌసల్యకు మిత్రులెవ్వార ♦ లుడుకార్చిపోషింతు రెవ్వరుభక్తి
మనమిద్దఱముఁజన్న మనతండ్రిభక్తి ♦ ననుదినంబును నెవ్వరయువారిచట
మొదలనసవతిపై మ్రొగ్గుఁకై కేయి ♦

మదిలోన నీరాజ్య మదమింకనొదవుఁ
బేర్మిజూపుచు దుఃఖపెట్టునోకైక ♦ ధర్మంబుతలపోసి తగవేలనడుపు
నటుఁగాననేవచ్చు నందాకనీవు ♦ నిటనుండదగునన్న నెంతయుగనలి
యావేళలక్ష్మణుడన్న నిశ్చయము ♦ భావించితనపాణి పద్మముల్ మొగిచి
యప్పుడునన్నరా నానతియిచ్చి ♦ యిప్పుడువలదను టేమికారణము
కౌసల్యకృపరక్ష గాకనారక్ష ♦ యాసుమిత్రకు నేటికాతేడపరయ
బదివేవురకుమన్ని పట్టునీవెలుగు ♦ నిదియాలచింతింప నిటరామచంద్ర
భరతుండునీదెస భయమునజేసి ♦ తిరముగా గౌసల్యదేవికిభక్తి
కరమునుమిత్రకు గావించునటుల ♦ నిరవొందనటుగాన నేనిందునిలువ
బాణబాణాసన పాణినై వెనుక ♦ దూణీరములుబూని దుర్గమాటవుల
బొదుగామిమ్మునిమ్ములగొల్వవలయు ♦ గందమూలాదులుకడకదేవలయు
నటతృణపర్ణాదు లరసిమీరుండు ♦ కుటజయుసజ్జగా గూర్పవలయు
బదునాలుగేండ్లును బగలును రేయి ♦ నిదురబోవకసేవ నెఱిసేయవలయు
వచ్చెదనేనన్న వసుధేశుడతని ♦ నిచ్చామైకొని యింపుదళ్కొత్త
వలయుబంధులనెల్ల వరుసవీడ్కొనుము –

వలనొప్పగామున్ను వరుణదేవుండు
మనతండ్రికిచ్చిన మహితచాపమును ♦ ఘనశరశ్రేణులు గలకవదొనలు
కరమభేద్యంబగు కవచంబుపసిడి ♦ పరుజులచెన్నొందు పటుకృపాణములు
గొనిరమ్మునానేగి కొమరారబంధు ♦ జనులవీడ్కొని శస్త్రశాలకునరిగి
యాయుధంబులుగొంచు సరుగుదెంచుటయు ♦

నాయతాత్ముడు రాముడనుజన్ముజూచి
తమ్ముడవినుమెల్ల ధరమునేను ♦ నెమ్మనిచ్చెద ధరణీసురపరుల
మహితపురస్థుల మనకంపులై ♦ సహజభృత్యులనర్థి జనులరావింపు
మావేళనర్హుడు సఖలజ్ఞుడైన ♦ యావసిష్ఠునిపుత్రు డయినసుయజ్ఞు
మొదలైనపుత్రులముదముచిత్తమున ♦ బొదలజ్ఞనతిభక్తిపూజింపవలయు

మరియుదక్కినవారి మన్నింతమెల్ల ♦ తెఱఁగులనక్కర తీరనర్థులకు
ననవుడులక్ష్మణుండొగాకయనుచు ♦ మునిపుత్రునింటికిముదముతోనరిగి
రామువాక్యముజెప్పి రమ్మన్నయతడు ♦ నేమంబులన్నియు నిష్ఠతోదీర్చి
సౌమిత్రిసహితుఁడై చనుదేరగాంచి ♦ రాముడువినయాభిరాముఁడై తాను
నెలమిమైసీతతో నెదురుగావచ్చి ♦ యలఘుతేజోమూర్తియైసమునీంద్రు
గొనివచ్చిగద్దియ కొమరారనునిచి ♦

వినుతార్ఘ్య పాద్యములు వేఱ్ఱితో నిచ్చి
హారకుండల వలయాంగదకటక ♦ చారుకోటీరాదిసకలభూషణము లిచ్చి
మాతులుండొసగినమదగజేంద్రంబు ♦ ఖ్యాతిశత్రుంజయాఖ్యము మొదల
కరిసహస్రంబును కమనీయరత్న ♦ సురచిరదివ్య వస్తువులెల్లనొసగి
బహుభూషణములిచ్చిపై పయితోనమహనీయరత్నముల్ మానుగానిచ్చి
పశిడియేర్పడబుచ్చి పదికోటులొసగి ♦ యసమానవస్తువు లన్నియునొసగి
యిచ్చినగైకొని హృదయంబులోన ♦ నచ్చెరువడరంగనధికి మోదమున
నారాజమిథునంబు నతడుదీవించె ♦ నారంగరఘురాము డప్పుడు మరియు
నెడపకభండార మెల్ల దెప్పించి ♦ తొడరిదీనులకు నర్థులకు బేదలకు
చెలిమినగస్త్య కౌశికుఁనువారి ♦ కిలరత్నరాసు లనేకంబులొసగి
మొగివసిష్ఠాది సన్మునిజనంబులకు ♦ దగుతపస్వులకు నర్థములొప్పనిచ్చి
వందిమాగధులకుపరదానశక్తు ♦ లెందునుబొగడంగ నిలుచూరనిచ్చి
పేదసాదలకును పృథ్వీదేవతలు ♦ కాదటబంధు మిత్రాశితావళికి
బన్నుగానిబ్బంగి బహుదానతతులు ♦ సన్నుతమడినిచ్చి సౌమిత్రిజూచి
నీవునుదానంబు నెమ్మిగావి పు ♦ నావుడునారాజ నందనుండలరి
ఘటజన్మగౌశికు గార్గ్యశాండిల్య ♦ నటకురప్పించి వెక్కర్థంబులిచ్చి
వీరువారనకెల్ల విధములవారు ♦ నారంగ నెవ్వరేమడిగిననిచ్చి
ధరణీశుయానతి దనబుద్ధియలర ♦ గరమొప్పనతిమహాకల్యాణియైన
యీయరుంధతికి సుయజ్ఞునిసతికి ♦ నాయతంబగుభక్తి నప్పుడుసీత
తనభూషణములిచ్చి తనయర్థమిచ్చి ♦ తనయింటగలవస్తుతతులెల్లనిచ్చి
నప్పుడరుంధతి నకటయిత్యాకు ♦ లిప్పాటుబడుచుండ నిటజూడదగునె

—*: శ్రీరాములు త్రిజటాఖ్యునకు గోవు నిచ్చుట :*—

యనివసిష్ఠునినడుగ నమ్మహామౌని ♦ తనబుద్ధి నెంతయు దలపోసిచూచి
యేయుపమునబోల్ప దిదిదైవయోగ ♦

మూరకుండుము చూచుచుండుదమనియె
ఆవేళ త్రిజటాఖ్యుడను విప్రుడడరి ♦ జీవనస్థితికిని చేనుదున్నుచును

ఘోరంపు లేమిచే గుందుటజేసి ♦ పేరాసదత్పతి బిడ్డలగొంచు
నతిసంభ్రమంబున నచ్చోటికరిగి ♦ తతిగొనబనిసేయుతద్భర్తజూచి
యేలయీనాగేలు హృదయంబుచివుర ♦ నేలయీగుద్దలి యటపారవైచి
రమ్మనిచెప్పెదనేడు రామచంద్రుండు ♦ సమ్మదంబునసర్వి జనులకుసెల్ల
ద్రవ్యతండంబులు దయతోడధనము ♦ నెవ్వరేమడిగిన నిచ్చుచున్నాడు
నీకుటుంబముచెప్పి నీపేరుజెప్పి ♦ కాకస్థపతిచేత గామితార్థంబు
వేవేగచనినీపు వేడుకొమ్మనిన ♦ సావిప్రుకోర్కెలు నందందనిగుడ
చనుదెంచి యారామచంద్రునీక్షించి ♦ తనరంగదీవించి తానిట్టులనియె
పేదవాడనుసుతుల్ పెక్కండ్రుగలరు ♦ లేదుద్రవ్యంబును లేశమాత్రమును
ననునీవురక్షింప నరనాథవలయు ♦ ననిననారఘురాము డావిప్రుజూచి
యీవులమంద లయ్యాయున్నవిపుడు ♦ నీవునీచేముష్టి నిజశక్తిమెఱసి
యందాకవేసితి వీలోనిపశుల ♦ మండనీకెయటన్న మదిసంతసిల్లి
యరచిధోవతి మొలనంటబిగిచి ♦ కుఱుచైనశిఖముడి గొనియాడుగఱచి
నరములబాణముల్ నరినంటబట్టి ♦ కరమునచాపాణ కలితుడైయపుడు
శ్రీరమాధవునించి శ్రీరామునించి ♦ బిరబిరతనముష్టి జెట్టుగాత్రిప్పి
యురమునజందెము నుద్ధూతలూగ ♦ సరయువుదాక విచ్చలవిడినేసె
బ్రతుకుజీవనమనిబ్రాహ్మణుండట్టి ♦ మొదవులగొన్న రాముడుచోద్యమంది
మఱివేయుగోవుల మహితవస్త్రము ♦ నఱలేకనిచ్చెద నడుగుమీయనిన
జన్నంబునకునీవు చాలినయర్థ ♦ మెన్నకెక్కడుగాను నిమ్మంచునడుగ
దనియంగనిచ్చిన దద్దయునలరి ♦ తనపత్నితోగూడ ధనములుగొనుచు
సంతోషమున నటజనెద్రిజటుండు ♦ నతటరఘురాముడనురాగమెసగ
కృతకృత్యుడైవచ్చిగృహదేవతలకుచతురుడైమునులకుసద్భక్తి మొక్కి
యీరీతిరఘురాము డెల్లవస్తువులు ♦ కోరినవారికి కోరినట్లొసగి
మనుజనకుని యజ్ఞమునవరుణుండు ♦ తనకొసంగిన తనుత్రాణకోదండ
ఘనతరతూణీర ఖడ్గాయుధములు ♦ తనకులగురునింట దాచుటజేసి
యనుజుచేదెప్పించి యవిధరియించి ♦ జనకబలఘ్నసహితుడై వెడలి
రాజునొద్దకునేగ రాజచిన్హంబు ♦ లోజగానకపౌరు లుల్లంబులలర
రాజవీధులనుండి రచ్చలనుండి ♦ రాజితోన్నత సౌధరాజిపైనుండి
పుట్టినశోకాగ్ని పొగలుచుగొంద ♦ రిట్టిదుర్దశకర్హుడే రాముడనుచు
నెందురాముడుబోయె నింకనందఱము ♦

నందెపోదముగాక యనిగొందరరుగ
గొందఱురాజన్య కుంజరునొనక ♦ మందిరంబులుడించి మనమల్లజనగ

నేపారసొంపెల్ల నెడలిపాడిన ♦ యీపట్టణము కైకనీలనిమ్మనుచు
బరికించికొందఱు ప్రజలీపురంబు♦పౌరిపౌరినెలుగులు పులులుసింగములు
నక్కలువరళులు నలిపిశాచములు♦పెక్కుభూతంబులు ప్రేతసంఘములు
పాయునియడవిలోపతిరాముడున్నయాయరణ్యముపురంబగునంచుబలుక
క్రందయ్యెబహువిధా క్రందనరవము♦నందందవిసుపింప నధికధైర్యమున
—:* శ్రీరాములు సీతాలక్ష్మణ సమేతుడై దశరథునివద్దికివచ్చుట *:—
జగతీశునగరికి జనుదెంచెమరియు ♦ దగసుమంత్రునిగాంచిధరణీశసుతుడు
వినుపింపమారాక విభునితోనన్న ♦ జనశోకమునజాల సంతాపమందు
రాజేంద్రుడగనుగొనిరామలక్ష్మణులు♦పూజితచరితయౌభూతనూభవయు
వచ్చినారనిచెప్ప పడివార్చబోయి ♦ చచ్చెరదెలివొంది జెందినవగల
నల్లనగద్దియనా సీనుడగుచు ♦ నుల్లంబులోధైర్య మొక్కింతనిలిపి
వత్తురుగాకనా వనితలునింక ♦ వత్తురుగాకనీ వరపుత్రుజూడ
ననుచుడగ్గుత్తిక నల్లనబలుక ♦ వినియాసుమంత్రుండు వినయంబుతోడ
నంతఃపురంబుల కరిగియారాజు♦నింతులమున్నూట ఏబండ్రదెచ్చి
మతిపోయియారామమహనీయతేజు♦తెజగొప్పదోటక్కనిదేర నీక్షించి
యాలింగనముసేయ నర్థితోలేచి ♦ యాలోనరాలేక నవనిపై బడియె
నంతనాశ్రీరాము డారాజుబట్టి ♦ యెంతయుబ్రేమచే నెగగంగదిగిచి
తొడలపైనిడికొని దుఃఖపగొంత ♦ వడికైతశ్యంబు వచ్చికూర్చుండి
తనుజూచుచున్నయాతండ్రినీక్షించి ♦జనసుతుండగురామచంద్రుడుబలికె
అనఘాత్మనీదు సత్యమునిల్పనేను ♦ వసభూములుబోవు వాడనొకటీగి
యీస్వాధ్వీజనక మహీపాలతనయ ♦ యీసుమిత్రాపుత్రు డిద్దరుమిగుల
వలదనియేనెంత వారింపవినక ♦ నలరిరాముని బయనమైయున్నవారు
గానవీరలునేను కానలకేగ ♦ నానతిమ్మనుటయు నానరేశ్వరుడు
మదిదూలికై కేయి మాటనునిన్న ♦ నదయతిమ్మంటి నకటకానలకు
జేగొనినామాట సేయుగనేల ♦ నీకెట్లునందన నివునీయంత
చెన్నొందరాజ్యంబు సేయుదుగాక ♦యన్ననామాటకుహస్తములొగిచి
తలపోయగురుడవు ధారుణీపతివి♦యలమిమ్మిరక్షింప యిలబాంధవుడవు
నటుగాననీవాక్య మర్థితోజేయ♦నిటనాకునానతి యిచ్చినన్ననుపు
సత్యసంధుడవైన జనలోకనాథ ♦ నిత్యంబుగానేలు నిఖలలోకములు
ననినదీర్ఘాయువు సత్యంతశుధము ♦ వినుతయశంబును విమలవిక్రమము
నకళంకధర్మంబు నమరంగబొందు మొక బాధయునులేక యుండుమోపుత్ర
యీరంగనన్నను నరయమితల్లి ♦ నీరాత్రిజూచి నీకెల్లిపొమ్మనిన

నేడేమియెల్లేమి నిలువంగదగదు ♦ నేడుపోయెదమన్న నెమ్మోమ్మోలుపు
నరనాథనాయిగి నాతమ్ముడైన ♦ భరతుండువసుమతి పాలింపనిమ్ము
వగపునీకిటమీకు వలదన్న రాము ♦ తెగువకు దశరథాధిపుడుశోకించి
నీవంటిసత్పుత్రు నిష్ఠురాటవుల ♦ కీవెంటబొమ్మన నెట్లుకోరాడు
కైకేయిమాటల కడుమోసపోతి ♦ కటకటాయని కరుణదానేడ్వ
నంతఃపురాంగన లందరునడల ♦ నంతగౌసల్యయు నాసుమిత్రయును
బంతలవ్రాలుచు వగలదూలుచును ♦ వింతగావిభుజేరి విలపింపుచుండ
అపుడుసుమంతుడయ్యతివలయేడ్పు నృపుశోకమునుజూచినిట్టూర్పుబుచ్చి
ఘనతరశోక సంకలితుడైకైక ♦ గనుగొనిపలికె నుత్కటకోపుడగుచు
నీయత్నమునగదా నృపులకుమాను ♦ నీయవస్థలువచ్చె నేమనగలను
పతిహితంబేమియు పరికింపవెట్టి ♦ సతివైతిపకట రాక్షసివినీవరయ
నీతల్లియట్లనే నీవుప్రాణేశు ♦ భూతినీవదియెట్టి గతియన్నవినుము
సకలభాగ్యములీదు జనకడెరుంగు ♦ మొకనాడుమీతల్లియును దానుశయ్య
నొఱపుగాశయనించియొకకీటవార్త ♦ యెరిగియాతడునవ్వనదిసంశయించి
యిదియేలనవ్వితి వెరుగింపుమనిన ♦ నదిచెప్పినను బ్రాణహానియూనిపుడు
ననవుడునీప్రాణ హానిచేవెఱువ ♦ విశదింపుమని వివేకించునతని
నదియెతప్పనివేళ నడచెమీతల్లి ♦ యదిగాన నాజెండికాత్మజవైన
నీకేలగలుగుమానితతహితము ♦ యోకైక యనిననాయువిదయెంతయును
తలవాంచికొంకొక తడవుచింతించి ♦ పలికెనాదశరథ పతిజూచియపుడు
మున్నుమీకులమున ముఖ్యుడైసగరు ♦ డున్నతకీర్తియై యుర్వియేలుచును
నసమంజసుండను నభ్రనందనుని ♦ గొనరకపురివెళ్ళ గొట్టగాలేదె
రామచంద్రుని నీవరణ్యభూములకు ♦ దామసింపకబంప దప్పేమిదీన
ననవినిదశరథుం డధికశోకాబ్ధి ♦ మునిగిప్రత్యుత్తరంబున కోపకున్న
నపుడుసిద్ధార్థికుండను మంత్రివరుడు ♦ కపటాత్ముడాలైన కైకకిట్లనియె
అసమంజసుండు దర్పాతిరేకమున ♦ నెసగిపట్టణములో నెల్లబాలకుల
సరిబట్టికట్టయా సయురవులోన ♦ పరుషడివైవంగ బౌరులందరును
సగరునితోజెప్ప జనహితంబునకు ♦ దగవుచింతించియా తనయుబోనడచె
నీరామునందొక్క యెగ్గెనగలదె ♦ చారువర్తనగణ్య సౌజన్యుడితడు
నావుడుసత్యంబు నాతోడబలికె ♦ గావున దద్వాక్యమునుసేసెసుకృతి
యగుగాకరఘురాము డనవుడుకైక ♦ తెరువకు దశరథాధిపుడుశోకించి
చాలసంతాపించి జడిగొన్నవగల ♦ దూలుచునా సుమంతునిజూచిపలికె
ధనములమణుల గోధనములబంధు ♦ జగముల నవరోధ జనములహితులు

విజయచిహ్నంబుల విలసిల్లుచున్న ♦ గజములరథములఘనతురంగముల
నిజముగావేటకు వేర్చుధీవరుల ♦ ప్రజలమంత్రుల రామభద్రునివెనుక
వెడలింపుమీరిత్త వీచుకై కేయి ♦ కొడుగుబట్టము టట్టుకొని ఏలుగాక
యనియిచ్చుదశరథుండాడు వాక్యములు ♦

వినికైక గోపించి విభుదూరిపలికె
రాజపుంగవనీవు రామచంద్రునకు ♦ రాజిల్లునీసర్వ రాజ్యసంపదలు
నిచ్చిపాడై యున్న యీపురంబేల ♦ యిచ్చెదుభరతున కీపల్కులేల
సామిత్రియునుదాను జనకసందనయు ♦ రాముడు నారచీరలుగప్రీతి
నేచూచుచునుండ నెల్లభోగములు ♦ మానిదుర్గముల గ్రమ్మరభోవకున్న
బాసగదునీయీవి బొంకునీపలుకు ♦ వసుధేశనీవిచ్చు వరమునేనొల్ల
దప్పితివీవన్న దశరథాధీశు ♦ డప్పుడుమూర్ఛిల్లి యవనిపైబ్రద్దెల్లె
ధరణిపైనట్లున్న తండ్రినిజూచి ♦ పరితాపమందుచు బలికెరాఘవుడు
ఏలమ్మకై కేయి యిమ్మహారాజు ♦ తూలబోబలుమారు దూరనాడెదవు
గురుసునురాజు నాకూరిమితండ్రి ♦ పరమదైవంబిట్టి పతినిన్నుబనుప
విషమైనమింగుదు విపులాగ్నినైన ♦ నిషధియైనన జొత్తు వేట్కతోనేను
వనమునమునులతో వర్తింపుమన్న ♦ ననుమతించుటనాకు నదియంతపెద్ద
యనవినిదశరథు డావాక్యములకు ♦ మనమునగడుదూలి మరికైక జూచి
వినుమేనురాజ్యంబువిడిచియీరాము ♦ వెనకబోయెదను నీవిభవంబుతోడ
భరతునయోధ్యకు బట్టంబుగట్టి ♦ ధరణియేలఁదుగాక తగవేలయనగ
నామాటలకు రాముఁడధిపుతోననియె ♦ భూమీశనిర్జన భూమియైపఱగు
నవ్వనంబునునాకు సర్వమ్మయుండు ♦ నెవ్వరునాతోడ నేటికేతెర
నారచీరలుదెచ్చి నాకిండుదాని ♦ నారంగధరియించి యడవులలోన
పదునాలుగేండ్లును బరగనీయాజ్ఞ ♦ వదలకవర్తించు వాడనునేను
దేనారచీరలు దేవినాకనిన ♦ నానాతినిర్లజ్జ యైతానెయపుడు
ముదమందిమనిలోన మొగమాటలేక ♦ మదిజలింపక సభమధ్యంబునందు
నారచీరలుదెచ్చి నరనాథపుత్ర ♦ గారవంబుననీవు కట్టుకొమ్మనుచు
బీరాలుంగునబల్క ప్రియముతోరాము ♦ డారాజసభయును నారాజునడల
నాతల్లిచేనున్న యవిబుచ్చుకొనుచు ♦ బాతిగామున్నున్న పటములువిడిచి
నారచీరలుగట్టె నయమతోనపుడు ♦ నారంగధరియించె నాలక్ష్మణుండు
సీతకునానార చీరెలురెండు ♦ చేతనిచ్చినగొని చిత్తంబులోన
కలగిరాముని జూచి కాంతారవాసు ♦ లెల్లమైనీచీర లెట్లుగట్టుదురో
మునులంచునొక్కటి మూపుపైవైచి ♦ దనరారనొక్కటి తనకేలదాల్చి

కట్టనేరకమది గలఁగనారాముఁ ♦ డట్టిచందముఁగాంచి యాపువ్వుబోణి
ఘననితంబమున బొంకము మీఱఁగట్టఁ ♦
గనిరాజసతులు రాఘవునివీక్షించి
నారచీరలుగట్టి నరనాథపుత్ర ♦ యీరాజవరపుత్రి సీసీతనెటు
చారుణగతినిట్లు తాపసిఁబోలి ♦ ఘోరాటవికిసీవు గొనిపోవఁదగున
—*: వసిష్ఠుఁడు కైకతో కఠినోక్తు లాడుట :*—
మామాటమన్నించి మాయొద్దనునిచి ♦
సౌమిత్రియునుసీవుఁ జనుఁడు కాననకు
నవఁగవసిష్ఠుండు నలుకతోఁగైక ♦ గనుగొనికులనాశ కారిణిసీవు
భూపాలకుని మోసపుచ్చితిగాన ♦ సీపాపమరయంగ నెందునుగల దీ
రాజపత్నులయొద్ద రఘురామునాజ్ఞ ♦ సీజనకజనుండ నిమ్మట్లుకాఁగ
వలదనేలయీ వైదేహిచనఁగఁ ♦ గలయబొరులతోడఁ గాననంబుఁకు
నేమునుజనువార మింతియేకాదు ♦ రామచంద్రునిఁగొల్వ రమణీయలీల
భరతశత్రుఘ్నులు బలసివచ్చెదరు ♦ పరికింపసీవునీ పాడూఱనుండు
పోవంగరాముఁడు పుణ్యశీలుండు ♦ లీలనున్నదియూఱు లేనిదిపాడు
పతినిట్లువంచించి పాపంబుదలఁచి ♦ యతిలోభమునరాము నడవు· కనిచి
భరతునయోధ్యకుఁ బట్టంబుగట్టిఁ ♦ చిరలీలరాజ్యంబు సేయఁజూచెదవు
పతియాజ్ఞదప్పఁడు భరతుండుతండ్రి ♦ ప్రతినిధినారామ భద్రునిఁజూచు
నీమాటవినిధర్మ నిష్ఠఁబోవిడిచి ♦ రాముఁనడంచి యీరాజ్యంబుఁగొన్న
దలపోసిజూడఁగ దశరథేంద్రునకు ♦ పొలుపారనతఁడు తాఁబుట్టినేమైన
సీతప్పనీమీఁద నెరగినమీఁద ♦ మాతగాదలఁచునే మదిలోననిన్నుఁ
గరమర్థిరాముఁడా కాననర్తింప ♦ భరతుఁడీసామ్రాజ్య భారమెట్లోపు
నెఱుఁగవుభరతుని హృదయమేమియును ♦
మఱియీతెఱఁగువిన్న మండునీమీఁద
నెవ్వరికైసీకు నీనిష్ఠురంబు ♦ నివ్వెంటభరతుని కియ్యకోలగునె
కావునదిమేలుగా నెన్నవలదు ♦ నీవదియునుగాక నిష్ఠురవృత్తి
శ్రీరామునకుమఱి సీతకునార ♦ చీరలిచ్చుటకు నీచేతులెట్లాడె
నారచీరలుమాని నవరత్నఖచిక ♦ చారుభూషణములు సరసంబులైన
చీనాంబరంబులు చెలువారఁబూని ♦ జానకీదేవి పరిచారకుల్ గొలువఁ
జనుగాకయనుచునా సంయమీశ్వరుఁడు ♦
వినుతభూపాంతర వితతులిచ్చుటయు [సతిని
నయంబుమదిలోన హర్షముప్పొంగ ♦ గొనియవిధరియించె గురునియా

సీతయప్పుడు నారచీరలుమాని ♦ నాతతప్రీతితో నట్లున్నఁజూచి
కైకనఁదఱుదిట్టఁగా రాజువినుచు ♦
నాకాంతదెసఁజూచి యలుకతోఁబలికె
తక్కకపాపంబు తలఁచిరామునకు ♦ నక్కటావనవాస మడిగితిగాక
మీదినీసుతయు సౌమిత్రియునార ♦ లాదరంబునఁగట్ట నడిగితేనన్న
నీమానవపతిసీత యిఁతకుఁదగునె ♦ యేమిచేసితినీకు నీ వెంపుసేయ
రామునివినయాభిరాముఁ గాంతార ♦ భూమికిఁదపసియై పొమ్మనఁగంటె
మఱియొండుపాపంబు మదిలోనఁగలదె ♦ తరమఁజేసియునేల తండార్పవితి
పాపజాతికినీకుఁ బతియైననాకుఁ ♦ బాపంబుగడమాన పఱికింపననఁగ
నామాటవినిరాముఁడధిపుతోఁనియె ♦ భూమిశపనుబాసిపోదలుశోకమున
మాతల్లికౌసల్యమదిఁగు దకుండ ♦ భీతిగాఁగృపమీరు పరఁగరక్షింపుఁ
డనుడునాదశరథుఁడావాక్యములకుఁ దనరారుశోకాగ్నిఁదనచిత్తమెరియ
నెట్టిపాపమతోల్లి యేఁజేసినాఁడఁ ♦ బట్టినాకనుభవింపక పోదునేఁడు
తల్లులబిడ్డల దయమాలిపాప ♦ నుల్లంబులోపల నోర్వంగఁగలనె
కైకమాటకునిన్నుఁగాంతారభూమిఁ ♦ బైకొనియదయతఁ బడనేఁగుమంటి
హాపుత్రహారామ యనుచుమూర్ఛిల్లి ♦ భూపాలుఁడప్పుడు బోధింపఁదెలిసి
వారకపదునాల్గు వత్సరంబులకు ♦ నారఁకఁపరిపూర్ణ మగునట్లుగాఁగ
మెచ్చినతొడవులు మేలువస్త్రములు ♦ నచ్చుగాజానకి కనసీవిభుండు
వలనొప్పఁగాఁదెచ్చి వరుననిప్పించె ♦ వలువలుగట్టి యావరభూషణములు

—:* కౌసల్య సీతకు పతిధర్మము దెల్పుట *:—

దనరంగఁగానకి ధరియించెనంత ♦ జనకజఁజూచి కౌసల్యశోకించి
యడరంగనితఁడు మహాచక్రవర్తి ♦ కొడుకనిమీతండ్రి కోరినిన్ను చ్చెఁ
గడుకొనిదైవయోగంబునఁ జేసి ♦ కడపటమతియిట్టి గతియయ్యెనేఁడు
తాపసవృత్తిమీఁ దగిలికాననకు ♦ నీపతితోఁగూడి నీకేగవలసె
దీనికివగవకు తివిరిరాఘవుఁడు ♦ ఈనిఖిలోర్వియు నేలెడిమగుడి
పతిపేదవాఁడైనఁ బాయంగరాదు ♦ సతులకునిదియు నిచారించినపుడు
చేకొనిపతిపంపు సేయపత్నులకుఁ ♦ గైకొనునుభయలోకములందుశుభము
ననఁగనుకౌసల్య నాసీతఁజూచి ♦ వినుతంబుగాఁబల్కె వినయంబుతోడ
అనుకూలనైపతి నతిభక్తిఁగొలిచి ♦ తనరవర్తించెద ధర్మమూర్గమున
మానుగాఁబతిలేని మగువచక్రంబు ♦ లేనితేరునుతంత్రి లేనివీణెయును
బోలెఁబుత్రులుగల పుణ్యురాలైనఁ ♦ జాలంగకొఱగాకఁ జనునట్లుగానఁ
బతికిఁబ్రియంబును ప్రాణంబులైన ♦ హితబుద్ధివంచింప కిత్తునేనని

నాదేవివై దేహి నలరారఁజూచి ♦ భూదేవిపుత్రివై పుట్టినవీవు
సీగుణంబులుతగు నెలమిలక్ష్మణుని ♦ సీగుణోజ్వలు రాముహితునిమన్నింపు
మనినసీతాదేవియాఁగాకయనుచుఁ ♦ దనకుమ్రొక్కి నానెత్తితగఁగౌఁగిలించి
దీవించెనప్పుడు తొయ్యలొప్పారు ♦ దేవునితోడ నాదేవియిట్లనియెఁ
పృథులాటవులయందుఁబృథివీశపుత్ర ♦ మిథిలేంద్రసుతనుసౌమిత్రినేమరకు
మనినమాయానతి నదివిటిజనని ♦ యొనరనాదక్షిణ భుజములక్ష్మణుఁడు
నానడజానకి నాకునెబ్బంగి ♦ మానసంబునవీరి మఱువంగనగునె
యేనువిల్లందిన నెందునేభయము ♦ గానేలవచ్చు ముక్కంటిపైఁబడిన
నదిగాననివింక నడలకుమాకు ♦ వదలనుధర్మంబు వగవంగనీకు [డు
భూనాథునకుగరాంబుజములుమొగిచి ♦ తామునీతయుసుమిత్రానందనుం
అమ్మలదీవింపుఁ డిండఱుననుచు ♦ నిమ్ములమున్నూట యేఁబండ్రులకును
సరిప్రదక్షిణముగాఁ జనుదెంచిమనసు ♦ లెరియంగనాతల్లు లెల్లశోకింప
వినుచుసుమిత్రకు వినతులై రంత ♦ కనుఁగొనియద్దేవి కాఁగిటఁజేర్చి
శ్రీరాముదీవి చి నీశదీఁచి ♦ ధారుణిపతిసేత తఁపోసివగచి
మెలపొందనపుడు సుమిత్రలక్ష్మణుని ♦ బిలిచియింపార గంభీరోక్తిఁబలికె
రామునిదశరథ రాజుగాఁజూడు ♦ భూమిజన్నుఁగా బుద్ధిఁజింతింపు
మడవినయోధ్యగానాత్మలోఁదలఁపు ♦

కడుభక్తియుక్తి రాఘవుగొల్చియుండు
మాయతజయసిద్ధి నభివృద్ధిఁబొందు ♦ పోయిరమ్మనిప్రీతిఁ బుత్రుదీవించె
రామచంద్రునిజూచి రఘువీరనీకు ♦ సేమంబుదలఁచి నీచిత్తంబులోన
పరలేనిసఖుఁడన్న ననుజన్ముఁడన్న ♦ నెరయనీతఁడెకాక నిక్కువఁబరయ
నటుగానలక్ష్మణు నరసిరక్షింపు ♦ మడవులలోనన్న నేఁగాకయనుచు
రాముఁడాదశరథ రాజునీక్షించి ♦ యామహితాత్ముతో నచలుఁడై పలికెఁ
బదునాలుగేండ్లను బ్రకటనుర్గములఁ ♦ బదునాల్గు దినములపగిదివర్తించి
ధరణీశవత్తు సంతాపింపవలదు ♦ భరతుండునాకంటె భక్తుండుమీకు
నతనిఁబట్టముగట్టుఁడాత్మగైకేయి ♦ నికృతకంబులకునింకఁ గించిరపడకు
మాతల్లినీకు నెన్నుది నేవనేయు ♦ నాతన్విమీరు నన్నరయుఁడుప్రేమ
నిప్రదక్షిణముగా ననుజుండుఁగాను ♦ జనకజయునుగడు సద్భక్తిమ్రొక్కి
రప్పుడురఘురాముఁ డడవికిఁబూని ♦ దప్పకవెడలె నాదశరథాధిపుడు
మతిలోనఁదలఁచి సుమంత్రునిఁజూచి ♦

యటెరాముఁడడవుల కరుగుచున్నాఁడు [క్రి-
గొనిపొమ్మురథమన్న గవలయాధిపుని ♦ పనుపునగొనిపోయిభక్తితోమ్రొ

రథమిదెపుత్తెంచె రాజమీకర్థి ♦ రథమెక్కివేంచేయు రఘురామచంద్ర
యనవుడుదశరథునాజ్ఞకువెఱచి♦ మనుసీతనెక్కించిమొగినాయుధములు
తనరుజోడునుబెట్టితానులక్ష్మణుఁడు ఘనమైనరథమెక్కికదలెరాఘవుఁడు
అంతబొరులుసృద్ధులాప్తులుమంత్రు♦లింతులుపౌరులుహితులునాశ్రితులు
నంత్రబాహ్మణరాజవైశ్యశూద్రులును♦అంతంతనలుగడనడలుచువెడలి
ముందటనిరుపార్శ్వములపిఱుందటమ ♦ సందడింపుచుమదిజడిగొన్నవగల
నరనాథపుత్రు డెన్నఁడుగాననరాఁడు ♦ సురుచిగస్థితిపుడు చూతమింపార
జంద్రు తేజమునవ్వజాలునీరామ♦చంద్రు మోమునుజూడజనుదెంచువారు
కడగిముక్కోళ్ళకులగౌరవంబెల్ల ♦ నడచెనేమంధర యనీతిట్టువారు
తగవేదిరఘురాము దపసిగాజేయ ♦ దగునమ్మకైకేయి కనిదూరువారు
దాలిమిగనాడి దశరథాధీశు ♦ డాలికివెఱచుసే యనిరోయువారు
జనువెల్లజెడిరామ సౌమిత్రులంత ♦ నవదలై పోదురెయని వేగువారు
బనిగొనితమతండ్రి పనుపునగాని ♦ పొనుపడియిట్లుల పోదురన్వారు
ఈపదునాలుగేండ్లెట్లుమీరడవి ♦ నాపదవీఁదుదనిపొక్కువారు
ఈనోమునోచెనో యిమ్మహిపుత్రి ♦ తానంచుమదిలోన దలపోయువారు
సతిమృదుగాత్రియీయతివభూపుత్రి ♦ పతిభాయలేదని ప్రణుతించువారు
ఈసుతుభాయంగ నెట్లోర్చెనట్టి ♦ కౌసల్యయదియెంత గట్టెనువారు
నై రామునరడంబు నందందగదిసి ♦ భూరిశోకాగ్నుల బొగలుచుబోవ
నంతగౌసల్యయు నాసుమిత్రయును ♦ చింతాపరంపర జిక్కిశోకి చి
వాతరంబులు వలనొప్పనూది ♦ వారిపై వ్రాలుచు వగలదూలుచును
గలయనంతఃపుర కాంతఁదన్ను ♦ కొలిచిరాదశరథ క్ష్మాపాలకుడు
భూరిశోకముబాష్పపూరముల్ దొరుగ హారామహారామయనిపలుమారు
నెలుగెత్తియేడ్చుచు నేచిన వగల♦నలిదూలిపొగలుచు నగరంబువెడలె
అప్పుడురవిదీపు ణగెనల్లెసల ♦ నుప్పొంగెతమమవస్థలుమండవయ్యె
ధరణిబీటులుబారెతారలురాలె ♦ విరసించిగ్రహములు వినువీధిబారె
నెలమిమైమదదారలింకెవంతులకు ♦ గలయనశ్వములకు గన్నీరుదొరిగె
నావులుచన్నియ్య వయ్యెగేపులకు♦నావీడుకడుశూన్యమైతోచె బ్రజకు
వారుధీరనకెల్ల వారుపెల్లెడల ♦ బొరులయేడ్పులం బరమెల్లనిండె
సురవనకామినీ శోకారవములు ♦ పొరిపొరినవచ్చె పురజనంబులకు
నప్పుడుదశరథుఁడా రామురథము♦చొప్పుబాష్పములచేచూడజొప్పడక
చంద్రబింబముతోను సరియైనరామ♦

చంద్రునిమొగ మొకసారి చూచెదను

—:* దశరథుడు రథమునిల్పమని సుమంత్రుని బిలుచుట *:—

ఓసుమంత్రుడ రథమునుఁబ్రవేయనుచు ♦ నాసుమంత్రుడు వినినట్లు జీరుచును
వెనుకొనిపురినాటి వెనకేగుదేర ♦ మనుజేశుజూచి సుమంత్రుతోననియె
నిదెవచ్చుచున్నాడుయినకులేశ్వరుడు ♦ పొదపొదపోనిమ్ము పోనిమ్ము రథము
అనియనిరఘురాముడందందరమ ♦ మొనసియాతడురయంబునదేరుబరపె
నంతవసిష్ఠు డర్ఘ్యవసీశుజూచి ♦ యంతరంగఁబున నడలుచుబలికె
అనఘ శోకింపుచు ననుపరాగాదు ♦ మనుజేశసీవింక మరలుమిచ్చోట
ననవుడుదశరథు డటుపోకనిలిచి ♦ తనసూనురథము తప్పకచూచి
యదియుగానకధూళి నటుచూచిచూచి ♦

యదియుగానక బయలటుచూచిచూచి
హాయనియెలుగెత్తి హారామరామ ♦ హాయనిమూర్ఛిల్లియవనిపైబ్రేల్చి
బొరలుచు గృధూళి బ్రుంగికంపింప ♦ గరముగ్రమగుదృష్టికై కెయిజూచి
నీపాపమెరుగక నిన్నుమన్నించి ♦ నాపుణ్యపుత్ర రత్నముఁగోలుపోతి
నిన్ను పెండ్లాడినే నీచుడనైతి ♦ నన్నిటమీటినై యల్పుండనైతి
నడగునిండెలకెల్ల నాధారమైతి ♦ గడపటజెఱిచితి గాకుస్థులము
నినుజూడగారాదు నినుముట్టరాదు ♦ చెనటినీతోన భాషించినాదు
అనిదశరథుడాడ నాపౌరజనులు ♦ కనగొనితనుదిట్ట గైకేయినిందు
దలవంచుకొనియుండెదశరథుడంత ♦ నలయుచునపుడ యోధ్యాపురిజొచ్చి
పాదువారినయట్టి పట్టణవీధి ♦ నాడాడనిలుచు నడలుకౌసల్య
నగరంతజొచ్చి యానవధూలితోడ ♦ పొగలుచుసజ్జపై బొరలుచు మిగుల
వలయుచు సొలయుచు నసురుసురనుచు ♦

నలుదెసల్ చూచుచు నాలుకయెడ
హారామహారామయనుచుదైవంబుదూరుచుదనుదా నేదూషింపుకొనుచు
నీపాటునేమఱి మెరుగనియట్టి ♦ నాపుత్రరత్నంబు నాదుకోడలును
ఎంతదవ్వరిగిరో యెందున్నవారో ♦ యెంతలోగుంది వారెల్లువేగెదరో
కందమూలములు శాకములసేరీతి ♦ దిందురో యెట్లువర్తింతురోయడవి
ననియఁ వారల యాయాసమలకు ♦ దనమదినడలుచు ద పోయుచుండె
గౌసల్యయును న తకంటెశోకింప ♦ నాసుమిత్రాదేవి యడలార్పుచుండె
అంతరాముడు పౌరుల దరుగొలువ ♦ గొంతదవ్వేగి పేరొక్కని వారిబలికె
ననఘాత్మలారమీరందరుమగుడిచనుడయోధ్యకునాకుజయము గోరుండు
భరతునియాజ్ఞలోపలనువర్తించి ♦ పొరయుకుసౌఖ్యముల్ బొందుమీరు నిన
వారలందరు నేక వాక్యులై పలికి ♦ రోరామయిట్టాడ నుచితమేసీకు

భరతుజేటికిమాకు బట్టణంబేల ♦ పరమందిరములేల వాహనములేల
యుప్పరిగలునేల యువిదలునేల ♦ చప్పరములునేల సాదంబులేల
మేడలుమాకేల మేలిమైనట్టి ♦ వాడలుమాకేల వలదునీవరుగ
వత్తుమునీవె ట వలదంటివేని ♦ చత్తుమదీనికై సందేహమేల
అనియనిపలుకుచు నఖిభూప్రజలు ♦ తమగొల్చిరారథూత్తమునాజేగి
తఱిసానదీ తటస్థలమునవిడిచి ♦ తమసలోసాంధ్య కృత్యములెల్లదీర్చి
తగుసౌధమునమృదుతల్ప బునందు ♦ మొగిబవ్వళించునామోహనమూర్తి
తరుమూలమున బర్ణతల్పంబునందు ♦ ధరణీసుతయుదాను తగవిశ్రమించె
దనచుట్టుపౌరులు తమయిండ్లుమరచి ♦ తనయులభార్యల దగులుబోవిడచి
వనములదమవెంట వచ్చువారనుచు ♦ నినుపారదప్పితో నిద్రపజూచి
వారలమగుడించు వలనొండులేక ♦ నారాత్రిమధ్యంబు నందునుమంతు
దేరాయితమునేసి తెమ్మనిపలికె ♦ పౌరులవంచించు భావమాతనికి
దెలిసియయోధ్యకయి తెరువుబోనిచ్చి ♦ తలకొనిమగుడించితమపదాటించి
తృణశిలావృతభూమి తెరువుదోలించి ♦ గణుతి పరానివేగమునబోవుచును
తిమరాకయునుమహీధవునిసేతయును ♦ దమకించుమదిలోనతాపంబునొంది
తెరవుపల్లెలవారు ధృతిధూలియేడ్వ ♦

పరుసంబులెలుగులు పలుమారువినుచు
పనతరుల్సీతకు వరుసజూపుచును ♦ ఇనకులమణియైన యిక్ష్వాకునకును
మనువుమున్నగిన మహిమగన్గొనుచు ♦ జనివేగవతిదాటి సరయువుదాటి
నరనాథుడమ్మరునాడు మాపటికి ♦ గరమువేగమున గంగానదిజేరి
తడయకహింగుదీతరు సమీపమున ♦ విడిసి యచ్చటబ్రీతి విశ్రాంతినొంది
ఆగయదమసలో నటనిద్రబోయి ♦ పౌరులందరును బ్రభాతంబునందు
కరమర్థితో మేలు కనాల్గుదెసల ♦ పరికించిసీవెవ్వర పడిశోకమునను
రామునిగానక రథము చొప్పరసి ♦ రాముడయోధ్యాపురమున కీరాత్రి
యవనినాథుడుబిల్వ నంపినమరల ♦ భువనభారము బూనబోనోపుననుచు
ననియయోధ్యకువచ్చి యచ్చోటరాము ♦ గనుగొనజాలక ఘనశోకవహ్ని
తనయంబుబొగలుచు నకటరాఘవుడు ♦

మనలవంచించి క్రమ్మరబోయెననుచు
నారామకృపయుసత్యంబుధర్మంబు ♦ చారుపర్ణమునిచ్చలునుతింపుచును
యితరవస్తువులపై నిచ్చలుమాని ♦ యతనిదలంపుచు నతనిబాయటకు

— * : శ్రీరాములు గుహునిజూచుట : * —

నంతరంగంబున నలయుచునుండ ♦ నంతనక్కడ గుహుండనుచెంచురాజు

శృంగిబేరంబేలు చిరపుణ్యశాలి ♦ గంగాతటమున రాఘవుడుండు చోటిగి
చనుదెంచి రామ లక్ష్మణులకుఁ బెక్కి ♦

వనమూలఫలములువలయువస్తువులు
కనకాంబరాదులు కానుకలిచ్చి ♦ వినయవిధేయుఁడై వినుతులొనర్చి
యచ్చెరువుగ రాము నాకృతిఁజూచి♦యిచ్చలోవెరగంది యదియేమిదేవ
నీవరణ్యములకు నిఖిలంబువిడిచి ♦ యీవిధివిచ్చేయ నేమికారణము
నలినాప్తకులనాథ నాయట్టిబంటు ♦ కలుగనీవేషంబు గలిగెనేమీకు
చెనటియైమిమ్మిట్లు చేసినసీచు ♦ ననిపట్టిచఁపెద ననినరాఘవుడు
నతనిసద్భక్తికి నతనిశక్తికిని ♦ నతనిధీయుక్తుల కానందమంది
యతనిగౌగిటఁజేర్చి యాదరంబెసగ♦నతనితోదనదు వృత్తాంతంబుఁదెలుప
నంతయువిని గుహుండాత్మలోబెద్ద ♦ చింతించికైకేయి సేతకువచ్చి
దశరథునేరమి తలపోసిపోసి ♦ దశరథాత్మజుల దుర్దశకుశోకించె
రాముడప్పుడుకృపారసమగ్నుడగుచు♦సౌమిత్రియునుదానుసముచితఫణితి
గుహుశోకముడువ నర్కుఁడుగుంగుటయును ♦

విహితసంధ్యాకాల విధులొప్పదీర్చి
గంగోదకముల నాకలిదీర్చిసూత ♦ శృంగిబేరాధిపు ల్చేరిసేవింప
ధరణీతనూజయు దానులక్ష్మణుడు ♦ ధరణిపైదృఢశయ్యతగవిశ్ర మించె
శరచాపహస్తుఁడై సౌమిత్రియంత ♦ గరమొప్పదమయన్న కాతునన్నబ్ధి
బదునాలుగేండ్లును పగలును రేలు ♦ నిదురబోవకయుండనియమంబుచేసి
తమయన్నసజ్జకు దవ్వులనిలిచి ♦ యమలమానసుడప్పుడటుగొల్చియుండె
నారాత్రినిద్ర మాయారూపుదాల్చి ♦ ధీరుడాలక్ష్మణ దేవునిజేరి
యేనునిద్రాదేవి యేర్పడఁదెల్పు ♦ మానకునింకెట్లు మానాథ్యయంత
విధివిధించినవెంట వెంటవర్తింప ♦ నిదినాకునియమమీ దెటుబల్కెదీవు
అనిననూర్మిళయందు నహంబులును ♦

జనియుండుమంత నీసమయంబుదీర్చి
వచ్చినగ్గొందు వరుసనిన్ననిన ♦ విచ్చనౌగాకంచు నెరినేగెనంత
నలరుచునీదేవ కానుగ్రహంబు ♦ కలిగెనాకిను లక్ష్మణదేవుడుండె
సుకుమారతారుణ్య శోభనాకృతులు♦ప్రకటితధైర్యసంపన్నులైయున్న
యారామసీత లత్యంతదుఃఖముల ♦ గూరెడుతెరగెల్ల గుహునకుఁజెప్పి
పడరికౌసల్యయు నాసుమిత్రయును ♦ బడియెడిశోకంబు పలుమారుఁజెప్పి
సారిదినిద్దరుగూడి శోకింపుచుండ ♦ నరుణోదయంబయ్యె నంతరాఘవుడు
నేమంబులన్నియు నిష్టతోదీర్చి ♦ నేమమేర్పడ గుహుచే మజ్జీపాలు

చెప్పించికోమల దీర్ఘకేశములు ♦ విప్రియాపై దేహి వివశయైతూల
ఆమట్టిపాలచే నందందపడపి ♦ సౌమిత్రియునుదాను జటలొప్పఁదాల్చి
భునుఁడురాఘవుడు వైఖానసవృత్తి ♦ ననుజుండుదానుపా యనినిష్ఠబూని
అనఘసుమంతు రమ్మనిచేరఁబిలచి ♦ తనరారథమెక్కఁ దగఁజూపుమాకింక
నరదంబుగొనియయోధ్యకునీవువేగ ♦ మరలిపొమ్మధిపు నెమ్మదిగొల్చియుండు
పార్థివేశ్వరునకుఁ బరఁగఁదల్లులకు ♦ నర్థితోఁ మొక్కితి మనిచెప్పుమనుఁచు
యేమిటి కీమాట లిటమీఁదననుచు ♦ సౌమిత్రి యధిక రోషముననిట్లనియె
భూమీశుఁడాలిపంపుననీతిమాలి ♦ యేమియుఁబరికింప కిటుచేసెమమ్ము
తనయాలుదానును దనకూర్మికొడుకు ♦ ఘనరాజ్య భోగముల్ గైకొనుగాక
యనియేనుబల్కితి ననిచెప్పవిూవు ♦ చనుమనవిని రామచంద్రుండుగినిసి
మానుసౌమిత్రి సుమంతనీవి క ♦ భూనాథుతో నీవు పుట్టింపవలదు
ఆనృపుఁడిదిన్న నధికదీనాయ ♦ మానమానసుఁడునై మఱీఁబొక్కకున్నె
యనినసుమంతుఁ డస్యంతశోకమున ♦ మునిఁగిభీ♦ల్లి రాముని వీఁక్షించిపలికెఁ
గానఁబమ్ముఁద్రోచి కడుదీనవృత్తి ♦ నేనయోధ్యాపురం బేమనిచొత్తు
నేమని చెప్పుదు నీవూర్ధ్వజకు ♦ నేమనికొనిపోదు నీశూన్యరథము
నేమనికౌసల్య నేనూఱడింతు ♦ నేనునికైక మా మేనుపీఁకింతు
వనములకేగును వత్తునుగాక ♦ యనినరాముఁడునవ్వి యాతనిఁజూచి
కడఁకతోనేము గంగానదిదాఁటి ♦ యడవులఁజొచ్చితి మనువార్తకైక
నీవుచెప్పినఁగాని నిజముగాఁగానదు ♦ నీవుశోకింపక నెమ్మదిఁబొమ్ము
నామాఱుగానీవునయవాక్యసరణి ♦ వేమాఱుచెల్పిభూవిభుఁగొల్చియుండు

— * సుమంతుఁడు అయోధ్యకు రథము చెచ్చుట * —

మనవుడురథమెక్కి యతిదీనుఁడగుచు ♦ జనియెసుమంతుండు కాకేతపురికి
అంతరాఘవుఁ డయోధ్యాపురికపుడు ♦ నంతరంగంబుననతిభక్తిమొక్కి
గుహుఁడు పెట్టినయోడ కొమరొప్ప నెక్కి ♦

యహిమాంశుకులు నంత నాఁగ దాఁటి [గిచి
నడుమజానకిగంగనటుచూచిమొక్కి ♦ కడువేడ్కఁబ్రార్థించికరములుమొ
దశరథేశ్వరునాజ్ఞ ధరణినివర్జించి ♦ దశచెడిరాముఁడు దండకాటవిని
బదునాలుగేఁడులు భవ్యవృత్తులను ♦ విదితంబుగానేను వీనితోఁగూడ
సంచరించియురాము సౌమిత్రులంత ♦ నంచితశుభముచే సలరువేడుకల
వచ్చినసీకును వలనొప్పఁగాను ♦ నిచ్చెదగోవు లనేకముల్ వస్త్ర
దానమృష్టాన్నాది దానంబులమర ♦ గానుభూసురులకు గానుకనిత్తు [చి
సురభుటల్ వేయింటిశుద్ధాన్నమాంస ♦ మరయఁబెట్టెదనమ్మయనిభక్తిగొలి

భవభంగధవళాంగ భవమౌళిసంగ ♦ నవనిజయాగంగనర్థి బ్రార్థించెఁ[ర్ష]
గురునిసంభావించిగుహుపీడుకొలిపి ♦ గుహుఁడుమార్గజ్ఞుల గొండఱఁజూ
ముందరకూర్మితమ్ముఁడు వెనక్కొదానఁ ♦ సుంతరినడుచక్కిఁ జూపట్టెఁగదలి
వనచరమృగముల వరుసజూనకికిఁ ♦ గనుపట్టఁజూపుచు ఘనుఁడు రాఘవుఁడు
అనఘుఁ డారాఘవుఁడనియె గమ్మరుచు ♦

మునినాథ సెలవిమ్ము ముదముతోనన
రఘుకులోత్తంసయీరమణీయమైన ♦ యఘునాశమైన ఈ యాశ్రమభూమి
నిలుతురుగాకయనినరఘూత్తముఁడు ♦ పలికెఁగమ్మఅని నిపతికిట్టులనుచు
నిక్కడమాకుండ నేలపోయెదము ♦ అక్కటమునినాథ యుదియునుగాక
మాతల్లిదండ్రులు మాపురవాసు ♦ లేతెంచిమముఁజూడ నిటవత్తురన్న
నామాటకలరియిట్లనియెనమ్మానిఁ ♦ యీమాటనిశ్చయంబీరామయిపుడు
పదమనిసెలవిచ్చి పరమపావనుఁడు ♦ వదలనిమదమున వారలకనియె
జననాథ మూఁడుయోజనములు నడువ ♦

నదువొంనఁ జిత్రకూటాఖ్యఁ జెన్నొందు
ననవుఁరాఘవుఁ డొఁగాకయనుచు ♦ జనకజాసౌమిత్రిస హితుఁడై యప్డు
చనిచనిమూఁడు యోజనములుగడచి ♦ చనిసుధర్మదయనుసరసినాఁడుండి
యారాత్రిభూపుత్రి[యతిమృదుగాత్రి ♦ కారడవియొంటిగా శయనించి
యున్నచందంబుతా నున్నచందంబు ♦ కన్నతల్లులకైన కష్టశోకంబు
కైకేయికోర్కులకడమట్టుటయున ♦ భూకాంతసత్యంబుభూజవగయు
గన్నీరుదొరుగరాఘవకులత్మజుని ♦ కన్నియు జెప్పగానటవేగెబొద్దు[డచి
మనువంశతిలకులామఱునాఁడుకదలి ♦ మునుమిడియోజనంబులుమూఁడుగ
అనఘుఁడంగాయమునలు గూడి యనికి ♦

గనుఁగొని యటఁ బ్రయాగకుఁబోయి యందు
మునిలోకసుతుఁడై నమునిభరద్వాజుఁ ♦ గనినమస్కారముల్ గావించితనమ
వృత్తాంతమంతయువిన్న వించుటయు ♦ నత్తపోధనముఖ్యుఁడారాఘవులను
దీవించిరఘురామ దేవువర్తనము భావించియచ్చెరువు వడితత్త్వమెఱిఁగి
కందమూలఫలాధికంబులవారిఁ ♦ బొందుగాసంతుష్టి పొందించిప్రేమ
నమ్మునిపూజింప నారాత్రియందు ♦ నెమ్మదిదీపింపఁగ నిల్చిమూన్నాఁడు
ఘననిత్యసంధ్యాదికర్మముల్ దీర్చి ♦ మనులయాశీర్వాదములుచాలఁబడసి
యరుదైన చిత్రకూటాద్రికిఁ దెరువు ♦ వరపుణ్యుఁడగు భరద్వాజుఁ జేనెరిగి
యరుగుచోరాముడయ్యడవులనడుమ ♦ నురుచాపవరమునకరుకుచుఁ జూచు
మృగములఁజూపుచు మేదినీసుతకు ♦ నగఁపుబుట్టించుచునడతెంచునెడల

వలసిడస్సినచోట నవసీరుహములనిలిచినచోటనునిలిచిదోడ్కొనుచు
శరమర్థింబెక్కు దుర్గంబులుగడచి♦వరపుణ్యాట సిద్ధవటమునీక్షించి
సీతయప్పుడు కార్య సిద్ధులుగోరి ♦ యాతరువరమున కంజలిచేసి
ప్రార్థింపనప్పుడా పార్థివతనయు ♦ లర్థితోయమున మహానదిదాటి
యారాత్రియందుండి యమ్మఱునాడు ♦

ఘోరాటవులుచొచ్చి కశలమార్గమున
సలనొప్పజనిమాల్యవతిచుట్టుబాతి♦ యలఘుసంయములకునాటపట్టగుచు
సలలితతరులతాసానుకూటములు♦ చెలువువాటించినచిత్రకూటాద్రి [డసి
గనియెక్కియందున్నఘనతపోధనుల ♦గనిమ్రొక్కిమిగులసత్కారములవ్య
యమ్మునీంద్రులచేత ననుమతివడసి♦తమ్ముడుదాను నత్తఱిమహీజముల
కొమ్మలుఖండించి కొంతవింతగను ♦ సమ్మదంబునఁ బర్ణశాలఁగావించి [సి
కృష్ణసారముఁజంపిగృహశాంతిహోమ♦ముష్టాంశుకులుడుశాస్త్రోక్తమై జే
యందుఁబవేశించి యాపర్ణశాల♦చందంబుమెచ్చుచు సాధ్వియఁదాను
మునులసేవించుచుమును లెల్లఁబొగడ ముని చరిత్రంబులమోదించుచుండె
తనతోడనొకనాఁడుతలయంపిగాక♦ నునిచిరాముఁడుగూర్కినుర్వీతనూజ
యొగిగందమూలాదులుపహారమలుకఁ ♦ దగనాయితముసేయుతఱిభీతిలేక
కడఁకతోనొకదుష్టకాకంబువంటి♦నోడియుచుగాసిసేయుచునున్నఁజూచి

సీతయాకాకంబుఁ జెచ్చెరఁజోప ♦ నేతెఱంగునఁబోవ కీడాడఁజూచి
చనుఁగవనడుచక్కిఁ జంచునఁబొడువ ♦ ఘనశోణితంబొల్కఁగానిద్రదేరి
కడునల్లిరాముఁడా కాకంబుఁజూచి♦వడినిమీకమఁబుచ్చివై చువైచుటయు
విడువకయదిదానివెనువెంటఁదగులఁ ♦ దడయకయదిజగత్త్రయమెల్లఁదిరిగి
కావుకావనుచు దిక్పాలురబ్రహ్మ ♦ దేవుఁనమ్మహాదేవుఁబ్రార్థింప
వారలుతమచేతవారింపఁబడునె♦ శ్రీరామశరమన్న శీఘ్రంబుమగుడఁ [చి
జనుదెంచిమరితన్నుశరణుఁజొచ్చుటయుఘనమైనకృపతోడఁగాకంబుఁజూ
నాయస్త్రమొందునెన్నఁడురిత్తవోదు ♦ సేయంగమొకటిదానికినిచ్చిపొమ్ము
యనవుడుదననేత్రమయ్యస్త్రమునకు♦ఘనళక్తితోనిచ్చికాకంబుచనియె
జెలఁగిరాఘవుఁడతసీతచేనున్న ♦ ఫలములదేవతార్పణములుచేసి
యాయున్నఫలముల నలవడఁదృప్తు♦లైయుండిరమ్మల నంతనక్కడను
రామునివ్రతమునారయమూడునాళ్లు♦నేమించిగురుచెంతనిలిచిమర్నాడు
మలగనివగలసుమంతుండుచాల♦నలయుచుజని యయోధ్యాపురిఁజొచ్చి
సభాజనావళులు సర్వంబువిడిగి♦రహిఁజెడియున్నయారాజమార్గమున
వరుగుచోఁబురజను లారథధ్వనులు♦పరికించియిదెరామభద్రుండువచ్చి

ననిసుమంత్రునిఁ జేరనరుదెంచిరథము ♦ కనుఁగొనిరఘురాముఁగానకవగచి
క్రూరకర్ముఁడురాముఁగొనిరాకడించి ♦ యీరిత్తరథ మేలనిట దెచ్చెననుచు
గుంపులుగుంపులు గొనితన్నుదూఱ ♦ సాంపేదిరాముని సుద్దిచెప్పుచును
రాజగేహముఁజేరి రథమంతడిగ్గి ♦ రాజున్నయంతఃపురంబునకేగి
ధూళిగప్పినమేనితో బాష్పపూర ♦ లోలనేత్రములతో లోలోనఁబొదలు
కడలేనివగలతోఁ గౌసల్యయింటఁ బడిప్రలాపించుభూపతిఁగాంచి మ్రొక్కి
భూమీశమీపుణ్య పుత్రరత్నంబు ♦ రాముఁడు సత్యపరాక్రమశాలి
సౌమిత్రియును దానుజడలొప్పదాల్చి ♦ తామసింపకగంగదాఁటికాల్నడల
ననఘుఁడై చిత్రకూటాద్రికిబోయె ♦ పనవుముదశరథుఁ డాత్మశోకించి
యనఘసుమంత రమ్మనిచేరఁబిల్చి ♦ తనయునిచరితమంతయుఁ దప్పకడిగి
గౌరవమతీవ గల్గితికాన ♦ మారామభద్రు సేమములెల్లవింటిఁ
గన్నులకబువు శోకంబునుదీర ♦ చెన్నారనతనిఁ జూచినఁగానియకట
తనువునఁ బ్రాణము ల్ధరియింపఁజాల

గొనిపోయిరఘురాముఁ గూర్పవేయనిన
వినవయ్యశ్రీరాము వెఁటనేఁబోవఁ ♦ గనిప్రజశోకించుఁగైకదూషించు
నిదివిచార్యంబుగా దిదిబుద్ధిగాదు ♦ మదినింతవగవకు మనుజేంద్రసీవు
ధైర్యంబుపటికింపుధర్మంబుబూనుమార్యులుగొనియాడననఘుండవగుము
అతిలోకనడవుల నఖిలభోగములు ♦ మఱచినీసుతులు నెమ్మదినున్న వారు
అనిపల్కిలక్ష్మణుం డన్నవాక్యములు ♦

వినుపించుటయును భూవిభుఁడశోకించి
సౌమిత్రిమాట నిజంబొనెయట్టి ♦ కామాంధుఁడను క్రూరకర్ముఁడఖలుఁడ
ననిసుమంత్రునివేగ యఱుపీడుకోలిపి ♦ తనమదిశోకించు ధరణీశుఁజూచి
హారామహారామ హారామయనుచు ♦ శ్రీరాముపలుమాఱుఁజింతింపనేల
వీలనటించెద వేలయీశోక ♦ మేలతాల్చెదవంత యెఱుఁగనేనేను
నీవులోకములలో నిందకువెఱచి ♦ ఆవలకైకేయి కన్నియుఁగఱపి
రాముఁబట్టముగట్టి రాజుఁగావించి ♦ భూమిలీలించెతఁ బొగడొందననుచు
నడవిద్రోపించి తెకాల్మిచేఁబనిచి ♦ కడుఁగష్టుఁడవునీకుఁ గలవెధర్మములు
తిట్టుపాటునకోడి తివిరినాకొడుకు ♦ పట్టంబుమాన్పించఁబనిచెఁగాకథిప
సాంపేదిరాముని స్రుక్కకైకేక ♦ చంపుమన్ననుబట్టి చంపవేనీవు
పెద్దకాలమునాకు బిడ్డలులేక ♦ పెద్దయుశోకించి పెక్కులనోచి
కడపటనొక్కని గనియేనుగొంత ♦ యుడుకారియున్నచో నుండనీవైతి
ననిదూఱికౌసల్య నధిపతిచూచి ♦ తనపూర్వకథయెల్ల దాఁ జెప్పఁదలఁ

నీవుచెప్పినవెల్ల నిజముగాఁగలదు ♦ భావింపనేనట్టి పాపకర్ముఁడను
ఒడలబ్రాణములిఁక నుండవునాకుఁ ♦ గడుబెట్టిదములాడి కాఁపవలదు
కౌసల్యనాతొంటి కర్మభోగంబు ♦ లొనరించినవియవి యూరకేపోవు
దైవంబులకునైనఁ దమకర్మఫలము ♦ భావించికడువక పాయరాదెందు
నదియెట్టిదనినను నదిచెప్పఁజోద్య ♦మదితెల్లముగవినుమనిచెప్పఁదొడఁగె

—*: దశరథుఁడు కౌసల్యకు తనశాపము చెల్పుట*:—

నాఁడెల్లనేలెడు నాఁడునాపిన్న ♦ నాఁడొక్కనాఁడేను నడుఁరేయిఁబోయి
యరుదైనవేటల నాసక్తిఁదొంది ♦ శరచాపములుపూని సరయువుచెంత
రేసిచూడఁగరాని రేవుచక్కటికి ♦ డాసినపొదలలో డాఁగియేనుండ
మటిమటిమ్మగకోటులయ్యేటినీరు ♦ పఱతెంచిక్రోలుశబ్దములనచ్చటికి
వీనులపీఁచించి వెసశబ్దవేదు ♦ లైనబాణములేసి యందందఁజంపి
తనియకకాపున్న తటియజ్ఞదత్తుఁ ♦డనునొక్కముని పుత్రుఁడమ్మహానదికి
తిరమైనవిధితన్నుఁ దెచ్చినవచ్చి ♦ కరమర్థినచ్చట కలశంబుముంప
గుడియకయటమ్రోయ గుటగుటధ్వనులు ♦

అదిమత్తగజమని యడరివేయుటయు
నాతీవ్రశరమప్పు డదరంటదాక ♦ హాతాతహామాతయనునార్తరవము
పొరిఁబొరినామర్మములుగాడిపాఱ ♦వరమునిసుతుఁడుర్విబ్రాలి యిట్లనియె
క్రమమొప్పనడవులగందమూలములునములుచుదపసినైననుగన్న గురుల
గొలిచియేరికిఁగీడు గోరనినాకు ♦ గలిగెనేనేఁడిట్టి కష్టంపుఁచావు
ఎట్టిపాపాత్ములు నీరాత్రులందు ♦ నెట్టనచంపరు నెఱసిజంతువులఁ
బగళులరతికేళిఁ బాయకమెలఁగు ♦మృగములఁజంపరు మెయినోటులేక
యెవ్వఁడొకోనన్ను నీనముఁ జేయి ♦ క్రొవ్వాఁడిశరమునఁగూల్చినవాఁడు
వాఁడేమిగతిఁబోవు వాఁడొకోయింక ♦ వాఁడేమిసేయును వఱలునామృతికి
నక్కటావృద్ధులై యంధులైతమకు ♦ దిక్కెవ్వరునులేక దీనులైయున్న
తల్లిదండ్రులునేఁడు తమకైనవగల ♦ వెల్లియునెబ్బంగి వెడలనీరెవరొ
కడుఁబొద్దుపోయెనొక్కఁడుఁ బోయితడసె ♦

కొడుకనిమదినెంత గుందునోతల్లి
ననుఁగన్నతల్లికి నారామిఁజెప్పి ♦యనుమాఁపడియెంత యడలునోతండ్రి
యాటలమరిగిరాడనిచూతురొకొ ♦ నీటికంపవలేమినిలిచినాఁడొక్కఁ
డేమనివగతురో యీచావువిన్న ♦ నేమిగాఁగలవారొ యిటమీఁదవారు
ఎవ్వరునుదకంబు నిచ్చెదరింక ♦ నెవ్వరుప్రోచెదరిటమీఁదవారి
గడగియీబాణముక్కటినెమ్ముర ♦బడితినింకేమని పలవిఁతువిధికి

ననివిలాపించుచో నావిలాపములు♦వినయెప్పుడెప్పుడు విరియునోతమము
ఎప్పుడుచూతునో యిమ్మహాపురుషు ♦ నిప్పాటుపాటిల్లె నేనేడునాకు
ననుచుండనుదయించె నంతచంకురుడు♦వనధిలోనాళీకవనధియుప్పొంగ
చందురుడుదయింప సరయువుదాటి ♦ యందున త్తీరంబు నందునువెడక
తనచేతికలశంబు ధరణిపైవైచి ♦ తనచెక్కకలశ మస్తకమునజేర్చి
యురమునవీపున నొండొండవెడలు ♦ మరుర క్తధారలు నొడలెల్లదోగి
వీడినజడలతో విశిఖవేదనల ♦ నాడినమోముతో వసుధపైబ్రాలి
శరముపదేశమై చనజొచ్చిలోన ♦ బరికించిదేహ సంబంధంబులణచి
యోకర్మములయందు నీడాడనీక ♦ గైకొనియింద్రియ గతులంజగించి
గడపటియోగంబు గనితన్నమఱచి♦పడియున్నయోగికి వడియూనకున్న

—!* దశరథుడు యజ్ఞదత్తునిజూచి చింతించుట *:—

మునికుమారుని జగన్మోహనాకారు ♦ గనుగొనిబాణంబు గనియేనుబెదరి
యన్నదీజలములు నప్పుడుతెచ్చి ♦ కన్నులుదుడిచి యంగములెల్లదుడిచి
యక్కటమునినాథ యడరినాశరము ♦ డెక్కరిదాకి వధించెనేనిన్ను
నీనదీజలముల కేలవిచ్చేసి ♦ తేనింకనీపాప మేమిట గడతు
ననుచుండదన కన్నులల్లనవిచ్చి ♦ ననుజూచితనుచూచి నాభీతిజూచి
నీవేమిసేయుదు నీకేలవగవ ♦ నీనెవ్వడవునాకు నికృతిగావింప
దైవయోగంబున ధరణీశనాకు ♦ నీవిధియైయ్యె నీకేలశోకింప
నేనుగయనుబుద్ధి నేసితిగాని ♦ పూనినాదెసగోప మున వేయవీవు
వీనుబ్రాహ్మణుడగా నెలమివైశ్యునకు ♦ భూనాథశూద్రికి బుట్టినవాడ
నటుగాననిదిబ్రహ్మ హత్యయుగాదు♦పటుదోషఫలమునిన్నాళ్ళింపలేదు
నరనాథతలకకు నాచావుజూచి ♦ యరిగినాగురులున్న యచటికిబోయి
నాచావుజెప్పకున్ననుయోగదృష్టి ♦ జూచిశాపించి యచ్చుగాంచిరేని
కోపించినన్గన్న గురులునిస్సట్టి ♦ శాపింపరఘుకుల క్షయముగాగలదు
భూపాలయీకొండ పొంతపశ్చిమపు♦కోపుననొకమర్రికొమరొందుచుండు
నావటవృక్ష కోటరమందురేయి ♦ కావడిఘటియించి కడుసంతసమున
గురుతుగానేను నాగురులనందునిచి♦యరసిపోషణసేయ నందున్నవారు
కరమొప్పగురువుల గ్రక్కువడించి ♦ పరితాపమొందక భయపడకీవు
కావునవారికి కలశోదకములు ♦ వేవేగగొనిపోయి వినుపింపుమీవు
మనుజేశనీయస్త్ర మరణంబునాకు ♦ ననుచితమీబాణ మల్లనబెట్టుకొను
మీశరవేదన కెనోర్వజాల ♦ నాశరీరమున బ్రాణములుండవింక
ననవుడునేనప్ప డల్లనజేరి ♦ ఘనమైనశోకాగ్ని గ్రాలుచువగచి

యమ్ముబెరుకగబూని యటుముట్టవెఱచి ♦ క్రమ్మర తెగువమైగలగికంపించి
పనిగొనివగలతో బాణంబు వెరుక ♦ మునికుమారుడుప్రాణములు బాసెనంత
కలగుచునేను నాకలశంబుతోడి ♦ జలములుగొని తదాశ్రమభూమికరిగి
యతివృద్ధులై యందులై తారనన్య ♦ గతికులైనిజసుతా గమనముల్లముల
నెడపకగోరుచు నెఱుకలువిరిగి ♦ పడియున్న పశులపగిదినట్లున్న
ఘనపుణ్యులగువారి కన్గొనిచేర ♦ జనుదేరనాకాలి చప్పుడాలించి
యోపుత్రయిటు తడవుండుదువయ్య ♦ మాపట్టిరాకేల మసలెనో యనుచు
దలకుచుండితిమి మీతల్లియుమేము ♦ నిలుతువెయొకచోట నీవింతప్రొద్దు
తనయసీవెక్కడ తడసితివయ్య ♦ కనుగొనగామాకు కన్నులునీవ
అతివృద్ధులకుమాకు నాధారమీవ ♦ గతిలేనిమాకు సద్గతియునుసీవ
యిదియాలపలుకవు యేమంటినిన్ను ♦ నుదకముల్ దెమ్మంటినోకుమారకుడ
యనిపల్కుమునిపల్కు లంతరంగమున ♦ బెనగొన్నశోకంబుభీతియుబెనుప
చెల్లెక్కకావిడి శీఘ్రంబడించి ♦ యట్టిట్టువడకుచు నతిదీనవృత్తి
జెప్పెదననివచ్చి చెప్పరాకుండి ♦ చెప్పకపోదని చెప్పనూహించి
చెలియించిగద్గద స్వరముతోవెడలు ♦ పలుకులదడబాటు పడుచునిట్లంటి
దాపసోత్తమయేను దశరథుమేది ♦ నీపాకుడగాని నీపట్టగాను
నీచకర్మలువిన్న నిందించునట్టి ♦ నీచకర్మునాకు నేడుసిద్ధించె
నేయుగంబులయందు నెవ్వరునిట్లు ♦ సీయనిపాపంబు జేసిమోకడకు
వచ్చితినేమని వాక్రువ్వనేర్తు ♦ దెచ్చెదవంబిట్టి తెరిపుసేయుటకు
సరయువుపొంత నిశావేళవేట ♦ దిరుగుచుమృగము లేతెంచు చక్కటికి
వీనులదృష్టించి వెసశబ్దవేధు ♦ లైనబాణములేసి యందందజంప
నీరుకందువనుండి నీకుమారుండు ♦ నీరునింపగకుంభ నినదమాలించి
యేనుగులపున నేసితిగాన ♦ నానతినాకేమి యవధుమీతనయు
ప్రాణముల్గొనియె నాపటుబాణమునిన ♦

ప్రాణముల్ర్కుల్లని పడిమూర్ఛబోయె

నామునిపత్నియు హాపుత్రయనుచు ♦ భూమిపై బడరిత్త బొందునట్లున్న
నప్పుడేవడలుచు నల్లనదెలుప ♦ దెప్పిరివారు నాదెసమోములెత్తి
యేలయ్యదశరథ యేముశోకాగ్ని ♦ గ్రాలమాతనయు నెక్కడదాచితీవు
అడవులదపసులై యదులైయున్న ♦ బడుగులజంపి పాపముగట్టుకొంటి
యడరిసదగుబాణ మెదరంటగొన్న ♦ బడునప్పుడేమని పలికెనోకొడుకు
పాయనివేదన ప్రాణముల్విడిచి ♦ పోయనోవిడువక పొదలుచున్నాడో
మృతిశైనసొండు నిమిత్తంబులేదో ♦ యతిసుతుడటబాణమటచావునీథియు

బుడమివానప్రస్థు బొలియిం దనేని ♦ చెడునింద్రుడైనను జెడడెభూవిభుడు
నవనీశమాపుత్రు నజ్ఞానబుద్ధి ♦ తవిలియేసితిగాన దగదునిన్నలుగ
మాకట్లజూడక మముగొనిర్మ లు ♦ శోకాగ్నులారవు చూపవేవాని
ననియనిశోకించు నాతపోధనుల ♦ గొనిపోయివీడె మికొడుకనుటయును
నేడిపయోధార విమలమానసుడు ♦ నేడితపోధన విపులబుణ్యుండు
నేడిసుధీజనవితత వర్ధనుడు ♦ నేడినితంతర వేదతత్పరుడు
ననుచుజేతులుజూచి యందందవెవకి ♦ తనయునిపై బడి తల్లిశోకించి
తొడలపైనునిచి నెత్తుటదోగియున్న ♦ జడలలోదఁజేర్చి సంతాపమంది
యోవిమలాత్మక యోయజ్ఞదత్త ♦ యోవిశుతాచార యోధర్మనిపుణ
యొందునాతోడ నీవిటుజెప్పికాని ♦ యొందునుబోవు నేడిదియేమినేడు
నాకలోకమునకు న్నతిబోవుచుండి ♦ నాకేలజెప్పవు నావంశతిలక
కడవజేసెడు పాపకర్మరాశైతి ♦ నడురేయినిన్ను నేటికినిబొమ్మంటి
వీచినగురుభక్తి నెల్లలోకముల ♦ గాచినకొడుకునికడజంపుకొంటి
నాకేటితపమింక నాకునీతోడి ♦ లోకంబెగాకింక లోకైకవినుత
యెక్కడినీప్రాణ మెక్కడిబంధ ♦ మెక్కడిదశరథుం డెక్కడినీవు

ఇన్నియునొడగూర్చి నటునేడుగలిగి ♦ నిన్నుద్రెక్కొనియెనా నీకర్మఫలము
అనితల్లిశోకింప నమ్మునీశ్వరుడు ♦ తనయునిపైపడి తద్దయువగచి
నీవునాకడకతి నిష్ఠతోవచ్చి ♦ కావింతుప్రీతి సత్కారములతోల్లి
యేనునీకడకిప్పు డేతెంచియున్న ♦ నేనెయ్యములుసేయ వీటునీకదగునె
కొడుకనీనిర్మల గుణకలాపములు ♦ నెడలెనెయీబాణ విపరంబువందు
నెవ్వనిజదివింతు నింకవేదములు ♦ నెవ్వనిజదివింతు నింకశాస్త్రములు
నెవ్వనివినుపింతు నింకధర్మవులు ♦ ఎవ్వనికెరుగింతు నింకకార్యములు
ఫలములుజలమును వరికించిమాకు ♦ నలయకుండగనెవ్వ రరసిపెట్టెదరు

దీర్ఘాయువనినిన్ను దీవింతుగాని ♦ నిర్ఘాతపటుబాణ నిహతిబల్కితినె
జమునైనబుత్ర భీతిమువేడుకొనెద ♦ కొమరారనచటికి గొనిపోగదయ్య
పనివడియొందును బరలోకవిధులు ♦ తనయులుసేతురు తల్లిదండ్రులకు
పరిపాటిదప్పించి పరలోకవిధులు ♦ మరలించివిధినీకు మముజేయబనికె
నీకలదినములు నిష్ఠబెంపొంద ♦ చేకొనిమమ్ము రక్షించితివీపు
నీయట్టికొడుకును నిజముగాబూని ♦ ఏయుగంబులగందు ననఘునేనింక
దురితదూరుడవుబంధురతపోవిధివి ♦ గురుభక్తుడవునీవు గురుభక్తియుతుల
బరలోకపరులార్య పరులుధర్మైక ♦ పరులెందునిజశౌర్యపరులార్తిహరులు
అన్నదానాదిమహో డానపరులు ♦ గన్నలోకంబులు గనుమునీవనుచు

కరమొప్పనగ్ని సంస్కారాదివిధులు ♦ తరమిడిచేసిరి తమతనూజునకు
నమరుడైయత దంతనాకాశవీధి ♦ నమరవినూనంబు నందుండిపలికె
ఓగురులారయే మును త్తమలోక ♦ భోగభాగ్యుడనైతి పుణ్యుండనైతి
కరమర్థిమిముగొల్చు కతముననాదు♦మరణంబునకుమీరు మలగకుడింక
నేకాలమీత్రోవ నేదిగావలయు ♦ నాకాలమాత్రోవ నదిగాకపోదు
అయ్యెడుకార్యంబు లగుగానమాన♦వయ్యమీరితనిపై నలుగకుడనుచు
ననిమిషపురికేగ నతడంతవారు ♦ తనయునిపై గూర్మి ధరియింపలేక
పోయెదమేమిదె పుత్రశోకమున ♦ మాయట్లసీవును మరణంబునొందు
మనిఘోరమగుశాప మలిగినాకిచ్చి ♦ తనువులువిడిచి రత్తపసులచ్చోట
నగ్నిసమానుల నాపుణ్యధనుల ♦ కగ్నిసంస్కారాదు లటయేనుచేసి
చేకొన్నవగల వచ్చిరి పురంబునకు ♦ నాకర్మఫలమిదె యాసన్నమయ్యె
ధీరతచెడిబుద్ధి తిరుగుచున్నదియు ♦ నోరెండజొచ్చె కన్నులుగానవయ్యె
పలుకులువినరావు ప్రాణంబులింక ♦ నిలుపవిదొడలిలో నిలుపంగలేను
నాపాలికల్పద్రు నాధీరముద్రు ♦ నాపరాక్రమరుద్రు నాగుణోన్నద్రు
నాభాగ్యవదభద్రు నారామభద్రు ♦ శోభనగుణముద్రు జూడలేనైతి

—:* దశరథుడు ప్రాణముల విడుచుట *:—

సీతాప్రియతోగూడ యేడునాళ్ళయ్యె ♦ శ్రీరాము బాసినా జీవమెట్లుండు
ననిప్రలాపించుచూ రామరామ♦యనుచునం తనెమృతుండయ్యెనారాజు
వనటలగుంది భూవరుడునిద్రించె ♦ ఇనికానునిద్రించె నంతకౌసల్య
పగికించియంత ప్రభాతమాటయును ♦ గరమర్థి వంది మాగధులునుతింప
దొరకొనిమంగతూర్యముల్ మ్రోయ ♦ బురినుండువారెల్ల గిరికొనివచ్చి
ధరణీశుదర్శనో త్కంఠులైయుండ ♦ నిరవొప్పనేడేల యినాళ్ళరీతి
దొరమేలుకొనడంచు దొరకొన్నచింత ♦ బరిచారకులువచ్చి పతిజ్ఞడాసి
ధరణీశుడున్నచందముబోలదనుచు♦నురుభయంబునుబొందినూరుపులరసి
యడుగులుచేతులు నంటంటిచూచి♦యెడలప్రాణములు లేకునికిభావించి
యందరుబెలుచ మహారోదనంబు ♦ లందందసేయ దిగ్గునమేలుకాంచి
యదరికౌసల్యయు నాసుమిత్రయును♦బెదరియందఱజూచిపృథివీశుజూచి
హాయనియెలుగెత్తి హాప్రాణనాథ ♦ పోయితేదశరథ భూనాథయనుచు
విలపింపకైకేయి వినిరాగజూచి♦పలుమారుకైకేయి పైమోదుకొనుచు
కైకసీరక్కలు కడముట్టినేము ♦ కైకేయికలచితె కాకుస్థులము
నడవులపాలయ్యని రాముద్రోచి ♦ నడికోర్చిదశరథేశ్వరు జంపుకొంటి
నెలకొనియిటమీద నీవునీసుతుడు ♦ నిలయెల్లగైకొని యిపుడు భోగింపు

డనుచునా కౌసల్యయాదిగాసతులు♦తనుజేరుకొనియేడ్వదలవంచుకొనుచు
నలఁదూలిచనుదెంచి నాథుపైబ్రీతి ♦

పలుదెఱంగులఁగైక పలవింపుచుండె
నాసమయంబున నడలుదీపింప ♦ గౌసల్యదశరథుఁ గనువిచ్చిచూచి
ధరణీశనీయట్టి ధర్మస్వరూప ♦ చరితుఁనాకీచావు సమకూరఁదగున
మోసపోయితినిన్ను ముదలింపలేక ♦ నీసత్యసంపద నిన్నింతచేసెఁ
గడుకష్టమతియైన కైకేయిఁజూచి ♦ యడవికిరాముఁబొనడచిననగపు
పరికించినీకేను బరిచర్యజేసి ♦ ధరియింపలేనైతిఁ బార్థివోత్తంస
నీయిచ్చలోనుండ నీపంపుఁజేసి ♦ పోయిసత్కీర్తులు పొఁదెరాఘవుఁడు
నెలకొన్నసత్యంబు నీవుపాటించి ♦ బలిసినిలింపసంపదలుగైకొంటి
ధరణీశనాకు నుత్తముఁడైననిన్నుఁ♦బరుసంబులాడినఁ బాపంబుదక్కె-
ననిచాలపలవింప నాసుమిత్రాది ♦ వనితలుగొంతెత్తి వాపోవుచుండ
నంతటనీవార్త లందంద ప్రేమాసెఁ♦గాఁతలయేక్ష్వాకసమెల్లనిండె
నంతసూర్యోదయంబయ్యె నాటయును ♦

ఎంతభయముతోఁ హితులుశాన్తవులు
చేరువనృపులు వసిష్ఠాదిమునులు ♦ ధారుణీసురులుప్రధానులువచ్చి
భూరిశోకంబునఁ బొగులువసిష్ఠుఁ ♦ డారూఢమతిమంతు దమమతిఁబడసి
తడయకదశరథ ధరణీశుమేను ♦ గడఁకతోఁ దైలపక్వంబుసేయించి [ట్టి
చెలువైనమణిమయసింహాసనమునఁ♦గొలువున్నతెఱఁగునఁగూర్చుండబె
మంత్రులుసకల సామంతులురాజ ♦ తంత్రజ్ఞులనుగూర్చి తగవునఁబలికె
నీరాజసామ్రాజ్య మెల్లఁబాలించి ♦ స్వారాజునగరికిఁ జనియెనేఁడకట
ఇతనిపూనికెదీర్ప నితయుఁడాను ♦ హితమతియైరాముఁ డేగెఁగానలకు
భరతుండుతమమామపట్టణంబునకు♦నరిగశత్రుఘ్నుసహాయుఁడైమున్నె
మనముఁరామునిఁబిల్వమరలిరాఁడతడ ♦తనపూనికిదీర్పకధర్మ వర్ధనుఁడు
కావునభరతు వేగమెపిలుపింప గావలయును రాజ్యకార్యముల్ దీర్ప
రాజులేకున్న బురంబురాష్ట్రంబు ♦ రాజిల్లదెల్ల, వర్ణంబులుగలయ
దండనీతిక్రియలు దానధర్ములు ♦ మెండొడిసెడిపోవు నింతులురిపులు
జారులుచోరులు సండడింపుదురు ♦ కోరినొఁతురు సాధుకోటిదుర్జనులు
దొరలుసామంతులు దుర్గాధిపతులు♦సరిదికప్పములియ్య రనినిశ్చయించి
అలఘుమూనసుడు జయంతుండుమొదలు ♦

నలుగురుమంత్రులు నయబుద్ధిబిలిచి
పలువన్నెచీరలా భరణముల్ గొనుచు ♦ బొలుచుగిరివ్రజ పురమునకేగి

ఈవార్తలాతని కేమియుఁదెలుప ♦ వావసిష్ఠుండు రమ్మనె మిమ్మ్నటంచు
గడువేగభరతు నక్కడనుండనీక ♦ తొడుకొనిరమ్మన్నఁ దోరంపుఁగడఁక
వారలుహరులు దువాళిగానెక్కి ♦ సారెనానాపుర జనపదంబులను
నదములునదులు కాననములుగిరులు ♦ పొదలుపెక్కులుదాటిపొదలినదాఁటి
కరముచెన్నొందఁ గేకయరాజపురికి ♦ నతుగవారంత నేడవనాఁటిరాత్రి
బలమేదినిగోమయ పంకమధ్యమునఁ ♦ దలవిరియగబోసితండ్రిగూలుటయు
జలనిధిశూన్యమై సంపూర్ణచంద్రు ♦ డిలగూలుటయు పట్టపేనుంగుకొమ్ము
విఱుగుటమొదలైన విషమంపుఁగలలు ♦ తఱుచుగాగనిలేచి తద్దయుభీతి
తనయిష్టసఖులతోఁ దత్ప్రకారంబు ♦ వినుపించివగలమై వెనుబడుచున్న
భరతునిసన్నిధికేగి ప్రణమిల్లిపిలిచి ♦ కరమర్థితనుచేతి కానుకలిచ్చి
యావసిష్ఠుఁడుకార్య మడగలిగి ♦ దేవమిమ్మనుటతోడి తెమ్మన్నవాడు
విచ్చేయుమనవుడు వెసదూతచేష్ట ♦ లచ్చుగాఁగనుఁగొని యతిభీతిబొంది
తనమానకడకేగి తత్ప్రకారంబు ♦ క్రమమొప్పఁదెలిపి సత్కారములొడసి

—:* భరతుఁడయోధ్యకు వచ్చుట *:—

యతఁడంపగనలి రథారూఢుఁడగుచుఁ ♦ జతురంగబలములు సచివులేతేర
నతులితచింత నేడవనాఁడువచ్చి ♦ యతిరయంబున నయోధ్యాపురిజొచ్చి
పతిలేనిసతి నిశాపతిలేనిరాత్రి ♦ గతినెంతయును భోగకళలకుఁబాసి
కన్నులకాపురి కడువాడుపాటి ♦ యున్నచందముచూచి యుల్లంబుగఁగి
యిదియేమివింత మొకో యీపట్టణంబు ♦

తుదముట్టశూన్యమై తోఁచుచున్నదియుఁ [దెదరు
బెరులుననుఁజూచి బ మ్మయుల్దొరుగఁ ♦ దూఱుచుదవ్వులఁ దొలఁగిపో
అంగళ్లసకలసామ్రగి వసువులు ♦ పొంగారవేటికి పురములోపఁ
నగరివాకిట సమున్నతిరథంబడిగి ♦ మొగిచెడితానుదమ్ముఁడుశూన్యమైన
యంతఃపురంబునకరుగఁగైకేయి ♦ యెంతయుబ్రియముతో నెదురుగావచ్చి
కోఁగిలించుటయును గరిమర్థిగైక ♦ కవిరళభక్తితో నప్పుడుమొక్కి
యిచ్చుమోదమునాము యిచ్చినతొడవు ♦ లిచ్చివారసేమమేర్పడఁజెప్పి
యెంతయుశూన్యమై యిదియేమినగరు ♦ వి తయ్యెయున్నది విధవ బుదటికిగి
రామలక్ష్మణులకు రాజవర్యునకు ♦ సేమమీయనవుడు చింతించికైక
భరతునిఁజూచి సంభ్రమమునొట్టింప ♦ దరహాసవదనయై తగవేదిపలికెఁ
దలకొనఁతొల్లిమీతండ్రినాకర్థి ♦ వలనమీఱఁగరెండువరములిచ్చుటయు
నాకటికిభరతుని నుర్వినేలింప ♦ నాకటికిరఘురాము ననుపదుర్గముల
కనివేఁడుటయుఁదండ్రి యానతిఁబూని ♦ జనకజాలక్ష్మణసహితుఁడై మునుల

యనువునరఘురాముఁడడవికిఁబోయెఁ ♦ దనయునిసెడఁబాసిధరణీశుఁడీర్ష్మ
సీసుననీకుఁగా నీయుపాయంబు ♦ చేసితిరాజ్యంబు చేకొనుమింక
ర్బజలఁబాలింపు రంపడలఁదేలింపు ♦ భుజశక్తినేలుము బుద్ధినొండనక
ననవుడుమూర్ఛిల్లియవనిపైఁబ్రెళ్ళి ♦ ఘనరోషదృష్టియైఁ గైకేయిఁజూచి
కైకనాతల్లివై కరుణకుఁబాసి ♦ యీకష్టవర్తన మేలకైకొంటి
మునివేషమున వనఁబునరాముండు ♦ మనిపల్క సెట్లునోరాడెనే తల్లి
యరయనిర్మలధర్ములైనరాఘవుల ♦ చరితఁబునీకు విచారింపఁదగదె
యేనింకమాతండ్రి కేమనివగతు ♦ నేనురాముని మొగం బెటువలెఁజూతు
నెంతలోఁగుందెనో యిచ్చలోరాముఁ ♦ డెంతకోపించెనోయేచిలత్మ్కుణుడు
యెంతదూఱెనో కాన కేగుచోసీత ♦ యింతకేమయ్యెనో యింతికౌసల్య
యంతఃపురాంగన లాసుమ్మితయును ♦ వంతచేనేమని వగచుచు న్నారో
వీరలకడకేగి విలపింపనాకు ♦ నోరెద్దియెట్లు మనోవ్యథఁదీర్తు
నింకనీపుర మేల యీభోగ మేల ♦ శంకింపకడవియే శరణంబునాకు
ఘనతాపరతిఁజేసి కడఁగిమీతల్లి ♦ నినునొక్కరక్కసునికిఁ గననోపుఁ
గాని కేకయరాజుఁ గన్నకూఁతురవు ♦ గానేరవేమందు కైకనీతోడ
ననుమాటలన్నియు లల్లనఁబొంచి ♦ వినుచున్నమంథర వెసఁజూచి ప్రజలు
ఇన్ని పాపంబులు నిదియచేయి ♦ చె నన్నశత్రుఘ్నుఁడు నావృద్ధవనిత
గూనుదొంకలుదీర క్రొమ్మిడిజాఱి ♦ మే సొమ్ములువీడమెలఁతలుచూడ
కడకాలఁబట్టి యాసమునఁద్రిప్పి ♦ పుడమిపైబ్రేసె నప్పుడుచాలనలిగి
కైకేయిసతులెల్ల కనుకనిచెదరఁ ♦ గైకొనివధియింపఁ గడఁగినఁనంత
భరతుండుచూచి యీపాపాత్మురాలిఁ ♦ బరిగొనిపాపంబుఁబొందనేమిటికి
పెనుపేదితల్లిజంపిననీచులనుచు ♦ మనలఁజూడఁగరోయుమదిరామవిభుడు
అటుగానవలదని యతనివారించి ♦ యటుపోయికౌసల్య యడుగులకెఱఁగి

—*: భరతుడు కౌసల్యయొద్దకుఁ బోవుట :*—

తానుదమ్ముఁడు శత్రుకదండహ్యమాన ♦ మానసుఁడై పలుమాఱెలుఁగెత్తి
పలవింపనప్పుడా భరతునిఁజూచి ♦ యలిగికౌసల్య యిట్లనిదూఱి బలికె
పతిబాసిసుతుఁబాసిబహుళదుఃఖముల ♦ మతిమాకశోకింపమఱిదగుఁగాక
నీకేలశోకింప నెలకొనియింత ♦ నీకోరినట్లుల్ల నీతల్లిచేసె
నన్ననీనింక రాజ్యముసేయుచుండు ♦ మనఁజేతులు మోడ్చియతడుభీతిల్లి
వెనువెనకఁదిగియనవ్వెలఁదికౌసల్యఁ ♦ గనుగొనివాక్కాయకర్మచిత్తముల
శ్రీరామునకుఁగీడుఁ జేసితినేని ♦ ధారుణినేనేల దలఁచితినేని
నేనుగైకతలంపు నెఱిఁగితినేని ♦ నేనొకకీడైన నాఁడిగితినేని

వినుమమద్యంబు ద్రావినవానిగతికి ♦ పెనుపేదివిప్రుఁ జంపినవాని గతికిఁ
దెగిగురుపత్నిఁ బొందినవానిగతికి ♦ జగతిపైఁదానోడి చనువానిగతికి
చనఁటిపైపసిఁడి మ్రుచ్చిలువానిగతికి ♦ నెఱసిగోహత్య చేసినవానిగతికి
న్యాయంబుతప్పిన నరనాథు లీకి ♦ నేయెడఁగొండెగాఁ డేగెడుగతికి
శరణార్థుఁబ్రోవని దురితాత్ముగతికి ♦ వరధర్మవిక్రయ వాంఛితుగతికి
గురువులఁదిట్టిన కుటిలాత్ముగతికి ♦ నరయస్వామిద్రోహి యగువానిగతికిఁ
దల్లి దండ్రులడిట్టు తనయుఁగతికి ♦ గల్లలాడెడు పాపకర్మునిగతికి
పరధనంబులకాస పడువానిగతికి ♦ పరఁతిఁ గలసిన పాపాత్ముగతికి
జనువాఁడనిందుకు సాక్షీదేవతలు ♦ ఈపాపకర్మురాలిటుచేసెఁగాక
యేరురామునికేల యెగ్గుగావింతు ♦ నీచకర్మంబు లేడనేనేడ
ననియేచ్ఛభరతుశోకాగ్నుల పెంపుఁ ♦ గనుఁగొనుకొసఁ కడుభీతిఁబొంది
యిటువంటిపుణ్యాత్మ నేఁదూఱితిని ♦ ఘటఁటాయసిపొక్కి కొఁగిటఁజేర్చి
భరతశత్రుఘ్నుల పైవ్రాఁతూలి ♦ పరితాపమొందుచుఁ బలవించుచుండె
నంతవసిష్ఠ సంయమివారిఁగొనుచు ♦ నంతఃపురంబున కడలుచుఁబోవఁ
గనుఁగొనఁగారాదు కైకేయిగన్న ♦ తనయుండువీడని తనమోఁదనలిగి
పైనుపైఁదయాణిక్య పీఠిపైనొదిగి ♦ తనఁజూడనొల్లని తలఁపునతోసి [ది
కనుఁగవమూసినమేనున్నతండ్రిఁగనుఁగొనిభరతుండుకడుమూర్ఛఁబొం
తెలిసిక్రమ్మఱుఁజూచి తీవ్రపుపగల ♦ వెలువరింపఁగరాకవిలపింపఁదొడగె
వసుధేశ కేయీవనిపాలుచేత ♦ నసమానమణి భూషణావళినీకుఁ
గొనివచ్చినాడఁ గైకొనవొల్లవేమి ♦ ననుఁజూడవదియేమి నాతప్పులేమి
కడుఁబాపమతియైన కైకేయిగన్న ♦ కొడుకనినననుఁజూడఁగూడదోకాక
ధరణీశయాసుమిత్రా పుత్రుఁజూడు ♦

పురపురఁబొక్కుచుఁ బొరలుచున్నాఁడు
కడఁగిసీతా స్తపంఁజములఁబట్టి ♦ తుడవవేయిటికి శత్రుఘ్నుపైధూళి
నితనికటాక్షీపు మినిలోఁబల్కు ♦ మికసగాఁగిటఁజేర్చు మితఁడేమిచేసె
నీమంచితనమును నీదయాగుణము ♦ నీమొగమోటము నేఁడెందుఁబోయెఁ
గైకేయినీబుద్ధి గఁ చెతేఁ డి ♦ నీకిట్టిమరణంబు నేర్చినేకలుగఁ
జావరేపృథులెఁదుఁ జత్తురుగాక ♦ లేవుగాకిట్టి యన్యాయంబులెందుఁ
బడఁతులుబొప్పించి ప్రాణవల్లభుల ♦ నడుగరెయీయోవులడుగరుకాక
యీకష్టవర్తనం బేమిటఁగడతుఁ ♦ జేకూరెనిఁకనేమి సేయుదుననుచుఁ
బలుమాఱువిలపించు భరతునిఁజూచి ♦ తెలిసివసిష్ఠుండు తెఱఁగొప్పబలికె
అనఘాత్మమీతండ్రి యవనినంతయును ♦ వినుతింపఁబడువది వేలేండ్లునేఁ

మనుమార్గనియతిధర్మము లెల్లజేసె ♦ గొనకొనిమీయట్టికొడుకులఁగనియేఁ
గావునసీవుశోకము మానుమింకఁ ♦ గావింపు మగ్నిసంస్కారాదివిధుల
ననవుడునాఁగాకయనుచుమర్నాఁడు మునులరాజులమహోత్సులఁబిలుపించి
వలనొప్ప దశరథేశ్వరుకళేబరము ♦ కలఁగొని తీర్థోదకములార్చి తెచ్చి
పరవస్త్రభూషణావళులఁ గైసేసి ♦ తరమిడి వేదోక్తదానములఁ జేసి
పరఁగవిమానంబుపైఁ దెచ్చిపెట్టి ♦ యరుదైనమంత్ర పూతాగ్నిఁజేపట్టి
తనతమ్ముఁడునుదానుదగవసిష్ఠాది ♦ మునులతోభరతుఁడు ముందఱనడువ
నావిమానమునకు నందందఁగదిసి ♦ వావిరియేఁగుచు వగలఁదూలుచును
మునులొనికౌసల్య మొదలుగాఁగలుగు ♦ వనితలందఱుఁగూడి పరుసనేతేర
సరయువుచేరువశవభూమియందుఁ ♦ దిరముగాసాదఁచేర్చి ప్రేతాగ్నులనిచి
యొసినభక్తి వేదోక్తమార్గమున ♦ నెలకొనిదశరథ నృపతిదహించి
తగురీతిమరి తిలోదములువోసి ♦ తగవుతోఁ బిండప్రదానముల్చేసి
నగరికివచ్చి యున్నతిభూసురులకుఁ ♦ దగఁబితృప్రీతిగా దానముల్చేసి
తెఱఁగొప్పబ్రాఁడుదినములువలయు ♦ తెఱఁగులనడిపివర్తించుచోనంత
గొనకొనియిక్ష్వాకులగురుండైన ♦ మునివసిష్ఠుఁడుకార్యములువిచారించి
తానురాజన్యులు తగుమంత్రివరులు ♦ భానుసన్నిభతేజు భరతునిఁజూచి
వరతేజరీతండ్రి పరలోకమునకు ♦ నరిగెశ్రీరాముఁడు నరిగెఁగాననకు
నుర్వికిరాజు లేకున్న కార్యములు ♦ నిర్వహింపఁగరాదు నల్వురుప్రజలు
ధారుణిచలియించు ధర్మంబులణఁగు ♦ వైరులుమింతురు వర్ణముల్గలయు
నరనియరాజక మైయుండఁదగదు ♦ ప్రవిమలమతినీవు పట్టంబుఁబూని
మనిబుద్ధిచెప్పిన నమ్మునినాథుఁ ♦ గనుఁగొనిభరతుండు నరములొగిచి
యిదియేమిమునినాథ యింతమూఢుఁడనె ♦

మదినింతనెఱుఁగనె మాకులక్రమము
నన్నఁగానలఁడ్రోచియక్కటానన్ను ♦ గన్నదండ్రినిజంపెఁగడఁగిమాతల్లి
యింతచాలదెనాకు నింకరాజ్యంబు ♦ చింతింతునేయేను జెప్పకుమింకఁ
గైకేయికొడుకనికడఁగిపల్కెదవు ♦ గాకయీతలఁపులుగలవెనాయందు
నిట్లున్నరూపున నేనుచూరాచు ♦ పట్టంబుగట్టెద ప్రార్థించితెచ్చి
కాకున్నమాయన్న కైకొన్ననియతిఁ గైకొందుగాకొండుగలుగునేమాకు

—:* భరతుఁడు రామునివద్దిక బోవుట *:— [యు

ననినిశ్చయముచేసియపుడుమంత్రులను ♦ గనుఁగొనిమాయన్న గానఁబోవల
తెరువులుచక్కఁగా దిద్దింపుఁడఖిల ♦ పురజనులకునేఁగ బొసఁగినరీతి
నెడనెడవిడుదు లనేకవస్తువులు ♦ కడుసమగ్రములుగాఁ గావింపుఁడనిన

ననుకూలమతివార లట్లచేయించి ♦ రనుపమోత్సాహులై యమ్మనుజేంద్రు
వందిమాగధులను వరమంత్రివరులు ♦ సుందరీకృత ర్తసుకుమారవరులు
సవసహస్రములుదంతావళంబులు ♦ జవనాశ్వకోటిలక్షయ శతాంగములు
నఱువదిలక్షలు నమితపదాతి ♦ తఱుచుగానడువఁ నత్తఱిఁబౌరజనుల
జనపదస్థులనెల్ల జాతులవారి ♦ ధనరత్నరాసులు తగవసిష్ఠాది [ఱును
మునులరాజులమంత్రిముఖ్యులఁగొనుచు ♦ తనతమ్ముఁడునుదానుఁదల్లు లంద
నవ్వుగాఁజతురంతయానంబులెక్కి ♦ వెనుకరా ♦ రక్షఁడవ్విధమున గదలి
పోయిగఁగాతీరమున దండువిడియ ♦ నాయతభుజశ్రీలు డగుగుహుం డెరిగి
కడఁగిరాముని మిఁదగ్గ కేయికొడుకునడచుచున్నాడు సేనలతోడ ననుచు
నలవుమైఁగోపించి నావలాగించి ♦ బలములతో వచ్చి భరతునికనియె
భరతరాముఁడురాజ్యపదమునీకిచ్చి ♦ యరుదుగామునివృత్తినడవులనుండ
నీవుసేనలఁగూడి నిజశక్తిమెఱసి ♦ పోవుచున్నాఁడవు పోలునేనీకు
నేనురాముని బట నేనంపనిన్నఁ ♦ బోసినసీబలంబుల సంహరింతు
నడరినీతోడఁబోరాడిప్రాణములు ♦ విడిచినమరిరామవిభునిపై బొమ్మ [కె
అనిరోషమునగుహుఁడాడువాక్యములు ♦ వినిభరతుఁడునవ్వి వివిమలుడై జలి
బరమాత్ముఁడగురాముఁ బ్రార్థించితెచ్చి ♦

పరఁగనయోధ్యకుఁ బట్టంబుగట్టఁ

బోవుచున్నాఁడ నాబుద్ధిలోనొండు ♦ భావించినీవిట్లు పలుకంగవలదు
అనియననాతని కక్కునఁజేర్చి ♦ తనమదిపొగుల నాతనిచిత్తమెరిఁగి
యనురక్తిభరతేశు నడుగులకెఱిఁగియనుపమవస్త్రంబులైనవస్తువులు
కనిదనియనబెక్కుకానుకలిచ్చి ♦ కొనిపోయిగుహుఁడుకాకుత్స్థుండుతొల్లి
విడిచినచోటున విడిచిసంప్రీతి ♦ జడలుగట్టినచోటు చనిచనిచూప
జనులునుమునులఁను సచివులుదాను ♦ గనుఁగొనిభరతుండుకడుశోకమంది
సీతరాముండును జేరిపరుండ ♦ నాతతతృణశయ్యలందుఁ గన్పడెడు
తరుశైనకనకవస్త్రములచిహ్నములు ♦ పొరిగనఁగొనిమదిఁబరపురఁబ్రాకి
ఘన శోకమునుబొంది కడుదీనుఁడగుచు ♦

మునురాఘవుఁడుజటల్ మొనసిధరించె

నెక్కడనని భరతేశ్వరుండప్పు ♦ డక్కడకేమును ననువుగాజటలు
పనుపుచుమటీమట్టీపాలుదెప్పించి ♦ తనతమ్ముఁడునుదానుధరియించెజడలు
భరతుండుమఱునాడు ప్రాహ్ణికకర్మ ♦ పరుడుశైగుహుఁడురాబన్నించినట్టి
యేనూఱుబలునావ లెక్కివేర్వేఱు ♦ దానుదల్లులుమునుల్ తగమంత్రివరులు
సకలసేనలుగూడజాహ్నవిదాటి ♦ యకళంకుడగుగుహునపుడు దోడ్కొనుచు

నతఁడుచూపినత్రోవ నటఁబోయిపోయి ♦
క్రతుహోమ తతధూమ కబళితవ్యోమ
కృతకాంబుదస్తోమ కేవలముదిత ♦ కృతలాస్యవిపిన బర్హ్మాణబర్హ్మాల
రచితాంతరాంతరరత్నవిచిత్ర ♦ ఖచితతోరణపదక్రమమునై యొప్పు
నాభరద్వాజసఁయమి యాశ్రమమున ♦
నాభరతుఁడుపోయి యనతిదూరమునఁ
జతురంగబలములఁజతురతనిలిపి ♦ యతులపుణ్యాత్మకుండగుభరద్వాజుఁ

—:* భరతుఁడు భరద్వాజాశ్రమంబుఁ జేరుట *:—

గనిభక్తితో నమస్కారము ల్సేయఁ ♦ గనియమ్మహాముని కడునల్గిపలికె
భరతయాచతురంగబలములఁగొనుచు ♦ భరితసన్నాహసంభ్రముఁడవైనీవు
కడుశాంతవృత్తిరాఘవుఁడరణ్యములఁ ♦ బడియుండ నాతనిపైఁబోవనేల
ననుచున్నముని కోపమంతయు నెఱిఁగి ♦ వినతుఁడైభరతుండువెఱచుచుబలికె
జానకీల్లభసకలరాజ్యంబు ♦ పూనుమనీవని పోయెదఁగాని
యొండుభావమున బోనోమునినాథ ♦ యొండుగాదలపకు ముల్లంబులోన
ననినసంతోషించి యమ్మునిబలికె ♦ ననఘాత్మనీవు సీయఖిలసైన్యములు
మనమార నాయాశ్రమమునను నేడుండి ♦
వినుతి మేమొనరించు విందారగింపు
మునివిశ్వకర్మను నటకురప్పించి ♦ ఘనచిత్రపురియొండు గల్పించియిమ్ము
వారువీరనకెల్ల వారికిదగిన ♦ మేరలనిండ్లు నిర్మింపుమీవనిన
నైదుయోజనములనతడొక్కపురము ♦ భూదేవిచరణనూపురమునిర్మించె
నందుగాంచన మయఁబొనొక్కరాజ ♦ మందిరంబమరేతన్మందిరంబునను
శ్వేతాతపత్రోరు సింహాసనమున ♦ జాతురినొకసభాసదన మింపొందె
నప్పుడుమునియాజ్ఞ నడభరతుండు ♦ విప్రైనగృహముఁప్రవేశించియందు
సింహాసనముగాంచి శ్రీరామనృపతి ♦ సింహాసనంబంచు జేతులుమొగిచి
యాసమీపంబున నపుడొక్కబీరి ♦ నాసీనుఁడై మిత్రులందఱుగొలువ
నున్నచోమునియాజ్ఞ నొక్కటవచ్చి ♦ కిన్నరగంధర్వ భేచరాంగనలు
నచ్చటనచ్చర లాటలుపాట ♦ లచ్చెరువుగజూపి రతనిసన్నిధిని
సీరీతిసకలజనావళియిండ్ల ♦ నారూఢివెలసె నాట్యప్రసంగములు
నిలమీదదివిమీద నేయేవిశేష ♦ ములుకలవన్నియు మునియాజ్ఞవచ్చె
జానపదులౌరజనముల దరును ♦ స్నానముల్ గావించి చలువలుగట్టి
మందారపుష్పదామంబులుబూని ♦ చందనంబలరి భూషణములుబెట్టి
వేవేలతెఱగుల నింతగావేల్పు ♦ టావుచతుర్విధాహారంబులొసగ

బరితృప్తులై దివ్య భూములదమకు ♦ సురతవిశేషముల్ సొక్కుచు దెలుప
జన్మసాఫల్యంబు నమకూరెనను చు ♦ దన్మయావస్థలం దగిలిక్రీడింప
నమ్మునియాశ్రమం బటుజూడనొప్పె ♦ నిమ్ములనాస్వర్గ మేవగింపుచును
ఊరీతిభరతేశు డెల్లసైన్యములు ♦ నాబుషిబాగడుచు నారాత్రిదీర్చి
మరునాడుపురము తిన్నందిరావళులు ♦

తెఱగంటిచెలులు సదృశ్యమాటయును

భరతుడశ్వాశ్చర్య భరతుడై యుండి ♦ వరతపోనిధి భరద్వాజునిజేరి
ప్రణమిల్లిమితపోబలమహత్యములు ♦ ప్రణుతింపతరమెయీపర మేష్ఠికైన
నేనికట ఘుసాము నినకోటిధాము ♦ గానబోయెదనంచు గన్నదల్లులను
నవ్వేళ మొక్కించి నతడవీరెవ్వ ♦ రెవ్వరువేర్వేర నెరుగింపుచునుడు
ధీరాత్మసృపుపెద్ద దీవులైయెల్ల ♦ వారిలోవాసియు వన్నెయుగాంచి
కడుపుచల్లగరాముగాంచియువగల నుడుకుచున్నదితద్వియోగాగ్నిశిఖల
బరిచితజన్మ సాఫల్యకౌశ్య ♦ పరికింపుమిదెమని పతివార్వభౌమ
కౌసల్యపతిరామ కరమంటబట్టి ♦ కై సేతలుడిపోయ గతపుష్పకర్ణి
కారశాఖయుబోలికై వ్రాలియున్న ♦ యీరాముశ్రీరాము నెడబాయలేని
యాలమ్మనునిగన్న యట్టిపుణ్యాత్మ ♦ రాలుసుమిత్ర పరాకుమునీంద్ర
యేతల్లికై కాన కేగెమాయన్న ♦ యేతల్లికతమని నీల్గెమాతండ్రి
యేతల్లికోర్కె నన్నింతకుదెచ్చె ♦ యీతల్లిమాతల్లి హితపుణ్యపాక
కైకగన్నొనుమంచు గద్గదకంఠ ♦ డైకడపటశోక మగ్గలంబైన
నూరకయున్నచో నూరార్చియతని ♦ నాబుషి భావికార్యము జూచిపలికె
యీకైకలోకైక హితముగావించె ♦ మీకెల్ల తెల్లమా నటమీదననుచు
మరిరాముడున్నట్టి మార్గంబుదెలిపి ♦ తెరగొప్పనమ్మాని దీవింపవెడలె
సింధురబృంహిత సేనానులాప ♦ సైంధవహేషి తస్యందనస్వామి
రవములకళికి యరణ్యమృగాళి ♦ తివిరినభీతి నల్దిసలకుబార
బలరణోద్ధూత పాంసుసంఘాత ♦ మలిసీకృతాదిత్య మండలుండగుచు
నాచిత్రకూటార్థి కర్థితోభరతు ♦ డేచిసేనలుదాను నేగుచోసంత
నటచిత్రకూటాద్రి యందురాఘవుడు ♦ కుటిలకుంతలిసీత గూడిమోదమున
గనుగొనివే యిన్నగంబుబి-బోష్టి ♦ గనుదమ్మదల విందుగావించెమనకు
నిన్నగమహిమదా నెన్నగవశమె ♦ పన్నగపతికైన భూమాలలామ
గురుతై నసెలయేర్ల ఘుమఘుఘుధ్వనులు ♦ ఉరుమూటంచు బెల్లుబ్బినీకరులు
పురడింపదననొప్ప పురివిచ్చినెమలి ♦ పొరిపొరియాడెడు బూబోణిచూడు
కాంతరోధుచెంచు కాంతలగంచె ♦ దంతికుంభంబులు తమచన్నగవకు

నెనవచ్చునిట్లని యిభకుంభదళన ♦ మొనరించితన్మణులొప్పఁజాల్చెదరు
దివ్యులసంకేత దేశంబుగాన ♦ దివ్యవాసనలు సంధించసీఁవ
పదతలలత్తుక భాసుర మైన ♦ పాగజూడగంధర్వ భోగగేహంబు
కిన్నరకంఠి యీగిరి ప్రాంతరంబు ♦ కిన్నరకిన్నరీ గీతసద్ఘోష్మి
కలకంఠరవ సహకారపల్లవము ♦ కలకంఠియీ సహకారంబుగాన
పరిపరివిధములతోబరువంపువిరుల♦పరిమళంబులు కదంబముగనుండు
మలయానిలుండు కోమలయావలీల♦ మలయుచున్నాడిదె మనకునైనం
యల్ల దెచూచితె హల్లకనికర ♦ ఫుల్లకైరవకుంద పుంజరంజితము
సాలతమాల రసాలతకోక్ల ♦ శాళహింతాల కుద్దాలకూలయునది
అమలినపులిన మధ్యాసనాసీన ♦ సముచితమునిబృంద సందీప్తమైన
మందాకినీనది మణికన్నులలరె ♦ మందయానవిలాస మధితమురాజ
యనియనిపలుకుచు నవనీరుహముల♦గనుపట్టుపొదరిండ్ల ఘనకందరముల
శైలశృంగంబుల శానుదేశముల ♦ నోలివినోదింపు చున్నచోగడగి
బలువిడిచనుదెంచు భరతసైన్యముల ♦ కలకలస్వనము లాకర్ణించిపెట్టు
కలగినల్లడబారు కరివరాహాది ♦ బలుమృగంబులజూచి బలధూళిజూచి
యిటధూళిదిని బర్వనేమికారణము♦యటబోయియరసి రమ్మనిలక్ష్మణుడు
వేవేగనొకమహా వృక్షాగ్రమెక్కి ♦ భావించియుత్తర భాగంబునందు
బలములుపొడగాంచి భానువంశజుల♦బలుబిరుదులతోడ పడగలుగాంచి
యిచ్చలోభరతేశు డిటరాము మీఁద♦వచ్చుచున్నాడని వడినిశ్చయించి
పటువజ్రపుద్రిపై బడుభంగిదోప ♦ జటులసత్వమున వృక్షము డిగ్గనురికి
వారకరోష దుర్వారుడై వచ్చి ♦యారామవిభుజూచి యనియెలక్ష్మణుడు
అడవికినిన్నుబో నడచినీరాజ్య ♦ మడరియంతయుగొని యంతటబోక
ఘనశక్తినీమీద కైకేయికొడుకు♦ చనుదెంచుచున్నాడు సబలుడై నేడు
యదెజూడుకోవిదా రాదిధ్వజ బు♦నదెచూడుభటుల వీరాలాపములును
శరచాపకవచముల్ సరిబూనినీవు♦భరతునికెదురుగా బలువిడినడువు
నిలువుముకాదేని నీవునీతయును ♦ దొలగుమునీశాంతి తుదినింతజేసి
యేనింకసైరింప నిటవచ్చెనేని ♦ వీనిజంపెదనన్న విని రాముడనియె
నాకుదమ్ముడవయ్యు నాతోడిపుట్టి ♦ నీకిట్టియవినీతి నీకేలపుట్టె
భ్రాతృవత్సలబూర్తి పరమపావనుడ♦నీతికోవిదుడు మానితధర్మపరుడు
భరతుండునీకంటె భక్తుండునాకు ♦ భరతునిదెసనొక్క పాపంబులేదు
సురలనడియోధ్యకు మగుడఁబ్రార్థించ ♦

చనుదెంచుచున్నాడు సందేహముడుగు

కడవకుమనుడు రాఘవునాజ్ఞ పెంపు ♦ కడవభీతల్లి లక్ష్మణుడూరకుండె
భరతేశుడంతట బొరులహితుల ♦ దొరలనమస్త మోహులనొక్కచోట
విడియించితల్లులు వెనకతో డ్తేర ♦ గడకవసిష్ఠుని గట్టడచేసి
గురుభక్తిసూతుండుగుహుడుతోడుగను ♦ నరిగితమ్ముడుదానునగ్గిరియెక్కి
వరుసనయ్యడవి త్రోవలు తెలియుటకును ♦ గరమర్థిసౌమిత్రి గట్టినయట్టి
గురుతులుకొన్ని కన్గొనుచునల్లడల ♦ నెఱిపరికింపుచు శిఖలాస్త్రశస్త్ర
జాలపాలితనూత్న శాలాంగణముల ♦ జాలచెన్నగుపర్ణశాలకేతెంచి
మునివేషమునజాలముదమందురాము ♦ కనుగొనిమూత్మలోగడగిశోకించే
—:* భరతుడుమునివేషధారులైనరామలక్ష్మణుల పొడగాంచుట*:—
పొలుచుకాంచన గృహంబులనుండువాడు ♦

లలిదూలి పర్ణశాలల నున్నవాడు
పొగడొందు పూలపాన్పుననుండువాడు♦జగతిపై భూరి సజ్జనునున్నవాడు
నెరసికికీటంబు నెఱిదాల్చువాడు ♦ తరుచైనజడలర్థి దాల్చియున్నాడు
నోలిరాజులుగొల్వ నుండెడివాడు ♦ లోలతమృగముల లోనున్నవాడు
మేలిచందనమును మెయిబూయువాడు ♦

ధూళిధూసరితుడై తూలియున్నాడు [డు
మొనసిదివ్యాంబరంబులుబూనువాడు ♦ మునివృత్తివల్కలంబులుగట్టినా
రసరసాన్నముమీర భుజియించువాడు ♦

కసరుగాయల బ్రొద్దుకడపుచున్నాడు
చూచి తేశత్రుఘ్నశుభమూర్తిరాము ♦డీచందమునదుఃఖమీదుచున్నాడు
కైకేయిపాపంపు గడుపునబుట్టి ♦ యీకష్టదుర్దశ నేజూడగలిగె
ననుచుదమ్ముడు దానారామవిభుని♦గనిమొక్కుటయు వారిగాగిటజేర్చి
కన్నులజూర్వాశ్రు కణములుదొరుగ ♦ వెన్నులు నివిరిభావించిదీవించె
అహిమాంశుకులునకు నాసుమంత్రుండు ♦

గుహుసు మ్రొక్కిరిథక్తి కొనసాగనపుడు
ధరణిజకును సుమిత్రాతనూజునకు♦భరతశత్రుఘ్నులు ప్రణమిల్లికొలువ
గుశతీతములనిల్వ గోరిరాఘవుడు ♦ దశరథుసేమంబు తల్లులశుభము
పలుమారునడుపుచు భరతసేవేల ♦ యిలయేలకింత దవ్వేగుదెంచితివి
భూతలాధీశు పంపునరాజవగుచు ♦ సీతితో జేయుదే సీవురాజ్యంబు
దశరథేశునకు సత్యప్రకాశునకు ♦ విశదపుణ్యునకు గావింతువేపూజ
తల్లులన్నల నాదరమ్ములసిల్ల ♦ నుల్లంబుచల్లగా నూరడింపుదువె
కోవిదుమత్కుల గురుతపోనిష్ఠు ♦ నావసిష్ఠుగరిష్ఠు నర్చించినీవు

అగ్నిహోత్రముల సంధ్యాకాలనియతి♦భగ్నంబుగాకుండ బాలించెనీవు
సుజనులామంత్రుల చొప్పెల్ల దెలసి ♦

విజయుంబు నామంత్ర విధియెరుంగుదువె
యపరరాత్రులలేచి యర్థచింతనము ♦ నిపుణతఁజేయుదె నీవునిత్యంబు
నరసియుత్తమ మధ్యమాధమజనుల ♦ వెరపుతోబనిగొంతువే తగినట్లు
తనవారియెడనైన దగవునదండ ♦ మనుర క్తిజేయుదె యపరాధమెరిగి
మతిమంతునకలసమ్మతుస్వామిహితుని♦వితతివిక్రముసైన్యవిభుఁజేసినావె
కొలిచినవారికిఁ గోరిజీతములు ♦ నిలువఁగాకుండ నిచ్చలునొసంగుదువె
చారులవలనరాష్ట్రిమలవర్తనము♦వైరుల తెఱఁగుసర్వమునెఱుంగుదువె
జాలిఁదూలెడి పేనసాదల మొదలు♦వాలాయముగవిందువా గర్వముడిగి
యర్మిలివర్ణాశ్ర మాచారవిహిత ♦ ధర్మంబులరయుదె తడఁబడకుండఁ
బోరులజారుల సుడియంగనీక ♦ వారలదండింతె పదలకపట్టి
చతురంగబలముల సన్నాహపటిమ ♦ నతియుక్తిఁజూతువెయప్పటప్పటికి
ధనధాన్యవస్తుసద్భటసమేతముగ ♦ మునుపుగాఁగడిదుర్గములనుంచినావె
యన్యాయమునుసేసియర్థముల్గొనక♦మాన్యతఁబోతువెమజీకాపుజనుల
నర్థలోభమున విప్రాగ్రహారముల ♦ నర్థమెత్తువుగదా యరవీసమైన
నెపుడుగోబ్రాహ్మణ హితముగోరుచును♦నిపుణుండవైధర్మనిష్ఠనుండుదువె
శక్తిత్రయంబునుషడ్గుణ బలును♦శక్తిపంచాగముల్ చతురుపాయములు
పతునాల్గురాజ పాపంబులెలిసి♦సదయుఁడై మనుధర్మ శాస్త్రసంగతిని
దేవతాపితృమహీ దేవతాపూజ-గావించిస్వర్గంబుఁ గాంచుభూవిభుఁడు
నీవునునారీతి నీతిరాజ్యంబు ♦ గావింతువేయంచు కాకుత్స్థుఁడడుగఁ
గరములుమొగిచిగద్గదకంఠుడగుచు♦భరతుండురామభూపతి కిట్లనియె
నీధర్మసరణి నాకేదియుఁదెలియ ♦ దోధర్మనిపుణయింకొకవార్తవినుము
నృపకులాధీశ్వర నిన్నుఁగానలకుఁ ♦ గృపమాలిపిలిచికై కేయిపొమ్మనిన
దడయకమీరిటు తాపసవృత్తి ♦ నడవికివిచ్చేయ నలియాదిగాఁగ

—*: దశరథునిమృతి రామలక్ష్మణు లెఱుంగుట :*— [డు

పలతలఁదూలియేడవనాఁడుమిమ్ము♦దలచుచుమృతుఁడయ్యెదశరథేశ్వరుఁ
డేనునుపితృమేధ మెల్లనుజేసి ♦ కానలమీరుండఁ గానవచ్చితిని
అనుపల్కనిర్ఘాత మైనచ్చిరామ ♦ జననతిమూర్ఛిల్లి జగతిపైబ్రాలె
మేదినీసుతయు సౌమిత్రియుఁదూలి ♦ మేదినిబ్రాలిరి మృతులైనపగిది
నొలసినధృతిరాముఁడొక్కింతదెలిసి♦పలుమాఱువిలపింపభరతుడిట్లనియె
గృతిమతివయ్యబ్రాకృతునిచందమున♦నతిశోకమునుబొందనగునయ్యనీకు

దేవలక్ష్మణుఁడు వై దేహియుమీరు ♦ వేవేగదశరథోర్వీనాథమణికిఁ
బరలోకవిధులెల్ల భక్తితోఁ జేయుఁడరయంగనది యుక్తమనిరాఘవుఁడు
మందాకినికివచ్చి మదినిష్ఠవెలయ♦నందుఁగృతస్నానుఁడై తండ్రికపుడు
మొససితిలోదకములు వోసివగలు ♦ పెనఁగొనమరిగార పిండిచేఁబుణ్య
ధనులర్థిఁ బిండప్రదానములొచ్చేసి ♦ ఘనతరశోకసంకలితుఁడై మగుడి
సన్నుతిగతిఁ బర్ణశాలకేతెంచి ♦ యున్నచోరఘురాముఁ డున్నసన్నిధికిఁ
బౌరవర్గముతోడ బంధులతోడఁ ♦ జారువర్తనులైన సచివులతోడ [ను
ఘనుఁడువసిష్ఠుండు కౌసల్య మొదలు♦జననులఁదోడ్కొనిచను దెంచుటయు
నూనినశోకాగ్ను లొలుకరాఘవుఁడు♦తానుసీతయుసుమిత్రాతనూజుండు
వారియంఘ్రులమీఁద వ్రాలిశోకింప ♦ వారునుశోకింప వారించెనంత
నావసిష్ఠమునీంద్రుఁ డమలవాక్యముల♦నావేళ కౌసల్య యవనినందనను
వనవాసకలిత విపర్ణాంగిఁజూచి ♦ తనమదినిధిఁదూరి తద్ధయుఁబొగుల
గిరిమీఁదవర్తించు కిన్నరయట్లు ♦ గరుడోరగామర కాంతలువచ్చి
రామునిసతి దశరథరాజుకోడ♦లిమ్మొగ జనమహీపాలపుత్రి [ధికిఁ
వివిధసంకటములవేగుచున్నదియు♦భుఁజోద్యములుగావెపోలతియీవి
ననసీతఁ బేర్కొని యారామచంద్రుఁ♦డనఘుఁడైనవసిష్ఠు నడుగుల కెరిఁగి
జననులచుట్టాల సచివులహితుల♦మును ను గుశపీఠములనుండఁబనిచి
తనతమ్ముడును దానుదర్భాసనములు♦జనలోచనోత్పలచంద్రుఁడైయుండె
నావేళభరతుని యాకృతిఁజూచి ♦ యోనత్సజడలునునారువల్కలము లు
నేలతాల్చెదు నృపునాజ్ఞఁబూని ♦ వేవేగజనమహీ విభుఁడవైయుఁ డు
మనిపల్కుటయురాము నాననాంబుజముఁ ♦

గనుఁగొనిభరతుండు కరములు మొగిచి

దేవరాఘవకైక ధృతిదూలిమిమ్మ♦భావింపనేరక పాపంబుచేసి
యడవులనుండుపొమ్మన్నమాటలకుఁ♦దడయకజనుదేరఁదగునయ్యమీరు
మిముఁబాసిదశరథ మేదినీపతియు ♦ నమరలోకంబున కరిగెసీఘోర
పాపబుమాతల్లి పచరించెనరక ♦ కూపకోటులనింకఁ గూలకయున్నె
యీనుమీపగురాజ్య మిమ్ములఁబూన ♦ గానేరనాచేత గాదుభూనాథ
నీవయోధ్యకునింక నేఁడువిచ్చేసి ♦ పాపసమితితోఁడ బట్టఁబుఁబూను
వల్లభునెడఁబాసి వగలఁబెల్లోడలు ♦ తల్లులనూరార్చి తక్కినహితుల
సచివులఁజుట్టాల సకలపౌరులను ♦ సుచరిత్రకృపతోడఁ జూచిపాలింపు
నన్నునీబంటు మన్ననజేసినాదు ♦ విన్నపంబాలింపవే దయాపూర్తి
యనిపాదములవ్రాలియటులేవకున్న ♦ తనదుతమ్మునినెత్తితఁగౌగిలించి

భరతనీవిదియేమి బాలుండవైతి ♦ కరుణఁబల్కెదు ధర్మగతిఁదప్పనాఁడ
యీకైకనేలపో నాడెనుతండ్రి ♦ పోకకునీవేలఁ బూగిలెదీవేళ
ధూకతోనదిని గాష్ఠంబు కాష్ఠఁబు ♦ జోకమ్మెఁబాసిన చొప్పుదీపింపఁ
బుత్త్రమిత్రకళత్రములువాయడాయ ♦ మైత్రిఖుణానుసంబంధరూపములు
నవనిపైఁబుట్టిన యప్పుడెచావు ♦ ధ్రువముజీవునకని రూపింపవరుఁడు
తనకులోచితమైనధర్మమార్గమునమనినవాఁడిహపరమాన్యుఁడై యుండు
గావునమనతండ్రి కమనీయసత్య ♦ భావుఁడై నీతితోఁ బ్రజలఁబాలించి
ఘనయాగదాన సత్కారముల్ పెక్కు ♦లొనరించిరాజ్య సౌఖ్యోన్నతిమించి
మనవంటితనయుల మనమారఁగాంచి ♦

జనలెల్లగొనియాడ స్వర్గస్థుండయ్యె
నతనికైవగచుట యనుచితంబింక ♦ నతనివాక్యము మనమటుచేయదగదు
పితృవాక్యకరణంబు ప్రియధర్మమందు ♦

సుతునకునటుసేయ సుతుఁడువిశ్రుతుఁడు
వనములఁబదునాల్గు వర్షముల్ నన్ను ♦మనరాజ్యభోగముల్ గైకొనినిన్ను
నుండఁగట్టడచేసె నుర్వీశుఁడట్ల ♦ యండుదమిందుకు నొండాడవలదు
అనితెల్పిచోనంత నర్కుండుగ్రుంకె ♦ ననుపమప్రీతిమై నారాత్రిఁదీర్చి
మఱునాఁడుసంధ్యా సమాధులొనర్చి ♦మఱివసిష్ఠాదులు మంత్రివర్గములు
విశదంబుగాఁ బరివేష్టించికొలువఁ ♦గుశపీఠమున రఘుకుంజరుఁడుండె
నాసభామధ్యంబునందుండి భరతుఁ ♦ డాసమయంబున హస్తముల్మోగిచి
దేవమీయాజ్ఞ తెఱుఁగునీతి ♦ భావించి పితృవాక్యపద్ధతిఁబుడమిఁ
గైకొంటినాభూమి కడపటయేను ♦ మీకిత్తునందు కేమియుననవలదు
సర్వస్వసర్వంసహా చక్రభారంబు ♦ పర్వితాల్పుఁగ ఫణిపతియోపుఁగాక
యసలడింపక జలవ్యాళమెట్లోపు ♦ వసుధేశయేనట్టివాఁడ బాలుఁడను
ఈధారుణీభార మేడనేనేడ ♦ సాధురక్షణమేడ చర్చించిచూడ [యట్లు
బాలార్కుచేనొప్పు ప్రథమాద్రియందు ♦ బోలింపమిముగురు పురుగున్న
శ్రీనిధినీయందు సింహాసనమున ♦ నేనుండఁగనునట్లు నేభూమిప్రజకుఁ
గావునమాని లక్షణములుమాని ♦ నీవయోధ్యవచ్చి నీతివహించి
యెల్లవారలకోర్కు లీడేరరాజ్య ♦ మెల్లఁబాలింపు మికేమియుననక
మానరునీవిటుచేయ నొల్లవై తేని ♦వినుమేసునీయొద్ద విడుతుఁబాణములు
కావునసౌమిత్రిగతి నిన్నుఁగొలిచి ♦కాకుత్స్థులక యిక్కడనుండువాఁడ
ననిదర్భశయనుఁడై యవనిపైనున్న ♦

యనుజన్మునెత్తి యిట్లనియెరాఘవుఁడు

ఇదియేమిభరత నీవిట్లాడఁదగునె ♦ మదిఁదలపోయవో మనతండ్రి యాజ్ఞ
దశరథేశునకు మీతల్లినిమున్ను ♦ విశదంబుగా నిచ్చువేళ మీతాత
నాకూఁతునకుఁగల్గు నందనుఁడఖిల♦భూకాంతుఁగానీవుపూన్పుమీయనుచు
నమ్మికవడసి వెనక్కనుబెట్టిచేసె ♦ నమ్మాటపట్టున నమరదై తేయ
యుద్ధంబులోవిభుం డొసఁగినవరము ♦ బుద్ధిఁదప్పకకైక భూమీశు నడిగె
ధారణినీకుఁ గాంతారంబునాకుఁ ♦ గోరినదశరథ క్ష్మోణిపాలకుఁడు
సత్యంబుదప్పకీ జాడగావించె ♦ నిత్యకీర్తులు గాంచి నెగడెనిందందు
మనమునమనుజేంద్రు మాటపాటించి ♦

ఘనకీర్తిసుకృతముల్ గైకొందమెలమి
నరుగఁడీగయకొక్కఁడై నకన్యకనుబరఁగ దానముచేసివఱలఁడీయొక్కఁడు
విడువఁడీయొక్కఁడై న వృషభమటంచుఁ♦గొడుకులఁగాంచుటకోరిపితాళ్ళు
ధాత్రిఁబున్నరకసంత్రాతయూకతన♦బుత్త్రుఁడై యొప్పనీపుణ్యంబు లెఱిఁగి
యిరవందఁదండ్రి పల్కిటుసేయకున్న ♦

నరయదండ్రులమాట లవియెల్ల సాగు
ధర'యథా రాజాతథా ప్రజా'యనెడు♦నరుదారసామెతనరుఁడుదానరుగు
వరబుద్ధిగైకొన్న వ్రతమునిండించి♦యరుదెంచెదేను నీవాగ్గమంబుడుగు
నామాటలాలింపు నాపంపుమీఁద ♦ భూమికిఁబతిగమ్ముపురికింకఁబొమ్ము
అనినరావణుండింకనాజిలోఁగూలుననినిశ్చయముఁజేసిరందున్నమునులు
సురలుదిగ్వరులు భాసురధర్మనిరత♦భరతరాముని మాటపాటింపుమనిరి

—*: జాబాలియను ముని శ్రీరామునకు నీతిఁదెల్పుట :*—

అప్పుడుజాబాలి యనుమహానిరాముఁ ♦ దప్పకఁగనుఁగొని తగవేదిఁపలికె
రామయిదేమి నిరర్థకబుద్ధి ♦ నేమించిమునిపోలె నృపవేషముడిగి
రాజోపభోగిమా రాజ్యంబువిడిచి ♦ యీజాడనుండుట కేమికారణము
యొక్కఁడితలిదండ్రు లెక్కడిసత్య ♦ మెక్కడిసుతధర్మ మిదియెల్లకల్ల
తలిదండ్రులొంకొరుల్ తమసౌఖ్యమునకు ♦

కలయుచో శుక్లరక్తము లైక్యమొంది
యోజబిండాకృతినుదయించెనరుసు♦బీజమాత్రముతండ్రిపెక్కులై యింక
నిమురుకనారిపోయిన దీపమునకుఁ ♦ జమురువోసినయట్లు చచ్చిన యట్టి
వారికిఁబరలోక వైదికకర్మ ♦ మూరకజనులు సేయుటయువ్యర్థంబు
గావునవినుమాట గైకొనిరామ ♦ నీవయోధ్యకువచ్చినృపుఁడవై యుండు
మనియిట్లుజాబాలి యాడువాక్యములు♦వినికోపమున రఘువీరుఁడిట్లనియె
నిట్టినాస్తికబుద్ధి యెవ్వరికైన ♦ బట్టిబోధింపు జాబాలిమునీంద్ర

మాకునూ పెద్దలే మర్యాదనడచి ♦ రాకై వడిమెలంగ నదియెసమ్మతము
సత్యమూలంబులు సకలధర్మపులు ♦ సత్యంబుకంటె నెంచఁగధర్మమెద్ది
యట్టిసత్యమువప్పక నఘుమూర్తి౦డి ♦ పట్టిసధృతినన్నుఁ బనిచెఁగానలకుఁ
గాననాతనియాజ్ఞ గడచినఁబుణ్య ♦ హీనుండు నాకన్న నితరుండుగలఁడె
సత్యంబుధర్మంబు శమమునుదమము♦నిత్యభూతదయయు నీతివిక్రమము
ప్రియవాక్యమును దేవపితృప్రపూజనము ♦

రయమొప్ప స్వర్గమార్గము లండ్రుబుధులు
ఇవియెల్ల గల్లగా నీవుబోధించి ♦ తవునవునీపెట్టి యగ్రజన్ముఁడవు
నిన్ననఁబనియెమి నిన్నునా స్తికుని ♦ మన్ననసరసిన మాతండ్రిననుట
యనిరామవిభుఁడాడు నట్టివాక్యములు♦వినఁబ్రీతిజాబాలి వెండియుననియె
నన్నునా స్తికునిగా నరనాథచంద్ర ♦ యెన్నితయోధ్య కెల్లేనివిచ్చేసి
భూమియేలుదువను బుద్ధినిట్లంటి♦రామయోర్వమటంచుఁ బ్రార్థనచేసె
నంతవసిష్ఠసంయమి సూర్యవంశ ♦ మంతయునిట్లొశ్వఁడాదిగా నెన్ని
యనఘుమీతలమున నగ్రజులుండ ♦ ననుజుండురాజౌట నరసినలేఁడు
కావునఁబెద్ద క్రమమునకునీవు ♦ భూవలయంబెల్లఁ బూనుటలెస్స
యెంతెనఁబిత్రవాక్య మీదాటననుచు ♦ నింగితాశ్చయం బిట్టిదయేని
యాదటనినుఁగొల్చి నట్లనీవైన ♦ పాదుకాయుగళంబు భరతుండుకొలిచి
నెమ్మదినుండెడు నీపాదుకంబు ♦ లిమ్మన్నడల్లులు హితులునాశితులు
పౌరులుమంత్రులు బాంధవులప్పు♦డోరామయిట్టుసేయుటుచితమటంచు
బలుకంగవేవేగ భరతుండుహేమ ♦ విలసితపాదుకాద్వితయంబురాము
ముందరనిడిన సంపుల్లారుణార ♦ విందపల్లవగర్భ విభవశోభములు
యతివధూతికల శాపనోదములు♦శ్రుతిశిరోభవన విశ్రుతవినోదములు
తనదుపాదములు సంతతసనకాది ♦

మునివివాదములు రాములుమోపియొసఁగ
జోకొనియవిరెండు శిరమునఁదాల్చి♦కైకేయికొడుకుఁ రాఘవునకిట్లనియె
నీవేషమునసేను నృపవేషముడిగి ♦ తావకపాదుకా ద్వంద్వంబునందు
బదిలంబుగారాజ్య భారంబుమోపి ♦ పదునాల్గుపర్వముల్ పాలించువాడ
నామీదమీరయోధ్యకురాకయున్న ♦స్వామిపాదములాన వహ్నియేజొత్తు
ననిపల్కియన్నకు నతిభక్తిమొక్కి ♦ననుజునిదీవించి యక్కునజేర్చి
తల్లులనూరార్చి ధన్యలాహూని ♦ వల్లభులనమంత్రి వరులబాంధవుల
నెల్లవారలప్రియంబెరగవీడ్కొలుప♦నుల్లంబులోశోకముప్పొంగుచుండ
భరతుడప్పుడు రాముపాదుకంబులకు♦సరిప్రదక్షిణ నమస్కారములొసఁగి

పట్టంపుటేనుంగు పైనొప్పదెచ్చి ♦ పెట్టలోకములెల్ల బ్రీతిగీర్తింప
ఛత్రచామరములు సరిదాల్చిపొలిచి♦శత్రుఘ్నుడును దానుసద్భక్తిగొలిచి
చలఁగినల్దిక్కుల సేనలుగొలువ ♦ గులపవిత్రుడు చిత్రకూటంబుడిగ్గి
యిబ్బంగిధరతేరు డింపారనరిగి ♦ యబ్బురద్వాజుని యడుగులకెఱగి
యతనితోనట్టి వృత్తాంతంబుదెలిపి♦యతిడుతబనుప సైన్యంబులుదాను
నటపోయిగంగా మహానదిదాటి ♦ యటశృంగిబేరంబునందు నాగుహుని
పటుయశోధనునిసంభావించినిలిపి యటపోయిమరియయోధ్యాపురిజొచ్చి
తడయకనగరిలో తల్లులనుచి ♦ కడుమూలబలముల గాపుగాబెట్టి
మణిలేనిపెట్టియమాట్కినాకాశ ♦ మణిలేనిపగలింటిమాట్కిచూటికినీ
చతురపుణ్యుఁడు రామచంద్రుడులేని ♦

యతికృశ్యమగు నయోధ్యాపురిజూచి
యాయతశుధశీలు డందుండరోసి ♦ పోయినందిగ్రామ పురినివసించి
పనిపడిరఘురాము పాదుకాయుగళ♦ మునరాజ్యభారమిమ్ములనావహించి
శ్రీరామునకుబోలె సేవనేయుచును ♦ నారచీరలుజడల్ నవయుచుదాల్చి
యారాఘవుని పునరాగమనంబు ♦ గోరుచునతని కద్గుణములెన్నుచును
సరససజ్జనమంత్రి సమ్మతితోడ♦భరతుండుమహిమెల్ల పాలింపుచుండ [క
యిదియయోధ్యాకాండమెల్లలోకములవిదితమైబుధలోకవినుతమూగా
అనియాంధ్రభాష భాషాధీశవిభుడు♦వినుతకావ్యాగమ విమలమానసుడు
పాలితాచారుడ పారధీశరధి ♦ భూలోకనిధిగోన బుద్ధభూవిభుడు
తమతండ్రివిట్టల ధరణీశుపేర ♦ గమనియ్యగుణధైర్య కనకాద్రిపేర
బనిబూనియరిగండ భైరవుపేర♦ఘనుపేర మీసరగండనిపేర
నాచంద్రతారార్క మైయొప్పుమిగిలి♦భూచక్రమునతిపూజ్యమైవెలయు
నసమానలతిత శబ్దార్థసంగతుల ♦ రసికమైచెలువొందు రామాయణంబు
పరగనలుకా భావనల్నిండ ♦ కరమర్దినయోధ్య కాండంబుజెప్పె
నారూఢినాశ్లేషమై యాదికావ్య ♦ మైరసికానందమై యలనాఁడు
నివ్వసుమతినొప్పు నీపుణ్యచరిత ♦ మెవ్వరుచదివిన లెవ్వరువినిన
సామాదిబహుసేద చయధామరామ♦నామంత్రమణి నవ్యభోగములు
పరహితాచారముల్ ప్రభువిచారములు ♦

పరిపూర్ణశక్తులు ప్రకటరాజ్యములు
నిర్మలకీర్తులు నిత్యసౌఖ్యములు ♦ ధైర్యనిష్ఠలు దానాభిరతులు
ఆయురారోగ్యంబులైశ్వర్యములును♦బాయనిశుధమునుబాపఱీయంబు
వరపుత్రలబ్ధియు వైరినాశనము♦సరినొప్పుధనధాన్య చయసమృద్ధియును

యేవిఘ్నములులేక యింట్లలోనధిక ♦ లావణ్యమతులైన లలనలపొందు
కొడుకులతో నెపుడు గూడియుండుటయు ♦
నెడగాగనాపద లెల్ల బాయుటయు [టయు
సమ్మదంబునబంధు జనులగూడుటయు-నిమ్ములకమ్యంబు లెపుడుకూడు
సతతంబు దేవతా సంతర్పణంబు ♦ పితృగణతృప్తియు బెంపారుచుండు
నిదిమోక్షసాధనం బిదిపాపహరము ♦ ఇదిదివ్యమిదిభవ్య మిదిశ్రీకరంబు
వ్రాసినవారికి వరశుభోన్నతులు ♦ వాసవభోగాధి వాసులజేయు
నెందాకకులగిరు లెందాకతార ♦ లెందాకరవిచంద్రు లెందాకదిశలు
యెందాక వేదంబు లెందాకధరణి ♦ యందాకభువనంబు లేపుదీపించు
నందాక యీకథ యఖిరానంద ♦ సందోహదోహళా చారమైబరగు

అయోధ్యాకాండము - సంపూర్ణము

శ్రీ రస్తు

శ్రీ రంగనాథ రామాయణము

ఆరణ్యకాండ ప్రారంభము

—: * :—

శ్రీచిత్రకూటమా చిత్రకూటమున ♦ వాచంయమశ్రేణి వర్ణింపనండి
యంతరాముడు భరతాగమనంబు ♦ చింతించియచటవసింపరాదనుచు
నిచ్చటనేనున్న నెల్లబౌరులును ♦ ముచ్చటబడిదినంబును వత్తురనియు
దంతిరథాశ్వపదాతి వర్గముల ♦ నెంతయుగాసిల్లె నీవనంబనియు
ఖరదూషణాదిరాక్షసకోటిబాధ ♦ పరిహరింపుమటంచుబరమసంయములు
చెంతలజేరిసూచించి నారనియు ♦ జాతించిచనరునాడు చిత్రకూటాద్రి
మునులనీట్కాని యత్రిముని యాశ్రమమున ♦
కనురాగమునసేగ నమ్మహామాని
తనశిష్యులనుదాను తగనెదురేగి ♦ కొనిపోయిపలుతెఱంగులబూజజేసె
నమ్మునిపత్నియు ననసూయబీతి ♦ యమ్మహీతనయకు నాతిధ్వమొసగి
తెఱగొప్పగొన్ని పతివ్రతాగుణము ♦ లెఱిగించిరఘురాముసెడబాయలేక
తనబంధుజనుల నందఱి నెడబాసి ♦ వనములకాసీత వచ్చుటబొగడి

పిమ్మటననసూయ ప్రీతితోడాను ♦ నమ్మహీతనయకు నంగరాగములు
వాడనిపువ్వులు వకుసదోడ్తోడ♦కూడమాయనిమణుంగులు తానొసంగి
రమణినిన్నుస్వయంవరమున రాఘవుండు ♦

క్రమమొప్పగైకొన్న కథ జెప్పుమనిన
జిలిబిలిసిగ్గును చిరునవ్వుదొలుక ♦ బలికెజానకి తనపతినివీక్షించి
వివవమ్మమిథిలకు విభుడైనయట్టి ♦ జనకుతోక్కడెయాగశాలదున్నింప
కలిగితినేనది కారణంబునను ♦ కలితసీతానామకమున నొప్పితిని
అనపత్యుడౌట నయ్యవనిపాలకుడు♦దయమీరననన్ను మోదంబునబెనిచె
నంతయవ్వనవతి యగుననన్ను జూచి ♦ చింతించితనయింటి శివునిచాపంబు
యెక్కుబెట్టినవాని కెలమిబెండ్లాడెక్కి♦నిక్కన్యకామణి నిత్తునేనను చు
వరబుద్ధిమై స్వయంవరముచాటింప ♦ ధరణినాయకులెల్ల మిథిలకువచ్చి
శైలజారమణుని చాపమెత్తంగ ♦ చాలమోపెట్టంగ జాలకచనిరి
యంతరాఘవుడు విశ్వామిత్రుకొలిచి ♦ కొంతకాలంబునకును నటవచ్చి
కరియిక్షు కాండంబు ఖండించినట్లు ♦ హరువిల్లువిఱిచి చయ్యనవరియించె
ననితనపెండ్లి వృత్తాంతమంతయును ♦వినుపింపననసూయవిని ముదమందె
అప్పుడురవి పశ్చిమాంబుధిమునుగ ♦ దప్పకసాంధ్యకృత్యము లెల్లదీర్చి
శ్రీరాముడత్రి పూజింపసర్గోష్టి ♦ నారాత్రిగడపి సంధ్యాక్రియల్ దీర్చి

— * : శ్రీరాముడు దండకారణ్యమునకు బోవుట : * —

ముదమొప్ప నయ్యత్రిమునివీడుకొలుప ♦
కదలియమ్మరునాడు కమలాప్తకులుడు
సరళతాళతమాల సాలహింతాల ♦ కురువకాగరువటకుట జగణ్యంబు
చండాంశునిభవాని జనశరణ్యంబు ♦ గండశూకర్యక్ష గవయవేదండ
గండభేరుండాది ఖగమృగోద్రగ ♦ దండకారణ్యంబు పరియంగజొచ్చి
వేదనాదములచే విస్తారమహిమ ♦ వేదులచేత బవిత్రంబులైన
పర్ణశాలలచేత పవనాంబుజీర్ణ ♦ పర్ణాశులగుచు దపంబుగావించు
మునులచేమిగుల సమున్నతింనొప్ప ♦ జననుత తాపసాశ్రమములుపెక్కు
కనుగొంచువారలు గావించుపూజ ♦ లనుర క్తిగైకొంచుననుజుండుదాను
నరుగుచో నాదండ కారణ్యవీథి ♦ నురుపర్వతాకారు డుగ్రలోచనుడు
ఘనవక్త్రనాసుండు కఠినవిక్రముడు ♦
ఘనుడువిరాధుడ్ గడిందిరాక్షసుడు
అట్టహాసముచేసి యాకసంబొదువ ♦ బెట్టుగావనమెల్ల భేదిల్లవచ్చి
గరుడుండుబాలనాగము బల్మినొడిసి♦యిరవొప్పనద్దివి కెగయుచందమున

బటుశోలముఖచంచుబాహుడై సీత ♦ కుటిలకుంతలినెత్తుకొనిమింటికెగసి
జనకజదెసజూచి చాలచింతించు ♦ ఘనులశ్రీరామ లక్ష్మణులవీక్షించి
యోడిపీరులవలె నోడకవచ్చి ♦ యీరసంబునజొచ్చి యేనున్నయడవి
శరచాపహస్తులై చరియింపనెంత ♦ బిరుదులై భుజశక్తి బేరొక్కన్నెంత
తల్లిశత్రుహృదతండ్రిజయుండు ♦ తొల్లియాయుధముల ద్రుంగకయుండ
బ్రహ్మచేవరములు బడసినవాడ ♦ బ్రాహ్మణాశనుడ విరాధుడన్వాడ
నేనల్గిచూచిన నిండ్రాదిసురల ♦ నైనమ్రింగుదు నటమర్త్యులెంత
యీయింతినొప్పించి యీకాన విడిచి ♦

పోయిమీ మీప్రాణములు గాచికొనుడు
కాదేనినాచేతి ఘనశోలహతికి ♦ నాదటనరమిరండని పేర్చిపలుక
సౌమిత్రియప్పుడు జనకజభయము ♦ నామహారాజు నదటునుజూచి
యోరిరామునిదేవి నురుపుణ్యసాధ్వి ♦ ధారుణినందన దగదోరిసీకు
కొనపోవనెక్కడ గొనిపోయెదీక ♦ నినుబట్టివధియింతు నేడునాకడిమి
ననిబాణసంధాన మలుకమైజేసి ♦ ఘనబాణతతుల నడ్డముగాడనేయ
నరుదుగావాడట్ట హాసంబు జేసి ♦ కెరలుచుశోల మంకించి వ్రేయుటయు
ఘనఘనాఘనము సంగడిబాసిపిడుగు ♦ చనుదెంచుశరణి రాజాననీభుడు
నదిరెండుశరముల నలవునైత్రుంప ♦ బదరివాడటసీత బడవైచెనడమి
నారాజసుసిబాసి యాకాశవీధి ♦ ధారుణీసుతసీత తల్లడింపుచును
జలదంబునెడబాసి చనుదెంచుమెరుము ♦ చెలువునజనుదేరజెచ్చెరజూచి
గిరుడాస్త్రమునడించె గడగి రాఘవుడు ♦

వరబాణములుపెక్కు వాడేయుటయును
నవిలెక్కసేయక నట్టహాసంబు ♦ భువనభయంకరంబుగ బిట్టొనర్చి
కరములరామలక్ష్మణుల నిద్దరును ♦ కరమర్థిబట్టి రక్కసుడుక్కుమీరి
మాపున నిడిరయంబున త్రోచబట్టి ♦ పోవగాసీతయు వెనువెంటవచ్చి
నాపోవనటకొంత వడిపోయిపోయి ♦ ప్రాపితకోపులయి రామలక్ష్మణులు
మెరుగుతీగెలరీతి మెరయుఖడ్గంబు ♦

లొల్లలూడ్చివాని బాహులు రెండుదునుమ
గిరివజ్రనగూలు క్రియదిక్కులదుర ♦ నురువడినొరలు మనుర్వైపె గూలి [న్ద
యసువులువిడువనయ్యసురయుండుటయు ననమూనపదమున్మీహతులనంద
ముద్దగాజేసి సముద్ధతిజపి ♦ రద్దిరాయనిమును లాశ్చర్యపడగ
నతడుతగగంధర్వుడై రాముబొగిడి ♦ యతులవిమానంబు నందుండిపలికె
నేనుగంధర్వుడ నేనుతుంబురుడ ♦ భూనాథమునురంభ బొందినొల్వనకు

రానిగర్వమెరింగి రాక్షసాకృతిగ ♦ నేనుగుబేరుచే నిటుశాపమంది
నేఁడుమీభుజశక్తి నీశాపముక్తి ♦ పోడిగాఁగాంచితిఁ బోయెదనింక [చు
నిరవొప్పనాదేహమిటబూర్చిచనుడు♦శరభంగమౌనియాశ్రమమునకను
బోయె మ్రొక్కుచు వాఁడు పొలుపొంద వాని ♦

కాయంబు ధరఁ బూర్చి కడుభయంబందు
ధరణితనూభవఁ దగఁగౌగిలించి ♦ పరమసమ్మదమున భయమెల్లమాన్పి
తలకొన్నప్రేమతోఁ దమ్మునిఁజూచి ♦ యిలమీఁదఁగల్గు నెయిట్టిదుర్గములు
కావునవేగమీఁగహనంబుదాఁటి పోవలెనముభూపుత్త్రిదోడ్కొనుచు
ననియంతశరభంగుఁడనుమునిచంద్రు♦ గనుఁగొనుతలపునగాకుష్ణకులుడు

—*: శ్రీరాముఁడు శరభంగాశ్రమంబుఁ జేరుట :*— [వీధి

చనుచోటనుదయార్కసంకాశమగుచు ♦ నొనరనమ్మునియాశ్రమోపాంత
వాటితహయాకీర్ణమై సితచ్ఛత్ర ♦ పరివృతంబై దేవ భరితఁబు నగుచు
నకళంకమణిరోచు లందందబర్వ ♦ నొఁవిమానముగాంచె నుడువీధినంత
గనివిమానములోనికమనియ్యసీలు గనుఁగొనుతలపునగదియవచ్చుటయు
నదియదృశ్యంబయ్యె నంత రాఘవుడు ♦

ముదమంద శరభఁగమునిగాంచి మ్రొక్కి
మునిచేతదివ్యాస్త్రములుచాలఁబడసి యనురాగమునుబొందియతనికిట్లనియె
నేమునిన్నటజూచి సీతెచుచోట ♦ నోమునీశ్వరచంద్రయొకవిమానంబు
చదలెల్లవెలుగనిచ్చటనుండిపోయె నదియెందులకువచ్చెనదియెందుపోయె
నావిమానములోని యతడెవ్వడనిన ♦ భూవరునకు మునిపుంగవుడనియె
దేవేంద్రుడాతడు దేవేంద్రవంద్య ♦ దేవనాకడకును దివిఁజండిబ్రీతి
ననిమిషులునుదాను నర్థిదీపింప ♦ ననుబ్రహ్మలోకఁబునకు బిల్వఁబంపి
వచ్చినానోమహీ వరచంద్రనీవు ♦ విచ్చేయుడిచ్చ భావించినేనిపుడు
నెరసినకడిమిమై నిన్నుబూజించి ♦ మరిపోవువాడనై మదినిశ్చయించి
యంతకురానని యతనిబొమ్మటి ♦ చింతించివఁజియ శ్రీరామునిన్ను
కాఁకారఖన్ను నిక్కఁడజూడకలిగె♦నింతలోవిచ్చేసి తినకులాధీశ
ధరణీశనీప్రసాదంబుఁ దపము ♦ నరుదారనొకవిఘ్న మైనలేక
సలిపితినిష్ఠలు సఫలంబులయ్యె ♦ నెలకొనిశ్రీరామ నినుఁజూడఁగంటి
ననఘసుతీక్ష్ణ సంయమినింకనీవు ♦ కనుగొనియతని చెంగటనుండు మేను
బనివినియెదవింక బ్రహ్మలోకమున ♦ కనిచెప్పిరాము సమక్షంబునను
ననలశుఖంబున నమ్మునీశ్వరుడు ♦ తనమేనుమాత్ర పూతముజేసివేల్చి
యొడపకయింద్రాదు లెల్లనుగొలువ ♦ కడునొప్పబ్రహ్మలోకమునకుబోయె

నాయాశ్రమావాసులైన సంయములు ♦
వాయుభక్షకులను వైఖానసులును
వాలఖిల్యులు మానవంతులుపర్ణ ♦ శాలవిహీనులు స్థండిలశయులు
మననశీలురుదాత్తమానులీకాంతు♦లనశనవ్రతులుపంచాగ్నిమధ్యగులు
మొదలైనతాపసుల్ మూకలుగట్టి ♦ సదయాత్ముడగు రామచంద్రునిజేరి
పితృవాక్యపాలన ప్రియుడవుసత్య ♦ రతుడవునీవు నిర్మలయశోధాము
రామనీయంతటి రాజుగల్గియును♦యేము రాక్షసబాధ నిటకుందవగునె
వ్రతమురక్షించిన రాజుకుగల్గు ♦ నతనిపుణ్యములోన కాలవపాలు
యీతఱిదైత్యుల నెల్లఖండించి ♦ మాతపోవ్రతములు మైత్రినిండించు
సారిదినీశరణంబు జొచ్చితిమనిన ♦ శరణాగతత్రాణ సదయుడుగాన
నాయాశ్రమంబుల యందుండుమునుల ♦
కాయతమతిరాము డభయంబులిచ్చి
మీయనుగ్రహమున మేటిరక్కసుల♦దాయలఖండింతు దనుకకుడనుచు
వారినీడ్కొనిఘోర వననీమకరిగి ♦ యారూఢమతి సుతీక్ష్ణాశ్రమంబునకు
వచ్చియామునిచంద్రువలగొనిపేరు♦గృచ్చినదక్షిణైకొనిమ్రొక్కుటయును
వారలకెరుగావచ్చి సుతీక్ష్ణు ♦ డారాముదీవించి యర్థిబూజించి
యనఘాత్మ చిత్రకూటాద్రికినీవు ♦ మునివృత్తివల్కలంబులు గట్టివచ్చు
యునికి కూకర్మించియుల్లంబులందు♦గొనకొనిమీరాక గోరుచుండుదుము
నీవువిచ్చేసితి ననుజూడగంటి ♦ మీవిధంబులనింక నేముధన్యులము
ఆయతభుజశత్వులైన రాక్షసులు ♦ మాయాశ్రమములకు మత్తులైవచ్చి
హోమవేదులగాల్చియూపములుల్చి ♦ సోమపానముగోలిసురలపోదోలి
తపములుజెరచి పాదమ్ములువిరిచి ♦ జపమాలికలుద్రెంచి శాటికల్జించి
పలములుకుల్చి పుష్పములెల్లరాల్చి ♦ కొలకులుగలచి పెక్కులుగాసిచేసి
పెక్కండ్రమునులజపిరిదురాత్ములకులు ♦ దిక్కులేదీపాటు దీర్ఘనేత్రోవ
యేచినదనుజుల యేమిగోపించి ♦ చూచిననీరుగా చూడనోపుదుము
నెలకొనిమహిమీద నీయట్టిరాజు ♦ గలుగుటజేసి యెక్కడనల్లమేము
కావునదుష్టరాక్షసుల మర్థించి ♦ నీవుమాతపములు నిష్ఠపాలింపు
మనిరామునురాక్షసాధీశ్వరులు ♦ ననిలోనజంపెద ననియూరడించి
శరభంగుఆశ్రమస్థలమునమునుల ♦ కిరవొప్పనభయంబునిచ్చుటదెలిసి
రిక్కసులనుజంప ప్రతినలుబలికి♦యక్కడసుఖగోష్ఠినారాత్రినిలిచి[లువ
మఱునాడుపెక్కండ్రు మానులువచ్చి♦ మరియునుత్తమయాశ్రమములక్షబి
దినవాధకులుడుసుతీక్ష్ణునీట్లానుచు ♦ మునులపుణ్యాశ్రమంబులుజూడగోరి

చనుచోటరఘురాము జానకిజూచి ♦ యనఘురాజ్యమునీని యడవికివచ్చి
పము చితవృత్తిమై జడలునువల్క ♦ లములుధరించి మెలంగుచునుఱక
యసురులదెసమీకు నలుగనేమిటికి ♦ పొసగవీమాటలు బుద్ధిచింతింప
మునులతోరాక్షసముఖ్యులద్రుంతు ♦ ననియారడించినసంతనుండియును
కలగుచున్నదిమది కాకుత్థ్సతిలక ♦ వలవదీతెఱుగులు వర్జింపవయ్య
ప్రాణులజంప చాపమురాదెతొల్లి ♦ ప్రాణేశయొకముని బహుతపోనిష్ఠ
నుండుచోభటరూపయుక్తుడై వజ్రి ♦ యొండుఖడ్గముఁగొని యొద్దదాపుచును
ఇదెపోయివచ్చెదనేనని చనియె ♦ తదనంతరమున నాతడుఖడ్గమంది
యూరకుండకతీవ లొకట వృక్షముల ♦

సారెద్రుంపుచును హింసారతుండగుచు
జడమతియై తపశ్చర్యకుబాసి ♦ కడపటనతడు దుర్గతిగూలెగాన
తపమీడమరి రాజధర్మంబులేడ ♦ విపులాయుధములేడ విడువవేదేవ
యనవుడువినినవ్వి యధిపతిసీత ♦ గనుగొనిప్రమార్గంబు నీపలుకు [ను
క్తమార్గముగాదుసాధ్వినావలని ♦ మైత్రబల్కెదవునామతమెరింగియు
తరుణియుత్తమరాజధర్మైకవరులు ♦ శరచాపములుదాల్చిచరియించుచెల్ల
శరణాగతులగావ జర్చింపగాదె ♦ పరికింపవయ్యేల పరమధర్మములు
నమ్మహామునులతో నాడినప్రతిన ♦ యిమ్మొయిగావింతు నిదియెనిశ్చయము
విషతుల్యభాణములైన విషతుల్యనైన ♦ విడుతుదమ్మునినైన విడువనేర్బతిన
ననిననూరకయుండెయవనిజయపుడు ♦ వినిఁతమ్ముణుడుచాలవిస్మయంబంది
నటమీదనొక్కొకయాశ్రమంబునను ♦ బటుధర్మవిధిరామభద్రుండుబీతి
మాడిసినెలలు నిమ్మలనాల్గునెలలు ♦ పోడిగానిలుచుచు బుణ్యాశ్రమముల
ధీయుక్తిజూచుచు తెరువునయోజ ♦ నాయతంబైన మహాతటాకంబు
గనిగీతవాద్య మంగళనినాదములు ♦

దనరనయ్యుదక మధ్యమున మించుటయును
గడుజోద్యపడితటాకముచేరిదాని గడుధర్మరతుండుతానక్రమొక్కిపలికె
నిదియేమిమునినాథ యీతటాకంబు ♦

నుదకంబులోఘోష ముబ్బుచున్నదియు
గడుజిత్త్రమనుడు రాఘవుజూచిపలికె ♦ నడరెడువేడుక నాధర్మరతుడు
కదలకమనుమంద కర్ణియన్నోని ♦ యుదకమధ్యంబున మరునిమ్మనిలచి
యనసినమహిమ మనేకవర్ణములు ♦ తనియకయత్యుగ్ర తపమాచరింప
నాతపంబునకు నింద్రాదిదేవతలు ♦ భీతిల్లిమునిపతి పెంపెల్లగలగ
నమ్మునికడకేవు రప్సరస్త్రీల ♦ నిమ్మలబుత్తేర నేతెంచివార

లతనికి భార్యలై యంబుమధ్యమున ♦ నతడునిర్మించిన హైమసౌధముల
మునినాథుముందర ముదమొప్పనిలచి♦యనుర క్తివారిప్పుడాడుచున్నారు
నదిగానగొలనుపంచాప్సరంబయ్యెఁ దివారిబహువాద్యభృద్యశబ్దములు
యనవుకువినిరాము డతిభక్తితోడ ♦ ఘనపుణ్యుడగు మందకర్ణికిమ్రొక్కి
మరి ముమహాటవి కూర్గంబునందు ♦ నెఱుసినకడిమిమై నెరినేగునపుడు
మునులకుమ్రొక్కుచు మునులున్నపుణ్య♦వనులకుజొక్కుచు వనచకల్హార
సరసులుదేలుచు సత్కథాలాప ♦ సరసులనేలుచుఁ జల్లనిగాలి
రాకలబొగడుచు రణితరుల్లికల ♦ జోకలదెగడుచు శుకమయూరాది
ఖగములబట్టుచు గరివరాహాది ♦ మృగములగొట్టుచు మేఘాస్త్రమేసి
తపములునడుపుచు దముజూచువారి♦భవములునడపుచు పరువంపులతల
పువ్వులుజిమ్ముచు భూరలుతొమ్మెదల♦నవ్వలగదుముచు నభమంటదాకు
శైలంబులెక్కుచు జానకీయలయ ♦ మేలంబుదక్కుచు మృదురీతిగుహల
మెల్లనెదార్చుచు మెల్లకునెక్కు ♦ డల్లనేర్పుచు నచటిచంచతల
బీరముల్ మెచ్చుచు భేదింపరాని♦యీములజొచ్చుచు నివరశ్మిలేని
కోనలగానల గ్రుమ్మరుచట్లు ♦ జానకితాను లక్ష్మణుడుగొన్నేండ్లు
పుణ్యతీర్థంబులు పుణ్యవాహినులు ♦ పుణ్యతపోవన భూములగలయ
దిరుగుచు బదియేండ్లు దీనిపిదప ♦ మరలిసుతీక్ష్ణాశ్రమమునకు మరియు

— * : అగస్త్యుల గాంచుట * : —

వచ్చియమ్మునిచంద్రు పదగొన్నాళ్లు ♦ మచ్చికనుండి రామక్షితీశ్వరుఁ
డాకనాడుఘన నగస్త్యునిజూడగోరి ♦ యకళంకభక్తి సంయమికినిట్లనియె
నెందునగస్త్య మునీశ్వరుడుండు ♦ నందునెందొక్క తదాశ్రమభూమి
తెలుపవేయనిన సుతీక్ష్ణుండుగురుతు ♦ లలవడతన్మార్గ మంతయుదెలిపి
దీవించియనుపగాదిలి తమ్ముతోడ ♦ దేవితోదక్షిణదిక్కుకైనచి.
చనిచనినాల్గు యోజనములుదాటి ♦ వనములఘనశైల వాహినుల్ దెక్కు
గనుగొంచునరిగి యగస్త్యానుజన్మ ♦ వనభూశ్రమంబున కరిగిసంప్రీతి
నాయతీశ్వరచంద్రు నడుగులకెఱిగి ♦ యాయాశ్రమంబున నాత్మనిలిచి
మునితోడసుఖగోష్ఠి మొగిజేయుచుండి♦యినకులాధీశ్వరుం డిట్లనిపలికె
నయ్యగస్త్యమహామునీశ్వరుతొల్లి ♦ యియ్యెడవాహితాపినెబ్బంగిజంపె
ననినమున్నిచంద్రుడారామచంద్రు♦గనగొనియాపుణ్యకథజెప్పదొణగె
నురుతాపితాపి యునిల్వలుండు ♦ ధరణిపైనిరువుర ద్రండరాక్షసులు
గలరందువాతాపి ఘనమేషమూర్తి ♦

యిల్వలుండును నొక్కబ్రుమియునై నిలిచి

యిచ్చటపెనుత్రోవ కెదురేగిమిగుల ♦ దచ్చనతమయింటతద్దినంబనుచు
మునులనునియమించిముదమొప్పదెచ్చి ♦ యెనయంగమేషంబునేర్పడజంపి
ప్రీతికూరలుజేసి పెట్టిభుజింప ♦ వాతాపిరమ్మని వడిచేరజేర
తడయకయపుడువాతాపియమ్మునుల ♦ కడుపులుబ్రద్దిచ్చి యగ్గలికతోవెడల
యీవిధిమునుల నశేషులజంపి ♦ రావికృతాకారు లడరియందుండ
గొనకొనియొకనాడు కుంభసంభవుడు ♦ చనుదేరకపటభోజన మొప్పబెట్ట
వాతాపిబిల్వనిల్వలు చూచినగుచు ♦ వాతాపియెందుండి వచ్చుజీర్ణించె
ననియగస్త్యుడుబల్క నాయిల్వలుండు ♦

కనలిరక్కసుడయి కదియవచ్చుటయు
గలశసంభవుడుహుంకారమాత్రమున ♦ బలియునిల్వలుజూచిభస్మీకరించి
మునులకునెల్ల ప్రమోదంబు జేసె ♦ వినుమదియునుగాక వింధ్యంబణంచె
సరిగాగదక్షిణా శాస్థలినిలచె ♦ నరుదుగానంబుధి నాపోశనించె [జుడు
పెనుభాముగాగశపించెనానహుషు ♦ మునిమూలతుడేపుణ్యమూర్తికుంభ
మునివేషముననున్నముక్కంటిగాక ♦ యనివినిరఘురాము డానందమంది
మరునాడుమునిపతి మార్గంబుజూపు ♦ తెఱగొప్పపూజించి దీవింపవెడలి
చనిచనియొక్క యోజనము త్తరించి ♦ పనసదాడిమశమీ బదరికాశ్వత్థ
సాలప్రియాళుర సాలతమాల ♦ మాలూరఖర్జూర మందారతరుల
తరుల్రగిక్కిరిసిన తావిక్రొవ్విరుల ♦ విరులేనియలాని వెలయుతుమ్మెదల
మెదలునింపగునట్టి మేటిపూపొదల పొదలలోపగలేకపొదలుమృగములను
కలకంఠకలకు హూంకారనాదముల ♦ లసిల్లుబహుశాస్త్ర వేదనాదముల
జెలఁగుచున్నర సిద్ధగానముల ♦ కలిమిదీపించు నగస్త్యనాశ్రమము

—*: సుతీక్ష్ణాశ్రమంబునకు వచ్చుట :*—

గనగవవి దుగా గాంచి యందొక్క ♦ మునిచేతతమరాకమునికెరుగించి
చనిచొచ్చియమ్మునిచరణపద్మముల ♦ కనురాగమున మ్రొక్కనక్కునజేర్చి
దీవించివేవేలు తెఱగులభక్తి ♦ భావించిసతుష్టి పరులగావించి
యోరామసుధనామ యుత్పలశ్యామ ♦ క్రూరదానవభీమ గుణధామనీవు
మునులభాగ్యంబున మునివృత్తిమోచి ♦ వనమునదపసివైవర్తింపవచ్చి
అరుదార చిత్రకూటాద్రికేతెంచి ♦ వరమతినొక్క సంవత్సరంబుండి
శరభంగమౌని యాశ్రమముకేతెంచి ♦ శరణుజొచ్చినమునీశ్వరులనుగాచి
దనుజులజంపెద దలకకుడింక ♦ ననిప్రీతిమునులకు నభయంబులిచ్చి
కరుణించితని వినిగాకుత్థనికిలక ♦ పరమసంతోష సంపన్నుండనైతి
ననియర్థిబూజించి యతులదివ్యాస్త్ర ♦ ఘనశస్త్రకోదండ కవచాదులిచ్చి

నిచ్చినగైకొని యినకులాధీశు ♦ డచ్చటసుఖనోష్టి నారాత్రినిలచి
ఘటసంభవుడుభావికార్యమూహిం చి ♦ పటుతరవాక్యాడ్డపలికినిట్లనుచు
శ్రీరామగోదావరీ సరిత్పుణ్య ♦ వారిసీతలగంధ వాతకుమార
ఘటితనర్త నవనాంగణలతాతటికి ♦ జటికృతపూజ ధూర్జటికినాపంచ
వటికబొమ్మన రఘువరశుడచ్చటికి ♦ ఘటసూతిపీటాకని గదలిపోవుచును
నడుత్రోవనొకపక్షి నాథునిచెక్క ♦ లుడివోని కులగిరులో యనిచాల
గడగైత్యుడనుబుద్ధి గదసినీవెవ్వ ♦ డనుటయుమదమందియాపక్షిబలికె
గురుడాగ్రజాతు డుకస్యపతనయు ♦ డరుణసారథియైనయరుణుండు ఘనుడు
మాతండ్రిమరియు సంపాతిమాయన్న ♦

మాతండ్రిసఖుడ సుమాయేనురామ
యితరుండగాను మాహితకార్యపరుడ ♦ నతులసాహసుడజటాయువన్నాడ
సీవనంబును నసురేంద్రుసేవితము ♦ గావునవై దేహి గావుడేమరక
ననవుడుశ్రీరాము డట్లుగానతని ♦ మనమునయోచించి మైత్రిబూజించి
యటపంచవటికేగియందున్నమునుల ♦ పటుతపోధనుల సంభావించిమ్రొక్కి
కరమర్థివారు సత్కారముల్ సేయ ♦ ధరణీతనయజూచి తమ్మునిజూచి
పొలుపొందనెందును బుణ్యాశ్రమములు ♦

కలయబెక్కులు పొడగందుముకాక
యీగౌతమీగంగ యీసరోవరము ♦ లీగిరులీతరు లీయాశ్రమములు
యెందునుపొడగంటి మేయిటగ్రింద ♦ నిందుండుదము మనకింపొందుననుచు
నానందమునబొంది యందున్నమునుల ♦ యానతిగైకొని యాప్రొద్దెకదలి
శానులహ్మణుడును తగువర్ణశాల ♦ యూనినక్రమముతో నొప్పారగట్టి
తమ్ముడుదానును దానిబూజించి ♦ యమ్మహీసుతగూడియుండగ మెరగ
నాపర్ణశాలలో యందారునెలలు ♦ దీపించిపేర్మి వర్ధింపుచునుండె
అంతసీతారథరా క్రాంతదశది ♦ శాంతమైహేమంత మవనిబర్వుటయు
వేకువనొకనాడు వెలదియుదాను ♦ తేకవగౌతమి దీర్థమాడంగ
చనుచురాముడుమైత్రి సామిత్రిజూచి ♦ కనుగొంటివే సీత కాలంబు మహిమ
దిశలెల్లజలికి భీతిలివెలిపట్టు ♦ ముసుకుబెట్టివయట్లు ముంచెహేమంబు
హేమంతమనుమేఘు మెల్లడనిండి ♦ వామిగావసగండ్లు వర్షించెననగ
గురిసినపెనుమంచు కుంభినియెల్ల ♦ నెరసియెవ్వారె ఘనీభవించుచును
యుర్వీపైనామంచు యెక్కొక్కచోట ♦

తూర్వాంకురంబుల తుదలజూచితివె
పచ్చమన్నసలాక పొజుపై వేట్క ♦ గ్రుచ్చినముత్యాల క్రోవైయొప్పె

గాముసంమోహాన కాండంబులనగ ♦ హైమయుగ్వాయువు లలతిమైసోక
మెఱపునవరణకెడు విరహిణులవగ ♦ తెఱగొప్పదలు పూదీగెపీఁపు
మంచునజారు తామరలకన్నీరు ♦ ముంచినవిరహుల మోములగేరు
పొదిగొన్నయకరువుల్ పొట్టుగామిడగదలు తేటులపోగల్ గాచలికొన్న
కొలనుదేవతలకు కుంపట్లబోలె ♦ విలసిల్లుకెందమ్మి విరులుఁజాచితినె
యడవియేనుగులు నీరాసనీనదికి ♦ దుడిదుడివచ్చి తత్తోయంబుదోడరి
నడరిగిట్టనుచు దుండములువేవేగ ♦ ముడిచిపాఱెడివి తిమ్మడవిలోకింపు
ఇట్టికాలంబున నేనున్నయట్ల ♦ పట్టంబునామిది భక్తిమెమాని
నారచీరలుజడల్ నవతమైదాల్చి ♦ నారాకగోరుచు నమ్మహోభుతుడు
పరమపావనుడు సౌభ్రాతృభావనుడు ♦ వరపితృవాక్యమద్వాక్యతత్పరుడు
చిరకీర్తినిరతుడా శ్రితలాభరతుడు ♦ భరతుడుషఃకాల పరిచితినెట్లు
స్నానంబు నేయునోసరయూవులోన ♦ మానికైమెయెట్లొకోమహిపవ్వళించు
నాతండ్రిసత్యంబు నాపూనికియతని ♦ చేతనింతయు బ్రకాశించెలోకముల
నేతల్లిపనుపున నెల్ల సంయముల ♦ చేతదీవెనలు గాంచితినేడనేను
నట్టికైకకునొవ్వ నాడునోతెలియ ♦ దట్టేలకావించు ననఘాత్ముడతడు
పట్టంబుదొలగి తాపసినైతినేను ♦ బట్టంబుగలిగి తాపసియయ్యెనతడు
అన్నదమ్ములపాడి యాపుణ్యజూచి ♦ యెన్నవెవ్వరికైన నికనేర్పవలయు
నట్టియాభరతుని యనుగుతల్లులను ♦ చుట్టాలనెన్నడు జూతుమోమానసము
యనివారుదలపుచు ననివారితముగ ♦ దనివారనిమ్మ గాతమివారిగుంకి
యనునకునర్ఘ్యంబు లెత్తిగాయతి ♦ పనుపునజపియించిబ్రహ్మాయజ్ఞంబు
తమ్ముడుదానుసీతయు బర్ణశాల ♦ కిమ్మొయిజనుదెంచి హితగోష్ఠినుండె
నొకనాడులక్ష్మణుండుదయకాలమున ♦ నకళకచిత్తుడైయన్నకుమ్రొక్కి
కందమూల ఫలాదికములుదెచ్చుటకు ♦ నందందవనముల నరయుచునరిగ
యున్నతంబగుచున్న నొకగిరిగాంచి ♦ మిన్నకనచ్చోట మెలగుచున్నంత
మహిమెల్ల దేదీప్యమానమైవెలుగ ♦

సహిమాంశుకళల్పితంబగుఖడ్గమొకటి
భీషణజలదగంభీరఘోషములఘోషించుచునవచ్చి కోయనిపలికె
నందుకొమ్మిక దైత్యాధీశతనయ ♦ పొందుగా నీతపంబునకును మెచ్చి
భానుండుబనిచె నీపగిదిగనన్ను ♦ మానసకొనుమన్న మరివాడుపలికె
మెల్లనేతావచ్చి మెచ్చినాకీక ♦ యెల్లభోగలుచేసె నొల్లబోనిన్ను
నలఘుతపంబెల్ల నవనిపైగలసె ♦ వలసినకడకేగు వనజాప్తు హేతి
యనిపల్కితొల్లిటి యచ్చలసమాధి ♦ దనరంగనుండె నంతటలక్ష్మణుండు

— * : సౌమిత్రి ఖడ్గము గొనుట : * —

విపులాద్భుతంబంది వెసఁదానిఁజూచి ♦ యుపనతోడ్గరి యొడిసిచేపట్టి
నిపుణుఁడై పఱకించి నృపకుమారుండు♦తపసుల కెల్ల నాధారమైనట్టి [చట
ఫలవృక్షములుద్రుంపఁ బాడిగాదనుచుఁ♦గలయఁగ్రుమ్మరుచునగ్గలికమైన
భావించి భావించి బాగొప్పఁజూచి♦భావంబునందును బ్రమదంబుఁగొనుచు
నీఖడ్గమిందుండ నేమికారణము ♦ యీఖడ్గమిచ్చటి కేలవచ్చినదొ
యనియనిఖడ్గంబు నాదృతిఁజూచి ♦ పనిగొనిఁదానిఁ జేపట్టుచుమఱియు
విలసిల్లనొకగొప్ప వెనురుజొంపంబు♦మలసిఖండింపఁ దన్మధ్యభాగమునఁ
దెగియొకమూన మేదినిగూలుటయును♦నిగిడెసుమార్చ మునింగిసౌమిత్రి
యటఁగొంతసేపున కల్లనఁదెలిసి ♦ కటకటా సకలలోకములునిందింప
బ్రాహ్మణుఁజంపితిఁ బరికింపలేక ♦ బ్రహ్మహత్యాదోష భరితుండనైతి
నేనేలవచ్చితి నింతదవ్వునకు ♦ నేనేలయీఖడ్గ మిట్లుగైకొంటి
ననుపమధర్మాత్ముఁడగు రామచంద్రు♦ ననుఁజుండనగునాకు నధికపాపంబు
సమకూరె నీమునీశ్వరుఁడెవ్వఁడొక్కొ♦సమయఁజేసితినింక జానకీవిభుఁడు
వినిననున్ననేమని విడనాడునొక్కొ ♦ పెనుపేమమునులు శపింతురోపట్టి
చెప్పకుండఁగరాదు చెప్పకపోదు♦తప్పెకార్యముత్రోవ దైవమాయనుచు
నడలుచునల్లన నడుగులు వణఁక♦నుడివడిబ్రమయుచుఁజొప్పఁదప్పుచును
నడతెంచిదశరథునకు గురుథక్తుఁ ♦ బడనేసిచంపిన పాపంబువచ్చెఁ
దండ్రికివలెనె నందనునకువచ్చె ♦ నండ్రుభూపతులెల్లననితల్లడిలుచుఁ
దమయన్నఁజేరి గద్గదకంఠుఁడగుచు ♦

క్రమమేదివగచుచుఁ గడగ్రమొక్కుటయు
ననుజునినెత్తి యొయ్యనగారవించి ♦ కనుఁగవకన్నీరు క్రక్కుసఁదుడిచి
యనుకంపమదిఁబర్వనని యెరాఘవుఁడు♦ అనఘయేఁగలుగనీకడ నేమిటికి
ధర్మవర్తనుఁడవు దానశూరుఁడవు ♦ నిర్మలాత్మకుఁడవు నీతిమంతుఁడవు
దశరథత్మాపాల తనయమాన్యుఁడవు ♦ పశుపతివిక్రమ ప్రకటశౌర్యుఁడవు
అన్ననీముఖమేల యటుచిన్నవోయె♦ నున్నదియేర్పడ నొగిఁజెప్పుమనిన
జయశాలియైన లక్ష్మణుఁడిట్టునియె♦భయనివారణసీదు పంపునఁబోయి
వనమూలఫలములు వలయుననియును ♦

గొనియేను మెలఁగుచోఁ క్రూరఖడ్గంబు
నొక్కటిమింటిరా నొడిసిచేపట్టి ♦ వెక్కసంబునొక్కవెదురుజొంపంబు
నటికిటిదానను న్నతుఁడొక్కమూని ♦

యొఱలుచుధరఁగూలె నుగ్రుఁడోయనఁగ

నా నేరమికఁగుంది నరనాథచంద్ర ♦ రా నేరకుండియు రా నేరవలసె [డె
వనవుడురఘురాముఁడాశ్చర్యమంది యొరకార్యమునుదినూహించుచుం
నంతనక్కడిమునలఁదఱుఁగూడి ♦ యొతయున త్తెఱం గెఱిఁగింతమనుచు
జను దెంచి రఘురామచంద్రుదీవించి ♦ ఘనతరమృదువాక్య గరిమనిట్లనిరి
అఖిలేశవినుము నీయనుజన్ముఁడిప్పు ♦ డఖిలలోకద్రోహియైనరావణుసి
చెలియలికొడుకగు జృంభునినేడు ♦ తులువనునిర్జించె దోమంబులేదు [కు
మును లెల్లసంతనంబును గాందిరధిస ♦ అనవుడురఘురాముఁడనియెమానుల
నే వేల్పుగూర్చివాఁ డిట్టితపంబు ♦ గావించెఖడ్గ మెక్కడనుండివచ్చె
చీటికిమాటికిఁ జెడుదు రేబుధులు ♦ నాటికిహితుఁడుగా నజుఁడేలవాసె
నెంతకాలముచేసే నీయుగ్రతపము ♦ సంతుష్టుఁడయ్యెనే సరసిజాస్యుండు
అంతయునెఱిఁగింపు మనినవిభూమి ♦ కాంతునితో మునిగ్రామణులనిరి
తొల్లిదశాస్యుండు దోర్బలశక్తి ♦ నెల్లదిక్కు లు గెల్వనెచ్చోటమదిని
సొరిదిమ్మఁగలేక సోదరిమగని ♦ నురుపరాక్రమని విద్యుజ్జిహ్వుఁబిలిచి
మన్నించిలంకయేమఱకమీయనుచు ♦ సున్నితిగావించిచనియెనంతటను
ఏనుమాయలునేర్చి యేదశకంఠ ♦ రానిను లంకాపురంబుగైకొందు
ననుచువిద్యుజ్జిహ్వుఁ డపుడుపాతాళ ♦ మునకేగి రాక్షసముఖ్యులదండ
పాయకవారిచే బహుళంబులైన ♦ మాయలు నేర్చుచు మదవృత్తినుండి
అచ్చటరావణుం డఖిలదిక్పతుల ♦ విచ్చలవిడిగెల్చి వెసలంకఁజొచ్చి
ఘనతవిద్యుజ్జిహ్వు కథ లెల్లఁదెలిసి ♦ కనుఁగవలను నిప్పుకణములురాల
నాయాజ్ఞనుండక నలిరేగివీఁకు ♦ పోయుమాయలు నేర్వఁ బోలుఁగాకేమి
మాయలన్నియు నేఁడు మాయమైపోవఁ ♦

జేయుదుననుచున జేయుఁడైయరిగి
అస్మయనగరవాసాసురుల్ బెగడ ♦ విస్మయకోపుఁడై వెసహేతిఁబెఱికి
మఱుదినాచెలియలి మగఁడీతఁడనక ♦ తిరిమివిద్యుజ్జిహ్వ తలఁదెళ్ళనేసి
క్రమ్మఱువేగ లంకకునేగుదెంచి ♦ రమ్మనిచెలియ శూర్పణఖనూరార్చి
యనియె నీవిచ్చావిహారణివగుచు ♦ మనమునసీకు సమ్మతమైనపురుషుఁ
బొందుముపెఱుపక పూనిలోకముల ♦ యందుఁజరింపుమొమ్మనినవారెలల

—:* మునులు జంబునితపఃప్రభావంబు దెల్పుట *:—

గర్భిణియైయున్నకతనఁ బై నెలలు ♦ నిర్భరగతినుండి నెలతొక గాంచెఁ
జటులోగ్రబలుఁడైన జ బుకమారు ♦ నటవాఁడుపెద్దయై యాతల్లిచేత
దనజనకునిచావు తప్పక దెలియ ♦ వినతండ్రిపగదీర్ప వెరవుచింతించి
బ్రహ్మనుగూర్చితపంబు జేసినను ♦ బ్రహ్మవరంబీడు భవునిగోరినను

అతడుభక్తుడుగాన నటుగడాతనికి ♦ నతులితగతివిష్ణు నర్థింతునేని
చాలనాతడుమెచ్చిచను దెంచివరముపాలించుఁబుడునాపగదీరుఁబుడు
అరయ త్రిమూర్తులా హరిహరబ్రహ్మ ♦
లరవింద హితరూపమై యొండునండ్రు
కావునరవిగూర్చి కడునిష్ఠతపము ♦ గావించిమెప్పించి కడనరంగమున
దనుజనాయకుడైన దశకంఠుద్రుంతు♦ననియెంచితపముసేయగదొణగెనంత
వనరహోప్తుడుమెచ్చివరఖడ్గమొకటి ♦ పనిపెదానవునకు బగదీరుటకును
దానిగైకొనడయ్యె దశ్వాధుడగుట ♦ నానిమిత్తమున నీయమజునకబ్బె
నాహేతిఘటుగాకయసురచేబడిన ♦ సాహసంబునసేయుజగములన్నియును
దైవకృతంబున దైత్యుండుమడిసె ♦ నీవిచారంబేల యినవంశతిలక
కలనరావణుగెల్చె కార్తవీర్యుండు ♦ చలమొప్పనాతనిచంపె భార్గవుడు
నట్టిభార్గవరాము ననిలోనబట్టి ♦ కొట్టితిబీరంబు క్రొవ్వునుణగ
నట్టినీచేరావణాది రాక్షసులు ♦ గట్టిగాదురమున గడతేరగలరు
అనవుడురఘురాము డాశ్చర్యమంది♦వినతుడై మానుల వేట్కతోనిచె
నంతశూర్పణఖ నిత్యము దెచ్చినట్లు ♦ వింతగాన న్నంబు వివిధభక్ష్యములు
పొరగనించినబోన పుటికెచేబూని ♦ వెనవచ్చితునిసిన వెదురుజొంపంబు
నగుమఖండంబులై నీ బడియున్న ♦ కొడుకుగనుంగొని కుంభినీపాలి
కెలిసియాతనుకలుదృఢముగాగూర్చి♦పలవించిపలవించిపణతియిట్లనియె
నోకుమారకచంద్ర యుచితమేనన్ను ♦ గైకొనవదియేమి కన్నులెరచి
తగుమామయనక ప్రతాపలంకేంద్రు♦డగురావణనిజంప నాత్మగోరినను
నీకొనగూడునే నేరవైతకట ♦ యాకార్తవీర్యుచే నణగెనేనతడు
యనరణ్యుశాపాగ్ని నణగెనేయతడు ♦ వనజసంభవుశాప వహ్నిచేదెగెన
నలకూబరునిచేత నడగెనేయతడు ♦ అలనందికోపాన లార్చులబడెన
శాండిల్యమానిరోషంబున జెడెన ♦ యొండేలధననాథు డుండనేలంక
పగవలదన్న నాపల్కుగైకొనక ♦ తెగితిరావణుడేల దెగనునీచేత
ధర్మదేవత మాతల్లిమాటండ్రు ♦ నిర్మలాత్మకవిన నేరవైతకట
తపముపండె ననంగదగనీకుబుద్ధి ♦ గపటించెదైవంబు కతలేలనింక
ననియనిశోకించి యక్కుమారకుని ♦ గనుగొనియగ్ని సంస్కారంబుజేసి
యనతిదూరంబున నచలసమాధి ♦ దనరుచునున్న పెద్దలచేరబోయి
దోరికన్నులుమూసి యుడుగకనిష్ఠ ♦ ఘోరతపంబుగైకొని సేయురీతి
దలనుమోపెడుజడల్ ధరియించిబూది ♦ యలదిజన్నంబు న్మదంరుగూడి
తొలగకమీకపోతుల మెడల్ వితీచి ♦ పొలుపారనుడికించి పొట్టలనిండ

నెట్టననమలియెండిన కళాసము లు ♦ గట్టియేమియు నెరుంగనియట్ల నుండి
క్రొవ్వినాశిశువును గుమతులై పట్టి ♦ యెఁ:వ్వథిజంపితి రెరుగింపకున్న
దాపసాధములార తాపంబుదీర ♦ వేబట్టిక్రమి గుడు విడువకమిమ్ము
ననినయహాహా రావమడరడగ్గరిన ♦ మున లెల్లభీతిల్ల ముదితకిట్లనిరి
వినశూర్పణఖముని శేషుడొక్కరుడు ♦ చనుదెంచినీపుత్రు సమయంగజేసి
ఫలములుగొనియెల్ల పర్ణశాలకును ♦ బలియింపకేగి యచ్చటనున్నవాడు
ముక్కమో మేర్పడ మునికార్యమునకు ♦

దిక్కగల్గితిగాన తెఱవయ దరుగు
మనిచూపిచెప్పిన నాదుష్టబుద్ధి ♦ కనలుచు నపుడులత్కృణుఁడుచన్నట్టి
యడుగులచొప్పున నరుగనమ్మునలు ♦ పొడమినభీతిచే బులినాకివిడచె
దప్పకదీనికిఁ దగినట్టిబుద్ధి ♦ చెప్పిపంపుదురింక చెఁగిరాఘవులు
నాదటసకల దైత్యకులంబునకు ♦ నాదికారకుండియని ముదమంద
నత్తతిరిలేచి యసురేద్రుచెలియ ♦ లత్తుగనాసియు నుగ్రభావంబు
గురువిలోచనములు కోఱదాడలును ♦ పఱుపైనకడుపును బల్లవెండ్రుకలు
తెఱనోరుకరిమేనుదీర్ఘజిహ్వయును ♦ విరివైనరూపును విషమదృష్టియును
నరుదారిధంయించి యాడురూపమున ♦

గరముగ్రగుగవచ్చు గరళయోయనఁగ [గ
నొడిసిలోకము లెల్లనొగ్రిమింగజాలి ♦ పొడమినయొక్కమహాభూతమోయన
దటిలేచిదైత్యసంతతినాశకాల ♦ మెఱిఁగిభూస్థలిఁదోఁచుమృత్యువోయనగ
నడచుచువెస శూర్పణఖయనునాతి ♦ కడఁకతోరాముఁడగ్గరఁజేరఁబోయి

—*: శూర్పణఖ రాముని జూచి మోహించుట :*—

యిందీవరశ్యాము నినకోటితాము ♦ సౌతర్యజితకాము జగదభిరాము
రాముదై తెయువిరాము వీక్షించి ♦ కామభూతముసోకగనుఁగొనరాక
కామగుణమేచి తన్నులోకాభి ♦ రాముఁగాఁదలఁచి యారక్కసిక్రి
తనపెద్దమొగము నాతనిముద్దుమొగము ♦

తనమహోదరము నాతనితనూదరము
తనతప్పఁగన్ను లాతనిగొప్పకన్ను ♦ లెనయంచుఁదనకితఁడే తగునంచు
మొగచాటుతగా ముసిముసినగవు ♦ లిగురి పరఘురాము నీక్షించిపలికె
శరచాపములుపూని చరియింపనేల ♦ యరుదైనయడవుల నతివయునీవు
నీవేషమునకుఁ బేమికారణము ♦ నీవెవ్వఁడవుమతి నీకఁబోకేమి
యనవుసురఘురాముఁ డల్లననవ్వి ♦ గనుజకామినితోడఁ దగనిట్లనియె
రామాభిరామయో రామనాపేరు ♦ రాముఁడుదశరథ భూమిపాతండ్రి

యాపర్ణ శాలవాఁ డతఁడునాతమ్ముఁ ♦ డీపద్మలోచన యిల్లాలునాకు
నేనుదండ్రియుఁబంప నీయరణ్యములఁ♦బూనిచరింతుఁ దపోవృత్తినిపుడు
నీనెవ్వ తెవుమరి నీకఁబేరేమి ♦ నీవేలవచ్చితి నేఁముమాకడకు
నీవిలాసంబును నీవయోరూప ♦ లావణ్యమును నింతులకు నొదుఁగలదు
నావుఁనాశూర్పణఖ రాముఁజూచి ♦ వావిరిఁబల్కె దుర్వారయైనిలిచి
యావిశ్రవసుకొడుకఖిలకంటకుఁడు♦రావణుఁడు ప్రగవిక్రమయశోధనుఁడు
నాపటుసత్త్వనకనుఁగొఁజెల్లెలను ♦ నాపేరువినుశూర్పణఖయండ్రు తెలియ
నీరూపురేఖలన్నియు సరిచూచి ♦ కూరిమిసేకనాకును దగునంచు
కామించివచ్చితిఁ గడునొప్పురూపుఁ ♦ గామించినప్పుడె కైకొనవేర్కు
నొదైనఁజనవేర్కు నేవస్తువైనఁ♦బొందుగాఁదేనేర్కు భోగింపనేర్కు
నున్నదియేలనా యొప్పుభావించి ♦ నన్నుపాణిగ్రహణంబుగావింపు
మిదికులగుణహీన యదివికృతాంగి ♦ యదిఁకుమరితగఁనే యటుగాన
నీమెలఁతుకఁబట్టి యిప్పుడేమింగి ♦ రామునికోరిన రతిసల్పుదాన
ననవుడుతనుఁజేర నాసీతఁదిగిచి ♦ కొనిరాఘవుఁడుదానికోర్కికినవ్వి
కొంతహాస్యముఁజేయఁగోరియాదనుజ♦కాంతవికారంబుఁగనుఁగొనిపలికె
నేనింతిగలవాఁడ నిదినన్నునమ్మి ♦ పూనిన తోవనంబునకు నేతెంచె
దలిగిసీకొప్పింప దగదీతాఁగిఁ♦బకగొనిసవతితోఁ బడఁజాలవీవు
ఈనాతిలేకున్న నింతకుమిన్నె ♦ యేనినుఁగైకొందు నిప్పుడేమాయె
వాఁడెనాతమ్ముఁడు వరతపోధనుఁడు♦వాఁడునాకఁ జెను వరరూపధరుఁడు
తనకొక్కచక్కని తరలాయతాక్షి ♦ ననుకూలపతిని నిత్యముఁగోరుగాన
ననుఁబాఁదనాతఁడునేర్చునందరుగఁ♦ మనవుఁనుగాబోలుననిడాయఁబోయి
నెలకొనిలక్ష్మణనిన్నుఁగామించి ♦ కలయవచ్చితినిన్నుఁగైకొనుమనుడు
నారామునుద్యోగ మతఁడును తెలిసి♦ధీరుడైదానితోఁ దెఱఁగొప్పఁబలికె
మెఱతమాయన్నఁగామించితితోలుఁగ♦దలపునవటు గానదగదునిఁబొంద
సీతనిఁబోలదు చెలువంబునందు ♦ సీతరిదీటును సీమరిపెంబు
భూతినింకొకసారి పరికించెనేని ♦ సీనొల్లకనిన్నుఁ జెందురాఘవుఁడు
రామునన్నిధికినో రమణిపొమ్మనిన ♦ సౌమిత్రిమాటలు సత్యంబులనుచు
దామసితసరోత తలచకమరియు ♦ రామునికడకేగి రతికిఁబ్రార్థించె
వలపదాతనిపొందు వనితనీవనివ♦జలజాక్షిమరియు లక్ష్మణునిఁబ్రార్థించె
దమ్ముడన్ననునన్నతమ్మునిజూప♦ద్రిష్టితనకోర్కి తీదీపులాడ [రాస
మరిమన్మథునిసూత్ర మహిమచేదిరుగు ♦ తెఱఁబొమ్మయోయన దిరిగెఁబే
విరసవర్తనముల వెలదియిబ్భంగి ♦ నిరువురసన్నిధి కెడదాకితాకి

వేసరియన్యోన్యవినశవ ర్తనల ♦ గాసిల్లి యెంతయు గడునల్లిపలికె
నోరిమానవులార యొకపేదరాలి ♦ గారించు తెఱగున గారింపదగున
యేనుకోపించిన నింద్రాదిసురల ♦ నైన ననుబ్రిగుసు నటమర్థ్యలెంత
పొదివియీయింతితో భువనంబు లెల్ల ♦

జదిమిబ్రిగుదునని సంరంభమెసగ
నదిమృత్యువునుబోలి యట్టహాసంబు ♦ పొదలిడగ్గరవచ్చు పూనికెజూచి
జానకిదలకెడి సౌమిత్రియింక ♦ దీనిమేలము చాల దీనిశిక్షింపు
మనిరాఘవుడు బలక్–నాలక్ష్మణుండు ♦ వినిపర్ణశాలకు వెలపలనిలిచి
బడలిసీకింత కోపంబేరమ్మ ♦ కడముట్టసీకోర్కె– గావింతునిపుడె
అనిలక్ష్మణుడు బలక్–నాశూర్పణఖయు ♦ దనమదినుప్పొంగి డగ్గరజేర
ఘనవిషజ్వాలోరగము పుట్ట వెడల ♦ ననువునసారభాపి యదరులుచెదర
దనఖడ్గమంకించి దానవురాలి ♦ ఘననాసికము చెవుల్లరమునబట్టి
యేసీమసరస మోయిదియనతడు ♦ మాసీమసరస మోమగవరోయనుచు
చేయెడ్డివలచి వచ్చిన చెవుల్ముక్కు– ♦ పోయెనక్–సామెత పుడమిబుట్టించి
ముక్కు–నుచెవులును మొదలంటగోయ ♦

వెక్కు–చువేపారి వివశాత్మయగుచు
శృంగంబుబగిలిన జేరువుగొండ ♦ ధంగిరక్తము లొల్క–భయమందిపారి
చనిచతుర్దశ సహస్రనిశాచరేంద్ర ♦ జనకవిరాజిత స్థానంబునైన
ఖరునియాస్థానంబు కడకువచ్చుటయు ♦ ఖరుడునుదాని యాకారంబుజూచి
వెఱగందియిదియేమి వెలదినీరూపు ♦ వెఱవక నెవ్వడు వికృతంబుజేసె
నెవ్వడుశాలాహి నెరిగియిద్రోక్కి– ♦ నెవ్వడుమృత్యువు నిత్తరిజెనకె
వాని నెరింగింపు వానిరక్తములు ♦ వానిమాంసంబులు వడిసీకునిత్తు
ననిపేర్చిఖరుడు తన్నడిగినజూచి ♦ వినటకువేగైన వికృతస్వరమున
మునుకొన్న సిగ్గునమోమరవాంచి ♦ వినపింపదొరగెనవ్వెలది యేడ్చుచును
వివిధారణ్యమునందు విపులసాహసులు ♦

మునివేషధారులు మోహనాకృతులు
రామలక్ష్మణులను రాజనందనులు ♦ కామి చియేను డగ్గరుటయుజూచి
పటుశక్తినన్నంట బట్టినావేష ♦ మిటుజేసివిడిచిరి యేనుదుఃఖించి
నినుగానవచ్చితి నీవింకబోయి ♦ యెనసినకడకామై నిద్దరంపి
వారిమాంసంబులు వడినాకునిచ్చి ♦ వారకనాలోని వగలార్పుమనుడు

—*: ఖరుడు సేనల బ పుట :*—

నింతమాత్రమునకై యేనేలవారి ♦ పంతమందెంత నాపంపుగైకొమ్ము

అనిపదునలువుర నంతకోపముల ♦ ననలోగ్ర తేజుల నప్పుడుబిలిచి
యాశూర్పణఖపొట నేగియానరుల♦నాశంబునొందించి నాసహోదరికి
వారిశోణితము ప్రదావగ జేయుడనిన ♦ వారునుదార్వారవారివాహములు
కాలితోవచ్చిన కరణి భూజెంత ♦ తోలోలశూలకాంతులు మెరుపులట్ల
జనుదెంచి రామలక్ష్మణసూర్యచంద్రులకగప్పి గర్జితా లాపముల్జూప
దినకరకులుడంత దేదీప్యమాన ♦ ధనురాదిసాధనోద్దాముడై యెదిరి
వారునుతనమీవ వైచినయశని ♦ దారుణశూలముల్ ధారుణిగూల్చి
వారినందరిభూరి వజ్రానుకారి ♦ నారాచముల కంఠనాళముల్ జిదుమ
పరిపక్వఫ శిరో భాగములాసి ♦ నిరుపమాశుగహతి నిట్టరాళ్ళనగ
బుడమిపై గెడసి రప్పుడుసుప్పనాతి ♦ మడెమెత్తుపరుపున మరియునుపారి
ఖరునకులోక భీకరునకువారి ♦ మరణ బురఘురాము మహితరణంబు
నుగ్గడించుటయు నాహుతివెగ్గళముగ ♦ భగ్గుభగ్గునమండు పావకుడనగ
కోపించియపుడు మిక్కుటమైనకడిమి♦దీపించిదూషణ త్రిశిరులుమొదలు
వీరుపదిసాల్గు వేలరాక్షసులు ♦ ఘోరసత్వులుగొల్వ కొమరుదీపించి
తెరలినసురలతో దివితల్లడిల్ల ♦ బొరలినగిరులతో భువికెల్లగిల్ల
రణభేరివేయించి రత్నశైలాభ ♦ గణనియ్యశబళాశ్వ కలితవైదూర్య
మణికూబరసువర్ణ మయచక్రదళక ♦ రణజయప్రధ ధనుర్బాణాసిపూర్ణ
రణితకింకిణిమైన రథమెక్కి వెడలె ♦ రణబలోద్రుడై రఘురాము మీద
త్రిశిరుండు కంకపత్రశరుండువిలస♦దశనికల్పుడుదిక్కుఁదరనార్చుచును
వాసవవారణోజ్వల భాసమైన ♦ భాసురరాసభ ప్రకరసంధిత
హాటకస్థగిత శతాంగంబునెక్కి ♦ మేటికయ్యమునకు మేనుబ్బివెడలె
బర్హిణవర్ణని బర్హణపవన ♦ గర్హణ చణకాంతి ఘనవేగతురగ
సందోహసంభృతస్యందనోత్తమము♦ముందుగాదోలించిముదము గీలించి
సేనాముఖంబున చెగిదూషణును♦నానాముఖంబుల నలు వొప్పడించె
ప్రేమతోమరి పృథుగ్రీవుండుసైన్య♦గామియునవ్వి హగముడునుమేఘు
మాలియునగు మహామాలియుమరియు♦న లోకభీకరుం డగుమహాసర్ప
ముఖుడునుకాల కాస్యకుడదుర్జయుడు ♦

మఖశాత్రవుండును మఖీపురుషుండు
కారుణ్యదూరుడా కరవీరనేతు ♦ డారుధిరాశనుం డనలొప్పువాడు
ద్వాదశదైత్య లత్తరిఖరుగొలిచి ♦ ద్వాదశాదిత్య ప్రతాపులై చనరి
త్రిశిరుండుమరి ప్రమాథ్యరణోద్రగ♦యశమునజేర్చు మహోకపాలుండు
స్థూలాక్షుడును రణోద్యోగులై సేన ♦ నాలుగుముఖముల నడచిరోమరక

భీషణకరిఘటా బృంహితతురగ ♦ హేషారధస్వనా నేకపదాతి
ఘటుతరహుంకార పటహధ్వంకార ♦ పటుకేతుపటపట స్ఫారనాదముల
గృంగెభూతముల దిక్కు-లుప్రక్క-లయ్యె

పొ గెబయోధులు భూతమ్ములవణకె

బలముల కెంధూళి భానుమండలములు♦కలదులేదనగప్పె గగనంబునిండ
ఖరుని కేతనముపై గ్రద్దలుప్రాలె ♦తురగముల్ మ్రగ్గె నెత్తురువానగురిసె
నక్క-లువాపోయె నభము భేదించె ♦ జుక్క-లుడుల్లె పక్షులుచుట్టునరచె
మరియునుత్పాతము ల్మహినాకసమున♦ తరుచుగాదోప నింతయు భీతిలేక
ఖరుడీతెరంగున గడకతోనడచి ♦ యరుదైనయా దండకాటవిజొచ్చి
ననుపమాకృతిరాము డక్క-లకలము ♦ వినిపర్ణశాలకు వెలుపలనిలిచి
యవనిపై దివముపై నవళికునములు ♦వివిధము ల్గనుగొంచువెసవమ్మునిలచి
సౌమిత్రిసమర సూచకనిమిత్తము లు♦భూమిపై బెక్కు-లుపుట్టుచున్నవియు
రట్టడిముక్కడి రక్క-సిమరియు ♦ దిట్టయైబలముల దెచ్చెగావలయు
నదెసై న్యఘోషబులట్లకానోపు ♦ నదెమహాబలధూళియఖలంబుగప్పె
నవమైనరణమబ్బె నాకటుగాన ♦ నవహితమతిబూని యాలస్యముడిగి
జనకజనిక్కడ జనదుంపనింక ♦ గొనిపోయియగ్గిరి గుహానుండుమనిన
ననవంశవల్లభ యేనెట్లుబోదు ♦ ననుడించియటుగాన నీవుసీతయును
బర్వతగుహాజేరి పరికింపు మేను ♦ దూర్వారదనుజుల ద్రుంతుమీకృపను
అనవిని వీరితో నాలంబుసేయ ♦ నెనసెవేడుకనాకు నీవుడవలదు
జనకజతలకెడుఁ జనుమన్నసీత ♦ గొనిపోయిపర్వత గుహజొచ్చియుండె
అంతరాముడు ప్రళయాంతకుపగుది ♦ యెంతయుగోపించి యేపుదీపించి
యమితమునిత్రాణమగుకృపాణంబు♦క్రమమొప్పగావజ్రకవచంబుబూని
కరశరాసనములు చతురుడై కాల్చి♦యురుతరతూణీర యుగళంబుబిగిచి
కొండపొల్లుగవచ్చు కుండలీకుండ ♦ లుండవిల్లు పెల్లుగనెక్కి బెట్టి
యగణితధ్వనుల మిన్నంతయుపగుఁ♦తగిలిచాపముగుణధ్వనిజేయుచుండె
నింద్రుండు మొదలుగా నెల్ల దేవతలు ♦

సాంద్రరత్నవిమాన సహితులైయపుడు

చదలెల్లనిండి యె చగరాముడొకడు ♦ పదునాల్గువేలనప్రతిమవిక్రముల
ఖరదూషణాది రాక్షసులనేరీతి ♦ బొరిగొనునోచోద్య ముగజూతమనుచు
గనుగొనుచుండిరి కపటదానవుల♦ఘనుడు రాముడుద్రుంచుగాకంచుసారె
దేవర్షిగణములు దివినుండిరాము ♦ దీవించుచుండిరి దివిరిపల్మారు
పదివేలకోటుల భానులేజములు ♦ పొదిగొనులోకము ల్వాదివినయట్లు

రాముని తేజ మరణ్యభూజములు ♦ భూమి యునభమునబలు గప్పటయును
జడమతులై సర్వంసంభ్రమంబడిగి ♦ మిడుకుచుకన్నులమిరుమిట్లుగొనగ
కడునంధులైన రాక్షసులనుజూచి ♦ కడకతోబల్కినా ఖరుషదూషణుని
ఇది యేమిదూషణ యీసేననడవ ♦ బెదిరెనోపరసేన యేరడ్డపడినొ
యనినదూషణుడేగి యటజూచివచ్చి ♦ దనుజేశరాము నుద్ధండతేజంబు

—*: ఖరునిసేనలు రాము నెదుర్కొనుట :*—

కలయబర్వుటయును గతిదప్పెననుడు ♦
నలుకమైఖరుడు సైన్యములదిట్టుచును
నరదమత్యుగ్రత నటకోలుకొనుచు ♦ నరుగుచోరాక్షసు లందఱు గూడి
భుజబలాటోప విస్ఫురితప్రతాప ♦ గజరథభటవాజి కలితులైయకట
మండుకార్చిచ్చుపై మలయుచుమిడుత
తండంబులొక్కట దార్కొన్నకరణి
కడునుగవేగులై కాకుత్థ్సరాము ♦ వడిచుట్టుముట్టి దుర్వారులైకదిసి
శరచాపపట్ట సశక్తిశూల ♦ కరవాలకుంత ముద్గరభిండివాల
పరశుతోమరగదా ప్రాసఖడ్గము లు ♦ గురిసియార్చిరి లేవకోటిభీతిల్ల
నప్పుడురఘురాము డబుదప జ్ఞి ♦ గప్పినచండాంశు గతిగానబడక
కొంతసేపునకు రక్షోగణము క్ష ♦ యంతాదిబహుశస్త్రకటిలాస్త్రతతులు
నన్నియుమాయి చె నైంద్రజాలమున ♦ కెన్ననదనుసుర క్షేణికీర్తింప
మఱియుదొడ్డొనై త్య మండలిగురియు ♦
దరుచుగానస్త్ర శస్త్రముల ద్రుంపుచును
ముందటనిరుపార్శ్వములపిసుందటను ♦ సందడించినదైత్యసైన్యంబుమీద
కరలాఘవముమీర గదదొనలోన ♦ శరములన్నియు నొక్కసారెసంధించి
పదియానునూరును వేయుపది వేలు ♦ పదిలమొపదికోట్లుపదినూరుకోట్లు
మండితపరివేష మధ్యాదినార్క ♦ మండలపరివేష మహితానుకారి
కుండలీకృతచండ కోదండవ డ ♦ భండనాత్యుత్సాహ బాహుడై ప్రేయ
దునియగంభీరవేదులునుజోదులును దునుకలైపడవీరులునుతాతులును
ద్రుంగెడుబహు పదాపులునుహేతులును ♦
ముంగలపడుశరంబులు శిరంబులును [వర్మములు
మొగ్గెడు మోధాంగములు రథాంగములు ♦ మగ్గెడుగుణ ధర్మములు
తూలెడురథికజాతులునుసూతులును కూలెడివెలిగొడుగులునుబడగలును
నలియైనమాంస ఖండములుమొండెములు ♦
గలిగిరోకై క భీకరమయ్యెరణము

నంత భానునిదీ ప్తి కందకారంబు ♦ పంతమంతయు బటాపంచలైనట్లు
అతులవిక్రమధాముడగురామునకను♦హత శేషమగుసైన్యమంతయు విరిగి
ఖరునకిశిరణన్న ఖరుడునువారి ♦ పురికొల్పిదూషణు బోరికైపనుప
వాడును హత శేష వాహినుల్ దాను ♦ వేడిమిసూపుచు వేవేగబొదివి
శాలసాలశిలా వితాననానాస్త్ర ♦ జాలవర్షము రామచంద్రుపైగురిసె
ఖరిసినతనమేన గ్రొన్నెత్తు రొలుక ♦ నరుణారవిందాక్షుడై రాముడలుక
గాంధర్వశరము రాక్షసులపైనేయు ♦ సైంధవసింధురస్యందనసుభట
వీరులకమ్మహా విశిఖరాజంబు ♦ తేరిచూడగరాక దేదీప్యమాన
ధారాకరాళమై దనుజవర్గముల ♦ గారించినొంచి చీకాకుగావించి
ద్రుండించిఖండించి తలలు త్తరించి ♦ చె డాడుచోరణ శ్రీతియెల్లనిండి
యెందుజూచిన తురంగేభఖడ్గులు ♦

యెందుజూచినగిరిగి కెకయుమొండెములు

నెందుజూచినబ్రేవు సెఱిచియుమెరయ ♦ నెందుజూచి నెత్తుగోర్గునైయుండె
శాకినిభూత పిచాచభేతాళ ♦ ఢాకినులంత తండంబులైయపుడు [ముగ
స్నేనుంగుతలకాయ లెసగగుండలుగ ♦ బూనియుదలి మర్త్యములుదండుల
దండిరామునిరణ ధర్మసత్రమున ♦ వండినారిదెరండు పరుసభుజంప
ననివేట్కపైకొన్న యధికారముద్ర ♦ గొనిరొదగాకుండ గూర్చుడబెట్టి
రక్తచందనమును రక్తాక్షతములు ♦ రక్తసంకల్ప పూరంబునుదాల్చి
శిరవహ్నిపక్వమాంసంపుటన్నములు పొరలినమెరయుపప్పునుకొవ్వులందు
వరదలైయాజ్య ప్రవాహముల్కండ ♦ లెరిగికాజిము లనేకశాఖముల
పాలపేపులు శాపపాశముల్ మేలి ♦ వాలుగుండెలు పిండివంటలుమరియు
నెత్తురుతియ్యని నీరుగాదలచి ♦ యత్తరివిప్ర యోగ్యాహారమగుచు
నానందపృప్తులై యధికసమ్మతము ♦ చేసూనిసభగూడి శ్రీరామచంద్ర
''ధీవిజయోఽస్తు''ని దీవించికొన్ని ♦ యావలగొన్ని ''తథాఽస్తు''నిపలుక
నింతలోమరికొన్ని యేనుంగుజీవ ♦ దంతముల్చేతను దాళముల్ బూని
పెలుసుపెమ్మాలు సంకుపూసలపేర్లు ♦ కళుకుకామాతులుగా ధరియించి

—*: శ్రీరామునితో ఖరదూషణులు పోరుట :*—

కరభుంటికాతాళ గతులకుబ్బుచును ♦ పరిజేరికాపు లత్తరిజూపొకొన్ని
అంతదూషణుడు మత్తారిభీషణుడు ♦ పంతనొందుచు దనవద్ది యోధులను
విజయసీలురనైదువేల బంపుటయు ♦ త్రిదగములల్లనక నెదిర్చి వారపుడు
చాపవిద్యాప్రౌఢి సకలంబుజూప ♦ జూపులగోపంబు చూపుచునృపుడు
నొకొక్కశరమున నొకొక్కదనుజు ♦ నొకొక్కరుంచివిచారించివిభుడు

కొందఱునందంద గుదులుగాగ్రుచ్చి ♦ యందఱి దెగటార్చి యార్చినజూచి
దూషణుండప్పు డత్యుగ్రతబరుష ♦ భాషణుండై రాముపై దేరబఱవి
దశదిగంతంబులు దట్టంబుగాగ ♦ వశనికాలాహి తుల్యంబులైయొప్ప
నమ్ములునిగుడింప నిద్రించినాల్గు ♦ నమ్ములరథమును హయములద్రుంచి
వెరవొప్పనొకకోల విల్లుద్రుంచుటయును ♦

దుఱుమునవిరథుడై దూషణుండలుక
దారుణపాణివి దారణవిజయ ♦ కారణాంతకగదా కల్పమైయొప్ప [ము
పరిఘుంబుద్రిప్పుచుబర తేరరాము ♦ డురశరద్వయమునమురుబాహుయుగ
నరుముగాదెగనేసి యాయ్యభాణమున ♦

నురమేయటయు దైత్యుడొరలుచుగూలె
దంతమల్విరిగిన దారుణభద్ర ♦ దంతావళేంద్రంబు ధరగూలినట్లు
కూలినజూచి మొగ్గుదుడనాథు ♦ లాలోభమాధి మహోకపాలుండు
స్థూలాక్షుడును బరశువ్రతిశూలంబు ♦ కేలబట్టిరము లంకించివైచుటయు
వారిశస్త్రంబులు వారిమస్తకము ♦ శ్రీరాముడొక్కడె చండిచండాడె
నప్పుడిఖరుడు సేనాధినాయకుల ♦ ముప్పరిగొను రోషమునబొగిలొల్పి
వారిపన్నిద్దర వార్యశౌర్యమున ♦ వీరరాఘవుదాకి వేర్వేరబోర
కులిశధారాకోర ఘోరబాణములగలిమిజూపుచుసైన్యగామునుక్కణచి
కాలకార్ముకుద్రుంచి కరవీరనేత్రు ♦ దూలించిసర్పాస్త్రుతుల్లడంగించి
యూవిహంగమునొంచి యజ్ఞశత్రవుని ♦ చేవయడంచి శిక్షించిదర్జయని
కేలిమహామాలి గెడపియామేఘు ♦ మాలినివధియించి వర్ధించిపరుషు
బృధుకఠుకఠంబు పృథివిపైగూల్చి ♦ రుధిరాశనునిజంపి రోషంబుమిగుల
దిక్కోడిఖరుడును ద్రిశిరుండుదక్క ♦ తక్కినవారినందఱినేలగూల్చె
యిలీల రాముచే నెల్లసైన్యములు ♦ గాలిచేగూలిన కారాకులనగ
గూలి కోపంబు గొనికాలత్రిశిరు ♦ డాలోనరాముపై నరదంబుబరపి
సిహ్మనాదముజేసి సిధుోత్తమము ♦ సిహ్మంబునెదిరిన చెలువునెదిరి
గ్రహణనాదమెసగ రథ్యోపరుడకట ♦ గణనాపరంపర లడవనందంద
నతులబాణములేయ నలిగిరాఘవుడ ♦ ప్రతిబాణతతులచే బలువిడిద్రుంచె
నాదునుమరిపేసు వాడివాడిమిని ♦ మూడుబాణముల రామునిఫాలమేసె
నావాడిబాణంబు లలికంబుదాక ♦ నవ్వుచుగినకమై నళినాప్తకులుడు
త్రిశిరుని నేసినద్రిశిరములుక్కుసుకు ♦ దశదాల్చెనికజతుర్దశభువనములు
దూరిననినుబట్టి తునుమాడుటి ♦ దారుణతర చతుర్దశసాయకములు [లు
నేనేయ వాడసహింపుమీ యనుచు ♦ దానేసెబదునాల్గుదారుణాస్త్రము

అవిలోమ్మొగొనిగాడి యవ్వలవెడల ♦ నవనీస్థలముగాడె నంతరాఘవుడు
అరదంబుమతీనాలుగమ్ములవిజీచి ♦ యురువడిపదియింటనురమీయుటయును
సురవైరిలో పించిశూలంబువైవ ♦ నరనాథుడద్రుంచెనాలుగస్త్రములలె
ద్రుంచిమూఁడమ్ములదుదమూడుతలల ♦ ద్రుంచినత్రిశిరుఁడుదురమునఁగూ
మాఁడుమొమ్మలతోడ మొదలంటద్రవ్వి ♦ పోడిమిచెడికూలుభూజంబుపోలె
త్రిశిరుండుగూలఁగ దృష్టించిఖరుఁడు ♦ దశరథరాముచేతకుఁజోద్యమంది
మతిచాలగోపించిమహీయరథము ♦ జతీమియాగ్రాస్త్రసంతతులేయుజూచి
శరలాఘవమెచ్చిజానకీవిభుఁ ♦ డఖగనిపైబతిసాయకములువేయుటయు
ఖరునిబాణములురాఘవునిబాణములుధరణీతలమునియుత్తలమునుబొడివె
నప్పుడర్కునిదీప్తులన్నియమాసె ♦ గప్పెనుబిడాంధకారంబుదిశల [చు
ఖరునిరాఘవుడు రాఘవునినాకరుఁడు ♦ సరకుగాఁగొనిరాజిజయకాములగు
గాసరయుగళంబు కలభద్వయంబు ♦ కేసరియుగళంబు కెరలియొఁడొండ
బోరెడుగతిఁదోప భుజబలాటోప ♦ భూరిప్రతాపులై పోరాడుచోట
ఖరుఁడప్పుడలిగి రాఘవుచేతివిల్లు ♦ నరిద్రుంగువెసనర్ధ చంద్రబాణమున
ద్రుంచిజోదునుద్రుంచ దోడ్తోడమతీయు ♦

ముంచెరామునిదేహమున నంపవెల్లి
నాయంపతండంబు నాతఁడుఁరక్ష ♦ సేయకతను సురక్షేణికీర్తింప
నుష్ణాంశుకులుఁ డగస్త్యునిచేతఁగొన్న ♦ వైష్ణవచాపంబు వడినెక్కుపెట్టి
శింజినిమ్రోయించి శరసాయకములు ♦ ధంజించెరాక్షసప్రవరుకేతనము
మతివాడురామునర్మములిచ్చిపార ♦ కతుకుటమ్ములునాల్గుద్రించియేయ
రక్తసిక్తాంగుడై రాఘవుడంత ♦ నక్తంచరునినొంచె నారాచనికరి
బటుబాణమొకట చాపమ్రుంచివైచె ♦

యటనాలుగిటవాని హయములజంపి
సారథిబడనేసి సాయకవహ్ని ♦ కారణంబపుడు పూర్ణాహుతిజేసె
విలఁగోలుపడి యిట్లువిరథుడై ఖరుడు ♦ ప్రళయకాలాంతక ప్రతిముడై కేల
జలమున గదగొంచు జనుదెంచుటయును ♦

జలియించెగిరులతో జగతియంతయును
నప్పుడురఘురాము డాదుష్టదైత్యు ♦ దప్పకకనుగొని దర్పించిపలికె
నోరిరాక్షస వినగోరినాచేత ♦ శూరతనీకెల చొప్పడునింక
నీబలంబులుజచ్చె నీవారు తెగిరి ♦ నీబాణసంపద నిర్మూలమయ్యె
నటుదుగానీదండ కాటవిదొల్లి ♦ పెటిగిసన్మునుల జంపిన పాపఫలము
కుడువగాలమువచ్చె గుమతుగాకింక ♦ నడరిఖండింతు ఘోరాజిలోనిన్ను

నవవుసుఖరుడప్పు డారాముజూచి ♦ కనలు చుబలికె దోర్గర్వంబు మెఱసి
యేలరాఘవనీకు నింతగర్వింప ♦ నాలంబులోగొందరల్పులజంపి
కేలయుచునినునీవె కీర్తించిరొనము ♦

కులజుండుతనుదానె కొనియాడకొనునె
ఇదెగదాధరుడన్న యేతించినాడ ♦ కదిసిపోరాడు నాకడిమియుజూడు
దేవతలకున్నైన తీరదుగెలువ ♦ నీవునామందర నిలువశోకుడవె
యొండొండగడగనీయొ ళిమాసములు ♦ చెండాడినేడునాచెలియకిలిత్తు
ననిమహాగదద్రిప్పి యడరివైచుటయు ♦ నదిలునివేగంబు నర్కతేజంబు
ననలునివేడిమి యళనిబెట్టిదము ♦ ఘనగదారూపమై కదసినయట్లు
చనుదేరనుద్దండ చండకాండముల ♦ గనలకారాముడా గదద్రుంగనేశె

— *: ఖరుడు శ్రీరాముల నెదుర్చుట :* —

మోరి నీగర్వోక్తులబ్బునుమదము ♦ దీరెనె బింకముల్ దీరెన యనుడు
గద్దింపుచనువాడు కడుఁడితోడ ♦ నద్దనుజుండు మహాకోపమునను
గ్రక్కునవృష్ఠిమొక్కటి పెల్లగించి ♦ చిక్కినభుజశక్తి జిరజిరద్రిప్పి
చావుమటంచును జర్యనైవై ♦ నావృష్ఠమునద్రుంచి యపుడురాఘవుడు
ఖరునిపైఖరకర కరసహస్రాభ ♦ శరసహస్రములేసి చాలనొప్పింప
నొచ్చియువాడు తనూరక్తధార ♦ పిచ్చిలతెచ్చు కోల్బీరంబుమీర
నెదురుగాజనుదేర నీక్షించిరాము ♦ డదయుడై భువనంబులన్నియుఁగన
నురువడినైంద్రాస్త్ర మొకటి సంధించి ♦

యురమేయుటయు దైత్యుడుబ్బెల్లబొలిసి
పిడుగడచినకొండ పృథివిపైగూలు ♦ వడువునఖరుడంత వసుధపైగూలె
ననిముహూర్తము ముహూర్తార్ధంబులోన ♦

దనునెదిర్చిన చతుర్దశ సహస్రముల
ఖరదూషణాది రాక్షసులనీతి ♦ బారిగొనుటయు రాముబొగడిసురలు
మునులుదీవించిరి మొగిబుష్పవృష్టి ♦ యనిమిషుల్లరియించి రారాముమీద
ఘనశైలగుహనుండి కడకతోనంత ♦ జనకజగొనివచ్చి సౌమిత్రిమొక్కి
యభినుతులొనరించి యప్పుడారామ ♦ విభునిచేశోభిల్లి విల్లందుకొనియె
నూనినసంతోషముల్లంబునిండ ♦ జానకీపతిపర్ణశాలకేతెంచి
గలహించితెగినరాక్షసులభూమిజకు ♦ దెలియజెప్పుచునోది పుచునుండె
అప్పుడాకంపను డఖలకంపనుడు ♦ విపులార్తిలంక వేగంబెపోయి
యారావణునిగాంచి యసురాధినాథ ♦ వీరులుపదునాల్గువేల రాక్షసులు
ఖరదూషణాదులు కాకుత్థ్సరాము ♦ శరవహ్నినీరైరి సత్యంబటన్న

అక్కజంబునుబొంది యాయకంపనుని ♦
దిక్కుచిక్కనిరోష ప్రదీప్తిజూచుచును
నేమేమియిదివింత నెట్లురామోరి♦ రాముడెవ్వడురాజ రాజోస్వారాజో
యమరాజోవారైన యామహాఖరుని♦ సమరానదిశిర దూషణులనుగెల్వ
జాలరట్టిప్రతాపశాలురనొక్క♦ డేవీలగెల్చెమాకెరుగింపు తెలియ
నిదెయభయంబు నీకిచ్చితిననిన♦ బదరకమరియకంపనుడు రాఘవుని
చరితంబుధైర్య బువౌర్య బుగతడు♦ఖరదూషణాదులఖండించుటయును
సౌమిత్రియంద బు జానకియంద♦ మామూలముగజెప్ప నతడురోషించి
యుద్ధ బుసేయు నద్యోగింపనతడు ♦ బద్ధమైత్రినికంపనుడిట్టులనియె
రాక్షసేశ్వరవిను రఘురాముగెలువ♦పక్షివాహనశూల పాణులవశమె
మాటమాత్రంబునమహియునాకసము ♦ మీటనునూటనంమేటియేనేర్చు
గార్చిచ్చునైననుగరువలిన్నైన♦ నార్చనుగూర్చను నాతడేనేర్చు
భువనంబులన్నియు బూదిగావింప ♦ నవిబోదిగావింప నాతడేనేర్చు
బాల్పడిబ్రహ్మాండ భాండంబునైన♦ని ప్రబగుల్ప నానిపుణుండెనేర్చు
నదిగాననొకయు పాయంబునుగలదు♦కదనంబువలవదా కాకుత్థ్సకులుని
దేవిలావణ్యవార్ధిని దెచ్చితేని♦ యావిధోగాగ్నిచే హతుడగునతడు
నావినిరాక్షసనాయకుండదియ♦ భావించియాతనిబదినోళ్ళ బొగడి
హాటకరథమెక్కి యాయబ్ధిదాటి♦ తాటకేయునిమంత్రి ధౌరేయుజేరి
యతనితోఖరదూషణాది రాక్షసులు ♦
హతులౌటయునుదాను నారాముదేవి
సీతదెచ్చుటకునాసించి వచ్చుటయు♦ప్రీతిజెప్పుటయు మారీచుడిట్లనియె
యిదియేమిరావణయెల్లభోగములు♦కొదలేసుఖమున గుడిచికూర్చుండి
యిట్టిదుర్బుద్ధి నీకెట్లాకోబుట్టె♦నెట్టిదుర్మతియు నీకీబుద్ధిచెప్పె
వానినీవటు పగవానిగానెరుగు♦ మీనీకుబోరాని హితమతికాని
యితరుండగాదు నీకీబుద్ధిగాదు♦తీడిబతివ్రతల కాశించుటతగదు
ఆశించితేని నీయన్వయంబెల్ల ♦ నాశమౌగాననదానవ నాధనీవు
చనుములంకకు సుప్రసన్నుడవగుము♦గనుముసౌఖ్యము నీదుకాంతలవలన
సనినమారీచు వాక్యంబులప్పటికి♦విలంకకేతెంచె వింశతిభుజుడు
అంతనాఖరదూషణాది రాక్షసులు♦పంతంబుచెడి రాముబాణాగ్ని బడుట
యంతయునటుచూచి యాచుప్పనాతి ♦ సంతోషమెడలినజనిలంకజొచ్చి
యాసుధర్మాస్థానమందు బింకాము♦ణిసింహాసీనుండెడు యింద్రుడనగ
మానితంబగు సభామంటపవేది♦బూనిసింహాసనంబున నున్నవాని

గరుడోరగామర గంధర్వయువతులలరుమతిగొల్వ కొల్వున్న రావణుని
ఐరావత ప్రగదంశాగ్ర సంఘట్టి ♦ తోరస్థలస్థగి తోరుభూషణుని
సకలలోకైక భీషణుని సంగ్రామ ♦ కటశాలినుని విద్వేషదూషణుని
గనిగొంకి యోడ్చుచు కరములు మొగిచి ♦

తనలోని భువవిషాదము బోపబలికె

అసురేంద్ర లోకంబులన్నిటియందు ♦ ననమానసత్వంద నడగొందువీవు
కడిమిమైమూఁక లోకంబులరిపుల ♦ గడగిచంపితినని గర్వితువీవు
కడకనాశాధ్యము కంటకంబనుచు ♦ నొడివిపెల్లుబ్బి వినోదింతువీవు
నీవిక్రమంబును నీభుజాబలము ♦ నీవిభవంబులన్నియు మున్నెగాక
యింకచెల్లునె యిదియెట్లటి వేని ♦ కోకకవినూత్నానుకూల పావన
తత్పతత్పవిదశరథ ధరణివల్లభుఁడ ♦ తనుబంపరామఁడు తాపసవృత్తి
తనకుగాదిలిసహోదరుడు లక్ష్మణుడు ♦ ననదేవిసీతయుదానునేతెంచి
మునుధండకా వనంబునకునుపచ్చి ♦ యనుకంపముమీరనభయంబులిచ్చి
వచ్చియిమ్ములబంచవటి మున్న చోట ♦ నిచ్చలోగామించి దేవనుపగ్గలిగి
గరమర్థిసన్నిట్లుగాసి సీయుటయు ♦ ఖరునితోడెప్పినఖరుషుబిట్టలిగి
రోషించిలయకాలరుద్రుండువోలె ♦ దూషణత్రిశిరులతో దండువెడలి
నరభోజనులు పదునాలుగువేలు ♦ వరవీరభటులతో వడినేగుదెంచి
బలువడిరఘురాము బాణాగ్నిశిఖల ♦ బలములుదానుగం భస్మమొందించి
రటుగాననాథంగమంతయునీవ ♦ వినినీవెగాక దిక్కెవ్వరుగాక
ఇదెనాదుముఖభంగమిట్టింపునాద కొదువనీకొదువగాకొక్క భంపు
మునినవచ్చరువందియాత్మభావించి ♦ దనుజాధినాథుడా దానవికనియె
జ్ఞాతివధంబునీచన్న విధంబు ♦ ఖ్యాతివింటినిగంటి నిదియటులుండె
నోరామయీరామ నురుసత్వమొంత ♦ యేతూపమీ ప్రాయమెంతటివాడు
నతనితమ్మునిరూప మదియెట్టిదతని ♦ గతియైనసీతయే చందంబుగాన
చెప్పవమా చూచినీవున లేఁగెల్ల ♦ దప్పిదీరుటకు రక్తధారలనీకు

—*: శూర్పణఖ శ్రీరాముల రూపాతిశయము చెల్పుట :*—

నావినియాశూర్పణఖ యిచ్చపొగిఁ ♦ రావణుతోడ నేర్పడనిట్టులనియె
నున్నతోన్నతవటూడుత్పలశ్యాము ♦ డిన్నిలోకములకు నొక్కడుబాడు
మింగులమక్కినివాడుమిహిరమండలము ♦ దెగడుతేజము బాడుధీరతకును
నాజానుబాహుఁ డుద్యద్విక్రముడు ♦ రాజీవనేత్రుఁడు రామచద్రుండు
నతనిపోలికదామాది రాక్షసులు ♦ కృతమతినొంటిగా గలిచినజోదు
హేమవర్ణుడుగాని యెన్నిచందములఁ ♦ బోమిరఘురాముచందంబటంచు వాడు

జూచిపోనాకీ యవస్థగావించి ♦ నాడెరకసీత సౌందర్యంబువిను
తెఱగొప్పుజూచితి జేవగామినుల ♦ తఱిగొనిజూచితి దనుజకన్యకల
కేలిమైజూచితి గిన్నెకాంగనల ♦ జోలించిచూచితి భోగికామినుల
కలయంగచూచితి గంధర్వసతుల ♦ నలవడచూచితి యక్షకామినుల
జూచితిశార్వాణి చూచితిరతిని ♦ జూచితిభూతి జూచితిలక్ష్మి
చూచిరంభాసు జూచితిశచిని ♦ జూచితిభూలోక సుందరులెల్ల
మునుకొనిజూచితి మునికన్యకలను ♦ బనివడిజూచితి బ్రాహ్మణస్త్రీల
నావనున్నాకన్ను నాముద్దుపల్కు ♦ లాచెక్కలాముక్కు లాకోయగంబు
లాతరునాకరు లాబాలుచూపు ♦ లాతొడలాయెడ లాయేయూరంబు
లామందహాసంబు లావిలాసంబు ♦ లామృదుగమనంబు లాసుమనంబు
శేషుండుపొడగాన వేయింతులందు ♦ భూమిజనేనుని భూమీతు చెపుమ
నెగడలోకము లేలు నీయట్టిపతికి ♦ గగనంగాకయాయింతి తగునెయన్యులకు
నాయిందుబింబాస్య యోచకోరాక్షీ ♦ యాయలజవ్వని యాకుందరదన
యామత్తగజయాన యాలతాభూన ♦ యామానసీమణి యాపద్మగంధి
యాయింతినీయింతి యైయుండజేసె ♦ నీయానదనుజేశ నీరాజ్యమెప్ప
ననినరావణుడు కామాతురబుద్ధి ♦ మునునకంపనుమాట ముద్దియమాట
వినసొక్కి తెఱగించువిస్మయంబంది ♦ గొబకొన్నప్రేమమైగొలువుచాలించి
తనపాలివిధితన్ను దగిలిపోదేప ♦ జనియేకతంబున సారథిబిలిచి
యరదంబుదెమ్మన్న నతడట్లసేయ ♦ ఖరకరసదృశంబు కామచారంబు
ననుపమాయుధపూర్ణ మగురథంబెక్కి ♦ దినకరకోటి రదీప్తుడై మెరసి
గగనమార్గమున సాగరమధ్యవీథి ♦ దగినవస్తువిశేష తతులుచూచుచును
దమకించివడి సముద్రము దాటిపోయి ♦ క్రమకమరీచికా గరుగారికేళ
సాలతాళకోక రసాలవిశాల ♦ వేలావనంబులు వేట్కగన్గొనుచు
గరుడుండుమునుసుధా కలశంబు దేర ♦ గరమర్థిబోవుచో గజగచ్ఛపముల
భక్షించుచొంటి నాకు నై బదమూదినట్టి ♦ వృక్షంబుపక్షీంద్ర వృత్తలక్షణంబు
శతయోజనాయతశాఖంబుమూని ♦ ప్రతమసుభద్రాఖ్య వెలయువటంబు
నమముఖ్యై కమగొంచు సురుచిరమహిమ ♦

నమరినయాసు చంద్రాక్రమభూమి
క్రమమొప్పజడలువలక్కములుచాల్చి ♦ సమదిత్తుకైకడుసౌమ్యభావమున
భూనిలపోనిష్ట జాలుపారుచున్న ♦ మారీచుజేరి సన్మానంబువడిసి
యతిదీనవదనుడై యాపత్తికంతడలతనితోడనదు కార్యమెప్పడొణగె
మారీచనీవాప్త మంత్రివిగాన ♦ వారకమరియును వచ్చితివిటకుము

తరణివంశుడురామ ధరణివల్లభుడు ♦ ధరణియేలగనీక తండ్రిబొమ్మనిన
ననుజన్ముడునుదాను నీవయుఁగూడి ♦ వసమునదపసులై వర్తింపవచ్చి
తనసత్వమునబేర్చి దండకారణ ♦ మునులకు నభయ మిమ్మ్రొలనిచ్చివచ్చి
నడుకంగమనశూర్పణఖ ముక్కు-చెవులు ♦

కడునల్క-గోసె నక్కట యీ కారణమ
ఖరదూషణాది రాక్షసులఖండించె♦దరమిడిమితో చతుర్దశసహస్రముల
దెగినబంధులకు బ్రతీప కారమేను ♦ నెగడిసేయకయున్న నెంజిలిపోదు
నీవుమగఅపిన నీతినట్లున్న ♦ నావలనభిమాన హానిగాకున్నె
తగనటుగాన నాతనిదేవిమాయ♦పాడొందగొనితెచ్చి బోవుచునుండి
యలవడనొక యుపాయముగంటినేను♦ దలకొన్నయదినాకు దగిలిసిద్ధించు
నడరెడుకడకతో నాపర్ణశాల ♦ కడకేగిమాయా మృగంబవై నీవు
చెలగుచువర్తింప సీతనిఁజూచి ♦ మెలుపొందరామ సౌమిత్రులబిలచి
నినుబట్టితెమ్మన్ననీవునువారి♦గొనిపోయిమృగవృత్తిగుశలతమెఱసి [ము
పోయిదుర్గాంతరంబులగాడుపఱచి♦మాయమైనీ కూశ్రమమువచ్చి చొరు
వీనునుజానకి నిటలంకలోని ♦ కూనినవేట్కమై నొగిదెచ్చుకొందు
నారాముడును విరహాగ్ని చేగుందు♦కోరియేనునుకోర్కి కొనసాగియుందు
నిదియిట్లగావింపు మేనునారాజ్య♦పదవిలో సగబాలు పంచిసీకిత్తు

—*: మారీచుడు రాముని ప్రభావము దెల్పుట :*—

ననవుడుమారీచు డాసీచుజూచి ♦ ఘనభీతినెంచిశోక సముద్రపీచి
మునిగిమూర్ఛిల్లి లేచిమోమాటద్రోచి♦దను జీశమరియునీతల పెట్టుబుట్టి
గూడునేయిటుబల్క- గోరియాత్రోవ♦యోడకనీకెవ్వ డుపదేశమిచ్చె
సుఖసుఖంబుననుండి సుతసోదరాప్త♦నకలబాంధవులతో జావగోరెదవు
కటాకటాయవ్వనిగా జూచినావు♦కుటిలరాక్షసలోక కులభీమురాము
నేను బాల్యంబున నెఱుగుదుగొంత ♦ యానిత్యకల్యాణుడసమనాహసుడు
యడరివిశ్వామిత్రు యాగంబుగావ♦కడిగియాతడువచ్చి కాపున్నచోట
బలిమిమైనేను సుబాహుండుపోర♦నలుకసుబాహు నొక్కమ్మునద్రుంచె
నొకకోలబుచ్చి పయోధిమధ్యమున ♦ బ్రకటితగతినన్ను బడవైచెనంతఁ
నకృతాస్త్రుడై బాలుడైపిన్ననాడె♦యకలంకడిట్టి శౌర్యముజూపినాడు
నేడస్త్రబలశౌర్య నిధిరామచంద్రు ♦ వాడిమిజెనకి యవ్వరునిల్చువారు
ఇప్పటిశౌర్యంబు యెరుగుదుగొంత ♦ తప్పకవినుమ్మ దానవాగ్రణుల
యిరువురతోగూడి యేపూర్వరోష♦

భరమునవ్యాఘ్రరూపముదాల్చియేను

దపమునగృశుఁగాగ దలపుచుబోవ ♦ నపుడేమిజెప్ప మూడంబకంబులను
ముగ్గురినేసిన మ్రొగ్గిరిద్దరును ♦ మ్రగ్గిరాయు శ్మేష మహిమయెట్టిదియొ
ఏనొక్కవిధమున నిక్కడగూలి ♦ ప్రాణంబులుండుట బట్టిచూచుకొని
యంతనుండియు రాము నతులవిక్రమము ♦ చింతించినాలోనిచేవబోవిడిచి
రవమన్నరథమన్న రమణీయ్యమన్న ♦ రవియన్నరతియన్న రత్నంబులన్న
మరియు రేఫాది నామము లెవ్వివిన్న ♦ దరుచైనభీతి నాతనిగ నెన్నుచును
ఈవిధిదపసివై యిట్లున్నవాడ ♦ రావణయెరుగవు రాముపౌరుషము
తలపకతనరోత తనుజూడదింత ♦ నలిమీరి మనశౌర్యణఖ్యుతాబోయి
యనుపమగుణధాము నభిరాముఁరాము ♦ గనుగొనియీరీతి కామింపదగునె
తనకనీవేషంబు తానెకావించి ♦ కొనియెనిందుకుమది క్రోధించిపోయి
పరుషతరఘురాము బాణాగ్నిశిఖల ♦ ఖరదూషణాది రాక్షసులునీరైరి
నీరికైనీవేల విపరీతబుద్ధి ♦ శ్రీరాముబగగొని చెడదలంచెదవు
ఇది విచారముగాదు ఇదిబుద్ధిగాదు ♦ ఇదినీతిగాదింక నీతలంపుడుగు
నీవులంకకుబోయి నెమ్మదినుండు ♦ పోవరాముని చేత బోవుప్రాణములు
ఏమునీకపకార మెన్నఁడుజేయ ♦ నేనేమిజెప్పిన హితముగాగొనుము
ఒచ్చెమించక కార్య మొనరించి తేవి ♦ యిచ్చెదసగరాజ్యమీవంటియిపుడు
చచ్చెరఘురాము జెనకయేబ్రతికి ♦ వచ్చుటకిందు కెవ్వడుపూట చెపును
యనియిట్లుమారీచుడాడువాక్యములు ♦ వినిరావణుడుక్రోధ వివశుడైపలికె
లోకైకభర్త్రలోకభీకరుడు ♦ నాకెక్కుడనియొక్క నరునిజెప్పెదవు
కడుప్రాణభయమున గారులాడెదవు ♦ విడువకనాకొక్క వెఱపుజెప్పెదవు
నన్నురాజనుచు మనంబునగొనవు ♦ చిన్నబుచ్చెదవేను జెప్పినపనులు
నీవేమిటికిదోడు నినుదోడువేడ ♦ నీవిధివచ్చెనే యిప్పుడునీకు
ననిచంపదొణగిన నతనిరోషంబు ♦ కనుగొనిమదిలోన కడువిచారించి
మారీచుడీసీచ మరణంబుకంటె ♦ నారాముచేజచ్చుటది యెప్పుననుచు
దనుజాధిపతిజూచి తగునీతినీకు ♦ గొనకొనిచెప్పిన గోపమేమిటికి
మరిబుద్ధిజెప్పిన మంత్రులబట్టి ♦ నరకదలంచు భూనాయకుల్లరె
నీవేమిచెప్పిన నీచెప్పినట్లు ♦ గావింపగలవాడ గడమట్టననగ
ననురాగమునబొంది యతనిమన్నించి ♦ తనరథంబెక్కించి తద్దయుభీతి
నసమానవేగుడై యతడునుదాను ♦ నసురాధిపతినచ్చె నటపంచవటికి
అట్టిదశాదె శామాతురబుద్ధి ♦ యెట్టునఁజెడుత్రోవ యేటికిదోయు
నాయెడమారీచు డరదంబుడిగ్గి ♦ యాయసురాధిపు డపుడుప్రార్థింప
మాయానిగాననమానుషమహిమ ♦ మాయామృగాకృతిమదివిచారించి

మేలైనకనకంబు మేనునునుచిర ♦ నీలనీలాయత నేత్రయుగ్మంబు
పవడంపుబొమలును ♦ సిల్లువజ్ర♦నివహకర్ణంబులు నీలవాలములు
పొలుచుపచ్చని శృంగములు ముత్తియంబు ♦
తొలుకులరత్న బిందువులైన పొడలు
రాజిల్లునవపద్మ రాగోదరంబు ♦ రాజితఖురములు రమణమైయమర
జగతిపైనోహణాచలమొప్పుమిగిలిమృగరూపమైవచ్చి మెలగుదున్నదియొ
గాదేనిరాక్షస క్షయముగాపింప♦నాదటచింతించి యబ్జసంభవుడు
మెరుగులెల్లనుగూర్చి మృగముగాజేసి♦కటిదైపుత్తెర గావచ్చినదియొ
జానకినెరివేణి శక్రకీలముల ♦ నానాతిదంతంబు లాణిముత్యముల
భామినికెమ్మోవి పవడపులతల ♦ గామివిచెక్కులు కడిమివజ్రముల
వైదేహితనుకాంతి వైడూర్యమణుల♦నాదేవినూగారు హరితరత్నముల
భామపాణిద్యుతుల్ పద్మరాగముల ♦ సోమలిముఖకాంతి గోమేధికముల
బటుతేజమునచాల బ్రహసించుటయును ♦
నటులగీడ్పడివచ్చి యఖిలరత్నములు
రత్నగర్భాత్మజా రత్నంబునలప ♦ యత్నంబుతో మృగంబై వచ్చినదియు
సీతకై తనవిల్లు చేకొనివిరిచె ♦ నీతరిరిఘురాము నెలయింతుననుచు
హరుడుబుత్తెరగా నాతనిచేతి ♦ హరిణమిచ్చోటికై యరుదెంచినదియొ

—:* మారీచుడు మాయామృగ రూపధారియై వచ్చుట *:—

సీతమోమునకోటి సీతభ్రమింప♦శీతాంశుడనుప వచ్చినమాయలేడో
యనిచిత్రవర్ణంబు లైనదీధితుల ♦ బెనగొనియందంద బేర్చిశోభిల్ల
గపటసారంగమై కదియనేతెంచి ♦ యుపమింపనరుదైనయొప్పులనొప్పి
నెనకుచుబులమేయు నిజవాలరుచుల ♦
రమణమైవన మయూరములనాడించు
దఱిమిడియొకమాటు తనపార్శ్వరుచుల♦బఱచైనవనమెల్లపసిడిగావించు
గుదియకనొకమాటుకుప్పించిదాటి♦త్రిదశేంద్రచాపంబు తెఱగుగావించు
నొకమాటుచెంగున నుప్పరంబెగసి♦ప్రకటించునతుల శంపాలతారుచుల
తరిగొనియొకమాటుతనపార్శ్వరుచుల నెరిచంద్రకాంతముల్నీరుగావించు
మృగయూథములగూడి మెలగుచుమేయు ♦
మృగములు బెదరించు మెల్లనెడాగు
నంతంతబొడజూపు నటచేరవచ్చు ♦ నంతలోబెదరి చుట్టదరికుప్పించు
దరులనీడలకుల్కు దగబర్ణశాల ♦ బూరబారునంతనె క్రుక్కిక్రేళ్లురుకు
వసుధమూర్ఛనిచూచువాలమల్లార్చు♦దెసలకుచెవిచేర్చు దెలియనాలించు

కంచుమించైపాదాగ్రమ్మరజేరు ♦ కుంచితాకృతిచెవి కొనగదలించు
బచ్చికపట్లపై బవళించిలేచు ♦ మచ్చికనచ్చోట మానులజేరు
ఖురములజెవిగోకు గొమ్ములతుదల ♦ విరులతీగెగదల్చి విరులెల్లరాల్చు
నందందనందమై యాపర్ణశాల ♦ ముందరమృగమిటు మోదించుచుండె
నావేళసీతయు నలరులుచిమ్ము ♦ లావణ్యశీల యల్లనపర్ణశాల
మంజుళసింజాను మంజీరరవము ♦ రంజిల్ల వెడలి సారభములపొదల
పొదలడాయుచు విరుల్పొసగగోయుచును ♦

మదికివిస్మయమంది మాయంపులేడి
గనుగొనివై దేహి కడుసౌమ్యమంది ♦ యిటకులాధిపుజూచి యిట్లనిపలికె
చూపులకింపార సొంపుగల్పింప ♦ నేపారియున్నది యేమిసౌఖ్యంబు [యు
నీపొంతవింతయైయిదియొక్కమృగము ♦ భూపాలచూచి తెపొదలు చున్నది
యెన్నడుపొడగాన మిన్నిచందముల ♦ వన్నెలమృగములవనభూములందు
బగతీశయీమృగ చర్మంబునందు ♦ తగిలిసుఖింప నెంతయు వేడ్క బుట్టె
దిననాథకులనాథ దీనివెన్నగిలి ♦ చనివేసివెసదీని చర్మంబు దెమ్ము
అదియేలనీ యుపాయంబునదీని ♦ చెవరకట్టి తెచ్చెదవేనిమిగుల
మంచిదిరాజేశ మనవనవాస ♦ మించుగనదితీరె నీపైడిమృగము
బుడికివేడుకగొని పోయి మత్తలకు ♦ భరతాదులకువేట్క బఱపంవచ్చు
ననినీతప్రీతిమై నాడువాక్యములు ♦ వినిలక్ష్మణుకు రామవిభుజూచిపలికె
మృగరాజుకునిట్టి మేనులేమర్వి ♦ మృగమాత్రమున కిట్టి మీసెందుగలదు
మాయామృగముదీనిమరినమ్మదగదు ♦ మాయావులసురలమాయగానోపు
నదిగాకనిచటి సంయములుమారీచు ♦

డదయుడై మాయావియై యిందుమెలగు
ననిబల్కవినమెయాయసురగాబోలు ♦ మనలభ్రమింపనీమాట్కి నేతెంచె
చిత్తంబుదీనిపై జేరిచిమార ♦ లుత్తలపడిపట్ట నూహింపవలదు
అరయవై దేహి యతిముగ్ధయైన ♦ మీరలు ముగ్ధలే మేదినీనాథ
యనినరాముసీత యాననాంబుజము ♦ కనుగొనివిలక్ష్మణుజూచిపలికె
బలియుపనేటికి సౌమిత్రియిటత ♦ యిలరాక్షసులమాయ లెమరునేనన్న
మృగమేనిగొనివత్తు మేటిరక్కసుల ♦ దెగనేనుపారివత్తు దెలిసియీరెండు
తెంపుమైలక్ష్మణ దీనివెన్నగిలి ♦ చపిచర్మముదెచ్చి జానకికిత్తు
నిన్నాళ్ళకును నేవీకోర్కె వేడి ♦ చిన్నిబుత్తునె సీతచెప్పినమాట
హితసతివైపూని యాపర్ణశాల ♦ నతివనేమఱకుమీ వనియొప్పగించి
పల్లనరఘురాముడనుజుచేనున్న ♦ విల్లందియొసెట్టి వెరవొప్పగదలి

యాగమృగంబుమున్నర్థి వెనుకొనిన యాగజాసురవైరియనఁజెన్నుమిగిలి
కొంకుచుఁ బొదమఱుంగునఁ బొంచిపొంచి ♦

క్రుంకుచు నంతతఁ గూడదాఁటుచును
మగిడిచూచుటయునుమఱుఁగుననిలిచి తగులునబట్టంగదమకమందుచును
విల్లునమ్ములువెనక్రవేలిచిపట్టి♦యల్లనచరణంబు లవనిపైనిడుచుఁ
జప్పుడుగాకుండఁజనుచుఁబట్టుటకు♦ జొప్పడునొప్పను జూచిడాయుచును
నదెచేరిపట్టెద నదెచేరెననుచు♦నదియెలోపడియెనా కనిచెలఁగుచును
నివ్విధంబునబోవనేచియామృగము♦దవ్వులఁబొడచూపుఁదనుఁజేరవచ్చు
బట్టఁబోయిన మిట్టిపడిపాఱిపోవ్ఁ ♦ గట్టల్కరాముని గన్నంతివిలుచుఁ
బలుదెసలకుఁబాఱుబాళితోఁగూడి ♦ సెలవులపులురాల్చుఁజేష్టలుమాను
నెలఁగివీఁకఁబై కెగసిక్రేళ్లుఱుకు ♦ బలమించుమిన్నులపైఁబాఱుచుండు
గుప్పించిదాఁటుఁజెంగునఁదీగమఱుఁగు♦ క్రిప్పినగతిజిహ్వ్రిప్పనఁదంద
కొఱనిద్రిప్పినరీతిఁగుమ్మరిసారె ♦ తెఱఁగునబ్రమసి దిర్దిరఁదిరుగుచును
బడలినగతిమ్రొగ్గుఁ బజ్జకే తేర ♦ వడిసాఱువంబుకైవడి మింటికెగయు
నలసి రాముఁడు వెఱఁగింది నిల్చుటయుఁ ♦

గెఱలఁ బొడచూపుఁగికురించి మెలఁగుఁ

దెగియేయదలపనదృశ్యమై పోవు♦మగిడిరాఁదలఁచిన మతిమ్రోలనిలుచు
గలగొనియాభంగిగాకుత్థ్సముఖ్యు ♦ నలయించియలయించియవలకునవల
గొనిపోయిపోయియాఘోరదుర్గములఁ ♦

గనుఁగ్రొమ్మియటఁబోవ ♦ గడిగినఁజూచి
మాయామృగంబనిమరిరాముఁడెరిఁగి ♦ దాయనీవెక్కడదప్పిపోయెదవు

—:* మాయామృగము రాముని చేఁ గూలుట *:—

అగపడితంచుబ్రహ్మాస్త్రంబుదొడుగ నగములువడఁకెఁబన్నగభర్తదలఁకె
జగములుబెదరెదిక్పాలకులదరె ♦ దెగఁగొనిదృష్టిసంధించియేయుటయు
నాలోనొఱలుచు నారూపముడిగి ♦ హాలక్ష్మణాయను నార్తరావమున
దెసలద్రువంగమహాదీర్ఘదేహమున♦ నసువులుపెడవాసియసురయైపుడమి
గూలెరాక్షసలక్ష్మి గూలెరావణుఁడు♦గూలెలంకాపురి గూలెనన్నట్లు
అంతమాయామృగమవనిఁబెళ్ళుటయు♦సంతోషమునదానిజానకీవిభుడు
గనుఁగొనిమారీచుఁగాసిళ్ళయించి తనతమ్ముమాటలుదలఁచి మెచ్చుచును
సౌమిత్రిసీత నీచపలరాక్షసుని ♦ యీమహారవమున కెంతవేగెదరో
యనితలంకుచునుండ నార్తరవము♦వినిసీతభీతిల్లి వెసనుర్విఁబెళ్ళి
తెలిసిదిక్కులుచూచిధృతిదీరడించి ♦ లలిదూలియెలుఁగెత్తిలక్ష్మణుజూచి

సౌమిత్రియిదియేమి చందమో నేఁడు ♦ రాముఁడునిన్నా ర్తరవమునఁజెఁ
ననఘునీవాపలు కాలింపలేదు ♦ వినసొల్లవోఁగాక వినరాదొసీకు
నులుకవుభీతిల్ల నొకకొంతగలఁగ ♦ వఁయ్యవుశోకింప వడియేమినీవు
నానావిధంబుల నాయంతరంగ ♦ మూనినవగలఁ బెల్లుడుకుచున్నదియు
నడవులగొంటివై నటుపోయినాఁడు ♦ తడవాయెరాఁడు యుద్ధంబునకేడు
కడిఁదిరక్కసుల కెక్కడఁజిక్కినాఁడో ♦ తడయకపోవన్న ధరణీశువెదుక
ననియశ్రుపూరంబు లందందఁదొరుగు ♦

జనకనందనకు లక్ష్మణుఁడిట్టులనియె

దల్లినీవేటికిఁ దలఁకెదురామ ♦ వల్లభునకుఁగీడు వచ్చుటలేదు [నె
ఎఱుఁగవేసీకుఁకూర్మిహృదయేశు మహిమ ♦ లెరిఁగియీవెడమాటలిట్లాడదగు
నివ్వటిల్లెడినగ నిన్నింతగలఁప ♦ నెవ్వఁడోరాక్షసుం డిటుచేసెఁగాక
యినకులాధిపుఁడేడ నీదైన్యమేడ ♦ జనకజనీవేల చంచలించెదవు
దలమీరిరఘురామధరణీశుఁదొడరి ♦ పొలియకనిలుతుఁగీపోరరాక్షసులు
మిముతలుకార్చిచ్చు మీఁదగర్వించి ♦ పడిఁల్వనేర్చునె భస్మంబుగాక
కావునరామాజ్ఞఁగడఁచిరిడించి ♦ పోవఁజూచుటనాకు బుద్ధిగాదింక
నీకానలోపల నేడించిపోవ ♦ నాకీడువచ్చునో యేఁబోఁ వెఱతు
నలయకనామాట లాత్మలోనమ్ము ♦ తలఁకుమనవుడు ధాత్రీతనూజ
యొలసినకోపాగ్నులొగిమండుచుండ ♦ వలయుచుసౌమిత్రినటుచూచిపలికె
నీవురాముని దెస నెఱయభక్తుఁడవు ♦ వీవేల నేఁడింత నీచుండవైతి
శ్రీరాముఁడిటనిన్నుఁ జీరుటవినియు ♦ దారుణమతిఁ బగదాయచందమున
నెమ్మదినున్నావు నీకిదిదగునె ♦ తమ్ముఁడుప్రాజ్ఞు డుత్తముఁడీతఁడనుచు
భూపతినినునమ్మి పోయినచోట ♦ నీపాపవర్తన మేలకొంటి
వగునెరింగితిరాము డసురులచేతఁ ♦ దెగుటనిక్కముగాఁగఁదెలిసినీవర్థి
ననుచితమతిఁబూనియాత్మ్యము డిగి ♦ ననుఁబొందదలచెదోనానతోవిడిచి
కాదేనఁగొనిపోయినకై కేయిసుతుని ♦ కాదటనొప్పింతు ననితలంచెదవో
ఏరునాదగుజీవ మీశరీరమునఁ ♦ బూనఁదలంచుట బుద్ధిగాదింక
దడయకపోయి గోదావరిలోనఁ ♦ బడిప్రాణమల్విడుఁ బలుకులింకేల
యనిబెడిదపుమాట లవనిజవలుక ♦ వినిలక్ష్మణుఁడుచాల వేదనఁబొఁ ది
రాముఁబేర్కొనికర్ణ రంధ్రముల్ మూసి ♦ దీమసంబుననాల్గు దిక్కులుచూచి
పలుమఱుపాపముల్ పలుకుచున్నదియు ♦ తెలియవింటిరెవన దేవతలార
మీరిందఱునుసాక్షి మేదినీతనయ ♦ ఘోరభామలనన్న క్రూరతబలికె
నని బాష్పలోచనుండై లక్ష్మణుండు ♦ తనమదినికనిల్వఁదగవుగాదనుచు

దల్లియో యెపోయి తడయగనీకు ♦ వల్ల భుగొనివత్తు వగవకుమమ్మ
జగతీతనూజకు సద్భక్తి మొక్కి ♦ పొగలుచు రాము చొప్పనబోయెనంత
దీపింపఘనదివ్య తేజంబు వెలుగ ♦ నాపడతియునుండెనట్ల చింతిలుచు
ఆత్తరి రావణుం డారూపముడిగి ♦ యత్తలంబున చిత్తములుగుచు నూడ

—*: రావణుడు భిక్షుకవేషధారియై సీతవద్దికేతెంచుట :*—

గరమునదండంబుఘనకమండలము ♦ సురులలాటంబునగూర్ధ్వపుండ్రంబు
కొలదులై వేళ్లను గుశపవిత్రములు ♦ పొలుసొందబేరుకంబుజన్నిదములు
నరుదుగావలచేత నక్షమాలికయు ♦ సరిబూనియున్నట్టి కాయవస్త్రములు
తులసిపూసలపేర్ల తోడముదరికి ♦ వలనొప్పనొక్కింత వాలిపమెడయు
బడుగుదేహంబును బావాలుచింపి ♦ గొడుగును వెడముడిగొనియున్న శిఖయు
నలవడగపట సన్యాసివేషంబు ♦ విలసిల్ల వెడవెడ వేళ్ళన్నికొనుచు [చు
గొన్నిమంత్రంబులుగొణగుచుమునులు ♦ తడ్డరిం గెదరంచు దత్తరించుచు
దలగొన్నముదిమిచేదలవడంకంగ ♦ నలయుచు కొలయుచు నసురుసురనుడు
నంతంతనిలుచుచు హరిహరియనుచు ♦ శాంతిబొందుచుబర్ణశాలకేతించు
దనుజాచివనదేవతలు జగద్రోహి ♦ చనుదెంచెవీడని సభయులై యొదుగ
నిక్కపుమునిబోలి ని చినజూచి ♦ గ్రక్కునవై దేహి కడుభక్తిచేచి
యక్కపటాత్ము నన్యాసిగాదలచి ♦ మొక్కిహస్తాంబుజంబులు మొగిడించి
పొలతియభ్యాగత పూజగావించి ♦ కలగుచునట్లున్న కల్యాణిజూచి
వో భామనీకిట్టి యుగ్రదుర్గముల ♦ నెబ్బంగిచరియించె డెట్లొ టినిలిచి
రతివొ శ్రీసతివొ భారతివొగాకున్న ♦ క్షితిమర్త్యసతులకీ చెలువంబు గలదె
నీమోముసండువెన్నెల పిండుదెగడు ♦ నీ మోవికెంపరా నిగ్గులదెగడు
నీమేనుసొదామి నీలతగేరు ♦ నీమాటసుధతేట నీటులదేరు
నీవేణిజలదవేణి కలబోదరుము ♦ నీవిలాసంబు వర్ణింపనాతరమె
తరుణినీకొగిట దవిలిసుఖించు ♦ పురుషుడేతలపోయ బురుషోత్తముండు
కామినినీపొందు గలవాడుపూర్ణ ♦ కాముడాతడునిత్య కళ్యాణుడరయ
నిచ్చటనీయున్క కెంతయువగవు ♦ నచ్చెరువయ్యెద నబ్జాక్షీమాను
నెలతనీవెవ్వరు నీవేలయింత ♦ నలిగెదవికాక న మములలోనిలిచి
యెంతయునెఱిగింపు మనవుడుసీత ♦ యెంతయుభక్తితో నిట్లనిలిక
ననభూత్మ రఘురాము నతివమాతండ్రి ♦
జనకుడుదశరథేశ్వరుడు మామామ
నాపేరుసీత యున్నతకీర్తిరామ ♦ భూపతిమతండ్రి బొమ్మన్న వెడలి
గాననంబులనుండ గడగివచ్చుటయు ♦ నేనులక్ష్మణుమును నేగుదెంచితిమి

తీయాశ్రమంబున నేమునువ్వారము ♦ పాయనినియతి తాపసులమైయుండ
దొలసినమూముందర నొకపైడిమృగము ♦

పొలయుటయునుజూచి భూనాథుజూచి
డానినేగతినైనదనకు దెమ్మనిన ♦ బూనిరాముపోయె బోయిపిదప
హాలక్ష్మణాయను నార్తరావంబు ♦ శూలమైనా చెవిజొచ్చినాటుటయు
బొగడిలక్ష్మణుడిట్టిపొమ్మన్న పోయెమగుడిరాడిదియేమిమార్గ మాయెఁగ
ననిచెప్పిమునిచూచి యనఘునీపేరు ♦ వినుపి పుడిందేల విచ్చేసితనిన
కొంకకతరదైవ కుహకత్వముడిగి ♦ లంకాధినాథుడా లలనకిట్లనియె
వనజాక్షినునేను వనధిధ్వమున ♦ నెనయులంకాపురం బేలెడువాడ
రాక్షసాధిపుడవిశ్రవసునందనుడ ♦ యక్షేశునంజుండ నఖలదిగ్విజయుడ
రావణుడనువాడ ఋణము లోనెదిరి ♦ దేవాసురులనైన దెగటార్చువాడ
వనితనీరూపలావణ్య సంపదలు ♦ వినిజూడవచ్చితి వేట్కలంబూని
నవయుచు బేదమానవునితోగూడి ♦ యువిదనీకడవు నుండనేమిటికి
నారాజ్యమంతయు నళినాయతాక్షి ♦ కోరియెలుచునీవు కొమరుదీపింప
బొగడొందఁబెంపొందు పుష్పకంబాది ♦

యగవిమానములందు హర్మ్యంబులందు
సురగరుడోరగా సురసిద్ధసాధ్య ♦ వరకన్యకలుగొల్వ వర్ధింతుగాక
రమ్మునాలంకాపురమ్మునకినన ♦ నమ్మాటవిని సీతయతిభీతయగుచు
ధీరగావునవాని దృణముగాఁజూచి ♦ తీరుదనచేతి తృణముజూచుచును
నారపతివ్రతా చారగాయనక ♦ యోరిసన్నిట్లాడ నుచితమేనీకు
ననిమిషయోగ్య పూర్ణాహుతిశునక ♦ మునకుదుర్లభమైన పోల్కిఁ బావింప
శ్రీరామచంద్రుని జెందిననన్ను ♦ గోరికామింపనీకును నెన్నిగలు
పొమ్ముగుటువినీవు పురవరంబునకు ♦ నెమ్మదిబోక దుర్మతియేమైన
దలచితివేనినాధవుకు రాఘవుకు ♦ విలసితశస్త్రాస్త్ర విదితరాఘవుకు
హరచండకోదండ హరణవినోది ♦ ఖరదూషణాది రాక్షసశరచ్ఛేది
నిన్నుసీవంశంబు నీఱుగావించు ♦ నెన్నంగనీకు నా యినకులాగ్రణికి
నక్కకుసింహాంబునకును దోమకును ♦ దిక్కరికినిపయోధికి కాలువకు
వాయసంబునకును వైనతేయునకు ♦ నేయంతరము పెద్దలేర్పరింపుదురు
నాయంతిరముగల్గు నటుగాననీవు ♦ ధీయుక్తిలంకకు తిరిగిపొమ్మింక
ననవుడురావణు డాగ్రహోదగ్ర ♦ జనితోగ్రదృష్టిచే జానకిజూచి
యనుపమాటోపుడై యాయాపమూడిగి ♦ తనహనోవీధికందర్పుడువెలుగ
మదియవస్థలడోచి భాసిల్లుపగిది ♦ పదితలల్మణిజూట పంక్తులనొప్ప

నాయవస్థ· కోర్కెలవియిన్నడింపఁ♦ బాయనిగతినొప్పె బాహులిర్వదియు
కొనలిన్నడించె కోర్కెలుపల్లవించె♦ ననపద్మరుచులైన హస్తంబులొప్ప
ఁలితోచికోర్కె పల్లవములుపుష్ప ♦
ములుబోలెనాయుధంబులు పొల్పుమిగుల
బరగదివ్యాంబరాభరణైక కాంతు♦ లరుదారమదనాగ్నులై మండుచుండ
నతిభీకరాకారుడై నిల్చుటయును ♦ ధృతిదూలిసీత భీతిల్లి మూర్ఛిల్లి
వడిగాలిబడియున్న వనలతవోలె ♦ బడియున్నగన్గొని పక్షికంధరుడు
గ్రమ్మియశ్రువులొల్క గోదీగలొల్క♦ గ్రొమ్మిడిబిగివీడ గుచములల్లాడ
నందంపదెగిరాల హారరత్నములు ♦ పొందినభయశోకముల మేనువడక
నచ్చారులోచన హృదయుడై యెత్తి♦ తెచ్చిరథంబుపై దెఱుగొప్పబెట్టి
దైవంబుప్రేరేప దనిపాలిమృత్యు ♦ దేవతగొనిపోవు తెఱగుదీపి ప
నమరారిగొనిపోవ నాకాశవీథి ♦ గమలలోచనదేవి కనువిచ్చిచూచి
పెదవులుదడపుచు బిగిచన్నదోయి♦ బ్రిదిలినపయ్యెద బిగియజేర్చుచును
వేడ్కజకోముర ల్వొన్నెలల్గొక్క ♦ మాటిదమ్ములజారు మకరందమసగ

—: * జానకి శోకించుట * :—

నాననశశిదోచు నమృతబిందువుల ♦ పూనికెక్కన్నీరు పొటపొటదొరుగ
నెలుగెత్తికొదమ కోయిలగూసినట్లు ♦ పలుమాఱువిధిమాటి ప్రాణేశుజీఱు
యలతయుగోపంబు నతివిషాదంబు ♦ వెలవెఁపాటునై విలపింపదొడగె
నోరాఘవేశ్వర యోరామచంద్ర ♦ నీరజహితవంశ నీదేవినన్ను
ననదజ దంబున నక్కటాయిపుడు♦ గాపోవుచు న్నాడుకటిలరాక్షసుడు
వేవేగచనుదెంచి వీనినిర్దించి ♦ కావవేనాలజ్జ కావవేనన్ను
నేలరారాక్షస యీనిందనీకు ♦ నీలంకయాలరా నీవెకాల్చెదవు
తగదురానీకు నీదారుణక్రమము ♦ తెఱటార్చురానిన్ను దివిరిరాఘవుడు
కనకమృగంబేల గనుగొంటినేను ♦ ననవంశవల్లభు నేలపొమ్మంటి
గాదన్నపలుకేల గైకొననైతి ♦ మేదినీవిభుడేల మృగముదేబోయె
బొగతీసులావేళ చర్చింపనైతి ♦ బగిలి హ్మణునేల పొమ్మంటిదిట్టి
నాపాలివిధియేల ననుబోవనిచ్చు ♦ నీపల్కులేటికి నిటుసేయకున్న
నన్నలక్ష్మణునిన్ను నభిమానధన్య ♦ గన్నతల్లిగననున్ గరమర్ధినెన్ను
నున్నతగుణమాన్య నుదితసౌజన్య ♦ నన్ని తెఱంగుల నాడినఫలము
గుడిచితివేవేగ కోపంబుదక్కి ♦ కడువేగమనవచ్చి కావవేనన్ను
నక్కటాకైక నీవడిగినవరము ♦ లిక్కడజేకూరెనే యిటమీద
నీకుమారుండును నీవుమగూడి ♦ యేకాతపత్రత నేలుఁదీవసుధ

నవిరామవిభుజీరి యసురశేషుడూరి ♦ తనభాతిబొగడియూరైవంబుదెగడి
కాకుత్స్థతిలకు లక్ష్మణుగొనియాడి ♦ కైకబోనాడి శోకంబునమతియు
మిథిలేశుకూతుర మేదినిబాక్తి ♦ రథునగోడల రాముని దేవి
వంతులైకావ నెవ్వరులేనిచోట ♦ బొలదిండిచెఱగొని పోవుచున్నాడు
తరులార నానహోదరులారమీరు ♦ ధరణీశ్వరునితోడ దగజెప్పరయ్య
సురలారమీరైన సురవైరిదాకి ♦ వెరవొప్పనాచెఱ విడిసించరయ్య
నిండినభక్తితో నిన్నాశ్రయించి ♦ యుండితిననుగావ నుచితమీవేళ
దగిలిన్నివైన గోదావరీదేవి ♦ జగతీశ్వరునితోడ జనితెల్పవమ్మ
ప్రల్లదుచేజెఱబడి చిక్కువడితి ♦ దల్లివైనను దయగావవలదె
భూదేవిరఘురామ భూపాలమణికి ♦ నీమరవస్థపెం పెరుగింపవమ్మ
వీరువారనక నీవిధమునజీర ♦ నోరెఱిగిదృష్టి నెచ్చి ప్రాణములు
ననుగావరయ్య కిన్నరులారపుణ్య ♦ వరులారఘునులార తాపసులార
కృతులారహితులార భేచరులారా ♦ వ్రతులార హితులార వనవాసులార
కరులారహరులార గంధర్వులారా ♦ నరులారసురలార నాగేంద్రులార
యనిపెక్కుభంగుల నమ్మహీతనయ ♦ పొనుపడిశోకి పభూదేవివడక
గౌతమివాంక ప్రక్కునిలిచె ♦ నాతరిసకలభూతాక్రోశమెసగె
నన్యాయమన్యాయమని ముమల్కపట ♦ సన్యాసిరావణు చందంబుదెలిసి
పొగిలిశోకాశ్రు పూరముల్దొరుగ ♦

మృగములుపినుచుండ మేతలుమఱచె
బఱులువాపోయెబవనంబులడదెగె వృక్షముల్వాడెన విలమయ్యెనభము
దిక్కులపగిలె నాదినమణినొగిలె ♦ దిక్కేదియనిధర్మ దేవతపొగిలె
వనదేవతలుచాల వగచిరిసాధు ♦ జనులెల్లనేడ్చిరి జానకిజూచి
అత్తవిహంగేంద్రు డరుణతనూజ ♦ సుత్తమసాహసు డొకకొండనుండి
యొక్కలుండగు జటాయువులిట్టువినియె ♦

నక్కటారఘురామ యనునార్తరవము
వినినంభమించిన్నెఅగందిదిశలు ♦ గనుగొని మొగమెత్తిగగనంబుజూచి
యజయుడై రావణుడా రాముదేవి ♦ పొదివియిమ్ములగొనిపోవుచున్నాడు
న డీవనంబున ననుగన్న మొదలు ♦ పోడిమిఘనమైత్రి బ్రోచురాఘవుడు
తగదికవర్జింప దైత్యునిర్జించి ♦ తెగువనమైవై దేహి దెత్తునొండే
యినకులాధిపునకు నింకప్రాణములనని మొననొప్పితు ననినిశ్చయించి
కులిశంబుధార శాకునకునెబ్బంగి ♦ నలవిగాకెగయు మహోద్రిచందమున
నురుళక్తిమైబెంచి యుంకించియెగసి ♦ బుడిపొరిగిరిశృంగములు నగ్గుగాగ

మరలించిపుక్కిటమాంసఖండములు ♦ధరణిపై యుమిసియుద్రగ భావమున
కరనఖంబులనున్న కరిసిహ్మశరభ ♦ శిరములంతంతకచ్చెరువుగాదొరుగ
బటుతుండరోచులు పటుదీధితులు ♦ చుటులకోపోగ్ర లోచనములువనర
బహుదూనిలంబుల బర్వతాగ్రముల ♦ వృక్షములివ్వరిగి దిగ్వారణుల్ నిండ
బఱగురావణుతమః పటలంబునడప ♦నరుదెంచు మధ్యందినాదిత్యకరణి
నాసన్నబలరావణాదిత్యుమింగ ♦ రాసియుగ్రతవచ్చు రాహుచందమున
వడిచేర్చికదియురావణరాహుమింగ ♦ దడయకచను దెంచు తార్క్ష్యనిభజ్ఞి
నిలునిలునిలుపోకు నిలుపోకుపోకు ♦ నిలునిలురఘురామ నృపచంద్రుదేవి
యంటిలరాక్షసయెంచు గొనిపోయెదింక ♦

నెటుపోయెదెటుపోయె దెదుబోయెవవు
పోయినబోసిను బోనీకునిన్నుఁ ♦ బ్రేయుదుఖండింతు విదలింతుద్రుంతు
దండింతుదండింతు దలలు త్తరింతు ♦ జెడుబెండుగనంచు సీతసీఱించి
యోడకోడకుదేవి యుగ్రరాక్షసుని ♦ నీడాడినీచెఱ నేవిడుపింతు
ననినసాపల్కు మహానిదాఘమున ♦పనమయూరికి ఘనధ్వనియునుబోలె
వేమఱగొంత గావింపగానలరి ♦ వాడినమోముతో వగలగుదుచును
నాసీతబల్కె జటాయువనన్ను ♦ నీసురకంటకుం డెత్తియుద్వృత్తి
మాయచేరాముల క్ష్మణులవంచించియోయన్నగొనియెగుచున్నవాడదిగో
యనిపల్కవినియంత నరుణనందనుడు ♦ఘనమైనకోపంబుకడిమియుదోప
నలుకమైరథమున కడ్డంబువచ్చి ♦ ప్రళయాభ్రనిర్ఘోష పటుభాషణముల
బలుమారుదశకంఠుధర్షించుకొనుచునిలిచియిట్లనియెనూనిదైర్యమెసగ
బరమపావనుడైన బ్రహ్మమన్మడవు ♦వరపుణ్యనిధిశ్రీవసుతనూజుడవు
ధనదానుజుండవు దానవాగ్రణికి ♦ వినుమిట్టిదౌత్యంబు విహితమీకు
జగదేకపతిరాము జనకాధుదేవి ♦ తగదోరికొనిపోవ దగదోరినీకు
ముదమునో రామునిముందు దేలేర ♦సుదతినిబ్బంగి తెచ్చుటబటుతనమొ
నీలంకయును నిన్ను నీబాంధుజనుల ♦ గాలుచుమోరి రాఘవుకోపవహ్ని
యెగిసిపడి యిటులేల గ్రోలెదవు ♦ నెరిగొనిపెను బాములేల్లొక్కధవు
యరువదివేలోండ్ల నతివృద్ధుఁ గన్న ♦ నెరుగుదోయెరుగవోయేజటాయువుకు

—:* రావణునితో జటాయువు పోరాట *:—

తపుణ్యసాధ్వీనివిప్పుడొప్పించి ♦ పోపొమ్మపోకున్న బొరిపుత్తునిన్ను
దుండాగ్రమునవిల్లు తునుకలుజేసి ♦ మండిశరవర్ష మర్మములుభేంచి
యడరిపైడైన ప్రాణాభిమానములు ♦ విడిపించిజానకి విడిపింతుననిన
నరదంబునిల్పియు ద్రగ్గుడైదైత్య ♦ వరుఁజిల్లివిలుగుణ ధ్వనిజేసియార్చి

ఘోరబాణము లేసి గోపించివిహగ ♦ వీరుడుదద్బాణ విహతులువిరిచి
యురుపక్షయుగమున నురముభట్టించి♦పొరిపాలములుజీరి భుజములుదన్ని
తరమిడికరసఖ తతుఁ డొప్పించె♦కరముకోపించి రాక్షసకులేశ్వరుడు
ఖగరాజు లెఱుకలుగాడనుగ్రంబు♦లగుబాణములుపదియడరియేయుటయు
దుండాగ్రమునవిల్లు తునుకలుజేసి ♦ ఖండించివడి బలాకలునేలఁగూలి
ధనుజేసుముకుటము ల్ధరఁ గొల్లనేసి ♦ పెనచిసారథిబట్టి ప్రేవులజేరి [యు
తలమీరిదనుజుర ధ్వములజండాడి ♦చలమొప్పనరదంబు చదియుమోదుట
విరథుఁడైదై తేయ విభుడుకంపించి ♦ ధరణిపై బడిలేచి ధరణిజగొనుచు
మాయాబలంబున మరిమింటికెగసి♦పోయెబోయినజూచి బోసికపేర్చి
యడ్డగించిజటాయు వాకాశవీథి ♦ నొడ్డినగతిదాకి యోరిపాపాత్మ
జుణిగియేలోకంబు జొచ్చినవైన♦తృణముగాబట్టి వధింతునిన్ననిన
తిరిగిరోషమున దైతేయవల్లభుఁ♦కరముగ్రమైన ముద్గరముపైచుటయు
నదితుండమున ద్రుంచి యతనిమస్తకము ♦

జదియంగనడచి కేశములు ద్రుంచుటయు

సురవైరికోపించి ప్రుక్కకదిసి ♦ యురువడిబఱిండ్రు నొడిసిరాదిగిచి
మొగిబట్టియందంద ముష్టిఘాతముల ♦ దగిలినొప్పించె నుద్ధతశక్తిమెరసి
దనుజేంద్ర విహగేంద్ర దారుణయుద్ధ ♦

మనిమిషాదులుచూచి యచ్చెరుపడగ

నర్థుడైనడిమిచే నంతరావణుడు ♦ కరముగ్రమైనట్టి ఖడ్గమంకించి
యొఱుకలుపదములునెఱసిత్రుంచుటయు ♦ నెరిదూలిఖగపతినేలపై వ్రాలె
వ్రాసినవైదేహి వగనొక్కవృక్ష♦మూలంబుబొదివిరామునిపేరుకొనుచు
వాపోవుచుండ రావణుడంకసీమ ♦ నాపరమపతివ్రతాంగనజేర్చినీచు
యంతసంతోషించి యాకాశవీథి ♦ నెంతయురయమున నేగెరావణుడు
అప్పుడుబ్రహ్మనులగు సుర్షినులు♦తప్పదురాముచే దశకంఠుడీల్గు
మనమనోరథములు మనకు సిద్ధించు♦ననిచెప్పికొని యబ్బిరఁడరుబీతి
ననిమిషపదమున కంతరావణుడు ♦ చనరయంబునసీతచరణనూపురము
సురవైరికత్పాత సూచకంబనగ♦నురువడిచనుదెంచి యుల్కపైబడియె
జగతిపై జాన్హవి జలధారలొలుకు ♦ పగిదిదైయాకాశ పథమునగుండి
చెలువకుచంబుల జెంపుహారములు ♦ దెలియకందద మేదినిదెగిపడియె
నాలోకసీత హాహారవంబెసగ ♦ లోలోనగడు నడలుచుబోయిపోయి
యటఋష్యమూకంబునందువానరులు ♦ బటుసత్వలేవురుబరికించికాంచి
తనవస్త్రమునగొంత తగజించిపుచ్చి ♦ తనభూషణంబులుతా నెబంధించి

పీరైన రామభూ విభునకీవార్త ♦ లారయ తెలుపరె యనుబుద్ధినపుడు
తడయక రాముచే దళకంతుడింక ♦ చెడునంచుమఁడియ వైచిన బాగుదోఁప
వారియధ్వంబున వైచియుబోవ ♦ వారునుదాచిరి వడిబుచ్చిదాని
డనుజాధిపతియంత దళరథాత్మజులు♦తనవెంటవత్తురక్ తల్లడంబొదన
వెలవెలబారుచు వెనక్కుజూచుచును♦తలకుచువడి సముద్రముదాటిపోయి
జడిగొన్నమరణసూచకనిమిత్తములుపొడసూపగనిరయంబునలజ్రజొచ్చి
యనుపమవివిధ భోగాస్పదంబైన♦తననగరికివచ్చి తగురాజసమున
జనకపుత్రికదన సకలసంపదలుఁ♦మునికొనియెంతయు ముదమొప్పజూపి
యివెనానివాసంబు లివినాధనంబు♦లివెనాతురంగంబు లివెనాగజంబు
లివియేరుదివిజుల నెల్లభంజి చి♦తివుటమైదెచ్చిన దివ్యరత్నములు
నీవెకుబేరునిగెల్చి యేనుగైకొన్న ♦ మదికింపుగావించు మణిపుష్పకంబు
వీరెనాకుడిగముల్ వేర్వేరజేయు♦చారణామరనిద్ధ సాధ్యకామినులు
వారెనామాట గర్వమునగైకొనక♦ కారాగృహంబుల గాసిల్లుసతులు
అవెనాట్యశాలలల్లవె కేళివనము♦లివెచంద్రశాలలో యిందీవరాక్షీ
కరమర్ధినింతకుం గర్తవైనీవు♦ యురుదారభోగింపు మఖిలవస్తువులు
ననవుడుతృణఖండమతివచేపట్టి♦కొనిపల్కెవానిగైకొనక యెంతయును
ఓరినీకీపాప మూరకబోదు♦ఘోరాగ్నియైనిన్ను గొనగొల్చుగాని
నిడివిగాబ్రతుకరు నీవునీవారు♦చెడిపోవగ వారు సిద్ధమ్మిమాద
రామబాణానల రాశిలోమునిగి♦నీమేనుపడికాలి నీరుకాకున్నె
ఘనమైనయీపాతకము లొంటదీర ♦ దనిబల్కివైదేహి యందందపాగిలి
యిట్టిట్టిరాక్ష్యంబు లీవునాచెవుల ♦ బెట్టితినేడునాపెంపెల్ల బూలిసె
నామానమిటుచేసె నన్నింతపఱచె ♦ నేమనివిలపింతు నింకనావిధికి

—*: జనకజను అశోకవనమునందుంచుట :*—

ననిమహారోదన మందందజేయు♦దనమదిగోపించి దనుజవల్లభుడు
తెరగొప్పనప్పుడు త్రిజటాదులయిన♦తెఱువఁబిల్చి ధాత్రీపుత్రిజూపి
యెందునేమఱక మీరందరుగాచి♦పొందుగాననుబొంద బోధింపుడనుచు
నెనసినకడక సీయింతినశోక♦వనములోనిడికొని వర్తింపుడనుచు
బనిచికాపుడుబెట్టి పజ్ఝ్రకంధరుఁ♦తనమదిమదనాగ్ని దరిగొననుండె
మాయామృగంబైన మారీచుజంపి♦యాయెడరాముఁడన్య మృగంబొకటి
చంపితన్మాంసంబుచర్మ్మంబుగొనుచు♦నింపొందమరలితానేతెంచుచోట
ప్రాయజంబు కరవంబునకు గుందుచును ♦

అయ్యాసమొందుచు వటవచ్చివచ్చి

రామభూపాలు డరణ్యమధ్యమున ♦ సౌమిత్రిబొడగని చారభీతిల్లి
యకటలక్ష్మణుడ నాయాజ్ఞగైకొనక ♦ వికలదైర్యమున వివేకివైయుండి
యత్తన్విసీత నా యడవిలోవిడిచి ♦ వత్తురెయిక్లేల వచ్చితివీవు
జగతిలోగల్లు రాక్షసులెల్లమనకు ♦ బగయూటయెరుగవే పరికించిచూడ
గులహానిగుణహాని గురుధర్మహాని ♦ తలపోయవలదొకో తమ్ముడానీవు
అనినలక్ష్మణుడప్పు డతిభీతినొంది ♦ యనయంబుగంపించి హస్తములొగిచి
జగతీశనాకిటు చనుదేరతగదు ♦ తగకున్కియెరుగుదు తైలోక్యనాథ
మాయామృగాకృతి మఱిమిమ్మ్రడిప్పి ♦ పాయకమీదివ్య బాణాగ్నిశిఖల
గూలుచున్న యాకుటిలరాక్షసుడు ♦ హాలక్ష్మణా యనునార్తరవంబు
సీతామహాదేవి చెవిసోకనపుడు ♦ భీతిల్లిమీదైన పెంపెల్లమఱచి
యన్నమీయన్న చొప్పరయబొమ్మన్న ♦ నెన్నడునెలుగింప డీదినవృత్తి
సౌమిత్రియనవుడు జానకిజూచి ♦ రాముని కేచారములేదు వినుము
పనిపడిమనయందు భయమంబుట్టింప ♦ ననిరాక్షసుడు క్రూరుడై జీరెగాని
యినకులాధపుడేడ నీదైన్యమేడ ♦ జనకజనీవేల చంచలించెదవు
అనవుడుగోపించి యద్దేవినన్ను ♦ వినరానిపల్కులు వెసదూరిపల్క
నేనునాయెదిలోన నెంతయువగచి ♦ దానికివనదేవతల సాక్షిబెట్టి
యిటయేనువచ్చితి నిక్ష్వాకుతిలక ♦ యటుగానదప్పుగా నవధరింపకుము
యని భాష్పలోచనుండై మ్రొక్కియున్న ♦ యనుజునికరముల నల్లనెత్తి
కనుగవదొరిగెడు కన్నీరుదుడిచి ♦ యనయంబువగచి యిట్లనియెరాఘవుడు
ఆజన్మశుద్ధుడై యఖలజ్ఞుడైన ♦ యాజనకునిపుత్రియై వార్తకెక్క
నాపుణ్యవతియు నిట్లాపటయెల్ల ♦ నాపదలకుమూలమని విచారించి
నిలువకవత్తురె నీయంతవాని ♦ కలుగంగదగునయ్య యతివమాటలకు
ననుచుసౌమిత్రినూరార్చియంతటను ♦ జననాథుడటనిజాశ్రమభూమి జొచ్చి
యిదియేమిలక్ష్మణ యీయాశ్రమంబు ♦

తుదిముట్టశూన్యమై తోచుచున్నదియు
పనదేవతానంద వచనఘోషములు ♦ వినరావువినరావు విహగనాదములు
ఏలమౌనివరు లీటుసంచరింప ♦ రేలకోసీత నాకెదురుగారాదు
కడుదీనమైబుద్ధి గలగెడునాకు ♦ ఎడమకన్నదిరెడు నేమకోనేడు
ఇక్కానలోపల నేనునునీవు ♦ నక్కటాయేముఖ మనుభవించెదమొ
అనిపర్ణశాలకు నటుచేరవచ్చి ♦ దినకరురుచిలేని దినలక్ష్మిలోలి
రేరాజుకళలేని రేయనుబోలి ♦ శారికలేని పంజరమునుబోలి
నెనయుకోయిలలేని యెలమావిబోలి ♦ గనుగొనవిన్నయై కడువాడుచారి

యున్న చందముజూచి యుల్లంబుగలగి♦విన్ననై ధృతిదూలి వెలవెలబోరి
పన్ని శోకరసంబు ప్రజహించెననగ♦గన్నులబాష్పంబుకణములుబొటబొట
వెదవులుదడపుచు ప్రీతిప్రాణులు♦చెదరతమ్మునిజూచి శ్రీరాముడనియెఁ
బోలజూచితి నేను భూమిజపర్ణ♦శాలలోపలనున్న చందంబు లేదు
పొదలపువ్వులుకోయబోయనో లేక♦వెదుకకొండొక ప్రోవవెడలెనోగాక
సరసులగ్రీడింప జనియనోగాక♦కడునుగ్రముగభీతి గాగెనోగాక
డాసినపులులకై డాగెనోగాక♦యీనునిగొనియెక్క డేగెనోగాక
యేచందమోనాకు నింతయుదెలియ♦దేచందమునసీత యిందులో లేదు
అనివితర్కించుచు నాపర్ణశాల♦చనజొచ్చిలోపల సకలంబు వెదకి
జానకినాపర్ణశాలలోపలను♦గానక ప్రాణముల్గ గికంపి చి
మనసెల్లచెడిమేను భ్రాన్తిబోధ♦మనురవిళోకాబ్ధి నస్తమించుటయు
భ్రాంతియన్జీకటి ప్రబలమైపర్వి♦నంతరంగముగప్పి యతులుదప్పి
మఱి లెడుధృతిగప్పి మానంబుదప్పి♦నెఱసినవికలుడై నేలకుప్రాలి
వదలకసీతకై వగచెడినన్ను♦బ్రిదిలిపోసిక నొప్పించెనీవగలు
నీవలనాకిప్పు డేప్రోవఁ చ్చె♦నేవె టధరియింతు నింకనీవగలు
నేమయివచ్చితి నిశాకననము♦కేమాటలాడెద నితనితోనింక
నేనన్నయితనికి నితడునాతమ్ముఁ♦డేనునీతడుగూడి యెట్లుపోగెదము
అనువిచారముబుద్ధి నణుమాత్రమైన♦నునుపనేఱకరాము డల్లంబు గలిగి
మదనవేదనలనున్మత్తు చంతముఱ♦బెదరిచూచుచువన పెంపెల్లదూలి

—*: శ్రీరాముడు ప్రలాపించుట *—

తనుమధ్యనీవింత తడవెందుబోతి♦వనుచూచునిందురమ్మని చేరబిలుచు
ప్రియమొప్పఁబైబడు బెనచిరాదిగుచు♦
బయలుకొగిటజేర్చు బలుమారువగచు
నాయ్యనమూరార్చునాకకో తవడికి♦నాయ్యెనదనలోసననాకకొంతదెలియ
యక్కటాసౌమిత్రియవనీసుతనూజ♦యెక్కడబోయెనో యేమైనయడియె
వెలదినడుగులచొప్పు వెదకియుగాక♦జలజాక్షియీపర్ణశాలలోలేదు
ఏదెసబోయెనో యిందీవరాక్షి♦కాదాకోయిది దండకావనభూమి
యీదెసకాదాకో యీపర్ణశాల♦కాదకోరాముడగానాకోయేను
ఐననాప్రాణంబు లకటయీబొంది♦లోనన్నెట్లున్నవి లోలాక్షిభాసి
పూనియీయెడ ప్రాణములతగులోసి♦శానై నదివికేగ దలచితివేని
వ్రతమునిండింపక వచ్చేవిడెట్టి♦సుతుడంచుననుగణించునె దశరథుండు
కాదేనివ్రతము సాంగంబుగాదీర్చి♦మేదినిఁబాలింప మిన్నకపురికి

జనినచోమిథిలుడచ్చటికిరా నతని♦గనుగొనగా సిగ్గుగాదొరోనాకు
వట్లుగానన్ను సీవడవిలోవిడిచి♦పటుబుద్ధిపురికేగి భరతునిగాంచి
తనయనుమతిసర్వ ధరణిపాలింపు ♦ మనిచెప్పికైకకు నాసుమిత్రకును
కౌసల్యకును జనకజచన్న తెఱుగు ♦ నాసుద్దియును దెల్పి ననుమదినిల్పి
మనిరాఘవుడురెప్ప లల్లననార్చి ♦ జనకజ మునుపర్ణశాలలోనుండి
పోయినగతిప్రాణములు దన మేన♦బోయినగతిగాగ బుద్ధించింప
నప్పుములత్మ్రుణుండన్న చందంబు♦తప్పకచూచి యెంతయుశోకమంది
యేతల్లిపనిసేతు నేతల్లిగొలుతు ♦ నేతల్లిదల్లిగా నిటమీదటంతు
నినకులాధిపుశోక మేత్రోవమాన్తు ♦ దనకుదల్లులకును దనసోదరులకు
నెనయసీతనితోడి దెలోకమగును♦మనువంశమంతయుమడిసెబొమ్మనుచు
వందందవిలపింప నంతలోరాము♦డొందినమూర్ఛతా నొయ్యనదెలసి
తలకొన్నవగలతో దండకావనము ♦ కలయనాలోకించి కన్నీరునించి
వనజాక్షిజింతించి వగలురెట్టించి♦తనమదిశోకించి ధైర్యంబుడించి
పోయి తేసీతనా పొందెడబాసి ♦ పోయితోనను ప్రాణములతోడడించి
పొరిసురాసుర పూజార్హమవక ♦ హరుపిల్లువిఱచితి నతివనీకొఱకు
బరునిగాదలపోసి బ్రాహ్మణుడనక ♦ పరశురాముని భంగపఱచితిగడగి
నీరజలోచన నీకునైపూని ♦ యీరెండునిందలు నేగట్టుకొంటి
గడపటనుబాపె కష్టమైవంబు ♦ పడతినిందల బడపాలైతినేను
నీవేడుకలుచూచి నీకెనుప్రియము ♦ గావింతుననిపోయి కనకమృగంబు
చంపితెచ్చితిదాని చర్మంబుయిదియె ♦ యింపారనెవ్వరి కిత్తునేనింక
మదినెల్లసుఖములు వఱచికానలకు ♦ వదలకనినునమ్మి వచ్చినచోట
నెనుగానలేనైతి నీచన్నత్రోవ ♦ గనిరయంబునవచ్చి కావలేనైతి
బరువడిజగమెల్ల బాలింపజాలు ♦ వరశక్తిగలిగిన బానిచందమున
మునుకొనిశరచాపములు దాల్చిఘోర♦వనదుర్గభూముల వర్తింపవచ్చి
పెనమతిమావారి పెంపెల్లతరచి ♦ పడతుకనిన్ను గోల్పడితిదీయిచట
యేణాక్షినినుబాసి యీశరీరమున ♦ ప్రాణంబులెబ్బంగి పట్టుదునింక
మేదినీతనయనీ మేనితోబాసి ♦ యేదెసభరియింతు నీదేహమింక
నెలతయీవిరహాగ్ని నీదులావణ్య♦జలరాశిమునగక చల్లార్వరాదు
తగిలియీశోకాబ్ధి తరుణినీమేను♦తగుతెప్పగాకొటు తరియింపవచ్చు
మగువనీపాలింద్లు మరుగుగాకున్న ♦ నొగికాముశరముల నోర్వరాదింక
నన్నట్లుగొనిపోయి నలినాక్షిపదప♦నిన్నిటుగొనిపోయె నేడింకమనల
నిరువుర బాపిన యీదైవమునకు♦నరుదెందుగల దసాధ్యము లెందుగలవు

కోమలినిన్నెత్తు కొనిబోవునప్పు♦డేమనిపలవించి తేమంటినన్ను
నేదేశములకేగి తెందున్నదాన ♦ వేదుఃఖములవేగ దేమిజేసెదవో
యెవ్వరుగొనిబోయి రేత్రోవబోయి ♦ లివ్విధిపాటిల్లె నేనేడుమనకు
నీయట్టిచతురాలు నీయట్టిముగ్ధ♦నీయట్టిలావణ్య నిధియెందుగలదు
కలదటోయొకనాడు కరమర్థిన్నన్ను ♦గలసివినోదింప గమలాక్షినాకు
జలజాక్షినినుగూడి సాకేతపురము♦కలవాడనికాని కాననొండొకటి
యిదిమహారణ్యమై యిప్పుడుతోచె♦నిదిపర్ణశాలయై యిప్పుడుతోచె
నిదినాకుదుఃఖమై యిప్పుడుదోచె♦నిదినాకుదపమునై యిప్పుడుదోచె
నేలమహీపుత్రి యేలమృగాక్షి♦యేలనన్నోజాస్య యేలలతాంగి
యేలవధూమణి యిన్నిచందముల ♦గ్రాలుచునున్నాడ గటకటా యనవు
అలసయానముల బాగంచలకిచ్చి♦లలితాంఘ్రి రుచిప్రవాళములకు నిచ్చి
వరకుచోన్నతిచక్ర వాకులకిచ్చి ♦కరముల కెంపు పంకజములకిచ్చి నిచ్చి
మెయిచాయ్రొక్కారు మెరుగులకిచ్చి♦నయనవైభవము మీనములకు
చల్లనిముఖకాంతి చంద్రునకిచ్చి ♦తెల్లనినగవు చంద్రికలకునిచ్చి
చెలువంపుపలుకులు చిలుకలకిచ్చి ♦యలకలనునుకాంతి యళులకునిచ్చి
సన్నంపునడు మాకసంబునకిచ్చి ♦నిన్నుదైవమ్రింగె నేనేడుసీత
హావామలోచన హాపద్మగంధి ♦హావారిజానన హాసీతయనుచు
వినశోడై రామభూ విభుడుపల్వగల♦దవిలిదీనతబొంది తమ్మునిజూచి
యేదెసజోతునో యిందీవరాక్షి ♦పోదమాలక్ష్మణ భూమిజ వెదుక
యెలసియాపొదలలోనున్నదోపోయి ♦పిలుతమాలక్ష్మణ పృథ్వీతనూజ
యేతరుజాడల కేగెనోయింతి ♦చూతమాలక్ష్మణ శుకమంజువాణి
నెత్తమ్మికొలకుల కేగెనోయరసి ♦వత్తుమాలక్ష్మణ వనజాక్షిననుచు
ధరియింపరాని వేదనలతోరామ♦ధరణివల్లభుడు గాతమిచేరబోయి
ఓలోకపావని ఓలోకమాత ♦యీలోకపావని యెరుగవేసీత
ఓలోకబాంధవ యోధర్మపాక్షి ♦యేలీలనైన సీవెరుగవేసీత
యోసర్వసంచార యోజగత్ప్రాణ♦యాసీతనెరుగవే యనఘునీవైన
నెలతీగకానవే యలినీలవేణి♦జలజంబకానవే జలజాతగంధి
హరిరాజకానవే హరిరాజమధ్య♦కరిరాజకానవే కరిరాజగమన
హరిణంబకానవె హరిణాయతాక్షి♦పరభృతకానవే పరభృతవాణి
యళినాథకానవే యళినీలవేణి♦దిలకంబకానవే తిలకాంచితాస్య
ననుచువిభ్రాంతిని నట్లయందంద ♦జనిచనియడుగుచు జాలిదూలుచును
యెడపకనిబ్బంగి నెందువై దేహి♦నడవిగానక జనస్థానంబు వెడలి

—:* లక్ష్మణుడు రాముని శాంతిపరచుట *:—

విన్నవై విరహాగ్ని వివశుడై యున్న ♦ యన్ననువీక్షించియనియె లక్ష్మణుఁడు
అన్నసీవఖిల లోకారాధ్యపరుడ ♦ వున్నతచిత్తుండ వురుబలాఢ్యుడవు
ఇంతికై వెనుకబడి యిన్ని చందముల ♦ నింతశోకింతురె యినకులాధీశ
యీమోహశోకంబు మీటునీకుగలవె ♦ తామసమోహనార్థముగాదె జగతి
నరుదారనీవు విల్లందితివేని ♦ సురలైననీదిక్కు చూడనోపుదురె
యసమానసత్త్వ వశ్యలేశనీవు ♦ వసుధీశనాయంత వాడునీబంటు
నక్కటానీకసాధ్యము లెందుగలవు ♦ తక్కకనీపేర్మి తలపవుగాక
యనినరాముడు శోకమంతయునుడిగి ♦ తనమది దెలివొంది తమ్మునిజూచి
యేనింకనిటమీద నెన్ని చందముల ♦ జానకినెడబాసి సైరింపజాల
వారకనాదు దుర్వారబాణముల ♦ ధారుణీతలము విచారించిచించి
పాతాళవాసుల బట్టిసాధించి ♦ సీతాంశుముఖమైన సీతసాధింతు
కాదేని సప్తసాగరములుగలచి ♦ మేదినిధరములు మెటికినుగ్గాడి
యీరసంబున దిగ్గజేంద్రకుంభములు ♦ దారించిమేది సీతనయసాధింతు
కాదేనియష్టదిక్పాల మర్మములు ♦ భేదించియాదిత్య బింబంబుద్రుంచి
పారిపారినక్షత్రములు డుల్ల వేసి ♦ ధరణిచీకటిచేసి తరుణిసాధింతు
కాదేని సకలరాక్షసులభస్మంబు ♦ గాదివ్యశరములు కడకమైనేసి
యవనియరాక్షస మైయుండజేసి ♦ తివుటమైనేడు వైదేహిసాధింతు
గాదేనిబ్రహ్మలోకంబెల్లగలచి ♦ యాదిమబ్రహ్మసంహారంబుజేసి
బలసిజీవులకెల్ల భయముబుట్టించి ♦ నెలకొన్నకడిమిమై నెలతసాధింతు
నీరీతిభుజశక్తియే జూపకున్న ♦ జేరివిన్నకసురల్ సీతజూపుదురె
అదెచూచునాదు బాణావళిశిఖలు ♦ పొదలుచునున్నవి భువనంబులదర
నదెచూడువైదేహినే విజృంభించి ♦ త్రిదశులెచ్చ సాధింతునేననుచు
నాదవిలోకములకు నుత్పాతహేతు ♦ వుటయించెననుభాములురకనిక్కించి
బలసిజీవులతోడ బ్రహ్మాండమెల్ల ♦ నలిజేయుసంకర్షణ స్వరూపంబు
రూపించిలయకాల రుద్రుండువోలె ♦ కోపించివిల్లందు కొన్నమాత్రమున
దలకెభూతములు భూతలమెల్లవణకె ♦ గలగెలోకంబులు గగనమల్లాడె
బ్రహ్మాండభాండముల్ పగిలినట్లయ్యె ♦

బ్రహ్మమంత్రముదప్పి రవిదప్పనడచె
నక్షత్రములుడుల్లె నభవుండువెఱచె ♦ యుడుదేవాసుర లాత్మబేల్పుడరి
యత్తరిసౌమిత్రి యూరాముజూచి ♦ చిత్తంబుభయమంద చేతులుమొగిచి
కాకుత్థ్సనీవతి కారుణ్యనిధివి ♦ లోకరక్షణకళా లోలచిత్తుడవు

జనకజకై పూని సకలలోకములు♦మునుమిడినిర్మలముగ సేయదగునె
నొండొండవనములునొగిసముద్రములు♦నిండినపురములునిఖల దేశములు
అలయకవై దేహి నరసిలేకున్న ♦ జలముపెంపునమరి సాధింతుగాక
యనిలత్మ్మజుడుబల్క- నతనివాక్యములు♦వినికోపముడిగిశాంతిల్లెక్కడించి
యఖలేశుడగురాముడటదక్షిణాభి♦ముఖుడునై తానుతమ్ముడుబోవుచుండె
నాతరితెరువున నందందనలిగి♦సీతకొప్పుననుండి చిందినవిరులు
నాతన్వియొజ్జ హారరత్నము లు♦నాతతమణిమయం బైనయూనాతి [ర
పదనూపురములుర్వబడియున్న జూచి ముదముతోకంబునుమార్చుకొనగదు
నప్పుడురఘురాము డాత్మచింతించి♦తప్పకెవ్వడొకార్యదానవు డొకడు
కుటిలకుంతలినెత్తికొనిపోయినాడు♦కటకటాయనిత్రోవకనుగొనుబోవ
నంతనాతెరువున కనతిదూరమున♦నంతంతరాక్షసు నడుగులచొప్ప
నఱయుచునఱయుచు నందందబోవ♦గరమర్థిజూచిరా కమలాప్తకులులు
రాలినయెరకలు రక్తపంకమున♦గూలినసూతుపై గూలినరథము
తేర్కిందటబడి తెగినయశ్వములు♦ధారుణిబడిన పతాకఖండములు
విరిగిముందరనున్నవింటితున్కలును♦అరిమురిబడియున్నయస్త్రశస్త్రములు

—*: జటాయువుకు యగ్ని సంస్కారము సేయుట :*—

గనిలత్మ్మజుడుచూపగడుచోద్యమంది ఘనులెవ్వరోయింతకదనసౌఖ్యంబు
లనుభవించినవార లనియివ్విధంబు♦గనుగొలుతలపున గాకత్థ్యకులుడు
దెరువంతకంతశోధించుచుముంద♦ఱరుగుచోరఘురాముడాసమీపమున
నెలమినెంతయుదూలి యొఱకలువిఱిగి♦కలయనెత్తుటదోగి కాళ్ళునుదునిసి
పవిచేతగూలన భార్యాదియగ ♦ వివశుడై పడియున్నవిహగేంద్రుజూచి
సౌమిత్రిచూచితె చపలరాక్షసుడు♦భూమిజమ్మింగిదా పొడచూపనెఱచి
చలియించి పక్షివేషమునన్నాడు ♦ బెలుకఁదీవీని జంపెదనంచుకడగి
ఘనచాపహస్తుడై కదిసినరాము♦గనిపక్షివిభుడు గద్గదకంఠుడగుచు
నెత్తురుగ్రక్కుచు నిట్టూర్పులెసగ ♦ కత్తుకబాణముల్ గుదిగొనబలికె
ధరణీశయేను మీతండ్రికిసఖుడ♦బరగంగగశ్యప ప్రబ్రహ్మపౌత్రుడను
అరుణాత్మజుండ జటాయువన్నాడ ♦ జరియింతునడవుల శ్లోకాంగముల
వసినాదువృత్తాంత మంతయునీకు ♦ వినుపింపనేమున్న విశదంబుగాగ
నట్టివానికినిట్టి యాపదయెట్లు ♦ పుట్టెనటన్నయో పుణ్యాత్మవినుము
వలనొప్పనేడు రావణుడునీదేవి ♦ యెలమిమృచ్చిలిగొని యేగుచోనేను
పోనీకనడ్డమై భూరిసత్వమున ♦ వానితోబోరాడి వసుధగూలితిని
ఇదెవానికేతు సూతాశ్వసమేత♦విదితరథంబాది విరిగెనాచేత

జలముననుడువీధి జపలరాక్షసుడు ♦ నెలతుక గొనిపోయె సీవురావైతి
నేనునీకీవార్త యెరుగింపగంటి ♦ పూనినీశుభమూర్తి పొడగానగంటి
నతిపుణ్యకృతినైతి ననివిన్నవింప ♦ మతిలోనశోక మిన్నడిగరాఘవుడు
విల్లటబత్తువై చె వినశుడైధరణి ♦ డెల్లిసౌమిత్రి బోధింపగా దెలసి
యయోధ్యామహాత్మ జటాయువాసీకు ♦ నీయవస్థలువచ్చె నేమదర్థముగ
ననిజటాయువుదేహ మందందదడవి ♦ తనురక్తమంతయు దానెపోదుడిచి
తమ్మునిజూచి యీతడుమనకొఱకు ♦ నిమ్మాట్కిరావణు నెదిరిపోరాడె
యిటువంటిపుణ్యాత్ము డెందైనగలడె ♦ యటుగానదివికీతడరుగకమున్నె
రావణుడీలెడి రాజధానికిని ♦ త్రోవయువాని బంధురపరాక్రమము
అన్నియునడుగుమీవన్నలక్ష్మణుడు ♦ క్రన్ననరఘురాముకార్యగహాయు
నాజటాయువు నిర్జరాదివిధేయు ♦ నోజతద్విధమెల్ల నుచితోక్తినడుగ
గొన్నిమాటలు పేరుకొనగసుతికకు ♦ గ్రొన్నెత్తురొల్కబల్కులకెడులేక
నతులపుణ్యోదయుం డగురాముజూచి ♦ మతిలోననాతని స్మరణయేమఱక
మోక్షపదానందమునబులకించి ♦ పక్షీవల్లభుడంత ప్రాణములిడ్డిచె
ధరణీశసుతులంత దశరథాధీశు ♦ మరణంబుకంటెను మదిజాలవగచి
విహగవల్లభునకు వేదోక్తవిధుల ♦ దహనాదికృత్యము ల్దగనాచరించి
యంతవేవేగ ప్రాంచారణ్యమునకు ♦ నంతయుగడకతోనేగియచ్చోట
నానాలతావృక్ష నగమృగోదగ్ర ♦ మైనట్టియొకకోన నందేగుచోల
నెఱిసినకురులును నిడుదకోఱలును ♦ పఱుపైనకడుపును బడబాకినోరు
మిసిగ్రుడ్లకన్నులు మిగాళ్ళదాకు ♦ విడిపడ్డచన్నులు వెట్టిచిన్నెలును
నలరనయోమఖ యనుదైత్యవనిత ♦ కలిమిసౌందర్యలక్ష్మణునిలక్ష్మణుని
గనుగొనికామించి కరమంటబట్టి ♦ తనుబొందరమ్మని తఱితీపుసేయు
జుప్పనాతికినెట్టి సుఖమిచ్చెదాని ♦ కప్పాటుపడిధార ననువారనొసగి
దుందుభిపటహాది తూర్యనాదముల ♦ క్రందునకంటె వెగ్గలముగాఁదివి
ముందరనొక ప్రేత ప్రేయంగవాని ♦

చందంబు గనుగొని చనుచురాఘవులు
యోజనాయతబాహుడొగిబారసాచి ♦ యేజంతువులనైన నేపుమైకొడిసి
యటిమునకి ర్రింగుచునావలించుచను ♦ జుఱుబుచ్చిమస్తకశూన్యుడైనిలచి
యుదరంబునోరుగా నునృకబంధు ♦ వివళితబహుజీవ వివిధకబంధు
త్రిదశనిర్భంధుసందీప్తమదాంధు ♦ గదిసిరాముడుసూచికడుచోద్యమంది
వానునుదనకర ద్వయమునవారి ♦ వేడిమిచెడబట్టి వేవేగదిగువ
నన్నశూచి యిట్లనియెలక్ష్మణుడు ♦ ననువీనికి భక్షణముజేసిమీరు

సీతనన్వేషించి చేకొనిసకల ♦ భూతలంబేలంగ బొమ్మన్నవతడు
చింతించుచునువాని చేతులవెంట♦గొంతదూరమువచ్చి కూర్మితమ్ముఁడు
తానునుబుద్ధి నె తయువిచారించి♦పూనికెయీర గొబ్బునవొఁ అల్చెరికి
కడువాడిఖడ్గముల్ గైకొనివాని♦కడిదిచేతులురెండు ఖండించుటయును
నుబ్బెల్లచెడిదైత్యు డొరలుచుగూలి♦గొబ్బున తెలివి గైకొని వానిజూచి
మీరెవ్వరనుడు సౌమిత్రిసర్వంబు ♦ శ్రీరాముచరితంబు జెప్పినరాడు
వినుట చేగొంత విజ్ఞానమొదవి ♦ తనదువృత్తాంత మంతయుచెప్పదొణగె
దనువనుదివ్యుండ ధరణీశయేను♦ఘనమైనమునిశాప గతినిట్టులైతి
గనకగర్భునిచేత గామరూపత్వ♦మునుచిరంజీవిత్వ మునుగాంచిక్రొవ్వి
యిట్టిరూపముదాల్చి యెల్లసంయములబట్టిబాధింపుచో బరమకోపనుడు
సూఁశిరుండను శోభిల్లుమునికి ♦ నీలోకమునదొల్లి యెగ్గుగావి చి
నతడువిరూపుండవై యుండుమనిన ♦ నతనిప్రార్థించిన నతడుమీవలన
నతులశాపవిముక్తి యగునంచుబలికె♦మతిలోననదియెల్ల మరువకపిదప
నదియాదిగానిట్టి యాకృతిబూని ♦ భద్రశేంద్రునాజికే లెమ్మనతడు
కంఠంబు తలతోడ గడుపులోబోవ♦కుంఠితంబుగ్రవేసె గులిశపాతమున
ననినరాఘవుడు దశాననుచంద ♦ మనఘునీవెరుగుదే యనినవాడనియె
నెనుగుదువాని మాసిద్ధశాపమున♦నిరుకచాలదునాకు నీశరీరమున
ననల బుదరికొల్పుడామీఁదమీఁక♦వినుపింతు దెలియఁగవ్విధమన్నవారు
దనువుశరీరంబు దగసంస్కరింప♦నఁలునకాదేహ మాహుతియయ్యె
నతడంతదివ్యుఁడై యాకాశవీథి ♦ నతులవిమానంబు నందుండిపలికె
నోరఘురామ యాయోధనోద్దామ ♦ కరుణ్యకారుణ్య గాంభీర్యధుర్య
కాకుత్థ్సతిలక నీకారుణ్యదృష్టి ♦ నైకొనినొత్తోఁటి పదమందగంటి
ననినుతియించియో నరనాథచంద్ర ♦ వినుమింకరావణు విధమెల్లనతడు
ధనదానుజుడుపుల స్త్యబ్రహ్మకూర్మి♦మనమడుతనతపోమహిమమెప్పించి
నలువచేవరము లున్నతి గాంచినాడ ♦ చెలఁగిదిగ్విజయంబు చేకొన్నవాడు
తొలివేలుపులకెల్ల దొరయైనవాడ ♦ కలవేపులకెల్ల, కంటైనవాడు
బలుతలల్బడియును బాహులిర్వదియు♦గలవాడులవణ సాగరభేయమైన
లంకాపురంబుపాలన సేయువాడు ♦ బింకానరజితాద్రి బెఱికినవాడు
యనిచెప్పిరావణు డాసీతగొనఁచ♦బనినమార్గముజెప్పి చనుచునాదనువు
మరిత్రోవగురుతులు మార్గంబునందు ♦ తరుచై నవస్తువుల్ తప్పకతెలిపి
మీరింకపంపా సమీపంబునందు ♦ నారూఢిమతి మతంగాశ్రమంబొప్ప
నమ్మునిశిష్యు రాలైనట్టిశబరి ♦ మిమ్ముపూజించు నమ్మెలతయున్నెడకు

మీరుబొండిటమీకు మిహిరసూనునకు ♦ గూరిమిజెల్మిగల్గును దానివలన
జానకిపొందును సామ్రాజ్యపదవి♦పూనికాతురటంచు బోయెనద్దివికి
దనువిల్లుదివ్య పదంబునకరుగ ♦ మనువంశతిలకులు మరునాడుకదలి
పంపాసరోవర పశ్చిమస్థలిని ♦ సంపూర్ణతరులతా సంపదబొదలి

—:* రామలక్ష్మణులు శబరిని గాంచుట *:—

ప్రబలపుణ్యములకు పట్టైనయట్టి ♦ శబరియాశ్రమ వనస్థలికిబోవుటయు
నెదురేగిసద్భక్తి నతియూరాము ♦ పదములకునుసాగిబడి మ్రొక్కినిలచి
దశరథవరపుత్ర తాటకాజైత్ర ♦ కుసికసంభవయాగ కుశలప్రయోగ
చిరమునిధ్యేయ శిక్షితతాటకేయ ♦ పరమగంగాతీర పాదసంచార
పదరజోనిర్ముల్య పాలితాహల్య ♦ విదళితహరచండ విపులకోదండ
భీమమూర్ఖరామ బిరుదాభిరామ ♦ కామితపితృవాక్య కరణసుశ్లోక
ప్రకటవిరోధ విరాధనిరోధ ♦ సకలమునిత్రాణ సత్యప్రవీణ
ఖరదూషణాది రాక్షసశరచ్ఛేది ♦ మరణార్ధమారీచ మర్దనారాచ
కీతావియోగ సూచితమోహరాగ ♦ ఖ్యాతఖగాధ్యక్ష కల్పితమోక్ష
యలఘువిక్రమధామయతిపుణ్యనామ♦నెలకొనిరఘురామనినుజూడగంటి
పరికింపనాతపః ఫలమెల్లగంటి ♦ నరుడైనపుణ్యంబు లన్నియుగంటి
గాకుత్థ్సతెరువున గడుడస్సితెందు♦పోకమాయాశ్రమంబున నేడునిలువు
మనఘాత్మనాగురుండైన మతంగ♦మునిచేతమీకథల్ముకువినియుండు
సీవాద్యుడవుసర్వనిగమవేద్యుడవు ♦ కావుననీనుతుల్గావింపదరమె
యిదియే మతంగమునీంద్రునాశ్రమము ♦ విదితతపశ్చర్య విశ్రాంతికరము
ననియామమహత్వంబు లన్నియుదెల్పి♦వనమూలఫలములువలనొప్పదెచ్చి
యిచ్చినభుజియించి యెలమితోరాము ♦ డచ్చటభీతిమై నారాత్రినిలచి
ఘనజటాబంధిక శబరినాశబరి ♦ గనుగొనిమరునాడు కాకుత్థ్సుడనియె
తరమిసిమికుల సీతాదేవియోగాగ్ని ♦ దరికొనియెంతయు దలకుచున్నాడ
నొకచోటనిలువ లేకులుకుచున్నాడ ♦వికచాబ్జముఖసీత వెనకబోవలయు
పనివినియెదనన్న బరమసంతోష ♦ మునుబొందిశబరి రాముని జూచిపలికె
దనువునఘునుము ముందరజేయదగిన ♦ పనులెల్లదెల్పె నేర్పడమున్నెనీకు
నైననుమరియునే నదియెదెల్పెదను ♦ మానవనాథ సీమదికెక్కినట్లు
రావణుజంపెదు రామనీకూర్మి ♦ దేవిగూడెదవు సందేహంబువలదు
ఐననునే నాకులై పోవవలదు ♦ భానుకులాధీశ పరగనైనిపుడు
ఇనకులాధిపవిను మిటుబుష్యమూక ♦ మనునర్వతమునకు నరుగెమునీవు

సునిసితమతిసూర్య సుతుడు సుగ్రీవు♦డనువానరాధీశు డాకొండనుండు
తనవధూరత్నంబు తనరాజ్యపదము♦తనయన్నవాలిచే దాగోలుబోయి
యతడుశోకాతురుడై యున్నవాడు ♦ యతనికిగపిసేన ప్రమాణములు
అతనికివిశ్వాస మాత్మబుట్టించి ♦ యతనికినుపకార మవడజేసి
యతడునీవును గూడి యట్లప్రీతినరిగి ♦ యతిసత్వరావణు ననిలోనజంపి
బలవిక్రమంబుల బ్రస్తుతికెక్క♦చెలువొప్పసీదేవి సీతనైకొనుము
అనియెప్ప శబరికార్యములెల్ల జెప్ప♦తనగురువాక్యముల్దలచియాత్మణము
యనలంబుదరికొల్పియాయగ్నిలోన♦దనశరీరము వేల్వదా సమక్షై
ఆసమయంబున నంతరిక్షమున ♦ వాసవప్రముఖ గీర్వాణులందరును
మణిశృంగి దీప్యమానవిమాన♦గణసమారూఢుడై కనుగొనుచుండ
నారదసనకస నందనప్రముఖ ♦ సాకరమునీంద్రులు సంతోషమంద
బరమపరంధామబరమకల్యాణ ♦ బరిపూర్ణపరమాత్మబర మేష్ఠివినుతు
నవ్యయునవికారు నఖలాంతరాత్మ♦నన్యకృతనిఖలేశు నాద్యంతరహితు
భవముఖామరవేద్యు భవరోగ్యవైద్యు ♦

రవికులాంబుధిచంద్రు రఘురామచంద్రు
దనమనిల్పి యత్తటివలగొనుచు♦వినుతి చిశబరియూ విభునిసన్నిధిని
యనలునియందు రామార్పణంబుగను♦దనశరీరము వేల్చెదైవతానీక
మానిత దివ్యవిమానంబునెక్క♦నానావిధముల వర్ణనసేయసురలు
దేవలోకమున కెంతయువేడ్క♦జనియె దేవదుందుభులుధ్వనిమ్రోయ
ననలముఖంబున నారీతిశబరి ♦ యనిమిషసౌఖ్యంబు లందినయంత
రమణీయమూర్తులు రామలక్ష్మణులు ♦ నమితబలోద్రగులచొచ్చెటుగదలి
యనవరతాలోక మతిగుణానేక ♦ మునిలోకమగుఋశ్యమూకంబుగనిరి
తైలోక్యవిభుడైనతమరాకజూచి♦యాలోలమతిబొందియానందమంది

—:* రాముడు ఋశ్యమూకమునుజూచి హర్షించుట*:—

యనయంబునుబ్బెసు నశ్రుపూరంబు ♦ లనుసెలయేరుల నమరెనుదాని
ఱులమేరుమందర హిమశైలపతుల♦నలివీరినగియెసి నగవులోయనగ
సాంద్రంబులైయుండిచరుదీపింతు-చంద్రకాంతతోపలచ్ఛాయలదాని
సరసిజాసనుడు భూచక్రంబుమోద♦బరగబర్వతరాజు బట్టంబుగట్టి
శిరసునబెట్టిన సేనశాలనగ ♦ సురుశృంగమునజుక్క- లొప్పెడుదాని
సురుచిరమతిసూర్య సుతుడుసుగ్రీవు ♦ పరిభవించిన వాలిపై మండుచున్న
గతినూర్యకాంతముల్గలయువెలుంగు♦నతులప్రతాపోగ్రమై యున్నదాని
మెరుగులుగొమ్మలై మెరయనే తెంచి♦నెఱియసానువులపైనీలమేఘములు

పాలుపొన్నమదగజంబులుగాగదలచి♦మలయసామజముల మానైనదాని
కుంగజహారుమాళి నమరునాకాశ ♦ గంగయైయొప్పుల కరమొప్పుచున్న
యాయెడ్రగీడించు హంసమాలికలు ♦ మాయనివిధిశిరి మాలికల్లాగ
బహుశృంగభూరుహ కల్లవచయము♦విహితజటాజూట విభవమైయొప్ప
నాసన్నులై సిద్ధులర్థిసేవి ప ♦ నాసదాశివమూర్తి యననొప్పుదాని
బలభేది మొదలుగాఁబఱగు దేవతలు♦కలయనంబుధిద్రచ్చి కన్నవస్తువులు
ఘనివడితమలోనఁ బాలుపోకున్న ♦ మనిచిరోరయమృతపానోన్మత్తులగుచు
ఘుఱుచిరోయె తయు మంచితావగుట♦ తెలుగొప్పడాచిరో దీనిపైననగ
కల్పవృక్షంబులు కామధేనువు ♦ వేల్పుకన్నియలును వివిధౌషధములు
చింతామణులనెడు జెడనిపెన్నిధులు ♦ సంతానతరువుల సరినొప్పుదాని
గనిదానిమహిమకు గడుసోద్యమంది♦ యినవంశవల్లభుం డెంతయు బొగడి
యటలేనిభక్తితో ననజుండుగొల్వ♦ మెఱయునాశైల సమీపంబునందు
దరుచ్ఛతోగలు నిత్తమ్ములతోడ ♦ తఱులుపంపాసరో వరమునకరిగి
యందుననియతితో నాసరోవరము ♦ నందుగృతస్నానుడై రామవిభుడు
పాలుపొందదనకుదమ్ముడు తెచ్చియొసగు♦ఫలములజలము బరితృప్తిబొంది
తనరారుతీర తరువులసీడ ♦ ననుజన్ముడనుదానుం నర్దిదీపింప
నంతలోరఘురాముడా వనంబెల్ల♦ నెంతయుగనుగొనియటఁజోద్యమంది
విలసిల్లునొకచూత వృక్షంబునీడ ♦ వలయుచుశైత్యమై నర్థితోనుండి
సీతించిరఘురాము డేపుదీపించి♦వృక్షంబుపరికించి వెలయనిట్లనియె [లు
ననవాసమిది మొదల్వచ్చినతుదయు ♦ ఘనమైనయద్రులుఘనపుణ్యనదు
తరమిడికంటిమి ధారుణీనిట్టి♦తరులెందునెరుగమీ తరునకుసవతు
సురపతిమొదలుగా సురలెల్లగూడి ♦ కరమర్థిసీతరు గావించిరొక్కొ
యజుడునీతరువున కాయువుప్పోసి ♦ నిజముగానిక్కడ నిల్పినాడొక్కొ
రవిసుతుతపమున రాగిల్రబ్రహ్మ ♦ భువిమోదతరువుగా బుట్టించినాడొ
సేవించియమృతంబు సోలిరిసురలు ♦ బావించిరవిసుతు పఱంబుగలిగి
యరయంగమేలైనయమృతంబుతోడ♦ బురణింపదరువుగాబుట్టించినారొ
యిన్నినితోనిష్టంబు నింపొందజేయ♦జనురలోకము నగశాఖలున్నతము
నష్టదిక్కులకు నున్నతశక్తికారి ♦ యిష్టమైనఫలంబులీ గోరినట్లు
పరమశాఖలురుచి ప్రభనొప్పుమీరి ♦ తెరచిపర్ణంబుల తేజంబులొప్ప
రవిద్రిష్టిదూరదు రాత్రితఁ బేర్మి ♦ దనిలియాశశిదీప్తి తనుగాననీదు
ఫలములాయమృతఁబుఫలములకంటె♦ గలశతగుణములగడునొప్పుమీరి
తరురాజపట్టమీ ధాత్రిపై వేగ ♦ నరమర్థిదివిజులు గట్టిరోప్రీతి

నని తమ్ముని కిజెప్పనొగాకయనుచు ♦ వినయో క్తినారాము విభుచి త్తమెఱిగి
యాలోనసామిత్రి యన్నకుభ క్తి ♦ శాలియైమృదు పర్ణశాలగావింప
సముచితస్థితి మృదుశయ్యారాఘవుడు ♦ వినులచి త్తమ్మున వేట్క-శయినింప
సౌమిత్రిరఘురాము చరణ బులొ త్త ♦ శ్రీమారనిద్దరు చి త్తంబులందు
నలరగార్యాలోచనములు సేయుచును ♦ విలసిల్లుచుండిరి వేట్క-తోనంత
ఆరణ్యకాండమి పారనిబ్బంగి ♦ నారవితార్క-మగు నుర్విమోద
అనియాంధ్రభాషా పాధీశవిభుడు ♦ వినుతకా వ్యాగమవిమలమానసుడు
పాలితాచారుడ పారధీశరధి ♦ భూలోకనిధిగోన బుద్ధభూవిభుడు
తమతండ్రి నిట్టలదరణీశుపేర ♦ గమనీయ్యగుణవైర్య కనకాద్రిపేర
బనిబూనియిగండ భైరవుపేర ♦ భుకుపేర మీసరగండనిపేర
నాచంద్రతారార్క-మైయొప్పు నిలి ♦ భూచక్రమునసతిపూజ్యమై వెలయు
నసమానలలిత శబ్దార్థసంగతులు ♦ లసికమై చెలువొందు రామాయణ బు
పరగనలంకార భావనల్ నిండ ♦ కరమర్థినారణ్య కాండ బు జెప్పె
నారూఢినార్షేయమై యాదికావ్య ♦ మైరసికానందమై యెల్లనాడు
నివ్వసుమతినొప్పు నీపుణ్యచరిత ♦ మెవ్వరుచదివిన నెవ్వరువినిన
సామాదిబహువేద చయధామరామ ♦ నామచింతామణి నవ్యభోగములు
పుహితచారములు ప్రభువిచారములు ♦ పరిపూర్ణశక్తులు ప్రకటరాజ్యములు
నిర్మలకీర్తులు నిత్యసౌఖ్యములు ♦ ధర్మైకనిష్ఠలు దానాభిరతులు
ఆయురారోగ్యంబు లైశ్వర్యములును ♦ బాయనిశుభములు పాపక్షయంబు
వరపుత్రలబ్ధియు వైరినాశనము ♦ సరినొప్పధనధాన్యకీయ సమృద్ధియును
దోవిఘ్నములు లేక యిండ్లలోనధిక ♦ లావణ్యవతులైన లలనలపొందు
కొడుకులతోనెపుడు కూడియుండుటయు ♦ [యు

నెడగాకనాపద లెల్ల బాయుటయు

సమ్మదంబునబంధు జనులగూడుటయు ♦ నిమ్ములకామ్యంబు లెడపకుండుట
సతతంబుదేవతా సతర్పణంబు ♦ పితృగణతృప్తియు బెంపారుమండు
ఇదిమోక్షసాధనం బిదిపాపహరము ♦ యిదిదివ్యమిదిభవ్యమిదిశ్రీకరంబు
వ్రాసినవారికి వరశుభోన్నతులు ♦ వాసవలోకాధి వాసులజేయు
నెందాకకులగిరు లెందాకతార ♦ లెందాకరవిచంద్రు లెందాకదిశలు
యెందాకవేదంబు లెందాకధరణి ♦ యెందాకభువనంబు లేపుదీపించు
నందాకయీకథ యఖ్యానంద ♦ సందోహమంగళా చారమైబరగు

ఆరణ్యకాండము – సంపూర్ణము

శ్రీ రస్తు

శ్రీ రంగనాథ రామాయణము

కిష్కింధా కాండ ప్రారంభము

—: * :—

శ్రీరాముడయ్యెడ శీతలవారి♦వారిజోత్పల కైరవంబులనొప్పు
భృంపయుమధుమాస ఫలితత త్తీర♦చంపకసహకార చారుకాంతార
సంపదయునుజూచి జానకివిభుడు♦కంపితుడగుచు లక్ష్మణునకిట్లనియె
సౌమిత్రియీపంప సరసినిలింప♦కామినుల్జలకేళి కరముగావింప
నొప్పనీసరసితో నుపమానమరసి♦చెప్పంగశక్యమె శీఘ్రాహికైన
ననుకూలమలయా నిలాహితిదీన♦జనియించుబోలిందు సరము లెన్నైన
దీనిమహత్వంబు తెలసినచోట♦మీమానసంబును నణుమాత్రంబెకాదె
పావన జీవనాస్పదమైనదీని♦కావేల్పువాహిని యైనమఁబె
ణిన్నాశకస్థరి తోరుకర్నికల♦దిన్నగావిరిసిన తెల్లనెత్తమ్మి
మరకత స్తంభనిర్మల హేమకంధ♦ధరితాతపత్రమై పార్శ్వద్వయమున
దేటితెక్కలుగ్రమ్మి తెమ్మరవలన♦నూటాడుతెరగల నుయ్యాలలూగు
విప్పాఱు రెక్కల వెలయు రాయంచ♦లొప్పారగావై చునుభయచామరము
లింపొ దిదీపంప నీఱింపనొప్పెశ్రీ♦పూర్ణపట్టాభి షిక్తునికరణి
కామినిజవ్వనం బలరినరుచులు♦జేమించుచున్నవి చిగురుమాణిక్యపు
సొమ్ములుదాల్చుచు చుట్టునుగ్రమ్మి♦కొమ్మలనిడుపుల కొలకదట్టముల
నిక్కినీడలుచూచి నిజలాసములకొక్కిరితయూవల లూచుచందమున
కొండొకగాలి సోకులతుదల్గదలి♦నొండొరుల్ బొగడుచునున్న చందమున
కీరశారికలర్థి గెలియనిచ్చోట♦తీరవనీవాటి ద్రిష్టించినపుడె
తాపంబుమరుని ప్రతాపంబుకరణి♦దీపించునామేన ధృతినటుగాన
సౌమిత్రియిదివన స్థలిసీమగాదు♦కామునియాయుధాగారంబుగాని
చింతిపనివిమావి చిగురులుగావు♦కంతునిక్రొవ్వాడికత్తులుగాని
కవిపనివిపువ్వు బంతులుగావు♦భావజాతునిపుష్ప బాణమ్ములాని
యేయెడభృంగ ఝంకృతులివిగావు♦డాయునాతను చాపటంకృతుల్లాని
వరింపనివిపిక ధ్వనులుగావతను♦కర్ణకఠోర హుంకారంబుగాని
యటుగాననావంటియగనారహితు♦నెటువలెవేగింతునీకాననమున [ము
గకంఠకులకహూహూకారనిస్వనము♦చెలియించువనముగర్జిలుఘనాఘన

కులుకపుప్పొడిమిన్నిక్రొక్కారుమి చుతలిరుగొమ్మలశ్రీధనువులయనువు
వసుధరాలెసు విరుల్వ్యాపలములు ♦ముసరుతేనియసోన ముంచినవాన
గానొప్పుచే వసంతకాలంబుచూడ ♦వానకాలముబోలివసుధనొప్పియును
జిగురాకుశిఖలతో జిట్టాడుతేటి ♦పాగతోబొగడు పుప్పొడిబూతోడ
బూరుగపువ్వు నిప్పులతోను నెగడి ♦యూరయవిరహుల కగ్నియైనిగుడ
గంతుప్రతాపాగ్ని కంకెనుగెగడి ♦యెతేనినాచిత్త మెరియుపదొడగ
నేమిసేయుదునింక నెట్లువేగింతు ♦గామినీమణిసీత గాంతునెన్నటికి
సంపాసగోవర ప్రాంత కాసార ♦సంపడితోడ వసంతంబుకూడ
గలుగునేనాకు నొకానొకనాడు ♦కలకంఠిసీతతో గలసియుండగను
ఈపంపలోదమ్మిలే చూచినట్లు ♦భూపుత్రివదన మెప్పుడుచూతునొక్కొ
యిందుమీనవిహార మీక్షించినట్లు ♦ఇందువదనచూపు లెప్పుడుచూతు
జ్ఞపథుక్కడ జతగూడినట్లు ♦జలజాక్షినెన్నడు జతగూడువాడ
దేటియిచ్చటి తమ్మితేనెగ్రోల్కరణి ♦బోటికెమ్మోవి నెప్పుడుగ్రోలువాడ
నెక్కడితలపోత లెక్కడిసీత ♦యెక్కడిదీసేత లివియెట్లపాసగు
దమ్మడనీవయోధ్యకు జనుమిక ♦నెమ్మినప్రాణంబు లికనిల్పుజాల
ననియనాథునిక్రియ నందండవగవ ♦వినిలక్ష్మణుడు రామవిభునిబోధించి
యిదియేమిరఘురామ యెల్లలోకమ ల ♦

ముదలింపబురుషో త్తముడవైననీవు

ఈమోహశోకంబు లేలదాల్చేదవు ♦కామినివంచన గైకొనిచనిన
రావణుజంప సంరంభంబుసేయు ♦మీవనిదెలుపుచో నెంతయుభీతి
గనుపెటుయెలుగిచ్చె గబ్బిల్లుబలికె ♦గనుగొనితచ్చిలి కలయంగరొప్పి
చేకొనిచిఱుతదా జేరుబెట్టె ♦గైకొందుజెలినని కలయంగరొప్పి
నెల్లెడశుభములు నిత్తుమీకనుచు ♦బల్లిదీపంబుగా బలికెబోచెవికి
భానుపై వామాక్షిపరుసనియెలుగు ♦యానియించుకచెవియొతయురొప్పి
దనయ్యగడుమెచ్చి తమ్మునిజూచి ♦యినవంశవల్లభ డిట్లనిపలికె
వచనరాధీశుండు వడినేగుదెంచి ♦ఘనభక్తిమనలను గలయంగగలడు
గూలురావణుడాజి గూడునుసీత ♦నెలుదులోకంబు లెలమిధరింప
నవిరామసామ్రాజ్యాధికప్రతాప ♦మునుగొన్దిసుఖగోష్ఠిముదమందుచుండ
నాలోనసుగ్రీవుడట ఋశ్యమూక ♦శైలసానువులందు జరియింపుచుండి
యాపంపచేరువ నందున్నరామ ♦భూపాలుతమ్ముణు బొడగాంచివెఱచి
యచలంబుపై కేగుడనకట్టనక ♦కిచకిచధ్వనులతో గిచకొట్టుకొనుచు
నెగ్రబాకియొక్కచో నేకాండముండి ♦యగచరులకువారినటిగూర్చిచూపి

విలుకాండ్రు ఇద్దఱు వివిధశస్త్రాస్త్ర ♦ కలితులై యటబంప కడనున్న వారు
వినుడిందుబ్రచ్ఛన్న వేషులై వాలి ♦ పనుపునమనల జంపగవచ్చినారొ
కాదేనిమనులకు ఖడ్గతూణీర ♦ కోదండశరముల గొడవలేమిటికి
వినుతసాహసులైన వీరివేషములు ♦ కనుగొనినాబుద్ధి కలగుచున్నదియు
నెక్కడికైనను నేగుటకార్య ♦ మిక్కడనుండుట యిదిబుద్ధిగాదు
అనిమంత్రివరులతో నాడువాక్యము లు♦వినిహనుమంతుండువివశుడై పలికె
పూనివీరలజూడ బుణ్యమానసులు♦గానిగానేరరు కపటమానసులు
ఆరవిచంద్రులో యవనొప్పువీరు ♦ కారణపురుషులో కడువిచారింప
దీరూపమునవచ్చి యిందున్న వారొ ♦ వీరిపెంపెఱుగక వెరవనేమిటికి
అనినసుగ్రీవుండు హనుమ తోజూచి ♦ వినవాలిపనుపున వీరలిచ్చటికి
చనుదెంచిరనుశంక జనియించెనాకు ♦ గినిసియేవేళ యేకీడొచ్చునొకొ
తినపగతుని నమ్మదగదటుగాన ♦ జనినీవువీరల జతురతమెరసి

— : * శ్రీరాములవద్దికి హనుమంతుడు వచ్చుట : * —

వీరేలవచ్చిరో వీరిలో తెఱిగి ♦ వీరితోభాషించి వేవేగవచ్చి
పవనజనాలోని భయమెల్లబాపు ♦ మవిరళగతినేగుమని వీడుకొలిపి
యెలమినిభీతిమై నందుండవెఱచి♦మలయాద్రికటుబోయెమంత్రులుదాను
అత్తఱిహనుమంతు డతిశౌర్యవంతు ♦
డుత్తమగుణవంతు డురుబాహుబలుడు
అమరలోకంబున కావాలిననుప ♦ రమణసుగ్రీవుని రాజుగానునుప
వావిరినసురల వంశంబుజెరుప ♦ రావణజయులక్ష్మి రామునకునుప
నవనిజఘనశోక మలవడమాన్ప ♦ నవనీశురఘురాము నప్పుడుగాన
వచ్చిన తెఱుగున వనచరాధీశు ♦ డచ్చుగానాకొండ యల్లనడిగి
వటువేషధారియై పవననందనుడు ♦ నటపంపకడకు దానర్థితో బోయి
యనుపమబగుశూన్య హస్తంబుతోడ♦జనిమఱల్మొగానజనటుగాన
నెలరామునకిష్య నర్హమైనట్టి♦ఫలమొక్కటపుడు చేపట్టివేడుకను
అకుదెంచునని లజనపుడుతాజూచి ♦ ధరణీశుడిట్లనియె తమ్మునితోడ
గనకపువన్నెయు కరమొప్పముంజి ♦ ఘనత్నకుండల కలితకర్ణములు
నురుతరహారంబు లొటిజన్నిదము♦కరమొప్పగోచియుగరకంకణములు
నుపమింపనరుదైన యొప్పులనొప్పు♦కపిరూపమజుడుదాగైకొనెనొకొ
యీరూపురేఖయు నిలగోరిరుద్రు ♦ డారూఢిగానితడై పుట్టినాడొ [గు
గాకయీవసుధపై గపిమాత్రమునకు♦బ్రాకటంబుగశుభప్రభయేలగలు
ననియిట్లుకొనియాడు యవనీశుజూచి ♦ తను మేనుపులకించి తడయకవచ్చి

యురుమతిసీత శిరోరత్న మెలమి♦గురుతుగా దెచ్చి గ్రక్కు-నయిత్తునన్న
కరణినాథలము రాఘవమహీపటకి♦గరిమెతో కానుకగా సమర్పించి
సరిలేనిభ క్తితో నాగిల్రొమొక్కి ♦ కరములుముకుళించి కరమర్ధిబలికె
నవనిమీరింద్రులో నర్ధనశ్వనులా ♦ రవిచంద్రులను రూపరమ్యతతోడ
నెగుభుజ బుతోడనిందుబింబ బు♦ నగుమొగంబులతోడనళినపత్రములు
దెగడుకన్నులతోడ దివిజలుమెచ్చి ♦ వొగడవిక్రమకళా భుకళ క్తితోడ
నర్దుదె నరాజచిహ్నములతోమీరు♦శరచాపహస్తులై చనుదెంచినారు
భూరితపోవేమములు మీకునేల ♦ మీరెవ్వరిచటికి మీరురానేల
యనిసుధామధుర వాక్యంబులనధీపు♦వినయవిధేయుడై విన్నవించుటయు
నతనివాచాశుద్ధి కతనిబుద్ధికిని ♦ నతనిచమత్కృతీ కతనియాకృతికి
నతనిమనఃప్రీతి కతనినీతికిని ♦ మదిసంతసిల్లి రామక్షితీశ్వరుడు
తమ్మునిజూచి యీతనియట్లుబలక ♦ దమ్మిచూలికిని యీతనివధూమణికి
తగుగాకయొరులకుదరమెవాక్యరణ♦నిగమశాస్త్రంబులన్నియునేర్వబోలు
నతనిసల్లాపంబు నతనిలక్షణము ♦ నతులలక్షణ లక్షితాను రూపంబు
ఇటువంటిదూత నాకిపుడబ్బెనేని ♦ ఘటియింపకున్నె మత్కార్యం బులెల్ల
గావునమత్కార్య గతులీతనికిని ♦ కోవిదాత్మకపూస గూర్చినయట్లు
చెప్పుమేర్పడనన్న శ్రీరాముతమ్ముడప్పుడుప్రియమందిహనుమంతుజూచి
యేమన్నదమ్ముల మిద్దొక్కుకులులు♦మీమహత్ముడు రాముడేనులక్ష్మణుడ
దశరథ రాజనందనుల మిద్దరమును ♦ దశరథుపనుపున దపసులై వచ్చి
దండకావనమున దగిలివర్తింపు ♦ చుండరాముని దేవినుర్వీతనూజ
మముడాగురించి దుర్మదుడు రావణుడు ♦

క్రమమేదిగొనిపోయె గపటమార్గమున
వానిపోయినజూడ వదలకవెనుక ♦ కానలనడుమ నొక్కటవచ్చివచ్చి
శబరిసుగ్రీవుని చరితంబుజెప్ప♦ప్రబలుడాతడుమాకు సఖుడుగాగోరి
వచ్చితిమిచటి కెవ్వడవుసీవింక ♦ నచ్చుగా నెరిగింపు మనఘునీతెఱగు

—:* హనుమంతుడు తనజన్మప్రకార మెరిగించుట *:—

నవనుడుహనుమంతు డారఘుకులుల♦కనుగొవ్రొమొక్కి తక్కవినిన్నవించె
నెలమిమాతల్లికి నేనుజన్మించి ♦ వలనొప్పనొకకొన్ని వర్షముల్చనగ
నొకకారణమునకై నొకబ్రహ్మగూర్చి♦ప్రకటితమతినేతపంబుసేయగను
పరికించిసరసిజ భవుడేగుదెంచి♦వరముపేడుమటన్న వలగొనిమ్రొమొక్కి
వేనేలువిధముల వినుతులుజేసి ♦ యోవిమలాత్మ యీయుర్వికై నాకు
నతిమోహకామ్యార్థి కారణంబులకు♦బతియెవ్వడతనినేప్రార్థించికొలుతు

ననివిన్నవించిన నబ్జసంభవుడు ♦ తనమనోవీథిని దలపోసిచూచి [యు
యొనరంగనీమేనియురుభూషణములు ♦ కనుగొన్నయాతడేగదియనుబ్రతి
ధాతయుమనకిష్ట దైవంబుసకల ♦భూతజాలములకు భువికెల్లకర్త
నతడెవ్వడనినవాడతడె విష్ణుండు♦ అతడెనీగతియని యదియాత్మదెలియు
మనిబ్రహ్మచనియెనేనదియును కాక♦ఘనబుద్ధిజరియింతుగలయలోకముల
భూపాలతిలక నాభూషణావళులు♦దీపించగానరు దివిజుల దరును
నీవశరణ్య మీరిద్దిష్టిన సోకె ♦ నైనవి నా భూషణావళులింక
నేనుగృతార్థుండ యేనుధన్యుడ ♦ నేనుమీభృత్యుండ నెలమితోడుతను
పనిపల్కహనుమంతుడను పేరినాడ♦నినతనూజనిమంత్రినేవాయుసుతుడ
నాంజనేయుడ భిక్షుకాకృతినిపుడు ♦ నంజకమీచంద మరయవచ్చితివి
వినుడుసుగ్రీవుడు విశ్రుతకీర్తి ♦ వనచరులకురాజు వరబలాధికుడు
భానుసూనుడుబృహద్భానుతేజుండు♦మాన భూషణుడసమానవిక్రముడు
అన్నయూవాలిచే నపహృతరాజ్య ♦ ఖిన్నుడై యిప్పుడిగ్గిరి నున్నవాడు
ఆర్తుడుమీసఖుడై యుండజేయు ♦ నేర్తునావుడురామ నృపుచిత్తమెరిగి
మతియుసౌమిత్రి మారుతిజూచి ♦ తెఱగొప్పనతనితో ధీరుడైపల్కె
వినురాఘవుడు లోకవిఖ్యాతసత్వ ♦ డనుపమదివ్యాస్త్ర డసమసాహసుడు
కరుణాపయోనిధి కారణాకృత ♦ శరణాగతత్రాణ సద్ధర్మపరుడు
జగదేకనాథుండు సాధుశరణ్యు ♦ డగణితగుణగణ్యు డధికాధికుండు
నిలలోకవిక్రము డతిసత్యవాది ♦ హితుడనైబంటనై యేనువర్తింతు
రావునరాఘవత్మ్రో పాలమణికి ♦ లేవసాధ్యంబులు లెక్కింపనెందు
కుటిలరాక్షసుడున్నగురుతుమున్నెఱిగి యటసీతసాధింపనేమెచాలుదుము
అలమైనేకాకులై పోవదగదు ♦ తలపోయనిది రాబధర్మంబుగాదు
గానసుగ్రీవుని గైగొనుతలపు ♦ మానవాధీశ్వరు మదిలోనగలఁడు
ఇటమీరుదనీకార్య మేమెంటనైన ♦ ఘటియింపుమనవుడు కరువలిసుతుడు
నెఱయసంతసమందినిజమూర్తిజూచి♦ మతితన్నురామలక్ష్మణులమన్నింప
తనుకృతకృత్యుగా దపనవందనుని ♦ వనచరరాజుగా వరుసనెన్నుచును
గనగవహార్ష శ్రుకణములుదొరుగ♦ గొనియాడికొనియాడికోర్కెదీపింప
ప్రమదమింపొంద నాపార్థివేంద్రులకు ♦

క్రమమొప్పకొక్కి యాకపిలోత్తముడు
అరిగిరాఘవుల వృత్తాంతమంతయును♦ దొరకొనిసుగ్రీవుతో జెప్పదొణగె
రమణీయ్యమూర్తుల రామలక్ష్మణుల♦కమనియ్యగుణములు కడగికీర్తించి
జగతిపైసతి సోకసాగరమగ్ను ♦ డగునీకురఘురాముడను తెప్పగలిగె

ప్రతికితిసుగ్రీవనవియెల్లనగగె ♦ దుదముట్టగలిగె సంతోషంబునీకు
నాదశరథపుత్రుడా సుచరిత్రు ♦ డాదయాపరమూర్తి యాసత్యవాది
యాపుణ్యనిధిరాము డటనీకుకర్త ♦ నీపుణ్యమేమన నేర్తుసుగ్రీవ
యామహాత్ముకు తండ్రియానతిడ ♦ కామధ్యమునసనండగాదళాసనుడు
తనదేవిమృచ్చిలి తనముసనెత్తి ♦ కొనిపోవవానిమార్కొని త్రుంచినైత
చింతించినీతోడ చెలిమిపాటింప ♦ నెంతయుదలపోసి యేతెంచిరిటకు
ననినసుగ్రీవుడు హర్షించియపుడు ♦ ననిలనందనుజూచి యర్థతోబలికె
బవనజనాలోని భయమెల్లనగగె ♦ దవిలినాచేసిన తపమెల్లబండె
నలవడనాకునీయట్టి యంజనము ♦ గలుగుటగంటి రాఘవనిధానంబు
కలగగనీవంటి కర్ణధారకుడు ♦ గలుగనీళోకాబ్ధి కడతేరగంటి
గడకతో ఋష్యమూకమునకువారి♦తోడ్తెచ్చినాలోని దుఃఖంబుతూన్పు
పొమ్మనవుడువాయుపుత్రుండుబోయి♦నమ్మితోరఘురామనృపతికిమ్రొక్కి
దేవసుగ్రీవుండు దేవరసఖుడు ♦ దేవనిదర్శింప దివురుచున్నాడు
విచ్చేయుమని విన్నవించినరాము ♦ డిచ్చలోహర్షించి యింపుసొంపొంది
హనుమంతుగొనియాడి యతిపుణ్యులగ్న ♦

మునహనుమంతుని మూర్ధులమోద ప్రదు
దనతమ్ముడునుదానుదగఋష్యమూక ♦ మునకేగియానందమునబొందెవిభు
హనుమంతుడంతనేకాంతంబునందు♦మనుజేశులనుంచిమలయాద్రికేగి
శ్రీరాముదర్శింపు సుగ్రీవునీవు ♦ చేరినీకోర్కెలు చేకూరెనింక
రా దేవవచ్చిరి రామలక్ష్మణులు♦నాదట ఋష్యమూకాద్రికిననుడు
నినతనూజుడుభీతి నిచ్చోనుబ్బి♦మనుజవేషముదాల్చి మకుటకేయూర
ఘనతరశ్యంగారకలితుడైయపుడు తనమంత్రులునుదానుతడయకేతెంచి
తక్కినభక్తితో డాసిరామునకు ♦ జక్కజాగిల్మొక్కి సంప్రీతినొంది
మునుపలితహస్తుడై ముందరనున్న ♦ యకలంకు సుగ్రీవునధిపతిచూచి
యాలింగనముజేసి యతనికిట్లనియె♦నాలోనదరహాసమమృతమైదొలుగ
నీవాయుపుత్రుచే నినపుత్రయేను ♦ నీవిక్రమంబును నీభుజాబలము
వినిభీతిబొందితి వెఱవకుమింక ♦ నెనసినపగవాని నేనెచంపెదను
నాకాప్తబంధుండు నమ్మినసఖుడు ♦ నీకంటెనొకడు గణించివగలడె
మనియూరడించిన నర్కనందనుడు ♦ . నిచినబంటుగా నన్నుగైకొంటి
దేవనీకారుణ్యదృష్టివశమొకె ♦ నేవిధంబున ధన్యుడేనపోనింక
నలినాప్తకులనాథ నాయట్టిబంటు ♦ గలిగెనీకిటుగాన గడిమనేనింక
దివిరిరావణుని వధించితిగడగి ♦ యవనిజగైకొంటినని నిశ్చయింపు

మునిరామసుగ్రీవు లన్యోన్యభావ ♦ మనలుగన్నిధిజేసి యకలంకులైరి
అటువంగడుండును అంచితాంగదుడు ♦ ఇటప్రాయముగాగనప్పుడావనుల
గిరులను వెనవచ్చి క్రియనాడుచుండి ♦ ఆరామసుగ్రీవు లన్యోన్యముగను
నెళ్ళగాననలు సన్నిధిబల్కపల్కు ♦ లన్నియువినివచ్చి యాతారతోడ
విన్నవించినమది వేగుచునుండి ♦ కొన్నిదుశ్శంకల గుందుచుండె.
అపుడర్కసుతునకు నారాఘవునకు ♦ విపులభూరుహశాఖవిరిచి వాయుజుడు
నాసనంబులువైవ నందుగూర్చుండి ♦ యాసక్తిపరిణామమరయుచునుండ

—:* సుగ్రీవుడు జనకజ తొడవులిచ్చుట *:—

నహిమాంశనందనుండంతరాఘవుల ♦ గుహలోపలికిదోడుకొనిపోయిప్రీతి
భూమిజమునువైచి పోయినతొడవు ♦ లామెయిగొనివచ్చి యప్పుడిట్లనియె
దనుజుడుగొనిపోవు ధరణీతనూజ ♦ వనసీమలోపల వచ్చినమిమ్ము
గనుగొనిమిముబెక్కు గతులజీరుచును ♦

జనుదుపయ్యెద కొంగుచించిబంధించి
తనతొడవులువైచి తరలాక్షిబోయె ♦ ననిచెప్పిచూపిన నదిపతిజూచి
మున్నుగావగలను ముస్నీటమునిగి ♦ కన్నీటనాసామ్ము కసలెల్లగడిగి
నందందయురమున నాభూషణములు ♦ పొందించిపొందించి భూమిజదలచి
పెలుకురిలక్ష్మణు బేర్కొనిపిలచి ♦ పలికెబల్కుల తోట్రుపాటుపెట్టింప
గంటిలక్ష్మణసీత నైసీతలెల్ల ♦ మంటిపాలయ్యె సీమాట్కినేమందు
సీతొడవులువైవ నేమికారణము ♦ యీతొడవులతోడ నేమైనయదియొ
యదిలోకపావనియైన యాసీత ♦ కుమురునిండిన గబ్బిగుబ్బలయందు
భాయనియాజ్ఞ పయ్యెదకొంగు ♦ కీయవష్టలువచ్చెనేమనవచ్చు
బన్నీటనాపాద పద్మముల్గడిగి ♦ యున్నతిదడియొత్తు నొప్పగదీన
సురటిగావించి భాసురలీలదీన ♦ భరతశ్రమాంబువు ల్చలుచగాజేయు
వెలపునునొఅపును వీడ్వడదీన ♦ మతియడుగులకును మడుగులుబఱుచు
యనిజనునిశోకించి యశ్రులునించి ♦ యసయంబుమార్చిలి యంతలోపెలసి
ప్రియభక్తివినమిత గ్రీవుసుగ్రీవు ♦ నయనానాథుడగు రఘునాథుడీక్షించి
నాజీవిగొనిచన్న నాక్షేత్రవైరి ♦ యేదేశమునసుండు నెద్దిపురంబు
చెప్పుమాసుగ్రీవ సీతసాధింతు ♦ నిప్పుడెన్న దైత్యునేపణగింతు
నావినియూరవి నందనుండనియె ♦ దేవయాద్రోహి మందిరమీనెడుంగ
నెరుగకుండిన్నసేమి నిటమీదవాని ♦ వెరుగుతెరుంగెల్ల నేర్తుగావింతు
వీవుశోకముమాని నిశ్చలధైర్య ♦ భావపౌరుష గుణాస్పదుడవుగమ్ము

అతిపరాక్రమశాలి యగు వాలిచేత♦హృతకళత్రుడనయ్యు నేనింతపగవ
నాపదయుగువార్ధి కాత్మధైర్యంబు♦తెప్పసేయునరుండు తెలివిమైనుండి
మీవంటిప్రాకృతి మనుజులయటు♦నీవుశోకింప నీతియే దేవ
అనియిట్లుసుగ్రీవుడాడు వాక్యములు♦వినిధీరుడై రఘువీరుడింతయును
ఖంతిబోయినజాడ నెరిగినపిదప♦నంతరంగంబున నడలుచునునికి
మగపాడిగాదని మదినిశ్చయించి♦జగతీశుడంతట సంతాపముడిగి
సరసిజాసనబూని సాధించుపనికి ♦ పరికించిమునువీని పగదీర్తునచు
మీనాక్షితోడవు సౌమిత్రిచేనుంచి♦భూనాథుడా యుక్తపుత్రునిజూచి
యాపదకునుసఖుడై నట్టిచుట్ట♦మాపాటిగా నేరడారసిచూడ
గుణవంతుడైనను గుణహీనుడైన♦గణుతింపసఖుడెసద్గతియండ్రుబుధులు
కావునసీపేర్మిగల నాకుసౌఖ్య♦మేవెంటగొదవలే దిదినిశ్చయంబు
నిపత్నిగైకొని నినుజంపగోరు♦పాపాత్ముడగువాని బరిమార్తునిపుడె
సన్నదమ్ములమైత్రి నలరుటకన్న♦నున్న దేసౌఖ్యమా యెరిమకుమాని
యగచరాధీశ మీయన్నకునీకు♦బగయైనవిధము తప్పకజెప్పమనిన
నోరామవాలికి నొగినాకునైన♦వైరానుకథనంబు వర్ణింతువినుము
కడగిమంధరగిరి కవ్వంబుజేసి ♦ తడయక వాసుకి దరిత్రాడుచేసి
మమ్మదేవత లెల్ల మన్ననసేయ ♦ గ్రమ్మిన తెలివిమై ఘనభుజాబలిమి
వాలియునేనును వడినొక్కవంక ♦ వాలితిమొకవంక వాలినవారు
నురగతుడోరగా సురసిద్ధసాధ్య ♦ వరులందరును క్షీరవారధితరువ
గరళంబుపుట్టి లోకములెల్లగాల్పు♦హరుడదియును భ్రమింగెనద్భుతంబెసగ
అలరంగజ్యేష్ఠయు నందెదయింప♦గలిరాజుదానిని గైకొనెబ్రీతి
బ్రస్తుతికెక్కుచు బహుళంబులైన ♦ వస్తుచయంబు లవ్వారిధిబుట్టి
దమృతమకోర్కెకుం దగినవస్తువులు ♦ అమరంగగైకొని రందరుబ్రీతి
నలిబుట్టినైరావతము మీమమహిష ములుమకరకరేణువులుహయవృషభ
మవిజనియింపయింద్రాదిదిక్పతులు వివిధయానములుగా వేట్కగైకొనిరి
మహనీయ్యసౌభాగ్యమహిమలుతనకు♦సహజంబులైలక్ష్మిజనియింపజూచి
ఆమహాలక్ష్మి నారాయణుండపుడు♦కామించితనదేవి గాగగైకొనియె
జంద్రుడుదేవతా సతులుదయింప ♦ నందరిలోదారయను నాతినాకు
దేవతలిచ్చిన దివిరిగైకొంటి ♦ మావిభంబునమరి యందరుదరువ [ము
జనియించెనమృతంబుసకలదేవతలు♦ననురాగమునుబొందియాసుధారస-
కామధేనువు కల్పకములాదిగాక ♦ సోమునిగొనితమచోటికిజనుచు
నమరులుమమ్మంప సర్ధితోవచ్చి♦కమనియ్యపదమున గాంతతోగూడి

కలసియుంటిమి కొంతకాలంబుదనుక ♦ అలరుసుగ్రీవునియనుగూకూతురుని
జెలువొప్పబెండ్లియై జెలగువేడుకల ♦ వలనొప్పరునుగూడి వర్తింపుచుండ
మాతండ్రితరువాత మంత్రులుపెద్ద♦ యీతడంచునువాని రేండ్రుపట్టంబు
వాలికిగట్టిరా వాలియుసన్ను ♦ చాలమన్ననచేసి సంప్రీతినపుడు
నతనికిబంటనై యహరహంబేను♦పితృసమానునిగాగ పేర్మిసేవింతు
నీరీతినన్యోన్య హితవులుమెరయ ♦ శ్రీరామయొకనాఁడు చిరవేటబూని
తొడరినకడతో దుందుభిగన్న ♦కొడుకుమాయావియ ఘోరరాక్షసుడు
నడురేయిగిష్కింధ నగరంబుబెదర ♦ వడినార్చిగర్వ దువ్వారుడై పేర్చి
యనిసేయబిలచిన నలుకదీపించి ♦ యనుపమజయశాలి యగువాలివెడలి

—:* వాలి మాయావితో యుద్ధముచేయుట *:—

ననుగూడియుద్ధ సన్నద్ధుడైపేర్చి ♦ తనమీదనడుప నిద్దరజూచివాడు
ననిసేయమరి భీతుడై పారిపోయి ♦ తనగుహాచొచ్చిన దర్పించివాలి
యధికగర్వోన్నతుం డగునట్టివాని♦వధియించివత్తునే వచ్చునందాక
విచ్చోటనేమర కీవువేరొకడు ♦ చొచ్చిరాకుంట నిచ్చోనుండుమనుచు
గుహావాత నన్నుంచి గుహలోనచొచ్చి ♦

గుహలోన నొకయేడు ఘోరయుద్ధంబు
కడుకొనిసేయ రక్తము వెల్లివిరిసి ♦ నుడుగకగుహావాత నుబ్బిరక్తంబు
కనుగొననార్ను రాక్షసునిబొబ్బలును ♦ వినివాలిరాక్షస విభునిచేజచ్చె
నిచ్చోటనేనుండు టెరిగినవెడలి♦వచ్చిదైత్యుడుబట్టి వధియించుననన్ను
ననినిశ్చయముచేసియప్పుడేపోయి♦కొనివచ్చియొకకొండగుహావాతనునిచి
నచ్చోటవాలికి నటతిలోదకము♦లిచ్చికిష్కింధకు నేనువచ్చుటయు
వాలిపోయిన తరవాతనీరాజ్య ♦ పాలనంబునకీవె ప్రాప్తుడవనుచు
వదలకమంత్రులు వానరరాజ్య ♦ పదమునన్నునెచ్చి పట్టంబుగట్ట
వానరకులచక్రవర్తినై యేను ♦ నూనిరాజ్యము సేయుచుంటిమూన్నాళ్లు
మనుజేశయావాలి మాయావిజంపి♦ననుజేరియంతట నన్నుదూషించి
నేనువైచినకొండ నీరుగాదన్ని ♦ పూనిన్గానకప్పుడు నుగ్రుడగుచు
జనుదెంచిననుజూచి చాలకోపించి♦తవకెనుజేయు వందనముగైకొనక
ఘోరితమ్ముడవని యూరడినమ్మి ♦ పోరాడబగరిపై బోయినచోట
ననుడించిచనుదెంచి నారాజ్యపదము ♦ గొనిబ్రీతినేలుట కూడునేనీగు
కడుబాపబుద్ధివి గావుననిన్ను ♦ దొడరిచంపిననాకు దోషంబులేదు
అనవుడునేవాలి యడుగులవ్రాలి♦వినయంబుభయమునువెలయనిట్లంటి
నొకయేడుమాయావియునసీవుబోరి♦ప్రకటింపరక్త పూరముగుహావాత

వెడలినభయమంది విపరీతబుద్ధి ♦ వడిబారియిచటికి వచ్చినజూచి
రట్టడిమంత్రులీ రాజ్యంబునాకు ♦ గట్టిరింతియెకాని కపటమేనెరుగ
నాకునీ యూగమనంబె శోభనము ♦ నీకపిరాజ్యంబు నీవుగొమ్ము
వాలితమ్ముడగాని వాలినీకేను ♦ సేవకుండసుతుండ చెప్పనేమిటికి
గరుణాఢ్యనాయెడ గల్లగల్గినను ♦గరుణింపుమనిపెక్కు గతులఁబ్రార్థింప
నంతకంతకుమండి యునుజునిపల్క ♦ నింతేలయనిమంత్రు లెంతజెప్పినను
యనయునాపత్ని యయగురుమబుచ్చి ♦

కొనియటరాజ్యంబు కొనిచంపఁగడగె
వెనక నేకాకిన్ వెసబారిపోవ ♦వెనుకొనిననుజంప వేవిధంబులను
నినుమడించినయీరనిలువకతరమ ♦ యనయ బుభూలోకమంతయుదిరిగి
యేపారపఱు తెంచి యిందున్నవాఁడ ♦ నీపర్వతమువాలి కెక్కరాకునికి
ననినరాముడు వెరగంది యీగొండ♦ యినతనూభవవాలి కెక్కలేక్కరాదు
వినుపింపుమనవుడు వినతుఁడై నిలచి ♦ యినతనూజుము ప్రీతినిట్లనిపలికె
దొల్లిదుందుభియను దుష్టరాక్షసుడు ♦ బల్లిదుఁడైవర బలిమిరంజిల్ల
ముల్లోకములుతన మొనకుభీతిల్ల ♦ మల్లడిమైకారు మహిమమైపోయి
తరమిసముద్రుని తనతోడనన్నికి ♦ నరమిపిల్పుటయు నయ్యంబుధిగఁగి
ఘనరత్నకోటులు కానుకలిచ్చి ♦ తనియబల్మి నీతోనుబోరాడ
ఘనుఁడై నవింధ్యాద్రి గానియేబూని♦యనిసేయజాల బొమ్మావినేతెంచి
జఠారిదోస్తంభ సంభావితోగ్ర ♦ దంభోళినైశిత్య దర్పభంగముల
నతులశృంగముల వింధ్యాద్రిబోరాడ♦నతిభీతుఁడై పర్వతాధీశుడనియె
నీసరివాడనే నిల్పినీతోడ♦నోసరింపగపోర నోర్తునేయేను
నీలోకమునసీన్ను నెదిరిపోరాడ♦వాలినభుజశక్తి వాలికిగలదు
బలియుఁడై కిష్కింధ పాలించునతడు♦కలహంబుపై వాంఛ గలఁజేసినీతొ
సలఘువిక్రమయింక నండేగుమనిన♦జెలగిరాక్షసుడు కిష్కింధకేతెంచి

—:* వాలిసుందుభుల యుద్ధము *:—

విలయకాలాభీల వేళఘుర్జిల్లు♦జలదంబుగతినార్చి సరిదనతోడ
నాలంబుసేయ రమ్మనితనుబిల్వ♦వాలికోపించి వెఱ్ఱివచ్చియార్చి
దుందుభిగతిమోయ దుందుభీదాగి ♦ యెందుబోవగవచ్చు నింకనీకన్నుతు
శిలుపాదపదములు దెచ్చెరుద్వి♦తలమున్మిహతతో గొండమందజేయ
బాడును వానరేశ్వరునివక్షంబు♦వాడికొమ్ములగుమ్మ వాలికోపించి
అతియుగ్రుఁడై పేర్చి యచలంనావైవ♦గతదప్పనురికి రక్షసుడునువైవ
గండశైలముబుచ్చి కపిరాజువైవ♦నొండొండగొమ్ములనోహటింపుచును

ఆరిగ్రమ్మిగొనివాలి నదరంటవేయ ♦ తరమివృక్షంబున దరువరుండదవ
మాటుననసుర క్రమ్మరవచ్చి తాక ♦ మోటతానెత్తుక మోదెనావాలి
కదిసిగొమ్ములజిమ్మ కపిరాజునిలిచి ♦ కదలనిముష్టి వక్త్రంబునబొడువ
రక్కసుడొడువ మర్కటరాజుబొడువ ♦ దక్కకియురువరు దర్పించిపేర్చి
గొనకొనినూతేండ్లు ఘోరయుద్ధంబు ♦ మనువంశవల్లభ మరిచేసివాలి
క్రొల్లురికిదనదు పిడికిటదోక బట్టి ♦ యెల్లెడగుదియించె యెడవక్రిప్పి
వడిదూలియసురయు వాపోవపోవ ♦ గడగిమర్మముగాంచి కడువడిబొడిచి
బలిమిగొమ్ములు బట్టి పడవైచిచంపి ♦ తలకొన్నలావుమైత న్నెతన్నుటయు
ముక్కునచెవుల మోమునసెత్తురొలుక ♦ నక్కులిశాహతి నద్రియుబోలె
నాయుగ్రదైత్యు మహాకళేబరము ♦

పోయియోజన మాత్రమునదూలిపడియె
గైరికనిర్ఝరాకారంబులగుచు ♦ నారక్తకణము లయ్యద్రిపై బడిన
నారసియిచట నిత్యముతపంబున్న ♦ దారుణశక్తి మతంగుడుగినిసి
యాపర్వతము వాలికెక్కరాకుండ ♦ శాపంబుగావించె జగదేకనాథ
గానయీ ఋశ్యమూకమునందువెఱవ ♦ కేనుగాపుండుదు నెల్లకాలంబు
కడగియీదుందుభికాయంబుబుచ్చి ♦ పుడమిపై యోజనంబుచుఁబాణచైవ
వలనైనభుజశక్తి వాడికిగాని ♦ తలపోయనొరులకు దరముగాదధిప
గైకొనినీవంత కంటెదూరముగ ♦ నీకళేబరమిప్పు డిటుమీటకున్న
నెనసినమీసత్వ మిచ్చనేనమ్మ ♦ ననవుడురఘురాము డల్లననవ్వి
యాదుందుభి శరీర మవలీలమీటి ♦ నీదుసందేహంబు నేడుబాపెదను
ఇతనూధవదాని నేర్పడజూపు ♦ మనవుడుసుగ్రీవు డర్థితోజూప
ఘనమేరుమందరా కారమైయున్న ♦ గనికళేబరము డగ్గరికినేతెంచి
గొనకొనిదాని గైగొనకనంగుష్ఠ ♦ మునపడియోజనంబులు మీటివైచె
వైచినరఘురాము వరశక్తిపేర్మి ♦ జూచియునమ్మక సుగ్రీవుడనియె
నెలమిమైనిదివాలి మీఱెడునాడు ♦ దళమైన రక్తమాంసముతోనుండు
మనుజేశనేడస్థి మాత్రమైయుండు ♦ గనినీవుమీటితిగాక యొక్కింత
వడిబేర్చనీలావు వాలిలావునకు ♦ గడునెక్కడ నమ్మగారాదుదేవ
యతడిదియునుగాక యలవొప్పమీటు ♦ క్షితిధరంబెలుపుట్టచెండులమాట్కి
బతురంబునిధులందు సంధ్యలువార్చి ♦ శితుకంపుపదముల శిరమరిజేర్చు
పాయువుకన్నజవంబు హెచ్చుగనుక ♦ తోయథులన్ని దోట్తోడాటివచ్చు
వాలికినిర్ఝరేశ్వర దంతిహేమ ♦ మాలికెవ్వరుసాటి మరియొండువినుము
ధరణీశయియ్యేడు తాళునుదొల్లి ♦ వరశక్తియుక్తమై వాలిబిట్టగని

కరములనొక్కట గాగూడబట్టి♦తరమిడివాటి పత్రములెల్లద్రుంచు
యడరితాళంబుల నందొక్కటైన♦వడిగదల్పగలేరు వాసవాదులును
దలకొనియొకకోల తాళంబులేడు♦నిలువకగాడి పోనేసితివేని
వసుధీశనీలావు వాలిలావునకు♦ నసమానగతి నెక్కుడనిమ్మవచ్చు
ధరణీశయీనస్తతాళంబులొక్కశరమునదెగ్రవేయుశౌర్యంబుగలుగు
బురుషునిచేవాలి బొలియునటంచు♦నరయనాకు మరుత్తుడనుమునిజెప్పె
ననవినిరఘురాము డల్లననవ్వి♦ వనచరాధిపతాళ్ళు వదలకచూపు
మనవుడుసుగ్రీవు డారామువేగ♦ గొనిపోయియాతాళ్ళు గురుతెరుగింప
నళనిశంకాశమైయసదృశంబైన♦నళితాస్త్రమరిబోసినిపుణుడైనృపుడు
ముంచియొక్కటపజ్ఞి ముఖునాళ్ళతాళ్ళు♦
ద్రెంచిసగతితాళ్ళు తెగనేయుటయును
నవనిపైవక్రంబులైయున్నతాళ్ళు♦నవిశంబుగ పడినవిగాడిపారి
చేరువగిరిదాటి చెచ్చరమీరి♦దారుణిదూరి పాతాళంబుజేరి
యలయకతీవ్రత నంమహాశరము♦తోలగకరఘురాముదొనవచ్చిచొచ్చె
నతులితంబగురవ మాకాశవీధి♦నతులవిమానంబు నందుండపలికె
పరమాత్మయేనమరపతి కడనుందు♦కరుణావతనియెను కన్నికతొల్లి
నిరతంబుదుర్వాసు నిందించుటయును♦కరమల్లిశాపంబు గావించెనిట్టి
రూపమైధరణీశ రూఢినికతన♦శాపమోచనమయ్యె జనియెదనింక
ననిచెప్పికరుణావతమరేంద్రపురికి♦ జనుటయురఘురాముశరముతాదూణి
జొచ్చినకనుగొని సుగ్రీవుడప్పు♦డచ్చెరువునుబొంది యానందమంది
నస్తపాతాళసంప్తమూలములు♦సప్తాశ్వమండలాచ్ఛాది పత్రములు
నగుసప్తతాళంబు లస్త్రమొక్కటనె♦తెగనేసెనాదుసందేహంబు బాయ
వాలిరాఘవునిచే వడిజచ్చునింక♦ నేలితిలోకంబు లేలితితార
నేలితిగపిరాజ్య మేననిపొంగి♦యాలోనకపివీరు లానందమంద
గమలాప్తకులనాథుగాకత్థ్సజూచి♦కమలాప్తసుతుడంతగరములొగిచి
దేవదేవరమూర్తి ద్రిష్టించిలావు♦భానింపలేనితి బశుబుద్ధినైతి
నినజుండనేనుసీ వివనంశభవుడ♦ వనినమబుద్ధినై నపరాధినైతి
ఈలోకమునకెల్ల నేలికేవీవు♦పాలింపునన్ను నీబంటుగానేలు
నాశత్రుదెగటార్చి నారాజ్యమిచ్చి♦నాశోకముడుపవే నరనాథచంద్ర
యనవుడుసుగ్రీవు నతికృపాద్రిష్టి♦గనుగొనిమన్నించి కాకుత్థ్సుడనియె
చెచ్చరసీవుకిష్కింధకుబోయి♦నచ్చటవాలితో ననిసేయుచుండు
మవలీలనొకకోల నావాలిజంపి ప్రవిమలకపిరాజ్య పదమునీకిత్తు

వెరవకసుగ్రీవ వేగబొమ్మనినఁనరలేనికడఁకతో నప్పుడుపొంగి
నలుడునీలుడు నంజనాతనూధవుడుఁబలియుఁడాతారుండు బలసితోనడువ
నాజికిసన్నద్ధుడై బల్మిమెరసిఁరాజిల్లువెనక నారామలక్ష్మణులు
వచ్చికిష్కింధకవ్వల నున్నవనముఁచొచ్చిగూఢముగనచ్చోదన్ను బనుప
వడిబోయికిష్కింధ వాకిటనిలచిఁనడరిసుగ్రీవుడు దగ్గుడై యార్చి

—:* వాలిసుగ్రీవులు పోరుట *:—

తడయకతనతోడ తగిలిపోరాడఁ వడినేగుదెమ్మని వాలిబిల్చుటయు
గరిబృంహితంబు లాకర్ణించిపెలుచఁగరివైరికోపించు కరణిగోపించి
శితికంఠుచరణ రాజీవాళివాలిఁకృతబంధరావణ గ్రీవాళియైన
వాలిసుగ్రీవుని వడివచ్చిరాకఁవాలిసుగ్రీవుల వక్రవిక్రముల
చెలరేగిపూర్వపశ్చిమ సముద్రములు ఁ బలువిడిబోరాడు భంగిబోరాడ
సమరూపసమకోప సమజవాటోపఁసమసుప్రతాపులై జానుజంఘోరు
జత్రువక్షోనాభి జఘనదేశములుఁచిత్రవైఖరిఁగించి చించిచెండాడ
నాయెడఁగృతిరాము డమ్ముసంధించిఁయేయనుద్యోగించి యిరువుర జూచి
వదనముల్రదనము ల్వాలములాబాహు ఁ

లుదరంబులదకంబు లూరులుబరులు

కతుము ల్వతుము ల్లాఁ భృకుట్రవేళ్లుఁవీక్షులుశిక్షలు వేషభాషలును
జెక్కులుముక్కులుశిరములంసములుఁపక్కలపిక్కలుపాదయుగ్మములు
కర్ణముల్వర్ణముల్కరములంగములుఁనిర్ణయింపగనొక్కనైరియైనజూచి
నేతెఱుగునజూడ నిరువురయంశుఁసీతడుసుగ్రీవు డీతడువాలి
యనియేర్పరింపంగ నలవిగాకున్నఁ దనలోనవెఱుగంది దశరథాత్మజుడు
ఎడపకయేసిన యీయమ్ముచేతఁతొడిబడినెవ్వడు త్రుంగునోయనుచు
నమ్మివిడువకయుండె నంతసుగ్రీవుఁడిమ్మొయిఁగడునొచ్చి యేపెల్లబొలిసి
వలతియైపోరాడి వాలికినోడిఁబలమేదియాతని బలుముష్టిహతుల
సొలసి నల్లడల చూలుచుపారిపోయిఁగుల్లలతిత్తియై కట్టూర్చులెసగ
నేనేలశ్రీరాము నమ్మివచ్చితిని ఁ నేనేలవాలిని నెదిరించితిపుడు
వచ్చితిబదివేలు వచ్చెజాల్నాకుఁవచ్చినత్రోవ బోవగవలెననుచు
మెలుకువచెడితోకఁ మెడమీఁదవై చిఁసొలసికెలంకుల జూచుచుబారి
తనబుశ్యమూకంబు తడయకనెక్కిఁ ఁ తనమదిశోకించు తరిరాముడరుగ
నలఘువిక్రమధాముడగు రాముతోడ ఁ

దలవాంచిరోయర్క తనయుడిట్టనియె

ఏసుధీశనిన్నువమ్మివానిలితోగదిసిఁశుసమానబలయూథి నడరిపోరాడ

నన్ను పేక్షించితి ననుగావవైతి♦మిన్నక చూచితి మేకొనవైతి
జగతిపై సూర్య వంశంబునబుట్టి♦తనయన్యునీకిట్ల ధర్మంబు సేయ
దేవసత్యంబు నీతేజంబునమ్మి♦యేవాలితొహరితి నింతయేకాని
యతడడనేనేడ యాహవంబేడ♦బతికివచ్చుటయేడ నీవించుమాడ
నేమిభాగ్యముననో యెప్పటియట్ల♦రామయీపర్వతాగ్రము చేరగలిగ
బగతునిచే భంగపాటుయీరీతి♦నగుపాటునొదవె నినమ్మినకతన
దగవుతగపయను ధైర్యంబుళక్తి♦నగుబూర్తివని నిన్ను నాత్మనమ్మితిని
అనవుడుసుగ్రీవు యాత్మలోనింత♦యనుమానపడనేల యకటనావలన
దప్పులేశములేదు దాయకునిన్ను♦నొప్పగింతువనిను మొకమాట తెలియ
విశ్వమోహనరూప విఖ్యాతులైన ♦యశ్వినితనయుల యట్లయేపట్ల
గతియుపరేఖలు వాలికిసిక♦బెరసిసమముులై బేదింపరాక
నేనేయువెఱచితి నిటనమోహంబు ♦గానసీవిదికీడుగా జూడవలదు
కరమొప్పనింకనీగజపుష్పమాల♦ధరియించిపోయి యుద్ధముసేయుచుండు
బెదరకవాలిజంపెద నిశ్చయింపు♦కదలుము కిష్కింధ కడకునీవనుచు
గాదిలితమ్మిచే గజపుష్పమాల♦యాదబ్బ తెప్పించి యతనికంఠమున
జొక్కంబుగాజేర్చ సుగ్రీవుడొప్పె♦జుక్కలుబెనగొన్న సోమడోయనగ
సరిబరాహకతోడి సంధ్యాభ్రమనగ♦మెరసి యుంతయుగడమీరియే తేర
నంతగాకుత్థ్సుండు ననుజుండుదాను♦సంతసంబున యుద్ధసన్నద్ధులగుచు
నలసీలతారాంజ వాతనూభువులు ♦కెలకులగొల్వసుగ్రీవుదోర్బలముచు
నదులునుపొదలుపున్నాగ నారంగ♦కదళికాసహకార కాంతారములును
భాసురకైరవ పద్మకల్హార ♦వాసితబహుసరోవర విశేషములు
కాసరకేసరి కరవరాహముఖ♦నాసక్తిగనగొంచు నటపోయిపోయి
దీప్తవైశ్వానర తేజులైయొప్పు♦సప్తజిహ్వాప్తు సంయమీశ్వరుల
యాశ్రమమిమ్మీంచి యెతయుదెలసి♦సుశ్రీమహత్వంబు సుగ్రీవుచేత
బలశాలియనువాలి పాలించుసీరు ♦నిలసిల్లుకిష్కింధ విమ్మీంచినృపుడు
తొల్లింటిచందాన దురమొనరి పు♦ల్లినడగువాలి బరిమార్తునను చు
గృతమతినంత సుగ్రీవునున్నించి♦యతనిబొమ్మనిపంచి యాసమీపమున
ననుజుడుసామ్రీతియటుజేరియుండి ♦మనుజేశుడొకమానిమాటున నుండె
నహిమాంశనందనుం డంతగిష్కింధ♦గుహలెల్లభేదిల్లఘోషీ చియూర్చి
తనతోడఘోరయుద్ధమునకునింద్రితనయబిల్చుటయు నెంతయుబ్బుచునిసి
మానకపీడొక్క మగవాడుపోలె♦బూనినభుజశక్తి బొంగుచున్నాడు
వీనిన్నెదింతుట వెఱవుగాదింక ♦వీనిజంపెదనని వెసనిశ్చయించి

—:* తార సుగ్రీవునితో బోరవద్దని వాలి నడ్డగించుట *:—

యతిసత్వజయశాలి యగువాలివెడల♦ బతిజూచి వెసనడ్డవడి తారబలికె
దేవేంద్రనందన దినఋజుమూర్తి ♦ నీవిచారములేక యేలపోయెదవు
నతడునీతోనిప్ప డనిచేసినొచ్చి ♦ మతిచెడిపారి క్రమ్మరవచ్చుచెల్ల
నాగడినకడిమిమై నీకంటెనెక్కు♦డగుసహాయములేక యతడిందురాడు
అనిమిషేశ్వరపుత్రయదియునుగాక♦యొనరనంగదుచేతనొకమాటవింటి
బనినడితమతండ్రి పనుపునజేసి♦వనవాసముననుండ వచ్చినచోట
దశరథరాముడు తనధర్మపత్ని♦దశకంధరునిచేత దాగోలుపోయి
తనతమ్ముడునుదాను తడయకవెదక♦ననివారు ఋష్యమూకాద్రికివచ్చి
పనిగొనిసుగ్రీవు బంటుగానేలి ♦ యనినిన్నుజంపెద ననివచ్చినాడు
ఆరాఘవుడువిష్ణు డంబుజోదరుడు♦వైరంబుగొనిగెల్వ వశముగాదతని
యిననుతునకబ్రీతి నీరాజ్యమిచ్చి ♦ చనిసీవురఘురాము సంధిగావింపు
వినుమదిగాదేని వీర్యంబువిడిచి♦మునిపృథిజని ప్రాణములుగాచికొనుము
యనితారబలికిన నావాలిగినిసి ♦ వినినాడుతన్నివై వెఱపేలయింత
బలశాలియైనట్టి బలియునినైన ♦ గలనజయంబుకే గైకొందుగాని
బరులకునేనోడ బఱవాడువచ్చి ♦ పెరిగియుద్ధమునకు బిలిచినచోట
ధీరతదొఱగి సంధికిని మ్యకొనుట ♦ వీరధర్మముగాదు వెలదినాకిక
నలినలోచనవిను నాయంతవాని ♦ బలియుజేపట్టక పట్టెసుగ్రీవు
గానరాముసీతి గలవాడుగాడు♦గానరామునిపొందు గావింపదగదు
తెరలిసుగ్రీవుండు దిక్కులేకున్న ♦ నరిగిరామునకు బంచైచేరెగాక
నాకేలరాముడు నాకేలసంధి ♦ నాకేమిటికివేడ నలిదూలియొకని
ఆనుహితాత్మకుం డవిధర్మపరుడు♦రాముడు నన్ననూరక యేలచంపు
పోలవీరూటలు పోయిసుగ్రీవు ♦ వాలాయముగవ్రయూర వజ్రప్రహార
మూలమైయొప్ప నామస్తిఘట్టనల ♦ నెలగూలిచినత్తు నిమ్మదినుండు
మనితారమాలిపొమ్మనివీకుకొలిపి♦యనిమిషేశ్వరపుత్రుడగువాలివెఱలె
కలగొనచుట్టిన కర్మపాశములు ♦ నెలకొనిదిగిచిన నిలువరాకున్న
వెసలుచందంబున వెఱువకులావు♦కడిమియుదెప్పునుత్కటముగవెడలి
కపిభల్లుగలగగ భూచక్రంబువడంక ♦ గిరులొడ్డగిల్ల గిష్కింధఘూర్ణిల్ల
గర్జించిచనుదెంచి కదిసిసుగ్రీవు ♦ తర్జించిచూచియు దగ్గుడై పలికె
నాతోడబోరాడి నాకోడిపారి ♦ యేతెంచితివియిప్పు డిట్టులజ్జమాని
యేమెంచితేనేమి యిప్పుడేజమని ♦ వాతికినినుట వడియంబొనర్చు
వెదరకవెదరక బెట్టుబీరములు ♦ వదరకనొక్కింత వడినిల్వ్యాచాలు

నాలంబులోముష్టి హతినిన్నచేల ♦ గూలిచిప్రాణముల్గొందునేననుచు
నురుమనిపిడుగుతో నుల్లసంబాడు ♦ కఱకైనతనముష్టి గట్టిగాబట్టి
పఱతెంచిపొడిచిన భానుతనూజు♦డొఱగినెత్తుగ్రక్కి యొయ్యనదెలిసి
ధీరుడైనిలిచి గద్దించియింద్రజుని ♦ కేరడంబాడి సుగ్రీవుడిట్లనియె
నన్నవునాకు బూజార్హుండవనుచు ♦ నిన్నాళ్లుసైచితి నింతియేకాని
విగ్రహంబునకేను వెఱతునేతొంటి♦సుగ్రీవుడనుగాను జూచిపోరాడు
వాలినిన్నిప్పు డవశ్యంబుచంపి ♦ పాలింతుగపిరాజ్య పదమునేననుచు
గడునల్లిసాల వృక్షముపేగదెచ్చి ♦ వడినర్చివైచిన వాలికంపించి
పుడమిపై బడిమూర్ఛబొందియొక్కింత ♦ పడితేరిగర్వదుర్వారుడైమిగుల
ధీరుడైశూరుడై దివిజులుప్పొంగ♦నారవిజునివైచె నడరిశైలమున
నదరకసుగ్రీవు డడఁచెవాలమున♦పదములునొప్పించె బలియుడైవాలి
కరనఖంబులవ్రచ్చె గడఁగిసుగ్రీవు ♦ డురుముష్టినొప్పించె నుగ్రుడైవాలి
యంతటదనియక నార్పులునిగుడ♦నంతకంతకులావు లడరియిద్దఱును
ఘనపదాపదికచాకచి నఖానఖని♦చెనసిముష్టాముష్టి చెలగిపోరుచును
హుమ్మనిమ్రోయుచు ఘూర్పులొండొండ ♦

గ్రమ్మనంగముల రక్తంబులుబ్బచును
వాలముల్బాహులు వరుసనొండొండ♦గీలించిపెనగుచు గినిసిరాకుచును
బాయుచుడాయుచు బలిమినొండొరుల ♦

వ్రేయుచు ద్రోయుచు విపులసత్వముల
దూటుచుదాటుచుదోడ్తొనబగలు ♦ చాటుచుమీటుచుసాంద్రమర్మముల
నినువుగుకడిమిమై నిబ్బరగిబోర ♦ సురలోకనాయక సుతునకులోగి
తరణీతనూజు డత్తఱిచాలనొచ్చి ♦ గరువంబుదక్కి సంగరభూమిజిక్కి
పెదవులుదడపుచు బెంపెల్లబొలిసి♦కుదిసిభీతిల్లి దిక్కులు చూచుచుండె
సగ్రహానుగ్రహనిధి రాముడంత ♦ సుగ్రీవుడలవడ గ్రుక్కుటఁజూచి

—:* అమోఘాస్త్రముచే వాలిశూలుట *:—

యీలోనినేవాలి నేనేయకున్న ♦ వాలిసుగ్రీవుని వధియించుననుచు
జలనిధులేడును జగములేడు♦కలఁగిభూతలమెల్ల గణగికంపింప
గుణనాదమొనరించి కోరిమైబెచి ♦ తృణముగాద్రిష్టించి తెగతీసిపోసి
వెసనమోఘాస్త్రంబువింటసంధించి♦ రుసమాన బలశాలియగువాలినేసి
నేయుడనబ్బాణ మినవహ్నిరుచుల♦మాయించివడినభో మండలినిండి
యురుతరానలకీల లొలుకనొండొండ ♦ గరుడోరగామర గంధర్వులదర
దనపుత్రురక్షింప దాయశీఘ్రంప♦నినుడిట్టియస్త్రమై యేతెంచెనగ

దపనపుత్రుడుగాన దండధరుండు♦కృపతమ్ముడైన సుగ్రీవునిబోవ
దన కేలదండము ద్ధతివాలిమీద♦బనిచెనోయనమహా పవనవేగమున
నురువడిచనుదెంచి యురమునానాట♦దరుచరపతిగూలె దర్పంబుమాలి
కెరలిదిక్కరులతో గిరులతోబెలుచ♦దరులతోనందంద ధరణిగంపింప
నరముగాడినబాణ మురువడివెడలి♦ధరగాడెనత్తరి దరుచరేశ్వరుడు
నవిరళరక్త సిక్తాంగుడైవాలి♦యవనిద్రెళ్ళిన బుప్పిరాశోకమునగ
బ్రళయకాలంబునబ్రభలెల్లమాని♦ యిలమీదవాలినయినునిచందమున
నవశుడైయవనిపై నమ్ములోనుండ♦నవనీశుడగురాము డటజేరవచ్చి
వచ్చినరఘురాము వాలివీక్షించి♦యిచ్చలోపలికోప మెసగనిట్లనియె
నోరాఘవేశ్వర యోరామచంద్ర♦ధారణిపైనిన్ను ధర్మాత్ముడంద్రు
దమునునుశమమును దయయుసత్యంబు ♦ సమబుద్ధినీతియు సౌమనస్యంబు
మొదలయిన సద్గుణంబులరాశియగుచు♦పొదవిననీపె పు పొల్లుగాజేసి
యెనసిసుగ్రీవుతో నేనుబోరాడ♦ననుసేయనగునయ్య నడుజొచ్చినీవు
వీనునీకపకార మెన్నడుసేయ ♦ నీనునీశత్రుదోష మిచ్చుజింతింప
నీకుశత్రుడగాను నీశత్రుగూడ♦నీకశత్రులులేరు నిక్కతులేనెరుగ
నెరిగియుపేక్షింప నిటుసేయుదగునె♦నెరిగియునెయిగవై తినవంశతిలక
శరభకంఠీరవ శార్దూలకోం♦కరిహరిరాదుల ఖండింపగోరి
వసుధరాజులువేట పత్తురుగాక♦ యెరగగోతులబట్టి యెందుజంపుదురు
అర్క సూనుడు మేము నన్నదమ్ములము ♦కర్కశమతమూని గారవంబెడలి
యడరమేమ్లిన నైతిమికాక ♦ కడగినీకిచుంప గారణంబేమి
కుందేలునడుమును గూర్మ బునేదు♦బందిసాలువయును భక్ష్యమ్ములాని
నంచనజంపియీ ప్లవగంబుదినరు ♦ పొంచినన్నిట్లేసి పొలియించితెల
మనుజేశయింకనా మాంసరక్తంబు♦ ననుభవింపుమునీవునునుండుగూడి
విశదకీర్తులజగ ద్విఖ్యాతుడైన ♦ దశరథుపనుపున ధర్మంబుబూని
వనములదపసిపై వర్తింపవచ్చి ♦ జననాథ జీవహింసకుగోయవైతి
ధరణిపై మేమొక తప్పుజేసినను ♦ భరతుండతగుగాక పట్టిశిక్షింప
నీకుగారణమేమి సీవుభూపతివె ♦ చేకొనియిట్లేల చేసితినన్ను
నీదేవిగొనిచన్న నీచరావణుని ♦ నాదటసాధింతు ననిసేగుదెంచి
ననుడించినీవర్క నందనుబట్టి♦తనయ బునీతి బేలైతిలోకముల
నీవార్తనీవుగా కెరిగించితేని ♦ దేవనీదేవి సాధింపనేయేను
నాతతబలశాలి వైయేగుదెంచి♦సీతామహాదేవి చెఱగొనిచనిన
వానినిమున్ను నావాలరోమమున ♦ బూనిబ ధించియంబుదులెల్లనుంచి

కరుణించివిడిన ఘనబాహుశక్తి।సారిదిలోకము లెరుగు సుగ్రీవుడెరుగు
బెలుకుఱనన్ను జంపెడిపాడపకట।బలిమిమైనాద్రిష్టి పథమునన్నిల్చి
ననుబేరుకొనిపిల్చి ననుమ దలి చి।జననాథకడిమిమై జంపలేవైతి
చలముగై కొనడాగి చంపితినన్ను । దలపోయనిదిరాచ ధర్మంబెఱుగని
వాలిమాటలువిని వసుధేశుడనియె।వాలియీమాటలు వలవదునీకు
గపివంశమునబుట్టి కపు తోపెరిగి । చపలుడవై ధర్మ శాస్త్రంబు లెఱుగు
తెలియకనీవు నాదెసదప్పమోపి।పలికెదవిదిధర్మ పద్ధతిగాదు
నీవన్నపలుకులన్నిటికిమూ క్తముగ।నావాక్యములుకొన్ని నయబుద్ధినిమము
అనుజునిదనుజఘ్న నట్లగ్రజుండు।మనుపంగవలెనగ్రజు మహితధర్మవిదులు
ఆమేరదప్పినీ వపరాధహీను । దామరసాప్తసం దనుబురివెడల
నడచివానినికోడలై యొప్పునతని।బడతినిరతిబట్టి బల్మిభోగించు
కామాంధుడై దైన గలడెనివంటి।నామరుకొకడుదప్ప జగత్రయమున
నదియుటులుండ నిమ్మహిదునునేన।కదిసిసఖ్యము సేయు కతమునీవు
జగతిపై నామిత్ర శత్రుండవగుట । దెగనాకునిన్ను వధించుటదగవు
అకిలంపులై వేట లాడెదువారు । నొకటిదీమమునొడ్డి నొకటినేయుదురు
ఉనుశక్తిమాటునను డి వేయుదురు । పరికింపదీన పాపము లేదునాకు
గావునశాఖా మృగంబగునిన్ను । నేధిజంపిన నెగ్గేలకలుగు
చతురబాహాశక్తి జగతియంతటికి । బతియైనభరతుని పంపునవచ్చి
దుష్టమృగంబుల దుష్టరాక్షసుల । సృష్టిపై మేము శిక్షింపుచుండుదుము
నీతమ్ముడగువాని నెలతగై కొన్న । పాతకుడవుగాన బట్టిచంపితిని
రాజదండితుడు నారకశాధబొడయు।డోజమైగాన నాయుగాస్త్రనిహతి
మనికిశపడక నిర్మలుడవైయింక-ననిమిషరాజ్య సౌఖ్యముబొందుమీవు
అనియొప్పరఘురాముడాడువాక్యము లు।వినివాలికనుమూసివిషశుడైనన్ది
కొంతిసేపునకు బేర్కొనిరామచంద్రు । నెంతయుగనుగొని యిట్లనిపలికె
ఓరామగుణధామ యుగ్రాంశుధామ । తారాధిపానన తారనాజీవి
జీవరశౌర్యంబు దెలిపినడనికి।బోదవఁదన్న దుర్బుద్ధిపాటించి
విధినిహితంబున వినకనేవెడలి।యుధికకయ్యమున నిట్లవనిపై బడితి
బడితికోపమున దుర్భాషలుకొన్ని । జడిమిబల్కితినింక సైరింపవయ్య
తినపాటుచింతింప దాగకవగవ । దనయునంగదునకై తలకెదనధిప
యింతకేమగుదురో యింతియుసుతుడు।నంతటిదురవస్థ యేవచ్చుచెరుగ
ననిశోకమోహంబు లనుపయోరాసి ।

మునిమూర్ఛిలియుండె మూగచందమున

అంతఃపురంబున కావార్తబోవ ♦ నంతలోతారాదు లైనకామినులు
వాలిగూలినమాట వజ్రమైతమదు ♦ వాలుగుండెలునాటవసుధపైగూలి
యంతలోదెలియుచు హాయనివారు ♦నంతలోదారుచు నచటసోలుచును
హాయుంగనాసేదు నావాలిదివికి ♦ పోయెగదాయంచు బొగలంగ్రుంగ
నంగదుదోట్కొని యతులశోకమున ♦

బొంగియుబొంగి యేడ్పులనింగిముట్ట
వేవేగకిష్కింధ వెడలిరానడుము ♦ ద్రోవశారల నెదుర్కొనిగపులనిరి
వాలిరాఘవుచేత వసుధపైగూలె ♦ నేలపోయెదరు పోయినప్రమాదంబు
రాకమానదుసుమీ రామసుగ్రీవు ♦ లేకమైయుంటమీ రెకుగరేమొదల
నీయంగదునిబట్టి యేమిసేయుదురో ♦ దాయలమదినమ్మ దగదటుగాన

—: * తార ప్రలాపించుట *:—

నితనిచేగపిరాజ్య మేలితమిక ♦మతిమంతులగుకపు ల్మనకునున్నారు
బోవలబన్న నప్పుడుతారతగవు ♦ భావిచివెసవారి పలుమారుదూరి
యేటికంగదుడు మీ కేటికిరాజ్య ♦ మేటికినాకు ప్రాణేశ్వరుడైన
వాలిజూడనంచు వారివారించి ♦ యా లోనదార తారాధిపవదన
తనమదిలోవాలి దలపోసిపోసి ♦ ఘనశోకమున జనుగవచూచిచూచి
యమరేంద్రసుతురాక యల్లంతజూచి ♦సమకట్టిడాయుచు సతీస్త్రీడగోరి
రాసిగనాసుర రాజేంద్రసుతుని ♦ బాసితిరింక నీఫలముచేజేత ప్రాణము
కుడువుడింతటనుండి కిచములారన్నచు ♦ గడునక్కవెసనుగ గతిమోదు
బుడమిగంపింప నద్భుతశోకమడర ♦ నెడపకనిబ్బంగి నేలేరతార
హారముల్దెగిశాల నల్లివేణిదూల ♦ ధరంపుచనుగవ పయ్యెదజార
సీరజంబునను ధేనియగారినట్లు ♦ తోరమైకన్నీరు దొరుగనందంద
బలివిడినేతెంచి పవనవేగమున ♦ లలిదూలిపడ పుష్ప లతికయుబోలె
నావాలిపై బడి యందరుబొగుల ♦ లావేదితార ప్రలాపింపదొణగె
గపికులాధీశ్వర కపిరాజచంద్ర ♦ కపిరాజశేఖర కపిసార్వభౌమ
సకలసురాసుర సంఘంబులందు ♦ నకలంకసత్యండ వధినాదనీవు
అరిమురివింధ్యాద్రి లగ్గమహాగిరులు ♦ పెరికివేటాడిన బీరుదవునీవు
బలియుడైత్రిభువనపాలుడై వెలయు ♦ కులశైలభేదికి గొడుకవునీవు
కోఅబసునిపేరి గ్రహగంధర్వ ♦ నేలగూల్చినరణ నిపుణుండవీవ
నీవుమానవునిచే నీచత్వమొంది ♦ యీవిధిబడితింక నేమినగలను
నినతనూజుడునిన్ను నెదురలావేది ♦ యనిలోననినుగెల్తు ననిరాముదెచ్చి
రాముననిగెల్వ రాదనియంటి ♦ నామాటవినవైతి వామన్నిగొంటి

వామహస్తుడువిష్ణు వటుపోకమంటి ♦ భీమశౌర్యుడతండు బిరుదేలయంటి
నినుజంపవచ్చిన నీపాలిమృత్యు ♦ వనక రాముని చేత నాఅడిబడితి
వొలసిదేవాసుర లొగిపర్చిరిర్చి ♦ బలమరియట బాయ బడియున్నచూచి
యడరివాసుకి మందరాద్రికిజుట్టి ♦ వడిసముద్రముదీర్చు వరశక్తిపేర్మి
ద్రిజగంబులందును దీపించునట్టి ♦ భుజములపెంధూళి బృంగనేనేడు
అతిసత్యుడను రాజసాధీశుబట్టి ♦ ధృతివిలపింప నీద్రుష్టముష్టిగట్టి
మునుకొని వార్థుల మంచిముంచెత్తు ♦ ఘనవాలమిటధూళి గలసెనేనేడు
కరకంకుశీపాద కమలంబుమీద ♦ తెఱగొప్పనీమూళి తేటియైవ్రాలి
నట్టినీమస్తకం బకటయిచ్చోట ♦ వట్టినేలనుగూల వలసెనేమందు
హృదయేశనినుబాసి యేనిల్వజాల ♦ కలసినీవున్న లోకమునకువత్తు
వేదననిటమీద వేగబాలైతి ♦ నాదిక్కులేమికి నాకేమివగవ
గోత్రారిన దన కోరినీకన్న ♦ పుత్రునంగదుజూచి పొక్కెదగాని
దూలితోభారినీ తొడలపైబొరలు ♦ బాలునంగదునేలి పాలింపవయ్య
యురముపైదొడలపై నుంచిమన్నించి ♦

శిరము మూర్కొనిముద్దు చెక్కులుపునికి
కిరఘుముద్దాడు నీగారాపుపట్టి ♦ వరుసనంగదునేల వారింపవధిప
ననిప్రలాపించు సతివసుగ్రీవు ♦ గనుగొనిపల్కె శోకము వెల్లివిరియ
దలలోనివాలి ముందరనిల్వలేక ♦ పలుమారుదెసదెసడి పందవై పారి
గతిమాలిపోయి రాఘవుతోడితెచ్చి ♦ కృతకజయంబున కిష్కింధగొంటి
నీకోరినట్లయ్యె నీపగదీరె ♦ గైకొనిభోగింపు కపిరాజ్యపదవి
యెడమాటలాడ నాయినవశుతోడ ♦ గడకహనుమంతుండు గలిగెనేనీకు
బలుమారుబుద్ధులు పరికించిచెప్ప ♦ నలనీలతారు లున్నారులేనీకు
ననిపల్కిరఘురాము నభ్యర్థీంచి ♦ జననాథయీవాలి జంపనేమిటికి
మెఱసినిన్నిటుసేయ మీతండ్రితోడ ♦ గఱపెనేరఘురామ గణింపవాలి
వెఱవొప్పనీరాజ్య విభవంబుగొన్న ♦ భరతుడేరఘురామ పరికింపవాలి
చెనటియెసీదేవి చెఱగొనిచన్న ♦ దనుజుడేరఘురామ తలపోయవాలి
వాలినకారణ వైరంబుబూని ♦ యేలయ్యతెగటార్చి తిబ్బంగిగడగి
నీయట్టిసుకృతికి నీయట్టిపతికి ♦ నీయట్టికారుణ్య నిధికిట్లుగనుక
జనకబతోగూడ చనియెనోయెఱుక ♦ ఘనమైనవిరహాగ్ని గాగనోయెరుక
భూమీశనేడు నాపుణ్యమిట్లుండె ♦ నేమిసేయుదునింక నేమందువిధికి
నీవాలినెడబాసి యేనుండజాల ♦ దేవనన్నునుబట్టి తెగటార్పవయ్య [పింప
యనీయురంబునుమోము నందందమోది ♦ కొనుచువాలిని పేరుకొనిప్రలా

నావేళకానమంతు డటతారగదిసి ♦ నీవెరుంగనిధర్మ నియతులుగలవె
యాజివీరస్వర్గ మదినవాలి♦కీజాడశోకింప నే యీపనులు
దైవయత్నములంచు దాపలుమారు ♦ ధీవిచక్షుండిట్లు తెలుపుచునుండె

— * : వాలి సుగ్రీవునకు హేమదామ మిచ్చుట * : —

వంతలోగనువిచ్చి యమురేంద్రతనయు♦డింతింతయనిరాని యింతిశోకింప
నంతకంటెనుమించె నంగదువగపు♦నంతయునటుచూచి యర్కజుజూచి
పూనిరాముచేత భువనంబు లెరుగ♦భానుజనేడుసీపగ సాధ్యమయ్యె
నీతివిదరాజుల కృపనమ్మతగదు ♦ మతినుబ్బిచెడక యేమఱకవర్తింపు
నడరరాముతోడ నాడినప్రతిన ♦ యెడపక కావింపు మిటమీదసీవు
పాయకనాతోన బలిమిపోరాడి ♦ మాయాసికడిమిమై మడిసినమెచ్చి
పూనినవేట్కతో బుఱుహూతుడిచ్చె♦మానైనయీహేమదామంబులీకతొల్లి
యిదినీవుధరియింపు మింకనీరాజ్య♦పదమునకెదినీకు బఱగుచిన్హంబు
లీయంగదునిశోక మింకవారింపు ♦ నాయట్లగొనియాడు నన్మరపింపు
మాసుషేణునిపుత్రి యైనయీతార ♦ధీసారదీనిబుద్ధిని ప్రవర్తిలుము
ఏనుసేసినతప్పులెల్లను మరువు♦పూనినామెయిబ్రాణములు నిల్పవింక
నైకొనుమీమాలి రత్నమనుచు ♦ శోకానతగ్రీవు సుగ్రీవుబిలువ
నతడునురఘురాము నానతివడసి ♦ యతిభక్తిదాల్చెనా హేమదామంబు
అనువొప్పనుతివాలి యంగదుజూచి♦తనమదిశోనున్న దయతోడబలికె
నోకుమారకశోక ముడుగుముసీవు ♦ శోకింపనేటికి సుగ్రీవుడుండ
నలినాప్తసూనుండు నాకంటెనిన్ను♦ లిబెంపుతోను పలాలింపగలడు
సుగ్రీవుడొక్కడ శూరతజూపె ♦ వగ్రణివై యుండు మన్ననీవచట
చిరతరకీర్తులు సిద్ధించునీకు ♦ సురుచిరసౌఖ్యంబు లొగిబొందునీకు
సరగకిష్కింధకు పట్టంబుగట్టి♦యరయుచునుండ బుణ్యముసేయనైతి
ననిమిషపురమున కరిగెదనింక ♦ ననిచెప్పిరఘురాము నర్థితోజూచి
యోరామయేనిట్లు లొదవిసుగ్రీవు ♦ తోరాసిపోరాడ దుదిమధ్యమయ్యె
నారంగనంగదుం డబలయేమైన ♦ నేరముల్జేసిన నేర్పుగాగొనుము
యినసుతుదర్వాత నితనిరాజుగను♦మనువంశతిలకుండ మహినిల్పవలయు
వేదశాస్త్రంబుల వెడకినిన్గాన ♦ రాదిమధ్యాంతంబు లవిలేవుసీకు
జనుదెంచిప్రాణావ సానకాలమున ♦ నొవరనాకితోచు చున్నాడవీవు
అటబోయికనియెడి యామూర్తికంటి♦నటుగానయేను గృతార్థుండనైతి
బంకజహితవంశ పరమకల్యాణ♦యింకప్రాణములుండ వీయెమ్మెబెరుకు
మనినరాముని యాజ్ఞ నాదివ్యశరము పొనుపొన్దనీలుండు పెఱికివైచుటయు

గర మొప్పతగ బాహ్యగతులు బందించి ♦ మరలినపవనుతో మనసుసఁదించి
యా మె యుబరమ్మమై యింపారు రాము ♦

శ్రీమూర్తిమనములో జెలువొప్పజేర్చి
బ్రహ్మపదానంద పరుడై నవాలి ♦ బ్రహ్మరంధ్రంబున ప్రాణములివ్వడిచె
నావేళ దారాదు లై నకామినులు ♦ నాపాలిపై బడి యందందవగవ
నంగదసుగ్రీవు లచ్చటిప్లవగ ♦ పుంగవుల్ హోవాలి పోయి తేయనుము
విలపించుచుండ నావేళసౌమిత్రి ♦ నలివా ప్తసుతుని నందరివిచారించి
హనుమంతనీవింక నఁబరమాల్య ♦ ఘనగంధసారాదికములు దెప్పింపు
శిబికదెప్పింపుము శీఘ్రంబెతార ♦ విబుడహారకరత్న నిర్మితంబగను
అనిషంపవారును నట్లకావింప ♦ వనచరులందరు వచ్చిరచ్చటికి
మరితారమొనరై నమగువలయడలు ♦ తెరగొప్పవారించెదిననాథసుతుడు
నాలోనరఘురాము ననుమతివడసి ♦ వాలికిబరలోక వైదికక్రియలు
జేసియాదశరాత్రి శేషకృత్యములు ♦ భాసురగతిదీర్చిపరిశుద్ధిబొందించు
యంగదుడును దానుహనుమదాదులును ♦ సంగతినారాముచంద్రు గాంచు
విపులసంతోషంబు విలసిల్లునంత ♦ గపినాయకులకు రాఘవుడిట్టులనియె
మీరింకనాపంపు మెయిగొనిపోయి ♦ శ్రీరమ్యమునను గిష్కింధగై సేసి
స్థిరమైనకపిరాజ్య సింహాసనమున ♦ బరగసుగ్రీవునిఁ బట్టంబుగట్టి
యొందంగనంగదుయువరాజ్యపదము ♦ నందుబట్టముగట్టుడనియొప్ప భల్లుక
తడయకవాసర దండనాయకులు ♦ కడుకూడికిష్కింధ కప్పుడేతెంచి
నూత్నశృంగార మనోహరాగార ♦ రత్నవితర్ది కా రమణీయ్యహార
రంగవల్లీహార రంజితద్వార ♦ రంగధ్వజోదార రమ్యపటీర
సీరపూరితమార్గ నిరుపమాకార ♦ పౌరసంచార సంభరితంబుగాగ
చెలగియాపురముగై సేయించినగరు ♦ కొలువుకూటంబుమిక్కుటమైనసిరికి
గారణంబుగ నలంకారంబొనర్చి ♦ వారధీనరనదీ వారియుమరియుఁ జుఁడ
దగుమంగళ ద్రవ్యతతులు దెప్పించి ♦ మొగినిండశుభ తూర్యములమోయు
బుణ్యాంగనామణుల్పొలుపొందజాల ♦ బుణ్యాహవాచనపూర్వకంబుగను
సిహ్మాచర్మంబున జిన్హితఁబై న ♦ సిహ్మపీఠినిగపి సిహ్మంబునునిచి
సురపతిభోలె భాసురలీ ప్లవగ ♦ వరుసభిషేక పూర్వంబుగాగధిసి
లలితపుణ్యోదయ లగ్నంబునందు ♦ బలియుసుగ్రీవుని బట్టంబుగట్టి
యుసుసత్వునంగదు యువరాజ్యమానకు ♦ గరమొప్పబట్ట బు గట్టిరీతి
నంగదుయువరాజ్య మందునునిలువ ♦ భంగువేడుకలంతి పురవరంబునను
నలసీలతారాంజ నాతనూభవులు ♦ కలబంధువులు పొడగనిరిమీవ

నితరవానరనాథు లెల్లగేల్మొగిచి ♦ నతిమోదమున గొనియాడిరిప్రీతి
అంతసుగ్రీవు డుదాత్తసంపదల ♦ నొంతయుబెంపొంది యింపుసొంపొంది
వనచరబలముతో వడినేగుదెంచి ♦ ఘనరత్నకోటులు కానుకలిచ్చి
యాదటబెంపొంది యారామచంద్రు♦ పాదపద్ములకుభక్తితోమ్రొక్కి
కరములుమొగుడించి కడుభేమనిలిచి♦పరమసమ్మదమునభానునందనుడు
ఇచ్చోటనేటికి నింకనాపురికి ♦ విచ్చేయుడురుగాక విశ్వాలోకేశ
యనవుడుసుగ్రీవు నాననాంబుజము ♦ కన్నుగొనిప్రీతి రాఘవుడిట్టులనియె
దపసులుపురమున దగదువర్షింప ♦ దపనజకిష్కింధ తగదుమాకింక
మహిమీఁద నాషాఢమాసంబువచ్చె ♦ విహితులపైబోవ ననువుగాదింక
వానకాలము మాల్యవంతంబునందు ♦ నేనుండగలవాడ నెబ్బంగినైన
ఇవతనూభవనీవు నీవానకాల ♦ మొనరికిష్కింధలో నుండుముపోయి
తలకొనిమరి శరత్కాలంబునందు ♦ బొలుపొందబగరపై బోదముకడఁగి
యనిచెప్పిమన్నించి యతనివీట్కొ♦పి ♦

యనుజన్ముడునుదాను నచ్చోటుబాసి

—: * శ్రీరాములు మాల్యవంతము జేరుట * :—

వసుధేశుడమ్మాల్యవంతంబునందు ♦ గుసుమకోమలసీతగుణముప్రాయంబు
నసమానరూప విలాసమెన్నుచును ♦ అసమానశోకార్తుడై యుండెనంత
ధరణిజనెడబాసి తలకెక్కురాము ♦ బొరిపొరిదుఃఖమల్పానువుచందమున
నతీముఱిదివినుండి యంబుదమిత్తు♦మెఱయసీకందంద మేఘుములొప్పడమె
రావణురాజ్యంబుఁఘురాముచేత♦నీవిధచలియించునిఁకనన్నగిది[1]దొడగె
నొఁసిరెయొండొండ విద్యున్నికాయములు ♦ జలదబులందుండిజలియింప
గ్రక్కొనియింక నిక్కొక్కువల్లభుము ♦ నాకారిపైదండు నడుచుచున్నాడు
అనిసురలకుజెప్ప నరిగెనోధాత్రి♦ యనవాయువులదోడ నటగూఢియెగసె
నాలంబుదైత్యు నణఁగింపుమనుచు ♦ గాలుమతనచేతి కాలదండంబు
బొనరరామునికిచ్చి పుత్తెంచెనవగ ♦ దనరారదివినింద్ర ధనువొప్పజూడ
నమరులురాముకై దండువెడల ♦ గొమరానిభేరులు ఘోషించుపగిది
మున్నతధ్వనులతో నొండొండబర్వి ♦ మిన్నెల్లభేదిల్ల మేఘుంబులురిమె
నలరుప్రావృట్కాల మనుపుగఘుండు♦లతివీరనాకాశ లక్ష్మితోగదియ
నొగిబర్దలైగిరాలుచున్న ముత్యములు♦పగిదిదొల్చినకులు బడియెనందంద
యుగపడిచెఱువోయెనని కూతులదలచి♦వగచినిట్టూర్పులు వడిబుచ్చుకరణి
వెరవునలావులు వెడలెనందంద ♦ ధరణినెల్లెడలను దగ్గఁబులగుచు
జనుదెంచిరామలక్ష్మణపయోదములు♦ గనుగొనిసురజాతకములుబ్బుపగిది

గనుగొనబర్వెడుఘనపయోదములగనుగొనిదివిచాతకములుబ్బ దొడగె
ధిమిధిమి యనుచుమద్దెలమ్రోయుపాట లమరనదీమణులాడుచందమున
ఘుమఘుమమనుచు మేఘుండుఘుర్జింప నమరకేకాస్ఫూర్తినాడెనెమ్మల్లు
రాఁగసాంగములపై రాముశాణనములు లక్ష్మింపబడునిట్టి లాగునన్నట్లు
పర్వతాగ్రములపై బయదఘోషము లు పర్వినిర్ఘాతముల్వడి యెనందంద
ఁబకటఁబుగాదైత్య పతిమేనిమాంస శకలంబులిటు రణస్థలినిండుననిన
పరుసుననింద్ర గోపములంతకంత నరుణారుణంబులై యవనిపై బడియె
రావణుజంపుచో రఘురాముమీద దేవతల్ జూచి దివ్యపుష్పములు
నెడనెడవర్షింతు రీక్రియననిన వడువునమహిరాలె వర్షోపలములు
రావణుకీర్తింప రంపరలణగి పోవునింకిట రామభూపాలుచేత
ననినచందమున రాయ చలపిండు చనిక్రొంచగిరిమీఁద చయ్యననడచె
ననిమొనదనపుత్రు డైనసుగ్రీవు డనిమిషాధిపసూను నకటజంపించె
నలుగునాపై నింద్రు డవిసూర్యుడన్న బలితంపుకోటన బరివేమమొనరె
కుదియనిశడకతో గోరియూకాశ నదినాడబోయిన నాగకన్యకలు
చనిచనిమగుడ రసాతలఁబునకు చనఁదెంచు గతివర్ష జలధారలమరె
వాసిగాదమకు జీవనములవ్వారి గాసమర్పించిన ఘనునివెయినోళ్ళఁ
బొగడుచందమున నద్భుతవృత్తిభేద మనుచుమండూకంబులరచెనందంద
వెలయమేఘములు ప్రావృడ్వధూమణికి గలయమైంబూసినకస్తూరియనఁగ
ధరణినెల్లెడలను దనువుసాంపెక్కి పరగనీలచ్ఛాయ పంకమొప్పారు
వారాశినొడగూడి వలనేదిరాము ఘోరబాణాగ్ని గ్రాగుటవిచారించి
చఱచిపోవెఱచిన చాటునవరద లతీముఖీజెరువుల నందందనిలఁ
లోకకంటకదైత్యులోబెట్టుకొంటి గాకుత్తునడదెనిన్ను ఖండించుననుచు
సుడిబడి మొఱవెట్టుచును భానుకరణి

వడిమ్రోయుచును జొచ్చెవారిపెన్నదులు
నంతవానలువెల్వ నవనిపైనపుడు సంతతదివినున్న యభ్రములివ్వరిసె
దెలివొందికిరణము ల్దిళలెల్లనిండె చెలువొందరవి ప్రకాశించె లోకములు
ధరణినిష్పంకమైతనరెనెంతయును గరమొప్పగొలకులగమలంబులమరె
గూలమున్నదకరు ల్గ్రిచ్చిగోరాడె దేలునశ్రీ చంద్రికలు పెంపారె
వచ్చెనంచలుసరోవనికిగాపురము మెచ్చెదామరతూండ్లు మెతలుల్లమున
చెరుకురాజనమును చేనులపంట తరుచయ్యెవృషభయూథమురంకెవేసె
గనుపట్టె వింధ్యాద్రి గగనమార్గమున
గలకనంతయుబాపి కనుపట్టెజలము ఇలదొరువరులకు నిచ్చెసౌఖ్యంబు

చదలనిర్మలముతై జలదంబులొప్పినదు లెల్లనింకి కాల్నడలయ్యెనంత
అటమున్నె హనుమంతు డర్కజుగదిసి యిటశారదాగమంబే తెంచెనింక
శ్రీరాముకార్యంబు సేయంగవలయు వారువీరనకెల్ల వానరాధిపుల
రప్పింపుమనవుడు రవిసూనుడలరి యప్పుడేపడవాలు డగునీలుబిలచి
వివిధపర్వతసరి ద్వీపాధిపతుల ప్లవగగోలాంగూల భల్లూకపతుల
రావింపుమొగిడైన రాకున్నవాజ్ఞ కావింపుమనియన్నె గడకమైనిచట
తమ్ముడుచెయ్యాత తనతాల్మిగొనఁగ క్రమ్మినవగవాన కాలంబుగడపి
రామభూవరుడు శరత్కాలమైన గోమలిచింతించి కోర్కులుమెదలి
మదనాతురుండునై మదిచాలభ్రమసి

యుదయాద్రిపైనున్న యుడురాజుజూచి [డిచె
యిదియేమియుశ్వాతమిదియేమిచంద మిదియేమియీరాత్రియిను డేలపొ
నామేనితాపమి న్నడగాగజొచ్చె సామిత్రిడనుతరు చ్ఛాయలజేర్చు [డు
మనినజాంద్రుడుగాని యర్కుండుగాడు జననాథహరిణలాంచనమదెచూ
మనిలక్ష్మణుడుబల్క హరిణాతీపోయె ననిసీతబేరొక్కనియతిమూర్ఛబోవ
దశరథాత్మజునకు డమ్ముడాలోన శశిరోపచారముల్చేసి తేర్చుటయు
మరివివేకముబూని మనుజవల్లభుడు తరిలంకపైనింక దండెత్తవలయు
సామిత్రిజూచితె జలజాప్తసూను డేమనిభాషించె నేమనిపోయె
వానకాలముబుచ్చి వచ్చెదనటయె వానకాలముబోయె వచ్చుటలేదు
ఒదవినాచేసిన యుపకారమెల్ల మదిలోనమఱచి యున్నత్తుడైవాడు
కారతోరితికేళి దగిలియున్నాడొ యీరాజ్యమునమత్తుడైయున్నవాడొ
కాకున్నమత్కార్య గతులుభావిం పడీకృతఘ్నతకోర్చి యేటికిదడయ
మతినుపకారంబు మఱచినవాడు ప్రతినదప్పినవాడు పాడిమైతనదు
చెలికానికార్యంబు సేయనివాడు తలపోయమానవాధముడండ్రు బుధులు

—:* లక్ష్మణుడు కిష్కింధకు బోవుట *:—

అలవుమైనటబోయి యర్కజుబిలువు బిలచినరానని బిరుదాడినేని
యనివాలిజంపిన యమ్మెందుబోయె ననిరమ్మపొమ్మన్న నన్నకు మొక్కి
కనుగవప్రళయాగ్ని కణములుదొరుగ ఘనశరచాపముల్గైకొనివెడలె
నేలయల్లలనాడ నిడజగలిడుచు గాలివేగమున వృక్షములెల్లగూల
గ్రుతమతినటబోయి కిష్కింధజేరి యతిభీతులై కపులందందబరగ
నాపురద్వారస్థు లగుకపులప్పు డేపరతెంచి వీడివ్వడోయనుచు
గోటవాకిళ్ళ ప్రకుక్షినవ్రేసిప్లవగకోటిగావలిపెట్టి కోరియత్తెరగు
వడిరాజుకొరుగింప వలెనంచువారు కడుభీతులైపారి కరములుమొగిచి

వడిశారపరిచార వనితలతోడ ♦ దడయకాచంద మంతయుదెల్పవాడు
ఇదివేళగాదన్న నెలమినంగదుని ♦ గదిసిసాగిల్రిమొక్కి కరములుమొగిచి
వినవయ్యయువరాజ విఖ్యాతతేజ ♦ మనవీటివాకిట మూనివేషంబు
గనుపడజడలు వల్కలములుదాల్చి ♦ తనకేలబాణ కోదండములూన్చి
యొకడంతకునిబోలి యున్నాడువచ్చియకలంకసత్త్వుడై యతినినంగదుఁడు
నారామునినుజన్మ డనినిశ్చయించి ♦ తారాతనూజుండు తడయకవచ్చి
సౌమిత్రిపొడగన్నఁ చడకోపమున ♦ దామరసాప్త నందనునకంగదుడు
నారాక చెపుమన్న నతడునఁబోయి ♦ మారవిరారాజ్ఞి మగ్నుడై మిగుల
గారవంబునచేరి కరపల్లవముల ♦ నారుమసతియంఘ్రు లల్లనబిసుక
తారాస్రముదూరులు తలగడగాగ ♦ నూరకసుఖియించు చున్నసుగ్రీవు
గనుగొనివాడె లక్ష్మణుడున్న వాడు ♦ మనవీటివాకిట మండుచుననిన
మదిసంశయింపుచు మంత్రులఁ బిలిచి ♦ యిదియేమిసౌమిత్రి హితమైత్రిదప్పి
యీరీతివచ్చుట కేమికారణము ♦ నేరమునావల నెమకినలేదు
అనివిన్నరింపగా నాంజనేయుండు ♦ దిననాథసుతుతోడ దెలియనిట్లనియె
ఆమహేంద్రకుమారునినిగూల్చినీకు ♦ నీమాట్కికపిరాజ్య మిచ్చినయట్టి
రాముని కార్య మారడిబుచ్చియిట్లు ♦ కామోపభోగ సౌఖ్యంబులఁబొదలి
యిందురేయిందుకై యుగ్రభావమున ♦ సందేహమేటికి సౌమిత్రియిటను
వచ్చినాడమ్మేటి వాకిటనుండ ♦ వచ్చునెలోకైక వంద్యుడాభునుడు
రావింపుసేయింపు రాముకార్యంబు ♦ గావింపుభావింపు కడగినీప్రతివ
నావినియూరవి నందనుండట్ల ♦ రావింపబంచిన రామానుజుండు
ధర్మగోపుర హర్మ్య పటలంబువిశ్వ ♦ కర్మనిర్మితచిత్ర కరకౌశలంబు
కైలాసశైల సంకాశసౌధంబు ♦ కేళీసరోవరాంకిత వనాంతరము
దేవగంధర్వావ తీర్ణప్లవంగ ♦ సేవితాగ్రంబు కిష్కింధపురంబు
చొచ్చియచ్చోటనిస్తులవస్తు హిమకచ్ఛదువందుచునటఁబోయిపోయి
ఇంద్రగేహముతోడనెనయైనవాన ♦ రేంద్రగేహముసొచ్చి హెచ్చినకినుక
నచ్చరకొమరల నందచందములు ♦ మెచ్చనిమెలఁతల మిసిమిపాటలను
వారిపీనవేణు వాద్యమృదంగ ♦ భూరిభూషణరవ స్ఫూర్తియువినుచు
నంతకాకారుఁడై యతికోపుఁడగుచు ♦ నంతఃపురద్వార మటుచేరినిలువ
నారాకవినియెంటఁ దారాకయపుడు ♦ తారానమేతుఁడై తడయకవచ్చి
యతనికోపంబును నతనిరూపంబు ♦ నతిభీతిఁగనుఁగొంచు నర్క-నందనుఁడు
అలరెడుభక్తిమై నడుగులకెరగి ♦ వలయునర్చనము లీవచ్చినఁజూచి
యీరిరామద్రోహి యీరికృతఘ్ను ♦ నీరిసీయర్చన లుచితమేనాకు

జానకీపతితోడ సత్యాత్ముతోడ। వానకాలముఁబుచ్చి వచ్చెదనంటి
రావై తిరస్కృతి రఘురాముఁజూడ్డ। భావింప లేనైతి పశుబుద్ధివై తి
వాలిఁబంపినరామవసుధేశుశరము। కాలాగ్నికణములుగ్రక్కుచున్నదియు
ననుసీఱు సేయక నిలుచునేయింక। వనచరాధమ వెట్టివాఁడవై చెడితి
వనినతారాదేవియతిభీతిఁబొందె। యనఘుమీ వాసుఁడీయర్క నందనుఁడు
ఈరాజ్యసంపద లీభోగకోటు। లారయమీరిచ్చినవియె యీతనికి
మీరుపెట్టినచెల్లుమహిరనందనుఁడు। వైరబునకునెంతవాఁడుమీకతఁడు
రణవిశారదుఁడైనరాముని యాజ్ఞ। గణుతింపకున్నాఁడుగాయర్క సుతుఁడు
పొలుపొందఁగా ర్తిక పున్నమనాఁటి। కిలమీఁదఁగపిసేన నెల్లనుగూర్పఁ
బడవాలునీలునిఁ బిలిపించుఁబోదు। నడరెడు ప్రేమతో ననియున్నవాఁడు
గాఁడురామద్రోహి గాఁడసత్యుండు। గాఁడుకృతఘ్నుండు గానమీరితనిఁ

—:* లక్ష్మణుఁడు సుగ్రీవుని మన్నించుట *:—

గరుణింపుమనవుడు కలుషంబుదక్కి।
నరనాథసుతుఁడర్చనములుగైకొనియె
గైకొన్నపిమ్మటఁ గనకపీఠమున। రాకొమారునినుంచి రవితనూభవుఁడు
తదనుజ్ఞగైకొని తానుగూర్చుండి। మృదుమధురోక్తులముదమొప్పఁబలికె
సౌమిత్రిరాఘవ స్వామికార్యఁబు। నేమఱుతు నెయిపు డెల్ల వానరులఁ
దెచ్చెదవై దేహి దిక్కుఁ వెదుకఁగఁ। బుచ్చెదవచ్చెదఁ బొండుమీ వెనుక
నేశరంబునవాలి యిలమీఁదవ్రాలె। నేశరంబునఁగూలె నేడుతాళములు
నాశరంబేచాలు నఖలదానవుల। నాశంబునొందింప నాతిసాధింప
నైననురఘురాము నతిథక్తిఁగొలిచి। యేనుకీర్తులకెల్ల నెక్కుడై పొలుతు
ననిపల్కిహనుమంతు నతినీతిమంతుఁ। గనుఁగొనిమనవీటఁ గలకపికోటి
చాటించివెడలి పు సమకట్టికపులఁ। బాటించియెడసేయఁ బాడిగాదింక
మనమిప్పుడారామ మనుజేశుఁగాన। జనవలెననిపల్కి సంభ్రమం బెసఁగ
దరణినందనుఁడంత తారాదిసతుల। వెరవొప్పనప్పుడు వీడ్కొనివచ్చి
కలయదిక్కులనున్న కపిముఖ్యపతుల। బలము: బిలుపించి పయనంబుచేసి
మేదినీభాగంబు మిన్ననుదిశలు। భేదిల్లఁ బ్రస్థానభేరివేయించి
ప్రబలకాంచనరత్నరమ్యమౌయొక్క। శిబిక పై లక్ష్మణుఁజెలిమినెక్కించి
చామరద్వయసితచ్ఛత్రచిహ్నములు। నామహత్తునిమ్రోలనరుగనేమి.చి
నబలుఁడై తానును సౌమిత్రివెనుక। శిబికయొక్కటియెక్కి చిత్రవైఖరుని
ముందుగా శుభతూర్యములుభోరుకలుగ।
గ్రందుగా వందిమాగధనుతుల్చెలఁగ

నెడనెడఁగపినాథు లేలెంచితన్నుఁ♦బొడఁగననుడు గణస్పురితేందుపగిది
సకలవానరవీర సైన్యసన్నాహ ♦ మకలంకమైయొప్ప నప్పుడేకదలి
యరుదైనపేర్మితోనవనిగఁపింపఁ గరముసాఁచెక్కుటద్మణుఁగొల్చినడచె
అటమా ర్యవంతంబునందున్న రాముఁ♦డటమోయుకలకంబప్పుడాలించి
యవెవచ్చెఁగపిసేన లనికోపముడిగి♦ రవితనూజునిమీఁద రాగిల్లుచుండె
అందమైమణికాంచ నాంచితంబైన♦యూందోళికాద్వయం బల్లంతడిగ్గి
తామరసాప్తనందనుఁడుసంప్రీతి♦ సౌమిత్రియునుదానుఁజనుదెంచిమ్రొక్కి
యవిరళంబగుభక్తిహస్తముల్ మొగిచియవనివల్లభునకిట్లనియెనర్కజుడు
దేవసేనలఁబిల్వదెసలకుఁబంపి ♦ వావిరినివిగూడి వచ్చునందాఁక
దండెత్తియిటకురాఁ దడసితిఁగాని ♦ యొండొకవెంటమై యున్నాఁడగాను
అనిననర్కజురాముఁ డతికృపాదృష్టిఁ♦గనుగొనిమన్నించెకడఁకతోనంత
నైలాసగిరియందుఁగనకాద్రియందు సీలాచలమునందునిషధాద్రియందు
ద్రోణాచలమునందుఁదుహినాద్రియందు ♦శోణాచలమునందు సోమాద్రి
వృషభాచలమునందు వింధ్యాద్రియందుఁ [యందు
ఋషభాచలమునందు ఋశ్యాద్రియందుఁ [దు
బారియాత్రమునందుఁ బ్రాగ్గిరియందుఁ ♦ ఆరత్నగిరియందు నస్తాద్రియం
మలయాచలమునందు మందాద్రియందుఁ ♦

గలగొని వర్తించు ఘనబాహుబలులు [డు
పవమానసూనుండుపనసుడంగదుఁడు ♦గవయుండునీలుండుగంధమాదమ
పావకాత్ముఁడు కాలపాశుఁడుగ్రధనుఁ ♦ డావేగదర్శియు నగ్గవాతుండు
నలుఁడుమైందుడుమహానాథుండుధూమ్రు ♦డలఘుంశుజంఘాలియగ్గిరిభేది
సుముఖుండు కేసరిజ్యోతిర్ముఖుండు ♦

విముఖుండు తారుండువినతుండుగజుడు
జాంబవతుండును సంపాతిరంభు ♦ డంబురాశితనూజ డగుసుషేణుండు
శతబలిహరుడునుసన్నాథులనఁగనతివీరవరులువీరాధిగాకపులు [మైకూడి
తమసుతుల్ తమహితుల్ తమసహోదరులు♦తమచుట్టములు తాముదట్ట
యివిపదులివినూఱు లివివేలులక్ష ♦ లివికోటులవ్వల నివిశతకోటు
లనరాకపద్మ మహాపద్మఖర్వ ♦ మనగబ్వినసంఖ్య లన్నియుగడచి
యెలమిసాంపునసేన యీనినయట్లు ♦ చెలగియేదిక్కుచూచిన వెల్లివిరిసి
యీమెయిలోలదిగా కేపుదప్పించి ♦ భూమియునాకసంబును నిండగప్పి
కరముగ్రగతిగాలు కాలదండముల ♦ పరుసనుదీపించు బాహుదండములు
కైడబేర్కుబడబాగ్ని కీలలుబోలి ♦ వడిబర్వదివిరాయు వాలపాశములు

పారిపారిగాలాభ్రములకాంతులనగ ♦ నురుతడిమైగ్రాలునుగ్రదంష్ట్రములు
అలరెడుప్రళయకాలాదిత్యబింబ♦ములబోలిమండెడుముఖగహ్వరములు
లోలాబ్ధివిపులతల్లోల ఘూమములు ♦ పోలిఘూర్ణించు నార్పులువెల్లివిరియ
బలములతోగూడ ప్లవగవల్లభులు ♦ కలగొనవచ్చు నగ్గలికలుచూచి
యిచ్చలోపలనప్పు డిక్ష్వాకుకులుడు♦నచ్చెరువడిచూచి హర్షింపుచుండె
ఆవేళసుగ్రీవు డధిపతిజూచి ♦ దేవనాసేన లేలెంచుచందంబు
లవధరించితిరె వీరందొక్కరొక్కరు♦తివిరిమీపనుల సాధింపునోపుదురు
అనిచెప్పివారల యలవులపేర్లు ♦ జననములుల్లాతులు సత్వసంపదలు
తనువులువర్ణము లగుభోజనంబు ♦ లునుకులదేశంబు లోలివర్ణించి
బడబాగ్నిముఖమునబడియున్నయీన కడువేగజనితాగ్రగతియొప్పుమింగిలి
వడిచేర్చియార్చిదుర్వారులైకదిసి♦ పుడమియునభమునబ్ధులుచొచ్చియైన
నటమృత్యువక్త్రంబు నందున్నవైన♦ నెటనందుబోరానియెందున్నదైన
నావానరాధీశు లందొక్కరొక్కరు ♦ దేవసీదేవివై దేహి దెచ్చెదరు
అనతియిమ్మన్న నర్కజుదిగిచి ♦ భూనాథుడాదరంబున గాగిలించి
బలసంపదలయందు భానుజనీయ ♦ దలపోయమతియసాధ్యము లెందుగలవు
పూనినీపౌరుషంబులు చూచికాక ♦ యేనేలగైకొందు నిట్లగిందనిన్ను
అనిపల్కివైదేహి నరసిరాబనుపు ♦ మనవుడుహర్షించి యర్కనందనుడు

—:* వానరవీరులు సీతను వెదకబంపుట *:—

ఒనరనుత్తమమైన యొకలగ్నమందు♦వినుతుడనావానర వీరునిబి చి
యేవంకనెచ్చోట నెందునేమరక ♦ నీవుసేనలగూడి నెదిరూర్వవడచి [యి
యామహీతనయ నయ్యమునలోవెదకి ♦ యామినీగిరిచూచియటమీదబో
సురనదిలోజూచి శోణనందంబు ♦ కరమర్థి నరసియాకౌశికివెదకి
యలసరస్వతిజూచియటసింధువరసి పొలుచుపొండ్రవిదేహభూములువెదకి
మాళవకోసల మాగధబ్రహ్మ ♦ మూలాఖ్యశైలంబు మైధిలినరసి
జలధితీరముజూచి చనిమందరాద్రి ♦ నిలయకిరాతుల నిలయములెల్లెదకి
తిక్కటమైనటన వద్వీపంబుగడచి♦ యవలజ బూద్వీప వటమీదదాటి
చెచ్చెరనటపోయి శీతాద్రివెదకి ♦ యచ్చోటగాకోల మనుమడుగరసి
తనరుశోహిత సముద్రముదాటిపోయి ♦ చనికూటశాల్మలిచ్ఛాయులనరసి
మరిపోయి గరుడాశ్రమంబునవెదకి ♦ వఱలుగోశృంగ పర్వతముశోధించి
అందలిశృంగంబు లందువర్తించు ♦ మదయుక్తరాక్షస మండలినరసి
యటమద్ధసాగర మవలీలగడచి ♦ యటసుదర్శనమను నద్రిలోవెదకి
పలనొప్పశుద్ధార్ణవము దాటిపోయి ♦ బలువైనజాతరూప శిలాద్రివెదకి

యుందు వెయదలలతో నాసీనుడై నయిందువర్ణ ననంతునీక్షించి మొక్కి
యొగిబదునాల్గు వెయ్యోజనంబులకు మిగిలియవ్వలనున్న మేరువు వెడకి
యా మేరుగిరిచుట్టు యక్కునికెరిగి యా మెయి బాలఖల్యాదుల కెఱిగి
యావలనుదయాద్రి యందుశోధించి రావణునిలయ మూరసివార్తఁ జెందు
రవిలేనియ ధకారము గ్రమ్ముకతన భువిలోనవ్వలి భూములేనరుగ
నిపుడెసేవటవోయి నెలలోనరమ్ము నవమతిరాకున్న నాజ్ఞగావింతు
నావుడులత్ వానరులతోగూడ వేవేగవినతుండు వెడలెదూర్పునకు
నినతనూభవుడంత హితశీలునీలు హనుమంతునంగదు నటజాంబవంతు
గజగంధమాధను గవయుగవాక్షు విజయునిమైందుని ద్వివిదునీరు
దగచిల్చిమీరింక దక్షిణంబునకు దగువానరులగొందు దడయకబోయి
యర్మిలివిధ్యాద్రి యాదిగాదొడరు నర్మదయుదశార్ణ నగరంబు వెడకి
దండకారణ్యంబు తప్పకవెడకి దండిగాననల గోదావరినరసి
వలనొప్పనలవేత్ర వతిలోనవెడకి నెలకొనికాళింగ నిషధదేశములు
నారసికర్నాట కాంధ్రచోళేంద్ర చేరకేరళపాండ్య శీమలెల్ల
నరసియమ్మలయాద్రి నరసికావేరి నరసియగస్త్యుని యాశ్రమంబరసి
యమ్మహాతేజునిగాంచి యతనియనుజ్ఞ నెమ్మితోదామ్ర పర్ణినదిదాటి
జలధివేలావన స్థలములవెడకి పాలుపొందు నాహేమపురములోవెడకి
యెదిరినడకడమహేంద్రాదియందు వెడకియవ్వలనున్నవృషభాద్రిజూచి
యావలపుప్నాద్రియందు శోధించి క్రీవగుంబరమను గిరిఁగీక్షించి
యచటియగస్త్య గేహమువిశ్వకర్మ రచితమైనగునందు రమణిశోధించి
యంజనానదిదాటి యవ్వలమణుల రంజిల్లుఫణులచే రక్షింపబడిన
వదలకయాభోగవతిలోన వెడకి వెడకియవ్వలనున్న విషయాబ్ధికరిగి
యందుపై గంధర్వ లప్సరల్సురలు నందురాచోటుల నోడకి వెడకి
తలగకవరిగి వైతరణిలంఘించి పాలుచువైవస్వతు పురమునకరిగి
యందునాసమవర్తి యనుమతివడసి పొందుగాపితృలోకమునుగలయంగ
వెడకిసీతాదేవి వృత్తాంతమరసి పదిలులై నెలలోన ప్రతివార్తఁ జెందు
ఆవలనంధకారా వృతంబగుట దేవతలకునైన తీరదందరుగ
ననిననాకపినాధు లందరుగూడి యనుమోద రసవార్ధియందునోలాడి
దిననాథతేజుడై దీపించురామ జవనధుతోత్తమ సత్వమెల్లరసి
జానకిసెబ్బంగి సాధించికాని మానవేశ్వరరిత్త మగుడిరాలేము
యనిపల్క రాముడా హనుమంతుజూచి

యనువుగా భావికార్యము నిశ్చయించి

—:* శ్రీరాములు హనుమంతునిచేత తనముద్రికనిచ్చుట *:—

తనదయాదృష్టి యాతనిమోదనుంచి♦యలనిజయిందు రమ్మనిచేరబిలచి
జనకజగనుగొన జూలుదువీవె ♦ అనఘునీచేత గార్యమునిర్వహించు
నీవంతవాడవు నీబాహుబలము ♦ భావింపవట్టిదె పవమానతనయ
యిదెనాదుముద్రిక యిదిసీతకిచ్చి♦సుదతిచిత్తములోని శోకంబుమాన్పి
సీతకుమీమున్న సేమంబుజెప్పి ♦ సీతసేమముగొంచు శీఘ్రంబెరమ్మ
అనిముద్రికిచ్చిన ననిలనందనుడు ♦ తనమస్తకంబున ధరియించివిరివొ
తనరారనుదయాద్రి తనశృంగమున♦దినమణిదాల్చి యంతేనొప్పకరణి
నంతనాహనుమంతు డానందమందె♦గంతులువేయుచుగరములుమొగిచి
యినకులాధీశ్వర యెలతదవైవ్వనం జనిసీతయున్నెడ సాధించివత్తు
సోమసూర్యులంబట్టి శోధించియైన ♦ భూమియునభము నబ్ధులంజొచ్చియైన
నామహీసుతనింక నారసివత్తు ♦ నీమహిలోపల నెచ్చటనున్న
నసమానమగున త్వ మభినుతికెక్క ♦ వసుధేశరావణు వాసంబుంజొత్తు
నరిగెదనని మ్రొక్కియటడక్షిణమున ♦ కరిగెవాయ జూడంగ దాదులతోడ
మతిసుషేణునిబిల్చి మర్కటేశ్వరుడు♦వఱలసీవోకలక్ష వానరుల్గొలువ
సౌరాష్ట్రదేశంబు చనిచొచ్చివెదకి ♦ ధీరులై బాహ్లీక దేశంబునరసి
శ్రీకరమైయొప్పు సింధుసౌవీర ♦ కేకయదేశము ల్మృతమతివెదకి
వలనొప్పుబున్నాగ వనములోనరసి♦తెలిసిపశ్చిమవార్ధి దృష్టించిచూచి
నలినారికేళ వనంబుశోధించి ♦ యలయకపోయి వజ్రాద్రిశోధించి
పారియాత్రనగంబు పరికించియచట♦గూరిమిగంధర్వ కోటులందెలిసి
బలియుహయగ్రీవు పంచజనాఖ్యు ♦ గలనఖ డించి శంఖంబుచక్రంబు
చక్రియచోదాలి జతగాంచినట్టి ♦ చక్రవర్తాద్రిని జెచ్చెరవెదకి
తరణియెచ్చోట నస్తముగాంచునట్టి ♦ చరమాద్రినీక్షించి సావర్ణినరసి
వెలయంగ నెనుబదివేలసంయములు♦గలకాంచనాద్రులఁ గలయవీక్షించి
చరితార్థుడగుమేరు సావర్ణిమూనిం ♦ బరికించినెలలోనఁ బ్రతివార్తదెస్తు
అర్కహీనమున మర్యాదంబుగానఁ ♦ బేర్కొననవ్వలి పృథివియేనెఱుగ
ననినసుషేణాదు లగుమహాకపులు ♦ పనిఁబూనిపోయిరి పడమటిదిశకు
బలజాప్తసుతుఁడంత శతబలిఁబిలిచి ♦ నలిసీవు లక్ష వానరులతోఁగూడ
మొదటఁబుళింద భూములుసొచ్చిపోయి♦చెదకయాసార సేనంబువెదకి
భరతభూములెల్ల పరికించియవన ♦ ధరణీశుదేశంబు తడయకవెదకి
కడగికాంభోజ కొంకణ భూములరసి ♦

మొదపక యటఁబోయి హిమవంతమరసి

సోమాశ్రమంబున జొచ్చిశోధించి ♦ శ్రీమించుకాళాఖ్య శిఖరివీక్షించి
యాసైసుదర్శన మనుసద్రివెదకి♦ కామించియటఁబోయి కనకాద్రివెదకి
కైలాసగిరియును గాబేరవనము ♦ నాలోలనయన మీరలయకవెదకి
ధనదునిపురము నాతనిసరోవరము♦నను మోదభరము పాయకవిబోకించి
యందుగుబేరుని నడిగికొంచాద్రి ♦ యందుమీరందఱు నవనిజవెదకి
దనియటమైనాక శైలంబుఁగడచి ♦ యనఘువైఖానసం బనుగొలనరసి
తనరుశైలోదాఖ్య తటినిల ఘించి ♦ గొనకొనియుత్తర కురుభూములరసి
యచ్చటగంధర్వ లప్సరల్ సురలు ♦ నిచ్చలును దూరా నెలవులువెదకి
నిలువకుత్తర పయోనిధిదాటిపోయి♦సాలయకయటమీద సోమాద్రివెదకి
యచటబ్రహ్మాయుశివుఁ డర్థివర్తింతు♦ రచలితగతిమీర లందుండిమరలి
యొగనెలలోపల నర్వీశుకడకుఁ ♦ బ్రకట బుగామీరు ప్రతివార్త దెందు
అనవుఁశతబలి యవనిశుమీఁదు ♦ కొనియుత్తఁబు దిక్కునకేగెనంత
అప్పుడురఘురాముఁ డర్కజుఁజూచి ♦ యెప్పుడుచూచినా వీభాములెల్ల
నావినివాలికి నాఁడేనువెఱచి ♦ వేవేగయతఁడు నావెనువెంటరగుల
కలగొనగఁబుత్తులుగామహియెల్ల♦ నలుదిక్కులనుచూచినాఁడనేనని యె
ననినవచ్చెరువంది యటఁగొంతకాల ♦

మినజానుజులుగొల్వ నినకులుఁడుఁడే
దగపూర్వపశ్చిమో త్తరముబుచూడ♦ జగతీశుపనుపునఁ జనినవానరుబు
నినరశ్మిలెందాఁక నిమిడ్చిబర్వ ♦ ననుపమసత్త్వులై యందాకదిరిగి
నలినాక్షి నెందుఁగానకవచ్చి పతికిఁ ♦ జెలువేదిప్రతివార్త చెప్పిరఁటమను
ఆటరామసుగ్రీవు లంగదముఖ్యు ♦ లిటమీవఁబతివార్త లేమిచెప్పెదరొ
యదియేమిచన్దమోయనివారిరాక♦ కెకురుచూచుచునుండిరెంతయువగచి
అంతనంగదముఖ్యులగుమహాకపులు♦ పంతంబులాడుచుబరమహర్షమున
సంతతజవసత్త్వ సంపదల్మెఱసి ♦ మంతుకెక్కినహనుమంతుండుదాము
చెదరకరవిజుండు చెప్పినయట్ల ♦ మొదలవింధ్యాచలంబున కేగుదెంచి
యంపలిగుహల మహాగహనముల ♦ నందందవైదేహి నరయుచుఁగదలి
యుదియాదిగా దక్షిణంబునకరిగి ♦పాదపూపాదలందు భూజంబులందు
నదులందుగిరులందు నగరంబులందు ♦ వెదకిజానకిఁగాన వెరవులేకున్నికి
చిన్నాసమాక్రాన్తుచిత్తులై పోయి♦ యంతంతగుమురులై యటపోయిభోగ్ము

—: * అంగదాదులు కణ్వాశ్రమముఁ జేరుట * :—

పడియేండ్లతనకూర్మి పట్టియచ్చోటఁ♦గదలిజలములఁబడి కాలునిపురికిఁ
బోయినఁబొగలుచుఁ బుత్రశోకాగ్నిఁ♦ బాయకపడికాలి పలవించుచున్న

కణ్వమహాముని ఘనశాపవహ్ని ♦ మండినిర్మ్మగము నిర్మానుష్యమగుచు
నుండనీడయుఁ ద్రావ నుదకంబులేక ♦ పండకబహుశోన్య పథమైనయడవి
చొచ్చియెం తేనియ సొలసిలోదారి ♦ నచ్చోటనుదకంబు నరయుచున్నంత
నకదొక్కరక్కసుం డగచరాధిపుల ♦ ముందఱవీలా భ్రమోయననిలిచి
యోరివానరులారయుర్వీపై నేమ ♦ మారీచతనయుండమహితవిక్రముఁడ
దేవగంధర్వులు తివిరియేనున్న ♦ యీవనిదృష్టింప నెవ్వరువెఱతు
రిందేలవచ్చితి రిందఱుఁగూడి ♦ యెంకుఁబోవఁగవచ్చు నింకనాచేతఁ
జావకమీకంచు సంరంభమెఱఁగ ♦ గోయనియార్చినఁ గుపితుఁడైయపుడు
అంగదుండాదైత్యు నదరంటవేయ ♦ పొంగిర క్తమువాత బొడబొడవెడలి
వసుధపై బడెనంతి వానరులెల్లఁ ♦ బాఁగఁగనొకమహా భూజంబునీడ
నలసిహర్షుండితోయంబులెవ్వోట ♦ గలయొకోయనిదప్పిగదురనున్నంత
దరమిసియొక బిలద్వారంబువెడలి ♦ యురువడిజలపఱులొండొండ నెగయఁ
గనుఁగొనియుదకమిక్కడనుండఁబోలు ♦ ననివచ్చిబిలములోనఁదఱుఁగఁగ
గలగొనివిపులాంధకారమై తెరువు ♦ తెలియకొండరులనుధృతిఁ జీరికొనుచు
ననుపమసత్త్వులై యటఁబోవఁబోవ ♦ గనుఁగొనియయ్యంధకారంబువిదిసి
యరుదుగాజగదద్భుతాకారమైనపుర మొక్కఁడచ్చోటఁబొడగాంచివచ్చి
పసిఁడిగోపురములు పసిఁడిమేడలును ♦ పసిఁడియట్టళ్ళును పసిఁడికోటలును
పసిఁడివృక్షంబులుపసిఁడిపూపొదలు ♦ పసిఁడిపర్వతములుపసిఁడితామరలు
నైచూడనాపురం బతిరమ్యమైనఁ ♦ జూచియెం తేనియుఁ జోద్యంబునొంది
ప్రకటసంపదలచేఁ బరఁగుచుండియును ♦ నకటనిర్మానుష్య మైనదిపురము
ఏలొకోయీపురం బిట్లయ్యెననుచు ♦ నేలీలవెడలుచో ప్పెఱుఁగంగలేక
చాలఁజింతిలుచు నచ్చటఁగొన్ని నాళ్ళు ♦ పోలఁజరింపుచు పురమధ్యవీథి
మిన్నులతోరాయు మేదినియందు ♦ నున్నతంబగుచున్న యొక మేడఁగాంచి
కనిదానిమీఁదికిఁ గపులెల్లఁ బ్రాఁకి ♦ కనరితబోవృత్తికరమొప్పఁగాంచి
హరిణాజినాంబరయైయొప్పదాసిఁ ♦ దరుణీందుకళఁబోలి తనరారుశాని
నొకపుణ్యశాంత నయ్యోవిపకు ♦ మొక్కి ♦
యకలంకచిత్తుఁడై హనుమంతుఁడనియె
ఓతన్విసీవెవ్వ రొంటిమైనిచ్చట ♦ నీపతంబొనరింప నేమికారణము
వివుధాత్మునిపురి యీహేమనగర ♦ మేమెన్నఁడునుగాన మిట్టిచిత్రములు
అనిననతోఁమలి హనుమంతుఁజూచి ♦ తనపూర్వకథ లెల్లదాఁజెప్పదొడగె
దగఁదొల్లిమయుఁడతఁ దానవేశ్వరుఁడు ♦ తగిలిద్రుజగూర్చితపమాచరించి
వసనాద్యాన్వినిత పటుశక్తివడసి ♦ పసిఁడిగోపురమిట్లు పరఁగనిర్మించె

నవిరళగతి హేమ యనుదివ్యవనిత ♦ గవిసియాతఁడు పెద్ద కాలమిందుండ
నాతనివ్రజధారా హతుఁజేసి ♦ యాతన్విఁగొనిపోయె నమరవల్లభుఁడు
అతరలాక్షి నెయ్యపుఁజెలికత్తె ♦ మాత డ్రిసావర్ణి మహితమానసుడు
నా యుంపిపనుపున నతిపోనిష్ఠఁ ♦ బాయకుండుదు స్వయంప్రభయనుదాన
ననిచెప్పి కందమూలాదులందఁటికి ♦ దనివిదీరనొసంగి తాపంబుదీర్చి
యనఘుమీరెవ్వ రిందరుగుదేనేల ♦ యనిమిషులైననిం దరుగుదేరాదు
వినుఁడిందుమీర లెవ్విధినివచ్చితిరి ♦ యనవినిహనుమంతుఁ డతివకిట్లనియె
దనతండ్రిపనుపున దండకాటవికి ♦ మునివృత్తిరాముఁడిమ్ములవచ్చియుండ
వనజాక్షినారాము వరపత్నిఁగొనుచు ♦ జనినరావణువెంట జనిచనియేము
జనకజవెదకుచు జలశూన్యమైన ♦ ఘనమైనదప్పిచేఁ గడుడస్సియొక్క-
బిలములోపలఁజొచ్చి పెద్దచీకటికిఁ ♦ దలఁకకయొక్కట దైవయత్నమున
నీయూష్మమంబుఁ కేతెంచివెడలి ♦ పోయెడుమార్గంబు పొడగానలేక
తిరుగుచున్నారముద్ధతిఁబెక్కుదినము ♦ లురిఁబడియున్నారమొకదిక్కులేక
యనినరాముని భార్య మైవచ్చినారు ♦ అనఘులుపుణ్యాత్ములనిభక్తిఁజేసి
మీకెద్దియిష్ట మిమ్మెయివేఁడుఁడనిన ♦ మాకీబిలద్వార మార్గంబువెడలఁ
జేయుమువేవేగ సీతనువెదకఁ ♦ బోయెదమనుడు నుప్పొంటియామగువ
మొగమీరుకన్నులు మూసికొండనుచుఁ ♦ దగఁబుచ్చివారలఁ దనతపశ్శక్తి
నెలఁతుకయవలీల నిమిషమాత్రమున ♦

బిలముఖమునఁదెచ్చి పెట్టితాఁబోయె

బోయినకపివీర పుంగవులెల్ల ♦ నాయింతిపొగడుచు నటఁబోయిపోయి
యాయతోన్నతబలు లందొక్కనరసి ♦ బాయకజలములు బలువిడిదావి
యతనందఱు మహేంద్రాద్రికిఁబోవ ♦ నంతనంగదుఁడునిట్లనుచుశోకించె
ఇనజనినిమితిదప్పి నినవఁశు దేవి ♦ వనజాక్షిఁబొడగన్న వారముగాము
ఆష్టాధుఃధరుఁ డైనసుగ్రీవుఁ ♦ డాజ్ఞదప్పిరి వీరలంచునుమనలఁ
బొడగన్నయప్పుడే భూపతిమెచ్చ ♦ నడిమికిరెండుగా నటికిఁచుమనఁగ
గావునమనమింక నగపిరాజుఁగానఁ ♦ బోవుటతగవును బుద్ధియుఁగాదు
వెలువడిమనమిట్లు వెవచ్చినట్టి ♦ బిలములోపలఁజొచ్చి పేర్మినుండుదము
అదియప్పది ప్పు కాభేష్యమార్గ ♦ మదిఁక్వఫలభరితా రామమరయఁ[1]దు
బొందుగానచఁ గాపురమున్నమనల ♦ నెందునెవ్వరికైన నెఱుఁగఁజొప్పడ
అనగొడఁగచరు లాపనికియ్య ♦ కొనిరంతమూరుతి కోపించిపలికెఁ
బెద్దబుద్ధివిసీవు పినతండ్రుపనుప ♦ గద్దరివై రాము కార్యమైవచ్చి
కపులతోఁగూడియాగంభీరబిలము ♦ చపలతఁజొచ్చి యచ్చటనుండినపుడె

భానుజుతోమళ్ళఁ బడునదిగాన ♦ దానునీలు డును తారుండునలుఁడు
దీనికెవ్విధి సమ్మతింపముదక్క ♦ వానరు ల్రమబంధువర్గంబుఁ బాసి
నినుఁగొల్చియుండంగ నేరరుసుమ్ము ♦ వినుమదియునుగాక వృక్షాదిశ్లో
యర్మిలితనవ్రజహతిని బిలంబు ♦ నిర్మించెనటువంటి నిశితవజ్రాస్త్ర
కోటిలక్ష్మణునకుఁగొలదినగ్గలము ♦ మాటమాత్రమున నీమర్కటాధముల
నిన్ను నీబలమును నీఱుగాఁ జేయు ♦ నున్న యీదుర్బుద్ధు లొక్కటవిడిచి
యవనిజపొడ్డగాన మైలమటంచు ♦ రవిజునికడకందఱము పోయిమ్రొక్కి
విన్నవింతము జగద్విఖ్యాతినఁగడు ♦ నిన్ను నమమ్ముమన్నించు మోమోపి
యీమీఁదమీతల్లి కనుర క్షుఁడగుట ♦ నీమీఁదనలుగఁడు నీవుపుత్రుఁడవు
కావునఁగడునిన్నుఁగట్టుపట్టంబు ♦ గావిని యీవాలి నఁదనుండనియో
బిత్రసమానునివాలి బృథ్వినై ఁగూల్చి ♦

యతనిభార్యవరి చి యీమీఁదడనకు
నుపకారియగురామునుద్యోగ మెల్లజపలుడై మఱిచిలక్ష్మణుడాగ్రహింప
మఱిగాదెచనుదెంచె మాపినతఁడి ♦ యెఱుఁగవేయాతని హీనవర్తనము
అట్టికామాంధుని నట్టికృతఘ్ను ♦ నెట్లునమ్మఁగవచ్చు నిదియదియేల
శ్రీరాముకార్యంబు సేయకపోయి ♦ యూరవిసూనుచే నటుచచ్చుకంటె
నీమొడఁజచ్చుట యిదిలెస్సమనకుఁ ♦ బ్రాయోపవేశన పరులుగండనుచు
వాతనుదానును వరదర్భశయను ♦ లైరాకవృథయని యాత్మఁజింతించి
తెవ్వుఁడునుముదిమియుఁ దీవ్రవేదనయు ♦ నవతయులేని ప్రాణంబులుంగావ
లేచియుమఱి పవ్వళించియుదిశలు ♦ చూచియుఁదమతమ చుట్టా సతులఁ
దలఁచియుబాపురే దైవమాయిట్లు ♦ చలపట్టియమువృథా చఁవనిచ్చోట
గమకట్టి లేయంచు సకలవానరులు ♦

గుమురులుగుమురులై కూడియొండొరులు
పలినాప్తకులుఁడు కానలకురానేఁ ♦ గులభామనసురచేఁ గోల్పడనేల
యెరసిదైత్యుఁడు జటాయువుఁజంపనేల ♦ థరధీశుఁడరణనందనఁగనేల
ధరణిజవార్త యాతఁడుచెప్పనేల ♦ తరణివంశులుపంప దరికిరానేల
సుగ్రీవకడకు రాసుతులురానేల ♦ సుగ్రీవుఁడాతని సామ్ముగానేల
వలనొప్పయిలి భూవరుఁడేయునేల ♦ బలిమితోడుతఁ గపిబలమురానేల
యినతనూజుఁడుమమ్ము నిటుపంపనేఁ ♦ పనిపడిమనకు నిపాటురానేల
ఊనినప్రాణంబు లురకపోనేల ♦ పోనేలయక్క టా భువికైకవరము
మనువంశయుతముగామనవంశమణచెననియనిశోకించియలయుచున్నంత
నాయెడసంపాతి యనుపక్షినాథుఁ ♦ డాయతిదేహుఁ డత్యంతవృద్ధుండు

—:* అంగదాదులు సంపాతి చూచుట *:—

ప్రాయంటితెక్కలు బలిమియు లేమి♦నాయద్రిగుహనుండి యల్లనవెడలి
మెల్లనఁజని చెంచి మృతిపోరిధరణిఁ♦బెల్చినవనచరాధిపుల నీక్షించి
దైవంబుకృపచేసెఁ దనకునాహారమీవేళనిచేర నేతేరఁగపులు
చపలులై మరణనిశ్చయబుద్ధివగవ♦నపుడాంజనేయుతోనంగదుండనియె
నిదిపక్షిగాదు మమ్మిండజుఁడంప♦నదయుఁడై యముఁడిట్టులరుదెంచినాడు
అజటాయువు నరనాథునిదేవిఁ♦బోడిమిచెఱకొని పోరావణుని
దాఁకనాతనిఖడ్గధారచేఁజచ్చి♦తేకువఁబడయఁజో దివ్యపదంబు
రాముకార్యార్థమై ప్రాణములొనము♦నీమహాపక్షికి నిచ్చుటలెస్స
యనుచోటనామాటలాలించియరుణ♦తనయుండుశోకగద్గదకంఠుడగుచు
నాకపివీరుల శటఁజేరఁబోయి♦యోకపులార యెందుండివచ్చితిరి
యీజటాయువు నాకుసఖ్యలితమ్ము♦డాజటాయువునేను నరుణపుత్రులము
నిశితోగ్రనఖుఁడు మానితమహామహుఁడు ♦

దశరథుసఖుఁడు గంతతసత్యధనుఁడు

నతఁడేమిటికిఁజచ్చె ననవుమువాలి♦సుతుచేతనంతయుఁ జొప్పడఁదెలిసి
యొతమ్ముళోకించి యిచ్చలోఁజాల♦వంతనొఁదుచునున్న వసచరులెల్లి
చెంతనున్నపయోధిఁ జేర్చితవఁదు♦సంతాపమునఁ గృతస్నానుఁడైవచ్చి
విపులశోకముతోడవిహగవల్లభుఁడు కపులతోదనపూర్వకథ జెప్పుచుండఁగ
ఆలోలగతుల జటాయువునేనునేను♦నైలాసగిరియందుఁ గవగూడియుండ
ఘనబవసత్త్వము ల్కఁడిమిమైమెఱసి♦మొనసిమేమిద్దఱమును మత్సరించి
యుడువీథికిద్దఱి మువయశాలమునఁ♦గడఁకతోనెగసి సంగడి పోయిపోయి
పరువడినటపట్ట నగలిఁటికొలఁది♦కిరువురుదడసితి మినమండలంబు
ఉగ్రాంశుకిరణంబు లొండొంటిదాకి ♦

యుగ్రుఁడై యా జటాయువుమండుటయును

బదిలమైవాని నాపక్షంబులందుఁ♦బొదివినానాపక్షములు గాలిపోయె
నెటకలుగాలిన నేపెల్లఁబోలిసి♦మజీవచ్చి యీయాశ్రమంబునఁబడితి
నాపక్షినాథుఁ డెందరిగెనో యెఱుఁగ♦నీపల్కు మీచేతనిటవింటినేను
వీనులమీవార్త వినియున్న వాఁడ♦హీనబలుండనై యెఱుగలులేమి
పక్షముల్‌తొల్లింటిపగిది నాకున్న♦దక్షతనింతకుఁ దనసహోదరుని
పగదీర్చిశ్రీరామభద్రునిదేవి♦మగటిమిదేనేర్తు మాటలకేమి
నాసనిభల్లూకనాథుఁ డిట్లనియె♦నావాయుజుఁడు నంగదాదులుప్పొంగ
నా జటాయుతమ్ముఁడటనీకు మొదల♦సీనగంబులలోనసెమరెందుఁగలదు

నీవుచూడనియట్టి నెలవులులేవు ♦ రావణుడప్పుడు రఘురాముదేవి
నెందుదాచినవాడొయెఱిగింపుమనిన ♦ సందేహమెడబాయసంపాతివలికి
తనతనూభవుడు దుర్దమపరాక్రముడు ♦

ఘనుడు నుపార్శ్వుండు కడుభక్తియుక్తి
తెక్కలుగాలియాక్రియనున్నవాకు ♦ నక్కడతొడచ్చి నాహారమొసగు
నతడొక్కనాడు నాకళనబుదేక ♦ తడవివచ్చినయూల తడసితివనిన
నోతండ్రిసీకు నీనుపహారమరయ ♦ నాతతగతి మహేంద్రాద్రిసముద్ర
తీరమార్గమున నెంతయుబొంచియుండ ♦ నారవిప్రభువంటియంగనగొంచు
గాటుకనడగొండ కైవడినొకడు ♦ ధాటియైచనుదెంచి తనకుప్రియంబు
జెప్పియేదెరువియ్య చెచ్చెరజనియె ♦ నప్పుడచ్చటిమాను లందరుననుసం
తసింపుచునేడు చావుకుదప్పి ♦ పతకుండగురావణా సురుండతడు
చెఱిగొనిలంకకు శ్రీరాముదేవి ♦ నుఱుకగైకొనిపోవు చున్నవాడనిరి
అందుకైదడసితి ననివాడబలికి ♦ సదేహమేటికి జనకతనూజ
బలసిరాక్షసవధూ పరివృతయగుచు ♦ జలదమాలికలోని చంద్రికబోలి
యున్నదిలంకలో నొగిశతయోజ ♦ నోన్నతినాదృష్టి యుర్విచరింతు
తెల్లంబుగామనో దృష్టియునాకు ♦ వెల్లపఱులకంటె నెక్కుడైపరగు
ఱెప్పలిక్కురియు నిట్లనియెసంపాతి ♦ తనపక్షయుగళంబు దగ్ధమైనపుడు
వీరచ్చిమూర్ఛిల్లి యిచ్చోటఁబడ్డి ♦ చూపుకుదప్పి యొచగరానిదప్పి
కొట్టుకూర్పులెసగంగ గొన్నేండుగడపి ♦ గట్టిగానాభాగ్య గతికొకనాడు
ఘననిష్మదపమిండు గావించుసకల ♦ జనతాపహరుని నాఱొన్నిశాకరు
యూనిశాకరునినొయ్యనగాంచిమొక్కి ♦ భానుదీప్తులచాతపత్ముల్గాలి
తనువున్నచందమంతయువిన్నవింప ముని శిఖామణియునుసున్ననన్నెరుగు
గావునెంతయు కరుణించిమీదు ♦ వి చిమాక్షియు పతిపరాత్పరుడు
విష్ణుండుదశరథ విభునకుబుట్టి ♦ యుష్ణాంశకులుడంత నుగ్రాటవులకు
జమదేరనతనిసతినిరావణుడు ♦ గొనిపోయి చరనంచుగొనియున్నయపుడు
అమృతాన్నయాయిన్నికమృతాంశుడిడిన తెమలకయామహాతృష్ణలుబాసి
యుండునంతిటరాముడొయ్యనవచ్చి ♦ చండాంశజునిగాంచిశక్రజుద్రుంచి
యూలోలగతిసీత నరయవానరుల ♦ నాలుగుదిశలకు న్నతిబంపగలడు
ఆరాముసిదూత లగువారితోడ ♦ చేరి వీకథ చెప్పినవాడు
ఘనపక్షయుగళములుగుప్మ్మనుచు ♦ మునినిశాకరుడనుమునిచెప్పిపోయె
వతడానతిచ్చిన యట్లుమీతోడ ♦ హితమతినీకథ యెఱిగింపఁగంటి
నిపక్షములువచ్చె నిదెచూడుడనుచు ♦ దివిరికుప్పిం యిద్దివికిఁదీసిపించి

వడిలంక చేరువ వసములోసీతఁ♦బొడగాంచియు దెసీతఁ బొడగంటిననుచు
నదెళతయోజనంబైన దూరమున♦ నదెలంకలోపల నదిపుణ్యసాధ్వి
చాలుప్రాయోపవేశన మింకలెండు♦పొల స్త్యపతిలంక పరికింపఁబొండు
అనిలంకకటుఁబోవనటఁద్రోవఁజూపి♦చనియె హేమాద్రికిరంపాతియపుడు
అంతవానరవీరు లఁదఱుఁగూడి ♦ సంతోషచిత్తులై జవమొప్పఁబోయి
చండవాతాహూత జాతడిండీర ♦ గండూషితాకాశ కాశనీకాశ
వీచీసమూచీన విహారమాణాది ♦ నైచిత్రకరవాల వరవాలములను
ఘోరనక్రగ్రాహ కోటులుప్పొంగఁ ♦ బోరాడుచున్న యంభోరాశిడాసి
అందునిశ్చేష్టితులై కొంతదడవు♦గుందుడెందములతోకూర్చుండియపుడు
ఈసముద్రముదాట నెవ్వఁడుజాలు ♦ ఈసత్వమెవరికి నిందులోగలదు
అనియిట్లుచింతింప నంతనంగదుడు ♦ వనచరుల్తాను నవ్వనధితీరమున
నారాత్రివేగించి యమ్మరునాడు ♦ వీరవానరుల వేర్వేరనీక్షించి
తూరితమిూరె త లేసివానరులు ♦ పౌరుషంబులు నేలపాలుగాఁజేసి
జలరాశిలోపల శతయోజనములు ♦ కొలఁదిదాఁటుటకిట్లు గుంజెదరేని
అపకీర్తికెనయిరి యగణితాంభోధిఁ ♦ గపివర్యులార యేకరణిదాఁటుదము
మిూమిూజవంబులుమిూదాఁటుకొలఁదు♦ లీమాత్రమనిపల్కుడెఱుగంగనాతఁ

—: * వానరవీరులు తమతమ సత్వముఁ దెలుపుట *:—

ఘనులారయొక్కఁడొక్కఁడుచెప్పఁడనుచు♦గినిసినవనఁదఱు కృతమతులగుచు
దమతమసత్వముల్ తగవిచారించి ♦ అమితనతోన్నతు లందఱుఁగూడి
నలిమిూతీపదియోజనంబులుదాట ♦ కలవాఁడనేనని కజుఁడందుఁబలికె
ఇలమిూఁదలావుమై నిరువదిదాఁటి ♦ సాలయనేనని కవాక్షుఁడుపేర్చిపలికె
మొనసినకడిమిమై ముప్పదిదాఁట ♦ ఘనశక్తికఁదని కవయుండుపలికె
నాలావుపెంపున నలువదిదాఁటఁ ♦ జాలుదునేనని శరభుండుపలికె
బనిగొనిజలధి యేఁబదిదాఁటువాఁడ♦ ననిగంధమాదనుండలవుమైఁబలికె
నసమొత్తడింపక నరువదిదాఁట ♦ మఱలకబోదని మైందుండుపలికెఁ
దెగఁబడ కడిమిమై డెబ్బదిదాఁట ♦ దెగువకోపుదునని ద్వివిదుండుపలికె
నెనుబదిదాఁటుదు నేపుదీపింప ♦ దనియకనేనని తారుండుపలికె
మోపినతమలావు లోకఁడునుదాప ♦ కేపుమైనఁడఱు నిటుపల్కుచుండ
భల్లూకనాథుండు బహుకాలవృద్ధుఁ ♦ డల్లోకవిక్రముఁ డొకమాటపలికె
చిన్ననాటిబలంబు చెప్పవచ్చినన ♦ గ్రన్ననహాస్యకారణ మిప్పటికిని
అయిననువిడుమున్న మృతంబుకొఱకు ♦ దానవుల్ సురలుయుద్ధములుగా
నమరులకై సహాయంబుగావచ్చి ♦ యమృతంబుద్రావిరి వర్ధిష్ణుఁడగుచు

నుదధులేడునుదాటనోపుగస్త్యాది♦కుదయాద్రిపైనున్దియొకజంఘయిడుచు
ఎల్లలోకముల నాకెదురెందులేదు♦బల్లిదుఁడగు బలి బంధంబు లేడు
ధర్వాదియొక్క మా రిలప్రదక్షిణము♦కివిచ్చివిక్రమంచేవునిఁ గొలచు
తరిఁగొండకాలిలోఁ దినరారివిత్తగి♦పరిబోయినాఁడజరాభారంబునాదవె
నరయంగఁగడువృద్ధు నైతినిప్పటికిఁ♦బరికింపనేను తోఁబరిగానిచాల
పొలుపొందనీత్రోవ బోయెదుపనికి♦వలతిగాని జాంబవంతుండు బలికె
తొంబదియేడఁ తోడ్తోడుదాటుచుఁడ♦ను బుధులనిసేలుఁడు త్తటబలికె
నామారుతాత్మజు డాత్మపౌరుషుఁ♦డేమియుబలుకకయ్యెడ నూరకుండె
వాలినకడిమిమై వడినూరుదాఁట♦జాలుదుమఁటఁ డాజానోగాని
యనియుఁగదుడుబల్క నాజాంబవంతుఁడు♦ఘనుమాకుఁదలఁ కధిపతినీవు
వాలితనూజ యీవారాశిదాఁటఁ♦జాలుదుగాఁడు రాజాఁవునీవు
యువరాజవీకపి యూథంబులకును♦ రవిసూజునియట్ల రాజువుగాన
దగమమ్ముబనిగొని దగుగాకయిట్లు♦ దగునయ్యనీకింత ధైర్యమేమిటికి
రామకార్యపరుండు రవిజునిమంత్రి♦ యీవానరావళి కెల్లప్రాణంబు
తక్కకపవమాన తనయుండుగలుగ♦నక్కటసీకి సాధ్యము లెందుగలవు
వలదనివారించి వాయుసందనుఁ♦బిలిచియాతనితోడ బ్రియముమీలుబలికి

—*: జాంబవంతుఁడు హనుమంతుని ప్రార్థించుట :*—

మారుతియీపని మావిూఁదఁబెట్టి♦యూరకున్నాఁడవే యుచిత మీసీకు
లలితలావణ్య శీలానరూపము♦నలనపెన్నిధివోలె నలరుచుండు
బుంజికస్థలియందు బొలచుబిూఁగొల్లి♦ యంజనాయటగొల్లి యయ్యిశోపమున
వానరవనితయై పసుపచేనరికి♦మాఁదనిధైర్యుఁడి పుంజికొక్కఁడాడు
వనగిరిస్థలులందు వర్తి పుచుఁడ♦ననిలుఁడాతఁడుగన యంసయూనంబు
తొడలబెడఁగునను దోరంపుబిరుదు♦

నుడురాజబింబంబు నొరయునెమ్మోము
కలదులేదనుకొను గబ్బికుబ్బలును♦ దలచుట్టవచ్చు బిత్తరికన్ను గవయు
గనుగొనిమోహంబు గడలుకొనంగ♦మానసిజశరభిన్న మానసుండగుచు
జెలరేగికదియుచుఁ జెలువనొద్దఁబాసి♦ యాలి గనమనీయ నంజనయలిగి
నాదుపాతివ్రత్య మైపుణిజూపఁ♦నేడు ప్రమోదమొకో యటుసహగట్టి
నావినియలుగకో నాతినేవాయు♦ దేవుండుపనిమి పాతివ్రత్యమునకు
భంగంబుగాకుండ పరికించిహృదయ♦ సంగబుద్ధిపితి జలజాక్షిదీన
బలుఁవేగవిక్రమ పౌరుషశౌర్య♦ములుగలతనయుఁ డీసీకటుట్టు
ననపల్కిచనుటయునావధూమణియు♦మనమునఁనలరుచుమరివాయుదేవు

ప్రవిమలకృపనిన్ను బడసెగావునను ♦ భువినివాయువుతోడి భూరిసత్త్వుడవు
వేగవిక్రమకళా విస్ఫూర్తియందు ♦ నాగరుడుకంటె నధికుండవీవె
వరుసబంధజగర్భ వరమునజేసి ♦ మఱినీకునాయుధ మరణంబులేదు
నీసమానులులేరు నిఖిలలోకమున ♦ నీసత్త్వమెఱుగుదు నిజముగానేను
జలనిధిలంఘించి జనకజగాంచి ♦ కలకమైయిటురామ కార్యంబుజేసి
కపులప్రాణములు రాఘవుల ప్రాణములు ♦

కపినాథు ప్రాణముల్ గరుణతోగాంచి
తడయక యోజగత్ప్రాణనందనుడ ♦ పడయుము త్తమలోక పదములునీవు
అనవుడుహనుమంతుడో గాకమీరు ♦ పనిచినజేయుదు బతికార్య మొనర
నగచరులూచాడుడు నాశక్తినేడు ♦ జగదేకహితయుక్తి జలధిలంఘించి
పఱతెంచిసురలడ్డ పడినసాధింతు ♦ నెరసిలోకములెల్ల నీరుగావింతు
నక్కజంబగుశక్తి నటులంకజొత్తు ♦ స్రుక్కకవై దేహి జూచినేవత్తు
నాలంకయైనను నగలించి తెత్తు ♦ వాలాయముగసీత వసుధేశుగూర్తు
గాకున్నజలధులు గలతునొండేని ♦ వీకతోనమరాద్రి విరుతునొండేని
పుడమితుత్తమురుగా బొడుతునొండేని ♦

తొడరిమృత్యువునైన ద్రుంతునొండేని
దీవులన్నియును శోధింతునొండేని ♦ చేవమీఱగలంక జేరియచ్చోట
దుష్టాసురలనెల్ల ద్రుంతునొండేని ♦ సృష్టిచీకటిచేసి చెరుతునొండేని
కానియూరకరాను కడగిమీకడకు ♦ నేననిపూని మహేంద్రాద్రియెక్కి
యుదధులతోగూడనొగిసృష్టిగ్రుంగ ♦ గదిసినలయకాలకాలుడో యనగ
వెసదివిక్రముడైన విష్ణునిరీతి ♦ నసమానదేహుడై యందందబెరిగి
యంగదాదులచేతననుమతివడసి ♦ యంగమంతయు బొంగనంతరంగమున
తనతండ్రిపవమానుతలచి శ్రీరామ ♦ జననాథుపదపంకజము లాత్మనిలిపి
యడుగులు తరముగా నద్రిపై మోపి ♦

మెడయెత్తి యొక్కింత మెయిగ్రుంగనిలిచి
బూమలెత్తికలయ సంభోరాశిజూచి ♦ యమరారిపురిమీద నటదృష్టినిలిపి
వరలంగనిలమీద వాలమల్లార్చి ♦ నెరికర్ణములురెండు నిక్కించిపొంచి
యటనద్రిశిలమీదహస్తంబులూదిపటుజవంబునదాటెపవమానసుతుడు
అలసుధాహరణార్థమైవైనతేయు ♦ డిలనుండిమునుదివి కెగయుచందమున
నారభసంబున నద్రిశృంగములు ♦ భూరేణువులకంటె బొడియునైరాలె
నారావణుండు మున్నార్జించినట్టి ♦ భూరికర్తులపెంపు పొడిమైనయట్లు
నాయురవడిమ్రాఁకు లతనితోనెగసి ♦ తోయధిలోఁజొచ్చితునియలైరాలె

భావిసేతువునకై పవననందనుఁడు ♦ తావచ్చిశంకువు స్థాపించెననఁగ
వెసఁబేర్చియచ్చట విషమవాయువులు ♦
దెసలకుఁ జెడిపాఱెఁ దివిరిమేఘములు
వక్రించెలంకపై వాయుజుండనుచు♦శక్రాదులకుఁజెప్పఁజనినచందమున
నావడి నబ్ధినీ రంతయునెగసి♦తూవలిపాకాళ మటుఁగానవచ్చె
జనకజఁదెచ్చి నాజలములోదాపుఁ♦డనిమారుతికిఁజూపె నంభోధియనఁగ
దనపతిహితకార్యధైర్యశౌర్యములు♦తనవేగలాఘవో దాత్తసత్వములుం
చూచియిం(దాదులు సొరిదిగీర్తింప ♦నీచందమునదాటి యేగుచున్నంత
నీనిత్యకృతి జగద్ధితముగాబూని♦పూనియెంతయుదవ్వు బోవుచున్నాడు
ఇతనికివిశ్రాంతి యిచటగావించి♦యితనిబుచ్చెదనని యిచ్చలోదలచి
యప్పుడుమైనాకు నంబుధిపిలిచి♦యివ్వుడుహనుమంతు డేతెంచెనిటకు
నాప్పారనాతిథ్య మొసగునీవనుచు♦జెప్పిపొమ్మనుటయు శీఘ్రంబెయరిగి

—:* హనుమంతునకు మైనాకు డాతిథ్య మొసగుట *:—

యురుతరనిజపక్ష యుగళసంజాత♦మరుదుచ్చ ద్వార్ధి మధ్యంబువెడలి
శ్రీకరకాంచన శృంగసంకలిత♦నాకమైయొప్పు మైనాకపర్వతము
యెదుటదోచినజూచియిదిదైత్యమాయ కదిసినాపనికివిఘ్నముసేయగోరె
దానికినేమినా దర్పంబుపేర్మి♦దీనిద్రుంచెదగాక లెగియుంచునడరి
వరవజ్రకఠినమా వక్షంబుచేత♦నురవడిహనుమంతు డుదరితాకటయు
గురువలిసుడిగొన్న కారాకువోలె♦దిర మీదిధృతిదూలి దిద్దిరదిరిగె
మనుజుడై పొడసూపి మైనాకశిఖరి♦యనిలనందనుజూచి యర్థితోబలికె
అనిలజనేనునీ కపకారిగాను♦వనరాశిపంపున వచ్చితిగాని
యమ్మహాత్ముడునీకునాతిథ్య మొసగు♦పొమ్మన్నవచ్చితిఁబూర్వకాలమున
పర్వత బులకెల్లి పక్షముల్లలిగి♦గర్వించిమెలగ నాఖండలుండలిగి
పవిధారనొక్కట పక్షముల్దునుమ♦బవమడమితండ్రి పరికించినన్ను
నవలీలనీ లవణాంబుధిలోన ♦గవియించిపక్షముల్ గాచిరక్షించె
గానమీవాడను గానియన్యుడను♦గానుశీతాచలా గ్రణికుమారుండ
నేనుమైనాకుండ నీవునాయందు♦బూనియాఫలమూలముల దృప్తిబొంది
బడలికలనుబాసి పవనకుమార♦కవులావుచూద లంకాపురంబునకు
నరుగుమునీవన్న నమ్మహాబలుడు♦వెఱవుగాదిప్పుడు విక్రమించుటకు
జలనిధినడుమ నెచ్చటనిల్వననుచు♦జెలగిమున్నుప్రతిజ్ఞ చేసినవాడ
నిటరామకార్యార్థ మేగుచున్నాడ ♦నటుగాననిల్వరా దద్రీశనాకు
ననిపాణిజలమున నయ్యద్రిదడవి♦యనఘాత్మనీపూజ లన్నియువచ్చె

ననిపల్కి పోవుచో ననిలనందనుని♦ఘనశక్తికమరులు కడుచోద్యమంది
నానాపిధములు నాసంగిగాం♦మెం గిరికిం ప్రమై నాకవిభుడు
కనుగొనిశ్రీరాము కార్యస్థుఁజేయుఁ♦హనుమంతునకుఁ బ్రియంబొచరించితివి
యటుగానసీకెనే నభఁగమించ్చితిడి♦ఇటుపుఁస్థితినుండు మీవుఁచుబలికె
నప్పుడుగంధర్వ లనురులుమునులు♦తప్పఁయంజనా తనయ జూచుచును
ఇతనిలాగెట్టిదో యెరుగఁదమ్ము♦జతుగులై సురసనా జనుదేవదూత
బనిచినరాక్షస భూతంబుదాల్చి♦రునిలసూనునకు డాసడ్డమైపఁకె
నీవార్ధిలోనుండి యేనిన్నుఁగఁటి♦డైనయత్నించిన దానింకమంటి
అనిలజయాకొంటి నటనిటజనక♦మునుకొనినాఁ క్రమున వచ్చిచొరుము
నీవనవుఁరామ స్పచ్ఛ ర్యమునకు♦బోవుచున్నాడను పొలలిరారాదు
ధరణీశుకార్య మంతయు నెరవేర్చి♦తిరిగి యేతెంచుచో దీర్ఘనికోర్కి
పోయివచ్చెదనంత బొంఁగాడనిన♦నాయంతికోపించి యటుగ్రమ్మబలికె
జననీనునినుబట్టి చంపుదుగాని♦యనోరుదెఱచిన ననిలనందనుడు
తనమేనుబెంచెను దశయోజనంబు♦లినుమిడిగాఁ బెంచె నింతయాననము

ముప్పదియోజనంబులు బెంచెఁనాతి♦డప్పుడునలువది యదియునుబెంచె
నొండొరులిటుశతియోజనంబులుగ♦దఁడిమైబెంచిరితనవ్రత క్రములు
నంతనా హనుమంతు డనుసూనబుద్ధి♦

మంతుడై యంగుష్ట మూల గాత్రమును
నతిసూక్ష్మమైవచ్చి కాయుండవదసమతిరయంబునజొచ్చియువలీలవెడలె
ముడిగొన్నసంసార మోహబంధములు♦విడఁదన్ని సుజ్ఞానివెడలిన మాడ్కి
వెడలినికోర్కి గావించితనికి♦కడలిదాఁటుదమ్ము గపికులోత్తముని
బుద్ధికెంతయుమెచ్చి పోగడుచుఁగార్య♦సిద్ధినీకయ్యెడు శీఘ్రంజెయుమను
నటదివ్యవనితయై యాయింతిప్రీతిఁ♦బటుసత్త్వనిలజుఁ బరఁగదీవించె
నతఁడంతఁబ్రణమిల్లి యటబోవుచుండ♦నతిరయంబునవచ్చియాతనిఁగదిసి
యొలసిదేహచ్ఛాయలొడిసిరాఁదగిచి♦చెలఁగిజీవులకుఁగసింహికగదిసి
పదియోజనంబులపరపునమూఁకు ♦పదులయోజనములపరగెడునిడుపు
నగుమీనమాతనినలమిచేఁబట్టి♦తిగిచిమింగుచునుఁడధీరుఁడై యతఁడు
ప్రతికూలవాతూలపవనసంఘాతభూతులనోడయుఁబోలె యటుపోక నిలిచి
యెడదచాయఁగాహి యిదియని తెలిసి♦నడవకయటమీద మకరినక్రంబు
చొచ్చివత్తువటంచు సూచించినట్లు♦అచ్చెరునందె యింద్రాదులుచూడఁ
గడునూత్నరూపుఁడై కదలకదానిఁ♦గడుపులోపలఁజొచ్చి కడిమిమైవచ్చి
యాదుష్టరాక్షసి నబ్ధిలోవై చె♦నాదటసురలెల్ల నానందమంది

వినతించివరపుష్ప వృష్టులుగురిసిరి ♦ వనవిధినవలీల వడిదాటిపోయి
యాసమీరజుడ నాయాసంబుతోడ ♦ నాసువేలాచలంబనలీలనెక్కి-
ననియాంధ్రభాషాధీశవిభుడు వినుతించినట్టి యుద్యోగపర్వమునను
పాలితాచారుండ పారధీశరధి ♦ భూలోకసిద్ధగోన బుద్ధభూకిభుడు
తమతండ్రివిట్టల ధరణీసురేశ్వర ♦ గమనీయ [illegible] ద్రిపేర
బనిబూనియరిగండ బైపుపేర ♦ ఘనుపే [illegible] నిపేరి
నాచంద్రతారార్క-మైయొప్పుమిగిలి ♦ భూచక్రమున [illegible] ప్రాభవమై వెలయ
నసమానలలిత శబ్దార్థసంగతుల ♦ రసికమై [illegible] గాయణంబు
పరగునలంకార భావనల్మించ ♦ గరమర్థిగ్రీష్మ- ధికాండమంచుచెప్పె
నారూఢిగార్యేయ మైయుండ [illegible] ♦ మైవసికాంచ దప్పనయెల్లనాడు
ఖవ్వసుమతినొప్ప నీపుణ్యచరిత ♦ మొప్పారుచరగిని నెప్పతువిసిన
సామాదిబలువేల నతిధామరాము ♦ కామించెనామణి నవ్యభోగములు
పరహితా చారముల్ ప్రభువిచారములు ♦

పరిపూర్ణశక్తులు ప్రకటరాజ్యములు
నిర్మలకీర్తులు నిత్యసౌఖ్యములు ♦ ధర్మైకనిష్ఠలు దానాధిపతులు
నాయురారోగ్యంబులైశ్వర్యమును ♦ బాయకవిసుమన్న బాపతీయంబు
వరపుత్రలబ్ధియు వైరినాశనము ♦ దినదినప్రవ్యద్ధి [illegible] ద్ధియును
నేవిఘ్నములులేక యిష్టసంపదలు ♦ లావణ్యపుతల్లి [illegible] లపొందు
గొడుకులతోనెప్పుగూడియుండుటయు ♦ నెగడు నాపదలెల్ల బాయుటయు
సమ్మదంబునబంధు జనులంగూడుటయు ♦

నిమ్ములశమ్యంబు లెడపకుండుటయు
సతతంబు దేవతా సంతర్పణంబు ♦ పితృగణతృప్తికరంబె పారుచుండు
వ్రాసినవారికి వరశుభోన్నతులు ♦ వాసవభోగాధీ వాసుడజేయు
నెందాకకులగిరు లెందాకదార ♦ లెందాకరవిచంద్రు లెందాకదిసలు
నెందాకభేదంబు లెందాకధరణి ♦ యెందాకభువనంబు లేపుదీపించు
నందాకనీకథ యజీరాసుదర ♦ సుదోహదోహళా చారమైపరగు

కిష్కింధాకాండము సంపూర్ణము

శ్రీ రస్తు

శ్రీ రంగనాథ రామాయణము

సుందరకాండ ప్రారంభము

—: * :—

శ్రీరాముకార్యంబు సేయంగఁబూని ♦ వారిధిపిల్ల కాల్వయఁబోలెదాఁటి
చారుశృంగంబుల సానుదేశముల ♦ భూరిభూరుహలతా పుంజకుంజముఁగ
గలిమిచేనొప్పు లంకాసమీపమున ♦ వెలయుసువేలాద్రి వేడ్కమైనెక్కి
యంతనాహనుమంతుఁడాయద్రిమీఁద ♦ నెంతయుఁగడకతోనేపుమైనిలిచి
యటదక్షిణముచూచియప్పుడిట్లనియె నటఁద్రికూటాద్రిపైనమరెడుదాని
గదలకధర్మార్థకామములొల్లఁడు ♦ పొదిగొన్నసిరివోలెఁబొలుపొందుదాని
నమరావతీపురం బద్ధిమధ్యమునఁ ♦ గమనీయగతినొప్పు గలిగినదాని
నలకకుబేరుతో నలుకమైనచట ♦ నెలకొన్నకైవడి నెగడెడుదానిఁ
కలకాలమును నధోగతినుండలేక ♦ తెలివిమై భోగవతీనగరంబు
జలరాశివెలువడి సరిత్రికూటమున ♦ వెలసినకైవడి విలసిల్లుదాని
వంబుధియా వరణాంబువుల్లాగఁ ♦ బండినప్రభనొప్పు బంగారుకోట
బ్రహ్మాండవిధముగాఁబరికింపనొప్పు ♦ బ్రహ్మాద్యభేద్యమై పరఁగెడుదాని
మొనసిలోకములకు మొనయెక్కుడగుచుఁ ♦
బూలుపొందబహుదివ్యభోగసంపదల ♦ నలిమిఁజెక్కుడై యందఁదవెలఁగ
నలినసంభవుఁగేహ మననొప్పునట్టి ♦ లలితమైయొప్పెడు లంకాపురంబు
కనిచాలవెఱగంది కనుదెప్పఁబెట్ట ♦ కనిలతనూభవుం డందందఁజూచి
యెల్లలోకంబులు నెక్కటగెలిచి ♦ బల్లిదుఁడై పేర్చు పంక్తికంధరుఁడు
ఇట్టిసంపదలచే నెనయుసీలంక ♦ బట్టాభిషిక్తుఁడై బ్రబికిపాలేది
సకలశోకుఁడగు రామచంద్రునిదేవి ♦ వికలుఁడై కొనివచ్చి వీఁడేలపాలిసె
ననివానిదూషించి యాలంకచొరఁగ ♦ ననువువిచారించియాసత్త్వధనుఁడు
తగలంక యుత్తరద్వారంబుఁజేరి ♦ తగవునునీతియుఁ దలబోసిమఱియు
యీసముద్రముకపు లెట్లుదాఁటెదరు ♦ వాసిదాఁటిననైన వాసవాదులకు
సాధింపమిగుల నసాధ్యమీలంక ♦ సాధింపనలవియె సకలయత్నముల
భీమసాహసమునఁ బేర్చురావణుని ♦ రామఁడెట్లుజయించురణములోనెదిరి
యనిముహూర్తము తనయాత్మఁ జింతించి ♦

మనమున శ్రీరాము మహిమంబుదెలిసి [శ్వరున
యీసముద్రంబెంత యీలంకయెంత ♦ యీసురారియునెంత యిసుమలే

కనితిరస్కారంబుగాఁదలపోసి ♦ యనలేనిపొడవైన యామేనితోడఁ
బగటుననీపురిఁ బగలుసొచ్చినను ♦ బగలెఱుఁగరాక్షసభటులకునాకు
జానకిఁబొడగానఁ జాలనేనట్లు ♦ కానసూత్మోన్నతిఁ గైకొనిపోయి
యీలంకదైత్యుల నెల్లవంచించి ♦ వాలాయమునఁగాంతువై దేహిననుచు
మదిలోనసూర్యాస్తమయమొప్పగలఁచి ♦

పదిలుఁడై యొతయు బరికింపుచుండె ♦

నవిరళసత్త్వుఁడై యఖలేశుదేవి ♦ నవనీతనూభవ నరసిపోవచ్చి
నేనున్ననవుగా దీలంకఁజొరగ ♦ వీనికినన్నట్లు వెనఁగుంకెనిండు
అనిలనందనునకు నసమిచ్చిదైత్య ♦ ఘనపాపమునుబూని కలగొనబర్వె
ననబర్వెగలయ ఘోరాంధకారంబు ♦ ఘనమైనదైత్యుల కలకలంబణఁగె
నంతనాకలకలం బణఁగుటనాత్మ ♦ నంతయుబరికించి యనిలనందనుఁడు
మనమునరఘురాము మఱువకనిలిపి ♦ తనతండ్రివాయువు దప్పకవేడి
మార్జాలమాత్రుఁడై మఱిలంకఁజొచ్చి ♦ కర్జమాహింపుచుఘనులరాఘవుల
దలచుచుమెలఁగ నత్తఱివిస్మయముగ ♦ ఱేతభయంకరాకారంబుతోడ
బెన్నిధిసాధింప బ్రీతిమైనరుగు ♦ చున్నసాధకునకు నొగినడ్డపడఁగ

—:* హనుమంతుఁడు లంకాపురి జొచ్చుట *:—

వడిమహాభూతంబు వచ్చుచందమున ♦ నడరిలంకిణివచ్చి యడ్డమైనిలిచి
యట్టహాసముచేసి యనిలనందనుని ♦ ధట్టింబిపలికె క్రోధంబు రెట్టింప
నీవెవ్వడవుమఱి నీకుబేరేమి ♦ నీవీపురంబులోనికి వచ్చుటెట్లు
ఎవ్వరుబంచినా రెఱుఁగింపుమనిన ♦ నవ్వాయునందనుం డచలుఁడై పలికె
నీవెవ్వతెవు మఱినీకుబేరేమి ♦ నీవేలయడ్డమై నిలిచితినాకు
మున్ననీవెఱుఁగింపుముచితగుఁగానక ♦ నున్నట్లునాతెఱంగొప్పఁజెప్పెదను
ననిపల్కనేను దశాననునాజ్ఞ ♦ బనిబూనియీపురి బలిమిరఁజొంతు
బేరులంకిణియండ్రుపెరవారిగన్న ♦ భోరనఁబొడగొందు భోసీకయనిన [సు
హనుమంతుడయ్యింతికనియెవెండియును వనితయీపురిజూచువాఁడనై యే
బనుదెంచితినివేగ చనగనిమ్మనిన ♦ గనలుచుగోపంబు కఱుకురక్కసియు
నెక్కడబోయెద వికనాచేత ♦ చిక్కితిగాఁకంచు చెలఁగిమైబెంచి
కఱుకఱినిబట్టి కదిసిసీమేను ♦ దఱిగినీరక్తము ద్రాగివుదుననుచు
గడుగోపమెసగనక్కపినాథురొమ్మొ ♦ పొడిచినపొలతిజంపుటపాపమనుచు
దడయకమారుతి దానివక్షం ♦ పిడికిటబొడిచిన బెంపెల్లబొలిసి
యిలగూలిమిక్కిలిహీనస్వరమున ♦ బలుమారుహనుమంతుఁబ్రార్థించిపలికె
గపికులోత్తమనన్నుఁగరుణింపవయ్య ♦ నిపుణుఁడై యీపురినిర్మించునాఁడు

వనజాసనుఁడునాకు వరమిచ్చినాఁడఁ ♦ వనచరుఁడొక్కఁడు వచ్చినిన్నెదిరి
యెన్నఁడునోపించు నిలనంది మొదలు ♦ క్రన్నన రాక్షస తీయమగుననుచు
గానసీతలంచిన మాగ్ధరసిద్ధు ♦ లౌనంచుదీవి చి యాయింతిచనియె
దనమఁ మాయమో దా యటలకు ♦ నన వో నరుబ్బి మిన్నంది పెల్లార్చి
చెడఁ లె కేసుఁ శీఘ్ర లు మొ ♦ నెపెముకొన్నట్లోఁగా నిలనడుగిడుచు
గడుసూత్రధారుఁబు నై రో హు ♦ యుపనిగోటలు నాటి యెడలకు బోచ్చి
వడికోట వాకిళ్ళు మూసి లార్చు ♦ పొడఁగాఁ గొండ నప్పు గూసవృ ష్టి
వీధులుబరికించి చిత్రశేమాన్లఁ ♦ శోధించి చిల్లులు సారిచినీళ్ళించి
ఘనగోపురము లెక్కి సిజాకాల ♦ మనుమఁ డినరహర్ల్యాయనంచరించి
దేవాలయంబు ప్రతిష్ఠ లిలు ♦ ప్రవి చిగాఁడులు పరికించిచూచి
యుప్పగిరిగొండ గా సుధా ♦ దస్మరింబుఁడో సోధము ల్వెదకి
చాలఁ జెప్పఁ బ నశాలు ♦ మా లాగ నిన్నాస్త్రి శాలలఁబడవి
మాడువుల్ పరికిం మాంగీయు ♦ మేకాంతాలు మిసులచెన్నైన
మంత్రులాయిన్ల్ ణము ♦ తంతి పాఁ రయిన్లుడైనజ్ఞులిన్లు
నావిభీషణుఁగేసూ ♦

నేవా లయ్ల్ ప్రతిగుమంచరము

గంభీరమగుఁ ధ కర్ణవిషవు ♦ ధు భూ లయమువి కు భుసర్వంబు
శ్రిమించునయ్యా ది నతొన్ ♦ కాముపోదరుఁగేసూ మాదిగానయిన
దనుజనాథులసికోఁ ట్ల ♦ గన గొం ర్తి ప్రాంతుఁడై వారి
యంతఃపురంబుల ♦ కాఁ తాజనంబుల గలయుఁగనరసి
వెండియుదగ జుల వేశ్మమ్ము ♦ కొం డొడగినగొంమనొకొన్నచోట
నొకకన్ననొఁ చెవి యొకి కేలుఁ లుగు ♦

విస్తృతవేషులజు చి నెమ్మొగుబొందు మనుచు
బహుపాసబహుభుజబహు ♦ స్తకోసి ♦ సహితులుగొఁడఅనారెగన్గొనఁచు
జపతిపస్వాధ్యాయ ♦ త్కి గ్నిష్ఠ ♦ గంసులో దాఁ మోత్తము జూచుచును
మకరతోరణబద్ధ మాల్యజాలములు ♦ ప్రకటితధూప సాంధవిశేషములు
రత్నముక్తాఫల రంగవల్లికలు ♦ నూత్నోదుకాంత బధురవితర్దికల
మణిగణహాటక మయకవాటములు ♦ గణనాధికోగ్ర విష్కంభసూత్రములు
స్ఫుటవజ్రకలిత ♦ మోహనాంగణములు ♦ ఘటితేంద్రనీల ప్రకాశదేవాళులు
మరకతస్థగిత ♦ నిర్మలగవాక్షములు ♦ గురువిందసంది ప్త కుట్టిమస్థలులు
మహనియ్యతరపిద్రుమ స్తంభతతులు ♦ బహుశిరోగృహములభవనపాళికల
నాయుధోజ్వల హస్తులైనరాక్షసుల ♦ బాయకయేప్రొద్దు బలసినయట్టి

రావణునగరు చేరబోయియచట ♦ గావలివారల గలయశోధించి
పెక్కువాకిళ్లు నిర్భీతిమైగడచి ♦ యక్కొల్వుకూటంబు లన్నియువెడకి
యంతఃపురముచేర నగుగునావేళ ♦ గంతుసీమాము సక్కళలసీమ
కలువలపైబేమ నలచందమామ ♦ కలికిబింబలలాము గడినడయించి
జలరాశిదేలించి జలజమండములు ♦ గలవాసిదూలించి గబ్బిజక్కవల
విరహార్తినెలయించి వెసనింటివాని ♦ నగకీర్తినలయించి వాడినకలువ
మొత్తమునేగి పిష్టస్థిగారిణుల ♦ చిన్నిబులదరించి చిమ్మచీకటుల
పంతంబుదరలించి పచ్చనైనచ్చాద ♦ కాంచి బుగరగించిచునచకోరముల
విందులదనియించి నిట్టూర్పుసీమల ♦ పొంగులనలయించి పూర్ణచంద్రికల
దిక్కులకెల్లను దెలినిచీపించి ♦ చుక్కలగమికాండు చూపట్టుచుంట
పానపీడ్లల్లో భాసింపనలసి ♦ దీపతతిలేక దీపమోయనగ
నట్టిచందురుజూచి యంతరంగమున ♦ గొట్టిన కేడ్కతో సాసోలనందనుడు
అఱయోజనము వెడలై యోజనంబు ♦

విరివియగాగ్రోయిల్లు వేగనిర్మించు

నంతఃపురంబెల్ల నరయుచునరిగి ♦ కాంతల తము విశ్వకర్మనిర్మితము
కామచారము నిష్ప్రతిఘాతబలంబు ♦ సోమార్కవిభవంబై సురలోకమైరి
యూకుబేకునిరాజధాని భంగులలో గలిచి ♦ కైకొన్నమణిభవ్యకనకంబువీక్షించి
యాపివిమానంబుగా సంగితాయణులు ♦ రావణుసౌఖ్యవారాశిదేలించి
పానాభిరతికేళి పరవశులగుచు ♦ మేనుదీగెలుసోల మిసిమించె దొడల
పనబయల్పడిసీవి బంధంబుల్జార ♦ పసిబాల్లువాడిన వదనంబులదర
గమ్మనిట్టూర్పులు ప్రమ్మగమ్మోవు ♦ లెమ్మెయిగ్రొమ్ములసలవ్వుదేర
నరమోడ్పుగనుగవల గజుకేళి ♦ పరవశస్వాములెల్ల భాగపద్మముల
నదియలొదసేసి మోమ్మాములందు ♦ జందనజలకముల్గ్రుమ్మరించి
వేణీధరముపీఠ విరిదండలాడ ♦ నాణిముత్యపుసేసలల్లంబడిన
నఖోజపర్వతద్వయి చిక్కువడగ ♦ నతులాసవమదాలసతఁ జెన్నొందఁ
గటిసైకతంబులఁ గచశైవలములఁ ♦ స్ఫుటనాభిసరసుల భ్రూతరంగముల
స్తనచక్రములలోచనమీనతతులఁ ♦ గనుపట్టిసుఖపుష్టిగ్రొన్ననదుల
కైవడినిద్రించు కామినీమణుల ♦ నావాయువందనుఁడు దండఁజూచి
యిట్టిట్టిసతులుండ నీరావణుండు ♦ కట్టడియైరాము కాంతినుదెచ్చుఁ [డు
బవధూమర్మములారికించుటకును ♦ బురపురఁబోక్కుచుఁ బుణ్యమానసు
స్వామికార్యార్థమైనతులమర్మముల ♦ నీమాడ్కిఁగనుగొంటినింతియకాని
కానిసేతలవీరిఁ గనుఁగొన్నవాఁడఁ ♦ గానింతనీయింతి గమిలోనవెదుక

వలనుగాదనుచు భావమునసెన్ను చునుకలయఁదావెదకుచుఁగానకఁచట
బప్పుడుగాకుండఁ జనుచుముందఱనె ♦ నిప్పె ననయొకరత్న వేదికఁమీఁదఁ
బువ్వుపాన్పుననిద్రఁ బోయెడువాని ♦ నవ్వాసవునిభోగ మణఁగించువాని
సంజకెపులతోడ జలదంబునోలె ♦ రంజితగంధాంగ రాగంబువాని
నీపైనసెలయేర్ల నీలాద్రివోలె ♦ దేటమృత్యపుపేర్లు దీపించువాని
నైదుమస్తములఘోరాహులఁబోలె ♦ బ్రోదినంగుళిరమ్యభుజములవాని
జిలుఁగువెన్నెలతోడి చీఁకటివోలెఁ ♦ జలువదుప్పటిమేన జతనొప్పువాని
వెడఁదతొమ్ములనొప్పువేల్పులేనుంగు ♦ కడిదికొమ్మునపోటుకైపులవాని
గర్పూరమణిదీప కళికలిర్వంక ♦ నేర్పుమైఁగదలించు నిట్టూర్పువాని
మకుటకుండలదీప్తియుమూర్తివాని ♦ సకలారిగర్వనిశ్వాసమండైన
రావణుఁడనువాని రాక్షసాధిపుని ♦ భావించియాతని పార్శ్వభాగముల
నడపంబుగట్టియు నాలవట్టములఁ ♦ గడువేడ్కఁబట్టియుఁగరకఁకణములు
రాయంగవించామరములుప్రేసియును ♦ హాయిగాఁబాడియు నాడియు వీణ
మీటియుముద్దెల ల్మృదుమూర్ఛలీల ♦

సూటివాయించియు సొక్కియొడొరులు
తమసాధనంబులు తగఁగాఁగిలించి ♦ తమినిద్రఁబోవు గంధర్వకామినుల
దేవకామినుల దైతేయకామినుల ♦ భావించియంతనా పరమపావనుఁడు
గగనమండలిచండ్ర కళయునుబోలె ♦

మొగులుచెంతమెఱుంగు మొలకయుఁబోలె
నారావణునిశయ్య నభినవయూవ ♦ నారూఢయై దేవకాంగనకరణి
నున్నమండోదరి నొయ్యనఁగాంచి ♦ యన్నెలఁతుకసీత యనినిశ్చయించి
యవనిజనేఁగంటి ననుమనానంద ♦ వివశుఁడై గంతులువేయుచునచటి
కంభములాశ్రీకుచుఁ గలితవాల్మీక ♦

చుంబనంబునరింపుచును నటింపుచును
గాపేయజాతి వికారమల్లంత ♦ సేపటుచూచుచుఁ జిత్తంబులోన
మఱివివేకముఁబూని మనుకలేశ్వరుని ♦ తెఱవపతివ్రతాతిలకంబుపరమ
పావనిజనక భూపాలునిపుత్రి ♦ దేవదేవుని రామదేవునిఁ బాసి
రావణుఁగోరునే రాగిల్లిమధువు ♦ ద్రావునేయల్లులతనబుద్ధిభ్రమసె
నానావిధంబుల నాకుఁజూచినను ♦ దానవిగానియీ తరళాక్షిసీత
గాదనిదెలిసి యక్కడనుండకవల ♦ మేదురపరికరాప్రమేడితామోద
మానితాసవరక్త మధుమాసయుక్త ♦ పానశాలాపరంపరలెల్లఁజూచి
గరుడోడగామర గంధర్వసిద్ధ ♦ వరసతుల్చెఱులున్న వాడలుచూచి

—*: హనుమంతుఁడు ఉద్యానవనంబుఁజూచుట :*—

వారిదుఃఖంబులు వారియాపదలు ♦ నారంగవీక్షించి యాత్మలోవగచి
వెఱవకుండిటమీఁద వినురాముఁడింక ♦ కెటిరావణునినాజి నిర్మించిమిమ్ము
బిడిపించునండఱు వెఱవకుఁడింక ♦దడవులేదనివారిదగనూఱడించి
నీడలనందంద నిలిచియేకాంత ♦ మూఁడుమూరల నటఁజేలఁబోయి
యిదినాకుఁజోరబోలు నిదినాకుఁబోల♦దిదినాకుఁజోరదచ్చునిదినాకురాదు
అనకలంకాపుర మంతయుఁ వెదకి♦మనుజవేషము తోడ మగువనెబ్బంగి
నెందునుబొడగానకిచ్చలోవగలఁ♦బొందుచునటఁబోయిపురసమీపమున
బసిఁడికోటలచేత భాసిల్లుచున్న♦యసమానమైన యుద్యానంబుఁగాంచి
మెల్లననటఁబోయి మెలఁగివీక్షించి♦యల్లనల్లనఁబ్రాకి యాకోటలెక్కి
చ దనపున్నాగ సహకారతరుల♦మందారఖర్జూర మాతులుంగముల
బనసపిప్పలినింబ పాటలీవకుళ♦ఘనసారసౌవర్ణ కర్ణికారముల
మల్లికామాలతీ మాధవీలతల♦సల్లకీకురునతి జంబీరతరుల
దాలతమాల హింతాలకసాల♦నాళికేళాశోక నాగవల్లరుల
నేడాకుటరటుల నేలావలంగ♦దాడిమనారంజ తక్కోలతరుల
గదళికాకేతకీ క్రముకపూగముల♦బదనైన నగో స్తినీ ఫలగుళుచ్ఛముల
బరిపక్వబహుపుష్ప పరిమళమిళిత♦ధరితమైవాయు సంపదలనింపెక్కి
కలకంఠశుకనీల కంఠశారికల♦జెలువొందుసళులచేఁ జెలువగ్గలించి
కమలాకరంబుల గరముశోభిల్లి♦కుముదమండంబులఁ గొమరుదీపించి
శశికాంతవేదుల సన్నుతికెక్కి♦విశదచంద్రికలచే వేట్కసొంపెక్కి
సికతాతలంబులచే జెన్నుమీరి♦సకలర్తువిహరణ స్థానమైమిగుల
రమణమైనది చైత్రరథమనఁగ మించి♦యమరేంద్రునందన మనచూడనొప్పి
యలరురావణ వినోదారామభూమి♦గలయంగనుగొని కడుసోద్యమంది
యెప్పునావనభూమి కొయ్యనడిగ్గి♦చప్పుడుకాకుండ జరణంబులిడుచు
గొలఁకులయందును గూలంబునందు ♦

బులినదేశములందు బొదరిండ్లయందు
గేళీగృహములందుగృతకాద్రులందు♦శైలశృంగములఁదు సానువులందు
నర్వీరుహములందు నోలంబులందు♦మర్వీతనూభవ నడుగకవెదకి
అవనమధ్యంబునందు రేబగలు♦కావలియుండువాఁడ కోటికెపుడు
దావలఁబైమిన్ను తలదన్నిపొడవు♦చేవెలుంగుచు మేరుశిఖరాళిగేరు
పసిడికంభములచే బసమీరివేయు♦పసిడికంభములచే పఱపుదీపించి
వరరత్నతోరణా వళులశోభిల్లి♦యురుతరంబగుచున్న యొకమేడగాంచి

యీ మేడలోపల నంతయు వెదకి ♦ భూమిజగానక బుద్ధిలోవగచి
యి రవంశవల్లభు డేకతంబునను ♦ మునునన్నుర మ్మని ముదమొప్పబిలిచి
జనకజపొడగాన జాలుగువీవ ♦ యని చెప్పినాచేత కానవాలిచ్చె
బంబూనివచ్చితి బంటనై యేను ♦ గనుంగొనలేనైతి గమలాక్షి నిందు
నీగురాత్మగుసీత నిటదెచ్చుచోట ♦ వేపు ప్రాణము ల్విడిచెనోయింతి
యబరగతిభీతి నగుదెచ్చుచోట ♦ నబుధిబడియెనో యసురచేదప్పి
యిచ్చటినమజుల శిక్షించిపోవరి ♦ చచ్చెనోహరహాగ్ని సమసెనో లేక
కమలాక్షినోరులు గానరాకుండ ♦ భ్రమబెట్టిమాయ పన్నెనోవీడు
వొందుదేశ బులసుని చెనోకాని ♦ దండించిచంపెనో దరలాక్షినసుర
యేయునిమగుడుదు నేయుంచుభోయి ♦ యేమిసేయుదునింక నిటమీద నేను
వాయూక్షిగానక వచ్చితినన్న ♦ రామునడప్పుడే బాయు బాణవాయువు
నన్నకై సౌమిత్రి యుడుగునీవార్త ♦ విన్నంతధరితుండు వీడుచు ప్రాణముల
సతినికై శత్రుఘ్ను డిఖిలబాంధవులు ♦ హతులైరిదురినవంశమంతటసమయ
నడిజూచిసుగ్రీవుడంగదుండు మొదలయినకపివంశమునునాశమొందు
గానవానప్రస్థ గతిమహోటజుల ♦ నేనుగాపుండుదు నిదియుగాదేని
సొంపు బేర్చుకోసయగ్ని మాతృనోడ్చి ♦ యిందుధు బుచ్చుదు సురానదక్కి-
యక్కటసంపాతి యుడివోమాట ♦ నిక్కంబుగానమ్మి నీధి వాటి
యిచ్చటికొచ్చిమి యేనచ్చిచెల్ల ♦ నచ్చుగా నృధయయ్యెనోగాక యేమి
త్రిదశుంతోగూడ బెరువమై బేర్చి ♦ త్రిదశేంద్రుబట్టి బాధింతునొండేని
చెలగికీలలతోడ శిఖినిటముంచి ♦ యిబ్భామిప్రభలు మాయింతునొండేని
క్రందుగాజముని కింకరులతోబట్టి ♦ డుందంబుబగుల దడింతునొండేని
చలమొప్పనిర్మతి రాక్షసులతోగూడ ♦ బెబ్బులుబట్టి నొప్పింతునొండేని
కరుసలినయ్యేము గాప్పులబెంచి ♦ కెరలియుదుద శిక్షి తునొండేని
నలిరేగిధనదు గిన్నరు తోబట్టి ♦ చెలువేదికూల భర్జింతునొండేని
యెనయుబ్రహ్మతోనీసొగసుబట్టి ♦ చెనసియొండొండశిక్షింతునొండేని
కుతంబుగతో సుమ్మ సాలె ♦ తిదప్పిప్రాప్తియుక్క డతునొండేని
యీలంకదైత్యుల నీగర్వమంచి ♦ లీలమైగలచి కారి తునొండేని
యేయింత కీసిన నెల్లదేవతలు ♦ నాతులైవచ్చి యతివజూపిదరు
కాకన్నరాఘవు లక్కరుణమైదామె ♦ యీకీడువలదని యింకమాన్పెదరు
యనినిశ్చయముజేసి యీ మేడశిఖర ♦ మనిలసందనుడెక్కి-నాసమీపమున

—:* హనుమంతుడు సీతనుజూచుట *:—

వాయువునెండయు వడిజొరరాని ♦ యీయశోకవనాంతరావళిలోన

నెలమిజొంపరిగూడు హేమవర్ణమున♦విలసిల్లుశిశుపా వృక్షంబు క్రింద
వ్రతములగడుడసిన్నసనటులుగ్రుస్సి♦యలిరు భుగుగు ది యాత్మలో గంది
విపులాశ్రువులతోగి విరహాగ్నిగాగి♦కపటనృప్తోడ జిక్కి కడుముట్టసుక్కి
జీవంబుపైకోసి చెలువంబుగొసి♦యాశాధిమదిదూరి యలసతిమారి
చెక్కిటచెయిచేర్చి చింతిలకోర్చి ♦ గిక్కు లేమిదలంచి స్మృతిదూరడి చి
యినరశ్మివాడిన యలదీగెబోలె ♦ ఘనధూమయుతదీప కళికయుబోలె
జలదమాలికలోని శశికళనో లె♦బలుమం చు దిమి ఱి ద్దుగోలె
చెలగిపిల్లులలోని చిలుకయుబోలె ♦ బులులలోనాపును బోలెదుర్వార
ఘోరరాక్షసధూ కోటిలోనొసగ్న ♦ నారీశిరోమణి లినాయతాక్షి
మలినాంగిమళివేణి మాతంగగమన♦కలితభూషణజాల గద్గదకంఠి
జనితోష్ణనిశ్వాస సతతోపవాస♦జనకతనూజాత జగదేకమాత
నిఖలసన్నుతపూత నిర్మలాఖ్యాత ♦ యుఖ గణోపేత యయిసయాసీత
బూడగసీసీతగా బోలుబొమ్మను చు♦గడు భక్తిరామ లుశ్రీనులకుమొక్కి
కడువేడ్కసురలను గడిగివేయుచును♦ డెరెడుమనసున నామేడడిగ్గి
మదినుబ్బియంగుష్ఠ త్రాతృష్ణ కదిసి♦పడిలుడై యాశింశుపావృక్షమెక్కి
బాలుడై యలవట పత్రంబునందు ♦ నేలీలగీకించు విష్ణుండుపోలె
శాఖామృగేంద్రుండు జనిగొన్నదాన♦శాఖలలోడాగి చతురుడై యుండె
భావనచరితుడా పద్మాక్షుతోడ♦భావి చి ంచించి పలుమారుజూచి
కడకతోబుశ్య మూకమున దూకి♦తొడవులునీయస్నతొడవులు జూడ
నేకప్రకారంబు లీపద్మపత్ర♦కాకుస్థు తిసీత గాబోలుననుచు
మతియునుబరికించి మారుతాత్మజుడు♦నెలసినబుద్ధిమై నెలతనీక్షించి
శ్రీరాముడానతిచ్చిన ప్రకారము♦నారమణీమణి యవయవశ్రేలు
కర్ణవేష్టనములు కరకంకణములు♦స్వర్ణాంబరంబును సరిబరికించి
వలవంతబడి ప్రేగువారిచిహ్నములు♦వలనొప్పగపతివ్రతలచిహ్నములు
చదురుగల్గినమర్మ సతులచిహ్నములు ♦

చెడరకన్నియజూచి చింతించిమతీయ

గొనకొనిరాము బోలొ-విప్రలాపింప♦గనుగొనిమరిసీతగా నిశ్చయించి
యావిన్ననగుమోము కృశాంగంబు♦నావిరిసినవేణియా యున్నయునికి
యాదురవస్థయు నాపిలాపంబు♦నాద్వైన్యమునుజూచి యాత్మశోకించి
చంద్రునిభాసిన చంద్రికరీతి ♦ జంద్రాస్యయారామ చంద్రునిభాసి
యుండునే యీయింతి నొగిభాసిరాము♦

డుండునేయిది సోద్యమూహించిచూడ

గులశీలదాక్షిణ్య గుణవతీధర్మ♦లలితరూపములొక్కలాగాటజేసి
యీరామవిభునకీ యంగనామణియు♦సీరామకారామ నృపతియుదగును
ఈకాంత కీకాదె యీనకులేశ్వరుడు ♦

శ్రీకంఠువిల్లుద్రుంచె జెఱుకుచందమున
దొలుతబట్టినయంతద్రుంచెవిరాధు♦నలిగోసెనాశూర్పణఖముక్కు చెవులు
ఖరదూషణాది రాక్షసులఖండించె ♦ మరణంబునొందించె మారీచునీచు
వాలినొక్కమ్మున వధియించికపుల ♦ నాలుగుదిశల కున్నతశక్తిబనిచె
వారిలోపలనన్ను బలవంతుడనుచు♦నారూఢగతి నంగదాదులగూడి
ఘనపుణ్యనిధియైన కాకుస్థునెదుర ♦ బనిబూనివచ్చితి బంతంబు మెఱసి
నాపుణ్యవశమున నాకోరినట్లు♦నీపుణ్యవతిగంటి నిచ్చోటవచ్చి
దారుణాసురవధూతతి నట్టనడుమ♦గరణాకృతి జిక్కగలగునీసతికి
నెబ్బంగిజూపుదు నింకనారూపు ♦ నెబ్బంగిభాషింతు నీయింతితోడ
నెబ్బంగినూరార్తు నీపుణ్యసాధ్వి ♦ నెబ్బంగినిబ్బంగు లెఱుగింతుసతికి

—: * రావణుఁడు సీతాదేవివద్దికి వచ్చుట * :—

ననియిట్లుచింతింప నంతరావణుడు♦జనకజజింతించి సంతాపమంది
వేకువజామున వేగమేలాఁచి ♦ తేకవమనసి జాధీనచిత్తమున
దివ్యమాల్యంబులు తెఱిగొప్పముడిచి♦దివ్యగంధంబులు తెఱిగొప్పబూసి
దివ్యామాల్యంబులు తెఱిగొప్పగట్టి♦దివ్యభూషణములు తెఱిగొప్పబెట్టి
తనకిరీట ప్రభాతతు లెందుబర్వ♦ఘనచంద్రహాస సంకలితుడై పేర్చి
కరమణికింకణి క్వణనములెల్లెరయ♦సరసనచ్చరలు వింజామరలిడగ
ఘనకుచహారము ల్గ్రాలగంధర్వ ♦ వనితాజనము లాలవట్టములబట్ట [వ
గొడుగులుధరియించికుచమూలరుచుల నడయాడుచున్నకిన్నరసతుల్నడు
బాహుపార్శ్వంబు బరగంగహస్త♦వాహికలైయతి వనితలునడువ
బరిమళోదకపాన పాత్రికల్పట్టి♦గరుడకామిను లిరుగడలనేతేర
నెడనెడసందడి నెడగల్లజడసి ♦ కడగిముందట నాగకన్యకల్నడువ
విద్యాధరస్త్రీలు వీణాదివాద్య ♦ నృత్యసంగీతంబు లింపుగాఁబాడ
వనగణోన్నతులొగి దగసిద్ధసాధ్య♦వనితలుజేరి కైవారముల్జేయ
బాగొప్పవరఖడ్గ పాణులై కదిసి♦రాగిలివెనుక నారాక్షసస్త్రీలు
కలగొనగరదీపికాసహస్రములు♦వెలుగమండోదరి వేట్కతోఁగుచు
మెఱుగులవెనుకొను మేఘంబుపోలె♦మఱియునుగల సతుల్మ· సిక న్గొలువ
కురుపాదహతినోలి నుర్వికంపింప ♦ బరిహాసరవము లంబరమునుగప్ప
మంజీరమేఖలా మణిభూషణాది ♦ శింజితంబులువిందు సేయవీనుఁకు

నాయశోకారామమపుడుసొత్తెంచె ♦
వాయుసూనుడు దన్నువాంఛతోజూడ
నిద్రావశేషఘూర్ణిత దృష్టితోడ ♦ భద్రకేయూరాంక భాహులతోడ
వసుధపైజీరాడు పలెవాటుతోడ ♦ వసివాళ్లువాడిన వదనంబుతోడ
ఘనతరభీషణా కారంబుతోడ ♦ జనకజముందరఁ జనుదెంచినిలచె
నిలచినభీతిల్లి నివ్వెరగంది ♦ తలపులోరఘురాము దప్పకనిలిపి
యూరులునుదరంబునురుకుచద్వయము ♦ చారుహస్తంబులజక్కసనరించి
పులిగన్నలేడిని బోలెచిత్తమున ♦ గలఁగుచున్నట్లున్న కల్యాణిజూచి
వవితలలోనదుర్వార గర్వమునఁ ♦ దనుదైవమాడింప దగవేడిబలికె
నింతిసీతనుమధ్య మిఁకదాచనేల ♦ కాంతసీనెమ్మోముఁ గ్రైవాలనేల
పొలఁతిబల్మినిబట్టి భోగించువాడ ♦
నెలతయీగుణముల నెఱిఁగనుంగొనుము
వనితయీగుణములవఱలెడునన్నుఁ ♦ గొనుటుసీయనుమతిగోరియున్నాడు
మానకికైకొందుమగువనిన్నింకఁ ♦ గాననామాటలు గైకొనివినుము
ఈరూపమునునుండ నేమికారణము ♦ దారుణాటవిదాటి తమ్ముడుదాను
వనితరాముఁడువచ్చి వనధిబంధించి ♦ పనిచినకడిమిమైఁ బద్దుసాధించి
గొనకొన్న వేడ్కతోఁ గొనిపోవునిన్ను ♦ ననివిచారించెద వాత్మలోనీవు
అమరేంద్రయమవరుణాదులకైన ♦ సమరంబులోనన్ను సాధింపరాదు
ఈబేలతనమేల యి దీవరాక్షి ♦ నాబాహుశక్తికి నరులెంతవారు
అడవులనాకలు నలములునమలి ♦ యిమ్ములుపడుచున్నహీనమానవుని
పొందేలకోరెదు పొలఁతినఁబొందు ♦ పొందనెల్ల వెరాజ్యభోగంబులకట
యనిమిషాధిపుఁడైన నంతకుండైన ♦ వినుజలాధిపుఁడైన విత్తేశుఁడైన
ననలనైరృతివాయుహరిహరులైనఁ ♦ జనుదెంచియీలంక సాధింపలేరు
లంకమానవులకు లక్కింపరాదమె ♦ యంక నెక్కడిరాముఁ డిందెటువచ్చు
వచ్చిలంకాపుర వరమెట్లుచొచ్చుఁ ♦ జొచ్చిననెబ్బంగి స్రుక్కకయెదురు
నెదిరినఁబొడఁగనియెబ్బంగిఁగదియు ♦ గదిసినాసత్త్వమేగతిసైఁపఁజాలు
జాలుటయెరిదాఁక సమకూరఁబోలుఁ ♦ బోలవీమాటలు పోవిడువింతి

—:* జానకి రావణుని తిరస్కరించుట *:—

అనియిట్లుపలుమాఱునరమిరావణుఁడువిన రానిపలుకులు వెసదూఱిపలుకఁ
గడునల్లిగద్దర కంఠంబుతోడఁ ♦ బుడకక్రుంచి యవశ్యమునురాముచేత
జెడుదునీవనిచాటి చెప్పినరీతిఁ ♦ బడఁతుకతృణము చేపట్టియిట్లనియె
పాపాత్మనీవునా పతిడాఁగురించి ♦ యేపునలంకలోనికి నన్నుఁదెచ్చి

యిదియొక్కకడిమిగా నేలగర్వించె ♦ దిదియొక్క మేలుగా నేలప్రేలెదవు
పరివధూరత్నంబు పాలాగ్నిశుద్ధి ♦ సీరియు నాయిన్నకీర్తి చెడునటుకాన
తగవునుధర్మ బు తి పోసిచన్న ♦ ముందెరా మనకమ్ము మనగారితేని
కాదేసిదుర్బద్ధి గైకొంటివేని ♦ కోదండదీక్షాగురుని చేరామ
జనపాలుచెనిసి చచ్చుటనిజము ♦ వనవాసకృశుండు కేవలదుర్బలుండు
ననదరాజ్య నిహీనుడసహాయుడతడు ♦

మనుజమాత్రుండటంచు మదినెన్నవాసు
దండకాటవి చతుర్దశసహస్రోగ్ర ♦ చండరాక్షసకోటిఁ జంపఁడేతొల్లి
దండధరోద్దండ దండ బునిడిసి ♦ చండాంశుకిరణాగ్ర సరంధ్రమణఁగ
గణనాపరంపర ల్గడచియుఁదంద ♦ రణభీషణమ్మైన రాము బాణములు
పరువడిసీలంక పైఁ బాఱునాడు ♦ తరమిడిసీ కుంభకర్ణులిగానునాడు
మునుకొనిసీశిరంబులుత్రుంచునాడు ♦ మునుమిడిపెరిక్కులుగ్రోలునాడు
రావణనీలావు రఘురాము లావు ♦ నీవ్రచూచెమగని నేనే చెప్ప
నెండతోఁ బ్రాలేయ మెదిరించినట్లు ♦

కొండతో దగరుచు ర్రొక్కినచదమున
మదహస్తితోదోమమ ర్రొక్కిస్నకరణి ♦ నుదదితోఁగాల్వమె డొడ్డినపగిది
శ్రీతర్వుతోవేము శ్రీశుతోజోగి ♦ ధాతతోవిభ్రుండు ధనికితోఁబేర
జాతిరత్నమతోడ సరిగాజుపూస ♦ భూతలంబున సరిపోల్చినయట్లు
తెగువమై రాఘవాదిపుణకినీకుఁదమ ♦టిమిమహా సి మశకాంతరంబు
మిగులనోరులుగల్గిమీఁగిపలెక్క దవు ♦ ఖరతిరాంఘ్రిసతోడసరియెరాక్షసుఁడ
ఒకల కయేలుచు నుబ్బెడవీవు ♦ సకలలోకములకు స్వామిరాఘవుఁడు
అఖలకంటగుఁడవీ వన్నిలోకముల ♦ సఖిలలోకారాధ్యుఁడారాఘవుండు
వేదచోరుఁడవ వివేకివిసివు ♦ వేదంబులకునెల్ల వేద్యుండతండు
కర్మపూరితఘన కాయుండువీవు ♦ నిర్మలగుణాఢ్యుఁడో నిధిరాఘవుండు
సర్వజీవాళిభక్షకుఁడవుగావు ♦ సర్వజీవ్యులకును సమ్మదరాఘవుఁడు
ఉన్నతోన్నతుఁడైన యుర్వీశునకును ♦ ఎన్నిసారెలపెట్ట నెఱుఁగవీవు
ఇందుసూర్యాగ్నిసురేంద్రుఁడగారు ♦ ఇందుధరార్చితుం డినవంశజుండు
నిన్నిటమర్దించి నీరూపమణచి ♦ నన్నుఁబోనీయని పోవునమ్మిమింటికిని
నాకునీకునుసాక్షి ననుదెచ్చునపుడు ♦ గ్రక్కొనయొకవక్షి కడఁగియే తెంచి
నీలావుశక్తియు నీపరాక్రమము ♦ నేలపాలుగఁజేసి నెఱిప్రేసిచిలుపఁ
గపటభాషలుపల్కి ఘనపక్షినాథు ♦ నపుడుఖండించిన యధముఁడవీవు
తరమెఱుంగకరామ ధరణీశుతోడ ♦ దొరలితేధన్మమై త్రుంగెదుగాక

యేమిటికెదురు దన్నెఱుఁగనిమాట ♦ లేమిటికీగర్వ మినకులేశ్వరుఁడు
ఈమాఁడుజగముల నెందుడాఁగినను ♦ ఈమెయిన్నేల యిట్లుండనిచ్చు
ననినరావణుఁడు మహోరోషదృష్టి ♦ జనకజమతిజూచి చలముతోననియె
బరమేష్టిదపమునఁ బరఁగమెప్పించి ♦ వరశక్తినతనిచే వరములుగాంచి
సురపతిమొదలుగా సురలనోడించి ♦ గరళికంధరుతోడఁ గ్రేలారుమెత్తి
కడిమిమైనూర్ధ్వ లోకములుసాధించి ♦ వడిబేర్చిపాతాళ వాసులనోర్చి
సకలోన్నతుండనై సడిగన్ననన్ను ♦ బెకలియైతమతండ్రి బెడలంగద్రోవ
నతిహీనసత్త్వుఁడై యడవులలోన ♦ బతిమాలిఫలముల బర్ణాశనముల
వికృతాంగుఁడై తపోవృత్తిమైనన్ను ♦ నొకపేదమానవు డోపునేచనక
ననిరామునిందింప నందందబొగిలి ♦ మనమునన్నొగిలి యుమ్మలికంబుమిగిలి
ఘనశోకగద్గద కంఠమైయపుడు ♦ జనకులాదిపుదేవి యెలుగెత్తియేడ్చి
ధృతిదూలినలఁగడ దేవగంధర్వ ♦ సతులెల్లనేడ్చిరి జానకిజూచి
రావణుగర్వంబు రమణిశోకంబు ♦ భావించి కోపతాపంబులునిగుడ
ననిలతనూభవు డప్పుడాదుష్ట ♦ దనుజులైలఘిం పదలపోసిచూచి
బిరుదనై వీని జంపితినేనిపతికి ♦ ధరణిజనేమంబు దగజెప్పగలను
అమరారిచేత నాయసువెల్లబొలసి ♦ సమరంబులోపల జచ్చితినేని
లంకదిక్కాఱుగ లలనలెవ్వగల ♦ నింకుచునిందున్కి యెఱుకచొప్పడక
యేకుజచ్చుటయును నేర్పడివిరక ♦ భానుకులాగ్రణి ప్రాణముల్విడుచు
నింతజేసినచేత లేమియుగాక ♦ నంతయుజెడిపోవు నధిపుకార్యంబు
ఎడపకనిటమీఁద నీదైత్యతోడ ♦ కడఁగికయ్యముసేయ గలవాఁడగాను
దనుజతోఁబోరాడి దర్పించిగెలుతు ♦ ననితలంచినగెల్పు నదిగానరాదు
అనినిశ్చయముచేసియాత్మలోమున్ను దనుజతోఁబోరుటతగవుగాదనుచు
నెలఁతనుదర్శించి నిష్టతోఁబిదప ♦ గలకార్యములుసేయ గలవాఁడఁగాని
అనిసేయునిది సమయముగాదునాకుఁ ♦ ననిధీరుడైయుండె నాక్రూరునిమీఁద
మతియురావణుఁడు కామబ్రేమంబు ♦

వెఱపురునొఱపును వెఱగునుగదుర
నాడినమాటల కన్నిటి కాత్మ ♦ నోడకయతినిష్ఠ నోగ్రవాక్యముల
వనితలందఱునిన వసుధాతనూజ ♦ తనుదూరబల్కిన దనుజేశుఁడంత
గుటిలభావమున భ్రూకుటిలసన్నిటలుఁ ♦ చటులరక్తాస్యుఁడై జాజ్వల్యమాన
లోలకీలాభీల లోకసంహార ♦ కాలాగ్నిరీతి నాగ్రహమునసుండి
ఘోరహుంకారుఁడై క్రూరుఁడైనీతి ♦ దూరుఁడైయాసీత దొడరిభర్త్సించి
చంద్రహాసంబెత్తి జానకినేయ ♦ నింద్రారిగమకించు నెడఁగేలుబట్టి

—*: మండోదరి రావణునికి నీతిచెల్పుట :*—

యమలమండోదరి యడ్డమైనిలిచి ♦ కొమరొప్పఁబలికెనాకుమతియాఁవిభుని
దండిమైనెదిరిన ధరణిపాలకుఁడె ♦ ఖండింపనీకునీ కాంతుడై త్యేశ
యెన్నిచెప్పిన వినవేమిసేయుదును ♦ నిన్ననఁబనియేమి నీపురాకృతము
మ్రుచ్చిలిపరసతి మునుఁదెచ్చుటొకటి ♦ చెచ్చెఱభువినిందఁజెందుటొండు
తెగువతోడుతబట్టితెచ్చిన మొదలు ♦ పగగొనియుండుఁబేర్పరుపగామూఁడు
ఒనరదుర్బుద్ధినా యువిదనుగూడి ♦ యనుభవించెద ననుటొఁకయనాల్గు
కనను త్తమస్త్రీలఁ గడఁగిపల్మాఱు ♦ వినరానిపల్కులు వెసఁబల్కఁబేను
గామమణఁపగలేక కామినిజంపఁ ♦ దామదిసెంచుట దనుజేశయాఱు
తగవెంచనేర కెంతయుఁజేసితుదిని ♦ మగఁటిమిమోపుల మఱియును నేడు
నేడుఁచేటులునయ్యె నీయితివలన ♦ నేఁడుగడపఁగరాదు నిజముగానెన్నఁ
బొరిపాతకంబులఁ బుట్టయీమేను ♦ దొరఁగినసద్గతి దొరుకునెనీకు
నభిమానవతిమాన వాంగనసీత ♦ కభిలాషపడియి-త నలుగంగనేల
సీయంతిపురమున నెలఁతలలోన ♦ నీయింతిచింతింప నెవ్వారిఁబోలు
ననుఁగూడిక్రీడింపు నాధయీచెంత ♦ నినువంటివానికి నీతిగాదెందుఁ
బొలిసెనేనీబుద్ధి పోపొమ్మటంచుఁ ♦ బలిమిఁదొలంగించెఁ బతికేలువాలు
కడుసిగ్గుపడిచాల కలుషించిసీత ♦ కడనున్నదుష్ట రాక్షసధూజనుల
నతిదీర్ఘతనుల భయంకరాకృతుల ♦ సతతనిష్ఠురవాక్య సమరకర్కశుల
వినతనయోము ఖవికట హేమాస్య ♦ యనుదానివారిజటయనుదాసిద్రిజట
ప్రభుసమహోదరిఁ బాటించిపిలిచి ♦ లఘుపృ త్తిఁబలికె నిర్లజ్జుఁడైనిలిచి
ప్రియనయోక్తులచేత బెదరించియైన ♦ భయదచేష్టలనైన బాధించియైన
మాసద్వయంబున మగువనాసొమ్ము ♦ చేసితెండిటుమీరు సేయలేకున్న
నంతటిమీఁద నయ్యాబ్జాక్షిఁజంపి ♦ యింతలింతలుకడ లిందఱుగొనుండు
అనియశోకా రామ మాప్రొద్దుకదలి ♦ తననగరికిబోయె దనుజవల్లభుఁడు
అపుడుజానకి దానవాంగన లెల్లఁ ♦ గృపమాలితమతమకృతకవాక్యముల
బోధించిరావణుఁబొందుమీవనుచు ♦ బాధించుతఱిశూలపాణియైయొక్క-
రక్కసిబెదరించి రాముడీలంక ♦ దిక్కుచూడఁగలేడు తెఱవయాయాస
విడుమంచునొకయింతి వెడసీతఁబలుకు ♦ మిడుమలఁబుడియుండ నేలసీకిట్టు
వరియించుదానవేశ్వరునిఁగాదేని ♦ పొరిగొందుననియొక్క-పొలఁతిభర్జించు
దెందుఖడ్గములెల తెగఁగొట్టిదీని ♦ గండలుకమ్మగాఁ గల్లుతొసద్ది
చవిచూతి మనియొక్క- జంతమారొలయు ♦

నవునవు నటుసేయుఁ డనియొ ర్తుపదురు

సీరీతిఁబెదరింప నిందీవరాక్షీ ♦ ధారణి తనయ కొందలమందికుంది
కన్నీరుదొరుఁగ గద్గదకంఠయగుచుఁ ♦ దన్నుఁగారించు దైత్యస్త్రీలకనియె
దలఁపమానవులకు దానవులకును ♦ గలఁగునేదాంపత్య గౌరవశ్రీలు
ఇందఱుదుర్భాష లిట్లాడనేల ♦ చంద్రునిబాయని చంద్రికయోలె
భానునిబాయని ప్రభయునుబోలె ♦ నేనుశ్రీరఘురాము నెడఁబాయఁజాల
నానృపాలుఁడునీనుఁడై ననురాజ్య ♦ హీనుఁడై ననునాకు నిష్టుడైవఁబు
జలధికన్యకరీతిశర్వాణిభాతి ♦ బలుకుదొయ్యలిమాడ్కిఁబోలోమిమాడ్కి-
గోహిణిసరణి నరుంధతికరణి ♦ స్వాహాంగనాగతి సావిత్రిమతిని
రతిచందమునఁబతివ్రతనిష్ఠఁబొదలి ♦ పతియైనరఘురాముభజియించుదాన
జంపినజంపుఁడు శాతాసిశిరము ♦ తెంపినఁదెంపుఁడు ధృతిరాముగాని
యితరులనేనొల్ల నిటువంటికల్ల ♦ మతములనేనొల్ల మానుఁడింకనిన
మండుచువారలామాటకుమిగుల ♦ గండ్రొవ్వునఁబెక్కుగతులఁగారింప
ధూళిధూసరితయై తూలిలోదారి ♦ సీలాహిఁబోలిన నెరివేణిచెదర
నేలపైఁబడివేఁడి నిట్టూర్పునిగుడ ♦ హాలత్ఘ్నాయంచు హారామయనుచు
హాయత్తకౌసల్య యనుచునెల్లెత్తి ♦ యాయత్తమాంగన యార్తియైనేడ్చె
అంతనాత్రిజటయు నవనితనూజ ♦ సంతాపమటుఁజూడఁ జాలకతొలఁగి
నెలకొనియొకచోట నిద్రించిలేచి ♦ కలఁగనిరాక్షస కాంతలఁజూచి
యొకకలఁగంటినే నోయింతులార ♦ ప్రకటి చిచెప్పెద పాటించివినుఁడు
రాముఁడేనుఁగునెక్కి రాఁజూడఁగంటి సౌమిత్రిభృత్యుఁడై చనుదేరఁగంటి
నామహాగజముపై యవనీతనూజ ♦ కోమలినెక్కించు కొఁపోవగంటి
పట్టాభిషిక్తుఁడై బ్రహ్మాదిసురలు ♦ గట్టిగాగొల్వ రాఘవుఁడుండగంటి
గమనీయ మగు పుష్పకమువీఁదనుండి ♦
బ్రమసిరావణు డుర్విపైఁగూలగంటి
గూలినరావణు గ్రూరాసియొకతె ♦ నీలాంబరముతోడ నెరిఁజేరగంటి
చేరిరావణుతల ల్చెలువేదికూర్చి ♦ భూరిగార్ధభముల బూనిసరథము
నంబుగ్రమునవై చి యూమ్యదిక్కునకు ♦ గొందలపడియెత్తు కొనిపోవగంటి
గుకుతరోష్ట్రము నెక్కి కుంభకర్ణుఁడు ♦ తీరమీదటఁగ్రుంగి గిశకేగగంటిఁ
దనరాదు తోరణ తతుఁ తోగూడ ♦ వనధిలోపలలంక వడిగూలగంటి
తైలధారలదోగి దానవులెల్ల ♦ నేలయూరకపడి నిద్రింపగంటి
నతికాయమకరాక్షులాయింద్రజిత్తు ♦ ప్రతనవిక్రములుర్విపై గూలగంటి
గనకపీఠంబుపై గారుణ్యమూర్తి ♦ యొనరవిభీషణుం డుండంగగంటి
రానణుమరణంబు రఘురాముజయము ♦ నీవిధంబునసిద్ధ మిటమీఁదనింక

నటుగానమీరలీ యవనీతనూజ ♦ వటుమిష్టభాషల భర్జింపవలదు
తొలగిపొండనవుడు దొలఁగినిద్రించి♦యరసిరాక్షసభామ లందఱున్నంత
నాసమయంబున నవనీతనూజ♦గాసిల్లిభయశోక కంపితయగుచు
దన్ను రెండ్నెలలకు దయమాలిచంపు♦నన్న రావణుమాట లందఁదఁదలచి
శోకంబుగ్రమ్మన శోకంబుకొమ్మ♦యూకొమ్మయూతగా నటులేచినిలిచి

—*: రాక్షసస్త్రీల బాధలకు జానకి పలవించుట :*—

లోలతనడవుల లోనొంటిబడిన♦బాలికయనుబోలె బలవింపదొణఁగె
అక్కటాదైవంబ దయయతనన్ను ♦ నిక్కడఁజెఱబెట్టి యిటులేచదగునె
ఖరదైత్యుచేజావ గలవునీవనుచు♦నలినసూతిలిఖి చినాడొనాసొగట
గాకున్నమరివండ కావనంబునకు ♦ గాకుత్స్థకులుడురా గారణంబేమి
పైడిమృగంబునఁ భ్రమియింపనేల♦వీడిటుదెఱదెచ్చి వెతబెట్టనేల
నాకేమిచింతింప నాకూర్మివిభుఁడు♦లోకరక్షణకళా లోలమానసుడు
రాకేందువదనుండు రామచంద్రుండు ♦

నాకుగాఘోర కాంతారమధ్యమున
సౌమిత్రియనుదానుజాలిమైదూలి ♦ యేమిగాగలవాఁడొయెట్లున్నవాఁ
డెన్నడాఘునశౌర్యుఁడిటకెత్తివచ్చు♦నిన్నీచదైత్యుల నెన్నుకక్కణచు
దుదినన్ను నెన్నఁడు దోడ్కొనిపోవు♦నదియెన్నటికిగూడునదియెట్లుపొసగు
సీదురాత్మునిచేత నిటుచచ్చుకంటె♦చేయమ్మింగుటమేలు చేదునునాకు
వాసినదయనిచ్చు వారిందులేరు♦హాలక్ష్మణాగ్రజ హాధర్మనిరత
నీకైవయేక పత్నీత్వయంబునేడు ♦ చీకాకుపడిహత్యచే జత్తునంచు
గొరలెడుతనదీర్ఘ కేశపాశములఁ ♦ నురిబెట్టుకొనిచావ నూహించెనంత
ఆలోనఁనడమ కన్నదిరెనాసతికి♦వాలుమీనులచేత వనజాబుఁబోలె
వలపుతెమ్మరచేత వనలతబోలె♦బాలఁతికిమదివామ భుజమునుసదరె
నయ్యెడమదహస్తి హస్తంబుపోలె ♦ దొయ్యలిదాపలితోడయునుసదరె
శుభసూచవంబులీ చొప్పుననడువ♦నిధరాజగమన నయ్యెడందెంపుమాని
జనకునిశ్రీరామ చంద్రునినతని ♦ యనుజులసత్తల నటఁదలంచుచును
దనుజులచేతి బాధలజాలనలసి ♦ తసదిక్కులేమికఁ దరళాక్షివగవ
సుదతిచిత్తములోని శోకంబుమాన్ప♦నిదినాకులరియని యిచ్చఁజింతించి
రవికులక్రమమును రామపౌరుషము ♦

వివిధభంగుల వేడవినుతిసేయుచును
మానమీఁదనెయుండిమారుతాత్మజుడు♦వానరభాషగీర్వాణ భాషయును
ఈనాతియెఱుఁగునో యెఱుఁగడోయనుచు♦మానవభాషల మగువకట్లనియె

ఓమహీనందన యోపుణ్యసాధ్వి ♦ యీమెయిశోకింప నేటికినీకు
మగువనీవిభుడు నేమముగనున్నాడు♦జగదేకనిధిరామ జనపాలవిభుడు
వనధిబంధించి రావణుసంహరించి♦నినుదోడుకొనిపోవు నిక్కమీపలుకు
సహజన్ముడైన లక్ష్మణుడుతగొలువ ♦

మహనీయ్య మహిమతో మాల్యవంతమున
నున్నాడుకపిసేన లొగినసేకములు♦తన్నర్థిగొల్వగా దశలథాత్మజుడు
అనవుడునిదియొక్క యాకాశవాణి♦యనిశింశుపావృక్ష మవనిజచూడ
బన్నినసీలాభ్ర పటలంబులోన ♦ గ్రొన్నెలగతి మెఱుంగునుబోలెజూడ
సన్నమైయాభ్రమాని శాఖలనడుమ♦నున్నమర్కటరూప మొయ్యనగాంచి
కలలోనఁబ్లవగంబు గంటినేననుచుఁ♦గలగియాకలకీడు కాకుత్స్థజులకు
గాకుండుగాకంచు ఘనులదేవతల♦నాకాంతగొనియాడియటఁదెలివొంది
కంటకాసురకోటి గారించుకతన ♦ గంటికినిదురనే గానరాబగలు
గాననిద్దుర లేని కలయెందుఁగలదు♦పూనియి కొకసారి పోలంగజూతు
ననితనవనాబ్జ మల్లనన్నెత్తి♦హనుమంతుమీయును నందందజూచి
యెందుండి వచ్చెనో యీభ్రమానిమీఁద ♦

కొందును గడుజిత్ర మిదియొక్కకోఁతి
చెలువొప్పనరుడుభాషించుచందమునలినా ప్తుకలమునానాథుసేమంబు
నలవడఁదెలుపుచు నమృతంబులొలుకఁ ♦

బలుమాఱుప్రియములు బలుకుచున్నదియు
వానరజాతికి వార్తలుగలవె♦నానావిధంబుల నాకుఁజింతింప [డిగి
కడగిరాత్రిసమాయగాబోలుననుచు♦బడతియూరకయుండెఁబ్రతిభాషలు
అనలనందనుడంత నవనీతనూజ♦మనసులోదన్ను నమ్మమిజూచియెరిగి
యాతరువటుడిగ్గి యతిభక్తియుక్తి♦నాతికిదండ ప్రణామములిచ్చి
కరములుమోడ్చి యోకల్యాణినన్నుఁ♦బరికింపుమేనునీ పతిగూర్చుబంట
జనపతినీకు విశ్వాసంబుపుట్టు ♦ ననియిచ్చిపుత్తెంచె నంగుళీయకము
అనిచూపి మొక్కి ననవనీతనూజ♦హనుమంతుఁగనుఁగొనియతనికిట్లనియె
అడరెడుదనుజ మాయలననుకలము♦నుడుకులఁబడి ప్రేగుచుండుదుఁగాన
ననఘాత్మరఘురామ నంగుళీయకము♦గని యువిశ్వాసంబు గలుగదునాకు
నీవెవ్వఁడవుమరి నీకుఁబేరేమి ♦ భూవరునకునీకుఁ బొందెటులయ్యె
ననకులాధిపువేష మెట్టిదియతని♦యనుజుండుసౌమిత్రి యతఁడెట్టివాఁడు
గాకుత్స్థుఁడిప్పు డెక్కడనున్న వాఁడు♦నీకునేమనిచెప్పి నిన్నుఁబుత్తెంచె
నేవఁదమునవచ్చి తీవార్థిదాఁటి ♦ నాచిత్తమూరడ నాతోడఁజెప్పు

—:* హనుమంతుడు సీతకు దనజన్మము చెల్పుట *:—

మనియొప్పనడిగిననవనినందనకు♦హనుమంతుఁడంతయునటజెప్పఁదొణగె
వనజాక్షీవాయుదేవత వరంబునను ♦ ఘనుఁడు కేసరియను కపికులాగ్రణికి
ననుపుత్రుగానంజ నాదేవిగనియె ♦ హనుమంతుడనుపేర నమరినవాఁడ
వనుఘసుగ్రీవుఁడ న్వానరేంద్రునకు♦ననసమానమతిమంత్రినై మెలంగుదును
ఆతనిరాజ్యంబు నాతనిపత్ని ♦ నాతనియగ్రజుం డగువాలిగొన్న
మదమేదినలుగురుమంత్రులుదాను నదిమొదల్ బుశ్యమూకాద్రిపైనుండ
బటుసత్వమునబేర్చి పక్షికంధరుడు♦కుటిలుడైనిన్నెత్తికొనిపోవునపుడు
ఒదవినయాక్రోశ మూరకెవినుచు ♦ సుదతినిద్దలెత్తి చూచుచుండితిమి
నెలఁతయప్పుడుమము నీవునుజూచి ♦ తొలఁగకనీమేని తొడవులుపుచ్చి
నీవస్త్రమునగట్టి నేలపైచుటయు ♦ నావేళసుగ్రీవు డవిపుచ్చిదాచి
యచ్చుగారఘురాము డటనిన్ను వెదుక ♦ వచ్చిపంపాసరో వరతీరభూమి
దానుతమ్ముండునుఁడు తతినంతనక్క ♦ సూనుండువారల జూచిరమ్మనుడు
నేనేగిరాముని నెరిగియే తెంచి ♦ ఘనుఁజూరామ భూపాలుగాన్పించి
యన్నరనాథున కర్కజనదనుడు ♦ కన్నసొమ్ములుసూసి కడుభక్తిమొక్కి
నాతొడవులుజూచి హర్షించిరాము ♦ డాతనినిజశత్రు డగువాలిజంపి
యపకారశీలుడై యొప్పుసుగ్రీవు ♦ గపిరాజ్యపదమున కరమొప్పనిలపె
నతిభక్తిసుగ్రీవు డంతరాఘవునిఁ ♦ బటియుగానిజభృత్య భావంబుమోచి
ఆక్షీణబలధన్య లైనవానరుల ♦ లక్షుల రెండేసి లక్షీకపుల
గర్వాంధులగుదైత్యకటకంబులరసి ♦ యుర్వీతనూభవయున్నచోటెరిగి
మసలకనెలలోన మరలిరండనిన ♦ ననమునగపులీగి రన్నిదిక్కులకుఁ
బటుశక్తిదక్షిణభాగంబువెడక ♦ నిటునంగదుఁడు మొదలీముకొండఱము
చను దెంచిపెక్కు దేశంబులువెడకి ♦ వినుగాననేరక నివ్వెరగంది
శోకింపనరుణుని సుతుడుసంపాతి ♦ మాకులంకాపురి మార్గంబుజూపె
జూపుటయునునిన్నుఁ జూడనర్దించి ♦ యేపునఁబరతెంచి యేనబ్ధిదాటి
మరియంతనూర్యాస్తమయమునగనిలిచి ♦

లెఱుగకుండగవచ్చి యీలంకఁజొచ్చి
విలసిల్లునామహా వేషంబుదాచి ♦ సాలవకనిన్నెల్ల చోటులవెదకి
యెందునుబొడగాన కిటులీగుదెంచి ♦ యిందునిఁదర్శింప నేర్పడఁజూచి
రవికులోత్తముడైన రామునిదేవి ♦ యవునొకో కాదొకో యనివిచారించి
సృష్టీశుచేవిన్న చిహ్నంబులెల్ల ♦ దృష్టించిపిదప సందేహంబువాసె
ఫలనేదియిప్పుడు వచ్చిరావణుడు ♦ తలకకమముబల్కు తరినున్నవాడ

ఘనశక్తివానితోఁ గయ్యంబుచేసి ♦ యనివానిఁజంపెద ననివిచారించి
పూనినిఁదర్శించి పొందొందసీకు ♦ నీనాథుసేనఁబు నిజముగాఁబెప్పి
దనుజపిమ్మటఁజంపఁ దలపోసికానీఁ వనిత నాప్రాణము ల్వంచించికాదు
అనిచెప్పిరఘురాము నలపుప్రాయంబు ♦

కనుగవచెలువంబు గళమాసోయగము

నగుమోమునళియునునఖములతీరు♦నెగుభుజబులబాగునెరికొనులాగు
వెడదరొమ్ముబెడఁగు వీనులరంగు ♦ నడలయఁదంబును నాభిచందంబు
ఘనజఘనముపెంపు కరములకెంపు ♦ తనువులక్షణముసు దప్పకచెప్పి
యాశౌర్యమాధైర్య మాబ్రహ్మచర్య ♦

మాశాంతియాదాంతి యామహోక్షాంతి

యాశక్తియాయుక్తి యాపితృభక్తి ♦ యాశీలమాలీల లన్నియుజెప్పి
రూపించిలక్ష్మణు రూపెల్లజెప్పి ♦ యాపుణ్యుడంగుళియ్యక మప్పడిచ్చె
యిచ్చినగైకొని యిపుడుప్రాణములు ♦ వచ్చెగాయనుచువ్వగనూరడిల్లి
రాముజూచినగఁట రామరాగిల్లి ♦ నేమమేర్పడభద్ర సింహాసనమున
ప్రేమతోగూర్చుండఁ బెట్టినకరణి ♦ యామణిముద్రిక నక్కునజేర్చి
యనుర క్తినర్ఘ్యపాద్యములిచ్చినట్లు♦కనుగవహర్షాశ్రుకణములుదొఱుగ
ధూపంబుదీపంబు దోయ్దోడనొసగి ♦ యేపారసాష్టాంగ మెఱిగినపగిది
బులకించితిలకించి పొలఁతిమూర్ఛిల్లి ♦

తెలిసియాహనుమంతు డెనజూచిపలికె

గపివంశవర్య రాఘవకార్యధుర్య ♦ యుపకారనిరత లోకోన్నతచరిత
పవమానసుతనాకుఁ బ్రాణదానంబు ♦ తవిలిచేసితినీకుఁ దగఁజేయలేను
గాకుత్థ్సతిలకంబు కరుణనీవింక ♦ నాకల్పముగనుండు మనుచుదీవించె
నలఘువిక్రమశీలుఁడగువాయుసుతుఁడు చెలువజానకిజూచిచేతులుమొగిచి
హరునకునైన నింద్రాదులకైన ♦ బరమేష్ఠికైనను బడఁజొప్పడని
నీకృపవడసితి ననుజూడగంటి ♦ నాకింతచాలదె నలినాయతాక్షీ

{ హనుమ తుఁడు సీతతో శ్రీరాములక్ష్మణుడెల్ల }
{ శిరోరత్నముగొనట }

అనినసీతా దేవియఁ యెనెఁడియును ♦ మనుజేశసేమంబుమఱిదిసేమంబు
మనమారనుగుచుమమత రెట్టింపనఘాత్మ రఘురాముడభిరామబలుడు
నను నెడఁబాసి యున్నాఁడధైర్యమున ♦ నతఁజుఁడుదానును నప్పటప్పటికి
దయనన్నుదలఁతుగాదు నిశ్చయుటకు ♦ రయమునవత్తురే రణశాంతినని
వినమ్మసీప్రాణ విభునిసేమంబు ♦ నినుఁబాసినదిమొద ల్నిత్యవేదనల

నేలపై బవళించునిద్రయెఱుంగఁడోలిమాంసాహారమొల్లఁడెన్నఁడును
వాసిమైదండకావనములోనిన్ను ♦ మోసపోవుట లెంచు మోమరవాంచు
నిట్టూర్పునిగుడించు నించుఁగన్నీరు ♦ నెట్టసమార్చిల్లు నేలపైఁబ్రెళ్ళుఁ
దెలివిమైలేచు నల్దిక్కులుచూచు ♦ గలకునివ్వెఱఁగందుఁ గళవళంబందు
హాసీతహాసీత యనిప్రలాపించు ♦ నాసుమిత్రాపుత్రుఁ డడిచూచివగచుఁ
గావునమీరలిక్కడనుండువార్త ♦ వేవేగనాచేసి విన్నంతఁగదలి
నాకంబెఱుఁగులై ననగచరాధిపుల ♦ భీకరాకృతుల నభేద్యవిక్రముల
ననశృంగతరుసంఘనఖముఖాయుధుల ♦ ననితబలుల దేవాంశసంభవుల
సుగ్రీవనలవాలి సుతులాదియైన ♦ యుగ్రవీరులఁగూడి యుదధిలంఘి చి
యెల్లభంగులవచ్చు నింతసీవిభుఁడు ♦ తల్లినిన్గొని యయోధ్యాపురికేగు
రాముచేరణమున రావణుఁడీల్లు ♦ నీమదికోర్కులు నీకుసిద్ధించు
నై ననసీతడవేల యఖిలైకమాత ♦ యేనునావీఁపున నిడికొనిప్రీతి
నాదవినగడఁకతో నుదధిలంఘించి ♦ యుదయవేళకుబోదు నర్వీశు కిడకు
విచ్చేయుమనవుడు వెలఁదివాయుజుని ♦ సచ్చరిత్రమునకు సంతోషమంది
యోసమీరాత్మజ యోపుడువీవు ♦ నీసత్త్వమిట్టిది నిజముఁదింపఁ
ననహూత్మయేఁబెండ్లియైనది మొదలు ♦ జనలోకనుతు రామచంద్రునిఁగాని
పొలుపొందుఁగాననన్యపురుషాంతరముల గలలోనైన ననుగడసియే నెఱుఁగ
నీసేచమతినన్ను నిటఁదెచ్చుచోట ♦ వీనినంటుట కేను ప్రేగుచుందుదును
వెఱవకబలిమిమై వీఁడంఁబెఁగాని ♦ మఱియన్యపురుషుల మదినఁటనేను
నానాధునకునీవు నమ్మినబంట ♦ వైననునినునెక్కి యరుదెంచుటొల్ల
తనదేవిముచ్చిలి దైత్యుండుచనిన ♦ నినకులుండారీతి నేతెంచెనండు
ఇదివిచారముగా దెయినకులేశ్వరుఁడు ♦ కొదలేకమునుచిత్రకూటంబునందు
నొకనాఁడుతనతోడనెటిగినిద్రింప ♦ నొక చోరకాముఖమొక్కకాకంబుచేరి
చంచుపుటంబునఁ జనుఁగవనడుమ ♦ పొంచిచించినర క్తపూరంబుదొరుఁగ
గాకుత్స్థతిలకుఁ డొక్కఁడనిద్రదేరి ♦ కాకంబుపైనిషీకము ప్రయోగి ప
నదియుబహ్మాస్త్రమై యఖలలోకైక ♦ విదితోగ్రశక్తియై వెనువెంటనంట
నాకాకియేకాకి యైయెందుఁదిరిగి ♦ కైకొనితనుఁగావు కావుమటంచు
మరలిక్రమ్మఱుదనమరుఁగుజొచ్చుటయు శరణాగతత్రాణచరితుండుగాన
దానినేత్రము నిజాస్త్రమునకిప్పించె ♦ నానిమిత్తంబుగా నలినాప్తకులుఁడు
నాటినాపై ప్రేమ నాటియస్త్రంబు ♦ నేటికిమఱిచెనో యిదిహెచ్చరింపు
పదివేలభంగుల భాధలోర్చి ♦ పదినెలల్గడపితిఁ బతిఁబాసియేను
నాయున్కిఁజూచితి నాపాటుగంటి ♦ యేయపాయంబుల నిందోర్వరాదు

ఱుగనివగలతోనొక్కొక్కదినముగడచుటొక్కవార్ధిగడచుటనాకు
నరనాథుమదిలోన నామీఁదఁజాలఁ ♦ గరుణపుట్టెడునట్లు గావిన్నవింపు
మాతఁడిజనకుండు మహిమీఁదఁదన్ను ♦ నీతెఱంగునవీరుఁ డితఁడనిమ్మి
తనకునిచ్చినఁదెచ్చి తగదుననిన్నిడువ ♦ నినియేమబల్కితి ననిపల్కుమీవు
విసిల్లుకల్యాణ వేదిపైను డి ♦ వలనొప్పనగ్ని దేవరసాక్షిగాఁగఁ
గరమొప్పన్నెల్ల కాలంబువిడువ ♦ నరసిరక్షించెద ననితెచ్చినన్ను
నరయకుపేక్షించి యనదఁగాజేసె ♦ పరికింపుఁడని విన్నపముసేయుమనఘు
తినయింతినొకనిచేఁ దాఁగొలుపోయి ♦ మనసిచ్చుజేయుట మగపాడిగాదు
అటుగానఁదనకీది యపకీర్తిగాన ♦ ఇటువిన్నవించితి నింతయేకాని
కలఁగకనామనోగతుఁ ప్రాణంబు ♦ లొలసితన్నెడఁబాయకున్నదియనుము
చకురాత్మమతినీపుసామిత్రిఁజేరి ♦ యతనితోనొక్కమాటాడుముతెలియ
ననుదల్లిగాఁజూచు నాపాటుఁజూడ ♦ తనకెన్నిభంగులఁ దగదనిచెప్ప
వానిగిదంపకా వనములోఁబరమ ♦ పావనుఁడగుతన్ను వఁబికినపఫలము
గుచితినని చెప్ప కొనువలేకుండ ♦ తడయకుమని తెల్పి దయబుట్టఁజెప్ప
నవసరోచితముగా నంగదుతోడ ♦ రవిజుతోఁదక్క మర్కటకోటితోడ
విధయములవ్వలికి యెవ్విధినైన వారి ♦ వినకులులనువేగ వీటకుఁదోడ్తెమ్ము
మిక్కిలితెఱవమై మీరాక తెలిసి ♦ యొక్కమాసముచూతు నుండలేవల
ఈలోనరఘురాము నెబ్భఁగినైన ♦ వాలాయముగఁదెమ్ము వడినింకఁబొమ్ము
అతనిసీకపల్లు వాక్యములెల్లఁదెలియ ♦ వినిహనుమఁతుండువిమలుఁడై పలికె
అవుఁగాక చెప్పెద ననిన్నికార్యములు ♦ నువిదనీమదిలోన నూరడుమింక
నచ్చుగారఘురాము నంటుళీయకయు ♦ తెచ్చియెప్పించితి దేవినీకర్థి
ధరణిజ రిక్తహస్తంబులతోడ ♦ మరలుటదూత ధర్మముగాదునాకు
అతివముద్రారత్న మాసతిమ్మనిని ♦ నతనితోఁదెలియ నయ్యవనిజపలికె
నీప్రవిచారింప నిసుమంతగాని ♦ లేవుసముద్రమే లీలదాఁటితివి
యూరూఢబలవిక్ర మాస్పదంబయిన ♦ నీయాపమెట్టిదో నిజముగాఁజూపు
మీనునీనిజరూప మేర్పడఁజూది ♦ కానినాత మానికముఁకునీను
అనిననాహనుముఁతుఁ డాకాశమెల్ల ♦ దన మీనునిండనుద్దండుఁడై పెరిఁగి
మాలతీమల్లికా మాల్యమైమెడకు ♦ నాలోలతరతార హారమైకటిని
గలధౌతమయఘుంటి కాదామముగుచు ♦ డిళుకుచుక్కలపిండుతనమేనఁగలము
నతిభీమశాకారుఁడై నిల్చుటయును ♦ నతివచిత్తములోన నతిభీతిఁబొంది
యసమానగాత్రియోయంజనాపుత్ర ♦ విసువకనీయాపువెసదాఁచుమనుచు
హనుమంతుఁగొనియాడియతనిదీవింపదనవిశ్వరూపంబుతగఁజూచిసురలు

వినుతింపనది దాఁచు వెన్నుండువోలె ♦ ననిలజుఁడెంతయునలతియైనిలిచి
నిలిచినహనుమంతు నెమ్మిమైఁజేరఁ ♦ బిలిచిరోఁగొంగునబిగియంగఁగట్టి
యున్నశిరోరత్న మొయ్యనవిడిచి ♦ యన్నాతిప్రీతిమై నపుడొసంగుటయు
వనితశిరోమణి వలనొప్పనంది ♦ కొనిమ్రొక్కి సీత వీడ్కొనివేడ్కనరిగి
సంతంబుతానింక పంక్తికంఠునకు ♦ నింతటఁదనరాక నెరిఁగింతుననుచుఁ
దల్లినేనాకొఁటిఁ దనరఁగవనము ♦ నెల్లెడఫలములు నేనుగైకొందు
ననవుడుసీతయా హనుమంతుఁజూచి ♦ యనెరాక్షసావళి యల్లకాపుండు
గ్రమ్మిరాలినపండ్లు క్రమముతోనమలి ♦

పొమ్మువేగ మటంచు బొడుగాననుప

దనమదిఁగొండొకతడవుచింతించి ♦ వనభంగమొనరించువాఁడునై పెరిఁగి
తొడలందుబొడము వాతూఁఘట్టనల ♦

బడుగుబేకయుబోలె బడమహీజములు

—*: హనుమంతుఁడు అశోకవనమును జెఱుచుట :*—

అనిత్యమతిశ్రీ శోకారామభూమి ♦ మూనైనహర్మ్యములుహిఁగూలఁదన్ని
యెనరకేళీగృహంబులు నుగ్గుఁజేసి ♦ వనమహీరుహములువడినేలఁదలిపి
కొమ్మలుఖండించి కుసుమములార్చి ♦ కమ్మకతేనెలుచల్లి కాలువల్చెతీచి
పూవుఁదీఁగెలుక్రొంచి పొదరిండ్లుచదిపి ♦ వావులుగఁచి దోర్బలకేళీదేలి
కలకంఠబకబిసకంఠికాక్రౌంచ ♦ కరహంస శుకశారికా మయూరాది
వనపక్షులార్తరావములతోఁబాఱ ♦ వనపాలకులుభీతి వడిమేలుకాంచి
హనుమంతునేఁతకు నగ్గునై మండి ♦ యనుపమకరవాల హస్తులైకదియ
దనపేరుతనరాక తనపరాక్రమము ♦ వినఁజెప్పి శ్రీరామ విభుకూర్మిబంట
నొకొక్కరాక్షసు నద్దండవృత్తి ♦ నొకొక్కతరువుతోనొగిఁగూలనేసి
ప్రళయసంగరశీలకై ప్రారంభుఁడగుచుఁ బృథివిపై బీనుఁగుపెంటలుగాగ
భూరిసత్వులఁ బొలుపొందువారి ♦ వీరుల నెనిమిదివేల రాక్షసులఁ
బవమానతనయుడప్రతిముఁడై పేర్చి ♦ యవలీలఁదెగటార్చియార్చినఁజూచి
యేపరిధృతిదూలి యినవంశుదేవి ♦ కాపున్నఘోర రాక్షసభామలరిగి
రావణులోన విద్రావణుఁగాంచి ♦ దేవనేఁడొకకోతి తెగువమైనచ్చి
తొలితొలివై దేహితో మాటలాడి ♦ కలఁగొనవనమెల్లఁ గాసిలఁబెరికి
వెనుఁదన్ని యెనిమిది వే రాక్షసుల ♦ వనపాలకులఁజంపి వ్రాలుచున్నాఁడు
వాఁడురాఘవుఁడంప వచ్చినవాఁడు ♦ కాఁడేయియాసీత గాపుగానున్న
తరువొక్కటియుఁదక్క తావకవనము ♦ కరమల్లిపెఱుకంగఁ గారణంబేమి
వాని లెఱుంగమివై దేహిసడుగఁ ♦ నానెఱుంగనటంచుఁదాఁచుచున్నదియు

నావుడునల్లి దానవలోకవిభుడు♦రావణుడుగ్ర నిగ్రహదృష్టిఁజూచి
దీపాగ్రనిర్గత దీప్తజ్వాలంబు♦లై పావకజ్వాల లతులఁదొఱఁగ
దనకిఁకరులఁబంచె దండిరాక్షసుల♦నెనుబదివేవుర సిద్ధవిక్రములఁ
బనిచినఁబనిఁబూని బలిమూలై వారు♦ధనురస్త్రశూల ముద్గరభిండివాల
ఘనగదాకరవాల కలితులై పేర్చి ♦యసికిసన్నద్ధులై యార్చుచువెడల
నంతసూర్యోదయం బయ్యెనౌటయును♦నెంతయుఁగడఁకతో నేపగ్గలించి
యా లంకగతిబర్వతాకారుఁగుచుమకరతోరణమెక్కి మారుతాత్మజుడు
తనుఁదాఁకికస్త్రాస్త్ర తతులనొప్పించు ♦దనుజవీరులఁజూచి దర్పించిపలికె
నోరిరాక్షసులార యుర్వీపై నేను♦శూరతవిలవిల్లు సుగ్రీవుబంట
రామునిదూత నారాముసేనంబు♦భూమిజతోఁజెప్పిపోవుచున్నాఁడ [డ
హనుమ తుఁడనువాఁడఁ దిబలాధికుఁడ♦నినతనూజనిమంత్రి సేవాయుసుతు
పూనిలంకాపురంబున నున్నమగల♦కేఁతకుండనై యిటవచ్చినాఁడఁ
జెడగోరినన్నేల చెఱకెడఁజుచు♦వడిబేర్చియాభీల వాలంబుఁదు
బదులనూఁగుల వేలబలియూడి పట్టి ♦త్రిదశారివరుల బంధించిబాధించి
యారూఢవిక్రమా హవికేళి దేలి♦తోరణస్తంభంబుతో ద్రవేసిద్రవేసి
పూఁయొక్కనినైన బోరిలో ద్రుటకి ♦పోనీకనిశ్శేషముగ జంపివైచె
నంతలోఫణిహారు లమరారికిడకు♦నెంతయుభీతులై యేతెంచిమొక్కి
దనుజేశవినుకోతి తనదువా మున♦నెనుబదివేవుర నేపుమైజ పి
మలయుచున్నాడు మకరతోరణము♦తలదన్నిరణబలో ద్రగ్గుడైయనిన
ఆపం కిముఖుఁడు కాలాంతకోపగిది ♦కోపించిపింగళాక్షుని దీర్ఘజిహ్వ
వక్రనాసుని నశ్మవక్షుని వైరి చక్రభీకరుడైన శార్దూలముఖుని
వేవేగరప్పించి వీరులై మీర♦లావానరుని దెగటార్చిమ్మనుచు
బనిచినసేన్యరు ప్రబలసైన్యములు♦కొనిరథాశ్వధ్వులై క్రూరులై వెడలి
పగువడినార్చుచు బననజుదాకి ♦శరవృష్టిజోదివిని జలియింపఁజాత
డాతోరణంబుపై నార్చుచుబేర్చి♦వాతూలసుతుడేచి వాఁడమఁ కిచి
రథములవిఱిచి సారథులనగ్గాడి♦రథితురంగబుల రణపీఠిద్రుఁచి
వారణంబులగూల్చి వాజులగెడపి ♦యారాక్షసులసేన నటరూపుమాపి
ధరణికిలంఘించి తనదువాలమున♦నురుశక్తిమీఱ భీతిగాబిగించి
యురువడికనుగ్రుడ్లు నుఱికంగద్రిప్పి♦నురుగక వక్రనాసుని ద్రవేసిచంపె
జంపియంతటబోక సమయనికినుక ♦దెంపుసొంపునుబెంపు సొంపుదీపింప
బెడపెడనార్చుచు బిడుగునకంటె♦బెడిదమైకనుపట్టు పిడికిటచేత
బుడమిపై నురుర క్తములుగ్రక్కి-కూల ♦వడినశ్మవక్షుని వక్షంబుపొడిచె

పొడిచి బాహాగర్వమున మాఱు లేక ♦ కడకగనుంగొని కఱుకురాక్షసులు
మొగిద్రుంచి శాద్రూలముఖులలాటంబు♦నగులంగగదద్రిప్పి కడవైచిచంపె
నటుచంపి క్రోధాగ్నులందందనిగుడ ♦ గుటిలరాక్షసకులక్షోభంబుగాగ
క్రూరుడై పింగళాక్షునితోకగట్టి ♦ కారాకుసుడిగాలి గడువడిద్రిప్ప
తీరునవాని దిర్దిరమింటద్రిప్పి ♦ తోరణస్తంభంబుతో వ్రేసిచంపె
వానినిమ్మిడిపి వరశక్తియుక్తి ♦ పూనిదానవసైన్యముల జొచ్చికలచి
యురవడిదీర్ఘ జిహ్వుని వచ్చితాకి ♦ యురుముష్టిసంహతి నుర్విపైగూల్చి
యాలోనబవనజ డరమానవిజయ ♦ లోలుడైవాని నాలుకపీకిచంపె

{ హనుమంతునిమీదికి రక్తరోముడు మొదలైన రాక్షసులను రావణుడు పంపుట }

నంతదక్కినదైత్యు లటబారిపోయి♦యంతయుజెప్పిన నద్దశాననుడు
సోమించినిజమంత్రి సుతులైనరక్త ♦ రోమునిశితజిహ్వ రుధిరలోచనుని
స్తనితహస్తనిద్రూలదంష్ట్రిదుర్ముఖుని ♦ ఘనుడగునవ్యాఘ్రకబళునిబిలిచి
యిదియొక్కవానరుడేచిరాక్షసుల♦బొదవి పెక్కండ్రజంపుచున్నవాడు
ఆమర్కటునిజంపుడనిపూనిపనుప . నామహాబలగర్వులార్భుచువెడలి
చనురంగబలముల సంఖ్యలుగొలువ ♦ నతులరథాయోధులై పేర్చివచ్చి
మకరతోరణముపై మాఱు లేకట్లు♦నకళంకుడై యున్న హనుమంతుమీద
వరదివ్యశస్త్రాస్త్రవర్షము ల్గురియ ♦ బరమపావనుడైన పవమాననుతుడు
అప్పుడాదైత్యులయస్త్రశస్త్రములు ♦ దప్పించుకొనుచునుదనుదాకకుండ
దననఖాగ్రంబుల దంతికుంతిముల ♦ ఘనపాదకూర్పర కరఘట్టనముల
జెలరేగిపడిమహా శిలలవృక్షముల ♦ బలములనలుగడ బఱిసినుగ్గాడి
కరివరంబులు గజములపైకిఁ ♦ గుంతితగతిఁదాఁకి కుప్పించుకరణిఁ
బశుమాంసమస్థిమ జ్జా వారములెదర ♦

కుటిలోగ్రనఖములఁ గుంభములఁ ద్రిచ్చి
లేళ్ళపైఁబులి చొరఁగించినపగిదిఁ ♦ ద్రుళ్ళుగొఱ్ఱిమ లఁదోడ్తోరూపుమాపి
జంతుపారణసేయుజమునికైవడిని బంతంబుతోగ్రాలుబలముమాయించి
కులశైలములఁదాఁకి కలిశాయుధుఁబు♦ పెళపెళధ్వనులతో భేదించినట్లు
బలునిడిరథముల పైకిలంఘించి ♦ పొలుపారఁధరధ్వములు నేలఁగలపి
రథులఁజెండాడి సారథులనుగ్గాడి ♦ పృథుశక్తియుక్తిమైఁ బెరికివేఁటాడి
మఱుమున్నరక్తరోమునినేలఁగూల్చి ♦

స్తనితహస్తనిద్రుంచి శతజిహ్వవణఁచి
రుధిరాక్షుఁజాపి దుర్ముఖువిదారించి ♦ కదనవిక్రమవ్యాఘ్రకబళుఖండించి

శూలదంష్ట్రివధించి శూరతమించి ♦ కాలపాశాభీల కరవాలుఁడగుచు
నురవడినిబ్బంగి నొక్కొక్క తెగువ ♦ తరమిడిపెలుచ నుద్దండరాక్షసుల
బలములతోఁగూడ భస్మంబుఁజేసి ♦ తలఁకకమారు తాత్మజుఁడున్నఁజూచి
పోరిలోనిల వక పోయినవారు ♦ వారిచావులుచెప్ప వడికోపమెచ్చి [లి
యట్లబహుస్తనిపుత్రుఁడగు జంబుమాలి చటులప్రతాపసంచలితాంశుమా
కుటిలారిపర్వత క్రూరదంభోళి ♦ పటుబాహుబలశాలి బనిచెరావణుఁడు
పనిచినదైత్య పతికిమ్రొక్కుచును ♦ అనుర క్తిరక్త మాల్యాంబరోద్యగ
సమగ్రశస్త్రాస్త్ర సన్నద్ధుఁడగుచు ♦ నమితరథారూఢుఁడై యేగియపుడు
శింజినీటంకార సింహనాదములఁ ♦ గంజజాండము బల్లకల్లోలముగను
హరిదాఁకునున్న త్తహస్తిచందమునసరుదైనకడిమిమైహనుమంతుఁదాకి
కెరలిమేఘము మహాగిరిఁబోలెదివ్య ♦ శరవృష్టిగురిసినఁజలియింపకతఁడు
పెనుశిలదైత్యుపై బెతికివైచుటయు ♦ నసిదానిశర దళకంబుచేదునిమి
హనుమంతు వదనాబ్జ మర్ధచంద్రాస్త్ర ♦

మునసొంచి పది బాణముల బాహుయుగము
గాటించియొకశక్తి నడునెత్తిపగుల ♦ మేటియైయేసిన మిగులరోషించి
పవమానతనయుండు బాహుదర్పమున ♦ నవలీలనొకపాల మంగలించివైవ
నాలుగమ్ములఁదానినడుమనెత్తించెనాలోనహనుమన్తుడాదైత్యురథము
పగములఁబడఁదన్ని పట్టిదంష్ట్రిములఁ ♦ గదిసివిదారించి గర్జించివేసి
పొదివిమహావాలమున నశ్వసమితిఁ ♦ జదిపినవిరథుఁడై జంబుమాలియును
బలుకయునడిదంబుబలువిడిఁగొనుచు నఁవుపెంపునుగూడనార్చుచువచ్చి
పవమానతనయునిఫాలంబువ్రేయ ♦ నవశుఁడై మూర్ఛిల్లి యంతలోఁదెలిసి
పిడుగుతోసరిపోలు పిడికిటఁబొడిచె ♦ పొడిచిభంగముఁజేసి పోనీకకదిసి
యొడిసికైదువఁగొనియుగ్రుడైకదిసి ♦ తడయకయాదైత్యుతలఁద్రెవ్వనేసె
ధృతిదూలి యతఁడుర్వి ద్రెళ్ళె ద్రెళ్ళుటయు ♦

హతశేషు లతనిపా టంతయుఁ దెలుప
గడుఁజోద్యమాదిరాక్షసమాత్రివరులఁ ♦ దడయకపిలిపించి తగఁగొలువిచ్చి
దనుజనాథుడుగొంతతడవుచింతించి ♦ యసమవిక్రముఁడైన హనుమంతు
యులఘువిక్రము విరూపాక్షు యూపాక్షుఁ ♦

గలహదుర్ధరుభావ కర్ణాఖ్యుఁబ్రభుసు
సదయులఁబంచసేనాగ్రయకులఁ ♦ గదనకర్కశులనొక్కటఁ జూచిబలికె
వీలోకమునసైన నిలమర్కటులకు ♦ నీలావుగలదె వీఁడెవ్వఁడో తెలియ
రాదుమీరేవురు రణబలోద్రిక్తు ♦ లైదర్పమేర్పడ నాత్మనేమఱక

యగణితసైన్య సహాయులై వావిఁ ♦ దెగువమైనిటఁబట్టి తెండుపొండనిన
వారునుబహురథ వారధతురగ ♦ వీరదైత్యులతోడ వేవేగకదలి
ప్రాగ్గిరిపైనుండు భానుండుపోలె ♦ దిగ్గగనాంతర తీర్ణతేజమునఁ
దోరణంబెక్కి బాధురదైత్యవరులఁ ♦ దోరణంబొనరింప దొరకొనువాని
ననిలసూనునిదాకియవనియుదిశలు చినుగంగఁగూయుచుసింహనాదముల
నందఱుదివ్య శస్త్రాస్త్రములుల్లురియు ♦ నందులోదుర్ధరుం డనుపేరువాఁడు
ఐదుబాణంబుల ననిలజునురము ♦ భేదించుటయు రోషభీషణుండగుచు
కపివీరుఁడార్చి యాకసమునకెగయ ♦ నపుడుదుర్ధరుఁడంత నతనితోనెగసి
విలునారిసారించి విలయకాలాగ్ర ♦ జలదంబుకైవడి శరవృష్టిగురియ
నాయుగ్రశరవృష్టినడచి వాయుజుఁడు ♦ నాయెడఁబాడవుగానటమింటికెగసి
వడివడిఁబఱతెంచివానిపైఁబడిన ♦ బొడిపొడియైకూలెఁ బుడమిరక్కసుఁడు
ఆదిచూచి యావికూపాక్షయూపాక్షు ♦ లదయులై ముద్గర హస్తులైకదిసి
యాకసంబుననిల్చి యార్చిపేర్చుటయు ♦ నాకరువలిపట్టి యటఁదానునెగసి
వారితోఁబోరాడ వారునునతని ♦ ఘోరముద్గరములుగొనివ్రేయుటయును
జగతిపైఁబడిలేచి సాభూరుతము ♦ నగలించిమరియును నార్చుచునెగసి
చిక్కనిభుజశక్తిఁ జిరచిరఁద్రిప్పి ♦ యొక్కఁడెబ్బనెవారి నుర్విపైఁగూల్చె
భాసకర్ణుండును ప్రభుసుండునంత ♦ నాసమీరాత్మజు నదరంటఁదాకి
పటుశూలపట్టస ప్రహతుఁడై ప ♦ టగక్షిసిక్ష్వాగుఁడై వాయుసుతుఁడు
కోపి చిమిక్కిలి కులశైలసదృశ ♦ మాపర్వతంబెత్తి యసురుమీఁదఁ
ద్రుక్కఁగవైచినఁ జూర్ణమైపడిరి ♦ కొక్కఁడునడిగఁటఁ గూలుచందమున
వాయునందనుఁ డంతవారి సైన్యముల ♦

నాయంతఁకుఁడు వోలె నణఁగించె నపుడు
పడుకరుల్చెడుమారుల్పరచుకాల్బలము ♦ కడతేరుతేరులుకలఁగుశూరులును
మడియుమహారథుల్గిగ్గుసారథులుపొడ్డయైనశస్త్రములొల్లియునస్త్రములు
కడిఖండలైన చక్రధ్వాసములును ♦ మడిసినగుఱ్ఱుల్గిగ్గుకాల్బలము
కూలెడుమావుతుల్గింగురావుతులు ♦ తూలెడుగొడుగులుతుంగుపడగలు
పటుచునెత్తుఱుట్లు బహుమూంసములును ♦

నురుగ్రము భూతంబులై రణంబొప్ప [యుండఁ
ఱణమాత్రమునవారిజంపివాయుజుఁడు ♦ రణకాండమరియుదోరణమెక్కి
బంచసేనాగ్రము ల్పంచత్వమొంది ♦ రంచునుహతశేషులయ్యెఁదెలుప

— * హనుమంతునివీరాదికి అతిశయమారుఁడు వచ్చుట *: —

రాక్షసపతియంత రణబలోదారు ♦ నిక్షుచాపాకారు నిర్ధవిచారు

నతీక్ణదోస్సారు ననహోయశూరు ♦ నతికుమారు మహావీరుఁజూచి
నందంబు మోఁతయు హాయహేషితములు ♦
కరిబృంహితములు రక్కసుల యార్పులును
దనమహాకార్ముకధ్వనియునొ డొండ ♦ ఘనము లైయాశావకాశమున్నిండ
దోరణారూఢుఁడై తొలఁగకచెలఁగు ♦ మారుతి నతికుమారుండుదాఁకి
త్రిజగముభీతిల్ల దిశలుఘూర్ణిల్ల ♦ భుజశక్తిపుంఖాను పుంఖంబుగాఁగ
ఘనబాణతతుల నక్కజముగాఁ బొదువ ♦
ననిమొనమటి భాలుఁడని యెంచరాదు
ఘనపరాక్రమకళాఖనిఁడటంచుహనుమంతుఁడచలుఁడై యాబాణతతుల
వాలముఖంబున వడిద్రుంచివైవ ♦ మీలనిహనుమంతు మెచ్చుచువాఁడు
బాణత్రయంబునఁ బొవనిశిరము ♦ శోణితంబులుగార సూటినేయుటయు
కీలాలధారలుకిరణమల్లాఁగ ♦ బాలభానుఁడువోలెఁపరఁగఁజూపట్టి త్రటయు
యాలోనఁబళయకాలాగ్నియైమండి ♦ తాళవృక్షమునరథ్యములుద్రున్చి
నేలపడాతియై నిలిచివాఁడతని ♦ పాలంబుశరములఁ బదియింటనొంపఁ
నవశుఁడై తెప్పిరి యతఁడువాలమునఁ ♦దవిలించియటుని తనువునొప్పింప
నటునుఁడుగదగొని యనిలతనూజు ♦ వటుఁబ్రవేసిన వడిఁదూలితెలిసి
కదిసియగ్గదఁబుద్ది కడువడినేయ ♦ బెదరివాఁడొకవిఁట బ్రొటనరించి
తప్పించుకొని వియత్తలమునకెగసె ♦నప్పుపులుకయునడిదంబుఁగొనుచు
నలవుమైనఁతలో నాహాయసుతుడు ♦తొలగకనాదైత్యు తోడనేయెగసి
గదవ్రేయుటయుజూచి ఖడ్గమ కించి ♦ గదరెండుతునుకలుగా వ్రేసిడాసి
తొడలువ్రేయుటయు వాతూలనందనుడు ♦
పుడమిపై బడి నభంబునకు బ్రొట్టెగసి
ఖగనాథుడురగంబు కబళించినట్లు♦లొగివానిచరణంబు లొడిసిరాదిగిచి
తెగువ గుమ్మరసారె తీరునద్రిప్పి ♦ జగతిపై వ్రేసిన జనమెల్లదూలి
పొలుపరితలనున్న బొమిడికమ్మాడి ♦ కలభూషణములర్వి గనుకనిచెదర
గుండియపగిలి ప్రేగులువాతదొట్టి ♦ కండలెల్లెడరాఁ కనుగ్రుడ్లుచెదరి
యగలియద్దానవు నంగంబులెల్ల ♦ బగిలినెత్తుకుగక్కి ప్రాణముల్విడిచె
వానిచావటుచూచి వాసవాద్యమరు ♦లానందభరితాత్ములై తన్నుబొగడ
నంతనాహనుమంతుడసమానజయ ♦ వంతుఁడై యార్చిదుర్వారుఁడై యుండె
చెదరినదనుజులచ్చెరువుగా బాణి ♦ త్రిదశారిసభఁజొచ్చి దీనులైనిలిచి
బలయూడావానర పతిబాహుబలము ♦ తలపవచ్చెరువెందు దానవాధీశ
పాలిసిరివనపాల పుంగవుల్లింక ♦ రులుగీటణంగి రారూఢవిక్రములు

శతజిహ్వుడనుగూలె శార్దూలముఖుడు ♦ గతజీవుడయ్యె బింగళనేత్రుడిల్లె
స్తనిత హస్తుడువచ్చె శార్దూలకబళు ♦

డనిద్రుంగె మృత్యుడయ్యె నటజంబుమాలి
సోమించినక్రనాసుడు క్రమ్గెర క్త♦రోముండులయము య్యెరుధిరాక్షుడ గె
దళములతోశూలదంష్ట్రిడుమడిసె♦జెలువేదిమదిదీర్ఘజిహ్వుండు దెగియె
రూపతీపోయె దుర్ముఖుడు దుర్ధరుడు ♦

ప్రాపించె మరణంబు ప్రఘసుండు పడియె [సె
సుముమయ్యె భాసకర్ణుండుయూపాక్షు ♦ డొరిగెనిరూపాక్షుడసురుతో బా
నక్షుండు దెంటారెహతుడయ్యెనశ్మ♦వక్షుండుమడిసెదుర్వారసైన్యము లు
ఇంకనావానరు నింద్రాదిసురలు ♦ శంపకనిమున సాధింపలేరు
ప్రళయాంతకునినైన బట్టినిర్జింప ♦ జలమెక్కియసమాన సత్త్వుడైనాడు
నావుడుమెఱుగంది నాకారివగల ♦ భావించియతుని బలవిపదొడగె
హాకుమారకయతీ హావీరవర్య ♦ హాకపిచేసివు నణగితేయనుచు
దలకుచుబలవించు తండ్రినిజూచి ♦ తొలగక యింద్రజిత్తుడు చేరిపలికె

—:* ఇంద్రజిత్తు తండ్రినూరార్చి హనుమంతునిపైకి బోవుట *:—

దేవసీకేటికి ధృతిదూలినగవ ♦ నావానరాధము నవలీదాకి
వారకయటజంపి వచ్చెదనొండె ♦ ధీరతనటబట్టి తెచ్చెదనొండె
నావినితనయగ్రనందనుజూచి ♦ రావణుడనియె ధైర్యస్ఫూర్తిగుడ
జిరకాలమునుండు చెఱబెట్టినావు ♦ పరమమాయారణప్రౌఢుండవీవు
నాకంటెనిక్రమోన్నతిమించినావు ♦ నీకెదురెవ్వరు నిఖలలోకముల
నసమునసటులయ్యునావానరేంద్రు♦నసదుగావదలకనాత్మనేమఱక [ము
బహుదివ్యబాణప్రభావముల్చూపి♦సహజశౌర్యంబున జయమునైకొను
అనదండ్రిపీడోని యామేఘనాదు♦డనలార్కసంకాశ మగురథంబెక్కి
యగణితనిజధనుర్జ్యాఘోషమునకు ♦ బొగిలిదిగ్గజకర్ణపుముపగుల
జగములుబెవర దిక్చక్రబంధములు ♦ పగులనార్చుచువచ్చి పవనజుదాక
నాసమయంబున నమరులుమునులు ♦ వాసవప్రముఖదిగ్వరులుకిన్నరులు
నుప్పరంబుననుండి యొదిగివీక్షింప ♦ నప్పుడక్షికంధరు నగ్రనందనుడు
నడరియాతనిదేహమణుమాత్రమైన బొడవడకుండనద్భుతశస్త్రములు
గురియనయ్యస్త్రములార్భోరవాలమున ♦ దరమిడిచదియుచుదప్పించుకొనుచు
శరవేగలత్వ గోచరుండగాకిట్లు ♦ దురమొనరించె నద్భుతపౌరుషమున
రావణినిర్జింతె రాననియంతఁ ♦ బావనియసమాన బలవేగమునకు
నరుదంది మతియుసివ్యాస్త్రంబు లేయఁ ♦ బరువడిఖండించి పవనజుఁడతనిఁ

దరుశైలములవైవ దర్పించియతఁడు♦శరములనాటి జర్జరితముల్చేసె
జేసినఁగని యింద్రజిత్తుపైనలిగి♦యాసమీరాత్మజుం డవలీలఁదన్ని
మొనయుచురథ రధ్వములు నుగ్గుసేయ♦

ననిమొన విరథుఁడై యా యింద్రజిత్తు
హనుమంతుకడిమికి నచ్చెరువంది♦వినుతోగ్రబలవాయు వీర్యాస్త్రమేయ
వాయుపుత్రుఁడుగాన వానరా ధీశుఁ ♦

డాయస్త్రమునఁ దూల కచలుఁడై యున్న
నరుదైనరౌద్రాస్త్ర మతనిపైనేయ♦పెరిగియాతఁడు రుద్రబీజంబుగాన
గదలకనిలిచినఁగనియింద్రజిత్తు♦మదిలోనఁగోపించి మారుతిమీఁద
సురసిద్ధసాధ్యులు చూచినిందింపఁ బరమదుర్జయమైన బ్రహ్మాస్త్రమేయ
నాయస్త్ర రాజంబు నవనియు మిన్నుఁ

రాయుచుఁదనమీఁద రావాయు సుతుఁడు
బ్రహ్మాస్త్రమునఁ బ్రాణభయము లేకుండ బ్రహ్మవరములువడయుటఁజేసి
బలువిడిబఱతెంచు బ్రహ్మాస్త్రమునకు♦దలకక బ్రహ్మమంత్రములుచ్చరింప
నదిచంపజాలక యతనిబంధించి ♦కుదియించిసడవైచెఁ గుంభినిమీఁద
బడినమారుతిఁజూచిపట్టుఁడుకట్టుఁ డడవుఁ కుబొడుఁడంచునఖలరాక్షసులు
సుట్టుముట్టికఠోర సూత్రజాములఁ♦గట్టిగాఁగట్టిరి కట్టలక్కనిగుడ
నంతనాహనుమఁతుఁడవశుఁడై యున్న ♦నెంతయురయమునసింద్రారిఁజేరి
నలువబాణంబుచేనాశ.బుకాక బలియుఁడైయటుపట్టువడియున్నయపుడె
మొనయనీవానరు ఁడెవ్వఁడోవీని♦ననిమొనఁజంపరాదని నిశ్చయించి
అమితసత్త్వోన్నతుఁ డైపట్టితెచ్చి♦తమతండ్రిముందఱఁ దడయకపెట్ట
దనమంత్రివరులును దానువేర్వేఱఁ♦దనయులావునకుఁదద్దయుసంతసించి
కనుఁగవ బ్రళయాగ్ని కణములు దొరుగ ♦

హనుమఁతు జూచి యిట్లనియె రావణుఁడు
ఓరివానరుఁడ నాయున్న పట్టణము ♦ శూరతనొంటిమో జొచ్చుట యెట్లు
నీవెవ్వఁడవుమఱి నీకుఁబేరేమి♦యేవెరవునవచ్చి తీవార్ధి దాఁటి
హరుఁడుపంచినవాఁ డోహరిపంచినాఁడొ♦పరమేష్ఠినిన్నిటఁ బంచినవాఁడొ
సురగరుడోరగా సురవియచ్చరులు♦నరసిద్ధసాధ్యులు నాపేరువిన్న
వెఱతురునీవిట్లు వెఱవకవచ్చి♦తెఱఁగంటిదొరకైన దృష్టింపరాక
నఱలెడునాపురి వంచనఁజొచ్చి ♦పెఱికితివనమెల్ల బీఱింబుమెఱసి [లె
బడుగురక్కసులదుర్బలులఁగొందటిని♦మడియించితివిమేటిమగవాఁడవో
నిప్పడిసేరంబు లిన్నియుఁగాతుఁ దప్పకనీరాక తగఁజెప్పి లేని

—:* హనుమంతుడు రావణునితో తనరాక యెరింగించుట *:—

యనినహనుమంతుడద్దశకంఠు♦గనుగొనియె తయుగిసలియిట్లనియె
నోరిరాక్షస వినరోరిపీచాత్మ ♦ దూరీకృతాచార దుష్టమానసుడ
విశదకీర్తులుమున్ను విశ్వంబునిండ♦దశరథేశ్వరునకుదనయుండై పుట్టి
యరిగినిశ్వామిత్రు యాగంబుగాచి♦హరువిల్లువిఱిచి మహాశక్తిమెఱసి
పరశురాముని బట్టి భంజించివిడిచి♦ఖరదూషణాదుల ఖండించెమరియు
నీపెంపుగుడియించి నినుదోకగట్టి♦యేపునన నిన్నుబ్ధి సీడ్చినవాలి
బొంకారనొగబాణమునగూలనేసి♦బలియుడైసుగ్రీవుబట్టంబుగట్టి
యతీక్ష్ణశక్తిమై నతులకోదండ ♦ దీక్షాగురుండన దేజంబుమెఱసి
తగిలిరాక్షస కులాంతకుడైన రామ♦జగతీశునిజదూత చతురమానసుడ
హనుమంతుడనువాడనర్కజామంత్రి♦ నినవంశనిధిరాముడీటనన్నుప
ముదమొప్పబతివేలి ముద్రికగొనుచు♦నొదవినకడిమిమై నుదధిలంఘించి
వచ్చినీపురిజొచ్చి వైదేహిసరయ♦నెచ్చటబొడగాన కెంతయుబోక
యవనిజవనములో నారసికాంచి♦యవనీశుడిచ్చిన యానవాలిచ్చి
దేవినీపురినున్క తెఱుగొప్పరామ♦భూవరునకు జెప్పబోవుచునుండి
యెనసినారాకనీ కెరిగింపగోరి♦పెనిచినవనమెల్ల బెరికిపోవైచి
వనపాలురగు దైత్యనరులగిరికరుల♦నెనుబది వేవుర నేపుమైగడగి
మడియించిమునుమిడిమంత్రినందను ♦ మడియించియతనిమండించిపిదప
దగిలినీయున్నచందము లెల్లజూచి ♦ మగిడిపోయెదనని మరిపట్టుపడితి
నారామునిజభృత్యు డైనసుగ్రీవు♦ భూరిసైన్యములలో బొలుపుదీపింప
నలవుమైనాకంబు నతిబలాధికులు♦కోలదిబెట్టగరాని కోటులున్నారు
అదిమిబ్రహ్మాదులనైన సాధించు ♦ మనయుతుల్నీవన్న మండుచుండుదురు
గొనకొనియావీర కోటులతోడ ♦ వనిన బంధించి వచ్చిరాఘవుడు
లంకపై విడిసి చలంబుపెంపెక్క♦కినుకమైనసురుల గీటణంగించి
నీతిలల్లగ్గాడి నినుసంహరించి ♦ సీతదోడ్కొనిపోవు సిద్ధమిపలుకు
నెలకొనినీవింక నీతిమార్గమున ♦ దొలగకబుద్ధి మంతుడవైన వినుము
సీతనొప్పించి యాశ్రితలోకపారి♦జాతంబురఘురాము శరణంబుజొరుము
వలవదువైరంబు వసుధేశుచేత ♦ బలియకనీప్రాణములు గాచికొనుము
అనిబుద్ధిచెప్పిన హనుమంతుజూచి♦కనలుచుబొంపొమిక్కి మునుగదుర
ఘునఘునాఘునమేచి గర్జించినట్లు♦తనియకభర్జించి దశకంఠుడలిగి
వెలివకచనుదెంచివీడునాయెదుట♦నటుగ్రమ్మదుర్భాష లాడుచున్నాడు
కొనిపోయిచంపుడీ కోతికీటంబు♦ననిప్రహస్తునిబంప నసురేశుజూచి

వినయభూషణుడు వివేకభూషణుడు ♦ ననఘుపోషణుడు మత్తారిభీషణుడు
నావిభీషణుడు కార్యముదీర్ఘచింత ♦ భావించిచూచి యేర్పడవిన్నవించె
మగువలభాష్మల మతిబాలకులను ♦ దగదుదూతలజంప దనుజాధినాథ
వలనొప్పబతిపను ల్వచ్చినదూత ♦ లలవుమైనేమైన నాడుచుండుదురు
అదిదూతలకుధర్మ మాదివిచారించి ♦ మదిలోనగోపంబు మట్టుగావింపు
తుదదూతలెందు వధ్యులుగారుగాన ♦ బొదివియీకోతి జంపుటపాటిగాదు
చలముకోపము రాదు సామిత్రులందు ♦ వెలువరింపుమువీని విడిచిపోనిమ్ము
మగుడకకిన్క-నీ మదికొండునేని ♦ దగిదండముకొంత దండించిపుచ్చు
మనినీతిచెప్పిన నతనివాక్యములు ♦ వినిరావణుడు దైత్యవీరులజూచి
కోతులకెల్లను గుఱుతువాలంబు ♦ బ్రతిగానటుగాన బ్రజలెల్లజూడ
వీనివాలముగాల్చి వీథులద్రిప్పి ♦ పోనిండునావుడు బొదివిరక్కసులు
బలుమోళలొగిదెచ్చి పవనజుగట్టి ♦ బలిమిచేతులుకాళ్లు బంధించితెచ్చి
మనవారిపెక్కండ్రమడియించినట్టి ♦ చెనటికరీటముల్చెస్చిక్రొ్రాయనుచు
బురవీథులందుద్రిప్పుచుంతకంత ♦ వరుసతూర్యంబులువాయించికొనుచు
నెల్లెందుమెలగనయ్యెడ వాయుసుతుడు ♦ కల్లరిదనుజుల కలయ్రేగంట
గనుగొంచుమఱియు లంకాపురంబెల్ల ♦ గనుగొనుతలపున గాసికినోర్చి
హీననసత్త్వుడుపోలె నిటునటుదిరుగ ♦ నానావిధంబుల నగుచుఱేగుచును
ఆబాలగోపాల మతనివేడ్కగుల ♦ నాబూమెలకబుణ్య లాత్మలోవగవ
దలకొనియెతయు దైతేయనరులు ♦ చలమునజీరల పంఖ్యములైచ్చి
కాలసర్పావృతు ల్గాతిరుల్దాల్చి ♦ లోలతనవినూనెలో దోచితోచి
యిదియశోకారామ మెల్లఖండించె ♦ నిదిదానవేంద్రుల నెందఱిజంపె
వీనికివగశిక్ష దేవారిపెట్టె ♦ దీనిగాల్పుడటంచు దెగువనొండొరులు
నొదవినలంకలో నుత్పాతహేతు ♦ వుదయించెననిపేర్చు చున్నవాలమున
నచ్చలంబునజీర లన్నియుజుట్టి ♦ చిచ్చుదగిల్చి రచ్చెరువుగామండ
దనుజులుసింహనాదములుసేయుచును వెమవెంటదగులనావృత్తాంతమెల్ల
తప్పకభక్షకాంతలు చూచిపోయి ♦ చెప్పినవప్పుడు సీతశోకించి
యక్కటాసీకిజ్జు డైననీకిట్టి ♦ యక్కపాటునుగల్గె నేతండ్రియనుచు
జలములుదడవి సుస్థలమునన్నిచ్చి ♦ చెలువొప్పనగ్నికి జేతులుమొగిచి
యారామవిభు ధర్మాత్ముడౌనేని ♦ వారిధినాకుగా వడిదాటునేని
యీరావణునిరామ డిలగూల్చునేని ♦ వారకనేపతివ్రత నౌదునేని
జనకభూపతి సర్వసముడగునేని ♦ దనరువేదములు సత్యములగునేని
పవమానమిత్ర మోపరమపవిత్ర ♦ నవకేకిశరదబ్ధ భోజద్విరద

వరదవై శ్వానర వానరో త్తముని ♦ పరమశీతలుడవై పాలింపవయ్య
యనిసీత ప్రార్థింప ననినసూనునకు ♦ ఘనవాలమను పేరి కాలాహితలను
గనుపట్టుమాణిక్య కళికన మెఱసి ♦ యనలుండుకడుజల్లనై యుండెనంత
ఆవిధంబునకుఁదా నాశ్చర్యమంది ♦ పావనితమతండ్రి పావకసఖుఁడు
గావుమనన్నగ్ని కరుణించెనొక్కొ ♦ దేవత లెల్లఁ బ్రార్థించిరోరామ
దేవువిక్రమమెయేదియుఁగాదుసీత ♦ దీవెనయిదియంచు తెలివిమై నుండి
ప్రపిమలసత్త్వైక పరులై నజనుల ♦ భవపాశములువీను భావనదోప [కు
బ్రహ్మమంత్రములుతప్పకయుచ్చరింప బ్రహ్మపాశములూడెబవన సూనున
అంలనాహనుమంతుఁడసు రేశులంక ♦ యంతయుఁగాల్పఁగనువుచింతించి
యలవడదనకునై యగ్నిసూక్తములు ♦ జలములలోఁగ్రుంకిజపియింపవలయు
ననిపోయిమునిగిన ట్లపరాంబురాశి ♦ నినుఁడస్తమించిన నేచి వాయుజుఁడు
కనకమహీధరా కారమైయొప్ప ♦ తనమేనుబెంచి బంధములెల్లద్రుంచి
కీడాచరించుచు గేలిసేయుచును ♦ వేడుకతోఁదన వెనువె టఁదిరుగు

—:* హనుమంతుఁడు లంకఁ గాల్చుట *:—

దనుజులనిర్జించి ధనుజేశుఁడున్న ♦ ఘనమైన మేడ కుత్కటముగానగసి
తనవాలవహ్ని లంతటఁదరిగొల్పఁ ♦ దనివియంతంతకు దగ్గఁబులగుచు
భుగులనపొగలొప్పఁ బొగలకుమున్నె ♦ నిగిడిపెన్మంటల నిండెనాకసము
నాకసమునమంటలడరిమండుటయు ♦ బైకొనియటమున్నె పర్వెనుల్కములు
అడరునయ్యుల్కల కటమున్నెతొలఁగి ♦

వడిదిక్కులకుబాఱు వరవిమానములు [ల్చి

నప్పుడుహనుమంతుడడరియొండొండ ♦ గుప్పించిమఱికొల్వు కూటములగా
వరశస్త్రశాలలు వడనీఱుచేసి ♦ యిరవందభండార పింజ్లనుగాల్చి
పరువడిసౌధము ల్భస్మంబుజేసి ♦ సారిదిచప్పరములు చూర్ణంబుజేసి
మణిచంద్రశాలలు మసిగానొనర్చి ♦ ప్రణుతశయ్యాగేహ పటలిదహించి
రమణీయగజవాజి రథశాలలోగి ♦ కమలిచిదగ్ధము ల్గాజేసెనపుడు
యెడపకయెగసిన యెఱిమంటతునుక ♦ లుడుగకనుడువీథి నొండొండబర్వి
ఖచరోరగామర గణవిమానములు ♦ ప్రచురవిభ్రాంతిపరతఁ బలి ప
సారిదిమైరావణాసురుచేటు దెల్ప ♦ దొరగునుల్కలయట్లు దోచెబెల్లుగను
రాజన్యుడగు రఘురామభూపాలు ♦ డోజమైదండెత్త నుద్యుక్తుడగుచు
బలువిడిలంకలోపలఁ బ్రతాపాగ్ని ♦ యెలమిమైనిర్గమ మిడియెనోయనగ
దహనుండునిర్ఝర ధ్వనులబ్రహ్మాండ ♦ కుహరంబునిండిమిక్కుటముగాబర్వ
రావణుడటఘోర రణకళాకేళి ♦ కావళుడగుచు దిక్పాలురనెల్ల

పఱచినతొల్లింటి భంగములాఁగు ♦ పఱపకపోదను భంగినిసగసి
బలసివిభీషణు భవనమొక్కటియ ♦ వెలిగాఁగపుర మెల్ల వ్రేల్మిడిలోన
దరిగొనినుండు నత్తరిదైత్యవరులు ♦ కరముభయభ్రాంతిఁ గంపించువారు
తలలునుజీరలు దరిగొనిమండ ♦ దలమీదినలుగడఁ బాఁతెకువారు
తమతమవారలు తమబంధుజనులు ♦ కమలుటఁజూచిశోకమునొందువారు
హాహానినాదంబు లడరించువారు ♦ నాహనుమంతుపై నలిగెడివారు
నావిష్ణుఁడారాముఁ డతనికినెగ్గు ♦ గావించెనీపాపకర్ముఁ డన్నారు
అట్టికీడొనరించి నట్టిరావణుని ♦ కట్టియాపడవింతలే యనువారు
ననుచుండనెంతయు నత్యుగ్రుఁడగుచు ♦ వనచరవీరుండు వడిఁజెలరేగి
యొకచోటఁదప్పక యుండనాలంక ♦ సకలంబుగాల్చి యుత్సవకేళిఁదేలి
యెడపక పై వ్రాలు నెఱమంటతునుక లుడుగఁ బ్రాయొచ్చునొగిదూలితూలి
సోలిసురాపానసుఖసుప్తిమునిగి ♦ కాలుటయెఱుఁగక కాలెడువారు [మలి
నాయెడమృదులశయ్యాలయందునిదుర ♦ పోయిపోయినయట్లు బొందులున
తెలివికినెడమీక తీవ్రాగ్నిశిఖల ♦ మెలఁగిమిడుగలేక మృతిఁబొందువారు
తమతమబంధుఁ దమవధూమణులఁ ♦ దమశమబిడ్డలఁ దమప్రాణసఖులఁ
దమతమవారలఁ దగఁబోడుకొనుచు ♦ గుమురులుగట్టియేగుచుఁ మ్రగ్గువారు
తెగియిండ్లసరుకులు దిగిచితేఁబోయి ♦ మగిడిరానేరక మ్రగ్గెడువారు
సతు ఁగొగిటఁజేర్చి సరితెచ్చి తెచ్చి ♦ ధృతిదూలివాకిండ్లఁ ద్రెళ్లెడువారు
నైలంకఘూర్ణిల్ల వంతంతఁగలయ ♦ నాలోకభయదంబులై మీఁతమీరి
యురుసింహములఁబోలె నుగ్రతబట్టి ♦ కరికుంభవిదళన గతిమండిమండి
యోజపెంపారునాహుతులచందమున ♦ వాఁజులమీఁదికి వడివాఁటిదాఁటి
తగిలించువరవిత్తోత్తములచందమున ♦ మొగికామినీకుచంబులభాకిపాకి
భావించియన్యుల బ్రహసించువారి ♦ కైవడినాలుక ల్గఱచియుగఱచి
తగిలిసంతాపంబు దఁగొన్నవారు ♦ మిగిలియుబ్రెఱుగతి మిన్నందియంది
బెలుకురిపఱతెంచు భీతులపగిది ♦ తొలఁగకనిగుడి గొందులదూరిదూరి
వాయుచునిబ్బంగివాయనందనుని ♦ వాలాగ్నిలోలంక వడిచుట్టుగాల్చి
గాల్చిననుబ్బి దిక్పతులుదేవతలు ♦ మేల్చుట్టమితఁడని మెచ్చితనొబగడ
హనుమంతుడంతట నంతరంగమున ♦ జనకజభీతిమై శఁకించిబెదరి
యీలంకతోఁగూడ నినవంశుదేవి ♦ గాలిచితినిగన్ను గానకక్రొవ్వి
యేనింకరఘురాము నేమనికాంతు ♦ జానకిసేమమే సరణిదెల్పుదును
దప్పెగార్యమటంచుఁదల్లడంబంది ♦ యప్పుడుతనమది నటవివేకించి
యేతల్లిదీవెన నీ ఘోరవహ్ని ♦ నాతోకరోమమైనను గాల్పవెఱచె

నట్టిసీతాదేవి కగ్నిచేభయము ♦ పుట్టునేయిదియేటి బుద్ధియటంచు
ధరణిజమదిలోనఁ దాపాగ్నులార్చు ♦ వెరపునవాలాగ్ని విషధిలోనార్చి
వెసనశోకారాము వీథికిఁబోయి ♦ యసురకాంతలు భయమందివీక్షింప
దనుజకాంతలచేత దనసేమమెల్ల ♦ వినిమున్నెసఁతోమ వివశయైయున్న
జనకపుత్రికిమ్రొక్కి సన్నిధినిలిచి ♦ తనపౌరుషములెల్ల దగవిన్నవించి
యిదెపోయి తెచ్చెద నినకులేశ్వరుని ♦ మదిలోనసీకు నుమ్మలికంబువలదు
అనియింకబనిందు ననుచుసీతకును ♦

వినయంబుతోమ్రొక్కి వీడ్కొనికదలి
తడయక పశ్చిమద్వారంబునందు ♦ వెడలుచుపావని వెసనేపుమిగిలి
తలుపులుపడఁదన్న వలుపులువిరిగి ♦ యిలగూలెరాక్షసు లెల్లబీతిల్ల
నురవడినాలంకయొకటగంపింప ♦ పరపసంబునఁ బేర్చి పదిలుఁడై వెడలి
వరుసతోనట్టళ్లు వదిగూలదన్ని ♦ యలరిసువేలాద్రి నవలీలనెక్కి
కలయలంకాపురి గలదైత్యులెల్ల ♦ బెలుకుగిభీతిల్ల బెల్లార్చియార్చి
కడగిపానుపులు భగ్నంబులైయబ్ధి ♦ చెడిగూలవడిమహాశిలలెల్లకుల్ల
నంగదమ్మెబెఁచి యద్రిశృంగములు ♦ క్రుంగికుంభినిగుంగ గూప్పించిదాటి
యటుదాటిబలువిడి యాకాశవీథి ♦ బటుసత్వదేహ సంపదవచ్చివచ్చి
యరుదైనపేర్మితో నబ్ధిమధ్యమున ♦ బరగుమైనాకుడన పర్వతాధీశు
గనియందునమేన గలదప్పిదీర్చు ♦ కానిపర్వతుని వీక్షకొనియటవచ్చి
పాలుపొందుతనజవంబును పెంపుసొంపు ♦ తిలకొనిజలధియు త్వరతీరభూమి
నతిసత్వసంపన్నుఁడై వచ్చినిలువ ♦ నతనిసంతోషచిహ్నములెల్లజూచి
యంగదుఁడాదిగా నగచరాధిపులు ♦ సంగతినెదురుగా జనికొగిలించి
ప్రకటించియందంద పరిణామమరసి ♦ యొకచోటనందఱు నోలిగూర్చుండి
పోయినకార్యంబుపొలుపొందనడుగ ♦ నాయున్నతోన్నతుం డందఱంజూచి
కపులారయేకుమీ కరుణమైజేసి ♦ యుపమి పనర్చుదైన యవధిలంఘించి
యగణితవైభవం బగులంకజొచ్చి ♦ తగిలిశోధించి సీతాదేవిగాంచి
యినకులాధిపు డానతిచ్చినత్రోవ ♦ జనకనందనతోడ సకలంబుఁజెప్పి
యింతికిముద్రిక నిరవందనిచ్చి ♦ యింతశిరోమణి యిదెపుచ్చుకొనుచు
వచ్చితినేనన్న వనచరాధిపులు ♦ నిచ్చలోహర్షించి యింపుసొంది
హనుమంతునంబఱపన్నిచందములఁ ♦ గొనియాడికొనియాడి కోర్కులదేలి
యున్నచోనంగదుఁడురుపరాక్రముడు ♦ క్రన్ననునార్షకలితుఁడై పలికె
జనకజమనమింక సాధించితోడు ♦ కొవిపోయిరఘురాము గూర్చుటలెస్స
యటుగాననిప్పుడీయంబుధిదాటి ♦ పటుపరాక్రముఁడైన సఖ్రీకంధరుడు

సుతులతోహితులతో జట్టాలతోడ ♦ నతిరయ బునజంపి యవనిజగొనుచు
వత్తము లెండను వాలిసూనునకు ♦ నత్తఁబుఖేశు డనియెఁ బించి
నునలసుగ్రీవుండు మైథిలివెదుక ♦ బనిచినపగు లెల్ల బావనివలన
వనభూత్మనఫలంబు లయ్యెనీమోద ♦ నినకులాధిపునితో నీవార్తజెప్పి
బోవుటత ఁనన్న బుద్ధినొండొరులు ♦ భావించిదాని కెర్పడపమ్మతించి
వనచరుల్నాడెల్ల వనధితీరమున ♦ ననిలనూరుడుదాము నర్థితోనుండి
బహుమూలఫలములబరితృప్తి యొంది ♦ మహితసత్వాదికుల్మఱునాడుకదలి
థరణిపై మేరుమందరములకంటె ♦ బరపైన దర్దరపర్వతంబునకు
జినుదెంచియగ్గిరి సానుదేశముల ♦ వనమూఫలములు వడినాస్వదించి
యాయద్రిపతిమోద నారాత్రినిలచి ♦ యాయతభుజబలులంతవేగుటయు

—:* అంగదాదులు మధువసంబునకు వచ్చుట :*—

మనమి కసుగ్రీవు మధువనంబునకు ♦ నెనసినకడకతో నేగియందఱము
తనివోవదేనియల్దార్వికయున్న ♦ మనదప్పిపోదని మదివిచారించి
యినకులాధిపుపను లెల్లసాధించి ♦ చనియెదమటుగానజలజాప్తసుతుడు
మనమీదగోపించి మర్దింపవెఱచు ♦ ననిపల్కుముజేసియందఱుగూడి
హనుమస్తుతంగదునప్పుడర్థించి ♦ యనకూలముగవారియనుమతివడసి
యాతతబలులుమధ్యాహ్నంబుకొలది ♦ నేలె చిమధువనంబేపుమైజొచ్చి
దిక్కులవెదచల్లు తేనెతావులకు ♦ గ్రుక్కిళ్ళిమ్ముచునిసియాడుచును
గొనచెవుల్నిక్కించి కొక్కరింపుచును ♦

గినిసియొండొరుల దర్కింపుచువేడ్క—

నెనయంగదమతమకిష్టంబులైన ♦ వనభూములకువారి వనచరాధిపులు
ధీనిధుల్మతి పువ్వుతేనియల్జుంటి ♦ తేనియలును బుట్టతేనెలునైన
పలుతేనెలొగ్గిద్రావిఫలములునమలికలయబువ్వులారిచికాయలుడుల్చి
తలిరుకొమ్మలుద్రుంచి తరుకోటివంచి ♦

మలయుచుగొమ్మకొమ్మకు సూటిదాటి

యెససిపూదీగెల నుయ్యెలలూగి ♦ కొలకుల్గీసించి గూడివర్తింప
నాలోనతధముఖుడనగనావనము ♦ పాలింపుచుండెడిప్లవగుడొక్కరుడు
అనయానకోపుడై యందఱిగిసిసి ♦ వెసదమ్ముభర్జించి వెడలిపొమ్మనుచు
వనపాలకులచేత వరుసగ్రోయింప వనచరుల్వెసబాతి వారివారించి
వడినంగదుండును వాయునందనుడు ♦ తడయకదదిముఖు ధరణిపైలీ
గెడపిపెట్టుక మోము క్రిందుగానీడ్చి ♦

పొడిచిత్రోచుటయును బొలుపూదివాఁడు

కోపించి మొఱ పెట్టుకొనుచు నుబోయి ♦ యాపద్మహితసునునడుగులకొయి
దేవదానవులకు దృష్టింపరాని ♦ దేవసీవన మెల్ల దేజంబు మెఱసి
పెనగొనివనచరులెక్కండ్రతోడ ♦ జనుదెంచియసమానసత్వాలకూడి
యామరుత్తనయుండు నావాలిసుతుడు ♦ సీమథువనమందలోనికి నేగుదెంచి
తగిలిమ్రాకులుపాకి తరుశాఖలలమి ♦ తిగిచిపండులుతిని తేనియల్గ్రోలి
యిదిరాజవనమని యిచ్చభీతిలక ♦ కుదియకయంత గైకొనకున్నజూచి
యెడపకజకించియేనుమీయానం ♦ బొడిచిత్రోచుటయును బొడిచిరినన్ను
ననివాడుమొఱయిడ నలిగిసుగ్రీవు ♦ డెనసిమర్దింప నూహించినజూచి
యంతనావృత్తాంత మంతయునెఱిగి ♦ సంతతజయశాలి సామిత్రిపలికె
దొలగక యంగదాదులుమహాకపులు ♦ నెలకొనిసుగ్రీవ నీయాకవనము
తలకకింతయులేక తమయంతజొచ్చి ♦ నలితేనెద్రావుచున్నా రోని వినుము
ఆతతబలసత్వ లగువారిచేత ♦ సీతాదిపతిపను ల్సిద్ధింపనోపు
గాకున్నయాజ్ఞ గడవనోపుదురె ♦ గైకొనిపిలిపింపు కడఁకతోవారి
ననిబుద్ధిసెప్పిన నర్కనందనుడు ♦ తనబుద్ధిగైకొని దదిముఖుజూచి
శ్రీరాము కార్యంబు చేసిరిగాన ♦ వారుచేసినసేత వారికిజెల్లె
నూరకయాశోక ముడిగినీవింక ♦ వారిఁబ్రెమ్మన వాఁడంతనరిగి
హనుమంతునంగదుగాజాంబవంతుఁ ♦ డనిమ్రొక్కినాతప్పగాచిమన్నించి
వనచరోత్తములార వడినేగుఁడింక ♦ వనములోపలనుండ వలవదుమీరు
మిమ్మ్రింబ్రెమ్మని మిహిరనందనుఁడు ♦ నిమ్మలనాజ్ఞ తిచ్చిపుత్రుఁజె
వనువార్తఁజెప్పిన నందఱునుబ్బి ♦ యినసూనునాజ్ఞకై యెదగొన్నవాలి
తనయునినూరార్చి తడయకపేర్మి ♦ వనచరాధీశులు వనభూమివెడలి
యుప్పొంగుకడకలనుప్పరంబెగసి ♦ యప్పుడు మేఘుంబులట్లమోయుచును
వారకచనుదెంచు వారిచిహ్నములు ♦ దూరంబులందుసంతోషించిచూచి
యినజుండుకపిసేన నెదురుగాఁబంచి ♦ యనురక్తిరప్పింప నర్థితోవచ్చి
జగదీశుఁడగురామ చంద్రునంఘ్రులకు ♦ నగచరుల్దండ ప్రణామముల్చేసి
తదనంతరంబున దగలక్ష్మణునకు ♦ బిదపనర్కజునకు ప్రీతితోమ్రొక్కి

—:* హనుమంతుఁడు సీతనుచూచిన తెఱం గెఱింగించుట *:—

యందఱుగొనివచ్చి హనుమంతునపుడు ♦ ముందఱనిడికొనిముదముదీపింప
శ్రీరామచంద్రుని సింహాసనంబు ♦ చేరువనోలి యాసీనుఁడై యుండ
వలనొప్పదమపోయి వచ్చిన తెఱఁగు ♦ దలగొనివినగోరు ధరణీశుతలపు
హనుమంతుఁడెంతయునాత్మలోనెఱిగి ♦ ఘనమైనభక్తితోగరములొగిచి
కమలాప్తకులనాథ కంటిపై దేహి ♦ ప్రమదాశిరోమణీ బరమకల్యాణి

ధరణీశమీయాజ్ఞ తలమోచికొనుచు ♦ నరుదైనదేశంబు లన్నియువెదకి
చిరభక్తిసంపాతిచేఁ ద్రోవయెరిఁగి ♦ యరిగిసముద్రమే నవలీలదాఁటి
యొనరదక్షిణదేశమున మహామహిమఁ ♦ బనరుత్రికూటాద్రి దద్దయునొప్పి
దానవకులపాలితంబైనలక ♦ యేనొక్కరుఁడచొచ్చి యెల్లచోవెదకి
ధరణిజఁగానక తద్దయువగచి ♦ యరిగిరావణుని యుద్యానంబుగాంచి
పరికించిరాక్షసభామలుదన్ను ♦ తిరిగిచుట్టుచునుండ దేవమీదేవి
యుపవాసములడస్సియొకమానిక్రింద ♦ విపులదుఃఖంబుల వెల్లిలోమునిగి
దెక్కటఁజెయ్యూది చిత్తంబుచూపు ♦ నెక్కొన్నవగలతో నీయందెచేర్చి
దనుజుండుచనుదెంచితనఁదెచ్చుతెఱఁగు ♦ తనదిక్కులేమికిఁదలపోసిచూచి
యుడుగనికన్నీరు లున్నంతప్రొద్దు ♦ బడియునిట్టూర్పులు వడిఁబుచ్చిపుచ్చి
మాసి చీరతో నరిమైఁధూళి ♦ ధూసరితాంగియై తూలికైవాలి [చి
తలయూచితలయూచితిఁ గొన్నవగలఁ ♦ బలుమాఱుపేరుచుఁబలవిఁపజూ
మీనాక్షిచిహ్నములీ క్రియనాతోడ ♦ నానతిచ్చినత్రోవ లన్నియుఁజూచి
క్రమమునమరిసీతగా నిశ్చయించి ♦ కనులాక్షిఁబిపదగ్గఱఁబోయిమ్రొక్కి
తామరసాక్షితోఁ దగుమాటలాడి ♦ లేమకుమీయంగుళీయకమిచ్చి
మగుడశిరోమణిమతిఁబుచ్చుకొనుచు ♦ మగుడయారామమంతయుఁబోకి
కమలాకరంబులఁ గలఁచినిద్దలఁచి ♦ కమలాప్తసుతునాజ్ఞఁగడుమదినెంచి
కరిబృందమునఁబట్టి కలఁచుసింహంబు ♦ తరివనపాలక తతిరూపుమాపి
తరమిడితమతండ్రిశిలఁపుదీపింప ♦ నరుదెంచినట్టి యాయక్షద్రుంచి
చెలఁగిరాక్షసవీర సేనలఁజంపి ♦ యలయింద్రజిత్తుతో నచటఁబోరాడి
రావణిచేఁజిక్కి రాక్షేశ్వరుని ♦ కావరమణఁచంగఁ గడఁగినేవాని
వరమందిరమఁజేరి వలయవాక్యములఁ ♦ బరువడినేఁదెల్ప వాడునగ్గనలి
వాలమున్నిదగిల్చి వడినేగుమనిన ♦ గాలిచిలంకను గడువడిఁగదలి
యగణితంబైనట్టి యంబుధిదాఁటి ♦ మగుడనిగాంచఁగ మదిఁదలపోసి
వచ్చితినేనని వసుధాధిపతికి ♦ నచ్చుగానతివియోగాగ్నికీలలకు
మచ్చిదియననొప్పు మాణిక్యమిచ్చి ♦ నిచ్చినవారత్న మీర్వడఁజూచి [యి
యనురాగమునదానినల్లనఁబుచ్చు ♦ కొనిడెందమునఁజేర్చుకొనిమార్చుబో
లొంకకొంతప్రొద్దునకొయ్యనఁదెలిసి ♦ ప్రకటధైర్యంబునఁబ్రాణములిలిపి
నృపతికాపాలకుల నేత్రుఁడై చూచి ♦ కపినాథునకునిలఁగరమర్థిఁబలికె
భానుజనాప్తాన పదమైనయట్టి ♦ మానినీమణిశిరోమణిఁ జూచినపుడె
నామదిగరఁగుచున్నది లక్ష్మణోలె ♦ నీమణిమామమ కిచ్చెనింద్రుండు
యీగనంత్వపుడై యఖిలంబు నెఱుఁగ ♦ నాగుణనిధి జనకావనీవిభుఁడు

నట్టియూమణిసీత యూదలవేడ్క◌ ♦ గట్టిపెడియొరర్చే గరమర్థినాకు
ననున్నులతలమిన్న మైనయాసీత♦ నెన్నడు నెడ◌ గాయ దీయుణినేడు
నాతినిననున్నమన్ననఁగూర్పవచ్చు♦దూతిక యుసిరు ల్దులకింపవచ్చె
ననియనియు ద దయుళ్క◌నఁజేర్చి హనుమం తుమతియునునటఁజూచిపలికె
బరమపుణ్యాత్మక పవనజనీవు♦మరలియే తెంచుచో మగువయేమనియెఁ
జెప్పుమేర్పడనన్న శ్రీరామఁజూచి ♦

చెప్పంగఁదొణఁగె నంచిత సత్త్వధనుఁడు
ఎడపనినగలతో నేనొకభంగిఁ♦గడపితిఁబదినెల ల్కాకుత్స్థఁబాసి
చలమూడిరెండుమాసములకుఁబిదపఁ♦బెలుకురననున్న జంపెదనన్నవాఁడు
రావణుఁడటుగాన రామభూపతికి ♦ నేవిధంబునఁ బ్రాణ మిటమీవనిల్వ
దనివిన్నపముసేయు మనఘునాతఁడ్రి♦తనుసత్యధనుఁడని తగనిచ్చెనన్ను
విలసిల్లుకల్యాణ వేగిప్పైనుండి♦వలనొప్పనగ్ని దేవతసాక్షిగాఁగఁ
గరమర్థివన్నెల్ల కాలఁబవిసువ ♦ కరసిరఁజీఁదవనని తెచ్చినన్ను
నరయకుపేక్షించి యనదగాఁజేసి♦పరికిపఁడని విన్నపముసేయుమనియెఁ
దక్క◌నఁజనుదెంచి తనధర్మపత్ని♦నొక్క◌డెత్తుకపోన నూరకయునికి
మహిలోన విరధర్ముకాదుగాన♦విహితమి తయు విన్నవించితిగాని
వలనొప్పనామనోవాక్కాయకర్మ♦ములుపూనితనయండెపొందివర్తించు
నెనయంగనాయొడ లెనుండెనేని♦యనివిన్నపముసేయుమనియెమీదేవి
తనుచిత్రకూటాద్రి దగనొక్క కాకి♦చెనకుటయును మనశ్శిలచేతమీరు
లీలతోమకరిక ల్లిళియించుటయును♦ శలించిగుఱుతుగా జెప్పిననియును

సీతిడప్పినలోక నియతులుదప్ప ♦ సీతియేతోడవగు నిఖలనృపులకు
ననివిన్నపముసేయుమనియెనా దేవి♦యినవంశతోడజెప్పి యిప్పుడేదండు
అనువొందవెడలింపు మనివిన్నవించి♦ననిలక్ష్మణులితోడ నగ్నిజుతోడ
జనకజపలుకులు సకల బుజెప్ప ♦

ఘనశోకమానుమా నె ఘనుఁడురాముండు
చెప్పినఁ◌పిపీర సింహం◌బులెల్ల♦నప్పుడుదమలోన హర్షించిరంత
గరమొప్పసుందరకాండంబునతుల♦ధరబర్వితోకసుందరమయ్యెగృతుల
ననియాంధ్రభాషాధీశవిభుడు♦ వినుతకావ్యాగమనిమలమానసుడు
పాలితాచారుడపారధీశరధి ♦ భూలోకనిధిగోన బుద్ధభూవిభుడు
తమతఁడ్రిష్టలభరణీశుపేర♦గమనీయగుణధైర్య కనకాద్రిపేర
బనిబూనియరిగండ భైరవుపేర♦ఘనుపేరమీసర గండనిపేర
నాచంద్రతారార్క మైయొప్పమిగిలి♦ భూచక్రమననతిపూజ్యమైవెలయు

నసమానలలితశబ్దార్థసంగతుల♦రసికమైచెలువొందు రామాయణంబు
పరగనలంకార భావనల్నిండ♦గరమర్థి సుందరకాండంబుసెప్పె
నారూఢినార్షేయ మైయాదికావ్య♦మైరసికానంద మైయెల్లనాడు
నివ్వసుమతినొప్పు నిపుణ్యచరిత♦మెవ్వరుచదివిన నెవ్వరువినిన
సామాదిబహువేదచయధామరామ♦నామచింతామణినవ్యభోగములు [లు
పరహితాచారముల్ ప్రభువిచారములు పరిపూర్ణశక్తులు ప్రకటరాజ్యము
నిర్మలకీర్తులు నిత్యసౌఖ్యములు ♦ ధర్మైకనిష్ఠలు దానాభిరతులు
నాయురారోగ్యంబులైశ్వర్యములును♦పాయనిశుభములుపాపక్షయంబు
వరపుత్రలబ్ధియు వైరినాశనము♦సరినొప్పుధనధాన్యచయసమృద్ధియును
ఏవిఘ్నములులేక యిండ్లలోనధిక♦లావణ్యవతులైన లలనలపొందు
గొడుకులతోనెప్డు గూడియుండుటయు♦నెడగాగనాపదలెల్ల బాయుటయు
సమ్మదంబునబంధుజనులగూడుటయు♦నిమ్ములకామ్యంబు లెడపకన్డుటయు
సతతంబుదేవతాసంతర్పణంబు♦పిత్రాదిగణతృప్తియు బెంపారుచుండు
వాసినవారికి వరశుభోన్నతులు♦భాసవభోగాది వాసముగలుగు
నెందాకకులగిరు నెందాకదారి♦లెందాకరవిచంద్రు లెందాకదిశలు
నెందాకవేదంబు లెందాకధరణి♦యెందాకభువనంబు లేపుదీపించు
నందాకసీకథ యతిరాగద♦సందోహదోహళా చారమైపరగు

సుందరకాండము–సంపూర్ణము

శ్రీరస్తు

శ్రీ రంగనాథ రామాయణము

యుద్ధకాండ ప్రారంభము

—: * :—

శ్రీరామచంద్రుడాశ్రితహితోదయుఁడు♦వారిజబాంధన వంశవర్ధనుఁడు
ప్రియములయందెల్లఁ బ్రియమైనయట్టి ♦
ప్రియవాక్య మంజనా ప్రియసుతు చేత
బ్రియమునవినఁగోరిప్రియసీతయునికి♦ప్రియముపెట్టింపఁగ బ్రీతితోననియె
హనుమంతుచేసిన యంతకార్యంబు ♦ చనునెసేయంగ నిర్జరులకున్నైన

నరిదిసత్వమునసీహనుమంతుఁడొండె♦కరువడియొండెనగ్గరుఁడుండునొండె
వనధిదాఁటఁగఁజాలు వారలుగాక♦మనమునఁదలపోయమఱియెన్నఁడోపు
దేవగంధర్వ దైతేయకిన్నరులు♦ భావించిచొరరాదు పగలునురేయు
రాక్షసానీకపి రాజసహాయ♦ రక్షితమాలంక రమణమైఁబొచ్చి
ప్రాణంబుతోడనే బ్రబలికిక్రమ్మఱిను♦ఏణాంకధరుఁడైన నెట్లురానోపుఁ
గడు మొండిమునబుద్ధకార్యంబుపడికి♦వడిఁజేయునెవ్వఁడువాఁడుత్తముండు
వలినపతికార్యమెడరైనయెడను♦వాలూరనటుసేయువాఁడుమధ్యముడు
పలుమాఱుమాల్లుచుఁ బతిపంపుపనికి♦

దొలఁగబాఱెడువాఁడు దుస్సేవకుండు
ఈమువ్వురందును నెక్కువయైన♦ యీమేటివాఁడునై యఱయింతలేక
యనురా।మునఁబెద్దయైనకార్యంబు♦ననుపమంబుగజేసెననిలనందనుఁడు
కావునఁబత్యుపకార మీతనికి♦ నేవిధంబునఁజేయ నేనేర్చువాఁడ
నాలింగనంబెనా యర్థమంచతని♦ నాలింగనముసేసె నప్పుడవ్విభుఁడు
ఈథంగిమెచ్చిన నినసూతివినఁగ♦నాథవ్యుఁడనయె నాయాంజనేయునకు
ననిలతనూజనీ వంబుధిదాఁటి♦జనకజఁగనిరాఁగ సంతోషమొదవె
నిటనాకుఁబొడమిన యీముదంబెల్ల♦నిటమీఁదమరితుది యెట్టిదోకాని
యదియెట్టిదంచేని యగ్గలంబైన♦ యుదధిలంఘింపంగ నోపెడివెఱవు
కపిసేనకెబ్బంగిఁ గలుగునోయనుచుఁ♦గపినాథనామది గలఁగంగఁజొచ్చె
ననిపల్కియటమీఁదనాస్యంబువంచి♦మనుజేశుఁడేమియుమరిపల్కకున్న
శ్రీరామదేవుని చిత్తంబుకలఁక♦ యూరవిజుఁడుమాన్తుననివిచారించి
యిదియేమిదేవ నీవితరులభంగి♦మదిలోనశోకంబు మానవయ్యెదవు
దాఁటరాదనేల దాఁటెదనబ్ధి♦దాఁటిసువేలయు దాఁటియాలంక
సాధించిరావణుఁ జంపిలోకముల♦ బాధమాన్పెదవు భూపాలకచూడ
మూర్వీశకపులెల్ల నుద్యోగయుతులు♦దోర్విజయాఢ్యులు దుర్జయక్రములు
వీరుంతరాఘవో ర్వీనాథనీకు♦ వారకయిబ్బంగి వగవనేమిటికి
నుద్యోగివగుము సముద్యోగికెందు♦సద్యఃఫలంబులు సకలకార్యములు
ఉత్సాహియగువాని కులుకుదురహితు♦లుత్సాహరహితునకులు కరుగాని
యనియతఁడిబ్బఁగినాడువాక్యములు♦వినిహనుమంతుతోవిభుఁడర్థిబలికె
వేఁడినఁగాదేని వెడలునాయంప♦ వాడిమినైననువార్ధినింకింతు
బంధింతుఁగాదేని పవనతనూజ♦ కంధిదాఁటుటకొంత గగనంబునాకు
నదియెతపనివిను మనిలతనూజ♦పదిశిరంబులవాని పట్టణంబునకు
నెన్నికోటులబల మెంతవీక్షింప♦ నన్నిటగవనులు నవియెవ్విధములు

కావలియుండు రాక్షసులెందఱుండు♦భావింపదగ్గ హా పంక్తులేలెఱుఁగు
చూచివచ్చితిగాన చూచిన తెఱఁగు♦నీచేతవినియెద నిక్కంబుచెప్పు

—:* హనుమంతుఁడు లంకాప్రభావము దెలుపుట *:—

మనిన నంజలిమోడ్చి యాంజ నేయుండు♦
వినుమోక్తు లెసఁగ నవ్విభున కిట్లనియె
ఉడుగనిమదధార లొలుకుచునుండ♦కడుగ్రొవ్విపర్వతాకారంబు లగుచు
రౌద్రంబుమోముల రంజిల్లుచుండు♦భద్రదంతావళీప్రతతులగ్గలము
పెకాయుధంబు ల బెరికిచూడ్కిఁగక♦నక్కజంబై ఘోరమైకనుపట్టు
గొడుగులబడగలగొమరారుచుండు♦నడియాలమైనచెక్కంబులుగ్గాల
భానుబింబప్రభా పటల బుకరణి♦మానైనమణిదీప్తి మహిమ దెలుంగు
రథములెక్కుడు దశరథరాజతనయ♦రథికసారథిమనోరథములై యుండు
ఘనవీరరసవారికరడులోయనగ♦దనరారియె తయూపఱుచువన్నియలు
మెఱసినచూడ్కులమిఱుమిట్లుగొనగ♦వఱలిన హేషారవంబులు చెలగ
హరిఘోటకంబుల నైనవేగమున♦హరియింపనోపిన హరిశక్తిగలిగి
హరులెంతయును మనోహరములై యుండు

హరిహరాదులు మెచ్చునట్టి యగ్గలము
పిడుగులతోడ్రబబ్బినవల్ల మొగులు♦నడరిదానవరూపమయ్యెనోయనగ
నేర్చిరౌద్రంబుతో నెనసియంగంబు♦గూర్చినవల్లని కొండలోయనగ
గాదేని హరుడు ద్రుమిగిన నాటిగరళ♦
మీదైత్యకోటియై యెసగెనో యనగ
ప్రళయకాలమునాటి పావకధూమ♦మలవడరాక్షసు లై రొకోయనగ
గలిగినయట్టి రాక్షసులికుసంఖ్య ♦ గలుగదు దేవ రాఘవధరాధీశ
దట్టమైయట్టళ్ళ దనరిచూపట్టు♦నిట్టికకోటయు నిరవైనతాతి [గంచు
కోటయుబొడవున గొఱరొందునినుప♦కోటయునటయుక్క కోటయు
కోటయుమరివెండి కోటయుబసిడి♦కోటయుననునేసు కోటలొప్పారు
గాలునివఱంబు కరణిబొల్పెక్కి♦ మీనైగతలుపులు మఱుసియెంతయును
అకోటలన్నిటి యందునుజాడ♦మిక్కిలిదీప్తుల మిక్కుటంబగుచు
నఖలరత్నముల మేలైనవాకిళ్ళ ♦ నఖలావసీనాథ యరయనాల్గేసి
వరమాత్రవిధుల దివ్యంబులైనట్టి♦శరచాపచయముల సంఖ్యలైయుండు
నాకోటచుట్టును నఖలలోకేశ♦భీకరమకర సృంభతములై పరగు
నాలుగ్గడ్తలు నాల్గుదిక్కులను ♦ జాలంగబాకాళ సమితినొప్పారు
దేవయానాలుగు తెరువులయందు♦గావలియుండు రాక్షసకోట్లుదఱుచు

అమితశిలా బాణ యంత్రజాలములఁ ♦ దమతమయంతనే దాయలఁబంపు
ధాత్రీశయింటింటఁ దప్పకయగ్ని ♦ హోత్రములున్నవి యోంకారమెసఁగ
ననవుసునినియతఁ డధిచోద్యమంది ♦ మనమునఁజింతింప మారుతియనియె
సత్యంబు ధర్మంబు శౌచంబు దయయు ♦
సత్యంత శూన్య బ యసురులకుందు
ననిపల్కుటయు సాధ్యమానినిలఁక ♦ కనపతిముదమందఁ బతురుడై పలికె
నవియెల్లనిట్టిట్టి వనియెన్న నేల ♦ యవనీతలేశ మహావైభవమున
వారకసేనతో వాహ్యాళివెడల ♦ నారావణుండు నిత్యముతోడుచూచు
వాలినమదమునవడిఁగయ్యమునకు ♦ గాలాద్రివ్వుచునుండుగనులా ప్తవంశ
యగ్గలిక యులావు నడరవైరులకు ♦ లగ్గఁబట్టఁగరాదు లంకభూనాథ
జలవనకృత్రిమ స్థలశైలదుర్గ ♦ ములునాల్గునుండు సముద్రంబులోన
నవియెల్లకాల బు నైననుగాల ♦ కదియఁబోవఁగరేవు కానంగరాదు
మృత్యుజిహ్వాయఁబోలె మెఱుఁగులతోడి ♦
యత్యుగ్ర శూలంబు లనిశంబుఁబట్టి
కడునుగరాక్షసు లాకచియుండుగురు ♦ పడమటివాకిటఁ బదివేలసంఖ్య
లక్షౌహేతులా లంకాపురంబు ♦ దక్షిణద్వార ముద్ధతిఁగాతురెపుడు
నటఁదూర్చువాకిట నమరారియుండుఁ ♦ బటుతరచతురంగ బలసమేతముగ
నగణితశస్త్ర సహాయులైయుండుఁ ♦ దగనొక్కలక్ష యుత్తగపువాకిటను
చాలరాక్షసులు లక్షయునిర్వదేను ♦ వేలుతత్పురమధ్య వీథినుండుమురు
అలంకమీఁపఁ నరక్కుకుశేశ ♦ యేలీలఁజొచ్చితి నింతఁగైకొనక
వడిఁజొచ్చియట్లుల్లు వడిఁగూలదన్ని ♦ యడరికోటలబాకి యగడితిలూడ్చి
యచ్చెరువుగలంక యంతయుఁగాల్చి ♦ వచ్చిశ్రీమాపాద వనజముల్గంటి
నడరియక్కడికార్య మంతయునింటిఁ ♦ దడయఁటికియబ్ధి దాఁటుటమింక
దాఁటినయప్పుడే దశకంఠులంక ♦ మీటివైచెదరు వేల్మిడిలోనఁ గపులు
అనవుసురఘురాముఁ డర్కజుఁజూచి ♦ యినసుతయాలస్య మేటికినింక
వెడలింపుకపిసేనవిజయలగ్నమునఁ ♦ గడులెస్సమధ్యాహ్న కాలంబుమనకు
నాయస్త్రమునుదక్క నరభోజననకు ♦ నేయుపాయముగలదెందుదాగెడిని
అనిసీలుదెసజూచి యర్కపుత్రుఁడు ♦ వినుమనబుద్ధిగా వివరించెనపుడు
కడునింపుదనమును కడునిర్మలంబు ♦ కడుతీపునీరును గలుగంగజూచి
పరిపక్వఫలముల భరితంబులైన ♦ తరువులునజ్జాడ తఱుచయ్యెనేని
నడుపుమముంగలి నడుచొరనీక ♦ వడిబరికింపు మొప్పనిలాతివారి
ననినరామునిని నానతియెల్ల ♦ వినినీలుడట్ల కావించెశీఘ్రమున

—*: సుగ్రీవుడు కపిసేనల వెడలించుట :*—

వప్పుడుసుగ్రీవు డఖిలవానరులఁదప్పకుండగబిల్చి దండెత్తబనిచె
బనిచినదమతమ పటురథసముఁ♦ఘనగుహలందుండి కపిసేనవెడలె
భూరిపదాఘాతముల దల్లడిల్లి♦ఘోరరావంబుల గుహలుఘూర్ణిల్ల
వీరగర్జనములు వీరహాసములు♦వీరనాదంబులు వెసనింగిమిట్ట
బెల్లునగోపించి పెడకొబ్బలిడుచు♦ద్రుళ్లుచుబటు శక్తితోదాటుహారు
కొందఱుపండిన కజములుమూపు♦లందిడినమలుచు నరిగెడివారు
రావణుతోగూడ రాక్షసప్రతతి♦నేవిధంబునన్నైన నేమెచంపుదుము
రామభూపాలకరణమునననుచు♦రామునిముందఱ రాగిల్లువారు
కెరలిపైకురుకుచు గేకవై చుచున♦వెరవారదోకల విసరియాడుచును
జెచ్చెలిపర్వత శిఖరంబులెక్కి♦ఇచ్చగొండలుబొబ్బ లిడువారునడచు
వప్పుకపివీరు లండలుచెలగి♦యప్పర మేశ్వరు డానందమొంద
నారవంబునభ్రమోసె నాకాశవీథి♦నారవంబునభూమి యటునిటుపడియె
నారవంబునబెల్చు నద్రులువణకె♦నారవంబునమ్రొగ్గె నాదిగ్గజములు
నారవంబునభార మయ్యె శేషునకు♦నారవంబునకూర్మ మణచెశిరంబు
ఇటుసేననడవంగ నెగసినధూళి♦పటలంబు విన్నంది బహువర్ణములను
ఆరవంబునభారమై యిలనెసగు♦తోరంపునిశ్వాస ధూమంబులనగ
వప్పుడుమింగలి మైపీలుతోడ♦నొప్పుసైన్యంబు లత్యుగ్రతుండముగ
నిరుదిక్కులందును నేపారినడచు♦తరుచరబలము లుద్ధతపక్షములుగ
స్ఫురణమొప్పగమధ్యమున వచ్చువారు♦ధరణీశ లేకుము తనయాత్మగాగ
కడగసొంపారి చక్కగవెక్కగాచి♦వడివచ్చుసైన్యంబు వాలంబుగాగ
నురగపాశంబుల నొందంగనున్న♦శరణీవంశజు నవస్థలుతోలగింప
గరుడుండుభూస్థలి గ్రక్కొనినడచు♦కరణినొప్పారె మర్కటమహాసేన
సర్వజంఘుండు కేసరిదధిముఖుఁ♦పరువడిసండిడి బాయవేయగను
విదళితమైశ్రీరాము వెల్లువనడువ♦పరమసంతోష సంభరితాత్ములగుచు
గవయుండుతారుండుగంధమాదనుడు పవమానసూనుడుపనసుడంగదుడు
శరభుండునలుడునుజాంబవంతుండు♦హరుడును మైందుండు నాదిగాగల్లు
వనచరపతులెల్లవడినేగుదేర♦జనుదెంచిరఘుపతి సహ్యపర్వతము
గనియందువిడిసె లక్ష్మణసమేతముగ♦ఘనతతోనపుడునగ్గ మొగానందు
బెంపారుననముల బెన్దటాకమునఁ♦నింపారుసీడల నిరవైనయెడల
విడుదులుగ్రక్కొని వెలయునబ్బలము♦విడిసెసుగ్రీవుడు విడియంగబనుప
మఱునాడునెప్పటిమాడ్కిలక్ష్మణుడు♦దొరలుమహీపతి త్రోచిమేగగను

సుకువీరరసమున నుప్పొంగిపొంగి ♦ ధరితస్వనంబున బరపొందియొందీ
తమకాంతికరడుల దనరారియూరి ♦ భుజమైత్రమోతనాకసమందియుండి
మునుకొనివనశైలములకొప్పియొప్పి ♦ మనువంశచంద్రుచేమనుబ్బియుబ్బి
యాపముద్రముపెంపు నడగింపనడచె ♦ భాసురబాహుకపిబలసముద్రంబు
దైర్యాధ్యులామహీధవులభ్రమధ్య ♦ సూర్యచంద్రులమాడ్కిశోభిల్లిరంత
నదులలోజొచ్చివానరసేననడువ ♦ నెదురుదొట్టుచునుబ్బి యెసగియానీరు
సహ్యాద్రిమలయాదిసంధులనడుమ ♦ సహ్యమైకపిబల సమితితోబొడము
చిఱుగాలిచే దరుశిఖరాగ్రసమితి ♦ నొఱపైనకొమ్మలొండొంటితోరాసి
యగచరావళిమోద నలరులురాల్చె ♦ దగనట్టిదే కాదె తలపోసిచూడ
వనలక్ష్మిశ్రీరామ వల్లభుజూచి ♦ యెనయబుప్పొంజలు లీకేలమాను
నప్పుడుకపిపీరు లయ్యయియెడల ♦ నొప్పెనుకొలంకుల నురవడిజొచ్చి
యానిర్మలపుసీరు లారంగ్రోలి ♦ యానందమునుబొంది యందందగదిసి
కమనీయమృదుకరకమలయుగ్మముల గమలములుద్రెన్నుకనులజగట్టిచు
కమలాకరంబులగమలాప్తుఁడు ♦ కమలారియునుబోలి కమలములొనొం
గ్రమమొప్పగా దశకంధరువదన ♦ కమలంబులని తెల్పు కరణిజెలంగి
దొగలువెట్టితుమ్మారిపతుల ♦ తొగలుజానకియింక దొలగంగవచ్చు
తొగలారయికమోద దొగయెట్టిదనుచు ♦

దొగలెల్లజిదిమివైతురు పెచ్చుపెరిగి
రుబిదులైయసురులప్రేవులుపెరుక ♦ కరణిబెకుదురుభుజమృగశములు
ఱటువిసోదింపుచు నెల్లవానరులు ♦ తటములమీది కుద్ధతశక్తిఁదాటి
గిరులెక్కిపణముల గ్రిక్కిరియుంగ ♦ బెరలతేనియలాని ప్రేలరింపుచును
గదునుత్సహించి యుత్కటబలాదిపులు ♦ నడిచిరివానర నాయకోత్తములు

—:* శ్రీరాములు మహేంద్రాద్రి జేరుట :*—

ఇనవంశపుమహేంద్రాద్రియెక్క ♦ యనతిదూరంబునవఁబడినియెడ
కరమకరంబులు కరిసమూహములు ♦ తరగలుగట్టిపు దళములుపెల్లు
కమఠకర్కటములు భుజరథావళులు ♦ సమరజలార్ణవ సమితిభటాళి
పొలుపారఫణిఫణాబులు కేతనములు ♦ లలిజొరమీనవాలములడిదములు
చలదురుమీనాళిచామరప్రతతి ♦ పొలుపొందుమరువునొప్పగచత్రసమితి
పెనుపైనఘోషంబు భేరీరవంబు ♦ వినుతింపగానీరు వీరరసంబు
గానున్నజేరిన కడిదిరావణుని ♦ నేనేలచండని త్తునన్నాడిక్క
దనరిన క్రూరసత్త్వస్థితిబేర్చి ♦ తనకెమ్మురై మహోద్ధతినున్నదాని
గనిపెద్దవెఱగంది గాంభీర్యధనుడు ♦ వనదితీరముజేరి వచ్చిరాఘవుడు

ప్రకటంబుగాసర్వబలముగూడుటకు♦నొకమంచిచంద్రకాంతోపలస్థలిని
జలధితీరంబున జరియించుచున్న ♦ బలితంపు రావణ పాశీనవరుని
నమపమంబగుతన యంపగాలమున♦గొనితివుచుటకునై కూర్చున్నపగిది
నాసీనుడై యున్న యర్కకులేశు ♦ డానన్నుడై యున్న యర్కజుబలికె
వచ్చితివిన్నుహి వారిధిజేర ♦ నెచ్చొప్పుఘటియింత మిదిదాటమనకు
నాయుపాయమునతీ యాత్మచింతింత ♦ మీయగచరకోటి నాదుబోసిక
యింపై నయెఁవిడియింపంగబనువు♦సొంపారగాదోడుచూడంగవ యు
నవిరాళువేశ్వరుఁ డర్కజుబలుక♦నినసుతుండుసీలు నిటుసేయబనిచె
సీలుండునప్పుడు నిరతంబుగాగ ♦ వాలినసేనల వడివిడియించె
వనచరారవము నావలననుగలిగి ♦ వనచరారవము సీవలననుఁగలిగి
యునికినహితు నేయోసముద్రుండ ♦ యనియప్పుడావార్తి నదరించుమాడ్కి
విడియువానర సేనవెడలెడుమోఁత ♦ నడచుచెల్లెనయాయంబుధిమోత
నటరెండువేలంబు లైయాపదొంది ♦ తటవనభూములఁ డరుచరుల్విడియ
నప్పుడురాముఁ డేకాంతంబునఁదు ♦ నొప్పెడులక్ష్మణు నొయ్యనఁబలికె
పౌమిత్రివింటె యీజలనిధికైన ♦ నీమెయిఁదుద నిశ్చయింపంగవచ్చు
నివియంతయింతని యెన్నంగరాదు ♦ తుదలేదునామనో దుఃఖవారిధికి
ననిరామ విభుఁడు శోకాబుదిలోన ♦

మానుఁగుచుండఁగ మాఁడు మార్తులుగలిగి
యతనితోడిదెలోకమనినచందమున♦నతివేగమునసనినుఁడవవాద్రిఁగ్రుంకె
నినుఁడుగ్రుంకుటయును నెల్లలోకములు♦
పెనుపొంద మణిలీని పెట్టియఁబోలె
మనసికానలతీవ్ర మానసురాముఁ♦గనుఁగొనియనువుగాఁగప్పటొఱకు
చెలివోయినపరాళ చెంగావిచీర ♦ నెలమినిచ్చినక్రియ నెరసంజయొప్పె
ననవంశచంద్రుచేనింద్రారిమోము♦ననిళఁబునిటువాడుననినచందమున
దళమునబిగువెల్లఁదప్పియ దంద♦లలిఁదక్కచునుగమలంబులుమొగిడె
చెలువుగారాముని శీతలక్రియకు ♦ నలిరేగి యాళొంగలుగూడవైచు
లలితమాల పల్లవరాసులనఁగ ♦ గలయఁగబలువు చీకటులగ్గలించె
దిననాథకులుదేవిఁదెచ్చి మోడించు దనజనాథుని మోముదమ్ములుఁరియు
ననినగియెడిమాడ్కి నప్పుడందంద ♦ తనవొందఁగాఁ గుముదంబులువిరిసె
శ్రీరామదేవుని శితమార్గణముల ♦ నారత్నములుదక్క సంబుదిగ్రుంకె
నీయాపమునసుండు నీకననుమాడ్కి ♦ తారకాఖళిచేతఁ దనరారెమిన్ను
యాసశీదినిరాము నంగశాపమున ♦ కైనిబిడంబుగా నమరించియున్న

సారంబుమల్లికా శయ్యనన్నొప్పెఁ ♦ చారలప్రతి బింబితంబైనయబ్ధి
విరహంబుచేరామ విభుఁడునరిగె♦నరిదియేవిరహుల మాటమేమనుచుఁ
దెసలకుఁజెప్పెడి తెఱఁగునఁబాసి♦వెసమరిమరి చక్రవాకములనియె
రాజన్నైయేను వారాశియుబ్బింతు♦రాజవైనీవు వారాశియింకింపఁ
దలఁచుటపాడియే ధరణీశవర్య♦విలసితసత్కళా న్వితుఁడగునీవు
నటుచేసితేని దోషాకరత్వంబు♦పటువృత్తినీయందు ప్రభవించునంచు

దూఱవచ్చినమాడ్కి దోచెఁదురుఁడు♦మీరినకరములు మిన్నులముట్టి
జనకజకైరామ జననాథతిలక♦ననుఁడలఁదాల్చి మన్ననజేసినట్టి
హరువిల్లువిరిచిన యీదోమమునను♦విరహివైతివిసీత వెఱపుననంచుఁ
జందురుఁడట్టహాసము చేసెననఁగ♦నందందఁజంద్రిక లతిశయమొందె
శరనిధి సురువను చందనంబర్థిఁ♦గరమొప్పవిచికా గణములగల్చి
కరములుపుచ్చి దిక్కాంతలమేనఁ♦బూరిపోరియారాజుపూసెనో యనఁగ
దలకొనిమరియును దట్టమైపర్వి♦వెలయంగవెచ్చని వెన్నెలయొప్పె
నప్పుడువేడుక నాచకోరములు♦నొప్పుచిత్తములఁ బెంపొలయంగఁగదిసి
పొరిఁబొరిఁదమచంచుపుటములుచాచినిరతింబుగాఁగవెన్నెలపుక్కిలించి
లలితోడ దమప్రియులకు నిచ్చియిచ్చి ♦

యెఱమితో నవియంది యీగ్రోలి గ్రోలి
మలసియాడుచుఁబలుమఱుసోలిసోలి♦పొలుచువెన్నెలరసంబుఁదేలితేలి
గమిబాసి యడుగులు గనతారితారి♦

కొమరారి యింతులఁ గూడియుండ్టయు
గనుఁగొనిమదన మార్గణవర్గభిన్న♦తనుఁడైనరాముఁడా ధరణిజఁదలఁచి
యంతకంతకు మదనాగ్ని చేఁగుంది♦యంతరంగంబున నడలుచునుండె
అప్పుడు లక్ష్మణుం డున్నసంతాప ♦

ముప్పొంగుటయుఁజూచి యెయ్యిమాన్తునంచు
నిదెయబ్ధిదాఁటుద మిదెదాఁటిపోయి♦పదిశిరంబులవాని పటుశక్తినాది
భంజించిమిథిలాధి పతికూర్మిపుత్రిఁ♦గంజాస్యయగుసీతఁగైకొనెదధిప
వసుధేశనీవింక వగవనేమిటికి♦నసమానవీరుండ వారూఢకీర్తివి
యనవుడుతమ్మునియనునయంబులకు♦జననాథుఁడెంతయు సంతోషమొంది
ఆదటవెన్నెలయందు వానరులు♦మోదంబుతోడ నిమ్మనులనెల్లెడల
నారామదేవు గుణాంకంబులింపు♦లారంగఁబాడుచు నాడెవారు
కూడియాజలనిధి కూలంబులందు♦వేడుకతోనుబ్బి విహరించువారు
హరియవతారంబు లన్నియుఁగదల♦వెరవుగానింపుగా నినుచుండువారు

కడగియాయాచంద్రకాంతోపలముల♦వడలుసొంపారఁగాబవళించువారు
నైప్రొద్దుగడపిప్రియంబునుబొదల♦రయమునసంతబూర్వమునకింపెసగ
జలనిధిరాఘువేశ్వరుఁడేయునపుడు♦బలుశిలీముఖములఁబడుదునోయనుచు
కడుపేగ తొలఁగి యాకంపంబునొంది ♦

బడబాగ్ని యుదయాద్రిఁ బ్రాకెనోయనఁగ
రాముబాణాగ్ని వారాశిపహించు♦చోమిన్నుముట్టియర్చులు పర్వెననుచు
వెఱచితోలంగిన విధమునగ్రుంకె♦నెఱసినచుక్క లన్నియుఁదోడుతోడ
నిదియేల దడసెద వీయబ్ధిఁగట్టి♦వదలకచంపు రావణురాఘువేంద్ర
యనిమనుమనికిఁద్రోడ్రేపకడను♦జనుదెంచెననఁగ భాస్కరుఁడుదయించె
గమలాప్తకులునిరాఘువునిసద్విజయ♦కమలయుఁదద్రాజ్యకమలయుఁగీర్తి
కమలయుననిమేలుకనినచంద్రమున♦గమలంబులెల్లనొక్కటమేలుకనియె

—:* రావణుఁ ఒ మంత్రులతో నాలోచించుట *:—

నప్పుడుతగిన సంధ్యాదికృత్యములు ♦ నొప్పఁగసలిపి రాయుర్వీశులంత
నక్కడరావణుఁ డఖిలమంత్రులను ♦ తక్కఁగరావించి తగవారికనియె
మంత్రికోవిదులారమర్కటుండొకఁడు♦దంత్రఁబుఁజూపిన చందానవచ్చి
లంకినిగొంచి యాలంకశోధించి ♦ వంకజాననసీతఁ బరికించికాంచి
నావనఁబుఁబెట్టికి నాసుతుఁజఁపి ♦ విక్రమముమీఱి నాపురిఁగాల్చి
పెక్కువనసురులఁ బెర్కంఁడఁజంపి ♦ చిక్కియుమనచేతఁ జిక్కకపోయె
నదెతెచ్చిరాముని నావాసరుండు♦పదిలుఁడైయంబుధి ప్రాంతంబునకును
భల్లూకబలములు ప్లవగసైన్యములు♦వెల్లువలై వచ్చి విడిసిరివార్ధి
స్థిరముగానీవార్త తెఱఁగెల్లఁదెలియఁ♦జరజనుల్చెప్పిరి సకలంబునాకు
వినకులునిడీయబ్ధి యింకించియైనఁ♦ దనసేనఁబంచి యుద్ధతిఁగట్టియైన
దాఁటివచ్చినమతి తప్పఁగార్యంబు♦దాఁటకమున్నె మీ ర్తద్జ్ఞతిమెఱసి
యిదికార్యమనిచెప్పఁడిందఱుగూడ♦నదియెసేయుదమురమేలగు తెఱఁగైన
ననియడిగిన రాక్షసాధీశుతోడ ♦ ననిరిమంత్రులకడు నల్పజ్ఞులగుచు
దివ్యులకైనను దృష్టింపరాని♦దివ్యాస్త్రములుపెక్కు దేవరయండఁ
బ్రక్కునవిషములు ప్రక్కంగఁబట్టి♦యుక్కడంగించితి పురగాధిపతిని
రుద్రునిగళఁగుబేరునిమదంబణఁచి♦భద్రకంబైనపుష్పకముఁగైకొంటి
మయునిప్రఖ్యాతునిమర్దించియతని♦ప్రియసుతఁబెండ్లియాఁబోత్మతోనైతి
వంతకునెక్కుడై యంతకుఁగిట్టి♦యంతికునకునీవ యంతకుఁడైతి
వారనిబలుఁడైన వరుణునియాత్మ ♦ నీఱుగావించితి నిర్జరారాతి
చక్రవర్తులరాజ్య చక్రముల్ద్రిప్పి ♦ చక్రముల్గొంటి రాక్షసచక్రవర్తి

శూలాయుధునిఁగిట్టిశూరతమెఱసి ♦ మూలకుఁజొనుపవాముక్కంటియనక
వాసవునన్నాక వాసులతోడ ♦ వాసిదప్పింపవా వాసికెక్కి
వేడికిఁబలుమాఱు వేడిమిఁజూపి ♦ వేడిమిఁబాపవా వేడికోననలు
బలియునిఁగోరాదిపతిదైత్యనాథు ♦ నలిగిమర్దింపవా యదికశౌర్యమున
నిలిచినచోటను నిలువంగనిక ♦ పలుమాఱుఁదూలవా పవనునిదూత
మనుజుఁడాతఁడునీవు మనజాశనుఁడవు ♦ మనుజుండునీచేతమనులేలఁగలఁగు
నీశ్వరుఁగూర్చి మహేశ్వరక్రతువు ♦ శాశ్వతకీర్తిమై సలిపెనీసుతుఁడు
సాంద్రానుమోదియై సఫలతనొంది ♦ యింద్రునిభంజింప నింద్రజిత్తయ్యె
నాయింద్రుజెఱఁబెట్ట నజుఁడు వేడుటయు ♦

నాయజునకువిడ్వ డాయింద్రజిత్తు
ఆతఁడుచాలఁడే యాలఁబుగెలువ ♦ దైతేయకులనాథ తగదుచింతింప
అనిమంత్రులాడుచో నదికదర్పమున ♦ ఘనమైనలావులు గలదైత్యవరులు

— * రాక్షసాధిపులు రావణునితో ప్రతాపము దెల్పుట *: —

ప్రళయకాలాంతకబలులైనవారు ♦ సులభశౌర్యుఁడుప్రహస్తుడునింద్రజిత్తు
శతమాయుఁడును బలశాలిదుర్ముఖుఁడు ♦

అతికాయుఁడును మకరాక్షుండుఖడ్గ
రోముండువృశ్చిక రోముండుసర్ప ♦ రోముండుమతియు ధూమ్రాక్షకుండు
అక్షీణబలుఁడధూమ్రాక్షుడన్వాఁడు ♦ అక్షతోన్నతుడయూపాక్షుడన్వాడు
రమణీయబలశాలి రశ్మికేతుండు ♦ అమితవిక్రమపూర్ణుఁడగ్నివర్ణుండు
వజ్రదంష్ట్రుండును వజ్రకేతుండు ♦ వజ్రదేహుఁడు జలవంతుఁడైనట్టి
సుప్తఘ్నుఁడగుమతి శోణితాక్షుండు ♦

ప్రాప్తశౌర్యుఁడు మహాపార్శ్వుఁడన్వాఁడు [రుఁడు
ఒనరకుంభుఁడునికుంభుఁడుసూర్యనేత్రు ♦ డుగ్రనగ్నికోపనుఁడునుమహోద
దివ్యులగెలిచినదేవాంతకుండు ♦ నవ్యవిక్రమశాలియానరాంతకుఁడు [యు
కడుఁగ్రుడగుమహాకాయుడన్వాఁడు నడరివిద్యుజ్జిహ్వుఁడనువాడునుమతీ
గంపనుఁడునుమహాఘనుఁడకంపనుఁడు ♦ పెంపారుచున్నయభేద్యవిక్రముఁడు
నాదిగాఁగలుగు మహాదైత్యవరులు ♦ నాదైత్యవల్లభు నగ్రభాగమునఁ
గన్నులఁగోపంబు గడలుకొనంగ ♦ మిన్నులుముట్టంగ మీఁదిపల్కిరి

ప్రళయావసరమహా పవనిర్ధూత ♦ కులపర్వతములన గుంభినియదర
నొండొరుఁ జూచుచు నుద్దండవృత్తి ♦ నొండొరుమెచ్చుక యుగ్రతనెసఁగి
యూర్పులునిగుడ నత్యుగ్రతఁగ్రుచ్చు ♦ సర్పంబులునుబోలె సరభసవృత్తి
శూలంబులంకించి సురియలుబిగిచి ♦ వాలములుల్లసింపఁ వరతనుత్రాణ

నబళంబులమరించి చక్రమల్లిప్పి ♦ ప్రబలంబులగుభిండి వాలమల్లిగిచి
పట్టగంబెసఁగి చి ప్రాసమల్లిప్పి ♦ గట్టివిడ్డునుగుణకంపమల్చేసి [గను
యుడుగక యెలుగలొం కొంటితోరాయ ♦ విడుగురుల్మంటలుమిక్కుటంబు
ఒండొరువిపులకేయూర బులొరయ ♦ నొండొరుమకుటంబు లుగతరాల
భాసురమౌక్తిక ప్రకరము ల్చెదర ♦ రాసిననవహేమ రజములుదొఱుగ
సందడింపుచుమహా సంరంభ మెసఁగ ♦ బృందారకారితో బేర్చియిట్లనిరి
దేవగంధర్వ ద్వై తేయకిన్నరులు ♦ దేవగ్రీజూడ భీతిల్లుదురనిన
నరులెంతవారు వానరులెంతవారు ♦ సురవైరినినుఁజూచి స్రుక్కకనిలువ
నేమునాడొకకొంత యేమటియుండ ♦ నామర్కటాధము డల్లెగెగాక
యింకమాముండఅ సీలుకఁజొచ్చి ♦ శంకింపకెవ్వరు చనఁగలవారు
వానరులనియెడి వార్త లేకుండ ♦ బూనినిర్జించి యిమ్ములమహీధవులఁ
జంపియే తెంతును చయ్యనడుమ్ము ♦ బంపుదానవనాథ పలుకులించేల
యనిగర్వమున్వారులై పల్కుచున్న ♦ దనుజులనందఱఁ దప్పకచూచి
యురవడింపకుడు యోహూ మానుమానఁ ♦

డరసి కార్యముచూత మని విభీషణుఁడు
చిత్తఁబులోనఁజేర్చినయిద్రియమ్ము ♦ నొ తిరడించినయోగియుబోలె
బరఁగగర్జించు నుత్పాతమేఘముఁ ♦ నిరుపునఁబెట్టిన యిద్రునిభంగి
ననువొందనెప్పటియట్లకూర్చు డఁ ♦ బనిచికార్యముముట్టఁ బలికెవారలకుఁ
బెనుపొందఁగాసామ భేదదా ములఁ ♦ గొనరాని కార్యంబు గొనకొనెనేని
మఱిగదాదండంబు మాయలుఁబెనచి ♦ నెఱపుటమున్నెదుర్నీతియేమిటికి
నెనయంగశాత్రవుఁ డేమరియుండ ♦ మునకిఁకనేమఱి మనుటకుఁదోఁచు
నాతలనొకశత్రుఁ డతనిపైవిడియ ♦ నేలెఱంగునసేన నెత్తిపోజనును
దానిపైనతనికి ద్వైవశక్తియును ♦ హీనమైయున్నసీ యింతయుఁదగును
యెన్నఁడునేమఱి యెఱుఁగరెండులేము ♦ మున్నెద్వైరంబురాముగాఁజెమటియు
హరువిల్లువిఱిచిన యాటిసాహసుఁడు ♦ పరమవీరకి ర్కోర్బలజయాదికుఁడు
మీచేతసాధ్యుఁడే మిహిరకులేశు ♦ డేచిమీరతనిపై నెన్నియాడినను
గడలేనియీవార్ధి కాలుపకరణి ♦ వడిదాఁటిరాఁడె యీవాయునందనుడు
వచ్చియీలంకలో వలసినమాడ్కి ♦ నచ్చెరువందిమీ రందఱుఁజూడ
నేమేమిచేసెనో యెఱుఁగరామీరు ♦ రామునివింటి శూరత్వంబుచూప
నతఁడొక్కవానరుఁడా యెన్నిచూడ ♦ నతనికినెక్కుడై నట్టివానరులు
నావానరులకెక్కుడై నవానరులు ♦ నవివింపగాలెక్కపరగంగరాదు
మీరురాఘవుని నెమ్మోయినోర్చువారు ♦ వారనిశోపంబు వనలనేపారి

యెదురిదిదన్నును నెఱుగకపలుకు ♦ టిదివిపేక మెదానవేశ్వరులార
రామలలో నభిరామ యూసీత ♦ రాముని దేవి సరణ్యమధ్యమున
భయమున రాముని బలుమాఱుజూచి ♦ రయమున దెచ్చె నీరాక్షసేశ్వరుడు
మదిలోనదలపోయ మనకీడెకాక ♦ యితనికిజేసిన యెగ్గేమియతడు
ఖరదూషణాదుల కడిఖండములుగ ♦ ధరణిపై గూల్చె గదాయనిమీరు
తలచెదరతనిపై దైత్యులపోక ♦ తలపుచువారిపై దాడిపోదగునె
తమనేరములవారు ధరణిపై గూలి ♦ యమరలోకమునకేగి రదిచెప్పనేల
మేటివానరులిట మీఱుకమున్నె ♦ కోటలువారిచే గూలకమున్నె
సౌమిత్రిబాణనర్వము రాకమున్నె ♦ రామునికోపాగ్ని రాజకమున్నె
యాయగ్నిచేలంక యడగకమున్నె ♦ యీయసురావళి యీల్లకమున్నె
సీతఁబుచ్చుడువేగ శ్రీరాముకడకు ♦ సీతనిచ్చినకీడు చేఁజేతగుడుపు
ధర్మాత్ముఁడౌరామధరణీశ్వరుండు ♦ ధర్మంబువలననే తగనుఁడుజయము
అనిపెక్కుభంగుల నావిభీషణుఁడు ♦ దనుజవీరులకు దశకంఠుజూచి
తలపోయిసుఖమును ధర్మంబు జెఱుప ♦

వలతియైపరగు దుర్వ్యసనంబు విడువు
సుఖముకీర్తినిజేయు సుకుచిరధర్మ ♦ మఖిలనీతిజ్ఞుఁడ వగుచుగొనుము
చలముమానుముసుప్రసన్నుండవగుము ♦ కులమెల్ల రక్షించుకొనుజూచి తేని
జనకజవిడువుమా జననాథుతోడ ♦ మనకెల్లవైరంబు మదిమదినుండి
యనివిన్నవించిన నతని వాక్యములు ♦ వినబుద్ధిపుట్టక వెనఁగొల్వువిడిచి

—:* విభీషణుఁడు రావణునియొద్దకుఁ బోవుట *:—

రావణుఁడంతఃపురంబునకరిగె ♦ నావిభీషణుఁడంత నామఱునాడు
ప్రథమనంధ్యావిధు ల్పరిపాటిదీర్చి ♦ రథమెక్కినల్లడ రాక్షసుల్గొలువ
రమణీయచిత్రతోరణ రాజవీధి ♦ కమనీయశిల్పము ల్గనుగొంచువచ్చి
పటుహేషితంబులు పటుబృంహితములు ♦
సటహాళంఖాదుల బహుని నాదములు [తులు
సేవాగతాంగనా శింజితంబులును ♦ సావాసు లడరించు చండహుంకృ
సూతమాగధవంది శుభకీర్తనములు ♦ నాతతభటసంకులా లాపములును
మాతంగనిశ్వాసమారుతోద్ధూత ♦ కేతనాంశుకపటాత్కృతులోలిబెరయ
బదిరదిగ్భాగమై బహుళోర్మిజలది ♦ విధమునఁ బ్రాయంగ విశ్వాసమొదవ
రాక్షసవీరుల రక్షించెనమరి ♦ నక్షత్రపరివృత నవసౌధమనఁగ
జెఱపిలే కిభములు తేరులుహరులు ♦ గిరికొన్న నగరివాకిట దేరుడిగ్గి
ఆజ్యపాత్రాదుల నర్చితులగుచు ♦ బూజ్యగుణంబుల భూసురోత్తములు

పుణ్యాహవాచన పూర్వకంబైన ♦ పుణ్యశాంతులుసేయ బోరిగన్లోనుచు
మనసింపనాస్థాన మంటపంబునకు ♦ జనుదెంచియున్నకు సద్భక్తిమొక్కి-
యలమినాతడుచూపనర్హపీఠమున ♦ నెలమితోగూర్చుండి యేకాంతమెఱిగి
మంత్రులసన్నిది మహనీయమంత్ర ♦ తంత్రజ్ఞుడనియె నాదశకంఠుతోడ
అవధరింపుము దేవ యసురాదినాథ ♦ యవనిజదెచ్చిన యంతనుండియును
దుర్నిమిత్తంబులుతోచుచున్నవియం♦నిర్ణయింపగరాదు నిక్కువంబరయ
హోమగుండంబులనున్న క్రేకాగ్ను♦లేమియువెలుఁగ వీయీదివసముల
నాగుండములజొచ్చియలమిజుట్టియును♦ సాగిళ్ళపడియుండుసర్పములెక్కు-
నుడుగనిమదములనొ యుతుమ్మెదలు ♦ దడునొప్పనమ్మదకరులెల్లనిపుడు
కడుమేనుడిల్ల మైకంబులతోడ ♦ మెడలెత్తుకొనిస్రుక్కి- మెదలకున్నవియు
నున్నతస్థితిగల నత్త భాశ్వముల ♦ గన్నులనీళ్లును గాఱుచున్నవియు
గవణుబునీరును గడ్డియునుడిగి♦ జనసత్వములుదూల సడలియున్నవియు
వానితోకలయందు వడినస్నిశిఖలు ♦ మూనుగానలుగుల మంటలువెడలు
నరదాలపైనగ్నులట గాలుచుండు♦ బొరిపొరియొల్క-ముల్భవిబడదొణగె
బడిగొనవీరమ స్తముల వాయసము ♦ లడరుచుబురములో నాడంగదొణగె
ఖ్యాతిగాశిఖలతో గడగగికూపముల♦ భీతిగామండూక పతులుద్భవించె
దేవగేహముల భూదేవగేహముల ♦ భావింపశిథిలాది పజ్జులుపుట్టె
ఇంద్రధనుస్సులు నిటరాత్రులందుఁ♦జంద్రధారికినైన జయములేదఁట్రు
పూనిచూడఁగ శుభంబులుగావుమనకు ♦వీనివిచారించి విగ్రహంబుడుగు
మటుఁగాననిన్నిటి కసురాధినాథ♦ శరమేలవినుమొక్క- శాంతిచెప్పెదను
శ్రీరామునకునిమ్ము సీతఁగొంపోయి ♦ నేరమిఁబట్టడా నృపకుంజరుండు
ఎందునీతిజ్ఞుల కిదిలెస్సకార్య ♦ మిదటునెఱుఁగరా యిదిబుద్ధియనుట
దనుజేశనీచిత్త ధర్మంబునూఁది ♦ వినుమనిచెప్పంగ వెఱతురుగాక
నాకుఁబోరాదు దాసవనాథగాన ♦ నీకుఁజెప్పితినిట్లు నీతిమార్గంబు
అనిబుద్ధిచెప్పిన నవ్వాభీమణుని♦వినుతవాక్యంబులు వీనులఁజొరక
నెవ్వరిదిక్కున నేభయంబెఱుగ ♦ నెవ్విథంబున సీత నేనురామునకు
దుర్జయుండగునాకు దురములోనెదిరి ♦ నిర్జరుల్తోడైన నిలుచునేయనుచు
గోపంబుదీపింప గొలువెల్లవిరిసి ♦ వేపోయెదానవ విభుఁడులోపలికి
మటుమాఁడులేచి క్రమ్మఱిరావణుండు♦మటువకసంధ్యా సమాధులుదీర్చి
యనుజునివచనంబు లాత్మజింతించి ♦ తనప్రధానులుదానుదలపోయదలచి
భానుమండలసమప్రభగలయట్టి♦మానైనదివ్యవిమానంబునెక్కి- [అయ
కమనీయబహురత్న కలితంబులగుచుఁ♦గొమరారగాఁబైడికుంభముల్మె

వెన్నెలచూలన విరచించినట్టియున్నశ్చత్రంబు లొప్పారుచుండఁ
గంకణఝుణఝుణ తాళరవములెల్లెయ్యనంకించిచామర లతివలువీవ
బెళుకుతూర్యంబులు పెల్లుగాఁ మ్రోయఁ ।
బెళుకుండనుభటులు పెంపారికొల్వ
వందిమాగధులుకై వారంబు సీయఁ ।డడిజడి కునై శ్వర్యంబుమిగులఁ [కు
జనుదెంచిబహుమంత్రిసహితంబుగాఁ ।మనుజాశనుఁడు ; మంటపంబున
నర్కవంశునిశరా హతిఁదెగిపిదప ।నర్కబింబముఁజొత్తు ననితెల్పుకరణి
జొచ్చిసింహాసనస్థుండునై పిలువఁ ।బుచ్చెనాయకుల నప్పుడుపడవాళ్ళ
వారునుదమరథా వళులపైనెక్కి ।వారణంబులనెక్కి వాజులనెక్కి
చారుచామీకర చ్ఛత్రంబులొప్ప ।వారకభీషణా కారంబులొప్ప
తమతమతూర్యనాదములతోనచ్చి ।క్రమమునమ టపాంగణములయందు
దమవాహములుడిగ్గినరుసింహములుకొమరారగాగిరిగుహాజొచ్చుకరణి
నామంటపముజొచ్చియాదానవేంద్రు చేమన్ననలుగాంచిచిత్త బులలర
నుచితాసనంబుల నుండిపడాలు ।రుచితంబులెఱిఁగింప నుత్తమంబనుచు
దేవనేఁడెంతయు దెలిసియున్నాఁడు ।దేనతరమ్ముఁడుద్దీపితబలుఁడు
ఘనుఁడగునాకుంభ కర్ణుండునాఁగ ।వినిపిల్వఁడనవును వేగవారేగి
దేవారిసభకు నేతెంచికొల్వుండి ।దేవనిబ్బలువఁ బుత్తెంచెనావుడును
కొడుకులుకుంభ నికుంభులుగొలువ ।గడువేగమున గుంభకర్ణుఁడేతెంచి
మణిమయుంబై దివ్యమహిమలుగలిగి ।గణికాసమూహంబుగానాదములఁ
నెంతయునింపార నెసఁగినమంట ।పాంతరంబుననుసింహాసనస్థలిని [వేఁక
నున్నయన్నకు మ్రొక్కియొగిగొల్వుజొచ్చి ।యున్నతాసనమునఁనున్నయా
నన్నతోడనెవచ్చి యావిభీషణుడు ।క్రన్ననగూర్చుండెఁగనకపీఠమున
నప్పుడారావణుం డమరవల్లభుని ।యొప్పెల్లగైకొని యుండిప్రహస్తుఁ
గనుఁగొనలికెలంకపురంబునకు ।బనుగొనబెట్టుము బలువైకపు
మతినేమఱకుమెల్ల మార్గంబులందు ।బటిదివసంబులోప నువేల్పులను
ననిదానవాధీశుఁడాకుంభకర్ణు ।గనుగొనిపలెఁ నుత్తఁగదీపింప

—:* రావణుఁడు కుంభకర్ణునితో రామునిరాక యెరిఁగించుట *:—

వినుకుంభకర్ణ నీవిననిదియొకటి ।జనపదంబునకేగి చయ్యనసేను
రాముని దేవి థరాసుతసీతఁ ।గామించితెచ్చితిఁ గంజదళాక్షి [సఁగి
మతిమొన్ననొకహనుమంతుఁడఁకోతి ।పటుతెంచిసీతకు బరిణామమిచ్చి
దేవిసీపతిరామ దేవుండువచ్చు ।నావినిమదిలోన నమ్మోదమునఁ
జున్నదియాసీత యుద్దండవృత్తి ।నన్నరుండునునబ్ధి కవ్వలవిడిసె

వనములలోఁగల వనచరావలిని♦బెనుమూఁకగాఁగూడఁ బెట్టుకేతించె
సురనాథ సురలను స్రుక్కించినాఁడ♦హరుఁడున్నకైలాస మగలించినాడ
శంభుచేఁజంద్రహాసముఁగొన్నవాఁడ♦నంభోజభవువరం బడిగికొన్నాడ
దానిపైనీలావు తఁలియు న్నాఁడ♦మానవుండేనన్ను మర్దించువాఁడు
రాముఁడెన్నఁడుగెల్చుచరణభూమినన్ను♦గోమలినెన్నఁడుగొనిపోవు నతఁడు
అనవుడుగోపించి యాకుంభకర్ణుఁ♦డనియెరావణుతోడ నండఱువినఁగ
రాము వంచించి యారాముని దేఁ♦నేమరియుండంగ నెత్తియుద్ధృత్తి
దెత్తరేయిటులీల తెచ్చితి కడఁగి♦చిత్తంబులోనీతి చింతింపవైతి
ధర్మమార్గమునీవు దలపోయవైతి♦వర్మిలికులమెల్ల వడఁగఁజేసితివి
సీతఁదెచ్చినయపుడె చెడియెనీలంక♦నీతె ఱుఁగైన నిదియనిశ్చయము
ఎట్టినమేమియూ యినకులేశ్వరుని♦నెట్టనశరములు నెరిగాడకుండ
బ్రతికివచ్చితినీము భాగ్యంబుకతన♦నిదిమేలుకీడని యెన్నఁగనేల
పోవచ్చునాయింకఁ బూనుమనుగాక♦రావణయింత కార్యముచక్కఁబెట్ట
నామీఁదఁబడియె వానరులరాఘవు♦నేమియుఁదలఁపక యింకసుఖంపు
మనిపల్కుచుండ మహాపార్శ్వుఁడనియె♦ఘనభుజ యెల్లలోకములకునీవ
పతివటయాసీత గలువునఁబట్టి♦రతిసల్పనేరవా రాత్రిసాధీశ
యనవుఁడుజిత్త బుఁదుమోదించి♦దనుజాధినాథుఁ డాతఁజూచిపలికె
వినుమహాపార్శ్వయే వేళకొల్వనకుఁ♦బనిచోటఁ బుంజికస్థలియరుణాతి
వలువుఁడిపడఁబట్టి వడఁగుచియించి♦బలిమిభోగించితి పైబడితొల్లి
యామీరలెల్లను నబ్జజుండొడికి♦రామీఁదఁగోపించి నయమింతలేక
యోరిరాత్రించకడు నుచిత బుపప్ప♦నారీజనములేడ నయమింతలేక
బలిమినెవ్వఁడైన బట్టిభోగింపఁ♦దలఁతువెప్పుడునీదు తలలప్పుడవిసి
వారకయిలనూఁతు వ్రయ్యలైరాలు♦పోరోరియనుచు శపుఁజేసివిడిచె
ఁదికారణ బుగానంగనాజనుల♦హృదయంబెఱదియకయేనెందుఁగదియ
నాలావుగొనక వానరులతోఁగూడి♦యీలంకసైరాముఁ డిటవచ్చుచెల్ల
నిద్రించుసింహంబు నిరిమీలకొల్పు♦భద్రదంతావళ ప్రతతినిధంబు
అనిపల్కుటయునవ్వి యవ్విభీషణుఁడు♦దనుజనాథునితోడదగవిన్నవించె
మొనయునిట్టూర్పులెమ్మోగుటగా♦ఘనమైనచింతియెగరళంబుగాఁగ
గోడంబుచలమును గోఱులుగాఁగ♦నేఁరియుండుటే యెరగొంటకాఁగ
నమరంగజెక్కున హత్తినచేయి♦కమనీయతరఫణాకారంబుగాఁగ
నిజనఖంబులు మణినికరంబుగాఁగ♦భుజయుగమధ్యంబు భోగంబుగాఁగ

దారుణమైన సీతాకాలసర్ప ♦ మేరూపమునన్నైన నేలపోనిచ్చు
నపకీర్తిరూపపాపమటసుఖంబునకు♦విపరీతమటయిట్టివిత మేలయుడుగు
మనియన్నతోబల్కియంతటబోక♦సునిశితమతి ప్రహస్తునిజూచిపలికె
నెరిపిడుగులబోలునృపునిబాణములు♦గఱులానినీదువశ్రముగాడునాడు
ఎరిగెదుగానేల యిట్టట్టుపడెదు♦కఱకులాడెడుమాడ్కి గాదుమీఁదటను
ఈకుంభకర్ణుండు నీకుంభుండు♦నీకుంభుఁడునుమరి నీమహోదరుఁడు
నీమహాపార్శ్వుండు నీయింద్రజిత్తు ♦ రామునిగెల్చువారా రణంబునను
ఏపుచూపకయప్ప డొదుబోయెదరు♦ప్రాపులైమీ రడ్డపడెదరుగాక
కడఁగియింద్రుడువచ్చి కాచిననైన♦గడునడ్డపడిసుర ల్గాచినన్నైన
కాలాగ్నిరుద్రుండు గాచిన్ననైన ♦ గాలమృత్యువువచ్చి కాచినన్నైన
రావణుఁజంపకా రామభూపాలుఁ ♦ డేవిధంబునన్నైన నేలపోనిచ్చు
దనుజేశుపైవిల్లు ధరియించునపుడు♦మనచేతఁబోవునే మనుకులేశ్వరుడు
పిడికిబనడఁగునే పేర్చుకాలాగ్ని ♦ పుడిసిటనడఁగునే పొంగారుజలధి
పట్టంగనలవియే పాతాళతలము♦గట్టింపనలవియే గగనభాగంబు
త్రొంపంగవచ్చునే దిగ్వితానంబు♦త్రుంపంగవచ్చునే ధూర్జటివాలు
నఱచేతనడఁచిన నడఁగునేసూర్యుఁ♦డెఱుఁగనిమీతోడ నిట్లాడనేల
కడుమూర్ఖునాకారి కామాతురుండు♦మడియడెమీయట్టిమంత్రులుగలుగ
నాబుద్ధినునె యీనాకేశవైరి♦మీబుద్ధిజెడుఁగాక మిక్కిలిక్రోవ్వి
యనిమొగమోడకయాడబ్రహస్తు♦డనువాడుగ్రకొనకావిభీషణుని ప్రను
నురగులతోఁబోరియోడమెన్నఁడును♦సురలతోబోరాడిస్రుక్కమెన్నడు
యక్షులతోగిట్టి యలయమెన్నడును♦రాక్షసావళిచేతఁ బ్రాగమెన్నడును
నరుడైనయారామనరనాయకునకు దురములోనేమోడుదుమె భీషణుడ
యేచందమునవారి నెఱుఁగుదో కాని♦నీచేతవింటిమి నఁడింతవి త

—:* ఇంద్రజిత్తు విభీషణునికి తనలావెఱిఁగించుట *:—

దనుజులలావంత తక్కువేయనినఁ ♦ జనియెనాగ్రహమెత్తి జంభారిజిత్తు
తోరమైపేర్చిన దుర్మదగ్రంథి♦యారాముతమ్ము శరాగ్నిచేఁగాలఁ
గారణంబటమీఁద గలుగుటఁజేసి♦యేరూపముననీతి నిచ్చలోనిడగ
విశదవిభీషణునీవు వెఱచెదుగాక ♦ మనయందురాక్షస మహిమలూహింప
హీనుఁడైననునోపు నింతటిపనికి ♦ మానకరామలక్ష్మణులమర్దింప
మాఁదుమోకములు నిమ్ములనేలువాని♦వాఁడివజ్రముగల వాసవుఁబట్టి
చెఱఁబెట్టనావాని సితకరిఁబట్టి ♦ విఱుపనాకొమ్ములు వింతయేనీకు
ననలుగారించియయ్యంతకునొంచి♦దనుజవారించియాతరివానినొడిచి

గాలిదూలించి యతఁపునిమర్దించి ♦ శూలినోడించి నిష్ఠురతవాటించి
యేచినసాచేత సీనరుల్చావ ♦ రాచెప్పెదుబ్బి వారలఁబెద్దచేసి
కలఁతునా సప్తసాగరములుసొచ్చి ♦ మలపుదునా మేరుమందరంబులను
దాఁటుదునాధరా తలమెల్లఁగడవ ♦ మీటుదునా నేలమీఁటితోనంటి
వంతునాజగములు వనచరకోటి ♦ ముంతునాబెగడొంద ముప్పిటిలోనఁ
బుడమిమోచిన నాగపు గవ్వఁబట్టి ♦ పిడుతునావిషమెల్లఁబిచ్చిలివోవ
నొక్కటదుండంబు లొడిసిరాఁదిగిచి ♦ దిక్కరీంద్రులనీడ్చి తెత్తునాపూని
భూమితోనిప్పుడు భుజశక్తిమెజసి ♦ ప్రాయునునా చంద్రభానుబింబముల
వనచరకోటుల వైతునాపట్టి ♦ దినకరబింబంబు దిక్కులుగడవ
నాలంబులో వానరాలిరక్తములు ♦ గ్రోలితునా భూతకోటులచేతఁ
గప్పదునాయంపగములచేమిన్న ♦ నిప్పుడమియుదిక్కులిన్నియుగూడఁ
గడునొగల్కరములఁ గబళించిత్రిప్పి ♦ కుడుతునానేలతో నర్కనిరథము
పెడచేతలోచేత బృథివియుమిన్న ♦ నడతునాపొడిపొడియై రాలిపోవ
దనుజాధినాథుని తమ్ముడవగుట ♦ నినునొండకక మన్నించితిగాక
యెయుడై నసైతునే యూరకయుండు ♦ పెరవిడిమాటబు వేయాడనేల
ననవుదుగోపించి యాసిభీషణుడు ♦ గనుగొనిపలికెను నుద్ధతవాక్యముల
నెవ్వనిగాజూచి ఇనకులేశ్వరుని ♦ గొవ్వులుపలికెది కెలువులోపలను
గణుతింపనింద్రుండు గాడునీకోడ ♦ రణభీషణుండగు రాముఁడుగాని
గనుతింపననలుండు గాడునీకోడ ♦ రణభీకరుండగు రాముఁడుగాని
గనుతింపగాలుండు గాడునీకోడ ♦ రణమహోగ్రుండగు రామఁడుగాని
గనుతింపనైరృతి గాడునీకోడ ♦ రణవిశారదుడగు రాముఁడుగాని
గనుతింపవరునుండు గాడునీకోడ ♦ రణజయోన్నతుడగు రాముఁడుగాని
గనుతింపననిలుండు గాడునీకోడ ♦ రణనిపుండగు రాముండుగాని
గనుతింపధనదుండు గాడునికోడ ♦ రణకౌశలుండగు రాముండుగాని
గనుతింపబశుపతి గాడునీకోడ ♦ రణవిచక్షుడగు రాముండుగాని
వారికోర్చినరీతి వచ్చునెయోర్వ ♦ నారామవిభుఁడు నాదంబులోన
దలముకప్పినయట్టి తలపులుదలచి ♦ తలక్రిందువడియెను తద్దయుగ్రోవ్వి
కులనావకుండవు కొడుకవానీవు ♦ వలయురావణు పగవాడవుగాక
పావకనిభరామ బాణఘట్టనకు ♦ రావణుండెయోర్చు రణములోనిలిచి
యీరావణుడు తనహితులతోగోడ ♦ నారామభూపాలు నడుగులకెరగి
మనులతోవారణ మనులతోదురగ ♦ మనులతోమానిని మణిచ్చుటొప్పు
ననవుడురావణుం డావిభీషనుని ♦ దనరోమపృష్ఠుల దప్పకచూచి

పగ వానితోనైన నాయకకూడి♦మిగిలిన యేపుతో మెలగంగవచ్చు
బటునిమంబొలికెపు పాముతోనైన♦జటులనిర్భయవృత్తి జరియింపవచ్చు
దనవానివలెను దిరుగాయలగూడి♦మనువాతోగూడి మనరాడుగాక
వారకసీవట్టి వాడవుగాన ♦ వైరులనాయొద్ద వర్ణించెదుగ్రీ
తమ్ముడవనిచంప దగదుకాకీవు♦తమ్ముడవాపగ దాయవుగాక
యనవుడుబ్రహ్మ శాపాతిశయంబు♦గొనకొన్నటయెంగి కుంభకర్ణుండు
తమ్మునిమాటలు తగదన లేక♦యెమ్ములాడెడినన్న నెట్టనరాక
యగ్గారనమతోడ నన్నకుమొక్కి ♦ దిగ్గునగుహకు నిద్రింపనిజనియె
జనినపిమ్మటవిభీషణుడు రావణుని ♦ కనియెజిత్తంబున నలుక రెట్టింప
నన్నవుగానసీ యాపదకులికి♦యిన్నియుజెప్పితి హితవనసీకు
బాసగదుబహు ముఖంబులుగానసీకు♦వసుధేశ చెప్పిన యాగ్రహబుద్ధి
హితవుచెప్పెడిమాత్రు లెందునగలరు♦హితవనివినురాజు లెందుగల్గుదురు
తగునాకుజెప్పుట తగునీకవినుట ♦ తగునీతనిచ్చుట తగనీతినీకు
బాయమొత్తగలిగిన బరికించుచూడ ♦ నలవెంతగలిగిన నదియేమిసేయు
బురుషునివెరపున బోనీకపేర్చి♦పరికింపదైవంబు ప్రతికూలమైన
దైవంబనానొంకు దైవంబుగలదె♦ దైవంబుదశిరథ తనయుండుగాక
యనివిభీషణ డాడనారాయణుండువినిబొమల్ముడివడగృకృతాస్యుడగుచు
మిన్న దగోపించి మీసంబుదర్ప♦గన్నులమంటలు గ్రమ్మనిట్లనియె
నెన్నిదురామాని నిటుదైవమనుచు♦నన్నరుడే దైవమెయ్యెడు నేని
వెడగయితండ్రిచే వెడలగనోటు♦వడియుడవుల నేలపడిగ్రుగ్గిసుక్కి
విరుమాకునలమును వేరువెల్లగి ♦ దినియెడివానినే దేవరయ్యెడు
ననుదాకవలదె క్రన్నన నెదురించి♦తనదేవిగొనిరాగ దైవంబయేని
నలసితమ్ముడుదామ నడవులలోన♦బలవించిపలవించి పలుమాఱుదిరిగి
వచ్చినుగ్రీవుడ న్వానరుమఱుగ♦చొచ్చుటదైవంబు చొప్పు లేతలప
బలుమఱునేటికా పంతమాపవుని ♦ జెలిగినాతో సరిజేసిచెప్పెదవు
అనినరావణుతోడ నన్నియెగ్రమ్మ♦నవనలోనవధ్వంచు దగవిభీషణుడు
ఎసగివిధ్వ బెప బుధులరక్షింప♦నసురుశిక్షింప నవనిపాలింప
నాదినారాయణు డవతర్కవశమున♦ కానశరథుకు నమరజన్మంచె
వనజాసనాదులు వర్ణింపలేరు♦పన్నగాధీశులునూహించలేరు
ఆశుభమహిమను నీకలవియే తెలియు♦రాముమమ్మన్యుండురాక్షసాధీశ
కాసరాముని కంజాస్యనిమ్ము♦దానవేశ్వరమన దలచెవేని
మలుగకయర్థ కామంబులవలన♦గలుగులాభైన ధర్మమొక్కడిది

నీవొల్లవెన్నడు నీతిమార్గ బు ♦ నీవారునొల్లరు నీకంటెమున్న
కాన్నగార్యాకార్య గతియిట్టిదనిన ♦ దానవేశ్వరునీకు ధర్మంబుకలదె
నాతూలసుతుచేత వనముచెడ్డట్లు ♦ సీతచేలంకయు జెడగలదింక
వచ్చెదరగచరు ల్వారిథిదాటి ♦ వచ్చియీరాక్షస వనితలనెల్ల
మోడ్చినరకముల ముందలల్వట్టి ♦ యీడ్చెదరటువలె నీడ్వకమున్ను
యొప్పింపుమాసీత నర్వీశ్వరునకు ♦ దప్పకచెప్పితి దానవాధీశ
మండెడిసగ్గుల మాటికి రాఘవుని ♦ దండిబాణ బులుద్దడతవచ్చి
నీరొమ్ముగొని కాడనేర్తునెచూడ ♦ నీరాజ్యగతిచూడ నేర్తుగాకేను
ప్రళయానిలముఘనపర్వతశిఖర ♦ములుగ్రోపగిదిరాముడుధండనము న
సీతలల ద నేల్పైగూల్ప ♦ నేర్తు వీక్షింప నిర్జరారాతి
యనుడువిభీషణు నదరటజూచి ♦ మానకొనిపది మొగంబులజేగరింప

—:* రావణుడు విభీషణుని దన్నుట *:—

గటములుప్పొంగ నొక్కటనూర్పులెసగ ♦
బటుధూమముల తోడి పావకుండనగ
బదహతిమీదినీ భాగంబువగుల ♦ నదలుపుబెట్టుచ నాకసమగల
నద్దిరాయితని కోసావేశమునగ ♦ గద్దియమీద డిగ్గనడిగ్గనురికి
యడిదంబుజళిపించి యటుప్రేయుబూని ♦ యుడిగివిభీషణు నుగ్రతదన్నె
దన్నినవజ్రంబు శాకునగూలు ♦ నున్నతగిరిలో లె నుర్విపైబడియె
బడినవెండియు ప్రేయు బాటు ప్రబహస్తు ♦
డెడచొచ్చి వలదని యెడలించె వారు
కొలువెల్లనాతని కోపంబుజూచి ♦ తలకొనియెంత వింతలుపుట్టెనగ
నవలార్చునతుల నడరద్వై తేయు ♦ డనియెనిర్దయత ప్రహస్తునిజూచి
వీవిదురుక్తులు వింటెప్రహస్త ♦ వీనినమ్మెడిది యెవ్విధినమ్మెడనుచు
వెడలుగద్రోయుము వేగంబెవీని ♦ నెడచేసిమొగమోడితేని నాయాన
యనినప్రబహస్తుడునవ్విభీషణునిఁ♦గనుగొనిపలికెనాగ్రహావృత్తిదోప
వలదిటనీవుండ వలసిన యెడకు ♦ వెలుపడియరుగు మివ్వీటికిఁ బాసి
యనినవిభీషణుం డతికోపుడగుచు♦ ననలుడునలుడునుహరుడుసంపాతి
యనువారితోఁగూడి యసురేంద్రుతోడ♦
ననియెనుద్భట గదాహస్తుడై నిలిచి
మదనాతురుండవు మత్పాపములకు♦ గుదురైనవాఁడవు కూరకర్ముడవు
ముష్కికదానిన్ను మూర్ఖునిఁబొడ ♦నున్నాఁడపిడిక్రొత్తయునుగాదునాకు
నార్తరక్షకునిఁ గృపాంబుధిదివ్య ♦ మూర్తిజగద్ధితంబుగఁ బుట్టినట్టి

సత్యసంధుని రామ జనపాలచంద్రు ♦ నిత్యయశోనిధి నిర్మలాత్మకుని
శరణనిపోయెద శరణన నతడు ♦ కరుణతోఁ బ్రోడు నెక్కాలంబునందు
నేనుపోయినన్నిన నిటమీఁదనెఱిఁగి మాన్నినసీతతోమను దానవేంద్ర
యట్టునుగాదేని యగచక్రల్లంకఁ ♦ జుట్టినయపుడైన జొనుపునాబుద్ధి
యట్టునుగాదేని యర్కవంశజుడు ♦ దట్టించునపుడైనఁ దలఁపునాబుద్ధి
నొండేనిరఘురామునుగ్గాణములు ♦ దండి చునపుడైనఁదలఁపునాబుద్ధి
ననిపల్కియన్నకు నవనతుండగుచుఁ ♦ దనతల్లినగరి కుద్ధతిగతిఁబోయి
చెలఁగిసింహంబుచేఁ బడితప్పి ♦ మలుగనివగతోడి మదకరివోలె
భీకరారావసం స్ఫీతుఁడైవచ్చి ♦ చేకొనిపిడుగడఁచిన యద్రివోలెఁ
జనియటఁగైలాస సదృశమైనట్టి ♦ ఘనతరంబగు విశ్వకర్మచేనైన
గృహమునందుపవాన కృశమైనమేఁ ♦ మహితశుక్లాంబర మానితయగుచు
వెన్నెలరసమున విదళించితివిచి ♦ మిన్నేటినురువున మెఱుఁగిడ్డకరణి
నరసినలోమలును నరసినశిరము ♦ గరమొప్పఁ బెద్దయు గౌరవంబొప్పఁ
బన్నుగాముదుక కొప్పసములఁదొడిగి ♦ చెన్నారఁబద్దలు చేతులఁబట్టి
ముదిసినవిప్రు లి ష్మలనెందఱేని ♦ వదలక చేరి సావాసులైకొంటువఁ
గరుణాప్రవాహంబు గావఁజోథఁగి ♦ సరళత్వమూర్తుల చందంబుగాఁగ
బొలుపారుశమదమంబులతటంబులుగ ♦ గలసరుల్లఁజొక్కపుమర్యాగాక
వెలసినతనయొద్ది వేదఘోషములు ♦ గలితంబగుచున్నజలఘోషములుగ
వినుతబహుద్విజ వితతులుచెలఁగఁ ♦ గనుపట్టుజాహ్నవి గంగానొప్పి
బహుపురాణంబులు బహువేదములును ♦

బహుశాస్త్రములు పెక్కు బ్రహ్మరాక్షసులు
బహుధంగిజనువంగజహుళక్తినుచు ♦ బహుశిర్మలశుభ్రప్రభ దేజరిల్ల
నుండియురావణు నొప్పమీఁదలఁచి ♦ కొండంతవగపు చేకొనియున్నతల్లి

—:* తల్లియొద్దకు విభీషణుఁడు వచ్చుట *:—

గాంచిదండముపెట్టి కన్నులసీరు ♦ నించిదుఃఖితుఁడైన నివ్వెఱగంది
కైకేసినందనుఁ గరములనంటి ♦ కైకొనియక్కునఁ గదియంగఁజేర్చి
లోపలియిండ్ల నాలోకింపరాని ♦ యాపదల్పొట్టనో యటుకాకమరియు
బ్రాహ్మణవధయుఁ జొప్పడియెనోకాక ♦ బ్రహ్మకోపించెనో పరికించిచూడ
హరియల్లెనో హరుఁడల్లెనోరాము ♦ నరుదారఁగ్రోధమగ్రుఁడైనాఁడో
యిదియేమినానాపుత్రయింతశోకింప నిదియేమి తెఱఁగునాకితయుఁదెల్పు
మడిగెదనదివిన్న యాతకుఁ గ ♦ నొడలిలోఁ బ్రాణంబు లుండవయ్యెడిని
అనిపల్కితల్లికి నావిభీషనుఁడు ♦ మునుకొనికరములు మొగిచియిట్లనియె

నవధారుదేవి నీయగ్రనందనుఁడు ♦ రవికులాధీశ్వరు రాకకునేఁడు
మంత్రులుదానును మంత్రకూటమున ♦ మంత్రమిట్టిదియని మదిఁజర్చసేయ
నిన్నివిచారంబు లేలరామునకు ♦ నెన్నిభంగుల సీతనిచ్చుటలెస్స
యీకున్నరాఘవుం డీయబ్ధిఁగట్ట ♦ యీకులంబడపక నేలపోనిచ్చు
ననియొత్తిచెప్పిన నాపంక్తికంఠుఁ ♦ డనలుండుమండిన యాకృతిమండి
తన్నెగద్దియతోడ ధరఁబడనన్నఁ ♦ దన్నియంతటఁబోక తాలిమిదక్కి-
యడిదంబుజలిపించియటుప్రేయఁబూనఁ ♦ జెడకనేబతికివచ్చితినొకభంగి
బోయెదనారామభూపాలుఁగానఁ ♦ బోయియాతనికృపఁ బొందియుండెదను
ఈవీటనాకింక నెవ్వరుగ రు ♦ భావింపఁగా నాప్తబంధువులొరులు
అనవుండునతిభీత యైమూర్ఛనొంది ♦ ఘనమైనధైర్యంబు కతమునఁదెలిసి
కైకేసినందనుఁగనుఁగొనిపలికె ♦ నీక మున్ను నే నెరిఁగినదాన [గూడి
నదియెరింగించెద నమరులుమునులు ♦ త్రిదశేంద్రుఁడును బ్రహ్మదేవుఁడు
యమ్మహాబ్ధికడకేగియచ్యుతుఁగాంచి ♦ తనుపడునిడుములు తామెరింగింప
నీరసంబునమిమ్ము నేచుచునున్న ♦ క్రూరులరావణ కుంభకర్ణులను
జంపుటకైయుర్వి జనియించువాఁడ ♦ సంపారవర్తించు సూర్యవంశమున
నవినేవుఁడాడిన నావార్తనాకు ♦ వినుమంచెమాతండ్రి విశదంబుగాఁగ
వినియేను వెఱచి మద్విభునకిట్లంటి ♦ నరయంగసీలం బెవ్వఁడునిలుపు
నీపుత్రకులలోన నిక్కంబుచెపుము ♦ ఆపున్యుడెవ్వఁడో యనఘనాకనిన
సత్యంబుధర్మంబు శౌచంబుగలిగి ♦ నిత్యయశోనిధి నీకడగొట్టు
కొడుకురాముని కృపగోరియీలంక ♦ కడనొప్పబాలింప గలవాడుమీద
ననిచెప్పితపమున కరిగెమితండ్రి ♦ యెనరనమ్మేరున గోపాంత్యమునకు
గాననాతడుహరి కంజాప్తకులుడు ♦ మానినియాసీత మహనీయలక్ష్మి
విశ్వసునిమాట వేఱొక్కటగునె ♦ విశ్రుతకీర్తి యేవిధములనైన
జనుమురాముని గనిశరణిమ్రొక్కి ♦ మనుమురాక్షసకోటిమనుటచింతింపు
ఆయువునుశ్రీయు నగుగాకనీకు ♦ నాయన్నపొమ్మ్ము శ్రీవరనాథుఁడకు
ననియక్షతలుపెట్టి యర్మిలిబేర్మి ♦ తనయునిదీవించి తగవీడుకొలుప
నతడుతల్లికి నవనతుండగుచు ♦ మతిలోనబొంగుచు మంత్రులుదాను
రావనుతనవున ప్రాణంబులైదు ♦ సీవిధంబునబోవు నిం ననుమాడ్కి-
వేగంబె యాకాశవీథికినెగయు ♦ నాగుణాఢ్యునిజూచి యాల కవారు
తమతమవీథుల దమదులోగిళ్లి ♦ గుమురులుగా గూడుకొనిపల్కిరపుడు
ధర్మంబుదిగనాడి తగదమ్ముడనగ ♦ బేర్మితోబల్కి విభీషనునిడిచె
నీతీరంగుననిపు డీరావనుండు ♦ నీతియుధర్మంబు నేర్పుగోల్పోయె

జెడియెగాకీలంక చెప్పనేలనుచు ♦ నుడుగనివగబతో నుండెడువారు
ఈలంకయాతడె యేలుబొమ్మనుచు♦బోలించితమ మనంబులనెంచువారు
కోరియాతడు రాముకూడుగాకేమి ♦ యీరావణుడు ప్రమ్గునేఁగువాఁడు
నరనాథుడీతని నమ్మనేయుచటి ♦ కరిగిననుచార లనుచునుండగను

—:* విభీషణ శరణాగతి *:—

అంతవిభీషణు డాకాశవీధి ♦ సంతసంబునమంత్రి జనులతోనెగసి
వచ్చుటగనుగొని వనచరులెల్ల ♦ నచ్చెరువడిచూచి రటులతలెత్తి
యెత్తినరాముచే నింద్రారియి క ♦ నెత్తడుదలలుపేడెత్తు దక్కలము
ఎత్తినభయముమో నిటసుులార ♦ యెత్తుడాత్మలతల లెత్తుడన్నాడిక్క
నప్పుడుసుగ్రీవు డగచరాధిపుల ♦ దప్పకవీక్షించి తగవారికనియె
వనచరులారయీవచ్చురాక్షసుని ♦ గనుగొనుండదెవాడఖండవిక్రముడు
ఘనమైన పర్వతాకారంబువాడు ♦ ధనురాదిశస్త్రముల్ దాల్చినవాడు
మిక్కిలిపొడవున మెఱసినవాడు ♦ స్రుక్కకయిటుపవచ్చు చున్నవాడు
నవవుడుగడగి యయ్యగిచరాదిపులు♦ ఘనపర్వతములువృక్షములుచేబట్ట
మమబంపుసుగ్రీవ మమబంపుదేవ♦ సమరంబుగాదైత్యు డింపెదమనగ
నావిభీషణుడనె నగచరులార ♦ మీవాడనిటు సంభ్రమింపంగవలదు
రావణుతమ్ముడ రాక్షసేశ్వరుడ ♦ భావింపనేను నిష్పాపమానసుడ
శరణనియారామ జనపాలుగాన ♦ నరుగుదెంచినవాడ నటలంకనుండి
రావణతోనేను రామభూపాలు ♦ దేవనిమ్మనిపెక్కు తెఱగులనంటి
నవవుడునామాట కతడుకోపించి ♦ తనసభలోపల దన్నెనన్నిట్లు
తన్నియంతటబోక తనపీటిలోన ♦ నున్నజంపుదునని యోటిలకాడె
నేనునువెలువడి యీరామచంద్రు ♦ గానంగవచ్చితి గానజింతింప
గపటుుడగాను నిమ్మపటమానసుడ ♦ గపులారనాయెడ గపటంబులేదు
సభయుండనగునాకు సంప్రీతి వెలయ ♦ నభయమిప్పించుడీ యవనీశుచేత
నవవుచసుగ్రీవ డారామ కడకు ♦ జనివిన్నపముచేసె నపినయుండగుచు
రావణుతోనల్లి రాయిటివుట్టి ♦ దేవపీడొక్క డీతెంచియున్నాడు
మొత్తంబుతో నభయంబుననున్నవాడు♦చిత్తంబుమోదెస జేర్చినవాడు
అమరారితమ్ముడ నసుచున్నవాడు ♦ విమలవాక్యంబుల వెలసినవాఁడు
ఆశిత్యకులనాథ యభయమిమ్మనుచు♦మోదవాక్యంబుల మొనసినవాడు
మీకృపకలిమి యెమ్మెయినున్నయదియొ♦నాకుజూడగవీని నమ్మంగరారె
నరనాథకపటంబునకు బుట్టినిల్లు ♦ లరయరాక్షసులుగా కన్యులుగల
దనుజాధినాథుని తమ్ముడేమిటికి ♦ జనుదెంచుసీసీచు జంపగవలయు

—:* రామునకువిభీషణునియోగ్యతనాంజనేయుం డెఱింగించుట *:—

వనవుడునంతట నాంజనేయుండు♦వినయసంధరితుడై విభునకిట్లనియె
ఘనుజాధినాథుఁ డుద్దండకోపమునఁ♦ దనుసభలోపలఁ దన్నెనన్మాట
నఖలంబునెఱుఁగంగ నాజెనీయసుర♦నిఖ తేశయీమాట నిజముగానోపు
నుడుగక మనలకై నుచిక మాడుట కు♦

వెడలఁ ద్రోచినవాని విడిచి వచ్చుటయు
గలుగనోపునుగాని కపటంబుగాదు♦ వలవదుశఁకింప వసుధేశ యితనిఁ
గపటమానసులెట్టిక్రమమునన్నన్నఁ♦ గపటమింతటిలోనఁగానంగవచ్చు
నితనిమాటలలోన నేమాటయైనఁ♦ గృతకమైతోఁపదు కీడనరాదు
మనుజేశదనుజుల మర్మజ్ఞుఁడితఁడ♦మనఁదెసనుండుట మాన్యనీతి
ననురావణుఁడుపట్టి నాఁడుబంధించి♦యెనలేనిబాధ లనేచుటఁజూచి
యితఁడునాకై పెక్కుహితవులుపలెక్క ♦నితనిచిత్తస్థితి నెఱుఁగుదుఁగొంత
యనిమమాటలుదనయాత్మకునెక్కి♦వనజాప్తసుతుఁజూచివసుధేశుడనియె
నర్కజదీనమే లాటగీడాటఁ♦ దర్కించినేటికి ధర్మంబుతోప
శరణనివచ్చిన శత్రువునైనఁ♦ బరికింపఁగారాచ పాడిరక్షింప
నొకకపోతముడేగ యుద్ధతితఱుమ♦వికలభావంబున వేగఁబెవచ్చి
శిబిమాటుసొచ్చిఁ జొచ్చినడేగయడుగ♦శిబితనువిచ్చి చెచ్చెరగువ్వఁగాచె
నపకీర్తిఁబొందక నార్తుఁజేకొన్న♦కృపయశ్వమేధ సత్క్రియఫలంబిచ్చు
నీవిభీషణుఁడేల యేచినయట్టి♦రావణుండైన గర్వముదక్కి వచ్చి
శరణన్నఁగాతు నేచందంబునైన♦మరియాదలిట్టివి మాకులంబునకు
నభయమిచ్చితివేగ నర్కజపోయి♦ సభయుని నవ్విభీషణఁ దోడితెమ్ము
అనవుడుసుగ్రీవుఁడారామకృపకుఁ♦ గనుత్రావిచ్చియటుశిరఃకంపంబుఁజేసి
పరికింపనీవేళ భగవానితమ్ము♦ డరయంగశరణన్న నలరిరక్షింప
నీకేకాకెందునే నృపులకుఁజెల్లు♦ కాకుత్స్థతిలక నిక్కముధాత్రిలోను
ననిపల్కిసుగ్రీవు డాకాశమునకు♦ దనసేనతో సముద్ధతగతినెగసి
చేకొనియభయంబు శ్రీరాముడిచ్చె♦నీకువిభీషణ నిక్కంబునమ్ము
రమ్మనికపిరాజు రాక్షసరాజు♦నిమ్ములఁగారవిట నెనయుంగజేరి [పించె
తోడ్కొనివచ్చిసంతోషంబుగృపయు♦ వేడ్కయునొసఁగఁ విభుఁగానునింతనానందించి నృపుజూచియపుడు♦ దండప్రణామము ల్దగఁ జేసిపలికె

—:* విభీషణుడు శ్రీరామచంద్రు నుతించుట *:—

నిత్యసత్యత్రాణ నిత్యకల్యాణ♦నత్యజగత్త్రాణ నిత్యగీర్వాణ
జగదన్వయాకార జగదేకవీర ♦ జగదుదయాకార జగదబ్ధిపూర

సర్వసంగాతీత సర్వానుభూత♦సర్వజగత్పూత సర్వసమేత
గురుఘుక్రమరూప గురుబోధదీప ♦ గురుమధురాలాప గురుచారుచాప
పద్మసన్నిభనేత్ర బహుజీవసూత్ర ♦ పద్మాకలితగాత్ర పరమపవిత్ర
కవిమనస్సంవేద్య కరుణానవద్య♦వివిధశాస్త్రపాద్య వేదాంతవేద్య
పరమాత్మఁడవునీవ పరమంబునీవ♦పరమవిద్యయునీవ పరికింప నెందు
భువనకర్తవునీవ భువనంబునీవ♦భువనభర్తవునీవ భువనైకపేర
యాగభోక్తయునీవ యాగంబునీవ♦యాగఫలప్రదుఁడరయంగనీవ
చంద్రార్కులునునీవ జలధులునీవ♦యింద్రాదులునీవ యిలయునునీవ
శబ్దార్థములునీవ శబ్దములునీవ♦శబ్దములు భేదించు శ్రవణములు నీవ
మూఁడుమూర్తులునీవమూఁడుమూర్తులకుఁ♦బోడిమినవ్వలివొడవునునీవ
తురమునునీవ యతురమునునీవ♦తురసాతీవీవ యతురసాతీవీవఁ
ద్రిభువనవందిత దేవాదిదేవ♦యభయమీదేవ నాకఖిలాధినాథ
జయజయశతకోటి జలజాప్తతేజ♦జయజయసంసార సర్పసువర్ణ
లలితాగమస్తోత్ర లక్ష్మీకళత్ర♦విలసద్దయాపాత్ర విబుధారిజైత్ర
దినకరశశినేత్ర దివ్యచారిత్ర♦యనుపమశుభగాత్ర యఖిలైకసూత్ర
వేయునోఅులభోగి విభుఁడైనసుతులు ♦ నేయంగనోపునే శ్రీరామనన్ను
నప్పద్మసంభవుఁడైననీమహిమ♦యెప్పెల్లనుతియింప నోపునే తెలియ
నేనిన్ననుతియి పనెంతటివాఁడ♦దానవుఁడనువృథా తరళచిత్తుఁడను
భూనాథనీవాది పురుషోత్తముఁడవు♦కాననిన్నితరులు గానఁగ లేరు
నరనాథయార్తుని నన్నురక్షింపు♦పరమదుర్జనదైత్య పతిద్రుంచివైవు
మఖిలశరణ్యుండ వైనసీమఱుఁగు♦సుఖమనియేవచ్చి చొచ్చితిబ్రీతి

—:* శ్రీరామచంద్రుఁడు విభీషణు ననుగ్రహించుట *:—

ననవుడునతని కృపాంబుధిలోన♦మనుజేశ్వరుండు క్రమ్మఱనోలలార్చి
నమ్మువిభీషణ నాకేశవైరి♦తమ్ముఁడవానాకుఁ దమ్ముఁడవింతె
మఱువకుమింక లక్ష్మణుకంటెనిన్ను♦నఱి లేనివానిఁగా నాత్మఁగైకొంటి
ననిభయంబుడిపిదయార్ద్రవాక్యముల♦జననాయకుండువిభీషణునాదరించి
నెయ్యంబుతోడనానృపుఁడప్పుడలసి♦చెయ్యూదుకొనివార్ధి జేరంగబోయి
మాకునిక్కముచెప్ప మావిభీషణుడ♦నాకారిశక్తియు నమ్మినబలము
ననినవిభీషణుండారామచంద్రుఁ♦డనుఁగొనిమొక్కనిక్కము వినివించె

!—*: విభీషణుఁడురామునకు రావణునిబలం బెఱిఁగించుట :*—

దోయజదళనేత్ర తొల్లినారదుఁడు ♦ వాయువుకడనాఁ బరులావుఁబొడిగ
ఫణిరాజముందఱుబవమానులావు♦బనుతించివారికిఁజగసేయుటయును

రాసిలావులకు వారలుమత్సరించి♦భాసుర హేమాద్రి ఫణిరాజుఁజుట్టి
పట్టంగ దానిఁ గంపమునొందవీకు♦నెట్టన నేనని నియమించెగాలి
తనస త్వమంతయుఁ దగఁబూని శేషుఁడనిమిషగిరిఁజుట్టి యసదృశలీల
వేయుఫణంబుల వేశిఖరముల♦నాయతభుజశ క్తి నంటఁగఁబాదివి
చలమునఁబట్టిన సప్తవాయువులు♦వెలయంగఁబవనుండువీవఁగఁదొడగె
శేషునిఫేదింపఁ జేకూఱకున్న♦భీషణగతివీచి బేర్చివాయువులు
ఆగాలినచలంబు లన్నియువిశ్వగె♦నాగాలిభువనంబు లన్నియువణఁకె
నాగాలిఁజలియించె నరుఁగనిరర్థము♦నాగాలిభూతంబు లన్నియునఱచె
గదిసిన లోకసంకట మెల్లజూచి♦యిదిమహాపదవచ్చె ని త్తఱినను చు
నర్థిమైబ్రహ్మాదు లచటికివచ్చి♦ప్రార్థించిపవను మాన్పఁగలేకపోయి
పరమసాత్వికుఁడైన ఫణిరాజుఁగదిసి♦యురగేంద్రనీవైననోర్వంగవలయు
మీమచ్చరంబుల మహిరుండుగూలె♦మీమచ్చరంబుల మేదినిగ్రుంగె
మీమచ్చరంబుల మితిమీఱెనబ్ధి♦మామాటరాలించి మమ్మునన్నించి
గాలినిగెలిపి చి కరుణవాటించి♦కేళిమైమనుమ్మ రక్షింపవేయసిన
సురలప్రార్థనకు శేషుఁడుశాంతిఁబొందిఁ♦కరువలికినిసివఁగా ననువిచ్చి
యించుకయొకఫణంబెత్తినఁజొచ్చి♦మించినబలిమిసమీరుండుద్రోయఁ
జెలువేదియందొక్క శిఖరంబువిఱిగి♦తలకొన్నగాలిచే దవ్వుగాఁదూల
గురుతరగతిన ద్రికూటంబుగాఁగ♦ధరణీశయబ్ధి మధ్యంబునఁబడియె
దేవయాసింహళ ద్వీపంబునందు♦దేవేంద్రుపనుపన దేవతాశిల్పి
కరకౌశలమున లంకాపురంబనెడు♦పురమునిర్మించె దత్పురవరంబునకుఁ
గోటలేడొప్పఁగకోటగోటకును♦వాటమైనాల్గేసి వాకిళ్లుగలవు
తఱుచైనయట్టి కొ త్తరములతోడ♦నిఱవైనముందఱి యిట్టికకోట
పడమటిద్వార మేర్పడఁగాచియుండు♦రెడపక రాక్షసు లెనుబదికోట్లు
దానవులు త్తర ద్వారంబుగాచి♦యేనూటడెబ్బది యేడుకోట్లుండుఁ
దూర్పువాకిలియందుదొలగకేప్రొద్దు♦దర్పించియుందురుతగనూఱుకోట్లు
దక్షిణద్వార ముద్ధతిఁగాచియుందు♦రక్షీణదానవు లఱువదికోట్లు
ఆరయనాలోపలి యాఱుకోటలను♦నరనాథ యిరువది నాల్గువాకిళ్ళ
వరుసనీకెప్పిన పడువునపెపుడు♦దరిగాచియుందురు ధరణీతలేశ
తిరమగుచున్నట్టి దిట్టివాకిళ్ళ♦నురుసత్త్వులుండుదు రొక్కొక్కకోటి
పురమధ్యవీథి నెప్పుడుఁగాచియుందు♦రఱువదిలక్షలు నార్నూరుకోట్లు
కుంభకర్ణునినిద్ర గురుగాచియుండు♦జృంభణమొప్ప వసించియుకోట్లు
మొనసియారావణు మొగసాలగాచి♦కొనియుందురొకలక్ష కోటిరాక్షసులు

ఒనరనావాకిట నుండురాక్షసులు ♦ వినవయ్య యిఱువదివేల కోట్లమిఁ
జెలువంబుగా నింద్రజిత్తువాకిటను♦బలవఁతులుందురు పదివేలకోట్లు
ఘనులైన యాయతికాయాదివీర ♦ దనుజు వాకిళ్ళ దరలకుండుదురు
ఎన్నికతోమతి యినకులాధీశ ♦ యెన్న రాదాసేన యెంతయుఘనము
వాసవాంతకులావు వర్ణింపదరమె ♦ యాసుగ్రీవ లాస మెత్తినవాఁడు
తనజజుండతనికి వరమిచ్చినాడు♦దనుజులచేత గంధర్వులచేత
నమరులచేత వయ్యక్తులచేత♦సమరంబులోపల జావులేకుండ
సమరంబులీల యేచందంబులందు♦సమయింపరాదు రాక్షసలోకనాథు
నతడుమీచేతన యనిజచ్చుగాని♦ఖ్యాతినాథయితిరులచే నసాధ్యుండు
కుంభకర్ణుండు చేకొనడుచీరికిని♦జంభారినైన సమరంబులోన
గెత్తినమదమున నెఱుగఁడేభయము♦చిత్తంబులో నింద్రజిత్తనువాఁడు
హరునకుప్రియముగా యాగంబు జేసి♦వరశక్తిఁబడసెను వజ్రకవచము
నరుదుగామాయావి యైవిల్లువట్టి♦యరులనాకాశంబు నందుండి గెలుచు
నతిసత్త్వధనుడుప్రహస్తుడన్నవాఁడు♦చతురుండురావణసైన్యపాలకుడు
ఖండేందుధరుచెలికానిసామంతు♦భండనంబునమాణి భద్రునినోర్చి
దనుజవీరులుమహోదరమహాపార్శ్వ♦లనువారునతికాయుడనువాడు దేవ
బలిమిగైకొనిన దిక్పాలకరనైన♦గెలుతురురణమున గిట్టినయపుడె
యనిమిషకంటకు లైనబల్లిదులు♦దనుజేశునకులఁ దనయులుదేవ
జ్ఞాతులతోబంధు సమితిలెక్కింప♦ధాతకునైనను దరముగాదధిప
యరయగుబేరాదు లరిగాపులన్న♦విరచింపవచ్చునె విభవంబులీల
నెత్తుటమెదడున నెట్టనఁదనిసి♦మత్తులైసంగరో న్మత్తులైచాల
నదరెక్కినట్టి మహాదైత్యవరులు♦పదివేలకోటులు బలియులుండుదురు
వారిలావునఁజేసి వసుమతీనాథ♦యారావణుడుగెల్చె నఖలదిక్కులను
అనవుడురాఘవుం డతనితోననియె♦వినువిభీషణమున్న విన్నాడనేను
మీయన్నయంతయు మిక్కిలిబంటు♦పాయకమాతని బలమునట్టిదయ
వాడెంతవాడైన వచ్చినాయెదుర ♦ వాఁడిమివాటింపవాఁడెంతవాఁడు
హరిహరబ్రహ్మాదులాదిగాఁగల్గు♦సురలడ్డగించినఁ జూర్ణంబుచేసి
వానిఁజంపుదుఁని న్నవశ్యంబులంక ♦ బూనియేలింతు నిమ్ములదానవేశ
యనినవిభీషణుండారాముఁజూచి♦వినయంబుతోఁ మొక్కి విభునకిట్లనియె
నీరావణుఁడెంత యీలంక యెంత♦శ్రీరామసీబాణ శిఖిపర్వనపుగు
లంకకోటలుద్రోసి లగ్గలుపట్టి♦కిన్కతోనసురుల గిట్టినయపుడు
నాలావుచూడుము నరనాథచంద్ర♦కాలాగ్నిరుద్రుని గతిఁబోర్చువాఁడ

నవవుడుఁబతివాని నాలింగనంబు ♦ ఘనముఁగాజేసి లక్ష్మణునకునని యె
నీరముద్రముసీట నినజుండునీవు ♦ భూసు రాశీర్వాద పుణ్యానాదములఁ

—:* శ్రీరాముఁడు విభీషణునకు లంకాభిషేకము సేయుట *:—

గట్టుము వేగ లంకారాజ్యమునకుఁ ♦ బట్టఁబు వానికిఁ బ్రభవిభీషణుని
అనియానతిచ్చిన నతఁడునుఁనతని ♦ వననిధికలములు వనచరుల్దేరు
నభిషేక మొనరించి యసురులకెల్ల ♦ ప్రభుఁడవుగమ్మని పట్టంబుగట్టి
తలపోయనాచంద్ర తారార్కముగను ♦ సలలితంబుగ రామచంద్రునికీర్తి
యెంతకాలముగల్లు నిలవిభీషణుఁడ ♦

యంతకాలంబు రాజ్యము సేయువనుచు
నార్చెవానరకోటి హర్షించియంతఁ ♦ బేర్చిరాఘవుఁడు విభీషనుఁజూచి
యీయబ్ధిదాఁటంగ నేయుపాయంబు ♦ సేయుదమనవుడుఁజేతులుమొగిచి
యీవార్ధిగట్టగ యిద్రాదులకును ♦ దేవయెమ్మెయిదాఁటఁ దీరదుకాన
నిదిగట్టుటకునైన నినకులాధీశ ♦ పదిలంబుగావార్ధి ప్రార్థింపవలయు
ననిపల్కుచుండంగ నటనశ్రీవు ♦ ననుమతిశార్దూలు డనుదూతవచ్చి
కపిసేనలోలదియుగపులమాలను ♦ గపులతోనాడురాఘవునిమాటలును
అరసిక్రమ్మఱజయసుఁజేసుగాంచి ♦ కరముఁజొగిచినిక్కముయిన్నవించె
నుత్తుంగయశులునునుత్తుంగభుజులు ♦ నుత్తుంగసత్వులు నుత్తుంగమతులు
నగురామలక్ష్మను లలవుమైవిడిసి ♦ రగచరసేనతో నబ్ధితీరమున
గనుతింపఁగను నుడుగణములనైన ♦ గనుతింపదగు వృష్టికణములనైన
గనుతింపఁగను నబ్ధిశరడులనైన ♦ గనుతింపఁగారాదు కపిసేనసంఖ్య
నుచితమీవేళ సామోపాయమునకు ♦ బచరింపబంపు వేర్పరులైనవారి
నవవుడుశార్దూలు డనువానివాట ♦ వినిశుఁకునకుదైత్య విభుడర్థిబలికె
జనిసీవువానర సైన్యంబుజొచ్చి ♦ యినసూనుతో బ్రియం బేర్పడబలికి
పగలేమిదెలిపి యీభానునందనుఁడ ♦ మగుడి చిరమ్ము సమ్మతిలెమ్ముహత్తు
అనవుడునతఁడేగి యర్కజుగాంచి ♦ యనియెరావణుఁజెప్పినంతయుదెలియ
వైరంబుసేయ రావనుతోడసీకు ♦ గారణంబేమి యర్కజనాకుజెపుమ
వాలిమీయన్నన వలవదువినుడు ♦ వాలికిసీకును వైరంబుగలదు
వాలియాదానవేశ్వరు పగవాడు ♦ చాలరావణుతోడి సంధిసీకొప్పు
రావనుండీమి రామదెచ్చుటకు ♦ వీవిటురాదగునే కపిరాజ
యనిగుపేరునిగెల్చియతనిపుష్పకము ♦ గొనినరావణు నెఱుగుటలెస్సగాదె
అల్పులహరుఁతో నయ్యద్రియెత్తి ♦ నట్టిరావనుడల్పుడా కపిరాజ
దేవేంద్రుడాదిగా దివిజులనెల్ల ♦ నావిధంబునగెల్వఁడా భానరేంద్ర

కొలదిమాతీనహోమ గుండంబులందు ♦ దలలుఖండించి యుద్ధతగతిత్రేల్చి
జలరుహసంభవు జాలమెప్పించి ♦ వెలయఁగదై లోక్యవిజయ బుగొనఁడి
హీనమానవుతోడి నేటిసఖ్యంబు ♦ దానవేశ్వరుడతోడి దగజేయ సంధి
యనవుడుగోపించి యుగచరులెల్ల ♦ వినువీథికెగయుచు నినవానిబట్టి
బెడిదంబుగాబెక్కు పిడికిళ్లబొడిచి ♦ కడుమీఱిమసగి రెక్కలుద్రెవ్వగొట్టి
ముక్కునజెవులును మొగిగ్రోసివైచి ♦ యొక్కటగడగిన నుదరిరాఘవుడు
దూతనేటికినింత దొనగులబెట్ట ♦ భ్రాతిగావీని నేవళపోవనిండు
అనవుడురాఘవు నాజ్ఞకునులికి ♦ వనచరులందఱు వానివిడచుటయు
మినువీధికెగసి యావినవీధినుండి ♦ యినసూతితో శుకుం డ్రేడబలికె
రావణుతో గపిరాజయేమందు ♦ నావుడుదారాధి నాథుఁడుగినిసి
తానెంచద్రోహి యీధరణీశ్వరునకు ♦ గాననాద్రోహిని గనిసైపనుము
సారిదినేలోకంబు జొచ్చినసైన ♦ బొరిగొందుగావియే పోవవీవనుము
పటుకార్ముకంబెయూపఁబుగానిలిపి ♦ చటులాస్త్రములుపరిస్తరణముల్చేసి
పరగగెంధూళ్లను ప్రభలుగాజేసి ♦ తరుగరస్రుక్స్రువ తతులుచేపట్టి
సమరభూవేదికా స్థలముననిలిచి ♦ యుమరులకెల్ల భీకరంబొక్కచుండ
గరమొప్ప వీరాంగకములబెల్లుబ్బి ♦ తోరగుచునున్న నెత్తురునెయ్యిపోసి
మహితగుణధ్వనుల్ మంత్రములాగ ♦ బహురాక్షసశ్రేణి పశుకోటిగాగ
దనరిన విరహనాదంబులపేర్మి ♦ యనిమిషావలికి నాహ్వానంబుగాగ
విడువని శాహళ వితతులమోత ♦ కడునింపుగాసామ గానంబుగాగ
ఘనమైన రామలక్ష్మణులకోపంబు ♦ మునుకొనినాకోపమున మండుచుండ
ననుపమూగ్ని త్రయంబె యుడనందు ♦

దనదుప్రాణముల గత్తతినా హుతులుగ
రణమునవీర రసమడంచుటయు ♦ బ్రణుతిపగాసోమ పానంబుగాగ
ప్రకటగాఢసవీర పశుపలలముల ♦ సకలభూతవ్రాత సంతృప్తిసగ
వినువకసంగ్రామ విపులయజ్ఞంబు ♦ గనుశాప్తజేయు రాఘవసోమయాజి
యటుగాకమున్నె సీతాజ్ఞనదెచ్చి ♦ యిటయిచ్చిబ్రదుకటయిబుద్ధియనుచు
అనిపేర్చిసుగ్రీవు డాడువాక్యములు ♦ వినిశుకచారుండు వేగంబెపోయి
యంతనావృత్తాంతమా రావణునకు ♦ మంతనంబునజెప్పెమఱిరామఁడిచట
వనధితీరంబున వనదర్భశయ్య ♦ నొనరించితాత్పర్య మొప్పారుచుండ
నమృతవర్షోదిలో నహిశయ్యమీద ♦ నమలచిత్తంబున నానదమంది
మున్నున్నతనయాది మూర్తిచందమున ♦ నన్నరనాయకుండతికాంతుకమున
నవరత్నకటక మండనమండిరంబు ♦ వివిధోర్మికామణి విపులరావంబు

నుర్వీతనూజా మృదూపధానంబు ♦ గర్వితాహితభిదా కాలదండంబు
ఘోరప్రతాప కుంకుమచర్చితంబు ♦ సారంగమదలేప సంవాసితంబు

—:* శ్రీరాములు దర్భశయనము సేయుట *:—

నిరతమహాదాన నిపుణతానకము♦ఖరణీధరణ ధుర్యతాసమంబగుచు
బొలుపొందుదక్షిణ భుజశాఖదాన ♦ తలగడగాఁజేసి ధరణీశ్వరుండు
వివిధంబునైన నిటుడాటిపోవఁ ♦ ద్రోవన కిమ్మని తోయధిననుచు
రామభూవరుఁడు వారకనుపవాసి♦యైమూఁడుదివసంబు లటుశయనించి
తెలిడెందమున జలదేవతనిలిపి ♦ పలుమఱుసిషతోఁ ప్రార్థవఁజేసె
కడగానరాని నీకడిదిత్తంబు ♦ బడయుటకై యెను బడియున్నవాడ
నీకేమిమాన్యుండ నీరధివేగ ♦ నాకిమ్మ్రొక్కోవ యానాకారిజంప
ననివేఁకొనుటయు నారాము నెదుర ♦ డనరారియంతకంతకబొంగిపొంగి
తోరంపుదెరల జేతులువిచ్చివిచ్చి ♦ బోరననురువు తెల్పునవ్వినవ్వి
ఘనమీనరుచిరాలుకలు క్రోసిక్రోసి♦చనుమోతసట్టహాపము చేసిచేసి
తుదినికదిక్కులతోఁ జప్పిచెప్పి ♦ కదిసిసుళ్ళవక్రత జూపిచూపి [డ
యుదధియూరామునినొక్కింతిగొనఁడ ♦ యదియట్టిదయెకాదె యూరసిచూ
జనుడైనవాడు చుర్దనుడైనవాడు♦కఁ గ్రూరజీవ సంగతినుండువాడు
మలుగకతినఁగోన మండెడువాడు ♦ కులకోత్రమైన చేకొనిమ్రింగువాడు
నెదురెంతవేసిన నెఱుగునేపెద్ద ♦ నదరుచునంతంత వడిమబ్బుగాక
కదియంగవచ్చుచో గడిపిచిత్తంబు ♦ చెదరంగవిషముపై జిలికించుగాక
యడగకతన ప్రార్థనంబుగైకొనక ♦ జడదివ్వంగనూచి జానకీవిభుడు
నిడుదకన్నులక్రేన నిప్పులురాల♦ముడివడిబొమలు గ్రమ్ముచుగోవమెసగ
జలధిదిక్కునుమతిసామిత్రిదిక్కు ♦ బలుమాఱుజూచుచుబలికెభూవిభుడు
వీనిగర్వమునంటివే లక్ష్మణుండ ♦ నేనెంతవేడిన నింతగైకొనక
పొడచూపకున్నాడు పొడచూపకున్న♦పొడనడగింపక పోనేలయిత్తు
నెడపక క్రోలియు నింకింపలేని ♦ బడబానలంబె నాబాణానలంబు [లు
అటుచూచుచూచుగాక నాయస్త్ర బులొలది♦పటుతరమకరస్వరములుమీనము
గండకంబులుకూర్మకర్కటంబులునుమండుగాములనీరుమానినుల్పశువు
లురవడినొండొంటి నొరయంగబాఱి ♦ కెరలెడిశిమిశిమింగిలతద్గిలములు
రండిరాక్షసులును డఱుచునెగళ్ళు♦ కొండలుమునదూరుకొనిరూపుమాపి
పరగుచునున్న నాబాణాగ్నిశిఖల ♦ నెరసినతనలోని యెమ్ములోయనగ
జాలము గప్పి యూజలచరకోటి ♦ మెలగుటమాన్పించి మీదదేలించి
చిప్పలు ముల్లలు చిక్కఁగదన్న ♦ నిప్పడధూళిగా నింకించువాఁ

సిరితండ్రియనిపెద్ద జేసితిగాని ♦ హరిమామయనుచు బాలార్చితిగాని
యిందుకుదనువేడ నేటికినాకు ♦ బొందెఱుంగక తేర్చి పొగెమబలధి
నన్నశక్తునిగా మనంబునందలచి ♦ యిన్నిచందంబుల నేచెసౌమిత్రి
తేవిల్లునమ్ములు దెగిపొంగియున్న ♦ యీవార్ధినాచేత సింకుటజాడు
వనధిలోజగములువడిజూఅబుత్తు♦ననుచురాఘవుడు విల్లందుమాత్రమున
బలభేదివణకే దిగ్భాగంబువగిలె ♦ జలధులుగలగె నాకశకరులడగె
ధారణిగ్రుంగె భూధరములుగూలె ♦ నీరజాసనుడును నివ్వెఱగందె
చుక్కలుడుల్లె శేషుండుభీతిల్లె – దిక్కులుదెల్లె నద్దివియొడ్డగిల్లె
నినకులాధీశ్వరుం డేపుదీపించి ♦ వినుతులుశోభిల్ల విల్లెక్కుపెట్టి
సమవర్తిసంవర్త సమయదండంబు ♦ సమమైనవాని నుజ్జ్వలయైనవానిఁ
బ్రళయకాలానలప్రభనొప్పువాని ♦ విలయోగ్రచండాంశువిధమైనవాని
సాయకంబులుపెక్కుసంధించిపేర్చి♦ తోయధిలోపలదొడరియే యుటయు
గడకబొంగితిన్ను గరుణింపుమనుచు♦ జెడకవారిది యోరసిల్లెడుమాడ్కి
గడుమోసిపర్వతాకారంబులగుచు ♦ గడువేగదరగ లాకసమప్పళించె
బలితంపురామభూపాలునిబాణ ♦ ములుపెక్కుచాట సముద్రునినోట
క్రమ్మడులాలల కైవడినురువు ♦ లమ్మహోవీచుల యందుబెల్లెసగి
సారిదినేలోకంబు జొత్తున్నాడిక్కి ♦ ధరియింపరాక యెంతయుడల్లడిల్లె
బలనిధియాదక మాస్వాదింపవచ్చి ♦ మలుగకరామాస్త్రమహిమకునులికి
మొగుళులుమగిడివెమ్మిచుబోవుభంగి ♦ బొగలెడ్రవ్వఁ బారిపారినెగసె
నొఅయుచురాక్షసులొఅలుటజూపు♦ తెఱగుననొఅలెనెంతేజంతుసమితి
మనుకులవల్లభు మార్గణవహ్ని ♦ తునుకసొచ్చిన సముద్రునిచిత్తవృత్తి
ఘనతరంబగు నహంకారాదులెల్ల ♦ బెలుపేదినిలువక పెడబాయుకరణి
ద్రై లేయులెల్ల భాతాళంబుఁజొచ్చి ♦ భీతిల్లిపాతిరి పెక్కుదిక్కులకు
దనచేతినింకక తనరినవార్ధి ♦ ననయంబునింకఁ దు ననివచ్చుచున్న
యినకులబాణాగ్ని కెమరుగావచ్చి ♦ యనువుగా నాలింగనము చేసెననగ
నుడుగకంతయువడి నొడగూడిలోని♦బడబాగ్నివారిదిపై మడజొచ్చి
నప్పుడులత్కృణుం డంతకుభంగి ♦ నుప్పొంగి రౌద్రసం యుక్తుడై యున్న
యన్నచందముజూచియళుకుచువచ్చి♦ మున్నీటికెడసొచ్చిమోడ్పు కేలమర
మానవేశ్వరయిది మథనంబుసేయ ♦ రానికాలునివీర రసవార్ధిగాదు
మానవేశ్వరయిది మథనంబుసేయ ♦ రానిరుద్రునిరోష రసవార్ధిగాదు
ఈనీరునిబ్బంగి నెరయింపదొడగె ♦ మానకిప్పుడునీదు మార్గణవహ్ని
వెలికినేతెంచి దిగ్వలతితోగూడ ♦ గలయలోకంబెల్ల గాల్చునోతగదు

సర్వజగద్ధిత చరితంబు బూని ♦ యుర్వీశయీ కోప ముపసంహరింపు
నీ కోపమునకు నీనీరధియెంత ♦ తే కార్ముకంబింక దెగఁగొనకధిప
యనివిల్లునట్టిన నతఁడీకకోప ♦ మినుమడింపఁగఁగను లెఱుపునొందె
యంబకంబేల నాయ బకంబులకు ♦ యంబుధినిఁకింతు ననినచందమున
గ్రూరదృష్టుల గనుగొని యూడుగఱచి ♦

దోరిరముద్రుండ దోడవునాకు
నీనీరునింకించి నీయందుఁ గలుగు ♦ వానినన్నిఁటిని వడినీఱుఁజేసి
భర్జింతునీవింక బంటవై నిలువు ♦ దుర్జనత్వమునను దొడరినాయెదుట

—:* శ్రీరాములు సముద్రునిపై బ్రహ్మాస్త్ర మే రుట *:—

యిదెతొడిగెదబాణ మేనారినన్చు ♦

నదలించి యపుడు బ్రహ్మాస్త్రంబు దొడుగ
బ్రహ్మాయునింద్రుండు భ్రమఁగానరై ♦ బ్రహ్మాండమెల్లను బగిలినట్లయ్యె
భువనంబులెల్లను బొగిలినట్లయ్యె ♦ భువనత్రయములోనిభూతంబులఱచె
గలయుంగదిశల జీకట్లగ్గలించె ♦ వెలుఁగవుర విచంద్ర విపులబింబములు
అళనులువడియె మహానీలమడరె ♦ నశరీరియొఱలె మధ్యాహ్నులెగసె
నుడుగక యొక్కమోతి యూనొక్కమోసె ♦

జడధి యప్పుడుగాహ సమితియుదాను
బొంగెల్ల నెక్కడబోయెనోయనఁగ ♦ దుంగ ఫేనములెందుదూలెనోయనగ
బటుఘోష మెమ్మెయి భాసెనో యనఁగ ♦

జటులోగ్రవిష మెందు సమసెనో యనఁగఁ
బెంపెల్ల నెక్కడఁ బెట్టెనోయనఁగ ♦ సంపెల్ల నెక్కడఁ జొచ్చెనోయనగ
భంగంబులేకయు బరికించిచూడ ♦ భంగంబునందాన పట్టనంబరఁగి
సత్త్వంబుచెడియునాశ్చర్యంబుగాఁగ ♦ సత్త్వసమ్రుండై చలనంబు నొంది
భ్రమణంబులేకయు భ్రమణంబునొంది ♦ యముకవేగంబుననధికతదక్కి
యారాముచేతి బ్రహ్మాస్త్రబుదనకు ♦ బీరంబుచెడివచ్చి బిందువైయుండె
వరమునబెరుగురావణుమస్తకములుకరమరుదారనొక్కటద్రుంచుకొనుకు
గడగిరాఘవుఁడంపగమినాడినేయ ♦ బడబాగ్నినిడినేట బదనిడుకరణి
జింతింపజీవనా జీవనంబెత ♦ యింతియకాకని యిబ్భంగిమతియు
నాసముద్రుండిప్పు డఖలంబుచూడ ♦ భాసురరత్న ప్రభాయుక్తుడగుచుఁ
బ్రజ్వరిల్లెడుపెను పడగలతోడ ♦ నుజ్వలదహికోటి యొక్కటగొలువ
గంగాదిసద్ధదు లెల్ల గడకతోనడువ ♦ మంగళబహుపుష్ప మాలిక లెఱయఁ
దలకొనిజలచర తతులోలినడువ ♦ జలనిధిసనుదెంచి నాష్టాంగ మెఱఁగి

కరపద్మములు మోడ్చికడుసంభ్రమమునసరవరాగ్రణికిసస్నుతివిన్నవించె
నేనుమీయులుకకు నెంతటివాఁడ । భూనాథనీవాది పురుషోత్తముడవు
వాయుభూజలనభో వహ్నులాదిగను।నీయాజ్ఞ గోనివి నిక్కువంబరయ
నీయందునున్నవానికి లెక్క లేవు।నీయధీనంబులు నిఖిలలోకములు
తప్పునేసితినని దండింపవలదు। చెప్పుమేపనియైనఁ జేసెదగాని
యనివిన్నపముసేయ నంతనారాము।గనుఁగొనియప్పుడు గంగాదినదులు
ధరశిరములుమోవ దండములెట్టి।కరములు ఫాలభాగంబునఁజేర్చి
శరణార్థులమురామ జగదభిరామ।కరుణింపవేమమ్ము కరుణాసముద్ర
యభయంబు వేడెదమయ్య యిందఱము।నభినవంబుగనునీయబ్ధికుగాచి
శుభతరమంగళసూత్రమున్నిలుపు।త్రిభువనాధీశ్వర దీనమందార
యపరాధిగాచుట యదియెనీగుణము।కృపజూచిరక్షింపు గీర్వాణవంద్య
నీమహిమలనెంచ నేరవుశ్రుతులు।నేమెంతవారము యిటమిమ్ముబొగడ
దేవతామయుఁడవు దేవదేవుఁడవు । కావనభోవను గర్తవునీవ
భూమీశలోకేశ భూరిప్రకాశ।భూమిజాహృదయేశ పుణ్యస్వరూప
యనియిట్లునందు లెల్ల నభినుతుల్ సేయ।వినియప్పుడారామవిభుఁడవారలను
మన్నించిభయమెల్ల మానుడటన్న।నన్నరనాథున కబ్ధియిట్లనియె
సరసిజోదరపాద జననుతచరణ।శరణాగతార్తరక్షక దివ్యమూర్తి
తరుచరసేన యుద్ధతినేగునపుడు।శరిధికరాదులఁ గదలంగసీను
ఉప్పొంగికయ్యాల కొత్తిబెల్విరిసి।తప్పింపనమ్మారుతముజూచి మోయఁ
గడలేకమిగుల నగాధమైయుండు।సుడివోడమింప నాసాధుపువాటింప
నలరిసేతువుఁగట్టియెఁనునడుపు।మనఘువిక్రమ యూరకైననునడుపు
మనినరాఘవుఁడమోఘాస్త్రమబ్ధిశు।పనుపునమరుభూమిపై బ్రయోగింప
విలసిల్లుశయ్యంపవేఁడిమి చేత।నలవకందులనీకు శోషింపఁజేసి
యామరుభూమి కుదాత్తుఁడై సర్వ।కామసమగ్రంబుగా వరంబిచ్చె
నదిమరుదేశమై యంతినుండియును।పదకయమ్మాడ్కి వర్ధిచుచుండె
మఱఁడఁగఁజనుదెంచె మనుజేశుశరము।తగనబ్ధిపూర్వవిధంబుననుండె
నప్పుడంభోనిధి యనియె రాముసకు ।

నాప్తాగుసయమునకొప్పువాక్యముల

మీతండ్రిదశరథ మేదినీశ్వరుఁడు।ధ్రువతేజుడవయుద్ధమునఁబెనుపొంది
నన్నుమోదళకఁగొనినరనాథపోయి।మన్నించియప్పుమగుళవీడ్కొలిసి
పుతేరవచ్చితి భూతలాధీశ।యిట్లైఅంగునమీకు నేఁదక్కినాఁడ
దొరకొనికట్టు సేతువురాఘవేంద్ర।తరుచరసేన యుద్ధతినడపింపు

—*: శ్రీరాములు సుగ్రీవునితో సేతువుగట్ట నాజ్ఞాపించుట :*—

మనవుడురఘురాము డర్కజుజూచి♦పనుపుసేతువుగట్టఁబ్లుఁగపుంగవుల
రయమునసప్పుడువినందనుండు♦ప్రియమునఁబంచెవారిదిగట్టుడనుచు
జనిరఁగదుండును జాంబవంతుండు♦ఘనులైనయనిలజగజవాతులును
పనసుండునలుఁడును పావకనేత్రుఁడునుగంధమాదనుండునుగవయుండు
కరమొప్పనీలుఁడుఘనుడుతారుండు♦శరభుండుబుషభుండుశతబలిబలుడు
హరిరోమవంతుండు నటసుషేణుండు♦సారిదిగేసరియును జ్యోతిర్ముఖుండు
దదిముఖుండును వేగదర్శియుమరియు♦నదికులు కపిసైనికాదిపులెల్ల
క్రమాకులుగొండలు మల్లటిగొనగి♦వీకతోగొనివచ్చి విషదిలోనైన
నొకటియుసీటిపై నుండకమునుగ♦వికలులైకపులెల్ల వెఱగందివచ్చి
పతికిఁజెప్పటయు భూపతియాత్మలోన♦ఁతివిస్మయంబంది యబ్ధికిట్లనియె
నిదియేమికపివరు లిబ్భంగిదెచ్చి♦నడలకతరులు పర్వతములువైవ
నొకటియునీటిపై నుండకీదనిన♦సకలాబ్ధిపతికి నాజలదియిట్లనియెఁ
బరమేశవిక్రము లోపలికివ్యవఁ♦బొరిపొరిజలచరంబులు క్రమి గెవయియు
నమరాంగశతయోజ నాయతంబగుచు♦

దిమియనుత్స్యంబు దిగురునాలోన

క్రిమింగునామీనుదిమిఁగిలంబోటి♦క్రిమింగుగామత్స్య బుమిగు దద్దిఁము
ఇటుల లెనొండొంటినెఱగొనుచుండు♦జటులసత్వంబుల సంఖ్యముల్ దేవ
యనవినియట్టి మహాబుధగట్ట ♦ననువేదిచెప్పవే యబ్ధీశయనుడు
నినకులాధీశ్వర యీనలబరు పు♦ఘనుడైన యావిశ్వకర్మనందనుఁడు
భానుకులేశ యుపాయజ్ఞుడితఁడు♦దానంతయును దమతండ్రిచేనేర్చె
వడివానిచేఁదప్ప వననిదిబట్టు♦వడదదియెట్లన్నవసుధేశవినుము
శిశువేళవిద్యాద్రి చేరువనడవి♦బసుకణ్వుడనుమని పజ్ఞనాడుచును
మునియస్థానమిమ్ములజేయఁబోవ♦మునివేల్పులనుబట్టి మోరితోపునను
వనదిలోపల భాటివై చెనీనలుఁము చనుదెంచియమ్మని చయ్యనెరిగి
చాఁగనోపించి శపుగావింస♦భాలుండుతగడని పరగజింతించి
తనసొమ్ముపోకుండదాదెచ్చుటకును♦వనువుజితించియా యర్భకుజూచి
తనతపోమహిమ సత్తాపసోత్తముఁడు♦ఘనతరంబగునొక్క కట్టడసేసె
నీయబ్ధిలోపల నేతృణంబైన♦భాయకవీడీమి పట్టివైచినను
అవిదేలుగాకని యవ్వరంబియ్య♦నవియంతలోదేల నతడుగైకొనియె
నదిగాకదేలెడు నతనిచేగిరులు♦వపలకనేగట్టు వడియెదనిపుడు
ధరణీశయీవార్ధి దగగట్టునంత♦తరుధక్తిమైగొల్చి యుండెదనలుని

రప్పింపుమనవుడు రఘుకులో త్తముడు♦రప్పిచియ త్యాదరంబునఁజూచి
యోవనచర రాయ యోమహావీర♦నీవిక్రమంబెల్ల నీరధిసెప్పెఁ
గానసీవిపుడబ్ధిఁ గడఁతోడుతను♦బూనికఁగపులచేఁ బొంకంబుమాఱఁ
దరుగిరులండఱు తారతెచ్చెదరు♦ వెరవొప్పనసదృశ విద్యయోర్పడఁగఁ
గట్టుమంభోరాశి గడకతోనీవు♦నెట్టననీలావు నేర్పునమెఱసి
యనవుడుగరయుగంబర్థితోమొగిచి♦వినయంబుతోరామవిభునకుననియె
నుర్విపై నేనిట నుదయమొ దుటకు♦నుర్వీశకలిగెఁ బ్రయోజనంబిపుడు
దేవయీజలధి బందించెదబనుపు♦మావెరవెల్లను మాతండ్రిచేత
ధారణీతలనాథ తగనేర్చినాఁడ♦ నారయదేవర యానతీఁజేసి
నానేర్పుమీయొద్ద నరనాథ చెప్ప♦ గానేలయిపుడు సాగరముబందించి
చెచ్చెరదేవర చిత్తంబువడిసి♦మెచ్చించువాఁడ నమ్మికఁబంపుమనుడు
నలినాప్తకులమణి నలునిఁబంపుటయు♦నలునితోఁగూడ వానరసేనలెల్ల
నేలయునింగియునిఖలదిక్కులును♦వాలినయూర్వుల ప్రవ్యాప్తిజేయుచును
ఆయుతశైలవ్యూహావళివైచి♦తోయదిగట్ట నుద్యోగించిరపుడు
రామచంద్రుండను రాజుగణేశు♦దామదిలోపలఁ దలఁచిమొక్కుచును
అరయోజనంబైన యద్రిసుగ్రీవు♦డురవడిఁగొనివచ్చి యుర్వరపగులఁ
గలయంగదేవతా గణములువొగడ♦నలవునఁదొలితొలి వలుచేతికిచ్చి
దొరకొనినలుఁడును దోయదియందు♦

వెరవారనిలిపె నవ్విపుల శైలంబు
తనచేయుసేతు బంధమునకురాము♦ననుపమకీర్తికి నావిభీషణుని
వినుతపట్టమునకు విశదప్రభాతి♦దనరారుశాసన స్తంభంబుమాడ్కి
నంతనానరవీరు లాశావిధాన♦మంతయుఁదారయై యద్రులుదరులు
నవలీలబెఱుకుచు నవిదెచ్చినలుఁ♦కవసరోచితముగా నందియిచ్చుచును
ఒకకొండపైనుండి యొకకొండపైకి♦బ్రకటజవంబులొప్పంగదాటుచును
గెరలుచునొకకొన్ని గిరులెత్తికొన్ని♦గిరులక్రిందలబెల్ల గిల్లవైచుచును
గొండలుతలనెత్తి దునిసియాడుచును♦దెండనికొందరఁ దిట్టనవ్వుచును
గొండపైగొండయా కొండపైగొండ♦

నొండొండడొల్ల యుండఁబేర్చుచును
నిమ్నులగిరులందియిరుచేతులందు♦నిమ్మపండులమాడ్కి నెగరవైచుచును
నొకడుకొండలమోచి యురవడినడవ♦

నొకడదిపడద్రోచి యుబ్బియార్చుచును
దాటియాకొండ లుద్దండతబట్టి♦ మీటుదునానీవు మెచ్చుంగననుచు

సీతరులీగిరు లింతవేగరమె ♦ త్రోతునానలునియొద్దకు బాఅనిపుడు
అనిబాసలిచ్చుచు నగ్గించుకొనుచు ♦ వనచరులిబ్భంగి వడిదెచ్చి తెచ్చి
తరువులునగములుతగనిచ్చుచుండ♦దొరకొనినలుఁడుసేతువుగట్టదొడఁగె
ము-దటిచందాన మునుఁగకయుండె ♦ నఁడొక్క-పైన నయ్యంబుధిలోన
వట్టిచందంబున నాకపికోటి ♦ గట్టెనుగటకటా కష్టజీవనము
గలిగెనాకనిమదిగలఁగెడుమాడ్కి-♦గలయనంభోరాశిగలఁగెనెంతయును
శలుఁడునిమ్మెయిఁ బదునాల్గు యోజనము♦

ఒలవడఁ దొలినాఁడె యబ్ధి బంధించె
నంతసూర్యుడుగ్రుంకనాసేతువునకు ♦ నెంతయుబలుకాపులిడివలీముఖులు
వచ్చివేలముల నివాసస్థలములఁ ♦ జొచ్చియొ తేనియు సొంపుతోనుండఁ
గృతకృత్యుఁడగురాము కీర్తిపుష్పము లు ♦ చతురతమై నెదచల్లినయట్లు
కరమొప్పఁజుక్క-లు గాన్పించెనంతఁ♦ జిరకాలములసీమ శిశువులమాను
పొలుపొందుకలుపల పోరానివిందు ♦ కలసినజక్క-న కవఁ బాపుమందు
పాలవెల్లినిద్రచ్చి పడసినవెన్న ♦ శాలియూదలపూవు చుక్క-లనవ్వు
నెరిచకోరములకు నెలనెలపంట ♦ యురువేదివిరహుల నుడికించుమంట
గగనంబుతొడవు దొంగలగుండెదిగులు♦ నొగినబ్ధిఁబొంగించునూరటపట్టి
హరిహరబ్రహ్మల యానందదృష్టి ♦ సరసిజరిపుఁడైన చంద్రుఁడుఁవొడిచె
నినుపారికలళాంబునిధి వెల్లివిరిసె ♦ ననఁగవెన్నెలపర్వె నటనిద్రలేక
యెన్నఁశోకోసీతు వేముగట్టదము ♦

ఎన్నఁడొకోలంక యేము నూచెదము
ఎన్నఁడొకోదానవేంద్రుండఁగూలు♦ నెన్నఁడొకోసీతయీరాముగూడు
నెప్పుడువేగునో యీరేయియిఁక ♦ నప్పుడువచ్చితి మాత్మలోసొలసి
యేలవచ్చితిమి రేయెల్లనందుఁడి♦ యోలిసేతువుఁ గట్టుచుండకమనము
అనుచునజ్ఞానసు లందఱునట్లు ♦ మనమునఁజింతించి ముక్కు-వల్దక్కి-
యీరేయిగడపి సంధ్యాదులుదీర్చి ♦ చారుతరంబుగా సకలవానరులు
నొండొరుఁజేరుచు నుత్సాహమొప్ప♦నొండొరుఁగడువంగ నురవడితోడ
బృథివీధరంబులు పృథినీజములునుఁ♦ బృథులసత్వంబునఁ బెఱికియే లెంచి
యంబుధిలోవైవ నపుడుసుగ్రీవుఁ ♦ డంబరవీథికి నరిగివేగమున
పెరవారఁగాఁబట్టి వింధ్యాద్రిశిఖర ♦ మరయోజనము నిడువైనదివిటీచి
యాసుషేణునిచేతి కందిచ్చుయును ♦ నాసుషేణుండిచ్చె నానలుచేతఁ
నారాతనూజుండు దర్దురశైల ♦ మారూఢగతిఁదెచ్చి యబ్ధిలోవైచె
మలయాద్రిశృంగంబు ప్రమాఁకులతోడ ♦ నలునకునీలుఁ డున్నతగతినిచ్చె

ద్వివిదుండుమైందుండు దెచ్చియావార్ధి ♦ గవగూడివైచిరి గ్రావంబులెత్తి
గజుడుగవాక్షుండు గంధమాదనుడు ♦

భుజబలాఢ్యుడు శర భుండును గవయు
డిలచలియింప మహేంద్రాద్రిశిఖర ♦ ములుదెచ్చివై చిరి మున్నిటిలోన
నవియెల్లమునుగకయావేళనలరు ♦ తవిలియుబుధిగట్ట దరుచరులిట్లు
ప్రకటించితెచ్చు పర్వతములుదరులు ♦ నొకకేలనంది పయోనిధియందు
ననుపంగగనుగొనియుగ్రకోపమునగనలు మంబలిమైగరువలిసుతుడు
చయ్యనసేతు యోజనములకొండ ♦ నయ్యెడగొనితేర నదిరామ డెఱిగి
యనయంబునిరుగేల నదవనజ్ఞ ♦ యొనరింపనట్లని యొనరించెనలుడు
అప్పుడుకపిసేనయార్పులమోత ♦ యుప్పొ గివారాశియుబ్బెడుమోత
తరుగిరు లొండొన్టి దాకొడు మోత ♦

తరుచరు లొన్డొరు ల్తగబిల్చు మోత
కుదిసిభూతంబులుఘోషిం చుమ్రోత ♦ వదలిదిగ్గజములు వాపోవుమ్రోత
కడునగ్గలంబుగా గగన బుమ్రట్ట ♦ నడుగకపెల్లైన యురవుచింతింప
బృందారకాసుర బృందంబులెత్తి ♦ మందరగిరియెత్తి మథియించునాటి
యమృతాబ్ధిమోత యోయనగనామోత ♦

కమలభవాండ దిక్తటమును నిండె

సంతటమధ్యాహ్న మైనవానరులు ♦ శాంతిఁబుచ్చుటకు వృక్షంబులుచేరి
పటుతెఱింగులమంచి ఫలమునునమిలి ♦ నెలవుఁజల్లని నీల్లొప్పఁద్రావి
నీడలనొక్కింత సిలిచిక్రమ్మఱను ♦ వేడుకరెట్టింప వేఁబుమిగుల
నాకొండలెత్తితే నరుగుచుండుకొండ ♦ తొకొండలనువేగ నెత్తితెండనుచు
పెక్కైకనతరువులుపెక్కైకనగిరులు ♦ పెక్కుమొత్తంబులై పెక్కునఁదెచ్చిఁ
యారకనలునకు నొప్పించువాగ ♦ వారిధిలోప వైచెడువారు
నటనెదురేగి పెల్లుదుకొవ్వారు ♦ నిటఁదెచ్చిచేరువ నిడియెడివారు
నలుఁడందుకొనఁగవానరులందియొసఁగ ♦ బలుతరుగిరులనిబ్భంగిమర్మాడు
ఆసేతువిరువది యాఱుయోజనము ♦ లీసునబధింప నినుఁడస్తమించె
నప్పుడుసుగ్రీవు డాదిగాఁగపులు ♦ చెప్పిరప్పనులెల్ల శ్రీరాముతోడఁ
జెప్పివేలమునకుఁ జెచ్చెరవేగి ♦ రెయిప్పెడుసుఖనిద్ర నుండిరాత్రి
గడపుటయును రేపకడపటిమ ఘులు ♦ వడినందఱునుగూడి వారిధీఁగట్ట
నేమేమెతెచ్చిద మెల్లభూజముల ♦ నేమేమితెచ్చిద మెల్లకొండలను
ననిపాటితరువులు నద్రులుఁదెచ్చి ♦ వనధిలోపలఁ బడవైచెడివారు
కొందఱంతియఁగనుఁగొనుచుండువారు ♦ కొందఱునీడలగూర్చుండువారు

కొందఱుసేతువు గొలఁపెట్టువారు ♦ కొందఱునిద్రలఁ గూర్కొనువారు
కొందఱు తెలినీరు గ్రోలెడివారు♦నందఱునీక్రియ నలసులైయుండ
నప్పుడురవిచంద్రుడైతనువొసఁగె♦నప్పుడింద్రుఁడు నించెనమృతంపు వాన
యప్పుడుచల్లఁగా ననిలుండవీచె♦నప్పుడు పొరభం బానందమొసఁగెఁ
దరుచరులంత నుత్సాహులైశైల♦తరువులంబుధి మహోద్ధతిఁదెచ్చివైన
నారభసంబున గతిభీతినొంది♦వారిధిలోన జీవంబులన్నియును [చును
దెరలుచునొరలుచు దిరుగఁబాఱుచును♦నెటియుచునటదల లెత్తిచూచు
ముండటిపగిది నమోఘబాణంబు♦ప్రమందింపవచ్చెనో మమ్మెల్లననుచు
దలఁచియంతటిలోనఁ దగిలినభీతిఁ♦దెలిసిసేతువుగట్టు తెఱఁగుగా నెరిఁగి
మరిసంతసంబులు మదిలోనఁగలిగి♦వఱులనిజేచ్ఛల వర్తించుచుండెఁ
బంధురంబుగఁ బిపతులునాఁడ్డిఁ♦బాఁధించి రెలమినే బదియోజనములు
రవిగ్రుంకెన త మర్కటనాథులెల్ల♦నవిరళలీల సంధ్యలువార్చిరంతఁ
బ్రతిబుమెఱయంగఁబదియోజనంబు♦లి తియగట్టుట యెల్లియూజలది
యవధూవసరమునన ర్వీశుఁజేరి♦ముదమునఁగపిరాజముఖ్యులుమొక్కి
పనివిన్నపముచేసి పరవసంబొప్పఁ♦దనితరువులు మహాశైలఁబులెత్తి
యనుపమలీలమై నలిశీఘ్రవృత్తిఁ♦గొనివచ్చినలుసకుఁ గొమ్మనియొసఁగ

—:* శ్రీరాములు సేతువునుజూచి సంతోషించుట*:—

నప్పుడుశ్రీరాముఁ డాసేతువెల్లఁ ♦దప్పకగనుఁగొను తాత్పర్యమొప్ప
వనధీశ్వరుండును వసచరాధిపుఁడు♦దమజనాయకుఁడును దనుఁజేరికొల్వ
సౌమిత్రికరము పై సౌభాగ్యలీల♦వామహస్తముఁజేర్చి వడిఁగట్టమీఁద
సన్నపుదరహాస చంద్రికల్ వొలయ♦నవ్వరనాయకుం డటఁజూచువేళఁ
దరుచరేశ్వరులెల్లఁ దరువులుగిరులు♦బిరుదులై దడిఁబేర్చి పెకలించితెచ్చి
నలుచేతిఁగొసఁగఁ నానలుఁడవీపుచ్చి♦తలకొనికట్ట నాతరినొక్కయుడుత
గొబ్బునసేతువు గొనసాగవలయు♦నిబ్బలియులకుఁ దోడేసెగావింతు
ననుచుశ్రీరామునియడుగుఁదామరలుమనమునఁజేర్చియమ్మనుఁజేసెనెదుర
నచ్చపుభక్తితో నటవార్ధిమునిఁగి ♦వచ్చితానిసుకలో వడిఁబొరలాడి
తడయకచనుదెంచితనమేనియిసుక♦వడిఁగట్టపైరాల్చి వనదిలోమునిఁగి
తేలిగట్టునకేగి తిరుగఁగఁబొరలి♦వాలినభక్తితో వచ్చివిదులెల్ల
నివ్విధఁబుననుండ నినకులాదిపుఁడు♦దవ్వులఁబొడగాంచి తమ్మునిఁజూచి
పాఁదుగాలక్ష్మణ పోర్లదేచూడు♦ముందఱి నొకతరుమాషకంబెలమి
నామీఁదభక్తి యున్నతగతిఁబూని♦తామేనుజలములఁ దడిపిగట్టునకు
జనివేగనిసుకపైఁ జల్లాడితిరుగఁ ♦జనుదెంచికొండల సందునరాల్చి

కరమొప్పుచున్నది కపికులాధీశు ♦ లరుశక్తిదరుగిరు లొగిదెచ్చుచోట
దా నెంతయునిమది దలపక్రేమ ♦ బూనిసహాయమై పొదలుచున్నదియు
కనుగొంటివే యన గమలాప్తవంశ ♦

కనుగొంటిభవ దంఘ్రి కమల యుగ్మమును
నెవ్వడుమదిఁల్చి యెనగుదృణంబు ♦ నవ్వేల్పుగిరిబోలు ననినగాకున్నె
కావునభక్తియ కారణంబనఘ ♦ ననవుడుముదమంది నలినాప్తసుతుని
గనుగొనిమతిదాని గనుగొనువేడ్క ♦ బెరగొనుచున్నది ప్రేమనిచ్చటికి
దెమ్మన్న వేగంబె దెచ్చిసు గీవు ♦డమ్మహాత్ముని చేతి కందియిచ్చుటయు
బలుదెఱంగులజాల బస్తుతిజేసి ♦ కలిఁదఱిణకరా గ్రమునదువ్వుటయు
నలయుడుతకు వెన్క ♦మ రేది రేఖ♦చులుకనై చూడ్కులసుఖకరంబుగను
నెంతయుసంతోష మినుమడింపంగ ♦ నంతలక్ష్మణుడును నబ్ధినాయకుడు
దను జేశ్వరుండును దరుచరాధిపులు ♦ ననయంబుసంతోషమతిశయింపంగ
నందందగైకొని యలరుచునుండ ♦ జందనమందార చంపకక్రముక
పున్నాగసహకార భూరుహప్రతతు ♦ లున్నచోవిడిపించె నుర్వీశుడంత
హనుమదంగనీల హరిరోమకుముద ♦ పనసాదివానర ప్రముఖులుగూడి
కనుగొననాశ్చర్య కరమైనయట్టి ♦ ఘనతరంబైన యాకట్టపైనిలిచి
బాపురేయి త నేర్పరియొకోనలుడు ♦ రూపింపబెద్దయు రూఢికెక్కి
యరుగుదీర్చినమ్మడిక్ నలఁడదీర్చె ♦ దొరకొనిసేతువు మదిదాకననుచు
దనబాహుబలమున ద్యనిద్యకలిమి ♦ ఘనమైనసేతువు గట్టెనీనలుడు
అదిశతయోజనం గైనట్టివిడుపు ♦ పదియోజన బుల పరపునుగలిగి
వెలసినమలయ సువేలాచలములు ♦ నొలవియెంతయుజూడ నొప్పవహించి
మెలగియాడెడు గండుమీలమైరుచులు ♦ వెలిగెడుచుక్క లవిధమునసుండ
నిరుదెసనల్లనై యేపారునబ్ధి ♦ కరమొప్పుచున్న యాకాసంబుగాగ
గలయంగదీపించె ఘనసేతునపుడు ♦ వెలసినసహస్ర వీథిచందమున
దనుసట్టుగాంచిన తనపేర్మిజూచి ♦ తనరారమన్నింప దగుసనిరామ
విభుడాసముద్రుని వేఁడుకతోడ ♦ నభయపట్టనుగట్టె ననమించిమతియు
నప్పుడుదేవత లామింటనుండి ♦ యప్పౌరుషము గన్నులారంగజూచి
నిక్కంబునిట్టిద నీచుమృదూక్తి ♦ జక్కనేలగు దండసాధ్యుండుగాక
యటువేడుకొనుటయు నబ్ధిగైకొనమి ♦ నిటుసేయనేరడే యిటుగు లేశ్వరుడ
చేకొనియెవ్వడ సేతువుచూచు ♦ జేకొనియెవ్వడీ సేతువుదలచు
నతనికిజయ బు నతులకీర్తియును ♦ వితతపుణ్యంబులు వేవేగగలుగు
నెంతకాలంబేని నీసేతువుండు ♦ నెంతకాలంబేని నీయబ్ధియుండు

సెంతకాలము రాఘవేశ్వరుకీర్తి ♦ యంతంతకెక్కుచు నానందమొసగు
నవిమదిలోపల హర్షించుకొనుచు ♦ దనువునబులకలు తఱుచుగానెగయ
బువ్వులవానలు పొరిఁబొరిగురిసి ♦ రవ్వేళ దేవతూర్యంబులుమ్రోయ
నప్పుడురఘురాముఁడానంద మొందియొప్పసేతువుఁజూచియొనరనిట్లనియె
నెలమితోనీసేతు వెల్లకాలంబు ♦ నలపేరసేతువు నాసొప్పఁగాత
అనుటయురఘురాము నాసతినలునిఁ ♦ గనుఁగొనిపొగడిరి కపివీరులెల్ల
ముదముతో నపుడు సముద్రుండు రాము♦

సదనంబునకు సైన్య సహితంబు గాఁగఁ [ములు
బొలుపారదోడ్కొని పోయిదివ్యస్త్ర♦ములునుదివ్యాంబరములు భూషణ
నొకవజ్రకవచంబు నురుభక్తినిచ్చి♦యకలంకచిత్తుఁడై యారాముజూచి
రామభూపాలక రాజపుత్రులకు ♦ నీమునివేషంబు లీలయుద్ధములఁ
జారువస్త్రములుభూషణములునిపుడు♦మీరుధరింపుడిమ్మొయినుచితంబు
అనవుడువ్యాంబరా భరణంబు ♦ లనుపమ గంధమాల్యాదులుదాల్చి
చారులేజములభాస్వర మూర్తులగుచు♦

నారవి చంద్రులో యన నెలుఁగుచును
వననిధియపుడు దీవనలతోననుప ♦ ననిలజనీలుర యంసంబులెక్కి
సకలదేవతలును సమ్మతిసేయ ♦ సకలలోకంబులు జయపెట్టుచుండ
సకలతరంగిణీశ్వరు వీడుకొలిపి ♦ సకలేశ్వరుండన జన్మ్యుండుదాను
రమణీయమైనట్టి రాజసలక్ష్మి ♦ సీమంతవీథిపైఁ జెలఁగెడుమాడ్కి
మునుకొని లంకాభిముఖుఁడునై నడిచె♦ఘనమైన సేతుమార్గంబునవేడ్క
దగవిభీషణుఁడు గదాహస్తుఁడగుచు ♦ మొగిఁగపిసేనకు ముందటనడిచెఁ
దనమంత్రులునుదానుదర్పంబు మెఱసి♦వినుతవిక్రముఁడునువేలాద్రినుండి
మిగులమొత్తంబులై మిన్నందియుంది ♦ నగచరసేనలు నడువంగఁజొచ్చె
వడిఁగొనిసేతుక్రేవల వచ్చువారు ♦ విడువకత్రోవల వెనవచ్చువారు
వేడుకతో వినువీథిజన్యారు ♦ నాడకాడకు గుమ్మలై యేగువారుఁ
దోయధిలోన నీదుచువచ్చువారుఁ ♦ బాయలుగాఁగూడి పఱుగిడువారు
నప్పుడుసేనలయార్పులమ్రోఁత♦యుప్పొంగివారాశియురుఘోషమడచె
దివియుఁబాతాళ బుదిక్కులుభువియు ♦ నవిరళగతిచేత నల్లలనాడఁ
గడునొప్పసేతువుఁ గడచియిబ్భంగి♦విడిసెరాఘవుఁడు సువేలాద్రియందు

—:* శ్రీరాములు సువేలాద్రి చేరుట *:—

దడయకవనచర దళములేతెంచు♦కడుసంభ్రమముఁజూచి ఘనధనుర్ధోష
మడరింపబ్రహ్మాండమవిసినట్లయ్యె నుడువీథిజక్కులునుర లెమ్మోయుచును

బెడిదంబుగాభూమి బెగడొందియడరె।నుడుకారివై దేహియుల్లంబు చెలగె
ఖండపరశుశిరఃకంపంబుఁజేసె।దండిలాతుసులెల్లఁ దల్లడపడిరి
చారులచే రామజననాథురాక।యారావణుఁడువిని యఖిలరాతుసుల
బిలిపించి నవరత్నపీఠంబునందు।గొలువుండెనసురులుగొలువఁబెక్కండ్రు
అంతనావృత్తాంత మంతయునెరిగి।చింతించిచికై కేశి చిడిముడితోడ
వంతగుందుచుమాల్యవంతునిబిలిచి।యెంతయుబొగలుచుననియెనాతనికి
అలఘువిక్రమశీలుఁ డారామవిభుఁడు।చలమున వానరిసైన్యంబుతోడ
విడిసెనువేలాద్రి వినుమిఁకలఁక।చెడుఁనుదప్పదు బ్రహ్మశివులుగాచిననుఁ
బదుఁడింకమనము నప్పజ్ఞకంతునికి।విదితంబుగాసీత విడుమనిబుద్ధి
చెప్పివత్తుమనీతి శీఘ్రుంబయిపుడు।చెప్పినమనబుద్ధి చెవియూనివినుఁనె
యైననుతలిదండ్రు లైనట్టివారు।తనయుండుధర్మంబు దప్పినడిచినను
దగబుద్ధిచెప్పుట తగవుధర్మంబు।లగునంచుఁజెప్పదు రనఘాత్మబుధులు
వినుమున్నెనాకు నావిశ్రవసుండు।వినిపించెనంతయు విశదంబుగాఁగ
ననుచుదేవరహస్యమతనికిఁజెప్ప।వినిమాల్యవంతుండు వెఱగందకూఁతుఁ
గనుఁగొనియదియట్ల కాకేలపోవు।మనబుద్ధివినఁడని మానంగరాదు
అమ్మనీవునునేను నద్దశాస్యునకు।నిమ్మహామంత్రంబు లిన్నియుఁజెలియు
జెప్పుదుమనయు మీస్థితిగతులెల్ల।నిప్పుడెగదలుద మిదివేళగాన
వలనొప్ప నావిశ్రవసునియాపలుకు।దలగబ్రహ్మాదులు దప్పింపలేరు
చెప్పుమునీవు నేర్చిననీతులెల్ల।నొప్పగననవుడు నువిదయాఁతఁడిట్లు
పసిఁడిపల్లకిమీఁదపరఁగఁగూర్చుండి।యసమతోనచ్చరయతివలుమోయ
ధవళాంబరంబులు తగుఁబట్టుగట్టి।ధవళచామరములు ధవళమాల్యములు
ధవళగంధంబులు ధవళాకృతములు।ధవళభూషణములు తలకొన్నిసేమ
నవిరళంబుగఁదాల్చియితివై భవమునఁదవిలిడవ్యాంగనాతతివెంటనడువ
సుతభృత్యహితబంధుసోదరుల్‌నడువ।మతిమంతులైనట్టిమంత్రులునడువ
శ్రుతిపాఠతంత్రులుసూనృతోక్తులు।వ్రతధర్మగుణచారువర్తనుల్‌నడువ
గిన్నరగంధర్వ గీర్వాణసిద్ధ।పన్నగాసురయక్ష భామలునడువ
వంకృతియనుమాల్యవంతునివనిత।సంకృతియనుమాలి సతికేతుమతియు
మానినియైనసుమాలియింతియును।దానవాంగనలుగొందఱువెంటనడువ
ముగ్గురుతల్లులు ముందఱవెనుక।డగ్గరినడువంగ ధవళచామరలు
గరుడగంధర్వాది కాంతలునీవ।నరుగుచోనాట్యంబు లచ్చరల్‌సేయ
బంధురంబుగ మిత్రభ్రాతలైనట్టి।బంధుజనంబులు బలిమితోనడువ
యూపాక్షుఁడతికాయుఁ డొగివియూపాక్షు।డేపునముందఱ నేచితోనడువ

ముదుకకుప్పసములుముదముతో దొడిగి।ముదిసినరాక్షసమూర్ధలునడువ
నండడిజడియంగ సాహోయటంచు।ముందఱఫణిహార ముఖ్యులునడువ
గురుతరబహువేద ఘోషంబుతోడ।సరిలేనియూర్జ్ఝ సభతోడగదలి
చంద్రదీధితులతో శారదాదేవి।యింద్రుమందిరమున కేతెంచుతరణి
మందారచంద్రికా మల్లికాశ్వేత।కందలహిమశైల కర్పూరహార
చందనగోక్షీర శరదిందురుచుల।నందమైనిలసిల్లు నభినవస్ఫురణ
మందాకినీదేవి మతిదివినుండి।బృందారకులుదాను పృథివికేతెంచి
విలసిల్లువిధమున వీక్షింపనొప్పె।నలితనవీనమై కైకేశికొలువు
వరరత్నమణిగణవలయంబు లెలమిం గరమొప్పుముత్యాలకంఠహారములు
వెలువొప్పుదనమేన విలసిల్లనమరి।

మెఱుపులఁ దగుశుభ్ర మేఘుమో యనఁగ
దీపించు దేదీప్య తేజంబుగాక।నేపారియంతయు నిభములునడువఁ
బ్రబలసీలాంబుద పటలంబుభంగి।నిబిడమైరాక్షస నిచయంబునడువ
రథసింధుఘోటక రాజిన్యములు।పృథివీబీటలువాఱఁ బెల్లుగానడువ
వనజోదరునిపుత్రివాహినుల్ గొలువ।నెనయంగనజుసభ కేతెంచెననఁగ
నమృతవారిధినొంగి యఖిలదిక్కులకు।

విమలమై యటువెల్లి విరిసెనో యనఁగ
నరిదినక్షత్రంబు లన్నియువచ్చి।గురిగాఁగనొకచోటఁ గూడెనోయనఁగ
నుదధిమర్త్యము లెల్లనొక్క పైవచ్చి।పొదిగొనిలంకలోబొడమెనోయనఁగ
దిగ్గనివెన్నెల దీవియోయనఁగ।నిగ్గైనగొడుగుల నిచలంబుమెఱయ
నిబ్బంగినప్ప డయ్యింద్రారిభక్తుఁ।డాభవస్ఫురణమై బరఁగనేతేర
విభవశుభాచార వినుతులు చెలఁగ।శుభలీలగైకేశి జూచిరావణుడు
ముదముతోఁగద్దియ మొగిడిగ్గివచ్చి।ముదితకునందంద మ్రొక్కికైదండ
ప్రమదంబుతోనిచ్చి పల్లకిడించి।యమరారిగొనివచ్చి యాస్థానమునకు
దనభద్రపీఠంబు దరియగనొక్క।కవకాసనంబిడి కైకేశియందు
గూర్చుండదల్లుల గూర్మి సోదరుల।బూర్చినభక్తితో గూర్చుండుడనఁగ
నంతరాంతరముల నందఱునంత।నంతంతగూర్చుండి రర్హపీఠముల
నంతనాకైకేసి యనుమతిజేసి।చింతామణీభద్ర సింహాసనమున
దానవేంద్రుండును దత్పరీకారమున।నూనినసంతోష మొప్పగూర్చుండి
యచలితమతిమంతు నాస్థాల్యవంతు।నుచితాసనంబున నుండంగబనిచి
యావేళరావణుం డమరపల్లభుని।భావంబుగైకొని భాసిల్లుచుండె

నలయు శ్రమోత్తయు లేని యంబుధి కరణి♦
యల బలంబుడిగె నాయసురేశు కొలువు
ఆలోనన మరారి హస్తము ల్మోగిచి ♦ కైలాసనిభకేశి కైకేశికనియె
జనయిత్రియిబ్బంగి జననులతోడ ♦ నెనయంగనాసభ కెన్నడురావు
చాలంగవామది సంతోషమయ్యె ♦ నేలవిచ్చేసితి వెరిగింపుమనిన
నప్పుడుకైకశి యమ్మాల్యవంతు ♦ దప్పకకనుగొని తగునీతిమెఱసి
ప్రాభవస్ఫురణాఢ్యు బ్జోకంధరుని ♦ శోభనగుణశీల జూచియిట్లనియె

—:* కైకేశి రావణునకు బుద్ధి సెప్పుట *:—

దెలియంగమీతండ్రిదివ్యరహస్య ♦ మెలమిమిజెప్పినవార్త లెఱిగింతువినుము
సురలుబ్రహ్మాదులు సారిదిమైమునులు ♦ దరగనిభీతిచే దనుజారిచేరి
తమతమయిడుమల దమపాటులెల్ల ♦ దానవాంతకుతోడ దామొప్పజెప్పి
రావణకుంభ కర్ణాదిరాక్షసుల ♦ నేవగనైనను నేపడగించి
కావవేదీనుల గరుణచేననుచు ♦ గమలజాసను డాదిగాసురలెల్ల
నభయదానము వేడనతికృపాబోధి ♦ యభయంబులిచ్చె నయ్యమరులకెల్ల
నినకులంబున జనియించిరాక్షసుల ♦ ననిలోనదునిమెద నవలీలననుచు
వరమిచ్చి సకలదేవతలవీడ్కొంచి ♦ తరుచరులెమీరు ధరణిజన్మించి
యనిలోననాకు దోడగుడనిపలికె ♦ ననిచెప్పెమీతండ్రి యారీతినిప్పు
డమరులువానరులై పుట్టిరెలమి ♦ నమరకంటకనిన్ను ఖరాదిశరీరియు
వనజసంభవుడిచ్చు వరముబాలించి ♦ యినకులంబునబుట్టి నిడఱుబొగడ
జెనటితాటకిజంపె జిన్ననాడేచి ♦ మునియాగరక్షణంబును జేసికాచె
పదధూళిచేతాయి పడతిగావించె ♦ వదలకజనక భూవరుపీటిలోన
నరుదనుదనిజనం బభినుతిసేయ ♦ హరువిల్లుమోపెట్టి యవలీలవిఱిచి
జనకభూపతితనూజనుబెండ్లియాడిమెఱ ♦ నచినపరశురాముని భంగపఱచి
తమతండ్రిపనుపున దపసియైమునుల ♦ కమితసత్త్వంబున నభయంబులిచ్చి
ఘనువిరాధుగబంధుగడువిక్రమమున ♦ దనుమాడివిడువడేదోషాచరేంద్ర
వెఱపుచెప్పుటకాదు వేయుభంగులను ♦ వెఱవకుండితివేని వేఱెలనీదు
చెలియలిముక్కును జెవులునుబట్టి ♦ బలిమిగోసిననాడె పగగొల్వరాదె
ఘనఖరదూషణు ఖండించుమాట ♦ వినియూరకుండుట వెఱచుటగాదె
మారీచునొకకోల మడియించునాడు ♦ నూరకెయొకవంక నొడిగితివీవు
రామునిముందఱ రమణిదేలేక ♦ యేమఱిపాటున నెలనాగగొంచు
పెనువెక్కజూచుచు వెలవెలనగుచు ♦ నెనలేనిభీతిచే నెఱమిబాఱుచును
వచ్చితిగాక భూనరులజయించి ♦ వచ్చితివా యోడి వచ్చితిగాక

సచ్చరిత్రను రామచంద్రుని దేవి।క్రమచ్చలి తెచ్చుట మొగతనంబగునె
వాలంబుననుజుట్టి వారిధిముంచు । వాలీద్రుంచుటనిన్ను వంచుటకాదె
యిన్నియెన్నగనేలయినకులేశ్వరుడు।మున్నీరునొకకోలమొనకుదేలేడె
నేఁడోడితేరామ నృపశేఖరునకు । నాఁదోడితివిగాదె నాకేశవైరి
మాటిమాటికిబేల మనుజులటంచు । నేటికినాడెద వెంతయునేచి
ఘనతపోమహిమచేఁ గరుణించినీకు।వనజభవుఁడుమెచ్చి వరమిచ్చువేళ
నరులనెన్నకయున్న నాటితప్పిల్లఁ।దరమిడినేఁడిదే తలకూడెనీకు
గెలుపేదియిఁకనీకు గీర్వాణవైరి।చలమునఁగులమెల్ల సమయింతుగాక
యేటికిన్నియుసెంచ నిపుడొక్కకోతి।దాటిసముద్రంబు ద్రగుఁడై వేర్చి
లంకలోపలఁజొచ్చి లంకశోధించి।లంకిణిబరిమార్చి లలిశంక లేక
జానకిబొడగాంచి జననాథుసేమ।మూనినభక్తితో నొనరంగఁజెప్పి
మరలిపోవుచునీదు మధువనంబెల్ల । బెరికి కావలికాండ్ర బెక్కండ్రజంపి
యక్షకుమారుతో నసురాధిపతుల । నక్షణంబున నెందైన నంతుంచి
బలిమినట్లనయుండి పచరించిమరియు।బలమరిలంకను భస్మంబుఁజేసి
యావిమానము లేక యసురేశదివికి। బోవగాసురవరుల్ పొరిబొరినగరె
యింతసేసియుమరి యిటుబట్టువడెనె।మొంతయున్నదుకు లీ కేర్చిపెల్లార్చి
నీవునునీవారు నెరిచెడిచూడఁ । బోవడెయల వాయుపుత్రుండుతో ల్త
గురుసత్వమునన్ను గొనిపోయిరామ।ధరణీశముందట దటుకునబెట్టి
తెచ్చితిబోమ్మన్న దేవేంద్రవైరి । యచ్చటనీసత్త్వ మదియేమిసేయు
నటుగాకయీలంక నగలించిపట్టి । తటుకునధరణిపై దాటించెనేనిఁ
జిందనందరై చెదరిపల్వగల।నందఱుద్రుంగరె యమరులుప్పొంగ
నతనికిఁగోడితి వసురాధినాథ।యతనియేలికగెల్వ నలవియేనీకు
వనచరులనికదా వ్రాలుచున్నావు।వనచరులనుగెల్వ వశమెమున్నినము
వనచరుచేఁజేటు వచ్చుఁబొమ్మనుచు । గొనకొనినందిదా గోపించినీకుఁ
బాయకిచ్చినశాప ఫలమెల్లనీవ।వాయుపుత్రునిచేత వాలిచేఁగనవె
ఘాలాక్ష వాసవ బ్రహ్మాదిదివిజు।లీలీలదైత్యారి యిష్టంబునొంది
నీలంకయురునిన్ను నిఖలరాక్షసుల।గూలద్రోయుటకునై ఘోరరూపముల
భూలోకమునవచ్చి పుట్టిరికాక । యీలాగవనచరు లెవ్వైనగలరె
యలఘుబలుండవై యఖలలోకములు ।

జలము పెంపునగెల్చి చనుదెంచునపుడు
కిన్నరగంధర్వ కింపురుషాది।పన్నగగుహ్యక వశీంద్రయక్ష
సురవరమునివర సుదతులెల్ల।బీరబిరజెఱలను బెట్టిపువేళఁ

బరమపతివ్రత ల్వడవడవణఁకి ♦ పరకాఁతనెపమున భస్మమైనీవు
కులముతోబలముతోఁ గూలిపొమ్మనుచు♦నలిగిశాపంబిచ్చి రదితలకూడె
వాలికినెక్కు డవ్వాలినందనుఁడు ♦ వాలికినెక్కు డవ్వాయుపుత్రుండు
వారునిరణములో వధియింపలేరె ♦ వారికినెక్కు డవ్వాలితమ్ముడును
సమరంబునను బలసహితంబుగాగ ♦ సౌమిత్రినిమఁబట్టి సమయింపలేడె
మరియొక్కటియువినుమనుజాశనేంద్ర♦యరయంగసీవింక నెఱుఁగవుగాని
రామలక్ష్మణులేల రవిసూనుఁడేల ♦ కోమలియూసీత కోపానలంబె
యమరులుగాబ్రహ్మరుద్రాదిదేవతలు ♦ వరదులైయిచ్చిన వరములతోడ
మీరుడొసఁగిన చంద్రహాసంబుతోడ ♦

నరయుమూడరకోటి యాయువుతోడఁ
గైలాసమెత్తిన భుసశక్తితోడఁ ♦ జలనంబులేనట్టి సంపదతోడఁ
దక్కనిభుజబల దర్పంబుతోడ ♦ దిక్కులుగెలిచిన తేజంబుతోడ
రాక్షసకులముతో రావణనిన్ను ♦ నీక్షణంబునఁబట్టి యెరియింపలేదె
పరమపతివ్రత పతియాక్ష మీఱి ♦ వెఱచియూరకయుండ బ్రవేగెడుఁగాని
ధర్మపతివ్రత దగదనకీవు ♦ కర్మపాశంబునఁ గైకొనితెచ్చి
యరిమురిచెఱపట్టి యాపుణ్యవతిని ♦ మొఱఁగినసంకటమునఁబుట్టువహ్ని
నిన్ననీకులమును నీవారినెల్ల, ♦ నెన్నిభంగులఁగాల్ప నేలపోనిచ్చు
నసురేశయిదియెట్టి దననువినుము ♦ విడువకనీవు దిగ్విజయంబుచేసి
యకలంకగతిపూని యమరులఁగెల్చి ♦ సకలలోకంబులఁ జరియించునపుడు
ప్రథమయుగంబున బ్రహ్మర్షివరుఁడు♦ప్రథితోరుసుజ్ఞాన పరమార్థవిదుడు
పరమసాత్వికగుణాస్పదకుశధ్వజుని♦వరపుత్రియగు వేదవతియునుదలఁప
బరమపతివ్రత పాపాత్మనీదు ♦ వరగర్వమంతయు నమ్ముగాఁజేసి [డ
సుతులతోసతులతోసోదరప్రభృతి ♦ హితులతోభృశ్యసంహతులతోగూ
నవినీతవిక్రముఁడైన నతనిచేనిన్ను ♦ సమరంబులోపలఁ జంపించుననుచు
నరిమురిఁగోపించి యాధర్మశీల ♦ మరగుచుశపియించె మఱచితేల్లి
యాసతియాసీత యైనశ్రీదేవి ♦ భూసుతయైపుట్టి భువనరక్షకుఁడు
ఆదినారాయణుం డంబుజోదరుఁడు ♦ వేదవేద్యుడు రామవిభుడైనవాఁడు

—:* కైకేశి రావణునకు రామునిమహిమ చెప్పుట *:—

అసురులనుర్దింప నమరులఁగావ ♦ వసుమతిరక్షింప వచ్చెవిష్ణుండు
ఎఱుఁగనీవును నేను నెంతటివార ♦ మెఱుఁగరు బ్రహ్మరుద్రాదిదేవతలు
పుట్టించుబోషించుఁ బొలియించుదుబిదప ♦ నెట్టునుగాకతా నేకమైయుండు
నతఁడందరికిమేటి యాతనితోడఁ ♦ బ్రతిపోల్పదలచిన భాసంబుగాదె

చెదరిలోకము లెల్లఁ జెడినపిమ్మటను ♦ పదలకయుండెడువాడునోయతఁడు
శరణన్నవేగనా సామజవరునిఁ ♦ గరుణలీలామతిఁ గాచెనీఘనుడు
మధుకైటభాదుల మహిరాక్షసులను♦నధికతేకస్ఫూర్తిన ఁదానెనీఘనుడు
పాచ్చిసోమకుఁజ పిశ్రుతులర్థితోడఁ♦దెచ్చి బ్రహ్మకునిచ్చి దీపించెనితఁడు
అమృతాబ్ధిదాద్రచ్చి యమృతంబువడసి ♦
యమరులకునొనిచ్చె నరయనీఘనుఁడు
భాసురంబుగదైత్యుఁ బట్టిశిక్షించి ♦ భూసతినెత్తిన బర్త్యుడీఘనుఁడు
కడగిబాలునిగావఁగంజానబొడమి♦ తొడరిహిరణ్యాక్షుఁదునిమెనీఘనుఁడు
ధరణిమూఁడడుగులఁ దానర్థివేది ♦ పెరిగియాబలిఁ జెరపెట్టెనీఘనుఁడు
రాజసంబున భృగు రాముఁడై పుట్టి ♦ రాజులద్రుంచిన రణదక్షుడితఁడు
తప్పకచెప్పితి దనుజగోకేశ ♦ యిప్పుడుదేవతా హితముచింతించి
రాముఁడై జనియించె రవివంశమునను ♦ దామసగుణమేచి దనుజేశనీవు
ఏమిపాపమొకానియెఱుకచొప్పడదు కామాఁథునకుధర్మగతులేలకలుగు
గొడుకుచేనైనను గూతుచేనైన ♦ నడఁకీర్తియకాని యపకీర్తిగాని
వచ్చుగోత్రమునకు వడిబెద్దలకును ♦ జెచ్చెరనినిజను ల్చెప్పెడిదెల్ల
నరయనిఁదలుఁరెండు నసులేశచూడ♦మతీయెవ్వరికివచ్చె మనకుఁగాకిపుడు
అదియెట్టిదంచేనినంతయువినుము♦మదిగొంతదలపకమనశోర్వణఖయు
ఆయనపరమాత్ముఁడనకకామించి♦పోయిముక్కునుచెవులొప్పకార్చుకొని
బరసతియనకాస పడపట్టితెచ్చి ♦ కరకరిఁగులమెల్ల గాల్చెదవీవు [యె
ఇంతకంచెనునింద యికనెందుగలదు ♦ పట్టికంధర యిట్టి పాపంబులేల
బలసిరఖ్యోరాజ్య ప్రముఖులందఱును ♦ నెలమివిష్ణునితోడ నెదిరించికాదె
చక్రంబుభూతకు సైరింపలేక ♦ శుక్రశిష్యులుభువిఁ జొచ్చిరివెఱచి
శంకలేటికినీవు జన్మించువెనుక ♦ గ్రుంకిన రాక్షసులమెల్ల నెగడి
ననిమనంబునగొంతయలరుచుండంగ ♦ దనుజేశతలపులుదలకూడదయ్యెఁ

—:* కైకేశి రావనునికి జలప్రళయము దెల్పుట *:—

జేరొనిలోకముల్ చెడినపిమ్మటను ♦ యేకమైయుదకంబు లేపారుచుండ
మక్కువ నాజలమధ్యంబులోన ♦ నొక్కఁడై తనకుఁదో డెవ్వరులేక
బాలుఁడై యట వటపత్రమ మీఁద ♦ లోలతఁదేలాడు లోకరక్షకుఁడు
కమనీయమగుసృష్టి కార్యంబునందు♦విమలచిత్తంబున వెసమన్ననంతఁ
గమలోదరునినాభికమలంబుపుట్టె ♦ గమలంబులోబుట్టుగమలసంభవుఁడు
కమలాసనుఁడు సృష్టికార్యంబుకొఱకు♦నమరనవబ్రహ్మలనువారిఁబడసె
వరపుత్రులైనట్టి వారిలోపలను♦పరమాత్ముఁడయ్యె నాపొలస్త్యవరుఁడు

గమలా ప్తనిభునకు ఘనయశోనిధికి♦విమలాత్మజై పుట్టి విశ్రవసుండు
నరుదారజన్మించి తతనికివీవు♦పరికింపనాలవ బ్రహ్మవుగావె
బ్రహ్మసంతతియేడ పరదార లేడ♦ఇమ్మహాపాతక మిటుసేయ లేడ
చేకొనిలోకము ల్చెఱిచెదవీవు♦లోకరక్షణ గుణలోలురువారు
ధర్మభూతకర్తవై తనరుదువీవు♦నిర్మలధర్మైక నిపుణులవారు
మీతిరాపసులదు ర్మింగెదవీవు♦వారుతాపసులను వడిబ్రోతురెపుడు
చేరిపరస్త్రీలఁ జెఱుతురువీవు♦పరదారరక్షకు ల్పరికింపవారు
వేదబాహ్యుండవై విహరింతువీవు♦వేదార్థ సత్కర్మ విహితులువారు
ధర్మమెక్కడనుండు దగిలిదైవంబు♦నిర్మలస్థితితోడ నిలుచునక్కడను
ఎక్కడదైవంబు లింపారుచుండు♦నక్కడవిజయంబు లమరుచునుండు
వరమిచ్చిచెఱిచిన ననజుతోడ♦నురగకంకణుతోడ నురగు తోడ
సురసిద్ధఖేచరు ల్సుఖులైవచ్చి ♦ యరిమరినీకుఁగా నడ్డంబునిలిచి
కాచినన్నైనను కాకుత్స్థవంశుఁ ♦ డేచిననినుఁజంప కేలబోనిచ్చు
నొప్పదొప్పదుచల మొప్పదువిడవు♦తప్పకచెప్పితి దనుజులోకేశ
వాలినవరగర్వపహ్నిలోపలను♦నేలకాలెదుపడి యెంతయునేచి
బద్ధవైరముమాని పరికించినాదు♦బుద్ధినిర్మలమగు బుద్ధిలోగొనుము
తల్లిదండ్రులబుద్ధి దలమోచుధర్మ♦వల్లభునకుగీడు వచ్చునేతలఁపఁ
డల్లిచెప్పినమాట తగదనకివు♦ప్రల్లదంబులుమాని పరికించివినుము
అఱుఁడమృత్యుండునఖలయూపుండు♦వశీంద్రవాహుఁడుపరమపావనుడు
మోఱమియ్యగజాలు మోహనమూర్తి ♦
రక్షకుండురుకీర్తిరణకర్కశుండు

ఆదినారాయణుం డమరులఁబ్రోవ ♦ మోదంబుతో మునిమఖ్యులగావ
భూదేవిభారంబుఁ బుచ్చిపోవైవ♦నాదశరథునిక ట్లమరిజన్మించె
నేరాజుజలధుల నిఁకింపఁజాలు♦నేరాజుహరువిల్లు నెలమిమోపెట్టి
తృణలీలవిఱిచెను దివిజులుప్పొంగ♦గుణరత్నఘనఖని కోదండగురుఁడు
మనుకులాధీశుండు మాధవుండరయ♦ నినవంశదేవియా యిందిరాదేవి
జగతీతనూజాత జగదేకమాత♦నిగమసన్నుతపూత నిగమనిఖ్యాత
యమితగుణోపేత యైనయాసీత♦ప్రమదంబుతోసీతి పాటించిబుద్ధి
సకలభూషణమణిఁహితంబుగాఁగ♦సకలేశుడగురామచంద్రుప్రార్థించి
యిప్పుడొనిపోయి యెలమిరామునకు ♦
నొప్పించినీప్రాణ మొగిగాచుకొనుము
తానొరువరములు దప్పించుఁగాని♦తానిచ్చువరములు దప్పింపలేఁడు

గురుధర్మపోషణ గుణవిభీషణుని ♦ హరిభక్తితోషణు ననఘపోషణుని
నమరవిభీషణు సత్యతోషణునిఁ♦గ్రమమొప్పఁగనుటయుఁ గడు లెస్ససీకు
నతిమృదుభాషణు నావిభీషణుని ♦ నతివేగ ప్రార్థించి యతనిరావించి
పరఁగలంకారాజ్య పట్టంబుగట్టి ♦ శరణనిమ్మొక్కమా జననాయకునకు
శరణన్న నెటువంటి చందంబునందుఁ ♦ గరుణతోఁగాచు నాకరిగాచురీతి
ననిపెక్కభంగుల నధ్యాత్మవిద్య ♦ ఘనమతియైనట్టి కైకేశితనకు
నిర్మలతరపుణ్య నీతి మార్గంబు ♦ ధర్మతత్పరబుద్ధి దగిలిచెప్పినను
దలలకెల్లనుబెద్ద తలయైనయట్టి ♦ తలతోడఁగూడ నాతలలెల్లవంచి
దండప్రణామంబుఁదగనాచరించి ♦ నిండినభక్తితో నిలిచిరావణుఁడు
ఆసనతప్తునిచే నటమున్నవిన్న ♦ భాసురంబైనట్టి పరతత్త్వమెల్లఁ
దనకుసిద్ధించుటఁదఁలోఁదెలిసి♦మనమున నెంతయు మగ్నుఁడైయపుడు
తలకొన్నవేడ్కతోఁదలలెల్లనెత్తి ♦ తలఁపకయప్పుడు తల్లితోననియె
నెఱుఁగుదు మున్ను నే నెరిగినయట్టి ♦

మొఱఁగులుగలవె యీమూఁడులోకములఁ
దరమిడిఁయూపరతత్త్వంబు తెఱఁగు ♦ లెరిగియెఱుంగవుహృదయంబు చెదరి
తల్లినీవెరిఁగిన ధర్మశాస్త్రంబు ♦ లెల్లనిష్ఫలములై యిప్పుడుతోఁచె
ఁల్లిదండ్రులుపఁక తప్పులైనైన ♦ నుల్లంబులోనాఁటి యుండవుగాని
యీమహాత్ముకు విష్ణుఁడై నరాముకు♦నీమేనితోబోయియేమొక్కజాల
హేయపదార్థమై యెసఁగుచున్నట్టి ♦ కాయంబు పెంచుట కష్టంబుగాదె
నరులువానరులు నెన్నఁగనెంతవారు♦సురలకన్ననువారు శూరులేతలఁప
గెలుతునవశ్యంబు గెలుపులేకున్న ♦ నిలరాముశరముల నీల్గుదుఁగాని
హీనమానవునకు నేమొక్కఁజాల ♦ మానమిన్నాటిమ మ్మాటికోయమ్మ
చాలునీబుద్ధులు చాలునీమమత ♦ చాలించవైతేని జననివిచ్చేయు
గొనకొనినీపిన్న కొడుకుతోఁగూడి ♦ యెనలేనిసంపద నేలుమీలంక
ఈలోకసంపద లిన్నినీకృపను ♦ నాలోఁమతికిను ననుభవించితిని
బలిమినిగలిమిని భయమింతలేక ♦ బలిసిఁంకేలితిఁ బదిలమ్ములేఁడు
లెలమినాకును నెవ్వరులేక ♦ విలసిల్లుప్రాభవ విభవంబుమెఱసి
విచ్చేయునగరికి వేగంబయినన ♦ నచ్చుగారావణుం డాడుమాటలకఁ
గైకేశి మదిలోన గడుచోద్య మంది ♦

యాకొడుకును జూచి యనియె గ్రమఱను
వరతపోనిధివిశ్ర వసుఁడానతిచ్చు ♦ పరతత్త్వమదియేల పడిపోవుననుచు
వనితయప్పుడుమాల్యవంతునిఁజూచి♦మనమెఱ చెప్పినమాను నేయితఁడు

అనవినియిట్లనె నమ్మాల్యవంతుఁ ♦ డెనయంగనీవిప్ప డే చెప్పెదవు
బడునకునార్యులు చాటువాక్యములు♦కడుఁబ్రీతిఁజెప్పిన గాదనివినఁడు
గానఁగానఁడుపీఁడు కార్యంబు తెఱఁగు♦మానుమునీవింక మానినియెమ్ము
అనవుడుఁగై కేశి యట్లకాకనుచు♦నెనయంగఁజెడుత్రోవ యేటికిదప్ప
నేతెఱంగునఁబోవడిదిదైవకృత్య♦మాతండ్రిమనసీయుచితమేయనుచు
దాతయుఁదానను దలకెడువగల♦భ్రాతలుదల్లులు బాంధవుల్ గలఁగఁ
జనియప్పుడాసభా సదనంబుఁబాసి♦తననగరికిఁబోయి ధర్మ్యక్రమంబుఁ
దననిత్యకర్మంబు దప్పకయపుడు♦మనమునఁదెలిసి సమ్మడమునసుండె
నటపళ్గీవుండు నధికదర్పమునఁ ♦ బటుతరనిస్వాన భాంకృతుల్ చెలఁగ
జేయించిరాత్మస సేనవారించి♦యాయోధనోద్యుక్తు లై యేపుమీఱి
యున్నమంత్రులఁజూచి యుగ్రుఁడై పలికెఁ♦

గన్నులఁగోపంబు కడలుకొనంగ

శ్రీరాముఁడిప్పుడే సీతువుఁగట్టి♦వీరుఁడైవచ్చి సువేలాద్రివిడిసెఁ
బటుగతినామీఁదఁ బగవాఁడురాఁగ♦నిటనిద్రవోవుట యేనేర్పుమీకు
మిమ్మేమిచేయుదు మిముమంత్రులనుచు♦నమ్మినపీఱిడి ననునండ్రుగాక
కాదుపో మీరుపేక్షాపరులై న♦నాదెసకీడొందునా యిప్పిధమున
సామభేదంబులఁ జక్కఁగాకున్న♦రామునితోఁబ్బి రణముసేసెదను
అనిరావణుండాడ నఖలరాక్షసులు♦ననకినసిగ్గులఁ దలలెత్తలేక
యూరకుండిరి యూరకుండనేలనుచు♦ధీరుఁడై యావేళ దివిజారియైన
రావణుతోడ దర్పంబునఁదనదు♦చేవదోఁపఁగ నింద్రజిత్తుండుబలికె
దేవరావణకర్ష దేవసంఘముల♦నావిధంబునగెల్పు నంతటినీకు
నిలయేఁగాలేని యీరామలక్ష్మ♦ణులచేతనేకీడు నూల్కొనునింక
ఫలదుచింతింపనే వ్రాలినవాఁడ♦నలవుచలంబు ధైర్యముఁగలవాఁడ
నాగపాశంబుల నాకేసుఁగట్టి♦యాగతిసేపనా యసురాధినాథ
కాలకేయాది రాక్షసవీరనరుల♦దోలనా దానవోద్ధురసంగరముల
మనుజులఁగృశులఁ దామసులదుర్బలుల♦దనుజేశదశరథ తనయులనాకఁ
బంపటపెద్దయే సమరంబులోనఁ జంపెదనీమది సందేహపడకు

—:* రావణున కతికాయుఁడు నీతిసెప్పుట *:—

మనవినయతికాయుఁడనువాఁడుపలికె♦దనుజేశ్వరునితోడదద్ధూలు మెచ్చ
వినుదానవేశ్వర విశదనీతిజ్ఞుఁడను పెంపుతోడ నీయశలంబు నెఱుఁగఁ
బరులసామ్యాల కాసపడకవర్తించు♦నరనాథుఁడిలయెల్ల నాఁడునునేఁ
నిదినీతిగతియని యిచ్ఛఁజింతింప ♦ కెడురెందులేదని యేలచూచెదవు

ఇనకులో త్తముడు నీకెగ్గేమిచేసె ♦ దనుజేశనీకు నాతనిదేవియేల
నీదైనలంకయు నిన్నునుజెఱుప♦నీదుష్టరాక్షసు లెత్తుకొన్నారు
గావునసీత రాఘవునకునిచ్చి♦యీవిభీషణునకు నటలంకయిచ్చి
యీనినభక్తితో నూరకయుండి♦మానితంబుగ బుద్ధిమంతుడవగుము
అని పెక్కుభంగుల నతికాయుడపుడు♦తనతోడబలుకంగదనుజేశ్వరుండు
శుకసారణులజూచి శూరుడై పలికె♦నొకమానవుండబ్ధి నుఱకబంధించె
ఘనుడిట్టివాడెందు గలడదిచిత్ర♦మనయంబు రాముడీ యబ్ధినిదాటి
ననుచున్నవారు మీరాసేనజొచ్చి♦ఘనమతులై యెల్ల క్రమిముపీడించి
రడనిపలిచిన రయమునవారు♦దండివానర వేషధారులైవచ్చి
వనములయం దుపవనములయందు♦ననుపమలీల మహాద్రులయందు
వరసేతువందు నవ్యార్ధికవ్వలను♦గురుగుహారతరముల గొమరైనయెడల
గలయగవిడసిన కపిసేనజూచి♦తలయూచివెఱగంది తలకియూవరులు
మేనులుగరుపార మెల్లనజొచ్చి♦వానరసేనలో వచ్చుటజూచి
యెరిగివిభీషణుం డేచిపట్టించి♦యుఱుకవాండ్రను రాముసొద్దకుదెచ్చి
మనుజేక రావణమంత్రులువీరు♦వనచరవేషులై వచ్చినవారు
శుకసారణులువీర సూచి యివ్వీట♦సలంబు గనుగొని చనగలవారు
అనవుడువారలు నతిభీతినొంది♦మునకొనిచేతులు మోడ్చిమ్రొక్కిచను
దేవరావణుడు పుత్తెంచినచరుల♦మీవిభీషణుమాట లిన్నియునిజము
ఏచియూరావణుం డెమిమీసేన ♦ జూచిరమ్మనవును జూడచ్చితిమి
అనుటయునవ్వుచుననియెరాఘవుడు♦వినుడురావణుమంత్రి విభులాటజేసి
మిమ్ముంజంపుటదగు మిముజంపగాని♦మిమ్ముంజంపగవచ్చు మీలేమినాకు
నదిచెప్పనేల వీడంతయుజూడు♦డదిచూడు మిదిచూడు మనకమీరిప్ప
డిటతెఱగొనక వీడంతయుజూడు♦డటబోయి వెరచెప్ప డారావనునకు
నేలావునమ్మనీ వితసీతదెచ్చి♦తాలావుజూపర మ్మనుడాజిలోన
నెల్లియాలంకయు నెల్లరాక్షసుల♦ద్రుళ్ళిదినిన్నును దునుమాడుననుడు
చనుడని రావనుచారులబనిచె♦జననాథు డారామచంద్రుండుప్రీతి
వారునిభీషను వలననవ్వీట♦వారకసకలంబు నడిజూచిపోయి
రావనుగాంచి యారావణుతోడ♦దేవనీపంచిన తెఱగునబోయి
కపిసేనయంతయు గనుగొనుచుండ♦నెపమాత్రమునమమ్మసీతమ్మువెరిగి
పట్టించికట్టించి భానుకులేశు♦కట్టెదిరికిదెచ్చె గలుమంబుతోడ
జంపింపదలచినసదయుండుగాన♦జంపింపడయ్యె నిక్ష్వాకువల్లభుడు
నీలంకయునునిన్ను నిఖలరాక్షసుల♦నాలంబులోపల నడగించుటకును

ధానుభూపాలు శౌర్యముజెప్పనేల ♦ సామిత్రియొక్కడే చాలులంకేంద్ర
సురవైరిసేతువు జూచితిమందు ♦ నెకసివానరసేన నిండియున్నయది
అదిశత యోజనం బైనట్టినిమిషు ♦ పదియోజనంబుల పరపునుగలిగి
కపిసేననెంతయు గణుతింపరాదు ♦ కపులాడకాడరు ఘనగిరులందు
నిడిసినసేనయు విడియుసేనయును ♦ విడిదలపట్లకు వెదకుసేనయును
నుదధికినవ్వల నుంచుసేనయును ♦ వదలకమతియును వచ్చుసేనయును
నైయుండుటకుమాకు నాత్మలోవెఱపు ♦ పాయనివెఱపునుబభవించెదేవ
యొకొక్కచోటనయున్నయానేరలెక్కించిబ్రహ్మయులిఖియింపలేడు
కాననారామసి గనినతనిచ్చి ♦ దానవనాథ మోదంబుననుండు
మనవుకురావణుం డామాటలెల్ల ♦ వినినింపుగాక గ్రొవ్వినరోమమెత్తి
దేవగంధర్వు లెత్తినన్నైనసిత ♦ నేనిమతునెయేల యీపందతనము
మిమ్ముగోతులుపట్టి మెదిచినమీరు ♦ బ్రహ్మరోవుచు బఱతెంచివారు
వలవదోడకుడు మర్యాదులైమిమ్ము ♦ దలచికోతులురారు దాడిమివెరుక
ననిధీరుడైపల్క యారావణుండు ♦ చనితనతో శుకసారనుల్నడువ
మిక్కిలిపొడవైన మీడపైనెక్కి ♦ యక్కపిబలముల నంతయుజూచి
యచ్చెరువంది తాననియెవారలకు ♦ నీచందమునను న్న యీసేనలోన
నెవ్వడుయుగల నేపారినడుచు ♦ నెవ్వడ్వెవడవెనక్క నేమఱకుండు
నెవ్వడుశూరు డిదెవ్వడువలతి ♦ యెవ్వనిమాట లయ్యినమూతిసేయు
నెవ్వనితోరాము డిష్టబుపలుకు ♦ నెవ్వనిచేసేన యేపారియుండు
నెవ్వరురేపగ లీసేనగాతు ♦ రెవ్వరుసామంతు లీసేనలోన
నెవ్వడుసుగ్రీవు డెవ్వడురాము ♦ డెవ్వడులక్ష్మను డేరూపువాడు
చూపుడేర్పడమీరు చూచితిరేని ♦ కోపింపనేవారి గుణములువిన్న
ననవుడుసారఘు డారావణునకు ♦ వినుపింపదొణగె ప్రభీతచిత్తుడసి
దేవపుళిడానదీ తీరవర్తి ♦ పావకసుతుడైన ప్రబలుడీధాత్రి
పీడెయీలంకెల్ల వెసవెల్లగిల్ల ♦ బోడిమినార్పులు బొబ్బలుదెలగ

— * రావణునకు శుకసారణులు కపిపుంగవుల దెలుపుట *: —

గురుతరకపినాయకులు లక్ష్మగొలువ ♦ దరుచరసేనముఁడఅ నున్నవాడు
అలమునత్యుడు నీలుడనువాడుదేవ ♦ జలజాప్తసుతునకు సైన్యపాలకుడు
వీకతోదిక్కలు వెస:బెల్లగిల్ల ♦ కోకక:దాటించుచు దుర్గమవృత్తి
వెఱగందజేయుచు వేయుపద్మములు ♦

మరినూఱుసంఖ్యలు మర్కటోత్తములు
బలవంతులగువారు బలసినన్గొలువ ♦ గొలువున్నవాడొక్కకొండయుబోలె

వాలినందనుడల్ల వాఁడెయంగదుడు ♦ వాలికంటెను బలవంతుఁడుపీఁడు
అడరంగ నాచందనాద్రివల్లభుడు ♦ కడుబ్రబిద్ధుడు విశ్వకర్మనందనుడు
వినుప్లవంగంబులు వేయుగోటులును ♦ నెనుబదిలక్షలు నేపారికొలువ
ఘనమైనసేతువుఁ గడఁకతోఁగట్టి ♦ వనచరసేన నవ్వలికిదాటించి
వ్రాలిననలుడుపో వాఁడుదై త్యేంద్ర ♦ వాలినందనుస కవ్వలనున్నవాడు
తరుచరయూథముల్ తనుబెక్కుగొలువ ♦ సురలోకకంటకసుతరుఁడన్వాడు
తనసేవతోఁగూడ తానొక్కరుఁడ ♦ మనంకసాధింప మండుచున్నాడు
రజనీచరాధీశ రమణీయకాంతి ♦ రజతాద్రిబోలుచు రవిపుత్రునెదుర
బలములనన్నింటిఁ బరిపాటిదీర్చు ♦ వలతియాశ్వేతుడన్వానరుజూడు [డు
గురుబలాఢ్యులువేయుకోటులుగొలువ ♦ వఱలునాతడు వేగవంతుడన్వాఁ
చూడుమునదిక్కు జూచుచున్నాడు ♦ చూడుములంకేంద్రసుగ్రీవగవని
దగవింధ్యశైలసుదర్శనముఖ్య ♦ నగములకెల్లను నాథుఁడువాడు
కోమరారుసింగంపుగొదయుఁబోలె ♦ నమరినవాడులంకాధీశవినము
గాంభీర్యవారిధీ కపిలవర్ణుఁడు ♦ రంభుఁడు ఘనకేసరంబులవాడు
బలువిడి నూటముప్పదిలక్ష లెలమి ♦ గొలువనున్నాడిదిగో చూడుదేవ [డు
కుముదుడన్వాడుసంకోచనాచలము ♦ నమరంగబాలించు నమరారియతఁ
పదికోట్లయగచరపతులోలిగొలువ ♦ మదమునమలయునామర్కటుజూడు
రమ్యశైల్యమునకు రాజైనవాడు ♦ రమ్యారుణాస్యతోరష్ట్రలుండదీఁడు
నలువదిలక్షలు నాలుగువేలు ♦ గొలువంగలంకపై గోపంబుమీఱఁ
గుదియకనిరుగెలంకల జూచువాడు ♦ క్షితిదశారియదెచూచి తేశరభుడు
బలసితన్నెప్పుడేబదికోట్లకపులు ♦ గొలువనున్నాడదేగురుసత్త్వధనుడు
పారియాత్రాచల పటభూరసమర ♦ ధీరుండుపనసుండు దేవేంద్రవైరి
లలినొప్పుడెబ్బది లక్షలకపులు ♦ గొలువనున్నాడదె గురుబలోన్నతుడు
సింధురగతిజాయ చెన్నగ్గలించి ♦ యందమాక్రోధనుం డనువాడుదేవ
యేనెచాలుదలంక నిలఁగూల్రద్రోయ ♦ గాననిపూవియిక్కడజూచువాడు
బలవంతులగుకపు ల్బలసితనెపుడు ♦ లలికొప్పుడెబ్బది లక్షలుగొలువ
గవయుఁడున్నాడదేకనుగొనుదేవ ♦ వివిధప్రతాప సంవృతుడైనవాడు
కామరూపులువీరు ఘనఘోరసత్త్వ ♦ లీమెయిననిలోన నెక్కుడౌవారు
తలపోయగాదేవ దైత్యుల్లకైన ♦ గలగనివారు ముంగలివారువీరు
నడుమనెప్పుడును సేనాసమేతముగ ♦ నడతెంచువారి దానవనాథవినము
ఉరుభుజుల్వివిధ వర్ణోజ్జ్వలులద్రి ♦ చరులు నానాసహాస్రంబులుగొలువ
సీతోడనెక్కటి నెజీబోరదివురు ♦ నాతండుహరుడను నగచరోత్తముడు

నలుపెంతయునుమీఱు నానావిధములఁ ♦ నెలుగులసంఖ్యలు నేపారికొలుప
నదినీలమేఘుమధ్యస్థుఁడై పొలుచు ♦ శతమఖుబోలియుజ్జ్వలుఁడైనవాడు
నర్మదాతీరంబునను ఋక్షనగము ♦ బేర్మితోనేలెడు పృథుశాఖబలుడు
వాడెధూమ్రుడు జాంబవంతుతమ్ముండు ♦ వాడిమిఁదనయట్టివారుతన్గొలువ
నీలశైలంబుల నెలవెల్లదార ♦ మైలీలఁజొప్పిన యాకృతుల్గలిగి
యుల్లసిల్లుచునున్నయొకకోటిసంఖ్య ♦ భల్లూకములుగొల్వబలసియున్నాడు
తొల్లిదేవాసురోద్ధురయుద్ధకేళి ♦ నెల్లవరంబుల నింద్రుచేబడసి
వ్రాలివయూజాంబవంతుఁడువాఁడె ♦ దూలడెన్నఁడురణధూమ్రలోచనుఁడు
తొక్కలుండిదె వీని యుభయపార్శ్వముల ♦

నాకొక్కమోజనం బొడలిలోఁబొడవు

గలపద్మసంఖ్యల కపిసేనగొలువ ♦ నలలితుండగువాడు సన్నాహుడతఁడు
నాకారిబిరుదు వానరపిశామహుఁడు ♦ నాకేశుతోబోరి యనిగెల్చినాడు
దహనునివలన గంధర్వకన్యకకు ♦ మహనీయమైన జన్మంబుదానొంది
పరఁగైనయాద్రోణపర్వతంబేలు ♦ దిరముగా జాంబూనదీతీరవర్తి
వేయుకోటులుకపుల్వెడ్డదన్గొలువ ♦ నీయుగచరుఁజూడు మేచినవాడు
సీలునితమ్ముడు నిర్జరవైరి ♦ చాలువాఁ డింద్రసుజాలుడన్వాఁడు
కుపితమర్కటులాఱుకోటులఁగొలువ ♦ గపిపీరుడాతఁడుగ్రధనుఁడన్వాఁడు
కరముసంప్రీతిగంగాతీరమునను ♦ జరియించువాడు శాశ్వతబాహుబలుఁడు
చిరతరలీలమై శశిరాద్రివేడ్క ♦ నిరవొందనెప్పుడు నేలెడువాఁడు
వదికోట్లనగచరు ల్బలసితన్గొలువ ♦ నదెచూడుమాగజుఁ డనువాఁడుదేవ
కోటికోటులవేయుకొమరుగాజమున ♦ పాటిగోలాంగూల బలములుగొలువ
నదెగవాత్తుండను నతఁడాలమునకుఁ ♦ ద్రిదశారియూడుగు దీటుచునాఁడు
ధవళవర్ణాంగు లుద్దండవిక్రములు ♦ రవిసన్నిభులు రణరంగభీమనులు
వివిధరూపంబుల విఖ్యాతులైన ♦ ప్లవగసామజములు బలిసితన్గొలువ
నున్నకేసరిజూడు మొప్పారుకాంచ ♦ నోన్నతశిఖరికి నొడయండువాడు
బహువర్ణులై పటుభాషణధ్వనులు ♦ మహిగదలఁగదంత మండలివెలుఁగ
సింగంపుగొదమల చెన్నగ్గలించి ♦ పింగళాక్షంబులఁ బెద్దయుమెఱసి
వేయుకోటులకపుల్వెడ్డతోగొలువ ♦ బాయకరాము కృపారసంబంది
తనప్రాణములు రామధరణీశ్వరునకుఁ ♦ ననయంబునీగోరునతులవిక్రముఁడు
అమరారివాఁడె యశ్వాయతబలుఁడు ♦ సమరకర్కశుఁడైన శతబలిజూడు
వీడెసుమీనుండు వేకోట్లకపులు ♦ వాడిమిఁ దన్నుగొల్వగ నున్నవాడు
పదికోట్లయగచరపతులొలిగొలువ ♦ నొదవునాతనిజూడు ముల్లోకముండు

ఇటుజూడుమావీడె ఋషభుడన్వాడు ♦ భటముఖ్యులతనికిబదికోటులథిప
వనచరశతకోట వలనొప్పగొలువ ♦ దనరునాతనిజూడు దాసవాధీశ
కనకాద్రిధైర్యుడఖండవిక్రముడు ♦ ఘనభుజప్రచండుడు గధమాదనుడు
మొనకు వేకోట్లుగా ముయ్యేడు మొనలు ♦

తనరగల్గినవాడు దధిముఖుడతడు [ములు
వినుమిరువదియొక్క వేయిశంఖంబులనుమతీరెండువేల్నూఅబ్బుంద
గలయల్ల మొనదివాకరసూనుమూల ♦ బలమావలీముఖప్రముఖులజూపు
మొలయగిష్కింధలోనుండెమువారులలిదేవగధర్వులక్ బుట్టినవారు
కామరూపముల సంగరకౌతుకముల♦భీమవిక్రమములఁ బెంపారువారు
అనికిసన్నద్ధులై యార్చుచున్నవారు♦కనుగొనువారి రాక్షసలోకనాథ
అమృతంబుబ్రహ్మచే నమరంగబడసి ♦ రనురులశంకెను నధికులుపీరు
పనుతింప మైందద్వివిదులనువారు ♦ వినుదేవయేకాంగ వీరులువీరు
విదికోట్లప్లవగులు బలసికొల్వంగ ♦ నుధధితీరంబున నున్నారుదేవ
వీరులుసుముఖుండువిముఖుండుననగ♦ఘోరవిక్రములన్లోనుములంకేశ
మృత్యువుకొడుకులు మిగిలినచేవ ♦ మృత్యువుకంటెను మీఱినవారు
మిగిలిన తెగువతో మితి మీరలేని ♦ యగచరుత్తనుభృత్యులైకొలువంగ
నున్నవాడదెచూడు ముదధిలంఘించి ♦ నిన్నునీబలమును నీవారిగొనక
చనుదెంచివనములో జానకిగాంచి ♦ వనమెల్లబెరికి నీవరసుతుజంపి
లంక భస్మముజేసి లంకిణినొంచి ♦ జంకెతోరమ్మరఁ జన్నవాడతడు
ఆవాయుసూనుండు హనుమంతుడగుట ♦ నీవును నెఱుగుదునిర్జరారాతి
నినుచిత్రమొక్కటివీడు బాల్యమున♦నినమ డలంబుదయింపంగజూచి
పెరిగినయాకటి పెల్లునదాని ♦ బరికించిఫలబుద్ధి బట్టంగదివిరి
వేగంబుతోమూఁడు వేలయోజనము ♦ లాగగనంబున కపుడుబ్బెగసి
య తటనుండి పూర్వాద్రిపై బడియె♦నెంతయురయమున నీవానరుండు
హారువుభగ్నంబయ్యె నంతనుండియును ♦

హనుమంతుడనునామ మయ్యెసీతసికి
వీరలందఱును బృథ్వీధరంబెల్ల ♦ వారకయొక్కింత వడిగెల్చువారు
ఇట్టికపీంద్రు లనేకులు దేవ ♦ యెట్టనిసంఖ్యగా నెన్నంగవచ్చు
పనిసారనుడుపల్క నసురేంద్రుతోడ ♦ ననునిశితమతియైన శుకుఁడర్థి పలికె

—:* శుకుఁడు శ్రీరాముల తేజో విశేషములఁ దెల్పుట *:—

వారలకెల్ల జీవనమైనయట్టి ♦ యీరాముఁజెప్పెద నసురేశవినుము
నయరీతిహరినీల రద్మప్రభాతి ♦ మెయిచాయనెంతయు మెఱసినవాడు

కమలంబులనుబోలు కన్నులవాడు ♦ విమలసీతిస్థితి వెలసినవాడు
ఆజానుబాహుండు నఖలేశ్వరుండు ♦ రాజతేజోనిధి రఘుకులోత్తముఁడు
సత్యంబులోపల సారమూవాడు ♦ నిత్యధర్మంబున నెగడినవాడు
శస్త్రాస్త్రవిద్యావిశారదుండఖిల ♦ శాస్త్రజ్ఞుఁడురుకీర్తిసంపదవాడు
తపనునినైనగు దమతాతయనక ♦ తపియింపజేయు ప్రతాపంబువాడు
చక్కాడునభవైన శరజాలములను ♦ ప్రక్కలుగాజేయు వసుమతినైన
నలిగినవానిని యలుకవైరులకు ♦ దలపంగమృత్యువు దశకంఠవినుము
తెగువనీవాసీతఁ దెచ్చితిగాన ♦ జగదీశుడిబ్బంగిఁ జనుదెంచెననికి
వరశరణాగత వజ్రపంజరుడు ♦ బిరుదులకెల్లను బిరుదైనవాఁడు
శరణన్నగాచునే చందంబునందు ♦ దొరకొన్నయలుకకుఁ దుది లేనివాఁడు
మిక్కిలియైన నీమీఁదికోపమున ♦ నక్కన్నులందెట్ల యమరినవాఁడు
మూఁడులోకములనిమ్మల నేలువాఁడు ♦

వాఁడెపోరాముండు వనజాప్తకులుఁడు

వారకశుద్ధసువర్ణవర్ణాంగుఁ ♦ డారాముపలపట నటనున్నవాఁడు
చలమున నీరేడుజగములనైన ♦ నలుకతోనిర్జించు నతిశక్తివాఁడు
ఆరామునకుభ్రాతయైనట్టివాఁడు ♦ ఆరామునమ్ము డుద్రవిక్రముడు
భావింపమమ్మేర్చి పట్టినవాడు ♦ దేవయాలమ్మణ దేవునిజోడు
మలుకమైనిన్ను నుగ్రాజిలోగలచి ♦ చలమొప్పలంక నిశ్శంకనేలుటకుఁ
బట్టంబు రామభూపాలునిచేతఁ ♦ గట్టించుకొనిప్రీతి గ్రాలుచున్నాడు
ఆవిభీషణుఁజూడు మసురాదినాథ ♦ భూవరువెనుక నేపుననున్నవాఁడు
ఆరామునమ్మని యావిభీషణుని ♦ చేరువనవ్వలఁ జేరియున్నాఁడు
మహనీయతరధర్మ మార్గంబువాడు ♦ మహితసీతిస్థితి మరిగినవాడు
మానఘనాధీన మతినొప్పువాడు ♦ పూనికిషక్కంధ నెప్పుడునేలువాడు
చిరకపిరాజ్యాభిషేచనహేతు ♦ కరహేమమాలికాకలితవక్షుండు
గురుభుజుండంతక ఘోరవిక్రముఁడు ♦ సురవైరిచూచితే సుగ్రీవుడతఁడు
వీనికిగనసేన వివరింతువినుము ♦ దానవనాథ చిత్తంబుననిలిపి
సంఖ్యవేకోటులై చనునూఱువేల ♦ సంఖ్యలుమఱి మహాసంఖ్యనాబరగు
నవిలక్షగూడిన నగుబృందసంఖ్య ♦ యవిలక్షగూడిన నగుపద్మసంఖ్య
యవిలక్షగూడి మహాపద్మమయ్యె ♦ నవిలక్షగూడిన నగుఖర్వగణన
యవిలక్షగూడిన నగుమహాఖర్వ ♦ మవిలక్షగూడిన నగుసముద్రంబు
అవిలక్షగూడ మహాసముద్రంబు ♦ నవిలక్షతో మహాదాఖ్యమైపరఁగు
నవికోటిపోవాలి యనుజునిబలము ♦ వివరించిచూడుము విశదంబుగాఁగ

నీదితుదమొదలని యెన్నంగదీని ♦ చదురుతనంబున సంఖ్యదేరాదు
కావునరాముతో గదిసిపోరాడ ♦ రావణరాదు దుర్వారమాబలము
అనిశంకుండెఱిగింప నారావణుండు♦ఘనమైనకపిసేనఁ గలయంగఁజూచి
తనలోనబడభాగ్ని దరికొనుచుండ ♦ దనరారువార్ధి చందంబుననపుడు
వెఱచియుఁదనలోని వెఱపడఁగించి♦ వెఱవనిగతిఁగోప వివశుఁడై పలికె
మంత్రియేలికచిత్త మార్గంబుదప్పి♦మంత్రంబు జెప్పనే మనసెల్లవిఱుగ
నీతెఱంగెఱుఁగక యెవిరినాయెదుర♦నీతెఱంగునబల్కుటిదిమీకుదగునె
యనవుఁడుదలలెత్త కచ్చోటువాసి ♦ చనిరప్పుడా శుకసారణులంతఁ
బనినపిమ్మటనాప్త సచివులుదాను♦దనుజాధినాథుఁ డాంతయునుజింతించి
వారివీడ్కొల్పి దుర్వారుఁడైవార♦మారవిద్యుజ్జిహ్వుఁ డనువానిఁబిలిచి
రామునిధనువు శిరంబునుబోలె ♦ నీమాయసతివేగ నిర్మింపుమనిన
సతఁడది నిర్మించి యర్థిదెచ్చుటయు♦నతనికిమెచ్చు ప్రియంబుననొసఁగి
సురుచిరంబైన యశోకవనమున♦కరిగియాదశకంఠుఁ డవనిజఁగనియెఁ
బెల్లగునీవగఁ బెట్టనేమిటికి ♦డల్లినన్నవసుంధరదూరుకరణిఁ
తలవంచుకొని విన్నదనమునదూలి♦సొలవకధాత్రి జూచుచునున్నదాని
నొడలఁజిత్తములఁ బెంపొందవుదావాగ్ని ♦

యుడికిపొంగుచువెలి కురుకుచునున్న
రాక్షసుపై రోషరసధారలనఁగ ♦ నక్షీణభాష్పధారావళిదాని
పుత్త్రియాదురవస్థఁ బొంది తేయనుచు♦ధాత్రిదానును బరితాపంబునొంది
యాలింగనముసేసి నట్టిచందమున ♦ ధూలిగప్పినమేనితో నున్నదాని
రావణనిన్ను నీరాక్షసకోటి ♦ నేవిధంబునఁద్రుంప కేనేలపోదు
ననివానిక్రూర ధర్మాదిదైవంబు♦గొనకొన్నకైవడిఁ గూర్చున్నదాని
యమరారుఁ నీరసావనీజములఁ ♦ దమికించితావిట తాటంబుసేయు
ననిదరికొనుఁ విలయానిలుపగిదిఁ ♦ దనరునిట్టూర్పులఁ దఱుచైనదానిఁ

{ సీతకు శాంబరీమాయచే గల్పితంబైన శ్రీరాముల
శిరోధనువులను జూపి వెఱపించుట. }

గనిచెడఁదలఁచిన కష్టదానవుఁడు♦తనదిక్కుఁజూడని ధరణిజకనియె
వెరవుచాలని యవివేకిదానవుల ♦ఖరదూషణాదుల ఖండించెననుచు
జనకనందనరాము శౌర్యంబునమ్మి♦ననుగణుతింప వెన్నఁడుజిత్తమునను
నసమునఁగపులతో సంబుధిదాటి♦యసమునఁడై యాసువేలాద్రిపైనుండి
యలసినిద్రింపంగ నగచరసేన♦నలమియారాత్రి ప్రహస్తుఁడన్వాఁడు
నాకూర్చుబంటుచూర్ణంబుగాఁజేసి♦జాకుత్ స్థునురుకార్ముకంబునుదలయు

గొనివచ్చి రామునికూర్మితమ్ముఁడునువసచరాధిపుఁడునువగచుచునుండఁ
దప్పించుకొనిపాఱెదావిభీషణుఁడు ♦ చుప్పనాతినిముక్కు సురియచేగోయు
నాపాపమునఁజాఱె నపుడునీమఱఁది ♦ వాపోవుచునుజాంబవంతుఁడుపఱచె
నూరకయంగదుం డూడంగఁబాఱె ♦ దారితప్పనబోయెఁ దారుండుభీతి
నీలుండుశరభుండు నిలిచిపోరాడి ♦ వ్రాలిరి మేనులు వ్రయ్యలై జగతి
బోకనిల్చినమీరపుత్రుండువడియె మోఁకాళ్ళువిఱిగి రాముని బాయలేక
నెత్తుటుగ్రక్కుచు నీఁగెసుషేణుఁడు ♦ త్తెలఁబునధూమ్రుఁడుదధిలోబడియె
జెయ్యెత్తిమొక్కగూల్చిరిదధిముఖుని ♦ మాయచేఁగేసరిమయిదాచిపోయె
కుముదుండుతలదెగఁగొట్టినబడియె ♦ సమసైమిందుఁడు వీగిచనియెనులుడు
పనసుఁడెఱింగి డబ్బరవచ్చెనచ్చు ♦ బనసచెట్టునుబోలి భ్రమసితానిలిచె
నాలంబులోపల నఖిలవీరులును ♦ గూలుటయునుఁజూచి కూడినభీతి
జివ్వఁజాలించి వచ్చినకపులెల్ల ♦ నవ్వంగబరుగెత్తె నలినాప్తసుతుఁడు
సేతువుఁజూడ వచ్చినకపులెల్ల ♦ భీతిచేఁల్లాండ్ర బిడ్డలఁదలఁచి
ముగిసెకార్యంబనిమొఱలిచెంకలకుఁ ♦ దగఁగొట్టబాతెరి దైత్యులుదరుమ
గానంగజాస్త్ర రాఘవునాసవిడిచి ♦ నానారులకునెల్ల నాథవైయుండు
నాయింట దాసీజనములైదువేలు ♦ పాయకమణిమయాభరణమల్లాల్చి
యచ్చరులున్నవా రతివనిసేవ ♦ కిచ్చెదనీ మనసిమ్మనాకిపుడు
విరిదోటలోఁ గల్పవృక్షంబులైదు ♦ తరుణినీముడిపువ్వు దండలకిత్తు
నమరభూధర రోహణాచలమణులు ♦ రమణిసీకిత్తునఁ రతులఁదేలింపు
నామీఁదగామధేన్వాదిధేనువుల ♦ భామినిసీయింటి పాడికేనిత్తుఁ
గొమ్ముమప్పదిరెండుకోట్లచేరువలు ♦ నెమ్మినఁగొక్కనికివేయివేయి
జానవబఁంపద్మ మాప్తంబునాకు ♦ దీనబోఁగలిచితి దేవతాధిపుల
నాబలంబెల్ల నీతోడుగాలుగొలిచి ♦ యో భాలయిటమీఁదనప్పాంగసూరు
ననుచువిద్యుజ్జిహ్వుఁడనువానిబిలిచి ♦ వనజాక్షిముండఱి వైవబంచుటయు
దనుమధ్యయిదెరామతలయనువిల్లు ♦ దనియటువైచివాఁడరిగెనవ్వుచును
దలకొనిరామభూధవుఁ డిప్పుడిసుర ♦ తలలెల్లద్రుంచు నుద్ధతిరణస్థలిని
దలఁకకునీపతి తలయువింపారు ♦ నిలధర్మగుణముతో నిఁకనుమాడ్కి
దరలాక్షియాతల తప్పకచూచి ♦ కరమొప్పరాముని కన్నులుమోము
దలకట్టుమూఁపు రత్నప్రభావళియుఁ ♦ బలునురసయుఁ గర్ణభాతియుమోవి
తలపోసిరాముని తఁయకాఁదలఁచి ♦ బలుమూర్ఛ బాల్పడివడియెనాధరణి
యిదిబొంకునీపతి కేమియుఁగాదు ♦ సుదతినీకీమాయ చూడఁగాదనుచు
దనయుర్ష్ణలికి సత్తన్వంగిఁదీవిచి ♦ కొనియెనోకాక యాకుంభినియనగ

బడియంతదలలోనఁ బడఁతుక దెలిసి ♦ యడరెడుశోకాగ్ని నలయుచుఁ బలికె
గటకటాకై కేయి కలహంబుబన్ని ♦ యిటుక్రుంగఁ జేసి తెయిఱ్ఱాకులము
నీరాఘువేశ్వరుం డెగ్గేమిసేసె ♦ నూరకయడవుల నుండంగఁబనున
వనధిబంధించితి వచ్చినీవింకఁ ♦ గొనిపోయెదనియెడి కోర్కిదీపింపఁ
బెద్దనమ్మితిఁగదా పృథ్వీశనిన్ను ♦ నిద్దెసనాదైవ మిటుసేయ నెఱుఁగ
వాకునునీకుఁ బ్రాణంబొకటగుట ♦ గాకుత్థ యటుబొంకుగా జేయదగునె
పతికంటెముందఱి ప్రాణముల్ విడుట ♦ కతినగానైతినే నర్కకులేశ
యెఱుఁగుదుగా కేమి యడరినీకడకు ♦ నరనాథపుత్తెంతు నాదుప్రాణముల
వసుధనాతల్లి నాఁ రుడవునీవు ♦ వసుధకొగిటజేర్పు వావియేనీకు
జనకుచేనన్నగ్ని సాక్షిజేసట్టి ♦ కొనివచ్చియిటుసేయ గూడునేనీకు
నెట్టోకోరామ నీవిటనూరకున్న ♦ గట్టడిప్రాణముల్ ప్రాగవయ్యెడిని
ప్రాగనియప్పుడే కారణంబీవు ♦ ప్రాగఁటనిక్కంబు గాకుండుననుచు
నీవిధంబుననీత యేడ్చుచునుండ ♦ దావారికులువచ్చి దనుజేశుగాంచి
దేవకార్యంబు లెంతేనిబుట్టుటయు ♦ నీవరమంత్రులు నిస్సభాస్థలికి
నరుగుదెమ్మని ప్రహస్తాదులువచ్చి ♦ తరమిడియున్నారు దారపట్టమున
ననివిన్నవించిన నా రావణుండు ♦ చనియెశీఘ్రంబున సభకునత్తఱిని
దనుజుండుచనగ నాతలయునివిల్లు ♦ వినవిస్మయంబుగా వెసమాయమయ్యె
నారావణునిలక్ష్మి యంతలోపలనె ♦ బోరసమాయమై పోవునన్నట్లు
ఆదెవాఘవ్రడువచ్చె నెత్తిపైననుచు ♦ ద్రిదశారియంతయు ధీరుడైకడగి
వేగులవానిచే విన్నవార్తలకు ♦ వేగనిస్నాణంబు వేయంగబనిచి
తనసేనమూర్ప ప్రధానులబనిచె ♦ జనకనందననంత సరమవీక్షించి
యేలమాయమ్మ నీవిట్లుప్రలాపింప ♦ బోలదీవార్తలు బొంకుగానోపు
వనితనీముందఱి వైచినశరము ♦ దనుజునిమాయగా దలపోయవలదె
వనజాక్షీయసుర దుర్వాక్యంబులెల్ల ♦ నివియేనుబోయితి వెనుకనేయరయ
నావార్తవినురాము డనికెత్తెననుచు ♦ దేవారియంతయు దిరుగంగబడియె
నదెవినిస్నాణ హననఘోషంబు ♦ లదెవినుమా రాక్షసావళియుగ్ర
రథములమ్రోతయురధికసారథుల ♦ పృథులభాషణములు పెల్లుగామ్రోసె
నటుగానరామున కాపదలేదు ♦ కుటిలకుతలసీవు గుందంగవలదు
అనిచెప్పపాలంక యగలనార్చుచును ♦ వనచరసేనలు వచ్చుటజూచి
యంతరంగమున బిట్టదరి రావనుడు ♦ చింతించిమంత్రుల జెచ్చెరబిలిచి
యదెరాఘవుడువచ్చె ననికిమీరిపుడు ♦ విదితవిక్రమశక్తి వేగంబెపోయి
మనుజులనిద్దఱు మడియించిరండు ♦ వనచరసేనల వధియించుడోలి

నరుగుము తెండన్న సారావణునకు ♦ వరనీతిమతిమాల్య వంతుడిట్లనియెను

—:* మాల్యవంతుడు రావణునితో నీతి చెప్పుట *:—

నుచితకూలంబున నొప్పగునఁథి ♦ యుచితకాలంబున నొప్పువైరంబు
గానన యోచిత కార్యంబుసేయు♦వానికిరాజ్యంబు వర్తించుచుండు
నథమముతోవిగహ మథికతోసంధి♦బుధులమతంబున బోనిచ్చుటొప్పు
వఁవడుమనకంటె వనజాక్షకులుడు♦బలవంతుడగువాడు బలవైరివైరి
వైవకార్యంబుగా ధరబుట్టినాడు♦దైవబలఁబు నాతనియందెకలదు
అరయధర్మాత్ము డదిచెప్పనేల♦వారకఋషుల దీవనలుగన్నాడు
సురలభాధించి భూసురులమర్దించి ♦ యుతుపాపబుద్ధివై యుఁడుదువీవె
గెలుపుధర్మముదెన గీల్కొనుగాని♦యిలనధర్మముదెన నేలవర్తించు
శోక్రమఱజుచేత నటునాడువరము♦తక్కినవారిచేతమ జావకుండు
జడసితికాని యిబ్బంగినీమీద♦నడతెంచునరుల వానరులనుగెలువ
బడయవునీవెన్ని భంగులనైన♦జెడుటతథ్యము వీరచేతనుసీవు
దానికింతటికిభత్యంబుజూడు♦మానైనవిపులహోమములధూమములు
జడిసెరాక్షసుల తేజంబులుమాసె ♦ నడుగకమనవీట నొప్పములవ్వాట్టె
నటుగాన నాదినారాయణుండతడు♦ఇటుసేయుటకుబుట్టె నిద్ధరమీద
రామునితోడ విగహమొప్పదుడుగు ♦ రామునిబాణ వరంపరల్పెట్టు
వలదురామునిగని వతనినొప్పించి♦కలమెల్లరక్షించు కొనుములంకేంద్ర
యనవుడుదశకంఠు డమ్మాల్యవంతు ♦ గనుగొనిరోష సంకలితుడైవలికి
మిగుల దేజంబున మేటినైయెందు♦నెగడిననాయొద్ద నీపగవాని
జెప్పెదునిన్నేమి సేయుదునింక♦నెప్పుడుమానవయ్యెదు పఁదతనము
సీతనేమిటికిత్తు సీతనిచ్చుటకు♦భీతినాకేమిటఁ బేర్చెనింతటనె
యనిమాటపలికిన నమ్మాల్యవంతుఁ♦డనియెనామాట నీవాత్మఁగొనక
లరూరామచంద్రుని నాలంబులోన ♦ శూరతగెలువంగఁ జూతుముగాక
యెంతుఁబోయెదమని హెచ్చికంటకము♦

లందంద బలుకుచు నలుకతొ బోయె

బోయినపిమ్మట బుద్ధిలోఁదలఁచి♦యాయసురేశ్వరుం డప్పుడుగడఁగి
యలఘుబలాఢ్యుఁ బ్రహస్తునింబనిచె♦దొలితోలిబలుకాపుతూర్పువాకిటికి
దక్షిణంబునమహోదర మహాపార్శ్వ♦లక్షీణబలయుతులైయుండఁబనిచె
వారకపడమటి వాకిటనుండ♦శూరతనటఁబరచె సుతునింద్రజిత్తు
వనమాఱుగాఁగ నుత్తరపువాకిటినిఁ♦జనియుండుఁడనిపంచెసారణశుకుల
నందఱికినిముఖ్యు డైపురమధ్య ♦ మందుండఁగా విరూపాక్షునిఁబనిచె

నీవిధంబునలంక కెల్లఁగాపిడుచు ♦ రావణుం డంతఃపురంబువకరిగె
నంతనక్కడరామఁ డనుజునర్కజుని ♦ నఁతక న్ననుహితుండగువిభీషణుని
వాలితనూజుని వాయునందనుని ♦ వాలినయూ థాంబవంతుసుషేణు
నాలోనరప్పించి యందఱితోడ ♦ నాలోచనంబునకై కూర్చిసలి
ననగుణంబునకెల్ల నాలయంబైన ♦ దివిజారిలంక యేలెఱఁగొయింకఁకై
జూతమా యేర్పడఁ జూడుఁడాయెనని ♦ చేతఁదత్కులమెల్లఁ జెడుటసిద్ధంబు
ననిపల్కి యారాముఁ డనుజుండుఁదాను ♦ నినసుతుఁడాదిగా నెల్లవానరులు
గొలువంగవచ్చి యెక్కుడువేడ్కతోడ ♦ నలరుచు నాసువేలాచలంబెక్కి
గుణములుగలవాఁడుగోత్రంబునందుఁ ♦ బ్రణుతికిఁజెక్కునిబ్బంగిలన్మాడ్కిఁ
గనియెరాఘవుఁడు లంకాపురంబపుడుఁ ♦ దనచేతఁగడక సాధ్యంబగుదాని
ననిలజుఁబట్టిన యుల్తనుండియును ♦ దనరాఁలోపల దరిగొన్నచిచ్చు
నాఁడునేఁడునుమఁడునామణిప్రభలఁ ♦ బోఁడిమిగలుగుగోపుతములదానిఁ
గడునొప్పనారాము భూతకుఁజొనుప ♦ మిడికెడురావణ మృగముఁబోనీక
విలయకాలుండను వేటకాఁడర్థి ♦ వెలివారువారిన విధమునఁజూడ
దనరారుపెద్ద కొత్తడములతోడఁ ♦ గనుఁగొనఁనొప్ప ప్రాకారంబుదాని
రావణుఁబొరిగొన రామరమ్మనుచుఁ ♦ జేవీఁదుపడగలఁ జెలువైనదాని
మహనీయతోరణ మంగళసూత్ర ♦ మహిమతోనంబరమణిసంగమమున
దళతళవెలుఁగువద్దంబులనొప్పి ♦ చెలువారఁగాదట్టు జేతులుగలిగి
పగలునురేయును బాయకకూడి ♦ మగలచేనొప్ప కొమ్మలుగలదాని
నెసఁగనారాము కట్టెదిరికిఁగాలుఁ ♦ డసురేశుఁడునులు లాయముఁబట్టితేర
నొరపుగాఁద్రవ్విన యోదంబులనఁగ ♦ నెరసినపరిఘల నెలకొన్నదాని
కైలాసమమరారి క్రమ్మఱఁబెఱికి ♦ మేలైనపేర్మి నిర్మించినమాడ్కిఁ
దనరారియలమిన్ను దాఁకితెల్పునను ♦ గనుపట్టుమేడలు గలిగినదాని
ఘనలఙ్కనెదురుకోఁ గడఁగెరాముసకు ♦ ననిచెప్పనట్టి తూర్యధ్వనిదానిఁ
బిలుకలపలుకుల చెలువువహించి ♦ యసురులనాదంబుల నానందమంది
కలకంఠరవములఁ గడుఁబ్రీతిఁజేసి ♦ పలికెనుశాఖా స్వాగతమెఱిసి
పల్లవఘనచయ పల్లవంబగుచుఁ ♦ బల్లవంబులరాగ భరితంబులగుచుఁ
గడివోనిపూవుల గంధంబువలన ♦ నెడపకనందంద నింపులుచూపఁ
జెప్పఁబెక్కగుచు నేచినయట్టితరుఁ ♦ నొప్పెడివనముల నొప్పారుదానిఁ
గమలకైదువు మనఃకమలంబులైన ♦ కమలాకరంబుఁగరమొప్పుదాని
నటుచోద్యపడిచూచు నారాఘవునకు ♦

బటుతరోద్యత్ప్రభా భాతి తానొసఁగి

యాకాశమణిగ్రుంకెనపరాబ్ధిలోనఁ♦కాకుత్స్థమణినమస్కారంబుసేయ
నారామునుడును సువేలాద్రియందుండి ♦

యారాత్రి గడతేర్చి యంతప్రవేగుటయు
గపులువినోదంబుఁ గాఁబెల్లురేఁగి♦విపినంబులుఁదెల్ల వెసఁజొచ్చిచొచ్చి
యందలికిరభ సింహాదులన్నెల్ల♦నందంద్రదోలుచు నార్చుచుఁదిరుగ
నట్టికోలాహలం బంతయులంక♦ముట్టిరాక్షసుల నెమ్మోములగిలింప
నడివినిరావణుం డదియేమివరము♦పొడఁడనివచ్చి గోపురమెక్కిచూచె
నప్పుడుగోపురం బతనితోఁగూడ ♦నొప్పెఁదూపులను నుజ్జ్వలంబగుచు
ధవళాతపత్రము ల్దనుచుఁగాఁబట్టి♦ధవళచామరములు దనుచుగావీవఁ
బొరిపొరిసురదంతి పోటులనమరు♦సుముఁబతెకంబు లొనరుచుఁగాల
నాయతరత్న సింహాసనాసీనుఁడై ♦యెతయున బొలుపారె నియ్యెడను
నపరాచలముమీఁది యర్కునితోడి ♦

యుపమకుమ్రుందై యుజ్జ్వలుఁడగుచు
బహువిధరాక్షసపరివృతుఁడగుచు♦మహితాయుధప్రభామండలంబులను
మెఱుపులుగలనీల మేఘుంబువోలెఁ♦దఱచుగామెఱసిమవంబులు గురియ
నెసఁగంగ నాదానవేశ్వరుండప్పు♦డసమానుఁడై యుండె నాగోపురమున
మహనీయరావణ మహిమచేఁజేసి♦మహితవిద్యుత్ప్రభా మండలంబైన
గోపురంబపుడు దృగ్గోచరంబైన♦భూపాలతిలకుఁడద్భుత మందిపలికె
రావిభీషణ గోపురంబునవచ్చి♦యీవిధంబునునున్న యిరుడెవ్వఁడొక్కొ
ప్రళయకాలమునాఁటి భానుబింబముల ♦

వెలుఁగుల పొదిపోలె వెలుఁగు చున్నాడు
అనుడువిభీషణుఁ డారాముతోడ♦నవధరయెనయ్యసుమాయన్న రావణుఁడు
సురనాథుసురలను గ్రుక్కించువాఁడు♦సురకామినులఁజేఁజొనిపినవాడు
మల్లోకమునఁ దనమూర్తిచేహల్ల♦కల్లోలమైనఁడఁగాఁపించినాఁడు
అనవుడుసుగ్రీవుఁ డారాముతోడ♦ననియెమీయెదుట నీయసురగర్వించి

—:* సుగ్రీవుఁడు రావణునితో మల్లయుద్ధము చేయుట *:—

వైభవమిటుచూపు వాఁడెశ్రీరామ♦యీభంగినుడ నేనెట్లోర్తునను
గుటిలవర్తనుడును గ్రూరుండునగుచు♦నటుతలలెత్తిన యసురారిమీఁద
నకుటిలశౌర్య సంపన్నుఁడైయపుడు♦ప్రకటదివ్యాంగ సువర్ణుఁడై పేర్చి
మస్తకకోటీర మహితశృంగముల♦విస్తరోరస్థల విపులసానువుల
గురుకోనివాఁడొక్కకొండయైయున్న♦బిరబిరఁబడవచ్చుపిడుగు చందమున
వెసనగ్గలముగ సువేలాద్రిపైనుండి♦యసురేశ్వరునిమీఁదికర్కుఁడొగసి

దేవారిరావణుఁ దృణముగాఁజూచి♦రావణవిను మీను రాముని బంట
మాకునీవైభవయా చూపెదనుచు♦వీరతోముగటముల్ వెనడొల్లవేసె
వేసినననుముమైవెలుఁగుచురాల♦భాసు కోటీర పక్షిక యొప్పారె
గాలరుదుఁడుమిన్ను గదగొనివేయ♦రాలుతారాగ్రహ రాజిచందమునఁ
జాలఁగోపించి దశగ్రీవుఁడంత♦వాలితమ్మునిఁబట్టి వడిఁబడవైచె
నంతటిలోన నయ్యర్కతనూజఁ♦డంతయురయమున నేచివెల్లగసి
యసురచేతులలోన నడగంగఁబట్టి♦దెసలుగంపింపఁగ ధృతిదూలవైచె
గటములుమరుదులు కంధరంబులుగ♦వీటతాటములునేసి వీఁపెల్లఁజీరి
కాడకాళ్లుగాడలతోడ గదియంగఁబట్టి♦నడిగోపురంబులో వైచినొప్పించె
నిటుపోరుచోవార లిద్దఱుదప్పి♦పటుగతినేలపై బడగవచ్చియును
నానేలమోపక యతిలాఘవమున♦బూనికనెఱపి గోపురముమీదటను
బెనగిరిపెనగుచో బృథులస త్త్వముల♦

గొనిన విన్నాణ మెర్కఁడుగ క్రోయుచును

డాసిమోకాళ్లుఘట్టనలుసేయుచును బాసిక్రమ్మఅముష్టిబ ముజూపుచును
బదములగుండెలుపగులతన్నుచును♦గదిసిమోచేతులంగములెత్తుచును
గరవలయంబుల గడిగియాపలలు♦పొరిపొరినెత్తురల్ పొడమ్రవేయుచును
దడఁబడఁబెక్కువిధంబులఁబెనఁగి♦కడఁగియప్పటితానకములుగైకొనుచు
నబ్బునూర్పులతోడ నొకకొంతసేపు♦ఉబ్బరింపకపట్టి యూరకుండుచును
నిదెమ్మయిబోరుచో నిద్దఱీమీఁద♦గ్రమ్మెబెల్లెగయు రక్తప్రపూరములు
జేగురుటేరుల జెలువైనగిరుల♦భాగునసెంతయు భాసురులగుచు
నున్నచోరావణుండురవడిమాయ♦బన్నితన్నపుడుచంపగజూచుటయును
నెగిరియాకసమునకెగసివేగమున♦గబుకుగాళీసులువెక్కసముందిచూడ
గపులెల్లమొక్కను తక్కటసంభ్రమమున♦

గపిరాజువచ్చి రాఘవునకు మ్రొక్కె

భక్తిపూరణరజఃపటల సమ్మిళిత♦రక్తపంకమునిజోరష్ణుఁబంట
గపిరాజురాముకు కాగిడిజేర్చి♦కృపవహింకొంత నీక్షించుచుబలికె
వాసవాంతకుని రావణునిగైకొనక♦నీసాహసముసేయ నిటనీకుజెల్లె
నేవానిజంపెవ నీవిభీషణుని♦నావీటనిలిపెద ననుబాసకొఱకు
వానిజపకనీవు వచ్చుటలెస్స♦యేరుమెచ్చితినిన్ను నినసూతనీవు
వాలితమ్ముఁడవురావణునిసిర్జింప♦జాలవేతలపంగ సైరించుటెల్ల
వదినాకు బాలిడి యనినాకీర్తి♦వదలక చెల్లింప వచ్చితిననుడు
దేవ యూద్రోహిని దెఱగొప్పజూచి♦యేనిధంబునగోప మేనుసైరింతు

నవియర్క-జుడువల్ల నటినిమాటలకు మనమునహర్షించిమఱియునిట్లనియె
స్ఫురితకారకము భాసురకృష్ణకర్త ♦ పరివేషమునగను ధనుమండలము
వలనమంటలు దెగి వ్రాలుచున్నవియు ♦

జలదము వ్రేళ్ళక్క- రాక్షస రూపములను

జెలగుచు నెత్తురుల్చిలుకుచున్న వియు కలయంగ నొకటభూకంపమయ్యెడిని
మేటిగాడ్పులను భూమీధరకోటి ♦ గూటముల్ధరణిపై గూలుచున్నవియు
బెగడకదినకరాభి ముఖంబులగుచు ♦ నిగిడివాపోయెడి నెరిజంబుకములు
సారెకునిట్టు రాక్షసకులప్రళయ ♦ కారణోత్పాతముల్గానంగబడియె
దిరముగా నాంగికా స్తికశుభప్రకర ♦ వరసూచకంబులే వలనగన్పట్టె
మనకుజయం బనుమానంబు లేదు ♦ ఒనగూడునిక దడయుటగాదటంచు
గరువలిసుతునిపై గరమొప్పనెక్కి ♦ వరపుణ్యనిధిజాంబ వంతుడంగదుడు
సౌమిత్రియును విభీషణుండునునలుడు ♦ భీమవిక్రమకళా భేద్యులైకొలువ
నానగస్థలిడిగ్గి యతులవిక్రముడు ♦ వానరసేనలు వడితోడుచూప
దానుముందర ధనుర్ధరుడునై నడిచె ♦ దోనయూలక్ష్మణాదులు చేరికొలువ
దక్కినసేన లుద్దండవేగమునఁ ♦ బెక్కుభంగులదొక్క- పెల్లుగాదోచె
నడువనెంతయు బేర్చి నలినాప్తకులుడు ♦ కడుఘోరమైనరాక్షసకోటిచేత
దనరినలంకయు త్తరపువాకిటను ♦ వినవిస్మయ బుగా విడిసెరాఘవుడు

—:* శ్రీరాముడు వానరులచే లంక ముట్టసి వేయించుట *:—

ద్వివిదమైందులతోడ దెగువనీలుండు ♦ నవిరళభుజశక్తి నమరులుపొగడ
బరువడికసిసేన బలసితన్గొలువ ♦ వరమతివిడిసె పూర్వద్వారమునను [డ
గజుడుగవాక్షుండు గవయుండుభూరి ♦ భుజుడైనఋషభుండుపొంకంబుతో
దనతోడగూడిరా దక్షిణద్వార ♦ మునవాలియవ్వాలి పుత్రుండువిడిసె
బతితోసుషేణుని బవననందనుడు ♦ సెసగూర్చుకొనిబాహువిక్రమంబొప్ప
వాడెపోయాలంక వడిగాల్చినట్టి ♦ వాడనబడమటి వాకిటవిడిసె
మేటిగాబెద్దనమ్మిన ముప్పదాఱు ♦ కోటులకపినాయకులు తన్నుగొలువ
విసువకవీరుడై విశదంబుగాగ ♦ వెసగామూపడమట విడిసెనర్క-జుడు
ఫసగలభల్లూక జలములుగొలువ ♦ నసమానబలయుతుండై మహాబలుడు
అంబుధులోడొక్క- సైనచందమున ♦ జాంబవంతుఁడరాము సన్నిధిబిడిసె
మనుజేశుడవు ఋక్షణవిభీషణుల ♦ గనుగొనిపల్కె- నుత్కంఠదీపింప
వనచరావలుల నవారితబలుల ♦ బనుపుఁడుమఱియును బైదళంబుగను
నెక్కడనేమియు నేమఱకుండ ♦ నొక్కొక్కపద్మ మొక్కొక్క-వాకిటను
ననవుడునలుడును హరుడుసంపాతి ♦ యనువారుమనముళ్ళస్త్రసంతతుల

మిగిలిరాక్షసకోటిమీదబెల్లుగను♦దగిలియిక్కడ నెయుద్ధంబు సేయుదము
అనిపలుకరాముఁడయ్యగచరాభిపులఁ♦గనుగొనియపుకడొక్క ట్టడసేసి
క్రొందైనసందడి కయ్యంబునందు♦నిందునందునుమన మెఱుగంగవలయు
కపిరూపములెకాని కామరూపములు♦కపటరూపంబులు గాకుండుడనుచు
నిటురామునానతి నెల్లవానరులు ♦ నటులంకచుట్టు నత్యంతవేగమున
నిశ్చలచిత్తులై నెలకొనిపూర్వ♦పశ్చిమమోత్తరయామ్యభాగములిండి
పదియోజనంబుల పరపునవిడిసి ♦ పదిలులైయుండి రప్రతిమవిక్రములు
వికృతవాలంబులు వికృతాననములు♦వికృతదంష్ట్రలు వికృతినఖాశి
యమరంగదరుశైల హస్తులై పేర్చి ♦ సమరంబు సేయంగ సన్నద్ధులైన
వారియదల్పులు వారియూర్పులును ♦ వారిహుంకారరవంబులు చెలఁగ
భీమమైలంకలోఁ బ్రేర్చియూదైత్య ♦ భూమినీజనుల గర్భంబులుగలగె
నట్టికోలాహలం బంతయుఁజూచి ♦ నెట్టనరాక్షస నికరంబు బెదరె
కమలాప్తకులుఁడప్పు ల్యాణరాము♦డమితసత్త్వోన్నతుఁడతివయాశాలి
రావణునొద్దికి రాయబారంబు ♦ పోదను నెవ్వి బు త్తెంతమనుచుఁ
గపిలోత్తముఁడైన కంజాప్తసుతుని♦గపిరాజబంపుట కార్యంబుగాదు
బల్లిదుండగు జాంబవంతుబంపుటకు ♦ నెల్లవిధంబుల లెఱుఁగఁడువాడు
రమవిక్రమశాలిఁ బవయూనసుతుని ♦ మరలనుబంపుట మార్యదగాదు
భుజవిక్రమంబున భూరివేగమున ♦ భుజగవైరికి సరిపోలనంగదుని
నంపుట మేలని యతివేడ్క నెంచి ♦ సంపదవెలయంగ సర్వజ్ఞుఁడైన
మనుజేశుఁడంతట మంత్రులతోడి♦యనుమతిఁగైకొని యంగదుఁబిల్చి
యరిగిరావణుతోడ నజునిచేఁగన్న ♦ వరగర్వమున మునివరుల దేవతల
నడచిగాధించిన యటుగాదునేడు ♦ విడిసెనీపై రామవిభుడనిపల్కు
మేలావునిమ్మనీ వెలనాఁగఁదెచ్చి ♦ తాలావుచూపరిమ్మను మాజిలోన
సందీప్తరామాస్త్రచయఘట్టనలకు♦బందివై యెమనుఁబాఅకుమనుము
అటుచాలవై తేని నవనిజదెచ్చి♦యిటనిచ్చిబ్రతుకు టయిదిబుద్ధియనుము
పరఁగలంకారాజ్య పట్టంబునకును ♦ గరణిభీషణుఁగట్టినాడనుము
చంపెనురాఘవేశ్వరుఁ డిదెనిన్నుఁ ♦ జంపకమున్నె నీసకలబాంధవులఁ
జూడుములంకయుఁజూడుమేర్పడఁగఁ ♦ జూడుమునీకూర్చు సుదరీజనుల
నీవునీబంధువుల్ నిరవశేషముగఁ♦జావంగఁగలవారు చచ్చినమీఁదఁ
గార్యంబునిష్ఫల కార్యంబుమనుట ♦ కార్యంబునుదశకంఠనీవింక
ననుముపొమ్మనిరాముఁ డానతిచ్చుటయు ♦

మనమునహర్షించి మర్కటోత్తముఁడు

వినయంబుతోరామనిభునకుమ్రొక్కి♦యనురాగమునసే గెనమ్మహాబలుడు

—:* అంగదరాయభారము *:—

భునతరపర్వతాకారంబుతోడ♦ననిమిషుల్వొగడంగ నాలంకజొచ్చె
గడుదుష్టరాక్షసగహనములో గాల్చి♦నడరెశ్వరిలయకాలాగ్నియుబోలె
నెగసి యాకసమునన్నింద్రారిజంపఁ♦దగిలినమృత్యుదూతయుబోలెనపుడు
దశరథాత్మజునాజ్ఞదలమోచికొనుచు♦దశకంఠముందఱఁదడయకనిలువ
గనుగొనియపుడు రాక్షసకోటియెల్ల♦నినజుండుక్రమ్మఱి నేతెంచెననుచు
నాయోధనోద్యుక్తులైసంభ్రమి♦పనాయసులునెల్లహస్తముల్ సాచి
వలవదోహోయని వారణసేసి♦పలికెనంగదునితో పంక్తికంధరుఁడు
క్రొవ్వివానరుఁడ యీకొలఁదులోపలికి♦నెవ్వఁగనొఁదక నేఁడువచ్చితివి
ఎవరునిఁబంచినా రెవ్వఁడవీవు♦ఎవ్వనితనయుఁడ వేమిపేరు
నివ్వటిల్లెడులంక సీవిటుద్రొచ్చి♦యెవ్వరిపనిఁబూనియేగుదెంచితివి
వనచరచెప్పరా వచ్చినకార్య ♦ మనిరావనుండిట్లు లదలించిపలుక
వినిక్రోధవివశుఁడై వికృతాస్యుఁడగుచు♦వనచరపతియంత వానికిట్లనియె
నీవెవ్వఁడనిపల్కఁ నెఱుఁగవేనన్ను♦రావణయేను నారాముని బట
రాముఁడెవ్వఁడు పరాక్రమమునఁబరశు♦రాముని గెలిచినరణనిచక్రుఁడు
అతఁడెవ్వఁడుద్ధతుఁడై కార్తవీర్య♦నతవీరుద్రుంచిన యతులవిక్రముడు
ఆతఁడెవ్వఁడెఱుఁగవాయాజిలోనిన్ను♦జితుజేసికొనిపోయిచెఱఁడ్డవాడు
ఎవ్వనితనయుఁడో యెఱుఁగవానన్ను♦నివ్వటిల్లఁగఁబట్టి నినుదోగట్టిన
మొఱపెట్టవార్ధుల ముంచిముఁచీడ్చి♦తరుణించివిడువడేఘరుఁడై కవాలి
యావాలిమఱచితే యకటయంతటనె ♦

యేవాలిసుతుఁడొట యెఱుఁగవాయోరి

యంగదుండనువాఁడ నావృత్తవార్తి ♦ నంగదనినుమున్ను నాతండ్రిపోలె
మాతండ్రియెఱుఁగక మతినిన్ను బట్టి♦యాశతంబుగనీట నఱుముంచెగాక
యనవుతుగోపించి యసురేశుడనియె♦వనచరాధమనీవు వచ్చినదూత
చెనకినిన్నిటశిక్ష సేయరాదనుచు♦ఘనముగా బెడిదంపు గాఱులాడవు
వలనుగాఁటమున్న వచ్చినదూత యలరుచుహనుమంతుడనువాడననుచు
వలనొప్పనిటవచ్చి వై దేహితోడఁ ♦ గలవిలేనివికొన్ని కాఱులువల్కి
యీచతుర్దిక్తులనేకబలాడి ♦ మాచేతఁదండన మాఱిపాఱిపోయె
నోరియావానరుఁడున్నాఁడొకఁ ♦ డెరవారఁగానాకు వివరించిచెప్ప
మనవుఁడనంగదుం డసురేంద్రునియె♦ఘనులురామునిసేనఁ గపులెల్లగినిసి
బలితనఁ కారొక్కపటుశక్తిమెఱసి♦చెగియూహనుమంతుచెంపలుగొట్టి

యనిరావణునితోడ నరమాటలాడి♦పనివడిలంకకుఁ బనిపూనిపోయి
యడరియింద్రారిచే నాలంబులోనఁ♦వడిబట్టువడిచిక్కి వనచరనీవుఁ
తోఁకఁగాల్పించుక తొలఁగివచ్చితివి♦వీఁకతోరాముని వీటిలోపలను
సకికపికులములో సడితెచ్చితనుచు♦వెరఁడితోలిన వీటికిఁ బ్రసి
యటఁబాపకడకేగె నావానరుండు♦ఇటరాముసేనలో నిద్దటిమమ్ము
నినజుండు వానరహీనులఁజేసి♦పనివడియిటువంటి పనులుసేయించు [౫౫
ననియంగదుఁడువల్క నసురేశుడంత♦మనమునఁబెగడొందిమగ్నుడై యుం
మలయుచుజలముక్రమ్మఱ నూలుకొలిపి ♦

యలఘుఁడై యంగదు డప్పుడుపలికె

నేరరావణరాము నెఱుఁగదుగాక ♦యీరీతి ర్వింప నేటికిసీకు
లోకవిక్రముఁడు త్రిలోకభీకరుఁడు♦లోకశరణ్యుఁ డు లోకైకనుతుఁడు
లోకరక్షకుఁడును లోకశిక్షకుఁడు ♦ప్రాకటచంద్రమో భానువీక్షనుఁడు
వేదాంతవేద్యుండు వేదగోచరుఁడ♦నాదినారాయ ణుండతిసత్యవాది
యసదృశుం డారామ ఁడభిరామ ఁడనఘు ♦

డసహాయశూరుఁడు నతులవిక్రముఁడు [౫౬

ఆద్యంతరహితుండు నాచారపరుఁడు♦నాద్యు డుపరుఁడునునగుదివ్యమూ
దశరథరామ భూతలనాయకుండు♦విశదోరుసతీ ర్తి విదితశూరుండు
అడరిసీచెలియ లత్యాస క్తిడాయ♦నడఁచిననాశూర్ప ఖముక్కు సెవులు
వడిఁబట్టికోసిన వరఖడ్గధారి♦వడియునెత్తుకు దుఁడువఁగోసి వేసి
ఖరదూషణాంగర క్తబులఁగడిగి♦కరమొప్పజేసిన కాకుత్స్థతిలకు
నెఱుఁగవారామును నేటికిఁ బేలె♦దెఱిగెదుకాకేమి యెందుబోయెదవు
మూఁడులోకంబులుముట్టిగర్వ ంబున♦ మాడించునిన్ను నన్నుఁజవల్లభుడు
దునిమెసినగ్రత దొలఁగకనిలిచి ♦యనిసేయుబ టనై యింతియచాలు
లంకనీవిఁక నేఁగలేవునినుమ ♦లంకతిబతిసుమ్ము లలిభీషనుడు
తడయకనీమీఁద దయగల్గియుపుడు ♦కడువేగమునవెట్టి క్రమమునమంచి
బుద్ధినీకునుజెప్ప బు త్తెంచెనన్ను♦వద్దురా రాక్షస వై దేహినిమ్ము
మదిమదినుండిరామాధిపుతోడ♦గదిసికయ్యమునకుఁగాలుద్రవ్వకుము
రాక్షసాధమయోరి రాముని దేవి♦సీతీతి మొఱ్ఱిసి విట్లుతేఁగనునె
లోకపావనసీత లోకైకమాత♦నిన్నఁదేఁదగదోరి నిచరాక్షసుఁడ
నినుఁజెప్పదోమాఁచు సినఁజూడరామ♦ఘుసుతరముగు పాపకర్మ మవీవు
లోకంబులకుఁదల్లి లోలాక్షిసీత ♦నీకుఁదల్లియకాదె నిర్భాగ్యదనుజ
యనివేకమునఁజేసి యపకీర్తిపడితి♦వివికీర్తులాసీఁ నెఱుఁగలేవైతి

వెడపకరఘురాము డెగ్గేమిసేసెఁ ♦ గడుగర్వియనమీఁదుఁ గానంగ లేక
యిహపరదూరుఁడ వీవేపుఖూజీ ♦ విహితమార్గంబింత వివరింపనైతి
వుడుగకరామాస్త్ర మొడిఁగట్టుకొంటి ♦ పుడమిలోభస్మమైపోయెడికొఱకు
వీపాలివిధిపట్టి నీమెడఁగట్టి ♦ యీపాలుచేసె నిన్నీరసమెత్తి
నీవేమిసేయుదు వీవ్రాఁతఫలము ♦ గావించియజుఁడిట్లు కట్టడసేసి
కడఁగిరాఘవునంప కార్చిచ్చులోనఁ ♦ బడిశలభంబవై వ్రాలెదవెల్లి
చాలనొప్పినయట్టి సౌఖ్యతలంక ♦ యేలుభాగ్యంబులే దేమందునిన్ను
జెడకుముశరణనిచేరుమారాముఁ ♦బుడమిలోనీప్రాణములుగాచికొనుము
నీపుత్త్రమిత్రాది నిఖలరాక్షసులు ♦ నేపరిరాముచే నీల్లకమున్న
కార్యంబుమునుపడఁ గైకొనిబ్రతుకు ♦ కార్యమొల్లకపోరు గావించితేని
చుట్టాలనింతులు సుతులసోదరుల ♦ నిట్టియందఱుఁజూడు మీకఁజూడఁ దీవు
ఎలమినీమోహంపు టింతులనెల్ల ♦ గలయభోగింపుము కాంక్షలుదీర
నెలయంగనీరాజ్య విభవంబులెల్ల ♦ బలుదెఱఁగులనేడె పాటించిచూడు
హరిహరబ్రహ్మాదులడ్డగించిననుఁదురములోపలనిన్ను ద్రుంచురాఘవుడు
ఇన్నియునేటికా యినకులేశ్వరుని ♦ కున్నతమతిసీత నొప్పించిబ్రతుకు
మిఁకరాముసానతి యెఱుఁగజెప్పితిని ♦ గుటిలరాక్షసయేమిగొబ్బునజెప్పు

—:* రావణు డంగదునితో దనపరాక్రమము సెప్పుట *:—

మనరోషచిత్తుఁడై యద్దశాననుడు ♦ ననియెనంగదుతోడ నప్పుడుకినిసి
రాముజెప్పెదు పరాక్రమశాలినన్ను ♦
రాముఁడెఱుఁగఁడా రణవిజయుఁడగ
దివిజేంద్రుఁడాదిగా దేవసంఘముల ♦ బవరంబులోపలఁ బఱపినవాఁడ
హరుఁడున్నకైలాస మగలించినాఁడ♦ నెరియంగఁగాలుని నెదిరించినాఁడ
వరుసతోజగముల వర్ణింపసలరి ♦ సరవిలోకములెల్ల సాధించినాఁడ
వనజాసనునిచేత వరముఁగొన్నాఁడ♦ మొనసిదివ్యాయుధంబులుగలవాఁడ
నిట్టిపిమ్మటనునే నీరాముతుఱుఁగు ♦ బట్టినదేవఁడ పకపకనగరె[గాక
యనుజుండునాతోడ నలిగటుపోయి♦జననాథుమఱుఁగు వంచనఁజొచ్చె
ఏనునుజొచ్చిన హీనతగాదె ♦ వానరాధమనాకు వసుమతిలోన
మగపాడిదగనాడి మానంబువిడిచి ♦ పగవానిఁగలయుట పంతమేనాకు
పగవాఁడువండెత్తి పై వచ్చినంత ♦మగటిమిచెడిసంధి మఱిసేయునపుడె
జగతిరాజులుమన్ను సరకునేయుదురె ♦ తగదురాసంధి యిత్తఱివానరుఁడ
యనినదశాస్యున కనియెనంగదుఁడు ♦

ఘనపరాక్రమతోడి కయ్యంబులదు

దానవవరఘురామతరమెఱుంగకయపూనియున్నాడవిప్పుడుశావరమున
సురలగెల్చినమాడ్కిశూరురాఘవుని♦దురములోనెదిరించితొడరుటయెట్లు
బలమేదిరఘురామ పార్థివు కరిది♦బలుముష్టివిల్లెట్లు పట్టంగవచ్చు
నొరులగెల్చినమాడ్కినోర్చిరాఘవుని♦శరవృష్టిముండఱి జరియించుటెట్లు
కణకణలోనీనత్తగాలేనిమల్లుఁ ♦ దృణలీలనీఱుసడే త్రిజగంబులెఱుఁగ
వెఱవేదిరఘురాము విక్రమస్ఫురణ♦మెఱుఁగనియవివేకి వేమందునిన్ను
జనకనందననిచ్చిశరణన్నలెస్స♦యనియంగదుఁ బలుకఁ వల్కనసురేశుఁడనియె
నోరివానరుఁడ నీవోడకయిపుడు♦సారెకురఘురాము శౌర్యమెన్నెదవు
అరామువిక్రమ మారామకడిమి♦మారామ భుజశక్తి యదియెంతపెద్ద
చలమునఁదాటకఁ జంపెఁదీని ♦ తలపోయనాఁడుదిదానికొక్కెంత
జనకునివిలునిర్చి జనకతనూజ ♦ ఘనతఁజేతగొన్నట్టి ఘనుఁడంటివేని
నావిల్లునేటి దీ యదిచెప్పనేల ♦ కావుననదివీర కర్మమేమఱియు
జమదగ్నిరాముని సమరమధ్యమునఁ♦గ్రమమునగెలిచిన ఘనుఁడంటివేని
యనిబ్రాహ్మణునిగెల్చుటడిబాటుతనమె♦ నఁబోలదీమాట విక్రమస్ఫురణ
నలవునఖరదూషణాది రాక్షసులఁ♦జలముననొక్కఁడే చంపెనంటేని
నఖరవారలు వృద్ధు లదిచెప్పనేల ♦ తలపోసియొంచిన ధరణీశ్వరుండు
తెగువమారీచు మర్దించెనంటేసి♦ మృగమాత్రమగువాని మీరయేదొడ్డ
ఎసఁగవాలినిఁగూల నేసెన టేని ♦ వసుధలోపలఁగోతి వాఁడెంతదొడ్డ
జవసత్త్వమునవార్ధి శరముఖంబునకుఁ♦గవగొనితెచ్చిన ఘనుఁడంటివేని
నావీరవరునకు నారాఘవునకు ♦ నావార్ధిజలమాత్ర మదియేమిబలిమి
ఇవిబంటుతనములే యీరాఘవునకు♦ నిఁకయెల్ల గెలుపులేయిలరాజులకును
బూనినామముండఱు బొడవులుచేసి♦ వానరరఘురాము వర్ణించెదీవు
అనిదశాస్యుఁడువల్క ననియెనఁగదుఁడు ♦

అనుపమోన్నత గుణోద్యమునిరాఘవుని
సకలలోకారాధ్యు జగదభిరాము♦సకలజగద్ధిత చరితుశ్రీరాము
సకలంకవిక్రము సతివీరవర్యు ♦ నకటదూషింపంగ నర్హమేసీకుఁ
జెలఁగుసీరఘురాము శౌర్యంబునకును♦ఖలులగుక్రవ్యాద గణములేసాటి
గొనకొనివాలిని గోఁతంటివందు ♦ కనెదనిన్నుంచిన యంబుధుల్ సాటి
అలఘువిక్రమశాలి యైనరాఘవుని♦జెఱఁగిదూషించిన జనాధుపంపు
తప్పెనోసీకేమి ధన్యతవొడమె♦నిప్పుడురఘురాము నిట్లుదూషింప
సీరాజసంబును సీదుబోగంబు ♦ దూరమౌనాయువు దొలఁగునుసిరియు
దనరశ్రీరామునిఁ దలఁచినంతటనె♦ ఘనమైనపాపంబు గ్రక్కునఁబాయు

రాముపాదముసోక త్రాయింతియయ్యెఁ♦రామరామని బోయరాశికినెక్కి-
రామనామస్తుతి రావణాంతకు ♦ కేమిపాపమునఁ బోయెనుక చొప్పడదు
అట్టిశ్రీరాముని యసురేశనీవు ♦ నెట్టఁదూషింప నీకేదిగతియొ
అనియంగదుఁడువల్క-నసురేశుఁడనియె♦వనచరరఘురామవసుధేశుక్తి
యెఱుఁగుదుఁ జెప్పఁగా నేలయా స్వామి ♦ పరమైనతారకబ్రహ్మంబనంగ
నాడవలయుమాట లాడితికాక ♦ పోడిమిరాముతోఁ బురుణింపఁగలనె
చలపట్టిరాముతో సమరంబు సేయుఁ♦గలుగునోయనికోరి క్రాలుచున్నాఁడ
నిందునిఁదును మెచ్చనినవంతుతోడ♦ జెందికయ్యము సేయశివుఁడెఱింగెడిని
అతనితోఁబోరాడి యతనిచేఁజచ్చి ♦ ప్రతిలేనివైకుంఠపదవిఁ గైకొందు
నీలోకసౌఖ్యంబు లింతియుచాలు ♦ నేలచెప్పంగ నేనెఱుఁగుదన్నియును
బలవంతుఁడగురాము ప్రాభవోన్నతులు ♦

దెలియు చిత్తంబులో దివురు చున్నాఁడ
ననిచెప్పిదశకంఠుఁడనియోగ్రమ్ముఱన ♦దనవివేకముచెడి తామసుండగుచు
ధరణీతలంబెల్లఁ దమ్మునిచేతఁ ♦ బరగఁగంగలోల్పోయి పడఁతియుఁదాను
ననుజుండుగూడంగ నడవులఁబడుచుఁ♦దనసతినొకనిచేఁ దాఁగొలుపోయి
వచ్చిసుగ్రీవాది వానరవరులఁ ♦ జొచ్చియునటమీఁద శూరతఁజూపఁ
జనుదెంచెరాముఁడు సంగరస్థలిని ♦ ననుదాఁకనేర్చునే నరనాయకుండు
అటుగానరఘురాముఁడాలంబులోనఁ♦బటుతరశౌర్యసంపన్నుండుగాఁడు
మనుజులుకోతులుమగటిమిచేతఁ♦దనయొద్దఁజెప్పకు తరుచరాధమఁడ
వనచరాధమయోరి వాలికినీవు ♦ తనయుఁడవైతేని దశరథాత్మజుని
గొలిచితిబంటవై కొయ్యాళవైతి ♦ చలమునసీతండ్రిఁ జంపినాఁడతఁడు
అట్టిరామునిగొల్చి తధమవానరుఁడ ♦ పుట్టితిండ్రజు గర్భమునవృథానీవు
చంపినపగవానిఁ జంపకరాము ♦ పంపుసేయుచునిట్లు బంటవైతిరిగి
యెలమిఁగొల్చెదనన్న నీరాజకాని♦తలపోయరాజులు ధరణిపైలేరె
గొనకొనిపగవాని గొలిచినవాని ♦ నినుగానియెవ్వరి నెఱుఁగమెన్నఁడును
నీమగటిమికిని నీదుపెంపునకు ♦ నీమవాక్యెల్లను నీకునినగరె
కొండుకైనపిమ్మట గులవైరమెల్ల ♦ వడితోడసీగక వాడట్టికొడుకు
ఈగతిబంధువై హీనమానవుని ♦ జేరితొల్చుటయెట్లు చేవయులేక
నినువాలికొడుకన్న నెఱుఁగమ్మవచ్చు ♦ వనచర యెవ్వరివాడవోకాక
వినుబుద్ధిసెప్పెద వివరంబుగాగ ♦ మనజులగొలతురే మనుజులునాకు
బగవారునీకును బగవారుగాక ♦ నొగిజాత్యమిటు సీయు చుండుటదక్కి-
నన్నుగొల్చిననిన్ను నంగదయింపుడు ♦ వనచరులకునెల్ల వరప్రభుగాగ

ఘనభూషణంబులు ఘనవాహనములఁ మనజేతునిప్పుడు మహిమీఁ గనిన
దనుజాధిపతిఁజూచి తారాసుతుండు ఘనకోపమునజాల గరిమనిట్లనియె
నగణితోన్నతశక్తుఁ డైనరాఘవుని తగనాదుతలితండ్రి దాతవైవఁబు
ఏమిగర్వముసీకు నెఱుకచొప్పడదు భూమీశుతోరిపు ల్పురణింపగలరె
యరయ లేకవివేకు లారామవిభుని నరుడంచునెంతురు సక్తంచ రేంద్ర
యతడుమానవమాత్రు డాయసులేశ

యతడులోకారాధ్యుఁ డతఁడప్రమేయుఁ
డతడుశ్రీవిష్ణుఁడు సతడాదిమూర్తి యితనికిసరిపోల్ప నెవ్వరుగలరు
సనకాదులునుగూడి చర్చింపలేరు వనజాసనాదులు వర్ణింపలేరు
దానవాంతకుడనై దశరథేంద్రునకు బూనిజన్మించి భూపాలుడితడు
నితనికోపాగ్నికి నెవ్వడునిలిచు నితనితోడికొని యెవ్వడుపోరు
నితనిబాణాహతి కెవ్వడునోర్చు నితనినెన్నవశంబె యింద్రాదులకును
నీవెఱుంగవురాము నిపుణవిక్రమము కావరంబునసేల కాఱులాడెదవు
వరరామునెఱిగెదు దురమునొనల్లి కరిమర్థిదూరమున గదలకనిలుము
కర్మపంకములెల్ల గడతేర్చివాలి నిర్మలాత్మకుడయ్యె నృపుచేతజచ్చి
పదపడివైకుంఠ పదమునైకొనియె విదికీడుగామమ్మ నెన్నఁ జేమిటికి
నితనిగొల్చినవాకునిహపరోన్నతులు నతులితంబుగగల్గునమరులుపొగడ
నీమదంబునలావు నీరాజసంబు రామచంద్రునిఘోర రణరంగమందు
బోయెమనెబ్బంగి బొలుపేదినీవు వేయుజెప్పగనేల విధినిన్నుజుట్టి
కొనిపోవుచున్నది కుటిలరాక్షసుడ మునుపటివరగర్వములు చెల్లవింక
నిన్నియునేటి కా యినకులేశ్వరున కున్నతమతిసీత నొప్పించిబతుకు

{ రావణుడు తన భటులతో సంగదునిబట్టి కట్టుండని
నియమించుట }

తొడగినబలవంతుతో సంధియగుట పుడమిరాజులకెల్ల బుద్ధియెసుమ్ము
అనవుడుగోపించి యా రావణుండు ఘనబాహుబలుని నంగదుబట్టికట్ట
బనిచినగోడలు బలితంపుటసుర లసయంబునుద్ధతు లయిపట్టుటయును
సొలవకతనశక్తి చూపెడికొఱకు నొల్లకయంగదుడుపట్టువడియె
నటుపట్టువడి యతడాకాశవీధి ఒటుశక్తినెగసి యుద్భటువత్తిమెఱసి
విదిచినఁబడివేల వీరులుధాత్రి యద్రువంగనగ్గునూచై త్రెళ్ళిరంత
నలిగియంటబోక యంగదుడసుర కొలువున్నయమ్మేడగూలదన్నటయు
నతివజ్రహతి దుహినావనీధరము తుదిగూలుపగిది దుత్తునియలైకూలె
మెండియునంగదు విడువకపట్ట బొండనిదైత్యుల బుచ్చెరావణుడు

పుచ్చినవారును బొదివియంగదుని♦నచ్చెరువయియుండ నాకాశమునను
బరశుపట్టసభిండి వాలశూలముల♦గరవాలతో మరగదలనొప్పింప
బిడికిళ్ళతోడనే ప్రేవులువెడల♦బెడిదంబుగానొంచి పృథివిపైగూల్చి
యరుగుచున్నయా యంగదుజూచి♦ఖరసూతిసుకరుండు కార్ముకంబెత్తి
నిలునిలుమంగద నీవె దుబోవ ♦గలవాడవనిపేర్చి కా డంబులైదు
నుదురుగాడగ్గనేసి నొప్పించినతియు♦బదితీవ్రశరముల బాహువులేయ
నలుకతోబిడికిట నంగదు డతని♦కనపెక్కుప్రయ్యలై ధరగూలబొడిచె
దానికిదైత్యురు తల్లడముంద♦దానవేశ్వరుడు చింతామగ్నుడయ్యె
దారాతనూజు డత్తఱినేగుదెంచి♦యారామచంద్రుని యడుగులకెరగి
యోజగదారాధ్య యోరామచంద్ర ♦భూజననుతరామ భూపాలతిలక
దేవమీయానతి ధృతితోడనేను♦రావణునొద్దికి రయమునబోయి
చెప్పగాగలవెల్ల జెప్పితిదేవ♦చెప్పినమాటలు చెవిబెట్టడయ్యె
గట్టిగాజావుకు గడుతెంపుచేసి♦యుట్టిగట్టుక మూగుచున్నాడు దేవ
యినకులనాథ నీవీవళగ్రీవు♦ననిలోనమడియింపు మఖిలలోకేశ

యనుచునావృత్తాంతమంతయు దెలియ♦వినుపించెనంతయువిశదంబుగాగ
జసనాయకుండును సంతసంబంది♦ఘనతరంబైన యంగదస్త్వమునకు
నటరావణునితోడ నసురులండఱును♦బటుతరవాక్కులైశలికిరెంతయును
ఇదియేమిదేవ నీవిట్లూరకునికి♦యుదెకపిసేనతో నారాఘవుండు
విడిసినాడీలంక వేడించియింక ♦గడిమెనెన్నడు చూపగలవాడవీవు [డు
మముబంపురామలక్ష్మణులవానరుల♦సమరంబులోగెల్చిచను దెంతుమను
—*: రావణుడు యుద్ధసన్నద్ధుడై యుత్తరగోపురమునకు నచ్చుట :*—
వీనులకరుదుగా వినదశాననుఁడు♦భానుజాదులకును భయముపుట్టంగ
దనవై భవము రామధరణీశునకును ♦ఘనముగా జూపెద గాకంచుదలచి
సాంద్రప్రతాపని స్తంద్రుడైతొల్లి♦యింద్రనాగేంద్రధనేంద్రులగెలిచి
కప్పముల్గైకొన్న ఘనవస్తువితతి ♦దెప్పించిమేలేర్చి దీధితుల్గుడ
జీనాంబరంబులు చెలువారగట్టి♦నానాదిశల వాసనలువెదచల్ల
మృగమదశ్రీగంధ మిళితమనోజ్ఞ ♦మగుదివ్యచందన మర్థితోనలది
సరసమంజులపారిజాతప్రసూన♦విరచితమాలికా వితతులుమడిచి
పంకజరాగాది బహురత్నకలిత♦కంకణముద్రికాంగదభుజాధర
ఘనతరగ్రైవేయ ఘంటికానేక ♦వినుతహారంబులు విపులంబులైన
సదకంబులాదిగా బహుభూషణములఁ♦బదకశుద్ధిగవన్నె పచరింపఁదాల్చి
కుండలంబులమెండుకొనుమణిప్రభలు♦గండమండలములగడలుకొనఁగ

జండాశునుండలోజ్వలము లై తిక్కు ♦
లొండొండ వెలిగించు నురుకిరీటములు
దశశిరంబులమించు దహనుడో యనగ ♦ దశశిరంబులలీలధరియించిమించి
సురవరానలయమా సురనా ♦ వరుణ ♦ మరుదర్థనాయక స్మరసంహరులను
గండడంచిజయించి కై కొన్నబిరుదు ♦ గండపెండంబు డాకాలధరించి
శరశరాసనపట్ట సప్రాసచక్ర ♦ పరశుతోమర భించివాలత్రిశూల
కరవాలపాశ ముద్గరచంద్రహాస ♦ పరిఘాదులగు వరప్రహరణశ్రేణు
లిరువదికరముల నేపారబట్టి ♦ పరిచారులొగివెంట బలిసి యేతేర
గొబ్బునను త్తర గోపురంబుసళ ♦ గబ్బునుబ్బునుగ్రాల ఖడ్గశూలాది
హస్తులై యెడగల్గి యాప్తరాశీసులు ♦ నిస్తరంబుగ బరివేష్టించి కొలువ
సుర్పితభూషణవస్త్ర భూషితులగుచు ♦ నిరువంకమంత్రుల నేకులుగొలువ
దుదలేనిరత్న పంక్తులు దాపిసట్టి ♦ పెద్దపెద్దపసిండి కుప్పెలుమీఁదనొప్ప
ప్రవిమలంబగు నెనుబదివేలసంఖ్య ♦ ధవళాతపత్రముల్ దనుజులుపట్ట
నలశేషఫణములో యనన్నివేల ♦ సలలితవ్యజనముల్ సకియలుపూనఁ
దళుకువెన్నెల చందమునసంఖ్య ♦ గలచామరంబులు కాంతలిర్వంకఁ
గంకణఝుణ ఝుణత్కారము ల్మెఱయ ♦ నంకించిచామర లందందవీవ
మరలగెల్చినజయ స్ఫురణ లెల్లెడల ♦ బిరుదులెత్తుచువందిబృందంబువొగడ
మంద్రమధ్యమతాళ మానభేదముల ♦
జండాస్యలెఱుఁగ మెచ్చఁగఁ బాడవినుచు
సన్నుతమాణిక్య జాలప్రభాస ♦ మున్నతసింహాస నోపరిష్ఠలిసి
ఆపరాచలమువీడియర్కునితోడి ♦ యుపమకు బాత్రుడై యొగిరావణుండు
వలనైనతన వైభవంబెల్ల మెజసి ♦ కొలువుండెను త్తర గోపురంబందు
నాగొడుగులనీడయాదిత్యుఁగప్ప ♦ వేగంబెఁచికటి పిలసిల్లుటయును
నావేళమాయా మృగాజినంబునను ♦ దేవేంద్రమణికాంతి దీపించుమేని
వామభాగముమోపి వామభుజాగ్ర ♦ సీమఁగపోల మూర్జితముగాఁజేర్చి
యుగ్రాంశుబింబ సముజ్జ్వలుండయిన ♦ సుగ్రీవుతోడిలపైసొంపుసౌందర్య
సంపదలొలుక రాజసముగానొరసి ♦ పెంపారుమహిమచేఁబ్రియభక్తుడైన
పవనజతోడిలపైఁ బాదపద్మములు ♦ సవరణఁజాపసిశ్చలభక్తినతఁడు
మృదురీతిసొత్తనర్మిలి నంగదుండు ♦ కదిసి దక్షిణభుజాగ్రంబిరుకేల
నందియంగళము లొయ్యనబట్టుచుండ ♦ పందిబృందముల వైఖరినిలిచి
నలసీలభల్లూక నాయకప్రముఖు ♦ లలరుచు సకలలోకారాధ్యచరణ
జానకీహృదయాంబు జాతషట్చరణ ♦ దీనార్తిహరణ కీర్తితకృపాభరణ

హరనుతనాయ సూర్యకులాబ్ధిసోమ ♦ యరిభీమరఘురామయనిసన్నుతింపఁ
గంపనిపూర్ణ రాకాచంద్రు(బోలు ♦ మందస్మితాననమండలంబునను
నవికశకరుణామృతా పూర్ణమగుచు ♦ భవళారవింద సౌందర్యంబుఁదెగడు
తెలికన్నుఁగవకాంతి దెసలెల్లనిండ ♦ లలితావలోక విలాసచంద్రికలు
వెదచల్లఁగాఁగర ద్వితయసన్నిహిత ♦ వదనుండురాక్షస వరమర్మవిదుఁడు
నగువిభీషణుతోడ నతిరహస్యంబు ♦ లగుమాటలాడుచు నప్పటప్పటికి
రమణీయలీల శ్రీరాఘవేశ్వరుఁడు ♦ అమరదక్షిణ మఖుఁడైయున్న వాడు
గావునగోపురాగ్రమునగొల్వున్న ♦ రావణుబొడగాంచిరఘురాముఁడనియె
నోవిభీషణచూడు మున్నతంబైన ♦ యీవిశాలగోపు రాగ్రంబునందు
భోగియైయొంతయుఁ బొగడొందువాఁడు ♦ భాగొప్పవానికిఁ బట్టినయట్టి
శరదభ్రవిభ్రమ చ్ఛత్రసంఘములఁ ♦ బరఁగెడునీడ భూభాగంబుఁగప్పె
నారూఢవైభవా యతవృత్తితోడ ♦ నీరీతినున్న వాఁ డిరఁడెవ్వఁడనిన
నారామముఁజూచి యిట్లనివిన్నవించె ♦ నారావణునితమ్ముఁడగువిభీషణుఁడు
దేవరాఘవవీడు దేవారియైన ♦ రావణుఁడమర విద్రావణుండఖిల
దివిజులచేఁగొన దివ్యభూషణము ♦ లవిరళంబుగఁబూని యొప్పులై నట్టి
దనుజముఖ్యులుగొల్వ దనకునిండార ♦ బనుపడఁగా నెనుబదివేలసంఖ్య
గలగొడుగులుపట్టఘనచామరంబు ♦ లలవుమైనీవంగనాలవట్టములు[దుట
పూనంగదనదు పెంపునురాజసమున ♦ దానిట్టిదనుచు మోదమునమీయె
జూపంగఁదలఁచి భాసురవైభవమున ♦ గోపుగోపరిసీమఁ గొలువైనవాఁడు
నావినినవ్వి మానవకులేశ్వరుఁడు ♦ దేవారిగర్వంబు దీర్పంగఁదలచి

{ శ్రీరాములు రావణుని ఛత్రచామరంబులు
బాణములతో దెగనేయుట. }

వెనుకొనిలక్ష్మణ విల్లుదెమ్మనుచుఁ ♦ దనకుఁబిమ్మటనున్న తమ్మునిచేతి
ధనువుడాచేత నెంతయువేడ్క—నంది ♦ కొనిదక్షిణాంఘ్రి యంగుష్ఠానవింటి
కొనసంబుఁబూని ప్రక్కున—నెక్కు—పెట్టి ♦ కనదర్ధచంద్ర మార్గణమరివోసి
ధీలక్ష్మితోల్లాసి తెగనిండదీసి ♦ యాలీనమైన యట్లనేయుండి
యలచామరవ్యజనాతపత్రౌఘ ♦ ములమీఁదనేసె నద్భుతవృత్తి మెఱయ
శరమొక్కటియుఁబదిశరములైనూఁట శరములైపదివేలశరములైమఱియు
లక్షమైకోటియై లక్షించిచూడ ♦ నాక్షణ బునసంఖ్య లన్నియుఁగడచి
తాలవృంతంబులు దాల్చుచేడియల మేలిచామరములు మెఱయించుసతుల
సంగీతములు సేయుసరసిజముఖుల ♦ బొంగుచుఁగైవారములు సేయుబోంట్ల
ధవళాతపత్రముల్ ధరియించుదైత్య ♦ నివహంబులనుగొల్చినిల్చినభటులఁ

గరములుద్రుంచక గళములుద్రెంచ♦కురములునాటక యురుకిరీటములు
ధరడొల్లఁజేయక తలలుఖండింప ♦ కరుదరుదిదియని యమరులుప్పొంగ
నాలవట్టంబులు నాతపత్రములు♦చాలశోభిల్లు వింజామరంబులును
కత్రించికొనిపోయెఁ గంఠమాత్రములఁజిత్రమైతెనరిన సితచామరములు
నాలవట్టములు సితాతపత్రములు♦దేలుచుర్రుల్లని దివినిండనెగసి గొన్ని
కొలువులోఁగొన్ని దిక్కులయందుఁగొన్ని♦కొలువులోపలిదైత్యకోటిపైఁ
లంకలోఁగొన్ని యాఁవళాబ్ధిఁగొన్ని♦లంకేశుపైఁగొన్ని లఘులీలఁబడియె
నలవుమైనటుచేసియాదివ్యశరముపొలయికరఘురాముపొదిఁజొచ్చెనంత
మహితాతపత్రచామరతాలవృంత♦రహితదండధరాసురశ్రేణినడుమ
నున్నరావణుఁడప్పు డొప్పారెఁజూడ♦దన్నుఁగొంపోవ నుద్ధతివచ్చియున్న
దుర్వారులగు యమదూతలనడుమ♦గర్వంబు చెడియున్న గతినుండెఁజాల
వెఱఁగందిరఘురాముఁవిలువిద్యపెంపు♦తఱిగొనితలపోసితలఁచియూచి
బట్టుకైవడిమెచ్చి పటుతరధ్వనుల♦బెట్టెత్తిరఘురాముఁ బేర్కొనిపొగడె
నల్లయోరఘురామ నయనాభిరామ♦విల్లువిద్యకుగురువీరాపకార
కరశరలా ఘవక్రమకళానిపుణ♦స్ఫురదురుచాపసంతోషితకృపణ
భుజసారదృఢముష్టి భువనవిఖ్యాత♦విజితరిపుప్రాత విజయసమేత
మానవరాజకుమార కంఠీర ♦ వానవ్యదివ్య శస్త్రాస్త్రసంపన్న
స్ఫారఘోరాతియ బాణతూణీర ♦ వీరాగ్రగణ్య యోవిశ్వశరణ్య
బాపురే రామభూపాలలోకములఁ♦సిపాటివిలుకాఁడు నేర్చునేకలుగఁ
జాటించిపురముల పైఁబడ్డహరుఁడ♦యేటొప్పునిందు సీయేటొప్పుఁగాక
అదియనిపదినోళ్ళ నందందఁబొగడ♦వినిమంత్రు లాదైత్యవిభునకిట్లనిరి
పగవానిసీరీతిఁ బంతంబువిడిచి♦పొగడుదురే దైత్యపుంగవయిట్లు
పొగడినభయమందఁబోలునటంచుఁ♦బగవారుదనవారుబలుచగా జూతు
రదికాన రాచకార్యఁబుగాదనిన ♦ మదినవ్వియమరారిమంత్రులకనియె
విలువిద్యపెంపును విక్రమక్రమము♦కలికితనము బాహుగర్వరాజసము
లాదిగాగుణముల నధికుఁడైనట్టి ♦ కోదండదీక్షాది గురునితోరాజ
వరునితో రామభూవరునితోనొరులు♦పరికించిచూడ నేపట్టునన్నైన
సాటియేయిమ్మాడుజగములయందు♦మేటిశూరులపెంపుమెచ్చుంగవల
యనిసీతచెప్పుచు నచ్చోటువాసి♦దనుజేశ్వరుఁడుఁబోయెదను జనయకులు
తెగిపడ్డగొడుగులఁ దెఱఁగొప్పఁజూచి♦మిగిలినభీతిమై మొల్లనఁజనుచు
నటురఘురాము నియతులవిక్రమము♦బటుగతిబొగడుచుబలు తెఱఁగులను
ఆకాశవుఁడు కరుణాంబుధిగాన♦ఘోరబాణంబున గొడుగులఁద్రుంచె

నిటువంచియేసిన నిందరితలలు♦పటుతరంబుగఁదెగి పాణవేయనిరి
ఇటనంతనారాఘవేంద్రుండుకార్య♦ఘటనాప్రయత్నసంగతచిత్తుడగుచు
ననుజవిభీషణార్యమజాదులైన♦తనవారియనుమతిఁదగుముహూర్తమున
బనిచెనప్పుడులంకఁ బట్టవానరుల♦బనిచినవానరబలములులంక
ఘనభీతినిక్కడక్కడఁబడనార్చి♦వనజాప్తకులు రామవల్లభుఁజూచి
దేవమాశౌర్యంబు తెఱఁగొప్పఁజూడు♦మేనిధంబులఁ బ్రాణమిత్తుమునీకు
నవిపర్వతంబులు నవనిజంబులును♦గొనివేలులక్షలు కోటానకోటు
లక్షౌహిణులు గుమురైకూడివచ్చి♦యాక్షణంబునమట్టి రాలంకకోట
ముట్టినగెల్పు రాముననుకొనఁగనుచు♦దట్టించిపేర్చి యుద్రగ్గులైకినిసి
బవరకాష్ఠపాషాణ పాదపావళుల♦సహితదుర్వారులై యందందఁగదిసి
తరమిడియాయగడ్డలు పూడ్చునప్పు♦డురుశక్తిగపివీరు లున్నవిధంబు
పొలుపారనపుడుచంపుడుగట్టమీఁద♦దళముగానున్న చందమునివ్వటిల్లె
గుముదుండత్తరిఁ బదికోటులతోడ♦సమతఁదూరుపు మొగసాలకునరిగె
బైదళంబైయుండబలసిరాక్షసులు♦పైద్రోచిరాకుండ బలిమిజూపుచును
గొనకొనియెనుబది కోటులకపులు♦తనతోడఁబేర్చి యుద్ధండతనడువఁ
ఘనబాహుబలుఁడుదక్షిణపువాకిటను♦బనియుండశబలితబలియుడైయపు
సడమటిదెస కతువడికోట్లకపులు♦నడువసుషేణుఁ దిన్నతినేగియుండ్రి
రామలక్ష్మణులనురాఘవేశ్వరుఁడు♦నామర్కటేశ్వరుండయ్యుత్తరంపు
వాకిటనుండిరి వనచరోత్తముల♦నాకోటలెక్కించి యుడరిమార్చుచును
గజుఁడునుగవయుండు గంధమాదనుడు♦

భుజబలాఢ్యుడు శరభుఁడునుగ్రవృత్తి
దట్టించికోట యంతటికినిలగ్గ♦బట్టింపుచుండిరి పలుమాఱుతిరిగి
కోపించివానరకోటులు గవిసి♦యోపినంతంత నొండొరుల ద్రోయుచును
ఇదితోరణపుగోటయిదిదానికొమ్మ యిదియిదియని యేమియెఱుగరాకుండ
వడిఁగోటలెక్కి యాశ్వేరులపైకురికి♦పెడబొబ్బలిడి తమపేరుబొడుచును
ఉడుగకనిడుతోడ లొడిలెల్లుసేసి♦వడితాళ్ళలోనికి వైచియార్చుచును
భ్రమాకులతుదలు సమంబుగాబట్టి♦పీకలోపలియిడ్లు వెలువగవైచుచును
గుడులునట్లళ్ళును గోపురంబులును♦బడదన్నికోటపై బరుగులెత్తుచును
అట్టళ్ళతోడనె యసురవర్గములు♦నెట్టనగూలిన నిలిచినవ్వుచును
ఇమ్ములరూపించియిదెచూడుఁడనుచుఁ♦గొమ్ములువిఱుగఁగండ్లునైచుచు
దోరణంబులును గైదువులురాక్షసులు♦చారుతరధ్వజచ్ఛత్ర దండములు
కొమ్మలుకోటలు గూలుటజూచి♦క్రమ్మఱిదిక్కులు గలయనార్చుచును

ముంచికొండలు కరమ్ములఁబెట్టువట్టి ♦ దంచనాలకునివె దండనాలనుచుఁ
గ్రచ్చుఅనట విఱుగఁగవై చుచునుఁ♦మచ్చరంబునఁబలుమఱునిట్లుకపులు
వడివై చుతమతమ వాటులచేతఁ ♦ గడుఁజిత్రముగను లంకాపురిలోనఁ
గూలెడిమేడలు గ్రుంగుమేడలును ♦ వ్రాలెడిగోడలు వ్రాలుమూఁపులును
నుఱుమైనయిండ్లునునుగ్గునూచెన తఱుచుఁగొమ్మలుచూచితదనంతరంబు
దానవత్రుటకరో త్సాహులైకపులు ♦

పూనియంతయుభీతి బుట్టించుటయును
ఱటుగనియెఱుఁగ మేయెన్నఁడుననుచుఁ♦జటులతరాట్టహాసములు సేయుచును
నార్చువానరులపై నానాదైత్యకోటి ♦

వేర్చియెంతయునుగోపించి తూలములఁ
బొడిచియుఁ గరవాలమును దెఁచియును
గడుబెట్టిదంబుగాఁ గదలమోదియును [ను

జొచ్చితన్నియుఁబరశువులవ్రచ్చియును గ్రుచ్చియగడ్డలగూలఁద్రోచియు
దంచెనగుండ్లచేఁదాఁకించికడిమి ♦ ముంచినలగ్గ యిమ్ముఁవిడిపించి
యలరిరాక్షసులార్వనాకపులార్వనిలయుదిక్కులుజలియించెనెంతయును
నీగిదిక్కరులు ఘీంకృతులొనరించెఁ ♦ గ్రాఁగినయసురలగతి నబ్ధులింకెఁ
గులగిరులెత్తిన గుండులమాడ్కి♦నిలమీఁదనఁదఁద నెత్తిపైఁబడియె
నురగాధిపతివిషం బొలికెఁగూర్మంబు ♦

గిరులునొండొంటికిఁ గ్రిందుమీఁదయ్యె
నాకారియప్పుడు నడుచక్కినున్న ♦ భీకరసైన్యంబుఁ బిలిచియుబ్బించి
కడిమిసొంపారంగఁ గపిసేనలంక ♦ వెడలితాఁకుండని నెసఁబురికొలుప
భేరీరవంబులు భీకరకాహ ♦ ళారవంబులును శంఖారవంబులును
బటహారవంబులు బహుతూర్యరవము♦పటుతరనిస్వాణ భాంకారములను
తురగోగ్రహేషలు తోరంబులైన♦కరిబృంహితంబులు ఘనసేమిరవము
వత్తతోఁజెలఁగుభుజాస్ఫాలనములుఁ♦జిత్రంబులగలించుసింహనాదములు
నడరివెండొండ బ్రహ్మాండంబునిండ ♦ పడలిదిగ్గేవతా సమితిభీతిల్లఁ
బలువిడిరాక్షస ప్రవరసైన్యములు ♦ వలనొప్పనాలుగు వాకిళ్ళవెడలె
నటుజాతవక్రంబునందుఁదక్కఁగఁ ♦ బటుభీషణాకృతిఁ బ్రళయరుద్రునకు
నున్నముఖంబులనుడుగకవెడలు♦ చున్నమంటలమాడ్కి నొక్కటమెఱసి

—:* వానరరాక్షసుల ద్వంద్వయుద్ధము *:—

వెడలివానరసేనవెసఁదాఁకునపుడు♦తడయకద్వంద్వయుద్ధమునకుఁజొచ్చె
గడిమిమైనప్పుడంగదునింద్రజిత్తు ♦ గడుబెట్టిదంబుగా గదఁగొనివేసె

వజ్రంబుఁబట్టి పర్వతముపైనలిగి ♦ వజ్రివేసినక్రియ వారణలోక
అంగదుండునుబేర్చి యయ్యింద్రజిత్తు♦సంగరంబునగిట్టి సమశక్తిమెఱసి
భూరిభూధరశృంగమున వైచుఁబేర్చి ♦ సారథిరథరథ్య చయములుగూల
వారకయేసెరుర్వారుఁడై మూఁడు ♦ క్రూరాస్త్రములఁబ్రజ ఘుఁడుసంపాతి
విజయుఁడైయతఁడును వెసనశ్వకర్ణ ♦ గజమెత్తుకొని ప్రజ ఘుపఁబడవైచె
వినతునిరంభుని వెసనొంచెఁబెక్కు ♦ ఘుణబాణముల నతికాయుంగూల్చి
పూనియయ్యిద్దఱు భూరిశైలముల ♦ వానిసేనలవాని వడినొఁచిరపుడు
దట్టింపుచునుమహోదరుఁడుసుమేణు♦గిట్టియాతనిమీఁదఁ గినుకసంపార
నడరించెబాణంబు లయిదునుమూఁడు♦వెడదవక్షంబున వెడదఫాలమున
వానిరథంబును వానిసారథిని ♦ వానిరక్యములఁబర్వతమొకటొత్తి
నలియంగఁజావఁ జూర్ణంబులైపోవ♦జెలఁగుచువార్చి సుమేణుడువైచె
మఱిజాంబవంతుండుమకరాక్షుమీఁద♦బిరబిరఁద్రిప్పుచుబెబ్బరమానువైచె
నడుమనేయదిద్రుంచి నాటించెనతఁడు ♦

కడుబెక్కుశరము లుగ్రస్ఫూర్తిమెఱసి
యతనిభుజంబుల తననిఫాలమున ♦ నతనివక్షంబున నతిలాఘవమున
నాజాంబవంతుండు నలుకమైవాని ♦ భ జనంబుగజేయు పర్వతంబొకటి
వైచినరథమును నరరథాశ్వములు ♦ చూచెడునంతలో జూర్ణమైరాలె
శరములబెక్కింట శతబలిగిట్టి ♦ యురులాఘవమున విద్యుజ్జిహ్వుడేసె
నతనివక్షముదాకనత్యుగ్రభాతి ♦ శతబలియొక్కవృక్షము బూనివైచె
బెక్కండ్రదైత్యుల పీచంబులడచి ♦ పెక్కుచందంబుల బేర్చినగజుని
దప్పకవిక్రమ ధనుఁడు కోపించి ♦ విప్పైనవానర విభునివక్షంబు
శూలంబుఁగొని పొడుచుటయురువేసె ♦

సాలవృక్షమున రాక్షసునినాగజుఁడు
ప్రేయంగనతఁడును వెసమృతుండయ్యె♦నా యెడనగచరు లార్చి మోదింప
ననిగుంభకర్ణునియగ్రనందనుఁడు♦ఘుకుఁడుకుంభుఁడు ప్లవంగములఁ బెల్లడరి
కుత్తుకలోవైచికొనఁగ నాధూమ్రు♦డెత్తివృక్షంబులే దీపునవైచె
గ్రూరుఁడై దేవాంతకుఁడుగవాక్షుఁడు♦చారుతరోరు వక్షస్థలంబేసి
శరములనేయవచ్చుట నొచ్చియతఁడు♦సరభసవృత్తిమై సాలవృక్షమున
వైచినవాఁడేడు వాఁడిబాణములఁ♦బూచియగ్గిరినేసి పొడిపొడిచేసి
తొమ్మిదియమ్ముల దూపిడ్డవానిఁ♦గొమ్మనిగిరి యెత్తికొనివైచెనతఁడు
ఋషభునిమునలాన నేసెసారణుఁడు♦ వృషభుండుసారణు విపులవక్షంబు
వృక్షంబుగొనివైన విల్లునమ్ములును♦నాక్షణంబున వైచి యతడుమూర్ఛిల్లె

గిరిసోనిగజము నెక్కి-నత్రిశిరుండు♦శరభునితలత్రవేసెఁ జనితోమరమున
శరభుండుగోపించి సాలవృక్షమున♦హరిగిరిత్రవేసిన ట్లాత్రిమస్తకుని
త్రవేసియగ్గజమునుత్రవేసెఁగూలంగ♦రాసిరాక్షసునకు రాక్షసుండగుచు
ననయంబుఁబేర్చి నరాతకుండపుడు♦పనసునిపైఁ దీవ్రబాణంబులేయఁ
బనసుండునాతనిపై వృక్షమెత్తి♦ఘనముగావైచెనగ్రతఁజూపియంతఁ
బరిఘుంబుగొని యకంపనుఁడుత్రవేయుటయు ♦

ధరణిపైత్రొమ్మిగి యుద్ధతశక్తినగసి [ర్చిల్లె
కుముదుండుపిడికిట గుపితుడైపొడువ♦భ్రమసిచయ్యన నకంపనుఁడుమూ
గిట్టిధూమ్రాక్షుండు కేసరిమీఁద♦నెట్టననంప పెన్నీటనుముంప
వానిసేనలను బర్వతములువైచి♦మానకనొప్పింప మతివాఁడువిఱిగి
మండితభుజ గంధమాదనుగిట్టి♦భండనంబున మహాపార్శ్వుండుపెనఁగఁ
దరులనుగిరులను దట్టించివానిఁ♦గరమునొప్పించె నాగంధమాదనుఁడు
దఱుచుగా నావేగదర్శిపైఁ జొక్కుఁడు ♦ నెఱినాటనమ్ములు నిగిడించుటయును
వానిరథంబు దుర్వారుడైవేగ♦పూనికమ్రోలొక్క పొడిపొడిచేసె
నడనకంపనుఁడంత నలుసకునెదుర♦నడతేరఁగాదొడ్డ నగమునసతఁడు
ఉరవడితోగ్రుద్దు బుఱుకునట్లుగను♦బెరిగియాతనిమీఁదఁ బెట్టుగాత్రవేసె
వాఁడిబాణంబులు వడివలుమీఁద♦వాఁడేసెనేసిన వానివాలమున
గురుతరంబగుశక్తి గొనిజంబుమాలి♦యరుదుగనురవడి హనుమంతునేసె
నెరిజవంబున నాంజనేయుండుగినిసి♦యురకరధంబుపై కురికియగ్రతను
గిరివరశిఖరంబు క్రియనున్న వానిశిరమరచేవేసి చేసెవ్రయ్యలుగ
శరపరంపర విభీషణనిమిత్రఘ్నుఁడురవడినెత్తురు లురలనేయుటయుఁ
గలుషించియాతఁడు గదత్రవేయుటయును ♦

దలఁకిమూర్ఛిల్లె మిత్రఘ్నుఁడెంతయును
వనచరసేనల వారకపట్టి♦కొనలీల త్రిమింగు నికుంభునిగిట్టి
ఘూర్ణితారుణ కటాక్షుండునైన♦పర్ణవృక్షంబున భానుజుడఁచె
మొనసియుద్ధతివజ్రముష్టియన్వాని♦బెనుపార్శ్వుండుపిడికిటఁబొడుచు
నాలంకగోపురం బవనీస్థలమున♦గూలెనోయనఁ దన్నుకొనివాఁడుగూలె
వినువీథిసురలార్వ ద్వివిధుండుశైల♦మునగతెనిప్రభు మొనఁగూలనేసెఁ
గరమల్లినీలమేఘుము నూర్ధ్వగప్ప♦కరణినఁదంద నుగ్రప్రకారమునఁ
బరఁగదివ్యాస్త్ర సంపదలచేసిలు♦గురుభుజుండైన నికుంభుండుగప్పెఁ
గప్పినసీలుండు గదిసివికుంభుఁ♦జప్పరించుచు రథచక్రంబు దెచ్చి
రథమునవైచి సారథిఁదలద్రుంప♦భయమంది వాఁడువిభ్రాంతుఁడైపాఱె

శరపరంపరలులత్కృణుమిాఁదఁగనుక♦గురియువిరూపాక్షుఁగొనకసామ్మిరి
యొక్కబాణముగొని యొగివానినేయ♦దక్కఁగమూర్ఛఁజెంది రణిపైబడియె
రాముపైసుప్తఘ్ను రశ్మికేతువులు♦నామెయినగ్ని కోపాగ్ని కేతువులు
కెరలమేఘుంబుల క్రియనంపసోన♦గురిసిరిగుణరావ ఘోరగర్జసల
నలినాప్తకులుఁడంత నాల్గుబాణముల♦నలువుర తలలునునలిఁద్రుంచివైచె

—:* యుద్ధభూమి వర్ణనము *:—

నక్కడికయ్యంబు లటుచెల్లుచుండఁ♦దక్కకవితిగిన తఱుచైనవిండ్లు
చెదరినకరములు చిద్రపుపులై పడిన♦గదలునుదునిసిన కరవారములును
ముతిసినశక్తులు ముద్గరంబులును♦పతిసినపరిఘలు పట్టసంబులును
గడిఖండలైన చక్రపాసములును♦బొడియైనసురియలు భూరిశూలములు
తుదలేకపడియున్న తోమరంబులును♦గదిసినరథములు సామజంబులును
గూలిపెల్లుగదన్నుకొనుఘోటకములు♦వ్రాలిమస్గఱచినరథచోదకులును
రాలినకోటీర రత్నపుంజములు♦సేలమిట్టిడిభాహు నిచయఖండములుఁ
జచ్చినయసురుల సమరభూభాగ♦మచ్చెరువయియుండె నప్పుడుచూడ
మర్దితారాలి రామక్షితీశ్వరుఁడు♦దుర్దాంతశరములఁ ద్రుళ్లఁడ చుటయు
మలగొన్నయురువిూన మకరోరగాది♦జలచరంబులుచిక్క జలమెల్లనింక
వశగతంబై రామవల్లభునెదుఱఁ♦గృశమైనయంబుధి క్రియనుండెరణము
అట్టివిధంబున నవరిజఁదెచ్చి♦నట్టిరావణునకు వట్టపైశిరము
లట్టేలనిలుచు నన్నట్టిచందమున నట్టలాకాశంబు నందాడెనపుడు
నెరిగల్లుమజ్జంబు నెత్తురుఁ గొంపి♦తఱుచైనవెండ్రుక తండంబునాఁచు
పునుకలుచిప్పలు పొరిఁబొరినున్న♦ఘనములొపలుకలు కమఠతుండము లు
తుమురులైపడిన కైదువులు మీనములు♦

రమణీయతరచామరములు హంసములు

కొమరారుతెల్లనిగొడుగులునురుగు♦లమరుభూషణచూర్ణ మండలియిసుక
యెడ్డనంబునెగళ్లు నురుదంతిచయము♦లొడ్డిపెంపారిన యుద్ధతుల్గిరులు
తరుచరాసురదేహతతులు వృక్షములు♦దొరిగినప్రేవులు దుష్టసర్పములు
కొఱ్ఱప్రాణములతోడగుంభినియందు♦నొఱగినరాక్షసులొరలుట్రమోత
కలఁగొనఘనతురంగములు గ్రాహములు♦

సలిలమూలుపడగ లున్నతినందు తెరలు

ఇవ్విధంబునమీ యేరులనెల్ల♦నవ్వుచుఁబట్టుర క్తనదులిబ్బిపాఱె
నారయ బాపిష్ఠుఁడగుగాక యేమి♦యారామునకుద్రోహియగుగాక యేమి
యతిలోకకంటకుండగుఁగాక యేమి♦యతులజఁపినపాపియగుఁగాక యేమి

హితమతినై యిప్పు డీడెర్పదఁలఁచి ♦ ప్రతిలేనిరఘురాము బాణజాలముల
ధృతిదూలఁగట్టి యీ దేవకంటకుని ♦ హితమతినీదేహ మిటువిడిపించి
లోగొనివాని నాలోపలముంచి ♦ బాగొప్పగలుషము ల్వాపిరఁజీఁచి

—*: సాయంకాలాది రాత్రి వర్ణనము :*—

ఖలుఁడైన యట్టియుత్కలునిరావణుని ♦ బొలుపారముక్తికిబుత్తునఁగామాడ్కి-
సంగతినొప్పారు జాహ్నవియనఁగ ♦ సంగరస్థలిమహాశ్చర్యమైయొప్పె
నప్పుడుసంకలో నాదైత్యకాంత ♦ లుప్పొంగుశోకపయోధిలోమునిగి
ప్రద్దన జేయునక్క-య్యంబునందు ♦ బొద్దుగ్రుంకినగానిపోమురాఘవుఁడు
ఎప్పుడుగ్రుంకునోయినుఁడింకననుచు ♦ నప్పటప్పటికిఁబెట్టడరచునుండ
వంచితకఠినపుంఖాస్త్ర శుతతుల ♦ ముంచిరావనుని తమోగుణ బణప
భీమప్రతాపసంస్ఫితుఁడై యున్న ♦ రాముఁడేచాలు దుర్వారుడన్నాడిక్-
ఘనతరంబగు తనరములుముడిచి ♦ వనజాప్తు డపరదిగ్వనధిలోమునిఁగె
ఖలుఁడైన యద్దశకంఠునిచేటు ♦ దెలుపుటకై నిశీథినికచభరము
విగళితమైజల్లున విరిసెనో యనఁగ ♦ బరపొందిచీఁకటి ప్రబలమైపర్వె
నప్పుడుబొబ్బలు నార్పులువెట్టు ♦ చప్పుడల్ మల్లులు చరచునడిదము
లట్టహాసంబులు నడరియొండొరులఁ ♦ దిట్టెడినెలుఁగులుదీవ్రహుంకృతులు
ఝుంకారరవములుఁజప్పరించుటలు నంకించుపలుకులునాహ్వానములును
రథనేమిరవములురథికసారథుల ♦ పృథులవాక్కోద్ధూతభీమనాదములులు
గుణనిస్వనంబులుగుంజరాగముల ♦ ఘణిఘణిల్లనిమ్రోయు ఘంటాస్వనము
కరిబృంహితంబులు ఘనతూర్యరవము ♦ తురగోగ్రహేషలు తోరమైపేర్చి
ప్రొద్దుగ్రుంకినవైన బోవకచలము ♦ పెద్దయైకపులును బేర్చిరాక్షసులు
నతినిబిడంబైన యంధకారమున ♦ నతిభయంకరమైన యనీకమునపుడు
పొడుపొడుఁడన్నాటపోకుఁడన్నాట ♦ విడువిడుఁడన్నాటవ్రేయుఁడన్నాట
చలముడింపకచంపుచంపుఁడన్నాటతోలగికతలఁద్రుంచుత్రుంచుఁడన్నాట
యిందురాలేదేడియేడియన్నాట ♦ యిందురానిమ్మనిమ్మనుమాటతీగి
అటమీదహూంకృతుల్ హాసముల్ చెలఁగ ♦ నిటుచెల్లుమాటలయిక్కువలె
పోరుచోగెంధూశి బోరునసెగయ ♦ పేర్చియాచీఁకటి పెద్దయాటమును
బ్రమయుటఁజేసి యేర్పఱుపంగరాక ♦ తమకమవారల తామెచంపుదురు
కోపించి వానరకోటులుప్పొంగి ♦ యాపాపకర్ముల నసురులఁగిట్టి
రథికులఁజంపి సారథులగీటడఁచి ♦ పృథులరథ్యాబుల పీచఁబులడఁచి
కడనొగలలమి యొక్కటఁదేరులెత్తి ♦ యడతురునుగ్గునూచై నేలరాలఁ
దుమురుగాజోదుల త్రుళ్ళడగించి ♦ సమదవారణముల చరణంబులెత్తి

యిరులఁ గేలనురించి యేచితాటించి ♦ వరుసనల్లటుపాఱి వైతురుచంపి
చిదురలై చెసలందుఁ జెదరుగుజ్జములు గదసితోఁకలతోడగడకాళ్లనొడిసి
పట్టిబెట్టుగఁద్రిప్పి వడినేలతోడ ♦ నెట్టనఁ ద్రవేసి పెన్నెత్తులొలుక
గోలెన్ములురములు గుండెలుబరులు ♦ వాలినభుజములు వదనదంష్ట్రలును
బునుకలుమెదడునుభువిమీఁదజెదరఁ గనుగొనికాల్వురఁగడగించుదురు
అరదాలపెల్లున నడరుధూళియును ♦ దురగఖురోద్ధూత ధూళియు నెగసి
దానవానీకంబు తలఁపులోనున్న ♦ కానమినెల్ల నొక్కటవెల్లవిఱిసె
ననఁగఁజీకటికడు నగ్గలంబగుచు ♦ వినువీథినడుమెల్ల విపులమైనిండె
నసురులయసువుల నగచరాధిపుల ♦ యసువులనొక్కట నపహరించుటకు
నామెయినారాత్రి నసురేంద్రచేత ♦ రామునిచేఁ గాళరాత్రియైతోఁచెఁ
దామవేళయగుటయుదైత్యులందఁగు ♦ మురులుగట్టి లీకూటాచలంబు
దమకూర్పులకిఁ బ్రతిధ్వనులిచ్చుచుండ ♦ సమరసన్నద్ధులైసరభసవృత్తి
మిగిలి యూరాఘవుమీఁదనుగదిసి ♦ గగనంబుని డమార్గణములేయుటయు
నారామభద్రుఁడును నగ్నిబాణమునఁ ♦ బేరినచీఁకటి పెంపెల్లనడఁచి
తన్మగిట్టినమహోదర మహాపార్శ్వ ♦ సన్నతబలులైన సారణశుక
నటనవజ్రదంష్ట్రమహాకాయు నేసె ♦ బటువేగమునవాఁడి బాణమల్ దొడిగి
యారూర్వురుదైత్యులు ననిఁబాఱిరపుడు ♦ పర్వినభీతిమై బ్రమసిదిక్కులకు
నటనున్న రాక్షసులారామవిభునిఁ ♦ బటుబాణశిఖి శలభంబులైపడిరి
అరదంబుసూతుండుహరులునంగదుని ♦ కరము క్తగిరిశృంగకఠినపాతమున
నవనిపైఁగూలిన నాజివర్జించి ♦ సవనశాలకువేగ చనియుఁద్రజిత్తు ప్రమున
తగుహోమసాధన తతులురాక్షసులు ♦ మొగిఁదేరఁగైకొని ముఖ్యమూర్గ
వ నొప్పగారక్తవర్ణ బులైన ♦ తలచుట్టుకుధయవస్త్రములుమాల్యములు
ధరియించివహ్నికిఁ దగపరిస్తరణ ♦ మురుతోమరంబులు నుగ్రవస్త్రములు
గరిలేనిశరములు గావించినలుపు ♦ గరిగొన్న పెనుమేఁక కంఠర క్తమున
నొగిఁదాడిసమిధల హోమంబు సేయుఁ ♦ బొగలేకమండుచుఁ బొడవుగానికిఁ
ద్రెలమితోవిధియంబు లెఱిఁగించుఁజా ♦ వలఁదియైదక్షిణ వరమానశిఖల
నొప్పచుననలుఁడా హుతులగైకొనియె ♦ నప్పుడునిషతో నయింద్రజిత్తు
యు క్రమ మున హోమమొప్పార ♦ భ క్తితోనొనగించి పావకువలన
నాలుగుహయములనానాస్త్రశస్త్రజాల బుహితకాంచనమయరథము
బడసియాతేరెక్కి బ్రహ్మండమగల ♦ గడువడినార్చియక్కటకోపు డగుచు
నింద్రాదిదేవత లెల్లభీతిల్ల ♦ నింద్రజిత్తుఁడుమతి యేపుదీపించి
చెచ్చెర దానవసేనతోఁగూడ ♦ వచ్చియదృశ్యుఁడై వడిదివినుండి

మసలక రామలక్ష్మణులపైనేసె ♦ నసదృశకాండంబు లందంద బెల్లు
ఆరామలక్ష్మణు లాకాశమునకు ♦ భూరిశరంబుల బోవనిచ్చుటయు
నందొకపైనను నయ్యింద్రజిత్తు ♦ నందుదాకమిమతీయాదైత్యవిభుడు

—:* ఇంద్రజిత్తు మాయాయుద్ధము సేయుట *:—

దనుగానరాకుండ దర్పంబుమెఱసి ♦ వినువిధిగడుబెక్క విధములదిరిగి
కదిసియంతటబోక ఘనులగుకపుల ♦ నవలీలదునుమాడి యందంద బేర్చి
నలుదెసనేయుచో నగచరు కును ♦ నలినాప్తకులునకు నలినాప్తకిరణ
నిభములైపరతెంచునిష్ఠురాస్త్రములు ♦ నభమునసెందుగానగవచ్చుగాని
యరదంబు మోతియు నాఘోటకముల ♦

ఖురముల మోతయు గుణమునిస్వసనము
సారథిపలుకు కశాఘాతరవము ♦ లారథికుని యూర్పు లతనిమూర్తియును
నారథంబునుదాని యధికధ్వజంబు ♦ లీరూపులనికని యెఱుగంగరాక
యావిధంబాసేన కప్పుదోచె ♦ నావాలిదునుమాడి యసమునబేర్చు
రామునిమీదఁ సురప్రభుండలిగి ♦ రామణీయకమహోగ్రప్రకాండముల
నాతనయునిగూల్చి నాఁడనిపేర్చి ♦ యీతెఱంగునడాఁగి యేసెనోయనగ
నప్పుడాకపిసేన యంగంబులెల్ల ♦ జిప్పలుచిదపలై చెదరంగఁజూచి
జనలోకపతితోడ సౌమిత్రిపలికె ♦ వినువీధిడాఁగిన పినిచేఁట్లు
మనుజేంద్రచూచితే మర్కటోత్తములు ♦
మనకొరకైవచ్చి మడియుచున్నారు
విస్మయంబుగనింకవీనివంశంబు ♦ భస్మంబుసేయుదుబ్రహ్మాస్త్రమేసి [రను
యవవుడురఘురామఁడనుజతోననియె ♦ జనునెయొక్కరునికైచంపఁబల్వు
ఎఱుగవేరణధర్మ మెందురాజులకు ♦ వెఱచిడాగినవాని వెన్నిచ్చువాని
ముకుళికహస్తుడై మొక్కినవాని ♦ జకితాత్ముడైవచ్చి శరణన్నవానిఁ
గదనంబులోబూరి గఱచినవాని ♦ బిదపనాయుధములు వదలినవాని
నిద్రవోయినవాని నిర్జింపదగునె ♦ భద్రంబుగోరు నప్పరమపుణ్యులకు
నధికమాయఁజేర్చు నయ్యింద్రజిత్తు ♦ వధియింపనోపెడువానరోత్తముల
గామచారులబంపఁ గాలంబుగాని ♦ సౌమిత్రిబహ్మాస్త్రసమయబుగాదు
అనినలునంగదు ననిలనందనుని ♦ ఘనునిగవాక్షుని గంధమాధనుని
ధరితవిక్రమధాముఁ బనసుఁగేసరిని ♦ శరభనిబుషభుని సన్నాధుగజుని
మతిగవయునినీలు మైందువిద్వివిధు ♦ నితరులుగోపించియసురురపై బనిచె
నటరాఘవుడుపంవ నగచరాధిపులు ♦ పటుగతిమిన్నలపై కప్పుడెగసి
తరుశైలములువైన దర్పించిక్రూర ♦ శరపరంపరల రాక్షసరాజసుతుడు

వారినొప్పించిన వారలాదైత్యు ♦ నేరూపమునఁగాన కెప్పటిపగిది
వచ్చిరిరయమున వసుమతిస్థలికి ♦ నచ్చెరువొందిం యింద్రాదులుసూడ
విలయమేఘశ్యాము విపులగాత్రంబు ♦నలుకగెంజాయల నడరునేత్రములు
గలఘోరరూపంబు గానరాకుండు ♦మెలగుచుబలికె నమ్మేఘనాథుండు
నరనాథసుతులార నన్నుగయ్యమున ♦ నరుదులఱింప సహస్రాతునకును
మీరెంతవారని మిన్నెల్లనద్రువ ♦ఘోరంబుగాధనుర్గుణము మ్రోయించి
యనిశసంకాశంబు లగుసాయకములు ♦దశరథాత్మజులపై దళముగాఁ బరపి
మతీయునునందంద మర్కటోత్తములు ♦ కరులిచ్చిపోబెక్కు కాండంబు లేసి
యటనంతబోవక యయ్యింద్రజిత్తు ♦చటులతరక్రూర సర్పబాణముల
నినకులేశ్వరులపై నేయఁగవారు ♦ఘణఘణములవానిఖండించి మతీయు
నిదెవచ్చెబాణంబు లందేయుమనుచు ♦

నదెవచ్చెబాణ బు లందేయుమనుచు

దేదెసబాణంబు లేతెంచుచుండు ♦నాదెసలందు నుద్రగులై యేయ
నురగసమేతులై యుడుటమీఱు ♦గరమొప్పదొల్లియు గలదటుగాన
దరణివంశజువార తప్పకయిపుడు ♦నురగసమేతులై యుండుడన్నట్లు
బంధురంబుగ నజ్జభాంధవకులుల ♦ బంధించెవడి నాగపాశసంతతుల
వారునునాబహ్మ వరమునమన్నించి ♦తారురాక్షసుచేతఁ దద్ధ్యుదూలి
యాదినారాయణు వంశజులైన ♦ మేదినీనాథు లిమ్మెయిఁగట్టువడిరి
నేఁడురాముఁడుగాకనిక్క మూహింప ♦నాతఁడితఁడే వామనస్వరూపంబు
నటుదాల్చిభూదాన మడిగియాబలిని ♦బటుకృశత్వంబు బట్టిబంధించినట్టి[ను
ఫలమురామునకిట్లుప్రాప్త బుఁగాక ♦పొలియుఁనేమనుజుడై పుట్టి యుండఁగ
అనితమశోదమ యాత్మలఁగంది ♦యనిమిషుల్ బుషులునునాశ్చర్యపడఁగ
ఖన్నుఁడైయున్న సుగ్రీవునిఁజూచి ♦సన్నుతమతి విభీషణుఁడర్థిపలికె
నిదియేలచింతింప నిట్టివారలకు ♦నొడవవేయాపద లొక్కొక్కచోట
నినకులేశ్వరులకు నేమయ్యెనిపుడు ♦ఘననాగపాశముల్ గట్టినంతటనె[న
యనిపల్కియతడుమాయాదృష్టిజూచి ♦కనియెరావణసుతుఁగగనమార్గము
గనిసీరుమంత్రించి కన్నుమూచి ♦వనజాప్తసుతునకు వలనొప్పఁజూపె
నారవిజుఁడును నవ్విభీషణుని ♦చారుమహామంత్ర శక్తిచే జేసి
యాయింద్రజిత్తుని నప్పుడు కాంచి ♦యాయతోన్నతమగు నచలంబుబెఱికి
యెసిపేయగజూచి యింద్రజిత్తుండు ♦మొగిరిరిగిచె నమ్మలవెల్లి పఱపి
యినజుండుమిరిగిన నినజునిరాక ♦గనిమున్ను వెఱచురాక్షసులు మీదింప
నశ్వుడువిజయుడై యయ్యింద్రజిత్తు ♦ముప్పిరిగొనుముంధబునదన్నుగొల్చు

వారునుదానును వడిలంకకరిగి ♦ యూరావణునిఁగాంచి యప్పుడిట్లనిరి
చంపితిఁగపులను సర్పబాణములఁ ♦ గంపింపఁజేసి మిత్రోక్తువల్లభుల
ననివేడ్క తోఁజెప్ప నంతరంగమునఁ♦దనయునిమీఁద నెంతయుసంతసిల్లి
రావణుఁడప్పుడు రయమునద్రిజట ♦ రావించియనియె ధరాపుత్రినన్ను
నొల్లదారాముని నొనఁగూడుకొనుట ♦ కల్లంబులోసమ్మి యుండుటజేసి
నేడింద్రజిత్తుచే నేలకుపచ్చి ♦ పోడిమిచెడినయీ భూపాలునునికి
సీతఁదోడ్కొనిపోయి చెచ్చెఱఁజూపు ♦ మీతఱిఁబుష్పక మెక్కించిసీవు
అంతరామునిమీఁది యాసలుదక్కి ♦ చింతింపకిటనన్నుఁ జేరునుసీత
యనవుడురావణు ననుమతిద్రిజట ♦ దనుజాంగనలుదాను ధరణీతనూజ
నెనయఁబుష్పకముపై నెక్కించివేగ ♦ చనుదెంచిసంగరస్థలిఁబడియున్న
{ ఇంద్రజిత్తుచే నాగపాశబద్ధులై యున్న రామలక్ష్మణులఁ
జూచి సీత దుఃఖించుట }
కపులను రామలక్ష్మణులనుజూప ♦ జపలాక్షియును నట్టిచందంబుఁజూచి
కన్నీరుధారలై క్రమ్మనందంద ♦ విన్ననై కడుఁదూలి విలపింపఁదొడఁగెఁ
గటకటరామ నీకార్ముకవిద్య ♦ యెటుపోయెనీయంద యేపారియుండు
జామదగ్నినినైన సరకుగాఁగొనవు ♦ నీమెయిలావున నీభువినీవు
సకలమునీంద్రులు సర్పుల్నీకు ♦ బ్రకటితశక్యుఁగాఁ బలుకుదురెందు
నట్టిసర్పంబులే యనసీళనిన్నుఁ ♦ గట్టంగద్రాడులై కదిసెనేనేఁడు
లాక్షణికులునన్ను లక్ష్మించిసకల ♦ లక్షణంబులు మేన లలితంబులగుచు
విలసితరేఖార విందంబులంఘ్రి ♦ తలముసగలుగుట దరళాయతాక్షి
పట్టాభిషేకంబు పతితోడగల్గు ♦ బుట్టుదురింపార బుత్రులునీకు
నైదువయైయుండు దనుమాటలెల్ల ♦ నాదిత్యకులనా ♦ యకటబొంకయ్యె
రోలంబకులనీలరుచిశిరోజములు ♦నీలమేఘముడాలు నెఱపుమైజిగియు [లు
తొగలించుకయులేకతోరముల్ గాక మిగులవట్రువులునై మించుపెందొడ
కరములునిటలంబుకన్నులు మోము♦చరణముల్ రుచిరలక్షణసమేతముగ
వరకాంతినునుపారి వట్రువలగుచు♦సరినొప్పునఖములు సంగతాంగుళులు
ఏచిచిత్రాకృతి నెనసిక్రిక్కిరిసి ♦ నీచాగ్రమైనది నీకుచద్వయము
ఉరుతరస్నిగ్ధంబు లుదరపార్శ్వములు ♦ కరమొప్పుచున్నది గంభీరనాభి
కమనీయతరదివ్య కాంతిజెన్నగుచు♦రమణీయమైనది రమణనీమేను
సౌభాగ్యమునసీకు సరియెవ్వరనెడి ♦ నాభాగ్యమిట్లయ్యె నరనాథకంఠి
లలనలీపదియేను లక్షణంబులను ♦ గలవారలత్యంత కల్యాణవతులు
అనిచెప్పునార్యోక్తులవియెల్లఁదప్పె♦మనుజేశనాపుణ్యమహిమగాకియుఁ

గెందామరలభంగిగెంజాయమెఱసి♦యందంబులై చూడనఱి చేతులొప్ప
బల్లవారుణ కాంతిబరగుపాదాగ్ర♦పల్లవంబులుసమస్పర్శంబులగుచు [లు
నడుపొప్పు నెలుగొప్పునగుమొగంబొప్పగడునొప్పువిశేష్యాలఙ్కృణము
పరికింపననిపల్కు పలుకులుదప్పె♦నరనాథచూచితే నానోముఫలము
తలఁపులుదైవంబు తలకూఁపనీకఁ♦బెలయఁగనిటు సంభవించెనేనాకు
ధరణీశనను జనస్థానంబునందు♦నురవడిగొనిపోవు నగ్రదానవుని
బొరిబొఁటవెదకి నాపోయినజూడ♦కరముగ్రగతి దెల్పి కపిసేనఁగూడి
జలనిధిబంధించి చనుదెంచిపిదప♦బాలుపేది గోష్పదంబునమునిఁగితివి
ఆరయనతిఘోరమగుయామ్యశరము♦వారుణ బాణంబువహ్నిసాయకము
నెఱియబహ్మాస్త్రంబు నతిబయోగింప♦మఱుచితివేనేఁడుమనజూకేశ
పగవాడుమీదృష్టి పథములబడినఁ♦దెగనేలఁబడుగాక తిరిగిపోఁగలఁడె
యిదిదైవకృతముగా కెల్లచందముల♦నెదురంగశక్తులె యెవరైననిన్ను
మేఘనాదుఁడుమాయ మెఱసిమ్మాజి♦నీఘోరశరములఁ టుక్కొనేడు
కాలంబుకడిమిమై గడపనెవ్వరికి♦బోలునేతలపోయ భూలోకనాథ
హానాథహావీర హారామచంద్ర♦యేనాకుశోకింప నిటనీకువగవ
నీకుఁబ్రాణములిచ్చి నిర్మలుఁడైన♦కాకుత్స్థమణికి లక్ష్మణునకువగవ
మనసుగుందఁగనాకు మరుగుచునున్న ♦జనసికిదుఃఖింప సతితంబునీకుఁ
జిత్తంబులోపలఁ జింతించుచున్న♦యత్తకౌసల్యకై యడలెదనధిప
ఎప్పుడుపదునాలుగేడులుఁచనునో♦ఎప్పుడువచ్చునోయిటురాముఁడనుచు
నీతెఱంగుననీకు నెదురులుసూచు ♦నీతిజ్ఞియాసలు నిలిచెనేనేఁడు
భూరిహారాదులనైన నదలించునీదు♦శరములగలశక్తి సమసెనేనేఁడు
నీదివ్యశక్తియు నీబాహుబలము♦నీదుర్దమక్రమ నిపుణవిక్రమము
నెక్కడఁబోయెనో యేమందునింక♦నక్కటావిధినీకు నలగనేనేఁడు
చెలువొందసేను నోచిననోము లెల్ల♦ఫలియించెనేమని పలవింతువిధికి
ననిప్రలాపింపంగ ననియెనాత్రిజట♦జనకజనూరార్చి సదయచిత్తమున
రామునికొకకీడు రాదునీవేల♦నీమెయిశోకింప నిందీవరాక్షి
యట్టిదయైన యీయగచరసేన♦యిట్లేలపెద్దయై యేచివర్తించు
నదెచూడుమాదేవి యగచరేశ్వరులు♦పదియిద్దరైనీవిభు బలసియున్నారు
గాదుపో యీపుష్పకంబేల మోచు♦మేనీతనయ యిమ్మేదినిఁబడక
కానరాముఁగొండు గాదుచింతింప♦మానినినామాట మనసులోనమ్ము
లఁకేశుఁజంపి యీలంకసాధించి♦పంకజాననినిన్ను భానువంశజుఁడు
నలినోదుఁగొనిపోవు నమ్మినామాట ♦కలఁగకునేఁడిల్లి కల్యాణినీవు

అనపుడుసీత మాయామస్తంబు ♦ ననువుగాఁబోలని యాత్మలోనమ్మి
సుందరితిజట యశోకవనంబు ♦ నందుఁ బెట్టి యిచ్చి యనిజనునిచె
మనువంశతిలకుండు మదిదెగివొంది ♦ తవకు జీరువనున్న తమ్మునిజూచి
నాతమ్ముజూచి తేనలినా ప్రతనయ ♦ యీ తెఱంగున గుందియిట్లున్నవాడు
సీతగోల్పడిసీత చెఱమాన్పలేక ♦ యీతనిగోల్పోవు టిటుసంధవించె
సౌమిత్రిగోల్పడి జనకజనాకు ♦ నేమిటికిటమీద నేలనాబతుకు
యత్నంబుచేసిన యవనిజబోలు ♦ పత్నినొండొకచోట బడయంగవచ్చు
గలరు కాంతలుసుతుల్లలరుబాంధవులు ♦ గలరుగాకెందునుగలరెసోదరులు
తమ్ముఁడన్నాత్రమే తలపోయథక్తి ♦ నిమ్ములననుగొల్చు నిమ్మహాభుజుడు
అరయగాసల్యకు నాసుమిత్రకును ♦ సరియకావర్తించు సద్భక్తితోడ
దగలక్ష్మణునికంటె దయతోడనన్ను ♦ మిగులమన్నించు సుమిత్రనావలన
వాత్సల్యమెప్పుడు వదలదాపుత్ర ♦ వత్సలయగుతల్లి వగఁబెట్టవలసె
బురికింకనొకడును బోయితినేని ♦ భరతశత్రుఘ్నులు భ్రాతృనన్నులు
ఎటచక్కలక్ష్మణుం డేలరాఁడనిన ♦ నటనేమిచెప్పదు నకటతమ్ములకు
వనటమైసీవంటి వచ్చుటజూచి ♦ మనమలుగలగెడి మాగనోతనయ
సౌమిత్రితోనేల చనుదేవనిన ♦ నేమనియుత్తరం బిత్తుఁదల్లులకు
నేమనియూరార్తు నీమోముతోడ ♦ నేమనియఁ బోదు నీమేనితోడ
బ్రాలేయశైలంబు పగిలిననినను ♦ నేలగూలినసీరు నిశ్చలంబైన
వనధులింకినగాలి వర్తింపకున్న ♦ ననలుండుకడుజల్ల నైయున్ననైన
నామాటగడువదు నాకునప్రియము ♦ లేమాటలునునాడ డెన్నడునితడు
ఇతనిచిత్తంబునాయెడనొక్కచంద ♦ మితనిబోలెడితమ్ముడింకెందుగలడు
ఇతడునాప్రాణంబులితడెనాబంధు ♦ డితనినొక్కడుబుచ్చియేనొంటినుండ
నితడందుబోయిన నేనందుబోదు ♦ నితనితోడిదెలోక మిలోకమెల్ల
జనుదెంచెనాతోడ సౌమిత్రినాడు ♦ చనియెపనేనేను సౌమిత్రివెనుక
హితబుద్ధిగార్యంబు లెఱుగకచేసి ♦ తతులవిక్రమశాలి యవినాకునెక్కి
దరుచరోత్తమువాలితనయుదోడ్కొనుచు ♦ గిరిచరసేనతోగిష్కింధకరుగు
మేలక్ష్మణునితోడ నేగినపిదప ♦ బాలస్వపతిమిమ్ము బాధింపగలడు
జయశాలియగుచున్న సౌమిత్రిలేని ♦ జయమునాకంధునిచంద్రోదయంబు
మద్భక్తుఁడైపూని మారుతపుత్రు ♦ డద్భుతకార్యంబు లవిపెక్కుసేసె
జలనిధిలంఘించి జనకజగాంచి ♦ కలనబెక్కండ్రరాక్షసులమర్దించె
సీయంగదుండును నీనుపేణుండు ♦ ధీయుతులైనయా ద్వివిదమైందులును
నీగవయుండును నీగవాక్షుండు ♦ నీగజుండునుర క్షి నెనయనీలుండు

మెఱయసంపాతియు మేటికేసరియు ♦
మఱియుదక్కినవీరమర్కటోత్తములు
నాకొఱకైవచ్చి నలినాప్తతనయ ♦ చేకొనిలావులు సేసిరందఱును
ఇక్కాలమిక్కడ నెబ్బంగిమమ్మ ♦ ద్రెక్కొన్నవిధిదాట దీరదెవ్వరికి
రణభూమిబలవుర రాక్షసపతుల ♦ దృణలీలబొలియించి తీవ్రబాణముల
బగతుచేనిబ్బంగిబడిలోచనములు ♦ మొగియుచుభూరజంబునబ్రుంగినాడు
వరతల్పమునను డువాడునేడకట ♦ శరతల్పమున రణస్థలినున్నవాడు
సంకీర్ణరవికుల జలధిపొంగడచి ♦ గ్రుంకెనేలక్ష్మణ కువలయప్రియుడు
అనుచువిలాపింప నఖలవానరులు ♦ మనములశోకాబ్ధి మగ్నులైరంత

—:* ఇంద్రజిత్తు రెండవసారి యుద్ధమునకు వచ్చుట *:—

ననికిగచ్చుఅవచ్చె నామేఘునాదు ♦ డనుబుద్ధి దూరస్థులైనవానరులు
ఘనతరాంజనశైల కల్పుడైయున్న ♦ తనుజూచివెఱవ గదాపాణియగుచు
సైన్యమధ్యంబున జరియించుకపుల ♦ దైన్యంబుపొందుచు దగవిభీషణుడు
ఏతెంచిరవినూను నీక్షించిపలికె ♦ నీతెఱగునమీకు నేలచింతింప
గైకొనియిది యుద్ధకాలంబుగాని ♦ శోకింపవేళయె సుగ్రీవమనకు
దుర్నివారోర్మి బ ధురమైనజలధి ♦ కర్ణధారుడులేని కలముచందమున
మనసైన్యమున్నది మనమింకవేగ ♦ యనికినుద్యోగించుటదియె కార్యంబు
అనవినియంగదుం డాభీషణుని ♦ గనుగొనినీమాట కడునుత్తమంబు
నరనాథతనయులు నాగపాశముల ♦ నురవడిబెనగొని యుర్విపైనొరగి
బాణక్షతంబుల బలువిడివెడలు ♦ శోణితంబులబ్రుంగి సొరిదినున్నారు
ఈదాశరథులమీ రేమఅగుండు ♦ డాదిత్యుడుదయాద్రి కరుదేరమున్న
యేనురాక్షసకోటి నెల్లనిర్జించి ♦ జానకిదెచ్చెద జననాథుకడకు
హనుమంతుడాదిగా నఖలవానరుల ♦ గొనికవాటములతో గోటలతోడ
దోరణశ్రేణులతో గూడలంక ♦ దోరంపుబిడికిళ్ళ దుమురుసేసెదము
విన్నయంబుగ బంధునితతితోగూడ ♦ భస్మంబుసేయుదు పజ్జికంధరుని
నావిక్రమంబును నాభుజాబలము ♦ భూవరువలన నాపూనుధాక్తియును
దెల్లంబుసేయుదు దెగువతోనిల్లి ♦ యెల్లభూతంబులు నీక్షింపనిమ్ము
మలయజకేయూర మహితానుభూతి ♦

బలుమఱుగన్నా బాహుదండములు
అనవతరంబును నధికదర్పమున ♦ దనరుచున్నవిరఘూత్తముకార్యమునకు
రావణునిర్జించి రఘువీరుడలర ♦ నీవిభీషణులంక నెలమినిల్పెదను
గాదేనినాజి రాక్షసులచేజిక్కి ♦ పోదునుసౌమిత్రి పోయినత్రోవ

సనవినిసుగ్రీవు డంగదుజూచి ♦ తనయసీవింక నీదశరథాత్మజుల
గొనిపొమ్ము కిష్కింధకును వేగ నేను♦దనయింద్రజిత్తుని సకలరాక్షసుల
రావణునిర్జించి రఘురాము దేవి♦నేవిధంబునైన నేదెత్తువేగ
యనిదైన్యపాటుతో నాడుసుగ్రీవు♦గనుగొనిఖన్నులై కపులుభీతిల్లి
మునుకొనిశోకాబ్ధి మునుగసుషేణు♦డనువాడువలెఁ బయ్యండఱజూచి
యీనాగపాశంబు లిపుడువాయుటకు♦వానదేశ్వరులార వలనుసెప్పెదను
తొల్లిదేవాసురోద్ధురసంగరమున♦నెల్ల దేవతలకు నివిగట్టియున్న
దేవతలప్పుడు దివ్యౌషధములు♦చేవానిబాధబాసిరి కట్లువిడిసి
యాయౌషధము లిప్పుడమృతాబ్ధికవల♦బాయకున్నదిద్రోణపర్వతస్థిలిని
హనుమంతుబుచ్చుడీ యతడౌషధములు ♦
గొనివచ్చు మీరిట గుందంగవలదు

—*: నారదుడు శ్రీరాములవద్దికి వచ్చుట :*—

అనునంతసూర్య సహస్రసంకాశు ♦ డననొప్పికృష్ణ మృగాజినంబమర
మెఱుగులతోశుభ్ర మేఘమోయనగ ♦
నెరయుబింగళజటా నిచయంబు వెలుగ
బూనరనున్ననియూర్ధ్వ పుండ్రంబుఁబెట్టి♦తనరంగగాపీన దండముల్దాల్చి
రమణమైనొప్పనారాయణమంత్ర♦మమలతెదనవీణయందొప్పిమెఱయ
దనతో డిమోగీంద్ర తతినాకసమున♦నునిచిచిత్రంబున నుల్లాసమొదవ
బరమయోగీంద్రుండు పరతత్త్వవేది ♦
పరమపావనమూర్తి పరమవైష్ణవుఁడు
నారదుండారామ నరనాథుఁగాన♦గారవంబునవచ్చి కరములుమొగిచి
వలగొనివచ్చి యప్పసుమతీశునకు♦దలకొన్నభక్తితోఁ దగవిన్నవించె
దేవనిఁబహ్మాది దేవతలెల్ల ♦ నావార్ధిమధ్యంబు నందొప్పగాంచి
రావణబాధా పరంపరలెప్పఁ ♦ గావినివారిపైఁ గరుణించినీవు
వాగీఁబోచుటకు రావణునిజంపుటకు♦ధారుణిబుట్టితి దశరథేశునకు
నటుగాననీనిటు లలమటనొంద♦నిటుతగునయ్య మహీపాలవర్య
నీనామమాత్మలో నిలిసినంతటనె♦భూనాథయజ్ఞానములు పొందవనిన
నీకునజ్ఞానంబు నెపమైనగలదె♦చేకొనినినునీవె చింతింతుగాక
నారాయణుఁడవు పూర్ణజ్ఞాననిధివి♦చారుకౌస్తుభరత్న సహితవక్షుఁడవు
అనిశంబులక్ష్మీకి నాటపట్టిన♦ఘనతరాంగంబులు గలుగుదేవుఁడవు
ఆదిదేవుఁడవు సర్వాంతరాత్ముఁడవు♦వేదవేద్యుండవు విశ్వరూపుఁడవు

తలఁచుయోగీంద్రుల ధ్యానఁబునందు ♦
నలువొందు సచ్చిదానందరూపుఁడవు
ధరణియంప్రులువియ త్తలముమ స్తకము పరఁపై ననిటలంబుపద్మాసనుండు
కన్నులుచంద్రుండు కమలమిత్రుండు ♦
నున్నతంబగుచున్న యూర్పుమారుతము
వదనంబుశిఖి సరస్వతిజిహ్వయొప్పు ♦ రదనప్రతతివేద రాశిచింతింప
జెలువైనగాయత్రి శిఖప్రణవఁబు ♦ వెలసినహృదయంబు వీనులుదిశలు
మహనీయధర్మంబు మనసుదేవతలు ♦ బహుజయస్థితిగల బహుసమృద్ధి
గొనకొన్న బ్రహ్మాండకోట్లునీకుక్షి ♦ తనరారుదొడలు మిత్రావార్ధపతులు
ఆశ్వినేయులుజాను లాత్మలోఁజూడ ♦ విశ్వంబునీరోమ వితతిచింతింప
నిదెచూడుమూవీర యెల్లదేవతలు ♦ గదిసికిన్నరయక్ష గంధర్వపతులు
నాదిగావచ్చి జయంబునీదెసకు ♦ మేదినీశ్వరకోరి మింటనున్నారు
అకలంకమతివి నీవజ్ఞానముడిగి ♦ సకలరాక్షసులను సమయింపవేగ
వారకనరులైన వారుసంసార ♦ సారంబుఁజేరు నుపాయంబులేక
భాగినాశాపాశ బద్ధులైరేని ♦ నీలీలనటియించు టింతియకాక
నీవేలయీసర్వ నికరంబుచేత ♦ భావింపఁగాఁ గట్టుపడుదుశ్రీరామ
నీవాదిమూర్తివి నీమూర్తిదలఁపు ♦ నీవాహనంబైన నీకేతువైన
గరుత్మంతుడవచ్చిన గరుడునిచేత ♦ నురగపాశములెల్ల నూడునీక్షణమె
యనిచెప్పిదీవించి యూనారదుండు ♦ చనియెగ్గమ్మర సుధాసాగరంబునకు
నానారదుఁడుసెప్ప నారాఘవుండు ♦ తానాదిహరియూట దలపోసిచూచి
తెలిసిధీరునివైన తెయినిఁదలఁచెందలంచి ♦ ననతఁడును తలపుతోఁగూడి
యారూఢమగు నమృతాబ్ధియుత్తరపు ♦ తీరంబువందుండి దిగ్గనలేచి
యూనిమెట్టినపాద యుగముచేబయలు ♦ గాన గధరణిలోపలిశేషుడులుక
గడుపెద్దయైన తెగ్గలగాలిమిన్ను ♦ సుడిపడిదిక్కులు సారవులైతూల
నమ్రోతపెల్లున నఖలలోకములు ♦ నమ్రులైతమచేత నముదక్కిస్రుక్కి
నెఱకలుప్రిదించు నెగసినధూళి ♦ నెఱసిచీకట్లుగా నఖలంబుగప్ప
జనుదెంచునురువడి శైలంబులురుల ♦ వననిధిపిండలి వండలైకలఁగఁ
బదివేలసూర్యుల ప్రభలెల్లగూర్చి ♦ మెదిసిచేసినక్రియ మెయిప్రకాశింప
మెఱయురెక్కలతోడిమేరునోయనగ ♦ బఱతెంచెగరుడుఁడంబరమునబేర్చి
పరతెంచుటయు నాగపాశంబులెల్ల ♦ వెఱచియాసృపతుల విడిచిపెల్లురికె
నదియట్టిదయకాదె యనినజింతింప ♦ వదలుబంధంబు లెవ్వారలక్కైన
ధనుఁదానెచింతించితనదుబంధములు ♦ చనద్రోవరాముండుచాలజేతలఁప

నినసుతుఁడాదిగా నెల్ల వానరులు ♦ నినవిస్మయంబుగా వెఱగందిచూడ
భానుకోటిప్రభా భవ్య తేజమున ♦ వానందకరమూర్తి యసురులుపొగడ
హీరకిరీటంబు హేమాంబరంబు ♦ గారుత్మతోజ్జ్వలగ్రైవేయకంబు
రత్నకుండలములు రాజీవరాగ ♦ నూత్నమంజీర మనోహరాంఘ్రులును
మూక్తికమాలికల్ మాణిక్యకవచ ♦ సక్తమైమించు విశాలవక్షంబు
మరకత కేయూరమంజుబాహువులు ♦ నరుణపక్షములు చంద్రాననాబ్జంబు
కరుణావలోకముల్ కంబుకంధరము ♦ వరుణపల్లవకోమలాగ్రహస్తములు
మందుభీస్వనము లత్తుకచాయ మేను ♦ మందరమేరు సమానగాత్రంబు
లలితోర్ధ్వపుండ్ర లలాటపట్టికయు ♦ నెలవుల దీరెడు చిఱునవ్వులొలుక
వైనతేయుండును వలగొనివచ్చి ♦ యానరపతులకు నందంద్ర మొక్కి-
మెఱుగారుతెక్కలమేనులుదుడిచి నాకరంబులు మోడ్చినిలిచియిట్లనియె
బాసెమికీనాగ పాశబంధములు ♦ వాసవాంతకుని రావణుద్రుంచివైచి
ధరణిజగొనియయోధ్యకు వేగచనుము ♦ ధరణీశయసురులదండించుసపుడు
మాయలుపెద్ద యేమఱకవర్తింపు ♦ మీయుపాయంబుల నికమోసపోకు
మనిప్రదక్షిణముగా నరిగియానృపుల ♦ వినుతించిదీవించి నెనగొగిలించి
మ్రొక్కియాయమృతసముద్రంబుకడకు ♦ గ్రక్కునవగమనించెగశ్యపాత్మజుడు
వామలకట్టెల్ల బాయటఁబేసి ♦ రామలక్ష్మణులును రాగిల్లిరపుడు
వగచరులారామవల్లభునెదుర ♦ ననురాగరసమున నందంద దేలి
తనరుచుసింహనాదములు సేయుచును ♦ వినువీధిగోళలువిసరియాడుచును
గురువులువారుచుఁ గునిసియాడుచునుఁ నురవడిదాటుమనబ్బినవ్వుచును
ఘాటించి శైలవృక్షములెత్తిలంక ♦ కోటలోకెక్కునఁ గొనఁదలంచుచును
మిగిలినవారల మిక్కిలిరభస ♦ మగలించెలంక యెల్లగలించెనభము
అంతసూర్యోదయమగుటయుఁజగుల ♦ నంతయునరయదశాస్యుండుపనిచెఁ
బనిచినసకోటి పైనుండివారు ♦ గనిరిసుగ్రీవుండు కదిసికొల్వఁగను
సవినయుండై విభీషణుడుసేవింప ♦ ప్రభవిమలమతికపి బలమురంజిల్ల
బోరికిసేనలఁ బురికొల్పికొనుచు ♦ జూరువిశృంఖల సమదేభయుగము
గతినన్ను రామలక్ష్మణులనిచ్చోకు ♦ పతులబంధంబులు వాసినవారిఁ
గనివిన్నవై వారు క్రమ్మఱిబోయి ♦ దనుజేశ్వరున కవ్విధంబెరిఁగింప
వినిఖన్నుఁడైకడు వెఱగందియపుడు ♦ తనమంత్రివరులతోదశకంఠుడనియె
బన్నగపాశాస్త్రి బడియునుమగుడ ♦ నున్నయారామలక్ష్మణులచేనింకఁ
జెడగలదీలంక సిద్ధంబుగాఁగ ♦ బడయవచ్చునె నాగపాశంబులూడ
జయమెక్కడదినాకు సమరంబులోన ♦ రయమునఁజెడుగాక రాక్షసల్మీ

గరుడుండువచ్చెనో కాక లేకున్న ♦ నురగపాశములేల యూడువారలకు
గరుడుండునంగల్చెఁ గాక లేకున్న ♦ నరులెంతవారు వానరులెంతవారు
అనుచుమత్తేభరవానుకారముగ ♦ ఘనమగుట్టూర్పుగ్రమ్మధూమ్రాక్షుఁ

—:* ధూమ్రాక్షుఁడు యుద్ధమునకు వచ్చుట *:—

బనిచెవగ్గలమైనబలములఁగొనుచుఁ ♦ జనువేగరామలక్ష్మణులపైననుచుఁ
బనిచినానైత్యపతికిమ్రొక్కుచును ♦ నని కెత్తిధూమ్రాక్షుఁడప్పుడు వెడలె
వానిబలంబు వెల్వడఁజొచ్చెనపుడు ♦ నానావిధంబుల నలుగడలందు
వృకసింహముకముల వెలసినయట్టి ♦ ప్రకటితస్ఫూర్తి తురంగంబులొప్ప
బటపటార్భటిఁజెవుల్ పగిలించునట్టి ♦ పటురవంబుల దిశాపటలాంబులదువ
వడిభయంకరము దివ్యంబైనదీప్తు ♦ లడరధూమ్రాక్షుని యురద మొప్పారె
బేరులుశంఖముల్ పృథుమృదంగములు ♦

భూరిఘోషంబు లద్భుతముగా ప్రమోయఁ [ములు
దురమునకటువచ్చు ధూమ్రాక్షునకును ♦ బరువడిదోఁచె నొప్పనిశకున
నలినార్చిముందఱ నడుచురాక్షసులు ♦ నిలిచియెం తేనియు నిశ్చేష్టులైరి
అయ్యునునిలువక నగ్గలంబైన ♦ కయ్యంబుమీఁదను గవిసియార్చుచును
వచ్చుధూమ్రాక్షుండు వారిధిఁబోలె ♦ నచ్చెరువైయున్న యగచరసేన
దాఁకిననసురులఁ దరుచరేశ్వరులు ♦ దాఁకిరిమిన్నులు దాఁకనార్చుచును
దానవావళి యడిదంబులప్రేయ ♦ వానరావళిప్రేసె వారివృక్షముల
దానవేశ్వరులు కుంతంబులఁబొడువ ♦ వానరుల్పిడికిళ్ళ వారిమోదుదురు
దానవుల్ హరులఁ బంతంబునఁదోల ♦ వానరుల్ వానిని వ్రత్తురుగోళ్ళ
దానవోత్తములు రథంబులపఱుప ♦ వానరుల్ వానిని వ్రయ్యఁదొక్కుదురు
దానవుల్ మదకరి తతులడీకొలుప ♦ వానరుల్ వాని నుర్వరఁగూల్తురలుక
నివ్విధంబునఁ బేర్చి యిరువాగుఁబోర ♦ నవ్వనచరవీరు లసురులఁగిట్టి
యంతకాకృతిఁగాళ్ళ నలమిమదోగ్ర ♦ దంతులనేలపైఁ దాటించిచంపి
వానిఁజేకొని కడువడిప్రేసిప్రేసి ♦ దానవానీకంబు దర్పంబుమాపి
గెడపికొల్లాడిసి పక్కెరలతోఁబట్టి ♦ పుడమిబెట్టుగ గుట్టములప్రేసిచంపి
వానిఁజేకొని కడువడిప్రేసిప్రేసి ♦ దానవానీకంబు తనువులుచదిపి
యసమునగడునొగలలమియందంద ♦ వెసదిప్పియరదముల్ విఱుగదాటించి
వానిఁజేకొని కడువడిప్రేసిప్రేసి ♦ దానవానీకంబు ధరఁగూల్చికూల్చి
యిరియుకాల్బలములయమ్ములన్నియును ♦ నురుముగాదన్ని పీనుగులుగాజేసి
వాలినేర్కొనికడువడిప్రేసిప్రేసి ♦ దానవానీకంబు ధరమీఁదఁగూల్చి[డాడి
మతియుగ్రన్దుగజొచ్చిమహితదంష్ట్రముల ♦ గఱుకురాక్షసకోటిగఱచియీ

చాచినయట్టి శస్త్రంబులువిఱిచి ♦ మోచేతులను వాగి మొగములఁబొడిచి
పడఁద్రోసిచేతుల బలిమిగానదిమి ♦ మెడలునుగొళ్లను మిడుకంగబట్టి
మోఁకాళ్ళనూదియిమ్ములదైత్యవరుల ♦ వీకకోలెమ్ములువిఱుగంగబొడిచి
కడువడినిడుదతోఁకలు దవిలించి ♦ యుడుగకమెడలకు నురులుగావించి
యఱిమురిఁబరవశులై గ్రుడ్లువెళికి ♦ నురికిబెట్టుగఁజావ నొగిబిగియించి
పెల్లుగాఁబీనుఁగు పెంటలుసేయ ♦ మల్లడిగొనిత్రెళ్ళి మహిమీఁదనపుడు
ఇవితలలివికన్ను లివివదనంబు ♦ లివిచెక్కులివిముక్కు లివికందరంబు
లివిబాహులివిమేను లివిజఘనంబు ♦ లివియూరులివిజాణు లివిచరణంబు
లనియేరుపడకుండ నసురవర్దముల ♦ నెగడునుమజ్జంబు నెత్తురుమెదడు
నెరసియుఁబేవులు నెమ్ములుతోలు ♦ పురియలతోఁబెనుప్రోవులై యుండె
నప్పుడుధూమ్రాక్షుఁ డాకపిసేనఁ ♦ జప్పరింపుచుఁదాఁకి చతురతమెఱసి
తలలుత్రెయ్యలుగముద్దరములవేసి ♦ సలలితుండగుచు త్రాసంబులబొడిచి
పరిఘంబులనభిండి వాలశూలముల ♦

కరవాలములమహో గ్రతబె పుచూప
గడునొచ్చినెత్తురల్ గ్రక్కుచుఁబడిరి ♦ కడిమికిబెడబాసికపులుపెక్కండ్రు
తక్కటికోఁతులుప్రతదక్కి ♦ దిక్కులఁబఱచిరి ధృతిపెంపుదూలి
పఱచినఁగోపించి పర్వతంబొకటి ♦ యరిమురిగొనివై చెహనుమంతుడలిగి
వైచినగదగొని వారించియప్పు ♦ డాచావుడకుఁదప్పి యసురదాటుటయు
నదిదానవాధము నరదంబుమీఁద ♦ జవరంబుగావచ్చి చదియంగబడియె
నంతటబోవక యనిలతసూఁజు ♦ డుతయుఁగడఁకతో నేపుదీపించి
యలుకతోజముఁడు బ్రహ్మండంబువగుల ♦ బలువురనుగ్గాడుపగిదిరోషించి
తరుశైలపాషాణ తతులరాశిసుల ♦ శిరములనుగ్గాడి సింహవిక్రముఁడు
అడరివాండ్రనుదోలి యగళృంగమొకటి ♦

తొడిబడగైకొని ధూమ్రాక్షుమీఁద
గడఁగియే తేరంగ గదఁగొనియతఁడు ♦

మడియుమంచును హనుమంతుమస్తకము

ప్రేసినధూమ్రాక్షు వీకయులావు ♦ నీసునుశౌర్యంబు నింతగైకొనక
హనుమంతుడుగ్రత రరచేతనున్న ♦ ఘనతరశైలశృంగంబెత్తియార్చి
యేచియద్దానవు నేపెల్లుదూల ♦ వైచినఁదలపెక్కు ప్రయ్యలైకూలె
నప్పుడుకొండ వజ్రాతీఁతులు ♦ చప్పుడుగోఁచె నజ్జగములకెల్ల
నటువాఁడుమృతుఁడైన హతశేషులైన ♦

కుటిలదైత్యులుగాలి కొడుకునకులికి

భూచక్రమగలంగఁ బొరిఁబొరిమగిడి♦చూచుచువెసలంకఁ జొచ్చిరిపాఱి
యంతరావణుడు ధూమ్రాక్షుఁడుచచ్చు♦
టంతరంగమునెరి యుంగఁజేయుటయు

—:* అకంపనుఁడు యుద్ధమునకు వచ్చుట *:—

గలనదేవతలకుఁ గంపింపకునికి♦గలిగినవాని నకంపనాహ్వయుని
దివ్యాస్త్రశస్త్ర ప్రదీప్తులవాని♦దివ్యరథోపరి స్థితినొప్పువాని
వడినాజికినిఁ బడవాళ్ళ నుబనిచి♦వెడలించెబహుబల వితతితోఁగూడ
మొనసి కాలాంబుదమూర్తియైవాఁడు♦దనరుభూషణదీప్తి ధామంబులడర
మణిదీధితుల సూర్య మండలంబగుచు♦
బ్రణుతిగాంచిన హేమ రథముపైనిలిచి
యిచెవచ్చెనాజికి నితఁడని తెల్పు♦ చదురునఁగేతువు ల్చదలఁబెల్లడర
గుటిలరాక్షసవీర ఘోరనిస్సాణ♦పటహభేరీభూరి భాంకృతులెల్లఁగ
వితతంబుగాలంక వెడలంగఁదోన♦ చతురంగబలములు చతురతవెడల
నగచరసేనయు నార్చుచుఁదాఁకె♦ గగనంబొవగుల రాక్షససేనతోడ
నుభయబలంబు లిట్లుగ్రతఁబేర్చి♦ రథరంబుతోఁదాఁకి రణమొనరింప
నెగసినకెంధూళి యెల్లదిక్కులనుఁ♦గగపభూభాగంబుఁ దప్పెగాలోనఁ
జీకటిమిగులఁ జేర్చినచందమయ్యె♦నాకపిసేనల కసురసేనలకు
నప్పుడుతమతమ శుడియాలములను♦దప్పకరణము కొండఱు సేయువారు
పలుకులసన్నలఁ బరులనియెఱిఁగి♦తలతడిపేర్చి కొందఱుపోరువారు
వారువీరనక యెవ్వరినైనఁదాఁకి♦దారుణక్రీడఁ గొందఱుపోరువారు
తరుచరావలివైచుతరులునగరులు♦నురుదైత్యులడరించునుగ్రశస్త్రములు
వెరసినల్దెసలందుఁ బెల్లుగాబరచి♦పొరిబొరిజలచరంబుల భంగినొంది
మానైనధూళి తమఃపటలమున♦మానితాంభోనిధి మాడ్కిఁగావించె
నప్పుడాయుభయ సైన్యంబుల నడుమ♦
నుప్పొంగుతనువుల నురులు రక్తములు
ధరణీపరాగంబు దక్కినదైత్య♦తరుచరపతులు యుద్ధముజేయ
నావానరులు కడునగ్గలంబైన♦భావకాకృతి నకంపనుఁడుకోపించి
నారిసారించి యున్నతసత్త్వుఁడనియె♦నారధితోడ నుత్సాహంబుమిగుల
ధ్రాక్షులగొండల మర్కటసేన♦వీరతతోరాక్షస వితతిమెప్పించె
నాదిక్కునకుగా రయంబునఁదోలు♦ మాదర్పమునసీవు మనరథంబనుడు
వాఁడుమబరపిన వాఁడునగ్గలిక♦వాఁడిమిఁదాఁకి యవ్వనచిరసేన
బెడిదంపుశరముఁ బెల్లేయుటయునుఁ♦జెడివలీముఖులు నిశ్చేష్టితులయ్యు

హనుమంతుఁడడరిన నతనితోఁగూడి♦దనుజసైన్యంబులఁ దాకిరిబెట్టు
అప్పుడు మేరునగాకృతినున్న ♦ యప్పవనజుమీఁద నయ్యక్షుఁడు
వీరరసస్ఫూర్తి వెల్లువదొట్టి ♦ ఘోరంపుటార్పు నిర్ఘోషమై చెలఁగ
గడుబెట్టుగాఁ య కాలమేఘుంబు♦వడువునరుశర వర్షంబుగురియ
నవిగణింపక యట్టహాసంబు చేసి♦పవననందనుఁడంతఁ బ్రళయకాలాగ్ని
రుద్రునిక్రేవడి రూక్షకటాక్ష♦రౌద్రరసంబు ఘోరంబుగానిగుడ
విగతభయుఁడునై ప్రేళ్ళతోఁగూడ ♦ నగలించిపెఱికి మహాశైలమెత్తి
వైచినముచిపయి నజవ్రజంబు♦వైచినచందాన వారణసేన
దానవుండర్ధ చంద్రప్రదరమున♦దానిమగ్గాడె నుద్ధతశక్తిమెఱసి
మానితంబగుసత్త్వ మహిమదీపింప♦గానగ్నికణములు గన్నులదొరగ
జనివేగవేఱొకశైలంబుఁబెఱికి♦కొనివచ్చియఱిముఱిఁ గ్రూరుడై యార్చి
కడుబెట్టిదముగ రాక్షసుమీఁదవై వ♦వడిగొనితుమురుగా వాడదిద్రుంచె
దానికిమారుతి తనయుఁడుగినిసి♦వేనగంబునుబోలు వృక్షంబుఁబెఱికి
యడుగులబెట్టున నవనికంపింప♦మిడుగురుగములు గ్రమ్మెడుకన్నులొప్ప
మసలకతక్కి న క్రమాకులువిఱుగ♦విసరియాడుచుదైత్య వితతిపైఁగవిసి
రథికుఁ జంపి సారథులగీటడఁచి ♦ రథరథ్యములను ధరాస్థలిఁజదిపి
కొమ్ములునెమ్ములు కుంభస్థలములు♦నమ్మిదిజోదులు నంకుశంబులును
మురియంగఘంటలు మొరయఁగబెట్టు♦చరణములల్వసబట్టి సామజవ్రతతి
దడఁబడగాఁ ద్రిప్పి తరమికొన్నింటిఁ ♦ బొడిపొడిగాఁజేసి పుడమిపైఁ గెడపి
తుమురుగా రౌతులతోనుగట్టములు ♦

సమయించికాల్వురఁ జదియంగమోఁది
యంతకాకృతిఁబేర్చుహనుమంతుమీఁద♦నంతరంగమునగోపావిష్టుడగుచు
వాటంబుగాదైత్యవరుఁడుచ్చిపాఱ♦నాటించెనొకపదునాల్గుబాణములు
కరమునగలయశ్వకర్ణవృక్షమున♦మురియలుగావించిమునుమిడియార్చె
నప్పుడునెత్తురు లడరనశోక♦మొప్పఁబూచినక్రియ నొప్పియావేళ
హనుమంతుఁడొకవృక్షమవలీలబెఱికి♦తనరనకంపనుతలఁ వేయుటయును
లోకంబులుగలంగ లోగుచుబర్వ ♦ తాకృతిబెట్టుగా నవనిపైఁగూలి
పొరిబొరిజెదలెడి పునుకలతోడ♦నరభోజనుఁడు ప్రాణంబులువిడిచె
వాఁడుగూలినయ త వానరోత్తములు♦వాఁడిమినార్చిరి వసుధగంపింప
దనుజులుగనుకని తలలోలివీడఁ ♦ జనిలంకఁ జొచ్చిరి సరభసంబునను [చ్చి
అగచరేశ్వరులునుహనుమంతుకడిమి ♦ బొగడిరితమమనంబులఁ మెచ్చిమె
ఘరఁలచేతనిన కంపనుఁడుగూలుటయు♦బరితాపమునవిని ప జ్ఝ్కకంధరుడు

—:* మహోదాయుడు యుద్ధమునకు వచ్చుట *:—

మునుపులకపులను మడియించివేగ ♦ చనుదెమ్మునీబల శౌర్యమింపార
వనిమహోదాయుని నప్పుడిపనిచె ♦ బనిచినవాడును బనిబూనియపుడు
రమణీయతర మయూరధ్వజంబొప్ప ♦ నమితమణిప్రభ లతిలంబునిండ
బనినానిశస్త్రాస్త్ర పఙ్క్తులమెఱయ ♦ ఘనపిశాచానన గార్ధభప్రతతి
బూనినయరదంబు బొలుపారనెక్కి ♦ నానాస్త్రశస్త్ర సన్నద్ధసైన్యములు
వడువంగనిస్సానాదంబులెసగ ♦ నడియాలమైనతూర్యంబులుమ్రోయ
దనరినదక్షిణ ద్వారంబుసందు ♦ వినుతవిక్రమశాలి వెడలెవేగమున
నప్పుడుగురిసె బైనస్థులవాన ♦ మొప్పుచిడుగులు సోనలై పడియె
గొడుగులుపడగలుగూలెమూలుటయు ♦ నడరిమహోదాయుడివియెల్ల గనక
కడిమివానరసేన గదిసిదాకుటయు ♦ బడిమిచలింప నప్పుడవలీముఖులు
తరుశైలవితతులు తఱుచుగామోద ♦ గురియుచుదాకిరి క్రూరదానవుల
నప్పుడుదానవు లాసేనమోద ♦ నుప్పొంగుధీరంబు లొలుకుచునుండి
దడబడగా నరదంబులువరపి ♦ కడువేగమున గరిభులడిపొల్పి
తురగచయంబులదోలియుగ్రతను ♦ దరముగామించిపదాతిగోచియును
గరవాలములద్రుంచి గదలనొప్పించి ♦ సుాయలనాటించి శూలాలజించి
పరిఘులవిదళించి ప్రాసాలనొంచి ♦ శరపరంపరలేని చక్రముల్వైచి
పట్టసంబులద్రుంచి పరశులనొంచి ♦ కిట్టిపద్దరముల గినిసిదట్టించి
మిగిలినకపులును మేటిరక్కసుల ♦ నగపాదపముల డానలముంచిరంత
నారభసంబున నవనీపరాగ ♦ మారవిమండలం బంతయుగప్పె
నారజఃపటలంబుసందిరువాగు ♦ బోరుబోనొండొరుం బొడగానరాక
తరువులుకొండలు దరుచుమ్రోయుచును ♦

దెరలగమోద నేతెంచుచక్కటికి

నురవడినేయుదు రుగ్రదానవులు ♦ శరపరంపరలాకసంబునగప్ప
బరగుచక్రంబులు పట్టసంబులును ♦ శరములుతోమరచయమున్ప్రాసములు
పడిమ్రోయుచునుమోద వచ్చుచక్కటికి ♦

వినుతురుతరుశైల వితతులు గపులు

అంతఁబోవక చెవులందునుధూళి ♦ యెంతయునిండిన నిరువాగువారు
మ్రోయుచక్కటికినిమ్ములవిక్రమంబు ♦ సేయుసేర్పులుదక్కి చేష్టలుమఱచి
కపులువీరనక రాక్షసులువీరనక ♦ చపలత్వమునఁబెల్లు చంపుదురెలమి
నటుపోరఁదనువులనడరురక్తములు ♦ పటునదులై రజఃపటలంబునణఁప
దిమిరంబుఁబాసియుదీప్తశౌర్యముల ♦ నమరులువెఱగందనిసేయునపుడు

కాసఁదైత్యులకుఁగాక విజేగియాకపులు♦కసిమిసిదైత
కనుకనిపాఱుటయును గనియంగదుఁడువల్కెఁ గపివీరులారా♦కనికనియిటుపాఱఁగా నేల నేను
గలుగంగనివారిఁ బ్రమ్మలఁననికిఁ♦దలకొనఁజేసి యుత్సాహంబుతోడ

—:* రాక్షసులతో వానరుల ఘోరయుద్ధము సేయుట *:—

నొకమహా పర్వతంబునువడినెత్తి ♦ యకలంకుఁడై రాక్షసావలిమీఁద
నడువనాతనితోడ నలినార్చియార్చి♦నడచిరి వానరనాయకులేచి
యంగదుండునుబేర్చి యసురులఁగట్టి♦యఁగంబులవియఁగ నాసేనఁజెల్ల
పెడచేతఁబడఁదాచి పిడికిళ్ళఁబొడిచి♦యడచిముంజేతులు నంగములోచి
మోచేతఁబగులంగ మొగములబొడిచి♦పూచినశస్త్రాస్త్రములఁ బాడిసేయ
గఱుకురాక్షసులు నంగదునకుఁగాక ♦ విజేగిహాహాకార వివశులైతూలి
నలుగడఁబాఱ నున్నతశక్తిచారి ♦ వలువదోహోయని వారణసేసి
ఖ్యాతిమించిన మహాకాయునిమంత్రి♦లాతతగతి రుధిరాశనుండనఁగ
వ్రాలెడివాఁడును వజ్రనాభుండు♦కాలదంష్ట్రిడును గాలకల్పుఁడును
మటిపపాశుఁడు శతమాయుండు ధూమ్రుఁ ♦

డరిమురి దుర్ధరుం డనువాఁడు గడఁగి
యట్టహాసములతో నగచరసేనఁ ♦ గిట్టినొప్పింప వీక్షించిపృథుండు
పవనసుండు మేఘ పుష్పకుడుగవాక్షుఁడు♦బుషభుడుగజుడుక్రోధనుండు
శతబలితారుండు సబలులై వారి♦నతులితగతిఁదాఁకి యనిసేయునపుడు
రుధిరాశనుండంత రోషంబులోడ♦నధికబాణములు ♦ వాక్షుపైసేయ
వేగఁబెపర్వత వృక్షంబులెత్తి♦యాగవాక్షుఁడు రుధిరాశుపైవైచె
వైచిననడుమనె వానినన్నింటి♦నేచిచూర్ణములుగా నేసిగవాక్షుఁ
బడసెనేమార్చఁ బడినగవాక్షుఁ♦బొడిగనితారుఁ డప్పుడుకలఁచి
ఘనమైన సాలవృక్షంబెత్తివేసె♦ననుఁబొందరుధిరాక్షు నరదంబుమీఁద
నారుధిరాశనుండమ్మహీశ్వరుహము♦బోరననడుమనె పొడిపొడిచేసి
పదిబాణములదారు బడనేసిమించి♦కదిసిచలంబునఁ గపిసేనగిట్టి
కడునుగ్రుఁడైలయ కాలంబునాడు♦మిడుకలోకములెల్లఁమ్రింగునంతకును
ఆకృతిఁగైకొని యాసేనలోన♦భీకరవృత్తితోఁ బేర్చుచునుండె
నప్పుడొకింత గవాక్షతారులును♦దెప్పరికనువిచ్చి తెలియంగఁజూచి
యంతలోగదవ్రేసె నడరిగవాక్షుఁ♦డంతకాకృతి రుధిరాశుమస్తకము
వ్రేసినననసురయు విక్రుతాంగుఁడగుచుఁ ♦

బాసిప్రాణములకుఁ బడియెఁదత్తనువు
అనివజ్రనాభుఁ డుదగ్రుఁడైపృథునిఁ♦గనుఁగొనిపెల్లేసె ఘనసాయకముల

బృథివీరథరమువై చెపృథుడప్పుడలిగిప్రథితంబుగానేసెబదివ్రయ్యలుగను
పృథుఁడునురోషసంస్ఫీతుఁడై వాని ♦ రథముపై కొంతయు రయమునన్నరికి
విల్లుఖండములు గావించిగుఱ్ఱములఁడొల్లించిరథము బెట్టుగనుగ్గునేసి
యనయంబుఁగోపించి యవ్వ్రజనాభు♦ఘనశక్తివలకేలఁ గడకాలువట్టి
వెనఁద్రిప్పి నేలతోఁ ద్రేసిరోషమున ♦ నసురుఁడెడఁబాపియాపృథుండార్చె
బరువడిఋషభుని పైఁగాలదంష్ట్రిఁ♦దురవడిగొల్చె మహోద్దండదంతి
నటుమీఁదిచనుదెంచు నగ్గజంబునకు♦నటునిటుఁదొలఁగక యాఋషభుండు
వేగంబుమెఁబదద్వితీయమొక్కటిక ♦ లాగించికుఁభస్థలములఁదన్నుటయు
మదకరిష్ణుంకృతి మానకనిగుడ♦నదియొక్కవింటి పట్టరిగెవెనక్కునుకి
టీయున ఋషభుండు మానకమీఁద♦దరిమియయ్యేనుఁగు దంతంబుబెఱికి
బాగొప్పవేసి యప్పటుకరిఁజంపి♦లాగునవేగంబు లావునుమెఱసి
కాలదంష్ట్రినిగిట్టి కాలాగ్నిబట్టి ♦ కేళిమైధర్రవేసి గీటడఁగించె
నసురసైన్యములు హాహారవంబంద ♦ వసమునఁగపిసేన యార్చెనందంద
కాలకల్పుఁడునగ్ని కల్పబాణముల♦పాలుగావించె నప్పనసునిఁగట్టి
వనసుఁడయ్యరదంబు పైకిలంఘించి♦మనుబెట్టుగాఁగుఱ్ఱ ములఁజదియించి
సారథిఁబడదన్ని సత్త్వమేపార ♦ నారఁటంబెల్ల నుగ్గురాలఁగొట్టి
పిటికిటగళసంధి బెట్టుగాఁగిట్ట♦ పొడిచెనకాలకల్పుఁడు దన్నికొనఁగఁ [చు
బొడిచినవాఁడు నప్పుడుపడ్డుడల్లి♦దొడదొడనోట నెత్తురుగ్రక్కుకొను
మిడుకుచుగ్రుడ్డులుమిడుకప్రాణములు♦విడిచెరాక్షసులెల్లవిస్మయంబంద
బలియుడైకపులవ పాశుఁడుగిట్టి ♦ చలమునేసి జర్జితులఁజేయ
వానిపైఁబాషాణ వర్షంబుగురిసె ♦ జానుగాఁగజుఁడాకసంబెల్లనిండ
నావపాశుఁడువాని నన్నిఁటినమమఁ♦గావించెదునియలు గానంపగములఁ
గావించిమఱియును గజునురుమాడఁ ♦ బావకాథములేదు బాణంబులేసి
నేసివెండియుగిట్టి యిరువదేనింట ♦ నేసిసూతింటమే శేసెఁదూరంగఁ
గజుఁడునైదమ్మలఁ గడునొచ్చివాని ♦ విజరథంబంతయు నెళనెళవిఱుగ
గరుకునివిథమునఁ గడువేగదాఁకి ♦ కరిగోపురాగ్రమగ్రతద్రోయుకరణి
నావపాశునితల యట్టకఁబాపి♦పోవైచెనప్పుడు భూమిపైఁబడఁగ [రులఁ
రోషించియపుడధూమ్రుండుదుర్ధరుడు ♦ భీషణాస్త్రముల నొప్పించివాన
దతిమినఁగినుకఁగ్రోధనమేఘపుష్ప ♦ లఱుకరథంబుల కతికియుగ్రతను
గరతలంబున ముస్తకంబులుచరచి ♦ దురమునగెడపి రద్భుతశక్తిమెఱసి
యటువారుహతులైనయసురుల డఱుము ♦ బటురయంబునఁజెడిపాఱిభీతి

నసురులుపాఱుట యప్పుడుచూచి ♦ మసలకవడి శతమాయుండుపేర్చి
కవిసినఁజే పరిభ్రుంబమరించి ♦ కవిసియాతనిమీఁద గజుఁడెదిరింపఁ
జలమొప్పబుషభుండుశతబలిపనసుఁ ♦ డలుకగవాఱునలాంగదుల్ గూడి
కడఁగివృక్షంబులు ఘనశైలములును ♦ మడవకయాశత మాయునివైన
శరతోమర ప్రాస చక్రగదాది ♦ వరశస్త్రచయముల వర్షంబుగురిసి
వడిశతమాయుండు వనచరేశ్వరులఁ ♦ బెడిపంబుఁగానొంచి పేర్చిపెల్లార్చి
వానిచేనటునొచ్చి వానరాధిపులు ♦ మానకరోష సమగ్రులైకదిసి
యడరిగవాఱుండుహాయములజంపఁ ♦ గడిమిఖండించెనంగదుఁడుపశాఖు
పతియలుగాఁ ద్రొక్కఁ బనసుండు రథము ♦

నురుముగా బుషభుండు నొఁచె సారథిని
నలనొప్పనలుఁడు శస్త్రాస్త్రములు విఱిచెఁ ♦ జలమునఁబిడికిటశతబలిఁబొడిచె
బిడికిటిపోటునఁబిమ్మటఁగొనక ♦ డు ఘుక్ష్వంబునగరుడుండవోలెఁ [య
నిబిడవిక్రమువైన నిర్జరేంద్రాది ♦ విబుధులదోలనా విష్ణుడెందరిగె
నిను మేలుకొల్పుట నీతినీచేత♦వినగోరియేనీకు వెఱపేలపెట్టె
బ్రాణభయంబున బలుమాటలేల♦ప్రాణంబుతీపైన బ్రబుకునెమ్మదిని
భునమైనమాయువుగరమర్థిగంటి♦మునుమిడిగలిచితిమూడులోకముల
ననుభవించితిబెక్కులగురాజ్యసుఖము♦లనుపమంబగు తేజమంతంతకెసగ
నతిహీనవిక్రముడై నరాముసకు♦నితరులగతినింక నేమొక్కడాల
బోరికిడనుమన్నబోనోపకీవు♦వారకయూడెను వక్రోక్తులిట్లు
నిద్రవోవగబొమ్మ నెమ్మదినీవు♦నిద్రవోయెదివాని నిర్జింపరరులు
రామలక్ష్మణులను రవితనూభవుని♦భీమవిక్రములైన బిరుదువానరులు
నేనెచంపెదబేర్చియెల్లదేవతల♦నేనెచంపెదవిష్ణు నేనెచంపెదను
నోలినవిష్ణుని యొద్దిశూలమును♦నాలంబులోపల నధికదర్పమున
నెద్దెసగదిసిన నేనెచంపెదను♦బెద్దకాలమునీవు పిలిచికైవమనుము
అనిపల్కి వెండియు నద్దశాననుడు♦గనుగొనియాకుంభ కర్ణుతోననియె
జెలువారగానిటు సీతయైలక్ష్మి♦యి కుజనించుట యేనెఱుంగుదును [న
అరయంగరఘురాముడావిష్ణుడగుట♦బరికించియెఱుగుదు భావంబులో
వలనొప్పదేవతల్ వానరులగుచు♦విలమీదజన్మించు టేనెఱుంగుదును
రాముచేమరణంబు రణములోనాకు♦నీమెయిసిద్ధించు టేనెఱుంగుదును
నెలమిగామంబున నేసీతదేను♦బలిమిగ్రోధంబునబట్టియేదేను
రణములోపల రఘురాముచేనీల్గి♦ప్రణుతింపవిష్ణునిపరమపదంబు
దక్కకపొందంగ దలచియేసీత♦నిక్కంబుదెచ్చితి నింకేలదాప
ననిపెక్కుభంగుల నాడురావణునిగ♦నగుగొని యాకుంభకర్ణుడిట్లనియె

నేనీకుఁగలుగంగ నేలతూలెదవు♦దానవనాథ మోదంబుననుండు [ములు
పగయడఁచెదనని పలికియాస్థాన ♦ మొగిసంగ్రయునుజూచి యుచితవాక్య
నేఁడిందులోలేఁడు నిర్మలాచారుఁ ♦ డేడివిభీషణుం డింద్రారియనుఁడు
మనమిందరామలత్మ్రాఁ లెత్తివచ్చిన♦ రనువార్తవినిసభ నందఱుఁగూడి
యాలోచననుసేయ నంతలోనీవు ♦ వాలినినిద్రలో వడినేగుటయును
నిష్ఠతో రఘురామునికిఁగాగఁబెద్ద ♦ నిష్ఠూరమతుఁడు నానెరినాటనాఁడె
నాడినఁదన్నితి నావిభీషణునిఁ ♦ గూడదునాకని కోపంబుపేర్మిఁ
దన్నియంతటఁబోక తాలిమిదక్కి♦ యున్నఁజంపుదునని యోరటలేకంటి
ననవుడుననుఁబాసియారాముకడకుఁ జనియిప్పుడావిభీషణుఁడున్నవాఁడు
అనిచెప్పటయుఁగార్యమదితువముట్టి♦ననికిఁజోవుటయుక్తమనివిచారించి
యింకఁబోరాదని యిద్రారియెదుట♦నఁకకాఁడునుబోలెనతఁడిచ్చెబాస
కిట్టిభంజించెదఁ గీనాఁకునైనఁ ♦ బట్టినుర్దించెదఁ బద్మజునయిన
జిఱజిఱుద్రిప్పివ శేషునినయిన ♦ వెఱగందఁజేసెద విహగేంద్రునయిన
బలువిడిమ్రింగెదఁ బ్రళయాగ్నినైనఁ ♦ జలముఁగ్రోలెద జలనిధినైన
నేపారఁదోలెద విష్ణునినైన ♦ రూపఱఁజేసెద రుద్రునినైనఁ
గడఁగిఖండించెదఁ గాలునినైన ♦ మెడనుల్చివై చెద మృత్యువునైనఁ
వడిచెడఁజేసెద వరుణునినైనఁ ♦ గడుపుచించెద నలకాపతినైనఁ
బిడికిలించెద రవిబింబంబునైనఁ♦ బడఁద్రోచివచ్చెద బ్రహ్మాండమయినఁ
గోతులఁబట్టి మ్రింగుదుననుచెల్ల ♦ లేఁతనాసమర కేళీసముద్దతికి
నామక్కటులనెల్ల నద్రుకనిచి ♦ యామనుజులఁద్రుంతు ననురాధినాథ
నీమనంబలరంగ నెమ్మదినుండు ♦ రాముఁడునాచేత రణములోఁబడిన
సీతయనాథయై చిక్కనంతటను ♦ నీతలంచినకోర్కి నీకుసిద్ధించు
ననినమహోదరుం డావాక్యములకు♦ ఘనభుజుండగు కుంభకర్ణుతోననియె
సత్కులంబునసీవు జనియించినాఁడ♦వుత్కటంబగుకార్య ముచితమేసీకుఁ
దగనయానయములు దలపోయకిట్లు♦పగతుఁజంపెదనని పలుకునేఘనుఁడు
కోపంబుదీపింప ఘోరసింహాంపు♦ శ్వాసుననున్నవా డెసఁగుతేజమునఁ
గేవలమానవాకృతి గాఁడురాము♦డావిష్ణుడీయవతా మై వచ్చినాఁడు
ఆవాలినొకకోల నడఁచినశౌర్యుఁ ♦ డావీరవరుగెల్వ నలవియేసీకుఁ
బ్రకటనిక్రముఁడైనపగవానిమీఁద♦ నొకడపోవుటనాకునొడఁబాటుగాదు
బలముతోఁజని మహాబలుఁడైనరాము♦గెలువుమీవనిదశగ్రీవుతోననియె
నేముగల్గఁగనీకు నేలచింతింప ♦ నీమనోరథసిద్ధి నెఱపంగలేమె
భా..కికొఱకు విచార మేమిటికి ♦ నేనుసంపాతియు నీద్విజిహ్వుండు

గంభీరవిక్రమ కలితభాహుండు♦కుంభకర్ణునిఁ గూడికొనిపోయిరాము
నెలమిగెల్చితి మేని నేయుపాయమున ♦ నలనొప్పసిద్ధించువై దేహినీకు
నటుకాక రామ నామాంకితబాణ ♦ చటులోగ్రపాతంబు సైరింపలేక
వడిభీన్నతనులమై వచ్చితిమేని ♦ లడరంగనేమీయడుగులకెరఁగి
ప్రణుతోగ్రవానర బలముతోగూడ ♦రణభూలులోపల రామలక్ష్మణుల
వధియించిభక్షించి వచ్చితిమనుచు♦ నధిపచెప్పినమమ్మునధికమోదమున
నాలింగనముచేసి యర్థిమన్నించి ♦ పోలంగనీవార్తపురములోనెల్ల
నీవుసాటించిన నిజముగాసీత ♦ భావించియటమీఁదఁ బతియాసవిడిచి
మతిఁబూనినీమాట మఱిచేయుననిన♦వడనిఁగోపించి యయ్యమరారిఁజూచి
యీబొంకులగుమాట లెల్ల నేమిటికి♦నాబాహుబల మీచిననుఁజూతుగాక
నిశ్చయంబుగరాము నిర్జింతుబోర♦నిశ్చింతమననుండు నీఁటమీద
ననికుంభకర్ణుఁడు దగ్గుఁడైవలుక♦వినిరావణుఁడు గడువేడ్కదీపింప
దనకుంబునర్జన్మ తాసిద్ధిగలిగె♦ ననిచాలమోదించి యనుజన్మజూచి
చనియాజిరామలక్ష్మణుల నిర్జింతు♦వననమ్మినాఁడ నీయతులసత్వంబు
శౌర్యంబునందు నీసరియైనవీర♦వర్యులులేరు త్రుళవంబివ్విధంబు [బుసేయు
మునుకొనిశూలంబు మొనలుగాగలుగు ♦ ఘనతరాయుధముల గయ్యం
మనిప్రీతిరెట్టింప నతనికిచ్చె♦ ననుపమరక్నమ యాభరణములు
నారావణునితమ్ముఁడాభూషణములు వారకదాల్చిప్రజ్వలితాంగుడగుచు
దనరారుపసిడికత్తళ మొప్పదొడగి♦వినుతసంధ్యాబుదావృతగిరివోలె
బహురత్నమేఖలాబద్ధుఁడైయొప్పె ♦ నహిరాజబద్ధమంథాద్రిచందమున
నొప్పిరణోత్సాహ ముప్పొంగిపొంగి ♦

యప్పుడుచనుదెంచి యసురపుంగవుడు
త్రిజగద్భయంకర దీప్తమైపర్వ ♦ విజయసూచకభేరి ప్రేయంగబనిచె

—:* కుంభకర్ణుడు యుద్ధమునకు వెడలుట *:—

శూలిశూలముకంటెసొంపారిమొనల♦ వ్రాలినమంటలుజ్వలములైనిగుడ
నిప్పులుచెదర మానితమైనపూజ♦నొప్పిరత్నప్రభ నుజ్జ్వలంబగుచు
బ్రతిపీఁకశోణిత భంజితంబైన♦యతులశూలముఁబట్టి యన్నకుమొక్కి
యతనిదీవనలతో నాసభాంతరము ♦ వితతసముద్యోగ వేగుఁడైవెడలె
నీకష్టతనువులో నేమేలనిలుతు ♦ మోకుంభకర్ణ రణోర్వరదీని
వైతువురమ్మని వానిప్రాణంబు ♦ లాతతగతినీడ్వ నరుగుచందమున
నంతరాక్షకోటి యాకుంభకర్ణు♦నంతంతగూడి కయ్యంబునకరిగె
దురగంబులెక్కి సింధురములనెక్కి ♦ యరదంబులెక్కి సింహంబులనెక్కి

కాటుకకొండలగతిఁ దనరారి ♦ మేటిదంష్ట్రాంబుల మెఱుఁగులుచెదరఁ
గ్రౌర్యము తయ్యఁగూర్చికరులిడ్డకదనిఁ♦శౌర్యబురూపులైచరియించుభంగి
గయ్యంబుసేయఁజేకార్య బుగాఁగ♦నయ్యయి తెఱఁగుల నాటోపమొప్పఁ
బరిఘపట్టసగదా ప్రాపకోదండ♦కరవాలకుంత ముద్గరడింబివాల
పరశుచక్రాయుధ పటుసాధనములు♦పరఁగఁబదాతి యుద్భటవృత్తినడిచె
నీచందమునఁగూడి యెల్లసైన్యములు♦వేచనుదేర గర్వితచిత్తుఁబగుచుఁ
బురకామినీసతి పుష్పవర్ష ములు ♦గురియరణోద్యోగి కుంభకర్ణుండు
చంద్రమండలనిభచ్ఛత్రంబులొప్పఁ♦జంద్రబింబాస్యలు చామరలిడఁగ
దురగ హేమలును సింధురబృంహితములఁ♦వరరథనేమినిస్వనపరంపరలు
పటుతరనిస్సాణ భాంకారములును♦పటుభేరీశంఖపణవరావములు
ఘటాస్ఫోటంగ ధక్కారవంబులును ♦

మింటదిక్కులనిండి మిగులమోయగను

వెడలినయపు పృథ్వీధ్వ నమగలె ♦ జడధులుగలఁగె దిశావలివగిలె
గగనంబువడకె దిగ్గజములుమ్రగ్గెఁజగములుబెగడొందె శైలంబులురిలె
దార్ఢ్యమునదుష్ట దానవసీవు♦పర్జన్యనేచిన ఫలమిఁకఁగుడువు
మనిరాఘవునకుఁ దోడ్తెవచ్చిపేర్చి ♦ రనరారవాని నదల్చినమాడ్కిఁ
గలయంగనప్పుడు కాలమేఘములును♦పలుమఱుబిడుగులుపరగించిమ్రోసె
దోరంబుగానార్చి త్రుళ్ళెడువీఁడు♦ఘోరాహవక్షోణిఁ గుపితుఁడైనట్టి
తారాధిపతిచేతఁ దారూపఱుటకు ♦ నీరాజవరునిచే నిటఁగూలఁటకును
దారుసాక్షులమని తగఁజెప్పకరణి ♦ దారలుమండుచు ధరణిపై బడియె
ఘోరాజిలో నతిక్రూరుఁడైయసుర ♦ దారుణాకారత దర్పమొప్పంగ
తనుమున్ననొంచిన దానికిననిలుఁ ♦ దనయంబురాముని యానతివీనిఁ
బడవైతునని పేర్చి ప్రబలినమాడ్కి ♦ వడిగొనిప్రతికూల వాయువుల్ వీచ
రాముఁడుచ పనీ రాక్షసాధముఁడు ♦ నామాత్రబడువేళ నాకెంతబలువు
పుట్టునోయనిభీతిఁబుట్టికఁపించుఁ♦నట్టిచందంబున నవనిగంపించెఁ
బక్షపాతులమని పరికింపవలదు ♦ రాక్షసాధమనీవు రాఘవేశ్వరుని
శిక్షణచేఁజావఁ గలవనుకరణి♦శిక్షణులుసుడివడఁగా బాఱజొచ్చి
నివియెల్లగొనకసాహసమురెట్టింప♦సవరణయుడుగకుత్సాహంబుమిగుల
జూపులచేతనే చూర్ణంబొనర్చు ♦ గోపించివానర కులమెల్లననుచు
మేటియైవచ్చుచో మీఁతికన్గొనియెఁ♦గోటిసువ్వలి కపికోటులెల్ల
గపులును నాకుంభకర్ణునిజూచి♦విపరీతమారుత విధులమేఘముల
కరణిఁబాఱఁగకుంభకర్ణుండులక్ష♦యురవడివెడలమిన్నొరలంగనార్చి

నాయార్భవిని వానరావలియెల్ల ♦ బాయనిమూర్ఖులఁ బాల్పడిరంత
శరధిగలంగె భూస్థలిగంప మిఁదె♦సురలకుగడుభీతి నొచ్చెజిత్తముల
నంతవానరవీరు లంతలోఁదెలిసి♦యంకాకృతిగల యూథంధకర్ణుఁ

—:* వానరవీరులు కుంధకర్ణునితో యుద్ధముసేయుట *:—

గిట్టిపాదములు గిరులుశృంగములు♦పట్టిబెట్టుగ నెదుర్పడి ప్రవేసియార్చి
పొరిబొరిబోరుచోఁ బోసీకకదిసి ♦ తరుచరసేనపై దానవసేన
యురువడిగలన నిట్లుధయసైన్యములు♦బరవసంబున దలపడియెనావేళఁ
బ్రళయకాలమునాటి పటుసాగరములు ♦

దలలొనియొండొంటి దారొక్కనకరణి
నొడలునునెమ్మోలు నూరులుబరులు♦పొడిపొడిగాఁజేసి పోసీకమతీయుఁ
దవిలిపేర్చులుమెడల్ దఁలుఘాలములు ♦

నవియుగఁబెట్టు రథ్యముల ద్రొక్కించి
కడలగలించిన కత్తులచేతఁ ♦ గడికండలుగఁజేసి గట్టల్కతోడ
నంతఁబోవకభూనభోంతరాళంబు♦నంతయుఁగడువాఁడి యమ్ములఁగప్పి
పడిఁబేర్చిరథముల వారలిబ్బగిఁ♦గడివిఁజంపిరి మహోగ్రముగ వానరుల
వానరులుతురథా వళులనుఁగిట్టి ♦ పూనిచివెనుకకు బోవదన్నియును
గడునొగలమి దిగ్గనేలతోడ♦నడచియుజతీచి యల్ల తవ్వెచియును
భయదంబుగాజొచ్చి పదియుగళముల ♦

రయమునజదియ సారథుల ద్రొక్కియును
పెళపెళనరమ్ములు పెనచిరాదిగిది♦తలలురువడిద్రుంచి ధాత్రివ్వెచియును
రథికులైపేర్చిన రాక్షసాధిపులఁ ♦ బృథుగతిఁజంపిరి పెక్కుచందమున
వదికనిరాక్షసు ఁధికరోషమున ♦ వదలకవానరావలిఁజుట్టుముట్టి
మదముపెంపుఁబఁబు మఱుకరిఘటల ♦ పదములసన్నలఁబై గదియించి
కడకాళ్లులొడిసి యుత్కర్షులైపట్టి♦యెడపకనేలపై నెత్తివేసియును
మెదడునుబునుకలు మేదినిఁగలయ♦బడములఁద్రొక్కిఁచి భయదంబుగాగ
నోలిజూర్ణంబులై యుర్వినొండొండ♦రాలనుగ్రప్రదరంబులేసియును
కరులపైనున్న రాక్షసులేపుమీఱి♦యురవడిఁజంపి రత్యుగ్రతఁగపుల
గపులుక్రబుగాఁ గవిసియెంతయును♦గుపితులైగజములకొమ్మలబట్టి
గుదిచిహరణంచియుగుంధస్థలమ లఁ♦బదముఁబరియలువారదన్నియును
బలల బురక్తంబుబహుళాస్థిచయముగలయగాళ్ళనుబట్టికడక వేసియును
నాయేనుగుఁమీద నలవుజలఁబు♦వేయుభంగులఁజూపి వేగదానవుల
బట్టినవిండ్లను బాహువుల్తలలు♦నట్టఁమరువులు నవనిగూల్చియును

ననమునగపులుగ జారూఢులైన ♦ యసురులఁజంపి రత్యంతరౌద్రమున
గూడిదట్టముచేసికొని దైత్యవరులు♦వాడిమాకలను గ్రొవ్వాడరంగగదిసి
పలుదెఱంగులభాణపంక్తులేసియును♦నలుగులసెలకట్టియలనువేసియును
సునిశితఖడ్గ విస్ఫురణశోభిల్ల ♦ మొనసొచ్చి నవఖండములుగవేసియును
ఉక్కలులైన రాహుతులేపుమీఱి♦తక్కకచంపిరి తరుచరాధిపుల
గిరుచరవరులును గిట్టయశ్వములఁ ♦ గరములదోఁకలు గాళ్ళనుబట్టి
దెసలకువైచియు దివికివైచియును♦వసుమతివైచియు వ్రచ్చివైచియును
బదఘట్టనంబులబగులదాచియును ♦ వదలకయూమీదివారివ్రచ్చియును
రాహుతులైన యారాక్షసాధిపుల♦సాహసంబుసేల జమిరిరికడిమి
నప్పుడురాక్షసు లధికదర్పమున ♦ నిప్పులుకన్నుల నివ్వటిల్లంగ
నమ్ములవేసియుసడరికుంతము ల♦గ్రుమ్మియుసుఱియల గ్రుచ్చిత్రోచియును
శితఖడ్గమితివ్రేసియుముద్గరముల♦నితతచూర్ణ ములుగావించిమఱియు
గలయాయుధముల నగ్రతలుసూపియును
శిలలభావపముులఁ జెదరఁద్రోచియును
కడిమిసొంపుఁనిట్లు కాల్వురబట్టి ♦ బెడిదఁబుగాగ జపిరితరుచరులఁ
దరుచరపతులు పదాతిపైఁగదిసి♦పొరిబొరి నాయుధంబులు వితీచియును
నెట్టనఁబవకర నికరంబులలమి♦చట్టలువాపియుఁ జమరివైచియును
ఇరుచేతులందునునిరువురఁబట్టి ♦ యురవడిఁదాటించి యురులవైచియును
అట్టలుశిరములు నమరంగఁబట్టి ♦ దిట్టతనంబునఁ ద్రెంచివైచియును
నుడుగకచంపి రత్యుగ్రవేగమున ♦ గడియిదీపింపఁ బెక్కండ్రరాక్షసుల
నివ్విధంబులబేర్చి యిరువాగుఁబోల ♦ నవ్వనచరులందు నసురులయందు
నిండినసెత్తురు నీళ్ళభంగియును♦గండలునిండు చెంగల్వలమాడ్కి
మానితాస్యములు తామరలచందమున♦నానేలమెఱుకముదావళిపగిది
తోరంపుబేహులు దూపులతెఱగు♦పేరినమెదడును ఫేరంబురీతి
మెండువెండ్రుకలు తుమ్మెదలపోలికయు♦దండిశస్త్రంబులు దరగలవడువు
చామరావళులు హంసంబులయొప్పు♦భూమిపరాగంబుపుప్పొడిక్రమము
గైకొనియపుడు సంగరమహీస్థలము♦భీకరంబయ్యెను బెద్దయునొప్పె
నిమిషారులపాలి యామృత్యుదేవి♦గొనకొనివర్తించు కొలనిచందమున
గానఁగదాయింకఁ గాకుత్స్థరాముఁడూ నెకుజయలక్ష్మి కుడికిపట్టయ్యె
సురఖేచరులుమెచ్చి సొంపారిరపుడు♦ దురముననిరువాగుఁదొడరిపోడ
గపికోటినొచ్చిన గడగియందంద ♦ కపినాయకులుచూచి కపటరాక్షసుల
గెరలిక్రోధంబున గిరిమహీజములఁ♦దరమిడినొప్పి పదానవుల్ బెదరి

కడువేగమున గుంభకర్ణునివెనుక ♦ నడఁగిపాఱిరి శరణనుపల్కి లెసఁగ
నాకుంభకర్ణుండు నద్దైత్యవరులఁ ♦ జేకొనిదిక్కు లుచెదరార్చుచును
నోడకోడకుఁడని యూరడింపుచును ♦ గూడిపై పై వచ్చు కోతుల నెల్లఁ
జూపుల చేతనే చూర్ణింతుననుచుఁ ♦ గోపించిశూలంబు గొనిపెచ్చుపెరిగి
బలితంపుగపికోటి పాలింటివిధియొ ♦ కలుషత నేలించు కాలుడోయనఁగ
రావణుతమ్ముఁడు రాక్షసాధీశుఁ ♦ డావనచరకోటి నడఁగింపఁబొచ్చెఁ
గఱకైనయా కుంభకర్ణునియందు ♦ నెఱవైన కడిముకి నిలువకకపులు
వడిమూర్ఛనొందియుర్వరఁబడువారు ♦ కడివడి నెత్తురుల్ గ్రక్కెడువారు
వాతూలగతిదివి వడిఁబ్రాకువాఁడు ♦ సేతువుత్రోవనే చెడిపాఱువారు
నగువానరు· జూది యంగదుండేచి ♦ తగనప్పదలిబలో దగ్గుడై పలికె
నేలవానరులార యిటుచెడిపాఱ ♦ నేలినపతిడించి యేపుపోకార్చి
వగకపీంద్రులుమహావంశవర్ధనులు ♦ కెరలిపాఱుమరె ప్రాకృతులచందమున
రామునిముందర రణములోఁబడిన ♦ రామణీయకసుర రాజ్యంబుగలుగు
నటుగాకబ్రతికిన నతికీర్తిగలుగు ♦ నిటుమగుడుఁడుపాఱ నేమిరాకనుచు
బుద్ధులుసెప్పుచు పురికొల్పికొనుచు ♦ గ్రద్దనమగుడించెఁ గపికోటిసెల్ల
నాకపులంగదు నతులవాక్యములు ♦ గైకొనిచెప్ప నాకర్ణించిమించి
ప్రాణ బలిత్తుము రామునకతని ♦ ప్రాణంబుకన్న మాప్రాణమేలనుచు
గొండలుగొనితెచ్చి కోయనియార్చి ♦ కొండఁబోలినధైర్యు గొండలవైవ
శూలంబుగాసికడుఁ జూర్ణంబుచేసె ♦ నాలోనరాక్షసుం డాపర్వతముల
వదలకయంతబోవకరాద్రమెసగ ♦ గదచేతఁగొనిత్రిప్పికడగిప్రేయుటయు
బదియేనుకోటులే బదియేనులక్ష ♦ లదనముపదివేలు నార్యూరుకపుల
హుంకారరవముల నుగ్రతమెఱసి ♦ కింకతోనారణ క్షితిమీఁదఁబొల్చెఁ
జెలఁగియంతటఁబోకచేతులఁగపుల ♦ బలుఁడికబళిచేఁబఱ రౌద్రమెసగ
గరుడుండువడినురగంబులమింగు ♦ కరణినెంతయుభయంకరవృత్తిదోప
వీక్షించియిరువది వేవురుకపుల ♦ నక్షణంబునమతి యార్యూరుకపుల
లక్షించిరొనిమిది లక్షలకపుల ♦ రాక్షసాధీశుండు రయమునమ్మింగె
మ్మిగియంతటికంచె మిక్కుటంబగుచుఁ

సంగరాంగణమునఁ బరియింపుచుండె

నరభోజనుండు వానరభోజనుండు ♦ ధరణిపై దానయై దప్పించుచుండ
ఘూర్ణిల్లుచునుమొక్క గోళ్లందునోట ♦ కర్ణరంధ్రంబుల గపిసేన వెడలె
నంతనాతనిగదా హతిఁబడ్డకోతు ♦ లెంతయుఁదమమూర్ఛ లెల్లనుడెలసి

యూర్పులతోఁదరు లడ్డులుదెచ్చి ♦ దర్పించినిలిచిరి దానవునెదురఁ
గనలుచుద్వివిడుండు గండశై లంబు ♦ గొనియపుడసురవఱో వీథిఁబగుల
నడరింపనదిదాఁకి యంతటమిట్టి ♦ పడియెరాత్రించర బలములుజడియ
నప్పుడుహనుమంతుఁ డధికరోషమున ♦ నిప్పులురాలెడు నేత్రంబులొప్ప
గిరిపాదపములెత్తి గిరికొనవైవ ♦ నురువడిదైత్యోడత్యుగ్రశూలఘనఁ
దుమురుసేయుచునుబై ద్రోచిరామఠీయు ♦

సమరులు మెచ్చుంగ నాంజనేయుండు
నసురపైవై చె మహాపర్వతంబు ♦ నసమానబలుడని యందఱుఁబొగడ
దానిచేనాదైత్యు తనువుగంపించి ♦ మేనెల్ల నెత్తురు మిక్కుంటబయ్యె
దానవేంతయునొచ్చి దానవేశ్వరుఁడు ♦మానక మెఱుగులుమంటలుగ్రమ్మ
భూతలంబగల నభోభాగద్రువ ♦ భీకిల్లినిర్ఝర బృందంబుదలఁక
గరముగ్రమైనట్టి ఘనతరశూర ♦ మురువడిఁబూని సమల్లాసియగుచు
మడవకశక్తి కుమారుండుపేర్చి ♦ వడిగ్రాంచగిరిమీఁద వైచినకరణి
హనుమంతుపైనెత్తి రుతిరథసమున వనచరుల్ బెరఁగవై చెనయ్యసుర
నటువైవదాన నన్యనిఁజునురము ♦ పటపటబగుల నప్పాపనియపుడు
ఊరుకోపరసమెల్ల నుమియుచందమున ♦

దురములోబడియె నిత్తుకులుగ్రక్కు చును
బళియ కాలమునాటిపటుమేఘరవము ♦బలువున నెంతయుబరగరోజుచును
గపులుగంపింప రాక్షసులు మోదిఁపఁ ♦గపికేళిరుడుగూలె గలలావ్రుదూలి
యాలంబులోనప్ప డనిలజుపాటు ♦ నీలుడుగనుగొని నెరయుకోపమునఁ
గైకొనివైచె రాక్షసులెల్లబెదర ♦ నాకుంభకర్ణు మహాపర్వతమున
వడితోడబై బడ వచ్చుపర్వతము ♦ బెడిద బుగావాడు పిడికిటఁబొడిచెఁ
బొడిచినగదియు నద్భుతముగాఁజెదరి ♦యెడపకచిఱుమంటలెగసినుగ్గయ్యె
సమరారిపైనప్ప డాగ్రహావ్యగ్రు ♦ లమితబలోద్రగుల్లై మహాకపులు
చలమునఋషభుండు శరభుండు బేర్చి ♦కలుషతనలుడును గంధమాదనుడు
నగ్గవాఱుండును నధికరోషంబు ♦ లగ్గలింపఁగనప్ప డడరిపెల్లార్చి
తరమిడివానిపై దరులువైచియును ♦ గిరులుప్రేసియు బిడికిళ్లబొడ్చియును
బదములదన్నియు బటునఖప్రతతి ♦విదశించియునుబహువిధములనొంచి
యేచినతన్నియు నింతగైకొనక ♦ యేచియద్దానవుండెఱఁగురౌద్రమునఁ
బటుతరంబగనేలఁ బడితన్నుకొనఁగ ♦ జటులతబిడికిట శరభునిఁబొడిచె
నురువడిఋషభుని నొడిసిరాఁదిగిచి ♦కరములఁ గొనిముద్దగాఁగబళిండె
గుదికిలఁబడితన్ను కొనిగుండెలవియ ♦గదిసియన్నీలు మోకాళ్లుదాటించె

నసమునసనిగుడు గవాక్షునిగిట్టి ♦ యసురేశుడరచేత నదరంటనేసే
గ్రమ్మిన తెగువమై గంధమాదనుని ♦ బిమ్మిటిగొనిగ్రేళ్ల బెడచేత వేసె
రయమునరఁ రాగరసములుగక్క ♦ క్రియనెత్తురులుగక్కి కెడసిరికపులు
శూలంబుదిప్పియార్చుచుఁ బట్టహాస ♦ లోలుడై యాలంబులోదిరుగుచును
వితతవజ్రాళీల వృత్తారిధఁగి ♦ నతుఁ దండోద్దండ యమునిచందమున
గడుభయంకరవృత్తి గాగబెల్లార్చి ♦ మడివడనెమ్మగంబున నిప్పులురుల
బ్రళయకాలమునాఁటి పటుశూ రుచులఁ ♦

దొలుకాడునాది రుద్రుని తెఱంగునను
మెఱసెబొమ్మనుమాట మిక్కిలిగాగ ♦ నెఱివారనందఱు నిర్జించెఁగాన
నప్పుడుసుగ్రీవుఁ డనిసేయనాకు ♦ నిప్పుడుతతీయని యిచ్చజింతించి
కులశైలపతివీవ గోపించివచ్చు ♦ బలభేదిపగిది నప్రతిమనాహసుఁడు
పొరిబొరిసర్వాంగములు పెంచిపేర్చి ♦ పరుషరోషానల ప్రథలుప్పతిల్లి
కొండలకెల్లను గొండయైనట్టి ♦ కొండనానొక పెద్ద కొండచేపట్టి
కోతులఁ నెత్తుట గొమరొప్పదోగి ♦ మూతియుఁదనువును ముదమైతోచి
వీక్షింపనరుదైన వేషంబుతోడ ♦ రాక్షపాధీశుపై రయమునవచ్చి
నన్నెఱుంగవెయేమునలినా ప్తసుతుము ♦ సన్నుతుఁడగురామచంద్రునిబంట
నీకువాకునుగాక నిష్ఠురయుద్ధ ♦ మీకపికోటుల నేలచంపెదవు
అనిపేర్చిసుగ్రీవు డాడువాక్యములు ♦ వినికంధకర్ణుండు పిపులరోషమున
సుగ్రీవకడునిన్ను శూరుఁడవఁను ♦ రాగ్రహింతురెశూరు లనివెలిగాఁగ
శూరతరణమునఁ జూపుదుఁగాక ♦ యీరకవెడమాట లొప్పనేనీకు
ననరాక్షసునిమీఁద నర్క సందనుఁడు ♦ కినిసితాఁదెచ్చిన గిరియెత్తివై చె
వై చిననదివాని వక్షంబుదాఁకి ♦ చూచునంతటిలోనఁ జూర్ణమైరాలె
నాబెట్టిదమునకు నార్చెనిర్వాగు ♦ నాబల్లిదునిచేత నసురబ్రుక్కియును
దడయకయత్యంత ధైర్యంబుతోడ ♦ గడుభయంకరవృత్తి గాగబెల్లార్చి
దిగులొందియగచరా ధిపులగుండియలఁ ♦

వగులంగ నిలువున బ్రాణముల్ వోవ
జగతీతలము నాకసంబుదిక్కులను ♦ నగలరాక్షసుఁ డట్టహాసంబుచేసి
హుంకారరవమున నుగ్రతమెఱయుఁ ♦ గింకిణీఘు టికా ఘీంకారరవము
వాసికెక్కిన యిరుపదివేలతలల ♦ జేసిగంధాక్షతార్చిత మూర్తినొప్ప
శూలంబునిర్జరా సురులకునైన ♦ దాలుపవ్రేగైన దానినక్షణమె
సుగ్రీవుమీఁద వైచుటయునుశూల ♦ ముగ్రంపుమంటల నుజ్జ్వలంబగుచు
నేలయునింగియు నిఖలదిక్కులను ♦ జాలంగదరికొని సాగిమండుచును

బదివేలపిశుగుల పగిదిమ్రోయుచును ♦ వగలకర్క శు మీదవచ్చుటజూచి
ఘనవిష జ్వాలోరగప్రభగిట్టి ♦ విన తాత్మజుడుద్రుంచి నెరవుదీపింప
నెడసాచ్చిహనుమంతుడేపారనొడిసి ♦ కడుబెక్కు వ్రయలుగాద్రుంచివైచి
కప్పించిదాటి యెక్కుడుపేర్మినార్చె ♦ నప్పుడు వానరు లండఱుబొగడ
శూల బుటిఱుచుటఁ జూచికోపించి ♦ యాలోఁ వేగ నయ్యసురేశ్వరుండు
కనలుచువచ్చి లంకామలయాద్రి ♦ ఘనశృంగమెత్తి యర్కజుమీదవైవ
నుగ్రమ్మగానదియురము దాకటయు ♦ సుగ్రీవుడపుడుంజుచునేఁబడియె

—:* సుగ్రీవుడు కుంభకర్ణునిచే మూర్ఛనొందుట *:—

నాతడపడుటకు నఖలరాక్షసులు ♦ చేతోగతులయందు జెలగియూర్వగను
గుంభకర్ణుఁడతక్రూరుఁడైవచ్చి ♦ కుంభినిఁబడియున్న గురుసత్త్వధనుని
గనుగొనితలపోయఁ గపిబలంబునకు ♦ ననకులేశ్వరునకు నీతఁడెలావు
ఈతఁడుపడటచే నెల్లవానరులు ♦ భూతలంబునఁబడి పొలిసినయట్ల
సుగ్రీవుమాయన్నచూచుగాకనుచు ♦ నుగ్రుడైకొనిపోయె నొనరలంకకును
గాలానిలమవచ్చి కాలమేఘమును ♦ గూలించిగుహకునుఁగొనిపోవుకరణి
వటసురాళియెల్ల నకటసుగ్రీవు ♦ డిటుపట్టువడిపోవు నేయనివగవ
నక్కుంభకర్ణుని యలవుజలంబు ♦ దక్కకయందంద దనుజులువొగడ
వెనుకొనిరివిసుతు విడిపింపలేక ♦ వనచరులాహార మంబులుసేయ
శరభుండుముఖుభుండు జాంబవంతుండ ♦

శరభుండు ధూమ్రుండు సోముండు హరియు
గిరిభేదిసుతరుండు కేసరిపృథుఁడు ♦ హరిరోముఁడనుపకాక్షుడుహరుడు
ద్వివిదుండుమైందుండువేగవంతుండు ♦ గవయుండుశతబలిగజుఁడుదుర్ధరుడు
సుముఖుండు తాలపాశుఁడు గవాక్షుండు ♦

కుముదుఁడు జ్యోతిర్ముఖుడు సుషేణుండు
దధిముఖుడునువేగదర్శిరభుండు ♦ గ్రధనుండుధూమ్రుండుగంధమాదనుడు
తారుండుక్రోధవశుతపనప్రజంఘు ♦ ఘోరాక్షజంఘుల గోముఖవిముఖ
పనసనన్నాద సంపాతీంద్రజాల ♦ వినతసుదంష్ట్రిక శ్వేతదుర్ముఖులు
వీరాదిగాఁగల వీరవానరులు ♦ దారుణాకారులు దగవిక్రములు
ధారణీధరములు తరువులుగొనుచు ♦ నారూఢభుజసత్త్వులై మింటికెగసి
యట్టహాసంబుల నార్పులదిక్కు ♦ లట్టిట్టుగాఁగ బ్రహ్మాండంబువగుల
ననసుతువిడిపింత మెట్లైననను చు ♦ దనుజునిపైఁబడఁ దమకించునపుడు
కరమెత్తివలదని కరువలిసుతుఁడు ♦ వరనీతిమతిగాన వారికిట్లనియె
భానుతనూజుఁ డుద్భటశూరవర్య ♦ డూనినమూర్ఛచే నున్నాడుగాని

యామూర్ఛబాసిన నాత్మలోదెలిసి ♦
యామహోత్ముడువచ్చు నటుగానమనము
విడువనియసుర బే విడుపించుకొన్న ♦గడులాఘవంబున గపికులేశ్వరుఁడు
మదిలోనసెప్పడు మఱగుచునుఁడు ♦నిదివిచారముగాదు యించుకసైచు
డటుచూడసీలోన నతడురాకున్న ♦దుటిలంపురావఁ కుంభకర్ణులను
జటులవిక్రములైన సకలరాక్షసులఁ ♦బటుముష్టినిహతుల భగ్నంబుచేసి
హాటకదీప్తుల నలరెడునేడు ♦కోటులంకయుఁ గూలంగఁదన్ని [మి
ప్రళయంబునొందించిభానుజుఁగూడి ♦చలమ కోపముమీఱి జనుదెంచుమెల
ననియిటుహనుమంతు డాడువాక్యముల ♦
మనములనలరి యామర్కటేశ్వరులు
వినుపీథినత్యంత వేగులైదనుజు ♦ వెనుకొనిపోవ నావిభుమెఱుంగకయ
అటగుంభకర్ణుండునర్కజుగొనుచు ♦బటురయంబునజొచ్చి బలియుడైలంక
రాజమార్గంబుల రామేడల దు ♦ రాజిట్లునా గోపురంబులయందు
—:* సుగ్రీవుఁడు మూర్ఛదేరి కుంభకర్ణుని విరూపునిగా జేయుట *:—
నొప్పెడిపురకాంత లొగిబుష్పవృష్టి ♦యప్పుడుశరియంగనర్కసందనుడు
దెలిసియాపురవీథిఁ దెరగొనిచూచి ♦వెలవెలనైకడు వెఱఁగందికుంది
యిటుపట్టువడితినే యీదైత్యచేత ♦బటుతరమూర్ఛచే బడియింతతడవు
అనికరములబట్టి యాదైత్యచెవులు ♦పెనచితమ్మెలతోడ బెఱికికాదిగిచి
బూటములతోముక్కు బోసిపోగఱచి ♦పటుగతిమీదికి భానుజుండెగయ
నిమ్ములబోసిక నేచిరాక్షసుఁడు ♦ క్రమ్మఱినాతని కాళ్ళగిఁబట్టి
నేలతోనేసిన నెగసిసుగ్రీవుఁ ♦ డేలినపతికడ కేగెనయ్యెడను
సురలాకసంబున జోద్యంబునొంద ♦దరుచరపతులెల్ల దనుజాచిమొక్క
వారునుదానును వచ్చిసుగ్రీవుఁ ♦ డారామచంద్రుని యడుగులకెరఁగ
నాలింగనముచేసె నంతరాఘవుఁడు ♦నాలోనగపులెల్ల నానందమంది
రాయసుకేశ్వరుం డటుముక్కుజెవులు ♦వోయిన నెంతయు బుద్ధిలోరోసి
మునుచెలియలిబన్న మునకునైయాత్మ ♦నెనసినసిగ్గులు నెగ్గొనరింప
వనజాప్తకులునితో నలవనివైర ♦ మునమగటిమితోడఁ బోరాడుచున్న
నాకారికడకు మానముగోలుపోయి ♦యాకష్టతనువుతో నేమనిపోదుఁ
బోరికినుచితంబు పోవుటయనుచు ♦నారక్తపూరంబు లందందఁగ్రమ్మి
తనువుననిండ నుద్దండసర్పనుడు ♦ఘనతరరోషంబు గడలుకొనంగఁ
జేవురుచాయల సెలయేఱులమరఁ ♦ గావచ్చునీలాద్రి కైవడిదోఁప
నటుగాకవీఁడు యుగాంతంబునాఁటి ♦ చటులాగ్నియన రణస్థలికినెంచి

యటీమునఁగోపించి యగచరసేనఁదటీమిదానవుఁడత్యుద్రగుఁడై మెఱసి
కడునుగ్రముగఁ గడకాల్లొగిఁబట్టిఁవడిఁగ్రప్పిత్రిప్పి యుర్వరఁ వేసిఁవేసి
చిఱచిఱిఁబేవులు పిడికిటితోఁగ ఁబెఱికిరాఁగొఁదఱఁ బిడికిళ్లబొడిచి
నిబ్బరంబుగదాచి నెరయగుండియలు ♦

ద్రొబ్బలునురకంగఁ ద్రొక్కిపాదముల
బిసుగులఁబోలెడు నెడచేతులెత్తి♦కడునుగ్రముగమన్నుఁ గఱువంగనేసి
తనమీఁదఁబ్రాకిన తరుచరాళుల ♦ వినవిస్మయంబుగా వేనిద్రిహించి
యగపడ్డరాక్షసు నైసన బట్టి♦తిగిచివేగమునఁ గుత్తికలోవవైచు
ఝంకారరవముల శవములుసేయు♦హుంకారరవముల నసురులువెఱుకు
దివిజవిమానముల్ దిరుగుడుపడఁగఁ♦దివిచిమర్కటులమీఁదికినత్తివైచు
నగసినకపులతో నేటుదాఁకంగ ♦ నగచరావలిఁబట్టి యందందవైచు
నెమ్ములునురుసుగా నేపారఁద్రిప్పి♦యిమ్ములఁగొందర నెడగల్లవైచుఁ
గొందఱనిరుగేలఁ గుదియఁగఁబట్టి♦యందందఁదాటించి యల్లంతవైచుఁ
నీవానరులఁజూడుఁ డేర్పడననుచు ♦ లావునఁగొందఱ లంకలోవైచుఁ
బెంపారనినుగట్టి పేర్చినకపుల♦ముంపుమీయనియబ్ధి మునుఁగంగవైచు
నివ్విధంబున దానవేశ్వరుండెలమి♦నవ్వానరుల దిక్కులందెల్లవైచు
మేదినియందును మిన్నులయందు♦నేదిక్కులందును నెడములేకుండఁ
బడిఁజచ్చుకపులును బడిదొల్లుకపులు ♦

బడికూఁతలిడుకపుల్ భ్రమనొందుకపులుఁ [లు
బడితన్నికొనికపుల్ పడిరోఁజుకపులు♦పడియున్నకపులునుబడియెడుకపు
నైరణస్థలియెల్ల నగచరాక్రోశ ♦ మారాక్షసునిచేత నగ్గలంబయ్యె
నాకుంభకర్ణుని యత్యుగ్రభీష ♦ ణాకృతికాలాంతకాకృతియైన
పణఁగెదారాపతియణఁగెనంగదుఁడు♦నణఁగెగవాక్షుడున్నతిదక్కి గజుడు
చలియించెబుషభుండు శంకించెనలుఁడు♦పెలుకుఁదనీలుండుబెగ్గలెబ్బితుఁడు
వెఱఁగందె శరభుండు నెఱచె ధూమ్రుండు ♦

నురుకంపమునుబొం దె నొగిఁబనసుండు
కడుభీతినొం దెను గంధమాధనుఁడు♦నడరిచూచుచుండెనిలనందనుఁడు
చూడబయఁబొం దె జ్యోతిర్ముఖుండు ♦ జాడచేకొనిపాఱె జాంబవంతుండు
ఱులికిరివెండియు నున్నవానరులు ♦ కలయనంతటఁ గుంభకర్ణునిఁజూచి
భునబాహుబలుఁడు లక్ష్మణుఁడుగోపించి♦చనుమరనాటించి శరములేడింట
మతీయుబెక్కిఁటలక్ష్మణదేవుఁడేయ♦గఱకురాక్షసుఁడులక్ష్మణునిగైకొనక
జిలువిడిరాఁగ నాపాదమస్తకము♦లలమిప్రాకిరికపు లాదైత్యుమీన

నలిగివిూసములు నుయ్యాలలూఁగుచును ♦
కలుషతదోఁకలఁ గలయఁజుట్టుచును
నతివిూఁదఁగవిసి యయ్యెసంధులందు♦ వఱలంగలాగులు వైచిహత్తుచును
బిందఱువందఱు చేసినసురి♦డెందంబులోని కడిందికోపమున
పటుసత్త్వలై తనపైనున్నకపుఁ♦ జటులమత్తేభంబు జాడించుకరణి
ణజకేళీదనిసిన సమదసూకరము ♦ వెలయబిందులురాల విదిచినభంగి
బ్రళయకాలమునాఁటిబ్రహ్మాండతలము♦డులడులచుక్కలడుల్చుకైవడిని
తనవిూఁదబ్రాకిన తరుచరావళులఁ ♦ తనవుగదల్చి యద్ధరణిపైఁగూల్చి
నప్పుడువిస్మితుండై కుంభకర్ణుఁ♦దప్పకఁగనుఁగొని తనకిన్నగవల
నిప్పులురాలంగ నిగిడికోపమున♦నప్పన్నగాధీశు నాకృతిగలిగి
కరమొప్పకాంచన కార్ముకంబెత్తి♦నిరుపమబాణ తూణీరములిబ్బగిచి
భీమవిక్రమకళా భేద్యుఁడైకనలి♦రాముఁడునడుచు సంరంభంబుఁజూచి
సమరమహోంధ చతురులొండొండఁ♦దమకంబునిండ నుద్దండవర్తనులు
పరుపాద్రిపాషాణ పాదపావళులు♦ధరియించియుగ్రులై తరుచరాధిపులు
నొగిస ప్రపాతాళ ములునుభేదిల్ల♦నొగిఁజూర్మమగలఁగ నుదధులగలఁగ
దిగిభంబులడరంగ దివితల్లడిల్ల ♦ నగచరాధీశుల కతిధైర్యమొదవ
నదిమికుప్పించి మిన్నగలఁబెల్లెగసి♦ యుదితవిక్రములు మహోగ్రభీకరులు
సురసిద్ధసాధ్యులు సొరిదిఁగీర్తింపఁ♦గరమర్థినడువ రాక్షసుఁడెదురేగె
నాపతిముందల నావిభీషణుఁడు♦కోపంబుతోగదఁ గొనిశౌర్యమునను
గడువేగమునఁగుంభకర్ణునిమ్రోలఁ♦బుడమిచలింప నప్పుడువచ్చినిలిచె
నావిభీషణుఁజూచి యనియెనవ్వుచును♦రావణుతమ్ముఁడ రాక్షసేశ్వరుఁడ
వినువిభీషణనీదు విక్రమంబునకు♦ననువై నతిజీయిది యధిపతియొద్ద
నిన్నరనాథుని హృదయంబెపట్టు♦మన్నదమ్ములపాడి యని సుక్కవలదు
పూనియెన్నడుఁగిన్న బొదవాపదలు♦భానువంశునికృపఁ బడసితిగాన
నారామదయగల దటుమిూఁదనీవు ♦ సారదయోదయ శ్లాఘ్యచిత్తుఁడవు
లంకసద్గుణగణా లంకృతినేల♦నింకనెవ్వరుగల రిటనీవెకాక [దుట
సాహసబల మహోత్సాహంబుమిగిలి♦యూహవంబునవేగ మడరిసామె
మగతనంబునుబాడి మనసునఁదలఁచి♦తెగనీవునాతోడఁ దాకుమటంచుఁ
బలికితిగాని యీపట్టుననిలువ♦వలదొక్కఁడైనను వలయువంశమున
ననినవిభీషణుం డన్నతోననియె♦దనుజకులంబెల్లదగ్ధమైపోవు

—:* విభీషణుఁడు కుంభకర్ణునికి నీతి జెప్పుట *—

నసుభయంబున మనయన్నతోఁదెలియ♦ఘనమైననీతి ప్రకారంబులెల్లఁ

జెప్పితినేను నేర్చినయంతవటు♦చెప్పిననామాట జేకొనండయ్యో
నటుగానన్నిన్ను నున్ననుబాసి♦యిటువచ్చి శ్రీరాము నేబొడగంటి
ననిచెప్పుచును దనయంతరంగమున ♦ దనుజేసినవినీతి దలపోసిపోసి
కన్నీరుదొరగంగగడదుఃఖముంది♦యున్నజూడంగలేక యవ్వలదొలగె
నారాధువేశ్వగడనుజన్మము క్తం♦డైరణోద్యోగుడై హరులతోరూడ
ఘనరౌద్రరసమురాశిసరూపుదాల్చి♦యనికినేతెంచెనోయనదగువానిం
జారుకోటీర భూషణములవాని ♦ వీరరసావేశ వేషంబువాని
ధీరుడైకపులను దెరజూచువానిం♦దోరంపునెత్తుట దోగినవాని [డు
కనుగొనిమదిలోనగ వెఱుగందిమనుకులో త్తముడురామతీర్థీశ్వరుం
నారికైపుట్టిన నాకోపమెల్ల♦నారిచేజూపెద నాకారికనుచు
నార్చుచువచ్చు నయ్యసురుకోపాగ్ని♦నార్పెదశరవృష్టి సనిబిట్టుగవిసి
కరియానసిజధర్మగతిం జెందునాడు♦కరణిదిక్కరులు ఘీంకారములేయ
నింకనీఱుగ జేయు సీరామునలుక ♦ లంకేశుననుమాడ్క లంకఘూర్ణిల్ల
నెరయంగ జగములన్నియుం జెవుడ్వడగ ♦

గురులేనిరవముగా గుణము మ్రోయించె
నాగుణధ్వనివిని యలుకమై నెదురుం♦గాగర్వమునగుంభకర్ణుండురాగ
మాసైనపర్వంపు చూటలింపారి♦వానితోననియె నాజ్ఞనజాప్తకులుండు
ఏరాజసీకు నెదురంగరాదు ♦ ధీరుండవై యింక దెగువవాటించి
యమరులుమెచ్చంగసమరినాయెదుట♦సమరంబు సేయంగజక్కగానిలువు
మటుగాకవిపటుండనై మాయఁబన్ని♦యెటుపోయిననునిన్ను నేలపోనిత్తు
గావవేయునిపోయి కిమలజుగన్నఁ♦గావనాబ్రహ్మలోకము నాకునెదురె
కావవేయనిపోయి కఱకంఠుగన్నఁ ♦ గావనారుద్రలోకము నాకునెదురె
కావవేయనిపోర్చి కిమలాత్ముగన్న ♦ గాననావిష్ణులోకము నాకునెదురె
యనిపోర్చిపలికినా రాముపలుకు ♦ వినికుంభకర్ణుండు విపులంబుగాగ
దిగులొందియశ్చరా ధిపులగుండియలు ♦

వగిలినిల్వులతోడ ప్రాణములోవ
జగతీతలము రాకసముదిక్కు లెల్ల ♦ నగిలరాఁకసుఁ డట్టహాసంబుచేసి
నలువొందనారామ సరనాథుఁజూచి ♦ పలికెనుద్భట రణప్రౌఢిదీపింప
వెడగుమాయలఁబన్ని వెఱవిసిచేత♦మడియంగనేనల్ల మారీచిగాను
రయమునసీచేత రఘురామచంద్ర♦భయమునజావంగ బంధుండగాను
గ్రమమొప్ప నీశరఘట్టనచేత♦రమణమైఁగూల విరాధుండగాను
అనిమొననొకకోల నవనిపైఁగూల♦నినకులాధీశ్వర యేవాలిగాను

చేతివిల్లిచ్చి నీచేభంగమొందఁబూతాత్ముఁడగు ఋషిపుత్రుండఁగాను
రావణుతమ్ముఁడ రాక్షసేశ్వరుఁడ ♦ దేవకంటకుఁడను దీప్తవిక్రముఁడ
నన్నెఱుంగవె రామ నగచరకోటి ♦ క్రొన్నెత్తురానిన కుంభకర్ణుఁడను
మొఱుఁగక బ్రహ్మయు నింద్రుండునిన్నుఁ ♦ గఱపిన బేలనై గర్వించిపుట్టి
యీతరుచరునమ్మి యినకులేశ్వరుఁడ ♦ నాతోడియుద్ధంబునకు వచ్చితీవు
ఘనమైన పరుషరాక్షసభాషణములు ♦ సనకాదియోగీంద్రసన్నుతుల్ గావు
ఉరవడిఁబఱతెంచు నుగ్రదానవులు ♦ పరిచారికామర ప్రతతులుగావు
చలమునసార్చురాక్షసభటోత్తములు ♦ నలిఁబాడుతుంబురునారదుల్ గారు
వ్రాలుచునీమీఁద వచ్చునాగాలి ♦ యూలవట్టంబుల యనిలంబుగాదు
యుద్ధరంగం బమృతోదధిగాదు ♦ యుద్ధంబుమఱి కొలఁ వుండుటగాదు
ఇట్లేలపుట్టితి వియ్యాజిబోన ♦ నట్టిసౌఖ్యంబు నీకవనీశకలదె
యది చెప్పనేల నిన్ననియెడిదేమి ♦ యిదెచూడునాగద యెట్టిదోరామ
దీనఁబోగలిచితి దేవసంఘముల ♦ దీనికిసాటియె దివ్యాయుధములు
బలమును శౌర్యంబు బాహువిక్రమము ♦ గలదేనిఘోరాజగదియుమునన్ను
నెఱయనీయందలి నిజశక్తిఁజూచి ♦ మఱినిన్నుఁజంపెద మానవాధీశ

—*: శ్రీరామునిచేఁ గుంభకర్ణుఁడు గూలుట :*—

యనుటయురఘురాముఁ డలిగివేగముగ ♦
ఘనశిలీముఖములు గడుఁబెక్కువేలు
నారాలినేసిన యట్టిబాణంబు ♦ దేవకంటకుమీఁద దివిరియేయుటయు
జలబిందువులుగ్రోలు చాతకంబనఁగ ♦ బలువిడి నాబాణపఙ్క్తులగ్రోలి
కరమగ్రమైన ముద్గరముఁద్రిప్పుచును ♦ బరుపడివానరపతులఁదోలుచును
మొదరుఁగాజను దెంచునింద్రారిఁజూచి మదిలెక్కసేయకమానవేశ్వరుఁడు
కవిసియుద్భటిగదా కలితహస్తంబు ♦ నవలీలఁదెగనేసె ననిలబాణమున
దానిపాటునకుఁ గొందఱుతరుచరులు ♦ నానావిధంబుల నలుదెసఁబాఱి
నదిమీఁదిపాఱుఁగ నలవిగాకున్నఁ ♦ జిదిసివానరులు చచ్చిరిదానిక్రింద
నున్నదాపలిచేత నొకపెద్దవృక్ష ♦ మన్నరభోజనుం డవలీలఁబెఱికి
యింద్రాదులడరంగ నేతేరరాముఁ ♦ డైంద్రబాణంబున నదియునుద్రుంప
నాభూరితరబాహులమరులుప్పొంగ ♦ భూభాగమగలనద్భుతముగాదునిసి
పెక్కండ్రుకపులు నిర్భిన్నులైక్రింద ♦ నొక్కటఁబడికూల నుర్వీపైఁబడియె
నిటురెండుభుజము లనినకులేశ్వరుఁడు ♦ పటుబాణములఁద్రుంపబలభేదిచేతఁ
గడిమివ్రజమున రెక్కలు ద్రుంపఁబడిన ♦
నడగొండయనుబోలె నలినార్చి యార్చి

చేతులుముక్కు జెవులునులేక ♦ యాతతంబున విక్రతాకారుడగుచు
నరుగుదెంచుచునున్న యాకుంభకర్ణు♦నురవడిగనుగొని యుర్వీశ్వరుండు
దురమునసీకష్టుఁ డ్రుంతునేననుచు♦సరభసంబున నర్ధచంద్ర బాణములు
దెగనిండరెండు సంధించిఖండించె ♦ జగములు మెచ్చుదచ్చరణయుగంబు
పదములు దెగియును బాహువుల్దెగియు♦ గుదియకయత్యుగ్రకోపుఁడై నడిచి
బడబాగ్ని చక్రంబు పగిదినాననము♦కడునికృతంబుగా గావించుకొనుచు
బలువిడి బాస్కరుఁ బట్టుమురాహు♦నలవాటుగాకొని యారాముఁగదిసెఁ
గదిసిన నాకుంభకర్ణునినోటఁ ♦ బొదిగొన్ననిష్ఠుర భూరిబాణములు
ఇనకులేశ్వరుఁడేయు నేర్పడనొక్క ♦ దొనకొలలొకదోని దూరినకరణి
ఘనమైనయాయంప గమినోరునిండ ♦దనుజుఁడుసింహ నాదముసేయరాక
యేపారువికృతపు బెలుఁగువాఁకృతులు చూపులజ, కెలుసూపుచువచ్చె
వచ్చినయాదైత్య వల్లభుమీన ♦ నచ్చుగాదృష్టించి యైదాస్త్రమేసెఁ
బ్రబరమమ్మొయి రఘుపతియే ముటయును ♦

నదియును మధ్యందినార్కు చందమునఁ
దలపోయనాబ్రహ్మ దండంబుపగిది ♦ వలతియైనిగుడుచుఁ బవనునికరణి
నెఱయలోకములెల్లనిండనొండొండ♦ నెఱిమంటలొలుకుచునేపుతోవచ్చి
కుంభకర్ణుని తొమ్మొగొని యుచ్చిపాటి♦

కుభినినాబె దిక్కులమోయుచుండ
నంతలోమతియును నారాఘవేంద్రుఁ ♦ డంతికభాణ మత్యంతవేగమున
సంధించియేసినసకలదిక్కులును♦బంధురంబుగమ్రోయ బ్రహ్మాండమవియ
బ్రకటంబుగాభూమి పటపటపగుల ♦ సకలభూతంబులు చైతన్యమెడలఁ
గలయంగశతకోటికాలచక్రములు♦బలుపెక్కియొక్కటై పఱతెంచుభంగి
వ్రాలినబడబాగ్ని వడివచ్చుకరణిఁ ♦ గాలకూటంబు మారణమైనపగిది
విచ్చలవిడిఁబర్వి వేగంబుమెఱసి ♦ వచ్చియాబాణంబు వడిద్రుంచివైచె
బటుసీలగిరిశృంగ భాతితోనున్న ♦కుటిలరాక్షసుతుల ఘోరంబుగాఁగ
బుడమిపైనాదైత్య పుంగవశిరము♦ పడునప్డు లంకలోపల వడిబడియెఁ
బొడవైన గోపురంబులునుమేడలును ♦

బొడిపొడియయిరాలి పుడమిలోఁగలయఁ
బదికోటు లగచరపతులోలిభగ్న ♦ నుదధిలో జలచరయూథములబెదర
వసుధపై సగమును వనధిలోసగము♦నసుర దేహాముగూలెనద్భుతంబడర
నారవంబుననబ్బు లన్నియుఁగలఁగె ♦ ధారణివణఁకె దిక్కటములువగిలె
లంకాధినాథు నుల్లముభ్రయలయ్యె ♦ లంకలోనెల్ల కోలాహలంబయ్యె

జ ములుమోదించె సంతోషవార్ధి ♦ నగచ ర ధీపు లోలాడిర బంద
రవికులాధీశ్వరు రఘురామచంద్రు♦వివిధభంగులసురల్ వినుతించిరపుడు
ఘనుఁడు రాముఁడుకుంభకర్ణునిజూచి ♦ తనలోనఁజిఱునవ్వుదళుకొత్తుచూడ
దేవసంఘములకు దిక్పాలకు కు ♦ భావి పనెక్కుడీ ♦ పడినరాక్షసుఁడు
ఇంకలోకములకు నెన్నఁడునొండు ♦ శంక లేదనిమది సంతోషమందె
నప్పుడుకరమూర్తి నాహూనలక్ష్మి ♦ నుప్పొంగికైకొని యుజ్జ్వలండయ్యె
ఘడునుగ్రహాహువు గబళించిపిదప ♦

విడిచినవెలుఁగొందు విమలార్కుఁడనఁగ
దదనంతరంబ యాదానవకోటి ♦ మఱిలోనినెన్నగ మల్లడిగొనఁగ
విన్ననైవదనము ల్వెలవెలఁబాఱ ♦ నున్నరావణుఁగాన నురవడిఁబాఱి
దేవనీతమ్ముండు ద్రిదశాంతకుండు ♦ వారిరి నగచరావళి నెల్లఁదోలి
దెసలుభూభాగంబుదివియుఁదానగుచు నసమసాహసబలాహవకేళిప్రాలి
నెలకొనిదుర్ధాంబునిధిమందరాద్రి ♦ గఁచియాడెడుక్రియఁ బిళలాంబోధి
నిక్కడక్కడఁజేసి యిఁ ద్రాదులెల్ల ♦ వెక్కసపడఁబోరి వివశుఁడైతూలి
యంతశ్రీరాముని యధికబాణాగ్ని ♦ నెంతయుదగ్ధుఁడై యిలమీఁదఁ ద్రెళ్లి
ననికుంభకర్ణుఁ డయ్యనిలోనఁబడుట ♦ దనుజులుచెప్ప వాదానవేశ్వరుఁడు
తనపాటునింకఁదథ్యంబన్నకరణిఁ ♦ గొనకొన్నబలమూర్ఛగుంభినిఁబడియె
నతికాయుఁడధికశోకాయత్తుఁడయ్యె ♦ ధృతిదూలిశోకించె దేవాంతకుండు
దిక్కుదప్పినమాడ్కి ద్రిశిరుండు వడియెఁ ♦

దక్కక యానరాంతకుఁడు ప్రాన్పడియె
దనుజవీరులు మహోదరమహాపార్శ్వ ♦ లునుమహాలోక పీలు తిత్తులైరి

—:* రావణుండు కుంభకర్ణునిమరణం బకు శోకించుట *:—

బలుమూర్ఛనంతటఁ బాసిరావణుఁడు ♦

పలుమాఱుదమ్ముని బలువింపఁ దొడఁగె
వడిఁదేర్చురాఘవ వైరాంబురాశి ♦ నెడపక యేనింక నేతెప్పగడతు
రామలక్ష్మణులను రణములోఁజంపు ♦ దేమెయినీవని యేనున్నచోట
జటులురాఘవమహా శరవహ్నిశిఖల నిటునేలఁగూలితి వేకాంగవీర
నిద్రారతుండవు నేఁడిట్లుదీర్ఘ ♦ నిద్రనైకొంటె కిర్ణిద్రవిక్రముఁడ
కలిశధరుఁడైన నఁగూలనిమేను ♦ యిలనరునేటున నిటుఁగూలఁజనునె
నంతకునకనీవ యఖిలంబునెఱుఁగ ♦ నంతకుండననుఁటి వారూఢశక్తి
నంతటినీకనీ యవనిలోనిప్ర ♦ డంతకుఁడయ్యెనే యకటరాఘవుఁడు
నిద్రమేల్కనినీవు నిష్ఠురవృత్తి ♦ రుద్రుఁడవైతమ్ము రూపడంతనుచు

నద్రివిద్రావణుం డాదిగాసురలు ♦ నిద్రఁబోరెన్నఁడు నెరసినభీతి
నీవాజిఁద్రుంగఁట నిర్జరులింక ♦ నేవిధంబున నన్ను నోలక్ష్మికొండ్రు
కులమెల్లరతీంచు కొఱఁతనాతోడఁ ♦ జల నఁబలుమాఱు సద్బుద్ధిచెప్ప
వినకవిభీషణు వెసఁడన్ని వెడల ♦ చనుమన్న పాపంబు సైఁచునేనన్ను,
గడుకొనినీవాదిగా బుద్ధిమంతు ♦ లుడుగక చెప్పిన యుచితోక్తులెల్ల
నెమ్మితోవినవైతి నిన్నఁగోల్పడితి ♦ సమ్మిళజయలక్ష్మిఁ నాకేలకలుగు
బలిమిమై నావల పలిమాపుధఁగిఁ ♦ గలహరంగఁబునఁ గడిమివాటించి
పటుబాహుబల మేది వడితివీవాజి ♦ నిటమీఁదఁదిక్క నాకెవ్వరుగలరు
అనికుంధకర్ణుని యఁదందఁదలఁచి ♦ వనటనిట్టూర్పులు వడిఁబుచ్చిపుచ్చి
పరితాపమనియెడి బడబాగ్నిగలిగి ♦ పెరిగెడిలాలయఁ ఫేనంబుగలిగి
వెడలుకన్నీరును వెల్లువగలిగి ♦ కడలేనివగపను కరుడులుగలిగి
ప్రళయరోదనమును రావంబుగలిగి ♦ చకితత్వమసియెడి చలనంబుగలిగి
మునుకొని శోకసముద్రుఁడై నెన్ద♦ వెనుఁబడియెంతయు వికలుఁడై యున్న
యారావణుఁనిజూచి యప్పుడాక్కింత♦ ధీరతవాటించి త్రిశిరుండుపలికె
బదిలంబుదప్పి యిబ్భంగిశోకించె ♦ దిదియేమిదేవ నీవితరుఁమాడ్కి
వనజాసనునిచేత వరమునుగొన్న ♦ ఘనశక్తినియు ద్ధ మలిగి యుండఁగను
అవిరళమంత్రపూతాస్త్రములవ్రజ ♦ కవచంబునీయందుఁగలిగియుండఁగను
ఉరుతరగతిగల యుజ్జ్వలరథము ♦ నరమొప్పనీకును గలిగియుండఁగను
శోకింతురేనన్నఁ జూడుమొక్కింత ♦ నీకెవ్వరు నిర్జరవైరి
వేవేగయవలీల వెడలిరాఘవుని♦నీనిక్రమంబున నేలపైఁగూల్పఁ
మిటశోకమడుగు నీవింతయచాలు ♦ నటనేనబోయి మహాజిరంగమున
నతులవిక్రమకళా హుంకారవృత్తి ♦ నతిశూఁడితఁడన నంతటఁబేర్చి
గరుడుండుపాములఖండించుమాడ్కి♦దరుచరావళినెల్లధరణిఁగూల్చెదను
సురపతివృత్రులని స్రుక్కించుథంగి♦హరుఁడంధకాసురు నణఁగించుపగిది
రామునిద్రుంచెద రణములోనిప్పు ♦ డీమెయిఁబోయెద నెలమినన్నను
మానినరావణుతోడ నప్పుడకడఁగి♦ఘన బాహాబలుఁడతి కాయ దుపలికె
యిటికిశోకింపంగ నేటికినీకుఁ ♦ బంతంబుతో దైత్యబలములఁగూడి [గిది
యేనుబోయెదనంపుమిటఁజిత్రముగను♦గానన బలులుగాల్చు కార్చిచ్చుప
విపులబాణంబుల విశదంబుగాఁగ ♦ గపులతో రామలక్ష్మణులఁ జంపెదను
అనిపల్క నపుడు నరాంతకుఁగూడి♦యనుపమబలుఁడు దేవాంతకుఁడనియె
నేమిద్దఱముఁబోయి యీరణంబునను ♦

రామలక్ష్మణుల మర్కటుల్రుంచెదము

అనినమాటలకు దైత్యాధీశ్వరుండు ♦ దనశోకముడిగి మోదంబు నగుండి
తనయులతోఁగూడితద్దయునొప్పె ♦ ననిమిషగణయక్షకిన్నరమాడ్కి-
నవ్విధంబుననుండి యారావణుండు ♦ నవ్వుచుఁగొడుకుల నలువురఁజూచి
రామలక్ష్మణులమర్దటసైన్యములను భీమాస్త్రములఁజంపిపోర్చిరండనుచు
దనతమ్ములగుమహో దరమహాపార్శ్వ ♦
లనుపీడుకొలిపె నాలముసేయుఁడనుచు

మాకతంబునను సీమనుజాశనుండు ♦ చేకొనిసీతకై శ్రీరాముఁదొడరె
ననియరిషడ్వర్గ మారావణునకు ♦ మునుమున్నె రాము నిమ్మలదాఁకఁబోవు
పగిదినాయూర్వారు బ్రహ్మాండభాండ ♦ మగలంగనార్చుచు ననికేగునపుడు

{ అతికాయుమహోదరులు మొదలగువీరులు
యుద్ధమునకు వెడలుట }

భూరిశారదఘన స్ఫురణంబుగలిగి ♦ యెరావతేభంబు నఁశంబుగలిగి
తనరారుచున్న సుదర్శనేభంబు ♦ నినుఁడస్తశిఖరిపై నెక్కినకరణి
నెక్కిమహోదరుఁ డేపారినడిచెఁ ♦ పక్కనిశాయుధంబులు వెలుఁగఁ
జటులజవసత్త్వప్రభావములల్లలిగి ♦ చటులంబులైన యశ్వంబులఁబూన్చి
యెసఁగుచాపంబును నింద్రచాపంబు ♦ పసమీఱిసూర్యునిభంగివెలుఁగ
శరదంబుమీఁద నీలాభ్రంబపోలెఁ ♦ దిరమైనవేడ్కతోఁద్రిశిరుండువెడలె
విత్తధనుర్వేధ విద్యాధ్యుఁడైన ♦ యతికాయుఁడనుపప్డుదధికతేజమున
శరశాపఖడ్గాది శస్త్రాస్త్రసమితిఁ ♦ గరమొప్పి సూర్యప్రకాశమైవెలుఁగఁ
దనరాకు కనకరథంబెక్కివెడలె ♦ ఘనభూతసంస్తుతిఁ గనకాద్రియగుచు
సురవరఘోటక స్ఫురణఁజెన్నొంది ♦ యురుభూషణప్రభ నుజ్జ్వలంబైన
యవదాతహయమునరాంతకుఁడెక్కి ♦ నవిమలతేజోవిభాసితుండగుచు
శక్తియుద్భటబాహు శక్తిమైదాల్చి ♦ శక్తిపాణియుఁబోలె సన్నుతికెక్కి
దీపితగదఁదాల్చి దేవాంతకుండు ♦ రూపింపఁ గృష్ణుని రూపుననడిచె
గురుగదాపాణియైగుహ్యకేశ్వరుని యరుదైనకడిమిమహాపార్శ్వుఁడొప్పె
గాలచక్రంబుల గతినుజ్జ్వలంబు ♦ లైలీలఁబెక్కినయరదముల్ వెడలెఁ
గొండలవడువునఁ గోటాసకోట్లు ♦ గండుమీఱిన మదగర్వముల్ గలిగి
దండియైవెడలె నద్దండతహస్త ♦ దండంబులొప్ప వేదండసముములు
హేషారవంబు ♦ నెల్లదిక్కులను ♦ ఘోషింపఁజేయుచు గుజ్జములెవ్వడలెఁ
గాలకింకర సమాకారంబులమరఁ ♦ గాలుబఁటంబు లుగ్రతనేచి వెడలెఁ
బతురంగబలము లీచందంబునొంది ♦ యతులితంబగుటయునప్పుడునడుమఁ
బ్రళయకాలార్ణవప్రభంగినెంతయును ♦ వెలుగొందిరాదైత్యవీరులార్యులను

అతిశుభ్రమగు శరదభ్రంబులొప్పు♦గతివార పుండరీకంబులొప్పారెఁ
గడిమిమైఁగెలుతుము కాదేనిఁజత్తు♦ముడుగఁ మొబ్బంగిరణోత్సాహ మనుచు
నడచిరికలనికి నానావిధముల ♦ నెడపకపంతంబు లిచ్చుచువారు
అప్పుడొండొరువులయూహ్వానములను♦జెప్పఁజోద్యంబైనసింహనాదముల
రథఘోషములను దురంగహేషలను♦పృథులదంతావళబృంహితంబులను
గరముగ్రగమగుపద ఘట్టనధ్వనుల♦నిరుపమధ్వజ కింకిణీనిస్వనములఁ
బటహభేరీశంఖ భయదనాదములఁ బటుతరనిస్సాణ భాంకారములను
దిక్కులుఘూర్ణిల్లె దివిపెల్లగిల్లెఁ♦జక్కలుడుల్లెఁ ♦ వాసుకియొడ్డగిల్లె
మేరువుగంపించె మేదినివణఁకె ♦ భారమోర్వక దిగిభములుచలించె
నటుదానవానీక మాకోటవెడలఁ♦బటుభయంకరవృత్తిఁ బ్లవగవల్లభులు
భూనభోంతరములాస్ఫోటనధ్వనుల♦బూనియొక్కటనిండభూరిసత్త్వముల
దలకొనిగిరులును దరువులుపైచి♦చెలఁగించిరప్పుడు సింహనాదములఁ
జలమునదైత్యులు చటులకాణములు♦బలువిడిగురిసిరి ప్లవగులమీఁద
సురావళికిమున్నె యాపివరులు♦నసురులుఁజంపంగ నడరిపెల్లారి
కపులకుమున్నె రాక్షసుఁడగ్రవృత్తిఁ♦గపులఁజంపెదమని కడకవాటించి
యసమునఁజలము పెంపారనొండొరుల♦వసుమతిపైఁ బడవైతురుకినిసి
యసురులచేతి శస్త్రాస్త్రబులొడిసి♦వెసఁబుచ్చిపెళ్ళున వీఱుతురుకపులు
కపికోటిచేతి వృక్షంబులుగిరులు♦కుపితులైవీఱుతురుక్రూరదానవులు [రు
కపులకాళ్ళనుబట్టికదిసిరాక్షసులుకపులతోడనెనుహోగ్రతనువీయదు
అసురులకడకాళ్లు నలమివానరులు♦నసురులతోడనే యడతురుబెట్టు
అటుపోర జర్జరితాంగులైనేల♦గుటిలదైత్యులుఁ గపికోటులుఁ బ్రెళి
దురములోఁబడియు నెత్తుఁరులు గ్రక్కుచున ♦

బారిఁబారి మూర్ఛలఁ బొంది యంతటను
దెలిసివానరులును దేవశత్రవులు♦కలిసికయ్యముసేయఁ గానిందుఁగపులు
దానవుతోనెత్తి దానవుద్రోసి♦యేనుఁగుతోయెత్తి యేనుఁగునేసి
తురగఁబుతోనెత్తి తురగంబునేసి ♦ యరదంబుఁగొనికరి నడరంటనేసి
కరినెత్తుకొని తురంగముఁబడవైచి♦తురగంబునెత్తి దైత్యునిడొల్లనేసి
యురుసత్త్వధీరులై యుగ్రతనార్చి♦తరుచరవీరులు దర్పంబుమెఱసి
పోరిఁబోరినిబ్బంగిఁదరిపుచ్చుటయును♦సురరిపుల్గొందలు క్రుక్కుటజూచి
రయమునఁగోపంబు రంజిల్లదైత్య ♦ చయమునువానర సమితిపైఁ గదిసి
ప్రదరంబులేసి చక్రఁబులనేసి♦గదలనొప్పించి ఖడ్గంబులద్రుంచి
ఖండితాలంబులఁ బీఁచంబులఁగాఁచి ♦ ఖండించిసురియల గండలుబరులు

కుంతశూలంబులగ్రుచ్చివానరుల ♦ నింతలింతలుచేసియెసఁగియార్చుటయు
నంతటఁబోవక యగచరులార్చి ♦ యంతంతకడరి దైత్యావళిఁబట్టి
తరుమండములఁ బర్వతప్రకరముల ♦ నురవడినెత్తి యత్యుగ్రతవైవ
బడియెడిదైత్యులు పాఱుదైత్యులును ♦

నుడుగక యందంద నారలు దైత్యులును
గలయంగనెత్తురుగక్కుదైత్యులును పొలుపరినేలపై బొరలుదైత్యులును
అందందనట్టలై యాడుదైత్యులును ♦ మ్రందిప్రత్యర్థులమఱచుదైత్యులును
నెక్కినరౌతుల నిటునిటుఁబడఁగ ♦ లెక్కసేయక కరాళించుగుఱ్ఱములు
పక్కరలూడంగఁ జఱచుగుఱ్ఱములు ♦ దిక్కులుసుడివడఁదిరుగుగుఱ్ఱములు
కీలెడలినక్రియుగెడయు గుఱ్ఱములు ♦ కూలినాశ్లేషదన్ను కొనెడుగుఱ్ఱములు
వికలంబులై పోరు విచ్చుగుఱ్ఱములు ♦ నొకరూపు నేర్పడకుండుగుఱ్ఱములు
కరములుదునిసినఁ గంపించుకరులు ♦ వెరవారఁగొమ్మలు విఱిగినకరులు
మరలిలంకకువెస మగిడెడికరులు ♦ తిరమేదిదిర్దరఁ దిరిగెడుకరులు
కొండక్రొవ్వడివడిఁ గూలెడికరులు ♦ కండతుండంబులై కలఁగెడికరులు
రథికసారథిరథ్య రహితరథములు ♦ ప్రథితంబుగాభువిఁ బడురథంబులును
వారగఁడ్లనుబడ్డ వరరథంబులును ♦ నారగఁదలక్రిందులగురథంబులును
కీళ్లెల్లఁదప్పి క్రుంగినరథంబులును ♦ క్రొత్తిళ్లెల్లఁద్రెల్లి పొ దనిరథంబులును
చాలంగనుగ్గునూచగురథంబులును ♦ నాలంబులోఁదఱుచగుటయుఁజూచి
సురఖేచరాదిక స్తోమంబు చోద్య ♦ తరమనియాత్మలోఁ తద్దయుమెచ్చ
నప్పుడుకినిసి నరాంతకుండార్పు ♦ లొప్పనిజాస్యంబు మఱివడిఁబఱపి
యసురులనోడకు డనుచువానరుల ♦ నసమునఁగిట్టి బెట్టగలించితాఁకి
నెలకొనియొక్కొక్క నిమిషంబులోన ♦ నిలఁగూల్చెనేడు నూఱేసివానరుల
సురపతిశౌర్యంబుసాంపారుచుండ ♦ గిరులప్రోయుచునేగినత్రోవలోఁ
దరుచరకోటులుఁ దలుచుగాబడుట ♦ నిరవొందవాడుపోయినత్రోవయొప్పె
నేవానరుఁడైన నేఁచికోపమున ♦ భావంబులోఁదన్నుఁ బరిమార్పుఁదఁలచు
నంతరంగముఁజొచ్చి యరయుచందమున ♦

నంతకుమున్ను తానకని నుక్కణఁచు
నేకపిమైనఁ దన్నిదురంగఁదలఁచి ♦ భీకరుండైగిరిఁ బెరుకంగఁజూచు
నంతికుమున్ను తానధికరౌద్రమున ♦ నంతంతడగ్గరి యతనిరూపణఁచు
నేబలీముఖుఁడైన నేపగ్గలించి ♦ తాబెట్టుగాఁగఁ బాదపమెత్తఁదలఁచు
నంతకంతకుహెచ్చి యతిభీషణుఁగ ♦ నింతకుమున్ను తా నతనినిగీటణఁచు
నంతటఁబోవక యాయముప్పేఁబఱపి ♦ యంతంతవునుగుంపు లైనవానరుల

ప్రేపులుద్రొబ్బలు పెల్లుగానురుము♦గావివిధములైనగతులఁద్రొక్కించు
గుండెలువగులంగగోలెమ్ములగలనొండొండఁదాఁకించియుర్వరఁ గూల్చు
నలుకతోఁబళయ కాలానలుపగిదిఁ ♦వఁ కొనియెందును దానయైనిండి
వానరవరసైన్య వనములువిఱుఁ ♦ మానకుగ్రతఁబవమానుఁడై మోవ
వానిశౌర్యంబును వానిశక్తియును♦వానరులెల్ల నోర్వఁగ లీకయపుడు
వికలులైయుండిరి విస్మితులగుచు♦సకలదేవతలును జలియించిరపుడు
పటుభీతిఁబొందిన ప్లవగసైన్యముల ♦ నటుపేర్చుచున్న నరాంతకుఁజూచి

—*: అంగద నరాంతకుల ద్వంద్వయుద్ధము :*—

యనయఁబు కోపించి యంబుదపటల ♦

మునమున్న సూర్యుండు మొనసినమాడ్కిఁ
గపిరాజతనయుఁ డంగదకుమారుఁడు ♦ కపిసేనలోనుండి కడఁకనే తెంచి
యోరినరాంతక యుగ్రతఁగపుల♦నిరసంబునఁబేర్చి యేలచంపెదవు
ఇంతచేసినను నీవిటుబ ట్టవై తె♦యంతకూరుఁడవైన ననిఁదాఁకుమన్ను
నసవుడునవ్వి నరాంతకుండనియె ♦ వనచర నీవెంత వాఁడవునాకు
నఖలదిక్పాలుర నడటడించితిని♦నిఖలదేవతల మన్నింపకేఁచితిని
అట్టినాతోడ నీవాయెదిరెదవు ♦ పట్టిచట్టలుచీరి పాఱవై చెదను
ననుఁజూతుగాకన్న నగుచునంగదుఁడు♦దనుజదశగ్రీవు దర్పంబుమాన్పి
పూనినఖరనూతిఁ బొరిగొనిపిదప♦నేనేగునపుడు నీవెఱుఁగవేనన్ను
ననుడుదానవుఁడు కాలాహి చందమున ♦

ముసిగొని యూర్పులు ప్రోయంగ వచ్చి
ఘనతరవిస్ఫులింగంబులు చెదర♦ననఖండబుతనశక్తి నంగదువైవ
గరుడునక్రౌంబు గదిసినంతటనె♦పరచినకాలసర్పంబునుబోలె
నదివజ్రనిభమైన యతనివక్షంబు♦గదసినయంతనే ఖడంబులయ్యె
వజ్రాయుధంబున వరశైలమఁచు♦వజ్రిచ దంబున వాలినందనుఁడు
అఱచేతనేవాని హయముమస్తకము♦పతీయలువార నిర్భరవృత్తినేసెఁ
జెచ్చెఱవేయంగఁ జేట్పడినోరు♦విచ్చుచునాలుక వెడలఁబెట్టుచును
వెరవిడికాళ్లును వెసఁదన్నికొనుచు♦ధరమీఁదఁబడిచచ్చెఁ దత్తరంగంబు
అటుతురంగమువడ్డనన్నరాంతకుఁడు♦చటులకాలానలజ్వలితాస్యుడగుచు
గెడయుమంచును బిడికిటమస్తకంబుఁ ♦

బొడిచియంగదుమూర్ఛఁ బొందించుటయును
అంతనెతెలిసి నరాంతకనీక♦నింతశక్తియఁ గలదేయనిపేర్చి
పెరిఁగినపిడ్డుగైన పిడికిటవాని♦వరశైలనిభమైన వక్షంబుఁబొడిచెఁ

బొడిచిన నెత్తురుల్ పొరిఁబొరిదొరఁగఁ ♦ బొడిపొడియైధరంబునుకలుసెదరఁ
గడుఘోరమైనసంగరభూమిలోనఁబడినరాంతకుఁడంతఁ బ్రాణములివ్వడిచె
నార్చిరిదేవత లామింటనుండి♦యార్చిరివానరు లవనితలమున
దనుజాధినాథుని తనయునిపాటు♦గనిమహోదరుఁ డుగ్రకరిఁబురికొల్పె
ననుజుండువడుటకు నడలుచువాలి♦తనయునేచుటకు నుద్దండకోపంబు
ముప్పిరిగొనఁగ నిమ్ములఁబరిఘుంబు♦ద్రిప్పుచుఁబఱతెంచెదేవాంతకుండు
రవిమండలముఁబోలు రథముగ్రథంగి♦నవనిగంపింపనుద్ధతిదోలుకొనుచు
ద్రిశిరముల్ ప్రతీక్ష్ణాస్త్ర తేజిగునవెలుఁగ ద్రిశిరుండుగవిసెనుద్దీప్తకోపమున
నప్పుడంగదుఁడుశాఖాయుత బగుచు♦నొప్పెడునొకవృక్షమురవడిఁ బెఱికి
యడరంగనార్చి దేవాంతకుపైవ ♦ నడుమనెత్రిశిరుండు నలగఁగనేసె
నేసినమీఁదికి నగసియంగదుఁడు♦గాసిల్లి శైలవృక్షంబులుమిగుల
నడరింపనపుడు దేవాంతకత్రిశిరు♦లెడబడఁగాఁద్రుంచి యొంతయుమించి
పరగించిరతనిపైఁ బటుతోమరంబు♦లరుదారఁగాఁజేరి యత్యుద్రగతను
నంతటఁబోపక యార్చుచుమతియు♦వింతగాఁబొదువుచు వేగంబుమెఱసి
యావాలిసుతుమీఁద నధికరోషమున♦దేవాంతకుఁడుపైచె దీపించివరిభు
దరమిడిసింహనాదఁబుసేయుచును♦దెరలకశరవృష్టి త్రిశిరుండుగురిసె
నురుదంతిగొలిపెమహోదరుండేఁచి♦పరగించెనతనిపైఁబటుతోమరములు
ఎనసిమువ్వురు దమయేపు చూపుటయు ♦

ఘనరోష మొదవ నంగదుఁడు కోపించె
ద-భోళిక్రియమహోదరునియేనుఁగు♦కుంభస్థలముదాఁకగుధరశృంగంబు
గెరలివేసినయది ఘీంకారమెసఁగ♦నొరలిగుడ్డులువెలి కురికిచచ్చుటయు
జయలక్ష్మీరాఘవేశ్వరుఁబొందఁగోరి♦ప్రియముసఁగైసేయఁబెట్టియదెరిచె
ననఁగనాకరితల యటువ్రస్సియొప్పె♦ననుపమఁబైన ముత్యంబులుసెదర
నంతటఁబోక దేవాంతకుప్రేసెఁ♦దంతిదంతమగల్చి తారాసుతుండు
అటువ్రేటుపడి వాతహతిఁజలియించు♦పటుసాలవృక్షంబు పగిదిదూగాడి
నెత్తుగక్కియు నెఱిసాహసమునఁజిత్తమొక్కింతగాఁజేసి యయ్యసుర
పరిఘుంబుగొనివ్రేసెఁ బర్వతతటము♦కరణినొప్పారు నంగదునురస్థలము
నంగదుఁడునుదాన నవనిపైఁ ద్రొమ్మిగి♦యంగముతోడ ధైర్యముచిక్కఁబట్టి
కోపించిదేవాంతకునిమీఁదనడువ♦దీపితాస్త్ర బుఁద్రిశిరుండుమూఁట
నావాలితనయుని నాత్మఁగైకొనక♦లావున ఫాలస్థలమునాటవేసె
నంతనీలుఁడును ననిలనందనుఁడు ♦ పంతంబుతోఁ దోడిపడిరఁగదునకు
నందునీలుఁడును మహాశైలమెత్తి♦యందంద్ర ద్రిశిరుపై నార్చుచుపైవ

{ హనుమంతుఁడు మొదలగువారలు త్రిశిరాది రాక్షసవీరులఁ జంపుట }

నళనిచందంబగు నస్త్ర బుఁదొడిగి ♦ త్రిశిరుండునగ్గిరిఁ దెగనేసెనడుమ
ధీరతవాటించి దేవాంతకుడు ♦ వారియెయ్యొప్పిన పరిఘుఁద్రిప్పచును
బలియుడై చనుదేర భవమానసూనుఁ♦ డలుకతోరాక్షసు నొడలఁజూచి
బెడిదంబుగావెసఁ బిడికిటఁబొడిచె ♦బొడిచిననప్పుడుపొరిఁబొరిఁబండ్లు [ను
డుల్లంగనోరుబెట్టుగ దెచ్చుకొనుచుఁ♦ ద్రెళ్లెద్రెళ్లెదైత్యుఁడుగ్రుడ్లుదిరుగవైచుచు
దేవతలార్భిరి దివిరుండియపుడు ♦ దేవాంతకునిపాటు తెఱఁగొప్పఁజూచి
త్రిశిరుండుకోపించి తీవ్రతనేసె ♦ నళనివేగాస్త్రంబు లన్నీలుమీఁద [చ్చి
దగవెడియునమహోదరుఁడుగ్రవేగ♦ మగునాక్కరికినెక్కి యార్చుచువ
కులగిరిపై వాన గురియుచందమున ♦ నలువుదీపింపంగ నతనిపైనేసె
నాసీలుఁడనువానియస్త్రంబులఁ♦ దానెంతయునుభిన్నతనుడునైనొచ్చి
యటుమూర్ఛనొందియు నంతనెలిసి♦పటుగతితోడ నభ్రంబునకెగసి
తరువులతోడ నుద్ధతిమీఁదికెత్తె ♦ ధరణీధరము మహోదరునిపైవై చె
వైచినదానిచే వారణయుక్తుఁ ♦ డైచచ్చెఁదలద్రవస్రి యమ్మహోదరుఁడు
ధరమీఁదనమ్మహో దరుఁడుగూలుటయుఁ ♦

దిరమైన కడిమితోఁ ద్రిశిరుండుపేర్చి
సరిగొందునసినెక్కి శరములునేసె♦నరవాయిగొనకయాహనుమంతుమీఁద
జెచ్చెఁజు బర్వతశిఖరంబునిఱిచి ♦ తెచ్చియారావణి త్రిశిరుపైవైచె
నదినడుమనెత్తుమురై రాలనేసెఁ♦ద్రిదశులువెఱఁగందఁద్రిశిరుండుపేర్చి
హనుమంతుఁడును దానియరదంబుమీఁది ♦

కనువారగాదాఁటి యత్యుగ్రముగను
సింగంబుగజములఁ జెలరేఁగివచ్చు♦భంగిరథ్యంబులఁ బటుగతిఁజంపె
నాత్రిశిరుండును ననిలజుమీఁద ♦ నాతతంబుగశక్తియడరించుటయును
బలుమఁటలెగయంగఁ బఱతెంచుదాని♦ బలువిడిఁబట్టి యప్పావనిద్రుంప
శక్తిద్రుంచిననిజశక్తివాటించి♦శక్తిజిహ్వయుఁబోలు చటులాసిఁగొనుచు
నచ్చెరువైన రయంబుసొంపార ♦ వచ్చియాహనుమంతు పఱిఁబుదాఁక
వేసినసతఁడును వెసనఱిచేత♦ వ్రేసెనారాక్షసు విపులవక్షంబు [కొం
దటువేఱ్వుపడితన యడిదంబుపైచి♦ కటిలరాక్షసుఁడు గ్రక్కునమూర్ఛ
ననిలజుండటుఁబడ్డ యడిదంబుఁబుచ్చు♦ కొనిబిట్టుగానార్చెఁగుంభినిపగుల
నాలోనఁదెప్పిరి యాత్రిశిరుండు ♦ వాలినపిడికిట వాయుజుఁబొడిచె [గ
హనుమంతుఁడంతనత్యంతరోషమున ♦ దనకటంబులుపొంగదర్పమొప్పుం

రూపించియావిశ్వరూపుమస్తకము నేపునఁద్రుంచుసొం‌ద్రుచందమునఁ
జెచ్చెఱనఱుజుని శిరములుమూఁడు ♦ నచ్చెరువైన యాయడిదమంకించి
తెగనేసెనాదైత్యతీవ్రకర్మ బు♦దగఁబుచ్చుకొనిత్రుంచుదైవంబుకరణి
దిశమభూ ధ్రాగంబుదివియుఘోషింప♦ద్రిశిరుఁడుభూస్థలిద్రెల్లెద్రెచ్చులయు
బటురౌద్రమునమహా పార్శ్వుండుగినిసి ♦

నిటులంబుబొమలును నెరిముడివడఁగ
నలరునెత్తుటఁదోఁగి యాశాకరీంద్ర ♦ కరభీకరంబైన కనకచక్రముల
నురుమణిప్రభల సత్యుగ్రమైయమునిపరుశూగ్రదండంబు పాటిగాగలిగి
యరుణపుష్పంబులనరుణగంధమున♦ నురుతరంబగుచునయోమయంబైన
యదభూర్క్ష భాసమూనోజ్జ్వలంబగుచు♦

నొదవుగదా దండ ముగ్రుఁడై తాల్చి
తనకోపశిఖిమండ దర్పమొప్పంగ♦హనుమంతుమీఁద రయ బునసడున
నెడసొచ్చియొక్క మహీధర బెత్తి♦యెడపకదైత్యుపై ఋషభుండువై చె
నడరియంతటిలోన నమ్మహీధరము ♦ దొడివడగదఁగొని తమురుగాఁవేసె
జటులతగదద్రిప్పి సమదుఁడై ఋషభు♦

బటుసత్త్వమున మహాపార్శ్వుండు వై చె
దానిచేవఱ్ఱు బుఁదాఁకియావృషభుఁడూనినమూర్ఛ నొక్కింతదెలిసి
యాలోనవేగ మహాపార్శ్వుతోఁన్మ ♦ త్రాలిఁపిడికిట వ్రయ్యఁదాటించె
దాటించుటయుగదాదండంబువిడిచి♦ మేటిసత్త్వముదూలిమేదినిఁబడియె
నాగాదాదండంబు నాఋషభుండు ♦ వేగఁబెకొనియార్చి వేసినదైత్య
వేసినవజ్రంబు వేటుఁగొండ ♦ తోరిమైతల తుమురుగాఁగూలె
నటుమహాధ్వనితో మహాపార్శ్వుండవని ♦

బటుభయంకరమృత్తి బడుటయుఁ జూచి
కరువవలిచేదూలు కారాకులనఁగ ♦ దరిగిదైత్యులు సలుదెసలకుఁజనిరి
ఆచందమునవార ణనుపైఁబడుటఁ ♦ జూచిన రోషవిస్ఫురణశోభిల్ల
మిడుకలోకములెల్ల క్రమింగెదననుచుఁ♦ గడగినక్రియ నతికాయుఁడుపేర్చి
వేయుసూర్యులభంగివెలుగుచుమిగుల♦నాయతంబైనట్టియరదంబునెక్కి
తనరార సింహనాదముచెలఁగించి ♦ తనపేరుసెప్పి యద్దఁడగోదండ
నిష్ఠురారావంబునిగుడఁగాలాగ్ని ♦ కాష్ఠంబులడగింపఁ గవయుచందమునఁ
గపినేనపై మహోగ్రంబుగాఁగవియఁగపులుసిశాటు నాకారఁబుఁజూచి
పటురౌద్రలీల నిప్పటికుంభకర్ణుఁ ♦ డిటువచ్చెనోయని యెంతయుబెదరి
గొందఱుమూర్ఛిల్లగొందఱువెఱువ♦ గొందఱువెఱగుచేగొనిచూచుచుండ

గొందఱు వాపోవఁగొందఱు గలఁగ♦గొందఱు రామచే కొనుమ్మ్రొక్కి
బర్వినభీతిమైఁ దఱు తెంచుకిపుల♦నుర్వీశ్వరుం డోడకోడకుండనుచుఁ
గలయలోకము లెల్లఁ గప్పిగర్జిల్లు♦ప్రళయావసరమేఘ పటలంబపోలె
బెడిదంబుగాఁ బేర్చిపృథులవేగమున♦నడతెఱచుచున్న దానవనాథతనయు
నగ్గలికయ లావు నధికక్రౌర్య బు♦సగ్గతియిను దవ్వులం దెవీక్షించి
యనయంబు వెఱగంది యప్పుడా రామ♦జనసాథుఁడా భీమఘుఁజూచిపలికె
బిడుగుమ్రోసినమాడ్కి బెడిదంపుమ్రోత ♦

నడరి వచ్చుచునున్న యరదంబుమీఁద
నింద్రచాపముతోడ నెనసచ్చునట్టి♦సాంద్రప్రభాయుత చాఁ మెప్పారఁ
బరిఘగదాప్రాస పట్టసశూఁ♦పరశుతోమర భిండివాలచక్రాది
వరదివ్యశస్త్ర నిర్వాహ బుతోడ♦నరుదైన సయట్టిసింహధ్వజంబొప్ప [స్ని
నలు వొందనార్చుచునలుగుసారథులతోలనొకవే యు తురగము ల్వా
మూనుకన్నులగల మూర్తియ బోలె♦వేడిమిదిక్కుల వెసచల్లు కొనుచుఁ
గపులఁదోలుచును నిక్కడపెచూచు మనుఁ♦విపరీతగతివచ్చు పిడెవ్వడని

{ విభీషణుఁడు శ్రీరాముల కతికాయుని ప్రభావముఁ దెలుపుట }

జేవయొప్పైత్యుఁడు దేవారిసుతుఁడు ♦ రావణుకంటెను రణగరిష్ఠుండు
చతురంగములయందు సమరంబు సేయ♦నతినిపుణుండు వీఁడవనీశతిలక
యరుదైన వేదశాస్త్రాదివిద్యలను♦బరిణతుండింతయుఁ బరత త్వవేది
లంకయీవీరుని లావునఁజేసి♦శంక లేకెపుడు నిశ్చలవృత్తినుండు
ననిమిషులలిగిన ననిఁజావకుండ ♦ పసజాసనునిచేత వరము గొన్నాఁడు
దివ్యాయుధంబుల దివ్యశస్త్రముల♦దివ్యమంత్రంబుల దీపించువాఁడు
మితియించాద్యనిమిషులనునూఱు♦మాఱులు గెలిచినమగటిమివాఁడు
వాసవువజ్రంబు వరుణపాశంబు♦నాసమవర్తి మహోగ్రదండంబు
ధనపతిగదయు నీతనిశస్త్రసమితి♦ననిశంబుగడుఁ బ్రబిహాతములైయుండు
మనుజాశనుఁడు ధాన్యమాలినియందె♦గనినపుత్రు డతికాయుండువీడు
ఈదానవునిచేత నీకపులెల్ల♦మీదినీనాయక మెనుగకమున్ను
సమరంబులోవీనిఁ జంపుటలెస్స ♦ యమితవిక్రమకేళి ననిచెప్పచుండ
పాడుతఁజటులగుణధ్వని దిక్కులద్రువ ♦ వాడిమ్మిమీఁట పచ్చుటఁజూచి
ఖండనోద్రగుండుగవయుండుగోము♦ఖుండనుజ్యోతర్ముఖుముది ముదుండు
మారుతాత్మజుఁడునుమైందుఁడునలుఁడు♦శరభుండునీలుఁడుశతబలిగజుడుబ
నాదిగాఁగలుగు మహాకపివరులు♦మీదినీజంబులు మీదినీద్రములు

వడి నెత్తుకొనిపోయి వానికి నెదురు♦ నడువంగ నటుచూచి నవ్వి దానవుఁడు
కలహవిక్రమకళా కలితసత్త్వములు♦ గలుగవుతోలఁగుడుకపులారమీరు
త్రిజగంబులను మెచ్చఁ దివిరివారాశి♦ నిజశరాగ్రంబున నిల్పినశూరుఁ
డతఁడెవ్వఁడిటుచూపుఁ డతనిపైఁగాని♦

యతులితంబైన నాయస్త్రంబువిడువ
దురమునను నింద్రజిత్తుఁడు గట్టినట్టి♦ యురగపాశంబుల నూడ్చుకొన్నట్టి [వ
యతఁడెవ్వఁడిటుచూపుఁడతనిపైఁగాని♦ యతులితంబైన నాయస్త్రంబువిడువ
మాఁడులోకంబులు మునుమిడిగెలిచి♦ వాఁడిమిమగటిమి వ్రాలినశూరు
నలఘుబాహోదీర్ణ నాకుంభకర్ణుఁ♦ దలద్రెవ్వ కేసి యొద్దికిఁ బేర్చియున్న
యతఁడెవ్వఁడిటుచూపుడతనిపైఁగాని♦ యతులితంబైన నాయస్త్రంబువిడువ
దేవదానవయక్ష దివిజులకాజి♦ భావింప నొక్కఁడై పరఁగినయట్టి
రావణునోర్చెద రణములోనను చు♦ సీవిధంబునలంక కేతెంచుశూరుఁ
డతఁడెవ్వఁడిటుచూపుఁడతనిపైఁగాని♦ యతులితంబైన నాయస్త్రంబువిడువ
ననిపెక్కుగర్వంబు లాడుచునున్న♦ దనుజాధినాథుని తనయుసిఁగట్టి
కడిఁదికోపమున వృత్రంబులుగిరులు♦ నుడుగక కపినాయకోత్తములై వ
నవియంతపట్టును నతికాయుఁడడనె♦ యనిరళమార్గణాహతిఁ ద్రుంచివైచి
గురుతరాస్త్రంబులఁగుముదునిమాఁట గరమ్ర శరపంచకంబునద్వివిదు
నరుదారమైందునై దఁ బ్మశేఖింట♦ శరభునిఁదొమ్మిది సాయకంబులను
ఘనతరబాణాష్టకంబున గజునిఁ♦ గినసిబెట్టుగ నాలుగిఁటగవాతు
గవయువినెనిమిది ఘనసాయకములఁ♦ దవిలిజ్యోతిర్ముఖదశమార్గణముల
బలుశాండముల శతబలిఁబడేనింట♦ నెలమితోసిఁదని నిరువదేనిఁటఁ
బెడిఁదంబుఁగానేయఁ బృథివిపైనొరగి♦ కడుమూర్ఛనొంది రాకపివరులెల్ల
దివిజులు వెఱగంది డివిఁడుండిచూడఁ♦ దవిలి వెండియును నుద్దండకోపమున
మృగములఁదోలెడి మృగపతిమాడ్కి♦

నగచరావళిఁదోలె నతికాయుఁడపుడు
తోలియువన్న నెదురొక్కనుకపుల♦ నేలనుఁగూల్చుచు నిగిడిరామునమ
బగతోడిభక్తి నప్పర మీశువలనఁ♦ దగము క్తిగలుగు నింతటనితలఁచి
నిగిడియారాఘవునికి నతికాయుఁ♦ డడగలని తెగువమై ననియెనవ్వుచును
రామయీసమర ధరాస్థలిలోన♦ నీమగటిమిచూపు నిక్కంబునాకు
నెంతటివాఁడవో యెన్నఁడనిన్ను♦ నింతటివాఁడని యెఱుఁగరెవ్వరును
మాతండ్రికతమున మానిసివైతి♦ మాతండ్రికతమున మహిరాజవైతి
యమరేంద్రయమవరుణాదిదేవతలఁ♦ గుమిలోననొక్కఁడవు గావుని న్నెదుర

గడముట్టశూరుఁడై కదిసినవానిఁ ♦ గడిమిమైనెఱుఁగఁ గవియుదుగాక
యేనునీమగతనం బెఱుఁగనేముందు ♦ మానాభిమానములుజీకుఁగలవె
గణుతింపనన్నెఱుంగవుగాకనీవు ♦ గుణహీనుఁడవుసత్త్వగుణమెందుగలదు
ఏజాతిఁగలవాఁడ వేమిచెప్పెడిది ♦ రాజకులాచార రతుఁడవేనీవు
అనఘుమానస మానసాటవుల్దూరు ♦ ననుఁజేరిపోరాడ నాయీడుగావు
గొనిరోవివేలాద్రి గుహలలోనుండు ♦ ననుఁజేరిపోరాడ నాయీడుగావు
సనకాదిమునియోగిసదనమల్చొరుము ♦ ననుఁజేరిపోరాడ నాయీడుగావు
కాషాయవస్త్రసంకలితులై విగత ♦ దోషులై భవరోగ దూరులైపోయి
కూరలుగాయలు కూళ్లుగాఁగుడిచి ♦ నీరసాహారులై నిష్ఫలడస్సి
ఘోరాటవులలోనఁ గ్రుమ్మురుచున్న ♦ వారిలోపలఁబోయి వర్తింపుమీవు
కలహవిక్రమశక్తికడనటలేదు ♦ తలపోసియెఱుఁగుదు తగిలినీలావు
నాగనాంటివాఁడవై యుండెడినీరు ♦ జగతిలోసికపి సైన్యంబుగలిగె
దిక్కువ్వరునులేక తిరిగెడినీవు ♦ దిక్కయ్యెనిప్పుడు దినకరాత్మజుఁడు
ఎక్కడగురుఁడనియెఱుఁగనినీకు ♦ నక్కడగురుఁడు విశ్వామిత్రుఁడయ్యె
నాకదేశమునులేక యుండెడునీకు ♦ నకలంకమగునయోధ్యాదేశమొప్పె
నివినీకుఁ బెద్దగా నిచ్చలోనుబ్బి ♦ తివిరకునీవింక ధృతిపెంపుఁదూలి
చలియించిమీనమై సకలవారిధులు ♦ సొలవకచొచ్చిన జొత్తుగాకేమి
తలఁపునీమీఁదిదె తప్పదునాకు ♦ పలుకులేటికినిన్ను బట్టెదవెదకి
తలఁగ్రుచ్చికూర్మమై ధరణిలోపలికి ♦ సొలవకవచ్చిన జొత్తుగాకేమి
తలఁపునీమీఁదిదె తప్పదునాకుఁ ♦ బలుకులేటికినిన్నుఁ బట్టెదవెదకి
యలిగినరాహుంబ వైరసాతలము ♦ సొలవకచొచ్చిన జొత్తగాకేమి
తలఁపునీమీఁదిదె తప్పదునాకుఁ ♦ బలుకులేటికినిన్నుఁ బట్టెదవెదకి
చలమునవికృతవేషమున నెందైన ♦ సొలవకచొచ్చిన జొత్తుగాకేమి
తలఁపునీమీఁదిదె కుప్పదునాకుఁ ♦ బలుకులేటికినిన్నుఁ బట్టెదవెదకి
కడుగుజ్జువైనీవు కార్పణ్యవృత్తిఁ ♦ బొడవేదిపోయినఁబోదుగాకేమి
తలఁపునీమీఁదిదె తప్పదునాకుఁ ♦ బలుకులేటికినిన్నుఁ బట్టెదవెదకి
ధారణీసురవేషధారి కుఠారి ♦ నైరాజసంహారి నగుదుగాకేమి
తలఁపునీమీఁదిదె తప్పదునాకుఁ ♦ బలుకులేటికినిన్నుఁ బట్టెదవెదకి
అచ్చెరువగు నరుణాంబుధిలోనఁ ♦ జెచ్చెరనిన్ను మోచియుండేలియాడుఁ
బరికింపనలవట పత్రంబుగాదు ♦ కరముభీమణము నాకంకపత్రంబు
దురమునననునీకుఁ దొడరంగరాదు ♦ నరగర్వమునకెందు బ్రాలినవాఁడ
పనిపేర్చిపలికెదు నయ్యతికాయ ♦ ఘనగర్వమునకు లక్ష్మణుఁడుగోపించి

—:* లక్ష్మణాతికాయుల ద్వంద్వ యుద్ధము *:—

యోరివిశాట నేనుండరాఘవుని ♦ తోరణంబొనరింపఁ దొరకొనేల
నాదెసఁజక్క నై నడతెమ్మనిన్ను ♦ నాదుబాణముల భగ్నంబుచేసెదను
అనిదానవునిగుండె లవియునఁదంద ♦ ఘనగుణధ్వనిచేసి కదిసినవాఁడు
నారభసంబున కాశ్చర్యమంది ♦ క్రూరాస్త్ర మొక్కటిఁ గొనియార్చిపట్టి
నిలునిలులక్ష్మణ నీవుఁబాలుఁడవు ♦ వలదంతసీకంఁటి బ్రాలినవాఁడ
నావరశరఘట్టనంబు సహింప ♦ నీవసుంధరయొండె హిమగిరియొండె
రావణుండెత్తిన రజతాదియొండె ♦ దేవతలున్న ధాత్రీధరంబొండె
నంజకకొరువిల్లు నడఁచిగర్వమున ♦ రంజిల్లుమీయన్న రాఘవుండొండె
గాకనన్నని మొనఁ గదియశక్యంబె ♦ నీకునాముందట నిలువంగఁదర మె
యీవరబాణంబు నిటనిన్నుఁగట్టి ♦ బ్రతాకెడునీదు రక్తంబుసోమ్మి
యనిదురహంకృతి నాడిననతఁడు ♦ దనుజుఁడునీకు వృథాగర్వమేల
పోరనీలావు చూపుదుగాకనీకు ♦ నీరిత్తమాట లింకేలనాయెదుట
దీవునుశస్త్రాస్త్ర నిచయంబుతోడ ♦ నీవిధంబున రథమెక్కి యుద్ధ మొత్తి
మానకయిటఁబోటుమగవాఁడపోలె బూనియున్నాఁడవిప్పుడునిశాచరుడ
యనవుడుకోపించి యతనిపైనేసె ♦ దనచేతిబాణ ముద్ధతివాఁడు గొడఁగి
యేసియార్చిని దితినింద్రాదిసురులు ♦ నాసమయంబున నాశ్చర్యపడఁగ
వదలక రాఘవేశ్వరుననుఁజుండు ♦ నదియర్ధచంద్ర బాణాహతిఁ ద్రుంచి
గరవాలచక్ర భీకరభిండివాల ♦ పరశుశూలప్రాస పట్టసగదలు
ముసలంబులును గాఢముద్గరంబులును♦నెసఁగెడుశక్తు లనేకవిచిత్ర
వివిధాయుధంబులు వెలుఁగనేతెంచి♦రవిరళోత్సాహంబు లడరంగనంత
దనుజులునానాస్త్రతతులతోఁగూడ ♦ దినకరప్రభగల తేరుతెచ్చుటయు
రమణీయరశ్మాంశు రాజివిరాజి ♦ తములైన కర్ణావతంసబులమరఁ
బదికంఠముల రత్నపదకమ్ములాలఁ ♦ బదిముఖంబుల వింతపంతమ్ములనర
మహనీయ కేయూరమణికంకణాది ♦ బహుభూషణాంకిత బహుదండముల
శరశరాసనఖడ్గ చక్ర సిపరశు ♦ పరిఘాదిసాధన ప్రకరంబు మెఱయ
దివిజారిచెఱఁబెట్టి దినకరునొకని ♦ దివినొక్కదినమణి పరుగుచున్నాఁడు
తలఁపఁదక్కినభానుదశకమోయనఁగఁ♦దలకొనికోటీర దశకంబు వెలుఁగ
నంతనాదశకంఠుఁ డారఁ బెక్కి ♦ దంతిరధ్వాశ వదాతులునడవఁ
బటుతరలిస్సాణ భాంకారపీఢ ♦ భటసింహనాదారి బహునినాదముల
విలయకాలాభీల వేళఘూర్ణిల్లు ♦ జలరాశితోలంక నరివోలుచుండ
నవిరళవంది జనావలివినుత ♦ రవముతోడుద నుత్తరద్వారమపుడు
బలువడివెలువఁబి పొలస్త్యముఖ్యుఁడలుకయుద్ధోన్మత్తు నావిరూపాక్షు
మత్తునివీక్షించి మహిప్రవ్యవహార ♦ నొత్తిలియార్చుచు నోలినాలంక
వెడలంగరవిదీప్తి వెలవెలఁబాఱె ♦ నడరిదిక్కులనిండె నంధకారంబు
ధరణిగంపించె రథంబులువితేగెఁ♦దురగంబులొఱిగె నెత్తురువానగురిసెఁ
గడుఁగీడుశకునము ల్గానఁగఁబడినఁ ♦ డిమిడి పక దశకంధరుండడరె
లంకేశునానా బలంబులఁజూచి ♦ పంకజకర్ణుని భాండంబువగులఁ
నిగుడునార్పులతోడసఖలవానరులు♦నొగిపీఁకతోఁదాకి రుగ్రదానవులఁ
గలుషించియాలోనఁ గపిసేనగట్టిబలములు నెరయంగఁబంతములొరయఁ
గఱకురాక్షసులును గ్రమ్ముగనేయుదురు ♦

నెఱకులుదూరంగ నిశితబాణముల
ముసలతోమరశక్తి ముద్గరచక్ర ♦ విసరములైవ్రాతురు వీఁకకఁబెల్లేచి
యంకుశకుంత శూలాదులఁబొడుతు♦రంకించివేయుదు రాభీగదల

నడిదములల్లిపిం దియలుకనంగములు ♦ కడిఖండములఁ జేసికడిమిఁజూపుదురు
కపులునుగుపితులై కడిమివాటించి♦విపులశై లంబుల వృక్షజాలములఁ
బడదంతనఖవాల పాశహ స్తముల ♦ సదయులై యారాక్షసావలినెల్ల
శిరములఁ గరములు చేతులుమాతు♦లురములు బాహుశ్రలోష్ఠకంఠములు
ద్రెంచియునొంచియుఁదీవ్రవైఖరులఁ♦జించియువంచియుఁజిదిమియు నదిమి
తరమిడినిబ్బంగి దనుజులనొంపఁ ♦ దరుచరావలిఁజూచి దనుజేశుఁడంత
డారుణాకృతివత్సదంతాశ్వకర్ణ♦ నారాచభల్లాది నానాస్త్రవితతి
నగచరరుధిరంబు నవనిపైఁదోరుఁగ ♦

నిగుడించియొక్కొక్క నిశితబాణమున
గపిపంచకంబును గపిసప్తకంబుఁ ♦ గపినవకంబును గదనరంగమున
గుదులుగ్రుచ్చినక్రియఁగూలనేసియునువదలకతరచరులైచు శైలములు
ఘనశరుల్మగలము ల్గానేసిమిటియుఁ ♦ గనలియేసమ్ముల గంధమాదనునిఁ
బదునెన్మిదింటను బనసునిమటియుఁ♦బదియింటనీలునిఁ బదియింటనలునిఁ
ద్వివిదునాఁటి టను వినుతునేడి టఁ ♦ బవనన దను లిరువదిటగవాఁటు
నైదైదులనుమొందునైదిఁటఁగుముదు నైదింటగోముఖునైదిఁటఋషభు
నేడిటశరభుఁ బదేడిఁటగజుని♦నేడమ్ములనుబృథు నేడి టహరునిఁ
దరిమిగొక్కు మ్మడి దారునిగ్రథునిఁ ♦ జెరిమూఁట సాయకాశీతిన గదుని
డక్కినవనచగతతి నిలఁగూలఁ ♦ బెక్కుబాణంబులఁ బోర్చియుగ్రతను
వేసనేసెమగటిమి వీరతోమెఱయ♦నసురేశుమునుమన న దండకపులు
నడుములఁనిశిత బాణంబులవిఱిగి ♦ పడువారునిలలేక పడితూలువారు
నురుములుద్రయ్యలై యొగిగూలువారు ♦

చరణము ల్తునియలై సరి ద్రమ్గువారు
చేతులుదెగువారు శిరములుపగిలి♦భూతలంబునఁబడి పొరలెడివారు
గళము లూరులును జఘలుద్రెవ్వనొచ్చి
పలుగూఱుమూల్గుచు బడియెడివారు

నంగంబులివియవి యనియేరుపడక ♦ సంగరాంగణమునఁ జచ్చినవారు
బాణములాడినఁబఱచుచునడుమఁ♦ద్రాణములోయియుర్వరఁబడువాకు
నయ్యండనప్పు డయ్యసురేశుఁజూచి♦చయ్యనరఁమున సైరింపలేక
వానరుల్వాతెరి వసుధగంపింప ♦ దానవేంద్రుండును దవిలివెన్వెంట
బఱవిడినేతేరఁ బాఱనేమిటికి ♦ నిలునిలుండనిపల్కి నిలువక పాఱు
సేనలఁగావ సుషేణునినుచి♦భానుసూనుడు వృక్షపాణియైనడచె
తరుశిలాహస్తులై తరుచరపతులు ♦ నిరుగెలఁకలవెనక నేపుదీపించి

నముమనాఁతడుసింహనాదంబుచేసి♦ తొడరి లాగ్ని రుద్రునివిధంబుననువృక్షశాడనముల వెసఁజంపిచంపి ♦ వృక్షశిలాఘోర వృష్టినందంద రాక్షసబలము పై రయమునఁగురియ♦రాక్షసవరులు శర బులుపగిలి కలిశోగ్రహతిభగ్నకూటంబులైన♦ కలశైలములభంగిఁ గూలిరిమతీయు రవినందనుఁడు క్రోధరక్తాక్షుఁడగుచు ♦ నవనిధరాభీల హస్తుఁడై నడవ

—:* సుగ్రీవునిచేవిరూపాక్షుఁడుమొదలగు రాక్షసవీరులు చచ్చుట *:—

నఁతవిరూపాక్షుఁ డధికరోషమునఁ♦

బాతంబుమెఱయంగఁ బయిఁదేరువఱపి
విలుగుణధ్వనిసేసి విపులనిశ్చాత ♦ తులితంబులగు వాఁడితూపులనేయ నవిలెక్కసేయక యరదంబుపైకి♦ రవిజుండులఘించి రథసూతహరులఁ బృథివీధరంబునఁ బృథుశక్తితోడఁ ♦ బృథివిపైఁబడనేయఁ బృథివికినతికి విరథుఁడయ్యెను దైత్యవీరుండువివిధ♦

శరము లేయుచుఁబాద చారియైనిలువ
నమరారిపనుపుననఖలాయుధములుసమకూర్చిమావతుల్సమదసామజము దెచ్చినవెసనెక్కి దీకొనికపుల ♦ విచ్చలవిడిసేసి విక్రమంబెసఁగ నుగ్రదానవులార్వ నుగ్రబాణముల ♦ నుగ్రాంశుతనయుపై నురవడిసేసె నరక్క జంబుగ విరూపాక్షుండుమతీయుఁ♦

బెక్కాయుధంబులఁ బెక్కుభాఁతుల
వసమరనేయంగ వసుధగంపింప ♦ వెసఁబాఱుతనవారి వెఱవకుండనుచు నలుకతోసుగ్రీవుఁ డతనినిర్జింపఁ♦దలపోయఁగ్రక్కునఁడన్దరుచరోత్తముఁడు విపులవృక్షమునదద్వారబుశిరము♦గపితుఁడై యేయంగ గుంభంబుపగిలి తఱుచుగాశోణిత ధారలుదొరుగ♦బిఱ్ఱదికినొకవింట దెట్టొనరించి యదిమొగ్గనేలకురుయ్యసురయుదాఁటికదురుచుభేటకఖడ్గముత్ గొనుచు మర్కటపతిదాఁకెమర్దించివాని ♦ నరక్కసూనుఁడు వై చెనతుల్యశైలమున నక్కొండఁదెగవ్రేసెనడరిదానవుఁడు ♦ రక్కసుఁబిడికిట రవిజుండునొడిచె నాలోనఁగరవాలమంకించియసుర ♦ వాలితశ్మనివ్రేసె వడిచెడకపుడు పిడికిటిపోటునఁ బెలుచదానవుఁడు ♦ నడిదంబువ్రేటున నరక్కనందనుఁడు నొక్కటఁబడియంత నొక్కటదెలిసి♦

యొక్కలాగునఁబోరి గొనినుక్కుమిగిలి
యప్పుడుసుగ్రీవుఁ డఱచేతవ్రేయఁ ♦ దప్పించుకొనిహేతి ననుజుండువ్రేసె నరవాలనిహతి కగ్గదిదప్పనటకి ♦ కరహేతిజడిసిపోఁ గపిరాజువ్రేసె మగటిమితోనంత మల్లయుద్ధమున ♦ మిగిలినవెరవుల మొఱసిపోరుచును

దినవల్లభులభంగిఁ దేజరిల్లుచును♦ గనలుకాలాగ్నుల కరణిమండుచును
బలిబిడౌజులమాడ్కి బాహుగర్వములెలయుచునిరుపురువిజయంబుగోర
నక్కజంబగుశక్తి నటిచేతనినజ♦ మొక్కలంబునవాఁడు మూర్ఛిల్లవ్రేసి
కరవాలహస్తుఁడై కపులపైఁబాఱి♦దరణిజుండాలోనఁ తనమూర్ఛ దెలిసి
పటి తెంచి నిర్ఘాతపాతమైనట్టి ♦ యటుచేత నావిరూపాక్షువక్షఁబు
నెటిలాపుతోనేయ నెత్తురుగ్రక్కి ♦యటులుచుధరఁగూలె నుగ్రదానవుడు
తరుచరుల్చెలఁగిరి దానవుల్లఁగి ♦ తిరుగుడువడిరంత దీనాస్యులగుచు
రాక్షయుద్ధోన్మత్తుఁ జూచిరావణుఁడు ♦

తక్కనికడకయెంతయుఁ దోఁపఁబలికెఁ

గంటెయాసుగ్రీవకడిమివిరూపాక్షుగల నగరంగమున
బడిరనేకాసురభటులునుబెక్కు♦మడిసెఁగుంజరములుమడిసెనశ్వములు
విఱిగెరథంబులు విరిసెమూఁకలును♦నటుకనొప్పించుచు నున్నారుకపులు
సమయంబునీకిది సమరంబుసేయ ♦ సమరాంగణంబున సమయింపురిపుల
ననవినియనిగూలియఖలేశుఁడైన♦మనుజేశుఁగలయుంగ మదిసిగ్గొయించి
తరుచరాసీకంబు దరియంగఁజొచ్చి ♦ శరగదాఖడ్గాది సకలాయుధముల
నడరివిరూపాక్షు ననుజుఁడుకపుల♦గడిమిమైనొప్పింప గనిభానుసుతుఁడు
నగమెత్తివైచిన నడుమనెదానిఁ ♦ దెగనేసెనజుఁడాదినకరాత్మజుఁడు
తనరసాలమువైచె దానిదానవుఁడు♦దునియలుగామూఁడు తూపులనేసె
లక్ష్మించిబాణజాలము లేయఁజుండ ♦ రాక్షసులదరంగ రథముపైకుతీకి
భానుసూనుఁడువాని పరిఘాయుధమున♦వానికేతువువిల్లువడిద్రుంచివైచి
రథసూతుఁదెగవ్రేయ రయమునవాఁడు♦పృథుగదాపాణియైపృథివికిదాటి
యిరువురుపోరాడి రిలచలియింపఁ ♦ బరిఘగదాభీల బాహువుల్మొఱయఁ
గంఠీరవంబుల కరణిగర్జిలుచుఁ ♦ గంఠముల్వదనము ల్గరములుసములు
చరణముల్ఖములుజానుజంఘములఁ♦నురములువెన్నులసూరులుభ్రేళ్లు
బరులునుబిరుదుజబ్బలు మధ్యములును ♦

శిరములుఁజెవులును జెక్కులోష్ఠములు

వరుసతోనపురు రవడిదాఁకితాఁకి ♦ వెరవులుచిత్రము ల్వెసఁగల్గుచుండ
సరిగాఁగనత్యంత సాహసలీల ♦ విరువురుఁగోరి రనేకమార్గముల
నాలోనఁ బరిఘగదాభీలహతుల ♦ వాలుదుగొక్కట ల్వాలియాలోనఁ
గడిమిమై నొండొరుకంటెముద్దలిపి ♦ వడినార్తరాతియు వసుధగంపింప
దానవుండురుగదా దండంబు రెండు ♦ సేనలవారు నచ్చెరువందఁద్రిప్పి
భానుజుఁబడవైచెఁ బడిలేచివచ్చి♦వనజాప్తసుతుఁడేసెఁ బరిఘుంబుద్రిప్పి

దనుజాంగనిహతి దత్పరిఘుంబుదునియఁ ♦
గనలుచుదనుజుండు గరవాలమునను
వనచరపతివైవ వడిఁదత్కృపాణ ♦ మినజుఁడుగొనిదీప్తు లెనఁగనంకించి
వికలమైధరఁడొల్ల వ్రేసెదై తేయు ♦ మకరకుండలదీప్తి మయమస్తకంబు
కనుఁగొనివిరిగి రాక్షసులురావణుని ♦ వెనుకకులంకకు వెసఁ బాఱిరపుడు
బలగర్వమెసఁగసుపార్శ్వుఁడంగదుని ♦ బలుసేనపైఁగిట్టి పటుసాయకముల
వానరశిరములు వడిఁగూలనేసి ♦ తోనహస్తంబులు ద్రుంచెఁగొందఱను
గొంతఱి బాహువుల్ ఘోరబాణముల ♦ నఁదందతునఁ మాడెనంతవానరులు
నానిశాచరునకు వనిఁబాఱఁజూచి ♦ వానితేజికిదాఁటి వాలినందనుఁడు
పసయేరుపడవాని పరిఘాయుధ బు ♦ వెసఁబుచ్చుకొనినేల వివశుఁడై శూల
వడినేసె నాజాంబవంతుండునొక్క ♦ వెడఁదపాషాణంబు వీకతోఁనెత్తి
యరుదారనంకించి యఁద బువిఱుగ ♦

హరులుసూతుఁడు జావ నలుకతోవ్రేసె
దనుజుఁడాలోఁదేరి దశసాయకములఁ ♦ గనలుచునంగదు ఘనభుజంబేసి
యంబకత్రయమున నధికరోషమున ♦ జాంబవంతునినేసి చలనంబునొంద
నేసెనవాతుని నిషుపంచకమున ♦ నాసమయంబున నంగదుఁడలిగి
వజ్రసన్నిభమైన వడిఁగిట్టిపాఱువ ♦ వజ్రాఘాతాఁకున వసుధాధరంబు
వసుధఁగూలినక్రియవాఁడాజిఁగూలె ♦ నెసఁగదేడతలార్చి రేచిమిన్నద్రువ
నంతరాక్షసబలం బతిభీకరాఘ ♦ నంతయుఁజూచి దశాననుండనియెఁ
బరుషవిక్రముఁడు సుపార్శ్వంబుమడిసె ♦

నురుబాహుబలుఁడు యుద్ధోన్మత్తుఁడిల్లె
ననిఁగూలెనా విరూపాక్షుఁడుమతియు ♦ ఘనమైనరాక్షసుల్లడతేరిరింక
బలసమన్వితులైన పార్థివసుతుల ♦ బలుఁడిడిగెలిచి నాబంధులవలన
నెలకొన్నశోకాగ్ని నెరియునీలంక ♦ గలవారివగపెల్లఁ గడఁకతోఁదీర్తు
నవిరళత్రిధర్మైక మూలంబు ♦ నవజయోన్నత లక్ష్మణపాండంబు
భానునందనముఖ ప్లవగశాఖంబు ♦ మానవపతికీర్తి మంజరీకంబు

—:* రావణుఁడు రామలక్ష్మణులపైఁ గదియుట *:—

ప్రకటసీతానామ ఫలభాసురంబు ♦ సకలామరాశ్రిత చ్ఛాయంబునైన
రామద్రుమంబేను రయమునఁబెఱికి ♦ నామనోదుఃఖంబునకు మందుచేసి
యెసఁగదజగములో నిను చునప్ప ♦ డసులేకుండఁదిక రోపాయత్తుడగుచు
సారథికనియె నీచతురతమెఱసి ♦ తేరురాఘవులపైఁ దీవ్రతఁబఱపు
వారిఁజంపెదనోడు వారాజిఁబడిన ♦ తారేగుదురునిచ్చి తరుచరుల్చెదరి

యనవినివాఁడట్లయరదంబుపఱపె ♦ ఘన మేమిరవము లుత్కటముగా జెలఁగ
సాయకాసనధను ర్జ్యానినాదంబు ♦ ప్రమోయంగ నిస్సారణముబోరుకలుగ
నందిమాగధనూత వరనుతుల్మించ ♦ నందందనిజసేన యూర్పులప్పొంగఁ
దరుచరసేనపై దారుణాస్త్రంబు ♦ లరుదారనిగుడించె నద్దశాననుఁడు
అజనిర్మితంబులా నాబాణతతుల ♦ భువబలంబులఁదూలి భూరిసత్త్వులును
నేలఁగూలిరిపెల్లు నిఖిలప్లవంగు ♦ లాలోనరఘురాముఁ డనుజుండుదాను
గోదండపాణులై కోపించినిలిచి ♦ రాదశాననుఁడును నలుకమార్కొ వఁగ
నుడువీథి ఖవియంగనుదధులుగలఁగఁ ♦ గడుతేర్చిదిక్కుంభికర్ణములు వ్రగుల
నడరురామునిధనుర్జ్యా ఘోషమునకు ♦

గడుమాన సంబులు గలగి రాక్షసులు
గుపితదశగ్రీవ కోదండము క్త ♦ తపనోగ్రపాయుక ధ్వనికివానరులు
భయమందిధరణిపై బడిరియుక్కడగి ♦ రయమారనాలోన రామలక్ష్మణులు
రవిసుధాంశులభంగి రాగిలికదియ ♦ దివిజారి రాహుప్రదీప్తుడైకవిసె
నంతనాలక్ష్మణుం డతితీవ్రవిశిఖ ♦ సంతతులేసె దశగ్రీపుమీఁద
నడుమనతెగనేసి నాకేశవైరి ♦ కడిందిబాణముల నుత్కటముగామఱియు
నొక్కొక్కశరమేయ నుగ్రుఁడైవాని ♦

నొక్కొక్కశరమున నొగిద్రుంచివైచి
మూఁడుసిశరము లిమ్ములవడినేయ ♦ మూఁడుమూఁడమ్ముల మురియలుచేసి
పదియమ్ములేసినఁ బదియింటవానిఁ ♦ జిదురుపలైధరఁ జెదగిపోనేసె
నూఱేసియేసిన నూతనగతుల ♦ నూఱునూఱమ్ముల నుగ్గుగావించి
సొమ్మితినటురణస్థలిఁజిక్కువఱచి ♦ రామచంద్రునితోడ రణముసేయుటకు
దనుజాధినాథుఁ డుద్ధతిసేయుదేరఁ ♦ గనుగొనిసమవర్తి కనిపాయుకరణిఁ
గనునికనిఁజెదరిమర్కటులనిఁబాఱఁ ♦ గనికన్నగవఁగెంపుగడల రాఘవుడు
విల్లందిదివిజులు పినుతింపధరణిఁ ♦ దల్లడపడఁదాఁకె దానవేశ్వరుని
ముఖములఁగోపంబు ముడివడినతఁడు ♦ నఖిలలోకాతి భయంకరంబుగను
రామునిఁదాఁకె నారామరావణులు ♦ భీమాట్టహాసము ల్బెరయించిమించి
సైన్యద్వయంబున సరిహార్పులెఱఁగ ♦ ననోన్యకార్ముక జ్యానినాదములు
పరువడి రశదిశాభాగంబులందు ♦ మొఱయఁ బరస్పర ముక్తబాణ బు
ల్లొడ్డొటితోదాకెనుగ్రపురవము ♦ మాడుమంటలున భోమ డలినిండ
సరినొప్పిమురువుర శరలాఘవములు ♦ గరలాఘవంబులకరణి నొండొరులు
మెచ్చుచునొండొరు మీఱువైచిత్రి ♦ కచ్చెరువడుచును ననిసేయునపుడు
త్రోణిశునైనొక్క ఘోరతమిస్ర ♦ బాణంబునిగుడించెఁ బంక్తికంధరుఁడు

ఆకాండమడరిన నఖలవానరులు ♦ చీకటిగప్పి నిశ్చేష్టితులైరి
అప్పుడుగన్నులఁ బడకఁగొజాయు♦లొప్పారరఘురాముఁడుగ్ర బాణములు
పదిపదులేసినఁ బటుభల్లసమితిఁ ♦ ద్రిదశారివానినిఁ దెగనేసిమఱియు
నిశితబాణములేయ నృపుఁడర్ధచంద్ర ♦ విశిఖంబు డిగించి వేగంబత్రుంచి
యసురేశునిఖలావయవములుదూర♦నసదృశంబగునట్టి కాస్త్రములవ్వఁజెఁ
రౌద్రబాణంబంత రాపఁగఁడేయ ♦ రౌద్రబాణంబున రఘురాముఁడేసె
అవిరెండుననోన్య హతములైపడఁగ ♦ నవనీశదరుజేశు లాలోనఁ గినుక
దివిటియొండొరులేయు తీవ్రబాణములు♦ దివినిండఁగప్పినఁదిమిరంబుగప్పి
రణములోనప్పుడురయమునమ్రోఁగు♦ గుణరావముల చేతఘూర్ణిల్లుచున్న
యురుచాపసారరయగమునఁ నెగయు♦ శరవీచులొగిఁ దరస్పరఘట్టనముల
విరియంగ దైతేయవిభుఁడుకోపించి ♦ నరనాథునురమీఁదఁ నారాచసమితి
నదియుండెఁ సీలోత్పలావలికరణిఁ♦ గదిసిరాముఁడు చండకాండముల్దొడిగి
కవచంబుసించి వఱీముగాడనేసె ♦ దివిజారియప్పు డెంతేనొచ్చి మఱియు
నహిశిలీముఖములనడరి పదోన ♦ యహిపాంశకులనాథుడవ్రి దెవ్వనేసె
నాసమయంబున నమరేంద్రవైరి ♦ యాసురసాయకం బడరింపఁబెక్కు—

ముఖముల శార్దూలముఖము లునుష్ట్ర ముఖములుసూకరముఖములునురగ
ముఖములు కరినైరి ముఖములు దంతి ♦

ముఖములు ఘనగృధ్ర ముఖములు దనరు
ఘనశిలీముఖములై కడఁబెర్గినిగుడఁ♦ గని వానిదునుకలుగాఁజేసిమఱియు
జగనాథుఁడాగ్నేయసాయకం బేయఁ ♦

గనుఁగొని నెందు నల్లా—ముఖాస్త్రములు [కములు
మహితవిద్యున్ముఖమార్గణ బులును♦ గ్రహాముఖంబులుగలుగుఘనసాయ
మిహిరముఖంబుల మెఱయు బాణములు ♦

దహనముఖంబులై తనరుశస్త్రములు
నగుచునచ్చెరువుగా నడరంగవానిఁ ♦ దగనేసియప్పుడు దైత్యవల్లభుఁడు
మయునిచేఁబడసిన మాయాశరంబు ♦ రయమునసంధించి రాముపైనేసె
నేసినదాన నసేఁబులగుచుఁ ♦ బ్రాసతోమరగదా పరిఘబులడరె
గాంధర్వశరమతిఘనకార్ముకమున ♦ సంధించిసిగుడి చెజ లోకవిభుఁడు
నాదిత్యతులితంబు లైనచక్రంబు ♦ లాదివ్యబాణంబునం దనేకములు
జగములుభయమ ద జనియించిరుచుల ♦ నిగిడిమూకసమెల్లనిండఁబెల్లడరి
యామార్గణంబున నడరినపరిఘ ♦ తోమరాదులనెల్లఁ దునియలుసేయ
దశకంఠుఁడంత నద్ధరణీశుమీఁద ♦ నిశితనారాచము ల్నిగిడించెనలుకఁ

బరగించెనృపుఁడును బ్రతిసాయకముల ♦
పొరిఁబొరిబుంఖాను పుఙ్ఖంబుగాఁగ
జగతీశదనుజేశ శరపరంపరలు ♦ గగనభాగంబెల్లఁ గప్పినాతోన
నెడజొచ్చిలక్ష్మణుం డేడుబాణము ల♦బడగయుఖిల్లోక్య పటుసాయకమున
సారథిశిరమొక్క శరమునఁద్రుంచి ♦ యారావణునివక్ష మొందిఁటనేసె
నీలధరాధర నిభతురంగముల ♦ నూలంగనేసె మార్కొనివిభీషణుఁడు
విరథుఁడై తేయపిభుఁడంతలోన ♦ ధరణికిలఁఘించి తరుచరుల్చెదర
భూకటిదశక విస్ఫురితాస్యుఁడగుచు ♦ భీకరశక్తి విభీషణుపైన
నడుమనెమూఁడుబాణంబులదాని ♦ మిడుగురుల్మింటలు మింటబెల్లెగయ
ధరణిపైఁబడఁనేసె దరుచరులార్వ ♦ ధరణీశుననుజుండు దశకంఠుఁడంత
కడునల్లమయునిచో గన్నయాశక్తి ♦ వడివిభీషణమీద వైవనంకిప
శరణాగతత్రాణ సద్ధర్మపరులు ♦ శరణాగతులచావు సైతురేయనుచు
దనుజేశుతమ్మునిఁదనవెన్క దిగిచి♦కొనిరాముతమ్ముఁడుక్రూరబాణములు

—*: రావణుని శక్తిచే లక్ష్మణుఁడు మూర్ఛిల్లుట :*—

పరఁగించెనప్పుడు పంక్తికంధరుఁడు ♦ బిరుదవైవచ్చి విభీషణువెనుక
నిడుకొంటిలక్ష్మణ యీశక్తిహతికిఁ ♦ గడిమిమైనోర్తువు గాకంచుఁబలికి
ప్రళయకాలాదిత్య పరివేషఘోర ♦ వలయమైదీపింప వడిఁద్రిప్పివైచె
నదికింకిణీఘంటికానేకరవము ♦ లొదవంగ్రహోయుచు నుదధులుగలఁగ
వడిఁగులాచలములు వడకాడదిశలు♦బెడఁదడివాకరబింబంబుగదలఁ ద్రర
చిడుగులుదొరుగంగఁ బృథివికంపింప♦నుడుపథంబవియంగ నుడుపంక్తిచె
మిడుగురులెగయంగమింటఁబెన్మంట ♦ లడరంగశేషజిహ్వాకారమగుచు
రయమునబరతెంచిరాముఁడాలోక♦భయదసాధనముచే భ్రాణభయంబు
సమకొనకుండెడు సౌమిత్రికనఁగ ♦ గమకులుమింట నాహాకృతుల్సేయ
నెడనెడఁబయినేయు నిషుపంక్తిజడిసి♦వడిమీఱఁగావచ్చి వక్షంబునందు
భీకరభుజశక్తి పెల్లుగాగాడ ♦ రాజకుమారుఁడదూలి రణభూమిబ్రవాలెఁ
గాలావసానంబు గదియఁబ్రవేది ♦ కూలుమహామేరు కుధరంబుపగిది
ధరణిపైబడియున్న తమ్మునిఁజూచి♦దరికొన్నశోకాగ్ని దనచిత్తమెరియఁ
గనుగవబాష్పముల్గ్రిమ్మిపైనిగుడ ♦ దనుజేశుపటుబాణతతులుగ్రక్కొనక
పృథుతరవక్షఁబు పెల్లుగాఁగూడి ♦ పృథివికూడినయట్టి భీకరశక్తి
బటుతెంచి వానరపతులెల్లఁగూడి ♦ పెటుకఁజాలకయున్నఁ బెఱికిపోవైచి
యరక్షానిలసుతులాదిగాఁగలుగు మరక్షోలఁజూచిమనుజేశుడనియె
శౌర్యంబుసలిపిగి సమయంబుగాని♦కార్యంబులడఁచు శోగపువేళగాదు

ఘనులారమీరు లక్ష్మణుఁగాంచికొనుఁడు♦వినుఁడునాపలికెదు వీరప్రతిజ్ఞ
వెనుకకురాజ్యంబువిడుచుటబంధు♦జనులఁబాయుటపనస్థలులఁగ్రమ్మరుట
కడిఁదిమాయావిరాక్షసులతోననికిఁ♦దొడరుటమొదలైన దుఃఖంబులెల్ల
ఘోరాజిలోఁబాపుగొనువాఁడనేను♦దారుణకర్మ్మ నీదశకంఠుఁదునిమి
సమరోర్విసీతనిఁ జంపెడికొఱకు ♦ నమితవిక్రముఁడైన యీవాలిఁగూల్చి
కపిసేనకై దినకరతనూభవుని ♦ గపిరాజ్యపట్టంబు గట్టితిఁబ్రీతిఁ
జడతరగ్రాహ సంకులంబగుచు ♦ నొండొండమిన్నందు నూర్ములుగలిగి
కడలేనియీవార్ధి గట్టగట్టించి ♦ కడచివచ్చితి మహాకపిసేనతోడ
వచ్చిలంకాపురవ·ము వేఁడించి♦యిచ్చటసౌమిత్రి నిటుగోలుపడితి
నాదశాననుఁడేచి యీలంబులోన ♦ నాదృష్టిమార్గంబునకు వచ్చెనేని
దృష్టివిషంబులఁ దీవ్రసర్పంబు ♦ దుష్టజంతువుగాల్చు తెఱఁగుచూపెదను
బ్రబికిపోనీనింక బ జ్ఞ్కి-కంధరునిఁ ♦ బ్రబరపరంపర పాలుచేసెదను
గిరులెక్కి-నేఁడెల్ల గిరిచరావలులు♦సొరిదిమారణకేళి చూతురుగాక
లోకపాలురునెల్ల, లోకులునేఁడు♦నాకార్ముకప్రౌఢి నలువారఁజూచి
రణములోపలనేను రఘురాముఁడగుట ♦ ప్రణుతవిక్రమలీల బరికింపనిండు
సురకంటకుఁడుడాఁగి సురలోకమునకు♦ నరిగినబ్ధిమధ్యమునఁగ్రుంకినను
ధరణిఁదూఱిన రసాతలమఁజొచ్చిననుఁ♦బొరిపుత్తుఁగాకేల పోనిత్తుఁదన్ను
భువినర్క-కులమునఁ బుట్టితినేని♦రవితేజుండగు దశరథుతనూజుండ
నైతినేరాముఁడ నైతినేనింక ♦ దైతేయపతి రణస్థలినిచ్చునేని
నేనిధంబునన్నైన నిపుఁడెనిర్జింతు ♦ రావణుండయ్యెడి రాముఁడయ్యెడిని
నిలరామరావణు లిరువురయునికి ♦ గలుగంగనేరదీ కదనరంగమున
ననుచునారాచంబు లందందఁదిరిగి ♦ దనుజేశుపైనేయ దశకంధరుండు
ప్రతిశిలీముఖపరం పరలుపైఁబఱప♦నితరీతిరాశుగా నేకసంఘములు
మండుమంటలునభోమండలినిండ♦నొండొంటితోదాకునగ్రంపురవము
గురుతరకోదండ గునినినాదములు♦బెరసెనొక్కొట లోకభీకరగతుల
అంతజర్జరితాంగుఁడై రామువిశిఖ♦సంతానవేగంబు సైరింపలేక
గజవైరిగనిపాఱు గజముచందమున♦రభసించేంద్రుండురణభూమివిడిచి
కచ్ఛరములునీడఁ గమనీయరత్న♦ఖచితభూషణములు గనుకనిఁ బెదర

—*: రావణుఁడు విభీషణాదులమాట దలఁచి చింతించుట :*—

ఘనపాదహతినేల కంపింపఁబాఱి ♦ వనచరులార్వంగ వడిలంకఁజొచ్చి
కొలువుకూటంబున గూర్చుండిబుద్ధిఁ♦దలపోసితనకు ముందరవిభీషణుఁడు
చెప్పినబుద్ధులు చిత్తంబులోన ♦ నప్పుడుతలఁచుచు నారాముఁడేయు

నేటులుదలఁచుచు నెల్లందుసుభట ♦ కోటులుగొనియాడఁ గుంభకర్ణుండు
సతికాయుఁడును ఘనుండగు నింద్రజిత్తు ♦
మృత్యులాటఁదలఁచుచు మిగులజిత్తమున
గవిసినశోకాంధ కారంబువలన ♦ నవశభావముఁబొంది యాలోనదెలిసి
యంతఃపురంబునకంతనేతెంచి యంతరంగఁ నఁ జింతాక్రాంతుఁడగుచుఁ
దనసతిరావి చితలవాంచిపలికె ♦ వినురాజ బగదేక విక్రమక్రమము
నేమనిచెప్పదు నిదెనాకునెదుర ♦ రామసభూప్రము ల్రమణితోఁ జెడిని
ఎక్కడఁజూచిన నీలంకలోన ♦ నక్కడఁగఘురాముఁడై యున్నవాఁడు
ఇంకజయోపాయ మేమియులేదు ♦ శంకరుచరణము ల్శరణంబునాకుఁ
ద్రిపురంబులేదేవు దివ్యోగ్రబాణ ♦ విపులాగ్నిసిఅయ్యె విస్మయంబెసఁగ
నిందుఖండంబున నేదేవుమకుటఁ ♦ మందమైవిలసిల్లు నభీనవస్ఫురణఁ
దవరనేదేవు హసముసంగినాక ♦ సునిశితఖడ్గ త్రిశూలముల్మెఅయు
నేదేవుఁ డఖలలోకేశుఁడేదేవు ♦ డాదరఁబుర్జించి యాగంబుచెఅిచె
అలుకతోనేదేవుఁడంధకాసురునిఁ ♦ బొలియించెనేదేవుఁబొగడువేదములు
తెలియనేదేవుఁడు దేవుఁడుదేవుఁ ♦ డెలమివాదేవుని నేభజించెదను
అనికృతస్నానుఁడై యగ్రజన్మలకు ♦ దనియంగబహువిధ దానముల్చేసి
మదిలోనమదదర్ప మాసములిడిచి ♦ పదిలుఁడై సాత్వికభావంబుపూని
రక్తాక్షినూత్రము ల్రాజిల్లుఁబరమ ♦ భక్తితో మంత్రజపంబు సేయుచును
నీశ్వరాలయమున కేతెంచిరాత్ర ♦ నీశ్వరుండచలితకృతయుఁడై నిలిచి
తగజేదిగావించి దర్భాంబరంబు ♦ లొగిఁజేర్చితనకుఁగా నుగ్రదానవుల
వన్నిదిక్కులనుండ నమరించివేల్వ ♦ నున్నంతనెఱిఁగి మందోదరివచ్చి
కనుఁగొని యోపజ్ఞికంధరనీకు ♦ జనుదెంచినిభంగి శౌర్యంబువిడువ
ఉఱుకనీవలిగిన నుదధులుమోయ ♦ వెఱచుసమీరుండు వీవంగనోపు
వినువీథినర్కుండు వెలుఁగశకించు ♦ ననలుండుతీవ్రార్చి లడరింపనోడు
జగములునీసనన్నఁ జలియించునేల ♦ మగటిమిచెడివిప్ర మతముగైకొంటి
నేఁడింతదైర్యంబు నీకులేకున్న ♦ నాఁడేలతెచ్చితి వరనాథుదేవి
మారీచుమాటలు మదిలోననాఁడు ♦ నేరములాగొంటి నీతిగాఁజంటి
నీతివిచారించి నీతోటుపైఁడ ♦ కాతతధర్మాత్ముఁ గడు భీషణుండు
తొడరిపల్మాలును దోఁచరేంద్ర ♦ చెడుత్రోవలేటికి సీతనీవైపు
విడుచుటగడుమేలు విడుమంచుసీకు ♦ విడువకచెప్పఁడు వినవైతిగాక
నూతామహుండైన మాల్యవంతుండు ♦ సీతిదాఁజెప్పఁగసీనుగైకొంటె
తప్పకమీతల్లి తగవుచింతించి ♦ చెప్పిరబుద్ధులు చెవియొగ్గివింటె

జననాథుతోనేల శాత్రవంబనినఁ ♦ గనలవేముతి కుంభకర్ణుమాటలకు
వలదనిచెప్పిన వారివాక్యములు ♦ తలగూడ నేనేఁడు దనుజలోకేశ
భుజవిక్రమంబెల్లఁ బోవంగవిడిచి ♦ నిజముగామునివృత్తి నేఁడుగైకొంటి
ఇంద్రుఁజెయునినోడ నెఱుఁగఁడురామ ♦ చ ద్రునినిజగర్జనులునిన్నగరె
యనివానిగెల్తుగా కసురేశనీకు ♦ ననదచ దములీల యనితూలఁబల్క—
నెలకొన్నసిగ్గున నిట్టూర్పువుచ్చి ♦ నెలఁగినీమాటలు నిజమగునైన
రామచంద్రునికిఁక రమణినే వెఱవ ♦ హోమంబుగావించి యుద్ధరంగమున
జననాథవరులను జంపెదనీవు ♦ చనుమన్నమ్రొక్కి- శాస్త్రంబులందంద
దొరుఁగమందోదరిదుఃఖించిలోని ♦ కరుగుచోనాడినయూర్ధ్వవాక్యములు
వినిసిగ్గుపడిలేచి విడిచిరావణుఁడు ♦ చనియెనజ్జనునంత జననాథుఁడిచట
ఒడలుఁనెత్తుటదోఁగియూర్పులుసడలి పడియున్నశేషాహిపతిఁబోలియున్న
యనుఁగుదమ్మునిఁజూచి యాలోన ధృతికిఁ ♦

జొనుపనిమతితోడ శోకింపఁదొడఁగె

—:* లక్ష్మణునిమూర్ఛకు శ్రీరాముఁడు శోకించుట *:—

ఇబ్భంగిసామిత్రి యిలమీఁదఁబడుండ ♦ నెబ్బఁగిఁ బ్రాణంబు లేనునిల్పుదును
లలిరణంబొనరింప లాఁజెల్లుగలుగు ♦ బలముష్టిలెల్లను వట్టఁగవచ్చుఁ
గన్నులఁ బ్పుము ల్గ్రిమ్మఁగట్టు ♦ పన్నిపైఁబఱతెంచు పరినంధిఁజూతు
నాకన్ను లెదుటనేనాసహోదరుఁడు ♦ నాకుర్మిబంధుండునాప్రాణసఖుఁడు
నాకుఁబ్రాణములిచ్చి ననుడించిపోయె ♦ నాకుసిగ్గయ్యెడినాశౌర్యమునకు
నాకేలరణమింక నాకేలజయము ♦ నాకేలరాజ్యము నాకేలసీత
నాకేలశౌర్యంబు నాకేలబ్రతుకు ♦ నాసుసీతోడిద నాకంబుగాక
జయశాలివైమున్న శరభశార్దూల ♦ భయదాటవులలోనఁబాటించితెచ్చి
యరుదైనతుచ్ఛదై త్యాటవియందుఁ ♦ బఱపికైవడిఁగాఁడుపఱచితేనన్ను
ఉన్నతోన్నతబుద్ధినోరంతప్రొద్దు ♦ నన్నుఁగాంచుటకుఁగాననభూములందు
నిద్రవోవెన్నఁడు నేఁటిట్లునీవు ♦ నిద్రపోవుటనీకు నీతియేతండ్రి
పలుమఱునిబ్భంగి బనవుచుఁబిలువ ♦ నెలుఁగత్తియోయన వేమిలక్ష్మణుఁడ
ఇంకనెవ్వరుఁలరేనొందుఁజొత్తు ♦ నింకఁబాలయితిగా యీశోకవహ్ని
శుభలక్షణోపేత సురుచిరాకారుఁ ♦ డభిరామబలుఁడునాకతిథక్తిపరుఁడు
ప్రియసహోదరుఁడు గంభీరుండుసమర ♦

జయశాలినాప్రాణ లఖుఁడులక్ష్మణుఁడు
ఇతఁడునాతోఁగాన కేతెంచెనిప్పు ♦ డితనితోనేగెద నేనింద్రపురికిఁ
గలరిందుఁనొందురు గలదుభాంధవులు ♦ నిలనిట్టిసోదరు లెక్కడఁగలరు

యత్నంబుచేసిన నవనిజబోలు♦పత్నినొండొకచోటఁ బడయఁజొన్పదును
ఇట్టిసద్గుణశీలుఁ డిట్టిదయాళుఁ ♦ డిట్టిభావ♦బలు♦ డిఁక నెందుఁగలఁడు
తమ్ముఁడన్మత్రమేతలపోయుభక్తి♦నిమ్మలననుఁగొల్చు నిమ్మహాభుజుఁడు
ఇతఁడెనాపౌరుషంబితఁడెనాశాంతి♦మినఁడెనాకీర్తియు నితఁడెనాస్థూర్తి
యితఁడె శౌర్యంబు నితఁడె గాంభీర్య ♦

మితఁడెనానయమును నితఁడెనాజయము

భావిపనాపాలి భాగ్యంబునితఁడె ♦ పావనంబగురాజ్య పదవియునితఁడె
యని పెక్కుభంగులనడలుచునుండ♦వినిసుమేణుఁదురామవిభుఁజూచిపలికె
ఇదియేమిదేవ నీకింతశోకింప ♦ హృదయంబుఁగుందింప కిదెచూడుమితని
యొడలఁబాణములు లేకున్నవావనము ♦

కనుపొప్పియుండునే కళలుదేరుచును

గన్నులిందీవర కమనీయ మాంది ♦ జెనొన్నందియుండునే చెలువంబుమిగిలి
అందంబులై యున్నయఱ చేతులెలమి♦ గెందామరలభంగిగెంజాయమెఱసె
ననిపల్కిరఘురాము నడలువారించి ♦

హనుమంతుగనుఁగొని యతనితోనసియె [లియ

మునుజాంబవంతుండు మృదుమతోఁదెల్వ ♦ వినినాడనౌషధ విధమెల్లఁదె
బొలుచుమహాద్రోణభూధరేంద్రమున♦జెలువొందుదత్శిఖరంబునందు
బరికింపదీప్తులఁ బరఁగునిశల్య ♦ కరణియు సౌవర్ణకరణియు మఱియు
సంధానకరణియు సంజీవకరణి ♦ బంధురతరశుభ్ర సంధనొప్పుచుఁడ
నాలుగౌషధములు నవిదెమ్ము వేగ♦మీలక్ష్మణునిప్రాణ మిత్తంగవలయు
లవణసముద్రంబు లంఘింపనిపోము ♦ యవశుశీద్వీపము లవియునుగడచి
వడినేగి దుగ్ధార్ణవమునాక్రమించి ♦ తడయకపోయి చంద్రద్రోణగిరులఁ
బంబి దేవాసురు ల్బలువడిదొల్లి♦ యంబుధిమథియించి యమృతంబువడసి
యందుదాఁచుటఁజేసియమృతంబువలన♦ నంసుజన్మంబనౌషధలతలు
అందుదేవేంద్రుని యనుమతంబును ♦

మందరంబులఁబోలు మహనీయతనులు [య్యఁబు

గంధర్వులొగివానిఁ గాచియుండుదురు ♦ గంధర్వులకునీకుఁ గలుగుఁగ
తెరవునరాకుసు ల్దిరుగుచుండుదురు ♦ వరుసమాయావులై వారినేయఱు
ద్రోణాద్రికవలీలతో నగియితని ♦ ప్రాణమెత్తుము రఘుపతిసంతసింప
నిరుమూఁడులక్షలు నిరువదివేలు ♦ పరికింపనిన్నాట పదియోజనములు
వాయునందననీవువాయువేగమున♦బోయిరమ్మిటఁబ్రొద్దుపొడువకమున్నె
భానుండుఁదొడిచినఁ బ్రభఁదూలిశక్తి♦హీనలబులై పోవునీయౌషధములు

అటమీఁదలక్ష్మణుఁ నాయువెత్తుటకు ♦ ఘటియిల్లసేరదుగాన నీలోన
వానరో త్తమనీవు వడిఁబోయిరమ్మ్ ♦ వానిలక్షణములు వలయునీకెఱుఁగ
హరితఫలంబులు నరుణపుష్పములు ♦ నకుదారఁదెల్లని యాకులునమరు
జననాథసుతవిభీషణుజాంబవంతుఁ♦ నినసూనునంగదునెలమివీడ్కొనుము
అనిసుషేణుడువల్క నేఁగాకయన్న యనిలనందనుజూచియవనీశుఁడనియె
బడియున్నలక్ష్మణు ప్రాణంబులెత్తి ♦ పడయుముత్రిభువన ప్రఖ్యాతకీర్తి
అనుజులుమునుముప్పు రరయనాకిప్పు ♦ దనిలనందన నల్వురైరిసీతోడ
ననవినినీబంటు హనుమంతుఁడుఁగ♦నినకులో త్తమనీకు నేలచింతింప
నీయాజ్ఞదలమోచి నృపసింహవేగ ♦ మాయేడుదీవుల కవలనుండినను
నినుఁడుదయాద్రికే తేరకమున్న ♦ కొనివత్తునౌషధ కుధమేననుచు
నడుగులకెఱఁగినహనుమంతునెత్తి♦నడుఁగుచ్చియాలింగనముసేసివిభుడు
ఇంద్రుఁడునీశిర మినుఁడునీముఖము ♦ చంద్రుండునీమది శక్తినీపిఱుఁదు
లనిలుండునీవెన్ను హరుఁడునీవాలు ♦ మనలుండునీయంఘులజుఁడునీబుద్ధి
వరుణుండునీశక్తి వాణిసీవాణి ♦ గరుడకేతనుఁడు నీఘనబాహుయుగము
కుంజరావణుఁడు నీకుక్షిరక్షింతు ♦ రంజనాసుతవేగ యరిగిరమ్మనిన

—:* హనుమంతుఁడు సంజీవకరణికొఱకు ద్రోణాద్రికిఁ బోవుట *:—

సరవినర్కజ విభీషణముఖ్యరాజ ♦ పురుహూతపౌత్రు లప్పుడువీడుకొల్పఁ
మేదినివడిద్రవ్యు మెట్టినగము ♦ పాదంబులూదిన బలువడిఁగ్రుంగ
మెయిగాలియవ్వీరు మిన్నెఱుగలఁగ♦రయమునలంకాపురంబుగోపురము
వెసఁగూలగుప్పించి వినువీథికెగసి ♦ లసితవిద్యున్నిభ లాంగూలలతయు
న్రగభావర్గళ యుగళంబునెత్తి ♦ యుగ్రాంశుపటుమండ లోదగ్రలీల
వదనంబు గడుసముజ్జ్వలితమైవెలుఁగ ♦ బవకర్ణసంకోశథంగిఁజెన్నగుచు
బహుపర్వతంబులు బహుదేశములును ♦

బహునదీనదములు బహువనంబులును

పురములుసాగరంబులుగనుంగొనుచునరుదారఁగుహినాద్రినవలీలగడచి
దెరలుఘూర్ణిల్లంగదిగ్భాగమగల నసహాయశూరుఁడై హనుమంతుఁడరిగె
డేపులవారట్టి విధమెల్లఁజెప్పఁ ♦ గావినివిఘ్నంబుగాఁ జేయఁదలఁచి

—:* కాలనేమి వృత్తాంతము *:—

యెంటిమైరావణుం డొగిఁగాలనేమి♦యింటికినడుఁ రేయినేగుదెంచుటయు
భక్తితోడుత నర్ఘ్యపాద్యాదులిచ్చి ♦ నక్తంచరేంద్రున కాతఁడిట్లనియె
సీమధ్యరాత్రి మీరిటకువిచ్చేయు ♦ టేమికారణ మానతిండునాకనిన
ననినేఁడనాశక్తి యతిమృతుండైన యనుజునిక్షీరాముఁడటుఁదన్నుఁబనుప

సంజీవకరణిచే సౌమిత్రిబడయ ♦ నంజనాసుతుఁడిప్పు డరుగుచున్నాఁడు
చనివేగ హనుమంతుఁ జంపు ♦ దేవి ♦ వినుభానుగనునంతవిఘ్నంబుసేయు
కలదు దేవాసుర కల్పితంబైన ♦ నలినాకరము ద్రోణనగసమీపమున[త
మదముతోనొక మహామకరియుండుండు ♦ నది దేవతల్రమి గునగచరుండెం
ఆసరోవరమున కనిజుండగుగ ♦ మోసపుచ్చును వేగముగ నేగుమనిన
మనమునసట నీతిమార్గంబు దెలియ ♦ దనుజేశుతోనాడె దగఁగాంచేమి
మాయామృగాకృతి మారీచుఁడరిగి ♦ మాయ్యమైపోఁ గామశమ పోనిమ్ము
ఘోరాజిఁగూలిరి కుంభకర్ణాది ♦ వీరదానవులెల్ల వినుమింకనైన
మనుజేశునకుసీత మరలంగనిచ్చి ♦ దనుజేశలంక నీతమ్మునికిచ్చి
యరిమృడావాస మైనకైలాస ♦ ధరణీతలంబున తపసిసైయుండు
కాదేనిబిరుదుమీఁ గదనర గమున ♦ మేదినీపతిచేత మృతిఁబొందమిఁద
నొనరంగవిష్ణుసాయుజ్యంబునొందు ♦ మనిపల్కఁగన్నలకలుకగొంపెసఁగ
నాయెడవెసఁ జంద్రహాసంబు పెఱికి ♦ ప్రేయదలంచె నావిధమాతఁడెఱిఁగి
యిదెచనుచున్నాఁడ నేనంచుసచటు ♦ గదలిమనోవేగ గతిలావుమెఱసి
చనిచూతపున్నాగ చంపకక్రముక ♦ పనసచందనజంబు పాటలీవరుళ
కదలికాఖర్జూర కర్పూరతరులు ♦ మొదలుగాగల భూజములసొంపుమిగిలి
బహుశిష్యగణవేదపఠనంబుచెలఁగ ♦ మహనీయహరిదీక్షమాలికల్వెలుఁగ
భాసుదమంజరీఫలహోమధూమ ♦ ధూసరీకృతలతాద్రులఁ బెన్నమిగిలి
కలకంఠశుకసీల కంఠశారికల ♦ కలహంసకలరవ కలకలఁ బెఱఁగ
హుతదానమంత్రస్వరోదీర్ణమైన ♦ కృతకాశ్రమముద్రోణగిరిసమీపమున
నిర్మించిమునివో లెనియతితోఁగపట ♦ నిర్మలాకృతిదాల్చి నేత్రముల్ మూసి
నన్నుపుఁబెలుఁగున జపమాలపూస ♦ లెక్కొనుమంత్రమై యెపరికిదోఁప
నావనంబుననుండ నాకాశవీథిఁ ♦ బోవుచోమారుతపుత్రుఁడీక్షించి [తినొ
యిదియొక్కమునివసం బింతయొప్పగునె ♦ యిదినాఁడు లేదిప్పుడొదవచ్చి
యెక్కడిదుగ్ధాబ్ధి యెక్కడిమేరు ♦ యెక్కడిమునినివనం బిదిత్రోవదప్పి
దెరువిమ్మనీంద్రుచేఁ దెలియంగనడిగి ♦ యరిగెదఁగాకంచు నవనికేతెంచి
పనపక్వఫలములు వాంఛఁబుట్టించి ♦ మునిశాపభయమునమ్మట్టనోడుచును
మునిఁజేరఁజనుదెంచి మ్రొక్కి కేలొగ్గిచి మునినాథ దుగ్ధసముద్రంబుకడకు
మనుజేశకుఁశిఖా మణియైనరామ ♦ జనినాథుపనుపున జనుచున్నవాఁడ
హనుమంతుఁడనువాఁడనధికపూతృష్ణజనియించెనిచ్చోటజలములుగలవె
చెప్పవేయనవుడుఁ జిఱునవ్వునవ్వి ♦ డప్పివోమాకమండలువుతోయములు
ద్రావుమీఫలములు దనియంగనములు ♦ నీవింకరాతిరి నిద్రింపుమిచట

నగచరోత్తమ యతీకానాగతంబు ♦ లగుమేర లెఱుంగుచు నంతరంగమున
రామువంచించి యారామునిదేవి ♦ భూమిజఁజెఱగొనిపోయి రావణుడు
అవనీశుఁడునువాలి నవలీలఁజంపి ♦ లవణాంబునిధిగట్టి లంకపైవిడిసి
యనిలోనఁ గుంభకర్ణాది రాక్షసులఁ ♦

దనుమూఁడి యింద్రజిత్తును ద్రుంచివైచెఁ
బుత్రశోకంబునఁ బుట్టినయలుక ♦ రాత్రించరేంద్రుండు రణభూమిలోన
మయుని చేఁబడసినమహనీయశక్తి ♦ రయమునఁగొనిసుమిత్రాపుత్రువైచె
బడిన యాసౌమిత్రి ప్రాణముల్వడయ ♦ వడినౌషధములు వచ్చితివీవు
వినుమునీవిప్పుడు వేయోజనంబు ♦ లనిలనందనవచ్చి తనిలవేగమున
నన్ను నధర్మాత్ములకుఁ గానగాదు ♦ నిన్నును త్రమునిఁగా సిశ్చయించితిని
జగదేకహితముగాజనియించెఁగాన ♦ జగదీశుపనిమాకు సమకూర్పవలయు
దివ్యౌషధంబులు దీపించునట్టి ♦ దవ్యమంత్రంబు లుపదేశితునీకుఁ
గంజాప్తుదయంబు గనిశక్తిమిగుల ♦ సంజీవనీముఖ్య సకలౌషధములు
గలవుమావనమునఁగనుఁగొనియందు ♦ వలసిన యవివిగొందువడిలంకకరుగు
కనుదెప్పవెట్టెడు కంటెవేగ ♦ నఁజనియెదు నామంత్రసామర్థ్యమునను
అనవుడుఁ గపటసంయమిఁజూచిపవన ♦ తనయుండువల్కె నోతాపసాధీశ
అక్కడిలక్ష్మణుం డబ్భంగిలుండ ♦ నిక్కడనుచితమే యిటునాకునిలువ
ఫలములునాకేల పతిపంచుకోర్కి ♦ ఫలముగాసౌమిత్రిఁ బడయకమున్న
నిద్రమోవుటనాకు నీతియెదీర్ఘ ♦ నిద్రగొని రామనృపుతమ్ముఁడుండ
జలములల్పంబులు చాలవులేదె ♦ నలినాకరంబైన నదిదైవసనుడు
ఉన్నదిచేరువ నొకదివ్యసరసి ♦ కన్నులుమూసి యాకమలా రమున
నమృతోపమానంబులగునిర్మలోద ♦ కములుద్రానినదివ్యకాయుండ వౌదు
దృగ్గోచరములగు వినౌషధములు ♦ దిగ్గనఁజనుమందుఁదెరువుసూపుటకు
గపటసంయమిశిష్య గణమునఁపుటయు ♦

గపివీరుఁడే తెంచి కనియెనక్కొలను
మాకందమందార మాధవీవకుళ ♦ శాకోటకటజక చందనశాల
నీపార్జునాశోక నింబకదంబ ♦ తాపి ఛత్తరుల సత్తటములదాని
కమనీయకోమల కమలోత్పాల ♦ విమలకైరవముల విలసిల్లుదాని
లలితకల్లోల డోలాకేలిదేలు ♦ కలనాదకలహంస కతులొప్పుదానిఁ
బటుహంసవేష చుబకపిక్రకొంచ ♦ పటలకారండవ ప్రతతులదాని
వెనుకొనతముఁబిల్చి విరహులమోదఁ ♦ బనిచినగెల్చి నిర్భరవృత్తిగొన్న
విపులాభిమానార్థ వితతులీకున్నఁ ♦ గుపితుఁడైరతిరాజు కొట్లులఁబెట్టి

ననఁబక్వబంధంబులై వాఁడిమిగుల ♦ మొనసినకైరవ ముకుళాగ్రశిఖల
మూగిచలింపని మొకరితుమ్మెదల ♦ బాగొప్పనొప్పుల బలిసినదాని
మతికొన్ని యెడఁ నుమకరందములకుఁ దెఱపిచూపకతమ్ముఁదిప్పచున్న
కమలగేహాంతర కములఁ బీతి ♦ సమరీతి మంగళాచారగీతములు
నలిఁబాడుగాయక నాయకులనఁగ ♦ మెలపునందంద మృదురీతిమోయు
మధుపానరసమత్త మధుకరతతుల ♦ బధిరాబ్జపుటసమీపములొప్పదానిఁ
గామునుగ్రాతుచేఁ గ్రమ్మఱుబడయఁ ♦ గామించినీరమా కందబృందంబు
లలరునగ్నులలోన నాజ్యహోమములు ♦

చెలునొందన దంద చేయుచందమునఁ
జిలుకలుచంచులఁ జించినదొరుఁగు ♦ ఫలరసధారలు పర్ణాగ్రవీథి
దొలఁకక యురిలి చెందొవలలోఁ దొరుఁగు ♦

పొలుపెంతయును జూడఁ బొసఁగెడుదాని
ఫలరసంబులువచ్చిపై బయిదొరుఁగ ♦ శాలసిచిందొవలలోనుండరాకున్న
దొలఁగునుజ్వలహోమ ధూమంబులనఁగ ♦

నలులాకసంబున నమరెడు దాని
నాకంజసత్రంబు లనుపల్లెరముల ♦ శ్రీకరాకృతములు చెలువొప్పనునిచి
కొలనప్పుడున్నత్తుళ్లఁగువలయవలయ ♦ దళివిలోచనములఁదనరాకకెదురు
చూచుతెఱంగున శోభిల్లుదానిఁ ♦ జూచిడగ్గఱవచ్చి సుఖకేళిఁదేలి
యడరుసన్మదమున నానందమంది ♦ కడువిస్మయంబంది కన్నులుమూసి
యకొ్క లనికిడిగ్గి హనుమంతుఁడంత ♦ నాకొ్కన్నతృష్ణతో నిల్లుద్రావఁగను
బొలుపారసంసార భూరివారాశి ♦ మలఁగుచువర్ధించు మాయావధూటి
విషయరసంబులు వేక్కతోఁగ్రోలు ♦ నృషితునిఁగబళించు తెఱఁగుదీపింప
నురవడిసందుండి యొకమహామకరి ♦ హరినాథుపాదంబుల లమిపట్టుటయు
దగిలినయంఘ్రి లుద్ధతశక్తిదిగిచి ♦ తిగువఁజాలకచాల ధీరుఁడైనిలిచి
యిదియేటిదోయని యేర్పడఁజూచి ♦ మదివాయుసూనుండు మకరిగానెఱిగి
యంతకంతకుమది నలుకరెట్టింప ♦ నంతలోనఱిముఱా కారుఁడగుచు
వేవేగరఘురాము విజయవల్లభుఁ ♦ గావాలమైవాలు నావాలమెత్తి
రాగరస్ఫోటక రావణాయోగ ♦ భోగసంచితపాపములు దుల్చుపగిది
వాలను కించి దుర్వారుఁడైవిజయ ♦ లోలుఁడైమకరిపండులు డుల్లవేసె

—:* హనుమంతుని మకరి మింగుట *:—

సంతతమునికృత శాపరోగమున ♦ కంతమొయూషధ మనిమింగుకరణి
నరిమురిపుమకరినుభోగమెత్తి మెఱసియూహనుమంతుమ్రింగడొచ్చుటయు

నక్కటారాముకార్యమునిల్వఁబడియెఁనిక్కడదీనిచే నిట్టిచందమునఁ [డు
దెగిపోదునోయింకఁదెఱఁగేదియనుచుఁదగవిచారించియుద్ధవీరాయసుతుఁ
కడుపులోపలఁజొచ్చి కడతేర్తుననుచుఁనొడసిమించునున్ననూరకయుండి
దేహంబులోపలి ధృతిదీఱఁజించి ♦ దాహంబుపెంపున ధరియింపరాక
వరవట్లువెట్టెడు వదనగహ్వరము♦తెఱచినిల్వఁటయు నెత్తెరువునఁ జిచ్చి
క్రూరనక్రగ్రాహ ఘోరప్రవాహ♦వారిపైఁబడుటయు వాఁడునందనుఁడు
పెనచి తెంచినదాని ప్రేవులుముద్ద ♦ గొనివచ్చిచెచ్చెఱఁ గుత్తుకడరిగె
ఆలోచమకరియు నాహారమరుగఁ బోలకపొమ్మని బుద్ధిఁజింతించి
పరవశుఁ గుటయుఁ బవననందనుఁడు♦పరిఁజేర్చిమకరి నుద్ధతిప్రచ్చి వెడలి
కోరిచూడఁగనొప్పె ఘోరాంధకార♦దారుణనిర్మోక్ష తరుణార్కుఁ బగిది
బళియూరుణోద్రగబడబాగ్నిశిఖ ♦కలయఁబర్వినవాటి ఘనపయోరాశి
కరణిసమ్మకరి రక్తముఁ ద్రోఁబెనసి♦యరుణమ్మైకడునొప్పె నప్పుడాసరసి
యంతనామకరియునమరియెయుమరి♦యంతరిక్షమున నుద్యద్విశ నజ
జలద బులోపలఁ జపలతమాని ♦ మెలఁచుతిరమ్మైన మెఱుపుచందమున

—*: ధాన్యమాలినశాపప్రకారము హనుమంతునితోఁ జెల్పుట:*—

నిలిచిమారుతిచేత నిజశాపముక్తి ♦ గలిగిననలరి యక్కపిముఖ్యుఁజూచి
యోశపికుంజర యోవానరేంద్ర ♦ నీకతంబునశాప నిర్ముక్తిగంటి
నేనింకఁబోయెద నింద్రలోకమున♦కేచునీకొకవార్త యెఱిగి పవలయు
ననిమున్నహనుమంతు నఱ్ఱొలనికిని ♦బనిచిన కపటదాపసిఁజూపిపలికె
వానగోత్రమునివరుఁడుగాఁడరయ♦వీనినమ్ముమయ్య వీఁడురాక్షసుఁడు
చలమున దానవేశ్వరుని యోగమున ♦

బలియుఁడై నినుఁజంపఁ బనిపూనివచ్చి
యేనిందులోనున్కి యెఱిఁగినాఁచేత♦దూనినిర్జింపఁబు త్తెంచినాఁడు
వీఁడువధ్యుఁడునీకు వీనినమ్ముకుము♦వీఁకొప్పఁడిటమీఁద వేవేగచంపి
పొమ్మనీవౌషధంబులకు ద్రోణాద్రికిమ్మనఁటంచోవ నిదెనీకుఁద్రోవ
అనవినిహనుమంతుఁ డాశ్చర్యమంది♦వనితఁగనంగొని వలనొప్పఁబలికె
మదిరాక్షీమునునీవెయకరివై యుఁడి♦త్రిదశభామినివైన తెఱఁగేమియనిన
వినవయ్యపావని వీరాగ్రగణ్య ♦ కనకాద్రిసమధైర్య గాంభీర్యధుర్య
ధాన్యమాలినియనఁ దనరుగంధర్వ ♦ కన్యకనాజన్మకథ యేప్రొద్దు
నఖిలలోకారాధ్యు డగునదాశివుఁడు♦సుఖగోష్ఠిరజతాద్రి శోభిల్లుచుండ
నరుదారనేపాడి యూడిమెప్పించి♦హరుచేతనరమాన మగువిమానంబు
వడసియొక్కలనిలోపల జలక్రీడ ♦ లెడపకకానింప నేగుదెంచుటయు

శాండిల్యుఁడనుముని చనుదెంచినన్ను ♦ నిండినప్రేమంబు నెలకొనఁజూచి
యాలోనఁదనలోన నానందకేలి ♦ నాలోకనాలోలుఁ డయితేలితేలి
కొనకొనితూకొన్న కోర్కులవ్రాలి ♦ మనసిజజ్వరమున మానంబుదూలి
యేనుబుణ్యాత్ముండ నేతిపోధనుఁడ ♦ నేనేడయెలనాఁగ యేడపొమ్మనక
యూనినగ్గామించుచున్న కన్నెఱిఁగి ♦ యేనేడయీవేడ యీదృష్టియేల
నీవుతపస్వివి నీవుపుణ్యుఁడవు ♦ భావింపనిది తపఃఫలవిఘ్నకారి
యనవినిమునినాథుఁ డతికాముఁడగుచు ♦

ననుఁజూచి మదిలోని యాసవోవిడిచి
యిదితపఃఫలసార మెలనాఁగలాకు ♦ నిదిపుణ్యఫలసార మెలనాఁగనాకు
నిదిమోక్షసాధన మెలనాఁగనాకు ♦ నిదిస్వర్గసోపాన మెలనాఁగనాకు
ననినరజస్వల యటుఁగాననేమి ♦ మునినాథననుమీరు మట్టఁగారాదు
ఋమ్మాఁటిదినసంబు లేనుమీయింట ♦ నెమ్మితోవసియించిసిజశుద్ధిఁబొంద
మతిపొందమనిగంధ మాదనంబునకు ♦ నెతికేగిమునియింట నిష్టతోనుండ
దిక్కులసధించి తివిరిరాననుఁడు ♦ నక్కొండసబలుఁడై యారాత్రివిడిసి
యాపర్వతాగ్రంబునం దేనుభాడ ♦ నాపాటవిని దశాననుఁడేగుదెంచి
తనసొంపుదనపెంపు దనప్రతాపంబు ♦ తనపేరునెతిఁగించి తగబుజ్జగించి
వనితనీయూపయూనన విలాసములు ♦ మునమిడిఁదుదముట్ట ముట్టవేనన్ను
ననినఁబరాధీన నఁటఁగారాదు ♦ ననుముట్టఁదగదన్న నరభోజనుండు
అరయరజస్వలయినకామినులు ♦ పరభామినులుసువ్వె భామనామెచ్చు
వనితనఁగాతింపవలదురమ్మనుచు ♦ ననుఁబ్రియోక్తులఁదేల్చినతోరమింప
నతికాయుఁడుదయించె నంతనాపుత్త్ర ♦ నతివేగమున దానవాగ్రణికిచ్చి
దివసత్రయంబును దీతినపిదప ♦ ప్రవిమలతనుశుద్ధి బాటించియేను
మునిగణాధీశ్వరు ముందఱనిలువఁ ♦ గనుఁగొని నాయస్మగతివివేకించి
నాయింటిలోనుండి ననుఁడాఁగురించి ♦ పోయినీవెవ్వరిఁ బొందితిప్రీతి
నింతినీయూవన మెవ్వండుగొనియె ♦ చింతింపకిట్లు చేసితివీవు
పరమపరిజ్ఞాన భావమార్గమున ♦ నరసిచూచినఁదె యట్టిదకాదె
పరహిత మేయూరుపడఁతులేయూరు ♦ గురుశీలమేయూరఁగొంతులేయూరు
ఁలజాతులేయూరు సస్యమేయూరు ♦ కలకంఠులేయూరు కరణులేయూరు
వనజాతులేయూరువసులేయూరు ♦ నగరంబులేయూరు నచ్చికేయూరు
తరజాతులేయూరు తరువులేయూరు ♦ పరికింపసతులకు బానలేయూరు
అనితీరఁగోపించి యమ్మనీశ్వరుఁడు ♦ ఘనశాపమిచ్చె సత్కరుణఁభోవిడిచి
యాసగోపమున నీవిలాసంబు ♦ గాసిగాఁబడనీవు గ్రాహ్మివై యుండు

మెందేని బహుపుణ్యహీనుఁడైనన్నఁ ♦ బొందినవాఁడును బుత్రమిత్రాది
బలములతోఁగూడ భస్మమైపోవ ♦ గలఁడింక నీపాతకంబుననుచు
శాపమిచ్చుటయును జలనంబునొంది ♦

యాపుణ్యనిధిమ్రోల హస్తము ల్మొగిచి
యోమునివల్లభ యోమునిచంద్ర ♦ యోమునిసింహమ యోమునిశ్రేష్ఠ
యీశాపజలరాశి యేతెప్పఁగడతు ♦ నీశాపదావాగ్ని యేసీటనార్తుఁ
గరుణింపవే దయాకరనన్ననుచు ♦ నరుభీతినొందుచు నున్నవీక్షించి
తిరమైనసుజ్ఞాన దృష్టినూహించి ♦ పరమకృపామూర్తిపరుఁడిట్టపలికెఁ
గామినియొకకొంత కాలఁబుచసఁగ ♦ రాముకార్యార్థమై రానున్నవాఁడు
హనుమంతుఁడిచటికి నతనిచేసీక ♦ ఘనశాపమార్గ్గి గలుగుఁబొమ్మనుచు

—:* మునివేషధారియగు కాలనేమిని హనుమంతుఁడు చంపుట *:—

బోయెగంగాతీరమునకు నవశ్యని ♦ పోయెశాపంబేను బోయెదనింక
ననిచెప్పిదీవించి యాసరోజాక్షి ♦ యనిలజుఁడ్కొని యరిగెనద్దివికి
ఎడపనికడుశోకతో నిటఁగాలనేమి ♦ కడవచ్చినిలిచె నాకపిభిత్తముఁడు
అప్పుడప్పాతాళ్ల డఁదలనమాధిఁ ♦ దప్పకయున్న చందమునఁ గూర్చుండి
యొడలిపూరంబుతోనురమెల్లవిచ్చి నడుమునికించియాసనమొప్పవంచి
కపటచింతాపృథ్వీగన్నులుమూసి ♦ జపమాదివరుసఁబూసలుత్రోసిత్రోసి
నిక్కంపుజపముగా నెరినోరుగదల ♦ నక్కలికనువిచ్చి హనుమంతుఁజూచి
యీయున్నమడువేల యీతడవేల ♦ పోయినపనియెంతి ప్రొద్దెంతపోయె
నొలసిసీమదిలోన నుపదేశవాఁఛ ♦ గలదేనిగురుపూజ గలదెయేమైన
మాకిప్పుడనవుడు మారుతాత్మజుఁడు ♦ నీకిదెగురుపూజ నెన్నఁగొమ్మనుచుఁ
బ్రభననిష్ఠురుఁడు నిర్భరవృత్తివాని ♦

పృథుబాహుమధ్యంబు బిడికిటఁ బూడిచె
నాతీరణంబునదైత్యుఁ డాయూపముడిగి ♦ పటీమైరణపీఠి భావనిఁగదిసెఁ
గదియుటయునుబట్టి కడిమిదీపింప ♦ జదిపిరెక్కలురెండు సరిద్రుంచివైచె
నారూపముడిగి మాయాశక్తమెఱసి ♦ ధీరసింహాకృతిఁ దివిరిలంఘించి
గర్జించిదంష్ట్రాల కడునుగ్రుడగుచు ♦ గర్జించిరణవీథి దర్పించెనసుర
ఆలయకహనుమంతుఁడశ్మలనేమి ♦ తలబట్టువగల నుద్ధతశక్తిఁబొడిచెఁ
బొడిచిసనారూపు పోనిచ్చియసుర ♦ కడఁగిసుగ్రీవుఁడై కడియనే తెంచి
యిదియేమిమారుతి యిచటనేమిటికి ♦ పదపదలశ్మాణ ప్రాణములవచ్చెఁ
దొలఁగకసీవింక ద్రోణాద్రికరుగ ♦ వలదౌషధంబులు వలదింకమనకు
ననవుడుహనుమంతుఁ డతనిసుగ్రీవుఁ ♦ డనిచూచి తెలిసికాఁడనినిశ్చయించి

యాలిగిరాజసునుర మదరంటఁ బేయ ♦
నిఁదగులిమూర్చిల్లి యింతలోఁదెలిసి
యతఁడునుశేశృంగఁ డైహనుమంతుఁ ♦ నధిశాతశఖముల నడరినొప్పింప
ముష్టిగట్టనముల మొగిఁబాదహతుల ♦ నష్టసత్త్వుఁజేసి నలజిక్కుపఱిచి
యమితసత్త్వక్రీడనలీలఁదిగిచి ♦ కనులనాళమునఁ బెంచు గంధసింధురము
పరుసున రాజసప్రవరమస్తకము ♦ తెరలిచివెసనుల్చి త్రెంచిపోవయిచి
నలినేచి వెసనింహనాదంబుచేసి ♦ తోఁగరిమారుతి ద్రోణాద్రికరిగి
నరిగియాగిరిమీఁద నౌషధలతలు ♦ పరికించిపరికించి వవననందనుఁడు
బహుదివ్యలతికా విభాభాసమాన ♦ మహిమయు నిర్మలమణిగణప్రభల
దీపవృక్షంబుల దీప్తులుపర్వి ♦ దీపించునకొండ ద్రిమ్మరిచూచి
హితపుష్పగంధంబు లివెనతేలనుచు ♦ తనఁడుదగ్గరఁబోవ నవిడాఁగిపోయె
నంతనాహనుమంతుఁ డంతరంగమునఁ ♦ జింతించి సంతాపచిత్తుఁడై పలికె
నోపర్వతాధీశ యోయద్రిరాజ ♦ యోపుణ్యవత్సలయోగిరిచంద్ర
యనఘుఁడారఘురాముఁ డౌషధంబునకుఁ ♦
బనిచిన వచ్చితిఁ బనిపూని యేను
సిన్నిలోకములకు హితవైనపనికి ♦ నన్నేలవంచింప నగ జనికు
నడరిసీయందున్న యౌషధలతలు ♦ పొడసూపవేవేగ పోఁబనిగలదు
ఇమ్ములనిదిలోకహితకార్యమగుట ♦ మిమ్ముఁవేఁడెదమీరు మీప్రభావముల
దీవింపుఁడీ యౌషధీలతలార ♦ చూపుఁడీనాకు మీసురుచిరాకృతుల
ననిపలుకవంచన నపుడుతేజములు ♦ పొనుపటందనకవి పొడసూపకున్న
నగకులోత్తమునీకునారాకచూచి ♦ తగుఁబ్రియుంబొనరింపఁ దగదూరకుఁడ
ననితన్నుఁబ్రార్థించి యడుగుచునున్న ♦ తనకనౌషధము లాభరణీధరంబు
చూపకుండుటయును జూచియోలేని ♦ కోపించి వానరకులవజ్రపాణి
యేనెంతవేఁడిన నేలసీమనసు ♦ నానదు యెడనగకులాధముఁడ
తలకొనితెచాలకు దయగల్గుసన్న ♦ గలుగునేగుణతోన్య కిదిమూర్తులకు
ననిమాగకోపాగ్ను లాగరోమమలఁ ♦ గనదగ్నికీలలైక్రమ్మ భైద్రమ్మి
రామతోనెదిరిన రావణాచలము ♦ సీమయెంబెరుగుదు నిలసనిమాఁడ్కి-
దశయోజనములవిస్తార బుపంచ ♦ దశయోజనోన్న తత్వంబునగలుగు
నాభీలతరశైల మవలీలఁబెఱికె ♦ భూభాగమగల నభోభాగమడువ
నపుడాగిరిసుఁడీంద్రు ననుమతిఁగాచు ♦
తపనతేజులుత్రయో దశకోటిసంఖ్య
గచిత్రసేనాది గంధర్వపతులు ♦ బలశౌర్యములుమీఱు భావనిజూచి

యిదిదివ్యగణవాస మిది మేరుతుల్య ♦ మిదిజగజ్జీవనం బిదిసీకువలదు
సీకిదిదక్కదు నెరిడించిపొమ్ము ♦ పోకున్నఁబ్రాణము ల్పోకుండవనుడుఁ
గదగ్రసమవర్తి కపివీరుఁడార్చి ♦ వదలనికడిమిమై వాదీఁటించి
బంధురంబగు వాలపాశంబుతోడ ♦ బంధించిబంధించి బలువిడిఁద్రిప్పి
యలుకమైఁగొందఱు నబ్ధిలోవై చె ♦ నలుకమైఁగొందఱు నడరికారించి
నలుకమైఁగొందఱు నదరఁటవేసె ♦ నలుకమైఁగొందఱు నవనిపైఁగూల్చె
నామహావీరు నుద్ధతశక్తిఁజూచి ♦ సోమింపరాదని మ్రానుక్కకేల్ మొగిచి
యోగపికుఁజర యోవానరేంద్ర ♦ యీకొండగొనియేగు మెలమితోనీవు
అనివాయునందను నర్థిదీవి చి ♦ వినుతించిగంధర్వ వీరులుదొలఁగ
వధికసత్వంబున ననిలనందనుఁడు ♦ కుధరంబు బెట్టుత్తుకొనఁమింటికెగసి
కడువేగమున భయంకరవృత్తిదోప ♦ నడరిజితారాతియై సాంపుమిగిలి
భూచరఖేచరాద్భుత వేగుఁడగుచు ♦ నాచందమునఁ బోవ నామధ్యరాత్రి
భ్రామిదమ్మిత్రుఁడౌభరతుస్వప్నమున ♦ రామసౌమిత్రులురణమధ్యమునను
దలనూనియలతోడ ధనువులుడస్సి ♦ బలహీనులైక్రుస్సి పంకమధ్యమున
బడిపలవించుచు నలుగోదనంబు ♦ లుడుగక కావించుచున్నబిట్టులికి
భరతుండుమేల్కని పాపంపుఁగలకుఁ ♦ బరితపించుచు వెలుపలికినేతెంచి
కలలోన రామలక్ష్మణులున్న తెఱఁగు ♦ తలపోసితలపోసి తలఁకుచునుండఁ
దొడఁగిదానికిఁ దోడు దుర్నిమిత్తములు ♦

కడఁగిపెక్కులు దోఁపఁగాభీతిబొంది [అలదో
యిదియేమిపాపమోయిదియేమి తెఱఁగో ♦ యిదియింకనటమీఁదనేమిగా
రామసౌమిత్రులరణ్యమధ్యమున ♦ నేమైరొజానకి యేమైనయదియె
యెన్నంగఁబదునాలు గేండ్లునునిండు ♦ చున్నవివనఁగరాదొకవార్తయైన
నాసత్యధనులకు నాయుదారులకు ♦ నాసదాచారుల కాకృతార్థులకు
నేకీడుఁగాకుండ నేనునాసుకృత ♦ పాకమిచ్చితినని భరతుండుపలికి
భావించి వేదతత్వరులభూసురుల ♦ వే వేగరావించి వేదోక్తయుక్తి
సకలదానంబుల సకలధర్మముల ♦ సకలహోమంబుల శాంతిచేయించె
నాలోనసహనుమంతుఁడాకాశవీథి ♦ నాలోకబాలార్కుఁడై వచ్చివచ్చి
బలిసిననిష్ఠతో భరతేశుఁడున్న ♦ పొలుచునందిగ్రామపురిఁ జేరవచ్చి
ఘనజటాభారవల్కలములతోడ ♦ ఘనఘనశ్యాముఁడైకమలాప్తకులుఁడు
భరతుఁడారఘురాముధరిఁ దోఁచుటయుఁ ♦

గరమద్భుతంబంది కపిముఖ్యుఁడపుడు
సౌమిత్రిమృతుఁడైనజానకిఁదించి ♦ రాముఁడొక్కరుఁడిటురాఁబోలుననుచు

నడుగుదునోయంచు నడుగఁబొమ్మనుచు ♦
కడఁకతో దలపోసికపికలో త్తముడు
శరణాగతత్రాణచరితార్థచరితుఁడరయంగ రఘురాముఁడభిరామబలుఁడు
తననూనృతముడించి మమ్మునిడించి ♦ తనకలసతిడించి తనపేరుడించి
యంగదసుగ్రీవు లాదిగాఁబ్లనగ ♦ పుంగవకోటులఁ బోరిలోడించి
మొనసిరావణుఁబ్రాణములతోడఁగించితనమేనఁదెచ్చునేదశరథాత్మజుడు
మానవసామాన్య మఱిఁజేసిరాము ♦ నేనేలచూచితి నీపిన్నచూపు
ఒలసిరామునిఁబోలునొకతపోధనుఁడు ♦కలిగినాడింతియ కాఁబోలుననుచు
సతివేగమువలఁక కరిగెఁబత్రోవ ♦ సతులబలోదాత్తుఁడై పోవఁబోవ
కలగన్నభరతుఁ డాకాశంబుఁజూచి ♦

యాలఘుఁడై చనుచున్న హనుమఁ తుఁగాంచి
యిటదోపనేలనోకోయిదుర్గ్రహఁబుబాణము దీనిబడనేయవలయు
ననిశరచాపంబు లాటోపమొప్ప ♦ ఘ సత్త్వుఁడప్పుడు కైకొన్నఁజూచి
కాకుత్స్థతిలకుఁ డాకర్ణించుకొలదిఁ ♦ నాకాశమునకుండి యశరీరిపలికె
నీతనిదిక్కున హితబుద్ధినేయు ♦ మీతఁడమీబంధుఁ డివల్లవలదు
అనియొప్పఁబలికిన యశరీరిపల్కు ♦ వినిశరచాపము ల్విడిచెనవ్విభుఁడు
అంతనాహనుమంతుఁ డంభోధిగదియ ♦ సంతలోరాక్షసు లక్షీణబలులు

—:* హనుమంతునితో మాల్యవంతుఁడు పోరుట *:—

ఉదితబలోద్రగు లుగ్రవిక్రములు ♦ పదివేలుకోటులు బలిసితన్గొలువ
రావణుపనుపున రణజయస్ఫురణ ♦ వావిరి సమ్మాల్యవంతుఁడువచ్చి
చదలనెదుర్పడి జలధిమధ్యమున ♦ బొదివియాహనుమంతుఁబోనీకకదిసె
గదిసినసకొండ ఘనబాహుశక్తి ♦ బదిలంబుగాఁబట్టి పవననందనుఁడు
దాఁకినభుజబల దర్పమెల్లయ ♦ వీకతో రాక్షసవీరులుగదిలి
పరశుతోమరచక్ర పట్టసప్రాస ♦ కరవాలశూల ముద్గరభిండివాల
తతులనొప్పింపనుద్ధతిఁబెచ్చువెరిగి ♦ యతులవిక్రమవతుఁడవి లెక్కగొనక
యమరులచ్చెరువండ నసి సందనుఁడు ♦ సమరలీలాభీల చటులవాలమున
కడఁకతోనొడిసి రాక్షసవీరవరుల ♦ వడిఁజుట్టిపట్టి యవ్వనధిలోవై చె
భంజించెఁగొందఱబదతాడనమల ♦ భంజించెఁగొందఱభీతరదనాదముల
భంజించెఁ గొందఱబటువాలహతుల ♦ భంజించెఁగొందఱుఁబరుపోగదృష్టి
గొందఱుఁబడఁద్రోసెఁదొండఱ్రవేసె ♦ గొందఱుగారించెఁ గొందఱనొంచె
నంతరోషాయత్తుఁడై మాల్యవంతుఁ ♦ డంతకాకారుఁడై హనుమంతుమీద
నెవయభీషణములు నూతనేసె నేయుటయు ♦ ఘనవాలమునవాని ఖండించివైచి

యలుకవిల్లొడిసి యల్లటుఁబాఱువైచి ♦
బలుతోఁకచేఁ గాళ్లుబంధించియెత్తి
వడివై చుటయుమాల్యవంతుఁడుమగిడి♦పొడిచెనమ్మారుతపుత్త్రుశూలమున
నదిలెక్కసేయక యతఁడున్నఁజూచి♦యదరులుచెదరంగ నత్యుగ్రశక్తి
నురమునొప్పించిననురుశోణితంబు♦ లురువడిఁదొరుఁగంగనొక్కఁతనిలిచి
యలుకతోఁగపివీరుఁడసమునవాని♦తలఁదాచిచని వియత్తలమున నిలిచె
దలకొనిదివిజులు తలూచిపొగడఁ♦దలఁదన్నుటయువాని తలబిట్టువగిలి
యొలిఁగీలాలంబులొలుకలోదారి♦ మూలోనమూర్ఛిల్లి యంతలోఁదెలిసి
కదనరంగమున నిగ్గదగిచానీకుఁ♦మదియుంచుగదయల్కతో బిట్టువైచి
తడయకయదితాకుతఱిమంటలెగయ♦వడిజూచియమ్మాల్యవంతుఁడిట్లనియె
నోరివానరుఁడ యీయుదధిలోనఁది♦బోరనఁబడవైచి పోనిన్నుఁజంప
మొనసేసితొల్లి సముద్రమధ్యమున♦వినతాత్మజుని నెక్కి విష్ణుండువచ్చి
నాతోడయుద్ధంబు నలిఁజేసిచేసి♦భీతుఁడై చాలక పెనపేదిపోఁడె
లోకంబులెఱుఁగ ముల్లోకవీరాకడిమి ♦ నీకోర్వరాదురా నెరినాదుకిన్క
అనవుడుహనుమంతుఁడమ్మాల్యవంతు ♦

గనుఁగొనిపలికెను తక్కటకోపుఁడగుచు

యుద్ధమధ్యమున మహోద్ధతిమెఱసి♦వృద్ధరాక్షసీవు వెఱవకనన్నుఁ
గదియనెవ్వఁడవని కదియునవ్వీరు♦మదభాషలకునల్లి మాల్యవంతుండు
భుజచంద్రహాసోగ్ర ఖడ్గమంకించి♦హనుమంతువఱి ముద్ధతిళక్తివైవ
నదివ్రజనిధ కాయుఁడగునాంజనేయు♦విదితంబుగాఁదాఁకివెసఁబెల్లు వితీగె
సనిలజుఁడాఖడ్గ హతికిఁతనొచ్చి♦కినిసినిశ్వాచరుఁ గిట్టబిట్టలిగి
భూతభయంకరా ద్భుతవాలమెత్తి ♦ యాతని మెడఁజుట్టి యలుకతోఁబట్టి
చెలఁగియాకసమున జరజిరఁద్రిప్పి♦యలఘువిక్రమశీలుఁ డబ్ధిలోవైచె
వైచినఁబడి మాల్యవంతుఁడాత్మోవ♦వేచనిపాతాళ వివరంబుఁజొచ్చె
హతశేషరాక్షసు లన్నిదిక్కులకుఁ♦ధృతిధూలిపఱిచిరి దివిజులుప్పొంగఁ
గొండుతగెలుపుతోఁగొండతోనమర♦మండలివొగడఁగా మండనుండరిగెఁ
బర్వతదీప్తి ప్రభాతవిభాతి♦పర్వసభీతిమై భానువంశజుఁడు

—*: శ్రీరాముఁడు లక్ష్మణునిఁజూచి పరితపించుట :*—

సమరలక్ష్మీరతిశ్రమనిద్రనొందు♦క్రమమునఁజెలువ్రయ్యై రణశయ్యనున
తమ్మునిఁగనుఁగొని తమ్ముఁడానీవు♦తమ్ముఁడవైయుండు టదినోచనైతి
నిలజీవులకునెల్ల నిదెవేగఁబ్రొద్దు♦పొలుపేరినాపాలి ప్రొద్దస్తమించె
సతిముఱిసినడవిలో నాలిఁగోల్పడితి♦నెఱయనేఁడాజిలో నిన్నుఁగోల్పడితి

నెడనాకున్నైన దుఃఖార్తిపంకంబు ♦ గడపదిక్కెవ్వరు గలరుసామిత్రి
భూనపయోనిధి మహనీయశీలు ♦ నానోచికన్న యున్నతపుణ్యశీలు
నేనునీచేనమ్మి యిచ్చిననకట ♦ కానలోఁగొనిపోయి కడతేర్చితన్న
యేసేమిసేయుదు నిటమీఁదనన్న ♦ నేనుసుమిత్రతో నేమనినేర్తుఁ
దుదిఁబోయిభరతశత్రుఘ్నులనన్ను ♦గదియనేతెంచిలక్ష్మణుఁడేడియనిన
నేమనిచెప్పుదు నేమనిపోదు ♦నాముఖంబునను దైన్యమందోపనింకఁ
దేనికిఁజింతింప దేనికివగవ ♦ నేనుజింతించెద నినుదీర్చుచింత
బలుఁడైనరావణు గతులకుఁజేసి ♦ దలపోసిమదిగోసి తమయన్నఁబాసి
హితభృత్యవృత్తిమైనీవిభీషణుఁడు ♦చతురుడైననువచ్చిశరణుఁబుజొచ్చెఁ
జొచ్చినఁబ్రీతి రక్షోరాజ్యమెల్ల ♦ నిచ్చితినీకని యేనూఱడించి
పట్టంబుగట్టితిఁ బ్రతినతోఁబలికి ♦ నెట్టననిండినెప నేర్పులేదయ్యె
నిదివేగుచునువచ్చెనింకలక్ష్మణుఁడు ♦ బ్రదుకఁడునకింకఁ బ్రాణములవ్వలదు
దురితదూరుని వీనితోడిదెలోక ♦ మరసిచూచిననింక నడలోర్వరాదు
శరణన్నవారి నెచ్చటవీడరాదు ♦ ధరణిపైఁ క్షత్రియ ధర్మమూహింపఁ
దారుతోనైనను దమ్మాశ్రయించు ♦వారలరక్షింప వలయురాజులకు
నీవిభీషణుఁగొంచు నీవేగిపుణ్య ♦ భావుఁడైనట్టి మాభరతుతోడుతను
నరయనిక్కడికార్య మంతయుఁజెప్పి ♦పరఁగంగలంకకుఁ బ్రతిగాఁగనతని
వెలయునయోధ్యకు విజయలగ్నమున ♦ ఫలసిద్ధిసాంపారఁ బట్టంబుగట్టు
మనియేనుజెప్పితి ననియెప్పఁజెప్పి ♦మొనరంగనందుండి యుచితంబుతోడ
వానరేశ్వరనీవు వాలినందనుఁడు ♦ సేనఁగొంచుఁ గిష్కింధకునరుగు
మనదైన్యపాటుతో నాడభీతిల్లి ♦ ననచరాధీశుండు వలనొప్పఁగదిసి
పరికించిచూడఁ బ్రభాతంబుగాదు ♦ నరనాథయిప్పుడు నాలవజాము
సొచ్చెనింతియు వాయునూనుండునిపుడువచ్చుసంతాపింపవలదంచుఁ దేర్చి
దేర్చిననంతయుఁ దేలకమఱియుఁ ♦ బేర్చినశోకాగ్ని నెల్లునమిగులఁ
బారఁబారిభూమిపైఁబొరలుచువగలఁ♦బురపురబొక్కుచుభూవరతనయుఁ
డన్నసేజనకాజ్ఞ నడవికేతేర ♦ నిన్నుఁబొమ్మనకున్న నీవునావెనుకఁ
జనుదెంచియిడుమలఁజాలంగఁబడగఁ♦గనుఁగొనిమునుమునగరముశోకి తు
నేఁడునీవొరుచేత నీలావుదూలి♦పోడిమించెడియిట్లు భూమిపైనుండ
నేనెట్లుబ్రదుకుదు నేమనివగతు ♦ నేనినఁడించి యెల్లేగురుఁబురికి
సీతనాకేటికి జీవమేమిటికి ♦ నీతరుచరసేన లేటికినాకు
నీతండ్రినాకింకనుర్వియేమిటికి ♦ నాతండ్రిక్రియనన్ను నరయు చుండుదువు
నావిధినినుఁడు నాకారిచేత ♦ నీవిధినిటుసేసె నీరసంబెత్తి

దేశదేశముల నతిజనంబులను ♦ దేశదేశములందుఁ దివిరిబాంధవుల
నరసికానఁగవచ్చునట్టిదేశములఁ♦బరఁగుతమ్ములనెందుబడయంగవచ్చు
ననియచేతనుఁడగు ననుజుపైప్రాలి♦కనుఁగొనిదక్కులు కడుదైర్యమెడలి
యన్నరోసేవు నన్నన్నపిలువ ♦ నెన్నఁడువినగల్లు నింకవీనులకు
సీతసుమిత్రగా సీమతిఁజూతు♦చూతునన్దశరథ క్ష్మాణీశుఁగాఁగ
నెప్పుడునాతోడ నెడఁబాయకుండు♦దిప్పుడుపాడియేయెడఁబాయనన్ను
నాతతవిషమ ఘోరారణ్యభూమిఁ ♦ బ్రీతినియోధ్యగాఁ బెంపునఁజూతు
పూవుపాన్పుననిద్రఁ బొందించుమేను ♦ నీవెట్లుచేర్చితి నేఁడుతానేలఁ
బడియునిద్రించెదు పరిణామమొందు ♦ పుడమిపైనందన పొలుపొందనీవు
వదునాలుగేండ్లను బాయకనిద్ర ♦ పదిలంబుగాడించి పన్నుగానడవి
నరసినన్రక్షించి యాజిమధ్యమున ♦ నరులఁజంపకపోప నగునయ్యనిద్ర
నిద్రసీవిట్లున్న నిజమయ్యదీర్ఘ ♦ నిద్రమీయన్నకు నృపనందనుండు
మీయన్నకెప్పుడు మిక్కిలిభక్తి ♦ సేయుదునేఁడేల చింతింపవకట
యున్నవంతయుఁదూలి యుండెడుమాట♦లిన్నియుఁబొంపిరినేలపల్కెదవు
రావణకోటుల రణముఁగూల్చి ♦ భూవిభునందను భూసుతఁగూర్చు
ననినాకువీనుల కసలారఁబలుక ♦ కునికికిఁగతమేమి యోపుణ్యమూర్తి
యిప్పుడుమేల్కని యేలశ్రీరామ ♦ తప్పఁబల్పఁగనీకుఁదగునయ్యయనుచు
నొప్పెడిమాటల నూఱడఁజేసి ♦ తప్పకకనువిచ్చి తనుఁజూడుమనుచు
రాసుతుకెంగేలు రమణమ్రోదిగిచి ♦ భాసురంబుగ గండపాలికఁజేర్చి
ననుఁదెర్పవేయని నరనఖుడపుడు ♦

మనమునఁదెలియక మహిమీఱదబడియె [పులు
బడియున్నయారఘు పతిమూర్ఛదెలిపి ♦ యడలుమానించిరాయగచరాధి
అంతప్రభామండలాభీలుడగుచునంతలో భానుమంతుడరుగుదెంచుటయు
దేజంబుపెంపున దృష్టిఁపరాక ♦ తేజోదివాకర దీప్తుఁడై యున్నఁ
గపులెల్లఁగలఁగి యుత్కటభీతిఁబొంది ♦ విపులతరభ్రాంతివివశులై తూల
నాలోనఁగమలాప్తుఁడనిచూచివిభుఁడు♦కాలకాలోదగ్రకతినిండనుండఁ
గపికులాధీశులఁ గఁదయనీక్షించి ♦ కపులారసూర్యునిఁ గంటిరేమింటఁ
జేకొనిబహుపుణ్య శీలంబులందు ♦ మాకులంబున కెల్ల మహిఁగర్తయైన
యంధకారారాతి యకటయీపద్మ ♦ బంధుండునేఁడు నాపగవానికూడి
యుదయించుచున్నవాఁ డుగ్రతమిగిలి♦యిదెవడిసొమ్మిది యిబ్భంగినుండ
సీసూర్యమండలం బిలమీఁదఁగూల ♦ నేపెదనంచు నహీనసాహసుఁడు
బ్రహ్మాండకోటుల భంగింపఁబొంగి ♦బ్రహ్మాదులదరంగఁబళియకాలంబు

నాఁడుగ్రవృత్తిఁ బినాకివిల్లండి ♦ వాఁడిమిమెఱయ నవ్వుడువుదీపింప
నాపూర్ణభుజనైపుణాటోపకోపుఁ♦డాపినాకియుదానె యుగుటఁ దెల్పుచును
విల్లండిభుజబల వీస్ఫూర్తిమెఱయఁ♦బెల్లుకోపించిసం భృతవేగుఁడగుచు
జటులకౌదాస్త్రంబు సంధింపఁదివురు ♦

పటువృత్తిఁగనఁగొని భయవృత్తిఁగఁగి
యనమానసత్త్వతో నతికోపుతోడ♦వసుధేశుతో జాంబవంతుఁడిట్లనియె
నగణితశక్తియె నలుకదీపింప ♦ జగతీశసీవిటు శరముపుచ్చుటయు
ధృతిదూలినలుకడ దేవగంధర్వ ♦ పతులెల్లభీతులై పాఱుచున్నారు
ఇదియేమిరఘురామ యిచ్చలోనీవు ♦ పదిలుండవైచూచి భావింపలేవు
వెలుగొందుబహుదీపవృక్షదీధితులు♦దొలుకాడునుజ్జ్వలద్రోణాచలంబు
గొనివచ్చుచున్నాడు గురుసత్త్వధనుఁడు ♦

అనిలసూనుఁడుగాని యర్కుఁడుగాడు

భానుప్రభాభాసిపవనసూనునకు ♦ భూనాథ యెదురుగాఁ బుచ్చువానరుల
ననుటయుశ్రీరాము నానతివడసి ♦ హనుమంతునకు నెదు రరిగిరికపులు
ఆకాశముననుండిహనుమంతుఁడంత♦ నాకొండఁగొనివచ్చియవనిపైనునిచి
జననాథుఁడగురామచంద్రునకర్థి ♦ వినతుఁడైకరములు మోడువొప్పుమిగిచి
యుర్వీశనేఁబోయి యొగినౌషధములఁ♦బర్వతంబునఁబెక్కి భంగులవెదకి
పనితడిఁగానక పర్వతంబెల్లఁ ♦ గొనియేనువచ్చితిఁ గువలయాధీశ
యతరివిమాయానతినటఁబోవునపుడు ♦ నెడపనికడఁకతోనిటవచ్చునపుడు
కడఁగివిఘ్నములనేకములయ్యెనడుమ♦దడయుటదప్పగాదలపోయవలదు
ననవుడురాముఁడా హనుమంతుఁజూచి♦ ఘనతరసంతోషలలితుఁడైపలికె
నీకేటితప్పులు నీచేతబదికెఁ ♦ గాకుత్స్థకులలీల గారవోన్నతులు
సురుచిరశక్తియె సురలకునైన ♦ నరుదైనపనిచేసి తనప్రీతినొందె

—:* సుషేణుఁడు సంజీవకరణిచే లక్ష్మణుని మూర్ఛదేర్చుట *:—

నాసమయంబున సర్వతనూజుఁ ♦ డాసుషేణునిఁజూచి యర్థిదీపింప
నిక్కొంతుదడయక యీపువానరులు♦ నెక్కి మహౌషధు లేర్పడఁదెచ్చి
భావించిలక్ష్మణు ప్రాణములవడయు ♦ వేవేగయనవుడు వినిసుషేణుండు
పనిపూనియసమీడు బరవసంజొప్ప ♦ వనచరసహితుఁడై వడిగొండ నెక్కి
యమరేంద్రుఁడిక్కడ నర్థితోఁదొల్లి ♦

యమృతపానముచేసె నమరులుదాను

నిచటవిష్ణుఁడుజగద్ధితబుద్ధిపూని♦యచలుఁడై తనచక్రహతఁద్రుంచివయిచె
నురురాహుమస్తకంబుగ్రుఁడైయనుచు♦దరుచరవరులకుదవిలిచూపుచును

నొగిఁబర్వతమున మహోషధుల్దెచ్చి ♦ తగఁబయోగింపనంతనదానిశక్తిఁ
దగిలినాటినబాణతతులోలివెడలి ♦ మగిడఁబ్రాణములులక్ష్మణకుమారునకు
నప్పుడువానరు లదఱుగొలువ ♦ నెప్పటిపేర్మితో నినవంశుకడకుఁ
జనుదేరఁగాఁగిట సౌమిత్రిఁజేర్చి ♦ కనుగవహర్షాశ్రుకరణములుదొరుఁగ
నాసమీరజుఁజూచి యతులపుణ్యాత్మ ♦ యీసుమిత్రాపుత్రునిచ్చితినాకుఁ
గాకుత్స్థకులమిత్రుఁ గమనీయగాత్రు ♦ నేకతంబునఁగంటినేఁడులక్ష్మణుని
బడిననామ్మని ప్రాణంబులెత్తి ♦ వడసితినిపుడు నాప్రాణములగుడఁ
బ్రాణంబులననాకుఁ బరికింపనితఁడు ♦ ప్రాణబాంధుండవు పరమబంధుఁడవు
తరుచరోత్తమనీవ తలఁపనీచేయు ♦ పురుషార్థమొరులకుఁ బోలునేచేయు
నుపకారమునకుఁ బ్రత్యుపకారమెఱమి ♦ గపిరసేయుట గడునుత్తమంబు
నీకుఁబ్రత్యుపకృతి నేనేరఁజేయ ♦ నీకాపదలులేవు నిఖిలలోకముల
ననిపల్కిరఘురామఁడంతసుషేణు ♦ ననుఁగొనికొనియాడి కౌఁగిటఁజేర్చ
ముదితాత్ముఁడగుచు నిమ్మొలకుషేణుఁడు ♦

నుదధిపొఁగిన క్రియనబ్బియూరాము

ననుమతిరణములో నటఁబడియున్న ♦ వచనరోత్తముల జీవములెల్లఁబడసె
నంతవానరవీరు లంతరంగమున ♦ సంతోషమెసఁగ నాకాశలంబుఁగదిసి
సకలరత్నోజ్జ్వలనానుశృంగముల ♦ సకలంకరుచిఁబొల్చునాసంపుచూచి
యవనీశుననుమతి నగ్గిరియెక్కి ♦ వివిధస్థలంబుల వేడుకఁదిరిగి
పరిపక్వఫలములఁ బరితృప్తివొంది ♦ పెరయ తేనియలాని పెన్నీరుగ్రోలి
యవరోహణముచేసి రందఱునంతఁ ♦ బవననందనుఁజూచి పలికెభూవిభుఁడు
ఎప్పటిచోటనే యేర్పడఁబెట్టు ♦ మిప్పర్వతాధిపు నింకనీవనుచు
రాముఁడువంప సంరంభంబుమెఱసి ♦ యామహాశైలంబు ననిలనందనుఁడు
అలఘుఁడైకొనిపోవ నాకాశవీథి ♦ జలధిమధ్యమున రాక్షసులువీక్షించి
పఱచియిత్తెఱఁగెల్లఁ బరువడిఁదనకు ♦ నెఱిఁగింపనేర్పడ నెఱిఁగికోపించి
లంకాధిపతి జయాలంకారధనులు ♦ శంకుకర్ణస్థూలజంఘులతోడ
నటమహానాదుని నటమహావక్త్ర ♦ నటజతుర్వక్త్రునినట మేఘజిత్తు
నటభూస్థికర్ణు మహావీరజైత్రు ♦ గణువాక్యశాలి నులూకముఖుఁజూచి
యలవుసొంపునమీర లడ్డంబుదాఁకి ♦

బలియునాహనుమంతుఁ బట్టితెండొండె

కొనిపోవుచున్న యక్షధరంబువుచ్చి ♦ వనధిలోపలఁబాఱవైచిరండొండె
ఈరెండు తెఱఁగుల నేర్పడనొకటి ♦ ధీరులైచేసి యేతెంచినఁజాలు
నచ్చుగానగనికి నర్మిలివెలయ ♦ నిచ్చనుమనగరాజ్య మిచ్చెదనిపుడె

నావని విపులసేనాసహస్రముల ♦ తోవారువెడలి బంధురసత్త్వధనులు
దానవామరవేషధారులై కినుక ♦ లూనిరణోద్యగులగ్రవిక్రములు
తూరికాసితోమర శూలకోదండ ♦ పరశుకుంతాదిక ప్రముఖశస్త్రములు
ధరియించివించినదర్పంబుమెఱసి ♦ యురుతరహుంకార హుంకారులఘుచ
నకనిగర్జించు కాలమేఘములు ♦ పొనుపడసూర్యునిఁ బొడువుచందమున
బొదివియూహానుమంతుఁబోసికదిసి ♦ మదమునఁబేర్చి దుర్మదులుభిట్టార్చి
దేవాసురులమమ్ము దృష్టింపకోరి ♦ పోవుచున్నాఁడవు భుజశక్తిమెఱసి
యీకొండఁగొనుచు నీవెటఁబోయెదనిన ♦ నాకపివీరుఁడా యసురులఁజూచి
విలయకాలాచల విస్ఫులింగములు ♦ తోలుకాడనుజ్వల దుర్జయాభీల
కాలచక్రాకార ఘనవజ్రకఠిన ♦ బాలచక్రముఁద్రిప్పి వడివేయఁదొడగె
నప్పుడారాక్షసు లడరియెంతయును ♦ నొప్పింపవాయుఁడు డుగ్రకోపమున
భంజించెఁగొందఱుబటువాలనిహతి ♦ భంజించెఁగొందఱుబరుషోగ్రదృష్టి
భంజించెఁగొందఱుఁ బదతాడనములఁ ♦

భంజించెఁగొందఱు భయదనాదములఁ

ఘనసత్త్వుఁడిబ్భంగిగయ్య బుచేసి ♦ వినుతవిక్రమునఁ విజయుంబునొంది
తోయజాప్తుఁడుపేర్చి తుప్పలదూఁక ♦

దోయదంబులదూలఁ దోచుచందమునఁ

రాక్షసవీరుల రణపీఠినొడిచి ♦ నక్షత్రవీథి నున్నతశక్తిమెఱసి
పోవుచునుండ నాభుజశక్తిఁజూచి ♦ దేవగంధర్వులు దివినుండియపుడు
పొరిఁబొరినతనిపైఁ బూవులవాన ♦ గురియుచునుండిరి కొలఁదికగ్గలము
అంతలోహనుమంతుఁ డతివేగుఁడగుచు ♦ నంతరిక్షంబున నరిగియక్కొండ
మున్నున్న చోటనే ముదమొప్పఁబెట్టి ♦ క్రన్నన రఘురాముకడకు నేతెంచి
వినతుఁడైతనపోవు వృత్తాంతమెల్ల ♦ వినుపింపశ్రీరామ విభుఁడుహర్షించి
యీవాయునందను నాగలింగనంబు ♦ కావింపఁగనుఁగొని కపివీరులెల్ల
వచ్చిలకాపుర వరమెల్లఁగలఁగఁ ♦ జెచ్చెఱఁజేసిరి సింహనాదములు
భూరిదశాననపుణ్యచిహ్నములు ♦ బోరననొండెడ పోవుచందమునఁ
దటిగియాకసమునఁదారలొండొండ ♦ యుగిపోవఁగజొచ్చెనటవేగెబొద్దు
దారుణస్ఫుటరోమ దైత్యగర్వాంధ ♦ కారంబుతోనంధకారంబువిఱిసె
ననిమిషవానరా ననసరోజాత ♦ ములతోసరోజాతములువికసించెఁ
దమపెంపులొగిఁదూలి దనుజాన్వయైక ర ♦

వములతోభువిఁగైరవమ్ములుమొగిడె

భాదువ ళాధీశ బహుళప్రతాప ♦ భానుతోభానుండు ప్రాగ్దిశఁదోఁచె

జానకీనిభుఁడంత సౌమిత్రిఁజూచి ♦ యీనిసస్తోష ముల్లంబునిండ
నదనులగుణముల సౌమిత్రినీవు ♦ బ్రదికితినా పాలి భాగ్యమెట్టిదియొ [క్కి-
మనియనిలొనియాడునతులవాక్యములు♦వినిలక్ష్మణుడు రామవిభునకుమ్రొ
దేవప్రాకృతుఁడవె దేవదీనుఁడవె ♦ దేవనిర్ధనుఁడవే దేవయప్పఁడవె
యీభంగియానతియీనేలనాకుఁ♦బ్రాభవంబునఁబెంపుఁబరికింపమఱచి
మునుదండకారణ్య మునులకునాథు♦జనులకిచ్చిన ప్రతిజ్ఞలువిచారించి
యిచ్చలోమిమునమ్మి యీవిభీషణుఁడు♦వచ్చిననిచ్చిన వరముఁజింతించి
యినుఁడస్తశిఖరికి నేగకమున్న ♦ యనిరావణునిఁజంపు మఖిలలోకేశ
యనవుఁరఘురాముఁడొఁగాకయనుచు♦ఘనరణవిక్రమక్రమళ క్తిమెఱసె
నంతనావృత్తాంతమంతయు నెఱిఁగి♦యొంతయుఁజింతించియిచ్చలోఁగఱగి

—*: శుక్రునివద్ద రావణుఁడు శోకించుట :*—

విక్రమక్రమళ క్తి విడిచిరావణుఁడు♦శుక్రుసన్నిధికేగి క్రుక్కుచుక్రొక్కి-
చుట్టాలధృత్యాల సుతులసోదరుల♦నెట్టనరఘురాము నిశితబాణాగ్ని
దరికొనకానిచి దగ్గులఁజేసి♦పరఁగియసోళ్ళుమై ప్రళయాగ్నిపగిసి
నున్నదినూన్నరా కున్నదిపోర ♦ నన్నియుఁదెఱఁగారె నన్నియుఁబోలిసె
నేనుబ్రాలములతో నెబ్బఁగినిలుతు♦నానతియిమ్మన్న నాశుక్రుఁడనియె
నలఘుసంగరవీథి సరులసాధింపఁ ♦ గలయుపాయంబును గలుగనేమిటికి
నేవిఘ్నములులేక యీవుహోమంబు♦గావించుపుణ్యంబె కలిగినఁజాలు
భీమసంగ్రామ గంభీరంబులగుచు♦హోమాగ్ని ముఖమున నుండినీకడకు
నురుతరాశ్వంబులు నుగ్రఖడ్గములు♦శరచాపకవచములన్నుదెంచుగడగి
యవిసాధనములుగా నరులసాధింపు♦మవినీకుజయసిద్ధులనుచునాతనికి[చి
హోమమంత్రములెల్లనుపదేశమిచ్చి♦హోమమంత్రములెల్ల నొగిసేర్పరిం
పొమ్మనవీడ్కొనిపోయిరావణుఁడు♦క్రమ్మినకడఁకతోఁగడుసుగ్రుడగుచు
బురవప్రరక్షకు భూరిసత్త్వంబు ♦ బరికించిచతురంగ బలముఁబనిచి
యవధానతత్పరుఁ డయివేగలంక ♦ గవకులువేయించి కలయశోధించి
యంతవిసృజ్యహ్వా డనుమహావీరు ♦ నంతకాకారు నుద్ధతశూరుఁబిలిచి
నీవునీబ మును నెలకొనినగరు ♦ గావుమీమఱుము గదలకుమనుచుఁ
బనిచియనుస్థాన పదశుద్ధిఁబొంది♦చనిమృత్యుక్రంబుఁ జనఁజొచ్చుభంగి
బాతాలగుహఁజొచ్చిపదిలుఁడై నిలిచి♦యాతతహోమకృత్యములకుదగిన
రక్తవస్త్రంబులు రక్తమాల్యములు♦రక్తచందన మురక్తుడై తాల్చి

—:* రావణుఁడు పాతాళహోమము చేయుట *:—

బంధురదక్షిణ ప్రవణవేదికకు ♦ గంధపుష్పాక్షత ల్గరమొప్పనిచ్చి

యామహావేదిలో నగ్నిసంధించి ♦ హోమమంత్రములెల్ల నొగినుచ్చరించి
పెరవొప్పనావేమ వేదిలోఁగలయఁ ♦ బరికించినిశితాస్త్ర పరిధులఁజేర్చి
శ్రీవృక్షథలాత సితముఖ్యసమిధ ♦ లావృత్తిఁగైగొని యంతటమఱియు
నోజసర్షపము నొనరదూర్వములు ♦ లాజలఁదగ గుగ్గు ంబునునగరు
నేయిదేనియగల్లు నెత్తుగుబెరుఁగు ♦

పాయసాన్నములు దర్భలుప్రవాళములు
తగరులు మీలు గ్రద్దలు వరాహములు ♦

నొగినివిమొదలుగా నొప్పఁజేల్చుచును
నాశ్చర్యకరమైన యామహావేది ♦ నిశ్చలతాధ్యాన నిరతుఁడై యుండి
బలువిడిరావణు పాపంబులెల్లఁ ♦ గలసిసెల్లెగసిన కైపడఁదోప [చుఁ
నామహాగుహనుండి యప్పుడత్యుగ్రధూమంబులురుతర స్తోమంబులగు
బటుతరనిర్ఘాత పవనసంఘాత ♦ చటులంబులైనిక్కి చడలఁబర్వుటయు
వెఱచిరిదివిజులు వెఱచిరిమునులు ♦ వెఱచిరిదిక్పతు ల్వెఱచిరికపులు
ఆమహాధూమంబు లప్పుడుచూచి ♦ రాముతోననియె నారావణానుజుడు
నెలకొనియనిమొన నినుఁదాఁకిగెలువ ♦ నిలువనేరఁ బోయినేఁడురావణుడు
కపటకర్మారంభ గంభీరవృత్తి ♦ విపులజయార్థియై వేల్చుచున్నాఁడు
అవధరించి తెపోగ లాశసంబునను ♦ నివుడుచునున్నవి నిండియొండొఁడ
హోమంబునిర్విఘ్న మోగమైయితఁడు ♦

కామించుతెఱఁగునఁ గడమ ట్టనేని
రావణులోక విద్రావణుఁబోగ ♦ దేవాసురులకైన దెగిగెల్వరాదు
కావున హోమవిఘ్నముసేయవలయు ♦ వేపేగ వానరులఁ బనుపు
మనవుడురఘురాముఁడగుకాకయనుచుఁ బనిచినఁబనిపూనిబలువిడిఁగడగి
గురుబలాఢ్యుఁడు గవాక్షుండు దారుండు ♦

శరభుఁడు క్రథనుండు శతబలి నలుఁడు [గదుఁడు
గవయుండుమైందుండు గంధమాదనుఁడ ♦ పవమానసూనుండు పనసుడం
కుముదుండుజ్యోతిర్ముఖుండుగోముఖుఁడు ♦ క్రమమునవీరాదిగాఁగపినరులు
పదికోటులుద్భట ప్రథనవిక్రములు ♦ విదితప్రతాపులు విదితకోపనులు
గగనమార్గమున లంకకునేగుదెంచి ♦ యగణితాహంకారులై పెచ్చువెరిగి
పదఘట్టనముల భూభాగంబవగులఁ ♦ జదియదిగ్గజములు చదలుగ్రక్కదల
నార్పులబొబ్బలు నడరఁబెల్లడరి ♦ దర్పితనిర్భరోత్సాహ సాహసులు
నలిఁదాకిరావణు నగరుగాపున్న బలియూథపతిఁబెక్కుఁడఁబట్టిడుడాడి
క్రూతులై దావారికులఁ జంపివైచి ♦ భూరిసత్త్వములఁ దల్పులువీడదన్ని

నగరుద్దవిడిఁజొచ్చి నగరూపధరులు♦నగరుల్వడి దశాననుఁజొ ముచారు
పృథురథశాలలు బిరుదులై చొచ్చి♦రథములువిఱుగనుర్వరఁ వేయువారు
జలశాలలొగిఁజొచ్చి ఘనముష్టిహతుల ♦
గజమస్తకములు వ్రక్కలుసేయువారు [వారు
హయశాలలొగిఁజొచ్చిహఁయశరీరములు♦భయదోగ్రనఖములబడ వ్రచ్చు
సారిదిశాలలనున్న జోడుపక్షిరథులు ♦ దరమిడిచింతించి దరలాడువారు
చలమొప్ప నాయుధశాలలఁజొచ్చి ♦ కలనశస్త్రాస్త్రము ల్ఖండించువారు
నేచిబండారపు టిడ్లలోఁజొచ్చి♦రాచియర్థములు చూరలుచల్లువారు
నురుసత్వగతులొప్ప నుప్పొంగిపొంగి ♦
వరుసతోరణములు వడిఁద్రెంచువారు [వారు
పసిఁడిగోపురములు భర్మభూర్మ్వములు♦వెసనుర్విఁగూలబో్వడిఁద్రోయు
కట్టల్కఁగొందఱు గనిజగద్రోహి♦బట్టితెం నిపట్టి బాధించువారు
వనితలుసుతులును వాపోవఁగన్న ♦ జననులడ్డముచొర సదనముల్సొచ్చి
నెట్టనవెలికీడ్చ నెసిరాక్షసుల ♦ దట్టించితలలూఁడఁ దాటించువారు
వాసిమైనిబ్బంది వనచరుల్గూడి♦గాసివెట్టుచునుండఁగా భీతిసొంది
దీనదశాతుర స్థితిదూలపోయి♦దానవుఁడీడు విధ్వస్తమైకలఁగి
హరిపీడితానేక హయహేషితములు♦కరిఘటానేక భీకరబృంహితములు
వృద్ధబాలాంగనా విలపితాలాపములు♦సిద్ధనిక్రమకపి సింహనాదములు
గలయఁబర్వినలంక కల్పాంతకాల ♦
ములఁబేర్చుబడబాగ్ని మాఖర్వులకు
నులికివాపోవుప మోధిచందమునఁ♦గొలఁదికిగ్గలముగా ఘూర్ణిల్లుదొడఁగె
అంతసూర్యోదయ మయ్యెరావణుని♦నంతటఁబరికించి యతఁడన్న చోటు
కానకచింతించి కడుసంభ్రమమున ♦ వానరులెందకంగ వారినీక్షించి
చతురతమై భీషణుఁజొచ్చినరమ ♦ పతిహితంబాత్మలో భావించియపుడు
వడినంగదునకు రావణుఁడున్నచోటు♦చిడిముడిపాటుతోఁ జేసన్నఁజూపె
చూపుటయునఁజూచి సుభటవంభోళి ♦ కోపించియప్పు డగ్గువాదాతన్న
శిలనుగ్గుగాఁదన్ని చెచ్చెఱఁజొచ్చి ♦ యలఘునిక్రమకళా యతికేలిపాలి
పాలుపొందభుజసత్వమునఁబె పుమిరి ♦
కలఁగిరాక్షసులెల్లఁ గడుభీతిఁబొంద
జనిహోమనియతినిశ్చలుఁడైనవాని♦ఘనమంత్రతంత్రసంగతుఁడైనవాని
రావణు సమరవిదారణుఁగాంచి ♦ రావణుఁబొడగంటి రండురండనిన
తననిలబూభవుం డాదిగాఁగలుగు ♦ వనచరాధిపులెల్ల వడిఁ గూడముట్టి

యగ్గుహారతీకు లైనరాతీసుల ♦ నుగ్గునూచముచేసి నుతశక్తిమెఱసి
యొక్కఁడై వేల్చుచు నున్నయద్దనుజు♦నకక్కడంబొడగని యులుకదీపింప
ద్రోడెవ్వరుగులేక తుదినొటిడియెఁ♦దోడువేలుతమని దొరకొనికపులు
సారిదినవ్వేదిక చుట్టుఁమూన్న ♦ పరిధులుసమిధలు బహుకలశములు [లు
తూ స్రుగుక్కుటజాంబుకాశ్వాష్ట్రశునక♦మస్తంబులఘృతమధుపాత్రతకు
వతీముతీఁబుచ్చిహోమాగ్నిలోవైచినెఱసియూర్చిరిదైత్యసకరంబు బెదర
నప్పుడుపాపాత్ము నంగదుబలుఁడు♦విప్పులుసల్లుచు నెఱుకుంటలొదవు
గుండంబులోమండుకొఱివులువచ్చి♦యొండొండ్రవేయుచునుండిరికపులు
చేతిస్రుక్కువములు చెనసిరాఁదిగిచి♦వాతూలసుతుఁడురావణుఁవేసిడాసె
నిత్తెఱంగునఁగపు లీచికాతీంపఁ ♦ జిత్తంబులోనిష్ఠ చెదరంగనీక
కనియఁగదలక క్రతునిష్ఠనుండెఁ ♦ గొనకొనినిద్రించు కొండచందమున

—*: అంగదుండు మంత్రోదరిని రావణువద్దికి నీడ్కొని వచ్చుట :*—

సంగరక్రమశాలి సంగుఁడభంగు ♦ డంగదుండుగద నంచితాంగదుఁడు
అంతఃపురంబున కరిగిపూదైత్యు ♦ కాంతానివాసంబు కరమర్థిఁ జొచ్చి
పరికించిరోహిణీ భాసినచంద్రుఁ ♦ తరుణపల్లవశయ్యఁ దగఁజేర్చుకరణిఁ
గందినముఖచంద్రుఁ రపల్లవమునఁ ♦ బొందించివగలచేఁ గిలెడిదాని
ఘోరాహవంబునఁ గుంభకర్ణాది ♦ వీరులుపెక్కండ్రు విషమవిక్రములు
దిక్కగందఱువిభుఁ డొక్కఁడచిక్కె ♦ నెక్కటిరఘురామునితఁడేమిగెలుచు
ననియనిరావణు నపజయంబునకుఁ ♦ దనబంధుపుంజంబు దలఁకెడుదాని
చిత్తంబులోనిఁజిత్తుచావునకు ♦ నొత్తిలియేడ్చుచు నున్నట్టిదాని
రమణీయమణిసుందిరమునఁగొల్వున్న ♦ రమణిమందోదరి రాజాస్యగదిసి
యొలసినగతిరావా వొడిసిపట్టుటకుఁ♦బలదిందుమండలీ చంద్రికవోలెఁ
దిగిచినఁబెడమరదిరుగువేగమునమృగనేత్రమొగమున మెఱుఁగులుసెదర
నెఱుఁమిత్తోఁగూడ హృదయంబుగలఁగు ♦

తెఱఁగుననలివేణిఁ దిగిచిపట్టుటయు

గమ్మసౌరభములు గలుగుసఁపుల్ల ♦ ధమ్మిల్లమల్లికా దామంబులనఁగ
గెడఁగూడిరావణు కీర్తిపుష్పములు ♦ గడివోయిభువిరాలు కైవడిఁదోఁప
సేసముత్తియములు చెలువంబువాసి ♦ గాసిలివసుధపై గనుకనిఁజెదర
వలనేచిచెడిన రాక్షసరాజ్యపదవి ♦ చెలువునఁనెదిరప్పి సీమంతవీథిఁ
గృశకంపుదైత్యలక్ష్మీచదాబ్జమున ♦ శ్రీతచంచరీకములచ్చెదరుచందమున
నాలోలలోల ముఖాంభోజనీల ♦ నీలాలకంబులు నెరిదప్పిచెదర
నుసుమంగళంబులై యొప్పెడినాత్మ♦వరభూషణములురావణులక్ష్మిచెవుల

నుండనిక్రియవడి నాండొండకర్ణ ♦ మండనంబులు మహిమండలిరాల
దనుజేశునపకీర్తి ధారలోయనఁగఁ ♦ గనుగవఁగాటుక కన్నీరుదొరుగ
నొగిదైత్యపతికి మహోల్కలుడుల్లు ♦ పగిడిభూషణమణి ప్రకరముల్దుల్ల
వరభర్మనిర్మలా వరణంబుకలఁగ ♦ నిరవేదిరావణు నిహపరోన్నతులు
చలియించు తెఱఁగునఁజనుగట్టుదొలఁగిచలియింపనున్నత స్తనకలశములు
కొమరేసురవైరిగుణవల్లినులియు ♦ క్రమమునఁ నెంతయుఁగాఁదీగెనలియు
నిర్మలుఁడగు రామనృపతిచేఁదెగిన ♦ కర్మబంధములు రాక్షసలోకపలికి
వదబునీక్రియనను వడువుగనీని ♦ వదలుచుమేళలా వల్లియువీడఁ
బ్రబుదరాక్షసరాజ్య పదసంధినోసి ♦ విమలవర్ణావలి వీడుచందమున
నుదితరావంబులై యొండొంటిఁగడపఁ ♦

బదనూపురములూడి పడిమోయుచుండ
వెఱచిరాక్షసవధూ వితతిశోకింపఁ ♦ జెఱనున్ననిర్జర స్త్రీలుత్సహింప
నీరసంబునఁబట్టియీడిచితెచ్చె ♦ వారకరాక్షసేశ్వరునిము దకితీక
నంతమందోదరి యాత్మేశుఁజూచి ♦ యంతరంగమున శోకాగ్నులునిగుడ
నింద్రుగెల్చినస త్వమెక్కడంబోయె ♦ జంద్రహాసమువాడిసమసెనేనీడు
ఫాలలోచనతోడఁ బ్రమథులతోడఁ ♦ గైలాసమెత్తిన గర్వమొదణఁగె
మూఁకులోకంబులు మునుమిడిగెలిచి ♦ నడేలతూలెదు నీపేర్మివిడిచి
యింద్రజిత్తుడునన్ను నిటఁబాఱవైచి ♦ నింద్రలోకంబున కేగకయున్న
ననిన్నట్లుచూచునే నాకొడుకున్న ♦ నిన్నీచదుర్దశ లేనుబొందుదునె
సిగ్గులజ్జయులేని చెనఁటినోనన్ను ♦ బగ్గించుచున్నారు పగతులిజ్జగి
నీహోమమేటికి నిష్ఠయేమిటికి ♦ నహుతుల్నిన్నుఁ బూర్ణాహుతిఁ జేసెఁ
బటుబుద్ధివై రాము బాణాగ్నిఁబ ♦ ముకుటిలక్రియలకింకఁగొలదిగాదుదుగు
మనవిఁదశకంఠుఁ డలుకదీపింపఁ ♦ దనచేతియూహుతు ల్ధరణిపైవైచి ప్రలు
యురుతరంబగునిష్ఠు రోగ్రకోపాగ్నిఁ ♦ బురవధూతోరణంబులువోవిభూమ
ముడివడసమవర్తి మూర్తియైపేర్చి ♦ కడకమైనత్యుగ్ర ఖడ్గమంకించి
యతులరథాంగదు నంగదుఁబ్రేసి ♦ వితతవిక్రముఁడింతి విడిపించిపుచ్చి
వీడిననెఱివేణి వెన్నునఁజార ♦ వాడినమోముతో వగలఁదూలుచును
నంతఃపురంబున కరిగెదైతేయు ♦ కాంతచింతించుచుఁ గ్రుఱ్ఱిన్నయోయె
నప్పుడుహనుమంతుఁ డత్యుగ్రమూర్తి ♦ దప్పకదశకంఠు తలబిట్టువొడిచె
నావాలిసూనుండు నంతలోఁదెలిసి ♦ రావణువేసె విక్రమకేలివాని
తోరంపునెత్తుటఁదోఁగియెంతయును ♦ క్రూరుడై జేగురు కొండచందమున
నతిఘోరకోపాట్టహాసంబులెసఁగ ♦ నతులనత్త్వోదాత్తుఁడై దశాననుఁడు

అంగదుఁడెగ్రవేసె ననిలనందనుని ♦ భగించెనిశితాశీ బటుళక్తిమెఱసి
నలీశూలముఖమున నలునినొప్పించె ♦ నలవునకుజొంచె నంకుశనిభాతి
మొగిసీలుఘట్టించె ముసలఘాతమున ♦ దగుళక్తిశతబలి దర్పంబుమాపఁ
బవితుల్యముద్గర ప్రదరంబుపుచ్చి ♦ ద్వివిదునిమైంద్రుని ప్రవేసెప్రయుటయు
వానరవరులుదుర్వారులైతమదు ♦ సేనలఁజొచ్చిరచ్చెరువుగాఁబఱచి [గిచి
యనిలసూనుఁడురాఘువాధీశుకడకుఁ ♦ జనిప్రొక్కిహస్తా బు జంబులమొ
రామావనీశ్వర రాక్షసేశ్వరుని ♦ హోమంబుఁజెఱిచితి మొప్పవచ్చితిమి
అనవుడునిని రాముడంతరంగమున ♦ ననయంబుహర్షించెనటదైత్యపతియు
గడువేగమునఁబోయి ఘుశోకవహ్ని ♦ నుడుకుచునున్న మదోదరిఁజూచి
యతివనీమనమున నక్కటదైవ ♦ కృపమునకింత శోకింపనేమిటికి
వనిమొనేఁడు రామావనీనాథుఁ ♦ దునిమెదనటుగాక దురళలోనతఁడు
ననుసమయించిన నలినాయతాక్షి ♦ జనకనందనఁజంపి సాహసంబొప్ప
వే వేగ యగ్నిప్రవేశంబు సేయు ♦ నీవనుటయువింతి నిజనాథుఁజూచి

—:* మందోదరి శ్రీరాములమాహాత్మ్యము రావణునికిఁ దెల్పుట *:—

దోదశాననసీత యుద్ధమధ్యమున ♦ రాదుజయింపఁగ రఘురామదేవు
నీవొక్కడవయేల నెఱసిరాఘవుని ♦ దేవాసురలకైన దీఱదుగెలువ
నీమదిరాజుగా నిర్ణయింపకము ♦ రామచంద్రుండు పురాణపూరుషుఁడు
ఆమేటితొల్లి మత్స్యావతారమున ♦ సోమకుఁగర్జించి శ్రుతులుద్ధరించె
ఘనమంధరశైలంబుగమఠమైయతఁడు దనవీపుగుదురుగాధరియించెదొల్లి
రాముఁడుమున్ను హిరణ్యాక్షుఁజంపి ♦ భూమివరాహమైపొగడొందనెత్తె
నతఁడునృసింహుఁడైయలుమైదొల్లిపతితుదైత్యునిఁజ పిప్రహ్లాదుగాచె
వలిగియాతఁడు వామనావతారమున ♦ బలినర్థిమైవేఁడి బంధించెఁదొల్లి
జమదగ్నిరాముఁడై జన్మించియతఁడు ♦ విమలశౌర్యనిఁగార్తవీర్యునిద్రుంచె
వీకనుశేకొన విశ్వమంతయును ♦ నాకశ్యపబ్రహ్మ కర్థితోనిచ్చె
సన్నుతగతివిశోచసుఁజంపివైచె ♦ మున్నుమాయారూపంముఖునినిర్జించె
జలధిమధ్యంబున జరణఘాతమున ♦ బలుడిరాక్షసపతుల రూపడఁచె
లవణాసురునిజంపెలలిభార్గవ్ ♦ హతుల ♦ జవమారనీరామచంద్రుండుమొదల
నథికుఁడైయాతఁడ యాదికాలమున ♦ మధుకైటభాదుల మర్దించెనతఁడు
తనసత్త్వమంతయుఁ దలకొనివచ్చి ♦ నినుఁజంపనిప్పుడు నిష్టమైఁబూని
దిశఁదేజంబులు దీపింపఁజేసి ♦ దశరథేశ్వరునకుఁ దనయుఁడైపుట్టె
నామహోహిమ లక్ష్యాద్భుతక్రియలు ♦ నేమనిచెప్పుదు నేనుభాక్రుచ్చి

యలఘువిక్రమకళాయతశక్తిమెఱసి బలియుడై యాతడు బాల్యంబునందు
గాశికప్రముఖ దిక్పతులెల్లబొగడఁ ♦ గాశికుఁడొనరించు క్రతువుర క్షించె
శతసహస్రాయుత సంఖ్యలుగడవ ♦ నతనిచేఁబడసె దివ్యాస్త్రశస్త్రములు
జనకుండు మొదలుగాజగమెల్లఁబొగడ ♦ ఘనశక్తి వితిచెశంకరుశరాసనము
దైవయోగంబునఁ దనకుఁబట్టము ♦ దీవిగాఁబూని వైదేహిఁగైకొనియె
సోమఁచినిజబల స్ఫురణంబుచూపి ♦ రామఁడాభార్గవరాము భంగించెఁ
దనతండ్రిపనుపునఁదపమొప్పఁబూని ♦ మనివృత్తివనవాసమునకునేతెంచె
సన్నుతశక్తిమైఁ జనవెరిరాధుఁ ♦ బన్నఁగాబేర్చి శూర్పణఖశిక్షించె
నడుగుల నాదండకారణ్యభూమిఁ ♦ గడుఁబుణ్యభూమిగాఁ గావించినాఁడు
ఖరదూషణాది రాక్షసవీరవరుల ♦ ధరఁగూల్చెమతి చతుర్దశసహస్రములు
మారీచుఁడునుమాడెమాయఁబోనీక ♦ ఘోరరూపుఁగబంధుగూలంగనేసె
నీగండుగుణమెల్ల నిలిపిదట్టించి ♦ లాగొప్పనిన్ను వాలమునబంధించి
చతురబ్ధిజలములఁ జలమునముంచి ♦ యతులసత్త్వక్రీడ నడరికాతించి
విడిచినయావాలి వెసనొక్కకోలఁ ♦ బడనేసెసుగ్రీవు బట్టంబుగట్టి
నలవుమీఁదనదు బాణాగ్నికీలలను ♦ జననిధినింకించె జగములుమెచ్చఁ
గలనిలోపలఁ గుంభకర్ణుఖ డించెఁ ♦ జలమున నఖలరాక్షసమేతముగ
సమరంబులోపలఁ జంపెలక్ష్మణుఁడు ♦ సమరనయ్యతికాయునయ్యింద్రజిత్తు
నలుగఁడెన్నఁడును రాఘవనీశాథుఁ ♦ డలిగిననిలుప రింద్రాదులునెదుట
మదిమదినుండ నామను జేశుదేవిఁ ♦ ద్రిదశారివంచనఁ దెనీకుఁజనునె
నీవెఱుంగవెరాము నిత్యసత్యములు ♦

నీవెఱుంగవెరామ నృపుమహత్త్వములు
రామసత్త్వస్థితి రావణనీకు ♦ నేమిపాపమునపో యెఱుఁగఁజొప్పడదు
నీనింకరఘురాము నిష్ఠురబాణ ♦ పావకజ్వాలల భస్మమైపడక
జనకనందనతోడ సకలరాజ్యంబు ♦ నెనయురాఘవునకు నిమ్మువేవేగ
మరలితపోవృత్తి మనమరణ్యములఁ ♦ జరియింతమింతియచాలుభోగములు
నీవుదీతినినాకు సీతోడఁగూడఁ ♦ బోవకుముఖమునఁ బడికాలరాదు
మున్నుమాతండ్రియు ముదిమియుఁజావు ♦

నన్నుఁబొందకయుండ నాకిచ్చెవరము
వరభోగమేనొల్ల వలవదీతోవ ♦ తరముగాదింక దుస్తరమితద్వరము
సరమకునొండె నాజనకజకొండె ♦ వరవుడనై యేను వర్తింపవలసె
ననవుడుదశకంఠుఁడాకలకంఠిఁ ♦ గనుఁగొనిపలికె నుత్కటరోషుఁడగుచు
నింతేలచింతింప నెలనాఁగనీకు ♦ నింతకువచ్చితినే యేనునోఁదు

చుట్టాలభృత్యుల సుతులసోదరుల ♦ నెట్టఁజంపించి నేఁడింకనాకు
జేవదానవభయో ద్వృత్తిఁబోనాడి ♦ మీపటిప్రాణంబు లేలరక్షింప
దురమునన్నింద్రజిత్తుని వంటికొడుకుఁ♦బరులచేఁజంపించి బ్రదుకనేమిటికి
గరుడోరగామర గంధర్వవరులఁ♦బొరిఁగొంటిఁజెఱిచితిఁ బుణ్యగేహీనులఁ
దపసులఁజంపితిఁ దరుణియేనింకఁ ♦ దపసినై పోయినఁ దపసులునగరె
కావనీకూటలు కార్యంబు తెఱఁగు ♦ భావింపనేరవు పద్మాయతాక్షి
ఏనెల్లభంగుల నింకరాఘవులఁ ♦ బోనీనుజంపుదు భూమిజనీను
ఆరూఢబలుఁడనై యటుఁగాకయేను♦శ్రీరాముశరములచేఁ బత్తునేని
నాకవాసులుమెచ్చ నాకోరుచున్న ♦ వైకుంఠమెదురుగా వచ్చునిచ్చటికి
లలననీనేటికి లంకయేమిటికిఁ ♦ దలకొన్నముక్తిసత్పథముఁ గైకొందు
ఎలనాఁగనీవింక నేనులేకున్నఁ ♦ గలపుణ్యలక్షణ కళలెల్లఁబాలిసి
కమలబంధుఁడులేని కమలినిబోలె ♦ కొనురేదిశశిలేని కుముదినిఁబోలె
రేరాజులేనట్టి రేయనుబోలె ♦ శారికలేని పంజరమునుబోలె
ఎనయఁగోయిలలేని యెలమావివోలె♦దినమణిలేని యాదినముబోలె

—:* రావణుఁడు మూఁడవసారి యుద్ధమునకు వెడలుట *:—

ఉండుమునీవన్న నొండాడవెఱచి ♦ యుఁడెమందోదరి యుదరిలజ్జించి
యంతదశగ్రీవు డాహ్వానోద్యోగ ♦ సంతోషపోషితో త్సాహుఁడైకినిసి
యాదిత్యులదర బ్రహ్మాండభాండఁబు♦భేదిల్లఁబటురణ భేరివేయించి
కలహవిక్రమకళా కల్పుఁడైతివిరి ♦ బలములఁబన్నింపఁ బడవాళ్లబనిచి
యుదయార్కబింబన మజ్జ్వలప్రభలఁ ♦ బదికిరీటంబులు పదిలమైయొప్ప
వినుతరత్నప్రభా విద్యోతమాన ♦ ఘనకుండలంబులఁ గర్ణంబులడర
నాయతభుజశాఖ లన్నియురత్న ♦ కేయూరకంకణాం కితములైతనర
నిరవొందడాకాల నిద్రాదిభయద ♦ బిరుదభీషణ గండపెండేర మొప్పఁ
గరములన్నిటను భీకరచంద్రహాస ♦ శరశరాసనగదా చక్రాదులనుర
బటురోషదృష్టి ప్రభావహ్నులెందుఁ ♦

జటులంబులై పర్వఁజను దెంచియపుడు
స్ఫుటబంధబంధుర పోడశచక్ర ♦ ఘటితకోటివ్యయ ఘంటికాబద్ధ
భయదోగ్రనంపుల్ల భల్లూకవర్మ ♦ హయసహస్రోద్భట మురథంబెక్కి-
కాకుత్స్థశరములఁ గడతేరిమీఁద ♦ వైకుంఠరథమెక్కు- పడువుదీపింప
నెలకొనిరత్నకళా నిధికాలకేతుఁ ♦ డలఘుబలోదారుఁ డాతేరుఁగడప
దీపించువెన్నెల తేటలైమీఁద ♦ నేపారుగొడుగు లనేకంబులొప్ప
మండితమార్తాండ మండలచంద్ర ♦ మండలకబళనో న్మదసముద్యోగ

రాహుత్రయుమపోలె రహిమిన్నుముట్టి ♦ సాహసరాహుమ స్తకముప్రళ స్త
బిరుదధ్వజంబు లాభీలమైమూఁడు ♦ దరలంగఁ బటపటధ్వనులతోవెడలె
భేరీమృదంగాది భీమగంభీర ♦ భూరిశంఖతులును నంభోధులుప్పొంగ
ఉప్పొంగుకడకుల నుర్వీగంపింప ♦ నప్పుడుకరులఁను హరులఁదేరులును
బలసమృద్ధట మహాభటకదంబములు ♦ బలువిడివెడలె దిర్భాగంబునిండఁ
బ్రళయకాలమునాఁటి భానులభంగి ♦ దలకొనివెడలి రుద్రగ్రులై ఖడ్గ
రోముండునగ్నివర్ణుఁడు గయ్యమునకుఁ ♦ దామేగఁబడఁ తి ధరణిపెల్లడరె
నప్పుడంభోనిధు లన్నియుఁగలఁగె ♦ నప్పుడులోకంబు లన్నియుబెదరె
నప్పుడుదిగ్గంతు లన్నియుద్రావాలె ♦ నప్పుడుకులగిరు లన్నియువడఁకె
నెడపనికడఁకతో నిబ్బంగివెడల ♦ నుడుపీథిసురలుదా రొంకొండనిండి
రావణోద్యోగ సంరంభంబుసూచి ♦ దేవారియిట్లుగ్రింద దేపదేవారి
మోధులపైఁబేర్చియు ద్విగ్వృత్తినెత్తి ♦

క్రోధించిమించి పేరొక్కనిపోవువాఁడు
ఈరీతియూథాతి యీరణోద్యోగ ♦ యీరోమమీవేష మెన్నఁడులేదు
నేఁడులక్ష్మణనమన్వితుని రాఘవునిఁ ♦ బోడిమితోఁదాకిఁ పోరాడుకన్నె
యనిరత్నమయవిమానారూఢులగుచు ననిమిషులనిమిషులైచూచుచుండ
రాశివానరబలా రణ్యంబుఁగాల్పఁ ♦గాసంపుతోవచ్చు కార్చిచ్చుపగిది
నడతెంచె నసురసేనాసహస్రమును ♦ బొడగని కపివీరపుంగవులెల్ల
నంగదఁజెలరేగియట్టహాసమునఁ ♦పొంగనుప్పొంగి యార్పుసునింగిముట్ట
దరమైనతరులు నుద్ధతమైనగిరులు ♦గిరిశృంగములఁగొని గిరిసమాకృతుల
దరమిడిబరువడిదనుజసైనికులు ♦ దురమునునిరువాఁగుదొడరిరొండొంటి
వక్షీణబలము లేపారంగఁదాఁరు ♦ దక్షిణోత్తరపయోధుల చందమున
నప్పుడుదానవు లాసేనమీఁద ♦ ముప్పిరిగొను రోషములు మండుచుండ
నార్పులుజంకెలు నతులహుంకృతులు ♦

నేర్పులుకడఁకలు నిండనొండొండఁ
గటమదోత్కటదంతి ఘుడఁడీకొల్పి ♦పటుజవాశ్వంబుల బలువిడిఁదోలి
యలవొప్పనరదంబు లతిముట్టఁబఱపి ♦ నలుగడఁగాల్వార నలిఁగవియించి
కరవాలమునల ముద్గరభిండివాల ♦ పరశుతోమరశర ప్రాసఖడ్గములఁ
గనుకనివైచియుగాడ్పడిచియు ♦మునిమియుమెఱమియు దూలనేసి కొను
ప్రచ్చియుమోదియు వసుధఁగూల్చియును ♦

గ్రుచ్చియుఁగపుల బేరొక్కని విదళింప
మొనసివానరవీర ముఖ్యులుగడిమిఁ ♦గినిసియుద్ధటరణ శ్రీఁజొగదిసి

యుజీకిసమీపమంబున్నశైలములు తఱుచైనగిరిశృంగతతులువృక్షములు
శిలలునువడి వేసి చెలరేగినుతియుఁ ♦ డలుఁగుజీగుల్లపుదళములకుజీకి
యుదితోగ్రసత్త్వంబులొప్పగుప్పించి♦కుదియకరాతులగూలదన్నియును
గరముగులై కరిఘటలపైఁగవిపి ♦ పారిదిశైలములెత్తి జోదులుపెలుచ
గుంభమధ్యంబులగ్రుచ్చనేనుఁగులఁ ♦ గుంభినొక్కటఁగూలనేయుదురు
రథములతోడ సారథులరధ్వములు ♦ రథులనొక్కటనెత్తి రణమధ్యవీథిఁ
బెలుకురనందంద పృథివిగంపింప ♦ నలవుననటువేసి నలియఁజేయుదురు
ధరణిధరంబు ఁదనుకదంబముల♦నురువడిఁగాల్వురనురకమోఁదుదురు
కఱుతునుపండ్లకుగరతలాగ్రములఁ♦జఱుతురుపదములఁజదియఁబాముదురు
వ్రత్తుకుజ్వాల నభావలులవాలములు ♦ మొత్తుదురలతురు ముష్టిఘట్టనల
పనసనీలాంగద ప్రముఖులుమతియు♦వనచరవరులు దుర్వారులైయెగసి
తనియనికడిమి నుద్దండదానవుల ♦ మొనలపైఁ నాకసంబుననుండినిండి
భూరిధారా ధరంబులులయవేళ ♦ ఘోరనిర్ఘాతము ల్గురియుచందమున
గురుశైలపాషాణ కోటులంవడ ♦ కరియనుద్భట రణక్షోణినెల్లెడలఁ
గూలునేనుంగులు కుంభమధ్యముల ♦

వ్రాలుమావుతులుపై వ్రాలుచందములు
వితుగువిండ్లునుగూలు వీరరాక్షసులు ♦

నొఱుగునశ్వములుపై నురులురావుతులు [ములు
చదియురథంబులు సమయుసారథులుఁ♦జిదియుపీచుఁగలు చెదరుమాంస
పడుకిరీటంబులు పగులుమస్తకము♦లడరునెత్తురులుబెల్లవియు గాత్రములు
తోలుఁగాడుప్రేవులుఁ దునియు ఖడ్గములఁ ♦

కలిసియప్పుడు రణాంగణమొప్పఁ జూడ
బహుభోగపర్జన్యధ్వన్యంబపోలె♦మహితాభ్రమాతంగమదసిక్తమగుచు
నతిరౌద్రరుద్ర విహారంబపోలె ♦ హతగజాసుర పిశాచానందమగుచు
నక్షీణరామ కటాక్షంబపోలె ♦ ప్రేక్షణహృష్ట విభీషణంబగుచుఁ
గలియుగాంతోద్యద్గ్రహాల బపోలె బాలశూన్యవిధ్వస్తబహుధర్మమగుచు
గతతోమసంపుల్ల కమలినిపోలె ♦ శ్రితశిలీముఖపుండరీకాళిమగుచుఁ
జారుశుభోదారు సదనంబపోలె ♦ నారకృతఘనమార్గ నాకీర్ణమగుచు
స్థిరపుణ్యమాల నదీభర్తపోలె ♦ హరిసత్వనిర్మితి తాబీలమగుచు
ననగక్రమాగమ యాగంబుపోలె ♦ వనిమిషలోక చింతాభీష్టమగుచు
నాపెద్దిరణములో నుగ్రభావమున ♦కప్పితిల్లుచుసురలొగిఁ జూచుచుండ
దొడగినెత్తుటదొవ్వదోగిలోగలయ♦బడియున్నప్రేవులుపవడంపుఁబొదలు

రథములు యూనపాత్రము లూడిపడిన ♦

రథచక్రతతులు గూర్మములమొత్తములు
మొగినున్నశవములు మొసళులుగలయ♦ దెగిపడ్డభుజములుదీర్ఘకర్ణములు
ఆయుధరజమిసు మస్థిసమూహ ♦ మాయతశైలంబు లతులదంష్ట్రములు
తిమితిమింగిలములు దీర్ఘఘోటకపు ♦ గములసమల్లోక కల్లోలతతులు
వివిధాశ్వలాలలు వెలినురుల్వలందు ♦ ధవళాతపత్రసంతతులు హంసములు
బహుకిరీటప్రభ లబ్బడబాగ్నిశిఖలు ♦

మహిమీఁదఁజెదరిన మాంసముల్మణులు
ప్రేతనిశాచర ప్రేతబేతాళ ♦ భూతాట్టహాసము ల్భూరిఘోషములు [చు
చంద్రుండురఘురామచంద్రుడవ్విభుని♦సాంద్రహసద్యుతుల్చంద్రి కలగు
నడరెదురక్తాబ్ధి యబ్ధితోఁదోరసి♦యుడుపీథితోరాసి యుప్పొంగుచుండె
నప్పుడుహనుమంతుడసు రేశుమీఁద♦నుప్పొంగికవియనుద్యోగంబు సూచి
యచలాచలాకారుడతిబలోన్నతుఁడు♦రుచిరఖడ్గుఁడుఖడ్గరోముండుగినిసి

{ ఖడ్గరోముఁడు మొదలగు రాక్షసులు
వానరవీరులతో యుద్ధముసేయుట }

యందెందుఁగడగెద వందేలనీకు ♦ నిందురమ్మనిలజ్ఞ యేనున్నవాఁడ
ననవుచుఁగుప్పించి యతనిపైకిజొక ♦ తనురోమశితఖడ్గధారల మునిఁగి
యొకభంగినినిగిడి మహోగ్రుఁడైకడఁగి

ప్రకటసత్త్వోన్నతిఁ బవమా నసుతుఁడు
కులశైలమనబోలుకొండచేఁబూని♦ పెలుచనార్చుచువచ్చిపృథివిగంపింప
వానిపైనురువడి వైచెవైచుటయు ♦ దానివాఁడురు రోమధారాభిహతిని
గండ్రించిప్లవగులఖండించుకొనుచు♦దండినప్పవమాన తనయుదాకుటయు
బావనిమతియును బర్వతంబొకటి ♦ వేవేగ దానవవీరుపైవైవఁ
గులిశధారాహతిఁగూలుపర్వతము♦పొలుపునగూలెనప్పుడురక్కసుండు
సర్పరోముఁడుతీవ్ర సర్వాంగుడగుచు ♦

దర్పించికడఁకతోఁ దాఁకియంగదుని
దనురోమసర్పసంతతుల నొప్పింప ♦ భుసమైనకడిమి కంగదుఁడుగోపించి
గ్రద్దన లయకాలకాలుఁడైమ డి ♦ యద్దైత్యుమస్తకం బఱచేతవ్రేసి
దనుజునిశిరమంతఁ దద్దయుఁబగిలి♦భునరక్తధార లొక్కటఁగ్రమ్ముచుండ
రోషాగ్నులొలుకుచు రోమసర్పములు♦ భీషణాకారుఁడై నేర్చియద్దనుజుఁ
డంగదునంగంబు నంగదవ్రేయ ♦ నంగదుం డధికరోషాయత్తుఁడగుచు

ననురశిరోధ్య మతిఘోరముష్టిఁ♦బసఁజెడఁదాటించి పడవైచి త్రొక్కి
తలఁద్రుంచివైచి యుద్ధతిశక్తివాని ♦ బలువిడి నిర్గతప్రాణుఁగావించె
భీషణరణకళాభీలు నన్నీలు ♦ రోషించి భృశ్చికరోముండు దాఁకి
ఘనవిషజ్వాల లొక్కటఁబిక్కటిల్లఁ ♦ దనురోమవృశ్చికతతుల నందంద
యేచినొప్పింప సహింపకనీలుఁ ♦ డాచేఁతదానవుఁ డాత్మగై కొనక
విరథులై రాక్షసవీరులుపర్వ ♦ నురుసాలతరువున నురువడిప్రేసె
ప్రేసినదనుజుఁ డావృక్షంబుద్రుంచె♦ గాసిల్లి విమరోమకంటకాగ్రముల
ద్రుంచినకనుఁగొని తోరంపుఁగడిమి ♦ కంచితజయశీలుఁ డానీలుఁడలిగి
ఘోరశాఖాశక్తిఁ గుశలుఁడై పేర్చి ♦ భూనిశాఖలనొప్పు భూజంబు వెఱికి
కొనివచ్చిదాని వక్షోవీథిప్రేసి ♦ యనిమిషులుప్పొంగ హతజీవుఁజేసె
భగ్నారివీరుండ భగ్నప్రతాపుఁ ♦ డగ్నివర్ణుం డనుసతఁడాగ్రహించి
పడిమహాటవుల దుర్వారతఁబేర్చి♦ కడఁగియుగ్రతనేర్చు కార్చిచ్చుకరణి
నగణితస్ఫుటవహ్ని లంగంబులందు♦నిగిడించికోఁతులనీకు సేయుచును
బ్రళయాగ్నియనుబోలి పఱు తెంచుచుండ ♦

నలుకమై వీఱించి యవనీశ్వరుండు
బలిముఖప్రముఖుల పరిభవక్రమము ♦ తిలకించి కరుణావిధేయుండుగాన
దలఁపువనోర్వ కద్దనుజునుగ్రతకుఁ ♦ దలయూఁచిదశకఁపుతమ్మునకనియె
నోవిభీషణనాకు నూహింపఁదెలియ♦ దీవచ్చుచున్న వాఁ డెవ్వఁడోచూడ
నారావణుఁడుపంపననిసేయఁగోరి♦ ధీరుఁడై యనలుఁడే తెంచుచున్నాఁడొ
వీఁడొకరాక్షస వీకుఁడోకాక ♦ వీఁడెవ్వఁడేర్పడ వినుపింపునాకు
ననవుడుదేవ వీఁడగ్నివర్ణుండు ♦ దనమేనిమఁటలం దరికొల్పివీఁడు
పర్వతంబులనైన భస్మీకరించు ♦ గర్వదుర్వారుఁ డఖఁడవిక్రముఁడు
అనినన చ్చెరువంది!యర్కవంశజుఁడు♦ఘనమైనవానియుగ్రతజూచియలిగి
వాసవసుతుఁడంత వరుణాస్త్రమేసె ♦ నేసిననదిమింట నెడమొకనిండి
కప్పాతుమేఘుఁబు గప్పియూర్భటము♦లుప్పొంగజడివాన లుడుగకకురిసి
యలవేడిమంటల నార్చిపెల్లార్చి ♦ ఖలులగ్నివర్ణు నొక్కటనేలఁగూల్చె
నాలంబులోనప్పు డగ్నివర్ణుండు ♦ గూలుటయునుజూచి క్రూరుఁడై పేర్చి
కోపంబుపెర్గి నతులనిప్పులారులఁ ♦ జూపులలయకాల సూర్యుడైమండి
రామునఁగనుంగొని రాక్షసేశ్వరుఁడు ♦ రామనన్నెఱుఁగవే రణమధ్యవీథి
క్రూరనిష్ఠురవజ్ర ఘోరదుర్వార ♦ ధారావిదారితో ద్ధతకులాచలుఁడు
దేవేంద్రుఁడుద్వృత్తి దేవసంఘముల♦ తోవచ్చియెదిరినఁ ద్రుంతునేనాజి
నిన్నేలఁగైకొందు నీచకాపేయ ♦ సన్నాహమేనన్ను సాధింపనహహ

పదిలుఁడై మగపాడి పాటింతుఁగాక ♦ తుదిమట్టనన్ను నెదుర్కొందుగాక
త్రోచిశస్త్రాస్త్ర పజ్ఝంఝలనొంతుగాక ♦ యేచినీలావు నాకెఱఁగింతుగాక
యనవుడురఘురాముఁడద్దురాత్మకుని ♦ చెనఁటిమాటలువినిచిఱునవ్వునవ్వి
గంధసింధురము ఘీంకారమాలించి ♦ సింధురాంతక మత్తసింహంబపోలె
నూరకుండుటయు మహోగ్రుఁడై కినిసి ♦

మారాముఁగమ్మఁ డయ్యసురారిఁదాఁకి
ఘోరనారాచములుర్వియుఁదద్బాణ ♦ ధారులుద్రుంచి యాతనిలెక్క గొనక
యెంతయుఁదోచి పెల్లేచిలు కేంద్రుఁ ♦

డంతకాకారుడై యటమిపైదటమి
భానుపైనడచు స్వర్భానుచందమున ♦ భానువంశాధీశుపై నప్పుడడరి
దారుణస్ఫుటవజ్ర ధారానుకారి ♦ నాఁతిచతుల నన్నరనాథుఁగప్పి
గప్పినసప్పుడా కాకుత్స్థుఁడలిగి ♦ నిప్పులురాలెడు నిష్ఠురాస్త్రముల
నుగ్రుఁడై యేయంగ యుద్ధమధ్యమున ♦

నిగ్రహింపఁగజొచ్చె నెఱసిరావణుఁడు

—:* దేవేంద్రుఁడు శ్రీరామునకు రథంబుఁ బంపుట *:—

ఆసమయంబున ననియెమాతల్లికి ♦ వాసపుఁ డారామవల్లభుఁజూచి
దేవహితార్థమై తివిరిరాఘవుఁడు ♦ పోవకదనుజుతోఁ బోరుచున్నాఁడు
వాఁడెపదాతియై వసుధనున్నాఁడు ♦ వాఁడురథస్థుఁడై వ్రాలుచున్నాఁడు
ఎందులోకోన్నతుఁ డితఁడెదుఃఖముల ♦ డిందియక్కుమతికి దిగువనున్నాఁడు
వేదపల్లవముల విహరించుసౌఖ్య ♦ వేదికర్కశరణవీథి నున్నాఁడు
కమలామనోరథగతుల నున్నతుల ♦ నెమకెడుసుఖసేల నిలుచున్న వాఁడు
ఇనకులాధిపునకు నీదిత్యరథము ♦ గొనిపొమ్మువేవేగ కుంభినికనుడు
ననిలమనోవేగ మగుతురంగములఁ ♦ గనకిదండాబద్ధ ఘనకేతనముల
మహనీయరుచిరోరువర్ణికదంబముల ♦ మహితమై ఖలార్కమహిమదీపింప
దనరారురథము మాతలిమహీస్థలికిఁ ♦ గొనివచ్చివేడ్కతోఁ గుంభినినిలిపి
యారాముముందట హస్తములొగిచి ♦ యారూఢబలశాలియైవిన్నవించె
దేవరాఘవ ధరాధీశసన్నుత ♦ దేవతారాధ్య పండితభక్తసాధ్య
శరచాపకవచాదిసన్నాహరథము ♦ పురుహూతుఁడిదెనీకుఁబుత్తెంచినాఁడు
కాకుత్స్థనీవింకఁ గొనిపోవనుపుఁ ♦ గైకొని యీవజ్రకవచంబుపూని
యీదివ్యరథమెక్కి యీయాయుధములు ♦ నీదుర్మదాంధుని నెదిరిసాధింపు
మీనుసారథిగాఁగ నింద్రుండునకల ♦ దానవావగెల్చె ధరణీశతొల్లి
ననవుడువినిరాముఁ డవ్విభీషణుని ♦ యనుమతితోఁగూడ నారథంబునకు

వలగొనివచ్చియుజ్జ్వల తనుప్రభలు ♦ పొలయంగసీరేడు భువనంబులలర
జదలనొక్కటఁబర్వ జయజయధ్వనులు ♦

పొదివిశాఖా మృగంబులుమిన్నుముట్ట [లుఁదు
నురవడిగమలా ప్తుఁ డుదమాద్రిసెక్కు ♦కరణినారథి మొక్కెఁగమలా ప్రకు
నప్పుడునభమెల్ల నల్లాడుచుండి ♦ యుప్పతిల్లుచునుండె నొండొండనిండి
శరదభ్రసంధ్యాభ్ర చయసమానములు ♦

గరుడోరగా మరగణ విమానములు
సరిచూచుసురలుఖేచరులుగిన్నరులుపరమసమ్మదమునుభయమునుప్పొంగ
సీపర్వతద్వంద్వ మీయబ్ధియుగళ ♦ మీపావకద్వయ మీనభోయుగము
గడిసెపోఁబోరాడఁగదిసెఁబోపోర ♦నిదిసమానస్కంధ మెట్లొకోయనుచు
గంపింపజగము లాకంపింపనిట్లు ♦ కంపింపనిరువాఁగు కఁపిపఁగడఁగి
రణజయోద్యుక్తులై రామరావణులు ♦రణజయవ్యగ్రులై రామరావణులు
గదిసినదృష్టి నిర్ఘాతపాతముఁ ♦ బదిసినమొఱుఁగులు చదలపైఁజెదర
చెలఁగెసేనలరెంటసింహనాదములు ♦గలఁగెనాకాది లోకంబులన్నియును
నామేటివిలుకాఱులన్యోన్యవిజయ ♦కాములైరథచిత్రగతులొప్పమెఱయ
దివకరానలకల్ప దీర్ఘనిర్ఘాత ♦ ఘనశాతశరసము త్కరపరంపరలఁ
గరములుగళములుకడుములుబ్జము ♦లరములునిటలంబులూరులఁబరులు
నేసినొప్పించుచు నిరువురుగదిసి ♦ త్రాసులైదూరసి విత్రాసులైబెగసి
యంపకయ్యముసేయు సప్పుడొండొరుల ♦

సొంపుబెంపును బెంపుచూడ నచ్చెరువు
ఫలితవిక్రమసమ ప్రారంభులగుచుఁ ♦దొలఁగకచేతులదొనలయమ్ములకుఁ
జూచిరితివిచిరి సంధించిరేయఁ ♦ బూచిసేసిరిపోయేఁ బొమ్మనితెలియ
రాకుండెనప్పు డారామరావణులు ♦ భీకరకరశరా భీలవేగములు
గణనలుక్రమములు గడచియందంద ♦రణచండకోదండ రవిమండలముల
బ్రేంఖచ్ఛరాంశులఁబేర్చిపు ఖాను ♦ పుంఖబులగుటయఁబొకుగానించి
బాణబాణాసన ప్రౌఢులతీణ ♦ తూణీరులేయుచోఁ దొడగియొండొరుల
బ్రతిసేసియొకటికిఁ బదియింటవెనుక ♦ నుతశక్తిదానికి నూఱింటివెనుక
వెనుకొనిదానికి వేయింటివెనుకఁ ♦ బనిగొనిదానికిఁ బదివేలువెనుక
నుడుగకదానికి నొకలక్షవెనుక ♦ మడువకదానికి మఱికోటివెనుక
నేసినశరము మున్నేసినశరము ♦ రాసియొక్కటదాఁకు రామరావణుల
సరినప్పుడమరారి నారిసారించి ♦ తలకొని దేవగంధర్వబాణములు
పడువడినేయంగఁబఱతెంచుచునికిఁ ♦ బరికించిచూచి యప్పరమాస్త్ర వేది

తడయక దేవగంధర్వబాణములఁ ♦ వడిసేసిపొడిసేసె వసుధేశుఁడంత
నలుకతోరావణుం డారాముమీఁద ♦ బలనిశితాశుగ బాణమేయుటయు
మిడిగ్రుడ్లునిడుదలై మెఱయుకోఱలును ♦
సుడిగొన్నకఱకు జుఁజురువెండ్రుకలును [గుడ
నసదృశోన్నతిమించు నట్టికాయములు ♦ పొసఁగదానవరూపములతోడని
గనుఁగొని రఘుకులాగ్రణి యల్కమదిని ♦
దనరంగ వైష్ణవాస్త్రముఁ బ్రయోగించి
తరణిధీధితినంధ తమసంబునఁ జేసి ♦ కరణిరాక్షసబాణ గౌరవంబడఁచి
సంతరావణుఁ డురగాస్త్రంబువింట ♦ నెంతయుసంధించియే సెనేయుటయు
నామహాబాణమునందు బాణములు ♦ బీమసర్పంబులై పేర్చియందండ [నేను
పదియునిర్వదియునుబండెండు రెండు పదుమూఁడునుమూడుఁనుబదునేరు
తలలతోఁదలలపైఁదళతళరుచులు ♦ గలమహాఫణులతోఁగడకమ్మఁ బేర్చి
గరుడవాహనుఁడలికాకుల్ స్థుమీఁదఁ ♦ బరవసంబునవచ్చుపాపదండనఁగఁ
జవలనత్యుజ్జ్వల జ్వాలలెల్లెడల ♦ వెదచల్లుచునువచ్చు విభముపీఱించి
కాకుత్స్థులభర్తగారుడాస్త్రంబు ♦ గైకొనిసంధించికడకనేయుటయు
గడుకొనికారుడా కారబాణములు ♦ వడిసందుఁబ్రభవించి వసుధఁ బింప
వరపక్షసంఘాత వాతవిధూత ♦ ధరణీధరంబులై తడయకనిగిడి [ర్వ
నడుమనత్రుంచె నన్నగబాణములఁ ♦ నుడువీథిసుఁలుఁడి యుప్పొంగియా
వెండియునాదైత్య విభునిపైనగ్ని ♦ కాండంబునిగిడించెఁ గాకుత్స్థుఁడలిగి
అదిధూమవిస్ఫులింగాక్రాంతదిశము ♦ నదిసికాదగ్ధ సురాధీశవనము [ను
నగుచునేతెంచు సురారాతి మ్రగ్గ ♦ మగువారుణాస్త్ర మాబద్ధిసేయుటయు
ఘనమహాహంబు నాకసమెల్లఁగప్పి ♦ పొనరశంపాకలముల వానగురిసి
యనలసాయకముపెంపడచిగర్జిల్లఁ ♦ గనుఁగొనిరాముఁడా కాండంబుమీఁద
వాయవ్యశరమేసి వారించెదనుజఁ ♦ డాయెడదంతి ముఖాస్త్రంబుపఱప
దానఁబెక్కగు దంతితతిగళద్బహుళ ♦ దానజంబాలితధాత్రియైకదియ

—:* రావణుఁడు శ్రీరాములపై శూలము వేయుట *:—

శ్రీరాముఁడునునారసింహాస్త్రమేసె ♦ బోరునదద్బాణమున సింహచయము
దారుణతరసటా తాంతసకల ♦ నీరదనివహమై నిజఘోరనాద
చలితదిగ్వారదమై చటులతనిగిడి ♦ కుల్శోగ్రనఖములఁ గుంభములఁ బ్రీచ్చి
హస్తిసంహతినిద్రుంచె నయ్యెడసురలు ♦ ప్రస్తుతిచేసి రాపార్థివోత్తముని
గలుషించియప్పుడుకల్పాంతవహ్ని ♦ తులితమైనుంటలుదొలకాడుచుండ
నాలోనలోకభయంకరాకార ♦ శూలంబుగొనిరాముఁ జూచిరావణుఁడు

వసుమతికంపింప వారిధుల్గలఁగ ♦ దెసలనెల్లెడలఁ బ్రతిధ్వనుల్సెలఁగ
బిట్టుల్కిభూతము ల్బెదరఁగట్టల్క ♦ దట్టించిసిహనా దముచేసిపలికె
పన్ని రారామ యీపటుశూలవహ్ని ♦ నిన్నునీతమ్ముని నీఱుగావించి
పోరినిన్నెదిరించి పోరాడిచన్న ♦ వారినారుల బాప్పవారివారింతు
జూడుమునీవంచు శూలమంకించి ♦ డొడకరాముపై నుంకించివై చె
దానిపైరాముఁ డుదగ్రుఁడైకినసి ♦ వానలుకల్పాంత వహ్నిపైఁగురియు
పురుహూతుపగిదినత్యుతశితాస్త్రములుగురియంగనదిదానగుదియుకవాని
నుఱకనీఱుగఁజేసియుగ్రవేగమునఁ ♦ బఱతెంచుగతిఁజూచిభానువంశజుఁడు
దేవేంద్రుఁడర్థిఁ బుత్తెంచినశక్తి ♦ వావిరిఁగైకొని వైచెవైచుటయు
నదినిర్గళద్ఘంటి కారావమగుచు ♦ నదిషస్ఫురత్వావ కారంభమగుచు
నదియఱిసురభేచ రానందమగుచు ♦ నదిరాట్సాలోక నాభీలమగుచు
వఱలుమనోవేగ వాయువేగమునఁ ♦ బఱతెంచుశూలంబు భస్మంబుచేసె
నప్పుడురావణుం డలుకచిత్తమున ♦ ముప్పిరిగొనఁగఁ గార్ముకదశకంబు
ధరియించిపేర్చి యుదగ్రుఁడైయార్చి ♦ శరవృష్టిమించినజననాథసుతుడు
తానేకకోదండ ధరుఁడయ్యెదనిమె ♦ వానియస్త్రము లెల్ల వారనికడిమి
మదమువత్సరమునుమానంబుచలము ♦ గదురఁగన్నలనిప్పకలునివ్వటిల్ల
రావణుఁడెంతయు రఘుగామునిఁద ♦ వావిరినమ్ముల వానలుగురిసి
కుదియనికోపంబుకొలఁదికిమిగుల ♦ బదియింటమాతలిఁ బదియింటహరుల
వికలసత్త్వులఁజేసి నిషమాస్త్రమొకట ♦

బ్రకటంబుగాద్రుంచి బటుకేతనంబు

విపులచింతాధర వివశులైతొలి ♦ కపులునకపులు నొక్కటవిన్నసైరి
భువనముల్నంకించి బుధుఁడువేధించె ♦ జపమునరోహిణీశకటంబునందుఁ
బటుతరతేజంబు భయదంబుగాఁగ ♦ నటవిశోఖువచ్చె నంగారకుండు[లె
చటులోగ్రతరభంగిజలధులుప్పొంగ ♦ నటుదూర్మిమాలికల్న భమందిపొర
నెగయునౌర్వానలనిష్ఠురశిఖలు పొగలచందముగాఁగ బొగయంగదొడగ
నుగ్రాంశుబింబంబునొరయుచువచ్చి ♦ యుగ్రదీప్తులతోమహోల్కలుడుల్లె
నవిరళతరతేజ మటుభ్రమానుపడఁగ ♦ రవియునుగడుమంద రశ్మియైతోఁచె

—:* శ్రీరాముల కగస్త్యు లాదిత్యహృదయ ముపదేశించుట *:—

నలినప్పుడేచి మైనాకంబుపోలె ♦ దలఁకఁగనందంద దశకంధుడేయు
శరవేగగతిఁజూచి జనలోకనాథుఁ ♦ డరుదందిచింతింప నటయగస్త్యుండు
చనుదెంచియారామచంద్రునీక్షించి ♦ విమలమహాభుజబల వీరరామ
వితతంబుగానాజివిజయంబుచేయు ♦ నతిగోప్యమగుచున్నయట్టిమంత్రంబు

నేలమిలోనాదిత్యహృదయంబుహృదయ♦ మలరననుష్టింపు మవసీశతిలక
యిమ్మహాజపమున నిప్పుడునీవు ♦ సమ్మదంబడరంగ శత్రుగెల్చెదవు
ఇదియాయువొనరించునిదిదుఃఖమడఁచు నిదిసర్వమంగళ హేతుభూతంబు
వెలయసురాసుర వినఁతుడైపొల్చు♦జలజాపు బూజింపఁ జనునీకునథిప
యీలోకలోచనుం డెల్లలోకములఁ♦జాలరశ్ములనిండఁజరియించుచుండు
బ్రహ్మ శివవిష్ణుండు ఫాలలోచనుఁడు♦బ్రహ్మకల్పాదిని ధానులైనారు
మదిసర్వదేవతా మయునిఁగానెఱిఁగి ♦కదనంబునప్పుడీ కమలబాంధవుని
నెవ్వఁడుకీర్తించు నింపుసొంపార ♦ నవ్వీరునకుగల్గు నాహవజయము
అనుచునమ్మునినరుం డాశ్రమంబునకు♦జనుటయునాసార జపమాచరించి
యప్పుడత్యున్నతుఁడైరాఘవేంద్రుఁ♦డుప్పొంగిరావణోద్యోగంబుజూచి
ఘోరావలోక నాగ్నులుమండుచుంఠ ♦

భూరిధూమాయత భ్రుకుటినిక్కించి
పెగిరావణురథాభీల ఘోటములఁ♦నురుతరాస్త్రంబుల నుఱకనొప్పించి
వరశరత్రయము రావణుఁ లాటమున♦సరిగ్రుచ్చియురుర క్తసంసిక్తుఁజేసె
నప్పుడురక్తసిక్తాంగుఁడైచూడ ♦ నొప్పెలంకేశ్వరుం డొగిరామచంద్రు
శరవసంతాగమ సమయసంఫుల్ల♦తరుణారుణాశోక తరువుచందమునఁ
గుపితుఁడై యంతరఖ్యోభ ర్తరాము ♦ విపులవక్షంబేసె వేయిబాణములు
నధమప్రయుక్తంబు లైసురద్రోహ ♦ విధికోసరింపక విమసక్తిమెఱసి
నిర్మలగుణయుక్తి నెఱిఁబెడఁబాసి ♦ ధర్మంబువిడిచి యుద్ధతశక్తినిగిడి
చనుదెంచి రాఘవేశ్వరునినొప్పింపఁ ♦ జననధోగతిగాక సద్గతిగలదె
యనినచందంబున నద్దశాననుని ♦ ఘనబాణములువచ్చి తాకుత్స్థుగాడి
జగదద్భుతంబుగాఁ జనిభూమిదూరి ♦ తిగుటకనిగిడి పాతాళంబుఁజొచ్చె
నురుతరక్షతములనుఱకపెల్లుబ్బి ♦ తెరుఁగునెత్తుటదొప్పదోఁగిరాఘవుఁడు
ప్రళయకాలాభీల పావకజ్వాల ♦ లలవుమైనట్లుండు ననినిండమండి
మండుచిచ్చుఱకంటి మంటలుమింట ♦

నాఁడొండపర్వ కాలోగ్రుఁడోయనఁగ
జండతేజమునఁ బ్రచండమార్తాండ ♦ మండలకిరణ సమానాసమాన
మానితశరపరం పరలోలిపఱపి ♦ మానగర్వముతొండి మదమునునడిపి
యనిసేయఁ గాలుసేయూడకయుండఁ♦దనువెల్ల జర్జరితంబుగాఁజేయఁ
బర్విడిరఘురాము బాణవేగమున ♦ నిర్విణ్ణుడైయుండె నిల్చిరావణుఁడు
ధశరథసుతుఁడు ప్రతాపభాస్కరుఁడు♦దశకంఠుఁజూచియుగ్రుఁడైపలికె
నేలరారావణ యిట్లునిర్విణ్ణ ♦ శీలుఁడవైయుండఁ జేష్టలుమఱచి

యోడనెన్నఁడుననియుగ్రాహవములఁనాడుదుబీరఁబులవియోదుఁబోయె
బెరిఁగిమీయన్నఁ గుబేరుఁగాతించి ♦

పరునిచందమునఁ బుష్పకమునఁదెచ్చుటయు
మతియరణ్యములందుమమఁడాఁగుటించి ♦ చెఱిగొనిలంకకు సీతదెచ్చుటయు
నివివీరకృత్యంబులీ దశగీవ ♦ యివిపౌరుషములనియందుగర్వింతు
వడిఁబురాకృతదోషశుఁడవై చిక్కు ♦ పడినేఁడు నాదృష్టిపథమునఁబడితి
పడితిగాకింక నీప్రాణములొనక ♦ విడుతునేనిన్నేల విడుతునేలంక
హరిహరబ్రహ్మాదు ♦ డ్డమైరేనిఁ ♦ బొరిగొందుఁబోసీనుఁ బోరసాధింతు
రావణనేఁడు నీర క్తచూషములు ♦ సేవింపఁజేయుదుఁ జెలఁగిభూతములఁ
గప్పచిత్తుండ వతికామాతురుండవు ♦ దుష్టబుద్ధివి సుర్రదోహివిగానఁ
బదిలమైనిలువక పాపితేనియును ♦ బొదివిన్నిజంపుట పుణ్యంబునాకు
నానన్నమృత్యుండ వైనసీతోడ ♦ నీసుమాటలువల్క నింకనేమిటికి
నీవిక్రమందును నీభుజాబలము ♦ నీప్రభావంబును నేఁడుచాపెదను
గలనసీతమ్మని ఖరుఁడునువాఁడ ♦ బొలియించుకొఱుఁగవే భువనభీకరుని
నింకనొక్కటినీకు నెఱిఁగింతువినుము ♦ శంకింపవలవదు జనకజనిచ్చి
శరణనుకాచెద సమరంబుసేయ ♦ నురుజయుఁబిడినీకు నోటమిగాదు
ఆయువుపవరశక్తి నధికంబువడసి ♦ మాయావిధంబులు మఱిఁబెక్కులెఱిఁగి
సమరోగశాస్త్రాస్త్రసామగ్రిగలిగి ♦ యమకేంద్రుఁడాదిగా నఖిలదిక్పతుల
మూఁడులోకంబులమునుగెల్చియున్న ♦ వాఁడివీరునినిన్ను వధియింతుననిన
మర్కటయూథపుల్మదిసంతసిల్లి ♦ రర్కతనూభవుం డావిభీషణుఁడు
భూవరజయమును బొందునీవనఁగ ♦ రావణుపీఁచిం చి రఘురాముఁడనియె
నింకనొక్కటినీకు నెఱిఁగింతువినుము ♦ శంకింపవలవదు జనకజనిచ్చి
శరణనుకాచెద సమరంబుసేయ ♦ నురుజయుఁబిడినీకు నోటమిగాని [యు
యనుచున్నరఘురామునత్యుగ్రభాష ♦ లఁలార్చుచైతన్ననడరికాల్చుట
నలుకమైనులుకుచు నద్దశాననుఁడు ♦ బలియుఁడు జానకీపతిఁజూచిపలికె
దురమునఁగొందఱుఁ దుచ్ఛరాక్షసులఁ ♦ బెరిఁగిజంపితినని పేర్చిదుకడఁగి
నన్నెఱుఁగవునీవు నాలావుఁగొలఁది ♦ మున్నెఱుఁగవునేనుమునుమిడిదొల్లి
యతిలోకకృతులైన యక్షగంధర్వ ♦ పతులదేవతల దిక్పతులఁబెక్కుండ్ర
చలువిడిఁగారించి భంగించినొంచిచెలఁగివర్తింతు విశృంఖలవృత్తి
సమబలప్రౌఢి విచారింపకేను ♦ సమరంబులోనిన్ను సరకుసేయుదునె
నిన్నుసీతమ్మని నేఁడాజిఁజంపి ♦ కన్నులపండువుగాఁ జూచికాని
యీలంకఁజొరనింక నేనఁగచుమిండి ♦ కాలాగ్నికల్పుఁడై కడఁగిరావణుఁడు

మహియు నాకసమునుమండ రాఘవుని ♦ బహుదివ్యశస్త్రాస్త్రపంక్తు బొదివె
బొదివినఁగోపించిభూపాలుఁడేసెఁ ♦ బొదిగొనిప్రతిబాణములుసహస్రములు
అప్పుడురఘురాముఁ డధికసంతోష ♦

మప్పొంగఁ జెట్టించి యురుపరాక్రమము
చెనటియూతాటకజీవితనాఁడు ♦ మునియిచ్చుదివ్యాస్త్రము మదిఁదలప
దలఁపులోనవచ్చి తమమూర్తులొప్ప ♦ విలసితజయలింగవిస్ఫులింగముల
నమరిదివ్యాస్త్రంబు లనివెలుంగులయ ♦ సముచితస్థితివాని సంధించిమించి
కొండపైచిఁగులు గురియుచందమునఁ ♦ జడఁదరవ్యాపసవ్యంబులేసి
తనియమతియు నుద్ధతిశ కిన ఘోరబాణములస్థ ఁగప్పినొప్పించి
కడఁకమీఁబోరాడఁగ్గణ...తాతు ♦ లాతతాంబుజదేశకంతునలిఁజిక్కువఱిచె
నారాచశరహతి నమేరంగము ♦ సారథిరథధ్వ బునంద్రవాలుటయు
గనుఁగొనిభీతుఁడై ...లెలఁగి ♦ గొనిపోయెనరదంబు ఘోరాజివెడల
సురలప్పుడె తయిఁజూచి మూర్ఛిఁగఁ ♦ దరుచరయూథముల్దగనుత్సహింప
నాలసినలావుమీ నొకకొ తనకిక ♦ బలిశాలిరాక్షస పతిమూర్ఛఁదీరి
ప నవిక్రమసమ ప్రారంభుఁడగుచు ♦ థమునై నిబిది సారథిఁజూచిపలికె
ఓరిరాముఁడువవ్వ నీరుకీర్తిదెవ్వఁ ♦ దేరింతయెడవవ్వ దెత్తురేయనిన
నోడినవాఁడవైయుండనీపగఱుఁ ♦ గూడినవాఁడనై కొనిరాకగాదు
రథిసంకట బు సారథిఁగన్నచోట ♦ రథముమరల్చుట రణధర్మమెందు
నటుగానఁదెచ్చితి ననవు మవాని ♦ పటువివేకమునకుఁ బలుమాఱుమెచ్చి
పరమసన్మదమున బసదనంబిచ్చి ♦ సురవైరియప్పుడు సూతుపీఠించి
రాముఁడున్నాఁడదెరణమధ్యవీథి ♦ రామునిరథముపై రథముఁబోనిమ్ము
నావుడునరద మన్నరనాథుఁగదియ ♦ ద్రోవనశ్వాలకేతుఁడు బిట్టువఱపె
దశకంఠునరద ముద్ధతిరాఁగఁజూచి ♦ దశరథసుతుఁడు మాతలిఁజూచిపలికె
నదెరావణునిరథ మరుదెంచుచున్న ♦ దదెమరథమును నటఁబోవనిమ్ము
దృష్టిచలింపక తీవ్రబాణముల ♦ దృష్టించివెఱపక తిరుగుడువడక
వఱుపుకొదియక వరుసఁబగ్గములు ♦ పడిల బుగాఁబట్టి పఱిపురథ్యములఁ
దలిహయముల మనసునీవెఱుఁగు ♦ దాతతరథవేగ మతివిచిత్రముగ
సారథ్యమొనరింపు సకలంబునీవు ♦ నేరనియదిలేదు నీకేలచెప్ప
ననవుడునపసవ్య మగుత్రోవనాతఁ ♦ డనిమిషారాతిపై నరద బువఱప
లోకకంటకుఁడుత్రిలోకభీకరుడు ♦ భూకంపముగమహోద్భుతశిరాస్త్రములు
రథమునైఁగప్పిసారథిజిక్కువఱిచి ♦ రథవాహములనొంచిరౌద్రంబుమించి
కాండమొక్కటివిల్లు ఖండించిపెక్కు ♦ కాండంబులేసిరాఘవుని నొప్పించె

నొప్పింపనొచ్చి మనోవీథినలుక ♦ ముప్పిరిగొన నుగ్రమూర్తియైకడఁగి
చేవేంద్రుఁడర్థిఁ బుత్తెంచినవిల్లు ♦ వావిరి రామభూవరుఁ డెక్కు వెట్టి
నెఱసిశిఖినశించినిని నాదములఁ♦బఱతియై బ్రహ్మాండభాండంబుపగుల
దానవగర్వాంధతమసంబడంగ♦ధనుభాసురములై పరఁగునస్త్రములు
శతములువేలు లక్షలుకోట్లుమఱియు ♦ శతకోటు లర్బుదసంఖ్యలుగడవ
వాసవప్రముఖ నిర్వాణులుప్పొంగ♦నీసుననింద్రారి నేసెనేయుటయుఁ
గడుఁ బాపకర్ముండుగట్టు డస్థికుఁడు♦వెడమాయములపోగు వీనిలోనునికి
ధర్మప్రయుక్తమో దనడ్డెడిమాకు ♦ ధర్మంబుగాదని తలపోసిరోసి
పోవుపోలికనుచ్చి పోవుఁ బంసములు ♦ నేవింపగొనిఁ డి రాముబాణములు
ఎడలేదు రావణుం డిలఁగూలురుఁడవు ♦ దుష్టబుద్ధివి స్రోదననిముదంబొదవ
ధరణికిసురలకు ధరణినందనకుఁ ♦ బొదివిన్ జంఘపఁ బోవుచందమున
నాకకొన్నిధరణికి నాకకొన్నిదివికి♦నా [illegible] కు నురువడిఁబోవు
పావకోగ్రంబులై పరువడినిగిడి ♦ రావణుఁగినికాడు రాముబాణములు
నెఱసియిత్తెఱఁగున నిబిడంబులగుచు♦నజేముతోజడిగొన్నయంపవానలను
దెరలకమరలక దివిజారిదివిరి ♦ ధరణీశునురుశరోత్కరములనొంచి
ఘనబాణవిక్రమక్రమబాహులగుచుఁ♦ బెనఁగిరిబ్బంగి నభేద్యవిక్రములు
సమవత్వసమవేగ సమబాణవిభవ ♦ సమసమరార భచతురులైకదిసి
బలముల నేర్పుల బాహుగర్వములఁ♦దులదూగియిద్దఱు దురమలోపలను
నెఱసినసకినుకలు నిండనొండొండ ♦ చెఱివిడిపోరాడు సింగంబులనఁగ
నేడహోరాత్రంబు లెడతెగకుండ ♦ రూఢిఁబోరాడి రారూఢివిక్రములు
అత్తఱిరావణు నరదంబుమీఁద ♦ నెత్తుకుపర్వించె నిల్చిమేఘములు
ఘనశరాశ్వములతోఁకలనిప్పులురిలె♦ నినరుచిచ్ఛాయలనేకంబులయ్యె
నిలువవుచచ్చెదు నేఁడునీవనుచుఁ ♦ బలికెరామునిఁజూచి బలసిభూతములు
గెలిచెదురాఘవ ప్రీతిపనీవనుచు ♦ వలనొప్పనాకాశ వాణిభాషించె
తనకైన దుర్నిమిత్తములటుసూచి ♦ యనిమిషారాతియు నాసపోవిడిచి
ధృతిపెంపుదీపింప దివిరికాకుత్స్థు♦నతిశాతశరముల నడరినొప్పించ్చిఁగో
కరవాలములతోహ గదలుచక్రములు♦పరిఘులుశక్తులు ప్రాసములైవ్రాల్చి
వైచినవానిపై వజ్రసన్నిభము ♦ లైచండకాలాన లాకృతులైన
సాంద్రార్ధచంద్రాస్త్ర చయమేసిరామ ♦ చంద్రుండునడుమనచక్కగావించె
నారావణుండును నత్యుద్రతను♦ ఘోరనారాచముల్దూరియించెమఱియుఁ
జలమున రాఘవేశ్వరుఁడునువాని♦నలినార్ధ చంద్రబాణము లేసిత్రుంచె
నారీతినిరువురు ననోన్యసమర ♦ ధీరులైజయకాంక్షఁ దెగిపోరుచుండ

సమరంబులో నద్రిచరనిశాచరులు♦దమతమయుద్ధ సాధనములుగొనుచు
రణవిచక్షణులైన రామరావణుల ♦ రణకేళిగనుగొని రణకేళిమఱి
పరువడి జిత్రరూపంబులోయనగ ♦ నరుదందిచూచిరి యద్దశాననుడు
తనచావునిక్కంబు దానెఱింగియును ♦

గినిసిరాముడుదన గెలుపెఱింగియును
నెంతయుగడకతో నిరువురునిలము ♦ లంతకంతకునెక్కుడై పోరుతీని
గనలికాలానల కల్పుడైరోష ♦ మునగన్నగవల నిప్పకలుప్పతిలగ
నింద్రారిరథకేతువిలగూల్చెరామ♦చంద్రుండునిశితార్ధచంద్రాణమున
నారావణుండునుగథికరోషమున ఘోరబాణములకొక్కనిరథాశ్వముల
మాతలిసేసె నామార్గణ...గాతు♦ లాతతాంబుజనాళ హతులచందమున
నారాఘువేంద్రుని నాతురంగము ♦ సారథినొప్పింపఁ జాలకయ్యుడ
హసంబులునుసట్టహసము లెల్లఁగ♦ వాసిగగపులురావణునిమార్గోనఁ
దరుచరసేనపైఁదనమాయమెఱసి♦సురకటకఁడుమవశుగవృష్టిఁగురిసె
గురిసినఁ దద్బాణకోటులచేతఁ ♦ దరుచరుల్జడిసి రత్తఱీరామవిభుఁడు
సారథిరథరథ్యసహితుఁగా దైత్య ♦భూరిమార్గణములఁ బొదివినొప్పించె
దకరథసుతునిపై దశకంధరుండు ♦ విశిఖజాలంబుల పృష్టిగానపుడు
కురిసినఁగనుఁగొనిఘోరబాణముల♦నరుదుగాసంధించి యమరులువొగడ
నతనినాకాశంబు నవనీతలంబు ♦ నతిరయంబున ముఁ డమ్ములఁగప్పి
బగలెల్లనమ్ముల పందిరినీడ ♦ నొగిరాత్రిశరదీప్తి నుడుగకయుండి [న
తనరుమహేంద్రమందరమహీధరము♦నొనరుదైర్యంబులనొప్పుచందము
నలీదిరంబై నిల్చి నభముతోసభము♦జలధితోజలధియు సరిఁబోరుకరణి
రామరావణుల సంగ్రామంబుతోడ♦ రామరావణుల సంగ్రామంబెపోలు
ననుటకొదగి మహోద్రగకోపనులు♦ దనరారనిరువురుఁ దమకించిపోర
జలదగర్జితధను ర్జ్యాఘోషములను ♦ గలహనిష్ఠురబాణ ఘట్టనధ్వనుల
జితవర్మసమరోగ్ర సింహనాదములఁ ♦ జతురరథాశ్వహేషారావముల
నుదధులుఘూర్ణిల్లె నుల్కలుడుల్లెఁ ♦ ద్రిదశులుప్పొంగిరి దిక్కులల్లాడె
బెగడెభూతంబులు పృథివికంపించె♦దిగిభంబులూటాడెఁదిరిగెలోకములు

నగములువడఁకెఁ బన్నగళర్తదలఁకె ♦ నగణితప్రౌఢి నిట్లరిమిపోరాడఁ
గడకలువిడిచి యుగ్రతలఁడ్డికొంత ♦ తడవిద్దఱును బాహుదర్పముల్నడలి
ఘన బాణసంధానగతులుజ్జగించి ♦ కనుఁగొనుచుండిరి కలయనొండొరులఁ
దెమలిపై వయినఘో త్కృతులునార్పులును ♦

దెమటలవఱదలు చిఱుతహుంకృతులు

నలయికలును ఘట్టికార్ధానఁ దీరి ♦ మలుగనిచలములు మతియుఁ బ్రేరేప
నత్యుగ్రవిగ్రహా వ్యగ్రులై కదిని ♦ రత్యంతకాల కాలాకృతినప్ప

—:* శ్రీరాములు రావణునికరశిర బులఁ దెగనేయుట *:—

డలవుదైర్యంబును నలుకదీపి పఁ ♦ బ్రళయకాలమునాఁటి ఘాలాత్రుపగిది
ఘనశాతకర్కరిక్రకచభల్లంబు ♦ నినవఁశవల్లభుఁడెసఁగసంధించి
యరుదరుదనఁద్రుంచె నద్దశాననుని ♦ శిరములుపదియును జేతులిర్వదియు
త్రుంచుటఁబొంకాఁకోద్రుంచితినను చు ♦ ద్రుంచిన రాముఁడద్భుతమందిచూడ
గరవాలమునను ముద్గరభిడివాల ♦ శరచాపకేయూర చయములఁదనరు
కరములిర్వదియునుఘనకిరీటముల శిరములుపదియును జెచ్చెర మొలచెఁడు
మొలచి గోపించి మొగిద్రుంచెమతియుఁ ♦ దలలుచేతులుపెగ్గిదశరధాత్మజు
తలలుద్దబడిద్రుంచు తఱిఁగిందమొలచు ♦ తలలకీటము లద్భాణతతులు
తాఁకి మోయుటఁజేవి దాఁకిక న్న ♦ తాకున త్తలలయుద్గ్రహాసములు
తరమిడిద్రెవ్వినతలలోని మొలవఁ ♦ బరమేష్టి చేఁదొల్లి పడయుచోవరము
గలకరంబులతోడఁగనుకనిమొ వబ్బయుఁడైయీశ్వరుఁడవడసెనోయనఁగ
దఁలొగిమొలతేఁడఁబక్కత్తు ల ♦ నలిఁగాడిరాముబాణములుండెకోలి
మొఁద్రెవె మతలలు నమ్మోతోఁ మీఁది ♦

కైకయఁద్రోచుచువెస నె యునత్తలలు
దొంతులఁగత్తుక్కల్దు చునస్త్ర లు నెంతయుమ్యమైయెసఁగెఁజూపరకు
ఫలితసారథిరామబాణోత్పా లఁ ♦ గలిపిరావణశిరఃకమలసంతతులు
రమణమై రక్తధారాసూత్రతతులఁ ♦ గ్రమమొప్పనెత్తులఁ గట్టవేల్పులకు
బూటుపొందనాకాశపుష్పలావికుఁడు ♦ సాలవకపలుమఱుఁజూపుచందమున
దనుజాధిపతిగొంత దడపుచూడ్కులకు ♦

నినకులాధీశ్వరుం డేయుచోమతియుఁ
ద్రెవ్వరాలెకునెడఁ ద్రెవ్వనితలఁలు ♦ గ్రువ్వనిపేరుతై కొమరొప్పఁబప్ప
డనిమిషాలియెల్ల నచ్చెరువంది ♦ కనుఁగొన నద్దశకంధరుఁడమరె
లలిశిరోయాలికా లంకృతుండైన ♦ ప్రళయావసరఘోర భైరవుపగిది
నావేశరఘురాముఁ డాగ్రహవ్యగ్ర ♦ భావుఁడై రఁ బలప్రౌఢిదీపింప
లక్ష్మించిదృఢముష్టి లాఘవగతుల ♦ దట్టుఁడైరావణు తలయు బాహువులు
త్రెంచుఁగనుఁగొమొ లెఁచువెఁడియురు ♦

ద్రెంచుఁగమ్మఁగమొల లెంచునిబ్బఁగి
గరములుశిరములు కాకుత్స్థతిలకు ♦ శరపర పరలచే జటులవేగమునఁ
దెగుటలుమొలుచుట లెలియరాకుండె ♦ నగచరావలికిసమ్యనిమిషావలికి

నాలోనరఘురాము నమ్ములఁద్రెస్సి ♦ రాలుచునున్న యారావణుతలలు
ఆవులింపునొవ్వ వలసముల్లాపు ♦ రావుదూలపు నిజోల్లాసము లెన్నడపు
గాజువారపుమిడుకపురెప్పవేయ ♦ లోజఁదప్పవుప్పైరముడుగ వెంతయును
బగయొండె బొమముడి పాటొండెనిండు ♦

నగవొండె నార్పొండె నలుకచూపొండె [యొండె
పలుకొండెమచ్చొండె బైవడిఁబోరు ♦ నలవొండెధృతియుండె హుంకృతి
గలుగనితలలేదు ఘనరణభూమి ♦ తపమునఁబడియున్న తలలోనొకటి [లు
తలలందుసమములై తలకొనుచుండ ♦ మొల తెంచుతలలందు మొగినూర్వీగూ
దానవాధీశ్వరుతలలు బాహువులు ♦ భూనభోంతరము లద్భుతముగానిండె
నిండుటఁగనుఁగొని నిండఁగోపించి ♦ వెండియు రామభూవిభుఁడెయుచుండె
త్రెంచినశిరమును త్రెవ్వినకరమునఁ ♦ ద్రుంచినశిరమును దునిఁగినకరము
బలువడిఁబుట్టిన బాహుదండముల ♦ నలమి రుప్పుడువట్టి యద్దశాననుఁడు
గణుతింపరాని వేగములావుమొగిసి ♦ రణరోషదృష్టియై రాముపైపై చె
నటీమఁతీదశకంఠుఁడందందవిషఁ ♦ బఱ తెంచుశిరములు బాహుదండములు
గువలయహితవృత్తి కుశలుఁడైకళల ♦ విరళాకృతి జగదానందుడగుచుఁ
గమనీయవానరగ్రహమధ్యవీథిఁ ♦ రమణఁడైయొప్పెడు రఘురాముచంద్రు
గనిచంద్రుడన బుద్ధిగమ మండములఁ ♦ ఘనరాహుకోటులగడఁకతోఁగూడి
యడరియన్యోన్యసహాయమల్లాడిసి ♦ వడిఁబోర్చివచ్చుకైవడిఁదాఁకుచుండె
శిరములుఁగరములు సెలఁగియే తెంచు ♦ వరుసలుపంక్తులు వర్ణింపనొప్పు
శ్రీరామవిజయలక్ష్మీవివాహమున ♦ నారణదేవత లర్థిశోభిల్ల
బల్లవరత్నదర్పణ తోరణములు ♦ తెల్లమొకట్టిన తెఱఁగుదీపింపఁ
దగిగినతలలు నుద్దామబాహువులు ♦ గురిసెడిశరములు ఘోరకాకాది
ఖగములుజగము లాకంపింపఁబోర్చి ♦ గగనమండలమెల్లఁ గలగొననిండ
గుతరంబైజము కొలువుకూటమునఁ ♦ గరముగ్రమున మేలుగట్లనఁబరగి
యిదిదివమిదిరాత్రియిదిసంధ్యయనుట ♦ త్రిదశులకైనను దెలియరాకుండె

{ రావణుని కరశిరంబులు మరల మొలుచుటకై
శ్రీరాములు చింతించుట }

పథితబాణాసన బాణదీప్తులను ♦ ప్రథనంబులోఁ బట్టపగలయితోఁ దె
నప్పుడురఘురామఁ డాదైత్యుఁగెలుచు ♦ చొప్పింతమైనఁ జొన్పడకునికి
గనుఁగొనిశరసంధి గతులుఁబాలి చి ♦

తనలోనఁబలుమఱు దలపోయ దొడగె
తెరలకశిరములు త్రెంచివేసరికి ♦ నొరకొనికరములు త్రుంచివేసరికి

నెనఁగుమర్మములెల్ల నేసివేసరితి ♦ వినువకపలుమాఱు వ్రేసివేసరితి
నెబ్బంగిఁదెగటారఁ డీదుష్టచిత్తుఁ ♦ డెబ్బంగిదెగటారు నిద్దురాత్మకుని
ననియనితలపోసి యలయటఁజూచి ♦ జనన భుతో విభీషణుఁడర్ధిబలికె
పనజాతజాతుని వరమునఁజేసి ♦ యినకులాధీశ్వర యీతనినాభి
నమృతమున్నదికుండలాకృతిఁగలిగి ♦ యమృతత్వములమైయదిచంపనీదు
దానవుతలలు నుద్ద డబాహువుఁ ♦ మానకనీవెన్ని మాఱులేసినను
మొలతెంచుచుండు నున్మూలత్వ మ్లగాపు ♦ తలఁకఁడుదీన నద్దనుజవల్లభుఁడు
తటీమియిమ్మెనిపృతలలుబాహువులు ♦ నటుకుచున్నాఁడవు నరనాథకడగి
తుదియేదిదీఁకి దొనదొడ్డినీవు ♦ చదురొప్ప నాగ్నేయశర మీయుమింక
నానాభిమూలమూలామృతఁబిగురు ♦ దానదానవపతిదానలోదారు
నిగిడెడుభవదీయ నిష్ఠు - స్రములఁ ♦ దెగిమఱిచేతులు త్రిదశారితలలు
దురములోపల నూటతొమ్మిదినూఱు ♦

లరుదుగామొఁలెంచు నంతటఁబొలియు

ననవుడువిని నఙ్మణాగ్రజుండతని ♦ వినయనయజ్ఞాని విశ్వాసభక్తి
భావశుద్ధికినాత్మఁ బలుమఱుమెచ్చి ♦ దేవతలఁప్రోఁగ దివిజారిగ్రుంగఁ
గ్రుంగనిధర్మంబు గొనలుసాగంగఁ ♦ గాగిననదులెల్లఁ గలఁకదేఁగఁ
దేరనిచిత్తంబు దేరిరాఘవుఁడు ♦ ఘోరంబుగా ధనుర్గుణముమ్రోయించి
కనలెడి దీర్ఘనిశ్వాతములుర్వియు ♦ ననలాస్త్రమరివోసి యలవొప్పనేపి
యారావణుని నాభియందున్నయమృత ♦ మారూఢశరవహ్ని కావుతిచేసి
మటీమాటతొమ్మిది మాఱులుద్రుంచి ♦ తటీలొనిరావణు తలలుబాహువులు
నిరుపమాస్త్రంబున నృపకులాధిపుఁడు ♦ పరికింపమటీ నూటపదియవసారి
యొక్కశరంబునునొగిఁగరద్వయము ♦ దక్కఁగదక్కినతలలుబాహువులు
దెగనేసెనేసినఁ ద్రిదశులుచెలఁగి ♦ రగచరవరులార్చి రందంతపేర్చి
తలలోలిఁదెగి రక్తధారలుధాత్రి ♦ నొలుకఁగదివికుబ్జ నొప్పెరావణుడు
లోకభవిర్భాగ లోఅకీలములు ♦ పైకొనిమండెడి ప్రళయాగ్నిపగిదిఁ
దనువున ఘనరక్తధారలునిండ ♦ దనుజేశుతనువుపై దలయొప్పెఁజూడ
నరుణాతుణాచ్ఛాయ లడరునస్త్రాది ♦ బరఁగెడి భానుబింబంబుచందమున
నప్పుడురావణుం డావిభీషణునిఁ ♦ దప్పకచూచి యుద్యుక్తుఁడైయలిగి
యెన్నరునెఱుఁగని యిట్టినామర్మ ♦ మిప్పసుధీశున కెటిఁగించెవీఁడు
వీనిద్రుంచెదనందు విపులోగ్రశక్తి ♦ పూనిపై చుటయు నభోవీథినుండి
యటీమునినిగిడి కాలాగ్నిచందమున ♦

నెఱిమంటలుమియును నే లెంచుచుండ

నారామవల్లభుం డచలుఁడై ఘోర ♦ నారాచములదాని నడుమనే త్రుంచె
జడిగొనిరఘురాముశరవృష్టిపర్వి ♦ యడుగకుండుటయు నందుండరాకున్న
వలనేది రాక్షసేశ్వరుకోపవహ్ని ♦ పోలుపరఁబెడఁబాపి పోవుచందమునఁ
బోయెరావణు దేహముననున్న తేజ ♦ మాయవసరమున నద్భుతంబగుచు
తలలుచేతులుద్రెవ్వి దశకంఠుఁడొక్క ♦

తలయుఁడేదోయునై దర్పించియపుడు
వీరరసంబను వెల్లిచండమునఁ ♦ దోరమైతొరుఁగు నెత్తుటఁదొప్పదోఁగి
తడఁబడనెత్తుట దడిసిరణోర్వి ♦ బడియున్నతలలును బాహుదండములు
వానిచంచులఁజించు వరపక్షిరణము ♦

బూనియొక్కటఁజూచి భూనాథుఁజూచి
చఱగొనితనదైననటలెల్లబెఱుకఁ ♦ చెఱవిడిపడిమోయు సింగంబుభంగి
నేపారుతనకోఱ లెల్లనుఁబెణుకఁ ♦ గోపించిపైఁబడు ఘోరాహికరణి
మీసంబులూఁచిన మిగులగోపించి ♦ శాసింపఁగడఁగిన జమునిచందమున
మెఱసిలోకము లెల్ల ద్రిమ్మరిడిరీతి ♦ నుఱకగోపించి మహోగ్రుఁడైతొంటి
యన్నిచేతులఁగల యాసత్త్వమెల్ల ♦ నున్నచేతులరె ట నుగ్రమైతోఁప
నాసురవరుఁ డట్టహాసంబుచేసి ♦ ప్రాసతోమరశూల పరశుఖడ్గముల
శరములసురియల శక్తులగదల ♦ నురువడిప్రేసియు నురకవైచియును
బొడిచియునడచియుఁబోనీకరాము ♦ నడుగకనొప్పించి యుగ్రుఁడైయేచి
దేవతల్భయమందఁ దెగిమహారణము ♦ గావించుచుండెనక్కజమైనకడిమి
గడఁకయులావును గర్వంబుమిగుల ♦ నడరిధీరతఁబోరు నమరారిఁజూచి
మాతలిభీతుఁడై మఱిరామునని యె ♦ నీతడవేటికి నిసకలాధీశ
తలలుబాహువులునిద్దనుజాధిపతికి ♦ మొదలచునోక్రమ్మఱి మొలవకమున్నె
యెడపకబ్రహ్మాస్త్ర మేసియీనీచుఁ ♦ బడవైతుకాక దోర్బలశక్తిమెఱసి
యనవుడువినిరాముఁడభిరామబలుఁడు ♦ వినుతవిక్రమభుజావిభవనిర్భరుడు
విదితమా శస్త్రాస్త్రవేదిగావునను ♦ నిదివేఁబ్రహ్మాస్త్ర మెత్తంగననుఁ బు
భూదేవదేవ తపోధనువేద ♦ వైదికకర్మ ప్రవర్తనఁదలఁచి
తనప్రతాపంబును దర్పంబు మెఱసి ♦ ధనువుమోయించుచు ధరణిగంపింప
గాశికకృతమైన క్రతువేళఁదనకు ♦ గాశికుఁడిచ్చిన గైకొన్నయట్టి
యట్టియబ్రహ్మాస్త్ర మప్పుడుదలఁచి ♦ దట్టవేదమంత్రములతోఁబుచ్చి
శిరముగానరివోసి తెగనిండఁదిగిచి ♦ పరఁగఁ బ్రత్యాలీఢ పాదుఁడై నిలిచి
దేవేంద్రుఁడాది దివిజులుప్పొంగ ♦ దేవారియురమునై దృష్టిసంధించి
యేసెనేయుటయుఁ బెల్లేచియాభాణ ♦ మానురాలోక కీలాభీలమగుచు

వసువులుకెలఁతుల వనజాతమిత్ర ♦ వసువులగ్రంబున వసురత్నతతులు
పిఱుఁదుముందఱి మహాపృథులమారుతము ♦

గరులనుజ్జ్వలదివ్య కళలెల్లకడల
సహజంబులై పేర్చి సంతతా మోఘ ♦ మహితమై దేదీప్యమానమైరకల
శాఖామృగాభీష్టఫలమై చతుర ♦ లేఖావలోకనాలీఢమై నిగిడి
నిలువక విలయాభ్రనిర్ఘోషఘోష ♦ ములుపర్వ రాక్షసముఖ్యులు బెదర
జయజయధ్వనులతోఁ జవలుగక్కఁదల♦రయమున రావణోరస్థలిగాడి

—*: రావణుఁడు బ్రహ్మాస్త్రముచే మడియుట :*—

యయ్యింద్రయమ వరుణాదులచేత♦ప్రయ్యనీమర్మము ల్వ్రచ్చిరావణుని
ప్రాణములొగాని యుచ్చివ జీయాదివ్య♦ బాణంబు వెసమహీ భాగంబుగాడి
నీకూతుఁజెఱఁబెట్టి నీచభావమునఁ♦గై కొనఁదఁచినఖలుని ప్రాణములు
కైకొంటినేనని కదిసిభూస్థలికిఁ ♦ బ్రాకటంబుగఁజెప్పఁబఱచెనో యనఁగ
మహిగాడిపఱి తెంచిమగిడిరాఘవుని♦మహితతూణీరమున్మదవృత్తిఁజొచ్చె
నలిబ్రహ్మమనుమని నాటిచంపుటకుఁ♦గలిగినదోషంబు గడతేర్చుకొనఁగ
నేచందమున నెందుసీతరంబు లేమి♦చూచిరాఘవునుర్వి సాఁచెనో యనఁగ
రాఘవాస్త్రాహత రక్తాంబుధార ♦ లోఘంబులై పర్వ నొరయుచువచ్చి
కులిశధారాహతిఁ గు భినిగూలు ♦ కులశైలమునుబోలెఁగూలెరావణుడు
ఆదైత్యభూరిదేహపతన పాతమున ♦ భూదేవియప్పు డద్భుతముగాఁగ్రుంగె
గ్రుంగెశైలంబులు గ్రుంగెదిక్కరులు ♦

గ్రుంగెభుజ గంబు గ్రుంగెఘూర్ణంబు
తలఁకిరి సప్తపాతాళవల్లభులు ♦ దలఁకిరి మృతశేషదనుజపుంగవులు
గిరిచరులార్చిరి కీర్తించిరమర ♦ వరులుకిన్నరులు దిగ్వరులుఖేచరులు
ఆరఘురాముపై నప్సరస్త్రీలు ♦ భోరనఁగురిసిరి పుష్పవర్షములు
దివ్యదుందుభులును దివ్యతూర్యములు♦దివ్యశంఖంబులు దివినిండ్రమ్రోసె
శీతలపరిమళాశ్లిష్ట వాయువులు ♦ పీతేంచెదిక్కులు విమలంబులయ్యె
సురమునిఖేచర శోకంబుడింది ♦ పరికించి సకలభూభారంబుడింది
యభిమతజయశీలుఁడై పేర్చిరామ ♦ విభుఁడంతఁ దనచేతివిల్లెక్కుఁడించి
యానందమయచిత్తుఁ డగుచునవ్విల్లు ♦ జానకీవిభుఁడు లక్ష్మణుచేతి కిచ్చె
సకలవానరులును సకలఖేచరులు ♦ సకలదిక్పతులును సక భూవరులు
సకలభూతంబులు సకలదేవతలు ♦ సకలలోకంబులు సన్నుతిసేయ
ననిమొనగర్వాంధు నంధకాసురునిఁ♦దనుమాడివిలసిల్లు ధూర్జటివోలె
రావణులోకాభిరాముఁడై విజయ ♦ ధాముఁడై నవసుధాముఁడైయొప్పె

నంతవిభీషణుం డధికశోకమున ♦ సంతాపమందుచు సమరమధ్యమున
నలఘుఁడై పడియున్న యగ్రజుఁజూచి ♦

పలుమఱునెలుగెత్తి పలవింపఁదొడగె
నాహవోద్ధతసురా సురభయద ♦ బాహులు పటుతులపాలయ్యెనేఁడు
సురుచిరమృదుతల్పసుభగదేహంబు ♦ పరుషసంకరభూమిఁ బడియెనేనేడు
అహితాంధకార బాలార్కబింబములు ♦

మహిగూలెనేనేడు మణికిరీటములు
వినయవిక్రమనయ విఖ్యాతులందు ♦ నినుఁబోలరెవ్వరు నీయంతవాఁడు
కడపటనరయంగఁ గష్టాంశుఖలుఁడు ♦ బెడిదుండుపీడనఁ బృథివినేర్పడితి
తప్పటతప్పని తలపోయవైతి ♦ చెప్పినమాటలు చెవిఁబెట్టవైతి
వెమ్మొయినయమార్గ మెఱుఁగలేవైతి ♦ విమ్మన్నజానకిసీనేరవైతి
మంతనంబునరాము మర్మ్యగానీవు ♦ చింతింపవలదన్న జేకొనవైతి
నీమానగర్వంబు నిన్నింతచేసె ♦ నేమనిశోకింతు నేనింకనీకు
వలదురామునితోడి వైరంబువిడువు ♦ చలమొప్పదనిసీకుఁ జాటనేతొల్లి
నిరుపమనయనిధీ నీయట్టిసుకృతి ♦ పరసతిఁదల్లిఁగా భావింపవలదె
జగతిలోతగవు విచారింపవైతి ♦ తగిలినామాటలు తనకూడెనేఁడు
అనియనిశోకించు నన్నెరములు ♦ మనమునఁజింతించు మతియుశోకించు

—*: మందోదరి మొదలగు రావణుని భార్యలు శోకించుట :*—

నంతమందోదరి యాదిగాదనుజ ♦ కాంతలుగూడి లంకాపురివెడలి
యగులకెజాయ లవనిపైనొలుకఁ ♦ దడఁబడిమేఖలా దామములునడల
నఱికొనులసియూడ నలసయానములు ♦

మెఱయలోయలతల మెయిదీఁగెలులియ [దలు
హారములెగిరాల నశ్రుపూరములు ♦ తోరంబులైయొల్కదొలఁగఁబయ్యె
వీడినవేణులు వెన్నులనొరయ ♦ వాడినమోములు పరవల్లుగట్ట
మొకములు దలలును మొగిమోఁదుకొనుచుఁ ♦

బ్రకటనోదనములు బహువిలాపములు
గుడియుఁగనోదసీ కుహరంబునిండఁ ♦ గదిరెడిశోకాగ్నిఁ గాలుచువచ్చి
విఱిగినరథములు వికలభావములఁ ♦ బఱతయులైయున్న కపాలకుంభములు
తునిసినచేతులు తునియలైపడిన ♦ తనువులునఱుమైన దంతిదంతములు
చిదిసినతలలు విచ్ఛిన్నంబులైన ♦ గదలునుబొడియైన ఘుణకంకణములు
తెగినగుండియలునుదృఢమస్తకములు ♦ పగిలినగళములుభగ్నశస్త్రములు
ప్రేవులుప్రోవులు పిశితఖండములు ♦ జీవములివ్వడిచియుఁ జెలువొందుకపులు

హయములుచిద్రుపలు నద్రిశృంగములు ♦
పయిఁబయిబడిన కబంధబృందములు
నిలువకపాఱెడి నెత్తురేఱ్లు ♦ కలిసిమెండుగఁబాఱు గరటితుండములు
నడ్డంపునిడుపునై యడ్డులక్కిద ♦ గ్రుడ్డులువెలికర్కశూలినభటులు
చేకొనిశవములఁ జిట్లుమట్లాడు ♦ కాకఘూకానేక కంకగృధ్రములు
రామశరత్రుత రక్తపాపములు ♦ సోమపానములని సోలుభూతములు
రామునిఁగికరించి రాక్షసేశ్వరుఁడు ♦ భూమిజఁజెచ్చుటపొగడుభూతములు
శిరములుపదియును జేతులిర్వదియు ♦ సరుదారనొకరిత్త యట్టఁబొందించి
పైతేఱుకలనాథ తగదురామునకు ♦ సీతనిమ్మనిబుద్ధి చెప్పభూతములు
కోతిగొందులుసాచి కోతులైవచ్చి ♦ భ్రాతైనకరటికబంధములఁ దెచ్చి
వడిఁబేర్చిఘనరక్త వార్ధిలోమునిచి ♦ కడఁకతో సేతువుఁ గట్టుభూతములు
నారాయణుఁడనేను నాకలుమీరు ♦ మీరురాక్షసులని మేరలుచేసి
పనివడికరటిక బంధములొద్దిచ్చి ♦ ఘనతఁబేవులు శేషుగాఁజేసిచుట్టి
కోరినరక్తాబ్ధిలోఁ గొనితెచ్చివైచి ♦ ధీరతమించి మర్దించుభూతములు
మారాముబాణ నిర్మథితమాంసముల ♦ కీరాదెసీనాక మేలయిచ్చెదవు
సాలవకమీఁకనంజుళ్లకుననుచు ♦ సళినింద్రుదెసఁజూచి నవ్వుభూతములు
మదిఁజేవగలిగి కుమారతారకులు ♦ గదిసినసంగరాం గణముఁజూచితిమి
అదయులైవిషకంధరాంధకానురులు ♦ గదిసినసంగరాం గణముఁజూచితిమి
త్రిదశేంద్రవృత్తులు దెగువమైమెఱసి ♦ కదిసినసంగరాంగముఁజూచితిమి
ఈమాంసఖండంబు లీకబంధంబు ♦ లీమహోరకంబు లీవితచవులు
పొడగానమీనునిపొంగియొండొండ ♦ నడరుచుఁదొడరుచు - డుభూతములు
రవికులాధిపుఁడైనరామవిక్రమము ♦ తివుటమైఁడగికీర్తించుభూతములు
ఈరామవిక్రమం బేటివిక్రమము ♦ ఘోరాహవంబులు కోటులునలిపి
పరమాంసరక్తప్రవాహములల్లాడి ♦ పరితృప్తిగావించుపంక్తికంధరుని
నని మొనఁదెగటార్చెనాచవులెంక ♦ మనకెందుఁగలవని మరుగుభూతములు
ఉరురథధ్వజదండయుగళమున్నిలిపి ♦ పొరిఁబొరిదేవులుపొందొందమాడిచి
పరమసమ్మదమునఁ బ్రమదలుదారు ♦ సరసడోలాకేళిసలుపుభూతములు
ఎమ్ములునమ్ములు నెడలుగఁగ్రోసి ♦ యిమ్మైనచోటుల నెడగల్గసిలిచి [దేలి
ప్రియమొప్పబియులును బ్రియలనుగూడి ♦ ప్రియరక్తపానసం భృతకేలి
చెలువొప్పరాముఁడు సీతతోగూడి ♦ వెలయుఁగాకంచుదీవించుభూతములు
కలిగిభయంకరాకారమైయున్న ♦ కలహారంగముఁజొచ్చి కడుచోద్యమంది
పనవుచునేర్చుఁబతిబేరుకొనుచు జనుదెంచియందురాక్షసవధూజనము

తునిసి నెత్తుటఁదొప్పదోఁగినకేలు ♦ తనుపారుకిసలయ తల్పంబుగాఁగఁ
నకలంకతరమునై యడరిపై ఁబర్వ్య ♦ మకుటరత్నారుణ మండలప్రభలు
తనుఁబెక్కుగప్పినఁ దద్దయునొప్ప ♦ ఘనధాతువస్త్ర నికాయంబుగాఁగ
ననివడఁబర్వి సర్వాంగంబులందుఁదలకొన్న మెవడు చందనచర్చగాఁగఁ
జతురసంఘట్టన జాతాస్థిరజము ♦ ప్రతిలేని పుష్పపరాంగంబుగాఁగఁ
దాలసమున్నాల దండమిల్వరిగి ♦ వ్రాలితూఁగాడెడు ధ్వజముఁగ్రాలు
కోమలమృదుల దుకూలఖండములు ♦ వేమఱుఁబై వీచు వీవనల్గాఁగఁ
నంతంతఁజుట్టును నపనిపైనున్న ♦ దంతావళోరు ముక్తాఫలావళులు
వరుసతోబడిసిపో వైచినఁజెదరి ♦ కరమొప్పమల్లికా కళికలుగాఁగఁ
నరుదుగాఁబర్విన యారామచంద్రు ♦ శరచంద్రికలచేత సంతాపమంది
వీరలక్ష్మీఘనవిరహాగ్నిఁగ్రాగి ♦ ధారణిఁబడియున్న దశకంఠుఁగనిరి
కనియంతశోకాబ్ధి కరడులఁదేలి ♦ దనుజేశుపైఁబడి దానవాంగనలు
పనువమందోదరి పతిమీఁద వ్రాలి ♦ తనరెడుశోకాబ్ధిఁ దరియింపలేక [గ
కలసిబాష్పంబులుకన్నులదోరుఁగ ♦ బలుమాఱునెలుగెత్తిపలవింపఁదొడఁ
హారాక్షసేశ్వర హావీరవర్య ♦ హారణాలంకార హానాథయనుచు
నలఁతయుఁబలువగ లడలుదీపింప ♦ బలుమాఱుఁబలవించిపతిఁజూచిపలికె
లంకేశనేఁడు నీలంకలోపలికి ♦ శంకింపకినరశ్మి జాలములొచ్చె
నెడరయ్యెనిపుడని యింద్రాదిదివిజు ♦ లుడువీథినందఱు నుబ్బుచున్నారు
అమరాధిపతిగెల్చి యనలునిగెల్చి ♦ సమవర్తిఁజిలో సాధించిమీయుఁ
బాశహస్తునిగెల్చిపవమానుగెలిచియీశానుసుఖుగెల్చి యీశానుగెలిచి
నీలావులావుగా నిఖిలలోకముల ♦ వాలుదువెందు దుర్వారుండవీవు
నీకిట్టిదుర్దశ నేఁడేలకలిగె ♦ నీకంటెబలియురు నేర్చిరేకలుగ
ధారణీసుతనిమ్మతగదురాఘవుఁడు ♦ గారాయణుఁడుగానినరుఁడుగాఁడతడు
అనినీకుఁజెప్పితి నకటనాపలుకు ♦ వినవైతినీవిధి వినసేలనిచ్చుఁ
దపమాచరించుచో దశకంఠదొల్లి ♦ విపులైకనిష్ఠతో విదితంబుగాఁగ
నీవింద్రియంబుల నెటినిగ్రహించి ♦ తావైరముననిప్ప డవియేమరించి
యనుకూలశత్రులై యాయింద్రియములు ♦ జనకజఁదెప్పించిసమరంబులోన
ననివంశుఁజేసిన్ను నిట్లుచంపించె ♦ ననినీకుహితులెవ్వరసురాధినాథ
సురలకునెబ్బంగిఁజొరరానిలంక ♦ నురవడిహనుమంతుఁడొక్కఁడేచొచ్చె
గలఁగకజలరాశి కట్టవానరుల ♦ కలవియేసురలు వీరంటినేనపుడె
తరమిడి నాజనస్థానంబునందు ♦ ఖరదూషణాది రాక్షసులఁలెక్కఁబెడ
బలువిడినొక్కఁడె పటుబాహుశక్తిఁ♦నలిరేగిచంపిన నాఁటనుండియును

దలఁకుదు రామునిఁ దలఁచినిఁజూచి ♦ తలఁకుటయెల్లను దలకూడనేఁడు
ధర్మతత్పర యరుంధతికంటెనిత్య ♦ నిర్మలమతి రోహిణీ దేవికంటె
భూరిగుణోజ్జ్వల భూదేవికంటె ♦ సైఁరణగల పుణ్యసాధ్వీజానకిని
దెగిఁ దెచ్చినప్పుడే దేవికోపాగ్నిఁ ♦ బొగిలినాడవుగ దెభువన బులెఱుఁగ
గైకొనియెవ్వఁడే కర్మంబుఁజేసె ♦ నాకర్మఫలమువాఁ డందకపోఁడు
అతిసీతిపరుఁడైన మావిభీషణున ♦ కతులసౌఖ్యముగల్గెనఁ భూత్కృఁ డగుట
వీపునలోకంబు లెల్లఁగాతించు ♦ పాపికిమరవష్ఠ పాటిల్లినేఁడు
కలరుసీతా దేవికంటె సౌభాగ్య ♦ కలితరుపెక్కండ్రు ♦ మినుల్నీకుఁ
గామాంధకారంబు కన్నులఁగప్పి ♦ సీమదిఁదెలియంగ నేరవుగాక
కులయూపదాక్షిణ్య గుణగణాకేళిఁ ♦ దలఁపవై దేహి నాతరముగాఁదెందు
నాకంటెనెక్కుడో నాతోడసరియె ♦ నీకానమికిఁజెప్పినేరఁగాకేను
మృత్యువొక్కఁ డిమిత్తంబువలన ♦ సత్యంబుగలుగుట సకలజీవులకు
నెడరైనమృత్యువు నిటఁజేరఁదెచ్చు ♦ వడువునఁదెచ్చితి వై దేహిఁవు
భాగ్యంబుగలసీతపతితోడగూడి ♦ యోగ్యంబులగుసుఖంబొనరఁ బెంపొందె
నాథభాగ్యములేని నవఁజూడుదుఃఖ ♦ పాథోధిలోపలఁ బడిమునింగెదను
పొలుపారనీతోడఁ బుష్పకంబెక్కి ♦ లలితంబులైన లీలావిహారములు
సలిపితి మందరశైలంబునందుఁ ♦ గలధౌతగిరియందుఁ గనకాద్రియందు
నాతతనంగనో ద్యానంబునందుఁ ♦ బ్రీతిమైమఱియును బెక్కుదేశము ల
నక్కటాయాలీల లన్నియుననున్నఁ ♦ దెగొక్కవిధికడతేర్చెనేఁడు ♦ జిత్తు
మయుఁడునాతఁడినామగడురావణుఁడు ♦ ప్రియపుత్రుడాహవ ప్రియుడింద్ర
డనిగర్వమననుండి యనిలోనరామ ♦ జననాథుచేసీవు చచ్చుటె నెఱుఁగ
పిడుగడచినయద్రి పృథివిపైఁగూలు ♦ వడువునఁజూర్ణమై వసుధపైబడితి
మృత్యువునకునీవె మృత్యువైయుండి ♦ మృత్యువునాలైతి మేదినిఁగూలి
వైరులసతులకు వైధవ్యమిత్తు ♦ నీరామలకుఁగల్గె నేఁడాఫలంబు
అనియేచ్చఁబలవించుననుశోకమోహముఁ ♦ గనుగొనిఁకర్ణించుఁగన్నీరునించు
దొడలపైఁదలయిడుఁదొరఁగుకన్నీట ♦ గడుగునానఁధూళికడుఁజిన్నపోవు
కీలించికేలు కెంగేలిలోఁదారు ♦ వాలుడెందముగంద వగచునాత్మేశు
తలమెత్తిడాకేలఁధరియించిచూచు ♦ తలయూఁచువలచేఁధరణిఁబొరల్చు
పోయేఁబొమ్మను రామభూపాలఁడింత ♦ నీయనేనేనేమి నీయదునింక
ననియలమటఁబొందు నవనిపైఁబొరలుఁ ♦ దనదిక్కులేమికిఁదద్దయువగచు

—*: విభీషణుఁడు మందోదరినిచూచి దుఃఖించుట :*—

తుదిలేనిశోకాగ్నిఁ దొడరియిబ్బంగి ♦ వడలకకాలెడి వదిసెనుఁజూచి

యడుగులపైఁబడి యాత్మలోఁబెద్ద ♦ యడలిన్మడింపఁగ ననెవిభీషణుఁడు
వడితోడఁబోర్చి రావణవయోరాశి♦పడఁతుకరఘురాముబాణాగ్నినిగిరె
పఱతెంచిరాఘవ ప్రళయమారుతము ♦ సరసరావణపారిజాతంబుఁగూల్చె
గమిచ్చిపాఱి రాఘవనాగవైరి ♦ సమదరావణ సామజంబునుజంపె
నతులితనిశితరామమోఘబాణ ♦ శతకోటిరావణ శైలంబుదునియె
బలువిడిరాఘున ప్రళయదావాగ్ని ♦ ననిదశానన కాననమునీఱుచేసెఁ
బడఁతుక రాఘవాపరపయోరాశిఁ♦ గడఁగిరావణదివాకరుఁడస్తమించె
ఖరకరామోఘ రాఘవనీలమేఘ ♦ శరవృష్టిరావణ సప్తార్చినార్పె
ననిపెక్కుభంగులనడలుచునున్న ♦ ఘనవిభీషణుఁజూచికాకుత్స్థుఁడనియె
నీవనితలయేడ్పు లింకవారింపు ♦ మీరునుశోకింప కితమీఁదనుడుగు
పరిగొనిశూరులు బవరంబులోనఁ ♦ బరులచేఁజత్తురు పరులఁజంపుదురు
జయమిద్దఱికిలేదు సమరంబులోన ♦ జయపరాజయము లస్థలీతమ ల్లాపు
సకలసుచర్యల సాధించెనితఁడు ♦ సకలగంధర్వుల సాధించెనితఁడు
సకలదిక్పాలుర సాధించెఁతఁడు ♦ సకలభూపాలుర సాధించెనితఁడు
ఏకాంగవీరుఁడ హీనసాహసుఁడు ♦ లోకైకజితుఁడు త్రిలోకభీకరుఁడు
మీరున్నగణమున మిక్కిలికడిమిఁ ♦ జేయఁబడెలియఁజూచితికాదెనీవు
ఱుచందమునవిచ్చి యెవ్వండుపోరు ♦ సిచదమునెదిర్చి యెవ్వండుచచ్చు
సీలావునీచావు నెవ్వరువడయఁ ♦ జాలుదురక్కటా జయమేమిసేయు
ననఘుమీయన్నకృతార్థుండువగవఁ♦ బనిలేదుదైర్యంబు పాటించివినుము
కడఁకతోనగ్నిసంస్కారాదివిధులు ♦ తడయకచేయు మీదనుజాధిపతికి
నవుదుభీతుఁడై యావిభీషణుఁడు ♦

ఘనభక్తియుక్తిమెఁగరములుమొగిచి
యెక్కడిసంస్కార మీతఁడునాకు ♦ నెక్కడితోఁబుట్టు వితఁడునాపగత
నీదే ఁదెచ్చిన నీచుండుకష్టుఁ ♦ డీదుష్టచిత్తున కెక్కడివిధులు
పరవధూజనుల సంస్పర్శంబుసేయు ♦ పురుషులధోగతిఁ బోయిరూలుదురు
అట్టివారలమట్ట నర్హంబుగాదు ♦ గట్టిగాఁగనఁగొనఁ గాదటుఁగాన
నీపాపకర్ముని నేమఱ్ఱిటుకను ♦ నోపవైదికవిధి కుచితుండుగాఁడు
అనుటయుసమ్మాట లంతరంగమున ♦ జొనిపిభీషణుఁ జూచిరాఘవుఁడు
అనఘునీచెప్పిన యంతకఁగలఁడు ♦ దనజాధిపతినింకఁ బగదుదూషింపఁ
గడఁకతోసమరగంగాప్రవాహమున♦గడిగికొన్నాఁడొగిగలకల్మషములు
అచ్చుగానాపను లన్నయనయ్యెఁ ♦ జచ్చినపిమ్మటఁ జనదువైరంబు
పరువడినితనికిఁ బరలోకవిధులు ♦ కరమర్థిఁజేయుము కడఁకతోనీవు

అనవుడునొఁగాక యనివిభీషణుఁడు ♦ తవబుద్ధివై దిక ధర్మంబుఁబూని
యచటికినగ్నిత్రయంబుఁదెప్పించి♦యుచలమానసుఁడప్పు డగ్రజన్మునకుఁ
గరమొప్పనగ్ని సంస్కారాదులైన ♦ పరలోకవిధులెల్ల భక్తితోఁజేసి
చనుదెంచి యారామచంద్రునఁగ్రఘులకు ♦

వినతుఁడై యున్న యవ్విమలాత్మునఁజూచి
ప్రియభాషణంబులఁబెద్దమన్నించి♦దయపెంపుమిగులనాతనినూఱడించి
ధరణీశుఁడప్పుడు తమ్మునిఁజూచి ♦ నిరుపమకారుణ్య నియతుఁడై పలికె

—:* విభీషణుని లంకాపట్టాభిషేకము *:—

నీవింకలంకలోనికిఁబోయిపుణ్య ♦ భావవిభీషణుఁ బట్టంబుఁగట్టి
రమ్మొమ్మనపుడురాఘవానుజుఁడు♦ నెమ్మితోలంకలోనికిఁబోయియపుడు
తడయక తరుచరోత్తములనుబనిచి ♦ కడఁక సముద్రోదకములఁ దెప్పించి
వారిపురోహితవరుల రప్పించి ♦ వారిసజ్జనమంత్రివరుల రప్పించి [జేసి
భూరిమంగళతూర్యములు మ్రోయనతని ♦ నారూఢనియతితో సభిషిక్తుఁ
సంచితమంగళాచారములొలయ ♦ నంచితసింహాసనాసీనుఁజేసి
కరమొప్పనతని లంకారాజ్యమునకుఁ♦బరమసమ్మదమునఁ బట్టంబుఁగట్టి
యెందాఁకరవిచంద్రు లెందాఁకధరణి ♦

యెందాఁకకులగిరు లెందాఁకసభము
నెందాఁకజలనిధు లెందాఁకదిశలు ♦ నెందాఁక రాఘవాధీశుకీర్తనము
లారూఢముగఁజెల్లు నందాఁకనేలు ♦ మీరాజ్యమనియప్పు డెఱిమిదీవించి
పరఁగ రక్షోరాజ్యభరణమెవ్వరికిఁ ♦ బరికించినడపుట పరమదుర్లభము
దీనినేమఱుక వర్తింపుమునిత్య ♦ మైనధర్మముసేయు మనియొప్పఁబలికె
నంతవిభీషణుం డఖీణరాజ్య ♦ సంతోషముబొంది చతురమానసుఁడు
తడయకమంగళద్రవ్యముల్గాంచి♦ తొడవులంబరములుదూర్వాక్షతములు
గొనిలక్ష్మణునిఁగొల్చిరొనరొప్పవచ్చి♦ జననాథునకునిచ్చిసద్భక్తిమ్రొక్కి
నలపుమైరఘురాముడవియెల్లఁబుచ్చి♦యెలమితోమాతలికిచ్చివీడ్కొలిపె
మాతల్లిరథమెక్కి మహనీయమహిమ♦నాతతరథవేగుఁడై పోయెదివికిఁ
దదనంతరంబ యద్ధరణివల్లభుఁడు ♦ మదిలోవిచారించి మారుతిఁజూచి
జనకపుత్రికి మనజయముసేమంబు ♦ వినుపింపులంకకు వేగపొమ్మనుఁడు
చనిహనుమంతుఁడు సంతోషమొదవ ♦

ఘనవేగమునలంకఁ గడఁకతోఁజొచ్చి
యారామువిజయంబు నాత్మఁజింతించు♦ నారామసతి నశోకారామవీథిఁ
గనిమ్రొక్కివచ్చితిఁగల్యాణియనుచు♦వినతుఁడై పలికెనువినయంబుతోడ

సంతోషమొంతయు జానకినీవు ♦ చింతించుపగిదినే సిద్ధించెనీకు
దేవిసీపతి రామదేవుండువచ్చి ♦ రావణులోక విద్రావణుఁజంపి
తొడరియనేకల దుష్టరాక్షసులఁ ♦ బొడిచేసిసమర మద్భుతముగాఁజేసి
తమ్ముఁడుసామి తితనుఁగొల్వఁబరమ♦సమ్మదంబున రామచంద్రుఁడున్నాడు
అని చెప్పియూదేవి యడలార్పఁదొల్లి ♦ పనివచ్చియాడిన పాసలుదలఁచి
జలజాక్షినీపతి జలధిబంధించు ♦ లలననీనాథుండు లంకపైవిడియు
రమణినీరమణుండు రావణుఁద్రుంచు♦ గమలాక్షినీభర్త గైకొనునిన్ను
ననివిన్నవించితి నర్థినాఁడిచట ♦ ఎనితనాపతినలు పచ్చెనన్నియును
పనివినియెనింక బతిపాలికేను ♦ బనులానతిమ్మన్నఁ బవనజుఁజూచి
రావణుమరణంబు రఘు ముజయము♦ భావించిభావించి పడఁతిహర్షించి
తెగిసీప్రతాపంబు దీపింపరామ ♦ జగతీశ్వరుఁడువచ్చి సాధించెఁగాక
ఘనదైత్యగర్వా ధకారమీలాక్ష♦ జనఁజొచ్చిపరులకు సాధింపఁదరమె
నీదైర్యగాంభీర్య నిరవద్యశౌర్య ♦ మాధుర్యపర్యాయ మహిమాలీమందు
నేమనిఁగ్రీంతు నేనుసీచరిత ♦ మేమనిపొగడుదు నేనుసీకడిమి
నూన్నభూషణజగన్నుత వస్త్ర హేమ♦రత్నసంపదలతో రాజ్యమిచ్చినను
బరఁగసీచే ధనపౌరుష బునకిఁ ♦ బరికింపసరిగావు పవమానతనయ
సంతోషమఁదితిఁ జాలనీవలన ♦ నఁతరంగంబున ననిసీతవలుక
హనుమంతుఁడత్యంతహర్షంబుతనదు♦నునమువఁబెనఁగొనమగువకిట్లనియె
నన్నుమీరిటు కరుణాదృష్టిఁజూచి ♦ మన్నించియాడిన మాటయెచాలు
భావింప దేవేంద్రపదమునకంటె ♦ నేవస్తువులతంటె నిధిఘనంబరయ
ననిపల్కుమతియును నమ్మహీపుత్రి హనుమంతుఁడనుఁగొనియతనికిట్లనియె
బలములుశౌర్య బుశాహావిక్రమము♦నలఘుతేజంబునునంచితక్షమయు
శ్రుతము మాధుర్యబుసుస్థిరత్వంబు♦సతతంబు నిశ్చలస్వామి భక్తియును
వినయబుమొదలైన వి శుతగుణము ♦ ననుపయుక్తినొప్పు వనఘునీకనిన
గడుభీకరాకృతు ల్లిగియుద్దేవి ♦ కడనున్న రాక్షసాంగనలనీక్షించి
యాపాపకర్ముని యాజ్ఞ వాటించి ♦ యీపాపమతులు నీకెగ్గుసేయుదురు
ఘనముష్టిహతులఁ గడతేర్పిపుత్తు ♦ ననవుఁజానకి హనుమంతుఁజూచి
యేసినవాఁడుండ ఘువేమిసేయు ♦ దానీధఁబెడుఁ దదుచింతిఁపఁ
దొల్లినేఁజేసిన దుష్కర్మఫలము ♦ లెల్లనుగఁటి వీరేమిసేయుదురు
అఘచారిత్ర పాపాత్ములందైన ♦ ఘనులుదయాబుద్ధిఁ గలిగియుండుదురు
గానీరాక్షస ♦ తలఁప ♦ వానగోత్రమునీకు వలదన్ననలరి
నిర్మలగుణరత్ననిధివి నీవరయ ♦ ధర్మపత్నివిగాఁగ దగుదురామునకు

భూనాథుకడకింకఁ బొమ్మనినాకు ♦ నానతియిమ్మన్న నద్దీవిపలికె
భావంబు తానని పట్టితిఁబాణ ♦ మేవానగో త్తమ యింతకాలంబు
తన్నుఁజూడకయింకఁ దడవోర్వజాల♦నున్నరూపని తెల్పు మూర్వీశునకును
బొమ్మనిదీవింప భూమినందనకు ♦

నెమ్మతితోఁ మ్రొక్కు నిపుణమానసుఁడు
చనుదెంచి యారామజగతీశ్వరునకు♦వినతుఁడై పావని వెసవిన్నవించె
దేవసీసీమంబు దేవసీజయము ♦ దేవితోఁజెప్పిన దేవిహర్షించె
వనజానేత్ర దేవరఁజూడవలయు ♦ ననివిన్నపముసేయు మనిపంచెనన్ను

—:* శ్రీరాములు విభీషణునితో సీతనుదెమ్మనుట *:—

ననిననించుకతడ వాత్మఁజింతించి ♦ జననాథుఁ డావిభీషణుఁజేరఁబిలిచి
జనకజమంగళ స్నానంబుసేయఁ♦ బనిచి దివ్యాంబరాభరణమాల్యములు
వెలయఁగా సేయించి వేడ్కనిక్కడికిఁ♦ బొలఁతుకఁదోడ్తమ్ముపొమ్మన్న నతడు
సంతసంబునసేగి సరమాదులైన ♦ యంతఃపురస్త్రీల కంతయుఁజెప్ప
జనకజఁదెండన్న సంప్రీతివారు ♦ చనిభూమిజకు మ్రొక్కి సద్భక్తితోడ
దేవసీపతి రామదేవుండుపిలిచి ♦ యావిభీషణుతోడ నానతియిచ్చి
పుత్తెంచుటయుమమ్ముఁ బుత్తెంచెనీవు♦ చిత్తంబులోపలఁ జెలుపువాటించి
యభిమతమంగళాయతుఁడైనరామ♦విభుఁడున్నచోటికి వేంచేయవలయు
నీవేషమేటికి నెలనాఁగనీకు ♦ నీవుకల్యాణివి నీరేరుహాక్షి
యనిమంగళస్నాన మర్థిఁజేయించి ♦ తనులతాతన్వికిఁ దడియొత్తులెత్తి
దివ్యాంబరంబుల దివ్యమాల్యముల ♦ దివ్యభూషణముల దేవిఁగాసేసి
యనమానమహిమతో నసురకామినులు ♦

పసిఁడిపల్లకియందుఁ బడఁతుకనుంచి
తోడితెచ్చుటఁజూచితోరంపుభక్తిగడునొప్పుమిగులరాక్షసకులేశ్వరుడు
ప్రకటరాజ్యమునకు ఫాలపట్టమును ♦ సకలంకనీయతికి హస్తవేత్రమును
ధరియించియత్యంత ధన్యతఁబొంది ♦ పరమానురక్తుఁడై బంటునైకడఁగి
ముందరరాక్షసముఖ్యులునడవ ♦ సందడిజడియుచుఁ జతురుఁడైవచ్చి
యనతిదూరంబున న్నద్దేవినునిచి ♦ చనుదెంచి యావిభీషణుఁడురామునకు
జెచ్చెరవినతుఁడై చేతులుమొగిచి ♦ తెచ్చితివిచ్చేసె దేవినావుడును
అతిహర్షరోమాంచాయత్తుఁడగుచు♦ మతినింతచింతించి మనుజవల్లభుడు
పిలిచితెమ్మనుడు విభీషణుండరిగి ♦ యొలసినకడఁకతో నుచితసంవేది
పావనవీధి నప్పరమపావనుఁడు ♦ దేవిజానకిఁ దోడితెచ్చుచోఁగదిసి
భునవేత్రహస్తుఁడై కపులరాక్షసులఁ♦గనుగొనిసందడిగ్రందఁ బ్రేయుటయు

నామహాకలకలం బప్పుడాలించి ♦ రాముఁడురాక్షస రాజువీక్షించి
మోహోవిభీషణ యుచిత మేనీకు ♦ నూహింపనేతికి నుగ్రకృత్యములు
వింతవారెవ్వరు వీరిలోమనకు ♦ నింతనొప్పింతురే యిబ్భంగిఁగడఁగి
వలవదువారింప వచ్చియందఱును ♦ గలసిచూతురుగాక కలదెయిందేగు
కాలదేశాంతర క్రమమునఁజెడని ♦ యీలువొక్కడమకు వింతియాక
మొసిగోటలు నిండ్లనుదెరలు ♦ వనితలకెందు నావరణములార్వు
వ్యసనంబు దు వివాహంబుల దు ♦

నెసఁగుకయ్యమ ల దు నిష్ఠలయందు
తలగొనిచెల్లు నుత్సవములమందు ♦ వలవదావరఁము ల్వారిజాతులకు
నేనిందుతున్నాఁడ నిదిరణభూమి ♦ గానన్నగ్గేమిమ్ము గాదురానిమ్ము
అనివిభీషణుం డారాఘవుండు ♦ పనిచిన తెఱఁగునఁ బద్మాక్షిఁదెచ్చె
నప్పుడుకల్యాణి కవసీతనూజ ♦ కప్పొంగుసంతోష ముల్లంబునిండి
వెలికినేతెంచిన విధ మఁజెమటఁ ♦ గలయుఁదనూలత గ్రమ్మిదివార
రాకాసుధాకర రామచంద్రావ ♦ లోకనామృతపాన లోలయైతేలి
చిరవిరహాగ్నుల జెచ్చెరనార్చి ♦ పరమానురాగ సంభరితాత్మయగుచు
నేచినకోర్కుల నెలమిదీపింప ♦ జూచెఁజూడఁగనాఁ జూచిరాఘవుని
నవనతవదనయై యశ్రుపూరము లు ♦ ధవళవిలోచనోత్పలముల దొరుఁగ
భయమునుబ్రియమునుబై పాటుసిగ్గు ♦ వయిఁబడుచుండనప్పడతుకయుండె
నప్పుడురఘురాముఁడాత్మలోఁగోప ♦ ముప్పొంగఁదప్పకయుగ్మలిఁజూచి
మానంబుప్రాణంబు మహితవృత్తులకు ♦ మానాభరణ మతిచింత చేసి
మానినివినుము నామహితవర్తనకు ♦ నేనిందున్నకదెచ్చితి నింతియొకాని
యింతినీదెసనారు నితకమిగుల ♦ నంతరంగంబున నాసక్తిలేదు
కాకుత్స్థకులజులు గాంభీర్యధనులు ♦ లోకరక్షణ కళాలోలతత్పరులు
వారివంశంబున వచ్చిజన్మించి ♦ భూరివృత్తోన్నతిఁ బోకార్చెనండ్రు
పగవానియింటి లోపలనున్ననిన్నుఁ ♦ దగిలివరించుట ధర్మంబుగాదు
అలిఁగోల్పడిపోయి యక్కటామగుడఁ ♦ దేలేడిత డను తిట్టువాటునకు
వెఱచితెచ్చితిఁగాని వెలఁదినిన్నొల్ల ♦ నోఱుపైనచోటునుండఁబొమ్మనిన
జననాథపరుష భాషాసాయకములు ♦ గొనికాడనొప్పింప గువలయనేత్ర
యప్పటిస తోష మంతయుమఱచి ♦ చెప్పనోరాడక చేష్టలుదక్కి
శాపంబుఁబొంది యుత్తలమందికుంది ♦ కోపించివగచి డగ్గుత్తిక పెట్టి
జలజాప్తకులు రామచంద్రునిఁజూచి ♦ యెలనాఁగయేడ్చుచు నిట్లనిపలికె
దేవనాచిత్తంబుఁ దెలియదెనీకు ♦ నీవుసర్వజ్ఞు మనీషివిగాన

ననుఁ దెచ్చి నాపిన్ననాఁటనుండియును ♦ బెనిచిరకాఁచిగాంభీర్యంబునించి
యీనీచభాషల నేలనొప్పించెఁ ♦ దేనేలనీవేల యీమాటలేల
భూదేవికడుపునఁ బుట్టితిజనకుఁ ♦ డాదటననుఁబెంచె నంతటిమీఁద
నృసశిరోమణివై న నీదేవినైతి ♦ చపలవధూవృత్తి సైఁచునేనాకు
మగవారునమ్మని మగువలనాడు ♦ తగవులనాడెదు తగులుఁవోవిడిచి
నమ్మనివాఁడవు నాఁడునన్నరయఁ ♦ బొమ్మనిహనుమంతుఁబుచ్చిపయపుడె
చెప్పిపుత్తెంచినఁ జెనఁటిప్రాణముల నప్పుడెవిడువనె యడియాసలుడిగి
యని లక్ష్మణునిఁజూచి యనఘు మీయన్న

యనుమాన ముడిగి నన్నాడుచున్నాఁడు
తగునెయీక్రియునాడఁదరమునాతరము ♦ తగనిమాటలుసీకుఁదగదనదగఁదె
కలపుణ్యగుణములఁ గడచన్నప్రోడ ♦ నొలసినీయెఱుఁగనియుచితంబులేదు
నావర్తనముఁజూడు నాయందుఁగలదె ♦ భావింపగల్మష భావమింతైన

—:* సీత యగ్నిశోచ్చుట :*—

శఁకింపవలదు విచారంబుచేసి ♦ యింకమీనిశ్చయ మిట్టిదయేని
యిక్కడసాదఁబేర్చుఁడిందఱుచూడ ♦ నుక్కకయనలంబుసొచ్చెదఁజొచ్చి
పావకుముఖమునఁ బతికింకబరమ ♦ పావనురాలనై బ్రహ్మాదిసురల
మెచ్చించిమిమ్మెల్ల మెచ్చించిభూమిఁ ♦ జొచ్చెదననవుఁ బ్రక్కలక్ష్మణుఁడు
రాముఁగనుఁగొని రాముకన్నెఱిఁగి ♦ భూమిజకప్పుడద్భుతముగాఁదెచ్చి
సాదపీర్చుటయుమహీసుతసీతప్రీతి ♦ సాదఁజూచిప్రణమిల్లిసాదచుట్టుదిరిగి
యభినుతులింపొందనగ్ని దేవునకు ♦ నభిముఖయైనిల్చిహస్తముల్ మొగిచి
ధర్మదేవతలార ధర్మంబులార ♦ నిర్మలమతులార నియతాత్ములార
జగదధిపతులార చంద్రార్కులార ♦ నిగమసాధకులార నిగమంబులార
సంచితోన్నతులార సర్వజ్ఞులార ♦ పంచభూతములార పరహితులార
సరవరులార కిన్నరవరులార ♦ సురవరుల్లార భూసురవరులార
కరుణాఢ్యులార దిక్పతులారవినత ♦ హరులారఁ బసంహరులార యేను
ఘనమనోవాక్కాయకర్మంబులందుఁ ♦ బనిగొనరామభూభర్తకుఁదప్పఁ
దప్పినసీయగ్ని ధరియింపలేఁ ♦ యిప్పుడునీయెదు నిందఱుచూడ
నసియొప్పఁబఱుపుచునమ్మహీపుత్రి ♦ తఁచిత్తమునసున్న తాత్పర్యమొప్ప
గనుఁగొనిబ్రహ్మాండకటకంబునిండి ♦ యనుపమాకారంబులై పేర్చిపేర్చి
యొండొండశిఖలమహోద్రమగుచు ♦ మండెమునగ్నిలోమానినిఁజొచ్చె
నావంతయునుగంద దాపూవుఁబోడి ♦ పావకసుసిలోఁ బడిలమైనిలిచి
కరచరణానన కమలంబులొప్పఁ ♦ వరకుచద్వయ చక్రవాకంబులొప్ప

నవభావువల్లి మృణాళంబులొప్పఁ ♦ బ్రవిమలత్రివళీ తరంగంబులొప్ప
మహితలోలన్నేత్ర మత్స్యంబులొప్ప ♦ సహజరోమావళి శైవాలమొప్ప
గమలిని తెఱఁగునగర మొప్పుచున్న గమలాక్షిగనుఁగొనికపులురాక్షసులు
శోకింపఁదొడఁగిరి సురసిద్ధసాధ్య ♦ లోకంబులెల్ల నాశ్చోశింపఁగాఁడఁగె
నామరు త్తనయుండునర్క-నందనుఁడుఁ ♦ సౌమిత్రియును విభీషణుఁడఁగదుండు
దరుచరయూథపు ల్దానవాధిపులు సరమాదులైన రాక్షసవధూజనులు
నధికశోకఁబున నడలుచునుండి ♦ రధిపతినిర్విణ్ణుఁడై యుండెనంత

హరుఁడు వాగ్వరుఁడునుసఖులదిక్పతులు ♦ గరుడగంధర్వులుఖచరుల్లభులు
వరవిమానస్థులై వచ్చిరందఱును ♦ బరఁగఁబ్రత్యుత్థానపరుఁడైనరాము
వీక్షించివేదాంత వేద్యుండసఖుల ♦ సాక్షిని కర్తకు సంవిదాకృతివి
నిర్వాణ రుఁడవు నిత్యపూర్ణుఁడవు ♦ సర్వసంవేదివి జగదేకనిధివి
యక్షీణపుణ్యు డవ్యక్తపరుఁడ ♦ వఖిలత్రయమూర్తి వాద్యంతపతివి
భువనంబులబ్ధు ల భూతములన్నదులు ♦ సవనంబులద్రులు జంతుసంతతులు
తరువులు తెరువులు తంత్రములిత్థులు ♦

సురలునక్షత్రము ల్మృగతులుశాస్త్రములు
గనుఁగొనవేలు లక్షీలుకోట్లుగణన ♦ ననుఁమశతకోటు లరసియెవ్వరును
గడగానరొక్కొక కమలజా డమునఁ ♦ బడియట్టిబహ్మాండపఙ్క్తులుగలసి
నీకుక్షినున్నవానికి లెక్క లేను ♦ నీకడఁగానఁగ నేర్తురేయెఱులు
భవదీ యమాయాప్రభావంబు దెలియ ♦ భవదీయులకుఁగాకపరులకువశమె
యొకనిఁజంపితిగెల్చి తొకఁడునిన్గెలిచె ♦

నొకఁడుసాధ్యుఁడునీకు నొకఁడొక్కఁడనుచు
స్తుతినిందలవినిన్ను నొకఁడెన్నఁడునుఁ ♦ నతిమహత్త్వోన్నతు లట్టివినీకు
దానభావంబునఁ దక్కనొండొకట ♦ నీసంవిదాకృతి నిత్యదుర్జటము
నరనాథ నీవాదినారాయణుండ ♦ వరయనజ్ఞానకి యయ్యాదిలక్ష్మి
లోకైకరక్షణ లోలతనీవు ♦ కాకత్స్థ డనఁగఁ బ్రభ్యాతుండవైతి
నిన్నేలమఱచితి నిష్ఠురవహ్ని ♦ నున్నజానకిఁజూచుచుండుటతగదు
పిలిపించికైకొమ్మ ప్రీతిమన్నింపు ♦ వలవదుపోఁపఁ వనజాక్షినింక

—*: అగ్నిదేవుఁడు సీతను శ్రీరాముల కొప్పగించుట *:—

ననిపెక్కుభంగుల నఖలదేవతలు ♦ గనుఁగొనిబలుకుచోఁగడఁగిపావకుఁడు
వనితచెమర్పదు వాడదుమోము ♦ తనువల్లిగందదు తలఁకదింతయును
బొలఁతిధరించిన పుష్పమాలికలు ♦ నలఁగవుతొలఁగవు నాఁతిమైపూఁత
యనుచుదైత్యులకపులందందనిక్కి ♦ కనుగొంచునుబ్బుచుగనదశ్రులగుచు

జగధీశుఁడీపుణ్య సతినింతపలుకఁ ♦ దగదంచుసీ తెంచు తగదంచునుండఁ
గోమలిఁ దగనెత్తుకొనివచ్చిప్రీతి ♦ రాముడన్నిధినిల్పి రాముతోననియె
నీవైదైవంబును నీవెప్రాణంబు ♦ నీవెచుట్టంబును నీవెసర్వంబు
గానుండునొఁడొకగతిఁ జిత్తవృత్తిఁ ♦ గానదీకల్యాణి కడుముద్దరాలు
రావణుఁపనుపున రాక్షసస్త్రీలు ♦ వేవురువేవేల విధములవచ్చి
తర్జిమినొప్పింతురు దారుణక్రియల ♦ వెఱపింతురలఁతురువెడ్డువెట్టుదురు
ఇన్నియుఁజేయఁగ నెంతయుస్వాధ్వి ♦తన్నింతయఱవదు తలఁకఁ దెంతయును
నీయుండెచిత్తంబు నిలిపిసర్వంబు ♦ నీయధీనముచేసి నిల్చెనీయింతి
కైకొమ్మనెమ్మి నీకమలాక్షినింకఁ ♦ గైకొనకుండుట గాదుధర్మంబు
అనిపావకుఁడువల్క నారామవిభుఁడు ♦ దనమదినొక్కింతతడవుచింతించి
యాదిదేవుఁడు బ్రహ్మాదులువినఁగ ♦ నాదేవసభలోన నప్పుడిట్లనియె
నీయి తిదెసఁబాప మింతయులేదు ♦ నాయెడఁదప్ప దున్నతచిత్తరాలు
వెఱపునుభక్తియు విమలశీలంబు ♦ నెఱుకయుధైర్యంబు నీయింతియందు
గలదెఱుంగునునట్లు గాకదైత్యునకు ♦

మెలఁతుకగదియ రామియునెఱుంగుదును
అధికతబహుదోషుఁ డగుదశగ్రీవుఁ ♦ డధికబలోన్మత్తుఁడై కొనిపోయి
తనవినోదారామ తరుమధ్యసీమ ♦ ననుచినజానకి నూరక తెచ్చి [యును
నిలమీఁదరఘురాముఁ డిట్టికాముకుఁడు ♦ గలఁడెదుపీక్ష్వకిఁగలఁగడేమి
అనిలోకమునఁబుట్టు నపవాదమునకు♦జనకజనిబ్బఁగి శాసింపవలసె
గలశంకలన్నియుఁ గడతేరెనింక ♦ మెలఁతుకఁగైకొంటి మీమాటవింటి
ననిసమీపంబున నద్దేవినుండఁ ♦ బనిచిరాఘవుఁడు చూపఱుచూడనొప్పె
దివిమండిరోహిణీ దేవియు దాను ♦నవిరళప్రభనొప్పు నమృతాంశుభంగి
నప్పుడయ్యఖిలలోకారాధ్యచరణుఁ♦డొప్పుమహోల్లాసడముల్లంఘనిండ
శ్రీమహాదేవుఁ డాశ్రితకల్పతరువు ♦ రాముఁగనుంగొని రాగిల్లిపలికె
నెవ్వఁడుద్యోగించు నింతిటిపనికి♦నెవ్వఁడుసాధించు నీజగద్ధితము
లోకకంటకుఁడు త్రిలోకభీకరుఁడు ♦ నాకాదిలోక ప్రణామసాధకుఁడు
రావణులోక విద్రావణబలుఁడు ♦ రావణమర్దింప రాదెవ్వరికిని
వీనితోఁబఱగఁగొని వీనిపై విడిసి ♦ వీనినివ్విధిఁజంపి వీనిఁగాల్చి
బలవిక్రమక్రమ ప్రౌఢిమమెఱయఁ♦గలరెలోకమునకెక్క నైనమగలు
ఆరావణునిఁదంపి తనఘసీవలన ♦ నీరేడుభువనము లిటఁమీఁదబదికె
మీతండ్రిదశరథ మేదినీనాథుఁ ♦ డే తెంచెదివినుండి యీయెప్పచూడ
నదెవిమానారూఢుఁడై యున్నవాఁడు ♦ త్రిదశగణాధీశ దీప్తుఁడైవాఁడె

అజగద్ధితకృత్యుఁ డగుసత్యనిధికిఁ ♦ బూజానమస్కారములు సేయఁజొమ్మ
అనవుడురఘురాముఁ డభిరామశీలుఁ ♦ డనుజన్మయుక్తుఁడై యవనీశునకును
నిండినప్రేమంబు నెలకొనినపుడు ♦ దండప్రణామముల్ దగఁజేయుటయును
జిత్తసమ్మదమునఁ జేనిండఁగూర్చి ♦ యెత్తికొఁగిటఁజేర్చియివనంతుఁడనియె
గైకేయిమూట లాకర్ణించినిన్ను ♦ లోకరక్షణకళా లోలుఁగానలకుఁ
బుచ్చితిఁదగవింత పోలింపనైతి ♦ నిచ్చలోశుభకర్మ మెఱుఁగలేనైతి
నిన్నుఁబట్టముగట్టి నీవురాజ్యంబు ♦ కన్నులపండువుగాఁ జేయుచుండఁ
జూచిలోకంబులుసుఖయించుచునికి చూచుపుణ్యమునాకుఁజొప్పడదయ్యె
బుత్రశోకఁబునఁబోయిననాకు ♦ సుత్రామలోకంబు చొరఁబూటగలదె
ఆతాపమెప్పుడు నంతరంగమున ♦ నాతతస్ఫుటవహ్నిలై మండుచుండు
నమరలోకంబున నాఱిదాచిచ్చు ♦ శమియించెనేఁడు నీసన్నిధిఁజేసి
కమలాప్తసమతేజ కమలాభిరామ ♦ కమలాప్తవంశ యశఃకీర్తులొప్ప
నీవయోధ్యకుఁబోయినిఖలధర్మములు ♦ భావించిమదిఁబెట్టిసట్టంబుఁబూని
రాముఁడగోకాభి రాముఁడనుతులఁ ♦ తోమహియేలుము తుదమొట్టనమచు
సౌమిత్రిఁగనుఁగొని సౌమిత్రినీవు ♦ రాముని వెనుక నరణ్యభూములకుఁ
జనుదెంచియుత్తమసాహసక్రియల ♦ ననఘుఁడై వర్తించి తతులపుణ్యుడవు
మెలకువనిటమీఁద మీయన్నమనసు ♦

నలగకుండఁగనీవు నడపుమీ యనుచు [రెం
దనకర్థిమొక్కియూదలవాంచియున్న ♦ జనకనందనజూచి జననాథుఁడని
బరమపాతివ్రత్య పదశుద్ధినీకు ♦ సరియెవ్వరుత్తరు సాధ్వినీవు
నినురాముఁడాడిన నిష్ఠురోక్తులకుఁ ♦ గినియకునొవ్వకు గీడ్పడియుండు
ఘనకీర్తియతులరాఘవుఁ బోలుసుతులఁ ♦

గనుముపుణ్యములెల్లఁ గైకొని మనుము
అనిమువ్వురనుమెప్పు లలరదీవించి ♦ తలలోనమోదించె దశరథేశ్వరుడు
చంద్రశీతలరామ జననాథచంద్రు ♦ నింద్రాదిదేవత లెల్లవీక్షించి
మనుజుండవైనీవు మాకుఁగావచ్చి ♦ జనియించిరాక్షసక్షయముగావించి
యీభంగిదుఃఖంబునిన్నియునోర్చి ♦ భూభారమంతయుఁ బుచ్చిపోవైచి
మమ్మిటరక్షించి చూజీవనములు ♦ నెమ్మితోమాకిచ్చి నిలువకడలోనఁగి
పుచ్చుచున్నాఁడవు పుణ్యాత్మవరము ♦ లిచ్చెదమడుగు మభీష్టంబులేమి
యనవుసురాముఁడాయమరులఁజూచి తనలోనచిఱునవ్వుదళుకొత్తఁబలికె
నింపొందు మీకృప నెల్లకామ్యములు ♦

సంపూర్ణములు మీకు జగములయందుఁ

దమతమభూములఁదమమందిరములు♦దమబంధుజనులనుదమతనూజులను
దమకళత్రాదులఁ దగవొప్పఁబిలిచి ♦ సమరంబులోపల సకలవానరులు
తెగితమ్ముడాపక తివిరినాలుఱుఁ ♦ బగరతోఁబోరాడి ప్రాణములిడిచి
యున్నారుకపీరు లున్నధాత్మకులు ♦ నన్నుమన్నించుట నాకిందువీరి
ననవుడువినిదివ్య లోఁగాకయనుచు ♦ వనచరప్రాణము ల్వీచ్చుఁగాకనిరి
అనిమహాదేవుండునబ్జసంభవుఁడు ♦ ననఘులై యింద్రాదులైనదిక్పతులు
మునులునుసురలు నిమ్మొలనుతించుచును♦జనదశరథుఁడును జనియెనద్దివికి
ననిలోనఁదెగిపడ్డ యగచరులపుడు ♦ ఘననిద్రమేల్కొను కైవడిందోప
నమరులవరశక్తి నద్భుతంబెసఁగ ♦ సమరోర్వినందఱు సప్రాణులగుచుఁ
జనుదెంచియారామ చంద్రునివేఁడఁ ♦

గనుఁగొనిహర్షించి కలయఁబ్రొక్కుటయు
దనకారనందఱి దయతోడఁజూచి ♦ జనలోకనాథుండు సంతోషమొందె
నంతవిభీషణుం డారామతోడ ♦ నెంతయుభక్తితో నేర్పడఁబలికె
దేవరాఘవ ధరాధీశనీవింక ♦ వేవేగఁలంకకు వేంచేసియచట
నవిరళమతితోడ నభిషేకమిప్ప ♦ డవధరింపఁగవేళ యనినరాఘవుఁడు
భరితశిరోజటా భారవల్కలుఁడు ♦ భరతుఁడక్కడఁ దపోభరముననుండ
నతనిఁజూడకమాకు ననుచితంబిచటఁ♦ జతురభోగక్రమసముచితక్రియలు
అనుటయునుచితజ్ఞుఁడగువిభీషణుఁడు ♦ ఘనభక్తియుక్తియోఁగడఁకదీపింప
గనకపాత్రంబుల గంధాక్షతములు♦ఘనరత్నభూషణ కనకాంబరములు
పుణ్యనాదములతోఁ బుణ్యులతోడఁ ♦

బుణ్యచిహ్నములతోఁ బుణ్యభామినులఁ
బనిచితెప్పించి నిర్భరభాగ్యధనుఁడు ♦ విజయాభిరతి వినువీథినందంద
సురదుందుభులమ్రోయ సురలునుతింప♦సరసాక్షతములసేసలునిండజల్లి
రామలక్ష్మణులకు రాజీవనేత్ర ♦ భూమినందనకు నప్పుడుగట్టనిచ్చె
నంతరాముఁడునిశ్చలా నందుఁడగుచు ♦

నెంతయుఁబ్రియ మంది యింపొందఁబలికె
గడుఁబెద్దకార్యముల్గలవుమాకిఁక ♦ దడయుటగాదమోధ్యకుఁబోవవలయు
ననుటయురాముననావిభీషణుఁడు♦కనుఁగొనిభక్తితోఁ గరములుమొగిచి
భీషణరణకేళిఁ బేర్చిరావణుఁడు ♦ రోషించిమును కుబేరునిగెల్చికొన్న
పుష్పకంబున్నదిపురుహూతలోక ♦ పుష్పకక్రమమహాద్భుత వేగమరయ
నెలమినాపుష్పక మెక్కిసమ్మదము ♦ వెలయనమోధ్యకు వేంచేయవలయు
ననవినిరఘురాముఁడనుమతించుటయు♦జనిమహాసంభ్రమనంప్రీతులొప్ప

నరిదివై భవములనమరుపుష్పకముఁ గరమర్థిఁదెచ్చి రాఘవకులేశ్వరుఁడు
రావణులోక విద్రావణశక్తి ♦ భావించియెంతయు భయమునుబొంది
యతిముదితఁడలుపననిలుండుగదియ ♦ వెలుచునోదీపము ల్వెలుచునోకదల
నవరత్నదీపఁబు లచలరూపముల ♦ నొనరుమందానిలంబుల నొప్పదాని
ఘనవిమానోదర కలితపుష్పములఁ ♦ గొనకొన్నగంధముల్ గ్రోలనేతెంచి
యలికిలోపలఁ జొరఁకొన్నతుమ్మెదల ♦ చెలువునదీపుల చెన్నగ్గలించు
నావిమలద్వార హరినీలమణుల ♦ ధవింపనెంతయు భాసిల్లుదాని
తలగొనితోఁటలఁ దవపిన్ననాఁడు ♦ వలపించితమఁబాసి వచ్చినఁజూచి
పొగులుచుషట్పద బృందతోడవచ్చి ♦ మొగినున్నమల్లికాముకులంబులనగ
నానీలమణులతో నలపడఁగ్రుచ్చి ♦ మానైనమౌక్తిక మణులొప్పదాని
త్రిభువనంబులయందుఁ దిరిగెడుగంగ ♦ యభిమతవిశ్రాంతికై యున్నధరణి
ఖచితహంసావళి కమలదుకూల ♦ రచితవితానంబు రాజిల్లుదాని
నెవ్వడువచ్చునోయిందునారాముఁ డెప్పుడుచూతుమోయేమురాఘవుని
ననియనిచింతించి యమరకన్యకలు ♦ తనువులుజ్జ్వల మణిస్తంభమ్ములఁజేర్చి
నిలిచినచెలువున నిర్మలస్థభ ♦ మలమణిపుత్రిక ల్మొగినున్నదానిఁ
జేకొనివసుధపై సృష్టిరక్షింప ♦ వైకుంఠపతి రామవల్లభుఁడైనఁ
బొలుచువైకుంఠంబు పుష్పకంబైన ♦ చెలువునవంతయుఁ జెలగెడిఁదాని
గనుఁగొనియప్పుడా కాకస్థితిలకుఁ ♦ డనురక్తితో రాఘవాధీశుఁజూచి
రావిభీషణవీర రావణోదగ్ర ♦ పావకునార్చిన పటుపయోదముల
వీరినారాధింపు వీరిఁబూజింపు ♦ వీరిసంభావింపు విపులసంపదల
ననివానరులఁజూపి యర్థిదీపింపఁ ♦ బరిచినరాఘవపతి విభీషణుఁడు
ధనములంబరములుతగుభూషణములు ♦ కనకములైప్పించికడుఁ బ్రీతిమెఱసి

—:* శ్రీరాములు పుష్పకవిమానమెక్కి యయోధ్యకుఁ జనుట *:—

జనపతిసన్నిధి సంభ్రమంబొప్ప ♦ వనచరపతులకు వరుసతోనిచ్చె
బతిరాముఁడపుడు పుష్పకమునర్చించి ♦

సతియఁబమ్ముఁడుదాను సద్భక్తియుక్తి
గృతకృత్యుఁడై ప్రదక్షిణముగావచ్చి ♦ యతిహర్షమునెక్కి నన్వితానంబు
లెక్కసుగ్రీవాది హితులవానరులఁ ♦ దక్కటవీక్షించి దశరథాత్మజుఁడు
మీరుచేసినయట్టి మిత్రకార్యములు ♦ నేరుసురలైన నిష్టతోఁజేయ
నెల్ల తేజంబులు నెల్ల సౌఖ్యములు ♦ నెల్లయశంబులు నేనుమీవలనఁ
బడసితిఁబుణ్యులు పరమపావనులు ♦ కడుధన్యులగుమీరు కపులారయింక
బొండుమీమీ దేశములకునావుడును ♦ నిండారువేడ్కలనృపుజూచికపుల

ధరణీశ మీఱు మోధ్యకుఁగొల్చివచ్చి ♦ పరమానుర క్తిమీ పట్టంబుఁజూచి
నిరుపమచరితుల నీసహోదరుల ♦ భరతశత్రుఘ్నులఁ బరమపావనులఁ
జూచిమీతల్లులఁ జూచిమీపురము ♦ చూచిభాగీరథి చూచివచ్చెదము
అనవుడువినిరాము డంతరంగమున ♦ ననయంబుహర్షించియావిభీషణుని
భానుజునంగదు బవనుజునీలు ♦ మాననీయాత్ముల మఱియుఁ బొక్కఁండ్రు
వనచరప్రముఖుల వాత్సల్యమొస్ప ♦ నెనయనాపుష్పక మెక్కబంచుటయు
ధరధీశుమన్ననఁ దగనుత్సహించి ♦ పరమపావనులు పుష్పక మెక్కిరంతఁ
ద్రిజటాదిసతులు ధాత్రీజకు మొక్కి ♦ నిజకృపాంబులక తజనెమ్మితోజనిరి
దశరథాత్మజుఁజూచిదానవేశ్వరుఁడు విశదంబుగాఁబల్కె వినుముశ్రీరామ
యెలమినీపుష్పక మొందకెక్కినను ♦ సలలితంబుగఁజోటుచాలదొడియును
నొకమూలకడమయైయుండు నేనూటి ♦ కకలంకగతిని జోటనముదంబంది
ధరణీశుఁడప్పుడు తరుచరాసురల ♦ కరుణపుష్పక మెక్కఁగా నానతిచ్చె
పఱ్ఱుడాబుష్పకం బాకాశవీథి ♦ నొప్పెడివేడుక నుప్పొంగియెగసి
ఘనమునోవేగంబు గైకొనినిగిడి ♦ వినువీథిదివ్యులు వినుతింపఁబేర్చి
పరివేషప్రభలతో భానుబిబంబు ♦ పూర్వపశ్చిమ పయోంబులఁబోకమగిడి
దక్షిణంబుననుండి తగను త్తరమున ♦ కక్షీణగతిఁబోవు నాకృతిదోఁపఁ
బోవునప్పుడు నిత్యపుణ్యుండురామ ♦ దేవుండు జానకీదేవితోననియె

—*: శ్రీరాములు సీతకు రాక్షసవీరులవిక్రమము చెల్పుట :*—

శుకవాణిజానకి జూచితేలంక ♦ యకలంకలక్ష్ముల నమరుచున్నదియుఁ
గమలాక్షియిదివిశ్వకర్మనిర్మింప ♦ గొమరుదీపించెఁ ద్రికూటమధ్యమున
నీలంకనిమ్నగ నేలుపుణ్యంబు ♦ చాలకపోలిసె దుర్జనుఁడురావణుఁడు
అనిరక్తహంసగజాశ్వతండములఁ ♦ ఘనమైనసమరభాగముఁజూపివిభుఁడు
కదనవిక్రమశక్తిగడఁగియే తెంచి ♦ మదిరాక్షియిక్కడమడిసెరావణుఁడు
ఘనసత్త్వుఁడై కుంభకర్ణుండుదొడరి ♦ యనిఘోరముగ జేసియక్కడగూలె
సహితుఁడై నీలుఁబహస్తుఁడుదాఁకి ♦ బహుసత్త్వుడిక్కడభస్మమైపోలిసె
శూరతఁబవమాన సుతుఁడుధూమ్రాక్షు ♦

నారూఢబలుద్రుంచె నతివయిక్కడను

భేదించియిచట నభేద్యుఁడై మేఘు ♦ నాథుఁడుమముఁగట్టె నాగపాశముల
ధృతియులావునుబెగ్గి లెగువమైబోరి ♦ యతికాయు సౌమిత్రియక్కడగూల్చె
నలఘుఁడై మకరాక్షుఁడక్షీణబలుఁడు ♦ బలమేదియిక్కడఁబడియెబోరాడి
భగ్నారివీరుండు భగ్నప్రతాపుఁ ♦ డగ్నివర్ణుఁడుగూలె నయ్యెడనతివ
కడిమిమైఁబోరాడి గర్వంబులావు ♦ నెడలియకంపనుం డిక్కడఁగూలె

నలుక మైసౌమిత్రి యాయింద్రజిత్తు ♦ నలవొప్పఁదెగటార్చెనయ్యోడనబల
యనుపమబలుఁడగునమ్మహాకాయు ♦ దునిమెనియ్యోడనంగదుఁడుసరోజాక్షీ
తజీమి యయ్యోడ మహోదర మహాపార్శ్వ ♦

లజీమి చచ్చిరి మహోదగ్రవిక్రములు [అను
క్రూరులై దేవాంతకుఁడు నరాంతకుఁడు ♦ పోరాడియిక్కడఁ బొలిసిరిద్ద
ఱిదెపయోనిధిమీఁద నేపుదీపింపఁ ♦ గదిసిమాకట్టిన ఘనసేతునబల
ఱిదెగంధమాదనం బిదెపుణ్యతీర్థఁ ♦ మిదెసదాశివ సమాహితనివాసంబు
కమలాక్షియాతోఁచు కాంచనాచలము ♦

రమణీయమిదియ హిరణ్యనాభంబు
పవమానసూనుండు పడఁతినిన్వాదక ♦జపమొప్పలంకకుఁ జనుదెంచునాడు
అతనికినాతిథ్య మర్థిఁగావించు ♦ మతిసబ్ధివెడలె నమ్మహితశైలంబు
ననిచెప్పచునురాఁగ నారాఘవునకు ♦ ఘనతర భీషణాకారంబుతోడ
నేతెంచిదశకఁఠుఁ డెమటఁదోఁచుటయు ♦ భీతిల్లియపుడు విభీషణుఁకనియె
జలదజుండాదిగా సకలదేవతలు ♦ పలుమఱుగొనియాడఁ బ్రశ్నికంధరునిఁ
దునిమితినాజిలో దోర్బలశక్తి ♦ నరయనారావణుఁ డేతెంచియిటకు
గదియుచునాకను గవ్రమోలనిలిచె ♦నిదిచిత్రమేర్పడ నెఱిఁగింపుమనుడు
జననాథ యాబ్రహ్మసంతతియందు ♦ జనియించినట్టి దుర్జనునిరావణునిఁ
దెగటార్చితటుగాన దేవయాహత్య దగిలియే తెంచిముందటఁదోఁచెమీకు
గడఁకనీపాప మక్కడఁ బాపవేద ♦ గడిచిపోయినఁగాని కార్యంబుగాదు
అవనీశమీయాత్మ సబ్జసంభవునిఁ ♦ దవిలితలంపుము దలఁచిననతఁడు
అతిముదంబునవచ్చి యమరులుఁదానుఁ ♦యుతమెఱింగించెడిమనువంశతిలక
యనవుడుఁబుష్పక మవనికిడించి ♦ తనమదిలోపలఁ దాత్పర్యమొప్ప
భూమీశుఁడప్ప డంబుజసంభవునిని ♦ గావించితఁడప నక్కడికేగుదెంచె
నఖిలదిక్పాలురు నఖిలదేవతలు ♦ నఖిలసంయములును నందందఁగొలువఁ
బ్రీతియనిట్లే తెంచి ప్రియపూర్వకముగ ♦ రాముతోఁబలికె నారాజీవభవుడు
దేవరాఘవ యేమి తెఱఁగుననన్ను ♦ రావించినతనవుడు రఘువల్లభుడు
తనముఖంబునదోఁచు తత్క్రమంబెల్ల ♦ విన్నపింపనాతఁడు విస్మయంబంది
దేవదైత్యుఁడు నాదు తేజంబునందు ♦ నీవనుమతిఁబట్టి యిన్నిపాపములు
నురుతరంబుగఁజేసి యుగ్రతమెఱయఁ ♦బరికింపఁబిదప నిప్పాపుఁడైపోలిసి
ధరణిపైవిప్రుండు దనకులక్రమము ♦ నరసితానిలుపక యన్యవర్తనము
నరయుచునతుల దోషాచారుఁడైన ♦గురుదూషకుండైనఁ గులశిక్షుఁడైన
నారయగోబ్రహ్మ హత్యాదిఘోర ♦ దారుణకర్ముఁడై తనరువాఁడైన

వధకునర్హుఁడుగాఁడు వసుధపై నెన్ని ♦ విధములనైనను వివరించిచూడ
నట్టిదుర్జనునకు నట్టిక్రూరునకు ♦ నట్టిపాపాత్మున కాజ్ఞ యేమనిన
నతనికులంబున కంత్యంబుఁజేసి ♦ పతితనభూమిలోపల నుండనీక
తగ వెడలించుట దండంబుసుమ్ము ♦ జగతీశయిపుడు విశ్రవపుత్రుండు
మోఁబుఁగోరి నీముందటఁదోఁచె ♦

మోఁకాముని జేయు ముదమునఁనిపుడు
భావించినీపేర భవునిఁబతిష్ఠఁ గావింపుమున్నీటి కట్టపైనోప్ప
రమణమైనొక మహూర్తము లోననమచు ♦

క్రమమొప్పఁదెలిపి యాకమలజుం డరిగె

—:* శ్రీరాములు లింగప్రతిష్ఠ సేయుట *:—

నావేళరఘురాముఁ డానన్నఁడై ♦ పావనినీతించి పలికెనిట్లనుచు
సన్నుతబలశౌర్య సాహసధుర్య ♦ పన్నగాశనవేగ పరమానురాగ
మాకార్యమిఁడేర్చిమమునుద్ధరించి ♦ మాకీర్తినగడించి మముఁబ్రోచితీ
వినయవిక్రమధైర్య విఖ్యాతులందు ♦ నినుఁబోలరెవ్వరు నిఖలలోకములఁ
గావుననిపుడొక్క కార్యమిఁడేర్పు ♦

మావార్తయెఱిఁగింతు మదియెట్టులనిన
నగచరాధీశ యత్యంతవేగమున ♦ నగణితఫలరాశి యగుకాశిడాసి
కరమొప్పనొక్క లింగముగాని తెమ్ము ♦ పరఁగనిన్నూటనల్వదియోజనములు
గలదిచ్చటికిరెండు గడియలలోన ♦ నిలుపకచనుదెమ్ము నీవాహనమున
ధరమీఁదఁబడిన నాతమ్మునికొఱకు ♦ నిరుమూఁడులక్షలు నిరువదివేలు
పదియోజనములును బవనవేగమునఁ ♦

గదలిమందులకొండఁ గ్రక్కునదెచ్చి
తిరుగనెప్పటిచోటఁదిరముగానునిచి ♦ యరుగుదెంచితినప్పఁడరజాములోన
నదిగానసీకిదియధిక మేయనిన ♦ ముదమునఁనుప్పొంగి మ్రొక్కివీడ్కొనుచు
నరిగియప్పుడుమహేంద్రాచలంబెక్కి ♦ యరుతరక్షమై యుంకించియెగసి
ఘనతరంబగు కాశికాపురిడాసి ♦ యనఘతరంగిణినా గంగఁగ్రుంకి
కాశికానిలయుని ఘనువిశ్వనాథు ♦ వాసవనుతుసీసు వరదయాలోలుఁ
గనిమ్రొక్కినతిఁజేసి కదలియీఘనుఁడు ♦

ఘనబుద్ధినొక్క లింగంబుఁగైకొనుచు
నధికవేగంబున నరుదెంచుచుండె ♦ బధజనవినుతుఁడా భూమీశుడంత
హనుమంతురాకకునటుచూచిచూచితనరంగనిటముహూర్తమున్ చేరవచ్చి
జనుదెరఁడేమిరాఁకసుఁడెవ్వఁడై నఁ ♦ జెనకినజగడంబు సేయుచున్నాఁడో

యేమీ కార్యమొ యని యిచ్చఁ జింతించి ♦
యీమహూర్తముదప్ప కిటఁ గొకటి
నెనయఁబట్టింతు నిసుక చేసనుచు ♦ జనకాథుఁడట సమస్థలమునకరిగి
కరములనొక్క లింగముగాఁగనిసుకఁ ♦ గరమొప్పఁజేసినఁ గంజాక్షీసీత
సందిగావించెనా నగజాధినాథు ♦ ముందటనిసుక చే మొగిరామవిభుఁడు
నాయెడఁబూజసేయఁ గడంగునంత ♦ వాయువేగంబున వాయునందనుడు
అరుదెంచిరఘురాము నడుగులకెరఁగి ♦ ధరణీశుఁడుంచిన దర్పకారాతిఁ
గనుఁగొనిఖన్నుఁడై కళవళంబంది ♦ తనువుగంపింప గద్గదకంఠుఁడగుచు
నంజనాసుతుఁడప్ప డనియెనోరామ ♦ కంజాప్తకులసోమ కాశికిన్నుఁ
బనిచినఁబనిపూనిబ్రహ్మాదిసురలు ♦ గనుఁగొనఁజటి లింగమునుదెచ్చితిని
ననుఁబంపియిచ్చుట నగజాధినాథు ♦ నునుపంగఁదగునయ్య యుర్వీశచంద్ర
ఆనువొందనేఁదీర నర్హుండుగానొ ♦ మనమునసామీఁద మక్కువలేదో
అనుడురామచంద్రుఁడు మందహాసంబు చేసి ♦

హనుమంతుఁజూచి యిట్లనియెనాకరయఁ
దమ్ములలోనొక్క తమ్ముఁడవీవు ♦ నెమ్మితోనీమీఁద నెయ్యంబుఘనము
ఈమహూర్తముదప్పకనీక యీశివునిఁ ♦ గామించియిసుక చేఁ గావించితర్థి
నంతలోననినీవు పరుగునెంచితివి ♦ సంతోషమయ్యె నీశ్వరునివ్వలికిఁ
దెమలించినీతెచ్చు దేవునినిలుపు ♦ మమకులువొగడంగ ననినవాయుజుడు
ముదమంది తనవాలమునసీతఁజుట్టి ♦ కదలించి కదలించి కదలింపలేక
మదిలోనశంకించి మఱియునుంకించి ♦ మెదలింపఁజాలక మిగులఁజింతించి
యక్కటమున్న ద్రోణాచలంబేను ♦ దక్కకయగలించి తనరఁదెచ్చితిని
భుజగకంకణుతోడ భూతాలితోడ ♦ రజతాద్రినెత్తిన రావణునకును
నెత్తంగనలవిగా కెసఁగుసామిత్రి ♦ నెత్తితినింద్రాదు లెల్లఁగీర్తింపఁ
దటుకున మేరుముందరములనైన ♦ బొలవేలఁజిమ్ముదు భూరిసత్త్వమున
నిదియేలవేగయ్యె నీరీతినాకు ♦ బదిలంబుదప్పెనో భానువంశజుని
గినిసియేమాఱుపల్కినపాపముననొ ♦ కనుఁగొననటుగాక కాశికునిటకుఁ
జేకొనియేను దెచ్చినపాపమునన్నొ ♦ కాకున్ననిదియేల ఘనమగుననుచుఁ
బదిలంబుఁగాదన బలమెల్లఁగూర్చి ♦ త్రిదశులు నెఱిగఁదఁ దివిరివెండియును
నగచరేశ్వరుఁడుధైర్యముతోడనభవు ♦ గనలింపలేక భాహాగర్వమెడలి
పటురక్తములుగ్రక్కి ప్రాణములల్లఁగి ♦

యటమూర్ఛలోడ నయ్యవనిపైఁబ్రెళ్లె
నానమయంబున నారామవిభుఁడు ♦ భాసురమృదుకర పద్మములాంచి

హనుమంతు నెత్తనొయ్యనమూర్ఛ దెలిసి ♦ జననాథవరునకుసాష్టాంగమెరగి
జయభూమిజాస్వాంతజలజమట్చరణ జయఘోరకటిల - తీసచయహరణ
జయఖండితోద్దండ శర్వకోదండ ♦ జయశోషితాబ్ధి ప్రచండోరుకాండ
జయరావణోన్నత్తశైలామరేంద్ర ♦ జయభక్తపరిపూర్ణసత్కృపాసాంద్ర
జయనిర్మలాత్మ సజ్జనకల్పభూజా ♦ జయపద్మబాంధవ శతకోటితేజ
నీమహిమ-బులు నేర్తురేతెలియ ♦ నామహేశ్వరుఁడైన నమరేజ్యుఁడైన
నాగేంద్రుఁడైనను నాకేంద్రుఁడైన ♦ వాగీశుఁడైనను వసుధాతలేంద్ర
ఏనిన్ను నెఱుఁగఁగ నెంతటివాఁడ ♦ నేనిన్నుఁగొనియాడ నెంతటివాఁడ
బేలనై మీరునిల్పిన యీశు నెఱుఁగ ♦ కేలీరఁదెమలి ప నెంచినయట్టి
నాతప్పులోఁగొనినన్ను మన్నించియీతజీమీమాయాజ్ఞ నేఁదెచ్చినట్టి [చున్న
యీయీశునకు వెర వెఱిఁగింపుమనుచుఁ ♦ బాయనిభక్తితోఁబ్రణుతించు
హనుమంతుఁజూచి యిట్లనియెరాఘవుఁడు ♦ మనమునసీవేలమరిగెదవిట్లు
నీవుదెచ్చిన కాశి నిలయునిచ్చోటఁ ♦ బావనియునుపుమీభవునకుమునుపు
బ్రీతిఁబూజనొనర్చిన పిదపనాయీశు ♦ నాతతభక్తితో నర్చితునకల
ఘూజనంబులునిట్లు పూజగావింతు ♦ రాజాహ్నవీజల బవనిలోజనము
తెచ్చినీతెచ్చిన దేవునకర్థిఁ ♦ జెచ్చెరనిట నభిషేకంబుసేయ
నతఁడొనర్చినబ్రహ్మహత్యాదియఘము ♦ లతనిఁబొందవుకీర్తులలరసిద్ధి చు
నతులితపుత్ర పౌత్రాభివృద్ధియును ♦ నతులభోగంబులునమరంగఁగలఁగు
ననిపల్కిహనుమంతుఁ డతిముదంబంది ♦

మనమునసంతోష మగ్నుఁడైపొంగఁ
బరమాత్ముఁడటనుమాపతిఁబ్రతిష్ఠించి ♦ యురుభక్తిగదపోడశోపచారము ల
గరమొప్పమునుమున్ను కాశికావాసుధరణివంశ్యుడుసాంపుదనరారబూజ
గావించిపిదపదాఁ గావించుశివుని ♦ భావించియర్పించెఁ బరమహర్షమున
రమణబూవులవానరఘురాముమీఁదనమరులుకురియింపనగచరులురియ
నంతవిభీషణుం డధిపతికనిమై ♦ సంతోషముప్పొంగ జగతీశయిప్పు
డీకట్టతెరవుగా నెవ్వరికైన ♦ రాకుండఁజేయుమో రామలంకకును
నావుమహర్షించినలినాప్తకులజ ♦ డావిభీషణుఁజూచియాఁగాకయనుచు
నడరంగనటఁగొన్నియడుగులుమగుడినడుసేతుమీఁదనున్నతితోడనిలిచి
కపులాగ్రమునగన్ధిఁ గట్టినయట్ట ♦ విపులబంధములెల్ల విడిచెనో యనఁగఁ
దనసహోదరుచేతి ధనువందిపుచ్చు ♦ కొనివేగమునధనుష్కోటిఁగావి చి
వరదారగమనంబు బ్రహ్మహత్యలను ♦ గురుజనద్రోహంబు గోగణవధ ము
సోదరీరతియును సురఁగ్రోలుటయును ♦ వేతదూషణమునువి ఖ్యాపహరము

సుందరీచ్ఛేదంబు చొరసంగమము ♦ మందిరదహనంబుమాంసభక్షణము
మొనలైనపాతకంబులుచేసియైన♦గదిసియిచ్చట నవగాహంబు సేయుడు
పురుషముఖ్యున కనుపుణ్యసంఘములు♦అరుదారనాయువు నారోగ్యమెపు
పరహితాచార సౌభాగ్యసంపదలు ♦ చిరకీర్తులును వేగ చేకూరునను
నారాఘవేశ్వరుండపుడువుప్పకము ♦ నారూఢగతినెక్కి నధికమోదమున
నమరులుదీవింప నగచరుల్వొగడ ♦ నమరంగనెప్పటి యట్లపుష్పకము
ఘనవేగమునజనకగగనమార్గమున ♦ మనకులేశ్వరుడంతమిహిపుత్త్రిగనియె
హిమకరబింబాస్యయిదెవిభీషణుడు♦మముగన్న చోటురమ్మదమునవచ్చి
ఇక్కడఁగుశతల్ప మేనుగైకొంటి ♦ నిక్కడనుండితి నేకతంబునను
పూనిబహ్మాస్త్రమద్భుతశక్తి మిఱుసి♦యేసి బయోధిపైనిక్కడఁదొడుఁగ
నదులతోనన్నదీనాథుఁడవచ్చి ముదముతోననుగాంచి మ్రొక్కినచోటు
అలఘువిక్రమశక్తి నమ్మునఁధించి ♦ జలజాస్యయిక్కడఁ జపితివాలి
పుష్కరబహుఫలాద్భుతి కాననము♦కిష్కంధకంబు సుగ్రీవపట్టణము
అనియనితెల్పుచో నాలోలనేత్ర ♦ జనకనందనరామ చంద్రుతోననియె
జననాథసుగ్రీవసతులతోఁగూడ♦ వినుఁడయోధ్యశఁబోవవేడ్క–పుట్టిడిని

ననవుడుపుష్పకం మయ్యెడనిలిపి ♦ జనపతియనిచినఁ జతురుఁడై యరిగి
తారాధినాథుఁడు తారాద్రికీర్తి ♦ తారాపథంబునఁ దారాదిసతులఁ
జెలువొందఁదోడ్తేరసీతకుమ్రొక్కి♦యెలమిఁబుష్పకమెక్కిరింవరవారు
ఎతయుఁబదిలమై యేపుదీపింప ♦ సంతనెప్పటిమాడ్కి నరిగెబుష్పకము

{ శ్రీరాముఁడు మార్గమధ్యములోని విశేషములు సీత కెఱిఁగించుట }

ఆలోనరఘుఁరాముఁ డాబుష్పమాఁక ♦ శైలంబుడగ్గరి జానకిఁజూచి
హితవానరానీక మీబుష్పమాక ♦ మతిలోకమిగిరి నర్థితోమున్ను
శరణాగతుండయి చనుదెంచుటయును♦గరుణసుగ్రీవునిఁగాన్పించుకొంటి
నాసన్నరవికిరణాసక్తకమల ♦ భాసురోదరము పంపాసరోవరము
ఇదెమూచితేయొప్ప నీపుణ్యసరసి ♦ మృదులతీరంబున మెలఁతనిబ్బసి
బహుదుఃఖములబొంద బవమానసుతుడు ♦

మహితపుణ్యాత్ముఁడు మమువచ్చికాంచి
హృదయపద్మమునకు నింపుపుట్టించి♦మదిరాక్షికాన్పించెమర్కటేశ్వరుని
ఒనవుకాననముల నొప్పచున్న ♦ దదెశబర్యాశ్రమ మజ్జాయతాక్షి
యలిగియిక్కడ మహాహవకేలివాలి ♦ బలశాలియైనకబంధుఁజంపితిని
నినుఁజెఱఁగొనిపోవు నీమురావణునిఁ ♦ గనుఁగొనిపోనీక కడిమిమైఁదాఁకి

మిన్నకయ్యసురుతో మెఱసిపోరాడి ♦
యున్నతాయువు జటాయువుగూలె నిచట
నదెయాజనస్థాన మబ్జాయతాక్షీ ♦ పొదలువనంబులఁ బొలుపొందెఁజాల
నదెశూర్పణఖనుగ్రుఁడై ముక్కుఁజెవులు ♦ కుదియగసౌమిత్రి కోసినతావు
అదెచూడఖరదూషణాదిరాక్షసులు ♦ మనమునజనుదెంచిమడిసిరిచ్చోట
నీయెడనన్నొగి నెలయించుచుండె ♦ మాయామృగాకృతిమారీచుఁడేచి
మదిరాక్షీయిక్కడమజీవాఁడుమడిసె ♦ నిదెపంచవటిఁజూడుమిదెపర్ణశాల
పటుమాయనిక్కడఁ బ్రజ్ఞికంధరుఁడు ♦

కటిలుఁడై ముచ్చిలి కొనిపోయెనిన్ను
నదెసుతీక్ష్ణాశ్రమ మాశ్రమరత్న ♦ మదెయగస్త్యాశ్రమం బబ్జాయతాక్షీ
యదెశరభంగుని యావాసమింతి ♦ యదెశ్రీమాని పుణ్యాశ్రమభూమి
అదెసీకుననసూయ యంగరాగములు ♦

హృదయ రాగముతోడ నిచ్చినచోటు
అదెచిత్రకూటాద్రియక్కడనన్నుఁ ♦ బదిలుఁడై భరతుండుప్రార్థించిచనియె
విమలకాననములవిలసిల్లుచున్న ♦ యమునయల్ల దెరఁ బెయనతిదూరమున
ముదమొప్పబహు దివ్యమునులుసేవింప ♦ నదెచూచితేగఁగ నమలతరంగ
ఒదవినకొలఁకులు నుద్యానములను ♦ నదెశృంగిబేరమొప్పారుచున్నదియు
నదెగుహుండేలెన్ని యర్థితోమమ్ము ♦ గదిసికాంచినయట్టి కమనీయభూమి
నదెసరయూనది యధికయూపముల ♦

బొదిగొన్నతటముల బొదలుచున్నదియు
నదెయయోధ్యాపురమబ్జాక్షి మ్రొక్కు ♦ మది కానవచ్చునాయతపుణ్యరాశి
అనిభూమిజకురాముఁడబ్ధితోఁజూప ♦ ఘనమైనవేడ్కలఁ గపులురాక్షసులు
బహురత్నకాంచన ప్రాసాదతతుల ♦ బహుతోరణాంబులబహు పతాకలను
బహువారణాంబుల బహుతురంగముల ♦

బహురథోత్కరముల ప్రనుతింపనెద్దు
నమితవైభవములనతులమైమెఱయనమరావతియుబోలెనమరునప్పురము
నినిచినవేడ్కల నెరినిక్కినిక్కి ♦ కనుఁగొనఁదొడఁగిరి కడఁకతోనంత
బదునాలుగవయేడు పరిపూర్ణమైన ♦ వదలకడ్డు శుభకృద్వత్సరమందు

—:* శ్రీరాములు భరద్వాజాశ్రమంబునకు వచ్చుట *:—

మదిలోననుప్పొంగి మాఘమాసమునఁ ♦ బదపడియాశుద్ధపంచమినాఁడు
అశ్రాంతశుభతేజుఁ డగుభరద్వాజు ♦ నాశ్రమోపరివీథి నవ్యమానంబు
ధీయుక్తిరాముండు దివినిల్పిడిగ్గి ♦ యాయాశ్రమంబున కర్థినేతెంచి

యమ్మునిపాదంబు లందుమోదంబు ♦ ప్రమ్మఫాలస్థలిఁగదియించి మొక్కి
మునిచేతదీవన ల్మగమొప్పఁబడసి ♦ వినడుగసావేశ వివశుఁడై పలికె
నేనుమీఁదగుసేమ మేమియునరయుఁ ♦ గానఁగానకుఁబోయికాల బుగడసె
కలవుకదామీకుఁ గందమూలములు ♦ ఫలములుజలములపాయంబులేక
ఎల్లతెఱంగుల నెప్పుడుచెడక ♦ చెల్లుగదామీకు శిష్టకృత్యములు
అనవుడుమునినాథుఁ డాత్మచంద్రు ♦ వినఁ వాక్యంబులువినిసంతసిల్లి
నిఖలలోకారాధ్య నీవుజన్మించి ♦ నిఖలలోకంబులు నిష్మఁపాలింపఁ
గలవెసంకటములు గలవెదుఃఖములు ♦ గలవెబాధలుపుణ్యకర్ములకెందు
నిత్యసత్యోన్నత నీప్రసాదముల ♦ నత్యంతసుఖులమై యఖిలధర్మములు
సలుపుచు వేదోక్త సముచితక్రియలు ♦

సలుపుచుఁదపములు సలుపుచుఁడుదుము

నీవిందువిచ్చేసి వెమ్మనేఁబనుపఁ ♦ గావీఁడకొనిపోయి ప్రమ్మఱనిందు
విచ్చేయునీలోని వృత్తాంతమెల్ల ♦ వచ్చుగాఁబొడగంటి నధ్యాత్మదృష్టి
నరయనీచేసిన యమ్మహత్క్రియల ♦ నరిదియనుష్ఠింప నాదివ్యులకును
నీవరణ్యములకు నిష్టదీపింపఁ ♦ బోవుటమొదలుగా భోగంబులుడిగి
ఘనజటాభారవల్కలములుదాల్చి ♦ పనివడిధరతుండు భక్తివాటించి
నీపాదుకలయందు నిఖలరాజ్యంబు ♦ రూపించినిలిపె నారూఢమానసుఁడు
చెప్పనశక్యమైన చిత్తానురక్తి ♦ నెప్పుడునీరాక కెదురుచీఱించు
నీవునీతమ్ముని నెఱయుంబురలఁచి ♦ వేవేగపోవ భావింపఁగావలయు
వనవాసమునడస్సి వచ్చినవాఁడ ♦ వనఘుమాయాశ్రమం బందునేఁడుఁడి
భూపాలనీవెల్లిప్రొద్దునఁగదలి ♦ మాపంపుఁగైకొని మఱిపొమ్మువిందు
గావిఁతుననిచెప్పి ఘనతపోమహిమ ♦ నావేళరాముఁ డత్యాశ్చర్యమంద
నామహామునివరుఁ డాత్మలోపలకు ♦ గామధేనువుఁగుతుకముతోడఁదలఁప
మిలమిలమెఱలెడి మృనుతరాన్నములు ♦

ఫలములు ఘృతము సూపము లపూపములు

సరవితోశాకము ల్మరఁగఁబెరుఁగు ♦ పరమాన్నమును నానబాలునుజుంటి
తేనియశిఖరలు తియ్యచాకలును ♦ బానకఁబొబ్బట్లు పచ్చళ్ళజున్ను
వరుగులుపడియము ల్వానినోదకము ♦ లురుతరరుచినొప్పనూరగాయలును
మొదలైనవావేల్పు మొదవుకన్నింప ♦

ముదమునఁగపిదైత్య ముఖ్యులతోడ

నచ్చపుభక్తిమై నారామచంద్రుఁ ♦ డిచ్చమెచ్చుచు భుజించుచున్నంత
ఆభరద్వాజుఁ డిట్లనియెరామునకు ♦ శోభనగుణాభిరామ

యేనునీకొకవరంబిచ్చెదమిపుడు♦ కామింపుమనుటయుగరములు మొగిచి
పోడిగాసాకేతపురము చుట్టులను♦మూడుయోజనములునునినాథవినుడు
వీచితలిర్చుచు నెల్లకాలమును ♦ బూచుచుఁబండుచు భూజంబులుండ
వరమిండుమటీయొండు వరమునేనొల్లఁ ♦

గరుణింపుమనవుడు గరుణించెవాని

ఆయీగిజరితార్థు లైనవానరులు♦మాయనిహృదయ సమ్మదమునబొదలి
రప్పుకురఘుపతి యనిలనందనునిఁ ♦ దప్పకచూచి యుదాత్తుఁడై పలికె
నత్తులసతోష్మన్తి నత్యంతవేగ ♦ రతిశృంగిబేర పురంబునరిగి
భూరిమానసుగుహుఁబుణ్యాత్ముఁగాంచి♦మారాకయతనికిమానుగా దెలిపి
యాయున్నతాత్ముచే నటఁబోవుత్రోవ♦ధీయుక్తినజీఁగి నందిగ్రామపురికి
నరిగిమూభరతున నతిశుభ్రవ్రతున ♦ కురుదయారతునకు నున్నతాత్మునకు
నేముపచ్చితిమనియెఱిఁగించిరమ్ము ♦ పోమారుతాత్మజ పొమ్మునావుడును
మారుతాత్మజుఁడునుమానుషవేష♦ధారియైయరిగి యద్భుతవేగుడగుచు
గంగాతరంగిణిఁ గడఁకతోదాఁటి ♦ శృంగిబేరమునకుఁ జెచ్చెరఁబోవఁ
బరహితాత్మకుఁడైనపర మేశురాక ♦ నరసికానకగుహుండాత్మలోపలను
నన్నెలుశ్రీరామ నరలోకవిభుని ♦ సన్నుతపదపంకజంబులఁగొలిచి
పోలేకనిలిచితి భూరిదుర్గముల ♦ నేలీలమెలఁగినో యెందున్నవారొ
శరభభేరుండ రాక్షసవహ్నిభుజగ ♦ గరలబాధలచేతఁ గ్రాగినో కాక
లేకున్నవ్రతము చెల్లినమోదమగిడి♦ రాకయుండునె రఘురాముండవలికి
దప్పనెకార్యంబుఁ దప్పెనేనింక ♦ నిప్పుడేసాదఁజొచ్చి యెనయుదురాము
ననిమనంబుననున్నయాందోళముడిగి♦తనసతుల్సుతులును దమ్ముఁడానుఁ
సారిదిఁగుండమునందుసాదఁ బేర్చిమిగుల ♦ దరికొల్పనలముద్రమైనుండ
నరుదైనశక్తితోనాగుహుండపుడు♦ధరణీశుఁడగురాముఁదలఁపులోనిలిపి
యయ్యగ్నిలోఁజొర నరుగుదేరంగ ♦ నయ్యెడహనుమంతుఁడడ్డమైనిలిచి
పుడమిఱేడిదెవచ్చి బొంకుగాదెల్లి ♦ యడుగకతనవ్రతం బొనరఁజెల్లించి
పదపడినగ్నిలోఁబడినశ్రీరాముఁ ♦ పడములయానంచుఁ బలికినాతఁ
డనిలజునకుఁ మ్రొక్కియారాముఁరాక ♦కనుచరసహితుఁడై హర్షంబునొంది
వరఁగనగ్గుహుఁడు సంభావింపనరిగి ♦ యురుపుణ్యనిధి సరయూనదిదాఁటి
పోవనండ్రిగ్రామమున భరతుండు ♦ పావనచరితుండు భావంబులోన
నారామలక్ష్మణు లవనినందనయు ♦ నేరీతినున్నారొ యేమైనవారొ
నిన్ననఁబదునాలు గేండ్లునునిండెఁ ♦ గ్రనన్ననరాముఁడికక్కడికిరాడేమొ
మోసపోయితినాఁడె మునివృత్తిరాము ♦ భాసురకోమల పాదపద్మములు

నాసుమిత్రాపుత్రుఁ డర్థితోఁగొలిచి♦యూనమీఁఱఁగఁదోన యరిగినరీతి
నగుగశేనైతి నేనారామునుఁబాసి ♦ ధరణినేవిధమునఁ దనువుధరించు
పదునాలుగేండ్లును బరిపూర్ణమైన ♦ సదయాళగుణనిధి చనుదేరకున్న
ఘనమైనసావఁబేర్చి కడఁకతోఁజొత్తు ♦ ననినిశ్చయంబుగా నాడివ్రతిన
హితమతిరిత్తవో నిత్తునేయుంచు ♦ మతినిశ్చయముఁజేసి మంత్రులకనియె
శాత్రవమదహారి శౌర్యసంపన్నుఁ♦భ్రాతృశత్రుఘునిఁ బట్టంబుఁగట్టుఁ
డేనగ్నిలోఁజొచ్చి యేగెదరాముఁ♦గానంగనని న రాఘవుఁజూచియపుఁ
శత్రుఘ్నుఁడిట్లను జగతీతలేశ ♦ యీధాత్రినాకేల యీతనువేల
నీపాదములఁగొల్చి నీతోడఁగూడ ♦ నేపారనేనును నేగుదెంచెదను
అనికృతనిశ్చయు లైనవానరులు ♦ గనుఁగొనిభీతులై కలఁగిరందఱును
ఆసమయంబున నధికవేగమున ♦ నాసమిత్రాత్మజు డరుదెంచిభరతుఁ

—:* హనుమంతుఁడు భరతునిజూచుట *:—

గనుఁగొనివినతుఁడై కరములమొగిచి ♦
కో విల్వఁగాడుత్ స్థులఁ డిట్లనియె
నీశలంబెయ్యది నీకుఁబేగేమి ♦ చేకొనియిటకు వచ్చినపనియేమి
యెవ్వఁడవె దుండి యెటకేగెదనిన ♦ నవ్వసుధేశుతోనిజుండనియెఁ
గపినేనుశ్రీరాము గాదిలిబంటఁ ♦ దపనకులాంభోజతపనుఁడున్నతుఁడు
తనపుణ్యచరితయు త్తములెల్లమెచ్చ♦ ననిమిషుల్గొనియాడనారామునిభుడు
వినుమజగద్ధిత వృత్తిమైమెఱసి ♦ వనవాసమయంబు వలనొప్పఁదీర్చి
సౌమిత్రియునుదానుజనకనందనయు♦ రాముండువచ్చి యరణ్యములీడిచి
నెమ్మితోముందట నీసేనుమరసి ♦ రమ్మనవచ్చిన రాకయీరాక
అనవుడుభరతుఁడత్యంతహర్షమున ♦ గొనకొనిపులకి చి కోర్కిఁదీపింప
రాపుణ్యవత్సల రాకపిశ్రేష్ఠ ♦ రాపవనాత్మ రమ్మంచుఁదిగిచి
నరనాథసుతుఁడు వానరనాథసుతునిఁ♦గరమునమ్మనమునఁ గౌగిటఁజేర్చి
గజమాల్యమణులిచ్చి గజములనిచ్చి ♦ జరాజగమనలఁ గరమర్థినిచ్చి
కనకాంబరంబులు కడువేడ్కనిచ్చి♦వినుతభూషణములు వెలయంగనిచ్చి
తగుపట్టణములిచ్చి ధనకోటులిచ్చి♦యతనితగుణధీరుఁ డనియెమారుతికి
నడవులకరిగి రామావనీవిభుఁడు ♦ దడసినకార్యంబుఁ దలఁపనచ్చెరువు
ఎందెందువర్తించెనెందుఁబోయె♦ నందున్నవాఁడిప్పు డినకులేశ్వరుడు
నీవురాఘవునకు నిజదూతనగుట♦యీవిధంబంతయు నెఱిఁగింపుమనఘు
యిచ్చలోపలనమ్మ నీపలుకేను ♦ వచ్చుటనిక్కమే వనచరాధీశ
యనవుడువినినవ్వి యవ్వియలాత్మ్మ ♦ డెనసినభక్తితో నేర్పడఁబలికె

నాణెంపుగోరోచనంబు కస్తూరి ♦ వీణెలు లేనియ ల్వివిధంబులైన
ఫలములకావళ్లు భయభక్తులాత్మ ♦ మొలవఁగానుకలుగా ముందటఁబెట్టి
పొడగాంచియానందమునరాఘవునకు ♦ దడ ఉశసాష్టాంగదండంబు పెట్టి
నిటలాగ్రహస్తుఁడై నిలుచున్నగుహునిజటిలత్వమాశ్చించిజనలోకవిభుడు
తనకృపాజలధి నాతినినోలలార్చి ♦ చనువిచ్చి యమృత భాషలనిట్టులనియె
సుకుచిరతేజ చెంచులరాజనీదు ♦ పిరిగొన్నభక్తియుఁ బెంపునుఁబెంపు
సొంపారనీవాయు సుతునిచేవింటి ♦ నింపుగామాలోన నీవునొక్కఁడవు
గాననాజడలు వల్కలములువిడిచి ♦పూనుమమాయట్ల భూపచిహ్నములు
అనియానతిచ్చిన నరిగివల్కలము ♦ లునుజటాపటలంబులును వే విడిచి
సుముహితోదకమల సుస్నాతుఁడగుచు ♦

వినులాంగుఁడై రామ విభునిసన్నిధికి
వచ్చినఁజూచి దివ్యములైనయట్టి ♦ మెచ్చులసొమ్ములు మేల్మివస్త్రములు
నెట్టననొసఁగిన నెరయఁగై సేసి ♦ దట్టంపుభక్తి భూధవుఁగొల్చియుండె
న తశత్రుఘ్నుని యాజ్ఞసుమంత్రుఁ ♦

డెతయురయమున హితసమాహితుఁడు
బహురత్ననిర్మాణప్రధనొప్పమిగుల ♦మహితార్కబింబసమంచితరథముఁ
గొనివచ్చియటఁ ఘుశులభర్తకెదుట ♦నునిచినశ్రీరాముఁడున్నతాత్మకుఁడు

—:* శ్రీరాము లయోధ్యఁజేరుట *:—

తల్లులచరణ పద్మములకుమ్రొక్కి ♦ యెల్లవారును నెలుఁగెత్తిదీవింప
ననఘుండు సుముహూర్తమగుట భావించి ♦

మునివసిష్ఠుఁడు దనముండటనెక్కఁ
బృథుకీర్తులింపెక్క పృథివిపెంపెక్క ♦రథమెక్కి జనమనోరథమెక్కికరణి
నిరుపమరథభక్తి నిరతుఁడైచేరి ♦ భరతుండు ధవళాతపత్రంబుఁబట్ట
నాసుమిత్రాపుత్రు లర్థినిద్దఱును ♦ నాసన్నులైపట్ట నాలవట్టములు
ఆరూఢపంచ మహావాద్యరవము ♦తోరాసిదేవదుందుభులోలి మ్రోయ
వీనువీథిసురపుష్ప వృష్టులుగురియ ♦ జనులెల్లజయజయ శబ్దంబులొసగ
సతులరథాయూఢుఁడై మహోదార ♦గతులొప్పనెనుక రాజసభర్తనడువ
బరువడిఁజతురంగ బలములునడువ ♦ నరుసతోనిజబంధు వర్గంబునడువఁ
గెలఁకులఁగదిసి సుగీవాదికపులు ♦ బలువారణములెక్కి పదిలులైనడువ
ఘనసేతుబంధాది కథలుగ్గడించి ♦ పెనుపొందవరవంది బృందమున్నడువ
జననులు తారాదిసతులుజానకియు ♦ఘనరథంబులమీఁదఁగర మొప్పిరాగ
నడచెనయోధ్య కానందకందళితు ♦ లెడనెడదీవింప హితపురోహితులు

కరిబృంహితంబులుక్కటరథధ్వనులు♦ తురగ హేషితములుతోరంబులైన
భేరీరవంబులు పృథులఖడ్గోగ్ర ♦ ధారాభిభుట్టన ధ్వనులుఁబెల్లెసఁగ
నఖీణకల్యాణుఁ డగురామవిభుఁడు ♦ నక్షత్రపసివృత నవచంద్రుభాతి
తియ్యంబుదీపింపఁ దేజంబు మెఱసి♦ యయ్యయోధ్యాపురంబర్థితోఁ జొచ్చె
నప్పుడుసంతోషమంతరంగములనుప్పొంగఁబహుమంగళోన్నతుల్మ్రోయ
జల్లవహస్తుల పల్లవాధరులు ♦ పల్లవారుణపాద పల్లవోజ్జ్వలులు [నలు
నారిమధ్యసమమధ్యలమృతాంశుముఖులు♦కరిరాజగమనలుకమలలోచ
అలిపిలగుంతల లంబుజగంధు ♦ లెలదీఁగబోఁడు లింపెక్కనందంద
కైసేసిచనుదెంచి కామినీమణులు ♦ ప్రాసాదగోపుర ప్రతతులందు డి
పుణ్యావలోకనంబులఁబుణ్యసతులు♦పుణ్యపుష్పాక్షతంబులుచల్లుచుండ
మేడలపైనుండి మీనాక్షులోలిఁ ♦ బ్రోడలైతమతమ బోఁటులతోడ
నీసునఁబిన్ననాఁ డీపుణ్యధనుఁడు ♦ చేసినచేతలు చెప్పనచ్చెరువు
తనునెదిర్పినమాత్రఁ దాటకచంపె ♦ ననఘుఁడై కౌశికు యాగంబుగాచె
సర్పకంకణుమహా చాపంబువిఱిచి♦ దర్పించిజమదగ్ని తనయుభఁగించె
నహితలోకాంతకుం డంతటిపనులు♦సహజశౌరుఁడుగానఁ జనఁజేసెగాక
అమ్ముద్దు పాయంబు నందుఁగానలకుఁ♦ బొమ్మన్నదపసియై పోయెవేడుకను
పోయిజగద్ధిత పుణ్యకృత్యములు ♦ సేయనెవ్వఁడుచాలుఁ జేవదీపింప
వనధిబంధించిరావణుఁబోరఁద్రుంచి♦ దనుజులపెక్కండ్రధరణిపైఁ గూల్చె
దనతండ్రిపనుపునఁదవిలికానలకు ♦ మునివృత్తిజనునాటిముద్దుప్రాయంబు
లీపెద్దచందంబు లెన్నిచందములఁ ♦ దీపించుచున్నవి తెలియఁజూచితిరె
పర్జన్యనవలీల భంజించిమరలఁ ♦ దర్జించిభుజశక్తి దర్పించినట్టి
యామేఘునాదు నుగ్రాజిలోఁజంపె ♦ సౌమిత్రిగంటిరే చపలాక్షులార
పడఁతిరావణుఁ డతిపాపాత్ముఁడైన♦ విడిచిలంకాపురీ విభుఁడయ్యెనితఁడు
వనజాక్షియాతఁడువాలిసోదరుఁడు♦ వనితయీపుణ్యుండువాలినందనుఁడు
తడయకయంబుధి దాఁటియాసీత ♦ బొడఁగాంచివచ్చిన పుణ్యాత్ముఁడితఁడు
కలకంఠిరువలీలఁ గడలిబంధించి ♦ నలిలంకపై రాము నడపించెనితఁడు
సిరేరుహానన నిఖిలౌషధములఁ ♦ బోరలక్ష్మణుప్రాణములు దెచ్చెనితఁడు
అనితన్నుఁదమ్ముల నసురనుగపులఁ ♦

గొనియాడుచునుజెప్పి కొనుచుండవచ్చి
నగరుప్రవేశించే నలినాప్తకులుఁడు ♦ జగదేకనిధి రామచంద్రుఁడుతాను
భరతశత్రుఘ్నులఁ బనిచిదై త్యేంద్రతరుచరపతులను దగుమందిరముల
విడియించియిష్టాన్నవిధభోజ్యములకడఁకతోఁబుత్తెంచెఁ గారుణ్యమొప్ప

ననవుడుశత్రుఘ్నుఁడత్యంతవేగ ♦ మునసౌధ్యకఁజోయిముదముఁదీపింప
గరమొప్ప రాఘవాగమనమంగళము ♦ వరుసతోనిటబంధు వరులకుఁజెప్పి
కౌసల్యకునుజెప్పి కైకకుఁజెప్పిఁ ♦ యాసుమిత్రాదేవి కర్థితోఁజెప్పి
యదియిదిలేదుగా యనకుండనిచ్చలు ♦ చదురొప్పనంగళ్లు చక్కఁజేయించి
చందనకర్పూర జలములుగూర్చి ♦ యందందచల్లించి యర్థితోననుపు
పురవీథులందు నొప్పుగనవరత్న ♦ వరతోరణంబులు వరుసఁ గట్టించి

—:*భరతుఁడు వసిష్టాదిసహితుఁడై శ్రీరాముల నెదురుకొనుట*:—

భరతుఁడుతనుఁబిల్చి పనిచినరీతిఁ ♦ బురమునసర్వంబును భూషింపఁజేసి
యనఘుమానసులైనయావసిష్టాది ♦ మునులుపురోహితుల్మునిపుణ్యసతులు
జననులుబంధులు సచివులుహితులు ♦ వనితలుదాదులు వరవృద్ధజనులు
గొండఱందలముల గొందఱశ్వముల ♦ గొందఱురథముల గొందఱేనుగుల
నెక్కియే తేరఁ బెంపెక్కిశత్రుఘ్నుఁ ♦ డొక్కుడుమహిమతో నెలమిదీపింప
బాచమహావాద్య పటురవంబెనఁగ ♦ నంచితగతివచ్చె నన్నయున్నెడకు
తల్లులుతమ్ముఁడు తానుసేవలును ♦ వెల్లియైభరతుండు వేడ్కతోఁగదలి
